


వేదాంగాలు
నిఘంటువు
తెలుగు వ్యుత్పత్తి కోశం-2


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 6020010035951


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

SaiReal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

తెలుగు వ్యుత్పత్తి కోశం

(క - ఘ)

రెండో సంపుటం

ప్రధాన సంపాదకుడు

డా॥ ఎల్. చక్రధరరావు, ఎమ్.ఏ., పిఎచ్.డి.

సహాయకులు

డాక్టర్ జి.వి.యస్.ఆర్. కృష్ణమూర్తి, ఎమ్.ఏ., పిఎచ్.డి.
డాక్టర్ అత్తలూరి నరసింహారావు, ఎమ్.ఏ., పిఎచ్.డి.
డాక్టర్ బి. అరుణకుమారి, ఎమ్.ఏ., పిఎచ్.డి.
శ్రీ ఇ. విశ్వనాథరెడ్డి, ఎమ్.ఏ.
శ్రీ ఎల్.కె. మల్లేశ్వరరావు, ఎమ్.ఏ.
శ్రీమతి టి. కనకమహాలక్ష్మి, ఎమ్.ఏ.

1981

ఆంధ్రా యూనివర్సిటీ ప్రెస్సు
వాల్తేరు, విశాఖపట్టణం 530 003

ప్రతిభాశాలి

ఆంధ్ర ప్రదేశ్ మాజీ ప్రధాన న్యాయమూర్తులు



శ్రీ ఆవుల సాంబశివరావు

ఆంధ్ర విశ్వకళాపరిషదుపాధ్యక్షులు

ముందుమాట

తెలుగు వ్యుత్పత్తి కోశం రెండవ సంపుటాన్ని ఆంధ్ర విశ్వకళాపరిషత్తు తెలుగు సంస్కృతికి కానుకగా అర్పిస్తోంది.

ఈ కోశం ఎనిమిది సంపుటాలుగా వస్తుంది. మొదటిదాన్ని 1978 లో అందించినాం. అందులో 'అ' నుండి 'ఔ' వరకు వున్న పదజాలాన్ని ఉటంకించినాం. ఇందులో 'క' నుండి 'ఘ' వరకు ఉన్నాయి. 19,670 పదాల సమీకరణ యీ సంపుటం.

ఆదిలో ఆచార్య గంటి జోగిసోమయాజిగారు, ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు నాటిన భావబీజం ఈ కోశానికి అంకురార్పణ. ఆ పిమ్మట ఎందరెందరో మేధావులు యీ ప్రయత్నానికి పూనిక యిచ్చారు. ఆచార్య జి.యన్. రెడ్డిగారు, ఆచార్య తూమాటి దోణప్పగారు, బెజవాడ గోపాలరెడ్డిగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, పట్లమూడి గోపాలకృష్ణయ్యగారు, మేకా రంగయ్యప్పారావుగారు—మరెందరో మహాభాగులు ఆసరా యివ్వగా జరుగుతున్న కృషి యిది. ఇంత బరువు తను భరిస్తూ, పనిజరుపుతున్నవారు మా డాక్టర్ లకంసాని చక్రధరరావుగారు.

ఆర్థిక భారాన్ని యూనివర్సిటీ గ్రాంట్సు కమీషనువారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు, మా విశ్వవిద్యాలయమూ భరిస్తున్నవి.

పైన ఉటంకించిన వారందరకు హార్దికాభివందనాలు అర్పిస్తున్నాము.

ఈ వ్యుత్పత్తి కోశం కొంత నత్తనడక నడిచింది ఇప్పటివరకు. ఆదిలో అలాగే ఉంటుందికదామరి! ఇక్కడనుండీ ఏడాదికి రెండు చొప్పున సంపుటాలు ప్రకటిస్తామని మా ఆశయం, ఆశ. మూడవది అచ్చుకు ఇచ్చేశాంకూడా. మా విశ్వవిద్యాలయ ముద్రణశాల ఈ పనికి సిద్ధంగా వుంది.

పోతే మరొక ఆలోచన. వ్యుత్పత్తి కోశమని అంటున్నాం. అసలు తెలుగు భాష, లిపి ఎలా పుట్టాయి అనే మౌలికమైన ప్రశ్న ఇందులోనుండి ఉదయిస్తుంది. సంస్కృతం తెలుగుకు తల్లి అని ఒక వాదమైతే, తమిళమే దీని మాతృక అని మరొక వాదం. తెలుగుకు స్వంత పుట్టుక వుంది అనేది ఒక భావం. దీన్నిగురించి పరిశోధన జరగడం అవసరం. తెలుగు పుట్టుపూర్వోత్తరాలను పరిశీలించవలసిన అదనువచ్చి చాలా కాలమయింది. మా విశ్వవిద్యాలయం అందుకు పూనుకొంటుంది. తెలుగు భాషాభిమానులు అందర్నీ మరీమరీ అర్థిస్తూ వున్నాము, ఈ పరిశోధన నిశితంగా చెయ్యండీ అని. అందుకు మా విశ్వవిద్యాలయ సాయం ఎల్లప్పుడూ వుంటుంది.

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు జనకులు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి ఉజ్జ్వల స్మృతికి అంకితంగా ఈ సంపుటాన్ని అర్పిస్తున్నాం. ఈ ఏడు వారి శతవార్షిక జయంతి. ఆయనగారు విశ్వకళాపరిషత్తును విడిచివెళ్ళి ముప్పైరెండేళ్ళు గడిచినా, వారు జీవితరంగంనుండి వెళ్ళిపోయి ముప్పైఏండ్లు దాటినా, ఆ మహామేధావి స్ఫూర్తి వెలుగు దివ్వెలాగా వెలుతురును విరజిమ్ముతూ, ఈ పరిషత్తు ముందుకు సాగడానికి బాటలు చూపుతూనే వున్నది, ఉత్సాహాన్ని కలిగిస్తూనే వున్నది. రామలింగారెడ్డిగారిది తెలుగువారిమీద ఆంధ్ర విశ్వకళాపరిషత్తుమీద ఎన్నటికీ చెరగని ముద్ర. ఏనాటికీ తరగని పలుకుబడి. వారే ఉండివుంటే ఈ వ్యుత్పత్తికోశాన్ని చూచి

ఎంత తృప్తిపడివుండేవారో ! శతవార్షిక జయంతి సందర్భంగా వారి జ్ఞాపకానికి ఆంధ్ర విశ్వకళా పరిషత్తు మనసారా అందిస్తున్న చిరుకానుక ఈ సంపుటం.

ఈ రెండవ సంపుటాన్ని తెలుగు ప్రజలకు అందిస్తూ, ఈ ప్రయత్నాన్ని ఆశీర్వదించమని కోరుతున్నాను.

మీ

వాల్తేరు
16–3–1981

ఆవుల సాంబశివరావు
ఉపాధ్యక్షులు, ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

పీఠిక

ఆచార్యులు డా॥ వి.యస్. కృష్ణ, బ్రహ్మశ్రీ గంటి జోగిసోమయాజి, డా॥ భద్రిరాజు కృష్ణమూర్తిగార్ల కృషిఫలితంగా 1957 లో ఏర్పడిన తెలుగు వ్యుత్పత్తికోశ పథకం 1976 వరకు ఆచార్యులు శ్రీ గంటి జోగిసోమయాజి (1957 – 62), డా॥ తూమాటి దొణప్ప (1970 – 76) గార్ల పర్యవేక్షణలో కొనసాగింది (1962 ఏప్రిల్ 1 నుంచి 1970 మార్చి 31 వరకు ఈ పథకం నిధులకొరతలవల్ల ఆపివేయబడింది). ఈ వ్యుత్పత్తికోశ పథకానికి డైరెక్టరుగాను ప్రధాన సంపాదకుడుగాను అప్పటికి (ఇప్పటికీ) తెలుగు శాఖలో ఉపన్యాసకుడుగా ఉన్న నన్ను నియమించగా 1–6–1976 న ఈ నిఘంటు నిర్మాణ బాధ్యతల్ని స్వీకరించాను. తెలుగు వ్యుత్పత్తికోశ పథక సలహా సంఘ సభ్యుల విలువైన సలహాలవల్ల, ఈ పథక సిబ్బంది నిరంతర కృషివల్ల తెలుగు వ్యుత్పత్తికోశ ప్రథమ సంపుటాన్ని (అ – ఔ) 20–11–1976 నాటికి పూర్తిచేసి ఆంధ్ర విశ్వకళాపరిషన్ముద్రణాలయానికి ఇచ్చాం. నాటి కేంద్ర విద్యాశాఖామాత్యులైన డా॥ పి.సి. చందర్‌గారిచే ఆంధ్ర విశ్వకళాపరిషత్ స్వర్ణోత్సవ సందర్భంగా 10–7–1978 న ఆవిష్కరించబడింది. 19,670 ఆరోపాలతో కూడిన రెండో సంపుటం (క – ఘ) 16–11–1978 న ఆంధ్ర విశ్వకళాపరిషన్ముద్రణాలయానికి ఇచ్చాం. ఈనాటికి ఈ సంపుటం ముద్రించబడి ఆవిష్కరణకు ఆయత్తమైంది. మొట్టమొదట మూడు సంపుటాలుగా ఉంటుందని భావించబడ్డ ఈ కోశం పరిమాణాన్ని దృష్టిలో పెట్టుకొని మొత్తం ఎనిమిది సంపుటాలుగా ఉండాలని నిర్ణయించాం. ఈ నిఘంటువు మూడో సంపుటం (చ – ణ) పూర్తిచేయబడి ముద్రణకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం నాలుగో సంపుటం (త – న) వ్రాతప్రతిపని ఒకవంక జరుగుతూండగా ఇంకోవైపు ఐదో సంపుటం (ప – భ) పని చురుకుగా సాగుతోంది. ఈ నిఘంటువు ఆరో సంపుటం (మ – ళ) మార్చి 1982 నాటికి, ఏడో సంపుటం (వ – శ) మార్చి 1983 నాటికి, ఎనిమిదో సంపుటం (స – హ) మార్చి 1984 నాటికి పూర్తికాగలదు. ఎనిమిది సంపుటాలలో లక్ష పదాలతో వెలుగొందే ఈ తెలుగు వ్యుత్పత్తికోశం మొత్తం 1984 మార్చి 31 నాటికి వెలుగులోనికి రాగలదని ఆశిస్తున్నాను.

మొదటి సంపుటంలో ఉపారోపాలుకూడా ప్రధానారోపాలుగా ఇవ్వబడ్డాయి. దీనివల్ల జాగా వ్యర్థం కావటమే కాక ప్రయోజనం కన్పించలేదు. 30–10–1978 తెలుగు వ్యుత్పత్తి కోశ సలహా సంఘ సభ్య సమావేశంలో ఈ విషయాన్ని చర్చించి 'ప్రధానారోప భాగం ఏమాత్రం మార్పు పొందని ఉపారోపాల్ని తిరిగి ప్రధానారోపాలుగా ఇవ్వనవసరం లేదని తీర్మానించడ మైనది,' అని నిర్ణయించగా ఈ సంపుటంలో ఈ ముఖ్య నిర్ణయాన్ని పాటించాం. ఈ విధంగా చేయటంవల్ల మొత్తంమీద 450 పుటల పరిమాణం తగ్గి రూ॥ 50,000 మిగలటమే కాక కోశం సుందరంగా శోభిల్లుతుంది. పదాల అర్థాలు కాలానుగుణంగా ఇవ్వబడాలనే సదాశయం ఈ భాగంలో సాధ్యమైనంతవరకు పాటించబడింది. ఈ భాగంలో దంతోష్ఠ్యోష్మశ్వాస మహా ప్రాణోచ్చారణ (f) ను తెలపటానికి ఫ అక్షరాన్ని ఉపయోగించాం. లేఖనంలో భిన్నంగాఉన్నా ఉచ్చారణలో భేదంలేని నాదాల్ప ప్రాణదంత మూలీయ తాడిత వర్ణాన్ని (ర) నాదాల్ప ప్రాణదంత మూలీయ కంపిత వర్ణాన్ని (ఱ) ఇతర నిఘంటువులలోని ఆరోపాల్ని యథాతథంగా గ్రహించా లనుకొనే మేము ఈ కోశంలో భిన్నంగా స్వీకరించి పర్యాయపదాలుగా ప్రదర్శించాం. ఇదే కారణంచేత నాదాల్ప ప్రాణమూర్ధన్య పార్శ్వికవర్ణమైన ళకారంతో సంయుక్తంగా ఉన్న నాదాల్ప ప్రాణదంత మూలీయ పార్శ్వికవర్ణమైన లకారాన్ని, నాదాల్ప ప్రాణ మూర్ధన్య పార్శ్వికవర్ణమైన ళకారాన్ని భిన్నంగా గ్రహించాం. ఈ వ్యుత్పత్తి కోశం ప్రధానంగా వ్యుత్పత్తి

ప్రదర్శకంగా ఉన్నప్పటికి చారిత్రక వర్ణనాత్మకాభిధాన లక్షణాలనుకూడా సంతరించుకొన్నదనే విషయాన్ని గమనించగలరు.

ఈ రెండో సంపుటం కృషిలో భాగస్వాములు : డా॥ ఎల్. చక్రధరరావు, డా॥ జి. వి. యస్. ఆర్. కృష్ణమూర్తి, డా॥ అత్తలూరి నరసింహారావు, డా॥ బి. అరుణకుమారి, శ్రీ ఇ. విశ్వనాథరెడ్డి, శ్రీ ఎల్. కె. మల్లేశ్వరరావు, శ్రీమతి టి. కనకమహాలక్ష్మి, శ్రీ జి. వి. సీతారాం (టైపిస్టు), శ్రీ బి. నూకారెడ్డి (ప్యూన్). ప్రస్తుతం నిఘంటు నిర్మాణంలో కృషి చేస్తున్న వారు : డా॥ ఎల్. చక్రధరరావు, డా॥ బి. అరుణకుమారి, శ్రీ ఇ. విశ్వనాథరెడ్డి, శ్రీ ఎల్. కె. మల్లేశ్వరరావు, శ్రీమతి టి. కనకమహాలక్ష్మి, కుమారి కె. వి. రమణ, కుమారి వి. సీతామహాలక్ష్మి, శ్రీ ఎమ్. సీతారామయ్య, శ్రీ జి.వి. సీతారాం (టైపిస్టు), శ్రీ బి.వి. రమణారెడ్డి (ప్యూన్).

న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, ప్రధాన న్యాయమూర్తిగా వివిధ విధులను శ్లాఘాపాత్రంగా నిర్వహించిన సరసులు సహృదయులు సద్గ్రంథకర్తలు సాహితీసద్విమర్శకులు తెలుగువ్యుత్పత్తికోశ పథక సలహాసంఘాధ్యక్షులు ఆంధ్ర విశ్వకళాపరిషదుపాధ్యక్షులు అయిన శ్రీ ఆవుల సాంబశివరావుగారికి చేతలద్వారా మాటలద్వారా మనఃస్ఫూర్తిగా తెలుగువ్యుత్పత్తి కోశ పథకానికి సహాయాన్ని అందిస్తున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతాకుసుమాంజలులు.

1976 నుంచి తెలుగువ్యుత్పత్తికోశ పథకానికి నిధులను సమకూర్చి కొనసాగించిన నిఘంటు నిర్మాణ పోషణక్షణులు కళాపోషకులు సంస్కృతాంధ్రభాషాప్రియులు శ్రీ ఎమ్.ఆర్. అప్పారావుగారికి—

తమ అమూల్యాలైన సలహాలద్వారా పథక విజయానికి కారకులయిన, అనుభవజ్ఞులైన తెలుగు వ్యుత్పత్తికోశ పథక సలహా సంఘ సభ్యులు : డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, డాక్టర్ వడ్లమూడి గోపాలకృష్ణయ్య, డాక్టర్ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీమతి టి.ఎన్. అనసూయాదేవి, ఆచార్య జి.ఎన్. రెడ్డి, డాక్టర్ కొర్లపాటి శ్రీరామమూర్తిగార్లకు—

ఈ వ్యుత్పత్తికోశ పథకాభివృద్ధికి సర్వదా, సర్వథా సహకారాన్నందిస్తున్న ఆంధ్ర విశ్వవిద్యాలయ కార్యనిర్వహణదక్షులు సహృదయులు రిజిస్ట్రార్ శ్రీ ఎమ్. గోపాలకృష్ణారెడ్డి, ఎమ్.ఏ. (ఆనర్స్), బి.యల్. గారికి—

ఈ కోశాన్ని సర్వాంగసుందరంగా ముద్రించడంలో పూర్తిగా సహకరించిన సన్ముద్రణ దీక్షాపరతంత్రులు ఆంధ్ర విశ్వకళాపరిషన్ముద్రణాలయం డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి. మదనరాజు గారికి, అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎమ్.ఆర్.బి. నరసింహారావుగారికి, ముద్రణాలయ సిబ్బందికి హార్దిక కృతజ్ఞతలు.

తమ నిరంతర కృషివల్ల కోశ సంపూర్తికి కారకులయిన మా వ్యుత్పత్తికోశ పథక సిబ్బందికి

మనఃపూర్వకమైన అభినందనలు.

వాల్తేరు
27–1–1981

లకంసాని చక్రధరరావు
డైరెక్టరు, ప్రధాన సంపాదకుడు
తెలుగు వ్యుత్పత్తికోశ పథకం

ఆంధ్రరాష్ట్ర అవతరణకు
అసువులను అర్పించిన



అమరజీవి

శ్రీ పొట్టి శ్రీరాములు

తెలుగు వ్యుత్పత్తికోశ సలహాసంఘం

అధ్యక్షులు:

శ్రీ ఆవుల సాంబశివరావు, బి.ఏ., బి.యల్.

ఉపాధ్యక్షులు, ఆంధ్రవిశ్వకళాపరిషత్తు

సభ్యులు:

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, డి.లిట్.

గౌరవాచార్యులు, రవీంద్ర సాహిత్యం

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు

వాఙ్మయ మహాధ్యక్ష

డాక్టర్ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

కళా-ప్రపూర్ణ

హైదరాబాదు

శ్రీమతి టి.ఎన్. అనసూయాదేవి

మదనపల్లి

డాక్టర్ వావిలాల గోపాలకృష్ణయ్య

కళా-ప్రపూర్ణ

సత్తెనపల్లి

ఆచార్య జీ.ఎన్. రెడ్డి, ఎమ్.ఏ., పిఎచ్.డి.

తెలుగుశాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

డాక్టర్ కొర్లపాటి శ్రీరామమూర్తి, ఎమ్.ఏ., పిఎచ్.డి.; డి.లిట్.

తెలుగు శాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

డాక్టర్ ఎల్. చక్రధరరావు, ఎమ్.ఏ., పిఎచ్.డి.

కార్యదర్శి

డైరెక్టర్, ప్రధాన సంపాదకుడు

తెలుగువ్యుత్పత్తికోశ పథకం

అంకితం

మహామేధావి

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు తొలి ఉపాధ్యక్షులు



కీ.శే. డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి గారికి

తెలుగు వ్యుత్పత్తి కోశం

(క – ఘ)

క

క[1] వి. హల్లుల్లో తొలి వర్ణం, జిహ్వామూల హనుమూలీయ శ్వాన స్పర్శం, అల్పప్రాణం. అన్ని ద్రావిడ భాషల్లోనూ ఉంది.

< మూ.ద్రా. *క.

-క[2] ప్రత్య. వ్యతిరేకక్త్వార్థంలో వచ్చే ప్రత్యయం. ఉదా. కొట్టక, తిట్టక.

త. కై. క్రియానామాల చివర వచ్చే ప్రత్యయం < చెయ్-కెయ్; గోం. వాకె. వ్యతిరేకార్థక క్రియా విశేషణం; కుఇ. అరస్గే, అరఅ; కువి. -అకి; పర్జి. అక; గదబ. -అక.

< మూ.మ.ద్రా. -*అ-*క్.

< మూ.ద్రా. *అ.

-క[2] అనుచిత విభాగంవల్ల తెలుగులోని వ్యాకరణాదుల్లో ఏర్పడ్డ వ్యతిరేకక్త్వార్థక ప్రత్యయం.

-క[3] ప్రత్య. కొన్ని ధాతువులకు వచ్చే కృత్ప్రత్యయం. ఉదా.: అలుక, కినుక. పోక.

-క[4] ప్రత్య. ఆత్మనేపదార్థంలో అనుప్రయుక్తమైన "కొను" ధాతువుయొక్క క్త్వార్థక రూపమయిన "కొని"కి వికల్పంగా వచ్చే ఆదేశం. భాస్క.రా.అర. 2.102, జైమినీ భా. 7.23 (ఇది కవిత్రయంవారి గ్రంథాల్లో లేదు).

-క[5] (న్) ద్రు. రూ.చూ. కా[1](న్) ప్రత్య. "అగు"ధాతువుయొక్క నుజ్యంత రూపం; (క్రియావిశేషణత్వ వివక్షలో అను ప్రయుక్త మవుతుంది.)

ఉదా.: తెన్నగ(న్), బెట్టుగ(న్).

కంసలతొట్టి రూ. కంసల్తొట్టి. వి. బంగారం పనిచేసేటప్పుడు కంసాలి నీళ్లుపోసిపెట్టుకొనే మట్టిపాత్ర.

కంసల్తొట్టి రూ.చూ. కంసలతొట్టి. వి. బంగారం పనిచేసేటప్పుడు కంసాలి నీళ్ళుపోసిపెట్టుకొనే మట్టిపాత్ర.

కంసాదివంపని పో.చూ. కంసాలి. వి. చెక్కలతో ఇంటిని కప్పే పని.

కంసాల రూ. కంసాలి, కమసాలి, కమసాలె, కమ్మసాలి. వి. స్వర్ణకార జాతి. భోజ. 5.322.

నం. *కర్మశాలా*. కర్మాగారం, ప్రతిరోజూ పనిచేసే గది; ప్రా. *కమ్మసాలా*. కర్మాగారం; హిం.*కర్మకార్*. స్వర్ణకారుడు, కంసాలి, కమ్మరివాడు.

పో.చూ. క. *కమ్మఱ*, *కమ్మాఱ*. కమ్మరవాడు; తు. *కమ్మారె*; మ. *కమ్మాళన్*. శిల్పి, చిత్రకారుడు.

< ప్రా. కమ్మసాలా (అర్థవిపరి.).

కంసాలవాఁడు రూ. కమసాలవాఁడు. వి. కంసాలి.

కంసాలి రూ.చూ. కంసాల. వి. **1.** స్వర్ణకారుడు. ఆం.భా. 2.284; **2.** కొయ్యపనిచేసేవాడు, వడ్రంగి.

కంసాలికప్ప వి. టక్ టక్ మని శబ్దంచేసే కప్ప. **కంసాలిలాజు** వి. సమానమైన మట్టంలో ఇటికలను నిలువన అతికి కప్పు వేయటం.

కంసూరి వి. ద్వారబంధంపైకమ్మిమీద అడ్డంగా నిలిపిన చిన్న పట్టె.

కక వి. పెద్ద అడవుల్లోనూ, రాతికొండలపైన చిన్న పొదలాగ పెరిగే చెట్టు (Flocourtia Romoutchi: Gardenia latifolia).

కకవల్ల వి. లేత పసుపుపచ్చరంగు పూలుపూసే ఒకరకం మొక్క (Tylophora asthmatica).

కకపాల రూ. కక్కపాల. వి. **1.** సన్యాసులు చంకన ధరించే సంచి. హర. 5.10; **2.** మంగలిపొది. ఆం.భా. 2.301.

నం. *కక్షపాల*-; ప్రా. *కక్ఖపాల*-

క. *కచ్చవాళ*, *కక్షపాల*. చంకన తగిలించుకొనే సంచి.

< ప్రా. కక్ఖపాల-.

కకపిక రూ.చూ. కకాపిక. విణ. చెల్లాచెదరు, మిక్కిలి చెదరిన. అష్ట.మ.క. 2.105. వి. అల్లకల్లోలం, కలకలం, గత్తర.

కకపికపడు రూ. కకపికపడు. అ.క్రి. **1.** చలించు, హంస. 5.15; **2.** మిట్టిపడు, గర్వించు. **కకపికలుగా** క్రి.విణ. అల్లకల్లోలంగా. **కకపికలుచేయు** అ.క్రి. గందరగోళంచేయు; **కకపికపడు** (-పడు) రూ.చూ. కకపికపడు. అ.క్రి. **1.** చలించు; **2.** గర్వించు.

కకవిక రూ.చూ. కకాపిక. వి. **1.** తారుమారు సు.శ. 22; **2.** క్షుభితం, కలతనొందినది. నృసింహ. 2.7; **3.** అల్లరి, గత్తర; అవ్య. చెల్లాచెదరు. కళా. 8.102.

కకవికచేయు స.క్రి. కలచు, క్షోభింపజేయు. లక్ష్మీ. వి. 2.7. **కకవికపడు** రూ.చూ. కకపికపడు. అ.క్రి. **1.** మిక్కిలి చెదరు; **2.** కలగు; **కకవికలు** వి.బ.వ. యథాయథలు, చిందరవందర. సు.శ. 22; విణ. మిక్కిలి చెదరిన.

కకాపిక రూ. కకపిక, కకవిక, కకావిక. విణ. చెల్లాచెదరు. వరాహ. 3.59.

నం. కాకపికా-; ప్రా. కాకపికా, కకవికా.

పో.చూ. క. *కక్కరిబిక్కరి*. క్రూరత్వం.

కకావిక రూ.చూ. కకాపిక. వి. చెల్లాచెదరు. కళా. 8.58; విణ. కలిగిన, భయపడిన. శుక. 1.312.

కకావికలు వి.బ.వ. **1.** యథాయథలు; **2.** అల్లరి, గందరగోళం, గత్తర.

కకిముష్టి వి. ఒక రకం మొక్క (Caltis Cinnamomea).

కక్క[1] రూ. కక్కాయి. వి. 1. పినతండ్రి ; 2. అయ్య, నాన్న, తండ్రి.

నే. కాకా. పినతండ్రి ; ఒ. కాకా ; హిం. కాకా. అన్న, పినతండ్రి ; గు. కాకా. పినతండ్రి ; మరా. కాకా ; పార. కాకా. అన్న, పినతండ్రి ; ఉ. కాకా. పినతండ్రి.

క. కక్క, కాకా. పినతండ్రి ; పో.చూ. మ. కాక్క. అన్న ; త. కాక్క.

< ఉ. కాకా.

కక్క[2] వి. 1. పాయసం ; 2. పిండివంట ; 3. సంకటి.

పో.చూ. సం. కల్క-. జిగురు, జిగురుపదార్థం; పో.చూ. ప్రా. కక్క- గుజ్జులాంటి పదార్థం ; పో.చూ. పా. కక్క. జిగురు. బంక.

< ప్రా. కక్క-.

కక్క[3] వి. 1. మాంసం ; 2. పోకచెక్క, వక్క ; 3. అసహ్యం, మురికివస్తువు, అభ్రకం.

క. కక్క. అభ్రకం.

కక్క[4] వి. చేప.

పో.చూ. త. కయల్. ఒకరకం చేప ; మ. కయ్యాన్. నదుల్లో ఉండే ఒకరకం చేప ; గోం. కైక్. చిన్నచేప ; పర్జి. కెయ్ ; కొలా. కయి ; నా. కయ్యి.

పో.చూ. సం. కైవర్త-. జాలరి ; ప్రా. కెవట్ట-.

కక్క[5] వి. పాడె.

కక్కగట్టు వి. తిట్టుమాట.

కక్కపాల రూ.చూ. కకపాల. వి. 1. సన్యాసులు చంకనదాల్చే సంచి. విప్ర. 2.97 ; 2. మంగలిపొది.

కక్కర రూ. కక్కెర, క్రక్కెర. పో.చూ. కొక్కెర. వి. పెద్ద జాతి కొంగ (Anthropoides Virgo).

సం. కృకవాకు-. కోడి, నెమలి, తొండ, ఒకవిధమయిన పక్షి ; పా. కక్కర ;

క. కక్కర. ఒకజాతి పక్షి.

కక్కరకోడి వి. కౌజు, తిత్తిరిపిట్ట, చకోరం, ఒకజాతి కముజుకోడి (Francolinus pictus); **కక్కరజీనువాయి** వి. ఒకరకం జీనువపక్షి (Urolloncha punctulata).

కక్కరము విశ. కఠినమైన, మోటైన, కరుకు. ద్వి. భాగ. 4 ; వి. 1. కర్రచేయి, దారుహస్తం. మల్హ. 1.94 ; 2. కాఠిన్యం.

సం. కర్కర-. కఠినమైన, గట్టిగావున్న ; ప్రా. కక్కర-. కరకుతనం, గరుకు; దేశీ. కక్కర. నమిలేటప్పుడు పేలినట్లు ధ్వనిచేసే పదార్థం ; అమా. కక్కర- ; పా. కక్కరతా. కరుకు, కటువు ; కక్కరియ. కటువు ; హిం. కర్కర్. గట్టి, కఠినమైన ; గు. కకరుమ్. మృదువుగా లేని, గట్టి.

తు. కొక్కర. గరుకు.

< ప్రా. కక్కర-.

కక్కరించు అ.క్రి. మొరుగు, పెద్ద కేకలువేయు, అరచు. చెన్నబసవ. 2.30.

కక్కరాలు వి.బ.వ. గోధుమపిండివంట.

కక్కరించు చూ. కక్కరము.

కక్కసట చూ. కక్క.[2] వి. ముద్దపాకం, మంచిజిగురుపాకం.

కక్కసపడు చూ. కక్కసము.

కక్కసపెట్టు చూ. కక్కసము.

కక్కసము రూ. కరకస. కరకసా, క్రక్కస. విశ. 1. క్రూరం, ఘోరం. వేంక. పంచ. 3.11 ; 2. కరకు, వాడియైన, తీక్ష్ణం. పాండు. 4.236 ; 3. ఇరుకైన. ద్వి.పరమ. 1.44 ; 4. కఠినం, మోటైన. వి. 1. కశాబేధం, ఒకవిధమయిన కొరడా. జైమినీ.భా. 4.77 ; 2. దుష్కరత్వం. ఆము. 4.214 ; 3. కాఠిన్యం, నిర్బంధం. వైజ. 1.97 ; 4. సంకటం, బాధ, మనఃక్రోధం ; 5. గట్టి.

సం. కర్కశ-. విశ. గట్టి, స్థిరమైన, నిశ్చలమైన ; ప్రా. కక్కస- కఠినమైన, కరుకైన ; అమా. కక్కస. గట్టి, కఠినమైన, కరుకైన ; పా. కక్కస. గరుకు, మోటైన, కఠినమైన ; కక్కస్స. ; హిం. కర్కస్. గట్టితనం.

క. కక్కస, కక్కసత. గట్టితనం ; త. కక్కచమ్. కష్టం, గట్టితనం.

< ప్రా. కక్కస-.

కక్కసపడు అ.క్రి. 1. బాధపడు ; 2. తపించు, సంతాపించు ; 3. మోటుగా ప్రవర్తించు ; 4. గాసిల్లు. **కక్కసపెట్టు** రూ. కక్కసవెట్టు. స.క్రి. 1. బాధపెట్టు, సంకటపరచు. రామా. 8.192 ; 2. నొప్పించు, పీడించు. **కక్కసవెట్టు (-పెట్టు)** రూ.చూ. కక్కసపెట్టు. **కక్కసాలాడు** స.క్రి. వాదప్రతివాదాలుచేయు. **కక్కసించు** స.క్రి. బాధించు, హింసించు. రామాభ్యు. 6.172 ; **కక్కసిల్లు** అ.క్రి. నిండు, కిక్కిరిసి యుండు. ద్వి.సా.చ. 1.15.

కక్కసవెట్టు చూ. కక్కసము.

కక్కసాలాడు చూ. కక్కసము.

కక్కసించు చూ. కక్కసము.

కక్కసిల్లు చూ. కక్కసము.

కక్కసు రూ. కకుక్కస్, కక్కోజి, కక్కోజీ, కక్కోసు. వి. మరుగుదొడ్డి.

డచ్చి. కఖుఇస్. మరుగుదొడ్డి.

క. కక్కసు. మరుగుదొడ్డి ; త. కకుక్కచు, కకూక్కస్.

< డచ్చి. కఖుఇస్.

కక్కాయి రూ.చూ. కక్క[1]. వి. పినతండ్రి.

కక్కి[1] రూ. కక్కిత[1], కత్తి. వి. 1. ముప్ఫయిరెండు మల్లయుద్ధ విన్నాణాల్లో ఒకటి.

సం. కషిన్. వి. మల్లబంధ విశేషాల్లో ఒకటి.

కక్కి[2] వి. పినతల్లి.

నే. కాకీ. పినతల్లి ; ఒ., ఉ., హిం., గు., మరా., పార. కాకీ.

క. కక్కి. పినతల్లి, సవతితల్లి.

కక్కించు చూ. కక్కు1.

కక్కిత[1] రూ.చూ. కక్కి[1]. వి. మల్లయుద్ధ విన్నాణాల్లో ఒకటి. ప్రబంధ. 87.

క. కక్కిపడ. మల్లుల కుస్తీపట్లలో ఒకటి.

కక్కిత[2] వి. పొదలాగ ఎగబాకే లతా విశేషం (Argeyrea speciosa).

కక్కర పో.చూ. కక్కెర. వి. పొదకోడి, మచ్చలకోడి.
కక్కిరిజమ్ము వి. జమ్ములో ఒకరకం (Typhaceae species).
కక్కిరిబిక్కిరి వి. తారుమారు, తత్తరపాటు.
క. కక్కాబిక్కరి, కక్కాబిక్కి. భయం, హడలు; కక్కరిబిక్కరి. క్రూరత్వం, కుటిలం.
కక్కిసచెట్టు వి. ఒకరకం చెట్టు (posoqueria uliginosa).
పో.చూ. క. కక్కె, కక్కె. పసుపుపచ్చ పూలను గుత్తులు గుత్తులుగా పూసే ఒకరకం చెట్టు; తు. కక్కె.
కక్కు[1] రూ.చూ. క్రక్కు. స.క్రి. 1. వెలిబుచ్చు, వెడలించు. భార.భీష్మ. 2.397; 2. కడుపులోనిది వెలిబుచ్చు, వైజ. 2.100; వి. వాంతి, కక్కిన పదార్థం.
కక్కించు స.క్రి. డోకించు, వెడలించు, కక్కేటట్లుచేయు; కక్కుటాకు రూ.చూ. కక్కులటాకు వి. పసిబిడ్డలు పాలు కక్కుతుంటే, కక్కు ఆగిపోవటానికని వేలికి తొడిగే సన్నటి ఉంగరం; కక్కుడు వి. కక్కటం; కక్కుడుదోనె రూ.చూ. కక్కుదోనె. వి. మోటబొక్కెన నీళ్ళు కుమ్మరించే చోటు; కక్కుడుమొత్త వి. మోటబొక్కెన నీళ్ళు కుమ్మరించే చోటు; కక్కుతెవులు రూ. కక్కుదెవులు. వి. వాంతిరోగం; కక్కుదోనె రూ. కక్కుడుదోనె. వి. మోటబొక్కెన నీళ్ళు కుమ్మరించే చోటు; కక్కుదెవులు రూ.చూ. కక్కుతెవులు; కక్కులటాకు రూ. కక్కుటాకు. వి. కక్కులను ఆపటానికి వేలికి తొడిగే సాదా ఉంగరం; కక్కువాయి వి. కానరోగ విశేషం. త. కకుక్కవాయ్, కకుక్కవాన్. ఒకరకం దగ్గు.
కక్కు[2] పో.చూ. కఱకు. వి. రంపం మొదలగువాని పల్లు. భోజ. 4.60, పి.శకు. 4.86; 2. నన్నికల్లుకు వేసే గాటు.
కక్కుకొట్టు స.క్రి. గంట్లువేయు; కక్కుపెట్టు రూ. కక్కువెట్టు. స.క్రి. పదునుపెట్టు; కక్కురాయి వి. కరుకు రాయి, సానంద. 2.6; కక్కులకళ్ళెము వి. 1. రంపం కక్కులవంటి కక్కులున్న కళ్ళెం; 2. నిర్బంధించటం; కక్కులకొడవలి వి. పదునువైపు నొక్కులు నొక్కులుగా ఉన్న కొడవలి; కక్కువెట్టు(-పెట్టు) రూ.చూ. కక్కుపెట్టు. స.క్రి. పదునుపెట్టు; కక్కువేయు స.క్రి. ఒరపిడిపెట్టు, రంపానికి పదునుపెట్టు. క. కక్కు. రంపం మొ. వాటి కరుకు భాగం.
కక్కుపాల వి. ఒకరకం చెట్టు, కుక్కిరిక, వెర్రిపాల.
క. కకోల. పరిమళద్రవ్యం తీసే ఒకరకం చెట్టు.
కక్కురితి రూ.చూ. కక్కుఱితి. వి. 1. లోభం, ఆశ; 2. అశ్రద్ధ; 3. కష్టం, ఇబ్బంది; 4. తగనిపనికి పాల్పడటం.
కక్కుర్తి రూ.చూ. కక్కుఱితి. వి. 1. లోభం, ఆశ; 2. అలస్యం; 3. అశ్రద్ధ.
కక్కుర్తికాఁడు రూ.చూ. కక్కుఱితికాఁడు. వి. అత్యాశా పరుడు. లోభి. పిసినిగొట్టు, ద్వి.హరిశ్చ. ఉ. 542 పం., కక్కుర్తిపడు రూ.చూ. కక్కుఱితిపడు. స.క్రి. ఆశపడు. శివరా. 3.72.
కక్కుఱితి రూ. కక్కురితి, కక్కుర్తి, కక్కూతు, కక్కూరితి, కక్కూర్తి, కక్కూఱితి, కక్లూతు. వి. 1. ఆశ, లోభం. హరి. ఉ. 3.237; ప్రభా. 1.118, జైమినీభా. 6.234; 2. అశ్రద్ధ.
క. కకూర్తె, కకుళితె, కక్కులాతె, కక్కులతె, కక్కులితె. ఆశ, లోభం.
కక్కుఱితికాఁడు రూ. కక్కుర్తికాఁడు, కక్కూర్తికాఁడు కక్కూఱితికాఁడు. వి. లోభి. నార.పంచ. 1.320: కక్కుఱితి పడు రూ. కక్కుర్తిపడు, కక్కూఱితిపడు. స.క్రి. ఆశపడు. శివరా. 3.72.
కక్కుస్ రూ.చూ. కక్కను. వి. మరుగుదొడ్డి.
కక్కూతు రూ.చూ. కక్కుఱితి. వి. కక్కుర్తి, లోభం.
కక్కూరితి రూ.చూ. కక్కుఱితి. వి. లోభం, ఆశ.
కక్కూర్తి రూ.చూ. కక్కుఱితి. వి. 1. ఆశ, లోభం; 2. ఇబ్బంది, కష్టం.
కక్కూర్తికాఁడు రూ.చూ. కక్కుఱితికాఁడు. వి. అశా పరుడు, లోభి; కక్కూర్తిగా క్రి.విజ.ద్రు. కష్టంగా, ఆశగా; కక్కూర్తిపడుచు స.క్రి. ఆశపెట్టు, లోభపెట్టు.
కక్కూఱితి రూ.చూ. కక్కుఱితి. వి. ఆశ, లోభం. సారంగ. 2.109.
కక్కూఱితికాఁడు రూ.చూ. కక్కుఱితికాఁడు. వి. లోభి, ఆశాపాతకుడు. ద్వి.హరిశ్చ.ఉ. 452; కక్కూఱితివడు(-పడు) రూ.చూ. కక్కుఱితిపడు. స.క్రి. ఆశపడు. చంద్రా. 2.74; కక్కూఱితివఱచు స.క్రి. ఆనగొల్పు, లోభపెట్టు.
కక్కెర రూ.చూ. కక్కర. వి. 1. పక్షివిశేషం. హరిశ్చ. 2.23; రసిక. 1.67; 2. ఒక పెద్ద జాతికొంగ. అం.భా. 2.92.
కక్కోజి రూ.చూ. కక్కను. వి. మరుగుదొడ్డి.
కక్కోజీ రూ.చూ. కక్కను. వి. మరుగుదొడ్డి.
కక్కోను రూ.చూ. కక్కను. వి. మరుగుదొడ్డి.
కక్తి రూ.చూ. కక్కి.[1] వి. మల్లబంధ విశేషం; ముప్పయి రెండు విన్నాణాల్లో ఒకటి.
కక్లూతు రూ.చూ. కక్కుఱితి. వి. అత్యాశ, తగనిపనికి పాల్పడటం.
కక్షిదారుడు వి. వ్యాజ్యంలో ఎదిరిపక్షంవాడు.
క. కక్ష-గార.
<సం. కక్షిన్- + పార. దార్ + -డు.
కగ్గ రూ.చూ. కగ్గము. వి. కత్తి, ఖడ్గం.
కగ్గము రూ. కగ్గ. వి. కత్తి, బాకు. ఘటికా. 1.83.
సం. ఖడ్గ- కత్తి; ప్రా., అమాగ., పా., అప. ఖగ్గ; హిం. ఖర్గ్, ఖగ్గ్, కడ్గ్.
క. కడుగ; త. కట్కమ్.
<ప్రా. ఖగ్గ-.
కగ్గించు చూ. కగ్గు.
కగ్గు అ.క్రి. 1. నల్లబడు. కకుత్థ్స. 1.210; 2. కందు. విప్ర. 2.53; 3. వివర్ణమగు. వి. వివర్ణం. అష్టమక. 3.172.
పో.చూ. క. కర్గు. నల్లబడు: కరి. కములు, మాడు; తు. కర్‌న్‌తుని. వెలిసిపోవు; కర్‌జ్క. మాడిపోవు, కమిలిపోవు; త. కరుకు, కములు; కరుకుక్క కములు, వేడివల్ల నల్లబడు; మ. కరియుక. వేడివల్ల నల్లబడు; తొద. కఠ్‌ఫ్- (కటేత్-). -నల్లబడు; కర్‌య్. కములు;

గోం. *కర్‌ల్‌-*. కాలు; *కర్‌వానా*. మండు; పర్జి. *కైర్-కెర్వ్*. మండు, కాలు; గ. *కరిద్‌-*. మాడిపోవు; కువి. *కరిఅ*. నలుపు; కురు. *ఖరయ్*. కమిలిపోవు; బ్రా. *ఖర్‌-*. కోపం, నిప్పు.

పో.చూ. నం. *కాల-*. నలుపు; పో.చూ. పార. *క్రెజ్*. ముదురు ఎరుపు; ఉ. *క్రెజ్*.

<మూ.ద్రా. *కర్-.

కగ్గించు స.క్రి. కందజేయు, జంకించు; కగ్గులు వి. బ.వ. **1.** అగ్నికణాలు; **2.** మిణుగురులు; కగ్గువాఱు అ.క్రి. రంగుమాయు, కందు, నల్లబడు.

కంక[1] రూ. కంగ, కనక[2]. వి. నదనపు వెదురు, పెన్వెదురు, సన్నగా పొడుగ్గా గట్టిగా వుండే ఒకరకం వెదురుమొక్క (Bambos stricta, Dendrocalamus strictus).

పో.చూ. త. *కల్‌ముంగిల్*.

కంకపుల్ల వి. నవారు నేతలో పేకదారం చుట్టిన పుల్ల. కంకబద్ద రూ. కంకిబద్ద. వి. **1.** గూన పెంకును నునుపు చెయ్యటానికి కుమ్మర్లు వాడే పలచని కొయ్యముక్క; **2.** వింటిబద్ద; **3.** ఉన్ని ఏకటానికి నరం కట్టిన వెదురుబద్ద; కంకబొంగు నేలమీద మోసే ఊద్రైకొయ్య.

కంక[2] వి. **1.** ఒకవైపు సూదిలాగాను, రెండోవైపు వెడల్పుగానూ, పలుగులున్న పనిముట్టు; **2.** కొండప్రాంతాల్లో కలుపుతీయడానికి ఉపయోగించే ఒకరకం పనిముట్టు.

కంకటి[1] రూ. కంగటి. వి. మంచం. శుక. 1.115.

పో.చూ. నం. *ఖట్వాకా, ఖట్వా*. మంచం; పో.చూ. ప్రా. *ఖట్టా*; అమాగ. *ఖట్టంగ*. మంచంకోళ్లు మొదలైనవి; నే.కుమా.అ.బెం.బి. *ఖాట్*; హిం. *ఖట్, ఖాట్*. మంచం; *ఖట్వా*. చిన్నమంచం; గు. మరా. *ఖాట్*; పం. *ఖాట్ట్*; ల. *ఖాట్*; సిం. *ఖటా*; ఉ. *ఖట్, ఖాట్, ఖట్వల*. చిన్న మంచం.

క. *ఖట్వా, ఖట్వె*. మంచం.

కంకటిరజ్జు వి. మంచం అల్లేతాడు, నులక.

కంకటి[2] వి. **1.** ఆయుధ విశేషం; **2.** కత్తి.

కంకటిలు రూ.చూ. కంకటిల్లు. అ.క్రి. ఎక్కిళ్ళు వచ్చేట్లు ఏడ్చు, బెదురు.

కంకటిల్లు రూ. కంకటిలు. అ.క్రి. ఎక్కిళ్ళు వచ్చేట్లు ఏడ్చు, బెదురు.

కంకణం వి. స్తంభంచుట్టూ కట్టగావేసిన పలచని రేకుచుట్ట.

కంకణము పో.చూ. కంకణాయి. వి. **1.** జలపక్షి విశేషం, కంకణాయి. ఆము. 4.101, యయా. 2.24; **2.** రావులుగు. ఆం.భా. 2.91; **3.** ముత్యాలు, పగడాలు మొదలైనవి చేర్చికట్టే నరం.

నం. *కంక-*. నారాయణపక్షి; ప్రా. *కంక*. పక్షివిశేషం; పా. *కంక*. నారాయణపక్షి; అమా. *కంక*. పక్షివిశేషం.

క. *కంక*. నారాయణపక్షి; త. *కంకణమ్*. జలపక్షి విశేషం.

కంకణాయి పో.చూ. కంకణము. వి. **1.** జలపక్షి విశేషం; **2.** గట్టిగా కూతకూసే ఒక చిన్నపిట్ట; **3.** బిగ్గరగా స్ఫుటంగా మాట్లాడటం (అర్థవిపరి.).

కంకర[1] రూ. కంకరి. వి. **1.** ఇళ్ళు మొదలైనవాటికి ఉపయోగించే లేపనద్రవ్య విశేషం, రానున్నం. ఆం.భా. 2.17; **2.** శిలావిశేషం; **3.** సన్న గులకనేల, మొరెపు రాళ్ళున్న నేల; విణ. పరుషం.

నం. *కర్కర-*. గట్టి, స్థైర్యం; ప్రా. *కక్కర*. రాయి, గులకరాయి; మహా.ప్రా. *కక్కర*. గట్టి, కరుకు; అమా. *కక్కర*. చిన్నరాయి, గులకరాయి; పా. *కక్కరతా*. గరుకుతనం; *కక్కరియ*. కరుకుతనం; నే. *కంకర్*. చిన్నరాయి; అ. *కఁకర్*; బెం. *కాకర్, కాంకర*; హిం. *కంకర్, కాకర్*. చిన్నరాయి; సిం. *కకిరో*; ఒ. గు. *కంకర*. చిన్నచిన్న రాతిముక్కలు; మరా. *కయ్‌కర్*; ఉ. *కంకర్*. అనేకచోట్ల దొరికే సున్నపురాయి.

క. *కంకరె*. రాతిమొరుం, చిన్నరాయి; త. *కంకర్*. సున్నపురాయి.

<ప్రా. కక్కర-.

కంకరగాడిద చూ. కంచరగాడిద. వి. అశ్వతరం, కంచరగాడిద. సానంద. 2.80. కంకరతల వి. మూర్ఖుడు, అజ్ఞాని. కంకరనేల వి. మొరపురాళ్ళనేల. కంకరమొరం వి. సున్నపురాతిముక్కలు. కంకరరాయి వి. గట్టిరాయి.

కంకర[2] రూ. కంకెన, కంకెర. వి. **1.** గింజలు పట్టని ఎన్ను; **2.** గింజలు రాల్చిన కంకి, యెదిగిన కంకి.

కంకరబేడ వి. గూనపెంకును నునుపుచేయటానికి కుమ్మర్లువాడే పలచని కొయ్యముక్క.

కంకరము వి. **1.** నీళ్ళు కలిపిన మజ్జిగ; **2.** కుచ్చితం.

కంకరి రూ.చూ. కంకర.[1] వి. **1.** సున్నం మొదలయినవి; **2.** లేపన విశేషం.

కంకరేటు రూ.చూ. కాంక్రీటు. వి. సిమెంటు, సన్నగులక, ఇసక కలిపిన మిశ్రం.

కంకాలము వి. ఏభైమూడు అస్త్రాల్లో ఒకటి.

కంకాళం వి. పెద్ద ఆకారం.

నం. *కంకాళ-*. అస్థిపంజరం.

<నం. కంకాళ-. (అర్థవిపరి.).

కంకి[1] వి. **1.** వరిఎన్ను, జొన్నఎన్ను, కంకెర. రామలిం.శ. 15; **2.** గింజలు పట్టిన ఎన్ను. ఆం.భా. 2.236.

క. *కంకి, కంకు*. జొన్న, నజ్జ మొదలయినవాని ఎన్ను. పో.చూ. తు. *కొరలు*. ఎన్ను; పో.చూ. త. *కరుక్కాయ్*. పరిపక్వానికిరాని చిన్నపండు, పల్చటి ఎన్ను.

కంకికర్ర వి. దిమ్మెన దుక్కను పట్టిఉండే పొడుగాటి కొయ్య. వ్యు. కంకివంటి కర్ర. కంకికాడ వి. జొన్నదంటు, సీయంచ. కంకిగుండు వి.గింజలు రాల్చటానికి కళ్ళంలో పడుగుమీద తోలించే రాతిగుండు. కంకిజల్ల వి. డొల్లకంకులు పోసుకునిపోవటానికి వెదురుబద్దల్తో అల్లిన పెద్ద జల్ల. కంకిదంతె వి. కళ్ళంలో, కంకులు నెరపటానికి ఉపయోగించే కొయ్య పనిముట్టు. కంకినోరు వి. వికారమైన ముఖం. వ్యు. కంకివంటి నోరు. విశాలమైన నోరు అని ఫలితార్థం. కంకివడు కంకులు నెరపిన కళ్ళం. కంకిపురుగు వి. జొన్నకుపట్టే ఒకవిధమైన తెగులు. కంకిపొఖక రూ. కంకిపొనక. వి. డొల్లకంకులు

పోసుకొనిపోవటానికి వెదురుబద్దల్తో అల్లిన జల్ల. కంకిపొనక రూ.చూ. కంకిపొణక. కంకిబొడ్డె వి. చిన్నకంకి. కంకిమండె కంకులతో వేసిన నలుచదరపు కుప్ప. కంకివేయు రూ. కంకెవేయు. అ.క్రి. పైర్లు పంటకారుకువచ్చు.

కంకి[2] పో.చూ. కంకి.[1] రూ. కంగి. వి. పొదగా పెరిగే కంచె మొక్క (pisonia aculeata, wiled).

కంకిపుత్తడి వి. ఓషధీ విశేషం. కంకిపుత్రి వి. ఓషధీ విశేషం. కంకిబద్ద రూ.చూ. కంకబద్ద. వి. సన్నగా, పొడుగ్గా వుండే ఒకరకం వెదురుమొక్క. కంకిబొంగు వి. కంకిపుత్రి, ఒకరకం కంచెమొక్క (pisonia aculeata).

కంకితెచ్చు స.క్రి. బలవంతంగా గుంజితెచ్చు.

కంకివాయువురోగము వి. ఒకవిధమైన జబ్బు.

కంకినరు చూ. కను[1].

కంకు[1] స.క్రి. గద్దించు, తిట్టు. వి. **1.** గద్దింపు, తిట్టు; **2.** నోట్లోపెట్టుకొని పళ్ళతో కొరికి తినటం; **3.** అయిష్టం.

పో.చూ. క. *కంగు*. కోపం.

పో.చూ. సం. కాంక్షా-. కోరు, ఆశించు, వేచియుండు; *కష.* పోటీ, స్పర్థ; ప్రా. *కంఖ్*. కోరు; అ.మా. *కంఖా*. కోరిక, సంపద కావాలనే కోర్కె, అత్యాశ; పా. *కంఖా*. శంక, అనిశ్చితం.

<ప్రా. కంఖ్ (అర్థవిపరి.).

కంకుడు[1] వి. గద్దింపు, తిట్టు. కంకులుపెట్టు స.క్రి. దూరు, నిందించు, తిట్టు.

కంకు[2] స.క్రి. ఎగరవేయు.

కంకుడు[2] వి. ఎగరవేయటం. కంకుడుకాయ వి. పిల్లలాడుకునే బంతివంటి గుండ్రని కాయ. చమ. 3.117.

కంకుడు[3] రూ.చూ. కుంకుడు. వి. నబ్బులాగ నురగనిచ్చే ఒక రకం కాయ, కుంకుడుకాయ (Sapindus trifoliatus).

కంకెడు రూ.చూ. కమికెడు. వి. పిడికెడు.

కంకెన రూ.చూ. కంకర[2]. వి. కళ్ళంలో గింజలు రాల్చిన కంకి, మెదిగిన కంకి.

కంకెర రూ.చూ. కంకర[2]. వి. **1.** కళ్ళంలో గింజలు రాల్చిన కంకి, పిప్పికంకి; **2.** జొన్న, సజ్జ మొ॥వాని ఎన్ను.

కంకెవేయు రూ.చూ. కంకివేయు. అ.క్రి. పైర్లు పంటకారుకు వచ్చు.

కంకేళి రూ. కంగేలి, కంగేళి. వి. అశోకవృక్షం. యయా. 4.20.

సం. -*కంకేలి*-.అశోకవృక్షం; ప్రా. *కంకేలి, కంకెల్లి, కంకేల్ల*;. అ.మా. *కంకిల్లి, కంకెల్లి*; మరా. *కంకోల*; క. *కంకేల్లి, కంకలి*; త. *కాకోలి*.

<సం. కంకేలి-.

కంకేళ్ళు పో.చూ. కంకర[2]. వి. కళ్ళంలో గింజలు రాల్చిన కంకి, పిప్పికంకి.

కంఖాణము రూ.చూ. కంఖాణి. వి. **1.** గుర్రం. నిరంకు. 4.125; **2.** ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుదేశం, ఆ దేశంనుంచి వచ్చిన గుర్రం.

కంఖాణి రూ. కంఖాణము. వి. ఆఫ్ఘనిస్థానం పరిసర ప్రాంతాలనుంచి కొనితెచ్చిన మేలిరకం గుర్రం. వరాహ. 5.27.

కంగ రూ.చూ. కంక[1]. వి. సన్నగా, పొడుగ్గా, గట్టిగా వుండే ఒకరకం వెదురుమొక్క (Bambusa Stricta, Dendro Calamus Strictus).

కంగటి రూ.చూ. కంకటి[1]. వి. మంచం. పండి.చ. 3.521.

కంగటికాలు వి. మంచంకోడు. జైమినీ భా. 5.85. కంగటికాళ్ళు వి.బవ. గాడిదకాళ్ళులాగఉండే కాళ్ళు, వంకరకాళ్ళు, పంగటికాళ్ళు. కంగటికాళ్ళవాఁడు వి. ముట్టుమోకాళ్ళ వాడు.

కంగరు రూ. కంగారు[3]. వి. ఒకరకం నిచ్చెన, నూలునిచ్చెన.

కంగలు చూ. కంగు[3]. వి.బ.వ. వేయించిన సెనగలు.

కంగవ వి. స్థానం, చోటు, నెలవు, కందువ.

కంగాణము వి. కళ్ళంలో కావలి (చిట్టివలస శాసనం, విశాఖ జిల్లా. క్రీ.శ. 1080).

త. *కంకాణమ్*. పొలాల్లో భూస్వామికి బదులుగా ఉంచిన కావలి; *కంకాణి*. పై విచారణచేయు; పొలాలను అజమాయిషీచేసే అధికారి; *కణ్*. కన్ను; *కాణ్*. చూచు.

<త. కంకాణమ్.

కంగాణముచేయు స.క్రి. ధాన్యాన్ని నూర్చు.

కంగాణాలు చూ. కంగాణము. వి.బ.వ. పంటకళ్ళంలోని కావలి మంచెలు.

కంగాబింగా రూ. కంగామింగా. క్రి.విణ. **1.** నలిగీనలగనట్లుగా; **2.** తొందరగా (ధ్వన్యను.).

కంగామింగా రూ.చూ. కంగాబింగా. క్రి.విణ. **1.** నలిగీనలగ నట్లుగా; **2.** తొందరగా.

కంగారి[1] క్రి.విణ. చీదరగా వుండే.

కంగారి[2] రూ.చూ. కంగారూ. వి. ఒక జంతువు.

కంగారి[3] చూ. కంగారు[1]. వి. కలత, పోరు.

కంగారు[1] పో.చూ. కలఁగు. వి. **1.** కలత, కలవరం. భాగ. 9.583; **2.** మనఃక్షోభం. మొల్ల. రా. కిష్కిం. 24; **3.** యుద్ధం. ఆం.భా. 2.222.

నే. *ఖంగార్*. వినాశం; ఒ. *ఖంగార*. భయంకరం, తీవ్రం; మరా. *ఖంగార్*. నాశనం. శిథిలం; పార. *కంగర్*. మూర్ఖత్వం.

క. *కంగాలు, కంగారు*. కోపం, కలవరపాటు; *కంగు*. కోపం; తు. *కంగాలు*. కలవరపాటు.

<మరా. ఖంగార్.

కంగారుపడు అ.క్రి. తికమకపడు, తొందరపడు, గాబరాపడు.

కంగారు[2] రూ.చూ. కంగారూ. వి. ఆస్ట్రేలియాలో ఉండే ఒక రకం జంతువు.

కంగారు[3] రూ.చూ. కంగరు. వి. ఒకరకం నిచ్చెన.

కంగారూ రూ. కంగారి,[2] కంగారు[2]. వి. ఆస్ట్రేలియాలో నివసించే ఒకరకం జంతువు.

ఇం. *కంగారు* (Kangaroo). ఆస్ట్రేలియన్. కంగారూ, కంగారు.

<ఇం. Kangaroo.

కంగాలు పో.చూ. కంగాళి. వి. **1.** అసహ్యం, రొచ్చు;

2. చెడిపోయినది ; విశ. చెడిన, నీచమైన.

పో.చూ. క. *కంగాలి*. దైన్యం, దౌర్భాగ్యం.

కంగాళము రూ.చూ. గంగాళము. వి. వర్తులాకారంగా ఉన్న లోహపాత్ర.

కంగాళి రూ.చూ. కంగాళీ. వి. **1.** అల్లరి ; **2.** తతబాటు ; **3.** కల్తీ.

కంగాళిచేయు స.క్రి. కంగారుపెట్టు, లోతుపాతులు తెలిసికొను.

కంగాళీ రూ. కంగాళి. విశ. **1.** నీచమైన ; **2.** కలవరపడిన ; **3.** పాడైపోయిన ; **4.** దిక్కుమాలిన ; వి. **1.** సంకరం ; **2.** రోత ; **3.** అల్లరి.

బెం. *కంగాల్*. దారిద్ర్యం ; ఒ. *కాగాల్* ; హిం. *కంగాలీ* ; సిం. *కకాల* ; మరా. *కంగాల్* ; పార. *కంగాలహ్*.

క. *కంగాలి*, *కంగాళి*. యాచకుడు.

<మరా. కంగాల్.

కంగాళీబత్తెము వి. నీచమైన బత్తెం, పనికిమాలినబత్తెం. **కంగాళీమంచము** వి. అసహ్యంగాఉన్న పడక, దౌర్భాగ్యపు మంచం. **కంగాళీవాడు** వి. నీచమైన బుద్ధిగలవాడు.

కంగి రూ.చూ. కంకి[2]. వి. పొదగా పెరిగే కంచెమొక్క **(Pisonia aculeata)**.

కంగించు చూ. కంగు.[3] స.క్రి. **1.** గుట్టు బయటకు లాగటానికి యత్నించు ; **2.** కదిలించు, ప్రోత్సహించు ; **3.** కోపింపచేయు.

కంగివేత పో.చూ. కంగి. వి. వెదురుబద్దల అల్లకం.

కంగిన వి. యుద్ధం. ఆం.భా. 2.222.

మ. *కజాణిప్పు*. తగాదా, పోట్లాట.

కంగు[1] వి. **1.** జరీ మొదలైనవాటితో వంకరగా ఏర్పరచిన కన్ను. రం.రా. 1.75, విజయ. 2.157, ఉ.హరివ. 1.59; **2.** సరిహద్దు ; **3.** మడత.

త. *కంగు*. వరస, క్రమం, అంచు.

కంగు[2] రూ.చూ. క్రంగు. వి. మోగటంలో ధ్వనికి అనుకరణం.

త. *కణీర్*. ఇత్తడి, కంచు మొదలైన లోహవస్తువులు ఒకదానికొకటి తగలటంవల్ల కలిగే ధ్వనికి అనుకరణం.

కంగుకంగు వి. మోగటంలో ధ్వనికి అనుకరణం. **కంగున** క్రి.విశ. ద్ర. **1.** పెద్దగా, స్పష్టంగా ; **2.** ప్రతిధ్వనిలా. **కంగుమను** అ.క్రి. గంటవలె మోగు, ప్రతిధ్వనించు.

కంగు[3] అ.క్రి. **1.** తప్తమగు. రాజ.చ. 3.79 ; **2.** చలించు, కదలు.

పో.చూ. క. *కఱంగు*. నల్లబడు ; *కంగు*. కోపం ; తు. *కరెంచుని*, *కరంటుని*. నలుపుచేయబడిన ; *కరంకు*, కమలు ; త. *కరుకు*. కమిలిపోవు ; *కరుక్కు*. మండు, కములు ; మ. *కఱక్కు*. మాడు.

కంగు[4] వి. బిడ్డలకుపోసే చనుబాలాముదం, ఉగ్గు.

కంగు[5] వి. **1.** పరిహద్దు ; **2.** మడత ; **3.** పక్షం ; **4.** ఉప్పు బట్టీలోని గీతపై పిల్లవాడు నిల్చొని ఇటూఅటూ దాటిపోకుండా కాయడం.

కంగురాయి పో.చూ. కంగు[1]. వి. తులసికోటపై అంచున అందానికి కట్టిన ఆకువంటి నిర్మాణం.

కంగులు వి.బవ. కొర్రలు.

కంగేలి రూ.చూ. కంకేళి. వి. అశోకవృక్షం.

కంగేళి రూ.చూ. కంకేళి. వి. అశోకవృక్షం. యయా. 4.20.

కంగొత్తినబావ వి. పొనదానికివాడే మట్టిపాత్ర.

కంగొనబాఱు అ.క్రి. అలుముకొను, విస్తరిల్లు.

కంగోరా వి. వజానేతకోసం అమర్చిన దొడ్డిలో కన్నాల బల్ల నుంచి కుచ్చుతాళ్ళకిందికి గుంజి తగిలించటానికి గాళ్ళు చేసిన చెక్క.

కంగోరా(లు) వి. పూలమొక్కలు పెంచడానికివాడే చిన్నతొట్టి.

కంగోరి వి. ఆర్చి, డోము, ఇటుకలతో కట్టిన విలువంపుగా ఉండే నరంబి.

హిం. *కంగూర*. శిఖరం, బురుజుపై గోడ; మరా. *కంగోరా* ; గు. *కంగూర* ; పార. *కంగూరా*.

క. *కంగోరె*. ఆర్చి, డోము (నగిషీ చెక్కిన).

<మరా. కంగోరా.

కంగోరు వి. **1.** నిడుపుకాసె ; **2.** చెరగునేతలో డిజైను వెయ్యటానికి పొడుగ్గా దూర్చిన రంగుదారం.

క. *కంగోరె*. నగిషీలు చెక్కబడిన మదురు, నొక్కులు పడిన గీత, నొక్కులు నొక్కులు పడ్డ గీతలు.

కంగోరుపావడ వి. పొడుగు కొవలుంచి కుట్టిన గాగర. ఆం.భా. 2.158.

కంగోర్మురాయి వి. అంచులు ఒత్తిఉన్న కూజా.

కచ రూ.చూ. కచ్చు[1]. వి. **1.** దట్టి, కాసె ; **2.** గోచి, గుహ్యంబరం ; **3.** వెనుకకు దోపుకునే దోపతి కొంగు ; **4.** ఆడుగురి.

కచరించు స.క్రి. కచ్చపోసి బట్టకట్టు. సాంబో. 5.8.

కచటం రూ.చూ. కచ్చడము[1]. వి. పైన గూడుఉన్న ప్రయాణపు బండి.

కచడా రూ.చూ. కచ్చడము[1]. వి. బండిమీది గూడు, సవారి.

కచరం రూ.చూ. కచ్చడము[1]. వి. పైనగూడుఉన్న ప్రయాణపు బండి.

కచలం రూ.చూ. కచ్చడము[1]. వి. పైనగూడుఉన్న ప్రయాణపు బండి.

కచిక రూ.చూ. కచ్చిక. వి. **1.** కాలిన పిడక చూర్ణం ; **2.** బాగా కాలి చల్లారిన పిడకముక్క.

కచిక్కు వి. పొడిచేటప్పుడు కలిగే ధ్వనికి అనుకరణం. విష్ణు. పు. ఉ. 4. ఆ.

క. *కచక్*, *కచిక్*, *కమంక్*. బురదలో రాయి పడటంవల్ల కల్గిన శబ్దం ; తు. *కచకచ*. జిగట ద్రవాన్ని గిలకరించేటప్పుడు వచ్చే ధ్వని ; త. *కచక్క*. బురదలో రాయి పడటంవల్ల కల్గిన శబ్దం. పో.చూ. కోట. *కొచక్స్*. ఆకస్మాత్తుగా.

కచిగడ్డి వి. ఒకవిధమైన నూనెను తయారుచేయడానికి ఉపయోగించే సుగంధభరితమైన గడ్డి (cymbopogon colaratus).

కచివివి మందారపు చెట్టు (Bauhina variegata).

హి. కచనర్ : ఉ. బొంరర ; త. సెగపుము బోరి.

కచిహరి రూ. కచేహరి. వి. కార్యాలయం.
హిం., ఉ. కచ్ హరీ.
<ఉ. కచ్‌హరీ.

కచేరి రూ.చూ. కచేరీ. వి. కార్యాలయం.

కచేరీ రూ. కచేరి, కచ్చిరి, కచ్చీరి, కచ్చేరి, కచ్చేరీ, కసేరీ. వి. **1.** ప్రభుత్వ కార్యాలయం ; **2.** న్యాయస్థానం ; **3.** భోగమాట ; **4.** సదనం ; **5.** ఇష్టాగోష్ఠి ; **6.** కొలువు కూటం ; **7.** గానసభ.
సం. కృత్యాగార- ; ప్రా. కచ్చా అర- ; బెం. కాచారీ; హిం., ఉ. కచ్ హరీ. చావడి, కార్యాలయం ; మరా. కచేరీ. కార్యాలయం, న్యాయాలయం ; సింహ. కచరీ ; పార. కచేరీ.
క. కచేరి. కచ్చేరి. సభామందిరం, చావడి, న్యాయాలయం, కార్యాలయం ; త. కచ్చేరి. కార్యాలయం, న్యాయాలయం మొ.
<మరా. కచేరీ.

కచేహరి రూ.చూ. కచిహరి. వి. కార్యాలయం.

కచోరము వి. కచ్చూరం, గంధకచోరం (Curcuma zedoo-ria).
సం. కచోర, కర్చూర ; ప్రా. కచ్చూర. ఔషధమూలిక ; నే. కచ్చూర ; హిం. కచుర్ ; పం. కచూర్ ; మరా. కచోరా, కచోల ; పార. కచూర్ ; ఉ. కచూర్.
క. కచోర, కచ్చూర.
<మరా. కచోరా.

కచ్చ[1] రూ. కచ. వి. **1.** దట్టి, కాసె. భార.విరా. 2.17 ; **2.** గోచీ, గుహ్యాంబరం. హరి.పూ. 7.13 ; **3.** ఉపస్థేంద్రియం. ఆం.భా. 2.136 ; **4.** వెనుకకు దోపుకొనే దోవతి కొంగు.
క. కచ్చె. గోచి, గుహ్యాంబరం, కౌపీనం, వెనుకకు దోపుకునే ధోవతి కొంగు ; కొర. కచ్చె ; తు. కచ్చ, కచ్చె. గోచి, గుహ్యాంబరం ; త. కచ్చై. మొలతాడు, దట్టి, కాసె ; కచ్చమ్. గోచి ; కమ్చ. దట్టి, కాసె ; మ. కచ్చ. గోచి, దట్టి, కాసె ; కోట. కచ్వ్ ; తొద. కొంచ్.
సం. కక్షా. దోవతికొంగు, మొలగుడ్డ ; పా. కచ్ఛా. మొలగుడ్డ ; అమాగ. కచ్ఛ. మొలగుడ్డ ; ప్రా. కచ్చ - కచ్ఛా. మొలగుడ్డ.
<ప్రా. కచ్చ-.
కచ్చకాఁడు వి. కౌపీనవంతుడు, ముని. కువలచ. 5.40. కచ్చఁగట్టు[1] అ.క్రి. కాసె బిగించు. కచ్చపోయు అ.క్రి. గోచీపెట్టు. కచ్చబిగించు **1.** అ.క్రి. పోరుకు సిద్ధమగు ; **2.** గోచిపెట్టు. క్రీడా. వ. 92. కచ్చమొదలు వి. యోని మూలం. కచ్చల్లోకందులువేయించు అ.క్రి. అతికామియగు ; స.క్రి. తొందరపెట్టు. కచ్చించు[3] అ.క్రి. **1.** కచ్చకట్టుకొను, కచ్చ బిగించుకొను. బసవ. 6.579 ; **2.** సన్నద్ధమగు. హరి.పూ. 9.95.

కచ్చ[2] రూ.చూ. కచ్చా. విశే. నాటు, మొరటు.

కచ్చ[3] రూ.చూ. కచ్చె[1]. వి. కక్ష, పగ.
కచ్చఁగట్టు[2] అ.క్రి. పగపట్టు. కచ్చపోతు రూ.కచ్చపోతు. వి. **1.** పగసాధించేవాడు ; **2.** కుట్లబోతు. కచ్చలుగిల్లేవాడు వి. విరోధాలు కల్పించేవ్యక్తి.

కచ్చకాయ(రంగు) రూ.చూ. గచ్చకాయ (రంగు) వి. గచ్చకాయ రంగు, సిమెంటు రంగు.

కచ్చడ రూ.చూ. కచ్చడము. వి. పైన గూడుఉన్న ప్రయాణపు బండి.

కచ్చడపుబండి చూ. కచ్చడము[1].

కచ్చడము[1] రూ. కచటం, కచడా, కచరం, కచలం, కచ్చడ, కచ్చరం, కచ్చలం. వి. **1.** దూది మొ. వాటిని తెచ్చేబండి ; **2.** సవారీ బండి.
సం. శకట-. బండి ; మరా. ఛకడా. బండి.
క. శకటు, చక్కడి. బండి.
< సం. శకట- వర్ణవ్యత్యయం.
కచ్చడపుబండి వి. పెద్ద బండి, గూడుబండి.

కచ్చడము[2] చూ. కచ్చ[1]. రూ. కచ్చరము. వి. **1.** కౌపీనం, గోచి. విక్ర. 2 92, మను. 2.73 ; **2.** వేశ్యలు ధరించే చీర.
సం. కచ్ఛటికా ; ప్రా. ఖచ్చట్టీ. ఖచ్చోటీ. కౌపీనం ; క. కచ్చటు, కమ్చటు, కంచడి. (<కక్షాపట) గోచి, కౌపీనం ; త. కచ్చట్టమ్ . కుచ్చిళ్లు, మడతలు.
<ప్రా. ఖచ్చట్టీ.

కచ్చడము[3] వి. **1.** సొగటాలు నడపడం ; **2.** నెచ్చెలులు ఆడుకొనే జూదం.

కచ్చడి(కాయ) రూ.చూ. కిచ్చిలి. వి. ఒక రకం నారింజ.
పో.చూ. క. కంచి. ఒక రకం పుల్లనారింజ.

కచ్చరం రూ.చూ. కచ్చడము. వి. గూడుబండి.

కచ్చరము రూ.చూ. కచ్చడము[2]. వి. గోచి, గుహ్యాంబరం. పార్వ. 6.97.

కచ్చల్లు చూ. కంచరి. వి. కంచరిపని చేసేవాళ్లు. కోటితీర్థం శాసనం నెల్లూరు జిల్లా క్రీ.శ. 1000.

కచ్చలం రూ.చూ. కచ్చడము[1]. వి. గూడుబండి.

కచ్చలవ రూ.చూ. కచ్చునలవ.

కచ్చశుద్ధి వి. బ్రహ్మచర్యం, వ్యభిచార రాహిత్యం.

కచ్చనలవ రూ.చూ. కచ్చునలవ.

కచ్చా రూ. కచ్చ[2]. విశే. **1.** పండని, పచ్చి ; **2.** కుదరని ; **3.** నీచమైన, అల్పమైన ; **4.** తక్కువ.
కా. కొంచ్. పచ్చి, పండని ; కు. కాచొ ; నే. కచ్చా, కచ్చూ. అనుభవంలేని, బాధ్యతలేని ; కాఁచొ, కాచొ. ఉడకని, పచ్చి ; బెం. కాఁచా. పండని ; ఒ. కాచా ; హిం. కాఁచొ, కచ్చా. పచ్చి, పండని ; పం.ల. కచ్చా ; సిం. కచొ ; గు. కాఁచు ; మరా. కచ్చా. పండని, ఉడకని, పచ్చి ; ఉ. కచ్చా. పచ్చి, పండని, పక్వానికి రాని.
క. కచ్చ, కచ్చా. పండని, పచ్చి. ఉడికించని, పచ్చి, మొరటు ; మ. కచ్చి. చెత్తా చెదారం.
<మరా. కచ్చా.
కచ్చావచ్చా రూ. కచ్చాబచ్చ. వి. తెగతెంపులు. విశే.

నలిగీ నలగని. కచ్చాబిచ్చ రూ.చూ. కచ్చాపచ్చా. విశ. నలిగీనలగని. కచ్చామనిషి వి. నీచుడు, తుచ్ఛుడు. కచ్చా మాట వి. నిరర్థక భాషణం, అర్థంలేని మాట. కచ్చారంగు వి. 1. పనికిరాని రంగు ; 2. పచ్చిరంగు ; 3. ద్రావకం అద్దే వెయ్యకుండా తయారుచేసిన రంగు ; 4. ఉప్పువేసిన వేడినీళ్లలో కలిపి నూలుకు అద్దేరంగు. కచ్చావసూలు వి. వసూలు చెయ్యవలసిన మొత్తం తేలకముందు సుమారుగా చేసే వసూలు, చేసిన వసూళ్లకు లెక్క చెప్పించటం. త. కచ్చావసూల్. అక్రమంగా వినియోగించిన మొత్తాన్ని వసూలు చేయటం. కచ్చాసేరు వి. తక్కువ కొలతగల సేరు.

కచ్చి[1] వి. 1. సాలెవాడు లాకకొయ్యలను పడుగులో దూర్పించే నందు ; 2. పడుగులో కింది పోగులూ పై పోగులూ X ఆకారంలో కలిసే చోటు ; 3. అనికి రెండువైపులా తొడిగిన లాకల నడుమ ఉండే పడుగుభాగం ; 4. పడుగులో రెండు అనుల మధ్యభాగం ; 5. నేతలో రెండు పేక పోగులమధ్య వచ్చిన వెలితి ; 6. నేసిన రెండు బట్టల నడుమ, బెత్తెడుమేర పేకదారం వెయ్యకుండా వదిలిన పడుగు పోగులు ; 7. సాలెవాడు.

పో.చూ. క. కచ్చిఱ. రెండింటిని కలుపు, కలుపు.

కచ్చికట్టు స.క్రి. 1. అనుపోసిన పడుగులో ఆనులకు దారంతో కట్లు కట్టు ; 2. నరిచేసిన తరువాత పడుగులో అనిపోగులు కూర్చి దారంతో కట్టు. కచ్చికొట్టు స.క్రి. విత్తులు (వట్టలు) కొట్టు ; విశ. విత్తులు కొట్టిన. కచ్చికొయ్య వి. ఆనుపోసేటప్పుడు పడుగులో ఆనులు పడటానికి కచ్చి పేటకు బిగించిన పుల్ల. కచ్చికోయు స.క్రి. అచ్చులో బద్దె పోగులు వరసగా కోయు. కచ్చిచివర వి. నేతపడుగులో అనివెంబడి దూర్చిన సన్న బెత్తం. కచ్చితాడు వి. పడుగులో అనిపోగులు కలిపి కట్టిన తాడు. కచ్చిపట్టె వి. అను పీటల్లో మధ్యది. కచ్చిపడు అ.క్రి. నేత పల్చగా వచ్చు. కచ్చిపీట వి. కచ్చిపట్టె, అనుపీటల్లో మధ్యది. కచ్చిపెట్టు స.క్రి. నేతలో పేలెడు వెడల్పున పేకదారం వెయ్యకుండా పడుగులో వదలివేయు. కచ్చిబద్ద వి. 1. అనుకట్టుబడిలో అనికొయ్యల దగ్గర బిగించిన కింద వరస కొయ్య ; 2. పడుగులో అనివెంబడి దూర్చిన వెదురుబద్ద. కచ్చిబద్దె వి. అచ్చుతుక్కోటానికి సుమారు బెత్తెడు వెడల్పు నేసి చివర జానెడు పొడుగు దారాలు వదలిన గుడ్డ. కచ్చిబల్ల వి. కచ్చి పీట, అనుపీటల్లో మధ్యది. కచ్చిలాక వి. పడుగులో అని వెంబడి దూర్చిన వెదురుబద్ద.

కచ్చి[2] వి. కచ్చిదేశపు గుర్రం. ఆం.భా. 2.196.

సం. కచ్ఛ-. కచ్చిదేశం ; ప్రా. కచ్ఛ-. పా. కచ్ఛ. మాగాణిభూమి ; అమా. కచ్ఛ. అన్ని వైపులా నీరున్న ప్రదేశం ; హిం. కచ్ఛి. ఒక దేశం పేరు, కచ్చిదేశపు గుర్రం.

క. కచ్ఛ. ఒక దేశం పేరు.

<సం. కచ్ఛ-.

కచ్చి[3] రూ.చూ. కచ్చె[1]. విశ. పోట్లాడే స్వభావంకల.

కచ్చిపోతు రూ.చూ. కచ్చపోతు. వి. 1. పగసాధించే వాడు ; 2. పుల్లపోతు.

కచ్చి[4] వి. తీగలతో ఉన్న వాద్యవిశేషానికున్న రంధ్రం.

కచ్చిక రూ. కచిక. వి. 1. కాలిన పిడక. ఆం.భా. 2.242 ; 2. కాలిన పిడక చూర్ణం.

కచ్చిగడ్డి వి. ఒకరకం గడ్డి. దీనినుండి ఒకరకం నూనెనుకూడా తయారుచేస్తారు (Cymbopongon Martini, Andropogon Schoenanthus).

క. కసిహుల్లు, కుంతిహుల్లు ; పో.చూ. త. క. ఎత్తన్ పిల్లు, కన్నయ్ పిల్లు.

కచ్చించు[1] చూ. కచ్చు[1].

కచ్చించు[2] చూ. కచ్చు[2].

కచ్చించు[3] చూ. కచ్చ[1].

కచ్చించు[4] స.క్రి. సరిపెట్టు, ఇంటిగోడ మొ.వాని కొలతలను నిశ్చయించు.

కచ్చించుకొను చూ. కచ్చు2.

కచ్చితము విశ. హెచ్చుతగ్గులు లేకుండా సరిగాఉన్న, నిర్దిష్టమైన.

సం. ఖచిత-. చెక్కబడిన, చిత్రించబడిన ; ప్రా. ఖైఅ, ఖచిఅ ; అమా. ఖచియ ; పా. ఖచిత-, రత్నాలు మొ.వానితో పొదగబడిన ; హిం. ఖచిత్. రాసిన.

పో.చూ. క. ఖచిత. అతికించిన, పొదిగిన, కలిపిన, దృఢం, కచ్చితం ; త. కచ్చితమ్. కచ్చితం, సరి, పరిశుద్ధం.

<సం. ఖచిత-.

కచ్చింపు[1] చూ. కచ్చు[1].

కచ్చింపు2 చూ. కచ్చితము. విశ. ఎచ్చుతగ్గులు లేకుండ ఉండే, నిక్కచ్చి, బొటాబొటి. వి. 1. సరైన ఏర్పాటు, నిర్ణయం ; 2. కట్టడానికి కొలతలు నిర్ణయించటం, చదరంగంలో ఒక ఎత్తు వెయ్యడం.

కచ్చియ[1] రూ చూ. కచ్చె[1]. కలహం.

కచ్చియ[2] రూ. కచ్చె[2]. వి. ఒకరకం బట్టమడత.

క. కచ్చుటు, కచ్చడె. గోచి, గుహ్యాంబరం.

కచ్చిరి రూ.చూ. కచేరీ. వి. కార్యాలయం.

కచ్చిలములు పో.చూ. కచ్చడము. వి. వస్త్రవిశేషం. సిం. ద్వా. 3.188.

కచ్చీరి రూ.చూ. కచేరీ. వి. కార్యాలయం.

కచ్చు[1] స.క్రి. గవ్వలాట మొదలైన ఆటల్లో కాయల్ని నడుపు.

పో.చూ. క. కచ్చు. కరచు, కుట్టు, నొప్పించు ; త. కచ్చు (కచ్చి-). కరచు, కొరుకు.

పో.చూ. సం. కక్ష. ప్రతిభటత్వం.

<ప్రా. కచ్చా.

కచ్చించు[1] స.క్రి. గవ్వలాట మొదలైన ఆటల్లో కాయల్ని నడుపు. హరి.పూ. 9. కచ్చింపు[1] వి. చదరంగపుటెత్తు.

కచ్చు[2] వి. 1. గర్వం, బింకం. కాశీ. 1.122 ; 2. డాబు. ప్రబంధ. 78.

పో.చూ. త. కెచ్చు. గర్వం- ; పో.చూ. త. కిరుక్కన్. గర్వి, వెర్రివాడు ; పో.చూ. మ. కెఱువు. గర్వం.

కచ్చించు[2] అ.క్రి. గర్వించు. కచ్చించుకొను అ.క్రి. గర్వించు. పండి.చ. 5.484. కచ్చుకొను స.క్రి. 1. పట్టుపట్టు, పంతంపట్టు. ఆం.భా. 3.129, చంద్రాంగ. 3.27; 2. ఢీకొను. చమ. 1.30; 3. ఆశించు. రసిక. 5.159. కచ్చుఁదనము వి. ఔద్ధత్యం, గర్వం. సమీర. 6.141. కచ్చులాడి వి. దాంభికురాలు. కచ్చులు వి. బ.వ. కాంతులు, మెరుపులు. కచ్చుపెట్టు స.క్రి. 1. ఎదిరించు, ఢీకొను. భార.శల్య. 2.125, ప్రతిఘటించు; 2. పగపట్టు < కచ్చు[2] + పెట్టు.

కచ్చు[3] వి. 1. సిగబంతి, పూబంతి. కాశీ. 3.238; 2. రేకు, దళం. వసు. 4.133.

నం. కక్షా. చుట్టుగోడ, ప్రహరి, కైవారం, చుట్టుకొలత; ప్రా. కచ్ఛా. శ్రేణి, పంక్తి, వరస.

కచ్చు[4] వి. అపేక్ష, కోరిక. పాండు. 2.11.

నం. కాంక్షా; ప్రా. కచ్చు, కచ్చి. అభిలాష, హర్షం. < ప్రా. కచ్చు.

కచ్చుకొను స.క్రి. ఆశించు, వాంఛించు. రసిక. 5.159.

కచ్చు[5] వి. 1. కీటు, మట్టిగోడ కట్టడంలో తడవకు మూరె డెత్తున నిర్మించే గోడభాగం; 2. చుట్టు గుడిసెల కప్పుకింద చట్రానికి పోతు, పెంటి వాసాలను తగిలించేపద్ధతి; 3. మూలవానం; 4. చెక్కడప్పునిలో ఉబ్బెత్తుగా ఉండేభాగం; 5. వాసాల చివర చెక్కిన భాగం; 6. ఇటికకు అతుక్కున్న మట్టి పెళును; 7. దనలిదారం వడికే పూన్పు కొమ్ముకొన; 8. అనికి రెండువైపులా తొడిగిన లాకల నడుమ ఉండే పడుగుభాగం.

పో.చూ. క. కచ్చు. కలువు, ముక్క, తునక.

హిం. కచ్చూ. వానం.

కచ్చుగీటు వి. మట్టిగోడ నిర్మాణంలోని దశలను గుర్తించే గీత. కచ్చుగుంజ వి. ఉన్ని పడుగు తోడేటప్పుడు అనిపడే గుంజ. కచ్చులమొద్దు వి. కచ్చిపీట, ఆనుపీటల్లో మధ్యది. కచ్చువానము వి. 1. ఇళ్ళకువేసే పెద్దవానం; 2. దూలంలో చొప్పించిన వానం. కచ్చువిచ్చు అ.క్రి. పురివీడి పోవు. రుక్మాం. 2.48.

కచ్చుకడా రూ. కచ్చుగడా. వి. తాబేటిపెంకు, దీన్ని ఖడ్గమని కూడా అంటారు.

హిం. కచ్చూ, కఛుఅ-. తాబేటిపెంకు; గు. కచ్ఛ కడుమ్. తాబేటిపెంకు.

కచ్చుగడా రూ.చూ. కచ్చుకడా. వి. తాబేటిపెంకు.

కచ్చుగుంజ చూ. కచ్చి[5].

కచ్చుపెట్టుకలుగు అ.క్రి. బాధ, గాయం, ప్రమాదం మొ. కలుగు. తాళ్ల. సం. 6.176.

కచ్చులసలప రూ.చూ. కచ్చుసలప.

కచ్చువేయు రూ. కచ్చెంవేయు. స.క్రి. ఒరల తయారీలో అడుగు బిళ్ళమీద చుట్టూ మట్టితాలికలు అంచెలుఅంచెలుగా వేళ్ళతో పైకిపెట్టు.

కచ్చుసలప రూ. కచ్చులప, కచ్చసలప, కచ్చులసలప. వి. గాబులు, గోతేలు మొ. వాటిని సర్దేటప్పుడు పూజ వేయడానికి వాడే సలప.

కచ్చె[1] రూ. కచ్చు[3], కచ్చి[3], కచ్చియ[1]. వి. 1. కలహం. పార్వ. 2.128; 2. విప్రలాపం, విరోధోక్తి. ఆం.భా. 1.116.

క. కెఱ, కచ్చ, కచ్చె. వాదాన్ని వ్యతిరేకించటం, లేక తిరస్కరించటం. పో.చూ. గజిఱ్, గజఱు. పెద్దగా శబ్దాన్ని కలిగించు, గద్దించు, విరోధోక్తి. కసరు. వెటకారం; మ. కయర్ క్క. కోపంతో ప్రారంభించు, కలహమాడు, శిక్షించు.

నం. కక్షా. పోటీ, స్పర్ధ; ప్రా. కచ్ఛ-. విరోధం, కలహం. ద్రావిడ పదమని కొందరు.

కచ్చెకుకాలుతవ్వు అ.క్రి. కయ్యానికి కాలుదువ్వు. కచ్చెపోతు వి. కలహశీలుడు.

కచ్చె[2] చూ. కచ్చియ[2]. వి. 1. ఒకవిధమైన బట్టమడత. ఆం.భా. 2.153; 2. కచ్చభేదం, కచ్చియ.

కచ్చె[3] చూ. కచ్చి[1]. వి. అనికి రెండువైపులా తొడిగిన లాకలనడుమ ఉండే పడుగుభాగం.

కచ్చెకట్టు వి. పడుగులో అనిపోగులు చెదిరిపోకుండా దారంతోవేసిన కట్టు. కచ్చెకుంచె వి. సరిచేసేటప్పుడు పడుగు ఆరే పడునులో ఉండగా కచ్చికీ కచ్చికీ అవుతూ, కచ్చులమధ్య భాగాన్ని దువ్వే కుంచె. కచ్చెకుట్టు స.క్రి. పడుగులో అనివెంబడి లాక దూర్చు. కచ్చెపట్టి వి. మరాను కట్టుబడిలో పడుగులు దూర్చే బెజ్జాలుగల రేకుముక్క.

కచ్చెయిటిక చూ. కచ్చా. వి. కాలీకాలని ఇటిక.

కచ్చెర వి. పూరిపాక కప్పునుండి రాలే దుమ్ము మొ.

క. కచ్చడ, కచ్చర. మురికి, దుమ్ము, అసహ్యమైన, పనికిమాలిన; మ. కచ్చి. గడ్డిపరక, కసవు, వలరికి.

నం. కచ్చర-. మురికి, చెడ్డ. పో.చూ. ప్రా. కచ్చవార. కసవు; హిం. క్రచా. తునకలు, ముక్కలు.

కచ్చే వి. తమలపాకుల కట్ట, పిడి.

కచ్చేరి రూ.చూ. కచేరీ. వి. 1. ప్రభుత్వ కార్యాలయం; 2. న్యాయస్థానం; 3. కొలువుకూటం; 4. పెండ్లి మొ. సందర్భాల్లో చాలామంది కూడిన చోటు, వేశ్యలు మొ. వారు జరిపే గానసభ మొ. జరిగే నృత్యగానాది సభ.

కచ్చేరీ రూ.చూ. కచేరీ. వి. కార్యాలయం.

కచ్చబారుగొర్రె వి. ఒకరకం గొర్రె.

కజానా రూ.చూ. ఖజానా. వి. ధనాగారం, బొక్కసం.

కజాయము రూ.చూ. కజ్జము[1]. వి. ఒకరకం తీపి పిండివంట, భక్ష్యవిశేషం. పాండు. 4.276.

కజాయి రూ.చూ. కసాయి. వి. కటికవాడు.

కజూరము రూ.చూ. కజ్జూరము. వి. ఖజ్జూరపుచెట్టు, ఖర్జూరపు పండు, పేరీదు.

కజ్జ[1] రూ.చూ. కజ్జము[1]. వి. అపూపం. భక్ష్యవిశేషం. కకుత్థ్స. 3.104.

కజ్జాపనస వి. మేలురకం పనస.

కజ్జ[2] రూ.చూ. ఖజ్జా. వి. తగాదా.

కజ్జము[1] రూ. కజాయము, కజ్జ[1], కజ్జాయము, కజ్జియము, కజ్జెము, ఖజ్జము. వి. ఖాద్యం, భక్ష్యం, భక్ష్యవిశేషం, అపూపం. భార. ఉద్యో. 3.170.

నం. ఖాద్య- తినుబండారం, ఆహారం; ప్రా. ఖజ్జ- ఖజ్జయ; అ.మా. ఖజ్జ-, ఖజ్జగ-; పా. ఖజ్జ-. (విణ) తినేది, ఖజ్జక. (విణ) తినేది, ఖజ్జతి. తిను; నే. ఖాజా. ఒక విధమైన తీపి పిండివంట; ఒ. ఖాజా, ఖజాఅ, ఖజాలా; మరా. ఖాజా. తీపి పదార్థాలు; హిం. గు. ఖాజా. తిను బండారం. పో.చూ. ఉ. కజీమ్. గుర్రాలకుపెట్టే దాణా; కాజా. ఒకరకం తీపి పిండివంట.

పో.చూ. క. కజ్జి, కజ్జాయ. ఒక విధమైన తీపి పిండి వంట; తు. కజ్జాయ.

<ప్రా. ఖజ్జ-.

కజ్జము[2] రూ. కర్జము. వి. కార్యం, పని. బసవ. 6.636.

నం. కార్య- పని, వ్యాపారం, ఉద్దేశం; ప్రా. కజ్జ- కర్తవ్యం, క్రియ; కచ్చం. కార్యం; అప. అ.మా. శౌ. కజ్జం; పై. కచ్చం. వ్యాపారం, వ్యవహారం; పా. కారియ- చేయబడు: హిం. మరా. కాజ్. పని.

క. కజ్జ. కార్యం, పని.

<ప్రా. కజ్జ-.

కజ్జా రూ. కజ్జ[2], కజ్యా, ఖజ్యా. వి. జగడం, పోరు, కలహం. ప్రా. కజ్జాసణా; పో.చూ. హిం. కజ్జాక్. దొంగ తనం; పం. కజ్జియ. కలహం; మరా. కజ్జా. కలహం, పోరు; కజియహ్. తగాదా; అర. కఝియా. ప్రతిజ్ఞ.

పో.చూ. క. కచ్చు. పోట్లాడు, కోత, గంటు.

<మరా. కజ్జా.

కజ్జాకోరు వి. పేచీకోరు, జగడమాడే స్వభావం కలవాడు. **కజ్జాయింపు** రూ. కంజాయింపు.[1] వి. జగడం, పోట్లాట. **కజ్జాలకోరు**. వి. పేచీకోరు.

కజ్జావవన చూ. కజ్జ[1].

కజ్జాయము రూ.చూ. కజ్జము.[1] వి. అరిగె, కజ్జం. రాజ.వి. 2.105, ఆం.భా. 2.254, పాండు. 4.176.

కజ్జాయాలు వి.బ.వ. నిప్పట్లు.

కజ్జికాయ రూ. కజ్జెకాయ, కజ్జెముకాయ, గజ్జెకాయ. చూ. కజ్జము.[1] వి. ఒకరకం తీపి పిండివంట.

కజ్జిపుకుండలు వి. కుమ్మరి కరణాలకు ఇచ్చే మట్టిపాత్రలు.

కజ్జియము రూ.చూ. కజ్జము[1]. వి. అరిసెలు, ఒక రకం తీపి పిండివంట.

కజ్జురము రూ.చూ. కజ్జూరము. వి. ఖజ్జూరం. ఆం.భా. 2.79.

కజ్జూరము రూ. కజూరము, కజ్జురము, గజ్జురము. వి. ఒకానొక ఫలవృక్షం, ఖర్జూరం. యయా. 5.48.

నం. ఖర్జూర. ఒకానొక ఫలవృక్షం, ఖర్జూర; ప్రా. ఖజ్జూర; అ.మా. ఖజ్జూర; నే. అ. బెం. ఒ. హిం. ల.గు. ఖజూర్, సిం. ఖజూరీ; మ. ఖజూర; ఉ. ఖజూర్. తియ్యని పదార్థం.

క. కజూర, కజ్జూర, కర్జూర. ఖర్జూరపుపండు; తు. గజ్జిరదవరుండు; త. కచ్చూరమ్; మాల్తో. క్ర్జి.

<పా. ఖజ్జూర. (phoenix paludosa & phoenix dactyliferad).

కజ్జెకాయ రూ.చూ. కజ్జికాయ. చూ. కజ్జము.[1] వి. భక్ష్య విశేషం. రామా. 2.115.

కజ్జెము రూ.చూ. కజ్జము.[1] వి. కజ్జం. పండిచ. 5.353.

కజ్జెముకాయ రూ.చూ. కజ్జికాయ.

కజ్యా రూ.చూ. కజ్జా. వి. జగడం, పోరు.

కంచ పో.చూ. కంచము. రూ. కంచా. వి. పెనం.

కంచం రూ.చూ. కంచము. వి. 1. భోజనపాత్ర; 2. మూరె ఎత్తులో రెండు మూరల వ్యాసంతో కింది భాగంలో అడుగు పెట్టి ఒరకు అతికించే మట్టివలయం.

కంచంకుడక వి. అన్నం తినడానికి ఉపయోగించే కంచంలాంటి మట్టిపాత్ర. **కంచంగోలెం** వి. చౌకంగా పొడ వుగా రెండంగుళాల ఎత్తుగల మట్టి తొట్టి. **కంచంచిప్ప** వి. గుండ్రంగా గుంతగా ఉండే మట్టి మూకుడు.

కంచగార్లు వి. బ.వ. కంచరిపనిచేసేవాళ్లు. కొత్తూరు శా. అనంత పురం జిల్లా. 699-700. పో.చూ. క. కంచగార.

కంచటము వి. నీటిచిర్రికూర, జలతండులం.

కంచరము వి. తంటెం, తగిరస, చక్రమర్దవృక్షం.

కంచంతకాపురము చూ. కంచి.[1]

కంచము రూ. కంచం. చూ. కంచు. వి. 1. కంచుపాత్ర. హర. 5.16; 2. భోజనపాత్ర. పి.శకు. 2.165; 3. పళ్లెం. ఆము. 2.16.

నం. కంస- ఒకరకం లోహం, పాత్ర; ప్రా. కంస. లోహ విశేషం; అ.మా. కంస. కంచు; పా. కంస. కంచు, కంచుపళ్లెం, కంచునాణెం; హిం. కంస్; మరా. కాసణ్ణీ. కంచుపాత్ర.

క. కంచు. కంచు, కంచుగిన్నె; కంచురళి; పో. చూ. తు. కజణ. భోజనపాత్ర; త. కఞ్చమ్. కంచు, పానపాత్ర; పో.చూ. మ. కజ్ఞానమ్. రూటికుండ.

<ప్రా. కంస-.

కంచంపొత్తు వి. సహపంక్తి భోజనాలుచేసే అనుకూల్యం.

కంచంపొత్తు చూ. కంచము.

కంచర చూ. కంచు. రూ. కంచరి. వి. కంచుపనిచేసి బతికే ఒక జాతి.

నం. కంసకార-, కాంస్యకర-, కాంస్యకార-. కంచు, ఇత్తడి మొ.వాని పనిచేసేవారు; ప్రా. కంసఆర-. కంచు పనిచేసేవాడు; పా. కంసకార-.

క. కంచగాఱ, కంచుగాఱ. కంచుపనిచేసేవాడు; మ. కంచికారె; త. కంచికారన్; మ. కంచారన్. కంచర జాతి.

<ప్రా. కంసఆర-.

కంచరది రూ. కంచరిది. వి. కంచరకులానికి చెందిన స్త్రీ.

కంచరవాడు వి. కంచరి, కంచుపనిచేసేవాడు. **కంచరబండి** వి. కంచరసామాన్లు పెట్టుకొని అమ్మటానికి ఊరూరా తిరిగే బండి.

కంచరము[1] వి. 1. రథవిశేషం. గాడి; 2. ఒక తక్కువజాతి బండి, కల్లాబండి.

నం. కచ్చర- ఖచ్చర-. కంచరగాడిద. పో.చూ. చంకర. బండి, వాహనం;

బ్రా. ఖచర్, ఖచల్. కంచరగాడిద.

<నం. కచ్చర- (అనునాసిక్యం, ద్విత్వ లోపం).

కంచరగాడిద పో.చూ. కంకరగాడిద. వి. బండికి కట్టే ఒకజాతి గాడిద, అశ్వతరం.

కంచరము[2] చూ. కంచర. వి. కంచరపని.

కంచరి రూ.చూ. కంచర. వి. కంచుపనిచేసేవాడు. కలుచుంబర్రు. ప.గో. జిల్లా. క్రీ.శ. 945-970 నం. ఆం.భా. 2.284.

కంచరిది రూ.చూ. కంచరది. వి. కంచరకులానికి చెందిన స్త్రీ. **కంచరిపురుగు** వి. ఈలపురుగు, కీచురాయి.

కంచల రూ. కంచెల[1]. వి. రవికె. భాగ. 10. ఉ. 803.

నం. కంచులకా. రవికె; కంచూల, కంచుల, కంచుక; ప్రా. కంచు, కంచుఅ, కంచుయ, కంచులిఅ. రవికె; అ.మా. కంచుఅ, కంచుగ. రవికె; పా. కంచుక. బిగుతైన జాకెట్టు, పాముకుబుసం; మరా. కంచోలీ. రవికె.

క. కంచుక; త. కంచుళి.

<ప్రా. కంచులిఅ.

కంచలకంచుకి వి. రవికె, కంచెల.

కంచల్లము వి. ఉద్యానవనాల్లో పెంచే అందమైనమొక్క (Bauhinia accuminata),

కంచా రూ.చూ. కంచ. వి. పెనం.

కంచి[1] వి. కాంచీపురం. హర. 2.23, విజయ. 3.200.

నం. కాంచిపురా. గ్రామనామం, కాంచీ; ప్రా. కంచి, కంచీ.

క. కంచి (కాంచియొక్క తద్భవరూపం); త. కంచి, కంజీవరం, కాంచి. కాంచీపురం, కచ్చి.

< ప్రా. కంచి.

కంచంతకాపురము వి. పెద్ద కాపురం, గొప్ప కాపురం. పాండు. 3.81; <కంచి[1]+ అంత+కాపురము. **కంచి ఇడ్లి** వి. మసాలా వేసి వండిన పెద్ద ఇడ్లి. **కంచికామాక్షి దీపం** వి. మొక్కుబడి ఉన్నవాళ్లు గుడిలో వెలిగించే దీపం ప్రమిద. **కంచిమేక** వి. ఒక జాతి మేక, కంచిపట్టణపు మేక. క. కంచిమేక. చిన్న తెల్లని మేక.

కంచి[2] రూ.చూ. కంచె. వి. ముళ్లకంపతో కట్టిన దడి.

కంచిచిక్కుడు వి. చిక్కుడుజాతికి చెందిన ఒక సన్నని తీగ (Dolichos Ciliatus). **కంచిజెముడు** వి. పాలచెట్టు, తెల్లని కర్రకలిగి చిన్న పూలు పూసే చెట్టు (Euphabia Tuircalli). **కంచిపాల** వి. సీమ చిత్రమూలపుచెట్టు, దడుల్లో పెంచబడే ఎర్రని పూలుపూసే ఒక మొక్క (Pedilanthus trithymaloides).

కంచిగరుడసేవ రూ.చూ. కంచుగరుడసేవ.

కంచియ రూ.చూ. కంచె. వి. పొలంచుట్టూ ఏర్పరచిన ముళ్లకంప, వెలుగు, బీటినేల.

కంచీ రూ. కాంచి, కైంచి. వి. ముక్కోణం ఆకారంలో కొయ్యతోనో, ఇనప బద్దలతోనో నిర్మించిన చట్రం.

కంచు వి. లోహభేదం. భార.శాంతి. 1.314.

నం. కాంస్య- లోహభేదం, గ్లాసు; కంస-; ప్రా. అ.మా. కంస. కంచు; పా. కంస. కంచునాణెం, భోజనపాత్ర; బెం.ఒ. కాసా; పం. కాంసీ; హిం. కాఁసా; సిం. కంఝో; గు. కాంసు; మ. కాంసెం.

క. కంచు, కంచ. (కాంస్య తద్భవరూపం) లోహభేదం, కంచుగిన్నె; తు. కంచి. కంచు; త. కంచమ్.

<నం. కంస-.

కంచుఅడ్డెన వి. కంచుతో చేసిన ధూపార్తి. **కంచుకంచము** వి. కంచుతో చేయబడిన దీపస్తంభం. **కంచుకంటు** వి. వేయించటం మొ. వానికుపయోగించే పాత్ర, బాణలి, కందువు. ఆం.భా. 2.243. **కంచుకాగడా** వి. ప్రకాశవంతమైన దీపం. **కంచుకుండ** వి. కంచుతో తయారైన పాత్ర. **కంచుకొమ్ము** వి. ఊదే ఒకానొక వాద్యవిశేషం. వైజ. 4.78. **కంచుగరుడసేవ** రూ. కంచిగరుడసేవ. వి. **1.** వెట్టిచాకిరి, జీతం బత్తెం లేని కొలువు; **2.** కంచిలో జరిగే గరుడోత్సవాన్ని చూడటం (కంచుగరుడ విగ్రహం తోమడం బహు కష్టం. తద్వారా వెట్టిచాకిరి అనే అర్థం వచ్చి ఉంటుంది). **కంచుగిన్నె** వి. పోతపోసిన గిన్నె. **కంచుడమారము** వి. ఒక రకం కోడి, ఒక రకం తక్కువజాతి కుక్క. **కంచుది** రూ. కంచుడు. వి. భోజనపాత్ర. **కంచుడు** రూ.చూ. కంచుడి. వి. పళ్లెం, చట్టివంటి మట్టిపాత్ర. **కంచుడుకోవె** వి. చావునాడు అగ్గి తీసుకొని పోవడానికి వాడే మట్టిపాత్ర. **కంచుతల్యె** వి. కంచుతో చేసిన భోజనపాత్ర. నం. కాంస్యస్థాలీ-; త. తళిగై. **కంచుతుల** వి. కంచుతో చేసిన పాత్ర విశేషం. **కంచుదివ్వకంభము** వి. కంచుతో చేయబడిన దీపస్తంభం. **కంచుదివ్వదండు** వి. కంచుతో చేయబడిన దీప దండం. **కంచుపదను** రూ. కంచుపదును. విఀ. మెత్తని, మృదువు. రాధా. 2.32. **కంచుపదును** రూ.చూ. కంచుపదను. విఀ. సున్నితం. **కంచుప్రతిమ** వి. కంచుతో చేయబడిన స్త్రీ ఆకారంగల దీపస్తంభం. నం. కాంస్యప్రకృతి. **కంచుబండ** వి. దర్వాజా ఉత్తరాసిమీద పరిచే బండ. **కంచుబొత్తడిదివియ** వి. స్త్రీ ప్రతిమాకారంలో చేయబడిన దీపస్తంభం. **కంచురాయి** వి. కంచులాగ మోగే ఒక రకం రాయి. ('క్వార్ట్జ్') జాతికి చెందిన మిశ్రశిల. దక్షిణ భారతదేశంలో లభించే పేలుడురాళ్ల జాతికి చెందిన నల్లని రాయి. **కంచువాద్యము** వి. భోజనం మొ. చేసేటప్పుడు మోగించే కంచుతాళాలు. **కంచుసుద్దరాయి** వి. కనికరాయి, రబ్బిరాయి (Metamorphic rock).

కంచుమించు[1] చూ. కొంచ. వి. శ్యేనభేదం. ఆం.భా. 2.90. ఒక విధమైన డేగ.

కంచుమించు[2] విఀ. అగోచరమైన. రం.రా. 3.178, 16. అదృశ్యం, అంతర్ధానం.

కంచుమించుగా క్రి.విఀ. ద్రు. వేగంగా. రామా. 5.308.

కంచె రూ. కంచి[2], కంచియ. వి. **1.** పశువులు మొ. వాటినుంచి రక్షించడానికి పొలంచుట్టూ నాటిన ముళ్లకంప. ఆం.భా. 2.6; **2.** దున్నని భూమి, బీడు, బడుగునేల; **3.** ప్రభుత్వ అధీనంలో ఉన్నబీడు.

నం. కక్ష- (పుం.) మరుగుచోటు, అడివి, కక్షా. సరిహద్దు; ప్రా.మహా. కచ్ఛ. గీత, వరస; అ.మా. కచ్ఛ. (పుం.) సరిహద్దు, ఒడ్డు; పా. కచ్ఛా. ఆవరణ; కచ్ఛ-చిత్తడినేల.

మాల్తో. కాంచె. అంచు.

కంచెకత్తెర వి. కంచెలను అనవసరమైనప్పుడు కత్తిరించడానికి ఉపయోగించే పెద్దకత్తెర. కంచెకోట వి. వెదురు, పేము మొ. వానితో కోటచుట్టూ ఏర్పరచిన ఆవరణ. కంచెగడ్డి వి. మెట్టనేలల్లో మొలిచే కలుపుమొక్క (Apluda aristata). కంచెగోడ వి. కంపపాతిన గోడ. కంచెవాటు అ.క్రి. కంపపాతు. కంచెరాయి వి. "సున్నపురాయి" అనబడే ఈ శిలాజాతిరాయి కొన్ని పరిణామాలకు లోనై చలవరాయిగా పరిణమిస్తుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. కంచెగా ఈ రాతిపలకను పాతుతున్నందున దీనికి కంచెరాయి అనే పేరు వచ్చింది. కంచెరసుములు వి. పుల్లరి, బీటిపుల్లరి.

కంచెంచ రూ.చూ. కంచెంచు.

కంచెంచకమ్మి రూ.చూ. కంచెంచుకమ్మి.

కంచెంచు రూ. కంచెంచ. చూ. కంచి¹. వి. సాదాపోగులు, జరీపోగులుఅయిమూల వరసల్లో పడేటట్టు నేసి, పిందెమాదిరి డిజైను పెట్టి నేసిన అంచు.

కంచి¹ + అంచు³.

కంచెంచుకమ్మి రూ. కంచెంచకమ్మి. వి. చీరకొంగులో గీరలుపెట్టి అంచులకు రెండువైపులా మందపు దారాలుపెట్టి నేసిన కమ్మి. కంచెంచుచీరె వి. అంచులో మూడు తెల్లగీరలు మూడు ఎర్రగీరలు పడేట్టు నేసిన చీర.

కంచెమ్మ వి. ఒక గ్రామదేవత.

కంచెల¹ రూ.చూ. కంచల. వి. రవికె. శృం.నై. 6.22, మను. 5.74, ఆం.భా. 3.46.

కంచెల² చూ. కంచె. వి. 1. బీడునేల. ఆం.భా. 3.46 ; 2. కంచె.

సం. కచ్ఛ- బీడునేల, తీరం ; ప్రా.పా. కచ్ఛ- ; ఆ.మా. కచ్ఛ. చుట్టూ నీటిచే కప్పబడిన ప్రదేశం.

కంజాట వి. బాలురాడుకునే ఒకవిధమైన ఆట.

కంజాయించు చూ. కజ్జాయింపు. స.క్రి. ఏర్పాటుచేయు.

కంజాయింపు¹ రూ.చూ. కజ్జాయింపు. వి. నీళ్ల తగాదా.

కంజాయింపు² వి. తగినఏర్పాటు, బందోబస్తు ; విణ. విడివిడిగా ఏర్పాటుచేయబడిన.

కంజిరి వి. ఎనిమిదంగుళాల కైవారంతో మట్టితో సారెమీద చేసిన గుండ్రని వలయం. దీనికి ఒకవైపు ఉడుముచర్మం కట్టి మువ్వలుపెట్టి వాయిస్తారు.

కంజిరిచిప్ప వి. ఎనిమిదంగుళాల కైవారంతో మట్టితో సారెమీద చేసిన గుండ్రని వలయం. దీనికి ఒకవైపు ఉడుముచర్మం కట్టి మువ్వలు పెట్టి వాయిస్తారు,

కంజీమంచం రూ.చూ. కమచీమంచము. వి. పేముతో అల్లిన మంచం.

కంజీల వి. సాయిమేకు, బండిచక్రం ఊడకుండా ఇరుసుకు వేసిన మేకు.

కంజు¹ రూ.చూ. కముజు. వి. పక్షివిశేషం, కౌజుపిట్ట.

కంజు² రూ.చూ. కలుజు¹. వి. చేనిచుట్టూ వుంచే రాతిగోడ.

కట¹ వి. ఇంటిముందరి అరుగు, తిన్నె.

కట² రూ.చూ. కట్ట². అవ్య. సంతాపసూచకపదం, విక్ర. 3.46.

కట³ రూ.చూ. కట్టు¹. వి. వడ్లకట్ట (మోపు).

కటక¹ వి. ఆషాఢ మాసంలో వచ్చే కార్తె, పుష్యమి.

సం. కర్కట-. పీత; ప్రా. కక్కడ-; పా. కక్కటక; మరా. ఖెకడా.

కటక² వి. కిటికీ రెక్కలను మూసిఉంచే గడియ. సం. కటక. వలయం, కడియం, తీగ.

<సం. కటక-. (అర్థవిపరి.)

కటకం¹ రూ. కట్టకం. వి. 1. కట్టబడిన నిర్మాణం ; 2. గద్దె ; 3. పారె.

క. కట్టడ, కట్టణ-, కట్‌ణ. భవనం ; త. కట్టుటమ్. భవనం, పుస్తకానికి వేసిన పైఅట్ట ; కట్టణమ్. భవనం, చేయబడిన ఆభరణం ; మ. కెట్టుకమ్. ఇల్లు.

కటకం² వి. 1. గడ్డగోరు ; 2. కిటికీరెక్కలు గాలికి వాలకుండా పట్టిఉంచే పరికరం. పో.చూ. కటకం¹.

కటకట¹ రూ. కటకటా. 'కట' యొక్క ద్విరుక్తి. చూ. కట్ట². అవ్య. అకట (సంతాప సూచకం). భాగ. 1.373, శృం.నై. 4.109 ; వి. 1. బాధ, కష్టం. ధర్మ. 2.120 ; 2. కోపం.

కటకటఅను అ.క్రి. జనం కిక్కిరిసి దట్టంగా మూగు, కిటకిట అను. కటకటపడు రూ.చూ. కటకటఁబడు. అ.క్రి. కష్టపడు, బాధపడు, సంతాపపడు. భార. ద్రోణ. 2.335. కటకటఁబడు రూ. కటకటపడు. అ.క్రి. 1. కోపపడు, భార.విరా. 4.97, భార.ఉద్యో. 4.80 ; 2. కలతచెందు ; 3. దుఃఖించు. కటకటపెట్టు స.క్రి. బాధపెట్టు. కటకటలాడు అ.క్రి. కష్టపడు, కలవరపడు.

కటకట² పో.చూ. గడగడ. వి. కొరకడం మొదలగు వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం. నవనాథ. 3. భా.

క. కటుకటుకటి. పండ్లను కొరకటం, గట్టి పదార్థాలను నమలినపుడు ఏర్పడే శబ్దం ; త. కటుకటు. గడగడధ్వని; తు. వదరటం లేక అతిగా మాటలాడటంలోని ధ్వని.

కటకటా రూ.చూ. కటకట¹. అవ్య. అకట, హర. 2.99, మను. 3.91, ఆం.భా. 3.67.

కటకటాత్కారము వి. పళ్ళు కొరకడం, పళ్ళు నూరడం.

కటకటాకమ్ములు చూ. కటకటాలు.

కటకటాలకమ్ములు చూ. కటకటాలు.

కటకటాలు వి. బ.వ. ఇనపఊచలు లోనగువానిచే ఏర్పరిచే అడ్డు.

క. కటుకటె, కంచె, స్తంభాలవరస.

కటకటాకమ్ములు వి.బ.వ. 1. ఇనపకమ్ములు మొ.వాటితో ఏర్పరిచే అడ్డు; 2. మదగజాలు. కటకటాలకమ్ములు వి.బ.వ. ఇనప కమ్ములులోనగువానిచే ఏర్పరచే అడ్డు.

కటకరము వి. ఒకానొక మృగం, కదతి, గంధర్వం, ఒంటెపిల్ల. ఆం.భా. 2.85.

క. కడితి, గణజి, కడజు, కడంజు. కణిజి, కణుజు. ఒకరకం లేడి.

కటకరోణి రూ. కటకరోని. వి. కటకరోహిణి. నల్లనిది.

సం. కటుకరోహిణి-.

క. కటుకరోణి.

<సం. కటుకరోహిణి.

కటకరోని రూ.చూ. కటకరోణి. వి. ఓషధివిశేషం. కటుకి రోహిణి. విణ. నల్లని.

కటకనరలు రూ. కటకనరులు. వి. బ.వ. ఒకరకం వడ్లు.

కటకనరులు రూ.చూ. కటకనరలు. వి. ధాన్యవిశేషం.

కటకారు(డు వి. **1.** మేదరి, వెదురుపనివాడు, చాపలల్లేవాడు; **2.** ఒక సంకీర్ణ జాతివాడు, శూద్రస్త్రీకి వైశ్యునివల్ల పుట్టినవాడు.

కటనము రూ.చూ. కట్నము. వి. కానుక.

కటపట చూ. కటపెట. వి. విజృంభణం. కకుత్స్థ. 2.104. వి. చెలరేగటం, వికాసం.

కటపెట వి. **1.** వర్షంపడేటప్పుడు కలిగే శబ్దానికనుకరణం. వైజ. 2.146; **2.** రాపిడిలో అయ్యే ధ్వనికి అనుకరణం. ద్వి.భాగ. 7.

త. *కటుపటావ్ఎనల్.*

కటమర రూ. కట్టమర. వి. హనువు, చెక్కిలిమీది భాగం. ఆం.భా. 2.143, చంద్రాంగ. 1.68.

క. *కటువాయా, కటువాయి, కటుబాయి.* నోటిచెక్కిళ్ళు, చెంప, బుగ్గ, దవడ, కణత; త. *కటుమ్.* పసుగుకణత; సం. *కటు.* పసుగుకణత; పా. *కడ.* కణత. తలపక్కచోటు.

కటంబలి వి. జొన్ననూకలతో వండిన అన్నం, జొన్నన్నం.

క. *కట్టుమ్బలి.* మజ్జిగలో జొన్నఅన్నాన్ని పిసికి తాగడం.

కటరా రూ.చూ. కటోర.

కటవ వి. చిన్నతిప్ప, గడ్డివేయటానికి ప్రత్యేకించిన చోటు.

కటవరాయి వి. ఎర్రకంచు రాయి, బూడిదరంగులో ఉండే ఒకరకం రాయి.

కటా రూ.చూ. కట్ట[2]. అవ్య. అకట. నిర్వ. రా. 5.103.

కటాకటి[1] వి. సందేహం.

కటాకటి[2] విణ. **1.** కచ్చితం; **2.** అతికష్టం.

క. *కటాకటి.* క్రమం, తగిన, కచ్చితంగా.

కటాకటిగా క్రి.విణ. కఠినంగా, కష్టంతో.

కటాకటి[1] వి. జగడం, పోరు, బాధ, కష్టం.

సం. *కటుకటా.* ధ్వన్యనుకరణం; నే. *కట్‌కట్.* నొప్పి లేక బాధ కలగటం, బాధ, శ్రమ, దుఃఖం, కష్టం; బెం. *కట్‌కట్.* ఆశ్చర్యాన్ని సూచించే ధ్వని; ఒ. *కట్‌కట.* కఠినమైన బాధ; హిం. *కటాకట్.* కొట్లాట, జగడం; *కటాకటీ.* పళ్ళు నమలడం, బాధ, కష్టం; గు. *కట్‌కట్.* పీడిస్తున్న.

క. *కటుకటు, కటుకటి.* బాధ, శ్రమ, దుఃఖం, కష్టం.

కటాకటి[3] క్రి.విణ. **1.** మిగలకుండ; **2.** బొటాబొటిగా.

కటాంజనం వి. ఇంటిముందున్న కటకటాలు.

క. *కటాంజన.* కంచె, రక్షణకోసం ఇంటిముందు వేసిన చెక్క (కొయ్య), వాకిలి లేక ఇనపకడ్డీలు.

కటానం వి. కంది, పెసర మొ. పప్పుదినుసులన్నింటికి సామాన్యంగా వాడే పేరు.

కటామణి రూ.చూ. కటామని. వి. నూర్పిడి, కుప్పలు నూర్చడం.

కటామని రూ. కటామణి. వి. నూర్పిడి.

క. *కటావ్ఫు.* కోయటం; *కటాయిసు.* పంటకోయు, ఫలమనుభవించు, ముగించు; త. *కటు.* ఋతువు, కాలం; నే. *కటాని.* పంటకోత, కోతకాలం. బీ. *కట్ని*; హిం. *కాట్ని*; మరా. *కాట్ని*.

కటాయి చూ. కటావు. వి. కోయడం.

నే. *కటామ్.* కోయడం, కోస్తున్న కోత (పంటకోత); మరా. *కటా.* చావు, ఖూని; హిం. *కటావ్ఫు.* కోయడం, ధాన్యం కోత; తు. *కటావ్ఫు.* కోస్తున్న, కోత; త. *కటి-న్-ట్.* కోసివేయు.

కటాయించు స.క్రి. ఎగబెట్టు, ఎగవేయు. రంగా. చ. 2.171. ఋణాదులను అపహరించు.

ఉ. *కటానా.* విభజింపచేయు, దాటజేయు, చంపు; హిం. *కటానే.* విభజింపచేయు, దాటజేయు, కత్తిరింపజేయు; క. *కటాయిసు.* కోయించు, కోయు, ముగించు; త. *కటాచు.* ఎరవేయు, విసరివేయు.

< ఉ. కటా.

కటారము రూ.చూ. కటారు. భాగ. 10. ఉ. 418. వి. కటారి; బాకు, కత్తి.

కటారి రూ.చూ. కటారు. వి. **1.** కత్తి, బాకు. రసిక. 3.81; **2.** ఒకవైపున మొనదేలిన గుర్తులు దగ్గరదగ్గరగా వచ్చేటట్టు నేసిన డిజైను; **3.** ఒకరకం అద్దకం.

కటారిఅంచు వి. **1.** ఒకవైపున మొనదేలిన గుర్తులు దగ్గరదగ్గరగా వరసగా వచ్చేటట్టు నేసిన డిజైను; **2.** ఒకరకం అద్దకం. **కటారికత్తియ** రూ. కటారికత్తె. వి. **1.** కటారి కలది (ఆడది), సౌందర్యంచేత పురుషుల హృదయాల్ని కలచేది. కళా. 1.31; **2.** అందగత్తె; **3.** కటారి చేపట్టిన స్త్రీ. **కటారికత్తె** రూ.చూ. కటారికత్తియ. వి. కటారికలది (ఆడది). సౌందర్యంచేత పురుషుల హృదయాల్ని కలచేది. **కటారికనుము** వి. ఒకరకం డిజైను వచ్చేటట్టు నేసిన రవికల గుడ్డ. **కటారిషర్టింగు** వి. పడుగునూలుకు డిజైన్లు వచ్చేటట్టు రంగు అద్ది నేసిన చొక్కా గుడ్డ. < కటారి[1] + ఇం. Shirting. **కటారికాఁడు** రూ. కటారుకాఁడు. వి. కత్తి కలవాడు. కాళ. 2.140.

కటారు రూ. కటారము, కటారి[2], కఠారి. వి. కత్తి, బాకు. ఉ.రా. 7.211.

సం. *కట్టార-, కట్టారక-, కర్తారికా*; ప్రా. *కటార-, కట్టారయ, కట్టారి*; దే.ప్రా. *కట్టారి*; బెం. *కటార్*; ఒరి. *కటార*; హిం. *కటార్*; పంజా. *కటార్*; సిం. *కటారొ*; గు. *కటార్*; మ. *కటారీ*.

క. *కటారి, కరారి*; తు. *కటారి*; త. *కట్టారి*; మ. *కటార్, కట్టార, కట్టారి*; కొలామీ. *కటార్*.

< ప్రా. కటార-.

కటారుకత్తియ రూ. కటారుకత్తె. **కటారుకత్తె** రూ.చూ. కటారుకత్తియ. **కటారుకాఁడు** రూ.చూ కటారికాఁడు. వి. కత్తి కలవాడు. కాళ. 2.140.

కటావణి రూ.చూ. ఖటావణి. వి. **1.** పద్దు, **2.** రహస్యంగా ప్రవేశించే అధికారం. **3.** వాజ్మూలం.

కటావు వి. కోయడం.

కటిక[1] రూ.చూ. కట్టిక[1]. వి. మాంసం అమ్మేవాడు. విణ కఠినమైన, కరవైన, దిట్టమైన.

కటికతనము వి. క్రూరత్వం. వాసి.రా. 2.193, 194;

ధీరత్వం. కటికపని వి. కసాయిపని. కటికముక్కలవాడు వి. కరినాత్ముడు. కటికమెకము వి. ఖడ్గమృగం. కటికవాఁడు[1] వి. మాంసవిక్రేత. ఆం.భా. 2.286.

కటిక[2] వి. బెత్తం పట్టేవాడు.

కటికది వి. వేత్రహస్త. ఉ.రా. 4.223. కటికవాఁడు[2] రూ.చూ. కట్టికవాఁడు. వి. వేత్రహస్తుడు. కళా. 7.69.

కటిక[3] విశే. కేవలం, పూర్తియైన, మొత్తం.

కటికచీఁకటి రూ. కటికిచీఁకటి. వి. పెంజీకటి. మను. 1.18. కటికదరిద్రుడు వి. చాల పేదవాడు. కటికపస్తు వి. తిండి లేక మాడటం.

కటిక[4] రూ. కటికన, కట్టిక[2]. ఆం.భా. 2.207. వి. మల్ల సాధన విశేషం.

సం. ఖట్టిక-- కటికవాడు.

< సం. ఖట్టిక-. (అర్థ విపరి.)

కటికన రూ.చూ. కటిక[4]. వి. మల్లసాధన విశేషం. ఆం.భా. 2.207.

కటికవిషేకము వి. సమర్తాడని వివాహిత కన్యతో భర్తను కలుపటం.

కటికరోగం వి. నెత్తురు పారుకొనే జబ్బు.

కటికలకత్తెర వి. ఉన్నికత్తెర, గొర్రె బొచ్చు కత్తిరించే కత్తెర. (తె. 9).

కటికి రూ. కటుకు[2]. విశే. 1. కఠినమైన, గట్టి. భార. ఆది. 6.178 ; 2. అధికమైన. భార.ద్రోణ. 2.276 ; 3. దట్టమైన. మను. పీఠి. 18 ; 4. తీక్ష్ణమైన. ఉ.రా. 6.280; 5. కేవలం.

క. కటుక. సూర్యుని వేడిమి, సూర్యప్రకాశం; కటుక. తీక్ష్ణమైన, వాడియైన, కఠినమైన; తు. కడు. తీక్ష్ణత, కఠినత, క్రూరత, మిక్కుటం, అధికం; త. కటి. అమిత మైన, తీక్ష్ణమైన; కటు. తీక్ష్ణమైన; కెట్టి. గట్టితనం, కఠినత్వం ; మ. కటుక్కర్. కఠినంగా తయారవడం, కోపపడటం; కొండ. కరె[1]. చాల గట్టి, చాల కఠినం.

కటికిచీఁకటి రూ.చూ. కటికచీఁకటి. వి. చిమ్మచీకటి, గాఢాంధకారం.

కటికేరు వి. ఇంటికప్పుకు పనికివచ్చే తృణ విశేషం.

త. కటుకు. ఆవాలు; మ. కటుకు. ఆవాలు; కొడ. కర్ గ్స్. ఆవాలు.

కటిక్కన రూ. కటుక్కున. క్రి.విశే. 1. గట్టిగా ; 2. మొగ మాటం లేకుండా.

కటిక్కిన రూ.చూ. కటుక్కున. క్రి.విశే. 1. గట్టిగా ; 2. మొగ మాటం లేకుండా.

కటితె వి. కటికినవ్వు. వి. తెచ్చిపెట్టుకొన్న నవ్వు, విషపునవ్వు.

కటుకు[1] రూ.చూ. కటుక్కు. వి. కొరికేటప్పుడయ్యే ధ్వనిని సూచించే శబ్దం. సిం.ద్వా. 12.9.

కటుకు[2] రూ.చూ. కటికి. అచ్చ.భా. 14. వ. వి. క్రూరుడు, కటికివాడు ; విశే. కఠినమైన.

కటుకు[3] పో.చూ. గడుసు. వి. కఠినం.

పో.చూ. సం. కఠిన-. కఠినమైన, తీక్ష్ణమైన.

క. కడుగు. గట్టియగు, గడచు, గడసు, గడుసు, గట్టి తనం, తీక్ష్ణత : త. కట్టు (కట్టి-). గట్టిపరచు ; కురు. కడర్నాక్ర్నా.

కటుకుపురిమోలు వి. ఎక్కువ పురిగల నూలు.

కటుకు[4] వి. విరిస్తే ఎర్రగావున్న పచ్చిపసుపుకొమ్ము.

కటుకుతెగులు వి. దోన తెగులు, ఒక రకం కుమ్మరిపురుగు పట్టి ఆకులు మాడిపోయే తెగులు (రా. 9).

కటుక్కు రూ. కటుకు[1]. వి. కొరికినప్పుడయ్యే ధ్వనిని సూచించే శబ్దం. చంద్రాంగ. 2.84.

క. కటుకటుకడి, కట్టునెకడి-. పళ్లు నూరు (కట్టకట్టకడి) ; నములటంలో కటకట శబ్దంచేయు ; కటుకజెన్ను-. చిటపట లాడు, కటుకనె-. కఠిన పదార్థాలను కొరికినపుడు పుట్టేధ్వని కటుకు, కటుకు, కటికటి. రొట్టె మొదలైన తినుబండా రాల కరకర ధ్వని; తు. కటుకుటు. కఠిన పదార్థం కొరికి నపుడుగాని నమిలినపుడుగాని పుట్టేశబ్దం; త. కటుక్కు-. కొరకటంలోగాని, చిన్న పటకారుతో తెంచేటప్పుడుగాని వచ్చే శబ్దం.

కటుక్కున రూ. కటిక్కన, కటిక్కిన. క్రి.విశే. కటుక్కుమనే టట్లు, కటుక్కు. (ధ్వన్యను.)

కటుగు రూ. కటుపు[1]. వి. శవయానం, పాడె.

సం. కటు-. 1. శవాన్ని మోసుకుపోయే గుర్రం లేక బండి ; 2. శ్మశానం.

క. కటు. కాడు.

కటుగొడగి వి. పన్ను లేకుండ అనుభవించబడే భూమి, పన్ను లేని ఈనాం.

కటుమరలు రూ. కటుమర్లు, కటుమొరలు. వి. బ.వ. హనువులు, బుగ్గలు. చంద్రా. 1.98.

కటుమర్లు రూ.చూ. కటుమరలు. వి. బ.వ. బుగ్గలు.

కటుమొరలు రూ.చూ. కటుమరలు. వి. బ.వ. బుగ్గలు.

కటుపు[1] రూ.చూ. కటుగు. వి. పాడె, కటుం.

సం. ఖాటి-. పాడె.

కటుపు[2] విశే. గట్టి, బలమైన.

సం. కటు-. తీక్ష్ణమైన, కారమైన, చేదయిన, భయంకర మైన.

క. కటు. తీక్ష్ణమైన, కఠినమైన ; త. కటు. చేదు, తీక్ష్ణం, కారం.

< సం. కటు-. (అర్థ. విపరి.)

కటుపురాయి వి. రాతినారరాని రాయి.

కటేకారుడు వి. హాస్యగాడు, విదూషకుడు, అరవ భారత నాటకాల్లోని విదూషకుడు.

కటోని వి. మేకులు పీకడానికి వాడే ఇనప పనిముట్టు.

కటోర రూ. కటరా, కట్ర, కొటార. వి. ప్లేటులాగా ఉండే చిన్న మట్టిపాత్ర, అంచుండదు, చెవులుంటాయి. మహమ్మ దీయులు వాడతారు.

కటోలవీణ వి. కిన్నెర, వీణవంటి తంత్రీవాద్యం.

కట్కంరోతు వి. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి.

కట్ట[1] రూ. కట[3], కట్టవ. చూ. కట్టు. వి. 1. చెరువులోనగువాని గట్టు, ఒడ్డు, తీరం, సేతువు, ఆనకట్ట. ఈడేరు శాసనం. కృష్ణా జిల్లా. క్రి.శ. 918–25; వి. 2. ఇంటిముంగు ఎత్తుగా బల్ల

పరువుగా కట్టిన నిర్మాణం ; 3. బావి పళ్ళేనికి చుట్టూకట్టిన కొద్దిపాటి ఎత్తుగల గోడ ; 4. బావిచుట్టూ కట్టిన అరుగు ; 5. మధ్యలో నీళ్ళుపోసి గచ్చు గట్టిపరచడానికి పీలుగా మట్టితో కట్టిన మడి ; 6. నీటిమధ్య రాళ్ళుపేర్చి నిర్మించిన దారి.

క. కట్టు. గట్టు, అడ్డకట్టు ; త. కట్టు. ఆనకట్ట కట్టడం, పుస్తకానికి వేసికొనే పైఅట్టను మూయడం ; మ. కట్టు. కట్టటం ; కట్టు. మూట, గుంపు ; కట్టు. ముద్ద, గట్టి ; గొం. పర్జి. కట్టు. గట్టు ; నా. -కట్టు. గట్టు, ఆనకట్ట.

<మూ.ద్రా. కట్-.

కట్టకొమ్మ రూ. కట్టుకొమ్మ. వి. ఆనకట్ట. కట్టగట్టు అ.క్రి. 1. సిద్ధమగు ; 2. అందరు ఏకమగు ; 3. వరసగా మూగు.

<కట్ట[1]+కట్టు. కట్టజెముడు వి. జెముడులో ఒక రకం. వ్య. కట్టదగ్గర పెరిగే జెముడు. కట్టలుతెగు అ.క్రి. 1. గండిపడు ; 2. పొర్లివచ్చు ; 3. వశం తప్పు. కట్టవేయు స.క్రి. 1. అడ్డకట్టు ; 2. గట్టుకట్టు. కట్టస్తంభం వి. రాళ్ళతో కట్టిన స్తంభం.

కట్ట[2] రూ. కట[2], కటా, కట్టా. అవ్య. అకట. సంతాపార్థకం. సం. కష్ట-. కీడు, పీడ, శ్రమ ; ప్రా. కట్ట-. చెడు, వ్యర్థం, పీడ, చిక్కు ; అమా. కట్ఠ-. కష్టం ; అప. కట్ట. దుఃఖం ; మ.రా. కటుకటా. సంతాపసూచకం,

క. అకటు, అక్కటు, కటు ; త. కట్టమ్. కష్టం.

<ప్రా. కట్ట-.

కట్ట[3] చూ. కట్టు. వి. 1. ఒకటిగా చేర్చిన వస్తుసముదాయం, గుంపు, రెండు వస్తువులు ; 2. ఇరవై లడీల నూలు లేక కొంటై పోగులనూలు ; 3. కుండలు సరఫరా చేసినందుకు వరికోత సమయంలో రైతు కుమ్మరికిచ్చిన వరిపైరు మోపు.

క. త. కట్టు. కట్ట, మూట ; మ. కట్టు. కట్టటం, మూట, గుంపు.

<మూ.ద్రా. *కట్-.

కట్టకం రూ.చూ. కటకం[1]. వి. కట్టిన భవనం, కట్టడం.

కట్టకంతాపి వి. కట్టుబడిలో వాడే మందపాటి రేకుగల కొంచెం పెద్ద సైజు తాపి. కట్టకంరాతి వి. ఎర్రకంచురాయి, కట్టుబడికి పనికివచ్చేరాయి.

కట్టకడ వి. మిక్కిలికడ, చిట్టచివర. లక్ష్మీ. వి. 2.39.

క. కట్టకడె, కక్కడె. మిక్కిలికడ, చిట్టచివర ; తు. కట్టకడె ; మ. కడె. చివర.

కట్టచేప వి. ఒకరకం చేప.

త. కట్టుకెకిచ్చాన్. సముద్రంచేప.

కట్టడ రూ. కట్టడి[2]. చూ. కట్టు. వి. 1. తీరు, విధం. నిర్వ. రా. 10.120 ; 2. ధర్మం, విధి. కాశీ. 7.52 ; 3. నియమం, కట్టుబాటు, ఏర్పాటు. కళా. 7.264 ; 4. ప్రకృతి, స్వభావం. భాస్క.శ. 5 ; 5. ప్రతిఫలంగా ఇచ్చే ద్రవ్యం. కవి. క. 6.45 ; 6. ఆజ్ఞ ; 7. మర్యాద ; 8. దేవతాకార్యనియమం ; 9. అందం ; 10. గుణం, స్వభావం.

క. కట్టలె, కట్లె. చట్టం, ఆజ్ఞ, క్రమపద్ధతి, తగిన నడవడిక, సత్యం ; తు. కట్టలె, కట్లె. చట్టం, పద్ధతి, ప్రవేశపెట్టబడిన చట్టం ; కట్టు (కట్టి). నియమం, విధి, ఆచారం ; కట్టలమ్. న్యాయచట్టం, నియమం ; త. కట్టళై. ఆజ్ఞ, నియమం, కులం లేక సంఘసభ్యుల ప్రవర్తనను కట్టుబాటులో ఉంచే న్యాయచట్టం ; మ. కెట్టుక, కెట్టు, కట్టు. పెండ్లిచేయు ; గొం. కట్. కులాచారం ; కొలా. కట్. కట్టు, నిర్మించు.

కట్టడచేయు స.క్రి. 1. నియమించు, ఏర్పాటుచేయు ; 2. ఆజ్ఞాపించు. రం.రా. 2.136, పు. ; 3. దయచేయు ; 4. అనుగ్రహించు. ఉ.రా. 1.225 ; 5. ప్రసాదించు, ఇచ్చు.

కట్టడము చూ. కట్టు. వి. 1. ఇల్లు మొదలైనది ; 2. కట్టన, బంధం, కూర్పు.

క. కట్టడ, కట్టణ, కట్ల. ఇల్లు ; తు. కట్టోణ, కట్టడ. ఇల్లు ; త. కట్టుతుమ్, కట్టిటమ్. ఇల్లు ; మ. కెట్టుక. కట్టు, నిర్మించు, బంధించు ; కెట్టు. కట్టు, మోపు, ఆనకట్ట, గట్టు, ఇల్లు ; కెట్టకమ్. ఇల్లు ; గొం. కట్టనా. మూయటం ; కట్టా. వంక లేక కాలవకు అడ్డంగా ఉండే ఆనకట్ట, చేపలు పట్టు ; పర్జి. కట్. కట్టటం, కట్టు ; కడ్క్. కట్టు, పుస్తకానికి పైనవేసే దళసరి అట్ట ; కట్ల. గట్టు, అడ్డకట్ట ; ఒల్లా. కట్. కట్టు (బంధించు), నిర్మించు, గట్టు, ఒడ్డు ; కొలా. కట్. బంధించు, నిర్మించు ; కట్వా. తిన్నెవేదిక, చేని, గట్టు, అడ్డకట్టు ; నా. కట్. బంధించు, నిర్మించు ; కట్టు. గట్టు, ఆనకట్ట, కందకం.

కట్టడంపుకానులుపేరు వి. కట్టడపు కానులపేరు, బంగారు నాణేలతో పొదిగింపబడి చక్కగా తయారుచేసిన ఆభరణం. కట్టడంపుదుద్దులు వి. ఒకరకం దుద్దులు.

కట్టడంపుకామలుపేరు చూ. కట్టడము.

కట్టడంపుదుద్దులు చూ. కట్టడము.

కట్టడి[1] రూ. కట్టిడి. చూ. కట్టడ. వి. నియతి, భాగ్యం. ఆం. భా. 1.99.

కట్టడి[2] రూ.చూ. కట్టడ. 1. ఆజ్ఞ. దశా. 2.127 ; 2. (దేవతా ప్రసాదరూపమైన) నియమితద్రవ్యం. విజయ. 2.128 ; 3. నియమం, కట్టుపాటు. సిం.ద్వా. 1.16.

కట్టడికట్ట చూ. కట్టు. వి. చెలియలికట్ట, వేల. అచ్చ.రా. 6.162.

కట్టడి[3] చూ. కట్టడి[2]. వి. గ్రామ వృత్తులవారికి కళ్ళంలో మామూలుగా ఇచ్చే ధాన్య భాగం.

కట్టడి[4] రూ.చూ. కట్టిఁడి. వి. కఠినుడు, కఠినురాలు.

కట్టతుమ్మ వి. తుమ్మలో ఒక రకానికి చెందిన ముళ్ళచెట్టు.

కట్టనము రూ.చూ. కట్నము. వి. 1. బంధం. హరి.ఉ. 2.16, కూర్పు ; 2. కానుక, ఉపాయనం. జైమినీభా. 7105 ; 3. కట్టుకోక. ఆం.భా. 2.155 ; 4. లంచం.

కట్టనుంగు చూ. కడు. వి. మిక్కిలి ఇష్టుడు, ఎన్నికైన స్నేహితుడు.

కట్టపుట్టచెండ్లు వి. బాలక్రీడలలో ఒకటి.

కట్టపోయు స.క్రి. పగలగొట్టిన మట్టిని కుప్పగాపోయు.

కట్టమట్టం చూ. కట్టు. వి. ఎత్తుగాఉన్న పంచ, కట్ట.

క. కట్టు-. కట్టు, ముట, ముట్టు, మట్టస, కొలత, పొడుగు, మట్టం ; కొడ. కెట్ట్- (కెట్టి-). కట్టు, తు. కట్టుని.

కట్టు ; ఒట్టు. మట్టం, నిర్మించు ; త. కట్టు-. కట్టు, మట్టం, ఒడ్డుపొడవు కొలతల్లో సమంగా ఉండటం ; మ. కెట్టుక. కట్టు ; ఒట్టు. పొడవులలో ఒక విధమైన కొలత; ఒట్టం. మట్టం.

కట్టమర రూ.చూ. కటమర. వి. చెక్కిలి మీదిభాగం, హనువు.

కట్టమేరలు వి. బ.వ. గ్రామ సేవకులపై విధింపబడిన చెల్లింపులు. కనిగిరి. శా. క్రీ.శ. 1476.

తు. కట్టుని. ప్రభుత్వ పనులకు చెల్లింపు; త. కట్టు (కట్టి). చెల్లించటం ; కొండ. కటు-కాచ్. చెల్లించు.

కట్టఁబెట్టు చూ. కట్టు. స.క్రి. 1. అంటగట్టు ; 2. బలవంతంగా పెళ్ళిచేయు.

కట్టయింటిగౌడు వి. ఒక ప్రాంతంలోని కుమ్మరివాళ్ళ వర్గానికి కుల పెద్ద.

కట్టరము రూ. కట్టారము. వి. నాట్యబంధం. ఆం.భా. 1.130.

త. కటువుట్, చతుయ్. నాట్యవిశేషం.

కట్టరాయి వి. ఆయుర్వేద వైద్యులు సిద్ధంచేసి పెట్టుకున్న వంశానుగతికమైన మందు, కుప్పికట్టు.

క. కుప్పికట్టు. సీసాలో నింపిన మందు, ద్రవ్యం; త. కుప్పి-ప్పరక్క. గాజుపాత్రలో ఉంచబడినమందు పొడరు.

దీన్నిబట్టి చూడగా మందును కలిపి ఘనపదార్థంగా ఒక రాయివలె తయారుచేయగా దీనికి కట్టరాయి అని పేరు ఏర్పడి వుండవచ్చు.

కట్టరౌతు వి. ఎర్ర కంచురాయి.

కట్టలుక చూ. కడు. వి. మనః ప్రియుల పొలయలుక. కు.సం. 8.146.

కట్టవ రూ.చూ. కట్ట[1]. వి. 1. పొలంలో వర్ష వాననీళ్ళకు మట్టి కొట్టుకుపోకుండా మధ్యనవేసే మట్టి కట్ట ; 2. గడ్డి మేటుకు చుట్టూ దడిగా వేసిన ముళ్ళకంచె ; 3. బతికిన చెట్లతో కట్టిన దడి ; 4. ఆవరణ.

కట్టా రూ.చూ. కట్ట[2]. అవ్య. సంతాప సూచకపదం. అకటా. భాగ. 1.311.

కట్టాకు వి. నాటుకు సిద్ధమైన నారు.

కట్టాణి చూ. కడు. వి. మిక్కిలి గుండ్రని ప్రశస్త మౌక్తిక విశేషం, ఆణిముత్యం. భీమ. 1.116.

క. కట్టాణి. మంచి విలువగల ముత్యం; తు. కట్టాని. బంగారు గొలుసు; త. కట్టానిముత్తు. విలువైన ముత్యం.

<క. కట్టాణి.

కట్టాణిగుండ్లు వి. మెడ నగ, భూషణం, ముత్యాలహారం.

కట్టాణిముత్తెము వి. ఆణిముత్యం.

కట్టాయం[1] వి. రెండురాళ్ళు నిలువుగా రెండు అడ్డంగా ఇటుకలను పేర్చడం.

త. కట్టాయమ్. వెడల్పుగా ఇటుకలను పేర్చడం.

కట్టాయం[2] వి. 1. దివ్యస్థలాలలో దేవునికి చేసిన మహానివేదనం, పూజారులందరు పంచుకొనేది. దానినే వారు యాత్రికులకు అమ్ముతారు, దేవుని ప్రసాదం ; 2. నిశ్చయం.

త. కట్టాయం. పురాతనమైన పన్ను.

కట్టాయము రూ. కడ్డాయము, ఖడాయము. వి. బలత్కారం, నిర్బంధం. కు.సం. 8.177.

క. కడ్డాయ. బలవంతం, తప్పనిసరి; త. కట్టాయం.

కట్టాయితపడు చూ. కట్టాయితము.

కట్టాయితము చూ. కడు, ఆయితము. వి. 1. సంసిద్ధత. ఉ. హరి. 2.25; 2. సన్నద్ధమైన సైన్యం. భాగ. 6.445.

పో.చూ. క. కట్టాయ. ఆయ, కఠినమైన నిబంధన, గట్టి నిర్ణయం.

త. కట్టాయం. బలం, బలవంతం, నిశ్చయంగా.

కట్టాయితపడు అ.క్రి. సిద్ధపడు, పూను. వేంక.పంచ. 3.158.

కట్టారము రూ.చూ. కట్టరము. వి. నాట్యబంధం.

కట్టారిగంపొయ్యి వి. అడుగుమట్టం పెట్టి గుండ్రంగా జానె డెత్తుతో మూడు గుబ్బలు పెట్టి చేసిన పొయ్యి.

కట్టావి చూ. కడు. వి. మిక్కిలి వేడిమి, అధికంగావచ్చే ఆవిరి.

క. కటుక. సూర్యుని వేడిమి, సూర్యప్రకాశం; కటు. వేడిమి; త. కటుమయ్. వేడిమి.

కట్టావులుతేరు చూ. కట్టావి. అ.క్రి. పొగలుకమ్ము.

కట్టి వి. ఊడ్పులకు విత్తనం చల్లటానికి ముందు మళ్ళల్లో ఎరువుగా వేసిన తొక్కేచెట్ల ఆకు ; 2. పొట్టు, ఊక.

త. కట్టి. ముద్ద, గడ్డ, కూడటం.

కట్టిక[1] రూ. కటిక1. వి. మాంసం అమ్మే జాతి.

సం. ఖట్టిక-. కసాయివాడు, మాంసికుడు, వేటకాడు; ఖట్టిక. కటికది ; ప్రా. ఖట్టిఅ, ఖట్టిక్క. కసాయివాడు; హిం. ఖట్టిక. శౌనికుడు.

క. కటిక. కసాయివాడు; కట్టిగెయవ, కట్టిగెకార, కట్టిగెగార. హంతకుడు ; త. కటి-.

<సం. ఖట్టిక-.

కట్టిక[2] రూ.చూ. కటిక[2]. వి. వేత్రహస్తుఁడు, వేత్రహస్త.

కట్టికవాఁడు రూ. కటికవాఁడు[2]. వి. 1. వెండిబెత్తం వాడు, వేత్రహస్తుడు ; 2. స్తుతిపాఠకుడు.

కట్టికురుపు చూ. కట్టు.

కట్టించు చూ. కట్టు.

కట్టిడి రూ.చూ. కట్టడి[1]. వి. నియతి, భాగ్యం. ఆం.భా. 199. వి. కఠినమైన, దుర్మార్గమైన, దయలేని.

కట్టిడితనము కఠినత్వం, క్రూరత్వం.

కట్టిడు రూ.చూ. కట్టిఁడి. వి. కసాయివాడు, క్రూరుడు.

కట్టిఁడి రూ. కట్టడి[4], కట్టడు. వి. 1. క్రూరుడు. భార.విరా. 2.297 ; 2. ప్రౌఢుడు. వాల్మీ. 1.9 ; విణ. అయుక్తమైన చెడు.

క. కడుకు, కడిపు, కడుపు, కడుమె. కఠినత,క్రూరత; తు. కడు. తీక్ష్ణం, క్రూరత; కడ్డు. క్రూరత ; త. కటు, కటుమయ్. క్రూరత, కఠినత, దుర్మార్గం ; మ. కటు. భయంకరం ; కటుమ. పరుషత్వం, కఠినత్వం, ధైర్యం, పరాక్రమం.

కట్టినది చూ. కట్టు.

కట్టిపెట్టు[1] చూ. కట్టు.

కట్టిపెట్టు[2] చూ. కట్టు.

కట్టిమోత వి. వరి, చొప్ప మొ॥ వాని కట్టలుగట్టి మోయటం, ఘనమోత.

కట్టియ[1] రూ. కత్తె. వి. **1.** వడక, చిగురు. భార.విరా. 1.78 ; **2.** బాణం, అమ్ము. భార.ద్రోణ. 1.371.

నం. కాష్ఠ, కాష్ఠికా ; ప్రా. *కట్ఠియా, కట్ఠ-.* కొయ్య, కడ్డి ; అమా. *కట్ఠి* ; హిం. కాష్ఠ.

క. *కట్టిగె* ; తు. *కట్టిగె* ; త. *కొట్టు* ; గోం. *కాటియ*; బ్రా. *కాట్.*

<ప్రా. కట్టియా.

కట్టియ[2] వి. బంగారం, వెండి మొదలైనవాటిని తూచటానికి ఉపయోగించే గురివిందగింజ మొదలైనవి. ఆం.భా. 2.300.

కట్టియగాండ్లు వి.బ.వ. ఒట్టువాళ్ళు.

కట్టిల్లు అ.క్రి. సమకూడు, ఘటిల్లు.

నం. *ఘటిత-.* సమకూడు, ఘటిల్లు.

కట్టివేయు చూ. కట్టు.

కట్టు వి. **1.** గట్టు, తీరం. దామలూరు శాసనం, కడపజిల్లా, క్రీ.శ. 750 ; **2.** ఆకృతి విశేషం, కూర్పు. హర. 5.47 ; **3.** గింజపట్టని వరి. ఆము. 4.13 ; **4.** గృహాంతర్భాగం, మిత్ర.యయా. 3.100 ; **5.** స్నేహభావం ; **6.** కంది పప్పులోనగువాని రసం, యూషం. ఆం.భా. 2.20 ; **7.** (పొల్లుయొక్క) సమూహం ; **8.** సరిహద్దు, హద్దు ; **9.** బంధం, ఏర్పాటు, ధాన్యం దాచుకోటానికి కట్టే పురిపై రక్షణగా గడ్డి మెలిచుట్టబడిన కట్టు ; **10.** తీవ్రం, గాఢం ; **11.** విరేచనాల్లో చివరపడే కల్మషం ; **12.** ఒప్పుదల ; **13.** మట్టి, రాయి మొ. వాటితో రక్షణకోసం కట్టిన నిర్మాణం ; **14.** వలిగెం, మోటబొక్కెనపైన ఉన్న ఇనప కట్టు ; **15.** గొర్రు, గుంటక మొ. వాటి అడ్డకు బిగువుకోసం వేసే ఇనుపకట్టు ; **16.** నూలుపోగుల లెక్క ; **17.** చేతి మగ్గం పలకకు గుండు కలిపి బిగించిన దారం ; **18.** ఆనకట్ట, చక్రం పట్టా ; **19.** బండి ; **20.** కుల కట్టుబాటు ; **21.** విషకీటకాల విషం ఎక్కకుండా అరికట్టే మంత్రం ; **22.** రేఖామాత్రంగా ఏర్పడిన మీసం ; **23.** ఇంద్రజాలంలో భ్రమ ; **24.** తూకం, 2 వీసెలు, 2 దడియాలు ; స.క్రి. **1.** బంధించు. భార.ఆది. 3.28 ; **2.** కూడబెట్టు. భార.ఆది. 5,58 ; **3.** ఇల్లు మొ. వాటిని నిర్మించు. భార. ఆర. 1.114 ; **4.** దండ మొ. వాటిని కూర్చు. పండి.చ. 1.55 పం. ; **5.** (వస్త్రాదులు) ధరించుకొను, కట్టుకొను, కట్టు. నిర్వ.రా. 1, భాగ. 10, పూ. 1257 ; **6.** గర్భం ధరించు. భార.విరా. 1.228 ; **7.** అగు, ఏర్పడు. భాస్క.రా.యు. 919 ; **8.** నిబద్ధమగు. మార్క. 2.34 ; **9.** బంధించు, మోపు. విజ్ఞా. 1.108 ; **10.** ఇంద్రియాదులను నిరోధించు. వరాహ. 2.176 ; **11.** మూయు, కప్పు. ఉ.హరి. 2.98 ; **12.** ఘటిల్లచేయు, కలిగించు. సారంగ. 2.102 ; **13.** అడ్డగించు, నిరోధించు. దశా. 6.70 ; **14.** చెల్లించు, విధించు ; **15.** ఆరోపించు, మంత్రించు, మోపు ; **16.** అంత్యాక్షరాల నందుకొనిపద్యాలు చదువు ; **17.** పన్ను మొ. వాటిని చెల్లించు.

క. *కట్టు.* బంధించు, నిర్బధించు, చేర్చు, సంపాదించు ; తు. *కట్టుని, కట్టుణ, కట్టుణొ.* బంధించు, నిర్మించు, కట్టు, కట్ట, కట్టు ; *కొట్.* బంధించు, నిర్మించు, ఇచ్చు ; త. *కట్టు.* బంధించు, నిర్మించు, కట్టుకొను. పో.చూ. *కళై.* బంధించు, జుట్టు ముడివేయు ; *కట్టు.* కురుపులాగ గడ్డకట్టుకొను ; మ. *కెట్టుక.* బంధించు, కట్టు, పట్టుకొను, కట్టకట్టు, చేర్చు ; *కట్టి.* ఆనకట్ట నిర్మించు, ఘనీభవింపచేయు, గడ్డకట్టు ; కోట. *కాఙ్ ఫ్.* బిగించు ; తోద. *కార్వ్.* బిగువగు ; గోం. *కట్ట్.* మూసుకొను ; కొండ. *కట్- (కచ్-).* బిగించు, నిర్మించు, ఇచ్చు (ధర) ; కుయి. *క్రటు.* తాడులాగ మెలికపడు ; *గస్ప్.* వేలాడగట్టు ; *గాటి.* ముడి, అతుకు ; కాజ. గడ్డకట్టేటట్లుచేయు ; కువి. *గట్టికి.* ముడివేయు ; కాజ్. గడ్డకట్టేటట్లు చేయు ; పర్జి. *కట్.* కట్టు, బంధించు, ఇల్లు నిర్మించు ; *కటూకటి.* ఒకటిగా కలిపికట్టు ; కోలా. *కట్ట్. కట్.* కట్టు ; నా. *కట్ట్.* కట్టు ; గద. *కఘ్ ్, కట్ట్.* కట్టు ; *కట్.* వదులుచేయు ; ఒల్లా. *కశ్* ; కురు. *కర్.* రెంటిని కలిపి మెలివేయు ; *కఅర్, క్రడ్.* గడ్డకట్టేటట్లుచేయు ; *కఅర్త్.* ఘనీభవింపజేయు ; మాల్తో. *కఝ్.* బిగించు ; *కఙ్ కర్.* నిబంధనలో పెట్టుకొను.

<మూ.ద్రా. *.*కట్-.*

కట్టికుడుపు స.క్రి. నిర్బంధించి కుడుపు, అవశ్యమనుభవించేట్లు చేయు, బలాత్కారంగా అనుభవించేట్లు చేయు. సారంగ. 2.33. **కట్టించు** స.క్రి. నిర్మించేట్లు చేయు. కాశీ. 3.81, బంధించేట్లు చేయు. హర. పీఠి. 9.10. **కట్టినది** వి. గర్భిణి, నూడిది (స్త్రీ, పశువు). ఆం.భా. 2.263. **కట్టిపెట్టు**[1] స.క్రి. మానివేయు, పదలి పెట్టు. **కట్టిపెట్టు**[2] స.క్రి. **1.** బలవంతంగా పెళ్ళిచేయు ; **2.** అప్పగించు ; **3.** దాలించు ; **4.** దాచు ; **5.** అణగగొట్టు ; **6.** నిర్మించు ; **7.** బంధించు ; **8.** అంటగట్టు. **కట్టివేయు** స.క్రి. **1.** నిలుపుచేయు, బంధించు, నిర్మించు. **కట్టుకట్టు** అ.క్రి. **1.** నమ్మేచేయు, పనిచేయకుండునట్లు నిర్ణయించు ; **2.** ఆపంలో నిలువగాను, అర్థంగాను కుండల్ని పేర్చు. **కట్టుకత** రూ.చూ. కట్టుకథ. వి. కల్పితకథ. **కట్టుకథ** రూ. కట్టుకత. వి. కల్పితకథ. క. *కట్టుకథె, కట్టుకధ.* కల్పన ; తు. *కట్టుకతె.* కల్పన. **కట్టుకమ్మి** వి. కట్టుచెరగు, చీరకట్టుకొనేటప్పుడు నడుముకు చుట్టుకొనే లోపలిచెరగు. **కట్టుకరపాని** వి. రోగవిశేషం, చిడుం. త. *కట్టుక్కరపాన్.* పిల్లలను బాధించే బొబ్బల్లాంటి రోగవిశేషం. **కట్టుకఱ్ఱ** వి. ఆల్లు చేసేటప్పుడు ఊడ్తెయొక్క అడ్డపట్టెపక్కన బిగించిన కఱ్ఱ. **కట్టుకాలవ** రూ. కట్టుకాల్వ. వి. చెరువుకు నీళ్ళువచ్చే కాలవ. **కట్టుకాలు** వి. వలిగానికి వేసిన అడ్డచువ్వ. **కట్టుకాల్వ** రూ.చూ. కట్టుకాలవ. వి. చెరువుకు ఏటినుండి నీటిని మళ్ళించే కాల్వ. **కట్టుకావలి** వి. కప్పంకట్టేవాడు, అరిగాపు. **కట్టుకాసులపేరు** వి. భూషావిశేషం, మెడలో వేసుకొనే కాసులదండ. **కట్టుకూలి** వి. సంవత్సరమంతా ఒక రైతుకే జీతానికి కూలిపనిచేసేవాడు. **కట్టుకొంగు** రూ.చూ. కట్టుఁగొంగు. వి. నడుముకు కట్టుకొనే చీరకొంగు, పైటకొంగు, కట్టుకొంగు. **కట్టుకొంగుకమ్మి** వి. చీరకట్టుకొనేటప్పుడు లోపలికివచ్చే అడ్డకొనలోనేసిన కమ్మి. **కట్టుకొను** స.క్రి. **1.** సంపాదించుకొను, తెచ్చిపెట్టుకొను. భార.అను. 6.320 ; **2.** అనుభవించు, (లాభాదులను)

పొందు. భాస్క.రా. 2.60 ; 3. ధరించు, తాల్చు. భాగ. 10, పూ. 1255 ; 4. బంధించుకొను. శుక.చ. 2.24 ; 5. పెండ్లాడు. కట్టుకొమ్మ రూ. కట్టుఁగొమ్మ. వి. అగడ్తపై కట్టిన ఆనకట్ట. కట్టుకొమ్ము వి. నీరు కాలవలోకి మళ్ళించటానికి ఏటిపాయకు అడ్డంగా వేసిన ఆనకట్ట. కట్టుకొయ్య రూ.చూ. కట్టుఁగొయ్య. వి. మేఠి, కళ్ళంలో పశువుల్ని కట్టడానికి పాతిన కర్ర. కట్టుకోక రూ.చూ. కట్టుఁగోక. వి. పలుమారు ధరించే చీర, ధరించే వస్త్రం. కట్టుకోల వి. పట్టాలు నేసే నార అనుపోసే కొయ్యగూటం. కట్టుగడ వి. కూడబెట్టిన సంచితం, చేర్చిపెట్టిన ధాన్యం. కట్టుగడచేయు స.క్రి. నిలువచేయు, కూడబెట్టు. కట్టుగడసరకులు వి. బ.వ. నిల్వచేసిన సరుకులు. కట్టుగదూడ వి. కట్టుకారుకు వచ్చిన పెయ్య. కట్టుగరకోడె వి. వయసున ఉన్న కోడె, కట్టించే కారుకు వచ్చిన కోడె. క. కట్టిద. యుక్తవయసులో ఉన్న. కట్టుగూళి. తర్ఫీదుకోసం ఉంచిన ఎద్దు. కట్టుగర్ర వి. 1. ఎదురుదోనె గాడిలో, పడుగు దారాలు బిగించే సన్న బెత్తం ; 2. గొడ్లను కట్టివేసే గుంజ. కట్టుగాడుబిగువు వి. స్థానబలం, పెంటబిఱ్ఱు. కట్టుగాఁడు వి. వానకట్టును బిగించే పనివాడు. కట్టుగారువడ్డ వి. కట్టే అదునుకు వచ్చిన గేదె. కట్టుగారుపెయ్య వి. కట్టే అదునుకు వచ్చిన ఆవు. కట్టుగుంజ వి. పశువులను కట్టే రాట, నిట్రాడి. కట్టుగుండు వి. 1. రాళ్ళను బద్దలుకొట్టడానికి ఉపయోగించేగుండు. ద్వి. పరమ. వి. 6.40 ; 2. తూనికరాయి. ద్వి. పరమ. వి. 6.480. కట్టుగుది వి. తెలికరకం కీళ్ళజబ్బు, ఎద్దు నడిచేముందు కొద్దిదూరం వెనక్కాళ్ళు కుంటుతూ వెళ్ళడం. కట్టుగుఱ్ఱము వి. దొడ్డిపెట్టిన గుర్రం. కట్టుగొఱ్ఱె వి. వధించడానికి గుంజకు కట్టిన గొర్రె. కట్టుగోరు వి. పశువుల్ని కట్టటానికి పాతే కర్ర. కట్టుఁగంబము (-కంబము) ఏనుగు మొ. వాటిని బంధించే స్తంభం, కట్టుకొయ్య. కాశీ. 5.135. కట్టుఁగొంగు రూ. కట్టుకొంగు, వి. చీరకట్టు చెరగు. దశా. 3.89. కట్టుఁగొమ్మ రూ.చూ. కట్టుకొమ్మ. వి. ఆనకట్ట, సేతువు. కట్టుఁగొయ్య రూ. కట్టుకొయ్య. వి. 1. మేధి. కళ్ళంలో పశువుల్ని కట్టడానికి పాతిన గుంజ, కట్రాడు. కాళ. 4.111 : 2. మేడికోల. ఆం. భా. 2.234. కట్టుఁగొర్రు వి. కట్టుకొయ్య. కట్టుఁగోక రూ. కట్టుకోక. వి. మొలకు కట్టుకొనే వస్త్రం, అంతరీయం. కట్టుచారు వి. ఉడుకుతున్న పప్పునుండి తీసిన నీటితో చేసిన చారు. కట్టుచాలు వి. కొంగ్రకలిపే చివరి చాలు. కట్టుచిలప వి. నూలు లెక్క, లడీలో డెబ్బయ్యో వంతు నూలు. కట్టుచెరగు వి. చీరకట్టుకొనేటప్పుడు నడుముకు చుట్టుకొనే లోపలి చెరగు. కట్టుచేయు స.క్రి. 1. శాసనాదుల చేత నివారించు ; 2. ఆనతిచ్చు ; 3. ఆపు. కట్టుడురాయి వి. 1. ఎర్రకంచురాయి ; 2. గోధుమరంగు, బూడిదరంగు కలిపిన ఒకరకం మద్దరాయి ; 3. క్వార్ట్జ్ జాతికి చెందిన మిశ్రశిల. కట్టుతప్పు స.క్రి. హద్దుతప్పు, నీతితప్పు. కట్టుతాడి వి. దేవతాడి. కట్టుతాపి చూ. కట్టెతాపి. వి. కట్టుబడిలో వాడే మందపాటి రేకుగల కొంచెం పెద్దసైజు తాపి. కట్టుతాల్చు అ.క్రి. తాడుపేను. కట్టుతెపులు వి. నెత్తురు పారుకునే జబ్బు. కట్టుదిట్టము వి. కట్టుబాటు, ఏర్పాటు. కట్టుదొన వి. కోనేరు, చెరువు. చంద్రాంగ. 5.147. క. కట్టుదొణె. కట్టుపకాపి రూ. కట్టుపకాను. వి. 1. ధీరుడు, శూరుడు. నిర్వ.రా. 4.47 ; 2. సన్నద్ధుడు ; 3. క్రుద్ధుడు ; 4. పోటుకాడు, బంటుకాడు. క. కట్టాళో. మిక్కిలి పరాక్రమవంతుడు. కట్టువకాపు రూ.చూ. కట్టుపకాపి. వి. 1. ధీరుడు, శూరుడు. భార.భీష్మ. 2.382 ; 2. పోటుకాడు, బంటుకాడు. కట్టుపంచె వి. ధోవతి, మొలపంచె, అంతరీయం. కట్టుపట్టు వి. ఆటపట్టు, నిధానం. కాశీ. 2.50. కట్టుపడు రూ.చూ. కట్టువడు. అ.క్రి. 1. బద్ధమగు. దశా. 5.128 ; 2. నిరుద్ధమగు, ఆగు, విరమించు ; 3. తక్కువగు, న్యూనమగు. క. కట్టుపడు. బద్ధమగు. కట్టుపద్యములు వి.బ.వ. ముందరి పద్యంయొక్క అంత్యాక్షరాలతో ప్రారంభించబడే పద్యాలు. కట్టువఱచు రూ.చూ. కట్టువఱచు. స.క్రి. అరికట్టు, కట్టుపడేట్లుచేయు. కట్టుపాటు వి. నిబంధనం, ఏర్పాటు, కూర్పు. కట్టుపాటుచేయు స.క్రి. 1. ఆజ్ఞాపించు ; 2. ఏర్పరచు, నియమించు. కట్టుపావ వి. మగ్గంగుంటలో మడమగూటానికి గుదులతో బిగించిన పావచెక్క. కట్టుపెండి వి. తాడుతోకట్టిన పెండి. కట్టుపెయ్య వి. కట్టే అదునుకు వచ్చిన ఆవు. కట్టుపోగు వి. చిలపలో చివరిపోగు. కట్టుపోతు రూ. కట్టుమోతు, కట్టుఁబోతు. వి. కట్టుమోతు, మంత్రాలమారి. కట్టుబట్ట వి. మొలనుచుట్టిన బట్ట. కట్టుబడి వి. 1. సేవచేయడానికి భృత్యులు మొ. వారికి శాశ్వతంగా ఇచ్చే మాన్యం. చంద్రాంగ. 4.24 ; 2. ఆవంలో కుండల్ని దొంతుల్లాగ క్రమంలో ఏర్పరచిన విధానం ; 3. భూకామందుకు ధాన్యంలో ఇంత అని ఇచ్చేట్లు నిర్ణయించుకొని చేసే వ్యవసాయం, ఒకరకం కౌలు ; 4. ఒక మాన్యానికి కట్టవలసిన పన్ను ; 5. చేసినపనికి చెల్లించవలసిన మొత్తం ; 6. భవన నిర్మాణపరిమితి ; 7. గ్రామోద్యోగుల దగ్గర పని చేసే బంట్రోతు, తలారి ; 8. ఏర్పాటు, ముక్తాధాన్యం. కట్టుబడిఈనాము వి. తక్కువ కౌలుకిచ్చిన భూమి. కట్టుబడిఖండ్రిక వి. తక్కువ ధర నిర్ణయించి ఇచ్చిన భూభాగం. కట్టుబడిపన్ను వి. భూమిమీద చెల్లింపవలసిన ఒకవిధమైన పన్ను. కట్టుబడిబంట్రోతులు వి.బ.వ. తక్కువ కౌలుకి భూములు పొందిన సేవకులు. కట్టుబడిముకాస వి. సేవచేసినందుకు అతితక్కువ కౌలుకు ఇచ్చిన గ్రామం. కట్టుబడిరాయి వి. ఇసపరాయి (Sandstone). కట్టుబడివాడు 1. తలారి ; 2. మంకరి. కట్టుబండి వి. సరకులబండి. విష్ణు. పు. 6.121. కట్టుబిళ్ల వి. అచ్చుకట్టేటప్పుడు పడిదారం చుట్టే కొయ్య. కట్టుమట్టు వి. 1. (పశ్వాదులను) బంధించే చోటు, పసులసాల. విక్ర. 4.78 ; 2. నివాసస్థానం, ఉనికిపట్టు. వరాహ. 6.87 ; 3. కట్టుబాటు, ఏర్పాటు. రామా. 5.325 ; 4. కుప్ప నూర్పిడిలో చిట్టచివరి పడుగుతో గింజలపై నిల్చిన గడ్డి. కట్టుమామిడి వి. 1. చిలకలు మొ. పక్షులు కొరక్కుండా బుట్టలుకట్టిన మామిడి ; 2. అంటుమామిడి. కట్టుమీఱు స.క్రి. హద్దుమీరు, కట్టడతప్పు. కట్టుముడి వి. నిబంధన. క. కట్టలె, కడ్లె. చట్టం, కట్టుముడి ; త. కట్టళై. చట్టం. కట్టుమొగులు రూ. కట్టుమొయిలు. వి. ఉదయాస్తమయాల్లో సూర్యుడు కన్పించకుండా అడ్డుపడే మబ్బు. కట్టుమొయిలు

రూ.చూ. కట్టుమొగులు. వి. ఉదయాస్తమయాల్లో సూర్యుడు కన్పించకుండా అడ్డుపడే మబ్బు. కట్టుమోతు రూ.చూ. కట్టుపోతు. వి. మాంత్రికుడు, మంత్రాలమారి. కట్టుంబోదలు వి. బ.వ. అడ్డగా ఉన్న లావుపాటివి. చేజర్ల శాసనం. క్రీ.శ. 709-746, వి. పొదలతోకూడిన కంచె. కట్టుబోతు రూ. చూ. కట్టుపోతు. వి. 1. మంత్రాలమారి, మంత్రగాడు, కట్టుమోతు, దెయ్యాలను పట్టించేవాడు, చిల్లంగివాడు, ప్రయోగంచేసేవాడు ; 2. పొగడుబోతు. కట్టుమ్రాను వి. ఔ. తెప్ప, ప్లవం, నావ. కట్టురాతు ఎర్రకంచురాయి. కట్టులేనివా(డు వి. నియమంలేనివాడు, ఉద్దాముడు. కట్టుల్లు వి.బ.వ. కట్టుబాటు ('బందెకాన' అని కొందరు). కట్టువ వి. 1. వెలుగు, కంచె, ఎల్లకంచె. అచ్చ.రా. 5.95 ; 2. పొలం సరిహద్దులలో నిర్మించిన రాతికట్టడం ; 3. వంకలకు అడ్డంగావేసిన కట్టలు ; 4. చిన్నగుట్ట ; 5. రెండు చేలమధ్య ఉండే ఎత్తైన గట్టు ; 6. నీటిలోనిమన్ను పెల్లగించే గసిక ; 7. సేతు విశేషం, 8. ఒకరకమైన ఉచ్చు. కట్టువడు రూ. కట్టుపడు. అ.క్రి. 1. బద్ధమగు. హరి.పూ. 8.102 ; 2. అడ్డుపెట్టబడు. ఉ.రా. 1.285 ; 3. తక్కువగు. కట్టువర్గము వి. కట్నం ఇచ్చే వస్త్రసముదాయం. శుక. 1.135. కట్టువలచు రూ. కట్టుపలచు. వి. నిరోధించు. పి.శకు. 2.113. కట్టువాక వి. రోజూ కట్టుకోడానికి నేసిన చీర. కట్టువిదువు వి. మైలగుడ్డ, మావు. సాం.ని. 2.28. కట్టుక రూ. కట్టుగ. వి. పశ్వాదుల గర్భస్రావం. ఆం.భా. 2.264. అవ్య. కట్టుకొని, పరిపాలనాధికారం కలిగి. కట్టుగ రూ.చూ. కట్టుక. వి. గర్భస్రావం, పశ్వాదుల గర్భస్రావం.

కట్టె రూ.చూ. కట్టియ[1]. వి. 1. బాణం. భార.శల్య. 1.377 ; 2. కర్ర, కాష్ఠం, దండం. భీమ. 2.10, మను. 4.24 ; 3. గొడ్డలి ; 4. పంట కోసినతర్వాత మిగిలిన వేళ్ళతోఉన్న మోడు, ఉలవకంది మొ॥ వాటి ఎండుగడ్డి , 5. కొయ్యకాలు ; 6. వడుగు ఏరేటప్పుడు ఉపయోగించే కర్ర ; 7. శవం. విశే. 1. కఠినమైన ; 2. క్రూరమైన.

కట్టెఒల్లు వి.బలహీనమైన శరీరం, కట్టెకత్తి వి. కర్రకత్తి, లాడుమీద మోది చదును చెయ్యడానికి వాడే కొయ్యకత్తి. కట్టెకొమ్ము వి. సన్నటి గట్టికొమ్ము. కట్టెకొలుపు వి. గుండ్రంగా ఉండే చిన్న ఆకులు కలిగి పచ్చగాఉండే పళ్ళుకాసే ఒక మొక్క. (Grewia populifolia). కట్టెగుఱ్ఱము వి. 1. కర్రను గుర్రంగా చేసి ఆడుకొనే ఆట, బాలక్రీడావిశేషం. హంస. 3.146; 2. కర్రతో చేసిన గుర్రంబొమ్మ. కట్టెగెడ వి. తలుపురెక్కల్లో ఒకదానికి బిగించిన పంగటిలిసకొయ్య. కట్టెగోధుమ వి. గింజ ఎర్రగా పొడుగ్గా ఉండే రకం గోధుమ. కట్టెచవుడు వి. కొయ్యచవుడు, గట్టి తెల్లని చవిటినేల. కట్టెచిట్టె వి. కిటికీ రెక్కలను మూసి ఉంచే గడియ. కట్టెచిర్ర వి. కోతిపుల్ల, నేత నేసేటప్పుడు అచ్చుకర్రలు సులువుగా లేవటానికి మగ్గంమీద దారంతో అడ్డంగా వేలాడదీసిన కొయ్యపుల్ల. కట్టెచీమ వి. నల్లని గండుచీమ. పో.చూ. కన్న. కట్టిరివి, కట్టిపహొ. నల్లని పెద్ద గండుచీమ. కట్టెచొరవ వి. కొయ్యలతో కట్టిన మోట బావి ఉద్ది. కట్టెతాపి చూ. కట్టుతాపి. వి. 1. కొయ్యతో చేసిన తాపి ; 2. లాదుమీద మోది చదునుచెయ్యటానికి వాడే కొయ్యకత్తి. కట్టెతావు వి. దిమ్మిన అడుగున ఉండే కొయ్యదుంప. కట్టెదాసా వి. ఉత్తరాసిమీద పరచిన చెక్క. కట్టెదిమ్మిన వి. కొయ్యదిమ్మగల దిమ్మిస. కట్టెపండు వి. గింజలు తీయని చింతపండు, గింజలతోను, ఉట్టెలతోను ఉండే చింతపండు. కట్టెపర్పు వి. పలచని చెక్కలతో వేసిన కప్పు. కట్టెపనక వి. ఒక రకం ఉన్ని. కట్టెపాం(వర వి. ఒక రకం చెట్టు. కట్టెపార వి. ఇనపరేకుకు బదులు పల్చని చెక్కకు బిగించిన పార, కళ్ళంలో గింజలు పోగుచేసే కొయ్యపార. కట్టెపారు అ.క్రి. కట్టెవలె పొడవుగా గట్టిగా ఉండు, కొయ్యబారు. కట్టెపిట్ట వి. బక్కచిక్కిన వ్యక్తి. కట్టెపురి వి. కొయ్యలతో కట్టిన మోటుబావి ఉద్ది. కట్టెపుల్లలు వి.బ.వ. ఆముకాల్చుకు వాడే ముళ్ళులేని కంపకట్టెలు. కట్టెపేశా వి. కలం. కట్టెపొంగలి వి. బియ్యం పెసరపప్పుతో పాలు పోయకుండా వండిన పొంగలి. కట్టెపొట్టు వి. కాయపొట్టు, పెసర, వేరుసెనగ మొ॥ కాయధాన్యాల పొట్టు. కట్టెపాఠ వి. ఇనపరేకుకు బదులు పల్చని చెక్కకు బిగించిన పార. కట్టెపొయ్యి వి. మూడువైపుల గోడలాగ పెట్టి ముందువైపు కట్టెలు పెట్టడానికి జానెడు వెడల్పు నూతి ఉండే పొయ్యి. కట్టె పారదిండు వి. రాతిగనిలోని రెండో పొర. కట్టెబద్ద వి. ఇంటికప్పు వేయడంలో వాడే పల్చని చెక్క, దంతులకు మధ్య బిగించేది. కట్టెబుద్ధి వి. కఠిన స్వభావం కట్టెమొద్దు వి. గానుగరాతిని తగిలించే కొయ్యదూలం. కట్టెమోత వి. పరి, చొప్ప మొదలైనవాటిని కట్టలు గట్టి మోయటం, పసమోత. కట్టెలపొయ్యి చూ. కట్టెపొయ్యి. వి. మూడువైపులా గోడలాగ పెట్టి ముందువైపు కట్టెలు పెట్టడానికి జానెడు వెడల్పుగల మూతి ఉండే పొయ్యి. కట్టెలబట్టీ వి. కట్టెపుల్లల్తో కాల్చే ఇటికబట్టీ. కట్టెలాడెకొమ్ము వి. ఒక రకం నాడె, పడుగు పైపోగులకు, కింది పోగులకు మధ్య పేకదారం నేయడానికి విసిరే కొయ్యనాడె. కట్టెలోపెట్టు స.క్రి. ఖైదులో ఉంచు. కట్టెవిరచినట్టుగా క్రి.విశే.ద్రు. కఠినంగా, పరుషంగా; కట్టెవిరుపుమాట. వి. పుల్ల విరుపుమాట, పరుషవచనం, కఠినోక్తి. కట్టెసామాను వి. గృహ నిర్మాణానికి కావలసిన కలప సామాను. కట్టెమువ్వలు వి.బ.వ. ఎత్తెగుంజ్లు, సారె తయారీలో సారె లోపలపెట్టే వెదురు చువ్వలు. కట్టెమాల వి. కట్టెపుల్లల్తో కాల్చే ఇటికబట్టీ.

కట్టెడ చూ. కట్టు. వి. కట్లపాము.
పో.చూ. క. కట్టినహావు; తు. కట్టుకడంబలె. తెల్లని చారలున్న విషసర్పం.

కట్టెదురు చూ. కదు. వి. మిక్కిలి ఎదురు.

కట్టెము రూ.చూ. కట్యం. వి. ప్రకటన చేయడానికి అరచి చెప్పడం.

కట్టెర వి. పుర్రె.

కట్టెత వి. 1. భర్త పోయిన స్త్రీని మరొకనికిచ్చి చేసే పెళ్ళి ; 2. మారుమనువు.

కట్ర వి. కిటికీ రెక్కలను బంధిస్తూ గుండ్రంగా తిరగటానికి పీలుగా అమర్చబడిన చిన్న గడియ.

నం. కటక-. నడికట్టు, చుట్టుకొని ఉండే గొలుసుయొక్క ఒక కొక్కెం, వలయం, చక్రం.

<నం. కటక-.

కట్నంగానికలు వి.బ.వ. కట్నం, కానుక, కట్నమంటే ప్రభుత్వానికి గౌరవార్థం చెల్లించే ద్రవ్యం, కానిక అంటే దేవునికి ద్రవ్యరూపంగా కాని ఫలరూపంగా కాని భక్తితో ఇచ్చే వస్తువులు, రాజుకు, దేవుడికి సమర్పించుకొనే వస్తువులు.

కట్నంతాడు వి. ఆకుతాడు, రాట్నం ఆకుకు చుట్టినతాడు.

కట్నము రూ. కటనము, వి. **1.** కానుక, కానుకగా ఇచ్చే వస్త్రం, బసవ. 4 ప. 19. పం., భాగ. 10.1208 ; **2.** సెలకట్టు. దశా. 1.272 ; **3.** కట్టనం, కూర్పు. దశా. 2.281 ; **4.** ఈనాం, పని మొదలుపెట్టినప్పుడు పూర్తి అయిన తరవాత ముఖ్యులకు ఇచ్చే బహుమానం.

త. కట్టణం. ఫీజు, బాకీలు, కట్టడం. (పతిట్టున్) ; కట్టు (ఇన్-జ-వ). మినహాయించు, నిర్మించు.

కట్నాలు వి.బ.వ. **1.** సోపానాలు, మెట్లు ; **2.** నిషేక ముహూర్తం.

కట్యం రూ. కట్టెము. వి. ప్రకటన చేయడానికి అరచి చెప్పడం.

కట్రిట రూ. కొటార. వి. ప్లేటులాగ ఉండే చిన్న మట్టిపాత్ర.

కట్రాడ రూ. కట్రాదు. వి. కట్టుకొయ్య, గుంజ.

కట్రాదు రూ.చూ. కట్రాడ. వి. కట్టుకొయ్య, గుంజ.

కట్రాయి వి. ఎర్రరాయి, కట్టుబడికి పనికివచ్చే ఒకరకం రాయి.

కట్రోతు వి. నిర్మాణద్రవ్యంగా కొన్ని ప్రాంతాల్లో వాడే ఒకరకం రాయి.

కట్ల[1] ప్రత్య. సమయాన్ని సూచించే ప్రత్యయం

కట్ల[2] రూ.చూ. కట్లె[2]. వి. ఒకానొక తీగ, ఖట్వ.

కట్ల[3] వి. కట్లమంచం, మంచపుడోలి. ఆం.భా. 2.201.

కట్లకట్టె చూ. కట్టు. వి. నార శుభ్రం చెయ్యటానికి బండమీద వేసికొట్టే కొయ్యగూటం.

కట్లకడవ చూ. కట్టు. రూ. కట్లుకడవ. వి. కట్టుపెట్టి చేసిన మట్టిపాత్ర.

కట్లకాడ చూ. కట్టు. వి. ఒకరకం కలువ మొక్క (Carpopogampuriens).

కట్లగుండియ చూ. కట్టు. వి. ఆయుధ విశేషం, ముసుండి, కొయ్య గుదియ.

కట్లగుదియ చూ. కట్టు. వి. ఇనపకట్లలాటి కర్ర.

కట్లంకి వి. వరస గుడ్డలపై ఉంచే ఒంటిగుడ్డ.

కట్లచెట్టు వి. ఒకానొక చెట్టు, శంఖిని. ఆం.భా. 2.82.

కట్లచెర్రి చూ. కట్టు. వి. కట్లుగల చెర్రి. ఆము. 4.89.

కట్లతీగ రూ. కట్లెతీగ. వి. మెట్టభూమిలో మొలిచే తెల్లని నూగు నిండిన తీగ (Coculus villosus).

కట్లదండ చూ. కట్టు. వి. నల్లపూసలు గుచ్చి బంగారు కట్టు కట్టిన దండ.

కట్లపాము చూ. కట్టు. వి. మేనిపై కట్లవంటి చారలుగల ఒక జాతి పాము.

క. కట్టినహావు, కట్టుహావు. తాచు పాముల్లో ఒక జాతి క్రూరమైన పాము ; తు. కట్టుకడంబలె. తెల్లని చారలుగల ఒక పాము.

కట్లపీట వి. **1.** కండెలపీట, కండెలుచుట్టే మనిషి కూర్చోటానికి రాట్నందగ్గర వేసుకొనే పీట ; **2.** గంజి పట్టించడానికి వడుగుపరచే పీట.

కట్లపురుగు చూ. కట్టు. వి. కట్లపాము.

కట్లపూవురంగు వి. లేత నీలంరంగు.

కట్లపొడి చూ. కట్టు. వి. బీదలు వక్కాకుతో వేసుకొనే పొగాకు కాడల పొడి.

కట్లబల్ల వి. కత్తెరకాళ్ళ మడుపుబల్ల.

కట్లమంచం చూ. కట్ల[3]. వి. యావ్యయానం, మంచపుడోలి.

కట్లమారి చూ. కట్టు. కట్ల+మారి. వి. కట్లుగలది. చుట్టూ లోహంతోగాని, కర్రతోగాని చట్రంగలది. చంద్రాంగ. 4.127.

కట్లరి వి. కత్తులు, గరిటెలు మొదలైన వంట సామాను.

ఇం. *Cutlery.* కత్తులు, కత్తెరలు మొదలైన నరికే సాధనాలు.

<ఇం. Cutlery.

కట్లలం వి. కట్లతీగె.

కట్లసంచి వి. చుట్టూ అరలేర్పరచి కుట్టిన నిడుపాటి గుడ్డ సంచి.

కట్లసరి చూ. కట్టు. కట్లదండ. వి. బంగరుపూసలు నల్లపూసలు ఒకదానితర్వాత ఒకటిగల దండ. హంస. 4.138.

కట్లసొర్ర చూ. కట్ట. వి. ఒకరకం చేప.

త. కట్లా. సముద్రపు చేప. కటాల్-ఉల్లమ్.

కట్లా వి. తగాదా, వివాదం, కలహం.

కట్లె[1] రూ. కట్లె[2]. వి. మంచండోలి.

నం. ఖట్వ, ఖట్వి, కటాహ. మంచం ; హిం. ఖాట్ ; త. కట్టిల్ ; మ. కట్టిల్ ; గోం. కట్టెల్ ; కువి. కటెలి ; కుఇ. కటె ; మాల్తో. కటె, కటి ; బ్రాహు. కట్ ; కురు. ఖాటీ.

కట్లె[2] రూ. కట్ల[3], కట్లె[3]. వి. ఒకానొక తీగ, ఎరచిపిడుక.

కట్లెయ రూ.చూ. కట్లు. స్వర్ణాదుల్ని తూచడానికి ఉపయోగించే గురివిందగింజ మొదలైన తూకం రాళ్ళు.

కట్లు రూ. కట్లెయ, కట్లె[1]. వి.బ.వ. స్వర్ణకారులు ఉపయోగించే తూకం రాళ్ళు.

క. కడలె, కడ్లె ; తు. కడలె; త. కట్టాలై. **1.** ప్రామాణికమైన తూకం ; **2.** సెనగపప్పు ; మ. కటాల.

కట్లుకడవ చూ. కట్టు. రూ.చూ. కట్లకడవ, కట్లు పెట్టి చేసిన మట్టిపాత్ర.

కట్లుతీయు చూ. కట్టు. స.క్రి. కడవకు చుట్టూ చిన్న బాలికలు అంటించి బద్దలు బద్దలో కొట్టు.

కట్లుపొయ్యి చూ. కట్టెలపొయ్యి. వి. మూడువైపులా గోడలాగ పెట్టి ముందువైపు కట్టెలు పెట్టడానికి జానెడు వెడల్పు మూతి ఉండే పొయ్యి.

కట్లె[1] రూ.చూ. కట్లు. వి. స్వర్ణాదుల్ని తూచడానికి ఉపయోగించే రాళ్ళు. ఆం.భా. 2.300, కవిక. 3.193.

కట్లెసంచి వి. బంగారం తూచుకొనే తూకంరాళ్ళ సంచి.

కట్లె[2] రూ.చూ. కట్ల[1]. వి. కట్లమంచం.

కట్లె[3] రూ.చూ. కట్లె[2]. వి. ఎరచిపిడుక, ఒకానొక తీగ, కట్లెతీగ.

కట్లెతీగ రూ.చూ. కట్లతీగ. వి. పొదలమీద, చిన్న చెట్లమీద

పాకే ఒక తీగ (Coculus villosus).

కట్లెల వి. బంగారం తూచుకొనే తూకంరాళ్ళ సంచి.

కట్వర్క్ వి. ఎంబ్రాయిడరీ నమూనాలో కొన్ని భాగాలు కత్తిరించి కుట్టడం లేదా కుట్టినతర్వాత కత్తిరించడం.

ఇం. *Cut work*. కత్తిరింపుపని.

<ఇం. Cut work.

కటారి రూ.చూ. కటారు. వి. 1. బాకు ; 2. కత్తి.

కతిల్లు రూ. కతీలు. వి. కొట్టడంలో అయ్యే ధ్వనికి అనుకరణం. మను. 4.37.

కతీలు రూ.చూ. కతిల్లు. వి. కఠిన పదార్థాల సంఘర్షణం లేక తుపాకీ మొదలగు వాని ధ్వన్యనుకరణం. ప్రబంధ. 7.88.

కడ రూ. కెడ, గెడు. వి. 1. కాలం, వేళ. భార.ఆది. 3.12 ; 2. సమీపం, దగ్గర. భార.ఆది. 3.149 ; 3. పార్శ్వం, పక్క, వంక, వైపు. భార.ఆది. 4.94 ; 4. స్థానం, స్థలం, ప్రదేశం, చోటు. భార.ఆది. 4.228; 5. అంతం, తుద, అవధి, మితి, మేర. కు.సం. 6.5 ; 6. దిక్కు, దిశ, గతి. ఉ.హరి. 3.58 ; 7. మరణం, చావు. ఆము. 6.86 ; 8. దరి, ఒడ్డు. పారి.పీఠి. 2.4 ; 9. దవ్వు, దూరం. కళా. 4.93; 10. పశువుల చివరి పక్కపన్ను ; 11. పదుగుదువ్వే కుంచెపక్కపన్ను; 12. అంచులో చిట్టచివరి భాగం. విశ. 1. అంత్యం, చివరి, నీచమైన. భార.శాంతి. 1.281 ; 2. అన్యమైన, ఆం.భా. 3.24 ; అవ్య. ఇది ద్రుతాంతంగా ఉండి అంపు ఎడ, విషయంలో, వలన అనే అర్థాల్నిస్తుంది.

క. కడె. చివర, అంత్యం, హద్దు, మేర, నీచం, పక్క చోటు, దిశ ; కొడ. కడె. అంత్యం ; కడెక. చివరకు ; తు. కడె. అంత్యం, దిశ ; త. కటవ. మార్గం, తోవ, దిశ ; కటై. అంత్యం, హద్దు, తక్కువతనం, నీచం ; కటైచి. అంత్యం ; మ. కటు. మార్గం, కడపటిమార్గం ; కోట. కడెచ్. అంత్యం ; కడెచ్ అకెయ్. పనికిమాలిన ; కడెచ్ అచ్. వరుసలో చివరివనిత ; తొద. కడెచ్-. అంత్యం ; పర్జీ. కడ. అంత్యం, దగ్గర.

<మూ.ద్రా. *కట్-.

కడకట్టు[1] రూ.చూ. కడగట్టు. వి. 1. నిర్ణయం, ఏర్పాటు ; 2. కుంచె చెంపకు వేసిన దారపుకట్టు. స.క్రి. 1. యత్నించు ; 2. ఏర్పరుచు; 3. నిశ్చయించు. కడకడ వి. 1. చివరిదిక్కు ; 2. ఈశాన్యదిక్కు. అచ్చ.రా. 1.97. కడకడలి వి. 1. సముద్రం. యయా. 2.69 ; 2. పశ్చిమసముద్రం. నరస. 5.87. కడకంటచూచు అ.క్రి. 1. కళ్ళను ఒక వైపుకు తిప్పి చూచు ; 2. పక్కకు చూచు. కడకంటిచూపు వి. 1. కంటి చివరినుంచి చూచే చూపు, కటాక్షం. శృం.నై. 7.41 ; 2. అవసానకాలంలో చూసే చూపు ; 3. (ప్రేమతోకూడిన) చివరిచూపు ; క. కడెగణ్ణు కంటి చివరిభాగం ; తు. కడెగన్ను. కడకంతలు వి.బ.వ. దూరంగాఉండే ప్రదేశం. కడకమ్ను రూ. కడగన్ను, వి. ఔ. అపాంగం, నేత్రాంతం. భార.భీష్మ. 2.305. కడకళ్ళెము వి. కళ్లెం అంచులు. కడకాలము వి. అంత్యకాలం, మరణసమయం, తుదివేళ. మరణం. వేంక.పంచ. 1.264. కడకాలు[1] వి.ఔ. 1. పాదం ; 2. పాదాగ్రం. హరి.పూ. 5.106. కడకాలు[2] రూ. కడగాలు. వి. గోడ కట్టడానికి లోతుగా తవ్విన గాడి, పునాదిగొయ్యి. కడకాళ్ళద్రోచు స.క్రి. 1. నిరసించు. శుక. 1.70 ; 2. తన్ను, గెంటు. కడకుబోవు (-పోవు). అ.క్రి. 1. బహిష్ఠగు. ముట్టగు. దశా. 6.53 ; 2. దూరంవెళ్ళు. కడకేక వి. మరణసమయంలో వేసే కేక. కడకేగు అ.క్రి. బహిష్ఠగు, ముట్టగు. సాం.ని. మాన. 28. <కడ+-కు+ఏగు. కడకొంగు వి. కొంగు చివర, అంచలాగ్రం. హర. 5.16. కడకొత్తు స.క్రి. 1. దూరీకరించు, నిరసించు. పాండు. 4.220, 2. చివరకు గెంటు. పో.చూ. త. కటుత్తు, కటువు. పండించు, తరిమివేయు. కడకొఱవి వి. 1. సగం కాలి పొగ వచ్చే కట్టె. భార.ఉద్యో. 2.275 ; 2. కాలగా మిగిలిన కట్టె ద్వి.హరిశ్చ.ఉ. 2.056. కడగట్టు[1] రూ. కడకట్టు. స.క్రి. 1. నిర్ణయించు, నిశ్చయించు. హరి.పూ. 5.185. విధించు, నియమించు. పి.శకుం. 2.62. వి. నిర్ణయం, ఏర్పాటు. విక్ర. 8.61, కడగట్టు[2] వి. చక్రవాళపర్వతం. ప్రబంధ. 1.60. కడగట్టురేఖలు వి.బ.వ. రేఖాచిత్రంలోని కడగీతలు, సరిహద్దులు. కడగండ్లమారి వి. 1. కష్టశీలుడు ; 2. తొందర మనిషి. కడగండ్లు (-కండ్లు). రూ. కడగళ్లు. వి. బ.వ. ఇక్కట్లు, ఇడుములు, విపత్తు. అచ్చరా. 1.93. వి. ప్లేగు వ్యాధి. కడగను అ.క్రి. 1. ముగియు ; 2. నిశ్శేషమగు ; 3. దరిచేరు; 4. శాంతినిపొందు. <కడ+గను. కడగమ్ను రూ. చూ. కడకన్ను. వి. ఔ. కంటి చివరి భాగం; <కడ+కన్ను. కడగళ్లు రూ.చూ. కడగండ్లు, వి.బ.వ. ఇక్కట్లు. కడగా క్రి.విశ.ద్రు. పక్కగా, దూరంగా. కడగాలు రూ.చూ. కడకాలు[2]. వి. 1. భూమట్టానికి పైన పునాది గోడ, మీదనుండి గాల్తీల కిందిభాగంవరకు కట్టబడిన గోడ; 2. గోడలమీద దూలం రాళ్ళకు మధ్య ఇటికముక్కలు వేయడానికి ఉంచిన ఖాళీ. కడగాలురాయికట్టడం. వి. చెక్కని రాళ్ళతో కట్టిన నిర్మాణం. కడగాల్రాయి (కడగాలు+రాయి) వి. పునాదిరాయి. కడగిట్టు(-కిట్టు) స.క్రి. చేరు, సమీపించు. వేంక.అం. 2.73. కడగుంజ వి. ఉన్నిపడుగుతోడే ఆసుగూటాల్లోకిందిది. కడగుదిపాయ వి. అచ్చుగుదిపాయల్లో చివరది. కడగొట్టు అ.క్రి. 1. చచ్చు, నశించు. సారంగ.చ. .1107. విశ. చిన్న, చివరి. బసవ. 3.408 పం. వి. కడసారివాడు. <కడ+కొట్టు. కడగోడ వి. ఇంటి పక్కగోడ. (దీనితర్వాత గదులుండవు). కడగోరు వి.ఔ. కొనగోరు. నఖాగ్రం. నవనాథ. 2.90. పు. 10 పం. కడగంటజూచు స.క్రి. దయతో చూచు. కడచను రూ. కడనను. అ.క్రి. 1. ముగియు, సమాప్తమగు. భార.ఆది. 2.209; 2. సొంతమగు, ఫలించు. భార.అరణ్య. 3.68 ; 3. చచ్చు, మరణించు. భార. శల్య. 1.9 ; 4. నశించు, పోవు. భార. భీష్మ. 6.971, భార.అను. 1.99 ; 5. ఫలించు. విప్ర. 2.19 ; స.క్రి. దాటు. భాస్క. రా. కిష్కిం. 7.66 ; విశ. అపారమైన, అనంతమైన. కు. సం. 1.52. కడచిగురు వి. అంచు చివరి భాగం. పడుగు నాలుగేసి పోగులు కలిపినప్పుడు అంచు చివరిభాగానికి వాడే నూలుకు నాలుగేసి పోగులు అతుకుతారు. కడచిల్ల రూ.చూ. కడచీల. వి. బండిచక్రం బయట బిగించే ఇనపచీల. కడచీల రూ. కడచిల్ల, కడంచిల్ల,

కడంచీల, కడసీల, కడిసీల. వి. బండి చక్రం ఇరుసుకు బయట బిగించే ఇనపచీల. కడచుక్క వి. కడనక్షత్రం, రేవతీ నక్షత్రం. కడచెదు అ.క్రి. దిక్కుమాలు, గతిలేక ఉండు. జాహ్నవీ. 2.82. కడచేయు స.క్రి. విడుచు, వదలు, విడిచి పెట్టు. ద్వి.నల. 2.629. కడచేరుచు రూ. కడచేర్చు. స.క్రి. 1. ధన్యునిచేయు. భార.ఉద్యో. 4.155 ; 2. కడతేర్చు, దరిచేర్చు. కడచేర్చు రూ.చూ. కడచేరుచు. స.క్రి. 1. కడ తేర్చు, దరిచేర్చు ; 2. ధన్యునిచేయు. కడజముళ్లు వి.బ.వ. అంచుగట్టిదనంకోసం, అంచులో ఛిట్టచివరిపైవు నేతకు వాడే జమిలిపోగులు. కడజాతి వి. చివరి కులం, చండాల జాతి, చండాలకులం. పాండు. 3.95. కడజాతివాఁడు వి. చండాలుడు, బ్రాహ్మణస్త్రీకి శూద్రుడివల్ల జన్మించినవాడు. కడంచి వి. బండిచక్రం జారిపోకుండా పక్కన ఇరుసులోకి చక్రాల కడదించిన మేకు. కడంచిల్ల రూ.చూ. కడచీల. వి. కడివెళ్ళు, బండి మోఁవాటి ఉండే చీలలు. కడంచీల రూ. చూ. కడచీల. వి. బండిచక్రం ఇరుసుకు బయటకు బిగించే చీల. కడంచు వి. బట్టకు చివర వదలిన సన్నటి అంచు. కడంచుబద్ద వి. పన్నె కట్టుబడిలో ఈనెపుల్లల వరసకు చివర బిగించిన వెదురు బద్ద. కడఁజేయు (-చేయు) స.క్రి. అలక్ష్యం చేయు. కడకట్టువేత వి. చిట్టచివరిభాగం నేత. కడతల వి. చివరి ప్రదేశం, తుది చోటు. కు.సం. 11.153. కడతాకు స.క్రి. తుదిముట్టు, అంతుచూచు. కడతెగు అ.క్రి. ముగియు, సమాప్తమగు. మొల్ల. 13.11. కడతేర్చు రూ. కడతేఱుచు, కడితేర్చు. స.క్రి. 1. కొనసాగించు, నెరవేర్చు, నిర్వర్తించు. భార.విరా. 3.21 ; 2. రక్షించు, కృతార్థత నొందించు. భార.ఉద్యో. 3.201 ; 3. చంపు. భార.ఉద్యో. 4.414 ; 4. నశింప చేయు. ఉ.రా. 4.27. కడతేఱు అ.క్రి. 1. నెరవేరు, సిద్ధించు. భార.విరా. 3.62 ; 2. చచ్చు. భార.భీష్మ. 11.23 ; 3. మూడు. భార.శాంతి. 6.126 ; 4. ముగియు. భార.శాంతి. 6.162 ; 5. పోవు, గతించు. హరి.పూ. 1.100 ; 6. కృతార్థతనొందు. విప్ర. 3.11 ; 7. బతుకు, వర్ధిల్లు, బాగుపడు. ఉ.రా. 6.322. కడతేఱుచు రూ.చూ. కడతేర్చు. స.క్రి. 1. కడతేరజేయు, కృతార్థత నొందించు ; 2. రక్షించు ; 3. చంపు ; 4. నశింపచేయు. కడదవరుచుక్క (-తవరుచుక్క) వి. కడచుక్క, రేవతీనక్షత్రం. వేంక.ఆం. 1.21. కడదబ్బ వి. పన్నెకట్టుబడిలో ఈనెపుల్లలు వరసకు చివరబిగించిన వెదురుగల బద్ద. కడదెస వి. చివరిదిక్కు, ఈశాన్యదిశ. అచ్చ.రా.బాల. 97. కడదెసకావరి రూ. కడ దెసగావరి. వి. ఈశానుడు. వేంక.ఆం. 1.17. వ్యు. తుది దిక్కును పాలించేవాడు. కడదెసగావరి(-కావరి) రూ.చూ. కడదెస కావరి. వి. ఈశానుడు. కడద్రొక్కు(-త్రొక్కు) స.క్రి. తుదిచూచు. కడద్రోచు(-త్రోచు) స.క్రి. చివరకు తోయు. ఉ.హరిశ్చ. 1.67. కడనుంచు(-ఉంచు) స.క్రి. పరిత్యజించు, వదలివేయు, గెంటివేయు. కళుత్స. 1.13. కడంతరకాలము వి. జీవితాంతం. కడపటికొండ వి. చక్రవాళపర్వతం. వేంక.పంచ. 1.7. కడపటివాడు వి. చివరిక్రోఁజు. కళా. 2.52. కడపటిమల వి. చక్రవాళపర్వతం.

కడపట్టు రూ.చూ. కడఁబట్టు. అ.క్రి. 1. చనిపోవు ; 2. పొమ్మనిలు. కడపని వి. వేరొకపని. కడపల వి.బొ. చివరి, కడపటి. హరి.ఉ. 9.40. వి. అంతం, చివరి. హరి.ఉ. 9.98. కడపలచేరు అ.క్రి. అంతమగు, నశించు, పోవు. భాగ. 10, పూ. 753. కడపళ్లు వి.బ.వ. చివరి భాగాలు. కు.సం. 10.13. కడపోవు రూ.చూ. కడవోవు. అ.క్రి. ఉడిగిపోవు. కడబంతి వి. పంక్తియొక్క చివర. కడమీఱు అ.క్రి. నియమందాటు. కడముట్టఁబడు అ.క్రి. పారంగతుడగు, అవతలి ఒడ్డుకు చేరు. భీమ. 5.170. కడముట్టించు అ.క్రి. అంతమొందించు. కడముట్టు అ.క్రి. సమాప్తమగు, ముగియు, నిశ్శేషమగు, సంపూర్ణమగు. కళా. 3.130. కడ(బట్టు(-పట్టు) రూ. కడపట్టు. అ.క్రి. 1. మూర్ఛిల్లు. వేంక.పంచ. 2.69; 2. చచ్చు. కడఁబడు(-పడు) అ.క్రి. 1. క్షయించు, తగ్గు. వేంక.పంచ. 1.176 ; 2. పడిపోవు. దశా. 4.163. కడయింటిపొరువు వి. అతిసంసారు డైన పోటు మానిసి. బసవ. 4.104. వు. కడయిల్లు(-ఇల్లు) వి. 1. పరలోకం, స్వర్గం. ద్వి.భాగ. ; 2. పక్కఇల్లు. కడ యేమగు(-ఏమగు) వి. దిగ్గజం. అచ్చ.రా.అయోధ్య. 38. కడయేలిక(-ఏలిక) వి. దిక్పాలకుడు. అచ్చ.రా. ఆరణ్య. 58. కడయొడయఁడు(-ఒడయఁడు) వి. దిక్పాలకుడు. కడయొత్తు(-ఒత్తు) వి. గృహవిశేషంయొక్క చుట్టుగోడలోని స్తంభాలమీది దూలం. కడరాలు(-ఆలు) వి. కడజాతి స్త్రీ, చండాల స్త్రీ. పండి.చ. 1.42. కడరాసి వి. మీనరాసి. కడఱెప్ప వి. కనురెప్పయొక్క కొన. శృం.నై. 5.9. కడలెంచు స.క్రి. కడచు, దాటు. అష్టమ.క. 221. వు. కడవట్టు(-పట్టు) రూ.చూ. కడవొట్టు. వి. దూలం. కడవన్నె వి. బంగారంయొక్క చివరివన్నె, పదహారోవన్నె, పదహారో వన్నె బంగారం. ఇందు. 2.198. కడవన్నెగుబ్బలి వి. కనకాద్రి, మేరుపర్వతం. ఉ.రా. 7.110. కడవాఁడు వి. 1. సమీపంలో ఉన్నవాడు, సేవకుడు. భార.విరా. 1.96 ; 2. చివరివాడు, కనిష్ఠుడు. మను. 54 ; 3. అంత్యజుడు, చండాలుడు. మల్లు. 3.96 ; 4. దూరపువాడు, అన్యుడు. కడవీపు వి. చెవితుద, చెవిచివర. శృం.నై. 6.53. కడవెళ్లు స.క్రి. (దాటు) తరించు. ప్రభా. 3.124. అ.క్రి. సమాప్త మగు. కడవొట్టు రూ. కడవట్టు. వి. దూలం. కడవోవు (-పోవు) రూ. కడపోవు. అ.క్రి. ఉడిగిపోవు. శివ.పా.ఉ. 33 వు. కడవ్రేలు వి.బొ. చిటికెనవేలు. కనిష్ఠిక. కళా. 3.120. కడసంజ వి. సాయంసంధ్య, మలిసంజ. కళా. 8.10. కడసను(-చను) రూ.చూ. కడచను. స.క్రి. దాటు, అతిక్రమించు. పాండు. 5.51. అ.క్రి. 1. కడచు, గతించు. పాండు. 5.286 ; 2. నశించు, పోవు. ఉ.రా. 3.92. కడసందు వి. ఇంటిలోని చివరి గది. కడసరము[1] రూ. కడసారము, కడసారి. విఐ. చివరి, తుది. కడసారము రూ. చూ. కడసరము[1]. విఐ. తుది, అంత్యం, చివర. కడసారి రూ.చూ. కడసరము[1]. వి. చివరి పర్యాయం. కడసారిచూపు వి. మరణకాలంలో చూచే చూపు. కడసారివాఁడు విఐ. 1. కడపటివాడు, కనిష్ఠ సోదరుడు ; 2. అన్యుడు. కడసీల (-చీల) రూ.చూ. కడచీల. వి. బండి ఇరుసు చివరవేసిన

సీల. **కడెత్తుగది** వి. ఇంటిలో చిట్టచివరిగది. <కడ+ఎత్తు గది. **కడెత్తుగోడ** వి. ఇంటివక్క గోడ. <కడ+ఎత్తుగోడ. **కడొత్తు** వి. ఇంటికప్పు చివరవేసి బిగించే అడ్డవానం. <కడ+ఒత్తు.

కడంక రూ.చూ. కడఁక. చూ. కడఁగు. వి. **1.** ఉదటు, ఉద్ధతి, గర్వం. భార.అరణ్య. 1.316, రాఘవ. 2.110; **2.** శక్తి, పాటవం. భార.విరా. 5.113; **3.** విధం, రీతి, పోలిక. యయా. 5.109; **4.** పొగరు. రాఘవ. 2.112; **5.** దైన్యం. దశా. 1.275; **6.** ఆధిక్యం, అతిశయం; **7.** చేష్ట, వ్యాపారం; **8.** పూనిక, యత్నం, ఉత్తేజం.

కడఁక రూ. కడంక, కఱఁక[1]. చూ. కడఁగు వి. **1.** ఉదుటు, ఉద్ధతి, గర్వం. భార.అరణ్య. 1.47; **2.** పూనిక, యత్నం; ఉత్సాహం. భార.అరణ్య. 2.197; **3.** తలంపు, ఊహ. కు.సం. 2.149; **4.** శక్తి, పాటవం. నిర్వ.రా. 2.10; **5.** చేష్ట, వ్యాపారం. భార.విరా 5.113; **6.** ధైర్యం, స్థైర్యం. వసు. 3.179; **7.** విధం, రీతి, పోలిక. యయా. 5.109; **8.** ఆధిక్యం, అతిశయం. దశా. 1.275.

క. *కడగు, కడంగు, కడుగు.* ఆధికమైన కోరిక, తొందరపాటు, ఉత్సాహాదులతో ఉండు, కృషిచేయు; *కడంగు.* కోరిక, వాంఛ.

కడఁకు రూ. కఱఁకు. వి. నిప్పు.

కడఁగించు చూ. కడఁగు.

కడఁగు రూ. కఱఁగు[1]. అ.క్రి. **1.** అతిశయిల్లు, వర్ధిల్లు, భార. ఆది. 4.288; **2.** ఉద్యమించు, యత్నించు, పూను, ఉత్సాహించు. భార. ఆది. 6.59; **3.** సాహసించు, తెగించు. భార.భీష్మ. 2.406; స.క్రి. ప్రారంభించు, తొడగు. పారి. 1.104.

క. *కడగు, కడంగు.* కృషిచేయు, కోరికతో ఉండు, కోరిక, కృషి; పో.చూ. *కదు.* దృఢత్వం; పో.చూ. త. *కటున్.* నైవేద్యం, కర్తవ్యం; *కటు.* వేగంగా కదులు, నిండుగా ఉండు, వ్యాపించు; మ. *కటున్.*

కడఁగించు స.క్రి. ప్రోత్సాహపెట్టు, ప్రేరేపించు, ప్రోత్సహించు. భార.ఉద్యో. 4.242.

కడచు రూ. గడచు, గడుచు. స.క్రి. **1.** ఉల్లంఘించు, జవదాటు, దాటు, అతిక్రమించు. భార.ఆది. 3.220; **2.** తొలగించుకొను, తప్పించుకొను. భార.ఆది. 6.247; **3.** (నదీసముద్రాదులను) దాటు, తరించు. భార.ఉద్యో. 4.65; **4.** మించు, అతిశయించు. భార.ద్రోణ. 3.71; అ.క్రి. **1.** గతించు, జరిగిపోవు. భార.విరా. 8.106; **2.** కరముట్టు, పారమునొందు. మార్క. 5.304; **3.** చచ్చు, మరణించు. కాశీ. 6.83; **4.** నశించు, పోవు. శివరా. 3.3; **5.** తొలగిపోవు. సారంగ. 3.122; **6.** ఎక్కువగు, హెచ్చుగు, మీరు. భోజ. 5.24; **7.** సుఖంగా కాలం గడుపు, మర్యాదలతో కాలం గడుపు; **8.** మనుగడ సుఖంగా సాగు.

క. *కడె, కడయ.* దాటు, మీరు, ఉల్లంఘించు; తు. *కడపుని.* దాటు, అధిగమించు, ఉల్లంఘించు, హద్దుమీరి ప్రవర్తించు; త. *కట (న్తు-; -ప్ప-).* అధిగమించు, అతిక్రమించు, ప్రపంచం, పుట్టుక మొదలైనవాటినుండి తప్పించుకొను, దాటు; *కటుట్టు.* నడుపు, గడుపు; *కటవు.* నడుపు, విడుదలచేయు; మ. *కటుక్క.* దాటు, ప్రవేశించు, అధిగమించు; కుఇ. *గ్రావ (-గ్రాత్-).* దాటు; *గ్రాన.* దాటు; కువి. *గ్రాంచలి.* దాటు; పర్జి. *కప్-కడ్త్.* దాటు; గ. *కర్ప్-(కర్త్).* దాటు; కురు. *కట్టనా.* దాటు, అధిగమించు; *కర్తా, అనా, కట్టా, అనా.* అడ్డంగా తీసుకెళ్లు; *కట్ట్.* నది మొ॥ వానిని దాటు; *కర్త్-.* అడ్డంగా తీసుకువెళ్లు; మాల్తో. *కటె.* అధిగమించు, దాటు; *కట్రి-.* కాలం గడుపు; *కట్.* అధిగమించు; *క్రట్ట్.* కాలం గడుపు; బ్రా. *ఖ్రారింగ్.* కాలినడకను ముందుకు పోవు; *ఖ్రార్.* ముందుకు వెళ్ళు, ప్రారంభించు.

<మూద్రా. *కట్-.

కడతెంచు (కడచు+తెంచు) స.క్రి. కడచు, దాఁటు. అష్టమ.క. 13 వం. **కడవఁగఁబడు** రూ.చూ. కడపఁబడు. అ.క్రి. గతించు, కడచు. శుక. 3.3. **కడవవాడు** స.క్రి. మీరిపలుకు, హద్దు, తప్పి మాట్లాడు. **కడవఁబడు(-వడు)** రూ. కడవఁగఁబడు. అ.క్రి. **1.** గతించు, జరుగు. భార. ఆది. 2.222; **2.** శేషించు, మిగులు. హరి.పూ. 8.37. **కడవఁబెట్టు(-పెట్టు)** స.క్రి. **1.** తొలగించు. భార.ఉద్యో. 3.6; **2.** కష్టాదులనుండి దాటించు. భార.ఉద్యో. 5.106.

కడజా పెంకుకప్పుగల వసారా.

కడంజా రూ.చూ. కడఁజా. వి. గోకర్ణమృగం, ఒకజాతి దుప్పి.

కడఁజము రూ.చూ. కఱఁజము. వి. ధాన్యాదులను దాచే కొట్టు, గాదె, పాణక. కకుత్స్థ. 1.129.

కడఁజా రూ. కడంజా, కఱంజా, కఱఁజా. వి. గోకర్ణ మృగం, ఒకజాతి దుప్పి. ఆం.భా. 2.85.

క. *కడబ, కడబె, కడవ, కడవు, కడవె, కడహ, కఱుజ, కడతి, గణబె.* ఒకజాతి లేడి, గోకర్ణ మృగం; తు. *కడయ.* గోకర్ణ మృగం; త. *కటుమ, కటుమాన్.* అడవిదున్నపోతు; *కటుమై, కటుంపై.* గోకర్ణమృగం; మ. *కటుమాన్.* గోకర్ణ మృగం; కొలా. *కడస్*; నా. *కరస్.*

కడత వి. **1.** చెవ (కట్టు) గోడలో బిగించే దర్వాజా కమ్మి; **2.** గోడలో బిగించే కిటికీ చట్రపు అంచు.

కడతతాడు వి. చేతిమగ్గంవలక, గుండు కలిపి బిగించిన దారం.

కడతెంచు చూ. కడచు.

కడనూకు రూ.చూ. కడపనూకు. స.క్రి. తొలగదోయు, గెంటు.

కడంత రూ. కడఁత. వి. కడకంటికి పక్కగా ఉండే చోటు, శిరఃపార్శ్వం, కణత.

కడంతి రూ.చూ. కఱఁతి. వి. కస్తూరి మృగం. శుక. 1.176.

కడఁత రూ. కడంత, కఱఁత, కంత[2]. వి. కంటికి పక్కగా ఉండే ప్రదేశం, శిరఃపార్శ్వం. భార.శల్య. 1.381.

క. *కణితల్.* శిరఃపార్శ్వం.

కడఁతి రూ.చూ. కఱఁతి. వి. కస్తూరి మృగం. ఆం.భా. 2.85.

కడప[1] రూ. గడప. చూ. కడచు. వి. **1.** ఇంటిగడప, దేహళి. కాశీ. 2.75; **2.** ఇల్లు.

త. *కటై.* ద్వారం, ప్రదేశం; *కటువై.* గడప.

కడవకట్ట వి. గడపకింద కట్టిన ఎత్తైన కట్ట. **కడవబండలు** వి.బ.వ. నాపరాళ్లు. **కడవమామ** వి. దేహళి, కడప. **కడవరాయి** వి.బ.వ. కడపబండలు, నాపరాళ్లు. **కడవరొతు** వి. కడపప్రాంతంనుండి వచ్చే చలువరాయి, ఎర్రరాయి. **కడవళ్లాబు** వి. కడప ప్రాంతంనుంచి వచ్చే చలువరాయి.

కడవ[2] రూ. కడామి[1], కడిమి[2], కడివి, కడ్మి[2]. వి. కడిమిచెట్టు. హరి.పూ. 9.68.

నం. *కదంబ-, కలంబ-*; ప్రా. *కయంబ-, కలంబ-*; హిం. *కదంబ, కదంబక*.

క. *కడంబ, కడవ, కడవల్, కడవు, కడహ, కడవడ* (vanclea cadamba); త. *కటుంపమ్, కటుంపు*. కదంబ వృక్షం (antho cephallus cadamba); మ. *కటుంపు* (varella cadamba).

కడవ[3] వి. బండి చక్రానికి ముందు భాగాన బిగింపబడిన చెక్కపట్టి.

కడవట చూ. కడపల. వి. తుద, అగ్రం. క్రి.విశ. అంతం, చివర, తుదకు.

కడవలి చూ. కడపల. వి. **1.** గోడ అంచుకూ, ద్వారం పెట్టిన చోటుకూ, మధ్య ఉన్న నేల; **2.** తలవాకిలి ముందున్న నేల.

కడపిపుచ్చు చూ. కడపు.

కడపు చూ. కడచు. స.క్రి. **1.** నడుపు. భార.ఆది. 3.34; **2.** విడిచిపెట్టు, వదలు. భార.ఉద్యో. 4.70; **3.** జరిగేటట్టు చేయు. భార.శాంతి. 2.4; **4.** ఐవదాటు. రం.రా. 1.23 ప.; **5.** ఉల్లంఘించు, మీరు. రం.రా. 1.27 ప. 3 పం.; **6.** ఐయ్యక పొమ్మను, పొమ్మను. భార.అరణ్య. 5.13; **7.** పోగొట్టు, తొలగించు. కాశీ. 2.69; **8.** పదగొట్టు. ద్వి.భాగ. 3 స్కం; **9.** పారదోలు, తరుము. మను. 1.50; **10.** చంపు, వధించు, కూల్చు. కాళ. 3.86.

పో.చూ. క. *కళుకు, కలహం*. దూరంగా పంపు, చర్చించు; తు. *కడపుదుణ, కడపుదుని*. పంపించు, అంపకం; త. *కటుత్తు* (కటట్టి). పంపించు, నడుపు; గడుపు; *కటప్పు*. దాటు; *కటవి, కటవు*. పంపు, నడుపు, జారీచేయు; *కటూవు*. జారీచేయు, స్వారీచేయు, నడుపు; *కటూచు* (కటాచి-), *కటూచు* (కిటాచ్), నత్తలాగ నడచు, కుఇ. *గ్రాస*. (గ్రాసి). గడుపు; *గ్రాప* (గ్రాశ్-). దాటు; కువి. *గ్రావలి* దాటు; *ట్లునై*- దాటు; పర్జి. *కడ్పె*. (కత్తె-) దాటు; *కడె*. (కత్తె-) విసురు; ఒల్లా. *కర్చ్-* (కర్త్-) దాటు; కురు. *కట్టనా*. దాటు. అధిగమించు దాటు. *కత్రి*. కాలం గడుపు; బ్రా. *ఖ్రాంగ్*. ముందుకుపోవు, దారిచేయు.

కడపిపుచ్చు స.క్రి. **1.** అభీష్టం నెరవేర్పక పంపు, ఉపేక్షించు. భార.ఉద్యో. 1.161; **2.** అపాయంనుంచి తప్పించి పంపు. కాశీ. 4.64; **3.** ముందుకు పోజేయు. కాశీ. 4.64; **4.** కప్పిపుచ్చు, మరుగుపరచు. కళా. 5.17, **5.** (కాలం) గడుపు. కళా. 5.121; **కడపుచెయ్యి** రూ.చూ. కడపుఁజేయి. వి. చుక్కాని. **కడపుఁజేయి** (-చేయి) రూ. కడపుచెయ్యి. వి. చుక్కాని, అరిత్రం, తెడ్డు. పారి. పీఠి. 24.

కడమ విశ. **1.** శేషించిన, మిగిలిన, ఇతరమైన. భార.ఆది. 6.238; **2.** న్యూనం, తక్కువైన, కొరతపడిన; వి. **1.** కొరత, వెలితి, లోటు. హరి. 3.168; **2.** లోపం. పి.శకు. 2.176; **3.** కడపల. భోజ. 5.318; **4.** శేషం, మిగులు. పరమ. 4.140; **5.** కడ, అంతం, తుద.

క. *కడమె, కడిమె*. లోటు, తక్కువతనం, మిగిలినది; తు. *కడమె*. లోటైన, లోటు.

కడమపడు రూ.చూ. కడమవడు. అ.క్రి. **1.** మిగులు. హరి.ఉ. 7.218; **2.** కొరతపడు, లోపించు. భాగ. 10 పూ. 384; **3.** పూర్తికాకుండు. ఆము. 4.53. **కడమపఱుచు** స.క్రి. లోపింపజేయు. వేంక.పంచ. 1.526. **కడమపెట్టు** స.క్రి. చిన్నమొత్తాలుగా దాచు, కప్పిపుచ్చు. ప్రభా. 3.148. **కడమవడు** రూ. కడమపడు. అ.క్రి. **1.** శేషించు, మిగులు. కేయూర. 2.105; **2.** కొరతపడు, న్యూనమగు. కవిక. 4.163; **3.** లోపించు. **కడఁబడు** అ.క్రి. తగ్గు, పోవు. ద్వి. హరిశ్చ. ఉ. 210.

కడముంత రూ.చూ. కడవముంత. వి. చెంబువంటి చిన్న మట్టి పాత్ర. హంస. 5.11.

కడములతోట వి. కడమిచెట్ల తోట.

కడమూకుడు చూ. కడవ. వి. మూతమూకుడు, కడవలు, పాల ముంతలు మొ॥ వాటిమీది మూతలకు, దీపాలు వెలిగించు కోటానికి, కీడులువస్తే నూనె పోసి నీడలు చూసుకోటానికి వాడే మట్టిమూకుడు.

కడమ్ముంత రూ.చూ. కడవముంత.

కడలకడల చూ. కడలి.

కడలడి చూ. కడలు.

కడలవైవేద్యం చూ. కడవ.

కడలాలిదోషం చూ. కడలి.

కడలి చూ. కడలు. వి. సముద్రం. మున్నీరు. శృం.నై. 8.120.

క. *కడల్, కడలు*. సముద్రం; తు. *కడలు*; త. *కటల్*; మ. *కటల్*.

కడలకడల క్రి.విశ.ద్వి. దూరదూరంగా. **కడలాలిదోషం** వైధవ్యం, దోషం. **కడలికడ** వి. నేల. **కడలికానుపు** వి. కల్పవృక్షం. **కడలికాలువ** వి. సముద్రపు పాయ. **కడలికూఁతురు** వి. లక్ష్మి, సిరి. ఆం.నా.సం. 1.10. **కడలిబత్తడికదువేదారి** రూ. కడలిబత్తలికదునేదారి. వి. శివుడు. వ్యు. సముద్రం అమ్ములపొదిగా కలవాడు. **కడలిబత్తలికదువేదారి** రూ.చూ. కడలిబత్తడికదునేదారి. వి. శివుడు. వ్యు. సముద్రం అమ్ములపొదిగా కలవాడు. **కడలిమిాఁగడముద్ద** వి. చంద్రుడు. ఆం.నా.సం. 1.15. **కడలిమొలమాలుచేడియ** వి. భూదేవి. వ్యు. సముద్రం ఒడ్డాణంగా గల స్త్రీ. **కడలిమొలమాలుచేడియకన్నవడఁతి** వి. సీత. వ్యు. భూదేవి కన్న స్త్రీ. **కడలియల్లుఁడు** (-అల్లుఁడు) వి. విష్ణువు. సాం.ని. 1.4. **కడలియెకిమిాఁడు** (-ఎకిమిాఁడు) వి. వరుణదేవుడు. వ్యు. సముద్రానికి రాజు. **కడలిరాకత్తడి** వి. మొసలి. ఆం.పదా.అచర. 46. **కడలిరావట్టి** వి. **1.** లక్ష్మి; **2.** చంద్రుడు. వ్యు. సముద్రుడి కూతురు లేదా కొడుకు. **కడలిరాయఁడు** **1.** సముద్రాల్లో

గొప్పది, పాలసముద్రం. మను. 5.47; 2. సముద్ర ప్రభువు, నీటిరేడు, వరుణుడు. ఉ.రా. 1.316. కడలిఱేఁడు వి. 1. వరుణుడు, నీటిరాయడు. మను. 5.47 , 2. పాలసముద్రం. కడలివెన్న వి. చంద్రుడు. అచ్చ.రా.యుద్ధ. 64. కడలి వెలఁది వి. మిన్నేరు. వ్య. సముద్రుడి స్త్రీ (భార్య). కడలివెలఁదుక వి. సముద్రుని భార్య, గంగ. ఆం.నా.సం. 1.33.

కడలు వి. 1. దిక్కు. కు.సం. 11.193 ; 2. తరంగం. నిర్వ. రా. 6.134 ; 3. పళవుల కోటిలో చివరఉండే దంతాలు.

క. *కడలుతెరె, కడలుదెరె.* సముద్రపు కెరటాలు ; *కడల్.* సముద్రం; తు. *కడలు*; కొడ్. *కొడ*; త. *కటల్*; మ. *కటల్.*

కడలంత వి. తరంగాల అతిశయం. కు.సం. 9.81. **కడలుకొను** రూ. కడల్కొను. అ.క్రి. 1. అతిశయించు. భార.విరా. 5.388 ; 2. మిక్కిలిగా సంతోషించు, పొంగు, ఉప్పొంగు. భార.ఉద్యో. 3.412; 3. కలుగు. దశా. 2.138. **కడలుకొలుపు** రూ. కడలుకొల్పు, కడల్గొల్పు. స.క్రి. కావించు, కలిగించు. శృం.నై. 7.41. **కడలుకొల్పు** రూ.చూ. కడలు కొలుపు. స.క్రి. 1. కడలు కొనేటట్టు చేయు, వ్యాపింపచేయు. భాగ. 8.719 ; 2. కావించు, కలిగించు. శుక. 2.32. **కడలుద్రొక్కు (-త్రొక్కు)** స.క్రి. చీకటి తప్పజేయు. **కడలువడు** అ.క్రి. గుంపుకట్టు. **కడలెత్తు** అ.క్రి. పొంగు, తరంగితమగు. భాస్క.రా. 1.126. **కడలొత్తు** అ.క్రి. 1. పొంగు, తరంగితమగు. హరి.ఉ. 1.57 ; 2. వ్యాపించు. హరి. పూ. 8.168 ; 3. దిక్కులు చేరు. హరి.పూ. 8.168. **కడల్కొను** రూ.చూ. కడలుకొను. అ.క్రి. 1. వ్యాపించు, అతిశయించు. భార.విరా. 5.388. **కడల్కొల్పు** రూ.చూ. కడలుకొలుపు. స.క్రి. 1. వ్యాపింపచేయు. భాగ. 8.716 ; 2. కలిగించు. శుక. 2.32.

కడలెత్తు చూ. కడలు.

కడలొత్తు చూ. కడలు.

కడల్కొను చూ. కడలు.

కడల్కొల్పు చూ. కడలు.

కడవ రూ. కడువ. వి. 1. కుండ, కుంభం. భార.ద్రోణ. 4.239 ; 2. బిచ్చగాని పాత్ర, 3½ శేర్ల కొలగారపు కుండ ; 3. నీళ్ళు తెచ్చుకోడానికి వాడే మట్టిపాత్ర.

క. *కటుపు.* గడపె. *కడాయి,* అర్ధగోళాకృతిగల పాత్ర; తు. *కడ్యె.* సన్నని మూతిగల మట్టిపాత్ర ; త. *కంటువై.* సన్నని మూతిగల పాత్ర. పో.చూ. కలం. కుండ, పాత్ర.

కడలనైవేద్యం వి. అమ్మవారికి నైవేద్యం పెట్టడానికి కడవలలో తీసుకువెళ్ళే అన్నం. **కడవచెవులపోతరి** కుంభ కర్ణుడు. అచ్చరా.యుద్ధ. 1.224. **కడవంచు** (కడవ+ అంచు) వి. గుండంచు. పాత్రల మూతికి కింద మూడుపెట్టి పైన గుండ్రని కడ్డీ చుట్టినట్టు చేసిన అంచు. **కడవపడముంత** రూ.చూ. కడవముంత. వి. నీళ్ల తాగడానికి చెంబులాగ ఉండే చిన్న మట్టిపాత్ర. **కడవతీటు** వి. తుడుం కుండలాగ ఉండే వాద్య విశేషం, తీటు. **కడవబిడ్డి** రూ.చూ. కడవ బుడ్డి. **కడవబుడ్డి** రూ. కడవబిడ్డి. వి. పూజబుడ్డి, చిన్నపిల్లలు నీళ్లు తీసుకురావడానికి వాడే చిన్న మట్టికడవ. **కడవముంత** రూ. కడముంత, కడమ్ముంత, కడవడముంత, కడుముంత వి. నీళ్లు తాగడానికి చెంబులా ఉండే చిన్న మట్టిపాత్ర. హంస. 5.11. **కడవరాసి** రూ. కడువరాసి. వి. కుంభరాసి. **కడవరాతు** వి. కడవల్ని చరచడానికి ఉపయోగించే రాయి. **కడవలాయి** వి. కుమ్మరి కడవల్ని చరచడానికి ఉపయోగించే రాయి. హంస. 5.9. **కడవ్రలాయి** చూ. కడవరాయి. వి. కుమ్మరి కడవల్ని చరచడానికి ఉపయోగించే రాయి.

కడవఁగఁబడు చూ. కడచు.

కడవడము రూ.చూ. కళవళము. వి. కలత, క్షోభం. హరిశ్చ. 5.72.

కడవడించు రూ.చూ. కళవళించు. అ.క్రి. కలతపడు. బసవ. 6 పు. 430 పం.

కడవఁడు వి. మగగుర్రం. వరాహ. 5.95. విణ. సేవకుడు.

క. *కడవ.* గుర్రం, విత్తులు కొట్టబడని గుర్రం. (కణబ) త. *కడవు.* దున్నపోతు. మేక, గొర్రె ; కటు. మేకపోతు, దున్నపోతు.

కడవనాడు చూ. కడచు.

కడవనూకు చూ. కడచు. రూ. కడనూకు. స.క్రి. తొలగఁ దోయు, గెంటు.

కడవఁబడు చూ. కడచు.

కడవఁబెట్టు చూ. కడచు.

కడవరము వి. కుస్తీపట్టు.

కడవసము రూ. కడానము, కదాసము, కలాసం, కలానరం, కలాన్రం, కళవసము, కళానము. వి 1. యోగులు ధరించే ఎందు చర్మం. భార.ఆది. 7.225 ; 2. కమిది తోలు.

క. *కడవస, కడాస.* కూర్చోడానికి ఉపయోగించే చర్మం. మ. *కడాసన్.* తోలు ఆసనం.

కడవరము[1] రూ.చూ. కఱవరము. వి. శ్యేన విశేషం. ఒకజాతి డేగ, ఈలగద్ద.

కడపి చూ. కడవరము[2]. విణ. కడపటి, తుది.

కడాకత్తు వి. అర్చికి పక్కనున్న రాతిపేర్పు.

కడాకు వి. కత్తితో ఆడే ఒక ఆట.

కడాటి రూ. కడాని. వి. బండి ఇరుసు, బండి చక్రం జారి పోకుండా పక్కన ఇరుసులోకి దించిన మేకు.

కడాన చూ. కడ. క్రి. విణ. కట్టకడపట.

కడాని[1] రూ. కడానీ. వి. బంగారం. శృం.నై. 7.145. విణ. మేలిమి (బంగారం),

క. *కడవర, కసవర.* బంగారం.

కడాని[2] రూ.చూ. కడాటి. వి. బండి కడ చీల.

కడానీ రూ.చూ. కడాని[1]. వి. బంగారం, కాంచనం, మేలిమి బంగారం. చంపూ.రా. 3.79.

కడావేత వి. చిట్ట చివరిభాగం నేత.

< కడ + నేత.

కడామి[1] రూ.చూ. కడప[2]. వి. కడిమిచెట్టు, కడపచెట్టు.

కడామి[2] రూ.చూ. కడిమి[3]. వి. నలిగిన గడ్డిపోగు.

కడామి[3] రూ.చూ. కడిమి[1]. వి. పట్టుదల, బలం, మగటిమి, దండోపాయం, పెద్దది, కడ్మి.

కడాయి[1] వి. కాలమీద బోర్లించిన పెంకుపై వంపు.
కడాయి[2] రూ. కడై. వి. కళాయి. పిండి కలుపుకోడానికి వాడే కంచంలాగ ఉండే అంచున్న మూకుడు.
కడాయించు స.క్రి. ఇబ్బంది పెట్టు.
కడారుగోడ వి. ఇంటిపక్క గోడ.
కడావము రూ.చూ. కడవసము. వి. ధార్క్య చర్మం, ధరించటానికి ఉపయోగించే తోలు, కమిదితోలు. ఆం.భా. 2.177.
కడి[1] వి. **1.** కబళం, ముద్ద. భాస్క.రా.యుద్ధ. 1467; **2.** ఆహారం, తిండి. మను. 3.131; **3.** గోమయాది పిండం; **4.** అరముడు.
క. కడ, కడత, కడి, కడితె, కడుకు, నరకటం, నరుకు, ముక్క; తు. కడి. విరిగిన ముక్క, తునక, చిన్న ఖండం; త. కటి. తిరస్కారం; విస్తారం. కటి. అతి అయిన, మిక్కుటమైన, కటి. నరికివేయు, ముక్కలుగా నరుకు, కటికై. నరికిన ముక్క; మ. కటి. మంచి భోజనం పెట్టు, ఒక ముద్ద, కబళం; కుఱు. కట్టనా (కట్యాన్) విభజించు.
కడికంచము వి. భోజనపాత్రం. వీర.వి. 2.75. **కడిగొను (-కొను)** స.క్రి. కబళించు, మింగు, ముద్దగా గొను, భాగ. 8.246. **కడియెత్తు** అ.క్రి. భోజనం చేయు, ముద్దయెత్తు. శివ.సా. 479. < కడి[1] + ఎత్తు.
కడి[2] వి. **1.** దుర్గంధం. కు.సం. 1.98; **2.** సువాసన, సుగంధం. ఆము. 2.14, ఆం.భా. 3.61.
త. కటి. సుగంధం, సువాసన.
కడిపోవు రూ.చూ. కడిపోవు. అ.క్రి. చెట్లకొమ్మలు, ఆకులు చిగురించక ఎండిపోవు, పొడగు,చెడిపోవు. **కడివోవు** రూ. కడిపోవు, అ.క్రి. **1.** శుభ్రమగు. కు.సం. 1.98; **2.** వాసనపోవు, వాడిపోవు. హరి.పూ. 8.162; **3.** తరుగు, తగ్గు, చెడు. ద్వి.హరిశ్చ.పూ. 24.14; < కడి[2] + పోవు.
కడి[3] వి. క్షతి, గాయం. ఆం.భా. 3.61.
క. కడి. నరుకు. కరచు, ఒకముక్క; తు. కడ్పుని. నరుకు; త. కటి. కాటు, కరచిన గుర్తు, పిత్తరసం, ఊర్ష. చర్మరోగం, కామెర; మ. కటి. నరుకు, కాటు.
కడి[4] వి. చోర సాధన విశేషం. ఉద్భటా. 2.289.
కడి[5] రూ.చూ. కడీ. **1.** ఆరుబయట చాపిన వరుగు, రెండోవైపు కట్టటానికి నేలలో పాతిన రాతిస్తంభం; **2.** మూలరాయి, పశువులవల్లగాని బండ్లవల్లగాని మూలగోడలకు దెబ్బ తగలకుండ రక్షణ నిమిత్తం గోడ మూలల్లో పీఠివైపున పాతిన పొడుగాటి రాయి.
కడి[6] రూ.చూ. కాడి.
కడిం వి. రాతిస్తంభపు తుండికి మీద వలయాకారంగా ఉబ్బెత్తుగా మలచిన భాగం.
[క]డికండములు చూ. కండ[2]. రూ. కడికండలు, కడిఖండలు వి.బ.వ. ఖండఖండాలు, ముక్కముక్కలు. భార.ద్రోణ. 5.114.
సం. ఖండ-, ముక్క, తునక.
క. కడికండ ముక్కలుముక్కలు. *కడ, కడి, కడత, కడితె, కడుకు,* నరుకు, ముక్క, నరికినముక్క, ముక్క. *కడియవికె*; తు. కడి. విరిగిన ముక్క, తునక, ముక్క; త. కటికై. నరికిన ముక్క; కుఱు. కట్టన (కట్యాన్.) విభజించు.
< కడి[1] + సం. ఖండ-.
కడికండలు రూ.చూ. కడికండములు, వి.బ.వ. ముక్కముక్కలు.
కడికిల్చి వి. మేడమీదికి పోవడానికి అనువుగా కప్పుకుపెట్టిన కంత, బంగళాదిద్ది.
కడిఖండలు రూ.చూ. కడికండములు.
కడిగట్టు వి. భూ సరిహద్దు, గనిమ.
< కడి[5] + గట్టు.
కడిగిపెట్టు చూ. కడుగు.
కడింకూజా రూ. కడెంకూజా. వి. కమండలం ఆకారంలో ఉండే నీళ్ళకూజా.
కడితము రూ. కడితము. వి. **1.** గుడ్డమీద జిగురుతో కలిపిన మసి పూసి నల్లపరచిన అట్టలుగా చేసి వానితో ఏర్పరచిన లెక్కల పుస్తకం. (పలకమీద లాగ ఈ అట్టలమీద బలపంతో రాస్తారు). పాండు. 4.80; **2.** నల్లచీర. శివలీలా. 2.54.
క. కడిత. అట్టపలక; తు. *కడత*; త. *కటితమ్.* బహుళ. < క. కడిత.
కడితల వి. కేడెం, ఫలకం. కు.సం. 11.153.
కడితలకాఱు వి.బ.వ. కేడెం పట్టుకొనేవాళ్ళు. కు.సం. 11.145. **కడితలవా(డు.** వి. కేడెం పట్టేవాడు. కు.సం. 11.189.
కడితి రూ.చూ. కణంతి. వి. గోకర్ణమృగం, కదంజు. మను. 4.37.
కడితులు వి.బ.వ. కలశం బుడ్లు, దేవాలయం గోపురంపై మేడలమీద అలంకారానికి పెట్టే కలశంలాంటి మట్టి పాత్రలు.
కడితేర్చు రూ.చూ. కడతేర్చు. స.క్రి. చంపు.
కడిద వి. నల్లగా చేసి, దానిపైన పిండి బలపంతో రాయటానికి వీలైన కాగితం. (ఇది పూర్వపు లేఖన సాధనాల్లో ఒకటి).
కడిదల వి. కటితలం, నడుం. కు.సం. 11.190.
కడిదొబ్బు అ.క్రి. (నీచార్థంలో) పెద్దపెద్ద ముద్దలు చేసి మింగు.
< కడి[1] + దొబ్బు.
కడింది రూ.చూ. కడు(ది. విణ. **1.** తీక్షణమైన, దారుణమైన. ఆము. 2.64; **2.** గొప్పదైన, అధికమైన, పెద్ద; **3.** లోతైన, గంభీరమైన; **4.** అసాధ్యమైన. అవశ్యమైన. వి. శౌర్యం, ఆపద, ఇక్కట్టు.
కడింది జడదారి వి. ధూర్జటి, శివుడు, మహాజటధారి. కృ.శకు. 1.22.
కడు(దలు(డు చూ. కడు(ది. వి. చక్రాయుధం.
కడు(ది రూ. కడింది, కడుందు. విణ. **1.** జయించ శక్యంకాని (వాడు). భార.ఆది. 2.3; **2.** అసాధ్యమైన, అశక్యమైన.

భార.ఆది. 6.246 ; **3.** గొప్ప, అధికమైన, పెద్ద. కు.సం. 4.79 ; **4.** దుర్భరమైన, సహింపశక్యంకాని. భార.విరా. 1.92 ; **5.** గంభీరమైన, లోతైన. రం.రా. యుద్ధ. 307·ప. 6. పం.; **6.** కఠినమైన, తీక్ష్ణమైన, దారుణమైన. శృం. నై. 4.173 ; **7.** మహోన్నతమైన ; **8.** విశాలమైన. వి. **1.** కడిమి, శౌర్యం. భార.సభా. 1.124 ; **2.** ఆపద, ఇక్కట్టు. వేంక.పంచ. 1.376.

క. *కడిదు.* గట్టి, బలమైన ; *కడదు.* గొప్పతనం, విస్తారం ; తు. *కడ్ప.* మోటైన, గట్టి. *కడ్డు.* క్రూరత్వం, మోటుతనం ; త. *కటితు,* కష్టమైన, గట్టి. *కటుమై.* అతియైన, మిక్కుటమైన.

కడిమ వి. తలుపులు మొదలైనవాటిని లాగి తెరవడానికి ఉపయోగపడే పరికరం.

కడిమము రూ.చూ. కలిమము. వి. మాంసం.

కడిమి[1] చూ. కడు. రూ. కడామి[3]. కడ్మి[1]. వి. **1.** సత్త్వం, బలం, పరాక్రమం, శౌర్యం. భార.ఆది. 6.199 ; **2.** దండోపాయం. కు.సం. 4.53 ; **3.** పట్టుదల. భార.భీష్మ. 1.55 ; **4.** ఆధిక్యం, అతిశయం. యయా. 2.124. విశే. అధికమైన, పెద్ద. మను. 3.84.

త. *కటుమై.* మోటుతనం, క్రూరత్వం.

<కడు + ఇమి.

కడిమి[2] రూ.చూ. కదప[2]. వి. నీపం, కడిమిచెట్టు. పాండు. 4.21.

కడిమి[3] రూ. కడామి[2]. వి. వరికుప్పలు నూర్చి కళ్ళం చుట్టూ తాత్కాలికంగా వేసిన గడ్డిపోగు, మేడివామి.

కడిమి[4] వి. కుతిక, పాత్రల అంచుకు కిందుగా ఉండే మెడ భాగం.

కడిమిడి వి. **1.** పచ్చికనేల. భాస్క.రా.అరణ్య. 2.374 ; **2.** శాద్వలం. పో.చూ. సం. *కటుక-.* కొండనడుము.

కడియ[1] వి. వరలకు బదులుగా నూతికి అమర్చిన రాతిపలక.

కడియవర్పు వి. రాతినేత, దంతులమీద రాళ్ళను పేర్చడం.

కడియ[2] వి. గులకరాళ్ళు మొదలైనవి లాగి కుప్ప చేయడానికి పనికివచ్చే సాధనం, పళ్ళు బిగించిన అడ్డకర్ర.

కడియపుటట్టు చూ. కడియము.

కడియము రూ. కడెము. వి. **1.** వలయాకారంగా వుండే హస్తభూషా విశేషం, పాద భూషా విశేషం, కటకం. హర. 5.16 ; **2.** భక్ష్యవిశేషం, కడియం ఆకారంలో ఉండే చక్కిలం మొదలైన భక్ష్య విశేషం. కాశీ. 7.185.

సం. *కటుక-.* దారం, సన్నని తాడు ; ప్రా. *కడఅ-కడ్య-* ; హిం. *కటుక్, కడా.* గాజు ; మరా. *కడియాళ్, కడియాలి, కడియాలె.* దస్తావేజు, గొలుసు ; *కడె.* గొలుసు, గొళ్ళెం.

క. *కడగ.* కటక, కడియం ; *కడె, కడెయ* ; కొడ. *కడగ.* లావుపాటి లోహపుగాజు ; తు. *కడగ.* కడియం ; త. *కటుయమ్.* కడియం ; *కటుకమ్.* కడియం ; *కటై.* కొలికి, కొక్కి ; మ. *కటుకమ్.* కడియం, ఉంగరం.

<ప్రా. కడఅ.

కడియపుటట్టు వి. కడియంవలె వర్తులాకారమైన భక్ష్య విశేషం, చక్కిలం. కళా. 7.81. కడియాలజోడు వి. **1.** హస్తభూషా విశేషద్వయం ; **2.** కంకణద్వయం.

కడియాలజోడు చూ. కడియము.

కడిరంగు వి. తెలుపు, వర్ణపట్టికలోని మూలవర్ణాల మొత్తం రంగు.

కడిల రూ. కడిలము. వి. ఖట్వా, కడిలం, కట్లతీగె, ఒకానొక వృక్షం, ఎరచిపిడుక, వృక్షవిశేషం.

కడిలము రూ.చూ. కడిల. వి. వృక్షవిశేషం.

కడివి రూ.చూ. కదప[2]. వి. కదంబవృక్షం, కడిమిచెట్టు (Lumnitzera raemosa).

కడివెడు చూ. కడవ. విశే. కుండ నిండుగాఉన్న.

<కడవ + -ఎఁడు.

కడివెండ్లు వి.బ.వ. బండి మొదలగు వాటికడ ఉండే చీలలు.

కడిసి రూ.చూ. కొడిసె. వి. ఒక ముళ్ళచెట్టు.

కడిసీల రూ.చూ. కడచీల. వి. బండిచక్రం జారిపోకుండా, కుండపక్కన ఇరుసులోకి దించిన మేకు.

కడిసె వి. వృక్షవిశేషం.

క. *కడిస.* చెవి పుడకలుగా ఉపయోగించే గోధుమ వర్ణంకల చిన్న కాయలుకాసే చెట్టు. త. *కడిచ్చి.* (Casearia tomentosa).

కడిసెల రూ.చూ. కడిసెలము. వి. మత్స్యవిశేషం.

కడిసెలము రూ. కడిసెల. వి. మత్స్యవిశేషం. హంస. 4.187.

త. *కటిచ్చై (మీన్).* సముద్రపు చేప.

కడీ రూ. కడిసె. వి. గోడలు కట్టేటప్పుడు చిన్న ఇటికలను రాళ్ళను మధ్య వుంచి సందులు తప్పించి పక్కల మూలల్లో బలం కోసం వుంచే పొడుగాటి పెద్ద రాయి.

కడు విశే.ప్రయు. అత్యంతమైన, మిక్కిలి. భార.సభా. 1.123. అవ్య. చాల.

క. *కడు.* చాల, గొప్పతనం ; తు. *కడు.* మించిన, అధికమైన ; త. *కటు.* నిండుగా. మ. *కటు.* అధికంగా.

<మూ.ద.ద్రా. *కట్.

కడురొంపి వి. మిక్కిలి బురద. బసవ. 2.533.

కడుకొను అ.క్రి. **1.** కడగు, పూను, యత్నించు, ఉత్సహించు. భార.ఆది. 6.118 ; **2.** ఓపికపట్టు, శాంతం వహించు. భార. అరణ్య. 2.4 ; **3.** నిదానించు. కు.సం. 9.44 ; **4.** అతిశయించు. శేష. 4 ; **5.** పాదపూరక శబ్దంగా ప్రయోగించవచ్చు.

కడుగు రూ. కడుపు, కద్గు, కఱంగు, కఱఁగు[3]. స.క్రి. క్షాళనం చేయు, శుభ్రం చేయు, ప్రక్షాళించి తొలగించు, తొలగించు, తీసివేయు. భార.సభా. 1.25, అశ్వ. 4.223. వి. బియ్యం మొ. వాటిని కడిగిన నీరు, తండులీయం, కుడితి. ఆం.భా. 2.250.

క. *కఱెవ్, కర్చు, కచ్చు.* శుభ్రంచేయు ; కొడ. *కట్ట్-(కట్టి-).* శుభ్రంచేయు ; త. *కఴువు.* శుభ్రంచేయు, తీసివేయు ; *కఴునీర్.* బియ్యం కడిగిన నీరు ; *కఴువు.* శుభ్రం చేయు ; *కాఴియన్.* చాకలి ; మ. *కఴుకుక.* శుభ్రం చేయు ; కో. *కట్ట్- (కట్),* కయ్ప్ ; కుఇ. *కహ్పా.* ముఖం

కదగటం; కువి. ఐతూపినయ్. నూనె రాయు; కురు. ఖజ్జనా, ఖజ్జి; మాల్తో. కజె, కజ్.

<మూ.ద్రా. *కాట్-/ *కట్- అచ్చు/ *కచ్- *కచ్-.

కదిగిపెట్టు న.క్రి. కడిగినట్లుగా ఏమీ లేకుండా చేయు. నిరంకు. 2.116. **కదుగుచారు** వి. కదుగుతో కాచిన చారు. **కదుగుదు** వి. కదగటం, వదగట్టటం, శోధనం, గాలింపు. ఆం.భా. 2.252.

కదుచిల్లలు రూ.చూ. కదచీలలు. వి.బ.వ. బండి చక్రాలకద ఉండే చీలలు.

కదుజు[1] రూ.చూ, కఋజు[1]. వి. శ్యేనభేదం, ఒకజాతి డేగ.

కదుజు[2] రూ.చూ. కఋజు[2]. వగడాల్ని తూచే మానవిశేషం.

కదు(దు రూ.చూ. కడి(ది. వి. బీరం, శౌర్యం, మగటిమి, కడిది, కడిమి.

కదు(దురీగ చూ. కదు(దురు.

కదు(దురు రూ. కఋ(దురు. వి. కండిరీగ. ఆము. 6.19.

క. కడందుఋ, కడందురై, కడజ, కఋజ. కండిరీగ; తు. కఋజదపురి. కందిరీగ; త. కడుంపై. ఒక రకం కందిరీగ; మ. కడున్నల్, కడున్నల్. కందిరీగ; గోం. గంథేల్. వసుపురంగుగల పెద్ద కందిరీగ; కుఇ. క్రాండే. నల్ల కండిరీగ; పర్జి. గార్దిద్. కందిరీగ; కొలా. గాందిల్ పొర్పు. కుట్టే ఈగ.

నం. కఋభ. పో.చూ. నం. గంధాలి. గంధోలీ (కంది రీగ); ప్రా. గంధెల్లి. ఈగ; మహా. గా(ధేల్, గా(దేల్ మాసి. జోరీగ.

కదు(దురీ(గ వి. కందురీగ, గంధోలి.

కదువంటు చూ. కదుపు.

కదుపాత్రం చూ. కదుపు.

కదుపు రూ. కద్పు. వి. **1.** గర్భాశయం. భార.ఆది. 6.58; **2.** ఉదరం, కుక్షి, పొట్ట. భార.ఆది. 6.174, విరా. 1.268; **3.** గర్భం, చూలు. భాగ. 10.378; **4.** గర్భస్థపిండం, భ్రూణం. ఉ.హరి. 3.157; **5.** నంతతి. నంతానం. భీమ. 4.82; **6.** బిడ్డ. మృత్యుం. 3.125; **7.** పాత్రలకు ఉబ్బెత్తుగా ఉండే మధ్యభాగం.

పో.చూ. క. కిబ్పొప్పె, కిబ్పొడె. గర్భాశయం, కూపకం.

కదువంటు అ.క్రి. కదుపు (ఆకలిచే వెన్నుకు) అంటుకొని పోవు. ఆము. 6.18 <కదుపు+అంటు[1]. **కదుపాత్రం** వి. **1.** కదుపుకక్కుర్తి; **2.** రక్తసంబంధం. < కదుపు + ఆత్రం. **కదుపుకక్కుర్తి** రూ. చూ. కదుపు(గక్కుఱితి. వి. ఉదరపోషణాశ. దశా. 10.106. **కదుపుకందవిత్తగు** అ.క్రి. కందవిత్తువలె కదుపు మిక్కిలి వలించు, వంశ వృద్ధియగు. ప్రభా. 4.41. **కదుపుకాలు** అ. క్రి. **1.** నంతతి నశించు; **2.** కదుపు మాడు. **కదుపుకుట్టు** వి. కదుపుమంట, ఓర్వలేనితనం. **కదుపుకూడు** వి. ఆ నోటికి చాలినంతమాత్రం తిండి, కదుపుకు సరిపడే తిండి. భార. విరా. 1.198. **కదుపుకొట్టు** రూ. కదుపుగొట్టు. న.క్రి. బతుకుతెరువు పోగొట్టు. అ.క్రి. పీశ్చవిరేచనాలగు. **కదుపుకోత** వి. పుత్రశోకం. **కదుపుగొట్టు** రూ.చూ. కదుపుకొట్టు. అ.క్రి. ఎక్కువగా విరేచనాలగు. న.క్రి. జీవనోపాధిని తొలగించు. **కదుపు(గక్కుఱితి** రూ. కదుపుకక్కుర్తి. వి. ఉదర పోషణాశ. ప్రభా. 1.118. **కదుపు(గట్టుకొను** అ.క్రి. లోభాదులచే తిండి మానుకొను. **కదుపుచలువ** రూ. కదుపుచల్వ. వి. **1.** ఒక తల్లికి జనించిన బిడ్డలందరు ఆ తల్లి మృతివరకు నజీవులై ఉండటం; **2.** నంతతి క్షేమంగా ఉండటం. **కదుపుచల్లకదలకయుండు** అ.క్రి. శ్రమపడకుండు. రామా. 2.7. **కదుపుచల్లగా** క్రి.విశ. తల్లికి పుట్టిన బిడ్డలందరు నజీవులై ఉండాలనే ఆశీస్సు. భార.ఆది. 6.19. **కదుపుచల్లన** వి. నంతతి కలిగి ఉండటం, పుణ్యం కలిగి ఉండటం. ఉ.హరి. 2.75. **కదుపుచల్వ** రూ.చూ. కదుపుచలువ. **కదుపుచెఋవగు** అ.క్రి. ఎక్కువ దుఃఖం కల్గు. **కదుపుచేటు** వి. ప్రసవవేదన తక్క తల్లికి, కన్నందులకు ఫలంలేదని భావం. భాగ. 1.12. **కదుపుచేత(బట్టుకొను** న.క్రి. పొట్ట పోసుకోడానికై జీవనోపాధికై వెదుకుకొను. **కదుపుచేయు** రూ. కదుపుసేయు. న.క్రి. గర్భం నిలుపు, గర్భిణిగా చేయు. **కదుపు(జిచ్చు** (-చిచ్చు) వి. కదుపుమంట, ఆకటిబాధ. మను. 5.27. **కదుపుటగ్గి** వి. జఠరాగ్ని, కదుపుకిత్తి. <కదుపు+అగ్గి. **కదుపుఉడుకు** వి. కదుపుమంట, అనహనం; అ.క్రి. కదుపుమండు. <కదుపు+ఉడుకు. **కదుపుతోఉండు** రూ.చూ. కదుపుతోనుండు. అ.క్రి. అంతర్వత్నియగు, గర్భిణియగు. **కదుపుతోనుండు** రూ. కదుపుతోఉండు. అ.క్రి. గర్భిణియగు. **కదుపుదిగు** అ.క్రి. గర్భస్రావమగు. **కదుపుదించు** న.క్రి. గర్భస్రావం చేయు. **కదుపునకు(బెట్టు** రూ.చూ. కద్పునకు(బెట్టు. న.క్రి. (శిశువులకు) ఉగ్గుపెట్టు, ఆముదంపెట్టు, పాలిచ్చు. ఋందు. 2.15. **కదుపున(బెట్టుకొను** న.క్రి. **1.** నంరక్షించు; **2.** వెల్లడింపకుండు; **3.** జ్ఞప్తిలో ఉంచుకొను. **కదుపునిండినబేరం** వి. అక్కరలేని బేరం. **కదుపునిండు** అ.క్రి. నంతసమగు, తృప్తిపడు. **కదుపునొప్పి** వి. కదుపులో పుట్టే బాధ. **కదుపుపంట** వి. నంతతి. **కదుపుపండు** అ.క్రి. నంతతి కలుగు. **కదుపుబ్బరం** వి. ఓర్వలేనితనం, కదుపుఉబ్బరం. **కదుపుబ్బు** వి. **1.** కదుపు ఉబ్బరించేఒక రోగం, ఆనాహం (ఋందుమల మూత్రబంధం). ఆం.భా. 2.128; **2.** మూత్రవ్యాధి విశేషం; **3.** ఈర్ష్య, అసూయ, ఓర్వలేనితనం. కదుపు+ ఉబ్బు. **కదుపుమంట** వి. **1.** కదుపుబాధ, క్షుద్బాధ. శుక. 3.379; **2.** ఈర్ష్య, ఓర్వలేనితనం. **కదుపుమసియగు** అ.క్రి. **1.** ఎక్కువ ఆకలి అగు; **2.** నంతతి నశించు. **కదుపుమాడు** అ.క్రి. **1.** ఎక్కువ ఆకలిఅగు; **2** నంతతి నశించు. **కదుపుమీ(దగొట్టు** అ.క్రి. వృత్తిచ్ఛేదంచేయు, జీవనాధారం పదగొట్టు. < కదుపు+మీ(దు+అ[7]+కొట్టు. **కదుపులో(బెట్టుకొను** న.క్రి. **1.** వెల్లడింపకుండు; **2.** జ్ఞప్తిలో వుంచుకొను; **3.** నంరక్షించు. **కదుపువెళ్ళు** అ.క్రి. విరోచనమగు. **కదుపుశోకం** వి. బిడ్డలు పోవటంవల్ల తల్లికి కలిగే దుఃఖం, గర్భశోకం. **కదుపుసెగ** వి. సీటి చురుకు వ్యాధి (గనేరియా). **కదుపుసేయు**(-చేయు) రూ.చూ. కదుపుచేయు. న.క్రి. గర్భిణిగాచేయు. **కదుపూ(ద** వి. **1.** మలమూత్రాలు బంధించి కదుపుబ్బరించే పశురోగం. హరి.పూ. 6.45; **2.** ఈర్ష్య, అసూయ.

కడుపూ(ద చూ. కడుపు.

కడుపేడు వి. మేదరి కొన్ని వస్తువులకు కట్టే సన్నని వెదురు పేడు.

కడుము రూ. కుడుము. వి. కుడుం.

క. *కడుంబు, కడుబు, కడబు.* కుడుం; మ. *కడుబు.* ఒక రకం రొట్టె.

కడుముంత రూ.చూ. కడవముంత. వి. నోరు వెడల్పుగాఉన్న మట్టిపాత్ర. నీళ్లు తాగడానికి చెంబులాగ చేసిన చిన్న మట్టిపాత్ర.

కడువ రూ.చూ. కడవ. వి. కుండ.

కడువటీటు వి. తుడుం, పీఠె. **కడువరాసి** రూ.చూ. కడవరాసి. వి. కుంభరాసి.

కడువు రూ.చూ. కడుగు. వి. బియ్యం మొ. వాటి కడుగు. మార్క. 3.254.

కడెం వి. 1. గానుగ దూలానికి చివర బిగించే 'S' ఆకారంగా ఉండే ఇనప కొక్కెర; 2. డంగు సౌర చివర తగిలించిన వంకి; 3. చుట్టుగుడిసెకొప్పు చుట్టూ పేని నేసిన గడ్డిచుట్ట; 4. గడ్డ గోరును తగిలించే వలయం; 5. కావడిలో వస్తువుల నుంచే వలయం.

కడెంమరాయి వి. కడింకూజా. వి. కమండలం ఆకారంలో ఉండే నీళ్ళకూజా.

కడెంసొంగ రూ. కడెపుసొంగ. వి. వంకసొంగ. పొగ పీల్చడానికి వాడే మట్టిగొట్టం.

కడెక్కిపోవు అ.క్రి. తపించిపోవు.

కడెంకూజా రూ.చూ. కడింకూజా. వి. కడెంమరాయి, కమండలం ఆకారంలో ఉండే నీళ్ళకూజా.

కడెంచిప్ప వి. చెవుల చిప్ప. మూతివెడల్పు తక్కువ ఉండి పట్టుకోడానికి చెవులుండే మట్టిపాత్ర.

కడెత్తుగది చూ. కడ.

కడెత్తుగోడ చూ. కడ.

కడెంతీయు స.క్రి. కొద్దిగా నీళ్ళుపోసి ఉంచడానికి పీలుగా పిసికిన మట్టికి చుట్టూ అంచుకట్టు.

కడెపుసొంగ రూ.చూ. కడెంసొంగ. వి. వంకసొంగ, పొగ పీల్చడానికి ఉపయోగించే మట్టిగొట్టం.

కడెమంచు (కడెము+అంచు) వి. గుండంచు. పాత్రల మూతి కింద మాడులాగ పెట్టి పైన కడియం చుట్టినట్లు చేసిన అంచు.

కడెము రూ.చూ. కడియము. వి. 1. వలయాకారంగా ఉండే హస్త భూషా విశేషం. ఉ.హరి. 4.157; 2. వలయంగా ఉండే భక్ష్య విశేషం; 3. వలయంగా ఏర్పరచిన ఎండు గడ్డి.

కడెముపేయు స.క్రి. కుప్ప నూర్చి గడ్డివాము వేయు.

కడై రూ.చూ. కడాయి[2].

కడొత్తు చూ. కడ.

కడ్గు రూ.చూ. కడుగు. స.క్రి. క్షాళనం చేయు, శుభ్రం చేయు, ప్రక్షాళించు, తొలగించు. భార.ఆశ్వ. 4.223. వి. బియ్యం మున్నగునవి కడిగిన నీరు, తండులీబం, కుడితి.

కడ్డాయంచేయు చూ. కడ్డాయము.

కడ్డాయము వి. రూ.చూ. ఖడాయము. 1. బలాత్కారం; 2. నరకులపై హెచ్చు వెలలేనివాటిని కొనమని బలవంతం చేయటం.

కడ్డాయంచేయు స.క్రి. బలాత్కారం చేయు, బలవంతం చేయు.

కడ్డీ రూ. కడ్డీ, ఖడ్డీ. వి. 1. పాళం, బంగారం మున్నగువాని కడ్డి, శలాక, వుడక. ఆం.భా 2.275; 2. బలపపుగోపు. పలకపుల్ల.

క. *కడ్డి.* చిన్నపుల్ల. కొయ్యముక్క, పలకపుల్ల.

కడ్డివత్తి వి. అగరువత్తి. శుక. 2.39. **కడ్డివేయు** స.క్రి. మూత్రాన్ని బయటకు తీసే గొట్టాన్ని దూర్పించు.

కడ్డీ రూ.చూ. కడ్డి. వి. 1. పాళం, బంగారు మున్నగు వాటి కడ్డి, శలాక; 2. బలపపుగోపు, పలకపుల్ల; 3. రాటి తిరగటానికి ఆధారంగా ఉన్న ఇరుసు; 4. దబ్బా రాట్నం చక్రం తిరగటానికి నిలువులకు బిగించిన ఇనపచువ్వ; 5. అచ్చు కట్టేటప్పుడు అచ్చుబిళ్ళకు చేర్చి పడిదారం చుట్టే ఇనపపుల్ల; 6. దోనెకు బిగించే పొడుగాటి ఇనపచువ్వ; 7. మగ్గం గుంటలో పావుచెక్కల బిగింపుకు వేసిన అడ్డ పుల్ల; 8. రంగుల అద్దకంలో నూలు లడీలను తగిలించే ఇనపఊచ; 9. రంగులో తడిపిన నూలుపిండటానికి నేలలో పాతిన పొడుగు రాట.

కడ్డీగంధకము వి. అమర శిలాగంధకం, కడ్డీలాగ ఉండే గంధకం.

కడ్డు వి. పట్టుదల, హఠం.

కడ్తపురౌతు వి. ఎర్రకంచురాయి.

కడ్పు రూ.చూ. కడుపు. వి. కుక్షి. హరి.పూ. 5.224. **కడ్పువడు(బెట్టు** రూ. కడుపునకు(బెట్టు. స.క్రి. శిశువులకు ఉగ్గు పెట్టు, పాలిచ్చు. హరి.పూ. 5.194.

కడ్మి[1] రూ.చూ. కడిమి[1]. వి. 1. బలం, పరాక్రమం, శౌర్యం; 2. దండోపాయం. విశ. అధికమైన, పెద్దదైన.

కడ్మి[2] రూ.చూ. కదప[2]. వి. కదపచెట్టు, నీపం.

కడ్లపుడి వి. పొగాకుకాడల చిన్న తునకలు.

కడ్లాము రూ. కళ్ళము. వి. ధాన్యాన్ని నూర్చే చోటు, కళ్ళం.

కడ్లి వి. ప్రహరీ లోపలివైపు ఇటికవరసలమధ్యవచ్చే పెద్దసందు.

కఢాకు వి. కత్తి విసురుల్లో ఒకటి, శస్త్రచాలనభేదం. ప్రబంధ. 75.

<హిం. *కఢాకా.*

కణకం[1] వి. గణికుడు, ఒక రాజకీయోద్యోగి.

కణకం[2] వి. మన్నుపాకం. మట్టిపాత్రల తయారీకి అనువుగా బిరుగా చిక్కటిపాకంలో ఉన్న బురదమట్టి.

కణకణ వి. నిప్పుకాంతి. ధ్వన్యను.

కణకణలాడు అ.క్రి. ఎర్రబడు, మెరయు.

<కణకణ + - లు + ఆడు.

కణగు అ.క్రి. చచ్చు, పోవు, ముగియు.

కణంగు రూ.చూ. కడుగు, అ.క్రి. పూను, ప్రయత్నించు.

కణ(క[1] రూ.చూ. కడ(క. వి. 1. పూనిక, యత్నం, ఉత్సాహం. వండి.చ. 1.81; 2. సంతోషం, వికాసం, విక్ర. 3.107.

కణఁక[2] రూ. కడఁకు, కణఁకు. వి. **1.** కొరవి, ఇంగలం. కు.సం. 2.14 ; **2.** పూనిక, వికాసం.

కణఁకు రూ.చూ, కణఁక[2]. వి. కొరవి, ఇంగలం, నిప్పు. నార. పంచ. 1.495.

కణఁగు[1] రూ.చూ. కడఁగు. అ.క్రి. **1.** ఉద్యమించు, యత్నించు, పూను, ఉత్సహించు, భార.అరణ్య. 1.38 ; **2.** తలపడు. భార.అరణ్య. 3.113 ; **3.** అతిశయిల్లు. భార.విరా. 4.81.

కణఁగు[2] రూ.చూ. కడుగు. స.క్రి. ప్రక్షాళించు, క్షాళనంచేయు, తీసివేయు వి. బియ్యం కడిగిన నీరు.

కణజ వి. ఆనకట్ట.

కణంజు రూ.చూ. కడఁజు. వి. గోకర్ణమృగం, ఒక జాతి దుప్పి. ఆం.భా. 2.85.

కణఁజ రూ.చూ. కణఁజము. వి. ధాన్యాదుల్ని దాచే కొట్టు. గాదె. హంస. 2.187.

కణఁజము రూ. కడఁజము, కణఁజ, కమజం. వి. **1.** ధాన్యాదుల్ని దాచుకొనే కొట్టు. పరమ. వి. 546 ; **2.** గాదె, పాతర. హంస. 2.226 ; **3.** గంగాళం. ఉ.రా. 6.2 ; **4.** పాతర.

క. *కణజ, కళంజి, కలంజి, గళగె, గళిగె.* గాదె, ధాన్యం దాచుకొనే పెద్ద పాతర. *కణజ.* గాదె ; తు. *కణజ.* గాదె ; త. *కలంచియమ్.* గాదె, సామాన్లగది.

కణఁజు రూ.చూ. కడఁజు. వి. గోకర్ణమృగం, ఒక జాతి దుప్పి.

కణత వి. చేతి మగ్గం పలక వేలాడదియ్యడానికి ఆధారంగా ఉండే పక్కభాగం.

కణఁత రూ.చూ కడఁత. వి. కడకంటికి పక్కనున్న చోటు, శిరఃపార్శ్వం.పండి.చ. 1.40 వ.

క. *కణతలై.* ముఖంమీది కణత.

కణఁతి రూ. కడంతి. కడఁతి, కడితి, కణితి[1]. వి. కస్తూరిమృగం. కాశీ. 3.48.

క. *కడవె, కడవ, కడబ, కడబె, కడస్తె, కడహ, కదితి.* ఒక రకం దుప్పి ; తు. *కడమ.* కణుజు. త. *కటుమా, కటుమాన్.* అడవి దున్నపోతు. *కటుంపై, కటుమై* ; మ. *కటుమాన్* ; కొలా. *కడస్* ; నా. *కరస్* ; కురు. *కర్స్.* మగకణుజు.

కణపకమవు వి. ఒక రకం గడ్డి.

కణపుచెట్టు[1] వి. మొక్కపుచెట్టు (Baringtonia accutangula), గృహోపకరణాలకు పనికివచ్చే కలపనిచ్చే చెట్టు.

కణపుచెట్టు[2] వి. తెల్లని కర్ర కలిగి లేత ఎరుపురంగు పళ్లుకాసే ఒక చెట్టు (Barringtonia racemosa).

కణపతీగ[1] రూ. కనిపుతీగె. వి. తీగవంటి కొమ్మలు కలిగి తెల్లని పళ్లుకాసే ఒక తీగ (Vitis cannosa).

కణపతీగ[2] రూ. కనపతీగె. వి. పొరలుగా ఉండే ఆకులు కలిగిన ఒక తీగ (Stemona tuberosa).

కణపబదనిక వి. పాగమొక్క, అందంగా ఉండే పూలుపూసే ఒక మొక్క (Vanda roxburghii).

కణము వి. లోగాడివల్ల.

సం. *కణ-*. గింజ, నూక, లేశం, సూక్ష్మమైన.

కణయము వి. గాలి ఉండే మేర, వాయుపథం. రం.రా.ఉ. 68 వ.

కణయి వి. నూనె కాచుకొనే పాత్ర, కళాయి.

కణనరము రూ. కడనరము, కణసెరము, కనిసెరము. వి. శ్యేనవిశేషం, ఒక జాతి డేగ. రసిక. 1.115.

కణసెరము రూ.చూ. కణనరము. వి. ఒక జాతి డేగ.

కణాతిగోడ రూ.చూ. కనాతిగోడ, వి. బట్టతో ఏర్పరచిన గోడ, సరాతి.

కణాదిబొంగు వి. బొంగువెదురు.

కణి వి. బండి, గాడి.

కణిం రూ.చూ. కనిం. వి. కాడి మానులోని రంధ్రం.

కణిక[1] వి. పలకపుల్ల, బలపం, పొడవైన ముక్క.

క. *కణికె, కణుకు.* కంకెలులేని జొన్నదంటు. *కడ్డికె.* కొమ్మ లేక కాడ, తు. *కణకు.* నిప్పు, కర్రలు.

పో.చూ. సం. *కఠినిక-*. గట్టిది.

కణికరాయి వి. నలుపు, తెలుపు రంగులతో కలసిఉండే గట్టి పాలరాయి.

కణిక[2] వి. **1.** సీటిబొట్టు ; **2.** గోధుమ మొ॥ వాటి రవ్వ ; **3.** కొంచెం ; **4.** అత్యంత సూక్ష్మ వస్తువు, నెరసు ; **5.** నడిమి వేలు.

సం. *కణక-*. చిన్నకణం.

<సం. కణక-.

కణిక[3] వి. నెల్లిచెట్టు.

కణిచి రూ. కణీచి. వి. బండి, శకటం.

కణిజము వి. ధాన్యం కొట్టు, గాదె.

కణితము రూ.చూ. కడితము. వి. గుడ్డమీద జిగురుతో కలిపిన మసిపూసి నల్లపరచి అట్టలుగా చేసి వాటితో తయారుచేసిన లెక్కలపుస్తకం.

కణితి[1] రూ.చూ. కణఁతి. వి. కడితి, గోకర్ణమృగం.

కణితి[2] రూ.చూ. కంతి, వి. ఒక విధమైన చేప.

కణితిచేప వి. ఒక రకమైన చేప, సూదిగా ఉన్న తల, పెద్ద కళ్ళుగల చేప.

కణిఁతి రూ.చూ. కంతి. వి. గ్రంధి. ఆం.భా. 2.74.

కణిశము రూ.చూ. కసీనము. వి. సరైన వెల. క్రి.విశే. సుమారుగా.

కణిశరాయి వి. క్వార్ట్జ్ జాతికిచెందిన మిశ్రశిల (Metamorphic rock).

కణిశించు స.క్రి. ఉజ్జాయించు.

కణిసి పో.చూ. కశిక[1]. వి. కణిక, ముక్క.

కణిసించు స.క్రి. గమనించు, గుర్తించు.

కణిపెము వి. ఎన్ను.

కణీచి రూ.చూ. కణిచి. వి. బండి, శకటం.

కణుగూ-పెణుగూ క్రి.విశే. స్పష్టంగా.

కణుజ రూ.చూ. కణుజు[2]. వి. పగడాలు తూచే తూకం.

కణుజు[1] రూ. కడుజు[1]. వి. శ్యేనభేదం. పి.శకు. 1.110.

కణుజు[2] రూ. కడుజు[2], కణుజ. వి. పగడాలు తూచే మానవిశేషం. ఆం.భా. 2.277.

క. *కణజు.* పగడాలు తూచే మానం ; త. *కటించు.* మూడున్నర రూపాయల విలువైన నాణెం ; మ. *కఴంచు.* బొన్నులో పదహారో భాగం, రెండు చిన్న వెండినాణాల

బరువు.

పో.చూ. సం. కఱజ-. ఒకరకం తూకం.

కఱజు³ వి. కుక్కలకు పట్టేపురుగు.

కఱజువాలిక వి. గలగిచెట్టు, పలచని ఆకులు కలిగిన ఒక చెట్టు (Litsea sebifera).

కఱదుర వి. వృక్షవిశేషం. ఒకానొక చెట్టు. హంస. 4.2.

కఱుఁదురీఁగ చూ. కఱుఁదుర.

కఱుఁదుర రూ.చూ. కడుఁదుర. వి. కందిరీగ. భాగ. 10.99.

కఱుఁదురీఁగ వి. కందిరీగ. ఆం.భా. 2.95.

<కఱుఁదుర + ఈగ.

కఱువు రూ. కనువు, గఱువు, గనువు. వి. వెదురు, చెరుకు మొ॥ వాటికి ఉండే కణుపు గ్రంథి, పర్వం.

కఱువులచెరుకు వి. ఇక్షువిశేషం, పంచదార, బెల్లం మొ॥ వాటి తయారీకి ఉపయోగించబడి పొడవుగా గడవలె ఉండే చెరకు (Saccharum officinarum).

కఱుము రూ.చూ. కనుము³. వి. ఒక రవికెకు సరిపడే నేత గుడ్డ.

కఱెము రూ.చూ. కన్నము. వి. 1. బండికాడికి రెండుపక్కలా ఉండే రంధ్రంలో దిగవేసే కొయ్య చీలలలో గాడిపుల్ల, కణం; 2. చెరుకు గానుగలో వేసిన చెరుకును నలిపే గుండ్రని ఇరుసు.

కఱెయించు అ.క్రి. కదలక కూర్చుండు.

కఱేర వి. బలవంతంగా ఆపడం.

కఱ్చగార్లు వి.బ.వ. కంచర్లు. E.I. 30.14. క్రీ.శ. 699.700.

కంటు¹ చూ. కను. వి. 1. పొందడం, భాగ్యాన్ని పొందడం. భార.ఆది. 4.62 ; 2. చూడటం. ఆం.భా. 1.58.

కంటబడు అ.క్రి. కనపడు. భాగ. 9, పు. 153.

కంటు² వి. 1. నాట్యబంధం. ఆం.భా. 1.130 ; 2. నాట్య భేదం.

కంటం చూ. కంట్లం. వి. పాత్రల అంచుకు కిందవుండే మెడ భాగం.

కంటకవుకోల చూ. కంటకము.

కంటకము వి. 1. విరుద్ధం, విపరీతం. భార.ఆరణ్య. 6.32 ; 2. ద్వేషం, విరోధం. నవనాథ. 4.266 పు. 22 పం ; 3. పరుషవాక్యం, విరుద్ధవచనం. మను. 3.84.

క. కంటక, కంట, కంటియ. ముల్లు, సూదిమొన లేదా సూది, పులకరించినపుడు రోమాదులు నిక్కపొడుచు కోడం. విసుగు లేదా బాధ కలిగించే వ్యక్తి, ఆటంకం, ప్రతిబంధకం, పాపం, అపాయం, గండం, ఉపద్రవం: తు. *కంటక.* అపాయం, ఉపద్రవం; త. *కంటకై.* క్రూరత్వం, కఠినత్వం; మ. *కంటకై.* ముల్లు, అపాయ కరమైన, అశుభమైన సమయం.

సం. కణ్టక-. శత్రువు, ఆటంకం, సూదితో పొడిచినట్లు కలిగేనొప్పి.

<సం. కణ్టక-. (అర్థవిపరి.)

కంటకవుకోల రూ. కంటవుకోల. వి. 1. అల్లుకట్టేటప్పుడు పడుగులో చివర దూర్చిన చువ్వ ; 2. అచ్చు కట్టేటప్పుడు అచ్చుపోగుల్లో అనిపెంబడి పోగులు చెదరకుండా పెట్టిన సన్నటి ఇనపచువ్వ. **కంటగించు** అ.క్రి. 1. నొచ్చుకొను. నిర్వ.రా. 9.79 ; 2. అసహ్యపడు, రోతపడు ; భాగ. 7.194 ; 3. కోపించు, అసహ్యపడు. శుక. 2.456. **కంటగింపు** వి. రోతపడటం, అసహ్యపడటం. చంద్రాంగ. 5.152. **కంటగిలు** రూ. కంటగిల్లు. అ.క్రి. నొచ్చు. పాండు. 5.8. **కంటగిల్లు** రూ.చూ. కంటగిలు. అ.క్రి. 1. నొచ్చు ; 2. ద్వేషంచూపు ; 3. కోపపడు.

కంటకి వి. వస్త్రాదులకు వేసేరంగుల్లో ఒకానొక రంగు. కవిక. 3.195.

త. కంటంకి, కంటకి. స్త్రీలు కట్టుకొనే ఒకరకమైన గళ్ళ బట్ట.

కంటకివస్త్రాలు వి. బ. వ. కంటకి రంగువేసిన వస్త్రం. సిం. ద్వా. 3.206.

కంటగించు చూ. కంటకము.

కంటగింపు చూ. కంటకము.

కంటగిలు చూ. కంటకము.

కంటగిల్లు చూ. కంటకము.

కంటడము వి. చెరుపు, ఆటంకం, విఘ్నం.

కంటవుకోల రూ.చూ. కంటకవుకోల. వి. 1. అల్లుకట్టేటప్పుడు పడుగులో చివరదూర్చిన చువ్వ ; 2. అచ్చుకట్టేటప్పుడు అచ్చుపోగుల్లో అనివెంబడి పోగులు చెదరకుండా పెట్టిన సన్నటి ఇనపచువ్వ.

కంటమేరవంచు స. క్రి. మట్టిపాత్రకు కుత్తిక ఏర్పడేటట్లు వేళ్ళతో పట్టు.

కంటంపట్టు స.క్రి. పాత్రకు అంచుఏర్పరచడానికి ముందు వేళ్ళతోను, బద్దలతోను కుత్తిక ఏర్పడేటట్లుపట్టు. వి. పాత్రలకు అంచు ఏర్పడటానికి పట్టేపట్టు.

కంటలము రూ.చూ. కంట్లము ; వి. 1. చిల్లరసరుకులుంచి ఎద్దు మొ॥ వాటిమీదవేసే సంచుల జత. హరి.పూ. 6.21 ; 2. దూదిమూట ; 3. తొమ్మిది మణుగుల బరువు.

కంటసము చూ. కంటు¹. వి. విరోధోక్తి, విప్రలాపం. ద్వి. హరిశ్చ. ఉ. 1694 ;

పో. చూ క. *కంటిసు.* తిన్నగాచేయు, దుఃఖంకలగ చేయు ; త. *కంటనమ్.* ఖండించటం, సాధించటం.

కంటసరము రూ.చూ. కంటసరి. వి. మెడలో ధరించే ఒకరకమైన నగ. చంపూ. రా. 3.23.

కంటసరి రూ. కంటసరము. వి. మెడలోధరించే ఒకనగ. పారి. 4.16.

సం. *కంఠసర-* ; ప్రా. *కంఠసర-* ;

త. *కంటసరమ్.* గొలుసు.

<ప్రా కంఠసర-.

కంటసరులు వి.బ.వ. ధాన్యవిశేషం.

కంటాణి రూ.చూ. కంతాణి. వి. కాగితాలు మొ॥ కుట్టుకోడానికి అనువుగా కర్రపిడి, గెడ్డంవున్న ఇనపఊచ.

కంటాము వి. అరవైనాలుగు వీసెలబరువు.

కంటాలము¹ రూ.చూ. కంట్లము. వి. 1. చిల్లరసరకులుంచి ఎద్దు మొ॥ వానిపై వేసే సంచులజత ; 2. దూదిమూట; 3. తొమ్మిది మణుగుల బరువు ; 4. ఇరవైమణుగుల బరువు.

కంటాలము² రూ.చూ. కంఠాణి. వి. కంటాణి.
కంటాళము రూ.చూ. కంట్లము. వి. నంచులజత.
కంటి రూ. కఱితి². వి. ఒకరకం చేప.
కంటికలక చూ. కను¹.
కంటికెఱవ్వలీల చూ. కను¹.
కంటికెక్కు చూ. కను¹.
కంటిచేవ చూ. కను¹.
కంటింజెన్సీ వి. జరగదగినది, అనిశ్చయం, దైవఘటన.
ఇం. *Contingency.* అనిశ్చితం.
ఇం. < Contingency.
కంటినొప్పి చూ. కను¹.
కంటిపావ చూ. కను¹.
కంటిపులి చూ. కను¹.
కంటిపువ్వు చూ. కను¹.
కంటిపుసి చూ. కను¹.
కంటిపొర చూ. కను¹.
కంటియ రూ.చూ. కంటె¹. వి. చక్రాకారమైన కంఠాభరణం.
కంటిలోనివెరము చూ. కను¹.
కంటివాలు చూ. కను¹.
కంటివింటివజీరు చూ. కను².
కంటివినికి చూ. కను¹.
కంటివిన్కరి చూ. కను¹.
కంటివిన్కి చూ. కను¹.
కంటీలు రూ.చూ. గంటీలు. వి. బ.వ. చెవులకు పెట్టుకొనే పోగులు. నిరంకు. 2.116.
త. కంటి. కంఠాభరణం.
కంటు¹ వి. 1. శత్రువు, పగవాడు. రం.రా. అరణ్య. 192, 3 పం ; 2. పగ, ద్వేషం, వైరం. రామా. 7 204.
సం. ఖండన. ఖండించడం.
త. కంటునమ్. ఖండించడం, సాధించడం.
కంటుపెట్టు స.క్రి. అసహ్యించు. కంటుపడు స.క్రి. పగపట్టు, మచ్చరించు, విరోధించు.
కంటు² వి. 1. రాతిస్తంభాలమీద అర్ధచంద్రాకారంగా చెక్కిన గుంట ; 2. రంధ్రం; 3. దూలాలఎదురుమోపు ; 4. ఏతవ మాను అతుకు.
కంటె¹ రూ. కంటియ. వి. 1. చక్రాకారంలో ఉన్న కంఠాభరణం, కొరవిశాసనం మహబూబ్‌నగర్‌జిల్లా క్రీ.శ. 892-922. ఆము. 6.6 ; 2. మంగళసూత్రం, కువ.చ. 4.49 ; 3. కందెనవేసేచోటు.
సం. కంఠికా. ఒకేతీగతో చేసినకంఠాభరణం, కంఠాభరణం ; ప్రా. కంఠిఆ. కంఠభూషణం, అ.మా. కంఠియా, కంఠక, కంఠికా. కంఠాభరణం ; హిం. కంఠీ. కంఠాభరణం.
క. కంఠి, కంటిగె, కంఠె ; తు. కంటి ; బ్రా. కండే.
<ప్రా. కంఠిఆ.
-కంటె² (న్). ప్రత్య. ద్రు. పంచమీవిభక్తిప్రత్యయం. భార. ఆది. 1.124.
త. కంటాల్. తప్ప.
< - కు + అంటె.
కంటెగోరు వి. 1. మిద్దెపైఅంచులదగ్గర, బట్టీమనలపక్క కట్టే పల్చని మట్టిగోడ ; 2. మెట్లపక్కన కట్టేపల్చని పొట్టిగోడ.
కంటెదూలము వి. బావిమీదిఅడ్డపట్టె, అడ్డుగమ్మకంటెబారు.
కంటెపునజ్జ వి. పొడుగుకంకులువేసేసజ్జపైరు, కండసజ్జ.
కంటెబారు వి. కంటెదూలం.
కంటెబొట్టు చూ. కంటె¹. వి. 1. తాళిబొట్టు, పుస్తె ; 2. కంఠాభరణం, మెడలో వేసుకొనే ఒకరకమైన నగ.
కంఠెబొట్టువేయు స.క్రి. కంటెబొట్టుకట్టు. పుస్తెకట్టు, పెళ్ళాడు.
కంటెమ్రాను వి. కంటెదూలం.
కంటైనర్లు వి. బ. వ. ప్రత్యేకవస్తువులను ఉంచడానికి ఉద్దేశించిన పాత్ర, పెట్టె.
ఇం. *Container.* పాత్ర.
<ఇం. Container + - లు.
కంటోన్‌మెంట్ వి. సైన్యం ఉండేచోటు.
ఇం. *Contonment.* సైనికులశిబిరం.
<ఇం. Contonment.
కంట్రాక్టరు వి. ఒప్పందం చేసుకొన్నవాడు, గుత్తకాడు.
ఇం. *Contractor.* ఒప్పందం చేసుకొన్నవాడు.
<ఇం. Contractor.
కంట్రాక్టు వి. ఒడంబడిక.
ఇం. *Contract.* ఒడంబడిక.
<ఇం. Contract.
కంట్రాక్టుబొగ్గు వి. నేలబొగ్గు.
<ఇం. Contract + బొగ్గు.
కంట్రోలు వి. 1. ఇష్టానుసారంగా కాకుండా అధికార్లు నిర్ణయించిన వెలకు సరకులు అమ్మేటట్లు చేయడం ; 2. స్వాధీనం, వశం ; 3. ఆపు, అదుపు, హద్దు, ఖాయిదా.
ఇం. *Control.* అధికారం, స్వాధీనం, అదుపు, వశం ఏలు, అణచు, కట్టుబాటులో ఉంచు.
<ఇం. Control.
కంట్రోలుధర వి. అదుపులో ఉంచిన ధర. <ఇం. Control + ధర.
కంట్లం వి. పాత్రల అంచుకింద ఉండే మెడభాగం.
కంట్లపుఎద్దు చూ. కంట్లము.
కంట్లపునూనె వి. గానుగలోనుండి అప్పుడే తీసిన నూనె.
కంట్లము రూ. కంటలము, కంటాలము¹, కంటాళము, కంట్లాము. వి. 1. చిల్లరసరకులుంచి ఎద్దు మొ॥ వానిమీద వేసిన బుట్టలు మొ॥ వాటి జత. చెన్నబసవ. 3.33 ; 2. తొమ్మిది మణుగుల బరువు.
మహా. కంఠాళీ. మధ్యలో మూతిఉన్నసంచి ; క. కంటులె, కంఠాళ, కంటాళె, కంట్లె. జంతువుమీద వేసిన సంచులజత ; త. కంటాళ. ప్రయాణంసంచి.
కంట్లపుఎద్దు వి. కాడికట్టిన ఎద్దు. కంట్లముకట్టు స.క్రి. మూతికి ఉగ్గంలాగ కట్టు. కంట్లముపడు అ.క్రి. ఉరిపడు, బాధకల్గు.
కంట్లాము రూ.చూ. కంట్లము. వి. 1. జంతువులమీద వేసే

నంచుల జత ; **2.** దూదిమూట ; **3.** తొమ్మిది మణు గుల బరువు.

కంట్లెపీట వి. ఇనప (చేయిపట్టా) రేకులు అల్లిన చిన్న నాలుగు కోళ్ల పీట.

కంఠసరి వి. మెడలో ధరించే ఒక రకమైన నగ.శృం.నై. 6.44.

నం. కణ్ఠసర-. మెడలో ధరించే నగ.

<నం. కణ్ఠసర-.

కంఠాణి రూ. కంటాణి, కంటాలము[2]. వి. కంటాణి.

కంఠీరాయవరహా వి. ఒక నాణెం. 2/92 లేదా 2/81 రూపాయ లకు సమానం.

క. *కంఠీరవరాయనవరహ*. పది బంగారు నాణాలు (ఒక బంగారం నాణెం వెల 4¾ అణాలు) ; *కంఠీరవరా యనహన*. ఒక బంగారం నాణెం ; *కంఠీరవరాయన హొన్ను*. కంఠీరవరాయన వరహాలో నగం.

కండ[1] వి. **1.** మాంసం, మాంసం ముక్క, ముతుకూరు కడప జిల్లా క్రీ.శ. 800, భార.భీష్మ. 3.284 ; **2.** గుంజు. మను. 4.60.

క. *కండి*. మాంసం, కండ ; *కండవిడు*. కండ రాలను పెంచడం, బలాన్ని చేకూర్చుకోవడం ; కొడ. *కాండ*. మాంసం కండ ; త. *కంటుం*. ముక్క ; మ. *కండ*. తామరలాంటి దుంపవేళ్ళు, అరటి కొమ్మలు, రెమ్మలు పెరిగే కాండం ; కొంద. *కంట్ పాట్*. జంతువు యొక్క తొడవెనక భాగంలోని కండ ; *కంట్ కల్*. కాలిపిక్క.

కండకమ్మలు వి.బ.వ. దుర్మాంసం పెరిగిన కండ్లు. **కండ కాయ** వి. వంకాయ మొ. కండకాయలు, మృదుఫలాలు. **కండకావరము** వి. కొవ్వు, గర్వం. వేమన. 3.147. **కండ క్రొవ్వు** వి. గర్వం. జైమినీ. భా. 1.45. **కండగరువము** వి. గర్వం, మను. 4.34. **కండచీమ** వి. నల్లని పెద్ద చీమ. **కండచుక్క** వి. కడుపులో కుడివక్క నల్లగా ఉండే మాంస విశేషం, కాలఖండం. ఆం.భా. 2.133. **కండపట్టు** రూ. కండపెట్టు. అ.క్రి. బలియు. రూ. **కండపెట్టు** రూ.చూ. కండపట్టు. అ.క్రి. కండపట్టు. **కండపొదుగు** వి. పాలులేని పొదుగు. **కండపెముక్క** వి. నల్లగుండె.

కండ[2] రూ. కండము. వి. **1.** ఖండం, తునక. భార.ద్రోణ. 3.158 ; **2.** కలకండం ; పటికబెల్లం, కండచక్కెర. జైమినీ భా. 8.204.

నం. *ఖండ*-. పటికబెల్లం, ఒకరకం పంచదార ; ప్రా. *ఖండ*. ముక్క, భాగం, చీనీ, పంచదార ; మహా. *ఖండ*. కండచక్కెర ; *ఖండా*. ముక్క, తునియ, భాగం ; అ.మా. *ఖండ*. పంచదార, ముక్క, భాగం ; పా. *ఖండ*. విరిగిన ముక్క, చిన్నభాగం ; నే. *ఖండ*. భాగం, ముక్క, మూక, జిల్లా ; హిం. *ఖండ్*. భాగం, ముక్క, విభాగం.

క. *కండ*, *కండా*, *కండసక్కెర*. ఖండచక్కర ; త. *కంటుం*. ముక్క, బెల్లం, ఒక రకమైన చక్కెర ; మ. *కండం*. ముక్క, భాగం, గుడ్డముక్క, వస్త్రఖండం, భూభాగం ; మాల్తో. *కండ*. ముక్క, భాగం.

<ప్రా. ఖండ-.

కండచక్కెర వి. పటికబెల్లం. కృ.శకు. 3.48. **కండ చక్కెర దిండి** వి. చిలక. ఆం.భా. 1.45. **కండతుండ ములు** వి.బ.వ. ముక్కముక్కలు. జైమినీ. భా. 8.94. **కండదూలం** రూ.చూ. గండదూలం. వి. దూలానికి సమాం తరంగా గుజ్జుల మీదవేసే చిన్న దూలం.

కండ[3] వి. **1.** రాతిగదిలోని ఇరవైరెండోపొర ; **2.** ఇసక ఉన్న పొర.

కండక్టరు వి. నడిపించేవాడు, దారి చూపేవాడు.

ఇం. *Conductor*. నిర్వాహకుడు.

<ఇం. Conductor.

కండపురాయి రూ.చూ. ఖండపురాయి. వి. నాలుగైదు నెంబర్లు గల పొలాలకు కలిపి హద్దుగా ప్రభుత్వంవారు పాతిన రాయి.

కండమట్టి వి. కుండలు చేయడానికి ప్రశస్తమైన జిగురుమట్టి.

కండము రూ.చూ. కండ[2]. వి. కలకండం, శర్కరాభేదం.

కండవడము రూ. గండవడము. వి. యవనిక, తెర. కు.సం. 4.415.

నం. *కండపట*-. పైగుడారం, గుడారం చుట్టూ ఉండే తెర ; ప్రా. *కండవడ*, *కండపడ*. యవనిక.

క. *కండపట*, *కండపడ*. యవనిక, తెర, గుడారం చుట్టూ ఉండే తెర, పై గుడారం.

<ప్రా. కండవడ-.

కండవాక్ర్ర వి. అడ్డంగా దూలాలమీద వేసే కర్ర.

కండవారాయి రూ.చూ. ఖండపురాయి. వి. పొలాలకు ప్రభుత్వం వారు పాతిన రాయి.

కండవజ్జ రూ.చూ. కండెనజ్జ. వి. పొడుగు కంకులు వేసే సజ్జ పైరు.

కండి[1] వి. రాతితో కట్టిన ఆర్చికి మధ్యభాగంలో బలంకోసం బిగించిన పెద్ద రాయి.

కండి[2] వి. గోడలు కట్టేటప్పుడు వాడే రాతిముక్క.

నం. *ఖండ*-.

కండిక రూ.చూ. గండ్రిక. వి. ఖండ్రిక. భూభాగం.

నం. *ఖండికా*. ముక్క.

<నం. ఖండికా.

కండిగల వి. వంటచెరకుగా ఉపయోగపడే ఒక చిన్న చెట్టు. (Kandelia rheedii)

కండియ రూ. కండె, గండె[3]. వి. **1.** ఊచకి చుట్టిన నూలి చుట్ట. పార్వ. 3.44 ; **2.** పేనిన నూలిచుట్ట ; **3.** జొన్న మొ॥ వాటికంకి ; **4.** కండెం.

క. *కండికె*, *కండు*. చిన్నపల్లకు చుట్టి మగ్గానికి పెట్టే దారం బంతి ; త. *కంటు*. దారపుండ, దారంబంతి ; తె. *కొడై*. పేముదారం.

నం. ఖండికా. ముక్క, భాగం ; ప్రా. *ఖండియా*. చిన్న భాగం, ముక్క ; పా. *ఖండికా*. విరిగినముక్క, కర్ర.

<ప్రా. ఖండియా.

కండిల్చిప్ప రూ.చూ. కండెలుచిప్ప. వి. సాలెవాడు కండెలు వేసుకొనే మట్టిచిప్ప.

కండిగచేవ వి. ఒకరకం చేవ.

కందు వి. 1. కందువు ; 2. కోట ; 3. ఖడ్గము ; 4. అలజడి ; 5. ఇడుమ ; 6. కస్తి.

కందుకము వి. కందుకం. క్రీడా. 82, వాల్మీ. 3.182.

సం. *కందుక-*. క్రబంతి, ఆడుకునే బెండు ; మహా. *కందుఅ, కందుగ.* బంతి ; మరా. *కందుక్.* ఆడుకునే బంతి.

< సం. కందుక-.

కందుబయిచేప వి. సిరా ఆరటానికి చల్లే ఒక రకమైన ఇసకను తయారుచేయడానికి ఎముక ఉపయోగపడే ఒక జాతి చేప.

కందుబయిపేయిక వి. ఒకరకం చేపఎముక.

కందువ రూ.చూ. కందువా. వి. 1. ఉత్తరీయం. పైన వేసుకునే బట్ట ; 2. అడ్డదూలం.

కందువా రూ. కందువ, ఖండువా. వి. 1. ఉత్తరీయం, పైన వేసుకునే బట్ట. బహుళా. 4.174 ; 2. అడ్డదూలం.

సం. *ఖండ-.* ముక్క, భాగం ; దేశీ. *ఖండుఅ.* మహా. *కండ.* గుడ్డతో కప్పబడ్డ పట్టుదారం, మెడలోగాని మణికట్టుకుగాని వేసుకొనే గుండ్రని పెండినగ ; పర్జీ. *గండె.* బట్ట.

కొలా. *ఖండవ.* వస్త్రం. *కండవా.* పంచె, బట్ట ; నా. *ఖండ, ఖండవ.* బట్ట ; ఒల్లా. *గరండ.* బట్ట.

కందువాదూలము వి. అడ్డదూలం.

కండె రూ.చూ. కండియ, వి. 1. సామువల్ల గట్టిపడి కండెలాగ పుష్టిగాఉన్న భుజాదుల మాంస ఖండం, కండెం. పరమ. వి. 3.48 ; 2. ఊచకు చుట్టిన నూలుచుట్ట. శుక. 2.423 ; 3. పేనిన నూలిచుట్ట ; 4. జొన్న మొదలగువాని కండె ; 5. బంగారు జరీ.

కండెఆట వి. నేత నేసేటప్పుడు అమర్చిన నాడె కుడి ఎడమలకు వస్తూపోతూ ఉండటం. **కండెకోక** వి. మేలైన నూలుచీర, పట్టుచీర. పార్వ. 6.113. **కండెగొల** వి. నాల్గు హస్తాల కొలబద్ద. < కండె + కొల(త). **కండెచుట్టు** స.క్రి. వల్లకు దారం చుట్టు. **కండెచెక్కు** స.క్రి. నాడెముల్లుకు పేకదారం కండెగుచ్చు. **కండెచేప** వి. ఒకరకం చేప. **కండెతెగులు** వి. కొన్ని జాతుల తృణధాన్యాల ఎన్నులకు పట్టే ఒకరకం తెగులు. **కండెపాటు** స.క్రి, నాడె ముల్లుకు పేకదారం కండెగుచ్చు. **కండెనూలు** వి. నేతలో అద్దానికి వాడే నూలు. **కండెబద్ద** వి. 1. చూరుమట్టం సరిచూసి బాగుచేయడానికి వాడే సన్నటి బద్ద ; 2. పొడుగ్గా సన్నగా ఉండే కొయ్యటాపి. **కండెబొందు** వి. పేకకు వాడే నూలుచిలప. **కండెబోటు** వి. 1. రాట్నమీద జొన్నదంటు ముక్కకు చుట్టిన చిన్న నూలుకండె ; 2. నిండు కండెలో కొంతదారం ఉపయోగించుకోగా మిగిలిన కండె. **కండెముల్లు** నాడెలో పేకదారం కండెగుచ్చే ఇనపవల్ల. **కండెలగుండ** వి. నూలు కండెలు వేసుకునే ఒక రకం మట్టిపాత్ర, **కండెలదిబ్బ** వి. నూలురట్నా తిరగటానికి వీలుగా వంపుతిరిగిన ఇనపచువ్వ దిగగొట్టిన కొయ్యమొద్దు. **కండెలపడిగం** వి. పేకదారం కండెలు వేసుకునే మట్టిచిప్ప. **కండెలరాటి** వి. కండెలు చుట్టేటప్పుడు చిలప తగిలించే రాటి. **కండెలరాట్నం** వి. పేకకు ఉపయోగించే కండెలు చుట్టేరాట్నం. **కండెలుచిప్ప** రూ. కండిల్చిప్ప. వి. పేకదారం కండెలు వేసుకోనే మట్టిచిప్ప. **కండెవాము** వి. కండెకు కండె పూర్తిగా నేసిన జంపఖానా. **కండెవీడు** వి. పేకకు వాడే నూలుచుట్ట.

కండెం రూ. గండెం. వి. ఎత్తునుగాని లోతునుగాని చెప్పే పరిమాణం, రెండుగజాల కొలత.

కండెతుండములు రూ.చూ. కండతుండములు. వి.బ.వ. ముక్కముక్కలు. రాజవి. 3.64.

కండెన్సరు వి. ఘనీభవింపజేసే యంత్రం.

ఇం. *Condenser.* ఘనీభవింపజేసేది.

< ఇం. Condenser.

కండెపురాయి రూ.చూ. ఖండపురాయి, వి. పొలాలకు ప్రభుత్వంవారు పాతిన శిలావిశేషం.

కండెము వి. వ్యాయామంతో గట్టిపడి, కండెలా పుష్టిగా ఉన్న భుజాల్లోని మాంసం ముక్క. విజయ. 1.109.

కండెరాయచ్చు వి. కారనరాయి చేసే అచ్చు.

కండెరాయి వి. నల్లని ఇనపఖనిజంతో కలిపిన క్వార్ట్జ్‌రాయి (Magnetic ironove).

కండెలమండికి రూ. కండ్లెమండికి. వి. నేతపనివారు కండెలు వేసుకోడానికి వాడే వెదల్పు మూతిగల గుండ్రని మట్టి పాత్ర.

కండెవట్టు(-వట్టు) చూ. కండె. అ.క్రి. నొప్పి కలుగు, లాగు.

కండెవులుదు వి. కందవెట్టు, ముళ్ళుండే కాండం గలిగిన ఒక చెట్టు (Mallotus repandus).

కండెసజ్జ రూ. కండసజ్జ. పొడుగు కంకెలువేసే సజ్జపైరు.

కండ్ర[1] వి. ఉలంగవం, పెద్ద నల్లచీమ.

కండ్ర[2] వి. కసరు, కరుడు.

క. కఱు, కఱ, కఱువు. దూడ, పెయ్య; కండ, చిన్నబిడ్డ; కందు; దూడ, పెయ్య, తల్లి చెట్టుచుట్టూఉన్న చిన్న అరటిపిలకలు; కంతి, కంది, కందు. దూడను ఈనిన ఆవు; తు. కంజి. దూడ, పెయ్య; త. కన్రు. దూడ, పిల్లగుర్రం, చిన్నచెట్టు (లేత) మొక్క అంటు; కఱ్ఱ-అ.- దూడను కలిగిన ఆవు; మ. కన్ను (క్రు). చిన్న పశువు, తల్లి చెట్టును అంటిపెట్టుకొని చుట్టూ ఉన్న అరటి పిలకలు; కఱ్ఱ. బాలుడు, పెయ్య; కణ్ణు. పెయ్య, దూడ; కఱ్ఱు. బాలుడు, పెయ్య, దూడ; కొ. కొఱ్. సంవత్సరం లోపు గేదెపెయ్య; పర్జీ. కర్. (కర్కుల్) (లేత) మొక్క అంట్లు; గ. క్ర్ర్. కను; కుఱు. ఖద్ద్. బిడ్డ, లేత మొక్క లేక పిల్లజంతువు; ఖద్దస్. కొడుకు, బాలుడు; ఖద్దర్. బిడ్డలు; ఖడా. చిన్నబిడ్డ, చిన్న జంతువు, చిన్న; ఖన్జ్. ఉత్పత్తిచేయు, పండునుమోయు; ఖన్జ్పా. ఫలితం. పర్యవసానం; ఖనింగ్. జన్మనిచ్చు; ఖన్; మాల్తో. గూదె. కొడుకు.

< మూ.ద్రా. *కన్-.

కృద్రూపం. *కన్-ఠ్. < *కన్-ఠ్-.

కనిపెంచువయసు వి. సంతానాన్ని కనటానికి తగిన వయసు. దశా. 6.45. కనుబడి[2] వి. 1. ఉత్పత్తి; 2. అంచనా; 3. రాబడి.

కనుక రూ.చూ. కన్క. అవ్య. ద్రు. 1. సుమీ. విప్ర. 3.77; 2. కావున, కాబట్టి. విప్ర. 4.87; 3. వాక్యాలంకారంగా ప్రయుక్తం. ఉ.రా. 8.86.

కనుకని రూ. కన్కని. వి. 1. వెరపు, భయం. భార. అరణ్య. 3.231; 2. తీవ్రత, అభినివేశం, పట్టుదల. బసవ. 7.570; 3. తత్తరపాటు. కళా. 7.158; 4. జాగరూకత.

కనుకూలి వి. ధాన్యరూపమైన కూలి.

కనుగప్పరగాడు వి. గబ్బిలం.

కనుగుపోతు వి. తోకలేని నెమలి.

కనుగు[1] వి. ఒక దినుసు చేప.

కనుగుడేప వి. మత్స్య విశేషం.

కనుగు[2] వి. రవికెల గుడ్డ, కణం.

కనుపపులు చూ. కనుము[1].

కనుపపూలు చూ. కనుము[1].

కనుపాలవిత్తులు వి.బ.వ. ఉలవలు.

కనుపిరికి విణ. కొత్తదానిని చూచినపుడెల్ల బెదిరే గుణంగల.

కనుపు రూ. కన్పు, గనుపు, కణుపు. వి. వెదురు, చెరకు మొ॥ వాటిలో అక్కడక్కడ ఏర్పడి ఉండే గ్రంథి, పర్వం, గంటు, కన్ను. దశా. 10.99.

క. గణికె, గణలు. ముడి; కణ్. వెల్లుమొక్క కణుపు; తు. కారకణ్ణు. కాలియొక్క చీలమండ; త. కణ్. వెదురు కణుపు; కణు. వెదురు కణుపు, వెన్నెముక యొక్క కణుపు, వేలి కణుపు; మ. కన్. కను, కన్ను, కన్ను, చెరకు కణుపు; కో. కన్. వెదురు కణుపు; తొ. కొన్. వెదురు కణుపు, చెరకు కణుపు; కుఱు. ఖన్న్. వెదురు లేక చెరకు పిలకను నరికిన తర్వాత ఏర్పడిన ప్రదేశం.

< మూ.ద్రా. *కణ్-.

కనుపుకొట్టు రూ.చూ. కనుపుగొట్టు. స.క్రి. 1. ముక్కలు చేయు; 2. పోగొట్టు; 3. చిందర వందరచేయు; 4. చంపు, ఖండించు; 5. క్షోభపెట్టు. కనుపుగొట్టు రూ. కనుపుకొట్టు, కన్పుగొట్టు. స.క్రి. 1. చంపు. భార. భీష్మ. 3.248; 2. క్షోభపెట్టు. భార. ద్రోణ. 3.159; 3. పోగొట్టు. నశింపచేయు. ఉద్భటా. 1.8; 4. ఖండించు, సంహరించు; 5. చిందరవందర చేయు. కనుపులగుండ్లు రూ. కన్పులగుండ్లు. వి.బ.వ. మణిమయమైన హస్త భూషణం. శుక. 1.176. కనుపులవిలుకాఁడు రూ. కనుపులవిల్కాఁడు, కన్పులవిలుకాఁడు, కన్పులవిల్కాఁడు. వి. మన్మథుడు. వ్యు. చెరకుగడ విల్లుగా కలవాడు. రాజవి. 4.22. కనుపులవిలుతుఁడు రూ. కనుపులవిల్తుఁడు, కన్పుల విలుతుఁడు, కన్పులవిల్తుఁడు. వి. మన్మథుడు. వ్యు. చెరకుగడ విల్లుగా కలవాడు. కనుపులవిల్కాఁడు రూ.చూ. కనుపుల విలుకాఁడు. వి. మన్మథుడు. కనుపులవిల్తుఁడు రూ.చూ. కనుపులవిలుతుడు. వి. మన్మథుడు.

కనుపుచెట్టు వి. రాతినేలల్లో పెరిగే ఒక పెద్దచెట్టు (Bosbella serrata).

కనుబిరిరి వి. సన్నకొమ్మలు కలిగి నూగు ఉండే ఒక చెట్టు (Casearia Wyna adensia).

కనుమ[1] రూ. కనమ[1]. వి. 1. కొండ కోనల నడిమి తోవ. ఆము. 3.27; 2. సందుతోవ, బిలం, కన్నం, కవిక. 4.120; 3. కాంతారం. చంద్రాంగ. 2.84.

క. కణమె, కణవె, కణిమె, కణివె. రెండు కొండల నడిమి సందు; తు. కణిమె. అపవిత్రం చేయు, పోవు; త. కణవాయ్. కొండతోవ, మిక్కిలి పొడవు లోతుగల లోయ; కొండ. కణువెన్. కూర్గు ప్రాంతానికి తూర్పు దిక్కుగా ఉన్న సమతల ప్రదేశం.

కనుమ[2] రూ.చూ. కనుము[2]. వి. సంక్రాంతి పండగ, కనప్పండుగ.

కనుమరి రూ. కన్మరి, కమార, కమ్మర, కమ్మరి, కరమల,

వి. కమ్మరి, ఇనప పనివాడు. అయస్కారుడు. కు.సం. 2.80, బసవ. 4.66.

సం. *కర్మార*-. కమ్మరవాడు ; ప్రా.పా. *కమ్మార*.- ; ఒ. *కమార* ; మరా. *కమార్*.

< ప్రా. కమ్మార.

కనుమారి వి. 1. పర్వతసానువు. భార. శాంతి. 1.307, ఉ.హరి. 4.56 ; 2. కొండ శిఖరం మీది సమతల ప్రదేశం. ప్రబోధ. 2.411.

కనుమారి(బడు అ.క్రి. కొండపై నుంచి పడు.

కనుము[1] వి. 1. రెల్లు. శివరా. 1.61 ; 2. కదంబ వృక్షం.

కనువపులు రూ. కనవపూలు, కనుపపూలు. వి. రెల్లు గడ్డి. మను. 2.9. **కనువపూలు** రూ.చూ. కనుపపులు. వి. రెల్లుగడ్డి.

కనుము[2] రూ. కనుమ[2]. వి. 1. మకర సంక్రమణం ; 2. శవదహనం, గ్రామదహనం, శక్త్యుత్సవం చేసిన రోజు తరవాతి రోజు ; 3. సంక్రాంతి వెళ్ళిన మరురోజు.

కనుము[3] రూ.చూ. కణుము. వి. ఒక రవికెకు సరిపడే నేత గుడ్డ.

కనువలి వి. సంకోచం. కు.సం. 8.135.

కనువు రూ.చూ. కలువు[1]. స.క్రి. కలువు.

కనెం రూ.చూ. కన్నము. వి. బండి కాడి చివర చిరత వెయ్యడానికి చేసిన బెజ్జం.

కనెక్షను వి. కూడిక, చేరిక.

ఇం. *Connection*. కూడిక, సంబంధం.

< ఇం. Connection.

కనెంబొమ్మలు వి.బ.వ. కనుమ పండుగప్పుడు బ్రాహ్మణులు తీసుకుపోయే మట్టి బొమ్మలు.

కనేలురాయి రూ. కనిలురాయి. వి. గోడలు కట్టేటప్పుడు చిన్న ఇటికల్ని రాళ్ళమధ్య ఉంచి సందులు తప్పించి మూలల్లో బలంకోసం ఉంచే పొడుగాటి పెద్దరాయి.

కనోజా వి. కన్యాకుబ్జ దేశంలోని భాష.

కనోజి వి. కన్యాకుబ్జ నివాసి.

హిం. *కనౌజియా*. కన్నౌజ్ దేశవాసి ; ఉ. *కనౌజీ*.

< ఉ. కనౌజీ.

కన్క రూ. కనుక. అవ్య. ద్రు. 1. అవధారణార్థకం. భాగ. 10 ఉ. 212 ; 2. కాబట్టి.

కన్కని రూ.చూ. కనుకని. వి. భయహేతువు. కవిక. 3.229.

కన్గడ చూ. కను[1].

కన్గంటి చూ. కను[1].

కన్గను చూ. కను[1].

కన్గలుగు చూ. కను[1].

కన్గల్లు చూ. కను[1].

కన్గవ చూ. కను[1].

కన్గిలుపు చూ. కను[1].

కన్గిలుపు చూ. కను[1].

కన్గీటు చూ. కను[1].

కన్గొవ చూ. కను[1].

కన్గొను చూ. కను[1].

కన్గొలికి చూ. కను[1].

కన్గొల్పు చూ. కను[1].

కంత[1] రూ.చూ. క్రంత[3]. వి. 1. చిల్లి, రంధ్రం. వేమన. 1.287 ; 2. సందు. సింహ.శ. 66 ; 3. పొట్టు బట్టీలోని గాలిపోయే రంధ్రం.

కంతరిప వి. పెద్ద అరిసె, పెద్ద నిప్పటి.

< కంత[1] + అరిస.

కంత[2] రూ.చూ. కఱత. వి. కణత, కన్ను పక్క భాగం.

కంత[3] రూ.చూ. క్రంత[1]. వి. 1. పెళ్ళిలో ఉప్పు, పప్పు, బియ్యం పెట్టెలో పెట్టి పెళ్ళివారి కిచ్చింది ; 2. పెళ్ళికొడుకు వారు పెళ్ళికూతురికి తీసుకొనిపోయే ప్రధాన ద్రవ్యం.

కంత[4] రూ.చూ. క్రంత[2]. వి. రచ్చ, సభ.

కంతపాల వి. సీమ చిత్ర మూలపు చెట్టు, దడుల్లోనూ, తోటల్లోనూ పెంచబడే ఎర్రని పూలు పూసే ఒక మొక్క (Pendianthus trithymaloideo).

కంతము వి. హాయిగా ఉండేది, సుఖంగా ఉండేది.

కంతరిగడ్డి వి. పశుగ్రాసంగా ఉపయోగపడే ఒక రకం గడ్డి (Chorisirb completa).

కంతలుగట్టు (-కట్టు) చూ. గంత. స.క్రి. మరుగుపరచు.

కంతి రూ. కణితి, గంత. వి. 1. బొప్పి, బొడిపి. ద్వి. హరిశ్చ. 1503 పం. ; 2. గడ్డలా పుట్టే రోగ విశేషం, కణితి, చెన్న బసవ. 229, ఆం.భా. 2.74 ; 3. దద్దురు.

సం. *గ్రంథి*-. ముడి, గెల లేదా గుత్తి ; ప్రా. *గణ్ఠి*, *గంథి* ; అ.మా. *గణ్ఠి*. ముడి, కట్టు ; హిం. *గ్రంథి*, *గాంఠ్*. కణితిలా పెరగడం ; మరా. *కందం*. గడ్డ, దుంప.

< ప్రా. గంధి-.

కంతిరి రూ.చూ. కంత్రి. వి. సంకరుడు, మిశ్రజాతివాడు.

కంతిరీఁగ రూ.చూ. కందురీఁగ. వి. తేనెటీగ, మధుపం.

కంతు వి. హద్దు, గడువు, నిర్ణీతకాలం.

క. *కంత*, *కంతు*. డబ్బు చెల్లించడానికి చేసుకొన్న ఒడంబడిక ; తు. *కంతు* ; మ. *కందాయం*. నాలుగు నెలల కాలం, పన్నులు చెల్లించే కాలం.

< క. కంతు.

కంత్రాటు వి. పనిచేయడానికి ఒప్పందం.

పో. *కంత్రాతు*. ఒడంబడిక, ఒప్పందం ; స్పా. *కంత్రాతా*. ఒడంబడిక, ఒప్పందం ; ఫ్రె. *కాంత్రా* ; ఇం. *Contract*.

< పో. కంత్రాతు.

కంత్రి రూ. కంతిరి, కంత్రీ. వి. సంకరం, సంకీర్ణం.

కంత్రీ రూ.చూ. కంత్రి. వి. 1. మోసం ; 2. నకలు ; 3. బజారు రకం ; 4. బలహీనమైనది ; 5. సంకరం.

కంత్రీవాడు వి. సంకరుడు, నీచుడు.

కంద వి. 1. కందమొక్క, సూరణం. నీలా. 2.57 ; 2. కంద దుంప, సింహ.శ. 59 ; 3. చిలగడ దుంప, రత్నపురి గడ్డ.

సం. *కంద*-. కంద దుంప ; మహా. *కంద*. కంద దుంప ; పా. *కంద*-. ముల్లంగి దుంపలాంటి దుంప ;

హిం. కంద్. కంద ; మరా. కంద. వేరు, దుంప.

క. కందగడ్డ. గడ్డ, వాపు, ముడి, కణుపు ; త. కంతం. తినడానికి వీలైన దుంప.

<సం. కంద-.

కందగడ్డ వి. కందదుంప. కందమూలము వి. చిలగడ దుంప, గెనుసుగడ్డ.<సం. కందమూల-. దుంప మొదలు (అర్థవిపరి.).

కందకము వి. 1. అగడ్త. పరిఖ ; 2. పొలంలో నీటిని బయటకి పోయేట్లు చేయడానికి తీసిన కాలవ ; 3. నేలలో కట్టిన ధాన్యం కొట్టు.

సం. కంద-, కందక-. దుంప, ముడి ; హిం. కందర్. అగడ్త.

క. కందక. అగడ్త ; తు. కందక. కందక, అగడ్త ; కొండ. కంద. పెళ్ళిళ్ళప్పుడు మంటవేసే అగడ్త ; కుయి. కంద. మంటవేసుకొనే చిన్న అగడ్త ; మాల్తో. కంధి. గోయి.

<సం. కందక- (అర్థవిపరి.).

కందగంగ వి. అందంగా పూలు పూసే ఒక చెట్టు (Hibiscus collinus).

కందగోగు వి. బంగారు రంగు గల పచ్చని పూలు పూసే చెట్టు. పత్తి దూదివంటి దూది నిచ్చే ఒక రకం చెట్టు (cochlospermum gossypicem).

కందంగి వి. అలంకారార్థం పెంచబడే ఒక మొక్క (Barringtonia racemosa).

కందచార రూ.చూ. కందాచారము. వి. దండు సంబంధమైన లెక్కలు రాయటం.

కందచారము రూ.చూ. కందాచారము. వి. 1. కట్టుబడివాళ్లు ; 2. సైన్య సంబంధమైన లెక్కలు రాయటం.

కందడిక వి. రూ.చూ. కందాడిక. కంబళి, గొంగళి, బొంత.

కందణము రూ.చూ. కందనము. వి. 1. గుండెకాయ ; 2. సొరంగం కొట్టు ; 3. మల్లుర ముప్పైరెండు విన్నాణాల్లో ఒకటి.

కందనం రూ.చూ. కందనము. వి. ధాన్యం దాచటానికి ఉపయోగించే పెద్ద మట్టి పాత్ర.

కందనకాయ చూ. కందనము.

కందనక్కెర వి. ఊరనక్కెర. ఉత్తర సర్కారుల్లోనూ, విశాఖ గోదావరీ మండలాల్లోనూ, రాతినేలల్లోనూ పెరిగే ఒక ముళ్ల పొద (Ximenia americana).

కందనగాయ చూ. కందనము.

కందనము రూ. కందణము, కందనం. వి. 1. మల్లబంధ విశేషం, మల్లుర ముప్పైరెండు విన్నాణాల్లో ఒకటి. హంస. 1.206 ; ఆం.భా. 2.209 ; 2. గుండెకాయ ; 3. సొరంగం కొట్టు.

కందనకాయ రూ. కందనగాయ. వి. గుండెకాయ. ఎద. ఆము. 4.23. కందనగాయ రూ.చూ. కందనకాయ. వి. గుండెకాయ.

కందపట్టెలు వి.బ.వ. తలుపు వెనక అడ్డంగా వేసిన కర్ర ముక్కలు.

కందపెట్టె వి. పెళ్ళిలో పెళ్ళికొడుకు వెంట మోసుకొని పోయే ఒక రకం పెట్టె (ఇందులో ఒక కందగడ్డ ఉంచుతారు, ఈ కందలాగ సంసారం పెరగాలని శుభాకాంక్షలు తెలిపే పొంగెం).

కందము[1] వి. పశువుల మూపురం. భార. విరా. 5.69.

సం. స్కంధ-, స్కంధస్. మూపురం, వీపు పైభాగం ; ప్రా. ఖంధ ; అ.మా. ఖంద. భుజం, మూపు ; పా. ఖంధ-. స్థూలత (ఏనుగు), శరీరం యొక్క స్థూలత్వం, భుజం వెనుకభాగం.

<ప్రా. ఖంధ -.

కందము[2] వి. మాత్రాబద్ధమైన పద్యవిశేషం, జాతుల్లో ఒకటి. కవిక. 10.

సం. స్కంధక-. ఒకరకమైన ఛందస్సు ; స్కందక-. ఒకరకమైన ఆర్యా ఛందస్సు ; స్కంధ-. ఆర్యా ఛందస్సులోని పద్యం ; ప్రా. ఖంద. ఛందస్సు ; హిం. ఆనంద కంద్. ఒకవిధమైన ఛందస్సు.

క. కంద. ఒకరకమైన ఛందం.

<ప్రా. ఖంద -

కందబాణ చూ. కందు[1].

కందమ్మ వి. పొత్తుల్లోని శిశువు.

కందరిక రూ.చూ. కందరికము. వి. 1. ఎద్దుమూపుమీద వేసే గంత ; 2. ఆస్తరణంగా వేసుకొనే బొంత ; 3. గంతకింద బొంత.

కందరికము రూ. కందరిక, కందలికము, కందళము, కందాళము. వి. కంథాస్తరణం, వర్తకులు కూర్చోడానికి వేసుకునే బొంత, ఎద్దు వెన్నుపై అమర్చేగంత. ఆం. భా. 2.267.

సం. కంథా. చిరుగుగుడ్డ, అతుకులు వేసినగుడ్డ (సాధువులు కట్టుకొనేవి) ; ప్రా. కంథా. రజాయి, పరుపు, బొంత ; మహా. కంథా. అతుకులగుడ్డ.

కందలికము రూ.చూ. కందరికము. వి. ఎద్దుమూపుమీద వేసే గంత.

కందళము రూ.చూ. కందరికము. వి. ఎద్దు వెన్నుపై అమర్చే గంత.

కందళించు అ.క్రి. సంతసించు.

సం. కందళ-. మొలక.

<సం. కందళ + -ఇంచు[3].

కందవము వి. ఎద్దువీపుమీద వేసేగంత.

కందవెల్లు వి. కండెవులుదుచెట్టు, ముళ్లుండే కాండం కలిగినచెట్టు (Mellothus repandus).

కందా వి. 1. రాజబంధువులకు, భృత్యులకు వేరుగా ఏర్పరచిన బల్ల ; 2. భోజనం ; 3. తేరతిండి.

కందాచారము రూ. కందచార, కందచారము. వి. 1. సేనకు సంబంధించిన లెక్కలు రాయటం ; 2 రక్షకదళం.

కందాడిక రూ. కందడిక. వి. గొంగళి, కంబళి.

కందాయము వి. 1. జ్యేష్ఠమానంనుంచి నాలుగేసి మాసాల కాలం. ఆం.భా. 1.86 ; 2. పన్ను, కప్పం, శిస్తు.

క. కందాయ. పన్ను, ఇంటిపన్ను, భూమిపన్ను, నాలుగునెల్ల కాలం ; త. కంతాయం. జ్యోతిషశాస్త్ర సంబంధ

మైన నాలుగు నెలల కాలం; మ. కందాయం. నాలుగు నెలల కాలం, పన్ను చెల్లించే కాలం.

కందారము[1] వి. మేఘం.

నం. *కంధార-* నీళ్ళను ధరించేది (మేఘం).

క. *కంద, కంధా-, కందార.* మేఘం; త. *కన్రితం.* మేఘం.

<నం. కం - ధార-.

కందారము[2] వి. తామరతీగ, ఊడ.

కందారి వి. ఒకానొకచెట్టు, తీక్ష్ణకంటకం.

కందాలరాజు వి. తేరతిండి మరిగి తిరిగే పెద్దింటి పోమరి.

కందాళము రూ.చూ. కందరికము. వి. ఎద్దుమూపుమీద వేసే గంత.

కంది[1] వి. 1. ధాన్యవిశేషం. భీమ. 3.57; 2. సస్యవిశేషం, తువరి. ఆం, భా. 2.23; గింజలు కూరగా, ఆకులు పశుగ్రాసంగా ఉపయోగం. (Candanus indicus).

క. *కడలె, కడ్లె.* సెనగలు; త. *కంతి.* పప్పు; పర్జి. *కెర్డి.* కంది.

కందికట్టి రూ.చూ. కందికట్టె. వి. ఆముకాల్పుకువాడే కంది చెట్టు పుల్లలు. **కందికట్టె** రూ. కందికట్టి. వి. ఆము కాల్పుకు వాడే కందిచెట్టు పుల్లలు. **కందిచిక్కుడు** వి. ఒకరకం చిక్కుడు, కందివంటి చిక్కుడు. **కందిచెక్క** వి. కందిమొక్క లున్న మడి. **కందిపప్పు** వి. కందులు విసరగావచ్చే పప్పు బద్దలు. **కందిపొట్టు** కందులపై పొట్టు. **కందిమిడత** వి. ఒక విధమైన మిడత, కందిలాఉండే మిడత. **కందులు** వి. బ. వ. ధాన్యవిశేషం.

కంది[2] వి. తాపం.

కందికేర వి. ఒకజాతి కలుపుమొక్క.

కందించు చూ. కందు[1].

కందిచీల రూ.చూ. కందెన చీల. వి. ఇరుసుమీద ఉండే చీల.

కందిని రూ.చూ. కందీలు. వి. పెద్దదీపం, లాంతరు.

కందినిపట్టు వి. సారెపై వాటతయారీలో మధ్యలోను, చివర్లోను మడతలు రాకుండా ఉండడానికి రెండుచేతుల బొటనవేళ్ళు చూపుడువేళ్ళు కత్తెరమాదిరిగా చేర్చిపట్టే పట్టు.

కందిము వి. పందిరిగుంజ, బాజా.

కందియన రూ. కందెన. వి. 1. బండి ఇరుసుకు పూసేమసి, కందెన. కు. సం. 12.784; 2. బండికన్నులకు పట్టించే చమురు. ఆం.భా. 2.202.

క. *కందు.* నల్లరంగు; *కందెన.* గ్రీజు.

కందిరి రూ.చూ. కంజిరి. వి. ఎనిమిదంగుళాల కైవారంతో మట్టితో సారెమీద చేసిన గుండ్రని వలయం (దీనికి ఒక వైపున ఉడుంచర్మం కట్టి మువ్వలుపెట్టి వాయిస్తారు.)

కందిరిచిప్పలు రూ. కందిర్పిప్పలు. వి.బ.వ. కంజిరి వాద్యానికి వాడే మట్టివలయాలు. **కందిర్పిప్పలు** రూ.చూ. కందిరిచిప్పలు. వి.బ.వ. కంజిరి వాద్యానికి వాడే మట్టి వలయాలు.

కందిరీఁగ రూ.చూ. కందురీఁగ. వి. మధుపం.

కందిర్పిప్పలు చూ. కందిరి.

కందిలి రూ.చూ. కందీలు. వి. లాంతరు.

కందిలు రూ.చూ. కందీలు. వి. లాంతరు.

కందీలు రూ. కందిని, కందిలి, కందిలు, కానుదీయలు. వి. దీపం, ప్రమిద.

డచ్. *కందెలార్.* కొవ్వొత్తి. పో. *కందీల్.* దీపం; ఫ్రె. *షాఁదెల్.* పాదిరిగుడి దీపం; స్పా. *కందెలా, కందేల్.* చమురుదీపం, ప్రమిద.

క. *కందిల్.* లాంతరు, గాజుగోళం; మ. *కందిల్.* లాంతీన్; అర. *కందీల్.* లా. *కెండిల్.*

హిం. *కందీల్, ఖందీల్.*

<పో. కందీల్.

కందు[1] అ.క్రి. 1. తప్తమగు, తాపంపొందు. భార. ఆది. 4.44; 2. నొచ్చు. భార. ఉద్యో. 2.57; 3. వివర్ణమగు, తేజోవిహీనమగు, మ్లానమగు. భార. ఉద్యో. 2.107; 4. కోపించు. భాగ. 8.320; 5. మలినమగు. శృం. నై. 1.68; 6. క్షీణించు, తగ్గు, కృశించు, నశించు. శృం. నై. 6.122; 7. ఎర్రవడు. కాశీ. 4.69; 8. భయపడు, కోప గించు. యయా. 1.76; వి. 1. మాలిన్యం, నలుపు. భార. సభా. 2.89; 2. సంతాపం, దుఃఖం. నిర్వ. రా. 9.78; 3. నల్లని మచ్చ, కళంకం. భార. విరా. 2.52; 4. దోషం, లోపం. కకుత్థ. 1.107, ఆం.భా. 4.49; క్రి. విశ. నల్లని, కృష్ణవర్ణంకల. సిం.ద్వా. 10.83.

క. *కందు.* కాలు, ఎండ లేదా నిప్పు వేడికి కములు, ఎండవేడికి కమిలినట్లగు, కములు, కాంతిహీనమగు, కళ తరుగు, వన్నెతగ్గు, పాలిపోవు, నలుపురంగు, నలుపు, మచ్చ, బాధ, మొ. తు. *కందుని, కందు.* నల్లనగు; త. *కంతు.* పాడగు, కను. నల్లనగు, సూర్యకాంతికి కందు, పాలిపోవు (అలసిపోయి), తిరికాటు. మండిపడు, తివా. వాడుకోడా నికి వీలుకాకుండా గట్టిపడు (పెరుగుతున్నపుడు దెబ్బతగి లిన పండ్లలా), కని. బాగాపండిపోవు, ఎర్రగాకాలు, మండు, హఠాత్తుగా కోపగించు, చిరాకుపడు, *కనల్-* వేడగు, మండు (నిప్పులా), మరుగు, కోపగించు, ఎర్రనగు, మండు; మ. *కంతుక.* వేడగు; *కన్నెక.* బొగ్గులామండు.

మూ.ద్రా. *కన్.

కందఁబాఱు అ.క్రి. నల్లపడు, కందు, వన్నెచెడు. **కందించు** స.క్రి. ఎర్రపరచు, కందేటట్లుచేయు. **కందుగల దుండఁగీఁడు** వి. చంద్రుడు. వ్య. మచ్చగలదుష్టుడు. **కందుచెప్పు** స.క్రి. గుర్తుచెప్పు. **కందుపాఱు** రూ.చూ. కందువాఱు. అ.క్రి. 1. తపించు; 2. మలినమగు; 3. నలుపగు. **కందుఁబండ్లు** వి.బ.వ. నల్లని పళ్ళు (దంతాలు). కు.సం. 6.37. **కందువన్నె** వి. ఒకరకం నలుపురంగు. **కందు వాఱు(-పాఱు)**. రూ. కందుపాఱు. అ.క్రి. 1. మలినమగు. మాయ. హర. 7.30; 2. వివర్ణతనొందు, నల్లనగు. **కందువెట్టు(-పెట్టు)** అ.క్రి. మురికగు, నల్లనగు.

కందు[2] రూ. కందువు. వి. బిడ్డ, శిశువు, కొదమ, పిల్ల. మొల్ల. అయో. 1.46, ఆం.భా. 2.99.

క. *కంద.* పసిబిడ్డ, *కందు.* తేగ, తల్లి అరటిచుట్టూ ఉన్న చిన్న అరటి మొలకలు, తిరగలిలో పై రాయి,

జంతువు గర్భంలోని పిండం ; తు. *కనఁజి*. తెగ, తిరగలిపై రాయి ; త. *కన్రు*. లేగ, దూడ, పలురకాల జంతువుల్లో చిన్న జంతువులు. (కొల్). మొలక, చిన్నమొక్క, అంటు ; మ. *కణ్ణు*. బట్ట లేదా ఆవుదూడ, తల్లరటి చుట్టూఉన్న అరటి మొలకలు ; కొ. *కొట్*. ఏడాదిలోపున్న బఱ్ఱెదూడ ; కురు. *ఖద్ద్*. పసిబిడ్డ, చిన్నజంతువులు లేదా చెట్లు ; మాల్తో. *క్వాదె*. కొడుకు ; బ్రా. *ఖనింగ్*. కను.

కందు[3] వి. పటికబెల్లం.

కందుక్రీడ వి. నాట్యవిశేషం.

నం. *కందుకక్రీడా*. బంతిఆట.

<నం. కందుకక్రీడా (అర్థవిపరి.)

కందుఁడు వి. కుమారస్వామి. సాం.ని. 1.7.

నం. *స్కంద-*. కార్తికేయుడు, దేవసేనాని ; ప్రా. *ఖంద-*. శివుని పెద్దకొడుకు, కార్తికేయస్వామి ; మహా. *కంద, ఖంద*. శివుని కొడుకు కార్తికేయుడు ; హిం. *స్కంద*. శివుని చిన్నకొడుకు.

త. *కంతన్*. స్కంద, శివుని చిన్నకొడుకు.

<ప్రా. ఖంద-.

కందుతుమ్మెద వి. ఒక జాతి కలుపు మొక్క.

క. *కంద*. ఒక రకం మొక్క.

కందురి రూ.చూ. కందూరి. వి. మొహరం సందర్భంగా పీర్లకు పెట్టే నైవేద్యం, పీర్లకు నివేదించే మాంసం. పెర.

కందురీ రూ.చూ. కందూరి. వి. మొహరం సందర్భంగా పీర్లకు పెట్టే నైవేద్యం, పీర్లకు నివేదించే మాంసం. విశ్వే.శ.

కందురీఁగ చూ. కందురు[1].

కందురు[1] రూ.చూ. కఱఁదురు. వి. ఎఱ్ర తుమ్మెద, కందిరీగ.

కందురీఁగ రూ. కంతిరీఁగ, కందిరీఁగ, కంద్రీగ. వి. తేనెటీగ, మధుపం. ఆం.భా. 2.95.

కందురు[2] వి. తృణవిశేషం. ప్రబంధ. 201.

త. *కంజేరు*. తృణవిశేషం (Gexdarusa).

కందురు[3] వి. గుండ్రని ఆకులు, ఎక్కువగా కొమ్మలు కలిగి తినడానికి పనికొచ్చే పచ్చనిపళ్లుకాసే ఒక రకం చెట్టు. ప్రబంధ. 201. (Grewia populifolia).

కందురుపేర్పు రూ. కందోరుపేర్పు. వి. పానకం తయారు చేయడానికి వాడే మట్టి పాత్ర.

కందులు చూ. కంది[1].

కందువ రూ. కందువము. వి. **1**. ఋతువు, కాలం. నిర్వ.రా. 3.63 ; **2**. ప్రదేశం, స్థానం. నిర్వ.రా. 10.88 ; **3**. కౌశలం, నేర్పు. భార. విరా. 4.29 ; **4**. జాడ, ఆనవాలు, గుర్తు. భార. సౌప్తి. 1.161 ; **5**. శపథం, ప్రతిజ్ఞ. భాస్క. రా. కిష్కిం. 75 ; **6**. నివాసస్థలం. శృం.నై. 4.85 ; **7**. మర్మం, కీలు. కాశీ. 1.8 ; **8**. ఏకాంతం. విక్ర. 1.128 ; **9**. సంకేత స్థలం. కవిక. 4.103 ; **10**. మారుమూల. హైజ. 4.82 ; **11**. తెగ, సంఘం. విష్ణుపు. 1.173 ; **12**. చమత్కారం, విజయ. 1.142, శుక. 2.431 ; **13**. మాయ ; విణ. **1**. చిత్రమైన ; **2**. కపటమైన ; **3**. అసత్యం, లేని.

కందువ చుట్టము వి. ప్రియబంధువు. నార. పంచ. 4.99. కందువ దృష్టి వి. దివ్యదృష్టి. రం.రా.బాల. 7 ప. 27 పం. కందువపద్మము వి. దేవతాపుష్పం. కందువమందిరము వి. ఏకాంత మందిరం. కందువమాటలు వి.బ.వ. డొంక తిరుగుడు మాటలు, శ్లేషోక్తులు. కందువ రాజులు వి.బ.వ. ఎక్కువగా నటించేవారు, కపటపీరులు. కందువెఱుఁగు అ.క్రి. గుట్టు తెలుసుకొను. <కందువ+ఎఱుఁగు.

కందువము రూ.చూ. కందువ. వి. **1**. నేర్పు, సామర్థ్యం ; **2**. చమత్కారం.

కందువు[1] చూ. కందువ. వి. మోసం. కు.సం. 8.135.

కందువు[2] రూ.చూ. కందు[2]. వి. **1**. బిడ్డ ; **2**. మనసు.

కందువెఱుఁగు చూ. కందువ.

కందూరి రూ. కందురి, కందురీ. వి. మొహరం సందర్భంగా పీర్లకు పెట్టే నైవేద్యం, పీర్లకు నివేదించే మాంసం, సింహ.శ.

ఉ. *కందూ॰రీ*. భోజనం చేసేటప్పుడు కిందపరిచే వస్త్రం.

క. *కందూరి*. మహమ్మదీయుల ఒకానొక విందు రోజు.

<ఉ. కందూరీ.

కందెన రూ.చూ. కందియన. వి. బండి ఇరుసుకుపూసేమసి, బండి కన్నులకు పట్టించే నూనె. శృం.నై. 7.98.

కందెనకడుగు స.క్రి. అపకీర్తిని మాపుకొను. కందెనచీల రూ. కందినచీల. వి. ఇరుసు మీద ఉండే చీల. కందెనబిళ్ళ వి. ఇరుసు మీద ఉండే కంతలున్న తోలుబిళ్ళ. కందెనబెట్టు స.క్రి. నష్టపరచు, మోసగించు.

కందెఱు[1] (కన్దెఱు[1]). చూ. కను[1].

కందెఱు[2] (కన్దెఱు[2]). చూ. కను[1].

కందోయి (కన్దోయి). చూ. కను[1].

కందోరుపేర్పు రూ.చూ. కందురుపేర్పు. వి. పానకం తయారు చేయడానికి వాడే మట్టిపాత్ర.

కంద్రీఁగ రూ.చూ. కందురీఁగ. వి. కందిరీగ.

కన్న[1] కనిన యొక్క సంక్షిప్తరూపం. కను[3] యొక్క భూతార్థక విశేషణ రూపం. విణ. కనిన. భార. ఆది. 7.87, కు.సం. 1.74.

కన్నకొడుకు వి. ఔరసపుత్రుడు. ఆం.భా. 2.111. కన్నది[1] వి. తల్లి, మాత.సాం.ని. 2.3. కన్నవాకొడుకు వి. భయపడినవాడు. కన్నబిడ్డ వి. కనినబిడ్డ, సొంతబిడ్డ. కన్నయ్య[2] వి. తండ్రి, జనకుడు. సాం.ని. 2.3.

కన్న[2] కనిన యొక్క సంక్షిప్తరూపం. కను[1] యొక్క భూతార్థక విశేషణ రూపం. విణ.కనిన, చూచిన. వసు. 2.56.

కన్నచోట అవ్య. ఎక్కడైనా. కన్నతిట్లు వి.బ.వ. చెడు తిట్లు. కన్నదేగతి వి. చూచిందే తిండి. కన్నమాటలు వి.బ.వ. నీచమైన మాటలు. కన్నవాడు. వి. ఎవరైనా వ్యక్తి.

-కన్న[3] ప్రత్య.ద్రు. పంచమీవిభక్తి ప్రత్యయం, కంటె.భార. ఆది. 5.159.

కన్నగాఁడు చూ. కన్నము.

కన్నగోల చూ. కన్నము.

కన్నఁగత్తి చూ. కన్నము.

కన్నడ[1] రూ. కన్నడవు, కన్నడుగు, కన్నడువు, కన్నళవు,

కన్నఱువ. వి. 1. అనాదరం, తిరస్కారం. విప్ర. 3.88, చంద్రాంగ. 1.21 ; 2. ఉపేక్ష.

కన్నరచేయు రూ.చూ. కన్నరసేయు. స.క్రి. 1. తిరస్కరించు. అహల్యా. 2.81 ; 2. ఉపేక్షించు. **కన్నరయొనర్చు** (-ఒనర్చు) స.క్రి. 1. తిరస్కరించు, అలక్ష్యంచేయు. చంద్రాంగ. 1.21 ; 2. ఉపేక్షించు. **కన్నరసేయు(-చేయు)** రూ. కన్నరచేయు. స.క్రి. 1. కన్నరచేయు, కన్నరించు. చెన్న.బసవ. 4.333 ; 2. తిరస్కారం చేయు, ఉపేక్షించు. **కన్నరించు**[1] స.క్రి. ఉపేక్షించు, తిరస్కరించు, అనాదరం చూపు. **కన్నరిడు** వి. నిర్లక్ష్యంచేసేవాడు, ఉపేక్షచేసే వాడు. **కన్నరీఁడు**[1] విశ. (కన్నర+ఈఁడు). ఉపేక్షించే వాడు.

కన్నర[2] వి. ఇరవై నాలుగు స్త్రీరాగాల్లో ఒకటి. ప్రబంధ. 95.

త. కన్నడుమ్, కన్నాడా. వాద్య విశేషం.

సం. కానడా. స్త్రీ రాగ విశేషం.

కన్నరగౌళ వి. సంగీతరాగాల్లో ఒకటి. చెన్న బసవ. 2.236, రాగవిశేషం. త. కన్నడు-గౌళమ్. రాగవిశేషం.

కన్నరఈఁడు చూ. కన్నము.

కన్నరము వి. 1. కర్ణాటదేశం. ఆము. 1.14 ; 2. కర్ణాట దేశం వారు మాట్లడే భాష, కర్ణాట భాష. ఆం భా. 1.110.

సం. కర్ణాట-కర్ణాటక, ఒకజాతిజనులు ; ప్రా. కణ్ణాడ. ఒకానొక దేశనామం ; అప. కణ్ణాల. కర్ణాట దేశం ; హిం. కర్ణాట. కర్ణాట దేశం ; మరా. కర్ణాటకె ;

క. కర్ణాట, కన్నాడ. కర్ణాటదేశం మరియు వారి భాష, కన్నడిగ. కర్ణాట దేశీయుడు, కర్ణాటక. కర్ణాట భాష, కర్ణాట దేశీయుడు ; తు. కన్నడ. కర్ణాటక ; త. కర్ణాటకమ్ కన్నాడుమ్. కర్ణాట దేశం, కర్ణాట భాష, కన్నాడన్, కన్నాటికన్, కన్నాడుయన్. కర్ణాట దేశీయుడు. తొ. కన్వన్. కన్నడ దేశీయుడు.

ఇది దేశ్యమనీ, కర్. నలుపు. నల్లరేగడి+నాడు. >కర్ణాటగా మారిందని కిట్టెల్ మొ॥ వారి ఉద్దేశం.

కన్నరి వి. కన్నర దేశపువాడు, కర్ణాటకుడు. సిం.ద్వా. 1.42. **కన్నరించు**[2] స.క్రి. కన్నడ భాషలోనికి మార్చు. **కన్నరీఁడు**[2] వి. కన్నడ దేశీయుడు.

కన్నరవు రూ.చూ. కన్నర[1]. వి. 1. తిరస్కారం. విప్ర. 5.21 ; 2. ఉపేక్ష ; 3. అశ్రద్ధ.

కన్నరవుచేఁత వి. ఉపేక్ష, తిరస్కారం. విప్ర. 5.21.

కన్నరి[1] చూ. కన్నరము.

కన్నరి[2] వి. నిలువుటద్దం.

క. కనడి, కన్నడి. అద్దం, కళ్ళజోడు ; కొడ. కణ్ణాడి. అద్దం ; తు. కణ్ణాడి, కన్నాడి ; త. కన్నాటి, కన్నటి. లోహపు లేక గాజు అద్దం ; మ. కణ్ణాటి, కన్నడు ; తొ. కొణాతి.

<క. కన్నడి.

కన్నరించు[1] చూ. కన్నర[1].

కన్నరించు[2] చూ. కన్నరము.

కన్నరిడు చూ. కన్నర[1].

కన్నరీఁడు[1] చూ. కన్నర[1].

కన్నరీఁడు[2] చూ. కన్నరము.

కన్నరుగించు చూ. కన్నరుగు.

కన్నరుగు రూ.చూ. కన్నర[1]. వి. 1. అనాదరం, తిరస్కారం ; 2. ఉపేక్ష.

కన్నరుగించు స.క్రి. ఉపేక్షించు. **కన్నరుగుసేయు** (-చేయు) స.క్రి. తిరస్కరించు, ఉపేక్షించు. వాల్మీ. 3.33.

కన్నరువు రూ.చూ. కన్నర[1]. వి. 1. ఉపేక్ష ; 2. అనాదరం.

కన్నఁడు చూ. కన్నయ్య[1]. వి. కృష్ణుడు.

కన్నది[2] చూ. కన్నె[1]. వి. భోగం సాని, కన్నె.

కన్నన రూ.చూ. క్రన్నన. క్రి.విశ. ద్రు. శీఘ్రంగా.

కన్నపుఁగత్తి చూ. కన్నము.

కన్నపుదొంగ చూ. కన్నము.

కన్నపురాయి రూ.చూ. ఖండపురాయి. వి. పొలాలకు ప్రభుత్వం వారు హద్దుగా పాతినరాయి.

కన్నపురాతు వి. సారెమొలను దించడానికి గుబ్బిగడ్డలో పొదిగిన రంధ్రమున్నరాయి, గుబ్బిరాయి.

కన్నపెట్టు చూ. కన్నము.

కన్నపోవు చూ. కన్నము.

కన్నప్పసోమవారం వి. చేనేత పనిచేసే కైకాల వాళ్ళు కార్తీక మాసంలో తొలి సోమవారంనాడు చేసుకునే పండగ.

ఈ కన్నప్ప కులంకోసం ప్రాణ త్యాగం చేసిన పేరంటాలు.

కన్నమిడు చూ. కన్నము.

కన్నము రూ. కణము, కనం, కనెము. వి. 1. రంధ్రం, బిలం, దొంగ తవ్వే సొరంగం. బసవ. 5.340 ; 2. చిల్లి, బొరియ ; 3. దొంగలు చేసే రంధ్రం.

క. కన్న. దొంగలు గోడలకు చేసే రంధ్రం, బొరియ ; తు. కన్న. రంధ్రం ; త. కన్నమ్. దొంగలు గోడకు చేసే రంధ్రం, దొంగతనం ; మ. కన్నమ్. దొంగలు గోడలకు చేసే రంధ్రం.

కన్నగాఁడు (-కాడు) వి. ఖనకుడు, కన్నంవేసి దొంగిలించే దొంగ. కాశ. 4.52. **కన్నగోల** (-కోల) వి. దొంగ లుపయోగించే కఱ్ఱ. **కన్నఁగత్తి(-కత్తి)** రూ.చూ. కన్నపుఁగత్తి. వి. కన్నం తవ్వడానికి దొంగ లుపయోగించే కత్తి. **కన్నరఈఁడు** వి. దొంగ. **కన్నపుఁగత్తి(-కత్తి)** రూ. కన్నఁగత్తి. వి. కన్నం చేయటానికి దొంగ లుపయోగించే కత్తి. **కన్నపుదొంగ** వి. దొంగ, కన్నంవేసే దొంగ. **కన్నపెట్టు** రూ.చూ. కన్నముపెట్టు. స.క్రి. అపహరించు, కన్నంవేసి దొంగిలించు. దశకు. 4.24. అ.క్రి. కన్నంవేయు. **కన్నపోవు** అ.క్రి. 1. కన్నం పెట్టబడినదగు. పరమ. 5.15 ; 2. కన్నం వేసి దొంగిలింపబడు. **కన్నమిడు** స.క్రి. 1. కన్నం వేయు. దశకు. 6.62 ; 2. కన్నం వేసి దోచుకొను. సిం.ద్వా. 10.115 ; 3. దొంగలు రంధ్రం చేయు. **కన్నముగత్తి(-కత్తి)** వి. కన్నం తవ్వటానికి దొంగలుపయోగించే కత్తి. **కన్నముపెట్టు** రూ. కన్నపెట్టు, కన్నవెట్టు. స.క్రి. 1. కన్నంవేయు : 2. అపహరించు ; 3. కన్నంవేసి దొంగిలించు. **కన్నముముట్టు** వి. కన్నాన్ని తవ్వే (దొంగల)

సాధన విశేషం. **కన్నమువేయు** అ.క్రి. దొంగతనం చేయు.
కన్నవెట్టు(-పెట్టు) రూ.చూ. కన్నముపెట్టు. స.క్రి. 1. అపహరించు. ఘటికా. 4.185; 2. కన్నంవేసి దొంగిలించు; 3. కన్నం వేయు.

కన్నయ్య[1] వి. శ్రీకృష్ణుడు.
 సం. కృష్ణ-. కృష్ణుడు; ప్రా. కణ్ణ-; అమా. కణ్ణ-, కసణ-; అప. కసణ, కాణ్హ; హిం. కణ్హయా. శ్రీకృష్ణుడు; మరా. కన్హయా, కన్హైయ, కన్హ. శ్రీకృష్ణుడు.
 త. కిరుట్టినన్; మ. కణ్ణన్.
 <ప్రా. కణ్హ-.

కన్నర రూ.చూ. కన్నఱ. వి. దుఃఖం, దురవస్థ.

కన్నరి రూ. కన్నఱి. వి. దుఃఖితుడు, దురవస్థలో ఉన్నవాడు. ఉ.హరి. 6.28.

కన్నఱ రూ. కన్నర. వి. దుఃఖం, దురవస్థ, కష్టం. రామా. 2.41.
 పో.చూ. త. కన్నరై. గుడ్డితనం, గుడ్డివాడు, నిర్దయ, కఠినం.

కన్నఱి రూ.చూ. కన్నరి. వి. దుఃఖితుడు, దురవస్థలో ఉన్నవాడు.

కన్నళ్లు చూ. అళ్లు[1]. వి. సేద్యపుపనరానికి మెడమీద ఏర్పడ్డ చిన్న నలుగుడు చర్మం.

కన్నళవు రూ.చూ. కన్నడ[1]. వి. ఉపేక్ష, తిరస్కారం.
 కన్నళవుసేయు (-చేయు) స.క్రి. ఉపేక్షించు, తిరస్కరించు. వసు. 4.86.

కన్నళువు రూ.చూ. కన్నడ[1]. వి. ఉపేక్ష, అనాదరం, తిరస్కారం.

కన్నవిటి చూ. కన్ను[1].

కన్నవెట్టు చూ. కన్నము.

కన్నా విశే. అధికమైన.

కన్నాకగు చూ. కన్నాకు[1].

కన్నాకు వి. 1. నాయకుడు. నిర్వ.రా. 5.128, భార.భీష్మ. 1.76; 2. తమలపాకు పిడిక (చిన్న కట్టకు) పైన కనుతేలేటట్లు పెట్టి కట్టే మేలు ఆకు; 3. తాటాకుల పుస్తకంలో మొదటి లేక చివరి ఆకు; 4. చెట్టుయొక్క చివరి ఆకు, కోటాకు. విశే. శ్రేష్ఠమైన. ఆం.భా. 3.15.
 సం. కర్ణిక-. కర్ణధారుడు, ప్రధానుడు.
 కన్నాకగు అ.క్రి. 1. సేనాపతి అగు; 2. శ్రేష్ఠమగు; 3. ఇంపగు.

కన్నాగు చూ. కన్ను[1].

కన్నాఁడు చూ. కను[3]. వి. తండ్రి.
 <కన్న+వాఁడు.

కన్నాత వి. 1. మల్లబంధ విశేషం. ఆం.దా. 2.207; 2. ఒకానొక రతిబంధం. శగా. 95.

కన్నారఁజూచు చూ. కన్ను[1].

కన్నాలబల్ల వి. వజానేతకోసం అమర్చిన దొడ్డి చట్రంలో కుచ్చుకాళ్ళు దూర్చిన చెక్క.

కన్నాన చూ. కన్ను[1].

కన్నికలు చూ. కన్నె. వి.బ.వ. 1. సప్త కన్యలు; 2. చెరువు కట్ట మీద ఏర్పడిన ఏడు మట్టి గుర్రాలు.
 సం. కన్యకా. అవివాహిత స్త్రీ; ప్రా. కణ్ణికా.
 <ప్రా. కణ్ణికా.

కన్నింగలము చూ. కన్ను[1].

కన్నిచ్చకువచ్చు చూ. కన్ను[1].

కన్నిడకాల్పు చూ. కన్ను[1].

కన్నిడు చూ. కన్ను[1].

కన్నిడుచు అ.క్రి. 1. తాటికాయలలో ముంజు ఏర్పడు; 2. సీతాఫలంలో కన్ను ఏర్పడు.

కన్నియ రూ. కన్నె[1]. వి. 1. వివాహంకాని బాలిక. భార. ఆది. 1.143; 2. కూతురు. భార.విరా. 2.139; విశే. 1. మొదటి, ప్రథమమైన. శృం.నై. 1.84; 2. లేత. విప్ర. 3.19; 3. కొత్త. పాండు. 4.21.
 సం. కన్యా, కన్యకా. బాలిక, కుమారి; ప్రా. కణ్ణా, కణ్ణిఆ, కన్నా, కన్నగా, కన్న; అ.మా. కణ్ణా; పా. కఞ్ఞా; శౌ. కజ్జఆ, కణ్ణఆ; అప. కణ్ణయ; పం. కన్నఅ.
 క. కన్నికె, కన్నె; త. కన్ని. కుమారి; కన్నిమై. కన్యాత్వం; మ. కన్ని; ఒరయాన్. కన్యా. నూతన వధువు.
 <ప్రా. కణ్ణిఆ.
 కన్నియలేడి రూ. కన్నెలేడి, కన్నెలేడు. వి. కారండవం, ఒక జాతి పక్షి. ద్వి.హరిశ్చ.పూ. 6.30. **కన్నెఱికము** రూ.చూ. కన్నెఱికము. వి. 1. వెలయాలు, రజస్వల అయిన తర్వాత కానున్న విటుడుచేసే మొదటి సంపర్కం; 2. వేశ్యకి మొదటిసారి విటుడు ఇచ్చిన కన్యాశుల్కం; 3. కన్యగా ఉండే వేశ్యను స్థిరంగా ఉంచుకోవటం. **కన్నిరీకము** రూ.చూ. కన్నెఱికము. వి. 1. వెలయాలు రజస్వలానంతరం విటుడితో జరిపే మొదటి కలయిక; 2. వేశ్యకు విటుడు మొదటిసారి ఇచ్చే శుల్కం.

కన్నిఱికము చూ. కన్నియ.

కన్నిరీకము చూ. కన్నియ.

కన్నీరు చూ. కను[1].

కన్నీళ్లు చూ. కను[1].

కన్ను[1] రూ.చూ. కను[1]. వి. ఔ. 1. నేత్రం, చూపు, దృష్టి. భార.ఆది. 6.289, భార.అరణ్య. 1.270; 2. బండి చక్రం కన్ను. కు.సం. 4.439; 3. ఇంగితం, అభిప్రాయం, జాడ. భాస్క.రా.యు. 2668; 4. వల మొ. వాటి రంధ్రం. కవిక. 4.113; 5. మృదంగాది వాద్యాల ముఖభాగంలో ఏర్పరచబడిన వృత్త నీలమండలం. ఆము. 4.187; 6. నెమలిపురికన్ను. చంద్రకం. ఆం.భా. 2.96; 7. కపట చేష్ట. ఆం.నా.శే. 55; 8. పంతెన ద్వారం.
 కన్నవిటి వి. అంధుడు. భల్లా. 4. (కన్ను+అవిటి). **కన్నాగు** అ.క్రి. కన్నుచూరక మూతపడు, నిద్రించు. భాస్క.రా.యు. 584. స.క్రి. మోసగించు. **కన్నారఁజూచు** స.క్రి. తృప్తిగాచూచు. **కన్నాన** విశే. కంటికాశ కొల్పేది, కనుపండువైనది. హంస. 5.215. **కన్నింగలము** వి. కంటి

లోని అగ్ని. పద్మ. 3.14. **కన్నిచ్చకువచ్చు** వి. కను పండువుగా ఉండు, కంటికింపగు. పాండు. 3.89. **కన్నిడకాల్పు** వి. కాల్పులో నల్లనికుంఠ అయితే తెల్లటి చుక్కలు, ఎర్రటి కుండయితే నల్లటి చుక్కలు కన్నుల మాదిరిగా ఏర్పడిన పద్ధతి, కన్నుకాల్పు. **కన్నిడు** అ.క్రి. 1. కన్నువేయు, మోహం కలుగు. భార.అను. 2.119 ; 2. దృష్టిపెట్టు. కవిక. 3.105. **కన్నుకట్టు**[1] రూ. కనికట్టు, కనుకట్టు, కనుగట్టు, కన్నుగట్టు. స.క్రి. వంచించు, మోస గించు. కు.సం. 5.65; వి. 1. బాలక్రీడా విశేషం. ప్రబంధ. 6.13 ; 2. గారడి. **కన్నుకట్టు**[2] రూ. కన్నుగట్టు[2]. అ.క్రి. సహించకపోవు, అసూయచెందు. **కన్నుకట్టువిద్య** వి. అతీంద్రియశక్తి, గారడీవిద్య. **కన్నుకప్పు** స.క్రి. మోసం చేయు. **కన్నుకాల్పు** వి. కాల్పులో నల్లటి కుండకయితే తెల్లటి చుక్కలు, ఎర్ర కుండకయితే నల్ల చుక్కలు కన్నుల మాదిరిగా ఏర్పడిన తీరు. **కన్నుకుట్టు**[1] వి. కమ్మినేతలో అందంగా ఉండడానికి పడుగులో దూర్చిన రంగుదారం. **కన్నుకుట్టు**[2] అ.క్రి. అసూయపడు, చూపోపకపోవు. **కన్నుకురుకు** రూ.చూ. కనుకూరుకు. అ.క్రి. నిద్ర కోసం కన్నుమూయు. **కన్నుకొట్టు** అ.క్రి. కనుగీటు, కనుసైగచేయు. **కన్నుగట్టు**[1] రూ.చూ. కన్నుకట్టు[1]. స.క్రి. మోసగించు, వంచించు. **కన్నుగట్టు**[2] (-కట్టు) రూ.చూ. కన్నుకట్టు[2]. అ.క్రి. సహించకపోవు, అసూయచెందు. **కన్నుగప్పు** (-కప్పు) స.క్రి. మోసగించు. **కన్నుగానకపోవు** (-కానక పోవు) అ.క్రి. మదమెక్కు, పొగరెక్కు, కిందుమీదు గాన కుండు. **కన్నుగానకుండు** అ.క్రి. మదమెక్కు, కింద మీదు తెలియకుండు. < కన్ను + కానక + ఉండు. **కన్నుగీటు** రూ. చూ. కనుగీటు. అ.క్రి. కనుసైగ చేయు. **కన్నుఁగవ** (-కవ) రూ. కనుఁగవ, కన్గవ. వి. నేత్రద్వయం. శృం.నై. 1.67. **కన్నుచెడు** స.క్రి. పొగనును చూచివలచు. **కన్నుండగంటిపాఫమగొను** అ.క్రి. చూస్తుండ గానే మోసం జరుగు. ఉ.హరి. 5.288. **కన్నుతిరుగు** అ.క్రి. పైత్యభ్రమ కలుగు. **కన్నుదూఱు** (-తూఱు) అ.క్రి. అందమనితోచు, నచ్చు. **కన్నుదెఱచు** (-తెఱచు) అ.క్రి. 1. తెలివొందు, మేల్కొను; 2. తప్పు తెలుసుకొను. **కన్నుదోయి** రూ.చూ. కందోయి. వి. రెండు కళ్ళు. **కన్నునీరు** రూ.చూ. కన్నీరు. వి. కన్నీరు, అశ్రువు. ఆం.భా. 4.167. **కన్నునీలాలు** వి.బ.వ. నీలమణులు. **కన్నుపడు** రూ. కన్నువడు. అ.క్రి. కన్నువేయు, కోరిక కలుగు. **కన్నుపేటు** వి. నెమలికన్ను ఆకారంలోగాని గువ్వ కన్ను ఆకారంలో గాని నేసిన డిజైను. **కన్నుపొడుచు** అ.క్రి. 1. బుద్ధి చెప్పు, ప్రాయశ్చిత్తం చేయు. రాధికా. 3.63 ; 2. హాని చేయు ; 3. పీడించు ; 4. మోసగించు. **కన్నుబుటా** వి. కన్ను మాదిరిగా నేసిన పువ్వు డిజైను. **కన్నుబొమ** రూ. కన్ను బొమ్మ. వి. భ్రూవు. చంద్రాంగ. 4.210. **కన్నుబొమ్మ** రూ.చూ. కనుబొమ. వి. భ్రూవు. ఇందు. 2.161. **కన్నుమచ్చ** వి. ఎక్కువ కాలడం వల్ల లేక గడ్డి కంప అంటువల్ల కుండలపై కన్నులాగ ఏర్పడే మచ్చ. **కన్ను మిక్కిలివేల్పు** వి. శివుడు. అచ్చరా. సుందర. 87. వ్యు. ఒక కన్ను (అందరి కంటె) అధికంగా గల దేవుడు. **కన్నుమిన్ను గానకుండు** అ.క్రి. పొగరెక్కు. <కన్ను+మిన్ను+ కానక+ఉండు. **కన్నుమునగ** క్రి.విఱ. సమృద్ధిగా. **కన్ను మూయు** రూ. కనుమూయు, కన్మూయు. అ.క్రి. 1. నిద్రించు. కవిక. 2.132 ; 2. దీర్ఘ నిద్ర చెందు, మరణించు. శుక. 1.306. స.క్రి. కనుగప్పు, వంచించు. చంద్రాంగ. 4.167. **కన్నుమూసిగంత** రూ.చూ. కను మూసిగంత. వి. దాగుడుమూత, కళ్ళు కప్పటానికై కట్టే తోలుబిళ్ళ. **కన్నుమొగుచు** రూ. కనుమొగుచు, కన్మొగుచు. అ.క్రి. 1. కనుమూయు, నిద్రించు. కాశీ. 3.235 ; 2. ముకుళించు. జైమినీ.భా. 2.101. **కన్నుమొఱగు** రూ.చూ. కనుమొఱఁగు. స.క్రి. మోసగించు. భీమ. 1.111. **కన్నుమోడుచు** రూ.చూ. కనుమోడ్చు. అ.క్రి. నిద్రించు. **కన్నుమోడ్చు** రూ.చూ. కనుమోడ్చు. అ.క్రి. నిద్రించు. రాజ.వి. 1.15. **కన్నుమోడ్పు** రూ. కన్మోడ్పు. వి. కన్నుమూత, నిద్ర. హ.స. 2.53. **కన్నుఁబ్రాము** రూ.చూ. కనుఁబ్రాము. స.క్రి. 1. కనుమూయు. పద్మ. 9.93 ; 2. తప్పించుకొను, వంచించు, మోసపుచ్చు. **కన్నులకచ్చి** వి. బాలక్రీడా విశేషం. హంస. 3.146. **కన్నులకద్దుకొను** స.క్రి. పూజించు, గౌరవించు, <కన్నులకు+అద్దుకొను. **కన్నులకఱవు** వి. కన్నులకు చూచే భాగ్యం లేక పోవడం. **కన్నులకలికి** రూ. కన్నులకల్కి. వి. కన్నులలో మనోజ్ఞత కలది, స్త్రీ, ఆడది. వేంక. పంచ. 3.180. **కన్నులకల్కి** రూ.చూ. కన్నులకలికి. వి. కన్నులందు మనోజ్ఞత కలది, స్త్రీ, ఆడది. దశా. 2.321. **కన్నులగట్టినట్టు** అవ్య. ప్రత్యక్షంగా. **కన్నులఁగట్టినట్టుండు** అ.క్రి. ఎదుట కట్టి నట్లుండు, ప్రత్యక్షంగా కనపడుచుండు. చంద్రరే. 1.27. **కన్నులఁగట్టు** (-కట్టు) స.క్రి. మోసగించు. **కన్నులఁగప్పుకొను** స.క్రి. కన్నులకద్దుకొను, గౌరవంతో చూచు. అ.క్రి. మిక్కిలి ఆదరం కలిగి ఉండు. విజయ. 3.127. **కన్నులఁజూపు** స.క్రి. కన్నులకుచూపు, కనబరచు. గంధ. 68. **కన్నులనిప్పులురాలు** అ.క్రి. కోపంతో కన్నుఎఱ్ఱబడు. **కన్నులపక్కి** వి. నెమలి. **కన్నులపండువ** రూ.చూ. కన్నుల పండువు. వి. కన్నులపండువు. **కన్నులపండువు** రూ. కన్నులపండువ. వి. నేత్రోత్సవం, ఉత్సవం. భార. ఆశ్ర. 2.144. **కన్నులప్పగించు** అ.క్రి. నిస్సహాయుడగు. <కన్ను+లు+అప్పగించు. **కన్నులమ్రొక్కు** వి. నమస్కార విశేషం. ప్రబంధ. 880. **కన్నులఁబడు** అ.క్రి. అగపడు, కనబడు. కువల. 3.59. **కన్నులవినుకలి** రూ. కన్నులవిన్కలి. వి. చక్షుఃశ్రవం. వ్యు. కళ్ళతో వినేది, పాము. నవనాథ. 4.159. **కన్నులవిన్కలి** రూ.చూ. కన్నులవినుకలి. వి. పాము, చక్షుఃశ్రవం, వ్యు. కళ్ళతో వినేది. **కన్నులార్చు** అ.క్రి. కనుసంజ్ఞచేయు, చిత్ర.భా. 4.54. **కన్నులిచ్చు** అ.క్రి. దిగ్భ్రమచెందు. ఆశ్చర్యపడు. **కన్నులుచల్లనగు** అ.క్రి. కన్నులకు ఆనందకరమగు. కవిరా. 3.62. **కన్నులుతలకెక్కు** అ.క్రి. గర్వంతో కంటితో కింద చూడకుండు, పొగరెక్కు. **కన్నులువాచు** అ.క్రి. కను పొట్టలు ఉబ్బేటట్లు ఆశకై ఎదురు చూస్తూ ఉండు.

కన్నులెఱ్ఱచేయు (కన్నులు+ఎఱ్ఱచేయు) అ.క్రి. కోపించు. రసిక. 4.170. కన్నుల్మూయు అ.క్రి. నిద్రించు, దీర్ఘ నిద్ర చెందు, మరణించు. స.క్రి. కనుగప్పు, వంచించు. శుక. 4.24. కన్నువడు (-పడు) రూ.చూ. కన్నుపడు. అ.క్రి. కన్నువేయు, కోరిక కలుగు. కన్నువిచ్చు రూ.చూ. కనువిచ్చు. అ.క్రి. కనువిప్పు, కనుతెరచిచూచు. కన్ను వినుకలి రూ.చూ. కనువినుకలి. వి. కళ్ళతో వినేది, పాము. ప్రబోధ. 34. కన్నువినుకలితిన్నె రూ. కన్నువిన్కలితిన్నె. వి. శేషాచలం. ప్రబంధ. 34. కన్నువిన్కలి రూ.చూ. కనువినుకలి. వి. కళ్ళతో వినేది, పాము. కన్నువిన్కలితిన్నె రూ.చూ. కన్నువినుకలితిన్నె. వి. శేషాచలం. కన్నువేయు రూ. కనువేయు. అ.క్రి. దృష్టి ప్రసరింపచేయు, అభిలాష కలిగి ఉండు. ఆము. 6.133. కన్నువైచు అ.క్రి. గాఢంగా చూచు, దృష్టిని ప్రసరింపజేయు, అభిలాష కలిగి ఉండు. శివ.రా. 3.60. కన్నువొందు (-పొందు) అ.క్రి. నిద్రపోవు, నిద్రించు. భార.ఆది. 6.289. కన్నుసన్న రూ. కనుసన్న. వి. నేత్ర సంజ్ఞ. వరాహ. 11.42. కన్నెదుగు స.క్రి. జాడతీయు. <కన్ను[1]+ఎదుగు. కన్నెఱ రూ. కన్నెఱ్ఱ. వి. కోపం. రాజ.చ. 2.149. కన్నెఱచేయు రూ. కన్నెఱ్ఱ చేయు. అ.క్రి. కోపగించు, ఉద్రేకపడు. కవిక. 4.7. కన్నెఱుగు స.క్రి. 1. జాడ ఎరుగు; 2. చూచు, తెలిసి కొను. కన్నెఱ్ఱ రూ.చూ. కన్నెఱ. వి. కోపం. కన్నెఱ్ఱచేయు రూ.చూ కన్నెఱచేయు. అ.క్రి. కోపించు. రసిక. 5.164. కన్వేయు అ.క్రి. కోరుకొను, కన్నువేయు. <కన్ను[2]+ వేయు. కన్నోట రూ. కన్నోటు. వి. కోపం. భార. శాంతి. 4.392. కన్నోటు రూ.చూ. కన్నోట. వి. భయం. కన్నోడు[1] అ.క్రి. చూడటానికి భయపడు.

కన్ను[2] రూ.చూ. కను[2]. వి. 1. వెదురు మొ॥ వాటి కణుపు కిందిగుంట. 2. సానెమొలదించడానికి గుబ్బిరాయి మధ్యలో పెట్టిన రంధ్రం, గుబ్బికన్ను.

కన్నులమండ వి. చెరుకు. కన్నులప్రామన వి. చెరకు. కన్నులప్రాన్విలుకాఁడు. వి. మన్మథుడు. వ్యు. చెరుకు విల్లు గలవాడు. కన్నులప్రాన్విలుతుఁడు వి. మన్మథుడు. వ్యు. చెరుకు విల్లుగా కలవాడు. కన్నులవింటిజోదు వి. చెరుకు విల్లుగా కల యోధుడు, మన్మథుడు. దశా. 2.321. కన్నుల వింటివాఁడు వి. చెరుకు విల్లుగా కల యోధుడు, మన్మథుడు. కన్నులవిలుకాఁడు రూ. కన్నులవిల్కాఁడు. వి. మన్మథుడు, ఇక్షుధన్వుడు. విష్ణుపు. 3. కన్నులవిలుతుఁడు రూ. కన్నుల విల్తుఁడు. వి. చెరుకు విల్లుగా కలవాడు, మన్మథుడు. ఆం. భా. 1.45. కన్నులవిల్కాఁడు రూ.చూ. కన్నులవిలుకాఁడు. వి. మన్మథుడు. విష్ణుపు. 3. ఆ. కన్నులవిల్తుడు రూ.చూ. కన్నుల విలుతుఁడు. వి. చెరుకు విల్లుగా కలవాడు, మన్మథుడు.

కన్నె[1] రూ.చూ. కన్నియ. వి. 1. వివాహంకాని బాలిక. కాశీ. 3.171, ఆం.భా. 2.106; 2. కుమారి, కూతురు. హర. 5.30, హరిశ్చ. 2.67; విశ. 1. మొదలు; 2. లేత; 3. కొత్త; 4. చిన్న.

కన్నెక వి. 1. కన్నె. శుక. 3.521; 2. స్త్రీ, ఆడది. దశకు. 10.23. కన్నెకయ్యము వి. 1. మొదటి యుద్ధం, యుద్ధారంభం. భార. భీష్మ. 1.110; 2. కన్నెల కయ్యం. కన్నెకలుపు వి. ప్రథమ సంగమం, తొలికూటమి. శృం.నై. 7.151. కన్నెకూరిమి రూ.చూ. కన్నెకూర్మి. వి. ప్రథ మానురాగం, తొలివలపు. కన్నెకూర్మి రూ. కన్నెకూరిమి. వి. ప్రథమానురాగం, తొలివలపు. శృం.నై. 1.84. కన్నెకొమర రూ. కన్నెకొమరి. వి. ఓషధీ విశేషం, చిన్న కలబంద. హంస. 4.10. క. కుమారి. ఓషధీ విశేషం; త. కన్ని. కలబంద; కణ్ణాలై. మాని, కలబంద. కన్నె కొమరి రూ.చూ. కన్నెకొమర. వి. ఓషధీ విశేషం. కన్నెకోమలి వి. ఔషధాల్లో ఉపయుక్త మయ్యే మూలికా విశేషం. కన్నెగోరుకోఁత వి. పెళ్ళికాలంలో పెళ్ళికిముందు కన్యలకు గోళ్ళు తీసే సంస్కారం. కన్నెచెఱ వి. 1. కన్నెరికం అనే బంధం; 2. పెళ్ళికాకుండా కన్యగా ఉంచటం. కన్నెతనము వి. కన్యాత్వం, కన్యాధర్మం. శ్రీరాధా. 2.184. కన్నెతాడు వి. 1. మెడతాడు; 2. రాట్నం ఆకుల తాడును కదురును కలిపే గట్టి దారం, క. కణ్ణి. తాడు, మెడతాడు; త. కణ్ణి. పెనవేయు, పూలదండ, ఎడ్లకు వేసే మెడతాడు, తాడు. కణ్ణు (-కణ్ణి). కాడిమానుకు కట్టిన తాడు. కన్నెది వి. కన్య. కన్నెపిట్ట[1] వి. కన్నెలేడి. కన్నెపిట్ట[2] వి. ఒక రకమైన బాతు. కన్నెబావి వి. 1. చిన్నబావి; 2. నీరులేని బావి. కన్నెబెబ్బులికోలు వి. వయసులో ఉన్న పులితోలు. కన్నెమావి వి. లేత మామిడి చెట్టు. కన్నెమెరుగు వి. మెరుపుయొక్క కొత్త తళుకు. కన్నెరకము రూ.చూ. కన్నెఱికము. వి. 1. కన్యాత్వం; 2. వెలయాలి తొలి రతి. కన్నెరాశి వి. కన్యారాశి. కన్నెర్కము రూ.చూ. కన్నెఱికము. వి. 1. కన్యాత్వం. ప్రభు. 69. పు. 20 పం.; 2. వార కన్యల ప్రథమ సంగమం. కన్నెఱికము రూ. కన్నిరికము, కన్నెరికము, కన్నెరకము, కన్నెర్కము. వి. 1. కన్యాత్వం. హరి.ఉ. 7.91; 2. వారకన్యల ప్రథమ సంగమం. కాశ. 4.49; 3. వేశ్యకు విటుడు మొదటసారి ఇచ్చే శుల్కం. కన్నెఱికముతీయు అ.క్రి. కన్నెరికం తొలగించు. కన్నెఱికము పెట్టు స.క్రి. కన్నెరికం తొలగించు. కన్నెలేడి రూ.చూ. కన్నియలేడి. వి. కారండవం, కన్నెటిపక్షి. యయా. 2.24. కన్నెలేడు రూ.చూ. కన్నియలేడి. కన్నెవేది వి. ఒక రకమైన మొగ్గ లేదా అంకురం. కన్నెవేడిపిట్ట వి. కన్నియ లేడి, ఒక రకం పక్షి. కన్నెనరులు వి.బ.వ. ధాన్య విశేషం. హంస. 4.128.

కన్నె[2] వి. 1. జనపనారతో అల్లిన వలలో తాళ్ళమధ్య నందు; 2. నరిచెయ్యటానికి చాపిన ఉన్ని పడుగులో చివర ఎక్కించిన కర్రను రాగోల కట్టను కలిపే వంకర ఇనప ఊచ; 3. నరిచెయ్యటానికిగానీ, నేత నెయ్యటానికి గానీ, చాపిన ఉన్నిపడుగు బిగింపుకు తలగోలకు తగిలించిన తాడు; 4. నలువు, బంధం.

క. కణ్ణి. తాడు, మోకు, కార్డు, మెడతాడు. కణి. ముడి, కట్టు; కొడ. కెణి. జంతువులను పట్టే బోను; తు. కణ్ణి. పీచు, నార; త. కన్ని. వల, బోను, ముడి, కట్టు,

పూలదండ, తాడు. కన్ను (కన్కి-). బిగించటం, కలపటం; కో. కయ్‌ణ. కాడిమానుకు ఎద్దుకు కట్టే తాడు.

కన్నెదుగు చూ. కన్ను¹.

కన్నెము వి. కోడిగుండెకాయ.

క. కణ్ణి, కరణి. ముద్ద, గడ్డ, పిండం, మాంసం; త. కరటు. కాలియొక్క చీలమండ, కొయ్యముడి; మ. కరణ. చెరకు కణుపు.

కన్నెముకాయ వి. కోడిగుండెకాయ.

కన్నెఱ చూ. కన్ను¹.

కన్నెఱచేయు చూ. కన్ను¹.

కన్నెఱుఁగు చూ. కన్ను¹.

కన్నెఱ్ఱ చూ. కన్ను¹.

కన్నెఱ్ఱచేయు చూ. కన్ను¹.

కన్నేయు చూ. కన్ను¹.

కన్నౌజ రూ.చూ. కన్నౌజీ. వి. కన్యాకుబ్జ దేశం.

కన్నౌజా రూ.చూ. కన్నౌజీ. వి. కన్యాకుబ్జ దేశం.

కన్నౌజి రూ.చూ. కన్నౌజీ. వి. కన్యాకుబ్జ దేశం.

కన్నౌజీ రూ. కన్నౌజ, కన్నౌజా, కన్నౌజి, కన్నోజా. వి. కన్యాకుబ్జ దేశం.

సం. కన్యాకుబ్జ-; ప్రా. కన్నొజ్జ-; నే. కన్నౌజ; హిందుస్థానంలో ఒక పట్టణం పేరు.

క. కన్నౌజి, కన్నౌజె. ఉత్తర దేశంలోని ఒక పట్టణం పేరు.

< ప్రా. కన్నొజ్జ-.

కన్నోజా రూ.చూ. కన్నౌజీ. కన్యాకుబ్జ దేశ భాష.

కన్నోట చూ. కన్ను¹.

కన్నోటు చూ. కన్ను¹.

కన్నోడు¹ చూ. కన్ను¹.

కన్నోడు² వి. **1.** ఎవడో ఒకడు; **2.** ప్రతివాడు.

కన్పట్టు చూ. కను¹.

కన్పడు చూ. కనుపడు.

కన్పండువు చూ. కను¹.

కన్పఱచు చూ. కను².

కన్పాప చూ. కను¹.

కన్పించు చూ. కను¹.

కన్పు రూ.చూ. కనుపు. వి. వెదురు, చెరకు మొ. వాటి కణుపు. గ్రంథి. పర్వం. దశా. 7.129.

కన్పుకొట్టు రూ.చూ. కనుపుగొట్టు. స.క్రి. **1.** చంపు; **2.** ఖండించు; **3.** పోగొట్టు; **4.** చిందర వందరచేయు; **5.** క్షోభపెట్టు. కన్పుగొట్టు (-కొట్టు) రూ.చూ. కనుపుగొట్టు. స.క్రి. **1.** చంపు; **2.** ఖండించు; **3.** పోగొట్టు; **4.** చిందర వందరచేయు; **5.** క్షోభపెట్టు. కన్పులగుండ్లు రూ.చూ. కనుపులగుండ్లు. వి.బ.వ. మణిమయ హస్త భూషణం. కన్పులవిలుకాఁడు రూ.చూ. కనుపులవిలుకాఁడు. వి. మన్మథుడు. కన్పులవిలుతుఁడు రూ.చూ. కనుపులవిలుతుఁడు. వి. మన్మథుడు. కన్పులవిల్కాఁడు రూ.చూ. కనుపులవిలుకాఁడు. వి. మన్మథుడు. కన్పులవిల్తుఁడు రూ.చూ. కనుపులవిలుతుఁడు. వి. మన్మథుడు.

కన్పెలి చూ. కను¹.

కన్పెట్టు చూ. కను¹.

కన్పెంటి చూ. కను¹.

కన్పొట్టి చూ. కను¹.

కన్ఫ-ర్మేషన్ వి. స్థిరీకరించటం.

ఇం. *Conformation*. స్థిరపరచటం, రూఢిచేయటం.

< ఇం. Conformation.

కన్ఫె-సర్ వి. **1.** పాపం స్వీకరించేవాడు; **2.** పాపవిమోచకుడైన క్రైస్తవ మతగురువు; **3.** మతగురువు దగ్గర తన పాపాన్ని ఒప్పుకునేవాడు.

ఇం. *Confessor*. పాపవిమోచన చేసే క్రైస్తవ మత గురువు.

< ఇం. Confessor.

కన్బొంటి చూ. కను¹.

కన్బొమ చూ. కను¹.

కన్బ్రాము చూ. కను¹.

కన్మరి రూ.చూ. కనుమరి. వి. ఇనప్పని చేసేవాడు, కమ్మరి. ద.హిం.శా. సంపు. 4. శా.సం. 1384.

కన్మఱుఁగు చూ. కను¹.

కన్మఱువు చూ. కను¹.

కన్మఱువుసేయు చూ. కను¹.

కన్మాటు చూ. కను¹.

కన్మాయు చూ. కను¹.

కన్మానిగంత చూ. కను¹.

కన్మొగుచు చూ. కను¹.

కన్మొఱుఁగు చూ. కను¹.

కన్మోడుచు చూ. కను¹.

కన్మోడ్చు చూ. కను¹.

కన్మోడ్పు చూ. కను¹.

కన్మోసము చూ. కను¹.

కన్య విణ. కొత్త. రాఘవ. 1.7.

సం. కన్యా. బాలికా, కుమారి.

< సం. కన్యా (అర్థవిపరి.).

కన్రెప్ప చూ. కను¹.

కన్వీనరు వి సమావేశ కర్త.

ఇం. *Convener*. సభకూర్చేవాడు.

< ఇం. Convener.

కన్వెలుఁగు చూ. కను¹.

కన్వేగు చూ. కను¹.

కన్సర్వెన్సి వి. రక్షణం, కాపాడటం.

ఇం. *Conservancy*. రేవు మొదలగువాటిని అదుపులో పెట్టే కమిషన్.

< ఇం. Conservancy.

కన్‌సైన్‌మెంట్ వి. బట్వాడా కావలసిన వస్తు సముదాయం.

ఇం. *Consignment*. వస్తువుల బట్వాడా.

< ఇం. Consignment.

కన్సొగ చూ. కను¹.

కన్‌స్ట్రక్షన్ వి. **1.** నిర్మాణం, కట్టడం; **2.** వాక్యాన్వయం.

ఇం. *Construction.* నిర్మాణం, వాక్యాన్వయం.

<ఇం. Construction.

కపచెట్టు వి. ఒకరకం చెట్టు.

కపాటు రూ.చూ. కపాతు. వి. విత్తులు తీసినకోడె.

కపాదు రూ. కపాది, కబాడి[1]. వి. ఎద్దుమీదగాని, గొడ్డు ఆవు మీదగాని మోటగా రెండుపక్కలా వేసేబరువు.

కపాదివాడు రూ. కపాదివాడు. వి. కపాది అమ్మి జీవించే వాడు.

కపాతు రూ. కపాటు, కబాతు. వి. విత్తులుతీసినకోడె, కచ్చి తీసినకోడె.

దచ్చి. *కపాదోర్, కపాదురా.* కచ్చితీయడం; పో. *కపాదు.* కచ్చి (విత్తు) తీయడం; *కఫార్.* కచ్చితీయు; స్పా. *కపాదోర్.*

<పో. కపాదు.

కపాది రూ. చూ. కపాదు. వి. ఎద్దుమీదగాని, గొడ్డుఆవుమీద గాని మోటగా రెండుపక్కలా వేసే బరువు.

కపాదివాడు రూ.చూ. కపాడివాడు. వి. కపాది అమ్మి జీవించేవాడు.

కపాయి రూ.చూ. కబాయి వి. తురకలు తొడిగే ఒకబొక్కా.

కపారం రూ.చూ. కొపారం. వి. పెంకు కప్పక ముందున్న కప్పుచట్రం.

కపాలు వి. ఒకానొక జెట్టి పెనకువ, కన్నాతు, మల్లవిద్యలో ఒకానొక విసురు.

కపితాను రూ. కప్తాను. వి. సేనాధిపతి, అధికారి, వ్యవహర్త. ఆనంద. 59.

దచ్చి. *కప్టేన్.* యజమాని; పో. *కప్పితాను.* దళవాయి, పదవాలు; ఫ్రె. *కపితన్.* ముఖ్యుడు, ఏలిక, యజమాని; స్పా. *కాపీతాన్.* దళవాయి; *కాపితానియా.* దళవాయితనం.

<పో. కప్పితాను.

కపిల రూ. కపిలి, కపిలె[1], కమిల. వి. ఎద్దులనుకట్టి బావినుంచి పొలాలకు నీరుతోడే సాధనం, మోట, కపిలి, కపిలె.

క. *కపలి, కపలె, కపిలె, కవిలె, కవ్వలె.* మోట; త. *కపిలై.*

కపిలబావి వి. 1. నీళ్ళుతోడటానికి కపిల అమర్చినబావి; 2. పొలాలకు పట్టడానికి నీళ్ళిచ్చే పెద్దలోతైనబావి, కపిల నూయి, మోటగలనూయి. **కపిలవానం** వి. మోటబొక్కెన వలిగానికి వేసిన అడ్డచువ్వ.

కపిలజడలు వి.బ.వ. మిశ్రన. కపిలవర్ణం కలిగిన జడలు. భార. ఆది. 4.254.

నం. కపిల - + జడలు.

కపిలపొడిచెట్టు వి. మిశ్రన. కుంకుమచెట్టు, వంటచెరుకుగా ఉపయోగపడే ఒకరకం చెట్టు. దీనినుంచి ఎర్రనిపొడి తయారుచేస్తారు. (Mallotesphillipinensis).

కపిలవన్నె వి. మిశ్రన. 1. నారింజపండురంగు; 2. పసుప్పచ్చరంగు; 3. బీరపువ్వు, పసుపువన్నెలు కలిసిన పట్టు రంగు; 4. ఎరుపులోని నలుపువన్నె.

నే. *కపిల్.* బూడిదరంగు.

కపిలవన్నం వి. మిశ్రన. వడ్లునల్లగానూ, బియ్యం తెల్లగాను ఉండే ఒక రకం వడ్లు.

కపిలి రూ.చూ. కపిల. వి. మోట, కపిల.

కపిలె[1] రూ.చూ. కపిల. వి. ఎద్దులను కట్టిబావినుంచి పొలాలకు నీరుతోడేసాధనం.

కపిలెగుండు వి. మోటబొక్కెన మూతికిఉండే వలయం. **కపిలెతోలు** న.క్రి. మోటతోలు. **కపిలెబిళ్ళ** వి. మోటతోడటానికి ఉపయోగించే కొయ్యచక్రం, గిలకచక్రం.

కపిలె[2] వి. తూనికరాయి. వరాహ. 8.89.

కపిళవేళ వి. మధ్యాహ్నం మూడుగంటలసమయం.

కపురపుటటి చూ. కపురము[1].

కపురపుబాగలు చూ. కపురము[1].

కపురబాగాలు చూ. కపురము[1].

కపురమద్ది రూ.చూ. కప్పురమద్ది. వి. నారింజరంగు కలిగిగట్టిగా ఉండే కాండకలిగిన ఒకచెట్టు. దీని కాండంతరిమెన పెట్టడానికి ఉపయుక్తం. (Eacsalpinia sappam).

కపురము[1] రూ.చూ. కప్పురము. వి. కర్పూరం. వసు. 2.116.

కపురపుటటి రూ.చూ. కప్పురపుటనటి. వి. సప్తపర్ణం, ఏడాకులనటి. **కపురపుబాగలు** రూ. కప్పురపుబాగాలు. వి.బ.వ. తావిపోకపలుకులు. రాజ. 1.134. **కపురపుబాగాలు** రూ.చూ. కప్పురపుబాగలు. వి.బ.వ. తావిపోకపలుకులు. శుక. 1.32. **కపురపీడెము** రూ.చూ. కప్పురపీడియము. వి. కర్పూరం కోడి తాంబులం. వైజ. 3.72. **కపురసిల** వి. మందుకుపయోగించే ఒకరకం దినుసు.

కపురము[2] రూ.చూ. కప్పురము[2]. వి. జపానునుండి దిగుమతి చేయబడి తమిళదేశంలో లభించే ఒకచెట్టు (Einnamonum camphora).

కపురపీడెము చూ. కపురము[1].

కపురసిల చూ. కపురము[1].

కపురు వి. సొగసు, శోభ, కాంతి. శుక. 2.456.

కపుజాలు వి.బ.వ. గర్భగుడిపైఉన్న రాతిదూలాలు.

<కప్పు[1] + జాలు.

కపేలా వి. పట్టుదారానికి వేసే నారింజరంగు.

కపేలాపిండి వి. పట్టుదారానికి నారింజరంగు వేయటానికి వాడేపొడి.

కపోదా వి. 1. పెద్దవిల్లు, గొప్పవిల్లు. ఆం.భా. 2.212; 2. శిథిలధనువు.

పా. *కబాద-.* నేర్చుకోడానికి ఉపయోగపడేసాదావిల్లు.

కప్చా రూ.చూ. కమీజు. వి. బొక్కా.

కప్తాను రూ.చూ. కపితాను. వి. సేనాని, అధికారి, వ్యవహర్త, ఓడకెప్టెను.

కప్పెరబోకి వి. పొలికుండ.

కప్ప వి. మండూకం, భేకం. బెకబెకమనే ఒక రకం ఉభయచరం. కు.నం. 6.57.

క. *కప్పె.* కప్ప; కొడ. *కప్పె.* కప్ప; కోదు. *కెపక్.* కప్ప, గోదురుకప్ప; తు. *కప్పె.* కప్ప; తొ. *కొపిన్.* కప్ప; గోం. *కప్పె.* కప్ప; కొండ. *కపోకి.* కప్ప; కువి. *కప్ప.* కప్ప.

కప్పుకాటు వి. అసంభవం. రుక్మాం. 5.28. వేంక.అం. 72. వ్యా. కప్పుకాటువేయటం జరగదు, కాబట్టి అసంభవం అనే అర్థం, 'కప్పుకాటు' కు వచ్చివుంటుంది. కప్పుకురుపు రూ.చూ. కప్పుకుఱుపు. వి. అరికాలులో లేచే పొరలకురుపు. కప్పుకుఱుపు రూ. కప్పుకురుపు. వి. వేడివల్ల అరికాలులో లేచే బొబ్బ. కప్పుగంతులాట వి. క్రీడాభేదం, కప్పులా గెంతుతూ ఆడే ఒకరకం ఆట. కప్పుగంతులు వి. బ.వ. కప్పగంతులువేసేవిధంగా ఎగిరే బాణసంచా విశేషం. కప్పుగుల్ల వి. అరికాలులో లేచిన పొరలకురుపు. కప్పుచిప్ప వి. నీళ్లలో దొరికే గుల్ల, శంబూకం, ఆలిచిప్ప. ఆం.భా. 1.161. కప్పురుగు చూ. కప్పలకావడి. వి. వానరాకపోతే చేసే కప్పవంబరం. < కప్పు[1]+అడుగు. కప్పుతల్లి చూ. కప్పలకావడి. వి. వానరాకపోతే చేసే సంబరం. కప్పుతేలు వి. పెద్దతేలు, మండ్రగబ్బ. కప్పలాఉండే తేలు. కప్పుతోక వి. మట్ట (మొదలు) వెడల్పుగా ఉండేతోక. కప్పుదాటు వి. 1. వరసగా చేయవలసిన వాటిని నష్టమైనవాటిని మధ్యవదలివేయడం; 2. పనిని మధ్యలోవదలి మరల ప్రారంభించటం; 3. చేసిన నేరం చేయలేదనటానికి చూపేతప్పుడుకారణం. కప్పునాగర రూ.చూ. కప్పునాగురు. వి. నాముజబ్బు. కప్పునాగురు రూ. కప్పునాగర, కప్పునామర, కప్పునావురు. వి. చిరుకప్పకాటువల్ల పశువులకు కలిగే విరేచన రోగం. నవనాథ. 7.140. కప్పునాచు[1] వి. నాచులో ఒకరకం. కప్పునాచు[2] వి. వరితెగులు. కప్పునామర రూ.చూ. కప్పునాగురు. వి. నాముజబ్బులక్షణం. కప్పునాలికె వి. నాలికకింద బొబ్బలు లేవటం. కప్పునావురు రూ.చూ. కప్పునాగురు. వి. చిరుకప్పకాటువల్ల పశువులకు వచ్చే విరేచన రోగం. హరి.పూ. 6.45. కప్పుపొక్కు వి. అరికాలిలో లేచే పొక్కు. కప్పుయెలుగుపాము రూ.చూ. కప్పెలుఁగుఁబాము. వి. 1. కప్పగొంతుతో అరిచేపాము ; 2. కృత్రిమస్వభావం కలవాడు. కప్పుయెలుఁగుఁబాము రూ.చూ. కప్పెలుగుఁబాము, కప్పెలుగుఁబాము. వి. 1. కప్పగొంతుతో అరిచేపాము ; 2. కృత్రిమస్వభావం కలవాడు. కప్పురతి వి. కప్పరొడగడ్డి (Panicum colonum). కప్పురద్దు వి. కప్పరొడగడ్డి (Panicum colonum). కప్పులకావడి వి. వానరాకపోతే కప్పల్ని కావడిలో వేసి చేసుకొనే సంబరం. కప్పులదేవర చూ. కప్పలకావడి. వి. వానరాకపోతే చేసే కప్పసంబరం. కప్పువకరలు వి.బ.వ. ఒకరకం వస్త్రు. కప్పుసంబరము చూ. కప్పలకావడి. వి. వానరాకపోతే చేసే కప్పసంబరం. కప్పెలుఁగుఁబాము రూ. కప్పయెలుగుపాము, కప్పయెలుఁగుఁబాము. వి. కప్పఅరుపు అరిచేపాము, వంచకుడు. భార. ద్రోణ. 3.107 (ఇది గోముఖవ్యాఘ్రం వంటిది). <కప్పు[1]+ఎలుఁగు+పాము.

కప్పు[2] వి. తాళపుబుర్ర, కప్పుతాళం.

మరా. కపా, కప్పా. తాళంకప్ప.

<మరా. కప్పా.

కప్పుతాళము వి. తాళంకప్ప, ముద్దబీగం.

కప్పు[3] వి. యోని.

క. కప్పు, కప్పు, కప్పల్. నేలలోని బొరియ, గుంట ; కప్పు. తవ్వ ; కర్పు, కంత, గుంట.

కప్పుచెట్టు వి. కొండజువ్విచెట్టు. మొదట నిలువుగా పెరిగి తర్వాత ఇతరచెట్లమీద వాలి ఆ చెట్లను చంపివేసే నిరుపయోగకరమైన ఒకచెట్టు. (Ficus gibbosa).

కప్పటము[1] వి. ముప్పైరెండు ఆయుధాల్లో ఒకటి.

కప్పటము[2] రూ. చూ. కప్పడము. చూ. కప్పు. వి. కప్పు, మూత.

కప్పడము రూ. కప్పటము[2]. చూ. కప్పు. 1. చిరిగినబట్ట, జీర్ణవస్త్రం. భార.ఆది. 7.225 ; 2. స్త్రీ కట్టుకోక. పాండు. 2.35 ; 3. కట్టుగుడ్డ, వస్త్రం, బట్ట. 4. మాసినబట్ట, సన్యాసుల కాటి.

సం. కర్పట. అతుకులువేసినవస్త్రం ; ప్రా. కప్పడ, కప్పడ. వస్త్రం, జీర్ణవస్త్రం ; మహా. కప్పడిఓ. చిరిగిన బట్టలు కట్టినవాడు, బైరాగి, కప్పట. మురికిగుడ్డ, చిరిగిన గుడ్డ ; అమా. కప్పడి ; హిం. కపడా, కప్పర్ ; సిం. కపిదా. వస్త్రం ; మరా. కపడా.

క. కపడ, కప్పడ ; తు. కప్పడ, కప్పడి, కప్పడె. వస్త్రం, పీలికలైనమురికి గుడ్డ ; త. కప్పడం.

<ప్రా. కప్పడ-.

కప్పడీఁడు వి. దానచిహ్నంగా కట్టిన వస్త్రాలుగల భక్తుడు, దాసరి. పండి.చ. 5.391.

కప్పడి చూ. కప్పడము. వి. బైరాగి. బసవ. 37.

సం. కారుటిక. యాత్రికుడు ; ప్రా. కప్పడిఅ. భిక్షుకుడు, బికారి ; మహా. కప్పడిఓ. బైరాగి : మరా. కాపడి. భిక్షుకుడు ;

క. కప్పడిగ.

<ప్రా. కప్పడిఅ.

కప్పడికంబళి వి. ఒకరకం కంబళి. పండి.చ. 5.346.

కప్పడీఁడు చూ. కప్పడము.

కప్పతిలఁబడు అ.క్రి. వెలికిలబడు.

కప్పతివ్వ వి. లేతపసుపురంగు పూలుపూసే ఒకతీగ (I pomaea eymosa).

కప్పతీగ[1] వి. తీగముషిణి, లతావిషముష్టి. పొదలాగ పెరిగి ఊదారంగు పూలు, నారింజరంగు పళ్ళు కాసే ఒకతీగ (Lettsomiae elliptica).

కప్పతీగ[2] వి. చెట్లమీద పెరిగి పచ్చని పూలుపూసే ఒకతీగ (Tiliacora racemosa).

కప్పవాగులు చూ. కప్పు[1]. వి. బ. వ. మరణానికి కారణమైన గొంతుజబ్బు.

కప్పబండ వి. దర్వాజా ఉత్తరాసిమీద పరిచే బండ.

కప్పము వి. 1. పన్ను. భార. ఆది. 1.7 ; 2. కానుక. భార. అను. 3.44.

సం. కల్ప. విధి, ధర్మం, అధికారం, సంప్రదాయం ; ప్రా. కప్ప-. గ్రహణ యోగ్యం, ఉచితం, అర్హం, సంప్రదాయం ; అ.మా. కప్పాయ. పన్ను ; పా. కప్ప.

క. తు. కప్ప. పన్ను ; త. మ. కప్ప. పన్ను, నివేదనం.

<ప్రా. కప్ప-.

కప్పముకట్టు స.క్రి. కప్పం చెల్లించు.

కప్పరచీకటి రూ. కప్పిరచీకటి. వి. తెల్లబడుతున్న వేగు చీకటి.

కప్పరపడు చూ. కప్పరము[1].

కప్పరపఱుచు చూ. కప్పరము[1].

కప్పరపాటు చూ. కప్పరము[1].

కప్పరపోలు వి. గాజుగుడ్డ.

కప్పరము[1] వి. సంభ్రమం, తొట్రుపాటు.

క. కప్పరె, కవళె. కలవరం, అల్లకల్లోలం.

కప్పరపడు (కప్పరము+పడు) అ.క్రి. తత్తరపడు, తొందరపడు, తొట్రుపడు. జైమినీ. భా. 5.193. కప్పరపఱుచు స.క్రి. కలవరపెట్టు. కప్పరపాటు (కప్పరపడు+టు). చూ. కప్పరపడు. వి. సంభ్రమం, తొట్రుపాటు. భాగ. 6.332.

కప్పరము[2] వి. చిత్రవర్ణం.

సం. కర్బుర-. చిత్రవర్ణం ; ప్రా. కబ్బుర-.

< ప్రా. కబ్బుర-.

కప్పిరచీకటి రూ.చూ. కప్పర చీకటి. వి. తెల్లబడుతున్న వేగుచీకటి.

కప్పరి[1] వి. ఇంటికప్పుపైనున్న మొనదేలిన భాగం.

కప్పరి[2] రూ.చూ. కప్పలి. వి. ఓడ, నౌకాభేదం.

కప్పరిశుద్ధి వి. మందుకు సంబంధించిన ముడిపదార్థాన్ని శుద్ధి చేసే విధానం, కప్పరిని చూర్ణంచేసి గుడ్డలో మూటకట్టి నరమూత్రంతో ఏడుజాములు దోలాయంత్రంలో వండిన, గోమూత్రాన్ని రెండుజాములు గరిటెలోపోసి నేతితో ఏడుపొంగులు వచ్చేట్లు వండితే కప్పరిశుద్ధి ఔతుంది.

కప్పరుతాళ్ళు వి.బ.వ. మరమగ్గానికి దాబీ అమర్చి డిజైన్లు నేసేటప్పుడు అంచులకు కట్టినతాళ్ళు.

కప్పరుబండి వి. బరువుకట్టిన అంచుపేటు దారాలు తగిలించే కొయ్య గిలక.

కప్పలి రూ. కప్పరి[2]. వి. ఓడ, నౌక. హర. 1.27.

తు. కప్పలు. ఓడ, నౌకాభేదం ; త. కప్పల్. ఓడ, నౌకాభేదం ; మ. కప్పల్. ఓడ, నౌకాభేదం ; కొ. కపాల్. ఓడ, నౌకాభేదం.

కప్పా రూ.చూ. కబాయి. వి. 1. చొక్కా, అంగీ ; 2. రవికె.

కప్పారు చూ. కప్పు[2].

కప్పాలమ్మ చూ. కప్పలకావడి. వి. వానరాకపోతే చేసే కప్ప సంబరం.

కప్పాసు వి. పత్తి, దూది.

సం. కార్పాస-. పత్తి, దూది ; ప్రా. కప్పాస-.

< ప్రా. కప్పాస-.

కప్పి[1] వి. పనికిరాని సున్నం.

కప్పి[2] రూ. కప్పిసే, కప్పీ[1]. వి. గిరక, గిలక, యంత్రవిశేషం.

కప్పికోల వి. ఒక విధమైన కోల, బాణవిశేషం.

కప్పిడు చూ. కప్పు[1].

కప్పిదకన్ను చూ. కప్పు[1].

కప్పిపల్కు చూ. కప్పు[1].

కప్పిపుచ్చు చూ. కప్పు[1].

కప్పిరము వి. కుష్ఠవ్యాధివల్ల రంగురంగులుగా ఉన్న చర్మం. ద్వి. హరిశ్చ. 3.1086.

కప్పిరి చూ. కప్పు[2].

కప్పిరిగాడు (-కాడు). వి. పక్షివిశేషం. (Caprimulgus asiaticus)

కప్పిరిలు వి. బ.వ. వజానేత నేసేటప్పుడు చివర బరువులు కట్టిన అంచుల పోగులు.

కప్పిరులసంచి వి. పడుగులో అతికిన పేటుపోగులు బిర్రుగా ఉండటానికి మగ్గానికి పైన దండెంమీదనుంచి వేలాడ దీసి చివరకట్టే బరువు.

కప్పిరులసంచి చూ. కప్పిరిలు.

కప్పిళ్ళు చూ. కప్పు[1]. వి బ.వ. ఆముకాలినతర్వాత రేవులకి పెట్టే మూతలు. కుంపట్లు.

కప్పిసే రూ.చూ. కప్పి[3]. వి. మోట బావిగిలక.

కప్పీ[1] రూ.చూ. కప్పి[2]. గిలక, గిరక.

కప్పీ[2] వి. బండి కుండలో బిగించిన ఆకులను పట్టివుండే గుండ్రటి కొయ్యచట్రం.

కప్పీ[3] కర్రకు దవడలను అతికిన చోటు.

కప్పు[1] అ.క్రి. పర్వు, వ్యాపించు, కమ్ము. భార.ఆది. 2.22. స.క్రి. 1 బంధించు, మూయు, దాచు. భార. ఆది. 8.305 ; 2. ఆచ్ఛాదించు, మరుగుపరచు, గోపనం చేయు, కు.సం. 5.605. వి. 1. ఆచ్ఛాదనం దశా. 8.33 ; 2. ఇంటి పైకప్పు. అచ్చరా. దాం. 47.

క. కప్పు. మరుగుపరుచు, వ్యాపించు, కమ్ము ; కవి. బంధించు, వ్యాపించు ; *కవచు, కవియు, కవ్వు*. వ్యాపించు, బంధించు; *గవసణి, గవసణిగె*. మరుగుపరచే పెట్టె ; *గవసణిసు* ; తు. కబియుని. చుట్టుముట్టు, వ్యాపించు ; *గవసణిగె*. పిడేలుయొక్క పెట్టె ; త. కప్పు (కప్పి-). వ్యాపించు; కవి. చుట్టు, వ్యాపించు, బంధించు, చుట్టుముట్టు ; *కవిκై*. వంచు, గొడుగు ; *కవిప్పు*. మూత, చాందినీ, వితానం, గొడుగు ; *కవిచటై*. అట్టకాగితం, మూత, కత్తిపెట్టుకొనే ఒర ; పొది. కమ్మ (కమ్మై) మేఘావృతం, మబ్బు, విచారకరమైన, కమ్మల్. మబ్బు, మేఘావృతం, మసక ; మ. కప్పుక, కమ్ముక. మూయు, వ్యాపించు; *కవియుక*. పొర్లు, అధిగమించు, అతిశయించు, *కవియుక*. వ్యాపించు; *కవియన్*. అట్టగలేబు ; *కవిచ్చల్*, *కమిచ్చల్*. అక్రమమైన అక్రమణ, వరదవెల్లువ ; కొ. కొఫ్. అధికంగాఉండు, గొప్పసంఖ్యలోవచ్చు ; కొఫి. గొప్పసంఖ్యలో చుట్టుముట్టు, అన్నివైపుల ; కో. కవ్వ్. గుడ్డతోకప్పు; కువి. కఫ, కఫనై. బయటఅంచు; పర్జి. కప్. మూయు, వ్యాపించు ; కురు. ఖప్నా. ఇచ్చితంగా మూయు, కలియు; కప్. వ్యాపింపజేయు; క్మప్. దాగుకొను ; ఖప్. దాగుకొను. బ్రా. కప్. కప్పులేని.

సం. కవచ- కవచం, లోరవికె.

<మూ. ద్రా. *కప్-

కప్పిడు స.క్రి. దాచు, కప్పిపుచ్చు. శేష.ధ. 4.38. కప్పిదకన్ను వి. మూసుకుపోయిన కన్ను. పండి.చ. 4.108. కప్పిపల్కు అ.క్రి. దాచిమాట్లాడు, ప్రచ్ఛన్నంగా పలుకు. కు.సం. 5.126. కప్పిపుచ్చు స.క్రి. మరుగుపరుచు, దాచు.

శృం.నై. 1.84, కాశీ. 4.90. కప్పకాలవ వి. తోటచుట్టూ పారే కాలవ. కప్పకొండ వి. సారాయి బట్టీలో ఒడ్డు బుడ్డికి పెట్టిన పెద్దరంధ్రానికి నరిపడేటట్టు పెట్టే చిన్న మట్టిపాత్ర, కుమ్మరి బిందె. కప్పకొను అ.క్రి. కమ్ము, వ్యాపించు. భార. విరా. 2.36; న.క్రి. 1. అచ్ఛాదించుకొను. కు.సం. 11.142 ; 2. అచ్ఛాదించు, మరుగు పరచు. నరన. 3.5. కప్పచెక్క వి. మగ్గం సొరుగుమీద బిగించిన చెక్క. కప్పడు వి. ఆచ్ఛాదనం, కప్పు. కప్పడుగాడు వి. పెంకు కప్పే పనివాడు. కప్పదుబద్ద వి. ఆకుకప్పుమీది మిట్టపల్లాలు నరిచేసే చెక్కసాధనం. కప్పదెంచు (-తెంచు) అ.క్రి. కమ్ము. భార.ద్రోణ. 1.89. కప్పపడు రూ. కప్పు పడు. అ.క్రి. 1. కప్పబడు ; 2. మరుగుపడు. కప్పపరాట వి. ఇంటికప్పు వేయడంలో దంతులకు మధ్యబిగించే పల్చనిచెక్క. కప్పపలక చూ. కప్పుదుబద్ద. వి. ఆకుకప్పు మీద మిట్టపల్లాలు నరిచేసే చెక్కసాధనం. కప్పపెంటె వి. ఇంటికప్పున పల్లలతో కట్టేకట్టు. కప్పబండ వి. 1. అడిబండ, మోటబావిలోపల పైవునున్న నూదిమాకులమీద అడ్డంగావేసిన బండ లేక చాపరాయి ; 2. ఇంటికప్పుకువాడే రాయి. కప్పబల్ల వి. ద్వారం మీద గొడుగుబల్ల తన్నుబల్లలకు నడుమఉండే పలక. కప్పరాయి[1] వి. 1. ఇంటికప్పునకు వాడేరాయి ; 2. దర్వాజా ఉత్తరానిమీద పరిచే బండ ; 3. శంకువుమీదగాని, ఇటికబట్టీమీదగాని మూతగాపెట్టే పెద్దబండ. కప్పలు వి.బ.వ. ఏతానికి రెండుపైవుల అమర్చే పలకలవంటి కొయ్యలు. కప్పవడు రూ.చూ. కప్పువడు. కప్పపెట్టు(-పెట్టు) అ.క్రి. పోరాడటంలో దెబ్బతీయటానికి పొంచినిలుచు. మను. 4.28. కప్పవేసినట్లు అవ్య. ఊపిరి లేకుండా ఉన్నట్లు. కప్పనట్టి వి. పెళ్ళిపందిరికి ఉట్టికట్టి వేలాడగట్టిన మట్టిపాత్ర.

కప్ప[2] వి. 1. చీకటి. హ.న. 4.5 ; 2. దంతక్షతం. హ.న. 4.8 ; 3. నలుపు. ఆం.భా. 1.108 ; 4. వళ్ళకు పూసే మందుపొడి; విణ. నీలం, నల్లని. ఉత్త.రా. 4.155.

పో.చూ. క. కప్పు. చేదు, కఠినం, నల్లదనంకోసం తలవెంట్రుకలకు వాడే మందు ; త. కఱుప్పు.

కప్పారు (కప్పు+ఆరు) అ.క్రి. నల్లబడు. కు.సం. 3.267. కప్పిరి వి. 1. నలుపు. కు.సం. 10.38 ; 2. కొంచెంపాటి చీకటి. విణ. కొంచెం చీకటిగాఉన్న. కప్పకెంపుపొళ్ళు వి.బ.వ. రక్తవర్ణంకెంపులు. కప్పఁగుత్తుకపులుఁగు రూ.చూ. కప్పుఁగుత్తుకపుల్లు. వి. నీలకంఠం, నెమలి. కప్పఁగుత్తుకపుల్లు రూ. కప్పుఁగుత్తుకపులుగు. వి. నీలకంఠం, నెమలి. అచ్చ. రా. కిష్కిం. 69. కప్పఁగుత్తుకవాఁడు వి. నీలకంఠుడు, శితికంఠుడు, శివుడు. అచ్చ. రా. బాల. 13. కప్పచీర వి. పోకరంగుచీర. కప్పటిల్లాలు వి. కాళి. వేంక.అం. 1.7. వ్య. నల్లని స్త్రీ. కప్పటెరవుదారి వి. అగ్ని, కృష్ణవర్త్మ. కప్పటేటిగొంగ వి. బలరాముడు. వేంక. అం. 1.21. వ్య. యమున (నల్లని నది)కు శత్రువు. కప్పటేఱు వి. కృష్ణానది, యమునానది. వ్య. నల్లనిది. కప్పటైదువ వి. కాళి, పార్వతి. ప్రబంధ. 160. కప్పటైదువపెనిమిటి రూ. కప్పుటైదువపెన్మిటి. వి. శివుడు. కప్ప టైదువపెన్మిటి రూ.చూ. కప్పుటైదువపెనిమిటి. వి. శివుడు. కప్పటైదువరాచపెంచు వి. శివుడు. కప్పతెఱవ వి. పార్వతి. వ్య. నల్లని స్త్రీ. కప్పతెఱవమేటికొడుకు వి. కుమారస్వామి. కప్పదేవర వి. కృష్ణుడు, విష్ణువు, రాముడు, నల్లనయ్య. కప్పదేవరయన్న వి. బలరాముడు. కృష్ణుడిఅన్న. కప్పనీలి వి. ముదురు నీలిరంగు. కప్పఁదెరువరి (-తెరువరి) వి. అగ్ని, కృష్ణవర్త్మ. కప్పఁదెరువుజాడ (-తెరువుజాడ) రూ.చూ. కప్పుఁదెరువుజాణ. వి. అగ్ని. కృష్ణవర్త్మ. కప్పఁదెరువుజాణ (-తెరువుజాణ) రూ. కప్పుఁదెరువుజాడ. వి. కృష్ణవర్త్మ, అగ్ని. అచ్చ.రా. సుందర. 166. కప్పఁదెరువుదొర (-తెరువుదొర) వి. అగ్ని. కప్పఁద్రోవదొర (-త్రోవదొర) వి. అగ్ని. నమీర. 2.105. కప్పఁద్రోవరి (-త్రోవరి) వి. కృష్ణవర్త్మ, అగ్ని. సాం.ని. 1.12. కప్పపచ్చ వి. లేతపచ్చ. కప్పమల వి. కాటుకకొండ, అంజనాద్రి. కప్పముత్తైదువ వి. కాళి, గౌరి. సాం. ని. 1.6. వ్య. సుమంగళి అయిన నల్లని స్త్రీ. కప్పమెడపులుగు రూ. కప్పుమెడపుల్లు. వి. నీలకంఠం, నెమలి. కప్పమెడపుల్లు రూ.చూ. కప్పుమెడపులుగు. వి. నీలకంఠం, నెమలి. కప్పమెడపలంతి వి. శివుడు, నీలకంఠుడు. వ్య. నల్లనిమెడగలవాడు. కప్పమేనిగాము వి. శనిగ్రహం. వ్య. నల్లనిమేనుకల్గ్రహం. కప్పమేనిదంట వి. శని. కప్పరంగు వి. నలుపు, ఎరుపు కలిసిన ఒక రకంరంగు. కప్పరా రూ.చూ. కప్పురాయి2. వి. నీలమణి, ఇంద్రనీలమణి, పల్లంటురాయి. కప్పరాయి[2] రూ. కప్పురా, కప్పుఱా, కప్పుఱాయి. వి. నీలమణి, ఇంద్రనీలమణి. ఆం.భా. 2.278. కప్పఱా రూ.చూ. కప్పురాయి2. వి. నీలమణి, పల్లంటురాయి. కప్పఱాయి రూ.చూ. కప్పురాయి3. వి. ఇంద్రనీలమణి, నీలం. ఆం.భా. 2.278. కప్పవన్నె వి. 1. ఒకరంగుమీద వేసిన మరొక రంగు ; 2. ఎరుపులోని మబ్బువన్నె ; 3. కొంచెం నలుపువన్నె. కప్పవేయు అ.క్రి. 1. పశువులు జబ్బుచేత నలుపెక్కు ; 2. జీవకళ తగ్గు. వి. 1. జలుబులుపోవడానికై చేసుకొనే చూర్ణం ; 2. పండ్లకు దాసెనరాని వేసికొనిన రంగు. కప్పవేల్పు వి. కతివేల్పు, కృష్ణుడు, విష్ణువు. కప్పెక్కు అ.క్రి. నలుపెక్కు. వరాహ. 9.100.

కప్ప[3] వి. క్రైస్తవ పాదర్లు ధరించే ఒకరకం వస్త్రం.

దచ్చి. కాపా. దుప్పటి, పచ్చడం ; పో. కాపా. పాదిరి అంగీ ; స్పా. కాపా. దుప్పటి, పచ్చడం.

< పో. కాపా.

కప్ప[4] వి. చెక్కలమీద ఉలితో చేసిన సన్నటి కాలవ.

కప్ప[5] వి. మరమేకులను బిగించడానికి పనికివచ్చే సాధనం.

కప్ప[6] వి. కూనకున్న బయటికి కనిపించే వంపు.

కప్ప[7] చూ. కప్పు1. వి. ఉత్తరానిమీద పరచిన చెక్క.

కప్ప[8] వి. 1. చేతి అద్దకంలో మొదట అద్దిన రేఖాచిత్రం మీద వేరే రంగుతో అద్దే అచ్చు ; 2. రంగులో నిండు దనం.

కప్ప[9] చూ. కప్పు1. వి. కూజాలకు పెట్టే మూత.

కప్ప[10] వి. గిన్నె, పాత్ర.

ఇం. *Cup*. గిన్నె, పాత్ర.

< ఇం. Cup.

కవ్వగిన్నె వి. రంగు కొలుచుకొనే చిన్న పాత్ర.

కవ్వచాలు చూ. కప్పు[1]. వి. కొంగ్ర కలిపే చివర చాలు.

కవ్వడుపొయ్యి వి. కళ్ళంలో గాలి పోవడానికి ప్రత్యేకంగా ఉంచిన పొయ్యి.

కవ్వ(దట్ట) వి. డిజైను అద్దకంలో అచ్చుమీద కొట్టే కర్ర.

కవ్వరగందము చూ. కప్పురము[1].

కవ్వరగంది చూ. కప్పురము[1].

కవ్వరపుటనంటి చూ. కప్పురము[1].

కవ్వరపుబాగములు చూ. కప్పురము[1].

కవ్వరపుబెండ చూ. కప్పురము[1].

కవ్వరపువంగ చూ. కప్పురము[1].

కవ్వరబాగలు చూ. కప్పురము[1].

కవ్వరబాగాలు చూ. కప్పురము[1],

కవ్వరబోగి చూ. కప్పురము[1].

కవ్వరబోగులు చూ. కప్పురము[1].

కవ్వరభోగాలు చూ. కప్పురము[1].

కవ్వరమద్ది చూ. కప్పురము[1].

కవ్వరము[1] రూ. కపురము[1], క్రపము. వి. కర్పూరం. ఆము. 6.62.

నం. కర్పూర-.కర్పూరం; ప్రా. కప్పూర; పా. కప్పూర; కా. కపూర్; బెం. కర్పూర్; ఒ. కర్పూర; హిం. కపుర్; పం. కపూర్; సిం. కపూర్; గు. కపూర్య. పచ్చిమామిడి ముక్కలు; మరా. కాపుర్. కర్పూరం; సింహ. కపుర్; అర. కాఫూర్.

క. కప్పుర, కప్పుర, క్రప. కర్పూరం; తు. కపుర.
< ప్రా. కప్పూర - .

కవ్వరగందము వి. **1.** కర్పూరంతో కలిపిన చందనం. ఉత్త.రా. 7.245; **2.** కర్పూరపు వాసన. **కవ్వరగంది** వి. **1.** స్త్రీ. కర్పూరంవలె పరిమళించే శరీరంగల స్త్రీ. పారి. 3.11; **2.** సువాసనగల ఉడుపులను ధరించిన స్త్రీ. **కవ్వరపుటనంటి** రూ. కపురపుటనంటి, క్రపపనంటి, క్రపపుటనంటి. వి. సప్తపర్ణం, ఏడాకుల అరటి. ఉత్త.రా. 6.24. **కవ్వరపుబాగములు** రూ. కపురపుబాగలు, కపురబాగాలు, కప్పురబాగాలు. వి.బ.వ. తావిపోక పలుకులు. **కవ్వరపుబెండ** వి. ఒకజాతి బెండ, గంధమూలం. **కవ్వరపువంగ** వి. ఒకజాతి వంగ, కూట వార్తాకి. **కవ్వరబాగలు** రూ. కప్పురపు బాగములు. వి.బ.వ. తావిపోక పలుకులు. శశాం. 2.80. **కవ్వరబాగాలు** రూ. కప్పురపు బాగములు. వి.బ.వ. తావిపోక పలుకులు. **కవ్వరబోగి** వి. సస్య విశేషం. భీమ. 2.139. **కవ్వరబోగులు** రూ.చూ. కప్పురభోగాలు. వి.బ.వ. ధాన్య విశేషం, అక్కుళ్ళు. **కవ్వరభోగాలు** రూ. కప్పురబోగులు. వి.బ.వ. ధాన్య విశేషం. క్రీడా. పు. 54. **కవ్వరమద్ది** రూ. కపురమద్ది. వి. ఒక జాతి మద్ది, గట్టి, నారింజరంగు కాండం కలిగిన ఒక చెట్టు. దీని కాండం తరిమిన పెట్టడానికి ఉపయుక్తం. పి. శకు. 2.14 (Caesalpinia sappam). **కవ్వరములక్రోవి** వి. సౌందర్యరాశి. హంస. 2.20. **కవ్వరవిడియము** రూ.చూ. కప్పురవీడెము. వి. కర్పూరం తోడి తాంబూలం. **కవ్వరవిడెము** రూ.చూ. కప్పురవీడెము. వి. కర్పూరం తోడి తాంబూలం. **కవ్వరవీడియము** రూ.చూ. కప్పురవీడెము. వి. కర్పూరంతోడి తాంబూలం. దశా. 9.220. **కవ్వరవీడెము** రూ. కపురవీడెము, కప్పురవిడియము, కప్పురవిడెము, కప్పుర వీడియము, కప్పురవీడ్యము, క్రపవీడియము. క్రపవీడ్యము. వి. కర్పూరంతోడి తాంబూలం. శృం.నై. 6.141. **కవ్వరవీడ్యము** రూ.చూ. కప్పురవీడెము. వి. కర్పూరంతో గలిపిన తాంబూలం.

కవ్వరము[2] రూ. కపురము[2]. వి. జపానునుండి దిగుమతి చేయబడి, తమిళనాడులో లభించే ఒకచెట్టు (Einnamonum camphora).

కవ్వరవిడియము చూ. కప్పురము[1].

కవ్వరవిడెము చూ. కప్పురము[1].

కవ్వరవీడియము చూ. కప్పురము[1].

కవ్వరవీడెము చూ. కప్పురము[1].

కవ్వరవీడ్యము చూ. కప్పురము[1].

కవ్వూరాలు వి.బ.వ. మేకవట్టలు.

కప్పెక్కు చూ. కప్పు[2].

కప్పెట వి. పక్షి విశేషం. సుధ. 3.194.

కప్పెర[1] వి. **1.** కపాలం, పుర్రె. ఉ.హరి. 2.126; **2.** భిక్షాపాత్రం. పరమ. వి. 3.280; **3.** కుంపటి. శుక. 2.192; **4.** జులపాలజుట్టు; **5.** ప్రధానమైన పొడవు వెంట్రుకల జుట్టుకు పక్కన కంచవలె దీర్చే పొట్టివెంట్రుకల రేక; **6.** దొంగగొడ్డుకు మెళ్ళోకట్టే కొయ్యగంట.

నం. కర్పర-, ఖర్పర-. పుర్రె, పాత్ర; ప్రా. కప్పరు, ఖప్పర-. కపాలం, పుర్రె; పా. కప్పర-; హిం. కర్పర్, ఖప్పర్. పుర్రె, కపాలం.

క. ఖర్పర-. పుర్రె; మ. క్రప. భిక్షాపాత్ర.
< ప్రా. కప్పర.-

కప్పెరగిన్నె వి. రాటపై బద్దలను బిగించి, వాటిమధ్య బోర్లించి కట్టిన చిప్ప. కప్పెరచాప వి. వానకు తడవకుండా ఉపయోగించే గొడుగువంటి చాప.

కప్పెర[2] వి. దయ్యంసోకుడు, గ్రహదోషం. మొ. వాటి నివారణకు వాడే మట్టి పాత్ర.

కప్పెరచీకటి రూ.చూ. కప్పురచీకటి. వి. తెల్లబడవొచ్చిన వేగు చీకటి.

కప్పెలుగుబాము చూ. కప్పు[1].

కప్పొడి వి. కూజాలు మొ. నవి మెరిసేటట్లు చేయడానికి వాడే పొడి.

క్రపపనంటి చూ. క్రపము.

క్రపపుటనంటి చూ. క్రపము.

క్రపము రూ.చూ. కప్పురము[1]. వి. కప్పురం. ఆము. 1.71.

క్రపపనంటి రూ.చూ. కప్పురపుటనంటి. వి. సప్తపర్ణి, ఏడాకుల అరటి. క్రపపుటనంటి రూ.చూ. కప్పురపుటనంటి. వి. సప్తపర్ణి, ఏడాకులరటి. క్రపములక వి. కప్పురపువంగ. క్రపవీడియము రూ.చూ. కప్పురవీడెము. వి. కర్పూరంతో కూడిన తాంబూలం. క్రపవీడ్యము రూ.చూ. కప్పురవీడెము.

వి. కప్పురంతోకూడిన తాంబూలం.

క్రపపీడియము చూ. క్రపము.

క్రపపీడ్యము చూ. క్రపము.

కప్సులు వి.బ.వ. **1.** చొక్కాచేతికి మణికట్టువద్ద ఉండే పట్టీలు ; **2.** చొక్కాచేతికి మణికట్టువద్ద పట్టీలకు పెట్టుకొనే గుండీలు.

ఇం. *Cuff*. చొక్కా లేదా కోటు మణికట్టు చివర ధరించే బంధ విశేషం.

హిం. *కఫ్*.

క్రఫియతు రూ.చూ. కైఫీయతు. వి. నివేదిక, వృత్తాంతం.

కబచ రూ.చూ. కమీజు. వి. చొక్కాయి.

కబండలంకూజా రూ.చూ. కమండలంకూజా. వి. కమండ్లం కూజా.

కబరు[1] వి. గోరి.

హిం.ఉ. *క్రబ్* - గోరి ; మరా. *క్రబ్*. సమాధి ; అర. *క్రబూ*. సమాధి.

<ఉ. క్రబ్.

కబరు[2] చూ. ఖబరు. రూ.చూ. కబురు, ఖబురు. వి. **1.** సమాచారం ; **2.** సందేశం.

కబర్దార్ వి. జాగ్రత్త అనే హెచ్చరిక.

కబా రూ.చూ. కబాయి. వి. తురకలు తొడుగుకొనే ఒక చొక్కా.

కబాటు రూ.చూ. కపాతు. వి. విత్తులు తీసిన కోడి.

కబాటుకోడి వి. విత్తులు తీసిన కోడి.

కబాడపుటెద్దు చూ. కబాడము.

కబాడపువాడు చూ. కబాడము.

కబాడము రూ. కబాళము. వి. **1.** ఎడ్లమీదవేసి తెచ్చే కసవు మొ. వాటి జంటమోపు ; **2.** బండెడు వంటచెరకు.

క. *కబాడ, కవాడ*. ఎడ్లబండెడు లేక గుర్రపుబండెడు గడ్డి లేక కలప మొ.

హిం. *కబాడ్*. ఎద్దుబండెడు సరుకు ; మ. *కబాడ్*. సరుకు, సామాను.

కబాడపుటెద్దు వి. బరువుమోసే ఎద్దు. **కబాడపువాడు** వి. వంటచెరకును అమ్మేవాడు.

కబాడి[1] రూ.చూ. కపాడు. వి. ఎద్దుమీదగాని గొడ్డుఆవుమీద గాని మోటగా రెండు పక్కలా వేసే బరువు.

కబాడియెద్దులు(-ఎద్దులు) వి.బ.వ. వంటచెరకు మోసే ఎద్దులు.

కబాడి[2] చెడుగుడువంటి ఆట. ధ్వన్యను.

కబాతు రూ.చూ. కపాతు. వి. విత్తులు తీసిన కోడి.

కబాపల్లలపొయ్యి చూ. కవ్వాంపుల్లపొయ్యి. వి. మాంసం ముక్కలు కాల్చుకొనే పొయ్యి.

కబాబు వి. వేల్చిన మాంసం.

హిం. ఉ. *కబాబ్* ; మరా. *కబాబ్*. ఒక రకం వేయించిన మాంసం ; పార. *కబాబ్*.

క. *కబాబు*. వేయించిన మాంస పదార్థం.

<ఉ. కబాబ్.

కబాయి రూ. కపాయి, కప్పా, కబా, కబాయా, కబ్బా[1], కబ్బాయి, కబ్బాయీ, ఖబ్బాయి. వి. **1.** అంగీ. కళా. 5.179, దశా.పీఠి. 42 ; **2.** శృంగారార్థం అన్నిటిపైన వేసికొనే చొక్కా, తురకలు తొడిగే ఒక రకం చొక్కా.

హిం. ఉ. *కబా, కబాయ్*. వదులువస్త్రం ; మరా. *కఫణి, కఫనీ*. అంగీ ; *కఫన్*. శవంమీద కప్పే గుడ్డ. పో. *కబైయ*. ప్రాచ్య సీమల్లో వాడే నిలువుటంగీ.

<పో. కబైయ.

కబాయీ రూ.చూ. కబాయి. వి. అంగరఖా, అంగీ. హంస. 5.356.

కబాలు విశ. వ్రాతపూర్వకమైన.

హిం. *కబాలా*. దస్తావేజు, దానపత్రం ; ఉ. *కబాల్*. ఇంటిదస్తావేజు ; పార. *కబాలత్*. ఒప్పుదలపత్రం, వ్రాతపూర్వకమైన పత్రం ; అర. *కబాల్*. ఒప్పుదలపత్రం.

<ఉ. కబాల్.

కబాళము రూ.చూ. కబాడము. వి. ఎడ్లమీదవేసి తెచ్చే కసవు లోనగువాని జంటమోపు.

కబుజ[1] వి. పిడి.

హిం. ఉ. *కబ్జ్*. పట్టు, గ్రహణం ; *కబ్జా*. పిడి, వశం.

<ఉ. కబ్జా.

కబుజబావి వి. చిన్నబావి.

కబుజ[2] వి. రశీదు.

హిం. ఉ. *కబ్జూల్ వసూల్*. రశీదు ; మరా. *కబ్జ్*. రశీదు ; అర. *కబ్జ్*. రశీదు.

<మరా. కబ్జ్.

కబురు రూ. ఖబరు, ఖబురు. వి. **1.** వృత్తాంతం. ఆం.భా. 3.53 ; **2.** దంభం. ఆం.భా. 3.53 ; **3.** విశేషం, క్రొత్త సంగతి ; **4.** సమాచారం.

హిం., ఉ. *ఖబర్*. వార్త, సమాచారం.

<ఉ. ఖబర్.

కబురుపెట్టు అ.క్రి. వార్తపంపు.

కబూలియతు రూ. కబూలియ్యతు, కబేలా[1]. వి. అంగీకార పత్రం.

హిం. ఉ. *కబూలియత్*. అంగీకారపత్రం ; మరా. *కబూలాల్, కబూలా*. ఒప్పుదం, కౌలు ఒప్పందం ; అర. *కబూల్*. అంగీకారంతో.

<ఉ. కబూలియత్.

కబూలియ్యతు రూ.చూ. కబూలియతు. వి. కదపా.

కబూలు రూ. కవులు, కౌలు. వి. సమ్మతి.

హిం. ఉ. *కబూల్*. అంగీకారం ; మరా. *కబూల్*. అంగీకారం.

క. *కబూల్, కబూల*. అంగీకరించు, అంగీకారం, మాల్తో. *కబులారె*. వాగ్దానంచేయు, అంగీకరించు, ఒప్పుకొను.

<ఉ. కబూల్.

కబేలా[1] రూ.చూ. కబూలియతు. వి. దస్తావేజు.

కబేలా[2] వి. కసాయి దుకాణం.

ఉ. హిం. *కర్బలా*. బలిస్థానం.

<ఉ. కర్బలా.

కబోదం వి. 'ƨ' ఆకారంలోని చెక్కడపు మలుపు.
కబోది వి. అంధుడు.
పో.చూ. సం. *కబంధ-*. ఒక రాక్షసుడు, ఇతడి తల మొండెంలోకి దించబడింది.
క. *కబోజి-*. గుడ్డివాడు ; త. *కపోతి*. అంధుడు, అవివేకి.
కబోదిపక్షి వి. తలకిందుల పక్షి.
కబోలు పో.చూ. కబేలా[1]. వి. అంగీకరింపబడటం, మంజూరు చేయటం.
కబ్జా రైతు శిస్తు చెల్లించి దున్నుకొనే సొంతభూమి.
హిం. ఉ. *కబ్జా*. పిడి, పట్టు, దఖలు, వశం.
<ఉ. కబ్జా.
కబ్బపు(గూరువరి(-కూరువరి) చూ. కబ్బము.
కబ్బపు(గూర్పరి చూ. కబ్బము.
కబ్బపు(జే(తరి చూ. కబ్బము.
కబ్బము వి. కావ్యం, ప్రబంధం, గ్రంథం. భీమ. 1.12.
సం. *కావ్య-* ; ప్రా. *కబ్బ-*. అ.మా. *కవ్వ* ; హిం. *కావ్య్*. కావ్యం ; మరా. *కావ్య్*. కావ్యం.
క. *కబ్బ*. కావ్యం, కబ్బిగ, కవి ; త. *కాప్పియం* ; మ. కావియం.
<ప్రా. కబ్బ-.
కబ్బపు(గూరువరి(-కూరువరి) రూ.చూ. కబ్బపు(గూర్పరి. వి. కావ్యకర్త, కవి. **కబ్బపు(గూర్పరి(-కూర్పరి)** రూ. కబ్బపు(గూరువరి. వి. కావ్యకర్త, కవి. నీలా. 2.49. **కబ్బపు(జే(తరి(-చే(తరి)** వి. కావ్యకర్త, కవి. సాం.ని. 2.6. **కబ్బము(దొయాలు** వి. సరస్వతిదేవి. అచ్చ.రా. సుందర. 592.
కబ్బా[1] రూ.చూ. కబాయి. వి. అంగీ, చేతుల్లేని పొట్టికోటు.
కబ్బా[2] వి. 1. నిశ్చేష్టత ; 2. ఆశ్చర్యం.
కబ్బాయి రూ.చూ. కబాయి. వి. అంగీ. ద్వి.పరమ. 6.482.
కబ్బాయీ రూ.చూ. కబాయి. వి. అంగీ.
కబ్బి వి. 1. రహస్యం, కపటం ; 2. గంభీరం ; 3. మోసం.
కబ్బిలి వి. శౌండికుడు, కల్లు అమ్మేవాడు, గమళ్ళవాడు.
క. *కబ్బిల*. వేటకాడు, పక్షుల్ని వేటాడేవాడు, పల్లెటూరి వాడు.
కబ్బిలివాడు వి. శౌండికుడు.
కబ్బెల్లి వి. దయ్యం, పిల్లల్ని భయపెట్టటానికిగాను 'దెయ్యం వస్తుంది' అనే అర్థంలో 'కబ్బెల్లి వస్తాడు' అంటారు.
కబ్బెల్లిగాడు వి. దయ్యం.
కబ్బోరు వి. ఒక రకం బీరువా.
ఇం. *Cupboard.* వస్తువులనుంచుకొనే బల్ల.
<ఇం. Cupboard.
కమంగదచలు వి. ఒకరకమైన సముద్రంచేప.
క. *బంగదెయ్*. సముద్రంచేప ; త. *కనంగెలుతి, కమంగదచలు, కన్నన్గపత* ; మ. అయిల.
కమచీమంచము రూ. కంచీమంచం, కమిచీమంచము. వి. పేముతో అల్లిన మంచం.
కమజం రూ.చూ. కణజము. వి. రెండుగోడలు కలిసేమూల అరగోడలుకట్టి తయారుచేసిన ధాన్యాగారం.
కమటము రూ.చూ. కమ్మటము. వి. అగసాలెవాని కుంపటి. వరాహ. 3.91.
కమటీ(డు రూ.చూ. కమ్మటీ(డు. వి. అగసాలె, కంసాలి.
కమటీ(డు చూ. కమటము.
కమండలంకూజా చూ. కమండలము.
కమండలము వి. సన్యాసుల జలపాత్ర.
సం. *కమణ్డలు-*. సన్యాసుల జలపాత్ర.
<సం. కమణ్డలు-.
కమండలంకూజా రూ. కబండలంకూజా, కమండ్లంకూజా, కమాండ్లంకూజా. వి. నీళ్ళుపంచుకోడానికి, పోసుకోడానికి రెండువైపులా బెజ్జాలుండి నీళ్ళుపంచుకొనే రంధ్రానికి ఏదో ఒక జంతువు తలబొమ్మ పెట్టి పైనపెట్టుకోడానికి వంకపెట్టి కమండలాకారంలోఉండే మట్టిపాత్ర. <సం. కమణ్డలు + కూజా. **కమండ్లంకూజా** రూ.చూ. కమండలంకూజా. వి. కెట్లికూజా.
కమండ్లంకూజా చూ. కమండలము.
కమతకా(డు చూ. కమతము.
కమతగాడు చూ. కమతము.
కమతము రూ.చూ. కమ్మతము. వి. 1. పొగులబడి, సేద్యం, కృషి ; 2. అనేకులుచేరి చేసే సేద్యం ; 3. పెద్దభూములలో ఒకభాగం ; 4. జమీందారులసొంతభూమి ; 5. ఉమ్మడి వ్యవసాయం ; 6. ఒకరైతుసేద్యం ; 7. స్వయంగా వ్యవసాయం చేసుకొనే పొలం.
కమతకా(డు రూ.చూ. కమ్మతకా(డు. వి. హాలికుడు, సేద్యగాడు. ఆం.భా. 2.229. **కమతగాడు** రూ.చూ. కమ్మతకా(డు. వి. 1. ఆసామి తన ఇంట్లో అన్న వస్త్రాలిచ్చి సంవత్సరానికి ఇంతజీతం ఇచ్చేటట్లుగా నిర్ణయించి పెట్టుకున్న వ్యవసాయపు పనివాడు ; 2. పాలికి సేద్యం చేసేవాడు. **కమతంపాట** వి. ఆసామి, సాగుచేసిన రైతు పంటలో చెరిసగం పంచుకొనేపద్ధతి. **కమతీ(డు** రూ. చూ. కమ్మతీ(డు. వి. సేద్యగాడు, కృషీవలుడు, హాలికుడు. సారంగ. 1.73. **కమతు(డు** వి. కమతగాడు, సేవకుడు. రామా. 8.85.
కమతంపాట చూ. కమతము.
కమతీ(డు చూ. కమతము.
కమతు(డు చూ. కమతము.
కమర్ యా. కవరు[2]. వి. రాతికుంచాలమీద అర్ధచంద్రాకారపు సొట్టలాగ మలచినగుంట.
కమరక వి. కర్మరంగమనే వృక్షవిశేషం. హంస. 4.134.
సం. *కర్మరఙ్గ-*. శిరాలం ; ప్రా. *కమ్మరంగ-*.
<ప్రా. కమ్మరంగ-.
కమరకకాయ వి. కర్మరంగంఅనేకాయ.
కమరసాల[1] వి. ఇరసాల్కమ్మి.
కమరసాల[2] వి. ఒడ్డాణం, మొలతాడు.
కమరి రూ.చూ. కమరు[2]. వి. ఒడ్డాణం, కవచం. ఆం.భా. 2.150.
కమరించు చూ. కమరు[1].

కమరు[1] రూ. కమురు. అ.క్రి. 1. కాలు, దగ్ధమగు, తాపం పొందు. భార.ఆది. 8.266 ; 2. ఉడికిపోవు, కరుగు. భార.ఆది. 8.266 ; 3. అరుగు, జీర్ణమగు. విజ్ఞా. 1.82 ; 4. వాడిపోవు. పి.శకు. 3.16 ; 5. కాగు, తప్తమగు. దశా. 3.16 ; 6. అమాయ మొః నవి కలుగు ; 7. ఎండిపోవు, శుష్కించు. భార.ఆశ్ర. 2.151 ; వి. 1. కాలినకంపు, కాటువాసన ; 2. కాలుపు.

క. కమరు. కాలు, మండు, కమలు ; తు. గమెలుని. వేడిగాఉండు, కావు, వేడి, వెచ్చన ; త. కమఱు. మితి మీరినవేడి, నిప్పుమీదమిరపకాయలనుండి వచ్చేకారంతో కూడిన వాసన.

<మూ.ద్రా. *కా-వి-*కవ్-వి-*కమ్-వి.

కమరించు స.క్రి. 1. అనూయ మొ. కలిగించు ; 2. ఉడికించు ; 3. ఎండించు. **కమరుచు** రూ. కమర్చు, కమురుచు, కమురుచ్చు. స.క్రి. కమరజేయు. రం.రా. సుందర. 271. పు. 8 పం. **కమరులువోవు**(-పోవు) అ.క్రి. శుష్కించు, ఎండు. కు.సం. 5.169. **కమరువలచు** అ.క్రి. కమరువాసన వేయు, కమరుకంపుగొట్టు. జైమినీ భా. 8.100. **కమరువాసన** వి. కాలినకంపు. **కమర్చు**. రూ.చూ. కమరుచు. స.క్రి. 1. కమరజేయు. భార. ఆశ్రమ. 2.151 ; 2. కందు (కోపంతో) కమలు.

కమరు[2] రూ. కమరి, కమ్మరు. వి. 1. ఒడ్డాణం. కాశీ. 3.240 ; 2. మొలనూలు. కాశీ. 7.5.

హిం.ఉ. కమర్. నడుం ; మరా. కమర్. నడుం ; కమర్ పట్టా. బంగారం లేక వెండిపటకా ; పార. కమర్. క. కమ్మరుబంద. నడుముకితోలుపట్టి, పటకా.

< ఉ. కమర్.

కమర్చు చూ. కమరు.

కమర్షియల్ వి. వర్తకసంఘం.

ఇం. *Commercial.* వర్తక సంబంధమైన.

< ఇం. Commercial.

కమలం వి. 1. తామరపువ్వనమూనాలో నేసినడిజైను ; 2. తివాచీనేతలో వచ్చే ఒకరకం డిజైను.

సం. కమల-. పద్మం.

< సం. కమల-. (అర్థవిపరి).

కమలంకర్ది వి. తామరపూలు, మొగ్గలు వరసగా నేసిన డిజైను. **కమలమంచు** వి. తామరపువ్వు ఆకారంలో డిజైను వేసిన అంచు. **కమలంపేటు** వి. తామరపువ్వు ఆకారంలో అంచులో నేసిన డిజైను.

కమలమంచు చూ. కమలం.

కమలాపండు వి. కమలాఫలం, నారింజభేదం.

సం. కమలా-. లక్ష్మి.

< సం. కమలా + పండు. మిశ్రస.

కమలాంబరం వి. ఒకరకంలేత ఎర్రరంగు.

సం. కమల-. పద్మం ; అంబర-. వస్త్రం.

< సం. కమలాంబర-. (అర్థవిపరి.).

కమలాలు వి.బ.వ. తమ్మెట్లు, ఒంటిరాయిదుద్దులు.

సం. కమల-. పద్మం.

< సం. కమల- + -ము + -లు. (అర్థవిపరి).

కమలించు చూ. కమలు.

కమలు అ.క్రి. 1. కందు, వివర్ణమగు, కాలు, దగ్ధమగు. రం.రా. సుందర. 2.71. పు. 20 పం. ; 2. తపించు. వి. వైవర్ణ్యం. పి.శకు. 1.39.

క. కమరు. కొంచెంకాలు, మండు, కమలిన ; కమర, కమరు, కమరికె, కమరిగె, కవరు, కవురు. కొంచెం కాలిన, కమరిన, కాలుతున్ననూనె, నెయ్యినుండి వచ్చే సరి పడని, ఊపిరాడనివాసన; కమటు, కముటు. కుళ్ళుకంపు, కంపువాసన, గవలు, గవులు, కంపువాసన ; తు. కేట్టు. కంపువాసన, కుళ్ళికంపుకొట్టే ; కౌట్టుని, కౌట్టువి. కుళ్ళు కంపుఅగు ; తకవుల్, కౌల్. చెడువాసన ; మ. కవర్ కౌర్. శరీరం యొక్క దుర్వాసన.

కమలించు స.క్రి. 1. కందించు, నల్లపరుచు. వసు. 4.29 ; 2. కాల్చు ; 3. దుఃఖించు, ఏడ్చు. **కమలుచు** రూ. కమల్చు. స.క్రి. 1. కాల్చు. ప్రబంధ. 210 ; 2. కందించు, నల్లపరుచు. **కమల్చు** రూ.చూ. కమలుచు. స.క్రి. 1. కాల్చు; 2. కందించు ; నల్లపరుచు.

కమల్చు చూ. కమలు.

కమవగడ్డలు వి.బ.వ. కాచగడ్డలు.

కమసాలవాఁడు రూ.చూ. కంసాలవాడు. వి. లోహకారుడు, బంగారుపనివాడు.

కమసాలి చూ. కంసాల. వి. కంసాలి, స్వర్ణకారుఁడు.

కమసాలె చూ. కంసాల. వి. కంసాలి.

కమాటీ వి. సేద్యపుకూలి.

కమాండర్ వి. సేనానాయకుడు, అధికారి.

ఇం. *Commander.* సేనాధికారి.

< ఇం. Commander.

కమాండింగ్ఆఫీసరు వి. అధికారం చేస్తున్న ఉద్యోగస్థుడు.

ఇం. *Commanding officer.* ఆజ్ఞాపించే అధికారి.

< ఇం. Commanding officer.

కమాండ్లంకూజా రూ.చూ. కమండలంకూజా. వి. కమండ్లం కూజా.

కమాన్ వి. బట్టీ పొయ్యిమీద అడ్డంగా ఉంచిన రాయి.

కమాను[1] వి. 1. ఒకతుక్కుడిగా సిపాయీలు పోవడం ; 2. ప్రయాణం.

హిం. కమాన్. సైన్యం, బాధ్యత. పో. చూ. మరా. కమానిర్. సేనానాయకుడు; పో.చూ.మా. కమానప్పిటి. కత్తి పిడికిలి రక్షకుడు.

పో. కమిన్యార్. పయనించు ; స్పా. కమినో. ప్రయాణం, మార్గం ; ఫ్రె. కామాఁ. దండయాత్ర.

కమానుపోవు అ.క్రి. చుట్టూ తిరుగు, దేశసంచారం చేయు.

కమాను[2] వి. 1. విల్లు, ధనుస్సు. రంగా. చ. 1.159 ; 2. విల్లు వంపు కట్టడం. చంపూ.రా. 1.56 ; 3. పడవ నడిపే సాధనం ; 4. బట్టీల్లో నిప్పు పెట్టటానికి తెరచిఉంచిన రంధ్రం ; 5. దూది ఏకేకొయ్య పనిముట్టు ; 6. మరాను మీద పడుగు తోడేటప్పుడు అనులు పడేట్టు పోగును జరప టానికి ఒక కొయ్యపట్టెను బిగించిన రేకుముక్క ; 7. మర

నాడె గాడిలో ముల్లుకు గుచ్చిన (కొయ్య) కండె ఊచ ఊడి పోకుండా బిగించిన ఇత్తడిరేకు ; 8. నేతమోకు చుట్టే ఒక రకం చేతి గూటానికి బిగించిన ఇనప ఊచ ; 9. తివాసీ మగ్గందోనె దగ్గర నూలు పడగు కట్టిన కఱ్ఱ.

హిం. ఉ. కమాన్. విల్లు, ఆజ్ఞ ; కమాన్‌అఫ్సర్-. ఆజ్ఞలిచ్చే అధికారి ; మరా. కమాణ్, కమాన్. ధనురాకారం, విల్లు ; పార. కమాన్.

తు. కమాను. ధనురాకారం ; మ. కమాన్, కమానమ్. ధనురాకారం, నరంబి.

<ఉ. కమాన్.

కమానుకట్టి వి. బట్టీపొయ్యిమీద అడ్డంగా వుంచిన రాయి. కమానుకఱ్ఱ వి. రంధ్రంచేసే పరికరం. కమాను గూడు వి. త్రిభుజాకారంలో ఉండే గూడు. కమానుదస్తా వి. వత్తిని శుభ్రపరిచే విల్లువంటి సాధనం. కమానుపొయ్యి వి. ముక్కోణాకారంలో ఉండే బట్టీ పొయ్యి. కమానుబద్ద వి. గడియారం స్ప్రింగు. కమానుబెట్టు వి. 1. అదుపు ; 2. పరులకు లోన మాటమీద లక్ష్యం. కమానురాయి వి. 1. ఆర్చిలో బిగించిన రాయి, ఆర్చి నిర్మాణానికి వాడినరాయి; 2. రాతితోకట్టిన ఆర్చికి మధ్యభాగంలో బలంకోసం బిగించిన రాయి. కమానురొతు వి. 1. ఆర్చిలో బిగించిన రాయి, ఆర్చి నిర్మాణానికి వాడే రాయి ; 2. రాతితో కట్టిన ఆర్చికి మధ్యభాగంలో బలంకోసం బిగించే పెద్దరాయి. కమానొర్ప వి. ఆర్చికి పక్కనుండే రాతిపేర్పు.

కమానొర్ప చూ. కమాను[2].

కమామిషు రూ.చూ. కమావీసు. వి. 1. వ్యవహారం ; 2. రెవెన్యూ వసూలు చేసేపని ; 3. కాలం ; 4. విశేషం.

కమామిషు రూ.చూ. కమావీసు. వి. వ్యవహారం.

కమామిషు రూ.చూ. కమావీసు. వి. 1. నిర్వాహకం ; వ్యవహార దక్షత ; 2. రెవెన్యూ పన్ను వసూలుచేసేపని ; 3. కాలం ; 4. విశేషం.

కమాయషు రూ.చూ. కమావీసు. వి. వ్యవహారం.

కమాయిషు రూ.చూ. కమావీసు. వి. వ్యవహారం.

కమార రూ.చూ. కనుమరి. వి. కమ్మరవాడు, ఇనపపని చేసే వాడు.

కమాలు వి. ఎగతాళి, వేళాకోళం, గేలి.

హిం. ఉ. కమాల్. అద్భుత కార్యం, పరిపూర్ణత.

<ఉ. కమాల్.

కమావీసు రూ. కమామిషు, కమామీషు, కమామీసు, కమాయషు, కమాయిషు, ఖమామీసు, ఖమాయిషు, ఖమావీసు[1]. వి. 1. వ్యవహారం, నిర్వాహకం ; 2. రెవెన్యూ వసూలు చేసేపని ; 3. కాలం ; 4. విశేషం.

క. కమాయిషి. వసూలు చేసిన ఆదాయం.

మరా. కమావిస్. ఆదాయపత్రాలు ; కమావిస్‌దార్. జిల్లా ఆదాయాన్ని వసూలు చేసేవాడు.

<మరా. కమావీస్.

కమి వి. 1. వంచబడిన వేళ్లుగల పిడికిలి. భీమ. 3.7 ; 2. కబళనం. ఆం. భా. 2.260 ; 3. తృప్తి.

కమికిలి వి. పాణివిశేషం, పట్టిలి. ఆం.భా. 2.141.

కమికెడు రూ. కంకెడు, కనికెడు. వి. 1. పిడికెడు ; 2. కొద్దిపాటి పరిమాణంగల. కమియార క్రి.విశే. పట్టిలి నిండా, తృప్తి తీరునట్లుగా. భీమ. 3.7, కవిక. 1.40. కమియాలు అ.క్రి. జోలి నిండేటట్లు పెట్టు, ఆవరించు.

కమిచి[1] వి. లావుపాటితీగ.

కమిచి[2] రూ.చూ. కమ్చీ. వి. కొరడా, చబుకు.

కమిచీ రూ.చూ. కమ్చీ. వి. కొరడా.

కమిచీమంచము రూ.చూ. కమచీమంచము. వి పేముతో అల్లిన మంచం.

కమిట్ రూ. కమీటు. వి. ఖైదులో పెట్టటం, ఒకదానికి కట్టుబడి ఉండటం.

ఇం. *Commit.* నేరం చేయు, భద్రతకై ఒప్పగించు, బాధ్యత వహించు.

<ఇం. Commit.

కమిటి రూ.చూ. కమిటీ. వి ప్రత్యేకంగా కార్యనిర్వహణానికై నియమింపబడిన సంఘం.

కమిటీ రూ. కమిటి. వి. ప్రత్యేకంగా కార్యనిర్వహణానికై నియమించబడిన సంఘం.

ఇం. *Committee.* ఏదైన పనిని చూడటానికి నియమించబడ్డ సంఘం.

<ఇం. Committee.

కమితి రూ.చూ. కమిద. వి. పాత్రల్ని సర్వేటప్పుడు కుమ్మరి కూర్చునే చాప లేక గోతాంపట్ట.

కమితిచేయు రూ. కవిదిచేయు, కొదిచేయు. స.క్రి. ఆము పొయ్యి రాజేసి మంట వ్యాపించడానికి విసురు. కమితిపట్టు స.క్రి. ఆము పొయ్యి మంట వ్యాపించడానికి విసురు. కమితిసురు రూ. కమిదిసురు. స.క్రి. ఆము పొయ్యి రాజేసి మంట వ్యాపించడానికి విసురు.

కమిద రూ. కదిమి, కదివి, కమితి, కమిది, కమిదె. కలిమి[2], కవుత, కౌతి, కౌత. వి. పాత్రలు సర్వేటప్పుడు కుమ్మరి కూర్చునే చాప లేక గోతాంపట్ట.

కమిదకట్ట రూ.చూ. కమిదికట్ట. వి. సర్వేటప్పుడు పాత్రలు నొక్కుపడకుండా కదలకుండా ఒత్తుపెట్టుకొనే దిండు. కమిదచిప్ప వి. కుండల్ని సర్వేటప్పుడు కుమ్మరి కుడివైపున పెట్టుకొనే నీళ్ళపాత్ర. కమిదరాయి రూ. చూ. కమిదిరాయి. వి. మోపురాయి. కమిదసాప (-చాప) రూ. కదిమిసాప, కయిదిచాప. కయిదుసాప, కయిద్సాప, కవితిసాప. వి. పాత్రల్ని సర్వేటప్పుడు కుమ్మరి కూర్చునే చాప. కమిదసుట్ట వి. సర్వేటప్పుడు కుమ్మరి కూర్చునే చాప.

కమిది రూ. చూ. కమిద. వి. పాత్రల్ని సర్వేటప్పుడు కుమ్మరి కూర్చునే చాప లేక గోతాంపట్ట.

కమిదికట్ట రూ. కమిదకట్ట, కమిదుకట్ట, కవితకట్ట. వి. సర్వేటప్పుడు పాత్రలు నొక్కుపడకుండా, కదలకుండా ఉండటానికి ఒత్తుపెట్టుకొన్న దిండు. కమిదకొట్టు రూ. కదిమికొట్టు. స.క్రి. ఆము పొయ్యి రాజేసి మంట వ్యాపించడానికి విసురు. కమిదిగోని వి. సర్వేటప్పుడు కుమ్మరి కింద పరుచుకొనే గోతాం. కమిదితోలు రూ. కదిమితోలు. వి. సర్వేటప్పుడు కుమ్మరి కూర్చోడానికి కింద పరుచుకొనే

గొర్రె చర్మం. కమిదిమెత్త రూ. కమిదుమెత్త, కవితిమెత్త, కవిదిమెత్త. వి. నర్సేటప్పుడు పాత్రల కింద పెట్టుకొనే మెత్తని దిండు. కమిదిరాయి రూ. కమిదరాయి, కమిదెరాయి. వి. కమిదమీద కూర్చుని కమిదకట్టమీద కుండనుపెట్టి నర్సేటప్పుడు కుండ తిప్పినప్పుడు కమిదకట్ట జరగకుండా ఉండటానికి బరువుగా ఆపుగా పెట్టేరాయి, మోపురాయి. కమిదిసురు రూ.చూ. కమితిసురు. స.క్రి. ఆము పొయ్యికి నిప్పు రాజేసి మంట వ్యాపించడానికి విసురు.

కమిదుకట్ట రూ.చూ. కమిదికట్ట. వి. నర్సేటప్పుడు పాత్రలు నొక్కుపడకుండా వదలకుండా ఉండటానికి ఒత్తుకు పెట్టుకొనే దిండు.

కమిదుమెత్త రూ.చూ. కమిదిమెత్త. వి. నర్సేటప్పుడు పాత్రల కింద పెట్టుకొనే మెత్తనిదిండు.

కమిదె రూ.చూ. కమిద. వి. పాత్రల్ని నర్సేటప్పుడు కుమ్మరి కూర్చునే చాప లేక గోతాంపట్ట.

కమిదెకట్టురాయి వి. కుండల్ని నర్సేటప్పుడు కమిదకట్ట జరగకుండా ఉండటానికి బరువుగా పోటుగా పెట్టేరాయి. కమిదెత్తురాయి వి. కుండల్ని నర్సేటప్పుడు కమిదకట్ట జరగకుండా ఉండటానికి బరువుగా ఆపుగా పెట్టేరాయి. కమిదెమెత్తరాయి వి. కుండల్ని నర్సేటప్పుడు కమిదకట్ట జరగకుండా ఉండటానికి కట్టపై బరువుగా ఆపుగా పెట్టేరాయి. కమిదెరాయి రూ.చూ. కమిదిరాయి. వి. మోపురాయి.

కమియు[1] రూ.చూ. కవియు. అ.క్రి. **1.** మిక్కుటంగా వ్యాపించు. కు.సం. 6.726 ; **2.** మూగు, మిగులపండు. హరి.పూ. 6.82 ; **3.** అతిశయించు. భీమ. 2.29.

కమియు[2] స.క్రి. **1.** తిను, తాగు. మార్క. 1.74 ; **2.** కొరుకు. పారి. 3.56 ; అ.క్రి. **1.** నలుగు, క్షతమగు. భాస్క.రా. సుందర. 5.85 ; **2.** ఆవరించు, కమ్ము. రామా. 5.70 ; **3.** కవియు, మీదికి వచ్చు. భాను. 1.2.

కమిరీ వి. కౌలుభూమి. పద్మ. యు. 47.

ఉ. *కమార్*; పా. *కమార్*. కౌలుకిచ్చిన భూమి.

<పా. కమార్

కమిలి రూ.చూ. కపిల. వి. ఎద్దులకు కట్టి బావినుంచి పొలాలకు నీరుతోడే సాధనం.

కమిషన్ రూ.చూ. కమీషను. వి. **1.** బేరం చేసినందుకిచ్చే పెచ్చు ద్రవ్యం ; **2.** లంచం.

కమిస్సెనరు రూ.చూ. కమీషనరు. వి. ఒక పనిని చేయడానికి అధికారంపొంది పంపబడినవాడు.

కమిస్సెరి వి. సైనికోద్యోగి.

దచ్చి. *కమీసారి*. పోలీసు అధికారి, న్యాయాధిపతి ; పో. *కమిస్సారి* ; స్పా. *కమీసారి*. పోలీసు అధికారి, న్యాయాధిపతి.

<పో. కమిస్సారి.

కమీజు రూ. కప్పు, కబచ, కవిసె. వి. (లోన ధరించే) ఒక రకం చొక్కా.

హిం.ఉ. *కమీజ్* ; అర. *కమీస్*. ఒక రకం చొక్కా. పో. *కమీజా* ; స్పా. *కమీసా*. చొక్కా ; *కామిసెరియా*. చొక్కాలమ్మే దుకాణం ; ఫ్రె. *కమీజాల్*. రైక ; ద. *కమీజాల్*. స్త్రీల కూర్పాసం.

<ఉ. కమీజ్.

కమీటు రూ.చూ. కమిట్. స.క్రి. ఖైదుచేయడం.

కమీషనరు రూ. కమిస్సెనరు. వి. పురపాలక సంఘం మొ. కచేరీలలో ప్రత్యేక విధులుగల ప్రభుత్వోద్యోగి.

ఇం. *Commissioner*. ఒక పనిని చేయడానికి అధికారం పొంది పంపబడినవాడు.

<ఇం. Commissioner.

కమీషను రూ. కమిషన్. వి. **1.** బేరానికి వచ్చే అదనపు సొమ్ము ; **2.** ఆజ్ఞ ; **3.** ఉద్యోగం ; **4.** అధికార పత్రిక ; **5.** రుసుం ; **6.** తరుగు ; **7.** లంచం ; **8.** ఆర్డరు పంపినందుకిచ్చే అదనపు సొమ్ము.

ఇం. *Commission*. సంఘం, రుసుం.

<ఇం. Commission.

కముఖాబు రూ. కిముకాబు, కిముఖాబు. వి. విలువగల వస్త్ర విశేషం. హంస. 5.354.

కముచు స.క్రి. **1.** గ్రహించు, పట్టుకొను. కు.సం. 8.113 ; **2.** కబళించు, మింగు. నిర్వ.రా. 6.46 ; **3.** చేర్చు, కూర్చు. దశకు. 7.113 ; **4.** భక్షించు. దశకు. 10.162 ; **5.** ఆను, అధరపానంచేయు. ఉ.హరి. 5.212 ; **6.** నొక్కు, అదుము. శృం.నై. 7.166 ; **7.** ఆకర్షించు. ఆము. పీఠి. 5 ; **8.** మింగు. మను. 4.113 ; **9.** ఆక్రమించు. పాండు. 4.113 ; **10.** కొరుకు. చంద్రాంగ. 3.92 ; **11.** ఊద బెరుకు. హంస. 5.10.

క. *కవర్*. బలవంతంగా తీసికెళ్లు, బలాత్కారంగా పట్టుకొను, ఒలుచు, దాచుకొను ; *కవరె, కవతె*. బలవంతంగా తీసికొను, బలాత్కారంగా పట్టుకొను, ఒలుచుకొను ; త. *కవర్*. బలాత్కారంగా పట్టుకొను, గ్రహించు, దొంగిలించు, స్వాధీనంలోకి తెచ్చుకొను, తీసికొను, అనుభవం, కోరిక, సంబంధం పెట్టుకొను ; *కవర్చి*. వశీకరణం, ఆకర్షణ ; *కవరరు-*. కోరిక ; *కవవు-*. కోరిక, కౌగిలించుకొను, సంభోగంచేయు, సంభోగం ; *కవై*. ఓర్చుకొను, కలుసుకొను, కౌగలించుకొను ; మ. *కవరుక*. దోచుకొను, బలాత్కారంగా దోచుకొను ; *కవర్చ*. దోపిడి, దోచుకొను.

కముజు రూ. కంజు[1], కయిజు, కయిదు, కవుజు, కైజు, కైదు, కౌజు. వి. కపింజల పక్షి. ద్వి.నల. 3.333.

సం. *కపింజల-*. కౌజు ; ప్రా. *కవింజల-* ; పా. *కపింజల-*.

క. *కవిజు, కవింజు, కవుజు, కవుజుగ, గవుజిల్*. *గవుజిల్లకి*. *గవుజు* ; బ్రా. *కపింజల్*.

<ప్రా. కవింజల-.

కముదువేయు చూ. కమిద. స.క్రి. సారెమీదనుంచి తీసిన వాటలు ఆరిపోకుండా ఉండటానికి వాటిమీద కముదలు (నంచిపట్టలు) కప్పు.

కమురు రూ.చూ. కమురు[1]. వి. గుడ్డకాలిన వాసన. అ.క్రి. **1.** కాలు ; **2.** వాడిపోవు.

కమురుగొల్పు(-కొల్పు) వి. **1.** ముదరకాలిన ఇటిక ;

2. ఇటుక మొ. ఎక్కువగా కాలడం. **కమురుచు** రూ.చూ. కమరుచు. స.క్రి. **1.** గుడ్డకాలిన వాసన కల్గజేయు ; **2.** మింగు ; **3.** లాక్కొను. **కమర్చు** రూ. కమరుచు. స.క్రి. **1.** గుడ్డకాలిన వాసన కల్గజేయు ; **2.** మింగు ; **3.** లాక్కొను. **కమరుపెండ** వి. ముదరకాలి నల్లబడిన పెండ.

కముర్చు చూ. కమురు.

కమెరాకు రూ.చూ. కమ్మిరాకు. వి. నల్లతమలపాకు (Piper bettle).

కమేల రూ.చూ. గమేళా. వి. తాపీపనివారు వాడే ఇనపగంప, ఇనపపళ్లెం.

కమ్చి రూ. కమిచి², కమిచీ. వి. కొరడా, చబుకు, కశం. చౌడప్ప సీ. 7.

మరా. కమ్చీ, కమ్చు. చిన్నకర్ర ; హిం.ఉ. కమ్చీ. బెత్తం, కొరడా.

క. కమిచి, కమిచ. కొరడా.

< ఉ. కమ్చీ.

కమ్మేటి రూ. కమ్మినేటి. వి. పల్లెటూరివాడు, కోమటి.

కంప రూ.చూ. క్రంప. వి. **1.** కంటకాదిభారం, ముళ్ళమండ, ముళ్లపొద, ముళ్ళచెట్టుకొమ్మ. శుక. 1.287, **2.** నశం (నూరు గొర్రెల గుంపు) ; **3.** పెదపెట్టిన తరవాత, గింజలు పూడిపోవడానికి తోలే కంప ; **4.** ఆముకాల్చుకువాడే ముళ్ళ కంప ; **5.** కానేగుచెట్టు (Flacourtia sekiarice).

కంపకట్టె వి. ఆముకాల్చుకుముళ్ళ కంపల్ని తీసుకొని రావడానికి వాడే పంగలకర్ర. **కంపకరసాలు** వి. వామిదొడ్డి. పొలం మొ. చుట్టూ ఆవరణగా కంపను పాతిన చాలు. **కంపకాలకట్టె** వి. ముళ్ళు గుచ్చుకోకుండా కంపను లాగడానికి వాడే సాధనం. **కంపకొట్టు** స.క్రి. ముళ్ళకంచె వేయు. **కంపకోట** వి. **1.** తోట మొ. వాటి రక్షణార్థం వెదురు మొ. వాటితో ఏర్పాటుచేసిన ఆవరణం, కంచెకోట ; **2.** ప్రాచీనం. **కంపగట్టు** స.క్రి. కంచెవేయు. విప్ర. 2.19. **కంపగుద్దలి** వి. దున్నటానికి ముందు పొలంలో చెట్లనుకొట్టే సాధనం. **కంపగొర్లి** వి. దున్నటానికి ముందు పొలంలో చెట్లను కొట్టే సాధనం. **కంపగోడ** వి. కంపతో గోడలాగ చుట్టూ ఏర్పాటు చేసిన కంచె. **కంపజిట్ట** వి. పక్షి విశేషం. **కంపతుడుపు** వి. రెండు ఎడ్లతో తోలే కంపచీపురుకట్ట. **కంపతొడుగు** రూ. కంపతొడుప. వి. కంపలకట్ట. మను. 4.54. **కంపతొడుపు** రూ.చూ. కంపతొడుగు. వి. కంపలకట్ట. **కంపపల్లంచి** వి. ఒకరకమైన పొద. **కంపవాటు** వి. వామిదొడ్డి చుట్టూ నాటిన కంపదడి. **కంపపులుగు** వి. శకునపక్షి. **కంపపుల్ల** వి. ఆము కాల్చడానికి వాడే ముళ్ళకంప. **కంపలబడ్డకాకి** వి. ఎటు కదిలినా కష్టం కల్గే విషమస్థితి, కంపల్లోపడ్డ కాకిస్థితివంటి స్థితి. **కంపలుపట్టు** అ.క్రి. అడవుల్లో ఇరుకుపడు. **కంపవెట్టు** (-పెట్టు) స.క్రి. **1.** కంపలు కలదిగా చేయు. బిల్హ. 3.65 ; **2.** పాడుపెట్టు.

కంపణము వి. ఆయుధ విశేషం.

కంపనీ రూ. కంపినీ, కంపెని, కంపెనీ. వి. **1.** కూడాఉండటం, సహవాసం, ఒకచోట కూడినవారు, సంఘం ; **2.** జట్టు, పరిజనం ; **3.** విందుకు వచ్చినవారు ; **4.** భాగస్థులుగా చేరిన వర్తకుల సంఘం ; **5.** పటాలంలో నూరుగురు సిపాయిలు కల్సిఉన్న భాగం ; **6.** వేశ్యాగృహం, వ్యభిచార గృహం (అర్థవిపరి.).

ఇం. *Company.* సహవాసం, వ్యక్తుల సముదాయం, సహచరులు, వర్తకసంఘం, కాల్బలంలో భటుల సమూహం.

< ఇం. Company.

కంపరము వి. **1.** పాశె. ఐసవ. 5.523 ; **2.** శవవాహనం ; **3.** జలదరింపు ; **4.** దురద ; **5.** గగుర్పాటు.

త. కంపరం. కంపరం ; మ. కంబం. వణకు. తల వణుకు.

కంపరమెత్తు అ.క్రి. గగుర్పొడుచు. < కంపరము + ఎత్తు

కంపల్లము చూ. కంపు.

కంపార్టుమెంటు వి. గది, అర.

ఇం. *Compartment.* అర.

< ఇం. Compartment.

కంపాసు వి. దిక్కులు చూపే యంత్రం.

ఇం. *Compass.* దిక్సూచి.

< ఇం. Compass.

కంపినీ రూ.చూ. కంపనీ. వి. **1.** జట్టు ; **2.** భాగస్థులుగా చేరిన వర్తకసంఘం ; **3.** వ్యభిచార గృహం.

కంపిరుగుడు చూ. కంపు.

కంపిల్లకము వి. గోలికూర.

కంపిల్లము వి. గోలికూర.

కంపు వి. **1.** సుగంధం, సువాసన. భార.ఆను. 4.5 ; **2.** గంధం, వాసన. భార.అశ్వ. 5.62 ; **3.** దుర్వాసన, దుర్గంధం. సిం.ద్వా. 1.94.

క. కంపు, కమ్మ, కమ్ము. దుర్వాసన, సుగంధం ; తు. కమ్మెన. సుగంధం, సువాసన ; కమ. పూర్తిగా ఆక్రమించు.

< మూ.ద్రా. *కమ్-. (అర్థవిపరి.).

కంపల్లము వి. నూగుఉండని ఆకులు కలిగిన ఒకరకం అల్లపుమొక్క. అడవిఅల్లపుమొక్క. < కంపు + అల్లము (Zingiber ligulatum). **కంపిరుగుడు** రూ. కంపు టిరుగుడు. వి. ఒకరకంచెట్టు, ఒకరకంపరిమళం, ఒకరకం పరిమళద్రవ్యం. < కంపు + ఇరుగుడు. **కంపుకొట్టు** అ.క్రి. **1.** సువాసనకలదగు ; **2.** దుర్వాసన కలదగు. **కంపుగుమరు** రూ. కంపుగుమ్మరు. వి. నూగుఉండే ఆకులు కలిగిన ఒక రకం టేకుచెట్టు. **కంపుగుమ్మరు** రూ.చూ. కంపుగుమరు. వి. నూగుఉండే ఆకులు కలిగిన ఒకరకం టేకుచెట్టు. **కంపుటిరుగుడు** రూ.చూ. కంపిరుగుడు. వి. భస్మగర్భ. ఒకరకం ఇరుగుడు < కంపు + ఇరుగుడు. **కంపుటెలుక** రూ. కంపెలుక. వి. చుంచు, గంధమూషికం. < కంపు + ఎలుక. **కంపుతుమ్మ** వి. సువాసనగల పూలుపూసే ఒకరకం తుమ్మచెట్టు (Acacia farnesiana). **కంపుదుమ్మ** (-తుమ్మ) వి. విట్ఖదిరం, వృక్షవిశేషం (Vachellia farcheotana). **కంపునాగు** వి. ఒకరకం నాగుపాము. **కంపెక్కు** అ.క్రి. కంపుకొట్టు. < కంపు + ఎక్కు. **కంపెలుక** రూ.చూ. కంపుటెలుక. వి. చుంచు. < కంపు + ఎలుక.

కంపె వి. 1. తాంబూలపాత్ర. ఆం.భా. 2.166 ; 2. తబుకు.

కంపెక్కు చూ. కంపు.

కంపెని రూ.చూ. కంపనీ. వి. 1. జట్టు ; 2. భాగస్థులుగా చేరిన వర్తకసంఘం ; 3. వ్యభిచారగృహం.

కంపెనీ రూ.చూ. కంపనీ. వి. 1. జట్టు ; 2. భాగస్థులుగా చేరిన వర్తకసంఘం ; 3. వ్యభిచారగృహం.

కంపెనీపెంకు వి. యంత్రంతో చేసే పెద్దపెంకు.

కంపెలుక చూ. కంపు.

కంపోస్టుఎరువు వి. ఎరువు, పెంట.

ఇం. *Compost.* ఎరువు.

<ఇం. Compost. ఎరువు.

కంప్రం వి. వీపుమీదగాని, పొట్టమీదగాని నాలుగువైపులా ఉండే నాలుగుముళ్ళు.

కంప్లైంటు వి. 1. మొర, ఫిర్యాదు ; 2. వ్యాధి, జాడ్యం, జబ్బు.

ఇం. *Complaint.* ఫిర్యాదు.

<ఇం. Complaint.

కంబ వి. దద్దుగచెట్టు (Cinchona ehcelsa).

కంబం రూ.చూ. కంబము. వి. 1. ఆకులరాట్నం ఇరుసు బిగించే నిలువుకొయ్య ; 2. ఆరుబయట పడుగుచాపటానికి నేలలో పాతేరాతి స్తంభం ; 3. మరమగ్గం చట్రం నిలబెట్టడానికి ఆధారంగా నేతబయలులో పాతిన కొయ్య ; 4. మరమగ్గం చట్రంలో పక్కగా బిగించిన పొడుగుపట్టె.

కంబకట్టు చూ. కంబము.

కంబటికోరి వి. సర్వేటప్పుడు మట్టిపాత్రల కిందఒత్తుగా పెట్టుకొనే మెత్తనిదిండు.

కంబడి[1] రూ.చూ. కంబళి. వి. గొంగళి. ఆము. 4.35.

కంబడి[2] వి. పట్టుపురుగుల ఆహారంకోసం ఉపయోగపడే ఆకులు కాసే చెట్టు (Morus Indica).

కంబడిచుక్క వి. ధ్రువనక్షత్రం.

కంబమయ్య చూ. కంబము.

కంబము రూ. కంబం, కంభము. వి. 1. స్తంభం, రాట. శృం. నై. 7.78 ; 2. మల్లవరికరవిశేషం. ఆం.భా. 2.207.

సం. *స్కంభ*-. అంద, గోడ, దన్ను ; *స్తంభ*, *స్తంభం*. కొమ్మ, దన్ను ; ప్రా. *ఖంభ*. దన్ను, ప్రతిబంధకం, ఆటంకం, పక్షవాయువు ; మహా. *ఖంబ*. స్తంభం ; అమా. *ఖంభ*. స్తంభం ; హిం. *ఖంభ్*. స్తంభం ; మరా. *ఖంబిర్*. స్థిరమైన.

క. *కంబ*, *కంభ*. స్తంభం ; తు. *కంబ*. స్తంభం ; త. *కంపం*. స్తంభం, దీపస్తంభం ; మ. *కంపం*. స్తంభం.

<ప్రా. ఖంబ-.

కంబకట్టు వి. వేదికస్తంభం చుట్టూ కట్టినబట్ట. కంబమయ్య వి. స్తంభంలో వెలసిన అయ్య, నరసింహమూర్తి. యయా. 1.106. కంబముబాణములు వి.బ.వ. స్తంభాల మీద స్థిరంగా ఉంచిన బాణాసంచా. కంబమురాయఁడు వి. స్తంభంలో వెలసిన అయ్య, నృసింహమూర్తి. యయా. 1.120. కంబపల్లి వి. 1. పడుగు కడపటి రోజునచేసే స్తంభపూజ మొ॥ సంస్కార విశేషం ; 2. పడుగు కడపటిరోజు ; 3. వివాహంలో కడపటి రోజున చేసే సంస్కార విశేషం. కంబమూత్రము వి. బొమ్మలనాడించటానికి బొమ్మకర్రకు కట్టినదారం. కంబాలాట వి. బాలికల ఆటల్లో ఒకాట, నాలుగుస్తంభాలాట.

కంబరత్రాడు రూ. కంబరుతాడు, కంబారితాడు. వి. కొబ్బరి పీచుతో అల్లినతాడు.

కంబరుతాడు రూ.చూ. కంబరత్రాడు. వి. 1. ఒకవిధమైన మోకు ; 2. కొబ్బరి దొప్పపీచుతో పేనిన తాడు.

మ. *కంప*. లావు. తాడు, మోకు, తాటాకు పుస్తకం రాసినకవి.

కంబలి రూ.చూ. కంబళి. వి. 1. గొంగళి ; 2. పట్టుపురుగుల ఆహారంకోసం ఆకులు ఉపయోగపడే చెట్టు.

కంబలేట చూ. కంబళి. వి. నాణ్యమైన ఒకరకం కంబళి.

కంబళిచిక్కుడు వి. ఒకరకం చిక్కుడు.

కంబళి రూ. కంబడి[1], కంబలి, కమ్మడి. వి. 1. కంబళి, గొంగళి. కు.సం. 6.100 ; 2. పట్టుపురుగుల ఆహారంకోసం ఉపయోగపడే ఆకులుకల చెట్టు (Morus Indica).

సం. *కంబల*-. ఊలు కంబళి, పైన వేసుకొనే బట్ట ; ప్రా. *కంబల*. ఉన్నిబట్ట ; మహా. *కంబల*. ఊలు కంబళి, ముతకఊలు ; అ.మా. *కంబల*. కంబళి ; పా. *కంబల*. ఊలు, ఊలుకంబళి, ఊలుదారం ; కా. *కమాలి*; నే. *కమల్*, *కంబల్*, *కామరా*. కంబళి ; ఒ. *కంబళి* ; హిం. *కమ్లి*, *కమ్ర*, *కంబల్*, *కయల్* ; ల. *కమ్మల్* ; పం. *కంబల* ; సింధీ. *కమరి* ; గు. *కాంబ్లో*, *కామ్లో*, *కాంబ్లి*, *కామ్ల* ; మరా. *కాంబళీ*, *కాంబ్లే*, *కామ్లీ* ; పార. *కమ్మల్* ; *కంబల్* ;

క. *కంబళి*. కంబళి, నల్లకంబళి ; తు. *కంబొలి*. ఊలు బట్ట, కంబళి; త. *కంపళి*. ముతక ఊలుబట్ట ; మ. *కంపళి*. ఊలుబట్ట, కంబళి ; పర్జి. *కంబ*. కంబళి ; ఒల్లా. *కంబల్*. కంబళి ; మాల్తో. *కమి*. కంబళి.

<ప్రా. కంబల-.

కంబళికర్ర వి. ఒకరకం వంటచెరకు. కంబళిపండు వి. పట్టుపురుగు చెట్టు పండు. కంబళిపురుగు వి. కంబళిలా ఉండే ఒకానొక పురుగు, గొంగళిపురుగు ; క. *కంబళిహుళు*. గొంగళిపురుగు ; తు. *కంబొళిపురి* లేదాపుళి. గొంగళి పురుగు ; త. *కంపళి-ప్-పుచ్చి*. గొంగళిపురుగు ; మ. *కంపిలిప్పుళు*. గొంగళిపురుగు. కంబళిబూచి వి. పట్టుపురుగుల ఆహారంకోసం ఉపయోగపడే ఆకులుకల ఒకచెట్టు (Mores Indica).

కంబపల్లి చూ. కంబము.

కంబమూత్రము చూ. కంబము.

కంబాయి వి. వస్త్రవిశేషం.

కంబారి రూ. కంబారీ. వి. 1. ఆసామి తన ఇంట్లోనే అన్న వస్త్రాలిచ్చి సంవత్సరానికి కొంత జీతం ఇచ్చేట్టుగా నిర్ణయించి పెట్టుకొన్న వ్యవసాయపు పనివాడు ; 2. నిత్యసేవ.

ఒ. కబారి. అడవినుంచి బొగ్గు తయారుచేసేవాడు.

<ఒ. కబారి.

కంబారిత్రాడు రూ.చూ. కంబరత్రాడు. వి. కొబ్బరి పీచు, తాడు. కంబారిపేద్యం వి. జీతగాళ్ళను పెట్టి చేయించే వ్యవసాయం.

కంబారీ రూ.చూ. కంబారి. వి. 1. పనివాడు, సేవకుడు; 2. నిత్యసేవ.

కంబారుపట్టె చూ. కంబరుతాడు. వి. ఒకరకమైన మోకు.

కంబాల వి. ఒకరకం కూరాకు మొక్క.

కంబాలకూర వి. కూరాకుదంటు.

కంబాలాట చూ. కంబము.

కంబి రూ.చూ. కమ్మి[1]. వి. 1. కమ్మి; 2. కిటికీలో అడ్డంగా గాని నిలువుగాగాని బిగించిన ఇనపబద్ద; 3. తీగ; 4. గరిటె; 5. ఎదురుకమ్మి; 6. గానుగమొద్దు మధ్య నాటిన ఇనపకమ్మి.

కంబు వి. 1. నజ్జపైరు; 2. గంటిపైరు.

క. కంబు. ఒకరకం ధాన్యం; తు. కంబమ్. ఒక రకం ధాన్యం; త. కంపు. జొన్నలు, ఇటలీజొన్న.

కంబులు వి.బ వ. నజ్జపైరు. నజ్జధాన్యం.

కంబెచ్చు రూ.చూ. కమ్మచ్చు. వి. అగసాలెబంగారం వెండి మొ. వాటి తీగతీసే పనిముట్టు.

కంబోచ వి. కాంబోజదేశం.

సం. కాంభోజ-. ఒకదేశం.

<సం. కాంబోజ-.

కంబోరు రూ.చూ. కమ్మవారు. వి బ.వ. కమ్మకులంవారు.

కంభకట్టు చూ. కంభము.

కంభము రూ.చూ. కంబము వి. స్తంభం.

కంభకట్టు వి. వివాహవేదిక మొ. వాటి స్తంభం చుట్టూ కట్టినబట్ట. కు.సం. 9.3.

కంభారతియినాము(-ఇనాము) వి. ఇంకా ఎక్కువగా ఇచ్చిన మాన్యం నేల.

కమ్మ[1]. వి. 1. కర్ణభూషావిశేషం, తాటంకం. హర. 5.44; 2. పత్రిక, జాబు. శుక. 3.443; 3. తాటాకు. ఆం.భా. 2.77; 4. మట్ట. ఆం.భా. 2.248; 5. శాకనాళం; 6. కాడ; 7. పత్రవృంతం; 8. తాటాకుమీద రాసిన దస్తావేజు.

త. కమ్మల్. స్త్రీలు చెవులకు పెట్టుకునే ఆభరణం; కువి. కమ్మ. పిడి; కొలా. కమ్మ. స్త్రీల చెవిదుద్దు (అర్థవిపరి.).

కమ్మకట్టు వి. 1. ఓడిన రాజు గెల్చిన వానికి సంధిషర తుల్ని అనుసరించి చేసే సాయం. వేంక. పంచ. 1.518; 2. కూలి తీసుకొని యుద్ధం చేయడం; 3. రాతమూలకంగా సేవ చేయడానికి ఒప్పుకోవడం. కమ్మకట్టె వి. 1. ఆకులు మొ. తీయడానికి ఉపయోగించిన కొడవలి బిగించిన పొడ వాటి వెదురు; 2. కుసుమాయుధం; 3. పుష్పాస్త్రం. కమ్మకత్తి వి. కంపమండలు నరికే మొద్దుకత్తి. కమ్మగట్టు (-కట్టు) స.క్రి. గేలిచేయు, వెటకారం చేయు (గేలి చేయ టానికి ఆకులు కడతారు). కమ్మచిచ్చు వి. మొక్కజొన్న తెగులు. కమ్మటాకు వి. ఆభరణ విశేషం. సిం.ద్వా. 4.140. (కమ్మ[1]+ఆకు) కమ్మతెవులు వి. మొక్కజొన్న తెవులు. కమ్మపంజ వి. రత్నాలుండటం చేత దివిటీలాగ వెలిగే కమ్మ, రత్న తాటంకం. మను. 3.28. కమ్మపరుపు వి. మట్టికప్పు మీద ఆకులు పేర్చడం. కమ్మపువ్వు రూ.చూ. కమ్మపూవు. వి. కమ్మపంజ. దశకు. 3.77. కమ్మపూవు రూ. కమ్మపువ్వు. వి. కమ్మపంజ, రత్నతాటంకం. కమ్మబొజ వి. కర్ణభూషావిశేషం. సురా. 104. కమ్మరోగం వి. ఉల్లి తెగులు. కమ్మలకత్తి వి. కత్తిదోటి. కమ్మలు వి.బ.వ. తమ్మంట్లు, అంటుటాకు. కమ్మాకు వి. తాటాకు.

<కమ్మ[1]+ఆకు.

కమ్మ[2] వి. వ్యవసాయం ప్రధాన జీవన వృత్తిగా కల ఒక కులం పేరు. ఈ కులంవారు ప్రాచీన కాలంలో క్షత్రియు లుగా ఉన్నప్పటికి అర్వాచీన కాలంలో శూద్రులుగా పరిగణించబడ్డారు. ద.హిం.శా. సంపు. 6.633, 634, 635. క్రీ.శ. 1158, భీమ. 1.32.

వ్యు. 1. క్రమరాజు సంతతివారు కమ్మవారు, 'క్రమ' శబ్దానికి తద్భవరూపం కమ్మ కావచ్చు. సం. క్రమ-. మనోహరమైన వారు అనే వ్యుత్పత్తితో సం. 'క్రమ' శబ్దాన్ని సాధించవచ్చు లేదా సం. కర్మన్. శబ్దానికి 'కరమ' తద్భ వంగా గ్రహించి జనుల ఉచ్చారణత్వర వల్ల సం. క్రమ-. శబ్దం ఏర్పడిందని భావించవచ్చు; 2. కమ్మమెట్ట స్థావరంగా కలవారు; 3. కమ్మనాటిని పాలించే వారు కమ్మవారు; సం. కర్మన్-. పని; ప్రా. కమ్మ-. కర్మ రాష్ట్రమే కమ్మ రాష్ట్ర మనబడేది; 4. కూర్మ కులం వారు కమ్మవారు; 5. కమ్మల్ని (ఉత్తరాల్ని) అందించేవారు కాబట్టి కమ్మవారు. ఈ వ్యుత్పత్తి విశ్వసనీయం కాదు; 6. అ. రాక్షస బాధా నివారణార్థం కమ్మదీత ఋషికి లక్ష్మీదేవి తన చెవికమ్మ ఇవ్వగా ఆ కమ్మ నుండి 500 మంది పుట్టి రాక్షసుల్ని చంపి కమ్మవారయ్యారు. ఇదీ కల్పితంగా కన్పిస్తోంది; ఆ. ధర్మ పాలుడు శత్రు పీడితుడై పారిపోతుండగా నది అడ్డ గించగా రేణుకాదేవి తన చెవి కమ్మను తీసి ఆ ఋషి కివ్వగా, అతడు సునాయాసంగా నదిని ఆ కమ్మ సాయంతో దాటి 'కమ్మ' నామాన్ని అతడు, అతడి సంతతి వారు ధరించారట, ఇది వాస్తవం కాకపోవచ్చు.

క్రమ రాజు సంతతి వారై కమ్మనాటికి చెందినవారు కమ్మవారు కావచ్చు.

క. కమ్మె-. బ్రాహ్మణుల్లోని ఎనిమిది వర్ణాల్లో ఒక వర్ణం (మైసూరు స్మార్త బ్రాహ్మణులు); మ. కమ్మళ్. శూద్ర ప్రభువులు (పశ్చిమకనుమల) నాయర్ల వంటి జాతి.

<ప్రా. కమ్మ-<సం. కర్మన్ (అర్థ విపరి.).

కమ్మబ్రాహ్మణులు వి.బ.వ. పౌరోహిత్యం చేసే కమ్మ వారు. కమ్మవారు రూ. కంబోరు. వి.బ.వ. కమ్మకులంవారు.

కమ్మ[3] విశే. 1. నాసికప్రియమైన, సువాసన గల. భార.ఆది. 5.138 హర. 2.20; 2. రుచికరమైన, మధురమైన. శృం.నై. 2.99; 3. చక్షుప్రియమైన, చక్కని. విక్ర. 4.44.

క. కమ్మ, కంపు. దుర్గంధం, సువాసన, కమ్ము. సువాసన గల, కంపిసు. పరిమళభరితమైన, కమ్మగె, కమ్మనె. వాసనగల, పరిమళం, కమ్మిట్లు. సువాసన

గలది, గమ. సువాసన తెలిపే పదం, గమన. వాసన; గంపు. పరిమళం. గబ్బు, కర్పు. దుర్వాసన; తు. కమ్మెన, కయ్యన. వాసన. గమ్మ. మంచి లేదా చెడు వాసన, గమగమ. పరిమళం, కమ్మెనల్. సువాసన ప్రసరింపజేయటం; గమసు. దుర్గంధం, గమసుని. వాసన వేయు, గమాయిసుని. సువాసన వేయు; త. కమ్మెనల్. పరిమళించు, కమకమ. ఎక్కువగా పరిమళించు, సువాసన. కమఱు. పరిమళించు; మ. కమనం. కోరదగిన; కో. గమ్ల్. సువాసన. గమగమ్న్. పరిమళించు; కొలా. కమ్కంప్. వాసన. కప్. వాసన; కురు. గమగ్రమనా. పూలుపరిమళించు, గమకె. వాసన, గమ్కార్న. పరిమళించు; గమక్. సువాసన.

<ము.ద్రా. *కమ్.

కమ్మకత్తి[2] వి. కుసుమాయుధం. కకుత్స. 3.78. కమ్మకపింద రూ. కమ్మకసింది, కమ్మకసివెంద. వి. ఒక జాతి కసింద. కాశీ. 7.185. కమ్మకపింది రూ.చూ. కమ్మకసింద. వి. ఒక జాతి కసింది. సువాసన నిచ్చే ఆకు కలిగిన చెట్టు, కమ్మకపివెంద రూ.చూ. కమ్మకసింద. వి. ఒక జాతి కసింద. కమ్మకోడె వి. ఒంగోలుజాతి కోడెదూడ. కమ్మకోమటి వి. కమ్మనాటికోమటి. కమ్మగాడుపు రూ. కమ్మగాడ్పు. వి. మలయమారుతం. కమ్మగాడ్పు రూ.చూ. కమ్మగాడుపు. వి. మలయమారుతం. కమ్మతనము వి. తియ్యదనం. కమ్మని విశే. కమ్మని. వి. కమ్మదనం, మాధుర్యం, సౌరభం, సువాసన. కమ్మనాడు వి. ఆంధ్ర దేశంలోని ఒక భాగం, వ్యు. తియ్యని దేశం. కమ్మని విశే. ఉప్పు కారం ఎక్కువ కాని, తియ్యని, మంచి వాసన గల. కమ్మనిమ్మ వి. నిమ్మ పండులాంటి వర్ణంలో ఉన్న కిత్తలి, తియ్యని నిమ్మ, శర్కాంకం. కమ్మనివింటిజోదు వి. మన్మథుడు, ఇక్షుధన్వుడు. పి.శకు. 2.129. కమ్మనివిల్తుడు రూ. కమ్మవిల్తుడు. వి. తియ్యని విల్లు కలవాడు, మన్మథుడు. ఉ.హరి. 4.115. కమ్మనీరు వి. 1. పన్నీరు, హిమాంబువు. శృం.నై. 3.102; 2. మకరందం, తేనె. ఆము. 5.121; 3. తియ్యని నీరు. కమ్మనూనియ రూ.చూ. కమ్మనూనె. వి. సువాసన ఉన్న నూనె. భార.అను. 2.308. కమ్మనూనె రూ. కమ్మనూనియ. వి. 1. సువాసన ఉన్న తైలం. హర. 2.89; 2. మంచి నూనె. కమ్మపేత వి. ఆకుతో కప్పడం. కమ్మపిల్లి వి. గంధ మార్జాలం, పునుగుపిల్లి. పి.శకు. 1.98. కమ్మపూత వి. పరిమళద్రవ్యలేపం, మైపూత, అంగరాగం, వేంక. పంచ. 3.259. కమ్మరేగు వి. బదరీవిశేషం, నక్కరేనుచెట్టు. ఆం.భా. 2.45. (Artocarpus Lakorcha). కమ్మరేను వి. బదరీ విశేషం. కమ్మరేనుపండు వి. కమ్మరేగుపండు. కమ్మవడ వి. భక్ష్య విశేషం. పాంచాలీ. 4.59. కమ్మవలచు అ.క్రి. పరిమళించు. జైమినీ భా. 1.18. కమ్మవిలు రూ. కమ్మవిల్లు. వి. తియ్యని విల్లు. కవిరా. 2.158. కమ్మవిలుకాడు రూ. కమ్మవిలాకాడు. వి. మన్మథుడు. విక్ర. 8.57. కమ్మవిలుతుడు రూ. కమ్మవిల్తుడు. వి. మన్మథుడు. కమ్మవిల్కాడు రూ.చూ. కమ్మవిలుకాడు. వి. మన్మథుడు. కమ్మవిల్తుడు రూ.చూ. కమ్మవిలుతుడు. వి. ఇక్షుధన్వుడు, మన్మథుడు. కమ్మవిల్తునిమామ వి. చంద్రుడు, వ్యు. మన్మథునిమామ. కమ్మవిల్వానమేటి వి. మన్మథుడు. వ్యు. చెరుకు విల్లుగా కలవాడు. కమ్మవిల్లు రూ. కమ్మవిలు. వి. తియ్యని విల్లు, చెరుకు విల్లు. కమ్మొళదంటు వి. తోటకూర.

కమ్మచ్చు చూ. కమ్మి[1].

కమ్మచ్చువడీయు చూ. కమ్మి[1].

కమ్మంచు చూ. కమ్మి[1].

కమ్మటము రూ. కమటము. వి. అగసాలెవాని కుంపటి. చంద్రాంగ. 4.17.

కమ్మటీడు రూ. కమటీడు. వి. అగసాలెవాడు, స్వర్ణకారుడు.

కమ్మటి రూ.చూ. కామోటి. వి. పల్లెటూరివాడు.

కమ్మటీడు చూ. కమ్మటము.

కమ్మడి రూ.చూ. కంబళి. వి. గొంగళి.

కమ్మతకాడు చూ. కమ్మతము.

కమ్మతగాడు చూ. కమ్మతము.

కమ్మతము రూ. కమతము. వి. 1. పొలం. పి.శకు. 4.175; 2. కమతం, సాగు. నార.పంచ. 5.18.

క. కమత. రైతు కౌలుకిచ్చి చేయించే సేద్యం; మ. కీమత్. స్వయంగా చున్నకొనే పొలం.

కమ్మతకాడు రూ. కమతకాడు, కమతగాడు, కమ్మతగాడు. వి. సేద్యం చేసేవాడు. శుక. 3.50. కమ్మతగాడు (-కాడు) రూ.చూ. కమ్మతకాడు. వి. సేద్యం చేసేవాడు. కమ్మతీడు రూ. కమతీడు. వి. కమతం చేసేవాడు. మను. 5.47.

కమ్మతీడు చూ. కమ్మతము.

కమ్మర రూ.చూ. కనుమరి. వి. లోహకారుడు, కమ్మరవాడు.

కమ్మరగట్టు వి. బెల్లంపాకంతో చేసిన నూవుల ఉండ. కమ్మరత వి. కమ్మరది. కమ్మరది వి. కమ్మరత. కమ్మరమాన్యం వి. కమ్మరవాడికిచ్చిన మాన్యం. కమ్మరము వి. ఇనపపనిచేసేవాని వృత్తి. ఆం.భా. 2.284. కమ్మరంమేడ వి. ఇనపమేడ. కమ్మరవాడు వి. కమ్మరి.

కమ్మరి రూ.చూ. కనుమరి. వి. ఇనపపనిచేసి బతికేజాతి. యయా. 2.89.

కమ్మరిఇనాం వి. కమ్మరివాడికిచ్చిన ఇనాం. కమ్మరీడు వి. కమ్మరి. వేమన. 1.52, నీలా. 3.10.

కమ్మరించు స.క్రి. కప్పు.

కమ్మరీడు చూ. కమ్మరి.

కమ్మరు రూ.చూ. కమరు[2]. వి. ఒడ్డాణం, మొలనూలు. వసు వ్యాఖ్య. 6.11, రసిక. 1.75.

కమ్మరుడు వి. కమ్మటివాడు, పల్లెటూరివాడు.

కమ్మరుబొందు వి. రెండుగాడి కొమ్ముల నడిమి బిగిబద్ద.

కమ్మసారి వి. కమ్మరి.

కమ్మసాలి రూ.చూ. కంసాలి. వి. స్వర్ణకారజాతివ్యక్తి.

కమ్మాకు చూ. కమ్మ[1].

కమ్మాను చూ. కమ్మ[3]. వి. మాధుర్యం, తీపి.

కమ్మానుకొను అ.క్రి. మధురత గైకొను, తియ్యనగు. రాధికా. 4.20.

కమ్మి[1] రూ. కంబి, కమ్మా[1]. వి. **1.** బండికంటికమ్మి, నేమి. హరి.పూ. 5.172 ; **2.** చీరకు పేకలోఉండే అంచు. భీమ. 1.115 ; **3.** నాసికాలంకార విశేషం. నీలా. 3.49 ; **4.** పేముబొద్దు ; **5.** రాట్నం తిరగడానికి ఆధారంగా నిలువ లకు బిగించిన ఇనపచువ్వ ; **6.** దబ్బారాట్నానికి గంటం బిగించే నిలువుచెక్క ; **7.** అనుకొయ్యలకు ఆధారంగా ఉండే అడ్డపట్టె ; **8.** మరానుమీద పడుగు పోసేటప్పుడు పడుగులో అనులు రావడానికి మేకులు బిగించిన పట్టె ; **9.** చేనేత సాధనాల్లో వాడే ఇనపపుల్ల, గంటం.

క. కంబి, తీగె, బట్టంచుచుట్టూ ఉన్న గీతలు, ఇనవ పట్టి, ఇనపచువ్వ ; తు. కంబి, తీగ, బట్టంచు, తిన్నగా ఉన్న ఇనపచువ్వ ; త. కంపి, బంగారం, వెండి, ఇనుము మొదలైన లోహాలతో చేసిన తీగ, బట్టంచుకున్న నన్నని గీత ; కంపి, గుఱ్ఱపు కళ్ళెంలో ముక్క ; మ. కంపి, వీణ తీగ, బట్టంచుకున్న చార ; కంపి, ఇనపచువ్వ.

కమ్మచ్చు రూ. కంబెచ్చు, కమ్మియచ్చు, కమ్మెచ్చు. వి. కంసాలి బంగారం, వెండి మొ. వాటి తీగతీసే పనిముట్టు. కమ్మ చ్చువ(దీయు స.క్రి. **1.** బలాత్కారంగా లాంగదీయు ; **2.** లోహాదుల్ని పోగారుతో తీగగా సాగదీయు. కమ్మంచు వి. **1.** సాగదీయటానికి సాధనమైన రకరకాల రంధ్రాలున్న ఇనప రేకు. సాంబో. 1.147 ; **2.** కమ్మితీయు ; **3.** ఉసిగొల్పు. కమ్మిచీర వి. సన్నంచు చీర. కమ్మించు స.క్రి. **1.** కమ్మం చులో పెట్టి తీగ సాగదీయు ; **2.** ఉసిగొల్పు. కమ్మితీయు అ.క్రి. తీగతీయు. పార్వ. 2.24. కమ్మిమూకు స.క్రి. కమ్మ చ్చునతీయు. సారంగ. 2.42. కమ్మిపార వి. రెండు రేకులు ఒకదానికొకటి అతికిన ఇనపకామగలపార. కమ్మిబండి వి. కమ్మివేసిన మానిచక్రాలబండి. కమ్మియచ్చు(-అచ్చు) రూ.చూ. కమ్మచ్చు. వి. తీగతీయటానికి ఉపయోగించే రక రకాల రంధ్రాలున్న ఇనపరేకు. కమ్ములపిండివార్చు స.క్రి. చాకలి బట్టల్ని చలవచేయు. కమ్ములువార్చు స.క్రి. చాకలి బట్టల్ని తెలుపుచేయు. కమ్మెర వి. సన్నంచు చీర.

కమ్మి[2] వి. **1.** లోపం, తక్కువ ; **2.** న్యూనత, అల్పత్వం. హిం.ఉ. కమీ ; పార. కమ్.

క. తు. కమ్మి. లోపం ; మ. కమ్. కొద్దిగా, లోపం ; కమి. లోపం.

< ఉ. కమీ.

కమ్మి[3] వి. కొలమానం.

కమ్మించుకడవ వి. పీర్లపండుగలో నీళ్ళు తేవడానికి వాడే మట్టి కడవ.

కమ్మిటబెట్టు స.క్రి. దాచు, గూఢంగా ఉంచు.

కమ్మివేటి రూ.చూ. కమ్నాటి. వి. **1.** దొంగ ; **2.** ఒకతిట్టు ; **3.** పల్లెటూరివాడు.

కమ్మిరంచు రూ. కమ్మిరించు[2]. వి. పాత్రల అంచుల్లో ఒకరకం.

కమ్మిరాకు రూ. కమెరాకు, కమ్మెరాకు, కమ్మేరాకు. వి. కారం ఉన్న నల్లతమలపాకు (Piper bettle).

కమ్మిరించు[1] స.క్రి. మూయు, కప్పు, మూతపెట్టు. శృం.నై. 7.93.

కమ్మిరించు[2] రూ.చూ. కమ్మిరంచు. వి. పాత్రల అంచుల్లో ఒక రకం.

కమ్మినద్ద వి. నజ్జలో ఒక రకం.

కమ్మీ[1] రూ.చూ. కమ్మి[1]. వి. **1.** బండిచక్రం అరిగిపోకుండా అడుగున బిగించిన ఇనపకమ్మి ; **2.** కిటికీలో అడ్డుగా కాని నిలువుగా కాని బిగించిన ఇనపబద్దీ ; **3.** కొయ్యవాసం ; **4.** లావు చువ్వ, మూరెడు పొడుగుండే ఇనపచువ్వ.

కమ్మీపట్ట వి. బండిచక్రం చుట్టూ బిగించిన ఇనప కట్టు. కమ్మీపలుగు వి. రాతికి కన్నాలు వేయడానికి పనికివచ్చే పరి కరం.

కమ్మీ[2] వి. మరుగు, మాటు.

కమ్మీచేయు స.క్రి. కప్పు, మరుగుపరుచు. కమ్మీపడు అ.క్రి. **1.** దాచబడు ; **2.** మూతపడు. కమ్మీపఱచు స.క్రి. **1.** దాచు ; **2.** మూయు ; **3.** కప్పు.

కమ్ము[1] రూ. క్రమ్ము. వి. **1.** కప్పు. బిల్హ. 1.41 ; **2.** అటక లమర్చేందుకు గోడలో నాటిన కొయ్యముక్క. స.క్రి. కప్పు, ఆవరించు, చుట్టుముట్టు.

క. కప్పు. కప్పు. కమ్ముకొను, ఆవరించు ; తు. కబియుని. కమ్ముకొను. ఆవరించు (మేఘాల్లాగ) ; త. కప్పు (కప్పి). ఆవరించు, కమ్ముకొను, చుట్టుముట్టు, కప్పు (గొడుగులాగ), చీకటిచేయు, మూయు, పైన కప్పు, కవిప్పు. కప్పు ; కమ్ము (కమ్మి.) మబ్బుకమ్ము, చీకటిగా వున్న, నల్లని ; కమ్మల్. కాంతిహీనం (వజ్రంలా, దీపంలా, అద్దంలా). మబ్బు కమ్మిన, అస్పష్టత ; మ. కప్పుక, కమ్మిక. కప్పు, ఆక్రమించు, ఆవరించు ; కవియుక. ఆక్రమించు, కవియన్. కప్పు, మూత, దిండుగలేబు. కవిక్కల్, కమిక్కల్. వెల్లువ, అతిక్రమించు (దురా క్రమణ) ; తొ. కొఫె (కొపె). గుమికూడు ; కువి. కఫ్నై. పర్జీ. కప్. కప్పు, కమ్ము ; కురు. కప్నా. సరిగా కప్పు, కలుపు.

సం. కవక. - కవచం, రవికె.

కమ్ముకొను స.క్రి. వ్యాపించు, గట్టిగా ఉంచుకొను. కమ్ముడుదల రూ. కమ్ముదల. వి. మరుగుపాటు, దాగుడు, నీరు కాలవగుండా రాకుండా అడ్డగించడం, నిరోధించడం, అడ్డంకి. కమ్ముదల (-తల) రూ.చూ. కమ్ముడుదల. వి. కప్పుదల, మరుగుపాటు. కమ్మునీళ్లు వి. చలవచేసిన బట్టలు తడపడానికి ఉపయోగించే నీలిమందు నీరు, చౌడు, సున్నం కలిపిన నీళ్లు.

కమ్ము[2] అ.క్రి. అగు యొక్క విధ్యర్థకైకవచనం, అగు. భార. ఆది. 1.136.

కమ్ము[3] చూ. కమ్మి[1]. అ.క్రి. తీగతీయు. లోహాన్ని తీగలా సాగ గొట్టు. వసు. 2.

కమ్ముబాన వి. చాకళ్ళు ఉబ్బలో బట్టల్ని ఉడికించడానికి వాడే మట్టిపాత్ర, చాకలి గూన.

కమ్ములు[1] చూ. కమ్మి[1]. వి.బ.వ. **1.** బండిచక్రానికి అమర్చిన గుండ్రని ఇనప ఊచలు ; **2.** బండిపట్టాలు.

కమ్ములు[2] వి.బ.వ. చేపలు.

కమ్ములు[3] వి.బ.వ. విశ్వబ్రాహ్మణులు.

కమ్ములుపిండువార్చు చూ. కమ్మి[1].

కమ్మలువార్చు చూ. కమ్మి[1].
కమ్మె వి. వాసాలమీద వేసే మండలచుట్ట.
కమ్మెచ్చు రూ.చూ. కమ్మచ్చు[1].
కమ్మెదీయు (-తీయు) స.క్రి. చెప్పకుండా వెళ్ళిపోవు.
కమ్మెర చూ. కమ్మి[1].
కమ్మెరాకు రూ.చూ. కమ్మిరాకు. వి. కారంఉన్న నల్ల తమల పాకు.

కమ్మెరాకుతీగ వి. కారం నల్ల తమలపాకుల తీగె (Piper bettle).

కమ్మెరాయి వి. ఇంటి నేలమీద పరిచే పల్చనిరాయి.
కమ్మెరి రూ.చూ. కమ్మెర్రి. వి. 1. అధికారవాంఛ ; 2. తాను అధికుడినన్న అహంభావం.
కమ్మెర్రి రూ. కమ్మెరి. వి. 1. అధికారవాంఛ ; 2. తాను ఎక్కువ వాడినన్న అహంకారం.
కమ్మెలు వి.బ.వ. నియోగి బ్రాహ్మణులలో ఒక శాఖ, ప్రథమ శాఖ నియోగులు.
కమ్మేరాకు రూ.చూ. కమ్మిరాకు. వి. కారంఉన్న నల్ల తమల పాకు.
కమ్మోళ్లదంటు చూ. కమ్మ[3].
కమ్యూనిటీ వి. ప్రజలు, జనం, సంఘం.

ఇం. *Community*. జనుల సముదాయం.

<ఇం. Community.

కమ్యూనిస్టు వి. సామ్యవాదాన్ని సమర్థించే రాజకీయపార్టీకి చెందిన వ్యక్తి.

ఇం. *Communist*. కారల్ మార్క్స్ సిద్ధాంతాను యాయి.

<ఇం. Communist.

కయల రూ.చూ. కైల[1]. వి. ఒకరంగు నలుచదరం గడిలో నేసిన వేరే రంగుగడి, తురకలు కట్టుకునే ఒకరకం లుంగీ.
కయాణ వి. 1. కల్యాణం ; 2. మంచిపని.

సం. కల్యాణ-. మంగళం.

<సం. కల్యాణ-.

కయాలు వి. అస్థిర చిత్తం.

ఉ. హిం. ఖయాల్, ఖ్యాల్, ధ్యానం, ఆలోచన.

<ఉ. ఖయాల్.

కయాహము వి. గేదెదూడ.
కయి[1] రూ.కై[1]. వి. 1. చేయి, హస్తం. అచ్చ. రా. యుద్ధ. 4.93 ; 2. తొండం.

కర్రుకర్రువదేలు (-తేలు) అ.క్రి. గడ్డపార దిగకుండా ఉండు. కర్రుకాలు వి. కర్రును ఆరుకు బిగించే ఇనపగొండి. కర్రుకోల వి. గొర్రుచెక్కలకు బిగించిన ఇనపముక్క. కర్రుగుద్దలి రూ. కఱ్ఱుగుద్దలి. వి. పెంటపోగులు లాగటానికి గట్లు వేయటానికి ఉపయోగించే పనిముట్టు. కర్రుగొండి వి. 1. కర్రును ఆరుకు బిగించే ఇనపగొండి; 2. గొర్రుచెక్కకు కర్రుబిగించే ఇనపగొండి. కర్రుజోడు రూ.చూ. కఱ్ఱుజోడు. వి. అరక కట్టటానికి ఉపయోగించే పగ్గాలు, పట్టెళ్ళు, మోకు, చెలకోల మొదలైన తాళ్ళగుది లేక కట్ట. కర్రుతంగోల రూ.చూ. కఱ్ఱుతంగోల. వి. మట్టితవ్వే పరికరం. కర్రుమొల రూ.చూ. కఱ్ఱిమొల. వి. గొర్రు చెక్కకు బిగించే ఇనపకొండి. కర్రువేయు స.క్రి. అనివెంబడి కర్రతొడుగు.

కర్రె రూ.చూ. కఱి[1]. విశ. నల్లని.

కర్రెగొర్రె వి. నలుపుబొచ్చుగల గొర్రె. కర్రెపూలంచు వి. ఒకరకం డిజైన్‌తో నేసిన అంచు. కర్రెమన్ను వి. బాగా నల్లగాఉండే గడిమట్టి. కర్రేయు స.క్రి. సారె కర్రతో సారెను తిప్పు.

కర్రేయు చూ. కర్రు.

కర్వలి రూ.చూ. కరువలి. వి. గాలి. కాశ. 3.149.

కర్వు రూ.చూ. కరుగు[1]. వి. 1. పోతపోసే అచ్చు; 2. అచ్చులో పోసిన బొమ్మ.

కర్వె రూ.చూ. కరిపె[1]. వి. ఇత్తడి మొ. వాటితో చేసి వీణా దండాన్ని పొదిగికొని ఉండేట్లు సొరకాయపై అమర్చే తదంగం.

కర్వేపాకు రూ.చూ. కరివేపాకు. వి. సువాసనగల ఒకరకం ఆకు. (Murraya koringii).

కర్షనము రూ.చూ. కరిననము విశ. 1. లాగే, ఈడ్చే; 2. గీచే, బిరిసే; 3. దున్నే. వి. కృషి, సేద్యం, దున్న డం, లాగడం.

కఱ[1] చూ. కఱక. కఱ్ఱు[1], వి. 1. మచ్చ, మరక, డాగు. భార. ఆది. 5.15, కు.సం. 8.116; 2. అకీర్తి. సారంగ. 3.220; 3. నలుపు. విశ, నల్లని. రాజ. వి. 2.55, శుక. 2.486.

పో.చూ. సం. *కర్బరీ*. కాటుక.

క. *కఱె*, *కఱి*. నల్లదనం, నలుపురంగు; త. కఱుప్పు. నలుపు, చీకటి, మచ్చ; *కఱై*. మచ్చ, మరక, తుప్పు; మ. *కఱ*. నల్లదనం, మచ్చ, మరక, తుప్పు; కఱు. నల్లని.

<మూ.ద్రా *కఱ్-.

కఱకంటుఁడు రూ.చూ. కఱకంఠుఁడు. వి. శివుడు. కఱకంతుఁడు రూ. కరకంటుఁడు, కఱకంటుఁడు. వి. శివుడు. భార. ఆరణ్య. 1.327. సం. *గరకంఠ*-. శివుడు; క. *కఱెగొరల*; త. *కఱైక్కణ్ణన్*. కఱకంఠుతలయేఱు

వి. ఆకాశగంగ. వ్యు. శివుని శిరస్సుపై ఉండే నది. **కఱకంఠునితలమానికము** వి. చంద్రుడు. వ్యు. శివుని శిరో భూషణం. **కఱకంఠునిల్లాలు** రూ. కరకంఠునిల్లాలు. వి. భవాని, పార్వతి. ఆం.భా. 1.40. **కఱకంఠురాణి** వి. కరకంఠు నిల్లాలు, పార్వతి. **కఱగట్టు** అ.క్రి. మచ్చ ఏర్పడు. **కఱదూపము** వి. పొగచూరిన దూగర, గృహ ధూమం. దుంధుమారం. భీమ. 2.45. **కఱపోవు** (-పోవు) అ.క్రి. నల్లబడు.

కఱ² రూ.చూ. కఱ్ఱ². వి. 1. గంటి, వరి, మొ. వాటి దుబ్బు, నస్య గుచ్ఛం. ఆము. 4.118, ఆం.భా. 2.137; 2. చార, రేఖ. శుక. 2.486; 3. కొయ్య; 4. దండం.

కఱకుట్టులు రూ.చూ. కఱకుట్లు. వి.బ.వ. కాల్చి పక్వం చేయడానికి ఇనపకాడకు గుచ్చిన మాంసం ముక్కలు. **కఱకుట్లు** రూ. కఱకుట్టులు, కఱుకుట్లు, కట్టుకుట్లు, కఱ్ఱు కుట్టులు, కఱ్ఱుకుట్లు. వి.బ.వ. కాల్చి పక్వం చేయడానికి ఇనపకాడకు గుచ్చిన మాంసం ముక్కలు, శూలానికి గుచ్చి కాల్చిన మాంసఖండాలు. బసవ. 3.662. **కఱనూనె** రూ.చూ. కఱ్ఱనూనె. వి. మానితైలం, కఱ్ఱ నూనె.

కఱక రూ.చూ. కఱ¹. వి. 1. మచ్చ, నలుపు, మరక, నల్లనిది; 2. అపకీర్తి.

కఱకంచు రూ.చూ. కరకంచు. వి. కరక్కాయ సిరాతో రాసిన అంచు.

కఱకరి వి. 1. కఠినం. మను. 2.61; 2. సమర్థుడు, నేర్పరి, దిట్ట. మను. 4.7; 3. పగవు, వంత.

పో.చూ. సం. కర్కర -. పరుషమైన, గట్టి.

కఱకఱ¹ రూ. కరకర¹, గరగర. వి. నమిలేటప్పుడు చేసే ధ్వనికి అనుకరణం.

క. గఱ. గట్టి పదార్థాలను కొరికేటప్పుడయ్యేధ్వని; *గఱుగు, గఱుగు*. నమిలేటప్పుడయ్యే ధ్వని; తు. *కరకర, కరుకురు*. నమిలేటప్పుడయ్యేధ్వని; త. *కఱుకఱు* (-ప్పు-, ర్త్ -). నమిలేటప్పుడు చేసే ధ్వనికి అనుకరణం; మ. *కఱుకతె*. కొరుకుడుధ్వని.

కఱకఱ² రూ.చూ. కరకర². క్రి.విశ.ద్రు. 1. తీవ్రంగా; 2. అధికంగా.

కఱికఱి రూ. కరకరి. వి. 1. ద్వేషం. కాశీ. 1.100. ప్రబోధ. 2.49; 2. బాధ. ఆము. 5.61; 3. బలాత్కారం.

కఱకటించు అ.క్రి. పొగరెక్కు, పగగొను. **కఱకఱిబెట్టు** స.క్రి. పీడించు, బాధపెట్టు, నిర్బంధపెట్టు. ఆము. 5.61.

కఱకు రూ. కరకు², కఱుకు². విశ. 1. కఠినమైన, క్రూరమైన, పరుషమైన, బిరుసు, ముదుగు, మోటు. భార.ఆది. 7.224; 2. తీక్ష్ణమైన, పదునైన, భయంకరమైన. భాగ. 10. ఉ. 939; 3. గాఢమైన, దట్టమైన, సాంద్రమైన. కాశీ. 3.234; వి. 1. కాఠిన్యం, బిరుసుదనం. భీమ. 2.128; 2. శౌర్యం. ఆం.భా. 2.221; వి.బ.వ. 1. పరుష వచనాలు. మూర్తిత్రయోపాఖ్యానము. 6.70; 2. క్రూర కృత్యాలు. భోజ. 5.109; 3. రంపం మొదలైనవాటి కక్కులు. వేఱుశ. 64.

క. *కఱుకు, కరుక్క, కక్కుక్క, గఱుకు, గరకు, గరుక్క, గరసు*. రంపానికి పళ్ళున్న; *కఱుక్కు*. రంపం పళ్ళు, తాటికమ్మ అంచు; త. *కఱుక్కు*. రంపం పళ్ళు, గరికమ్మ; మ. *కఱు*. కరమైన; *కఱుప్పు*. కరకుదనం; *కఱుయ*. కత్తిపదును; *కఱుక్కు*. రంపంపళ్ళు, తాటికమ్మ గరి; *కఱుక్కక*. పదునుగా ఉండు, పదునైన, గరుకైన; కోట. *కర్ప్*. వాడితనం, చురుకుదనం, మోటుతనం.

పో.చూ. సం. *కర్కర -*. కఠినమైన, దృఢమైన; *కర్కశ-*. పదునైన, గట్టి; *క్రకచ -*. రంపం; *ఖర -*. గట్టి, పదునైన; *ఖరు*. తీక్ష్ణమైన, క్రూరమైన; ప్రా. *కరకయ -*. రంపం; పా. *కకచ -*. రంపం.

కఱకుగిలు రూ. కఱకుగిల్లు, కఱగిల్లు. అ.క్రి. బిరుసెక్కు. కవిక .5.110. **కఱకుగిల్లు** రూ.చూ. కఱకుగిలు. అ.క్రి. బిరుసెక్కు. **కఱకుచీకటి** వి. భయంకరమైన చీకటి. కాశీ. 3.235. **కఱకుటమ్ము** వి. వాడిగల బాణం. **కఱకుదమ్ము** వి. సికత, ఇసక. మను. 5.38. **కఱకుదనము**(-తనము) వి. మోటుదనం, కాఠిన్యం, పారుష్యం, క్రౌర్యం. జైమినీ. భా. 3.34. **కఱకుదేఱు**(-తేఱు) అ.క్రి. గడిదేరు, గరునగు. **కఱకుమాటలు** వి.బ.వ. కఠినోక్తులు. శృం.నై. 7.93. **కఱకులాడు** స.క్రి. కఠినోక్తులాడు. **కఱకులు** అ.క్రి. పులకించు, గగుర్పొడుచు. కు.సం. 10.40. వి.బ.వ. 1. క్రూరకృత్యాలు. భోజ. 5.109; 2. పరుష వచనాలు, కఠినోక్తులు. కృ.శకు. 2.222; 3. రంపం మొ. వాటి కక్కులు. వేఱు.శ. 64. **కఱకువరహా** వి. వరాహ ముద్రగల నాణెం, నాలుగు రూపాయల విలువగల నాణెం. **కఱకుసాన** వి. సానరాయి, ఒరగల్లు, పదును పెట్టే సాన. దశా. 4.177. **కఱకెక్కు** అ.క్రి. 1. పులకించు, గగుర్పొడుచు. కు.సం. 10.426; 2. ఆరితేరు. భాస్క.రా. యుద్ధ. 434; 3. గట్టిపడు, బిరుసెక్కు. హరి.పూ. 5.142; 4. క్రూరమగు. కవిక. 3.110. **కఱకొను** రూ. కఱగొను. అ.క్రి. 1. గట్టిపడు. పద్మ. 3.88; 2. స్థిరపడు. **కఱగిల్లు** రూ.చూ. కఱకుగిలు. అ.క్రి. పదునగు, బిరుసెక్కు. **కఱగొను** (-కొను) రూ.చూ. కఱకొను. అ.క్రి. 1. గట్టి పడు; 2. స్థిరపడు.

కఱకెక్కు చూ. కఱకు.

కఱకొను చూ. కఱకు.

కఱక్కు రూ.చూ. కఱుక్కు. వి. పళ్ళు కొరకడంలోని ధ్వన్యనుకరణం.

కఱగిల్లు చూ. కఱకు.

కఱగు అ.క్రి. సీరగు, మెత్తనగు. స.క్రి. కరగించు, మెత్తగా చేయు.

కఱగొను చూ. కఱకు.

కఱగొఱ వి. 1. లోపం, లోటు, దొసగు, భార.ద్రోణ. 1.223. కకుత్స్థ. 5.34, 35; 2. అపకీర్తి, అవమానం.

కఱచేర్లు రూ.చూ. కఱచేదలు. వి.బ.వ. భక్ష్య విశేషం.

కఱచు¹ రూ. కఱుచు. స.క్రి. 1. పళ్ళు (దంతాలు) మొదలైన వాటితో పట్టుకొను. భార.ఆది. 2.73; 2. కాటువేయు, కొరుకు. భార.ఆది. 5.175, భార.విరా. 1.270; 3. నాటు, గుచ్చుకొను, తగులు, అంటు. భార.ద్రోణ. 1.173;

4. ఖండించు, ముక్కలు చేయు. ఉ.హరి. 1. 148, ఆము. 4.121; 5. అలవరచుకొను.

తు. *కఱెపుని*. నములు, పశువులు పళ్ళతోగాని ముక్కుతోగాని కొరుకు; త. *కఱి* (-ప్ప్-త్త్-). నములు, కొరికి తిను, నమలడం, కొరికితినడం; *కఱుంపు* (కఱుంపి-). ముక్కలుముక్కలుగా తిను; మ. *కఱుంపుక*. ఆవులు కింది పళ్ళతో తినేట్టుగా తిను.

పో.చూ. త. కచ్చు.

కఱచు[2] స.క్రి. నేర్చు, అభ్యసించు, తెలియు. భార. ఆది. 3.12. ఆది. 3.203.

క. *కల్*(కల్త్); త. *కల్* (కల్ప్-. కల్ట్). నేర్చుకొను, అభ్యసించు; మ. *కల్క్క*. (కల్ట్-.). నేర్చుకొను; గోం. *కఱితేనా*. క్రరి తన; కొం. *కల్* (కర్ -); కుయి. *గ్రాంబ* (గ్రాంబి); కొలా. *కల్ప్*-, *కరప్*; నా. *కరప్*.

మూ. ద.ద్రా. *కల్-.

మూ. ద. ద్రా *క-ల్.

కఱచెడలు రూ.చూ. కఱచేడలు. వి.బ.వ. ఒకదినును తిను బండారం.

కఱచేడలు రూ. కఱచీడ్లు, కఱచెడలు, కఱిచీడ్లు. వి.బ.వ. భక్ష్య విశేషం.

క. *చిడె*. నేతిలోగాని, నూనెలోగాని వేయింపబడి, గోళాకారంలో ఉండే భక్ష్యవిశేషం; త. *చిడై*. బియ్యం పిండిలోచేసే గుండ్రని భక్ష్య విశేషం; మ. *చిడు*. గుండ్రని రొట్టె లేక అట్టు.

పో.చూ. *చీడి*. భక్ష్య విశేషం.

కఱటి వి. 1. వంచకుడు, మోసగాడు, మోసకత్తె, తుంటరి, వంచకం. రం.రా. ఆరణ్య. 172 పు. 26 పం; 2. మూర్ఖుడు. వేంక. పంచ. 1.766; 3. అభాగ్యుడు. ప్రభు. 4.105 పు. 7 పం; 4. కుజనుడు, దుష్టుడు. ఆం.భా.3.7.

క. కరె. దాగుకొను; త. *కర* (-ప్ప్-న్త్-). దాచు, దొంగిలించు, దాగుకొను, వంచన, మోసం; *కరవర్*. దొంగలు; తొ. *కర్*. దొంగలించు.

పో.చూ. నం. ఖర్పర-. దొంగ.

కఱడియ యా. కరడె[2]. వి. వాద్యవిశేషం. కు.నం. 2.102.

క. *కరడి*, *కరడె*. రెండువైపులా వాయించే నిడుపాటి వాద్యం; త. *కరటి*, *కరటిప్పఱై*, *కరటికై*. ఎలుగు బంటి ధ్వని చేసినట్లు మోగే ఒక వాద్యవిశేషం.

పో.చూ. నం. *కరటు*-. వాద్యవిశేషం.

కఱత[1] వి. చెడ్డపని, దుండగం. భార. ద్రోణ. 5.26.

నం. *కృత*-. చేయబడిన.

కఱత[2] రూ.చూ. కత్తు. వి. ఒడ్డు, తీరం.

కఱతలయోగి వి. 1. పరమపదం పొందిన యోగి. శాళ్వ. నం. 7.221; 2. ఆఖరుమెట్టు చేరినవాడు.

నం. *కర్త్*-. చేసేవాడు.

కఱతలాఁడు చూ. కఱతలు.

కఱతలు వి.బ.వ. 1. దుశ్చేష్టలు, పోకిళ్ళు. నృసింహ. 4.135; 2. చేష్టలు, చేతలు. అప్ప. 2.197.

నం. *కృత*-. చేష్ట; ప్రా. *కత*-.

<నం. కృత-.

కఱతలాఁడు యా. కఱదలాఁడు. వి. 1. పోకిళ్ళమారి, దుశ్చేష్టలు చేసేవాడు. హరి. పూ. 5.242. నం. *కర్త్*-. చేసేవాడు.

కఱద రూ. కఱదు. వి. 1. మాయమాట. పద్మ. 4.116; 2. చమత్కారం, వింతలు. ప్రభా. 3.47; 3. సంకోచం. ప్రబంధ. 555; 4. బుద్ధి. అప్ప. 2.197; 5. మాట, పలుకు. ఆం. భా. 1.110; 6. దుండగం; 7. ప్రతిబింబం; 8. ఊహ.

కఱదతనము వి. 1. నేర్పు; 2. వింత; 3. మాట; 4. చేత, దుండగం. **కఱదలాఁడు** యా.చూ. కఱతలాఁడు. వి. నేర్పరి, పోకిళ్ళమారి.

కఱదు రూ.చూ. కఱద. వి. మోసం, చెడ్డపని, వంచనం.

కఱపడు చూ. కఱవు[1].

కఱపించు చూ. కఱపు.

కఱపు చూ. కఱచు. వి. బోధనం. దుర్బోధనం. భార. ఆది. 4.41, భీష్మ. 1.30; స.క్రి. 1. నేర్పు, బోధించు. భార. ఆది. 8.43, భార. విరా. 1.233; 2. కలిగించు. కు.నం. 2.133.

తు. *కల్పావుని*. బోధించు, పురికొల్పు; త. *కఱపనై*. నేర్చుకోవడం, అభ్యసించడం; తొ. *కల్ప్*. బోధించు; కొం. *కల్ప్*. బోధించు; కుఇ. *గ్రాప్ప* (గ్రాప్). బోధించు, ఉసిగొల్పు.

కఱపించు చూ. కఱచు. స.క్రి. నేర్పించు.

కఱయ చూ. కఱ[1]. వి. కృష్ణవర్ణం.

కఱలువారు వి.బ.వ. పచ్చికూరలు తెచ్చిపెట్టేవారు.

కఱవ వి. ఒకానొక ఓషధి.

కఱవగు చూ. కఱవు[1].

కఱవడి[1] రూ.చూ. కఱవాడు[1]. వి. సిగబంతి.

కఱవడి[2] రూ.చూ. కఱవాడు[2]. వి. వరుగుచేప.

కఱవచ్చు చూ. కఱచు[1]. స.క్రి. 1. కనురుకొను; 2. మీదికి వచ్చు.

కఱవాడు[1] రూ. కఱవడి[1]. వి. సిగబంతి.

కఱవాడు[2] రూ. కరవాడు, కరవాడు, కఱవడి[2]. వి. వరగుచేప.

కఱవు[1] రూ. కరవు, కరువు[3]. వి. నాటకం, క్షామం, లేమి. భార. సభా. 1.271, భార. శాంతి. 4.72; విణ. అలభ్యమైన. భార. విరా. 4.20.

త. *కురువ్వు*-. కరువు; గోం. *కరు*, *కర్*, *కరు*, *కర*; కువి. *కర్వ్వ*; కొలా. *కరు*. ఆకలి; నా. *కరు*.

<మూ.ద్రా. *కర-.

కఱవడు అ.క్రి. కొరతపడు, తక్కువగు, లోటగు. వేంక. పంచ. 5.58 <కఱవు1 + పడు. **కఱవగు** యా. కరవగు. అ.క్రి. లేకపోవు, అరుదగు. రుక్మా. 1.136. **కఱవుపకు తోడు అవవంట కలిగినట్లు** అవ్య. బాధలో మరింత బాధ కలిగినట్లు. వ్య. కరువు మూలంగా కడుపు మండుతుంటే ఆవాలు పండితే వాటిని కాచి తాగితే మరింత మంట ఎక్కువైనట్లు. **కఱవుపడినట్లు** అవ్య. దొరికిందే చాలని ఎగ

బడినట్లు. శక. 2.344. కళవుపచ్చు అ.క్రి. కొరతకలుగు, లోటు ఏర్పడు. కళవుసేయు (-చేయు) స.క్రి. లోటుచేయు. కళవోకాలమోఅని అవ్య. దొరికిందే తడవుగా అనుభవించ డానికి ఎగబడి.

కళవు[2] వి. పూరిళ్ళు నేసేటప్పు డేర్పరచుకొనే మితం. అచ్చ. రా. బాల. 47.

కళవోకాలమోఅని చూ. కళవు[1].

కళి[1] రూ. కరి[2]. క్రి, క్రె, కళియ, కళె, కట్టి, కట్టియ, కట్టె. విశ. నల్లని. యయా. 1.79 ; వి. 1. కార్ష్యం, నల్లదనం, ఆం.భా. 1.108, ప్రబంధ. 62 ; 2. పశుయోని ; 3. ఆడు గురి.

క. కఱ, కళ. నల్లదనం ; కొడ. కరవి. నల్లదనం ; కరతె. నల్లని ; కరె. మచ్చ ; తు. కప్పు. నల్లదనం ; త. కఱుప్పు. నల్లదనం, చీకటి. మ. కఱ. నల్లదనం, మచ్చ, మరక, తుప్పు ; కఱు. నల్లని ; కఱుప్పు. నల్లదనం ; కొ. కర్. మురికి, మరక ; కొం. కార్ప్. నల్లదనం.

సం. కాల-. నల్లని, నలుపు.

పో.చూ. సం. కర్పరీ-. కాటుక.

కళిగొను[1] (-కొను) అ.క్రి. నల్లగాఅగు. స.క్రి. మాడి పోయేట్లు చేసుకొను, అంటుకొను. సిం.ద్వా. 2.30. కళి చిలుకు వి. బాణవిశేషం. కళిచీర్లు రూ.చూ. కళిచేడలు. వి.బ.వ. ఒకదినును తినుబండారం. కళిచేడియ వి. కాళి, పార్వతి. వ్యు. నల్లనిస్త్రీ. కళిజాల రూ.చూ. కట్టిజాల. వి. తెలుపుమీది నలుపు. కళిజేజే వి. 1. విష్ణువు; 2. కృష్ణుడు; 3. రాముడు (వ్యు.) నల్లనివేల్పు. కళిజేజేయన్న (-అన్న) వి. ఇంద్రుడు. బలరాముడు, వెన్నుని అన్న. ఆం.భా. 1.46. కళిపక్కము వి. కృష్ణపక్షం. కళిపాము వి. నల్లనిత్రాచు, కృష్ణసర్పం. కళిమడుగు వి. నల్లనిమడుగు, లోతైనమడుగు. కళిమానికము వి. ఇంద్రనీలమణి, నీలం. యయా. 4.120, నీలా. 2.48. కళిమెడదొర వి. శివుడు, నీలకంఠుడు. అచ్చ. రా. బాల. 1.70. కళిమేనిదొర వి. నల్లనయ్య, విష్ణువు. కళియావు(-ఆవు) వి. నల్లనిఆవు, కపిలధేనువు. ప్రభు. 5.151 పు. 3 పం. కళిరతనము వి. నల్లని రత్నం, నీల మణి. కళివంకబొమలు వి.బ.వ. నల్లగా, వంకరగా ఉన్న కనుబొమలు. కు.సం. 368. కళివన్నెవేలుపు రూ. కళివన్నె వేల్పు. వి. విష్ణువు. సమీర. 7.79. కళివన్నెవేల్పు రూ.చూ. కళివన్నెవేలుపు. వి. విష్ణువు. కళివలువప్రోడ వి. బలరాముడు. వ్యు. నల్లనిబట్టకట్టేవాడు. కళివేపాకు రూ.చూ. కరివేపాకు. వి. కలియామాకు, కృష్ణనింబం. (Murraya koringii). కళివేము వి. కలియామాకు, కర్వేపచెట్టు, కృష్ణనింబం. భార. అను. 3.189, కాశీ. 7.185, ఆం.భా. 2.50 (Murraya koringii). కళివేలుపు రూ. కళి వేల్పు. వి. 1. కృష్ణుడు. నీలా. 1.66 ; 2. విష్ణువు ; 3. రాముడు. కళివేల్పు రూ.చూ. కళివేలుపు. వి. 1. విష్ణువు ; 2. రాముడు ; 3. కృష్ణుడు. కళివేల్పుకొడుకు వి. విష్ణువు కుమారుడు, మన్మథుడు. కళివేల్పుడాకన్ను వి. విష్ణువుయొక్క ఎడమకన్ను, చంద్రుడు. కళివేల్పువిల్లాలు వి. లక్ష్మి, విష్ణుపత్ని. కళివేల్పురిక్క విష్ణుదేవతాకమైన నక్షత్రం, శ్రవణానక్షత్రం. కళివేల్పురాయి వి. రప్పురాయి. నీలమణి. కళివేల్పుహజ్జ వి. 1. విష్ణుపదం ; ఆకాశం. అచ్చ. రా. అయోధ్యా. 13 ; 2. విష్ణుదేవుని పాదం. కళి పామిపైదొరు వి. బలరాముడు.

కళి[2] రూ.చూ. కట్టు[1]. వి. 1. నాగటిదుంపకు అమర్చే ఇనప బద్దె, కృషకం ; 2. మెడ, డాగు ; 3. గట్టు.

కళితి వి. గట్టు. సీమానిర్ణయం. కళినేల రూ.చూ. కట్టినేల. వి. ముప్పైరెండు కుంటల పొలం. కళిమొన రూ.చూ. కట్టిమొన. వి. క్రు యొక్క మొన. కళిమొల రూ.చూ. కట్టిమొల. వి. అర్షకు తగిలించే నాగవానం.

కళియ రూ.చూ. కళి[1]. వి. నల్లని. భార.అను. 3.189, వి. కార్ష్యం, నల్లదనం. ఆం.భా. 1.108.

కళియకంటి వి. నల్లని కళ్ళుగలది.

కళు[1] వి. 1. వాడిమి ; 2. వేడిమి ; 3. ఒరపు.

కళు[2] రూ.చూ. కట్టు[1]. వి. నాగలిదుంపకు అమర్చే ఇనప బద్దె.

కళుకు[1] వి. నరకడం మొదలైన వాటిలో అయ్యే ధ్వనికి అను కరణం. దశా. 2.369.

కళుకు[2] రూ.చూ. కఱకు. విశ. కఠినమైన క్రూరమైన, పరుషమైన, బిరుసైన, ముదుగు ; వి. 1. ఛీరం ; 2. వేడిమి ; 3. వాడిమి.

కళుకెత్తు అ.క్రి. 1. వాడియగు ; 2. గరుకగు ; 3. పులకరించు.

కళుకుట్లు రూ.చూ. కఱకుట్లు. వి. కాల్చిపక్వం చేయడానికి ఇనపకాడకు గుచ్చిన మాంసంముక్క, శూలానికి గుచ్చిన మాంస ఖండం. కాశ. 3.88.

కళుకెత్తు చూ. కఱకు[2].

కళుక్కు రూ. కఱుక్కు. వి. నరుకుడుచప్పుడు, పళ్ళకొరకడం లోని ధ్వన్యనుకరణం. దశా. 2.369.

కళుగోల (- కోల) వి. పశువులకు వాత వేయడానికి ఉపయో గించే ఇనపకమ్మి, గొడుపు.

కళుచు రూ.చూ. కఱచు[1]. స.క్రి. కాటువేయు.

కళుదు వి. నేర్పు, ప్రౌఢతనం. హరి.ఉ. 10. 242.

త. కఱ్ఱు. విజ్ఞానం, పాండిత్యం, పవిత్రత ; కువి. జాపిత్ -. (- హ్) ; నేర్చుకొను.

కళుదులపూవ వి. నేర్పరి. కళా. 6.183. కళుదులాడు వి. కృషి, నేర్పరి, వెరవరి. హరి.ఉ. 7.80.

కళె రూ.చూ. కళి[1]. విశ. నల్లని.

కళెవాక వి. నల్లనిప్రవాహం, యమునానది.

కళ్ల రూ. కఱత[2]. వి. ఒడ్డు, తీరం. ద.హిం.శా.సం. 4. శా.సం. 989. క్రీ.శ. 1163.

కళ్యముదులనవర్గములు వి.బ.వ. కర్యముదుకు కావలిసిన రస వర్గాలు, కూరవండటానికి కావలసిన ఉప్పు, మిరియం. మొదలైన పదార్థాలు. ద.హిం.శా.సం. 5. శా.సం. 188. క్రీ.శ. 1316.

కళ్లు[1] రూ.చూ. కఱు[1]. వి. 1. కళంకం, మచ్చ, మరక, డాగు. కు.సం. 8.116 ; 2. అపకీర్తి, దూరు. సారంగ. 3.220, విశ. నల్లని. హరి.పూ. 5.252, రాజలి. 2.55.

కఱ్ఱ[2] రూ. క్ర్ర, కఱ[2]. వి. 1. గంటి, వరి మొ. వాటి దుబ్బు, సస్యగుచ్ఛం. ఆము. 4.118 ; 2. చార, రేఖ. శుక. 2.486. 488 ; 3. కొయ్య ; 4. దండం, వల్ల, పుడక ; 5. చార.

త. కఱల్. వంటచెరకు, ఇంధనం.

కఱ్ఱకుట్లు రూ.చూ. కఱకుట్లు. వి.బ.వ. కాల్చిపక్వం చేయడానికి ఇనప కాడకు గుచ్చిన మాంసం ముక్కలు. శూలానికి గుచ్చిన మాంసం ముక్కలు. **కఱ్ఱజవ్వాజి** రూ.చూ. కఱ్ఱజవ్వాది. వి. ఒక పరిమళ ద్రవ్యం. **కఱ్ఱజవ్వాది** రూ. కఱ్ఱజవ్వాజి. వి. క్ర్రరకు అంటుకొని ఉండే జవ్వాది, మేలైన సంకుమదం, పరిమళ ద్రవ్యం. వసు. 2.11. **కఱ్ఱంటింత** వి. ఒక రకం చెట్టు. (Desmodium Pulchellum). **కఱ్ఱతేనె** వి. ఒక విధమైన తేనె. ప్రబంధ. 112. **కఱ్ఱనూనె** రూ. కఱ్ఱనూనె. వి. క్ర్ర నుంచి తీసిన నూనె. **కఱ్ఱపనివాడు** వి. వంట కట్టెలు తెచ్చేవాడు. **కఱ్ఱపుట్ట** వి. చిలికిన కొయ్య మీద లేచే పుట్టగొడుగు. **కఱ్ఱపెండలము** రూ. క్ర్రపెండలము. వి. దుంపజాతికి చెందిన పెండలం, మొక్కలా పెరిగే పెండలం (Manihot utilissima). **కఱ్ఱపెత్తనము** వి. 1. క్ర్ర చేతిలో ధరించి చెలాయించే అధికారం, తాను పనిచేయక, ఇతరుల చేత చేయించే పెత్తనం ; 2. అధికారం చెలాయించడం. **కఱ్ఱమడ** వి. తవ్వడానికి ఉపయోగించే పనిముట్టు, తవ్వ గోల, గుద్దలి. నార.పంచ. 1.240. **కఱ్ఱవడల** వి. బండి మురుడుడు తీగ (Calycopteris Floribunda). **కఱ్ఱవేడు** వి. బండి మురుడుడు తీగ (Calycopteris Floribunda). **కఱ్ఱసిరల్లి** రూ. కఱ్ఱసిర్లి. వి. తెల్ల తీగ (Delbergia rubiginosa). **కఱ్ఱసిర్లి** రూ.చూ. కఱ్ఱసిరల్లి. వి. తెల్ల తీగ (Delbergia rubiginosa). **కఱ్ఱులవ** వి. అడవి కందిమొక్క (Rhynchoria Suaveorens). <కఱ్ఱ[2]+ఉలవ.

కఱ్ఱాట్ రూ.చూ. కేరట్. వి. పచ్చముల్లంగి.

కఱ్ఱి రూ చూ. కఱి[1]. వి. 1. అర్జునుడు. భార.ఆది. 5.244. ఆది. 8.128, ఉద్యో. 3.117 ; 2. నల్లని. విజ. నల్లని. హరి.పూ. 9.45. కాశీ. 1.2.

కఱ్ఱిఅముదు వి. వండిందిగాని, పచ్చిదిగాని కూర. **కఱ్ఱిజాల** రూ. క్ర్రిజాల, కఱిజాల, కఱ్ఱెజాల. వి. నలుపు మీది తెలుపు. **కఱ్ఱివెచ్చలి** వి. అర్జునుని చెలికాడు, కృష్ణుడు. **కఱ్ఱివేల** రూ. కఱినేల. వి. ముప్ఫైరెండు కుంటలపొలం. **కఱ్ఱివేస్తి** వి. అర్జునుని చెలికాడు, కృష్ణుడు. ప్రబంధ. 216. ఆం.నా.నం.దేప. 1.7. **కఱ్ఱిబట్ట** వి. నలుపు మీద ఉన్న తెల్లమచ్చ. **కఱ్ఱెబొల్లి** వి. శరీరం మీద నలుపుగా ఉండి ముఖం మాత్రం తెల్లబడే చర్మరోగ విశేషం. **కఱ్ఱిమొన** రూ. కఱిమొన. వి. కఱ్ఱుయొక్క మొన. **కఱ్ఱిమొల** రూ. క్ర్రు మొల. కఱిమొల, కఱ్ఱుమొల. వి. అడ్డకు తగిలించే నాగ వాసం. **కఱ్ఱినంగాతి** వి. అర్జునుని మిత్రుడు, కృష్ణుడు.

కఱ్ఱియ రూ.చూ. కఱి[1]. వి. నలుపు.

కఱ్ఱివయంపాకు రూ.చూ. కరివేపాకు. వి. సువాసన గల ఒక రకం ఆకు (Murraya Koringii).

కఱ్ఱు[1] రూ. క్ర్రు, కఱి[2], కఱు[2]. వి. 1. నాగలిదుంపకు అమర్చే ఇనపబద్దె, కృషకం ; 2. మెడ, డాగు ; 3. గట్టు.

క. కొఱు. త. కఱు. నాగటిదుంప.

కఱ్ఱుకుట్టులు రూ.చూ. కఱకుట్లు. వి.బ.వ. కాల్చిపక్వం చేయడానికి ఇనవకాడకు గుచ్చిన మాంసం ముక్కలు, శూలానికి గుచ్చిన మాంసంఖండాలు. **కఱ్ఱుకుట్లు** రూ.చూ. కఱకుట్లు. వి.బ.వ. శూలానికి గుచ్చిన మాంసంఖండాలు. **కఱ్ఱుగుద్దలి** రూ. క్ర్రుగుద్దలి. వి. చిన్న తవుగోల, తొలిక. కళా. 4.78. **కఱ్ఱుజోడు** రూ. క్ర్రుజోడు. వి. అరకకు కట్టే పగ్గం, ఏరగట్టు. **కఱ్ఱుతంగోల** రూ. క్ర్రుతంగోల. వి. అలుగు పొడుగ్గా ఉండే తవ్వగోల. **కఱ్ఱుమొల** రూ.చూ. కఱ్ఱిమొల. వి. గొర్రుచెక్కకు బిగించే ఇనపగొండి.

కఱ్ఱు[2] వి. 1. తలుపు తీసినప్పుడు కలిగేధ్వనికి అనుకరణం. పండి. చ. 1.44 ; 2. రాకి అడుపుకు అనుకరణం. శుక. 2.228 ; 3. దగ్గుకు ధ్వన్యనుకరణం. శుక. 3.30.

కఱ్ఱులవ చూ. కఱ్ఱ[2].

కఱ్ఱువట్టు (- పట్టు) చూ. కఱ్ఱి. అ.క్రి. కళంకితమగు.

కఱ్ఱె రూ.చూ. కఱి[1]. విజ. నల్లని. ఆము. 6.19. వి. నలుపు.

కఱ్ఱెజాల రూ.చూ. కఱ్ఱిజాల వి. నలుపుమీది తెలుపు.

కల[1] వి. 1. స్వప్నం. భార. విరా. 1.10 ; 2. మూర్ఛ, సగం చావు.

క. కనసు, కనస. కల ; కొడ. కెనచి ; తు. కన. కల ; త. కన్నా, కన్నవు. కల, నిద్ర. కనైవ్(కనవి -). కలగను ; మ. కినావు. కల ; కో. కన్బ్న. తొద. కొనాఫ్. గోం. కంచ్ కానా. కలగను, నిద్రలో కేకవేయు ; కుఇ. కడింజ, కల ; పర్జి. కెలయ్, కలగను, కెలయ్ కుడ్ క. నా. కల. కురు. ఖంథ్ నా. నిద్రించు ; మాల్తో. క్వన్దె. క్వన్ క్వె. నిద్ర.

కలగన్నయట్టులు(-అట్టులు) అవ్య. అస్పష్టమైనట్లు. శుక. 1.544. **కలలోనికామ్బ** వి. అసంభవం. హరి.ఉ. 7.174. **కలలోనివార్త** వి. అసంభవం. పాండు. 4.238. **కలలోమాట** వి. కల్ల. అపురూపం.

కల[2] విజ. ఉన్న. భార. ఆది. 1.48, కు.సం. 1.78. అవ్య. 1. భవిష్యదర్థకం. భార. సభా. 1.238 ; 2. సమర్థతను తెలిపేప్రత్యయం. భార.అరణ్య. 1.235. భార.భీష్మ. 2.11 ; 3. విధ్యర్థకం (వలసిన అనే అర్థాన్ని తెలుపుతుంది). భార. అరణ్య. 1.235 ; 4. ఉద్రేకాన్ని తెలుపుతుంది. హరి.పూ. 1.191 ; 5. అర్హతను తెలుపుతుంది. విజయ. 2.164.

కలకాలము వి. ఎల్లకాలం. భాగ. 10. పూ. 1129. **కలతెఱఁగు** వి. యథార్థస్థితి. భార. ఆది. 7.254. **కలదెలిసికొను** స. క్రి. ఒకవ్యవహారం కొంతసాగింతర్వాత నిజం తెలుసుకొను. **కలపాటి** విజ. ఉన్నదానితో, కలిగినపదార్థంతో. రాజ. చ. 3.10. **కలయంత**(అంత) అవ్య. కలంత, ఉన్నంత. **కలయిండ్లు**(ఇండ్లు) వి.బ.వ. ధనంగలఇళ్ళు. కవిక. 4.90. **కలరు**[1] రూ. చూ. కలవారు[1]. వి.బ.వ. కలిగిన వారు, ధనికులు, కలిమికలవారు. <కల[2]+వారు. **కలరూపు** వి. యథార్థం, సత్యం. భార. ఆది. 7.235,

(భూతార్థంలో)కల స్థితి. కలవాడు రూ. కలఁడు. వి. 1. అయినవాడు, ఆప్తుడు. భార. ఉద్యో. 2.165 ; 2. శక్తుడు, సమర్థుడు. భార. ఉద్యో. 3.20 ; 3. ధనికుడు. భాగ. 10 పూ. 396 ; 4. కుబేరుడు. కలవారు[1] రూ. కలరు[1]. కల్వారు[2] వి.బ.వ. కలిమికల్గిన వారు. కలఁడు రూ.చూ. కలవాఁడు. వి. ధనికుడు. కల్వారు[2]. రూ.చూ. కలవాడు. వి.బ.వ. కలిమికలవారు, ధనవంతులు.

కలం[1] వి. కలంకారీ అద్దకానికి వాడే వెదురుముక్క.

కలం[2] రూ.చూ. కలము[2]. వి. ధాన్యంకొలత, 12 తూములు.

కలం[3] రూ.చూ. కలబం. వి. రంగు మొదలైనవి నూరేకల్వం.

కలం[4] రూ.కల్మ[1], కల్మే. వి. ఆరటి, నారింజ మొ. వాటిఅంటు. కొమ్మకు కట్టేఅంటు.

హిం. ఖలమ్. అంటు.

<హిం. కలమ్.

కలంతోచ వి. కాలుతున్నబట్టీపొయ్యిలోని ఊకలాగడానికి వాడే కర్ర.

కలక[1] వి. 1. చేపలు అప్పుడప్పుడు పైకెగిరిపడటం ; 2. ఎప్పుడైన అప్పుడప్పుడువచ్చి మొహంచూపించి పరోక్షంగా సంగతులు తెల్సికొని వెళ్ళటం, 3. వరదైవచ్చిన నీరు పాత నీటితో కలియటం.

కలకవేయు అ.క్రి. నీటిపైకిఎగిరిపడు.

కలక[2] చూ. కలగర. వి. నారుమడికి పెట్టేమొదటితడి.

కలకచాలు వి. చివరిసారి దున్నినచాలు.

కలకటరు రూ.చూ. కలక్టరు. వి. 1. జిల్లాఅధికారి ; 2. మామిడి పళ్ళలో ఒకరకం.

కలకటేరు రూ.చూ. కలక్టరు. వి. 1. కలక్టరు, జిల్లాప్రధానాధికారి ; 2. మామిడిలో ఒకరకం.

కలకండ రూ.చూ. కల్కండము. వి. 1. శర్కరాభేదం, కండచక్కెర, పటికబెల్లం ; 2. నగుబోతు

కలకండము రూ.చూ. కల్కండము. వి. చక్కెర, పటికబెల్లం.

కలకత్తాఅంచు వి. 1. సాదాఅంచునేసిన తరవాత ఒక కొలికి దారం తెలుపుది, ఒకకొలికి దారంరంగు పెట్టినేసిన అంచు ; 2. చిగురంచు వెడల్పుగానేసి రేండేసి కొలుకుల తెలుపు, రంగు దారాలు రెండు సార్లు తిరిగేట్టు నేసినఅంచు.

కలకత్తాకమ్మి వి. మూడుగీరలుపెట్టి, పట్టెలు పట్టెలుగా నేసిన కమ్మి.

కలకము వి. ఉపరసంవంటి అనుపానవిశేషం.

కలకల అవ్య. 1. నవ్వేటప్పుడు వచ్చేధ్వనికి అనుకరణం. కు.సం. 5.119, భార. ఉద్యో. 3.51 ; 2. పక్షులుకూసేటప్పుడు వచ్చేధ్వనికి అనుకరణం. భాగ. 9.ఉ. 1002 ; 3. పలకడంలో అయ్యేధ్వనికి అనుకరణం, సిం.ద్వా. 2.17 ; 4. నొప్పికలగటంలో అయ్యేధ్వనికి అనుకరణం, అని. 2.79.

క. కలకల, కలకప్, కళకళ్. గలగల, గందరగోళంలో అయ్యేధ్వని; జనంగుంపుగా కూడిమాట్లాడేటప్పుడు వచ్చేధ్వని. కళకళ్. పక్షులకూత ; తు. కళకళ్. గందరగోళంలో అయ్యేధ్వని. గలగల. కంకణాలధ్వని. కళకళ్, కళపళ్. కొబ్బరికాయ కదిలించినప్పుడు లోపలినీళ్ల వల్ల కలిగేధ్వని ; త. కలకలకు. పక్షులు చేసే ధ్వని, జనం గుంపుగా చేరి మాట్లాడేటప్పుడు వచ్చే శబ్దం, కళకళ గలగలశబ్దంచేయు ; మ. కళకళ. గందరగోళంధ్వని ; కో. గలగలిన్. (ఐడ్-). చెట్టుకదలిక ; మాల్తో. క్వల్, క్వల్గ్తి. నీళ్లనుకెలుకు.

పో. చూ. సం. కల. తప్పుడు ఉచ్చారణ, నీచస్వరం, మృదుస్వరం, కలకల, గందరగోళంధ్వని.

కలకలలాడు అ. క్రి. వికాసాన్ని పొందినదగు, కలకలము వి. 1. సద్దు, సందడి, జనసమ్మర్దం, బసవ. 2.26 ; 2. వీణా ధ్వని ; 3. ధూపగుగ్గిలం.

కలకు వి. కళ్ళెం, లగాం, వాగె.

కలకుమత్తడిసుర. వి. నల్లటి పొలుసులున్న ఒకరకం చేప.

కలకేతవిద్య వి. ఇంద్రజాలవిద్య.

కలకొను రూ.చూ. కలగొను[1]. అ.క్రి. వ్యాకులపడు క్షోభించు.

కలకోటిగింజలు వి.బ.వ. ఉలవలు.

కలక్టరు రూ. కలకటరు, కలకటేరు, కలెక్టరు, కల్కటరు, కల్కటేరు. వి. 1. కలక్టరు, జిల్లాప్రధానాధికారి ; 2. మామిడిపళ్లలో ఒకరకం, చిత్తూరుమామిడి.

ఇం. collector. పోగుచేసేవాడు, ఒక ఉద్యోగి.

<ఇం. collector.

కలగంప వి. కలగూరగంప, అనేకవస్తువులున్నగంప. విశ. అనేకం, పెక్కు.

కలగంపకదుపు వి. సంతాన సమృద్ధికలది. భాగ. 10.258. కలగంపవలపు వి. అమ్మ చూపేవలపు, విలువలేనిప్రేమ. కాళ్ళ. సం. 3.620.

కలగర[1]. రూ. కలగలి, గలగర. వి. గుంటగలగర. ఆం.భా. 2.69.

కలగర[2] వి. నారు మడికిపెట్టే మొదటి తడి.

కలగలపు రూ. కలగలుపు, కలగల్పు. వి. 1. కలుపుగోలుతనం. పాండు. 3.62 ; 2. కొన్ని కూరలు కలిపివండిన కలగూర. పాండు 4.184.

కలగలపుచేయు స.క్రి. కలుపు, కూర్చు. రాధికా. 3.45.

కలగలపునెయ్యి రూ. కలగలుపు నెయ్యి. వి. నూనె మొదలైనవి కలపటంవల్ల స్వచ్ఛంకాని నెయ్యి.

కలగలి రూ.చూ. కలగర[1]. వి. 1. గుంటకలగర ; 2. నారుమడికిపెట్టే మొదటితడుపు.

కలగలుపు రూ.చూ. కలగలపు. స.క్రి. అన్నికలిపివేయు. వి. 1. కలుపుగోలుతనం ; 2. కలుపుగోలుమనిషి ; 3. కలగూర.

కలగలుపుచేయు స.క్రి. కలుపు. రాధికా. 3.45. కలగలుపునెయ్యి రూ.చూ. కలగలపునెయ్యి. వి. నూనె మొదలైనవి కలపటంవల్ల స్వచ్ఛంకాని నెయ్యి.

కలగల్పు రూ.చూ. కలగలపు. వి. 1. కలుపుగోలుతనం. పాండు. 3.62 ; 2. కొన్నికూరగాయలుకలిపి వండినకూర కలగూర. పాండు. 4.184 ; 3. కలిసిమెలిసిపోవడం ; 4. కల్తీపదార్థం ; 5. కలయిక, కూటమి ; విశ. మిశ్రితమైన మంచిచెడ్డలు కలసిన.

కలగాని వి. మత్స్యవిశేషం.
కలగామగు వి. చిత్రవధ.
కలగాపులగము వి. 1. కలగలుపు ; 2. గందరగోళం.
కలగాల్చు (-కాల్చు) వి. అములోపలికుండలు హెచ్చుతగ్గులు లేకుండా సమంగా కాలినస్థితి.
కలగుందగు చూ. కలగుండు.
కలగుండిడు చూ. కలగుండు[1].
కలగుండు రూ. కలగుఁడు. చూ. కలఁగు. వి. 1. కలత, క్షోభం ; 2. కలుషం, పాపం.

కలగుండగు అ.క్రి. క్షోభపడు, కలతనొందు. వసు. 2.142. <కలగుండు + అగు. కలగుండిడు స.క్రి. క్షోభపెట్టు, కలచు. భాస్క.రా. సుందర. 5.115. <కలగుండు + ఇడు. కలగుండుకొను రూ.చూ. కలగుండుగొను. అ.క్రి. కలతనొందు. కలగుండుగొను (-కొను) రూ. కలగుండుకొను. అ.క్రి. క్షోభపడు, కలతనొందు. భార.ద్రోణ. 1.293. కలగుండుచేయు అ.క్రి. క్షోభపెట్టు, కలచు, చెన్న.బసవ. 2.77. కలగుండువడు రూ.చూ. కలగుండుపడు. అ.క్రి. 1. కలగు, క్షోభపడు; 2. చెల్లాచెదరగు. కలగుండువఱుచు స.క్రి. కలచు, కలగుండుచేయు. రాజ.వి. 3.65. కలగుండుపెట్టు రూ.చూ. కలగుండుపెట్టు. అ.క్రి. క్షోభపెట్టు, కలచు. కలగుండువడు (-వడు) రూ. కలగుండుపడు. అ.క్రి. 1. కలగు, క్షోభపడు. భార.భీష్మ. 2.207 ; 2. చెల్లాచెదరగు. కలగుండువెట్టు (-పెట్టు) రూ.చూ. కలగుండుపెట్టు. స.క్రి. క్షోభపెట్టు, కలచు. భార.భీష్మ. 3.64. కలగుండుసేయు(-చేయు) స.క్రి. క్షోభపెట్టు, కలచు. భార.భీష్మ. 3.64.

కలగుండు[2] వి. గండశైలం, కొండనుండి జారిపడ్డపెద్దరాయి. రామా. 5.312.
కలగుఁడు రూ.చూ. కలగుండు[1]. వి. 1. కలత ; 2. కలుషం, పాపం.
కలగుమ్మటము వి. అన్నిటినీ ఒక్కటిగా కలిపివేయటం.
కలగుమ్ము స.క్రి. అడుసు బాగా కలిసేటట్లు కాళ్ళతోతొక్కు.
కలగూటులు వి.బ.వ. విధిసేవకులు. విక్ర. 5.10.
కలగూర(-కూర) రూ.చూ. కల్లెగూర. వి. 1. కూరాకు, తోటకూర మొ. శుక. 2.363 ; 2. కలిసిఉన్న పలురకాల ఆకుకూర, మిశ్రితనానావిధపత్రశాకం ; 3. పెక్కు దినుసులు కలిసిన కూర.

కలగూరగంప వి. 1. విషయసాంకర్యం. బహుళా. 1.110 ; 2. రకరకాల కూరలు కలిపినగంప ; 3. అనేక విషయాలుగల గ్రంథభాగం. కలగూరగంపచేయు స.క్రి. సంకరంచేయు. బహుళా. 1.110.

కలగొనవ్ చూ. కలగొను[2].
కలగొనఁబాఱు చూ. కలగొను[1].
కలగొను[1] రూ. కలకొను. చూ. కలఁగు. అ.క్రి. క్షోభించు, వ్యాకులపడు. భార. విరా. 4.169.

<కలఁక + కొను.

కలగొనఁబాఱు అ.క్రి. కలతనొందు, కలగొను. భార. శల్య. 2.19. <కలగొను[1] + -అ[7] + పాఱు.

కలగొను[2] అ.క్రి. వ్యాపించు, కమ్ము. కు.సం. 10.7. స.క్రి. కూడు, కలియు. మార్క. 5.7. <కలవు + కొను.

కలగొనవ్ క్రి. విఙ.్రదు. 1. అంతట, నల్దెసలకు ; కు.సం. 9.117 ; భార.శాంతి. 5.472 ; 2. బాగుగా, చక్కగా. పద్మ. 11.50.

కలగొను[3] అ.క్రి. 1. బయటకువచ్చు, వెలువడు. భార.శాంతి. 5.472 ; 2. సామీప్యంలోఉండు. పద్మ. 10.30.
కలగొరు వి. తెలుపెరుపుపచ్చ రంగులపువ్వుపూసేపెద్దచెట్టు, తగడచెట్టు. (Streospermum Snaveolers) (Stereospermum Chelonoides)
కలంక రూ.చూ. కలఁక. వి. 1. కళంకం, గుర్తు ; 2. దోషం ; 3. కలత ; 4. పాపం ; 5. కామవికారం ; 6. జంకు ; విఙ. కలుషితమైన.

కలంకనీరు వి. కలుషోదకం, మురికినీరు. కలంకలు దేర్చు (-తేర్చు). స.క్రి. కలతలు పోగొట్టు. పారి. 2.52.

కలంకారి రూ.చూ. కలంకారీ. వి. కలంతోచేసే అద్దకపుపని. మృత్యు. 2.5.
కలంకారీ రూ. కలంకారి. వి. రాతపనివస్త్రం, అద్దకపువస్త్రం. హంస. 5.360.

హిం. *కలంకార్*. కలంతో అందంగా బొమ్మలు, పటాలు గీయడం ; ఉ. *కలంకార్*. కలంతో పనిచేసే వ్యక్తి, లేఖకుడు ; *కలంకారీ*. రంగువేయడం, నగిషీ ; పార. *కలంకార్*. కలంతోపనిచేసే వ్యక్తి ; *కలంకారీ*. చిత్రలేఖనం, పనితనం.

<ఉ. కలంకారీ.

కలంకు రూ.చూ. కలఁక. వి. 1. భయం, జంకు ; 2. క్షోభం, 3. కామవికారం ; 4. నింద ; 5. పాపం ; 6. కాలుష్యం.
కలఁక రూ. కలంక, కలంకు, కలఁకు[2], కళంకు, చూ. కలఁగు. వి. 1. భయం, జంకు, వెనుదీయటం. భార.విరా. 2.70 ; 2. వ్యాకులత, క్షోభ. భార. ద్రోణ. 2.217 ; 3. కామవికారం, వలపు. రాఘవ. 3.23 ; 4. కలంకం, దూరు, నింద. బిల్హ. 1.37 ; 5. పాపం. శశా. 3.76 ; 6. ఆవిలత, కాలుష్యం, బురద. వాశిష్ఠ. 3.32 ; 7. నేత్రరోగవిశేషం.

క. *కలంక్*, *కలంకు*, *కళంకు*. ఉద్రేకం, భయంకరత్వం, మచ్చ, మలినం, గుర్తు, నింద, తప్పు ; తు. *కలంకు*, *కళంకు*. మురికి ; త. *కలక్కమ్*, *కలక్కు*. విచారం, దుఃఖం ; *కలంకల్*. మురికి ; మ. *కలక్కమ్*. మురికి, కలవరం.

కలఁకజలము వి. కలిగిననీరు, మురికినీరు, ఆము. 6.8. కలఁకదేఱు(-తేఱు) అ.క్రి. ప్రసన్నతనొందు, అన్యాకులమగు. కు.సం. 6.115. భార. విరా. 1.55. కలఁకనీరు వి. కలిగిననీరు, మురికినీరు. రాఘవ. 3.126. కలఁకపడు అ.క్రి. కలగు, క్షోభించు. కలఁకపాటు వి. కలతపొందటం, వ్యాకులత, క్షోభc. కళా. 4.117. కలఁకపాఱు అ.క్రి. 1. కలతపడు, క్షోభించు. భాగ. 10. పూ. 44 ; 2. వెలవెలపోవు ; 3. కలుషితమగు ; 4. బెణుకు, గాయంతగిలి నొప్పిఎక్కువగు.

కలఁకు[1] చూ. కలను. వి. 1. కలుషదేశం. ఆం.భా. 3.51 ;

2. ప్రదేశం. ఆం.భా. 3.51.

'కళంకళ్' యొక్క అనుచిత విభాగంవల్ల కలఁకు[1] ఏర్ప డింది.

కలఁకు[2] రూ.చూ. కలఁక. చూ. కలగు. వి. కలుషం, కాలుష్యం. ఆము. 4.126.

కలఁకువ వి. కలక, కలత, సంక్షోభం. భార.ఆరణ్య. 2.422.

కలఁగఁద్రొక్కుకొను చూ. కలఁగు.

కలఁగవడు చూ. కలఁగు.

కలఁగపాఱు చూ. కలఁగు.

కలఁగఁబడు చూ. కలఁగు.

కలఁగఁబాఱు చూ. కలఁగు.

కలఁగించు చూ. కలఁగు.

కలఁగు అ.క్రి. 1. భీతిల్లు, భయపడు. భార. ఆది. 2.100. శృం.నై. 5.138 ; 2. చెదరు, చలించు. భార. సభా. 1.218, భార. ఉద్యో. 4.124 ; 3. ఆవిలమగు. భార. సభా. 2.23 ; 4. కలుషమగు. భార. శాంతి. 3.34. అ.క్రి. కలకరోగం కలది అగు.

క. కలంకు. కలతచెందు, చెల్లాచెదరగు, చలించు, కలతచెందించు, చలింపజేయు ; కొడ. కలంగ్. కలత చెందు ; తు. కలయని. కదిలించు ; త. కలలకు. కలత చెందు ; కలక్కు. గాభరాపెట్టు. కలక్కు, కలక్కమ్. మడ్డి, మన్ను కలసిఉండటం ; మ. కలన్ను జ. కలుషు, కలతనొందించు ; కలన్నున్, కలక్కు మ్ ; కోట. కల్ల్. కలువు, కల్క్. కలువు ; కుఇ. గ్లప్పా. కలియబెట్టు, గాబరాపెట్టు ; కుఱు. ఖలక్. నిశ్చలతనుపోగొట్టు, మురికి చేయు ; మాల్తొ. క్వల్గ్. నీళ్లను కదల్చు.

పో.చూ. సం. కలహ. తగాదా ; కొట్లాట ; కలుష. మడ్డిగాఉన్న, బురదగాఉన్న.

మూ.ద్రా. *కల్ - *కల్ - అంక్ -/ *కలక్క.

కలఁగఁద్రొక్కుకొను అ.క్రి. తొట్రు పడు. కలఁగవడు రూ.చూ. కలఁగఁబడు. అ.క్రి. చెదరు, తారుమారగు. కలఁగపాఱు రూ.చూ. కలఁగఁబాఱు. అ.క్రి. చలించు, పోవు, నశించు. కలఁగఁబడు రూ. కలఁగవడు. అ.క్రి. 1. చెదరు, తాడుమారగు. భార. భీష్మ. 2.215 ; 2. కలగు, సంక్షోభించు. భార. ద్రోణ. 4.5 ; 3. వ్యత్యస్తమగు, అపార్థం తీయబడు. భార. శాంతి. 6.527. కలఁగఁబాఱు అ.క్రి. 1. చలించు, పోవు, నశించు. భార.శాంతి. 6.202 ; 2. చెదరు. ఉ.హరి. 4.18 ; 3. కలుషమగు, ఆవిలమగు. దశా. 2.238 ; 4. వ్యాకులమగు, క్షోభపడు. చంద్రాంగ. 1.16. కలఁగించు స.క్రి. చలింపజేయు. చంద్రికా. 1.8 ; 2. ఆవిలంజేయు, కలుషం చేయు. ఉ.రా. 4.220.

కలుఁగుడు వి. కలత, క్షోభం.

కలచ వి. కలుషం, పాపం.

సం. కలుష -. మురికిమైన, మురికి, పాపం.

< సం. కలుష -.

కలజముడి వి. జటాజూటం, శివుని జటాజూటం. వేంక. ఆం. 1.5.

కలజువ్వి రూ.చూ. కలుజువ్వి. వి. కలుజువ్వి, కొండజువ్వి, కూటపర్కటి, పచ్చజువ్వి. అహల్యా. 3.29.

కలజోడాకులు వి.బ.వ. తెల్లటి పల్చని ఆకులు.

కలఁచియాడు చూ. కలఁచు.

కలఁచు చూ. కలఁగు. స.క్రి. 1. వ్యాకులపరుచు, క్షోభ పెట్టు. భార.ఆది. 4.11, భార.ఉద్యో. 4.409 ; 2. (మనోవైకల్యం) కలగజేయు, కామవశనిగా చేయు. మను. 2.68.

త. కలంకు (కలంకి). వ్యాకులపరచు, కలతచెందించు.

కలఁచియాడు (- ఆడు) స.క్రి. కలచు, క్షోభ పెట్టు. భార.విరా. 5.158.

కలది[1] రూ. కళది. వి. కందురు చెట్టు, దుంపతోసహా ఈ మొక్క అన్ని భాగాలనూ తింటారు. (Colocasia Antiquolum Grewia Pupulifolia).

కలదొక్కు రూ. కల్దొక్కు. స.క్రి. కాళ్ళతో తొక్కి అదుము, కలుపు.

కలన రూ.చూ. కలను. వి. పోరు, కయ్యం, కలను.

కలనతపసి రూ.చూ. కలనితబిసి. వి. నారదుడు. పోరోగిరపుతపసి. కలనతపసితల్లి రూ.చూ. కలనితబిసితల్లి. వి. సరస్వతి, వాణి, నారదుని తల్లి.

కలనితబిసి చూ. కలను.

కలనితబిసితల్లి చూ. కలను.

కలనినక్క చూ. కలను.

కలనిపని చూ. కలను.

కలను రూ. కలన. వి. 1. స్థానం, ప్రదేశం. భార. భీష్మ. 1.99 ; 2. యుద్ధం. భాస్క.రా. ఆరణ్య. 1.180 ; 3. కళ్ళం. మార్క. 4.102 , 4. యుద్ధరంగం.

క. కళ, కణ, కళ్ళం, యుద్ధరంగం ; కొడ. కళ. కళ్ళం ; తు. కల. చదరం, పువ్వులపుడి, హరిజనులు సమావేశమయ్యే ప్రదేశం ; కలను. యుద్ధం, కళ్ళం ; త. కళమ్, కళన్. ప్రదేశం, బయలు, కళ్ళం, యుద్ధ రంగం , మ. కళమ్. కళ్ళం, ధాన్యాన్ని ఆరబోయటానికి ఉపయోగించే చదరపు ప్రదేశం, యుద్ధరంగం ; కోట. కళ్. కళ్ళం, నాట్యం చేసే ప్రదేశం,తొద. కొల్న్. కళ్ళం ; గోం. కఢా. కళ్ళం, మండపం ; కొం. కఢన్. కళ్ళం ; కుఇ. క్లై. కళ్ళం, మండపం ; కువి. క్లైనూ, కలోమి ; పర్జి. కలి ; కొలా. కలవె. కర్మాగారం ; కళవె. కళ్ళం ; గ. కలిన్ ; కుఱు. ఖల్ల్. ప్రదేశం. వ్యవసాయా నికి పనికి వచ్చే భూమి ; ఖలి. కళ్ళం ; మాల్తొ. క్వలు కొండలమీది ప్రదేశం.

పో.చూ. సం. ఖల. కళ్ళం, ప్రదేశం, చోటు, ధాన్యపు కొట్టు.

కలనితబిసి రూ. కలనతపసి. వి. కలహప్రియుడైన ముని, నారదుడు. కలనితబిసితల్లి రూ. కలనతపసితల్లి. వి. నారదుని తల్లి, సరస్వతి. ఆం.భా. 1.42. కలనినక్క వి. పోరిలోని జంబుకంలాగ అభిభాన్ని కోరేవాడు. ఆము. 4.237. కలనిపని వి. యుద్ధ కార్యం, పోరాటం. కలనుచెప్పు రూ. కలనుసెప్పు. స.క్రి. యుద్ధాన్ని ప్రకటించు, ఉభయ

పక్షాల వారు యుద్ధం చేయటానికి ఒప్పందం చేసుకొను. దశకు. 2.10. కలను(జావరులతెమ్ము వి. సూర్యుడు. వ్య. యుద్ధంలో చచ్చిపోయిన వారి మార్గం. కలనుదిండితవని (-తిండితవని) వి. కలహాశనుడు, కలహముని, నారదుడు. అచ్చ.రా. బాల. 1.27. కలనువొడుచు (పొడుచు) అ.క్రి. కయ్యం పొడుచు, కలియు. కలనుసెప్పు (-చెప్పు) రూ.చూ. కలనుచెప్పు. స.క్రి. యుద్ధానికి సిద్ధంగా ఉండమని చెప్పు, హెచ్చరించు. కలవెత్తు స.క్రి. 1. కలియపెట్టు; 2. గుది గుచ్చు.

కలవెత్తు చూ. కలను.

కలవేత చూ. కలయు. రూ. కలినేత, కల్నేత. వి. 1. నిలువుకు ఒక రంగు, అడ్డానికి మరొక రంగుగల నూలుపెట్టి నేసిన గట్టి నేత ; 2. రంగుదారపు కండెలు బిగించిన నాడెలు మార్చు కొంటూ నేసిన నేత ; 3. నేతలో పోగులు కలసిపోయేట్టు చిక్కగా నేసిన నేత ; 4. అని తొక్కి, పలకకొట్టి నెయ్యటం.

కలవేతచీర రూ. కల్నేతసీర. వి. నిలువుపోగులు ఒక రంగువి, పేక పోగులు మరో రంగువి పెట్టి నేసిన రెండు రంగుల చీర.

కలవేయు చూ.కలయు. రూ. కల్నేయు. స.క్రి. రెండు రంగుల పోగులు కలిపి నేయు.

కలంత[1] రూ. కలఁత. వి. 1. క్షోభం ; 2. పాపం ; 3. కామ వికారం ; 4. జంకు.

కలంత[2] వి. గళంతిక, పాత్రం, చిన్న కుండ, గరగ.

కలంతాజా చూ. కలము[3].

కలందాను వి. కలాలు ఉంచుకొనే పెట్టె. హంస. 2.29.

హిం.ఉ. కలందాన్. కలాలు పెట్టుకోటానికి ఉప యోగపడే స్టాండు ; పార. కలందాన్.

క. కలముగాని, కలాదాని. కలాలు పెట్టుకొనే పెట్టె. <ఉ. కలందాన్.

కలఁత రూ.చూ. కలంత[1]. చూ. కలఁగు. వి. 1. క్షోభం ; 2. పాపం ; 3. కామవికారం ; 4. జంకు.

కలఁతపడు అ.క్రి. కలగు, సంక్షోభించు. కలఁతపాటు వి. కలత.

కలప[1] వి. నాగలి. ఆం.భా. 2.231 ; 2. ఇల్లుకట్టడానికి, వంట చేసుకోడానికి ఉపయోగించే దారు సామగ్రి, కొయ్యసా మాను ; 3. అదితి ; 4. మంగలి కత్తి మొ. వాటిని పెట్టు కొనే పొదిగు పెట్టె.

క. కలపు : త. కలప్పై. నాగలి, నాగటికర్రు ; మ. కలప్పు. నాగలికి సంబంధించినది.

కలపతాల్పు వి. 1. హలాయుధుడు, బలరాముడు ; 2. శూద్రుడు. కలపదారి వి. హలాయుధుడు, సాం. ని. 2.3.

కలప[2] రూ. కల్పు. వి. కొండల మీద పెరిగే ఒక రకం మొక్క.

కలపకట్టియ చూ. కలము[3].

కలపకట్టె చూ. కలము[3].

కలపగడ్డ వి. రమారమి 20 అడుగుల పొడుగున పెరిగే మొదలు కలిగి పొదగా పెరిగేమొక్క, అడవి నాభి, గంజేరి, పొత్తిదుంప, దీనిదుంప విషప్రాయమైనది (Glo-via Superba).

కలపగొట్టు చూ. కలపు

కలపటంనేత చూ. కలపు. వి. రెండు రంగు దారాలు, రెండు నాడెల్లో పెట్టి నేసిన ఒక రకం నేత, కలనేత.

కలపడము చూ. కలయు. వి. కలపటం, మిశ్రణం. శుక. 1.133.

కలపతి వి. లప్పం, జనపనారను పీమను కీలులో కడిపి ఓడ సందుల్లో పొదగడం.

ద. కలాపాతి ; పో. కలాఫాతి ; స్పా. కలాఫాతి. అర. కాలాఫన్.

< పో. కలాఫాతి.

కలపవ[1] చూ. కలపు. వి. కలపటం, మిశ్రణం. ద్వి. పరమ. 5.417, 1 పం.

కలపవ[2] వి. 1. కలహం ; 2. లేనిది కల్పించటం ; 3. ఉపా యం, యుక్తి ; 4. ఏర్పాటు. ఉ. హరి. 5.163.

కలపవగంప వి. 1. కలహశీలుడు. హరి. పూ. 5.92 ; 2. గంపల కొద్దిలేనిమాటలు కల్పించేవాడు. కలపవపిండి రూ.చూ. కలపన(బండి. వి. క్షోభం. కలపవ(బండి రూ. కలపనపిండి. వి. క్షోభం. ఉ. హరి. 5.163. కలపవసేయు (-చేయు) స.క్రి. కలుపు, కల్పించు, కలవరపెట్టు.

కలపవింపు రూ. కల్పనింపు. స. క్రి. నేసినబట్టచుట్టటానికి దోనెపలక తిప్పు.

కలపనేత వి. నేసినబట్ట దగ్గర్నుంచి పన్నెవరకూ మగ్గంమీద ఉన్నపడుగు.

కలపపుల్ల రూ. కల్పపుల్ల. వి. పన్నెకట్టు బడిలో దువ్వెన పళ్ళ మాదిరిగా కట్టిన కలప, జొన్న, గలుగు, వెదురు మొ॥ వాటి పుల్ల.

కలపము వి. 1. యక్షకర్దమం, లేపనద్రవ్య విశేషం. భార. విరా. 1.105 ; 2. కలపటం. పి. శకు. 4.144.

క. కలపు. కలిసినది.

కలపముసేయు (-చేయు) స.క్రి. కలుపు.

కలపర వి. ఒకరకం లిక్కి, గుంటక తోలేటప్పుడు పలుగుకు అంటిన చెత్తను తీసేపరికరం.

కలపవేయు రూ. కలపేయు, కల్పేయు.

స.క్రి. నేతనేసేటప్పుడు పడుగులో నాడెవేసిన తరవాత పోగు దగ్గర పడేటట్లు చేతిపలకతో అదుము.

కలపికొను చూ. కలుపు.

కలపు రూ. కలుపు. చూ. కలము. స.క్రి. హెచ్చు, ఏకభవింప చేయు. శృం. నై. 4.120.

కలపగొట్టు (-కొట్టు) స.క్రి. కలిపేటట్లుచేయు. కలపికొను స.క్రి. కలిపేట్లు చేసుకొను. భార.ఆది. 8.38.

కలపేయు రూ.చూ. కలపవేయు. స.క్రి. నేతనేసేటప్పుడు పడుగులో నాడెవేసిన తర్వాత పోగుదగ్గరపడేట్లు చేతిపలక తో అదుము.

కలబం రూ. కలం[3]. వి. రంగులుమొదలైనవి నూరేకల్వం.

కలబంద రూ. కలబందు, కలమంద, కలుబంద, కలుమంద. వి. ఘృత కుమారి, ఒకానొక మందుమొక్క, హంస. 4.10 (Aloe vera.)

కలబందనార రూ. కలమందనార. వి. కత్తాళినార, కలబంద నుంచి తయారైననార.

కలబంద రూ.చూ. కలబంద. వి. నాలుగైదు అడుగులపొడుగు వెడల్పుగా వుండే దళసరి మట్టలవంటి ఆకులు, ఆకుల అంచుల్లో ముళ్లు ఉండే ఎడారిమొక్క (Aloe vera.).

కలబెట్టు రూ.చూ. కలియఁబెట్టు స.క్రి. కలిసేటట్లు తిప్పు.

కలమ రూ. కనమ². వి. కనమ, గాయంమానినమచ్చ.

కలమంద రూ.చూ. కలబంద. వి. ఒకానొక మందు మొక్క, ఘృతకుమారి (Aloe vera).

కలమందనార రూ.చూ. కలబందనార. వి కత్తాళినార ; కలబంద నుంచి తయారైన నార.

కలమరి చూ. కలము¹.

కలమరించు అ.క్రి. 1. అరిగించుకోలేనట్లగు ; 2. కడుపులో తిప్పినట్లగు.

కలమాగు అ.క్రి. పండు, బాగామగ్గు.

కలమాటు వి. ధాన్యంలోకలసి ఉన్నగడ్డిపరకలు, చెత్త మొదలైనవి.

కలము¹ వి. నావ, ఓడ, పోతం. భార. ఉద్యో. 4.116.

క. కల. కుండ, పాత్ర ; కొడ. కల. పెద్దకుండ ; తు. కర. మట్టికుండ ; త. కలమ్. పాత్ర, పళ్ళెం, కుండ. ఓడ. కలవర్. నావికుడు ; మ. కలమ్. కుండ, పాత్ర, ఓడ ; కో. కల్క్. కుండలు తయారు చేయటానికిఉపయోగించే మట్టికుండ. పో.చూ. బ్రా. కలన్క్. పగిలినమట్టికుండ, పాతకుండ.

పో.చూ.సం. కవా. ఓడ.

కలమరి వి. ఓడఎక్కిపోయేవాడు. భార. శాంతి. 5.588.

కలము² రూ. కలం². వి. పన్నెండు తూముల పరిమాణం. పరమ. వి. 3.156.

మ. కలమ్. కాలమానం.

కలము³ వి. 1. లేఖిని, రాతకుపయోగించే సాధనం. శ్రీనాధుని చాటువు. ఆం.భా. 2.189. ; 2. బాణ విశేషం. భోజ. 1.113.

హిం. కలమ్ ; ఉ. కలమ్ ; పార. కలమ్.

క. కలము. కుంచ ; కలము, కలాము. రాతకుపయోగించే సాధనం ; మాల్తొ. కల్మె.

< ఉ. కలమ్.

కలంతాజా వి. కింద కనబరిచే అదనపు సంగతి. కలవకట్టియ రూ. కలపకట్టె. వి. రాసేకలం, కలంపుల్ల. కలపకట్టె రూ.చూ. కలపకట్టియ. వి. రాతకలం. కలముపుల్ల వి. రాతపనిముట్టు.

కలము⁴ వి. కలుష గంధం.

కలముపెట్టు (-పెట్టు) స.క్రి. రెండుకొమ్మల్ని కలిపికట్టు.

కలమువేయు అ.క్రి. గండివడు.

కలఁపి రూ.చూ. కలయంపి. వి. కలయంపి. ఆం.భా. 2.23.

కలఁబడు చూ. కలయు.

కలంమామిడి రూ. కలాంమామిడి. వి. పొడుగ్గా, పెద్దదిగా ఎక్కువ తీపిగాఉండే ఒకరకం మామిడి.

కలంముట్టినసర్తు వి. చదువురాని వాళ్ళు పత్రాలు రాయించి ఇచ్చినపుడు తమచేతిరాతకు బదులుగా వేసిఇచ్చిన వేలిముద్ర.

కలాంమామిడి రూ.చూ. కలంమామిడి. వి. పొడుగ్గా పెద్దదిగా ఎక్కువ తీపిగా ఉండే మామిడి పళ్ళల్లో ఒకరకం.

కలయ చూ. కలయు. అవ్య ద్రు.క్రి. విశ. 1. అంతటా, పూర్ణంగా. భార.ఆది. 4.160, భార.ఉద్యో. 4.239 ; 2. మిక్కిలి, అధికంగా. భార. ఆది. 6.260, 3. అందరూ. భార. ఆది. 6.270, బాగుగా. భార. శాంతి. 1.2; 4. మనస్ఫూర్తిగా.

కలయఁగ క్రి. విశ. అంతటా. భార. ద్రోణ. 2.226.

కలయంపి రూ. కలఁపి, కలాఁపి, కల్లాపు, కల్లేపు, కళ్ళాపి, కళ్ళాపు, కళ్ళెప, కళ్ళేప. వి. 1. స్థలశుద్ధికోసం పేడతో కలయంపి చల్లేనీరు, కస్తూరి మొ. నవి కలిపి చల్లేనీరు. భార. విరా. 3.74; 2. అలకటం. ఆం.భా. 2.23.

కలయఁబడు చూ. కలయు.

కలయఁబర్వు చూ. కలయు.

కలయిక చూ. కలయు.

కలయికము చూ. కలయు.

కలయు రూ. కలియు. అ.క్రి. ఏకమగు, ఏకీభవించు. భార. శాంతి. 2.243. స.క్రి. 1. చేరు, కూడు. ఉ. హరి. 3.108 ; 2. కూడు, రమించు. దశా. 3.24 ; 3. పొందు. దశా. 10.105.

క. కలి, కలె. కలియు ; కలసు. కలుపు ; తు. కలడుని. కలుపు ; కలపుని. కలియజేయు ; త. కల, కలుపు. ఏకంచేయు ; మ. కలరుయ. కలువు, ఏకంచేయు, కలియు ; కలరుక. కలియు ; కలన్నుక. కలియు ; కో. కల్వ్. (కల్డ్-). పిసికి కలుపు ; తొడ. కస్ఫ్- (కస్త్-). కలుపు (అన్నం మొ.) ; గొం. కలీ. కలిసి కౌగలించుకొను ; కలియ్ ; కుఇ. గ్లప. కలియబెట్టి కలుపు ; కువి. కల్ప్. కలుపు ; కల్త్. కలిసేటట్లుచేయు, కలియు ; కొలా. కలయ్. కలియు ; కురు. ఖల్. నీళ్ళు, మొ. పానీయాలతో కలుపు.

పో.చూ. సం. కల్క. మందుమొక్క ముద్ద ; అనకల్కన. కలపటం.

మూ.ద. ద్రా.*కల్-అయ్.

మూ.ద్రా*కల్-.

కలఁబడు(-వడు) అ.క్రి. కలయబడు. చంద్రాంగ. 6.74. కలయఁబడు(-వడు) రూ. కలఁబడు. అక్రి. 1. కలియు, కూడు. భాస్క. రా. బాల. .687; 2. కలబడు, కలియు. భాస్క. రా. యుద్ధ. .755; 3. (ప్రేమతో) మేను మేను తాకించు. భాస్క. రా. యుద్ధ. .755; 4. ఒరసికొను, రాచుకొను. జైమినీ భా. 3.62. కలయఁబర్వు అ.క్రి. అంతటావ్యాపించు. కలయిక రూ. కలయికము. వి. కూడిక, సంబంధం, సంగమం, కూటం. పాండు. 5.183. కలయికము రూ.చూ. కలయిక. వి. రతిబంధం, కూడిక. కలయుమెలసువ వి. మల్లయుద్ధంలోని విశేషం. కలసిమెలసి అవ్య. 1. స్నేహంతో కూడి. హరి. ఉ. 4.192; 2. రతియందు కూడి. మను. 3.28. కలసిమెలసియుండు అ.క్రి. అన్యోన్యంగా

ఉండు. కలిసివచ్చు అ.క్రి. లాభంకల్గు, అచ్చివచ్చు.

కలరా వి. విషూచి, మరిడీవ్యాధి.
 ఇం. *Cholera*. వాంతులూ విరోచనాలు, అయ్యే అంటువ్యాధి.
 < ఇం. Cholera.

కలరిచ్చు చూ. కలరు.

కలరు[2] వి. **1.** రంగు, వర్ణం ; **2.** పానీయ భేదం ; **3.** యువతీ సమూహం. అ.క్రి. సిగ్గువల్ల ముఖం ఎఱ్ఱబారు.
 ఇం. *Colour*. రంగు.
 < ఇం. Colour. (అర్థ విపరి.).
 కలరిచ్చు స.క్రి. వాస్తవాన్ని మరుగుపరిచి చెప్పు. < కలరు + ఇచ్చు. **కలరుకూజా** వి. మెరుగురంగు వేసిన కూజా.

కలవ[1] రూ. కలువ[1]. చూ. కలయు విశ. కలిసిన. వి. **1.** కలియటం, కూడిక ; **2.** కలిపిన ఇసుక సున్నం ; **3.** తెలుపు, నలుపు రంగుల కలయిక.
 క. కలసు, కలిసు. కలుపు, ఏకంచేయు, కలిపినది.
 కలువలు వి.బ.వ. కలుషమైన జలాదులు.

కలవ[2] రూ.చూ. కలువ[2]. వి. కలువ.

కలవడము వి. **1.** గోముఖం, అలకటం. ఆం. భా. 2.253 ; **2.** పేడనీళ్ళు, కలయంపి, కలాపి.

కలవడు అ.క్రి. కలయు, ఏకమగు, కూడు, చేరు, పొందు. రుక్మా. 3.64.

కలవంటకము వి. **1.** పెక్కు పదార్థాలను కలిపి చేసిన వంటకం, మిశ్రాన్నం. యయా. 4.9; **2.** దధ్యోదనం. పాంచాలీ. 4.59; **3.** పులియోగిరం, పులిహోర.
 పో.చూ. క. కళసన్న-. (కలుసు + అన్న). చింతపండు లేక నిమ్మరసం, పులిహోర.

కలవతోక వి. తెలుపు, నలుపురంగుల తోక.

కలవరపడు చూ. కలవరము.

కలవరపెట్టు చూ. కలవరము.

కలవరపాటు చూ. కలవరము.

కలవరపోవు చూ. కలవరము.

కలవరము రూ.చూ. కళవళము. వి. **1.** కలవరింత. ఆం. భా. 1.142 ; **2.** కలత, క్షోభం, చింత, స్వప్న భాషణం ; **3.** పశ్చాత్తాపం.
 కలవరపడు అ.క్రి. కలతపడు. ద్వి. సారంగ. 2.83, పు. 5 పం. **కలవరపెట్టు** స.క్రి. కలతపెట్టు. **కలవరపాటు** వి. క్షోభపడటం, కలత, చాంచల్యం. విప్ర. 2.44. **కలవరపోవు** అ.క్రి. కలవరపడు. **కలవరించు** అ.క్రి. **1.** (నిద్రామోహాదులచే) మైమరచిపలుకు. హరి. పూ. 8.20 ; **2.** కలతనొందు, క్షోభపడు. శుక. 1.384. **కలవరించుకొను** రూ. కల్వరించుకొను. అ.క్రి. (నిద్రమొ. వాటిచే) మైమరచి పలుకు. **కలవరింత** వి. నిద్రామోహాదులచే మైమరచి పలకటం, మైమరచిపలికినపలుకు. కళా. 5.53. **కలవరింతలగు** అ.క్రి. కలవరించు. **కలవరింపు** వి. స్వప్న భాషణం. ఆం.భా. 1.142. **కల్వరించుకొను** రూ.చూ. కలవరించుకొను. అ.క్రి. (నిద్రమొ. వాటిచే) మైమరచి పలుకు.

కలవరించు చూ. కలవరము.

కలవరించుకొను చూ. కలవరము.

కలవరింత చూ. కలవరము.

కలవరింతలగు చూ. కలవరింత.

కలవరింపు చూ. కలవరము.

కలవలము రూ.చూ. కళవళము. వి. కలవరం.

కలవారంచు రూ.చూ. కళావరంచు. వి. కళావరుసుక్క ఆకారంలో డిజైను నేసిన అంచు.

కలవారంచేయు స.క్రి. కలిసేటట్లుచేయు.

కలవారి రూ. కలవారు[2], కల్వరం, కల్వారి, కల్వారు[1]. వి. కొడవలి, లిక్క.

కలవారు[2] రూ.చూ. కలవారి. వి. కొడవలి.

కలవారుపేటు వి. మొగ్గ మాదిరిగా నేసిన డిజైను.

కలశం రూ. కరిశె, కలిశ[1], కలిశెం. వి. కలిశంబుడ్డి, మేడల మీద మూలల్లో అలంకారానికి బోర్లించే మట్టిపాత్ర.
 సం. కలశ-. నీళ్లకుండ, కుండ.
 < సం. కలశ-.(అర్థ విపరి.).
 కలశం మల్లెమొగ్గపేటు రూ. కలషం మల్లెమొగ్గపేటు. వి. పెద్ద కలశం ఒకటి, మల్లెమొగ్గఒకటి చొప్పున వరసగా నేసిన డిజైను.

కలషం మల్లెమొగ్గపేటు రూ.చూ. కలశం మల్లెమొగ్గపేటు. వి. పెద్ద కలశంఒకటి మల్లెమొగ్గ ఒకటి వరసగా నేసిన డిజైను.

కలసము వి. కుమ్మరి కుండలు చేసేసాధనం.
 సం. కలశ-. కుండ.
 < సం. కలశ-.

కలసరేగడి వి. ఇసక కలిపిన రేగడినేల, మసర రేగడి.

కలసిమెలసి చూ. కలయు.

కలసిమెలసియుండు చూ. కలయు.

కలసివచ్చు చూ. కలయు.

కలహారము రూ.చూ. కల్హారము. వి. సౌగంధికం, కహ్లారం. కు. సం. 9.271.

కలావ్‌కడవ వి. మహమ్మదీయుల పెళ్ళిళ్ళలోవాడే ఎఱ్ఱగా కాల్చిన కడవ.

కలాడు చూ. కల[2].

కలాపన రూ.చూ. కలాపము. వి. కలత.

కలాపము రూ. కలాపన. వి. కలత.
 < సం. కలాప-.(అర్థ విపరి.). సం. కలాప-. గుంపు, సమూహం.

కలాపి రూ.చూ. కలయంపి. వి. **1.** పేడనీళ్లు. ఆం.భా. 2.23; **2.** అలకటం.

కలాయి రూ.చూ. కళాయి. వి. **1.** తగరపుపూత, కలాయి ; **2.** పెద్దగిన్నె.

కలాయిలనల్ప వి. గాబులు, గాగెలు మొ. వాటిని సర్దేటప్పుడు పూజ వాడేనలప.

కలాలి రూ. కలాలీ. వి. కల్లూ సారాయి అమ్మేవాడు. విశ. కల్లు సారాయి సంబంధమైన, అబుకారి.
 హిం. ఉ. కలాల్. మత్తుపానీయాలమ్మేవాడు ; మరా.

కలాలీ ; అర. కల్ వార్.

క. కలాప. మత్తుపానీయాలను అమ్మేవాడు.

< ఉ. కలాల్.

కలాలుఖానా[1] రూ. కలీఖానా. వి. సారాదుకాణం. హిం. ఉ. కలాల్ ఖానా. సారాదుకాణం. < ఉ. కలాల్ ఖానా.

కలాలుఖానా[2] వి. పద్దు.

కలాలీ రూ.చూ. కలాలి. వి. సారాయికి సంబంధించిన రివెన్యూ పదం.

కలాలుఖావా[1] చూ. కలాలి.

కలాల్ఖావా చూ. కలాలి.

కలావంతుఁడు వి. భోగంవాడు.

సం. కలావత్. కళలు కలవాడు. < సం. కలావత్ (అర్థవిపరి.).

కలావంతులు రూ.చూ. కళావంతులు వి.బ.వ. భోగంవారు, వేశ్యలు.

కలావంతులు చూ. కలావంతుఁడు.

కలావరు రూ.చూ. కళావరు వి. 1. చీట్లాటలోని నలుపుగుర్తున్న కాగితం ; 2. నాసాభరణం ; 3. కళావరుచుక్కమాదిరిగా నేసిన డిజైను.

కలావరంచు రూ.చూ. కళావరంచు. వి. కళావరుచుక్క ఆకారంలో డిజైన్లు నేసిన అంచు.

కలావరంచు చూ. కలావరు.

కలాసం రూ.చూ. కదవనము. వి. కమిదితోలు, సర్వేటప్పుడు కుమ్మరి కూర్చోడానికి పరుచుకొనే గొర్రెచర్మం.

కలావరం రూ.చూ. కదవనము. వి. కమిదితోలు, సర్వేటప్పుడు కుమ్మరి కూర్చోడానికి పరుచుకొనే గొర్రెచర్మం.

కలాసి రూ. కళాశీ, కళాసి[2]. వి. కళాసి, ఓడమీద పనిచేసేవాడు, వడవలాగేవాడు.

హిం. ఉ. ఖలాసీ. పడవమీది నౌకరు.

క. కలాసి. కళాసి ; మ. కలాసి. నావికుడు.

< ఉ. ఖలాసీ.

కలాసిక రూ.చూ. కళాసిక. వి. కలాసకం.

కలాస్రం రూ.చూ. కదవనము. వి. కమిదితోలు, సర్వేటప్పుడు కుమ్మరి కూర్చోడానికి కిందపరచుకొనే గొర్రెచర్మం.

కలి[1] వి. 1. పులియబెట్టిన కడుగు. కు.సం. 8.135 ; 2. మర్యాద.

కలికలిచేయు స.క్రి. మాగాణి నీళ్ళలో దున్ను. **కలికలియగు** అ.క్రి. నీరగు, ద్రవించు. **కలికుండ** వి. గంజికుండ. **కలిపోసినవెనకఉట్లు కలిగొమట** వి. కార్యం మించిపోయినా వ్యర్థమైన ఆశపెట్టుకొని ఉండటం. రుక్మా. 4.75.

-కలి[2] అవ్య. కొన్ని ధాతువులపై భావార్థంలో వచ్చే ప్రత్యయం. ఉదా. వినుకలి.

కలికము విశ. స్వల్పమైన, తక్కువ. అచ్చ.రా. యుద్ధ. 21. వి. శైత్య నివారణార్థం కంటికి వేసే మందు.

క. కలె. ఏదైన వస్తువుయొక్క చిన్నభాగం, మొత్తంలో ఒక చిన్నభాగం.

కలికి[1] రూ. కల్కి. వి. ఆడది, మనోజ్ఞురాలైన ఆడది. భార. ఆది. 3.27. మను. 3.45. దంట, నేర్పరి. ఆం.భా. 3.62 విశ. మనోజ్ఞమైన. అందమైన. ఉ. హరి. 3.147.

క. కలికె. నేర్పు, నేర్చుకొనడం ; కలకేతి. కలభాషిణి ; పో.చూ.మ. కల్క. నేర్చుకొను.

కలికితనము రూ. కల్కితనము. వి. దిట్టతనం, నేర్పు. భార. విరా. 2.67. **కలికితలిరుబోఁడి** వి. చిగురువలె మెత్తని మేనుగలది, స్త్రీ.

కలికి[2] వి. కొంగ తలఈక. ఆం.భా. 3.62.

కలికితురాయి రూ. కల్కితురాయి. వి. కొంగ తల ఈకలతో చేసిన శిరోభూషణం. వేంక. మా 1.134. **కలికిపిట్ట** వి. కొంగ.

కలిగా క్రి. విశ. ద్రు. 1. హెచ్చుగా ; 2. ప్రత్యేకంగా.

కలిగి రూ. కలిమి[3], కలిమె, కలివి[2], కలివె[2]. వి. 1. పొడగా పెరిగే ముళ్ళకంచె మొక్క ; 2. చిన్న ముళ్ళ పొద.

కలిగించు చూ. కలుగు.

కలిగొట్టు రూ. కలుగొట్టు. వి. కలగొరుచెట్టు, పాటలవృక్షం. మను. 3.84. (Bignonia chelonoides, Stereo-spernum Suaveolens).

కలింకాయ వి. వాక్కాయ.

కలింగరాన్నము వి. గంధమూలం, కులంజం.

కలింగలు వి.బ.వ. 1. అలుగు, పరీవాహం ; 2. చెరువు మొ॥ వాటిలో ఎక్కువగా ఉండే నీరు పోవడానికి ఏర్పరచిన దార్లు, చెరువు తూములు.

త. కలిఙ్గల్.

కలిచల్లుట వి. బిడ్డ పుట్టగానే ఆ బిడ్డపై నీరు జల్లటం.

కలిజువ్వి రూ.చూ. కలుజువ్వి. వి. ఊడలు తెల్లని కర్ర కలిగిన ఒక చెట్టు (Ficus tomcntosa).

కలిజెం వి. ధాన్యాన్ని దాచిపెట్టుకోడానికి అరగుడిసెవలె ఇంటిలో కట్టేగది, వడ్లకొట్టు.

కలిజేదాకు వి. కారంగా ఉండే తమలపాకు, కమ్మెరాకు, కుంబకోణం ఆకు.

కలిడులు వి. బ.వ. గొంగళ్ళు నేసే కురమలలో ఒక వంశం.

కలితనము వి. 1. శూరత్వం. కు.సం. 10.161 ; 2. సామర్థ్యం. భార. విరా. 4.223.

సం. కలి-. యుద్ధం, కలహం.

క. కలితన. శౌర్యం.

< సం. కలి- + -తనము.

కలితాపసి వి. నారదుడు.

సం. కలి. కలహం, జగడం.

< సం. కలి- + తాపసి.

కలితి రూ. కలితీ, కల్తి, కల్తీ. చూ. కలియు. వి. మిశ్రం. విశ. మిశ్రితమైన, స్వచ్ఛంకాని.

కలితీ రూ.చూ. కలితి. చూ. కలియు. విశ. మిశ్రితమైన, స్వచ్ఛంకాని, కలపబడిన.

కలివేత రూ చూ. కలనేత, వి. రెండు రంగుల నూలు కలిపి నేసిన నేత.

కలివడగ రూ.చూ కలివడగ. వి. ఉత్సవ సమయాల్లో ఎత్తే జెండా, జెండా.

కలిపికొమ చూ. కలుపు[1].

కలిపాతి వి. గాయాలు మొ. కాచడానికుపయోగించే గుడ్డ ముక్క. చంద్రాంగ. 4.176.

కలిమట్టు స.క్రి. బాగా కలియబెట్టు.

కలిమట్టుగడ్డి వి. కుప్పనూర్పిడిలో ధాన్యం రాలిన తర్వాత, బాగా వంకాలతో కలియబెట్టి, విదిలించి ఎత్తి, బయట కడిమిగావేసి తొక్కినగడ్డి, మట్టగడ్డి.

కలిమము రూ. కడిమము. వి. మాంసం. భార. శాంతి. 3.285.

కలిమి[1]. రూ. కల్మి. చూ. కలుగు. వి. 1. సంపద, ఐశ్వర్యం. భార. విరా. 1.140 ; 2. కలగడం, ఉండటం. భార. అరణ్య. 4.189 ; 3. పుట్టుక. మార్క. 8.206 ; 4. తటస్థించడం. ప్రభా. 2.50 ; 5. అవటం. కళా. 2.14.

కలిమికొండ వి. శ్రీశైలం, సిరిగొబ్బలి. సిం.ద్వా. 3.152. **కలిమిగలవాఁడు** (-కలవాఁడు) వి. 1. కుబేరుడు. వరాహ. 6.89 ; 2. ధనికుడు. **కలిమిగుబ్బెత** వి. లక్ష్మీదేవి. దశా. 1.164. **కలిమిచూపులబోఁడి** వి. కటాక్ష ప్రసారం చేత సంపదల నిచ్చే స్త్రీ, లక్ష్మి. హర. 6.78. **కలిమిచెలి** వి. లక్ష్మి. యయా. 4.9. **కలిమితొయ్యలి** వి. సంపదలకు అధిష్ఠానదేవత, లక్ష్మి. **కలిమితొయ్యలిగేస్తు** వి. లచ్చిమగడు, విష్ణువు. **కలిమిదండుగ** వి. 1. నేరంలేకుండా ధనవంతుడి దగ్గర రాజు పుచ్చుకొనే ధనం ; 2. కష్టం. **కలిమిలేములు** వి.బ.వ. 1. సంపద, దరిద్రాలు ; 2. కష్టసుఖాలు. **కలిమివెలఁది** వి. లక్ష్మి, కలిమిచెలి. వేంక. ఆం. 1.7. **కలిమివెలఁదికోడలు** వి. సరస్వతి. వేంక. ఆం. 1.7. **కలుములచెలి** వి. లక్ష్మీదేవి. ఆం.భా. 1.41. **కలుములదొర** వి. విత్తేశుడు, కుబేరుడు. **కలుములనెలత** వి. లక్ష్మీదేవి. అచ్చ.రా. బాల. 63.

కలిమి[2] రూ.చూ. కమిద. వి. పాత్రల్ని నర్సేటప్పుడు కుమ్మరి కూర్చునే చాప లేదా గోతాంపట్టు.

కలిమి[3] రూ.చూ. కలిగి. వి. పొదగాపెరిగే ముళ్ళకంచెమొక్క.

కలిమికాయ వి. నేరేడుకాయంత ఉండి, పుల్లగా ఉండే ఒక కాయ.

కలిమె రూ.చూ. కలిగి. వి. చిన్నముళ్ళపొద.

కలిమెడి వి. కళ్ళంలో మెదిగినగడ్డి, గింజలురాలిన గడ్డి.

కలియకట్టు చూ. కలియు.

కలియమాకు వి. కరివేపాకు చెట్టు.

కలియఁబడు చూ. కలియు.

కలియఁబెట్టు చూ. కలియు.

కలియిక చూ. కలియు.

కలియు రూ.చూ. కలయు. స.క్రి. రతియందుకూడు. విజ్ఞా. 3.107 ; అ.క్రి. బంధు మిత్రాదులలోఏకమగు, చేరు. హర. 4.64.

కలియకట్టు స.క్రి. 1. కలిపిగట్టిగా అంకకట్టు ; 2. అంటుకట్టు. **కలియఁబడు** అ.క్రి. కలబడు. **కలియఁబెట్టు** రూ. కలబెట్టు. స.క్రి. 1. ఎనుపు, ఎనియచేయు ; 2. కలిసేట్లు కలపు. **కలియిక** వి. కలయిక. **కలియికలాగులు** వి.బ.వ. ఒకానొక రతి బంధం.

కలియుగమహిమలు వి.బ.వ. ధాన్యవిశేషం. ప్రబంధ. 112.

కలివడగ రూ. కలిపడగ, కలిపడము, కలుపడము, కల్పడగ, కల్పడము[1]. వి. ఉత్సవసమయాల్లో ఎత్తేధ్వజం, పీరధ్వజం, కు.సం. 8.42.

కలివడము రూ.చూ. కలివడగ. వి. ఉత్సవసమయాల్లో ఎత్తే జండా.

కలివి[1] రూ.చూ. కలివె[1]. వి. వృక్షవిశేషం. కరమర్దం, ఓక.

కలివి[2] రూ.చూ. కలిగి. వి. పొదగా పెరిగే ముళ్ళకంచెమొక్క.

కలివి[3] వి. తెలివి.

కలివికల్ల వి. ఆముకాల్పుకు వాడే కంప.

కలివిడి వి. 1. అన్యోన్యమైత్రి, కలసిమెలసి ఉండటం ; 2. ఆనందం ; 3. సందడి.

కలివిరి వి. ఒకానొక వృక్ష విశేషం. హంస. 4.9.

కలివె[1] రూ. కరివె[2]. కలివి[1], కల్వె. వి. కరమర్దం, ఓక. పండి. చ. 5. 348 పు.

క. కరమర్దక, కరమడి. తినేపళ్ళు కాసేముళ్ళ పొద (Carrissa Carandas) ; కళవె, కళా, కళివి. తినే నల్లని పళ్ళు కాసేముళ్ళ పొద, (Carissa spihrarum), బంగాళాదేశపు ఎండుద్రాక్ష పళ్ళు, నేపాలదేశపు బెరి బెరీ పళ్ళు ; మ. కలాపు (Carissa carandas).

కలివె[2] రూ.చూ. కలిగి. వి. చిన్నముళ్ళపొద.

కలిశంబుడ్డి వి. కలశం. దేవాలయం గోపురం పైన గర్భగుడి పైనా మేడల మీద అలంకారానికి పెట్టే కూజాలాంటి పాత్ర.

కలిశంముంత వి. వరలక్ష్మి వ్రతంలో ఉపయోగపడే చెంబు లాగ ఉండే మట్టి పాత్ర.

కలిశ్రలాయి రూ. కలిశిరలాయి. వి. చిన్న చిన్న పిడతల్ని కలశాల్ని నర్సేరాయి.

కలిశి[1] రూ.చూ. కలశం. వి. కలిశంబుడ్డి. మేడల మీద మూలల్లో అలంకారానికి బోర్లించే మట్టిపాత్ర.

కలిశి[2] వి. పిడత. గిన్నెలాఉండే చిన్నమట్టిపాత్ర.

సం. కలశ. కుండ.

<సం. కలశ-.

కలిశిరలాయి రూ.చూ. కలిశ్రలాయి. వి. చిన్న చిన్న పిడతల్ని కలశాల్ని నర్సేరాయి.

కలిశెం రూ.చూ. కలశం. వి. కలిశంబుడ్డి. మేడలమీద మూలల్లో అలంకారానికి బోర్లించే మట్టిపాత్ర.

కలిపిగుద్దులు వి.బ.వ. రెండుపొట్టేళ్ళ మధ్య విడదీయకుండా పోట్లాటపెట్టే పందెం.

కలీ రూ. కల్లి[3], కల్లీ. వి. సున్నంకాల్చిన తర్వాత మిగిలిన రాయి.

హిం.ఉ. కలీ. సున్నం ; అర. కలఈ. సున్నం.

<ఉ. కలీ.

కలీతు వి. పావడ. చౌడప్ప సీ. 14.

ఉ. కలాత్. తుర్కిస్తాన్‌లోని ఒకపట్టణం, పార. కలాత్.

<ఉ. కలాత్ (అర్థవిపరి.).

కలీఖానా రూ.చూ. కలాలుఖానా[1]. చూ. కలాలి. వి. సారా దుకాణం.

కలు[1] రూ.చూ. కల్లు[1]. వి. మద్యం, సుర. భార. కర్ణ. 2.48.

కలు[2] రూ.చూ. కల్లు[2]. వి. 1. శిల, రాయి. శృం.నై. 2.56 ; 2. బండిచక్రం. కాశీ. 1.77.

కలుకోట వి. రాతితో నిర్మింపబడ్డ దేవాలయ ప్రాకారం. కలుకోడి రూ.చూ. కల్కోడి. వి. కల్కోడి (అశుభసూచక మైన కూత కూసేది), రాతికోడి. కు.సం. 1.54. కలుక్రాంత వి. త్రాయంతీలత, కలుగానుగ. కలుగచ్చ రూ.చూ. కలుగ్రచ్చ. వి. ఒక విధమైనగచ్చ. కలుగాడి. వి. 1. రాతితో నిర్మింపబడ్డతొట్టి; 2. పశువులు నీరు తాగడానికై నీరు నింపడానికుపయోగింపబడ్డ రాతితొట్టి. కలుగానుఁగ రూ. కలుగానుఁగు. వి. రాతిగానుగ. రామా. 1.127. కలుగానుఁగు రూ.చూ. కలుగానుఁగ. వి. రాతిగానుగ. కలుగ్రచ్చ రూ. కలుగచ్చ. వి. ఒక విధమైన గచ్చ. కలుఁగానుగు (-కానుగు) వి. త్రాయంతి. కలుజువ్వి రూ. కలజువ్వి, కలిజువ్వి, కల్జువ్వి, కల్లుజువ్వి. వి. కూటపర్కటి, కొండజువ్వి. హంస. 4.11. (Ficus tomentosa). కలుపొన్న రూ. కల్పొన్న. వి. ఒకానొక జాతిపొన్న. కు.సం. 1.54. కలుబంద రూ.చూ. కలబంద. వి. కలమంద. ఆం.భా. 2.65. కలుమఠములు వి.బ.వ. రాతితో నిర్మింపబడ్డ మఠాలు. భీమ. 2.47. కలుమంద రూ.చూ. కలబంద. వి. కలబంద. కలుముచ్చు వి. నిష్ప్రయోజకుడు. కల్కోడి రూ. కలుకోడి. వి. కలుకోడి. పండి. చ. 4.197. కల్జువ్వి రూ.చూ. కలుజువ్వి. వి. కూటపర్కటి, కొండజువ్వి. కాశ. 3.50. (Ficus tomentosa). కల్పొన్న రూ. కలుపొన్న. వి. ఒకానొక జాతిపొన్న. పండి. చ. 197. పు.

కలుక్కు అవ్య. మనసు నొవ్వడంలోని అనుకరణం. సారంగ. 3.50.

క. కలకు. కదలించు, కదుపు, కలుపు, కలవరపరచు, కలవరపడు.

కలుగు రూ. కలువు. అ.క్రి. 1. ఉండు, నిలుచు. భార. ఆది. 1.119 ; 2. కలదగు, కలవాడగు. భార. ఆది. 8.4 ; 3. సంభవించు, లభించు, ప్రాప్తించు, దొరకు. భార.అరణ్య. 2.218 ; 4. అగు. మార్క. 7.18 ; 5. పుట్టు. భాగ. 9.159 ; 6. అర్హమగు, తగు. ఆము. 1.2 ; 7. చాలు, ఓపు. స.క్రి. 1. పొందు. భార.ఆది. 2.34. ; 2. కలిగి ఉండు. భార.ద్రోణ. 2.237; 3. కడచు. విష్ణు. 2.228 ; 4. రమించు. అని. 2.141.

తు. కరియుని. సాధ్యమగు ; త. కలి. కనబడు, సుఖంగా పెరుగు (నాటు) వృద్ధిచేయు ; కొలా. కల్-. ఒకవేళ,

కలిగించు రూ. కల్గించు. స.క్రి. 1. ఉంచు, నిలుపు. భార. ఉద్యో. 1.373 ; 2. వ్యక్తపరచు. భార. శాంతి. 479 ; 3. సృజించు, పుట్టించు. రం.రా. బాల. 53 పు. 19 ; 4. లభింపచేయు.

కలుగుడు వి. గరుగచెట్టు. తినేపళ్ళు కాసే ఒక పెద్దచెట్టు. (Garuga pinnata).

కలుగొట్టు రూ.చూ కలిగొట్టు. వి. పాటలవృక్షం.

కలుఁగు రూ. కల్లు[3]. వి. 1. రంధ్రం, కన్నం. కాశీ. 5.193 ; 2. గుహ, గుహలాగ తొలిచిన రంధ్రం, సొరంగం ; 3. పుట్ట ; 4. కైదు.

క. కుఱికుణి. కన్నం, సమాధి.

కలుఁగుకానుపు తపసి రూ. కల్లుకానుపుతపసి. వి. వల్మీక సంభవుడు, వాల్మీకిముని. అచ్చ. రా. బాల. 27. కలుఁగున్లాయవుఁదేజి (-తేజి) రూ. కలుఁగులాయవుఁదేజి. వి. మూషిక వాహనం. కువ.చ. 1.7. కలుఁగులాయవుదేజి రూ.చూ. కలుఁగున్లాయవుఁదేజి. వి. మూషిక వాహనుడు. శశా. 5.90.

కలుచ వి. 1. క్షోభం, కలత. భార. భీష్మ. 1.186 ; 2. కారణం. భార. శాంతి. 1.138 ; 3. దోషం. భార. శాంతి 4.183.

సం. కలుష-. దోషమైన, మురికిగా ఉన్న ; ప్రా. కలుస-. మలినమైన, పాపమైన.

మ. కలశల్. సంభ్రమం, తత్తరపాటు,

< ప్రా. కలుస -.

కలుచపడు అ.క్రి. కలతపడు. నృసింహ. 5.4.

కలుచు రూ.చూ. కల్చు. స.క్రి. మోహించు, వలచు. ఆం.భా. 3.96.

కలుజు[1] రూ. కల్జు[1]. వి. 1. రాకట్టు, శిలాబంధం. ఆం.భా. 1.162 ; 2. నూతిగోడ.

త. కలింకు, కలించు, కలుంకు. కాలవ, చెరువు మొ. వాటిని బంధించడానికి విడవడానికి ఉపయోగించే సాధన విశేషం.

కలుజు[2] రూ.చూ. కల్జు[2]. వి. 1. స్వర్ణకారుడు ; 2. అలుగు.

కలుపు[1] రూ. కల్పు[1]. చూ. కలియు. స.క్రి. చేర్చు, కూర్చు. ఉ.హరి. 5.33 ; వి. 1. కలయిక. శృం.నై. 7.151 ; 2. దధి, పెరుగు, మిశ్రదధి. ఆం.భా. 2.295. శశా. 3 ; 3. పైరు మొ. వాటితో కలిసి మొలచిన గడ్డి మొ.

క. కలసు, కలిసు. కలుపు ; కళె. లాగు, తీయు, నాశనం చేయు, కలుపు మొక్క ; కొడ. కల్. కలుపు మొక్కలు ; తు. కలెపిని, కలెపుని. తీసివేయు, తీయు ; కలెవుని. తీయబడు ; త. కళ్. కలుపు తీయు, లాగు ; కట్‌పు. కలుపు తీయడం, కళ్ళల్. కలుపు తీయడం, లాగడం ; కళై. కలుపుతీయు, పైకిలాగు, తొలగించు, నిర్మూలించు, పూర్తిగా పోగొట్టు ; మ. కళ. కలుపు ; కళయుక. వదిలించుకొను, రద్దుచేయు ; తొ. కొల్. చెట్లబెరడు తీసినపుడు చలికాలంలో ఆకులు లేకుండా నగం ఎండి నగం పచ్చగా ఉండు ; కొలా. కళ్. కలుపుకొను.

కలిపికొను స.క్రి. చేర్చు, కలుపు, ఒకటిగా చేయు. భార. అను. 3.2. కలుపుకొండ్ర రూ. కలుపుఁగొండ్ర. వి. మొదటి అరక ఒకసారి చుట్టివచ్చేటప్పటికి నడిమి ఎడం మిగిలిన అరకలు పూర్తిగా కలిపేట్టు వేసిన కొండ్ర. కలుపుకోలు రూ.చూ. కలుపుఁగోలు. వి. మైత్రి, ఐకమత్యం. కలుపుగడ్డ వి. పొలంలో కొండ్ర ఇంకా కలుపుకోవలసిన భాగం. కలుపుగుంటక వి. పైరులో కలుపు తీసే రెండు, మూడు పదుగుల గుంటక. కలుపుగుద్దలి వి. కలుపు తీసే పనిముట్టు. కలుపుఁగొండ్ర (-కొండ్ర). రూ.చూ. కలుపుకొండ్ర. వి. మొదటి అరక ఒకసారి చుట్టి వచ్చేసరికి నడిమి ఎడం మిగిలిన అరకలు పూర్తిగా కలిపేటట్లు వేసిన కొండ్ర. కలుపుగోలు (-కోలు) రూ.చూ. కల్పుఁగోలు. వి. మైత్రి, ఐకమత్యం. కలుపుఁగోలు (-కోలు) రూ. చూ. కల్పుఁ

గోలు. వి. మైత్రి, ఐకమత్యం. చంద్రాంగ. 3.108. **కలుపు(గోలుతనము** వి. ఐకమత్యం. రామా. 5.134. **కలుపుచాలు** రూ. కలుపుజాలు, కలుపుసాలు, కల్పుజారు, కల్పుజాలు. వి. **1.** కొంద్ర కలిపేచాలు ; **2.** నాటు వెయ్యడానికి ముందు మాగాణిలో దున్నిన ఆఖరి చాలు. **కలుపుచీల** వి. కొయ్య ముక్కకు ఇనపచువ్వ అమర్చిన కలుపుతీసే పనిముట్టు. **కలుపుజాలు** రూ.చూ. కలుపుచాలు. **కలుపుతొట్టె** వి. రంగులుకలిపే తొట్టె. **కలుపుదంతి** వి. పైరులో కలుపు పోవడానికి చేత్తోలాగే వళ్ళదంతె. **కలుపుపైరు** వి. కలుపుతీయడానికి వీలైనంత ఎత్తుగా పెరిగినపైరు. **కలుపుసాలు** రూ.చూ. కలుపుచాలు. **కలుపుసేద్యం** వి. కలుపు పోవడానికి నేల గుల్లబారటానికి పైరులో పాపటం, గుంటక మొ. నవి లాగటం.

కలుపు[2] రూ.చూ. కల్పు[2]. చూ. కలుచు. వి. **1.** ప్రేమ, మోహం ; **2.** రతి.

కలుపు[3] వి. **1.** మిశ్రదది, పాలతో తయారయ్యే ఏదైనా పదార్థం. ఆం.భా. 2.295 , **2.** పెరుగు.

కలుపుకూర వి. కలగూర.

కలుమంద రూ.చూ. కలబంద. వి. ఒకానొక మొక్క. ఆం.భా. 2.65.

కలుము వి. **1.** కలుషగంధం. ఆం.భా. 1.106 ; **2.** మురికి, మకిలి.

క. కలుంబు. కిళం, అశుచి, మైల, మాలిన్యం.

కలుములచెలి చూ. కలిమి.

కలుములదొర చూ. కలిమి.

కలుములనవల చూ. కలిమి.

కలురొట్టె వి. మైదాపిండి పులియబెట్టి తయారు చేసే మెత్తటి రొట్టె.

కలువ[1] రూ.చూ. కలవ[1]. విశ. కలిసిన. వి. **1.** కూడిక, సంయోగం ; **2.** తెలుపు, నలుపురంగులకలయిక.

కలువ[2] రూ. కలవ[2], కల్వ. వి. ఉత్పలం, కువలయం. శృం.నై. 3.66.

క. కలవె, కలువె. వాసన ఉన్న నీటి కలువ.

కలువకంటి రూ. కల్వకంటి. వి. కలువలాంటి కన్నులున్న స్త్రీ, కువలయాక్షి. భీమ. 5.113. **కలువగొంగ** వి. కలువలకు శత్రువు సూర్యుడు. ప్రబంధ. 802. **కలువచెలి** వి. కుముదబాంధవుడు, చంద్రుడు. భర్తృ. 2.89. **కలువదుంప** వి. ఉత్పల మూలం. **కలువనేస్తి** వి. చంద్రుడు. వేంక. ఆం. 2.77. **కలువరాయ(డు** వి. కలువరేడు. శశా. 4.201. **కలువశాకట్టు** వి. శిలాబంధ పుష్కరిణి. **కలువతేకు** రూ. కల్వతేకు. వి. **1.** కువలయదళం, ఉత్త.రా. 2.266 ; **2.** పిరుదుల మీది నక్షత్రం. వేంక. ఆం. 2.77. **కలువతే(డు** వి. చంద్రుడు. దశా. 2.302. **కలువలచెలిరేక** వి. నెలవంక. మృత్యు. 2.63. **కలువలదాయ** వి. సూర్యుడు. **కలువలదొర** వి. చంద్రుడు. రాజ.వి. 4.44. **కలువలయనుంగు** రూ. కల్వల యనుఁగు. వి. చంద్రుడు. అచ్చరా. అయోధ్యా. 2.18. **కలువలరాయ(డు** వి. చంద్రుడు. ఉ.రా. 7.356. **కలువల తేనితోడు** వి. లక్ష్మీదేవి. ఆం భా. 1.41. **కలువలవిందు** వి. చంద్రుడు, కుముదబాంధవుడు. **కలువలసూడు** వి. సూర్యుడు. **కలువవిందు** వి. చంద్రుడు, కుముదబాంధవుడు. రామా. 6.30. **కలువవిల్తుడు** వి. మన్మథుడు, పుష్పధన్వుడు. సానంద. 5.91.

కలువడము[1] రూ.చూ. కలివడగ. వి. ఉత్సవాదుల్లో ధ్వజ స్తంభం మొ. వాటికి వేలాడ కట్టే కలువదండ, ప్రాలంబ మాలిక. రం.రా.అమా. 88.

కలువడము[2] రూ. కల్వడము[2]. వి. వితానం, మేలుకట్టు. సాం, ని. 2.19.

కలువము రూ.చూ. కల్వము. వి. మందునూరే రాయి.

కలువాయి(బ్రహ్మజ్ఞానం వి. కలువాయి వేదాంతం, మెట్ట వేదాంతం.

కలువాయివేదాంతం వి. మెట్టవేదాంతం.

కలుపు రూ.చూ. కలుగు. అ.క్రి. **1.** పుట్టు. పను. 4.14 ; **2.** కలదగు, కలవాడగు ; **3.** చాలు, ఓపు, సమర్థమగు ; **4.** ఉండు, నిలుచు ; **5.** అగు ; **6.** సంభవించు, లభించు, ప్రాప్తించు, దొరుకు ; **7.** అర్హమగు.

కలుసు స.క్రి. కలుపుతీయు.

కలుసుకూర రూ.చూ. కలుసు(గూర. వి. **1.** పప్పు, కూరలు కలిపిచేసిన కూర ; **2.** పులుసువేయని తీయనికూర ; **3** పుల్లకూర.

కలుసు(గూర (-కూర) రూ. కలుసుకూర. వి. కలగలుపు కూర. జైమినీభా. 3.50.

కలుహారగంధి వి. స్త్రీ. ద. హిం. శా. సంపు. 6. శా. సం. 672 క్రీ.శ. 1139.

కలుహారము రూ.చూ. కల్హారము. వి. కల్హారం.

కలెఅతుకు స.క్రి. అచ్చుతికే పడుగులో కిందిపోగులూ, పైపోగులు కలిపి మొత్తం అతుకు.

కలెక్టరు రూ.చూ. కలక్టరు. వి. కలక్టరు, జిల్లా ప్రధానాధికారి.

కలెంగెడికాయ వి. పుచ్చకాయ.

కలెంపూచీర వి. నడిమినేతలో ఒకరకం పువ్వు డిజైను పడేట్టు నేసిన చీర.

కలేకంప వి. ఆము కాల్చడానికి వాడే అడవిచెట్టు కంప, కరముద్ది.

కలేజా వి. ధైర్యం.

హిం.ఉ. కలేజా. గుండె.

< ఉ. కలేజా.

కలొత్తుడు వి. కాలికి రాయిగుచ్చుకొన్నప్పటి బాధ.

కల్కటరు రూ.చూ. కలక్టరు. వి. జిల్లా అధికారి.

కల్కటేరు రూ.చూ. కలక్టరు. వి. జిల్లా ప్రధానాధికారి.

కల్కట్టె వి. ఆము కాల్పుకు ముళ్ళకంపల్ని తీసుకు రావడానికి వాడే వంగల కర్ర.

కల్కండ రూ.చూ. కల్కండము. వి. చక్కెర, పటికబెల్లం.

కల్కండము రూ. కలకండ, కలకండము, కల్కండ. వి. కండ చక్కెర, పటికబెల్లం. ప్రబంధ. 112.

సం. ఖణ్డ -. ముక్క, భాగం.

< కలు[2] + సం. ఖణ్డ-.

కల్కి[1] రూ.చూ. కలికి[1]. విశ. మనోజ్ఞమైన, అందమైన. మను.

5.63. వి. 1. అరది, మనోజ్ఞమైన అరది. ఉ.రా. 5.69 ; 2. దంట, నేర్పరి.

కల్కితనము రూ.చూ. కలికితనము. వి. దిట్టతనం, నేర్పు.

కల్కి² రూ.చూ. కలికి². వి. కొంగ.

కల్కితురాయి రూ.చూ. కలికితురాయి. వి. కొంగతల ఈకలతో చేసిన శిరోభూషణం.

కల్గోడి చూ. కలు².

కల్గించు చూ. కల్గు¹.

కల్గు¹ రూ.చూ. కలుగు. అ.క్రి. 1. కలదగు, కలవారగు. భార. ఆది. 6.291 ; 2. చాలు, ఓపు, సమర్థమగు. భార. విరా. 1.143 ; 3. సంభవించు. భార. విరా. 3.170 ; 4. పుట్టు. విక్ర. 1.39 ; 5. ఉండు, నిలుచు. విజయ. 3.15 ; 6. తగు, అర్హమగు.

కల్గించు రూ.చూ. కలిగించు. స.క్రి. 1. లభింపచేయు. ఉ.రా. 4.146 ; 2. ఉంచు, నిలుపు ; 3. వ్యక్తపరుచు ; 4. పుట్టించు.

కల్గు² రూ.చూ. కలుఁగు. వి. 1. గుహ, సొరంగం. అచ్చ.రా. యు. 445 ; 2. రంధ్రం, కన్నం ; 3. పుట్ట.

కల్గుకానుపుతపసి రూ.చూ. కలుగుకానుపుతపసి. వి. వాల్మీకి.

కల్చదం వి. కలపదం.

కల్చు రూ. కలుచు. స.క్రి. మోహించు, వలచు. కు.సం. 8.142.

కల్జు¹ రూ.చూ. కలుజు¹. వి. 1. రాకట్టు, శిలాబంధం ; 2. నూతిగోడ.

కల్జు² రూ. కలుజు². వి. కంసాలి, వడ్రంగి. రామలిం.శ. 23.

కల్జుకూర వి. అనేకరకాల కాయలతో వండినకూర.

కల్జువ్వి చూ. కలు².

కల్టేకు రూ.చూ. కల్లటేకు. వి. నీలగిరుల్లో పెరిగే ఒకచెట్టు (Dellinia bracteata).

కల్తి రూ.చూ. కలితి. వి. మిశ్రం. విఐ. మిశ్రితమైన, స్వచ్ఛం కాని.

కల్తీ రూ. చూ. కలితి. వి. మిశ్రం. విఐ. మిశ్రితమైన, స్వచ్ఛం కాని.

కల్త్రాతు వి. చిన్నదైనరాయి.

కల్దువ్వవేల వి. ఎఱ్ఱరంగుగల తువ్వనేల.

కల్దేగొడ్డు వి. ఎలుగ్గొడ్డు, ఎలుగుబంటి, కరిడి, కల్డి.

కల్దొక్కు రూ.చూ. కలదొక్కు. స.క్రి. కాళ్ళతోతొక్కి అదును కలుపు.

కల్నీళ్ళు వి. బియ్యం కడిగిననీళ్ళు, కడుగు.

కల్నేటు వి. కన్నెలేడి.

కల్నేత రూ.చూ. కలనేత. వి. 1. నిలువుకు ఒక రంగు, అడ్డానికి మరొక రంగుగల నూలుపెట్టి నేసిన గట్టి నేత ; 2. రంగుదారపు కండెలు బిగించిన నాడెలు మార్చుకొంటూ నేసిన నేత ; 3. నేతలో పోగులు కలిసిపోయేటట్టు చిక్కగా నేసిన నేత ; 4. అనితొక్కి, వలక కొట్టి నెయ్యటం.

కల్నేతచీర రూ.చూ. కలనేతచీర. వి. నిలువుపోగులు ఒక రంగువి పేకపోగులు మరో రంగువి పెట్టి నేసినరెండు రంగులచీర.

కల్నేయు రూ.చూ. కలనేయు. స.క్రి. రెండురంగుల పోగులు కలిపినేయు.

కల్ప రూ.చూ. కలప². వి. కొండమీదపెరిగే ఒకరకంమొక్క.

కల్పగంట వి. జొన్నకాదలా ఉండే కలుపుమొక్క.

కల్పవింపు రూ.చూ. కలపవింపు. స.క్రి. నేసినబట్టచుట్టటానికి దోనె పలకతిప్పు.

కల్పపుల్ల రూ.చూ. కలపపుల్ల. వి. పన్నెకట్టుబడిలో దువ్వెన పళ్ళమాదిరిగా వరసగా కట్టిన కలపజొన్న మొ. వాటిపుల్ల.

కల్పు¹ రూ.చూ. కలుపు¹. అ.క్రి. చేర్చు, కూర్చు. వి. 1. కలయిక ; 2. పైరు మొ. వాటిలో కలిసి మొలిచినగడ్డి మొ. ; 3. పెరుగు, మిశ్రదధి.

కల్పుఁగోలు రూ. కలుపుఁగోలు. వి. మైత్రి, ఐకమత్యం. చంద్రాంగ. 3.108 ; కల్పుజారు రూ.చూ. కలుపుచాలు. వి. 1. కొంద్రకలిపేచాలు, 2. నాటువేయటానికి ముందు మాగాణిలో దున్నిన ఆఖరిచాలు. కల్పుజాలు రూ.చూ. కలుపుచాలు. వి. 1. కొంద్రకలిపేచాలు ; 2. నాటువేయటానికి ముందరదున్నిన ఆఖరిచాలు.

కల్పు² చూ. కలుచు. రూ. కలుపు². వి. మోహం, వలపు. కు.సం. 5.74.

కల్పుమాదం వి. మట్టి, నీరుకలిపిఅదునుతొక్కడం.

కల్పేయు రూ.చూ. కలపవేయు. స.క్రి. నేతనేసేటప్పుడుపడుగుతో నాడె వేసిన తర్వాత పోగుదగ్గర పడేట్లు చేతిపలకతో అదుము.

కల్పొప్ప చూ. కలు².

కల్మ¹ రూ.చూ. కలం⁴. వి. అరటి, నారింజ మొ. వాటిఅంటు, కొమ్మకుకట్టేఅంటు.

కల్మ² వి. సుమారు అయిదంగుళాలమందంలో ఉండే చిక్కని రాతిపొర.

కల్మకిందచచ్చు వి. రాతిగనిలోని పొర, చెక్కలుచెక్కలుగా ఉండి రాయి సరిగా రానిపొర. కల్మమీదిచెక్కు వి. రాతిగనిలోని మూడోపొర, గోడకట్టుబడికి పనికివచ్చే రాయిగల పొర.

కల్మతోక వి. 1. నల్లటితోకకుచ్చు ; 2. తెల్లటితోకకుచ్చు.

కల్మి రూ.చూ. కలిమి¹. వి. కలగడం, ఉండటం. భార. అరణ్య. 4.784 ; 2. పుట్టుక. మార్క. 8.206. ; 3. తటస్థించడం. ప్రబో. 2.50 ; 4. అరవటం, కావటం. రఘ. 2.14 ; 5. సంపద, ఐశ్వర్యం.

కల్మిరాయి వి. గోడలకట్టుబడికి పనికివచ్చేరాయి.

కల్మే రూ.చూ. కలం⁴. వి. అరటి, నారింజ మొ. వాటిఅంటు, కొమ్మకుకట్టే అంటు.

కల్యాట్లు వి.బ.వ. అగచాట్లు, ప్రయాసలు.

కల్యాణతిలకంఅంచు వి. పెండ్లిబొట్టుమాదిరిగా, మూడేసి చుక్కలు రెండువరసలుపెట్టి, వాటికిమధ్యనిలువుగీరలు పడేట్టు డిజైను నేసిన అంచు.

< సం. కల్యాణతిలక- + -ముఅంచు.

కల్యాణము వి. వివాహం.

సం. కల్యాణ-. అందం, శుభం, సుఖం, అదృష్టం.

<నం. కల్యాణ- (అర్థవిపరి.).

కల్యామాకు రూ.చూ. కరివేపాకు. వి. కరింపాకు.

కల్ల[1] విశ. 1. అసత్యమైన. భార.శల్య. 2.281 ; 2. మాయా కల్పితమైన. అచ్చ.రా.యు. 57 ; 3. దొంగస్వభావం కల. అచ్చ.రా.యు. 6.416; 4. తెచ్చిపెట్టుకొన్న; వి. 1. తప్పు, నేరం. భీమ. 3.193 ; 2. భంగం, హాని. పరమ. 3.297 ; 3. అసత్యం. ఆం.భా. 1.116 ; 4. పరుష వచనం ; 5. మోసం.

క. కళ్ (కళ్డ్). దొంగలించు ; కళ. దొంగతనం; కళ్ళ, కళ. దొంగ ; కొడ. కళ్ళో. దొంగతనం, అబద్ధం ; కళ్ళి. ఆడదొంగ : తు. కళ్ళ. మోసమైన, నిజాయితీలేని ; త. కళ్ (కళ్ట్-కట్). దొంగలించు, వంచించు ; కళ్ళల్. దొంగలించటం ; కళ్ళన్. దొంగ, బందిపోటు, మోసగాడు; కళ్ళి. ఆడదొంగ, పనిదొంగ ; మ. కళ్ళమ్. దొంగతనం. దొంగసంతకంచేయడం, దొంగరవాణా; తె. కొల్ (కొల్డ్-). దొంగిలించు ; కొల్న. దొంగ ; గోం. కల్లాన్, కల్లిన. దొంగిలించు ; కల్లా. కల్లె, కల్వల్. దొంగ ; కొండ. కళ్వ (కళ్డ్). దొంగిలించు : కురు. కల్‌బస్. దొంగ ; మాల్తో. క్వెల్. దొంగిలించు, దోచుకొను.

<మూ.ద్రా. కళ్-.

కల్లగుట్టు వి. తెచ్చిపెట్టుకొన్న గాంభీర్యం. ఆము. 2.58. కల్లగుల్ల వి. బొంకులపోగు, అబద్ధాలాడేవాడు. ఒంటి. శ. 17. కల్లచేయు రూ.చూ. కల్లసేయ, మోస పుచ్చు. కల్లచ్చులు వి.బ.వ. తప్పుతూనికకట్లు. కల్లజగడము వి. అబద్ధపు పోట్లాట. కల్లతనము వి. 1. వంచన, మోసం. భాగ. 6.5 ; 2. నేరం, తప్పు. భాగ. 9.14 ; 3. చెడ్డతనం, దుశ్చేష్ట. కాశీ. 4.90. **కల్లబొల్లికబురులు** వి.బ.వ. మాయమాటలు. **కల్లబొల్లిమాటలు** వి.బ వ. మాయమాటలు. కల్లరి విశ. అసత్యమైన. శుక. 1.55. వి. 1. దుష్టుడు, దుష్టురాలు. భాగ. 10.93; 2. వంచ కుడు, మాయలాడు. దశా. 8.189 ; 3. తప్పుచేసిన వాడు, అపరాధి. సారంగ. 2.15; 4. గదరి, దిట్ట. చంద్రాంగ. 2.74; 5. అసత్యమాడేస్త్రీ. చెన్నబసవ. 2.24. కల్లరికత్తె వి. మోసకత్తె, అబద్ధాలాడేస్త్రీ. కల్లరితనము వి. సాహసకృత్యం. రాజ.వి. 3.45. కల్లరీఁడు వి. దొంగ, మోసరి. సాం. ని. 2.12 కల్లలుపెనచు స.క్రి. అబద్ధాలు సృష్టించు. ద్వి. కల్యా. 129. కల్లవచ్చు అ.క్రి. కీడు కలుగు. కల్లవాటు(-పాటు) వి. కలత, కళవళం. సారంగ. 11.16. పం. కల్లవావు వి. 1. నొప్పిలేనివావు; 2. పొదుగు లేదా గంగడోలు మీదివాపు. కల్లవెల్లియగు అ.క్రి. చెల్లా చెదరగు. బసవ. 4.34. పం. కల్లసేయు (-చేయు) రూ. కల్లచేయు. స.క్రి. మోసపుచ్చు. ద్వి. హరిశ్చ. పూ. 1953.

కల్ల[2] వి. తోట మొ. వాని వెలుగు, కట్టువ, ముళ్ళకంపనాటి ఏర్పాటు చేసినదడి. ఆం.భా. 2.12. ఉ.హరి. 4.308.

కల్లగడ్డ వి. కంచెగా పెంచబడే ఒకరకం చెట్టు (Rhus-mysorensis). కల్లచాలు వి. ముళ్ళకంపతో వేసిన కంచె వరస. ముళ్ళకంచె.

కల్ల[3] వి. ఆముకాల్చడానికి ఉపయోగించే ఒక చెట్టు.

కల్లం రూ.చూ. కళ్ళము. వి. బట్టిదగ్గరున్న చదును చేసిననేల.

కల్లంలోకొలుచుకపోవు చూ. కళ్ళము. అ.క్రి. చేసిన ప్రయత్నం వృథాపోవు.

కల్లంగడి చూ. కల్లు[1].

కల్లచ్చు చూ. కల్లు[2].

కల్లటిక చూ. కల్లు[1].

కల్లటేకు రూ. కల్టేకు. వి. నీలగిరుల్లో పెరిగే ఒకచెట్టు (Dellenia bracteata).

కల్లడి విశ. పొంగే స్వభావం కల.

కల్లము వి. 1. ముప్పైరెండు విన్నాణాల్లో ఒకటి, మల్లబంధ విశేషం. ప్రబంధ. 88, 2. రతిబంధ విశేషం. రాధికా. 6.137.

కల్లరావి వి. కొండరావిచెట్టు, తెల్లని కర్రకలిగిన ఒకరకం చెట్టు (Ficus Arnotliana).

కల్లరీఁడు చూ. కల్ల.

కల్లరు రూ.చూ. కల్లరుజు. వి. మత్స్యవిశేషం.

కల్లరుజు రూ. కల్లరు. వి. మత్స్యవిశేషం. హంస. 4.187.

కల్లవెల్ల వి. గజిబిజి.

కల్లాం రూ.చూ. కళ్లము. వి. బట్టీలదగ్గర చదును చేసిన నేల.

కల్లాకపటములేని చూ. కల్ల[1]. విశ. అమాయకమైన, నిర్మల మైన.

కల్లాపు రూ.చూ. కలయంపి. వి. పేడకలిపి చల్లిననీరు.

కల్లాస చూ. కల్లు[1].

కల్లి[1] రూ.చూ. కళ్లి. వి. నాగజెముడు లేదా నన్నజెముడు, ఒక కంచెమొక్క.

కల్లి[2] వి. 1. గ్రామదేవతల కొలుపులలో నిప్పులగుండం బదులు భక్తులు తొక్కడానికి పరిచిన మడిముళ్ళ పోగు ; 2. కష్టమైనపని నెరవేర్చడం ; 3. అల్లరి.

కల్లిచేష్టలు వి.బ.వ. చిన్నపిల్లలు చేసేతెలివైన ముచ్చట చేష్టలు.

కల్లి[3] రూ.చూ. కలీ. వి. రాతిబండల్లో ఉండేమట్టి, సున్నం కాల్చిన తర్వాత మిగిలిన రాయి.

కల్లిసున్నం వి. సున్నపురాతిని కాల్చి దబ్బాలకెత్తిన సున్నం.

కల్లి[4] అవ్య. పక్క, వెంట, వంక.

<-కు + వెళ్లి.

కల్లివకనేల చూ. కల్లు[2].

కల్లీ రూ.చూ. కలీ. వి. సున్నంకాల్చిన తర్వాత మిగిలినరాయి.

కల్లు[1] రూ. కలు[1]. వి. 1. మద్యం, సుర. కు.సం. 2.60. భార. విరా. 2.93 ; 2. ఒకవిధమైన మద్యం. రం.రా. అయో.

క. కళ్, కళ్ళు, కల్లు, కల్లు ; కొడ. కళ్ళి. మద్యం ; తు. కలి. తాటికల్లు ; త. కళ్. కల్లు, తేనె ; కళి. మత్తిలు, మత్తు, ఉత్సాహం, మదం; కళిప్పు. మత్తు ; మ. కళ్, కళ్ళు. కల్లు ; కో. కళ్. తాటికల్లు, సారా ; గోం. కల్ (కద్దా). పులబెట్టినమద్యం, కల్లు, బీరు, నీళ్లకలిపినసారా, ద్రాక్షసారా ; కువి. యఱు, కాయూ. కల్లు ; కాయూ . దేశి సారా ; కాడు. కల్లు ; మారకాడు. సగ్గుబియ్యంసారా ;

కొలా. (కిన్). కల్. కల్లు ; నా. కల్.

నం. కల్యా. సారా. (మైకంకలగచేసేది.) ; ప్రా. కల్లా. సారా ; కల్లాల. సారా అమ్మేవాడు ; హిం. కల్ (వ)అర్, కలార్. సారా ; మరా. కడ్. మత్తిలు, కడంగ -. మైకంకలిగించేసారా.

<మూ.ద్రా. *కళ్.

కల్లంగడి వి. సారాకొట్టు. కల్లటిక వి. సురాభాండం, కల్లుకుండ. వేమన. 3.170. కల్లాన వి. కల్లుమీద ఆన. కల్లుకడవ రూ.చూ. కల్లుగడవ. వి. కొబ్బరికాయ. కల్లుకద్ద వి. కల్లు పోయడానికి, తాగడానికి వాడే చిన్నమట్టిపాత్ర. కల్లుకుండ వి. కల్లుతో ఉన్నకుండ. కల్లుగడవ రూ. కల్లుకడవ. వి. కొబ్బరికాయ. కల్లుగలాసు రూ. కల్లుగిలాసు. <కల్లు + ఇం. glass. కలుగిన్నె వి. కల్లుతాగే గిన్నె. కల్లుగిలాసు రూ.చూ. కల్లుగలాసు. వి. కల్లుతాగే చిన్నమట్టిలోటా. <కల్లు + ఇం. glass. కల్లుగీన వి. కల్లుగీతలో ఈత చెట్టుకు కట్టే మట్టికడవ. కల్లుగుబ్బ రూ. కల్లుగొబ్బ. వి. అడుగున సన్నంగా పైన వెడల్పుగాఉండే చిన్నమట్టిపాత్ర. కల్లుగురిగ రూ. కల్లుగురిగి. వి. కల్లుతాగడానిక గ్లాసులాగ పొడుగ్గా ఉండే మట్టిపాత్ర. కల్లుగురిగి రూ.చూ. కల్లుగురిగ. వి. కల్లుతాగడానికి గ్లాసులాగ ఉండేమట్టిపాత్ర. కల్లుగొబ్బ రూ.చూ. కల్లుగుబ్బ. వి. అడుగున సన్నంగా పైన వెడల్పుగా ఉండేచిన్నమట్టిపాత్ర. కల్లుతేట వి. కల్లుపైన తేరినతేట. కల్లుత్రాగుట వి. సురాపానం. కల్లుపడి వి. కల్లుకొలిచి పోయడానికి వాడేమట్టిపాత్ర. కల్లుపాక వి. కల్లుఅమ్మేపాక. కల్లుపెంట వి. కల్లుఅమ్మేచోటు. కల్లుబింకి వి. అడుగుపలకలాగ మూతి పొడుగ్గా బుంగగా ఉండి కడవకన్నచిన్నదిగా ఉండే మట్టిపాత్ర. కల్లుబుంగ వి. కల్లుగీసేచెట్టుకు కట్టే మట్టికడవ. కల్లుబొప్పి వి. కల్లు తాగ డానికి వాడే చిన్నమట్టిపాత్ర. కల్లుముంత వి. కల్లు తాగ డానికి లేదా కల్లుకొలవడానికి వాడే మట్టిపాత్ర. కల్లురేగు అ.క్రి. పశువులు మిక్కిలి కలతపడు. కల్లులొట్టి వి. కల్లు తీయడానికి తాటిచెట్టుపైభాగంలో గీతకింద కట్టడానికి మెడ పొడవుగా మూతి బుంగగా ఉండే మట్టి పాత్ర. కల్లువర్ధన వి. కల్లువడ్డించడం. కల్లువడ్డింపు వి. కల్లువర్ధన. కల్లువెల్లి వి. సురాసముద్రం. కల్లుసంద్రము వి. కల్లు సముద్రం. కల్లూట వి. అప్పుడప్పుడు ఆగివచ్చే ఊటబొట్లు. <కల్లు + ఊట.

కల్లు² రూ. కలు². వి. ౙా. 1. రాయి. కు.సం. 2.60 ; 2. బండి చక్రం, బండికన్ను. భార. కర్ణ. 3.341.

క. కల్, కల్లు, కలు, కడల్, కల్, కబ్, కన్. రాయి, గట్టివస్తువు ; కొడ. కల్లి. రాయి ; తు. కల్లు. రాయి ; త. కల్ (కఌ్, కన్). రాయి, గులకరాయి, రత్నం, మైలురాయి ; కల్లన్. రాతిగుండె కలవాడు ; మ. కల్లు. రాయి ; కల్, కల్లు. రాయి, రత్నం; కల్ల. గాజుపూసలు ; కో. కల్. రాయి, మైలురాయి ; పర్జి. కెల్. రాయి ; గ. ఒల్లా. కండ్ (ఏ.వ.), కండు. రాయి. కండిల్ (బ.వ.). రాళ్ళు ; బ్రా. పెద్దగుండ్రాయి.

<మూ.ద్రా.*కల్.

కల్లచ్చు వి. ఒరగల్లు. బసవ. 4.127. కల్లిసకనేల వి. నల్లటి ఇసకనేల. కల్లుగానుగ రూ.చూ. కల్లుగాన్గు, రాతి గానుగ. కల్లుగాముఁగ రూ.చూ. కల్లుగాన్గు. వి. రాతిగానుగ. కల్లుగాన్గు రూ. కల్లుగానుగ, కల్లుగానుఁగ. వి. రాతిగానుగ. సానంద. 3.57. కల్లుజువ్వి రూ.చూ. కలుజువ్వి. వి. ఈడలు, తెల్లనిక్ర్ర కలిగిన ఒకచెట్టు (Ficus tomentosa). కల్లుప్పు వి. రాతిఉప్పు, సైంధవ లవణం. కల్లురాయి వి. వేయించిన చింతగింజల్ని చితగ్గొట్టే గుంకటి రాయి. కల్లువడు(-పడు). అ.క్రి. స్తంభించు, చేష్టలుడుగు, రాపడు. మను. 5.19. కల్లేఱు (కల్లు + ఏరు) వి. ౙా. 1. పట్టెనంలోని వీరభద్ర పర్వతపాద మూలంలో పారే ఒక ఏరు. కాశీ. 3.28 ; 2. సెలయేరు.

కల్లు³ వి. కత్తి మొ. వాటి వాదరలో ఏర్పడిన చిన్నగండి.

కల్లు⁴ వి. బండి కుండను పూటీని కలిపేకొయ్య.

కల్లూట చూ. కల్లు¹.

కల్లె వి. మొక్క.

కల్లెం వి. మరమగ్గం బొమ్మకు, నిలువు పట్టెకు ఏటవాలుగా బిగించిన కర్ర.

కల్లెగూర (-కూర) రూ. కలగూర. వి. 1. తోటకూరలా ఉండే ఒకరకం ఆకుకూర ; 2. పెక్కు దినుసులు కలిసిన కూర.

కల్లెర వి. 1. తరంగం, క్రీరం. మా. 1.132 ; 2. సురగ.

కల్లెడు రూ.చూ. కల్లేడు. వి.ౙా. ఒకానొక పిట్ట. సుద. 3.194.

కల్లెత్తు వి. అరికాలికి ముల్లు మొదలైనవి గుచ్చుకొని దుర్మాంసం పెరగడం.

క. కల్లొత్తు అరికాలిలో రాయి గుచ్చుకొని పెరిగిన దుర్మాంసం.

కల్లెలుక రూ.చూ. కల్లెల్క. వి. పొలంలో కలుగుల్లోఉండే ఎలక.

కల్లెల్క రూ. కల్లెలుక. వి. పొలంలో కలుగులో ఉండే ఎలక. మను. 4.25.

<కల్లు² + ఎల్క.

కల్లేకు రూ.చూ. కళ్ళేకు. వి. లేత తమలపాకు.

కల్లేడు రూ. కల్లెడు. వి. ౙా. ఒకానొక పిట్ట. మను. 4.58.

కల్లేపు రూ.చూ. కలయంపి. వి. పేడ కలిపిన నీళ్లు.

కల్లేఱు చూ. కల్లు².

కల్లోలము వి. అలజడి.

<సం. కల్లోల-. అల. (అర్థవిపరి.)

కల్వ రూ.చూ. కలువ². వి. ఉత్పలం, కలువ. ఉ.రా. 2.124.

కల్వకంటి రూ.చూ. కలువకంటి. వి. కలువలలాంటి కన్నులున్న ఆడది. నీల. 2.77. కల్వరారాయి వి. చంద్ర కాంత శిల. అచ్చ. రా. బాల. 214. కల్వతేకు రూ.చూ. కలువతేకు. వి. 1. కలవరేకు. వేంక. ఆం. 2.75 ; 2. పిరు దుల మీది నక్షత్రం. కల్వలదొరదారి వి. 1. పార్వతి, గౌరి ; 2. శివుడు. కల్వలయనుఁగు రూ.చూ. కలువల యనుంగు. వి. చంద్రుడు. అచ్చ.రా.బాల. 98. కల్వలసామి వి. చంద్రుడు. ముకుంద. 2.183.

కల్వడగ రూ.చూ. కలివడగ. వి. ఉత్సవసమయంలో ఎత్తే ధ్వజం, తెండా. కు.సం. 12.205.

కల్వడము¹ రూ.చూ. కలివడగ. వి. ఉత్సవాల్లో ధ్వజస్తంభా

లకు వేలాడగట్టే కలవపూదండ, ప్రాలంబమాలిక.

కల్వరము[2] రూ.చూ. కలువడము[2]. వి. వితానం, మేలుకట్టు.

కల్వపువ్వంచు వి. కలవపువ్వు ఆకారంలో డిజైనుపడేట్టు నేసిన అంచు.

<కల్వ+పువ్వు+అంచు.

కల్వము రూ. కలువము. వి. మందునూరే రాయి. నవనాథ. 5.200.

కల్వరం రూ.చూ. కలవారి. వి. కొడవలి.

కల్వరించుకొను చూ. కలవరము.

కల్వారి రూ.చూ. కలవారి. వి. కొడవలి.

కల్వారు[1] రూ.చూ. కలవారి. వి. గడ్డికోయటానికి, పైరు కలుపు తియ్యటానికి పనికివచ్చే కొడవలి.

కల్వారు[2] చూ. కల[2].

కల్వె రూ.చూ. కలివె[1]. వి. కరమర్దం, ఓక. సారంగ. 2.79. పు. 20 పం.

కల్హారము రూ. కలహారము, కలుహారము. వి. కహ్లారం, సౌగంధికం. ఎరుపు తెలుపు కల్గిన సుగంధభరితమైన కలువపువ్వు.

నం. కహ్లార-. సౌగంధికం ; ప్రా. కల్హార-.

<ప్రా. కల్హార-.

కళ వి. 1. మూర్ఛ. కువ.చ. 2.139 ; 2. మూర్ఛన ; 3. ఉపశాఖ, రెమ్మ.

క. కల. మూర్ఛన, మధురమైనస్వరం.

కళపట్టు రూ. కళవట్టు. అ.క్రి. మూర్ఛనొందు, సొమ్మసిల్లు. దశా. 10.160. కళబుట్టు(-పుట్టు) అ.క్రి. మూర్ఛనొందు. కళవట్టు(-పట్టు) రూ.చూ. కళపట్టు. అ.క్రి. కళపట్టు. కళవాఱు(-పాఱు) స.క్రి. ఆళపడు. విప్ర. 4.16.

కళకళలాడు అ.క్రి. 1. సుందరంగాఉండు ; 2. సంతోషంగా ఉండు.

క. కళ, కఱ. కాంతిగా ; కళకళైసు. మెరయు, కాంతివంతంగాఉండు.

కళంకు రూ.చూ. కలంక. వి. మచ్చ.

కళంగిడి రూ.చూ. కళంగిరి. వి. పుచ్చకాయ.

కళంగిరి రూ. కళంగిడి. వి. పుచ్చకాయ. (Eucumis Colocynthis).

కళది రూ.చూ, కలది. వి. కందురుచెట్టు, గుండ్రని ఆకులు ఎక్కువ కొమ్మలు కలిగి తినడానికి పనికివచ్చే పచ్చని పళ్ళు కాసే చెట్టు (Grewia Pupilifolia).

కళపెళ రూ. కళిపెళ. వి. 1. అరిచినప్పుడయ్యే శబ్దానుకరణం. అష్ట. మ.క. 2.70. పు. 20 పం. ; 2. ఉడుకుతున్నపుడయ్యే శబ్దానుకరణం. నీలా. 3.34.

క. కళ. అన్నం ఉడుకుతున్నపుడయ్యే శబ్దానికి అనుకరణం, జనసందోహం చేసే శబ్దం. కలకలసినగు. గట్టిగానవ్వు ; గలగల, గళగళ. కటుక్కుమనే శబ్దం, గడగడధ్వని ; కలకల. శబ్దం, పక్షుల కలకలం ; తు. కలకల. కలకల శబ్దం, గలగల. కంకణాలధ్వని; త. కలకల. (-ప్ప్-త్) గలగల ధ్వనియగు ; కళకళప్పు, కళకళమ్. రణగొణధ్వని ; కొ. గలగల. కలకలశబ్దం ; మాల్తో. క్వల్. క్వ్లలే ; నీళ్లకదలిక, గవ్వలనవ్వడి.

నం. కల. అస్పష్టధ్వని, మధురధ్వని ; కలకల-. అవ్యక్తధ్వని.

కళపొయ్యి వి. ఒకపొయ్యికి కట్టెలుపెట్టి మంటవేస్తే పక్కనున్న రెండో పొయ్యికికూడా మంట వ్యాపించడానికి వీలుగా చేసినట్టి జాయింటు పొయ్యి.

కళవరము వి. మల్లబంధ విశేషం. ఉ. హరి. 3.69.

కళవళపడు చూ. కళవళము.

కళవళపాటు చూ. కళవళము.

కళవళమగు చూ. కళవళము.

కళవళము రూ. కలవరము, కలవలము. వి. 1 నిద్ర, మోహం, మొ. వాటివల్ల కలిగే కలవరింత. శృం. నై. 3.96 ; 2. సంభ్రమం, తొందర, తొట్రుపాటు. కాశీ. 5.66 ; 3. వ్యాకులత్వం, క్షోభం. శుక. 3.375.

క. కళవళ. కలవరపాటును సూచించే శబ్దం ; కళవలికె. కలవరం. నిస్పృహ; కళవళిసు. కలవరపడు; తు. కళవళ. చింత, దుఃఖం; త. కలవలమ్. మానసిక సంక్షోభం, కలవరం ; కలవరి. క్షోభించు.

కళవళపడు స.క్రి. 1. సంభ్రమించు. భాగ. 4.339 ; 2. కలతపడు. జైమినీ. భా. 4.151. కళవళపాటు వి. 1. తొట్రుపాటు. నీలా. 3.14 ; 2. కలత. కళవళమగు అ.క్రి. క్షోభించు, కళవళపడు. నృసింహ. 4.139. కళవళించు రూ. కడవడించు. అ.క్రి. 1. కలతపడు. భార. విరా. 2.31 ; 2. తొట్రుపడు. ఉ. హరి. 5.270 ; 3. చలించు. ఉ.హరి. 5.276 ; 4. విరహవ్యథపొందు. శృం.నై. 2.116 ; 5. కలవరపడి అరచు. కాశీ. 4.12.

క. కళవళిసు. దుఃఖించు, తొట్రుపడు.

కళవళిక వి. పోలిక.

కళవళించు చూ. కళవళము.

కళవసము రూ.చూ. కడవసము. వి. ధరించటానికుపయోగించే తోలు. కువ.చ. 2.35.

కళసిబ్బి వి. నగభాగం వరకు రంధ్రాలుండి గంజివార్పుకు వాడే రెండంచులతో ఉండే మట్టి మూకుడు.

కళాచిక వి. తమ్మపడిగం. ఆం.భా. 2.168.

నం. కలాచికా. ప్రకోష్ఠం, ముంజేయి మొదలు మోచేతి వరకు ఉండే ప్రదేశం.

<నం. కలాచికా. (అర్థవిపరి.).

కళాచికలు వి.బ.వ. నాట్యభంగిములు.

కళాంజి రూ.చూ. కాళంజి. వి. తమ్మపడిగం, తమ్మ ఊసే పాత్ర. అహల్యా. 5.19.

కళాయి రూ. కలాయి, కళాయా. వి. 1. ఇత్తడి పాత్రలు మొ. పూసే తగరం పూత ; 2. అద్దానికి వెనకపూసే పూత ; 3. కళాయిగల గంగాళం ; 4. పిండి కలపడానికి వాడే కంచంలాగ ఉండే అంచున్న మూకుడు.

క. కలయి. తగరపుపూత ; మ. కలాయి. తగరపు పూత.

కళాయిపెనము వి. బాండీ మాదిరి లోతుగా ఉండి పట్టుకోడానికి వీలుగా చెవులుగల మట్టి పాత్ర.

కళాయా రూ.చూ. కళాయి. వి. పాత్రలకు తగరం పూయడం

చిలుము పట్టకుండా ఉండటానికి పాత్రలకు పూసే తగరపు పూత.
కళావతు వి. బట్ట అంచులకుగాని కమ్ములకుగాని, డిజైన్ల కోసంగాని వాడే నన్నటి మెరపు దారం.
కళావంతులఇనాం చూ. కళావంతులు.
కళావంతులు రూ. కలావంతులు. వి.బ.వ. వేశ్యలు.
కళావంతులఇనాం వి. దేవదాసీలకు వారి సేవకు పారితోషికంగా జమిందారులు, నవాబులు మొ. వారు ఇచ్చిన భూమి.
కళావరంచు చూ. కళావరు.
కళావరిఅంచు చూ. కళావరు.
కళావరు రూ. కలావరు. వి. 1. పేకముక్కల్లో ఒకదాని పేరు; 2. కళావరు చుక్క మాదిరిగా నేసిన డిజైను.
<ఇంగ్లి. క్లోవర్. ఒకరకం పేకముక్క పేరు.
కళావరంచు రూ. కలవారంచు, కలావరుఅంచు. కళావరిఅంచు కిలావరంచు. వి. కళావరుచుక్క ఆకారంలో డిజైన్లు నేసిన అంచు. కళావరిఅంచు రూ.చూ. కళావరంచు. వి. కళావరుచుక్క మాదిరిగా నేసిన డిజైను.
కళాశీ రూ.చూ. కలాసి. వి. కూలీ, పడవ మీది పనివాడు.
కళాసగందపొడి వి. సున్నం మొ. లేపన ద్రవ్య విశేషం.
కళాసము రూ.చూ. కడపసము. వి. ధరించడానికుపయోగించే తోలు. శృం.నై. 6.115.
కళాసి[1] వి. నాట్యవిశేషం. శ్రీరం.మా. 4.162.
కళాసిక రూ. కలాసిక. వి. 1. తాండవాదులచివర చేసే నృత్యవిశేషం. శృం.నై. 8.187; 2. ముగింపు. పాండు. 4.37. కళాసించు అ.క్రి. 1. కళాసిక చేయు. కాశీ. 3.23; 2. అలయు. విక్ర. 5.61.
కళాసి[2] రూ.చూ. కలాసి. వి. ఓడలో పని చేసే వాడు.
కళాసువా(డు చూ. కళాసి[2]. వి. ఓడలో పనిచేసేవాడు.
కళి వి. సంకటి.
<త. కళి. సంకటి.
కళికతీగ వి. బండిమురుదుడుతీగ (Ealycopteris floribunda).
కళింగ చూ. కలింగలు. వి. చెరువులో ఎక్కువగా ఉన్న నీరు పార్లి పోవటానికి పల్లంగా ఉన్న చివర కట్టిన రాతి కట్టడం.
కళింగళం చూ. కలింగలు. వి. ఆనకట్ట, అడ్డకట్టు.
కళిపెళ రూ.చూ. కళపెళ. వి. బాగా కాగటం యొక్క అనుకరణం.
కళిపారన వి. కొండ జువ్వి చెట్టు. ఇతర చెట్ల మీద పెరిగి ఆ చెట్లను చంపివేసే ఒక చెట్టు. (Ficus gibbosa).
కళుకు[1] రూ. కళ్కు[1]. విశే. ప్రకాశవంతమైన. వసు. 5.113. వి. 1. కాంతి. ఘటికా. 1.1; 2. పొడి. కళా. 1.10; 3. కిరణం ఆం.భా. 1.82.
క. కలె, కళకళె, కాంతి, కిరణం, అందం, గుర్తు.
కళుకు[2] రూ. కళ్కు[2]. వి. పక్షి భేదం. ఆం.భా. 2.98.
కళుపుకల్ల వి. ఆము కాల్చుకు వాడే ఒకరకం ముళ్లకంప.
కళేబరము వి. 1. శవం; 2. శరీరం.
సం. కలేబరం-. శరీరం. (అర్థ వివరి.).
కళ్కు[1] రూ.చూ. కళుకు[1]. విశే. ప్రకాశవంతమైన. వి. 1. కాంతి; 2. కిరణం; 3. పొడి.
కళ్కు[2] రూ.చూ. కళుకు[2]. వి. పక్షి భేదం. ఆం.భా. 2.98.
కళ్టి వి. ఎలుగుబంటి.
కళ్యము రూ.చూ. కళ్లియము. వి. కళ్లెం. భార.అరణ్య. 1.95.
కళ్లము రూ. కల్లం, కల్లాం. వి. 1. ధాన్యం నూర్చే చోటు. ఆము. 4.13; 2. బట్టి దగ్గర ఉన్న చదును చేసిన నేల.
కళ్ళంచెయ్యటం వి. 1. వడ్లు మొ. ధాన్యాల్ని నూర్చడానికి అనువుగా నేలను తయారుచేయటం; 2. వెరజల్లడం, అపరిశుభ్రంగా ఉంచడం. కళ్ళంపూజ వి. కళ్లంలో కంకి కుప్పకు చేసే పూజ.
కళ్లాలు స్త్రీ ప్రత్యయం. (ఇది సమాసాంతాల్లోనే ఉంటుంది) అలు వంటిది. వేంక. పంచ. 4.412.
< - కళ్ + మూ.ద్రా. *అళ్.
కళ్లి రూ. కల్లి[1]. వి. జెముడు. చంపూ.రా. 7.33.
కళ్లియము రూ. కళ్యము, కళ్లెము, కళ్యాము, కళ్ళెము. వి. కళ్ళెం. కవిక. 2.72.
సం. ఖలీన-, ఖలీన-. కళ్లెం; ప్రా. ఖలిణ, ఖలీణ. అ.మా. ఖలిణం.
క. కడియాణ, కడివాణ, కడ్డియన-. కళ్లెం; కొడ. కడ్ వళమ్. కళ్లాలు; తు. కడివాణ; త. కటివాళమ్. గుర్రం కళ్లెం; మ. కట్వాళమ్. ముక్క; తె. కడణమ్. (కడాంట్) కళ్లెం.
<ప్రా. ఖలిణ-.
కళ్లె రూ. కళ్ళ, కళ్ళియ, గళ్ల, గళ్లె. వి. శైత్యం వల్ల చిక్కబడిన ఉమ్మి. అచ్చ.రా.కిష్కిం. 66.
కళ్లెము రూ.చూ. కళ్లియము. వి. ఖలీనం. దశా. 2.66.
కళ్ళ రూ.చూ. కళ్లె. వి. శైత్యం వల్ల చిక్కబడిన ఉమ్మి. నృసింహ. 2.69.
కళ్ళంచెయ్యటం చూ. కళ్లము.
కళ్ళంపూజ చూ. కళ్లము.
కళ్ళాపి రూ.చూ. కలయంపి. వి. పేడ కలిపిన నీళ్ళు.
కళ్ళాపు రూ.చూ. కలయంపి. వి. పేడ కలిపిన నీళ్ళు.
కళ్ళాము రూ.చూ. కళ్లియము. వి. కళ్లెం.
కళ్ళి వి. రాశి, పోగు.
కళ్ళికోటపెంకు వి. యంత్రంలో తయారు చేసిన పెంకు, బరువుగా మందంగా ఉంటుంది.
కళ్ళియ రూ.చూ. కళ్లె. వి. శైత్యం వల్ల చిక్కబడిన ఉమ్మి.
కళ్ళీ వి. లాల్చీ, కాలరులేని వదులైన జుబ్బా.
కళ్ళె వి. రంగుపూత.
కళ్ళెప రూ.చూ. కలయంపి.ఉదయంపూట వాకిట్లో జల్లే పేడ నీళ్ళు.
కళ్ళెపువ్వు వి. కలువపువ్వు.
<కల్వ పువ్వు <కలువ పువ్వు.
కళ్ళెము రూ.చూ. కళ్లియము.
కళ్ళేకు రూ. కల్లేకు. వి. లేత తమలపాకు.
కళ్ళేప రూ.చూ. కలయంపి. వి. ఉదయం పూట వాకిట్లో జల్లే పేడ నీళ్ళు.

కవ వి. 1. శిశుద్వయం. కు. సం. 8.12 ; 2. యుగళం, జోడు. హర. 3.4 ; 3. పన్నెదండెలకు బిగించినపుల్ల మధ్య వెలితి, రెండు పడుగు పోగులు పట్టేవెలితి. విజ. రెండు. భార. విరా. 5.45.

క. కవల్-, యుగళం, జత ; తు. కబ. వేళ్ళమధ్య ప్రదేశం ; త. కవలై. అనేకదారులు కలిసిన చోటు ; మ. కవ, యుగళం. రెండుకొమ్మలకలయిక, శృంగాటం, కాళ్ళ మధ్య ఖాళీస్థలం; కవల. రెండు మార్గాలు కలసిన ప్రదేశం.

కవకట్టె రూ. కవరకట్టె. వి. రాగోల, ముళ్ళకంపలు ఎత్త టానికి ఉపయోగించే పంగల కఱ్ఱ. **కవగూడు (-కూడు)** అ.క్రి. 1. జతగాకలియు. ఇందు. 3.56 ; 2. రతికి కూడు. **కవగూర్చు (-కూర్చు)** స.క్రి. జతచేయు. శ్రీ రాధా. 3.147. **కవగొను (-కొను)** స.క్రి. జతగూడు, కలియు. హంస. 5.308 ; **కవజాడి** వి. నేతలో రెండు పోగులు తెగినప్పుడు వచ్చిన వెలితి. **కవదివియకోలలు** వి.బ.వ. జంట దివిటీలు. **కవపడు** అ.క్రి. నేతనేసేటప్పుడు రెండుపోగులు తెగి వెలితి ఏర్పడు. **కవపాయు** రూ.చూ. కవవాయు. అ.క్రి. జత విడుచు, వియోగంపొందు. **కవపిట్ట** వి. చక్రవాకం. సురంతా. 2.151. **కవపులుఁగు.** రూ.కవపుల్గు వి. జక్కవ, చక్రవాక పక్షి. వేంక. ఆం. 1.13. **కవపుల్గు** రూ.చూ. కవపులుఁగు. వి. జక్కవ. **కవపుల్గుదాయ** వి. చందురుడు. వేంక. ఆం. 1.13. **కవలకాయ** వి. అమడకాయ, జంటకాయ. **కవలపిల్లలు** వి.బ.వ. ఒకతల్లికి ఇంచుమించుగా ఒకే సమయంలో జన్మించిన శిశుద్వయం. **కవలవారు** వి.బ.వ. 1. నకులసహ దేవులు. భార. ఆది. 5.133 ; 2. కుశలవులు ; 3. యమళ శిశువులు. **కవలు**[1] రూ. కవల, కవలి, వి.బ.వ. 1. కవల పిల్లలు. భార. ఆది. 8.213 ; 2. జంట. **కవవాయు (-పాయు).** రూ. కవపాయు. అ.క్రి. జతవిడుచు, వియోగం పొందు. కు.సం. 2.221. **కవవేల్పులు** వి.బ.వ. అశ్వినీ దేవతలు. **కవసందు** రూ. కవ్వసందు. వి. నేతలో రెండు పోగులు తెగినప్పుడువచ్చిన వెలితి.

కవకవ వి. 1. నవ్వడంలో ధ్వనికి అనుకరణం. ఉ.హరి. 1.80; 2. పక్షులకూతకు ధ్వన్యనుకరణం. ద్వి. నల. 3.969.

క. కవకవ-. కోపంతో మాట్లాడేటప్పుడు వచ్చేధ్వనికి అనుకరణశబ్దం. **కవకవనవ్వు** అ.క్రి. హేళనగానవ్వు.

కవకిప వి. పావురాలధ్వనికి అనుకరణం. శుక. 1.133.

క. కవకవ. కోపంతోమాట్లడేటప్పుడు అయ్యేఅనుకరణం.

కవట[1] వి. 1. చిగుళ్ళతో ఉన్న లేతకొమ్మ. పండి. చ. 5.236. పు. ; 2. స్కంధశాఖ, పెద్దకొమ్మ. భార. విరా. 1.162 ; 3. లేత తమలపాకు. విజ. లేత.

మ. కవ. పంగలాగఉన్న కొమ్మలజత.

కవటాకు వి. 1. లేతాకు ; 2. లేత తమలపాకు.

కవట[2] వి. పశురోగ విశేషం నవనాథ. 1.41. పు. 4 పం.

కవట[3] వి. ఇటుక ఆములో రాళ్ళు బాగాకాలకపోవడం.

కవటాకు చూ. కవట[1].

కవడి వి. రొమ్ము, అక్కు, వక్షఃస్థలం.

కవడువాయు (-పాయు) అ.క్రి. బాధానివర్తియగు. తాళ్ల. సం. 8.64.

కవడె వి. వాద్యవిశేషం. ఆం.భా. 1.128.

క. కవచ. ఢంకా.

కవణి వి. 1. కుత్సితుడు ; 2. పేదవాడు.

< సం. కృపణ-. కుత్సితుడు.

కవణకాఁడు వి. మల్లవిద్యావేత్త, జెట్టి. మల్ల. 1.13. ఆం. భా. 2.208.

సం. గమన-. నడక ; ప్రా. గమణ. గతి, గమనం.

< ప్రా. గమణ+-కాఁడు.

కవణము[1] రూ. కవళము. వి. ఉడకబెట్టిన ఉలవలు, దాణా. భార.ఉద్యో. 1.93 ; 2. ఆహారం. అచ్చ.రా. యు. 2.93.

సం. కబళ-. కవలం. ప్రా. కబల-. కవల. గా. కవల. అ. మా. కవల. మా. కవల. పాళి. కబల.

క. కవణ, కవల, కవళ ; తు. కబళె. కవలె. గవల. త. కవళం ; మ. కవళం, కవిళె.

< ప్రా. కవల-.

కవణము[2] వి. చికిత్సార్థం కళ్ళకికట్టినకట్టు. బసవ. 6.480.

కవతము వి. 1. పచ్చిక ; 2. ఎండుగడ్డి.

కవను వి. గడ్డి. పచ్చిక. ఆం.భా. 2.76.

త. కవత్తై. గడ్డి.

కవము వి. క్రమం, వరస, పద్ధతి.

సం. క్రమ ; ప్రా. కమ-. యుక్తముగు, పరంపర, అను క్రమం : అ. మా. కమ-. మర్యాద, నియతి.

క. కవ.

< ప్రా. కమ-.

కవయు స. క్రి. కూడు. రమించు. భార. ఆది. 4.44.

త. కవై. కలుసుకొను, కౌగలించుకొను, కవ్వు-. కలుసుకొను, కౌగలించుకొనటం, సంభోగం. కవర్. కలిసికొను, కౌగలించుకొను.

కవర[1] రూ.చూ. గవర. వి. బలిజకులం.

కవర[2] చూ. కవరు[2]. వి. కొత్తరంగు గుడ్డనీళ్ళలో పెట్టినపుడు కొద్దిగా రంగు తరగడం, బట్టరంగు తగ్గడం.

కవరకట్టె రూ.చూ. కవకట్టె. వి. రాగోల, ముళ్ళకంపలు ఎత్త డానికి ఉపయోగించే పంగల కఱ్ఱ.

కవరగుజ్జు రూ.చూ. కొమరగుజ్జు. వి. వెనుగాడిని మోసేపెద్ద గుజ్జు.

కవరబారు అ.క్రి. పురిగొల్పకుండానే ఒకరిపైకిపోవు.

కవరు[1] వి. 1. ఏతపుకొమ్మిరెకు చెక్కిన పంగలకొన ; 2. కఱ్ఱలకు చివర సహజంగా ఏర్పడే పాయ.

కవరుగుజ్జు రూ.చూ. కొమరగుజ్జు. వి. వెనుగాడిని మోసే పెద్ద గుజ్జు.

కవరు[2] రూ.చూ. కమర్. వి. రాతికుంచాల మీద అర్ధచంద్రా కారపుసొట్టలాగ మలచిన గుంట.

కవరు[3] వి. ఒకరకం అడవిజాతి ఎద్దు.

కవరు[4] వి. 1. రాసినజాబును ఉంచే కాగితపుసంచి ; 2. పైకప్పు ; 3. పుస్తకం అట్ట ; 4. సైకిలు టైరుకేను ; 5. తలదాచుకొనేతావు.

ఇం. *Cover*. పైకప్పు.

< ఇం. Cover.

కవళలు వి.బ.వ. పాచికలు. ఆము. 1.59.

కవల రూ.చూ. కవలు[1]. వి. జంట, జత.

కవలి రూ.చూ. కవలు[1]. వి. జతి.

కవలు[2] వి.బ.వ. వేదాదులపఠనంలో కొంతసామ్యంచే ఒకటి విడిచి మరిఒకటి కలిసే భాగాలు. కళా. 4.41.

కవలుకొను అ.క్రి. 1. కవలుపోవు, వేదాదిపఠనంలో ఒకటి విడచి వేరొకటి వచ్చికలియు. వి.క్ర. 4.50. కవలుపోవు (-పోవు) అ.క్రి. వేదాది పఠనంలో కొంతసామ్యంచే ఒకటి విడవబడి మరొకటి వచ్చికలియు. పాండు. 2.19.

కవల్య వి. తమలపాకులమోద.

కవల్లు వి. చమురులో ఊరబెట్టిన తెల్లచేప.

క. స్వాదిబలంజల్ ; త. చూదహ్ ; మ. చూడహ్. నెలూరి.

కవళము రూ.చూ. కవణము[1]. వి. 1. యాచించి పెట్టించుకొనే కూటిముద్ద ; 2. అన్నంముద్ద, కబళం.

కవళికలు రూ. కవిళికలు. వి.బ.వ. మార్పులు, పోలికలు.

కవాడము వి. ఎద్దులు మోసే (గడ్డి. ధాన్యం మున్నగువాని) బరువు, గడ్డిచొప్ప.

క. కవాడ, కబాడ. ఎద్దులు లేక గుర్రాలు మోసే (గడ్డి, కట్టెలు మొ.) బరువు.

హిం. కబాడ్. బరువు, గుర్రం లాగే బరువు ; మరా. కబాడ్, బరువు, సామాను.

< క. కవాడ.

కవాడి వి. ఇటికలతుప్ప.

కవాతు వి. దండువారు చేసే సాధనం, కసరతు. (డ్రిల్లు).

హిం. కవాయిద్. యుద్ధనియమాల్లో ఒకటి ; మరా. కవాయిత్. సైన్యం చేసే కసరత్తు, సేనావిన్యాసం ; ఉ. కావాయిత్. సైన్యవిన్యాసం.

క. కవాతు, కవాయిత, కవాయితు. సేనావిన్యాసం ; మ. కవాయత్. కసరత్తు, సైన్యంచేసే కసరత్తు.

< ఉ. కవాయిద్.

కవాలగడ్డి రూ.చూ. కవ్వాలగడ్డి. వి. ఎర్రనేలల్లో ఎక్కువగా మొలిచే కలుపుమొక్క, పశువుల మేతకు ప్రశస్తమైనది.

కవి వి. 1. పెట్టు, మొగి.కు.సం. 12.101 ; 2. సంభోగం ; క్రి.విశే.క్రదు. ఒకేసారిగా, పూర్తిగా.

కవిగొను(-కొను) అ.క్రి. 1. కవియు, వ్యాపించు. కవిక. 4.30 ; 2. ఢీకొను, కవిచేయు అ.క్రి. 1. సహగమనంచేయు. జైమినీ. భా. 5.109 ; 2. వ్యాపించు ; 3. దృష్టిపడు ; 4. రచించు. కవించు రూ.చూ. కవియించు. స.క్రి. 1. పరికొల్పు భాగ. 9.102 ; 2. ఘటిల్లజేయు, కలిగించు. శృం.నై. 3.10 ; 3. పరపు, ప్రయోగించు ; 4. పడవైచు. కవిదల(-తల) వి. కలియటం, తాకటం, ఢీకొనటం, చెలరేగటం. కు.సం. 2.69. కవింపు రూ. కవ్వింపు. వి. రెచ్చగొట్టటం.

కవికిపోవు అ.క్రి. కాయలు మొ. కిందపడటంచేత దెబ్బతిని కుళ్ళిపోవు.

కవిటి చూ. కమిడ. వి. పాత్రలను సర్వేటప్పుడు కుమ్మరి కూర్చునే చాప లేక గోతాంపట్ట.

కవిడి[1] వి. లేతమట్ట.

కవిడి[2] వి. చర్మవాద్య విశేషం.

కవితికట్ట రూ.చూ. కమిదికట్ట. వి. సర్వేటప్పుడు పాత్రలు నొక్కుపడకుండా ఉండటానికి ఒత్తుపెట్టుకున్న దిండు.

కవితికొట్టు రూ. కవుదికొట్టు. స.క్రి. ఆముకు అగ్గిపెట్టడానికి ముందు పొయ్యిల ముందు నిప్పు రాజేసి చేటతోగాని తడికతోగాని విసురు.

కవితిగుడ్డ వి. సర్వేటప్పుడు మట్టిపాత్రలకింద ఒత్తుమడతవేసి పెట్టిన బట్ట.

కవితిమెత్త రూ.చూ. కమిదిమెత్త. వి. సర్వేటప్పుడు పాత్రల కింద పెట్టుకొనే దిండు.

కవితిసాప రూ.చూ. కమిదిసాప. వి. పాత్రలను సర్వేటప్పుడు కుమ్మరి కూర్చోడానికి పరుచుకునే చాప.

కవిదిచేయు రూ.చూ. కమితిచేయు. స.క్రి. ఆము పొయ్యి రాజేసి మంట వ్యాపించడానికి విసురు.

కవిదిమెత్త రూ.చూ. కమిదిమెత్త. వి. సర్వేటప్పుడు పాత్రల కింద పెట్టుకొనే మెత్తని దిండు.

కవిబికిమొద్దు వి. ఆములో మొదట కాక పెట్టడానికి వాడే ఒక రకం కర్ర తుండు.

కవియించు చూ. కవియు.

కవియు రూ. కమియు[1]. అ.క్రి. 1. పర్వు, వ్యాపించు. భార.ఆది. 2.132 ; 2. పైపడు, పైకొను, పడు. కు.సం. 2.200. 12.102, భార. భీష్మ. 2.371 ; 3. కప్పు, ఆచ్ఛాదించు, కు.సం. 6.100 ; 4. ఎదుర్కొను, మార్కొను. భార. భీష్మ. 2.250 ; 5. కలుగు, సంభవించు. కాశీ. 7.139 ; 6. పొదువుకమ్ము. ఆం.భా. 3.117 ; 7. చేరు, సమీపించు. ఆం.భా. 3.124.

క. కవి. మీదకు వచ్చు, పైబడు, ఎదుర్కొను, పొదువు, వ్యాపించు; కవర్. బలవంతంగా తీసికొను, పైబడు, పట్టుకొను, దాచుకొను, గవి, గవు ; తు. కబియుని. అతిగా వ్యాపించు, చుట్టుకొను ; త. కవి. మూయు, కవిప్పు. మేలుకొట్టు, బలవంతంగా పెట్టుకొను, గ్రహించు; కవర్. బలవంతంగా పట్టుకొను, దోచుకొను, వశం చేసుకొను ; మ. కవియుక. పొర్లిపోవు, మించు, అధిగమించు; కమియుక. అతిగా వ్యాపించు, అధిగమించు ; కో. కవ్వ్. పూర్తి చేయు, బట్టతో కప్పుకొను. కవచ్. కవచంలాంటి రవికె.

< మూ.ద్రా. *కవ్. వ్-.

కవియించు రూ. కవించు, కవ్వించు. స.క్రి. 1. పరపు, ప్రయోగించు. భార. ఉద్యో. 5.342 ; 2. పడవైచు. రం. రా. కిష్కిం. 237 వ. 12 పం ; 3. పురికొల్పు. ద్వి. హరిశ్చ. ఉ. 2.708. పం. 4. ఘటిల్లజేయు, కలిగించు. కవియుదెంచు (-తెంచు). అ.క్రి. 1. కవించు. భార. విరా. 5.192 ; 2. కూడవచ్చు, కలసివచ్చు. భార. ఉద్యో. 5.192 ; 3. పర్వు, వ్యాపించు, భార. భీష్మ. 1.300 ; 4. విజృంభించు. భార. అరణ్య. 3.97 ; 5. పైకొనవచ్చు; మార్కొనటానికి వచ్చు. హరి. పూ. 7.85 ; 6. దృష్టి పరపు, కన్నువేయు.

కవిరి[1] వి. 1. పోకచెక్కలు కాపగా అడుగుకు దిగిన పదార్థం

ఖాదిరం, కాచిన పోకచెక్కల సారం.

నం. ఖాదిర-, ఖదిర-. వృక్షజాతి, పోకచెట్టు ; ప్రా. ఖయిర-, ఖయిర-. ఖదిర వృక్ష సంబంధి ; అప. ఖయర-.

<ప్రా. ఖయిర-.

కవిరియుండ వి. పీడియంతో సేవించడానికి చేసిన కావి ఉండ, ఖాదిరగుటిక.

కవిరి² వి. అటవకింది రాట.

కవిల¹ రూ. కయిల, గవిల, గవిలా, గవిలె. విశే. కపిలవర్ణం గల. భార. ఆది. 4.253.

నం. కపిల-; ప్రా. కవిల-. వర్ణవిశేషం; అ. మా. కవిల; పా. కపిల-. హిం. కపిల్. గోధుమరంగు, ఆవు రంగు లాంటి తెల్లని రంగు.

క. కవలె, కవిలె. గోధుమరంగు ఆవు. కపిల్, కవిల, కవిలు-. గోధుమరంగు.

<ప్రా. కవిల-.

కవిలమొదవు వి. కపిలగోవు, పుల్లావు. భార. అను. 3.19.

కవిల² రూ.చూ. కవిలియ. వి. 1. కట్ట ; 2. తాటాకుల లెక్కల పుస్తకం, లెక్కల పుస్తకం.

కవిలతూము రూ. కవిలెతూము. వి. మాలెళ్ళ (దర్శి. పొదిలి) సీమలో వాడుకలో ఉన్న పెద్ద కొలత తూము, ముప్పైరెండు మానికల పరిమాణం. కవిలసంచి వి. బంగారం వర్తకుడు మచ్చు ముక్కలు, ఒరపిడిరాయి మొదలైనవి వేసుకొనే సంచి. వరాహ. 4.138.

కవిల³ వి. మోట.

కవిలగుట్ట వి. కవిలతో నీళ్ళు తోడటానికి పీలుగా బావికి అమర్చిన గుట్ట.

కవిలి¹ వి. మరమేకులను బిగించడానికి పనికివచ్చే సాధనం.

కవిలి² వి. ముక్కోణం ఆకారంలో కొయ్యతోనో ఇనప బద్దల తోనో నిర్మించిన చట్రం.

కవిలిగడ్డ వి. 1. ఘట్టించిన నీలపటపు లెక్కల పుస్తకం, కడితం. భోజ. 3.55 ; 2. తాటాకుల లెక్క పుస్తకం ; 3. ధనాదాయ వ్యయాదుల దినసరి లెక్కలు రాసే పుస్తకం ; 4. ప్రాంతీయ చరిత్ర ; 5. అయిదరిటాకుల కట్ట.

నం. కపిలిత-. కపిలవర్ణం గలదిగా చేయబడ్డ ; ప్రా. కవిలిఅ. గోధుమరంగుపూత పూయబడిన.

క. కవళిగె, కవళిక. తమలపాకుల లేక అరిటాకుల కట్ట, రాసిన తాళపత్రాల కట్ట.

<ప్రా. కవిలిఅ+కట్ట.

కవిలియ రూ. కవిల², కవిలె. వి. 1. కట్ట; 2. తాటాకుల లెక్కల పుస్తకం, లెక్కల పుస్తకం.

కవిలు వి. చీలికలాగ ఉండే రంధ్రం.

కవిలె రూ.చూ. కవిలియ వి. 1. ఘట్టించిన నీలపటపు వర్ణం లెక్కల పుస్తకం, కడితం. ఘటికా. 1.22 ; 2. తాటాకుల లెక్కల పుస్తకం ; 3. ధనాగమవ్యయాదుల దినసరి లెక్కలు రాసే పుస్తకం ; 4. ప్రాంతీయ చరిత్ర ; 5. అయిదర టాకులకట్ట.

కవిలెకట్ట వి. ఆస్తిపాస్తుల సంబంధమైన కాగితాలకట్ట. కవిలెకెక్కు అ.క్రి. జాబితాలోనికిచేరు. పండిచ. 2.471. పు. కవిలెతూము రూ.చూ. కవిలతూము. వి. ధాన్యం కొలత ముప్పైరెండు మానికల పరిమాణం. కవిలెవట్టు వి. కడిత పుస్తకం. సానందో. 2.59 ; లెక్కలు మొదలైనవి రాసిన పాత కాగితాల కట్ట. కవిలెపుట్టి వి. ధాన్యంకొలత, 640 మానికలు, పెద్ద పుట్టి.

కవిళికలు రూ.చూ. కవళికలు. వి.బ.వ. పోలికలు, కవళికలు.

కవిసె రూ.చూ. కమీజు. వి. చొక్కా, కప్పా.

కవు రూ.చూ. కవును¹. వి. 1. వ్యుత్పత్తిలో 'కాను' శబ్దానికి మీదవర్ణం లోపించగా మిగిలిన రూపం ; 2. శరీరం, మేను ; 3. నడుం.

కవుకి వి. సువాసనగల పూలుపూసే అందమైన మొక్క (Millingtonia hostensis).

కవుకుదెబ్బ వి. బయటకి కన్పించని గట్టి దెబ్బ.

కవుకున క్రి.వి.శ. ద్రు. తటాలున, ధ్వన్యనుకరణం. శుక. 2.249.

కవుకులు వి.బ.వ. 1. కష్టాలు, ఇబ్బందులు, అగచాట్లు ; 2. పసిపిల్లలు.

కవుఁగిలి రూ.చూ. కౌఁగిలి. చూ. కవుఁగిలు. వి. జౌ. 1. రొమ్ము, కళా. 5. 99 ; 2. ఆలింగనం. సాం.ని. 3.51 ;

పర్జి. కవ్‌ంగిల్, కంగిల్-. ఒడి.

కవుఁగిలించు చూ. కవుఁగిలు.

కవుఁగిలింత చూ. కవుఁగిలు.

కవుఁగిలింపు చూ. కవుఁగిలు.

కవుఁగిలు రూ. కౌఁగిలు. స.క్రి. కౌగిలించు. పారి. 4.10.

కవుఁగులించు రూ. కౌఁగిలించు. స.క్రి. కౌగిలించు. భార. విరా. 1.247. కవుఁగిలింత రూ. కౌఁగిలింత. వి. ఆలింగనం. కాశ. 1.42. కవుఁగిలింపు రూ.చూ. కౌఁగిలింపు. వి. కౌగిలింపు, ఆలింగనం.

కవుచిప్ప వి. ఆల్చిప్ప, ముత్యపు చిప్పల జంట.

కవుచు రూ. కవును¹, కౌచు, కౌసు¹. వి. 1. ఆమ మాంస గంధం, మాగుడు పొలకంపు. ఆము. 2.3. వేంక. పంచ. 1.751 ; 2. మాంసం. ఆం.భా. 2.131 ; 3. చేపమీది పొలుసు.

క. కవుచు. కాలుతున్న నూనె, చేప, పచ్చిమాంసం, గుడ్లు మొ॥ వాని అసహ్యమైన వాసన.

కవుచుముచ్చు వి. రక్కసుడు. కవుచుమేఁతరి వి. రాక్షసుడు, పొలతిండి. కవుచుమేపరి వి. పొలతిండి, రాక్షసుడు.

కవుఁజు రూ.చూ. కముజు. వి. 1. కౌఁజు ; 2. గువ్వజాతిలో చేరిన అడవి పూరి పిట్ట.

కవుట రూ.చూ. కవుటు¹. వి. గొడ్లకు కాలు బిగిసిపోయే జబ్బు.

కవుటు¹ రూ. కవుట, కౌట, కౌటు. వి. గొడ్లకు కాళ్ళు బిగపట్టే జబ్బు.

కవుటుగుల్ల వి. పశువుల గిట్టలోని పుండు.

కవుటు² వి. పొగమొక్క కాండానికి ఆకుకూ మధ్య వేసే పిలకలు, పొగచెట్టు పూత.

కవుటు[3] రూ. కవను[2]. వి. మురిగిన కుళ్ళునీళ్ళు.

కవుడీలు చూ. కౌడీలు. వి.బ.వ. జోహార్లు, మొక్కులు.

కవుడు రూ. కౌడు. వి. 1. ప్రమాదం, తప్పు. పి.శకు. 1.76; 2. కపటం. ఆం.భా. 1.13; 3. అపస్వరం, స్వరం తప్పడం.

సం. కపటు-; ప్రా. కవడ-. మాయ, పా. కపటు. మోసం.

క. కబటు, కవడ, కవడి. మోసం; తు. కబటు. వంచన; కబటి. మోసకత్తె; త. కవటు. మోసం; మ. కపటు. మోనం, జిత్తు.

< ప్రా. కవడ-.

కవుడువెట్టు(-పెట్టు) స.క్రి. మోనగించు, కికురించు.

కవుడువు రూ.చూ. కౌడువు. వి. మాదిరి, కైవడి, రీతి. ఆం.భా. 2.302.

కవుతి రూ.చూ. కమిద. వి. పాత్రలను నర్సేటప్పుడు కుమ్మరి కూర్చునే చాప లేదా గోతాంపట్టి.

కవుదికొట్టు రూ.చూ. కవితికొట్టు. స.క్రి. ఆముకు అగ్గిపెట్ట డానికి ముందు హొయ్యల ముందు నిప్పు రాజేసి చేటతో గాని తడికతోగాని విసురు.

కవును[1] యా. కవు, కా-[2], కౌను[1]. వి. 1. మధ్యం, నడుము. దశా. 2.294; 2. లస్తకం, వింటి నడిమి భాగం.

కవును[2] యా. కౌను[2]. వి. 1. పాదరక్షావిశేషం; ఒక విధ మయిన చెప్పు. ఆం.భా. 2.298; 2. ఆకుచెప్పు.

కవున్సిలు యా.చూ. కౌన్సిలు. వి. ఆలోచన సభ.

కవురు[1] రూ.చూ. గవర. వి. బలిజకులం.

కవురు[2] యా. కౌరు. వి. 1. ముదురురంగు, వర్ణాధిక్యం. ప్రబంధ. 78, హంస. 3.193; 2. తుమ్మెదల గుంపు. హంస. 3.193; 3. గుడ్డకు కొత్తగా వేసిన ఎక్కువైన ముదురుచాయ, ఎర్రనిరంగు; 4. స్తంభం, స్తంభానికి చెక్కిన గాడి.

కవురు[3] వి. తలకొమ్మ గిల్లిన తర్వాత పుట్టే చిగురు.

కవుల వి. 1. దర్వాజ పక్కన గోడముందుగా కట్టబడే రాతి దిమ్మ; 2. గోడ కట్టుబడిలో గట్టిదనంకోనం మధ్య మధ్య స్తంభాకారంలో కట్టే నిర్మాణం.

కవులకాలు వి. కవుల పక్కనున్న రాతిదిమ్మ.

కవులవవరము వి. కపిలగోవు, పుల్లావు.

కవులు[1] రూ.చూ. కౌలు. వి. రాజులు లోనగువారు రైతులు లోనగువారికి జారీచేసిన ఒడంబడిక.

కవులుదారు రూ.చూ. కౌలుదారు. వి. రైతు, అరకాడు.

కవులునామా రూ.చూ. కౌలునామా. వి. ఒడంబడిక పత్రం.

కవుల్లాయము వి. కౌళ్ళమీద వచ్చే రాబడి.

కవులు[2] వి.బ.వ. వేదాదులలోని కవులు, పనసలు మొ॥వాటి క్రమం. చిత్రభా. 1.4.

కవుల్లాయము చూ. కవులు1.

కవుళిగ వి. 50 ఆకులుగల తమలపాకుల కట్ట, పిడి.

క. కవళిగె. తమలపాకుల కట్ట.

< క. కవళిగె.

కవుసు[1] యా.చూ. కవుచు. వి. మాంసం.

కవుసు[2] రూ.చూ. కవుటు[3]. వి. కుళ్ళునీళ్ళు.

కవెల యా.చూ. కైల[1]. వి. మహమ్మదీయులు కట్టుకోటానికి నేసిన ఒకరకం గళ్ళ లుంగీ.

కవెలసంచి చూ. కవిలియ. వి. 1. పాతపుస్తకాల కట్టలుంచు కొనే సంచి; 2. తూకం రాళ్ళు వగైరాలుంచుకొనే సంచి.

కవేలపట్టు స.క్రి. సారెమీద దోనెపెంకును తయారుచేసే టప్పుడు వెదురు బద్దతో పట్టు.

కవేలపెంకు రూ. కవ్వేలపెంకు. వి. వెన్నుగాడికి వాడే పెద్ద సైజు పెంకు.

కవేలి వి. దోనెపెంకు, ఇంటి వెన్నుగాడిమీద పరిచే పెంకు.

కవేలిల్లు వి. పెంకుటిల్లు.

కవ్యాంపుల్లహొయ్యి యా. కబాలపుల్లలహొయ్యి. వి. మాంసం ముక్కలు కాల్చుకొనేహొయ్యి.

కవ్వ[1] చూ. కవ. వి. 1. అనుపోసిన నూలులో ఒకటి పైకి ఒకటి కిందికి వచ్చిన రెండు పోగుల దారం; 2. అచ్చు కట్టే టప్పుడు, రెండు అచ్చుకర్రల వడిదారాలకు వేసిన లంకె; 3. నాడె వాటేసినప్పుడు, పడుగులో ఒకవైపు నుంచి మరొక వైపుకు అడ్డంగా కలిసి మళ్ళీ తిరిగే వరసలో కలిపిన దారం.

కవ్వకమ్మి వి. గోరంచు కమ్మి మాదిరిగా, రెండు పోగులు పెట్టి సన్నగా గీరపడేట్టు నేసిన కమ్మి. **కవ్వసందు** రూ.చూ. కవసందు. వి. పన్నె దండెలమధ్య బిగించిన పుల్లల మధ్య వెలితి.

కవ్వ[2] వి. 1. జొన్న, చోడి మొ॥వాటి పొల్లులో మిగిలిన నాప గింజ, దీన్ని దంచి ఉడకబెట్టి పశువులకు దాణాగా వేస్తారు; 2. నూగు.

కవ్వగుమ్ముడు వి. తారు గుమ్ముడుచెట్టు, ముళ్ళు కలిగిన ఒక చెట్టు (Gelina asiatica).

కవ్వడి వి. అర్జునుడు. భార. ఆది. 8.185.

సం. కపర్దిన్-. జడలు కలవాడు, శివుడు; ప్రా. కవడి, కవడ్డి-. శివుడు, యక్షవిశేషం; దేశీ. కవ్వాడో-. కుడి చేయి; అవ. కవడ్డియ, కపర్దికా.

< ప్రా. కవడి (అర్థ వివరి.).

కవ + వడి. అని వ్యాకర్తలు. రెండు చేతులతో బాణాల్ని వేయటంలో వాడికలవాడు అని వారి వ్యుత్పత్తి.

కవ్వడికొడుకు వి. అభిమన్యుడు. **కవ్వడిచెలి** వి శ్రీకృష్ణుడు. వ్యు. అర్జునుని మిత్రుడు.

కవ్వపుగట్టు చూ. కవ్వము.

కవ్వపుఁగట్టు చూ. కవ్వము.

కవ్వపుఁగొండ చూ. కవ్వము.

కవ్వపుమల చూ. కవ్వము.

కవ్వపుమలత్రాడు చూ. కవ్వము.

కవ్వపుమలదాల్పు చూ. కవ్వము.

కవ్వము వి. 1. మంథానం, పెరుగు చిలికే సాధన విశేషం. హరి. పూ. 5.196; 2. రంగు రుద్దే కర్ర.

క. కవ్వరి, కౌవరి, కవ్వళి (కౌబళితె), కాళి కొవరి-. గుండ్రంగా తిరగడం, కలవరం, సంభ్రమం; త. కవమ్. కవ్వం.

కవ్వపుగట్టు వి. కవ్వమైన కొండ - మందర పర్వతం.

మంథాద్రి. సిలా. 2.41. **కవ్వపు(గఱ్ఱ(-కఱ్ఱ)** వి. తరిగోల, తర్కాటం, పెరుగు చిలికే సాధనం. **కవ్వపు(గొండ(-కొండ)** వి. కవ్వమైనకొండ - మందర పర్వతం, మంథాద్రి. శివరా. 2.10. **కవ్వపుమల** వి. కవ్వపుకొండ, మందరపర్వతం. **కవ్వపుమల(త్రాడు** వి. నాగుపాము. వేంక. ఆం. 3.102. **కవ్వపుమలదాల్పు** వి. మందర పర్వతాన్ని ధరించినవాడు, కూర్మావతారంలోని విష్ణువు.

కవ్వలు వి.బ.వ. గింజలులేని ధాన్యం, తరకలు, పొల్లుగింజలు.

కవ్వళ్ళు వి.బ.వ. మూడు, నాలుగు అంగుళాల పరిమాణం కలిగిన చిన్న మంచినీటి చేపలు.

కవ్వాలగడ్డి రూ. కవాలగడ్డి. వి. ఎర్ర నేలల్లో ఎక్కువగా మొలిచే పశువుల మేతకు ప్రశస్తమైన కలుపుమొక్క (Elensina algyptiace).

కవ్వించు రూ.చూ. కవియించు. స.క్రి. రెచ్చగొట్టు, ఉసికొల్పు.

కవ్వింపు రూ.చూ. కవింపు. వి. రెచ్చగొట్టటం.

కవ్వు స.క్రి. 1. కబళించు ; 2. అపహరించు.

క. కప, కబ, గబ, గప్ప. గుటుక్కున మింగేటప్పుడు ఆతురతను సూచించేశబ్దం ; తు. గబగబ. భూమిలోనికి చొచ్చుకొని పోయే సముద్ర భాగం, మింగటం ; త. కవ్వు. బలాత్కారంగా పట్టుకొను, ఆతురతగా పట్టుకొను ; మ. కప్పుక ; కొండ. కబ్వ-(కబ్బి-). వెడల్పుగా తెరిచిన పెద్దనోటితో బలవంతంగా పట్టుకొను. (కుక్క, పులి మొ.) కుయి. కప్ప (కప్ప్-). ద్రవాన్ని ద్వేషంతో మింగు, తాగు, గుటుక్కున మింగు ; కురు. ఖప్పహా. మింగు, తాగు.

కవ్వుకొను స.క్రి. 1. ఆదుకొను ; 2. ఆక్రమించు.

కవ్వేలపెంకు రూ.చూ. కవేలపెంకు. వి. పెన్నుగాడికి వాడే పెద్దసైజు పెంకు.

కవ్వేము వి. పల్లకి మోసేవారి ధ్వన్యనుకరణం.

కశింకొట్టి వి. కలం కారీ అద్దకం కోసం బెల్లం, ఇనుముకలిపిన మిశ్రమం పోసిన పాత్ర.

కశబా రూ.చూ. కసుబా. వి. పెద్దగ్రామం, శాఖానగరం.

కశ్శ వి. గూడ, గుంటకు నీళ్ళు వచ్చేకాలవ.

కశ్మి వి. ఉత్తర సర్కారులలోని అడవి ప్రాంతాలన్నిటిలోను పెరిగే ఒక చెట్టు.

కష్టపు(జచ్చుట వి. దుర్మరణం, చెడుచావు. భార. శల్య. 2.55.

సం. కష్ట-. కీడు, దుఃఖం.

కష్టపు(బొటు వి. భంగం, చెరుపు. ప్రభా. 1.73.

సం. కష్ట-.దుఃఖం, కీడు.

కష్టమాఫీసు వి. దిగుమతులు మీద సుంకం వసూలుచేసే కార్యాలయం.

ఇం. *Customs Office.* దిగుమతులపై సుంకం వసూలు చేసే కార్యాలయం.

<ఇం. Customs Office.

కస[1] రూ. కసము. వి. గుర్రం మొదలైన వాటిని కొట్టే చబుకు, కొరడా. కు.సం. 2.160.

సం. కశ, కశా. కొరడా, చబుకు ; ప్రా. కస, కసా. చర్మయష్టి, చబుకు ; కసిఅ, కసిఆ. కొరడా ; అ.మా. కసా ; పా. కసా ; హిం. కశా. కొరడా ; కశ్. మరా. కశా. కొరడా.

క. కస, కశె. కొరడా ; మ. కశ. కొరడా.

<ప్రా. కస-.

కసగోల (-కోల). వి. కొరడా కర్ర. కు. సం. 2.160.

కస[2] పో.చూ. కసటు. వి. 1. రంజక ద్రవ్యాలు మొదలైన వాటిసారం ; 2. కసటు, మాలిన్యం.

సం. కషాయ-. ఓషధులు వేసి కాచిననీరు ; పా. కసాయ-, కసావ-. వగరయిన కషాయరసం.

క. కస. తుక్కు, చెత్త, తుడవడం, వ్యర్థమైన మొక్క. తు. కస. చెత్త ; మ. కశ. కోడిలో ఒకభాగం ; మాల్తో. కసె. శరీరం మీది మురికి.

కసకసముంగి వి. ఒకరకం చిన్ననేతగడి.

కసక్కు వి. పొడవటం మొ. వాటి ధ్వన్యనుకరణం.

కసక్కున క్రి. విణ. గట్టిగా, ఉన్నట్లుండి.

కసగు స.క్రి. ఇచ్చు. అ.క్రి. లొంగు.

కసటు వి. 1. విషాదం, ఖేదం, దుఃఖం. భార. భీష్మ. 1.223 ; 2. అపరిశుభ్రం. భార. మౌసల. 8.7 ; 3. పాపం. భార. అరణ్య. 6.307 ; 4. నిష్ఠురత్వం, పారుష్యం. రం.రా. అయోధ్య. 97 ; 5. వెగటు, అరుచి ; 6. మలినపదార్థం.

పో.చూ. క. కస,కసవు. చెత్త, తుడవటం, వ్యర్థమైన మొక్క ; మావి. కసరు. చెత్త మొ. కల్మషం ; గసి, గస్తు. నీరు మొ. వానిలో అడుగున చేరేమురికి, మస్తు లేక కాచిన వెన్నలేక అవడాయ ; తు. కజవు, కజావు. చెత్త, మావి ; కజిలు. మావి ; కస. చెత్త, తుడవటం ; కసంటు. నీరు మొ. వానిలో అడుగున చేరేమురికి ; కసరు. నీరు మొ. వానిలో అడుగున చేరేమురికి, కాల్చిన ఇనప చిట్టం, లోహంలోని మస్తు ; గజిళం-. మురికిగానున్న, మలినమైన ; త. కచటు. అపరిశుభ్రం, మురికి, మడ్డి, తప్పు, కళంకం, అసంపూర్ణం. కచంటు. మడ్డి ; కన్నల్. తుడవటం, తిరస్కారం, చెత్తకుప్ప ; మ. కచ్చి. తృణం, చెత్త ; పర్జి. కసటు. మురికియైన ; కురు. కస్సా. శరీరంమీద మురికి ; మాల్తో. కసె. శరీరంమీద మురికి.

సం. కచ్చర-. మురికి, మలినమైన, దుర్మార్గుడైన.

కసపిస రూ.చూ. కసమస. వి. 1. నమలడంలో కలిగేధ్వనికి అనుకరణం ; 2. ఆదుర్దా, తొందర.

కసబా రూ.చూ. కసుబా. వి. పెద్దగ్రామం, శాఖానగరం.

కసబు వి. 1. విషాదం, ఖేదం, దుఃఖం. భార. భీష్మ. 1.223 ; 2. నిష్ఠురత్వం, పారుష్యం. రం. రా. అయోధ్య. 93.

సం. కష్ట-. పై. కసిటు. దుఃఖం, పీడ, వ్యథ ; పా. కసటు. చెడు, మిథ్య, అసత్యం.

<ప్రా. కసట-?

కసబెస రూ.చూ. కసమస. వి. బాగానూరటం మొదలైన వాటిలో కలిగేధ్వన్యనుకరణం. నవనాథ. 5.211.

మ. కశకశ. నలిపి పొడిచేయు, చేతితో నొక్కు.

కసమస రూ. కసపిస, కసబెస, కసిమస, కసిమసి. వి. 1.

తొందర, వేగం.శృం.నై. 3.72, 5.57 ; **2.** తొట్రుపాటు, సంభ్రమం. విక్ర. 8.87 ; **3.** తినటం మొ. వాటిలో అనుకరణం. నవనాథ. 1.47. పు. 11. పం.

మ. కళకళ. పులుపు, వగరు రుచుల్ని అనుకరించేశబ్దం.

కసము రూ.చూ. కస[1]. వి. కళ, కొరడా.

కసరగొంగడి వి. అన్నిరంగులూ కలిసిన ఉన్నితో నేసిన గొంగడి.

కసరతు రూ. కసరత్తు. వి. **1.** కవాతు; **2.** శరీర వ్యాయామం; **3.** అభ్యాసం.

హిం. ఉ. *కస్‌రత్*. వ్యాయామం.

< ఉ. కస్‌రత్.

కసరత్తు రూ.చూ. కసరతు. వి. **1.** కవాతు ; **2.** శరీరవ్యాయామం ; **3.** అభ్యాసం.

కసరికొట్టు చూ. కసరు[1].

కసరు[1] రూ. కసురు[1]. అ.క్రి. **1.** విజృంభించు, హెచ్చు. కాశీ. 2.40 ; **2.** చలించు. ద్వి.భాగ. 7 ; **3.** కోపపడు, విసుగుకొను. పాండు. 4.210 ; **4.** బొంకు, అసత్యమాడు. స.క్రి. ఉపాలంభించు, తిట్టు. మను. 5.23. వి. **1.** కోపం. ఆము. 5.60 ; **2.** దోషం. రత్న. 28 ; **3.** పొగరు, గర్వం. ద్వి. సారంగ. 3.105 ; **4.** విజృంభణం, అతిశయం. కవిరాజ. 5.265 ; **5.** గాలివాన. రాజ. వి. 3.19 ; **6.** పెచ్చు, లాభం.

క. *గజఱ్*, *గజఱు*. పెద్దధ్వని చేయు, గద్దించు, ధ్వని, కోపంగా చేసేధ్వనిలేక మాట. *కసమ*. చమత్కారం కాని ; త. *కటువు*. కోపంతో, *కటుల్*. కోపంతో ; *కచైకు*. నిర్దయతో ; *కచక్కు*. బాధించు ; *కచ*. అసహ్యంగా ; *కాయ్*. అలనటతో, నిర్దయతో ; మ. *కయిర్‌క్క*. కోపంతో లేచు, క్రూరం, గద్దించు, దండిచు. *కయర్క*, *కయఱుక*. గద్దించు ; కుర. *కచ్‌కచ్‌/నా*. కోపించు, తొందరపడు ; *కచ్‌కచ్*. తొందర, కోపం. *కచ్‌కచ్‌ర్*. కోపించు.

మూ.ద.ద్రా.*కచ్-./*కత్-.

<మూ.ద్రా.*కాచ్-./*కాయ్-.

కసరికొట్టు స.క్రి. తిట్టు. చంద్రాంగ. 1.62. **కసరుకొను** రూ. కసురుకొను. అ.క్రి. **1.** కోపపడు. నరస. 5.19 ; **2.** ఘోషించు. నరస. 5.19. **కసరు(దవము (-తవము)** వి. దోషం. పి. శకు. 56. **కసరెట్టు** అ.క్రి. తుఫాను కలుగు. మను. 3.9.

కసరు[2] పో.చూ. కసటు. రూ. కసురు[2]. వి. పచ్చికాయ, పిందె. బాస్క.రా. సుందర. 178. విణ. పచ్చి, లేత.

క. కస. గట్టి, పచ్చి, వగరుపండు.

కసరుకాయ రూ. చూ. కసరు(గాయ. వి. లేతకాయ.

కసరు(గాయ (-కాయ) రూ. కసరుకాయ. వి. లేతకాయ. రం.రా.అయోధ్యా. 1.37.

కసరు[3] రూ. కసురు[3]. వి. **1.** పసిపిల్లలు విసర్జించే ఆకుపచ్చని మలం ; **2.** పొట్టలో బాగా జీర్ణంకాని ఆహారం ఒదిపి ; **3.** జంతువుకడుపులోని మలం.

కసరు[4] వి. తీవ్రమైనగాలి, కొద్దివర్షంతో కూడిన వాతావరణం, వానగాలి.

కసరుకాలవ రూ. కసరుకాల్వ, కసురుకాలవ, కసురుకాల్వ. వి. ఏటినుంచి తోటకు నీళ్ళుపెట్టే కాల్వ.

కసరుకాల్వ రూ.చూ. కసరుకాలవ. వి. ఏటినుంచి తోటలోకినీళ్ళు పెట్టేకాలవ.

కసరెట్టు చూ. కసరు[1].

కసవు రూ. కసువు. కస్వు. వి. **1.** గడ్డి, తృణం. కాశీ. 7.206 ; **2.** పెంట, తుక్కు. భీమ. 3.62.

సం. ఘాస- ; ప్రా. ఘాస-. గడ్డి, కసవు ; పా. ఘాస-. గడ్డి, పచ్చిక, తిండి.

క. కస, కసవు. చెత్త, పనికిరానిమొక్క ; తు. కస ; మ. కళ. కోడిలో ఒకభాగం.

< మూ.ద్రా.* కచ్.-

కసవుకోడి వి. **1.** ఒకజాతికోడి ; **2.** ఉల్లంగిపిట్ట ; **3.** ముక్కుపురుడుపిట్ట. **కసవుగ్రట్టా** వి. చెత్తాచెదారం. బసవ. 3.532 ; **కసవుగువ్వ** వి. ఒకజాతిగువ్వ. **కసవు(గఱచు(-కఱచు)** అ.క్రి. **1.** చెడిపోవు, తక్కువగు. రామా. 7.272 ; **2.** పూరిమేయు. **కసవు(గఱ్ఱ(-కఱ్ఱ)** వి. గడ్డిపరక, తృణాగ్రం. రామా. 6.133. **కసవు(గుప్ప (-కుప్ప)** వి. **1.** గడ్డిమేటు ; **2.** పెంటకుప్ప. **కసవుపో(చ.** వి. గడ్డిపరక. హరిశ్చ. 2.49. **కసవువా(డు.** వి. పెంటఊడ్చేవాడు.

కసాయి[1] రూ. కజాయి, కసాయీ. వి. కటికవాడు.

హిం. ఉ. *కసాఈ*. కసాయివాడు ; మరా. *కసాఈ*. కసాయివాడు ; అర. *కస్సాబ్*.

క. కసాబ, కసాయి. కసాయివాడు ; మ. *కసాబ్*. కసాయివాడు.

< ఉ. కసాఈ.

కసాయిచెత్త వి. కసాయి అంగళ్ళలో పారవేసే పనికిమాలిన చెత్త. **కసాయితనం** వి. జాలిలేకపోవటం, కర్కశత్వం.

కసాయి[2] వి. జేబు.

కసాయీ రూ.చూ. కసాయి[1]. వి. కటికవాడు.

కసాల రూ. కసాలా, కసాలు. వి. **1.** డబ్బుకుఇబ్బంది, చిక్కులు ; **2.** కష్టం, దుఃఖం.

హిం. ఉ. *కసాలా*. కష్టం, శ్రమ.

< ఉ. కసాలా.

కసాలా రూ.చూ. కసాల. వి. **1.** తగవు ; **2.** కష్టం.

కసాలు రూ.చూ. కసాల. వి. ఇబ్బంది, ఇక్కట్టు.

కసి[1] వి. **1.** తమి, అపేక్ష. పండి. చ. 2.166 ; **2.** తీట. దురద. భార. కర్ణ. 2.300 ; **3.** కోపం, పగ.

కసిపోవు రూ.చూ. కసిబోవు. అ.క్రి. ఉపశమిల్లు, తగ్గు. **కసిమస(గు** అ.క్రి. **1.** విజృంభించు, చెలరేగు, అతిశయించు. భార.ఆది. 4.201; **2.** పారద్రోలు. భార.ఆది. 6.202 ; **3.** అధికమగు, వ్యాపించు. వరాహ. 10.28 ; **4.** నిపుణుడగు, ఆరితేరు. ఆం.నా.శే. 35; స.క్రి. **1.** నరకు, ఖండించు. రామా. 5.20 ; **2.** చంపు, సంహరించు. రామా. 6.9. **కసిమిరి** రూ. కసిరె. వి. **1.** దురద. ఉ. హరి. 5.21 ; **2.** చర్మరోగవిశేషం. **కసిబోవు** రూ. కసిపోవు. అ. క్రి. ఉపశమిల్లు, తగ్గు.

కపి² రూ.చూ. కను. విణ. 1. పచ్చి. పక్వంకాని, లేత, 2. అల్పమైన.

కపికందు రూ. కసిగందు, కనుకందు, కనుగందు, కనుఁగందు. వి. లేతబిడ్డ. పారి. 3.44. **కపికాటు** రూ. కసిగాటు. విణ. అల్పమైన. పాండు. 3.72 ; వి. 1. దంతక్షతం. సురా. 128 ; 2. కొంచెపుపంటికాటు. విజయ. 3.4. **కపికాట్లుచేయు** అ.క్రి. కొంచెంగా కరచు, కొంచెంగాకొరుకు. ద్వి. సారంగ. 2.67. **కపికోత** రూ.చూ. కసిఁడికోత. వి. 1. ఎప్పుడూ పెట్టేబాధ. కువల. 3.99 ; 2. చిన్న చిన్నముక్కలుగా కోయటం. **కపిగందు(-కందు)** రూ.చూ. కసికందు. అ.క్రి. కొంచెంకందు. **కపిగాటు** రూ. చూ. కసికాటు. వి. 1. చిన్నకాటు. పాండు. 3.72; 2. దంతక్షతం. ప్రబంధ. 5.6 ; విణ. అల్పమైన, కొంచెమైన. దిలీప. 3.213.

కపికింద రూ.చూ. కసివెంద. వి. రోడ్లపక్క, బంజనేలల్లో ఏటాలేచి తుప్పగా పెరిగేమొక్క (Cassia Occidentalis).

కసికిపోవు రూ. గసికిపోవు. అ.క్రి. క్రమేణా తరిగిపోవు.

కపిక్కు వి. ముళ్ళుమొదలైనవాటిని గుచ్చుకొనేటప్పటి అనుకరణం. సానందో. 2.5.

కసిగడ్డి వి. వాసనగల నూనె తయారీలో ఉపయోగించే ఒక రకం గడ్డి, కామంచిగడ్డి (Cymbopogon martini)

కసింకాలవ వి. 1. ఊటకాలవ ; 2. మురికినీటికాల్వ.

కసిఁగాటు వి. అనిష్టభక్షణం.

కసిఁడి విణ. అల్పమైన. పాండు. 4.42.

కసిఁడికోఁత రూ. కసికోఁత, కసినికోఁత. వి. 1. ఎప్పుడూ పెట్టేబాధ. వరాహ. 5.93, పాండు. 4.145 ; 2. చిన్న చిన్న ముక్కలుగా కోసేకోత.

కపిదసింగర్ వి. ఒకరకం డిజైను నేతనేసేటప్పుడు అంచుల సూత్రాలు దింపటానికి పెట్టినకొయ్య.

కపిదుక్కి వి. నీళ్ళలో గడ్డలు బాగా కరిగిపోయి బురదయ్యేట్లు దున్నినదుక్కి.

కసిని రూ.చూ. కాసిన్ని. విణ. కొంచెం, అల్పమైన.

కసినికోఁత రూ. చూ. కసిఁడికోఁత. వి. చిన్న చిన్న ముక్కలుగా కోసేకోత. శుక. 3.297.

కసింత¹ రూ. కాసింత. వి. మరికొంచెం, కొంచెం, రవంత.

కసింత² రూ.చూ. కసివెంద.

కసింద రూ.చూ. కసివెంద. వి. పసుపుపచ్చని పూలు పూసే ఒక మొక్క (Cassia occidentalis), కానమర్దం. ఆము. 6.13.

కసిబిసి విణ. నలిగిన. భాస్క.రా. యు. 1.432 ; 2. పటుత్వం లేని. వి. 1. క్రోధం. ద్వి. భాగ. 6.121 ; 2. బాగా నలిగేట్లు నమలడంలో అనుకరణం. పాంచాలీ. 1.78 ; 3. మనసులోని బాధను ఓర్వలేక పోవటం.

కసిమస రూ.చూ. కసమస. వి. తొందరగా తినడంలో ధ్వన్యనుకరణం. వేంక. పంచ. 6.85.

కసిమసి రూ.చూ. కసమస. వి. 1. సంభ్రమం, కలవరం ; 2. గజిబిజి.

కసిమింద రూ.చూ. కసివెంద. వి. ఒకరకం తుప్పమొక్క.

కసిమిందకంప వి. ఆముకాల్వలో వాడే కసిమింద చెట్టు కంప.

కసిమిరి రూ. కసిరె. వి. తీట, దురద. ఉ.హరి. 5.21.

కసియ రూ. కసె. వి. కవురు, తలకొమ్మ గిల్లిన తర్వాత పుట్టే చిగురు, పొగాకుమొగ్గ.

కసియము రూ. కసెము, కస్సెము. వి. 1. కషాయం ; 2. నీటి ఊటగల ప్రదేశం.

నం. *కషాయ-*. ఒగరు, ఓషధులు వేసి కాచిననీరు ; ప్రా. *కసాయ-*.

< ప్రా. కసాయ-.

కసిరె రూ.చూ. కసిమిరి. వి. 1. ఒకరకం చర్మరోగం, ఒళ్ళు దురద ; 2. గొడ్డు ఎండలో నిలవలేకపోవటం.

కసిరెగొర్రె వి. ఒకరకం గొర్రె, వెంట్రుకలు నెరిసినగొర్రె.

కసిలాడు అ.క్రి. కదలు, చలించు.

కసివింద రూ.చూ. కసివెంద. వి. కానమర్దం, పచ్చనిపూలు పూసే ఒకమొక్క (Cassia occidentalis).

కసివెంద రూ. కసికింద, కసింత², కసింద, కసిమింద, కసివింద. వి. కానమర్దం, రోడ్లపక్కనా, బంజరునేలల్లోనూ ఏటాలేచి తుప్పగా పెరిగే మొక్క (Cassia occidentalis).

నం. *కాసమర్ద-* ; ప్రా. *కాసమద్దగ*. కసిందచెట్టు ; క. *కసింది*. కసిందిచెట్టు.

< ప్రా. కాసమద్దగ.

కసీదా రూ.చూ. కసీదు. వి. వస్త్రంమీద జరీ మొ. కుట్టుపని, బుటాపని.

కసీదు రూ. కసీదా. వి. వస్త్రంమీద జరీ మొ. వానితో పూలు మొ. కుట్టుపని, బుటాపని. ప్రబంధ. 179.

హిం. ఉ. *కశీదా*. బుటాపని.

క. *కసిది, కసుతి, కసాది*. బుటాపని.

<ఉ. కశీదా.

కసీసము విణ. నల్లని. కాశీ. 6.161, ఆము. 4.10. వి. 1. నల్లబట్ట. ఆం. భా. 2.155 ; 2. అన్నభేది.

నం. *కాసీస-*. ఉపధాభేదం ; ప్రా. *కసీస-*.

< ప్రా. కసీస-.

కసు రూ. కసి². విణ. లేత, అల్పమైన. బిల్హ. 1.67.

క. *కసు*. పచ్చి, పండని, లేత ; తొద. *కసురు*. పచ్చిది, పండని.

కసుకందు రూ.చూ. కసికందు. అ.క్రి. కొంచెం శ్రమపడు. **కసుగందు** రూ.చూ. కసికందు. అ.క్రి. 1. కొంచెం శ్రమపడు. భార.సౌప్తి. 1.70 ; 2. మిక్కిలి బాధపడు. శృం.నై. 4.34 ; 3. మిక్కిలి వాడిపోవు. భీమ. 4.146 ; **కసుగందులుగందు (-కందు)**. అ.క్రి. మిక్కిలి వాడు. కళా. 4.103. **కసుఁగందు** రూ.చూ. కసికందు. వి. 1. లేతబిడ్డ, పసికూన, పారి. 3.38 ; 2. నలుపు. మైరా. 1.134. **కసుఁగన్ను(-కన్ను)** వి. సన్నని నడుం. బిల్హ. 1.67. **కసుఁగాయ (-కాయ)** వి. లేతకాయ. సుమతి. 21. **కసుఁగౌను (-కౌను)** వి. సన్నని నడుం. బిల్హ. 1.67.

కసుగు అ.క్రి. సణుగు, గొణుగు. ద్వి. హరిశ్చ.ఉ. 1541.

స.క్రి. 1. బాధించు, మిక్కిలి బాధించేటట్లు తిప్పు. నవనాథ. 2.107; 2. అట్టిట్టు ఊపు. ఆడించు. నవనాథ. 2.148, 3. పులుము; 4. నలచు.

క. కసుక. వెళ్ళు, కదులు; గజిక్, గజిఋ. పెద్ద ధ్వనిచేయు, కొనరు; మ. కుసుకుసు. గుసగుసమాట లాడు; కుఱు. కచ్కచ్. కోపం పుట్టించు.

కసుపా రూ.చూ. కసుబా. వి. పెద్దగ్రామం, శాఖానగరం.

కసుబా రూ. కఖబా, కసబా, కసుపా, కసుబె, కసుబే, కస్బా, ఖసుబా, ఖసుబె, ఖసుబె, ఖస్బా. వి. 1. పెద్దగ్రామం, శాఖానగరం; నె.శా. 2. నం. కందుకూరు. క్రీ.శ. 1683-84; 2. తాలూకాలోని ప్రధాననగరం; 3. పట్టణం.

మరా. కస్బా. ముఖ్యపట్టణం; ఉ. కస్బా. చిన్న పట్నం; పార. కసబత్. పెద్దగ్రామం, చిన్నపట్నం; అర. కళబ్. ముఖ్యపట్టణం.

<ఉ. కస్బా.

కసుబె రూ.చూ. కసుబా. వి. పెద్దగ్రామం, శాఖానగరం.

కసుబే రూ.చూ. కసుబా. వి. పెద్దగ్రామం, శాఖానగరం. ద.హిం.శా. సంపు. 10. శాసం. 759. క్రీ.శ. 1663.

కసుమాలము రూ. కసుమూలము. వి. 1. రోత. కాశీ. 7.206; 2. మలినపదార్థం. కాళ. 3.97. విశ. 1. క్రూరమైన. వేంక.పంచ. 3.323; 2. పాపిష్ఠమైన. బ్రహ్మో. 2.79; 3. పాపాత్మునైన.

నం. కశ్మల-. మలినం, నింద్యం, పాపం; ప్రా. కష్మల -, పాపం.

క. కసుమాళ, కసకిల్ (లు). చీపురుకట్ట; తు. కజె; త. కసుమాలం; మ. కసుమాలం.

<నం. కశ్మల -.

కసుమూలము రూ.చూ. కసుమాలము. వి. అసహ్యం, కల్మషం.

కసురు[1] రూ.చూ. కసరు[1]. స.క్రి. చీదరించు.

కసురుకొను రూ.చూ. కసరుకొను. స.క్రి. 1. చీదరించు; 2. పశువు కొమ్ముతో పొడవబోవు; 3. కోపంతో మందలించు.

కసురు[2] రూ.చూ. కసరు[2]. వి. 1. పిందె. నిర్వ.రా. 10.122; 2. లేతకాయ. భాస్క.రా.యు. 1179; 3. సముద్రం రేగి చేసేధ్వని; 4. పొగరు.

కసురు[3] రూ.చూ. కసరు[3]. వి. 1. (జంతువుల కడుపులోని) మలం; 2. ఒడిపి; 3. చీటిడబ్బు కట్టగా మిగిలిన పైకం.

కసురుకాలవ రూ.చూ. కసరుకాలవ. వి. ఏటినుంచి తోటకు నీళ్ళుపెట్టే కాలవ.

కసురుకాల్వ రూ.చూ. కసరుకాలవ. వి. ఏటినుంచి తోటకు నీళ్ళుపెట్టే కాల్వ.

కసురుగొట్టు (-కొట్టు) అ.క్రి. గాలి వేగంగావీచు.

కసువామి చూ. కసువు.

కసువు రూ.చూ. కసవు. వి. 1. చెత్త; 2. ఇల్లు ఊడ్చగా వచ్చిన చెత్త, దుమ్ము మొ. పశువుల తొక్కుడుబడ్డగడ్డి; 3. కోసిన రాగి, చేమ మొ. మెట్టపైర్ల దంట్లు.

కసువామి వి. గడ్డివామి, గడ్డికుప్ప.

కసె రూ.చూ. కసియ. వి. తలకొమ్మగిల్లిన తర్వాత పుట్టే చిగురుపొగాకు మొగ్గ.

కసెం వి. నూలు రంగును పీల్చుకోటానికి తయారు చేసిన మిశ్రం.

కసెచేరులు వి.బ.వ. చొక్కా బొందులు.

కసెము రూ.చూ. కసియము. వి. జలప్రాయప్రదేశం, నీళ్ళు చిదచిదలాడే నేల. చెమ్మనేల.

కసేరిగడ్డి వి. ఎండుగడ్డి, ఇళ్ళకప్పులకు ఉపయోగపడే ఒకరకం గడ్డి. (Heteropogon contortus)

కసేరీ రూ.చూ. కచేరీ. వి. 1. కోర్టు; 2. గానసభ.

కస్పైతాడు వి. బండికి చొప్పవేసి బిగించే తాడు.

కస్కె వి. అల్చిప్ప.

కష్టబాధలు వి.బ.వ. కష్టాలు, బాధలు.

నం. కష్ట -. కష్టం, బాధ -, నొప్పి.

<నం. కష్టబాధ -.

కస్టమ్స్ వి. దిగుమతులపై పన్ను.

ఇం. *customs*. దిగుమతి పన్నులు.

<ఇం. customs.

కస్టర్డ్‌పుడ్డింగ్ వి. గుడ్లు, చక్కెరకలపి ఆవిరిమీదవండిన పదార్థం.

ఇం. *custard pudding* తినుబండారం.

<ఇం. custard pudding.

కస్తి వి. 1. కష్టం, శ్రమం, శోకం, దుఃఖం. కాళ. 3.72; 2. విపత్తు. ఆం.నా.సం. 2.59; 3. శోకం. ఆం.భా. 1.135; 4. అప్పువసూలు చేయటంలో చేసే ఒత్తిడి.

నం. కష్ట -. కష్టం, లోపం; హిం. కస్. పో.చూ. మరా. కస్తీ. నష్టం; పార. కశిదన్.

క. కస్తి. కష్టం; మ. కష్టమ్. గట్టి, చెడు, బాధగా, గట్టిగా, కష్టం.

కస్తిపడు అ.క్రి. దుఃఖపడు. ఉత్త.రా. 6.251. కస్తిపఱచు స.క్రి. దుఃఖపెట్టు. శృం.నై. 8.130.

కస్తురి వి. 1. మృగమదం, ఒకవిధమైన పరిమళద్రవ్యం. కు.సం. 8.97; 2. కస్తూరీమృగం. పి.శకు. 1.98; 3. ఒకానొక చెట్టు. బహుళా. 2.21.

నం. కస్తురికా, కస్తూరికా, కస్తూరీ, కస్తూరి. మృగమదం; పా. కత్థురియా, కత్థురిఆ; హిం. కస్తూరికా, కస్తూరి; కస్తూరియా. కస్తూరీ, కస్తూరీమృగం.

క. కస్తురి, కత్తురి. కస్తూరీ.

<నం. కస్తూరీ -.

కస్తురిపట్టియలు రూ. కస్తూరిపట్టియలు. వి.బ.వ. 1. పుష్పవిశేషం. భాను. 1.9; 2. ధాన్యవిశేషం. కస్తూరిపట్టెలు రూ.చూ. కస్తూరిపట్టెలు. వి.బ.వ. 1. పుష్పవిశేషం; 2. ధాన్యవిశేషం; 3. ద్వారబంధానికి రెండువక్కల గోడలో బిగించి ఉండే నిలువుకొయ్యలు; 4. గుర్రపు టుండ్లు. కస్తురిపసుపు రూ.చూ. కస్తూరిపసుపు. వి. గంధహరిద్ర. కస్తురిపిల్లి వి. కస్తూరిపిల్లి. కస్తురిపళ్ళచీర వి. స్త్రీవస్త్ర విశేషం. కస్తురిమెకము వి. కస్తూరీమృగం. యయా. 1.28. కస్తురిపీఁజియ రూ. కస్తూరిపీజియ. వి. కస్తూరి

మృగం యొక్క బొడ్డుకాయ. భల్లా. 3. ఆ. కస్తురిపీజె రూ.చూ. కస్తూరిపీజియ. వి. కస్తూరీమృగం యొక్క బొడ్డు కాయ.

కస్తూరితుమ్మ వి. పొదగాపెరిగే ముళ్ళ కంచెమొక్క (Acacia Farnesiana).

కస్తూరివిగరాలు వి.బ.వ. ధాన్యవిశేషం. హంస. 4.128.

కస్తూరివట్టియలు రూ. కస్తురిపట్టియలు, కస్తురిపట్టెలు, కస్తూరి పట్టెలు. వి.బ.వ. ధాన్యవిశేషం.

కస్తూరివట్టెలు రూ.చూ. కస్తూరిపట్టియలు. వి.బ.వ. ధాన్య విశేషం. హంస. 4.128.

కస్తూరివసువు రూ. కస్తురిపసుపు. వి. సువాసనగల ఒక జాతి పసుపు (Curcuma aromatica).

కస్తూరిమల్లు చూ. కస్తురి. వి. స్త్రీలుకట్టుకొనే ఒక విధమైన గళ్ళచీర.

కస్తూరిపీజియ రూ. కస్తురిపీజియ, కస్తురిపీజె, కస్తూరిపీజె. వి. కస్తూరీమృగం యొక్క బొడ్డుకాయ. పార్వ. 1.62.

కస్తూరిపీజె రూ.చూ. కస్తూరిపీజియ. వి. కస్తూరీమృగం యొక్క బొడ్డుకాయ. పార్వ. 1.62.

కస్పీలు వి.బ.వ. లంచాలు, మామూళ్ళు.

కస్బా రూ.చూ. కసుబా. వి. జిల్లాలోని ప్రధాననగరం.

కస్మీర వి. కాశ్మీరదేశం.

నం. కాశ్మీర -. కాశ్మీరదేశం.

<నం. కాశ్మీర -.

కస్యము వి. తవ్వినకాలువ.

కస్వ రూ.చూ. కసవు. వి. 1. గడ్డి, తృణం. బసవ. 3.532 ; 2. పెంటతుక్కు.

కస్సుమను అ.క్రి. కోపగించు, కోపించు.

కస్సెము రూ.చూ. కసియము. వి. జలప్రాయప్రదేశం, నీళ్ళు చిదచిదలాడే నేల ; చెమ్మనేల.

కహకహ వి. పెద్దనవ్వుకు అనుకరణధ్వని. కాశీ. 7.30.

క. కహ. అనుకరణధ్వని.

కహకహకహ వి. పెద్దనవ్వుకు అనుకరణం. సమీర. 4.44. హిం. కహకహా. పెద్దనవ్వుకు అనుకరణ ధ్వని.

కహకహనవ్వు అ.క్రి. కోపంతో నవ్వు.

కహళకాఁడు వి. కాహళ ఊదేవాడు.

కా

కా[1] చూ. అగు. అవ్య. ద్రు. 'అగు' ధాతువు యొక్క తుమర్థ భావ లక్షణాల్లో వచ్చేరూపం. 1. అర్థవిశేషం లేకుండనే తుమున్నంతాలకు అనుప్రయుక్తమవుతుంది. భార. ఆది. 6.247, ఉద్యో. 3.45. ; 2. అవటానికి, అయ్యేటట్లు మొద లైన అర్థాన్ని తెలుపుతుంది. భార. ఆది. 6.248 ; 3. అయి (ప్రయోజనాన్ని తెలిపే 'కి' 'కు' లకు అనుప్రయుక్త మవుతుంది). భార.ఆది. 6.277 ; 4. విధేయ విశేషణాలకు, క్రియావిశేషణాలకు అనుప్రయుక్తమై అయ్యేటట్లు మొ. అర్థాలనిస్తుంది. భార. ఆది. 7.155 ; 5. 'అని' (ఇది ఈ అర్థంలో తరచుగా ఏవార్థమైన 'అ' కారానికి తర్వాత కనబడుతోంది). భార. ఆది. 7.208 ; 6. హేతువును తెలిపే 'కి' 'కు' లకు అనుప్రయుక్తమవుతుంది. భార. విరా. 5.331 ; 7. అనుసరించి, పట్టి అనే అర్థాల్ని ఇస్తుంది. పాండు. 2.171.

<అగు + -అ[7].

కా[2] అవ్య. కద (నిశ్చయార్థంలో). జైమినీ భా. 1.28.

కా[3] ప్రత్య. పెక్కునామవాచకాలకు వాచ్యమయ్యేటప్పుడు మతుబర్థంలో వస్తుంది. కొన్నిచోట్ల స్వార్థంలో కూడా వస్తుంది. తిర్యగ్వాచకాల్లో కూడావస్తుంది. ఉదా. ఆటకాఁడు, చెలికాఁడు, బట్టికాఁడు.

కాంచి రూ.చూ. కామంచి. వి. 1. దోదగడ్డి వంటి తృణవిశేషం. (Cymlopogon caesieus) ; 2. కాసెగడ్డి తినటం వల్ల వచ్చే కడుపు జబ్బు.

కాక[1] 'అగు' యొక్క వ్యతిరేకక్త్వార్థక రూపం. అవ్య. 1. తక్క అనే అర్థాన్ని తెలుపుతుంది. భార. ఆది. 2.159 ; 2. లేకుండా, కాకుండా, అనే అర్థాన్ని తెలుపుతుంది. భార. ఆది. 6.128 ; 3. ప్రతిజ్ఞా, నిశ్చయాదుల్ని తెలుపుతుంది. భార. ఆది. 6.200 ; 4. వికల్పాన్ని (పక్షాంతరంలో) తెలుపుతుంది. భార. ఆది. 7.237 ; 5. అంతమాత్రమే కాని అనే అర్థాన్ని తెలుపుతుంది. భార. ఆది. 7,262 ; 6. 'కానిమ్ము' అనే అర్థాన్ని ఇస్తుంది. భార. ఉద్యో. 4.155 ; 7. 'కాని' అనే అర్థాన్ని తెలుపుతుంది. భార. అరణ్య. 3.365 ; 8. కలగక, సంభవించక, చాలక, అనే అర్థాల్నిస్తుంది. భార. అరణ్య. 3.328 ; 9. కామచారా నుజ్ఞను తెలుపుతుంది. భీమ. 1.15 ; 10. ఆశీర్వాదాన్ని తెలుపుతుంది. పారి. 2.26 ; 11. శాపాన్ని తెలుపుతుంది.

కాకపోవు అ.క్రి. అవకుండు, చెడిపోవు. కాకున్నె అవ్య. 1. నిశ్చయాన్ని తెలుపుతుంది. భార. అరణ్య. 2.164 ; 2. కదా, కాదా, కాకపోవనే. కాకేమి అవ్య. మరోదాని లేమిని తెలుపుతుంది. ఏవార్థం. భార. ఆది. 1.97 ; అగు ననటం, అదే, కాకయేమి. <కాక + ఏమి.

కాక[2] వి. చిన్నాయన, పినతండ్రి.

హిం. ఉ. కాకా. తండ్రి, సోదరుడు ; పార. కాకా. అన్న, మేనమామ.

<ఉ. కాకా.

కాక^{3} రూ.చూ. కాఁక. వి. 1. అముకాల్పుయొక్కవేడి ; 2. సెగ, వేడి, వేడిమి.

కాకకొట్టు రూ.చూ. కాకలుకొట్టు. స.క్రి. ఆముహొయ్యిలో కట్టెలు పెట్టడానికి ముందు నిప్పు రాజేసి, చేటతోగాని, తడికెతోగాని విసురు. కాకతీయు స.క్రి. ఆముహొయ్యి దగ్గర నిప్పురాజేసి ఆము మండడానికి చేటతోగాని, తడికెతోగాని విసురు. కాకవట్టు స. క్రి. ఆముహొయ్యి దగ్గర అగ్గి రాజేసి, మంట ఎక్కువ కావటానికి చేటతోగాని, తడికెతోగాని విసరు. కాకపెట్టు స. క్రి. కాకలుకొట్టు, ఆముహొయ్యి దగ్గర నిప్పు రాజేసి మండటానికి చేటతోగాని, తడికెతోగాని విసురు. కాకలుకొట్టు రూ. కాకకొట్టు. స.క్రి. ఆముహొయ్యిలో కట్టెలు పెట్టడానికి ముందు నిప్పు రాజేసి చేటతోగాని, తడికతోగాని విసరు. కాకలుతీరు అ.క్రి. ఆరితీరు, ముక్కాకలుతీరు ; గడితీరు. (అర్థవిపరి.). కాకవిసరు స.క్రి. ఆముహొయ్యిదగ్గర నిప్పురాజేసి చేటతోగాని తడికెతోగాని విసరు. కాకెల్లగొట్టు స.క్రి. ఆముహొయ్యిదగ్గర అగ్గిరాజేసి మండటానికి చేటతోగాని, తడికెతోగాని విసురు. కాకేయు స.క్రి. ఆముహొయ్యిలో కట్టెలు పెట్టడానికి ముందు అగ్గిరాజేసి మండటానికి చేటతోగాని, తడికెతోగాని విసురు. <కాక^{3} + ఏయు.

కాకకొడిసె వి. పాలచెట్టు, కొడగచెట్టు, తెల్లటిపూలు పూసే చెట్టు. తెల్లగాఉండే దీని కలప ఉత్తరభారత దేశంలో ఉపయుక్తం (Holarrhena antidyseuterica).

మ. కొడగ. పాల.

కాకడా రూ.చూ. కాగడా^{1}. వి. దీపం.

కాకపేవండాలు వి.బ.వ. సన్నరకం వడ్లు.

కాకపాల రూ.చూ. కాకుపాల. వి. వాతనారాయణాకు (Zizyphus trineroius).

కాకమల్లి వి. అడవిమల్లి.

కాకమారి వి. కాకిచంపు. ఆకుపచ్చని పూలు. తెలుపు, ఎరుపు, నలుపురంగు కాయలు కాసే ఒకతీగ. (Anamirta cocculus).

కాకమేడి వి. అత్తి, మేడి, అంజూర

కాకర^{1} రూ.చూ. కాఁకర. వి. సారవంతమైన భూముల్లో విరివిగా కాసే తీగపైరు. (Momordica charantia).

కాకరకాయపదును విఐ. పెంకి స్వభావంకల. కాకరచిత్త వి. వరితెగులు. పచ్చపురుగులు పట్టి ఆకులు తింటాయి. కాకరపువ్వంచు వి. కాకరపువ్వు ఆకారంలో డిజైను నేసిన అంచు. <కాకరపువ్వు + అంచు. కాకరపువ్వు వి. ఒకరకం కమ్మి డిజైను. కాకరపువ్వుపేటు వి. కాకరపువ్వు మాదిరి డిజైను.

కాకర^{2} వి. దూది ఏకే కమాను పలకలను బిగించిన తోలు పట్టె.

కాకరి వి. ఒంటరి, ఏకాకి, వ్యర్థుడు.

కాకా వి. కార్యసాధన కోసం చేసేసేవ.

కాకాతువ్వా వి. పసుపుపచ్చని జుత్తుగల పెద్దతెల్లచిలక.

పో. కాకాతూ; స్పా. కాకాతూ; ఆ.ఫ్రె. కకతూఎస్; డచ్చి. కకెతో.

కాకాదు అ.క్రి. ఎంతమాత్రంకాదు.

<కాదు + కాదు.

కాకాలి వి. 1. కలిగొట్టు ; 2. అడవి ఉలవలు, కారుకొల్లి.

సం. కాకోలి. అడవిఉలవ.

<సం. కాకోలీ.

కాకాలుగుణించు స.క్రి. కాగుణింతం రాయు.

కాకి వి. 1. కాకం. కు. సం. 4.35. కాశీ. 3.84 ; 2. నల్లటివన్నె గల్గిన పందెం కోడిపుంజు. విఐ. నీచమైన, అల్పమైన, చిన్న, తక్కువైన.

క. కాకి, కాకె, కాగె. కాకి ; కాకికాకా కావ్ర కావ్ర. కాకుల అరుపు ; కొడ. కాకె. కాకి ; కో. కాకిఅరుపు ; తు. కక్కె. కాకి ; కాకే. కాకి ; త. కాక్కై. కాకి ; కాకమ, కాక్కాయ్. కాకి; కాకాక. కాకులఅరుపు; కాకాకవ్ ఎనల్. కాకి అరుపు ; మ. కాక్క. కాకి ; కాక్కచ్చి, కాకన్. కాకి ; కోట. కాక్, కామ్క. కాకి ; తొ. కాక్, కక్. కాకి ; గోం. కాకడ్, కావాల్ ; కొండ. కాకి ; కుఇ. కాక, చావ ; కువి. కావ్వ, కావ ; పర్జి. కావల్ ; కొలా. కక. కాక ; గద. కాకలి ; ఒల్లా. కాకల్ ; కురు. ఖాఖా ; మాల్తో. క్వక్వె ; బ్రా. ఖాఖో.

సం. కాక-.కాకి ; కాకీ. ఆడకాకి ; ప్రా. కాక, కాగ ; పా. కాక, కాగీ. ఆడకాకి ; అ.మా. కాక, కాగ, కాగీ. ఆడకాకి

<సం. కాకి.

కాకిఎంగిలి వి. చిన్న పిల్లలు గుడ్డలో పెట్టి తినుబండారాన్ని కొరకటం. కాకి కర్రి విఐ. కాకినలుపు. కాకికలువ వి. అల్లివువ్వు, కాకోత్పలం. కాకిఘూఁక వి. కాకిఅరుపు. కాకిగూడు వి. జొన్న, సజ్జ మొ. మెట్టపైర్లు కోసేసిన కట్టలు నాలు గైదిటిని కలిపి నిలబెట్టి గుడిసెలాగా వేసిన కుప్ప. కాకిగోల వి. 1. కాకుల సంగమం చూచిన వానికి దోషం తగులుతుందని దానిపరిహారార్థంగా, వాడు చనిపోయాడని బంధువులకు తెలియజేసి దుఃఖించేట్లు చేస్తారు-ఈ చెడ్డవార్త విని చుట్టాలు చేసే గోల-వెంటనే నిజాన్ని చెప్పి ఓదార్చి దోషాన్ని పారదోలు తారు ; 2. పదార్థం లభించి నంతనే కాకులన్నీ చేసేగోల. కాకిగోలచేయు అ.క్రి. అర్థంలేని సందడిచేయు. కాకిచంపు వి. కాకమారి. తెలుపు, ఎరుపు, నలుపు రంగుల కాయలు, ఆకుపచ్చపూలు పూసే తీగ (Anamirta coculus). కాకిచంపువిత్తులు వి.బ.వ. కాకమారి. కాకుల్ని చంపటానికి ఎరగా ఉపయోగించే విత్తులు. కాకిచాయ వి. ఖాకీ గుడ్డరంగు. కాకిచావు వి. దిక్కుమాలిన చావు, ఆకస్మికమృతి. కాకిచిప్ప వి. నీటిగుల్ల, కప్పచిప్ప, శంబూక. యయా. 3.30. కొలా. కాకె. గుల్లచేప ; నా. కాకె. గుల్లచేప, నత్త. కాకిచిప్పర. వి. చిప్పరలో ఒక రకం కలుపుమొక్క. (panicum prostratum) కాకిచిమ్మ వి. కాకిరోగం, మూర్ఛరోగం. పశువు నడుస్తూ, నడుస్తూ పడిపోయేరోగం. కాకిచూపు వి. పక్కకు చూడటానికి తలతిప్పిగాని చూడలేవట్టిచూపు, కాకిలాగ చూచేచూపు కాకిచూపుచూచు స. క్రి. మెల్లకంటి చూపు పెట్టు

కాకిచెష్టలమనిషి వి. అర్థరహమనిషి, విద్దూరపు మనిషి. కాకిచెష్టలు వి.బ.వ. కాకిసోమాల. మూర్ఛలో గలిగే పెక్కువికారాలు. కాకిచెఱకు వి. శరం, తృణవిశేషం. అడవిచెరకు, చెరకువంటి ఒకానొక కసుపుగడ్డి. ఆం. భా. 2.75. క. కాగెగబ్బు, కాగిబిదురు. ఇంటికప్పుకు, పశు గ్రాసానికి పనికివచ్చే ఒకరకం గడ్డి (Saccharum Spontanecum). కాకిజొన్న వి. బొంతునల్లగా ఉండే రకం జొన్న. కాకితీపు వి. మూర్ఛల్లో ఒకరకం అపస్మారం, కాకిసొమ్మ. త. కాక్కై-వలి. మూర్ఛ జబ్బుపడటం. కాకితుమికి రూ.చూ. కాకితుమ్మికి. వి. నల్లతుమికి, కాక తిందుకం. కాకితుష్మి రూ. చూ. కాకితుమ్మికి. వి. నల్ల తుమ్మికి, కాకతిందుకం. కాకితుష్మికి రూ. కాకితుమికి, కాకి తుమ్మి, కాకితూకి. వి. నల్లతుమికి, కాకతిందుకం; త. కాక్కాయ్‌తాక్కళి. ఒకరకం చెట్టు (Diosfyros-ebeeum). కాకితూకి రూ.చూ. కాకితుమ్మికి. వి. నల్లతుమికి, కాకతిందుకం. హంస. 4.11. కాకిదొండ వి. కాకతుండి, కొంచెం నల్లగాఉండి, పచ్చికాయలు చేదుగా, పళ్ళుతియ్యగా ఉండే దొండ (Cocinia indica). ఆం. భా. 2.60. క. కాగెదొండె, కాకతుండి, కాగతొండె. కాకిదోర వి. ఎరుపులో కొంత లెక్క నలుపు కల్గిన రంగు. కాకినెరెడ వి. నల్లమబ్బు. కాకినేరెడు రూ.చూ. కాకినేరేడు. వి. నీలనేరేడు. కాకినేరేడు రూ. కాకినెరెడు. వి. నేలనేరేడు, కాకజంబువు. ఆం. భా. 2.46. పో. చూ. క. కాగినీఅళె. కాకిపదువు వి. కాకులగుంపు. భార. కర్ణ. 2.61. కాకిపిట్ట వి. కాకి. నీలా. 1.111. కాకిపెంపుడు వి. కోయిల, పరభృతం. ద్వి. తి. సా. 12 వ. 6 పం. కాకిపెనర రూ. కాకిపెనరు. వి. పిల్లపెనర, కాకముద్గ. ఆం. భా. 2.58. కాకిపెనరు రూ. చూ. కాకిపెనర. వి. పిల్లపెనర, కాకముద్గ. ఆం. భా. 2.235. కాకిపెసలు వి.బ.వ. పిల్లపెసలు. ఆం. భా. 2.235. కాకిపొన్న వి. ఉప్పుపొన్న చెట్టు, ఊడలుండే ఒకరకం చెట్టు (Rhizophola contrigata). కాకిబంగారమగు అ.క్రి. కనిపించక పోవు. కాకిబంగారము రూ. చూ. కాకిబంగారు. వి. అభ్రకం. కాకిబంగారు రూ. కాకిబంగారము. వి. 1. అభ్రకం, మైకా. ఆం. భా. 2.278 ; 2. బంగారం వంటి రంగు ఉండేపూసలు. క. కాగెబంగార, కాగెబంగార ; తు. కాకెబంగారు ; త. కాక్కాయ్‌పొన్, కాక్కైప్పొన్. వివాహాలు మొ. శుభకార్యాల సమయంలో అలంకారార్థం ఉపయోగించే బంగారు రేకుల్లాంటి రేకులు. కాకిబరపట వి. కాకిగడ్డి, ఒక రకం కలుపుమొక్క. కాకిబలగము వి. ఎక్కడెక్కడి వారో కలిసిన బంధువుల సమూహం. కాకిబాతు వి. ఒకవిధమైన అడవిబాతు. కాకిబీర వి. ఒకజాతికిచెందిన తీగ (Hugonia mystax). కాకిబుద్దాకు వి. ఒకరకం కలుపు మొక్క (Cardio sperum). కాకిబుసికేలు వి. బొంతు నల్లగా ఉండేరకం జొన్న. కాకిబేగడ వి. కాకిబంగారు. ద్వి. పరమ. 4.323,14. కాకిబొచ్చె వి. నల్లగాఉండే బొచ్చె చేప. కాకిబొంతరాయి వి. ఇటుక కాల్చడంలో మంట ఎక్కువై చిట్టెంగట్టిన నల్లటి రాయి. కాకిబ్రౌమ వి. ఖాకిగుడ్డరంగు. కాకిమట్టి వి. ఒకరకమైన తీగ, దీని విత్తనాలనుండి వచ్చే నూనె కొన్నిరకాల చర్మవ్యాధుల్ని నయంచేస్తుంది. కాకిమాచి వి. ముదురు పసుపురంగు పళ్ళుకాసే ఒకమొక్క, ఇది రమారమి 5 అడుగుల ఎత్తు పెరుగుతుంది (Solanum indicum). కాకిమారుజొన్న వి. పొట్టు (బొంతు) నల్లగాను గింజతెల్లగాను ఉండే రకం జొన్న. కాకిమారేడు వి. ఒకరకం మారేడు చెట్టు. కాకిముక్కులు వి.బ.వ. గింజలు పెద్దగాఉండే నల్ల రకం వడ్లు. కాకిమేడి వి. బ్రహ్మమేడి. అల్పంగాఉండే ఒకచిన్న చెట్టు. ఆం.భా. 2.42 (Ficus hispida). కాకి మొర్ప వి. ఆకాశం రంగు మొరననేల. కాకిరాయి వి. 1. క్వార్ట్ జాతికి చెందిన మిశ్రశిల (Metemorpticrock) ; 2. బండమీద నరకులు గుర్తిస్తూ గీతలుగీయటానికి వాడే ఎర్రటిరాయి. కాకిరెక్కలు వి.బ.వ. వడ్లునలుపు బియ్యం తెలుపుగల ఒకరకం వరి. కాకిరెక్కాకు రూ. చూ. కాకి తెక్కాకు. వి. వెదల్పాటి ఆకులుండే కలుపుమొక్క. కాకిరెల్లు రూ.చూ. కాకితెల్లు. వి. శరం, రెల్లు, కాకివెదురు (Soccharum spontanum). కాకిరేగు వి. ఒకరకం రేగిచెట్టు. కాకితెక్కలు వి.బ.వ. ధాన్య విశేషం. హంస. 4.128. కాకితెక్కాకు రూ. కాకి రెక్కాకు. వి. ఒక జాతి కలుపుమొక్క. కాకితెల్లు రూ. కాకిరెల్లు. వి. ఒకజాతిరెల్లు. కాకివన్నె వి. ఒకవన్నెగల పందెపు కోడిపుంజు. కాకివానం వి. వన్నటివానం. కాకివెదురు వి. తృణవిశేషం, కాకిరెల్లు, రెల్లు. వెదురుకొయ్యలో ఒకరకం. హంస. 5.44. క. కాకిబిదురు. ఇంటికప్పుకు, పశుగ్రాసంగాను ఉపయోగ పడే ఒక రకం గడ్డి (Saccharum spontanum). కాకిసొష్ప చూ. కాకిచెమ్మలు. రూ. కాకిసోమాల, కాకిసో మాలు. వి. మూర్ఛావిశేషం, అపస్మారం. త. కాక్కైవలి. మూర్ఛరోగం. కాకిసోమాల రూ. చూ. కాకిసొమ్మ. వి. అపస్మారం. కాకిసోమాలు రూ. చూ. కాకిసొమ్మ. వి. 1. వెర్రిమొర్రి తనం, పిచ్చినంచు, వెర్రిబాగుల తనం ; 2. ఒకవ్యాధి, కాకిసొమ్మలు. కాకులిమెర వి. ఎర్రగొడదచెట్టు. నలుపుగాని, నలుపుతో కూడినసిమెంటు రంగుగాని కల్గిన బెరడు, పసుపుగాని నలుపుతో కూడిన పసుపురంగులోగాని ఉండే కర్ర కలిగి, ఆకుపచ్చని పూలు, ఎరుపులో కూడిన బూడిదరంగులో ఉండేపళ్ళు కాసే ఒకచెట్టు (Diospyros-monana cordifolia). కాక్షారివిత్తులు వి.బ.వ. కాకిచంపు విత్తులు.

కాకితము రూ. కాకిదము, కాగజము, కాగతము, కాగదము, కాగితము, కాగిదము, కాయిగము. వి. రాయటానికి ఉప యోగించే పత్రవిశేషం. భీమ. 1.73 ; ఉత్తరం, జాబు.
హిం. ఉ. కాగజ్. కాగితం.
< ఉ. కాగజ్.

కాకితమ్మ వి. కాకతీయుల కులదేవత.
< కాకిత + అమ్మ.

కాకితి వి. పెదబిక్కిచెట్టు. పెద్దపెద్ద ఆకులు, పూలు ఉండే ఒక చెట్టు (Gardenia latifolia).

కాకిదము రూ.చూ. కాకితము. వి. కాగితం.

కాకిరంగు రూ.చూ. ఖాకీరంగు. వి. ఖాకిగుడ్డరంగు.

కాకిరశంగు వి. హిమాలయాల్లో పెరిగే ఒకరకం మందుచెట్టు.

కాకు వి.గాని. బాధ, అవమానం, నింద, ఈసడింపు. సిం. ద్వా. 7.9. విశే. 1. చెల్లాచెదరైన, చిందర వందరైన. రామా. 6.251; **2.** కళావిహీనమైన. విష్ణు. పు. 2; **3.** వ్యర్థమైన, వట్టి. మైరా. 1.72; **4.** వివాదపడిన. పాంచాలీ. 4.24.

క. కాకు, కాంకె, ఎక్కువగా వేడిచేసిన స్థితి, చిరాకు, అలసట, సూర్యరశ్మి వలన కలిగిన స్థితి, బాధ మొ॥; త. కాయ్. బాధించు, కష్టపెట్టు, నిందించు.

కాకుచేయు రూ. కాకుసేయు. స.క్రి. 1. నిందించు, అవమానపరచు. హరి.పూ. 4.155; **2.** వ్యర్థపుచ్చు. మైరా. 1.72; **3.** అణచు. చంద్రాంగ. 1.21; **4.** బాధించు, హింసించు. ద్వి.తి.సా. 1. పు. 6. పం. 12. **కాకుఁదనము** వి. దుశ్చేష్ట, దుండగం. వేంక. పంచ. 4.429. **కాకువడు** అ.క్రి. కలతనొందు. భాగ. 8.318. శశా. 4.127. **కాకువరచు** రూ.చూ. కాకుపఱుచు. స.క్రి. గాబరాపెట్టు. **కాకుపఱుచు** రూ. కాకుపరచు. స.క్రి. వశపరచుకొను, అనుకూలం చేసుకొను. భాగ. 8 318. **కాకుసేయు(-చేయు)** రూ.చూ. కాకుచేయు. స.క్రి. **1.** అవమానపరచు, నిందించు. కాశీ. 5.88; **2.** అణచు. మను. 3.19; **3.** లేకుండా చేయు, లోపింపచేయు. కాళిందీ. 6.17.

కాకువ్నె చూ. కాక1.

కాకుపాల రూ. కాకపాల. వి. 'ఆలీవ్' రంగుతోకూడిన బూడిద రంగులో ఉండే కర్ర కలిగి కొమ్మలు లేక నిటారుగా పెరిగే ఒక చెట్టు (Zizyphus trinervia) వాతనారాయణాకు.

కాకులిమెర చూ. కాక.

కాకెల్లగొట్టు రూ. కాక³.

కాకేమి చూ. కాక¹.

కాకేయు చూ. కాక³.

కాకోటి¹ వి. కావడిబద్ద.

కాకోటి² వి. మజ్జిగ కుండలోకి చీమలు ఎక్కకుండా నీళ్ళుపోసి పెట్టే మట్టికుదురు.

కాక్డా రూ.చూ. కాగడా¹. వి. దివిటి.

కాక్మారీవిత్తులు చూ. కాకి.

కాగజము రూ.చూ. కాకితము. వి. కాగితం.

కాగంచు చూ. కాగు¹.

కాగడ రూ.చూ. కాగడా¹. వి. కాగడా.

కాగడా¹ రూ. కాకడా, కాక్డా. కాగడ, కాఁగడా. వి. కొయ్య లేక గుడ్డతో ఏర్పరచిన చేతి దివ్వటీ.

మరా. కాక్డా, కాంక్డా. గుడ్డతో చేసిన దీపపువత్తి.

కాగడా² వి. వాసనలేని తెంగుళూరు మల్లెపువ్వు.

కాగతము రూ.చూ. కాకితము. వి. కాగితం. విష్ణు. పు. 3.24.

కాగదము రూ.చూ. కాకితము. వి. కాగితం.

కాగా రూ. కాఁగ. అవ్య. కావున, కనుక, కాబట్టి.

కాగించు చూ. కాగు¹.

కాగితము రూ.చూ. కాకితము. వి. కాకితం. దశా. 3.45, ఉత్తరం, జవాబు, ప్రత్యుత్తరం.

కాగితాలాట వి. కాగితాలతో ఆడే ఆట.

కాగితాలాట చూ. కాగితము.

కాగిదము రూ.చూ. కాకితము. వి. కాగితం.

కాగిన వి. మత్స్య విశేషం.

పో.చూ.త. కాక్కన్. సముద్రం చేప, రమారమి 1½ అం. పొడుగుంటుంది.

కాగు¹ రూ.చూ. కాఁగు. వి. **1.** నీళ్ళు కాగబెట్టటానికి ఉపయోగించే పెద్ద లోహపు పాత్ర; **2.** ధాన్యంపోసే రొమ్ముటెత్తు మట్టికుండ; **3.** మూతి చిన్నదిగా, పొట్ట పెద్దదిగా గుండ్రంగా ఎత్తుగా ఉండే పెద్దమట్టిపాత్ర; **4.** రంగునీళ్ళు ఉడకబెట్టే పెద్దడబ్బా. అ.క్రి. **1.** ఎండు, ఆరు; **2.** ఉడుకు, వెచ్చనగు, వేడెక్కు, మరుగు.

కాగంచు వి. కాగులకు పెట్టే దబ్బగా ఉండే అంచు. **కాగించు** స.క్రి. కాచు, కాలేటట్లుచేయు. **కాగుడుకుండ** వి. నీళ్ళు కాచుకోడానికి వాడే మట్టి పాత్ర. **కాగుపొట్ట** వి. వడ్లు నిల్వచేసుకోటానికి వాడే పెద్ద మట్టిపాత్ర. **కాగురాయి** రూ. కాగుఱ్ఱాయి. వి. కాగులు, తొట్లు మొ॥ వాటిని నశ్వేరాయి. **కాగుఱ్ఱాయి** రూ.చూ. కాగురాయి.

కాగు² రూ.చూ. కానుగు. వి. కానుగచెట్టు, ఐదేసి ఆకుల రెమ్మగా కలిగి పాటల వర్ణపు పూలు పూసే ఒక చెట్టు. దీని కలప బండి చక్రాల తయారీలో ఉపయుక్తం (Pongamia glabra).

కాంగారి రూ. కాముగారి. వి. పని, మరమ్మత్తు.

హిం. ఉ. కామ్. పని.

కాంకీటు రూ. చూ. కాంక్రీటు. వి. కట్టుబడికి కావలసిన రాళ్ళు దారికే గుట్ట.

కాంక్రీటు రూ. కంకరేటు, కాంకీటు. వి. సిమెంటు, నన్నగులక, ఇసక కలిపిన మిశ్రమం.

ఇం. *Concrete.* సిమెంటు ఇసక నల్లరాళ్ళ మిశ్రమం.

< ఇం. Concrete.

కాంగ రూ.చూ. కాఁగ. అవ్య. ద్రు. అవగా.

కాంగా రూ.చూ. కాఁగ. అవ్య. ద్రు. కావున, అగునట్టి. ద.హిం.శ. 10.776. క్రీ.శ. 1736.

కాంగు వి. ముతకగుడ్డ, నీలిగుడ్డ.

కాంగుండ వి. నీళ్ళుకాగబెట్టడానికి వాడే మట్టి పాత్ర.

కాంగో వి. ఒకరకం ఎరుపురంగు, పొడిరంగు.

కాంగ్రెసు వి. భారతదేశ స్వాతంత్ర్య సిద్ధికై క్రీ.శ. 1885 లో స్థాపించబడ్డ రాజకీయ పక్షం.

ఇం. *Congress.* సభ.

< ఇం. Congress.

కాంగ్రెసుబార్డరు వి. ఒకవైపు పచ్చ, తెలుపు, ఎరుపు రంగుల్లో వేలెడేసి వెడల్పు పట్టెలువేసిన అంచు, కాంగ్రెసు పార్టీ జెండాలాగ ఉండే అంచు.

ఇం. *Congress border.* కాంగ్రెసు అంచు.

< ఇం. Congress border.

కాఁక రూ. కాక, క్రాఁక. చూ. కాఁగు. వి. **1.** కోపం. జైమినీ. భా. 1.64; **2.** తాపం, బాధ. మను. 3.93; **3.** విరహవ్యధ. ఆము. 5.155; **4.** తపస్సు. వసు. 2.46; **5.** వేడిమి. ఉత్త.రా. 2.161, **6.** జ్వరం; విశే. వేడిగా ఉన్న.

కా(కకురుపులు వి.బ.వ. వేడివల్ల వచ్చే కురుపులు. కా(కచేయు స.క్రి. కాపుపెట్టు, నేర్పు గడించు, వేడిచేయు. కా(కదేఱు అ.క్రి. 1. తప్తమగు. కవిరా. 3.110 ; 2. గడి తేరు, గడుసుమీరు. కా(కవీరుడిరెవులు వి. అతిసారం, గ్రహణి. కా(కమాటలు వి.బ.వ. కోపం మాటలు. కా(కరా వి. వెలుగులరేడు, సూర్యుడు. ప్రబంధ. 216. త. కాయ్-కతిరోన్. సూర్యుడు. కా(కలమదేఱు అ.క్రి. ఆరి తేరు, గడుసుపారు. హంస. 5.110. కాకలుతేరు అ.క్రి. 1. కదగండ్లుపడు ; 2. ఆరితేరు. కా(కవడు అ.క్రి. తప్తమగు. కాలు. గంధ. 20. కా(కవెలు(గు వి. ఉష్ణరశ్మి, సూర్యుడు. రామా. 3.52.

కా(కర రూ. కాకర[1]. వి. కారవేల్లం, కాకర. బహుళా. 4.14 (Mormordica charantia).

పో.చూ. త. కారై. లతావిశేషం (Balsauper) ; పో.చూ. పర్జి. కాకఁది. వంగ ; పో.చూ. ఒల్లా. కాకల్ కాకసిల్. వంగ.

కా(కరపాదు వి. కాండవల్లి. కా(కరపువ్వువత్తి వి. కాల్చే టప్పుడు కాకరపువ్వువంటి నిప్పుకణాలు రాలే ఒకానొక బాణ సంచు. కా(కరవత్తి వి. బాణసంచు విశేషం, కాకరపువ్వు వత్తి.

కా(గ రూ. కాగా, కాంగ, కాంగా, కాఁగా. అవ్య.ద్రు. కనుక, కాబట్టి. చూ. కా[1]. ఆం.భా. 3.70.

త. ఆకైయాల్. కాబట్టి.

కా(గ(బోలు చూ. కాన్. అవ్య. ఊహను తెలిపేది. హరి.ఉ. 6.107.

కా(గడా రూ.చూ. కాగడా. వి. కరదీపిక, చేతిదివ్విటి. హంస. 3.28.

కా(గలించుకొను రూ.చూ. కౌగలించుకొను. స.క్రి. ఆలింగనం చేసుకొను.

కా(గా రూ.చూ. కాఁగ. అవ్య.ద్రు. 1. కనుక, కాబట్టి. బహుళా. 108 ; 2 అయ్యేటట్లుగా.

కా(గాని విశ. కూడని, కాని, తగని. శృం.నై. 7.151. త. ఆకాతు. తగని, కూడని. కా(గానే అవ్య. జరిగిన వెంటనే[1].

కా(గు రూ. కాగు[1], క్రాఁగు. చూ. కాయు[1]. అ.క్రి. 1. కోపించు. నృసింహ. 4.130 ; 2. కాలు, తప్తమగు. కాశీ. 3.152 ; 3. బాధపడు. ప్రబంధ. 59. వి. 1. పెద్దబాన. ఉ.హరి. 4.86 ; 2. రాగిబిందె లేక డేగిసా. పాండు. 4.211.

క. కాంకె, కాకు, కాయ్పు, కావు, కాపు. వేడి ; కాయ్, కాయడ్, కాడ్. వేడెక్కు, కోపగించు ; కాయిసు, కాసు. వేడిచేయు ; కావర, కావుర. కోపం, మానసిక వేదన ; కొడ. కాయ్. వేడెక్కు, కాగు ; కాచ్. కాగు, కరగు ; తు. కాయిపుని. వేడిచేయు, కాచు ; కాయావుని. వేడిచేసినదానిని తినుకొను ; కావు. వేడి ; త. కాంజె. వేడి ; కాయ్. కోపపడు, కాల్చు, ఆకలితో బాధపడు ; కాంకు. పెద్ద మట్టికుండ ; కాయ్చ్చల్. వేడిచేయటం ; కాయ్మ్పు. నిప్పుల్లో వేడిచేయటం ; కాయ్తు. కాలేటట్లు చేయు ; కాయ్ప్పు. అయిష్టం ; కాయ్మై. అసూయ ; కాంకై. వేడి, జ్వరం తగిలినట్లుగా ఉండటం ; కాంతు (కాంతి). కాల్చు, కోపపడు ; కాంకు, కాంకై. నీళ్ళు కాచు కునే మట్టికుండ ; మ. కాయల్, కాయ్పు. వేడివస్తువు ; కావ్చల్. వేడి, ఉష్ణం ; కామ్పుక, కాయ్క్క. కాచు ; కాయుక, కాంతుక. వేడిగా ఉండు ; కో. కాయ్ (కాచ్-). వేడెక్కు ; కచ్. వేడిచేయు ; కాచ్. వేడిచేయు ; కయ్. వేడెక్కు ; తొ. కొయ్, కోయ్ (కోస్-). వేడిగాఉండు ; కాచ్, కోచ్-. కాచు, వేడిచేయు ; కాపానా. వేడిచేయు ; కొండ. కసిస్. నిప్పు అంటించు, పొయ్యి ముందుగాని, సూర్యరశ్మితో కాని కాచుకొను ; కాంద. వేడిగా ఉండు ; కాస్ప. వేడిచేయు; కువి. కైయలి. వేడెక్కు; కదలి. కాల్చు నట్టి ; కెయి. వేడి ; కైయి, కీఅవి. వేడిచేయు ; కాక. వేడి ; పర్జి. కాపిప్. వేడి ; కాఁక. నీళ్ళు కాగటంవల్ల ఏర్పడ్డ వేడి ; కొలా. కాంగ్, కాయ్చ్. వేడగు ; కంగ్-. (కంక్-), కప్. కాచు, మరగించు ; నా. కాంగ్. వేడగు ; కాప్. వేయించు, కాచు ; గద. కాయ్ప్(కాయ్ల్-). మరగించు; కాయ్కిల్, కాయ్కిప్. జ్వరం; ఒల్లా. కాయ్కిల్, కాయ్ప్. కాచు, మరగించు ; కాయ్కిర్. జ్వరం ; కురు. ఖాయ్హా. ఆరబెట్టటం ; ఖైఖైర్నా. పూర్తిగా ఆరు ; ఖైగ్నా, ఖైదఅనా. ఎండేట్లు చేయు, ఆరేటట్లు చేయు ; మాల్తో. క్వయె. ఎండు, ఆరు ; బ్రా. ఖాఖర్. నిప్పు, కోపం.

<మూ.ద్రా. *కాయ్-. *కా-క్-/-.క్క్-.

కా(గుబిందె వి. నీళ్ళు కాచుకోడానికి ఉపయోగించే రాగి బిందె, డేగిసా.

కా(గుడు చూ. కాఁగు, వి. తపించటం, తపనం, కాగటం.

కాచగడ్డ రూ. కమనగడ్డ. వి. పడుగుకుపెట్టే గంజి తయారు చెయ్యటానికి పనికివచ్చే ఒకరకం దుంప.

కాచండి రూ. కానండి. వి. పానపాత్ర.

సం. కాచ-. గాజు.

<సం. కాచ- + అండి.

కాచి వి. ఏటా మొలిచి 3 అడుగుల ఎత్తు పెరిగే గడ్డిమొక్క (Solanum nigrum).

కాచికొను చూ. కాచు[1].

కాచికోలు చూ. కాచు[1].

కాచిపుల్ల వి. దోనె గాడిలో, బద్దెచువ్వ తగిలించటానికి అమర్చిన కొయ్యపుల్ల.

కాచిపోవు చూ. కాచు[1].

కాచీకోక రూ.చూ. కాసీకోక. వి. బిగింపుకు కాని అందానికి కాని నడుంకి చుట్టుకొనే ఒకరకం బట్ట.

కాచు[1] స.క్రి. 1. కాపాడు, రక్షించు. భార.ఆది. 6.286 ; 2. మన్నించు, రక్షించు. భార.సభా. 1.45 ; 3. సమయ. కనిపెట్టు, ఎదురుచూచు. భార.అరణ్య. 3.45 ; 4. అవు. భాస్కరా.సుందర. 2.58 ; 5. పథ్యంచేయు ; 6. గౌరవించు, లక్ష్యపెట్టు.

క. కాయ్, కాయి, కాయు, కా. రక్షించు ; కాయిసు. పరిరక్షించు ; కాపు, కాపు. రక్షించటం ; కాయి, కాహి.

కావలివాడు ; తు. కావళ్, కావల, కావలు, కావలి. కావలి ; కాపుని. నిరీక్షించటం ; కాతోనుని. నిరీక్షించు ; కాపు, కాప్పు. నిరీక్షించటం ; కాపెలె, రక్షకుడు ; కావలు. రక్షణ ; త. కా. రక్షించు ; కాక్కై. కాపాడే ; కాప్పు, కావల్. రక్షణ, భద్రత ; కావలాన్. రక్షకుడు; మ. కాక్కుక. రక్షించు, పాలించు ; కాప్పు. జాగ్రత్తగా ఉంచు ; కాప్పిక్క. రక్షించు ; కావల్. కావలివాడు ; తొ. కొలా, కోఫ్. పరిరక్షించు ; గోండి. కేపానా. రక్షించు ; కెపన. కువికా, కావలి ; పర్జి. కాప్ ; కొలా. కయ్ ; గద. కాప్ ; కురు. ఖాప్నా ; మాల్తో. కపె ; బ్రా. ఖ్యాఫింగ్. మేవు ; ఖ్యాహింగ్. మేయు.

మూ.ద్రా. *కా-. కాపాడు.

కాచికొను రూ.చూ. కాచుకొను. స.క్రి. కాపాడు, రక్షించు. భార.ఆది. 7.43. అ.క్రి. ప్రతీక్షించు. కాచికోలు రూ. కాచుకోలు. వి. కాచుకొనటం, రక్షించుకొనటం. భార. ఉద్యో. 1.348. కాచిపోవు స.క్రి. అరసికొను, ఆపదలో ఆదుకొను. కాచుకొను రూ. కాచికొను. స.క్రి. కాపాడు, రక్షించు. విక్ర. 3.129 ; అ.క్రి. ప్రతీక్షించు, నిరీక్షించు. కళా. 4.177. కాచుకోలు రూ.చూ. కాచికోలు. వి. కాచుకోవటం, రక్షించుకొనటం. భార.ఉద్యో. 1.348. కాచువాడు వి. రక్షకుడు.

కాచు[2] చూ. కాయు[3]. అ.క్రి. 1. బయలుదేరిన కాయలు కలది అగు. భార.ఆది. 4.20 ; 2. (ఎండ మొ.) ప్రసరించు. కు.సం. 6.137 ; స.క్రి. (కాయ మొ. వానిని) కాయు. హరి.పూ. 5.142 ; (ఎండ మొ.) కాయు, ప్రసరింపజేయు, అచ్చరా. అయోధ్య. 42.

కాచు[3] రూ.చూ. కాఁచు[4]. వి. మాంసం.

కాచుమేపరి వి. మాంసాశనుడు, రాక్షసుడు. కాచుమేపరితనము వి. మాంసాశనత్వం.

కాచు[4] వి. పోకను కాచగా అడుగుకు దిగిన మడ్డి, కవిరి వాడు గట్టిపడడానికి జిగురునీళ్ళతో కలిపి వాడే ద్రవ్యం.

కాజ రూ.చూ. కాఁజ. వి. ఒకజాతి కలుపుమొక్క.

కాజగడ్డ వి. ఒకరకం కలుపుమొక్క.

కాజపుతైలము రూ. కాయపుట్టి తైలము. వి. కాయపుట్టితైలం (Melalecua leucacadendran).

కాజా[1] వి. 1. గుర్రానికి పైన వేసిన జీను. రంగ.చ. 1.159 ; 2. కళ్ళెం.

ఉ. కాజ. కళ్ళెం ; పార. కాజ. దీర్ఘంగా ఉన్న కళ్ళెం.

< ఉ. కాజ.

కాజా[2] వి. భక్ష్య విశేషం.

హిం.ఉ. ఖాజా. భక్ష్య విశేషం.

< హిం. ఖాజా.

కాజా[3] వి. చొక్కాకు గుండీలు పెట్టుకోడానికి ఎదపట్టె మొ. చోట్ల ఉండే కన్నం.

మరా. కాజేఁ.

పో. కాజా ; సావ. కాహా. కన్నం, పెట్టె.

కాజాకుండ పో.చూ. కూజా. వి. గుండ్రంగా 12 అంగుళాల వ్యాసంలో అర్ధ అడుగు లోతులో అంచు సన్నగా అడుగున లోడిగా ఉండే మట్టిపాత్ర.

కాజి[1] వి. వృక్ష విశేషం. పారి. 2.49.

పో.చూ.త. కాంచి.

కాజి[2] రూ.చూ. ఖాజా. వి. మహమ్మదీయుల ఆచారి, మహమ్మదీయ న్యాయాధిపతి, న్యాయకర్త.

కాజీ రూ.చూ. ఖాజా. వి. న్యాయాధిపతి.

కాజుదారు రూ. కానుదారి (వాడు) వి. గుర్రపువాడు.

ఉ. కాజదార్. గుర్రం కళ్ళెం గలవాడు.

< ఉ. కాజదార్.

కాజేయు రూ.చూ. కాఁజేయు. స.క్రి 1. చంపు ; 2. అపహరించు ; 3. తినివేయు.

కాంచర రూ.చూ. కానర. వి. తినటానికి ఉపయోగించే పళ్ళు కాసే తీగె.

కాంచి రూ.చూ. కంచీ. వి. 1. ముక్కోణం ఆకారంలో కొయ్యతోనో, ఇనుప బద్దీలతోనో నిర్మించిన చట్రం ; 2. తిటికలో వాలుగా ఉన్న భాగం ; 3. సుమారు మూరెడు పొడుగుండే ఇనపచువ్వ.

కాంచిరంగు వి. వక్కరంగులో ముదురువన్నె.

కాంచు[1] రూ. కాఁచు[3], కానుచు, కాన్చు. స.క్రి. 1. దర్శించు, చూచు. భార.ఆది. 1.94. ఉ.హరి. 4.81; 2. (బిడ్డను)కను. భార.ఆది. 6.231 ; 3. పొందు. భార.ఆది. 8.298 ; 4. కలుగు, చాలు, ఓపు. భార. ఆది. 8.299 ; 5. కనిపెట్టు. భార.ఆరణ్య. 2.82. విక్ర. 1.154 ; 6. తలచు, ఎంచు. భార. అను. 3.125. శృం.నై. 1.7 ; 7. ఆశ్రయించు. భాస్క.రా. సుందర. 782.3.

క. కాణిసు. చూపించు, అగపడు కొద. కట్-(కటి-). చూపించు ; తు. కాణుసావుని, కాణిసావుని. చూపించు ; త. కాటు (కాట్టి-) చూపించు. కణ్. కాట్చి. సంతోషకరమైన, ప్రీతికరమైన, కళ్ళ ఎదుట ఉన్నది, వింత, వేడుక, కనపరచటం, చూపటం ; మ. కాణిక్క. చూపించు, ప్రత్యేకించి కనపరచు, కాట్టుక. చూపించు, కనపరచు ; కాడ్మ. చూపించు ; కోట. కట్-(క.చ్-). చూపించు ; తొద. కొ.ట్-. చూపించు.

కాంచు[2] చూ. కాఁగు స.క్రి. 1. జొన్నలు, బియ్యం మొ. వాటి పిండి, గంజితియ్యటానికి ఉడకబెట్టు ; 2. (దనలికాయలు) కాచు, ఉడకబెట్టు.

కాంచువడియము రూ.చూ. కాఁచువడియము. వి. కవిరి కుప్పె.

కాంచెపమాలగడిచీర వి. నాలుగుపోగుల నల్పదరం రంగు గడిలో మధ్య రెండేసి రంగుపోగులు నిలువు, అడ్డం స్ఫుటంగా పడేట్టు వేసినచీర (ఒకానొక సినీతార పేరు మీద ప్రచారంలోకి వచ్చింది).

కాంజామా వి. ఉగ్రాణి, కారుబారి.

కాఁచర రూ.చూ. కానర (చెట్టు). వి. వృక్ష విశేషం. (Luffatuberosa) ఆం. భా. 2.70.

పో.చూ. క. కాసర, కాసరక, కాస్రు, కాసారక, వృక్ష విశేషం (Strychnosnwevomica) ; తు.

కామెరుదమర ; త. కాంచిరమ్, కాంచిరై, పై ; మ. కాన్తిరమ్.

కాఁచి వి. కాకమాచి, ఓషధి విశేషం. హంస. 4.10.

క. కాచిగిడ. ఓషధి విశేషం ; పో.చూ.మ. కాచ్చిల్. చిన్నరకం చెట్టు (Dioscorealata).

సం. కాకమాచికా, కాకమాచి.

కాఁచు[1] రూ. క్రాఁచు. చూ. కాఁగు. స.క్రి. 1. కాగేట్లు చేయు, తపించేట్లు చేయు. భార. సభా. 2.89 ; శృం.నై. 4.120 ; 2. చలికాచుకొను, చలిపోగొట్టుకొను. నారపంచ. 1.504 ; 3. (నొప్పి మొ. పోవటానికి) వెచ్చచేయు.

క. కాసు, కాయిసు. వేడిచేయు. చలిపోగొట్టుకొను, నీళ్ళు మరగబెట్టు, వేయించు ; తు. కాయ్పు. వేడిచేయు, మరగబెట్టు, వేయించు; త. కాయ్చ్చు. మరగబెట్టు, వండు, నిప్పులో వేడిచేయు ; మ. కాచ్చుక. వేడిచేయు, మరగ బెట్టు, బట్టీలో ఆవిరి వచ్చేట్టు వేడిచేయు.

కాఁచు[2] వి. ఖాదిరం, కవిరి. ఆం.భా. 2.167.

క. కాచు ; తు. కాచు, కాచి. వక్కలు ఉడకబెట్టిన తర్వాత అడుగున మిగిలిన మస్తు ; త. కాచు-క్-కట్టి. ఖాదిరం, కవిరి, లేతకొబ్బరికాయలు, వక్కలు మొ. వాటి వల్ల తయారైన మిశ్రమం ; మ. కాచ్చు.

కాఁచుకట్టె వి. కవిరి. కాఁచువడియము రూ. కాంచువడియము. వి. ఖాదిరం, కవిరి. ఆం. నా.శే. 55.

కాఁచు[3] రూ.చూ. కాంచు[1]. అ.క్రి. చూచు.

కాఁచు[4] రూ. కాచు[3]. వి. మాంసం.

కాఁచుమేపరి వి. రాక్షసుడు.

కాఁజ రూ. కాజ. వి. ఒకజాతి కలుపుమొక్క.

కాఁజర రూ.చూ. కానర. వి. కాచర.

కాఁజేయు రూ. కాజేయు. చూ. అగు. స.క్రి. 1. అయేట్లుచేయు, కావించు, కలుగజేయు. బసవ. 3.1001 ; 2. ముగించుకొను ; 3. అపహరించు, దొంగిలించు, పోగొట్టు ; 4. వెచ్చించు ; 5. చంపు.

కాట్ వి. మంచం.

ఇం. *Cot.* మంచం.

<ఇం. Cot.

కాట[1] వి. 1. పులిసిన అంబలి. చెన్నబసవ. 2.26 ; 2. కడుగు ; 3. గంజి.

క. కాటి. మజ్జిగ కలిపి తినే రాగి అంబలి ; మ. కాడి. అంబలి. సం. కటు. కారమైన. పుల్లని, పులిసిన ; పా. కటుక. చేదైన, పుల్లని, కారమైన, తీక్షణమైన ; అ.మా. కటుఅ, కటుక. చేదు, కారం, పుల్లని.

కాట[2] విశే. 1. పోకిరి స్వభావంకల ; 2. తొందరపాటుకల.

కాటకతనము చూ. కాటకము[1]. రూ. కాటకాయితనము. వి. 1. కిరాతకత్వం ; 2. దౌడు ; 3. దోపిడి.

కాటకము[1] చూ. కాడు. వి. కరువు, క్షామం.

క. కాటుక, కాడు. సంకటం, ఆపద ; కొడ. కటు. ఆపద, చెత్త ; తు. కాడ్యుని, గాడియుని, గాడ్యుని, కష్టపెట్టు, బాధ కలిగించు ; గాడు, గాడ. బాధ, హింస ; కాట. కష్టం ; కాటుక, కాటికె, కాటిగె. బాధించేవాడు ; కాటాళె. మూర్ఖుడు.

కాటకము[2] చూ. కాటా. వి. పెద్ద బరువుల్ని తూచడానికి ఉపయోగించే త్రాను.

కాటకాయితనము రూ.చూ. కాటకతనము. వి. 1. కిరాతకతనం; 2. దౌడు ; 3. దోపిడి.

కాటడుబూటడు వి. పనికిమాలినవాడు.

కాటన్ వి. దూది, పత్తిచెట్టు, నూలుబట్ట.

ఇం. *Cotton.*

<ఇం. Cotton.

కాటమయ్య వి. అడవిలో పసుల కాపరుల ప్రతిష్ఠించి ఆరాధించే దేవత.

కాటమరాజు వి. కాత్రేడు.

కాటా రూ. ఖాటా. వి. పెద్దతాసు, డెబ్బైఅయిదుసేర్ల తూకం.

సం. కాష్ఠ-. కొయ్యముక్క, కఱ్ఱ, పొడవును కొలిచే పనిముట్టు, ఒకరకం కొలమానం ; అ.మా. కట్ఠ ; పా. కట్ఠ. కొయ్యముక్క, పాకల మేకు ఉపయోగించే కఱ్ఱ సామాగ్రి, కఱ్ఱ. హిం. కాఠ్. కఱ్ఱ ; మరా. కట్ఠి. కొయ్య, కఱ్ఱ.

<ప్రా. కట్ఠ-.

కాటాగరు వి. పెద్దతాను తూచే మనిషి. కాటాదారుడు వి. పెద్ద తాను తూచే మనిషి. ఉ. పార-.దార్. కలవాడనే అర్థంలో వచ్చే ప్రత్యయం.

కాటాముదము చూ. కాడు[1].

కాటావేయు చూ. కాటు[1]. స.క్రి. రంధ్రంచేయు.

కాటిక రూ.చూ. కాటుక. వి. 1. కాటుక ; 2. వరి, సజ్జ, జొన్న మొ. పైర్ల తెగులు.

కాటికఎన్ను వి. కాటికపట్టిన (నల్లబడిన) కంకి. కాటికకంకి వి. కాటిక పట్టిన (నల్లబడ్డ) కంకి. కాటికకండ్లచీర రూ. కాటికండ్లచీర. వి. అయిదు కొలుకులు నలుపు, ఒక కొలికి ఎరుపు, ఒక కొలికి తెలుపు, ఒక కొలికి ఎరుపు చొ॥ నడిమి నేతకు పెట్టి ఎఱ్ఱంచు వేసిన చీర. కాటికకమ్మంచు వి. చిలకపచ్చరంగు చీరలో, ఒక కొలికి ఎరుపు (మద్దిరంగు), చిలకపచ్చరంగుల దారాలు పెట్టి నేసిన ఒక రంగు అంచు. కాటికతెగులు వి. వరి, సజ్జ, అరిక, జొన్న మొ॥ పైర్లతెగులు. కాటికపేను వి. పొగాకుకు పట్టే నల్లపురుగు. కాటికమబ్బు వి. నల్లటిమేఘం. కాటికరోగం వి. వరి, సజ్జ, అరిక, జొన్న మొ. పైర్ల తెగులు. కాటికలుపోవు అ.క్రి. జొన్నకంకి నలుపెక్కు. కాటికాకు వి. ఒకరకం కలుపు మొక్క. <కాటిక+ఆకు.

కాటికండ్లచీర రూ.చూ. కాటికకండ్లచీర. వి. అయిదు కొలుకులు నలుపు, ఎరుపు, తెలుపు, ఎరుపు. వరసగా ఒక్కొక్క కొలికి చొ॥ నడిమి నేతకు పెట్టే ఎఱ్ఱంచు వేసిన చీర.

కాటికాకు చూ. కాటిక.

కాటికాఁడు రూ. కాటిగాఁడు. వి. పక్షివిశేషం. ఆం. భా. 2.98.

పో. చూ. త. కాట్టై. కోలంకి పిట్ట.

కాటికాపరి చూ. కాడు[1].

కాటికాపరితనము చూ. కాడు[1].

కాటికిఁగాళ్లచాఁచు చూ. కాడు[1].

కాటిగాఁడు రూ.చూ. కాటికాఁడు. వి. పక్షివిశేషం.
కాటిపాపడు చూ. కాడు[1].
కాటిపాపఁడు చూ. కాడు[1].
కాటిపాపలవాండ్రు చూ. కాడు[1].
కాటియామురము చూ. కాడు[1].
కాటిరంగు పో. చూ. కాటుక. వి. బొగ్గుమాదిరి నల్లరంగు.
కాటిశేఁడు చూ. కాడు[1].
కాటీ వి. అచ్చుకట్టేటప్పుడు, పన్నెగూళ్ళలోకి పోగులు దూర్చే పల్ల.
హిం. కాఁటీ.
కాటు[1] చూ. కఱచు. రూ. కాఁటు, కాఁడు. వి. 1. దంశనం, కరవటం. కు. సం. 9.117; 2. కరవటం వల్ల కల్గిన గాయం, గంటి. నృసింహ. 4.43; 3. దోస మొ. వాటి గుజ్జాన్ని తెలిసికొనటానికి మొదట చాకుతో వేసిన చిన్న బెజ్జం.
క. కాటు. కొరకటం వల్ల కలిగిన గాయం, గొడ్డలివల్ల గాని, కత్తివల్లగాని తెగినగాయం; కడి. కరచు; కడిత, కడత. కరవటం; కొడ. కడి. కొరకు, గాయం; తు. కడిపిని, కడెయుని, కడెప్పుని. కరచు, పండ్లుకొరకు; త. కటి. కరచు; కటిప్పు. గాయంమచ్చ; మ. కటి. కొరకటంవల్ల కల్గిన గాయం, కరవటం; కటిక్క. కరచు; కటియుక. బాధపడు, బద్ధలగు; కోట. కయ్‌డ్. కరచు; కయ్‌డ్, కయ్‌డ్‌ల్. గాయం; తొ. కొడ్‌య్ (కొడ్‌చ్-). గీకుకోవాలనే కోర్కెను కలిగిఉండు; కొండ. కట్. కరచు; కుఱు. కట్నా. పండ్లతో కొరికి గాయపరచు; బ్రా. గట్. గాయం.
కాటుకొలుపు యా. కాటుకొల్పు. స. క్రి. ఉసికొల్పు. కాటుకొల్పు యా.చూ. కాటుకొలుపు. స. క్రి. ఉసిగొలుపు. కాటుపడు రూ. చూ. కాటువడు. అ. క్రి. గాయపడు, క్షతమగు. కాటుపెట్టు స. క్రి. కరచు, గంటుపెట్టు. కాటుపోవు రూ. చూ. కాటువోవు. అ. క్రి. మాడి అడుగంటు. కాటుబంటు వి. బాగా కాటు వేసేది (కుక్క మొ.). కాటుబంటుఁదనము (-తనము) వి. బాగా కరవగల్గినశక్తి. సారంగ. 1.92. కాటుమరుగు అ. క్రి. పులి మొ. అడవి మృగాలు ఊరిపశువులను చంపటానికి అలవాటు పడు. కాటులాట రూ. కాట్లాట. వి. కరచుకొనటం. కాటులాడు రూ. కాట్లాడు. అ. క్రి. కలహించు. భార. శాంతి. 1.45. కాటువడు (-పడు) రూ. కాటుపడు. అ. క్రి. గాయపడు, క్షతమగు. నిర్వ.రా. 4.76. కాట్లకుక్క వి. కరిచేకుక్క. కాట్లాట రూ. చూ. కాటులాట. వి. కాటులాట. కాట్లాడు రూ. చూ. కాటులాడు. స. క్రి. కాటురాడు, పోట్లాడు, కొట్లాడు.
కాటు[2] వి. మాడువాసన. రామలిం.శ. 55, మాడి అడుగంటటం.
క. కాటు, కాంటు, గాటు, గాటు. పొగాకు, మిరప కాయలు మొ. వాటి ఘాటువాసన; తు. గాటు, ఘాటు; త. కటి. వాసన, వాసనవేయు.
కాటుకాటుగా క్రి. విశ. రుచిభంగంగా (వంటకం కాటు పోయి వాసనగొట్టిన విధంగా). కాటునీలి వి. మసి మాదిరి నలుపురంగు. కాటుపోవు యా. చూ. కాటువోవు. అ. క్రి. మాడిఅడుగంటు. కాటుబొగులు వి. పండీ పండని స్థితి. కాటురంగు వి. 1. బొగ్గు మాదిరి నలుపురంగు; 2. నలుపు మాదిరిగా గోరగా ఉండే రంగు. కాటువాసన వి. పొగతో కూడిన వాసన. కాటువోవు (-పోవు) యా. కాటుపోవు. అ. క్రి. మాడి అడుగంటు. సాంబో. 5. 295.
కాటు[3] వి. 1. కోరా నూలు, చలవ చెయ్యని ముడి నూలు; 2. పసుపు పచ్చరంగు.
కాటు[4] వి. 1. గాడిచెక్కలమీద ఉలితో తీసిన సన్నటి కాలవ; 2. పెద్దరాతి బండలనుంచి పొరలు పొరలుగా రాతి పలకలను వేరుచేయడానికి కొలత ప్రకారం పగలకొట్టడానికి, గుర్తుగా గీసిన గీత; 3. ఉన్ని కదురుపైన చేసిన గాడి; 4. పగులు.
కాటుకొయ్య వి. నరికేకొయ్య కింద మోపుగా ఉండే కొయ్య దిమ్మ. కాటుచెక్క వి. నరికే కొయ్య కింద మోపుగా ఉండే కొయ్యదిమ్మ.
కాటుక రూ. కాటిక. వి. 1. కజ్జలం, కంటికి ఉపయోగించే లేపనద్రవ్యం, పోతన చాటువు; 2. సస్యరోగ విశేషం; 3. నలుపు; 4. నలుపు, గోధుమరంగుల మధ్యస్థమైన రంగు.
క. కాడిగె. మసి, కాటుక; తు. కాడిగె; పో. చూ. త. కాఱు. గలుపుచేయు.
కాటుకకంకి వి. ఒకవిధమైన తెగులు వల్ల చెడిపోయి, నల్లబడిన జొన్న మొ. వానివెన్ను. కాటుకకట్టు వి. చచ్చిన వాని కండ్లకు కాటుక పెట్టడం, ఒకరకం కట్టు. కాటుకకంటి గుజ్జము వి. ఇంద్రాయుధమనే పేరుగల గుర్రం. కాటుక కనులు వి.బ.వ. కాటుకలాగ ఉన్న నల్లటి కండ్లు. కాటుకకొండ వి. అంజనాద్రి భార. ద్రోణ. 2.259. దశా. 3.185. కాటుకగింజలు వి.బ.వ. జిరిగివిత్తులు, కొల్లివిత్తులు, కటవిత్తులు. కాటుకగుబ్బలి వి. అంజనాద్రి. కాటుకపచ్చ వి. ముదురాకు పచ్చ. కాటుకపట్టు అ.క్రి. నలుపారు, నల్లబడు. మను. 3.18. కాటుకపిట్ట వి. ఖంజనపక్షి, ఖంజరీటం, మంద పిచ్చుక. వసు. 3.108. కాటుకరేకులపాడ వి. పులిపెంజర. కాటుకరేకులు వి. ధాన్య విశేషం. ప్రబంధ. 112. కాటుక రాయి వి. సౌవీరాంజనం. కాటుకశేకులపాము వి. కాటుక లాగ నల్లగా పొడలువ్న ఒకరకం పాము, పులిపెంజర. కాటుకశేకులు వి.బ.వ. ఒకదినుసు వడ్లు. కాటుకవేయు స.క్రి. మోసగించు; అ.క్రి. వరిపంటకు తెగులేర్పడు.
కాటుగలియు (-కలియు) అ.క్రి. పెద్దజనసమూహంలో పిల్లలు తప్పిపోవు.
కాటుగుంజ వి. రంగులో తడిసిన నూలులడీలు పిండటానికి నేలలో పాతిన పొడుగురాట.
కాటుచీర వి. ఒకకొలికి ఎరుపు రెండుకొలుకులు పోకరంగూ పెట్టినేసిన చీర.
కాటుపీట వి. పంటెకు నూలు చుట్టేటప్పుడు పంటెకారుకు ఊనికగా పెట్టేకొయ్య.
కాటుమొద్దు వి. పంటెకు నూలు చుట్టేటప్పుడు పంటెకారుకు ఊనికగా పెట్టేకొయ్య, నరికేకొయ్య కింద మోపుగా ఉండే

కొయ్యదిమ్మ.

కాటినము వి. వరి, జొన్న మొ. వాటి తెగులు.

కాటెట్టి రూ. చూ. కాటేటి. వి. ఒకానొక క్షుద్రదేవత.

కాటేజి వి. 1. గుడిసె ; 2. పలు వసతులు కల ప్రత్యేక గృహం.
ఇం. *Cottage*. పూరిల్లు.
<ఇం. Cottage.

కాటేజి ఇండస్ట్రీస్ వి.బ.వ. కుటీర పరిశ్రమలు.
ఇం. *Cottage industries*. గృహపరిశ్రమలు.
<ఇం. Cottage industries.

కాటేరమ్మ చీర చూ. కాటేటి. వి. కోడలు కాపరానికివచ్చినపుడు అత్తగారు నేయించిపెట్టే చీర.

కాటేరికోక చూ. కాటేటి. వి. నల్లటి బద్దెఅంచులతో నేయించిన ముతక చీర.

కాటేరు చీర చూ. కాడు[1].

కాటేటి రూ. కాటెట్టి. చూ. కాడు[1]. 1. గ్రామంలోఉండి స్త్రీలకు పూనే ఒకానొక క్షుద్రదేవత ; 2. స్త్రీలకు మైలఅయ్యే వ్యాధి; 3. గయ్యాళి.

కాట్కుడు వి. కఠినుడు.

కాట్టెడువు చీర చూ. కాత్రేడు చీర. వి. కాటేరి చీర.

కాట్నిపిండి వి. పట్టు దారానికి నల్లరంగు వెయ్యటానికి వాడేపొడి.

కాట్నెరేషం వి. ఒకరకం పట్టు.
హిం.ఉ. రేశమ్. పట్టు.

కాత్రగడ వి. శత్రువులు రాకుండా, రక్షణార్థం దట్టంగా కొయ్యలునాటి కట్టినదడి.

కాత్రగడ్డి వి. పూరింటి కప్పుకు పనికివచ్చే ఒకరకంగడ్డి.

కాత్రబద్ద వి. రెండునొగల బండినొగలను వెనుకవైపున బంధించినకర్ర.

కాత్రేకు చీర చూ. కాడు[1].

కాత్రేడంచు చూ. కాడు[1].

కాత్రేడు చూ. కాడు[1].

కాత్రేడుచీర చూ. కాడు[1].

కాత్రేఁడు చూ. కాడు[1].

కాత్రేఁడుపాపలవాఁడు చూ. కాడు[1].

కాత్రేని పూజ చూ. కాత్రేఁడు.

కాత్రేని వనము చూ. కాత్రేఁడు.

కాత్రేమ చీర చూ. కాడు[1].

కాత్రేవు చీర చూ. కాడు[1].

కాత్రేలు చీర చూ. కాడు[1].

కాత్రేవంచు చీర చూ. కాడు[1].

కాట్లకట్టె వి. నవారుమగ్గం నిలువుకొయ్యలమధ్య బిగించిన కర్ర.

కాట్లకుక్క చూ. కాటు[1].

కాట్లపీట వి. 1. దబ్బా రాట్నానికి చిన్న కదురు బిగించే చిన్న పీట ; 2. మట్టు మగ్గానికిపైన అమర్చిన కొయ్యపీట.

కాట్లమారి చూ. కాటు[1]. వి. కయ్యాల మారి.

కాట్లాట చూ. కాటు[1].

కాట్లాడు చూ. కాటు[1].

కాడ[1] రూ.చూ. కాఁడ. వి. 1. కడ్డీ, బలపం ; 2. కమండలం కూజా భాగంలో చేత్తోపట్టుకోడానికి అమర్చిన వంకీ ; 3. చేత్తోపట్టుకొని లాగటానికి వీలుగా దంతెకు వేసినకర్ర ; 4. సెలగపార మొ. వాటి పార (పలుగు) కు కారు (కర్ర) తో కలిపే ఇనపకొండి లేక కాడ ; 5. జొన్న మొ. వాటి కంకికి ఆధారంగా ఉన్న కర్ర ; 6. పడుగేరే కర్రకు తగిలించే ఇనపగొలుసు కొక్కెం ; 7. పారను పట్టుకొనేపిడి ; 8. ఇటికచ్చుకు పట్టుకోడానికి పెట్టిన పొట్టికారు; 9. తాపీరేకును పిడిని కలిపే వంగిన ఇనపచువ్వ.

కాడకర్ణి వి. డిజైను పనికివాడే చిన్నకరిణి. కాడగొను అ.క్రి. నాటుకొనిపోవు. కాడచూరు వి. సన్నగా, పల్చగా ఉన్న చూరు. కాడచెముడు రూ.చూ. కాడజెముడు. వి. కాండస్నుహి. కాడజెముడు రూ. కాడచెముడు. వి. కాండస్నుహి. సుమంత, దుగ్ధ, గండీరి. కాడతాపి వి. సన్నగా పొడుగ్గా కోలగా ఉండే రేకుగల చిన్నతాపి. కాడపురుగు వి. జొన్న మొ. కణుపుల్లో చేరిదంటు తొలిచేపురుగు. కాడమల్లిపేటు వి. అంచులో ఒకరకం పూలు వరసగా పడేట్లు నేసిన డిజైను. కాడరాగి వి. నాలుగురిక్కల ఎన్నులుండే ఒకరకం కలుపుమొక్క (Eleusine aegyptiaca desf).

కాడ[2] రూ.చూ. కడ. అవ్య. వద్ద, దగ్గర. వి. పరిస్థితి.

కాడిటికె చూ. కాడు[1].

కాడారంబము రూ. కాడారంభము. వి. దుక్కిదున్నడం, మెట్ట సేద్యం.
<కాడి + అరంబము[1].

కాడారంభము రూ.చూ. కాడారంబము. వి. వర్షాధారంపై చేసే మెట్టదుక్కి, మెట్టపంట కోసం చేసే సేద్యం. ద. హిం.శా. సంపు. 4. శా. సం. 80.

కాడి రూ.చూ. కావడి[1]. వి. 1. ఎద్దులమెడమీద మోపే అడ్డ కొయ్య ; 2. జడ్డీపక్కలనున్న బొంగు ; 3. ఇటుకతో రాళ్ళతో కట్టిగాని, కొయ్యతో చేసిగాని, నిటారుగా నిలిపి, పైనున్న వస్తువులకు ఆధారంగా వాడే సన్నటి పొడుగాటి నిర్మాణం.

కాడికట్టుతాడు వి. కాడిని పోలుగర్రకు కలిపి కట్టేతాడు. కాడికట్టె వి. కాడికున్న రంధ్రంలో పెట్టేకొయ్య ముక్క. కాడికుంటెవ వి. నొగలు, కాడి కలిపి కట్టేతోలు లేక తాడు. కాడికొండె వి. కాడిమధ్య బిగించి ఉండే వంకిచీల. కాడి క్రిందకు వచ్చు అ.క్రి. ఎద్దు కాడికిందకు వచ్చినట్లే ఒకవ్యక్తి ఇంకొకనికి లోబడు. కాడిగట్టు (-కట్టు) రూ. కాఁడిగట్టు. వి. రెండు పొలాల మధ్య హద్దుగా వేసినమట్టి కట్ట. కాడిగట్లమందు అ.క్రి. పక్కనుండు. కాడితగిలించు స.క్రి. జతకూర్చు, పెండ్లిచేయు. కాడితమ్మె వి. కాడికి తగిలించే పట్టెళ్ళకొనతాడు. కాడితాకించు స.క్రి. కోడెను సేద్యానికి మరపటానికి శుభముహూర్తంలో అరకకు కాడితాకించి ప్రారంభించు. కాడితాడు వి. పట్టెళ్ళు లేనప్పుడు వాటికి బదులు ఎద్దులు మెడకిందుగా తీసి కాడికి కట్టేతాడు. కాడిదున్నకం వి. భూమికొలత, కాడిఎద్దులు దున్నగలిగిన నేలం, 6 గుంటలు లేదా 3/8 ఎకరం. కాడిపట్టె వి. పొలం చదును చెయ్యటానికి ఉపయోగించే పొడుగాటి

మొద్దు. కాడిపలుపు వి. కాడితాడు, పట్టెడ, బండికాడికి ఎడ్లను కట్టేతాడు లేక తోలుపరికరం. కాడిపాలు రూ. కావడిపాలు. వి. ఆసామి పొలం, రైతు తననాగలితో దున్ని పంట చెరిసగం పంచుకొనే పద్ధతి. కాడిపీట వి. బండి పోలుకర్రకు కాడిగట్టె వైపు పైన అతికినపీట, పైపీట. కాడిపొత్తు వి. రైతులు తమతమ అరకలతో ఒకరికొకరు సహకరించుకొంటూ చేసే సేద్యం. కాడిమాకు వి. నాగలి, మోట, బండి, మొ. లాగటానికి ఎడ్ల మెడమీద మోపే అడ్డకొయ్య. కాడిమాదం వి. ఎద్దుల మెడమీద మోపేకొయ్య. కాడిమాను వి. నాగలి, మోట, బండి, మొ. లాగడానికి ఎడ్ల మెడమీద మోపే అడ్డకొయ్య. కాడిమాను కొండి వి. కాడి మధ్య వేసిన చీల. కాడిమానుపీట వి. బండి పోలుకర్రకు కాడికి కట్టేవైపు పైన అతికిన పీట. కాడిసుడి వి. అర్రుమీద ఉండే సుడి.

కాడీ వి. పన్నె కట్టుబడిలో దంతెలమధ్య దుప్వేనపళ్ళ మాదిరిగా వరసగా కట్టిన కలప, జొన్న, గలుగు, వెదురు కొండ చీపురు మొ. వాటి పుల్ల(లు).

కాడు[1] చూ. కాటకము. వి.౭ా. 1. శ్మశానం, వల్లకాడు. భార. అను. 3.210 ; 2. అడవి, కాన. శివరా. 2.109 ; 3. చెడు, కీడు. భీమ. 2.116; 4. చికాకు; 5. మరపు ; 6. నాశనం.

క. కాడు. అడవి ; కాటు, కాడ. అడవిమనిషి ; కాడు. దురుసుగా ప్రవర్తించు, కష్టపెట్టు ; కాడికె. కష్టపెట్టునట్టి ; కాడిగె. కష్టాలను కలగజేసేవాడు ; కాటు. కష్టం, బాధ ; కాటుక. కష్టాలను కలగజేసేవాడు, బాధలు పెట్టేవాడు ; కొడ. కడి. అడవి ; కటు. కష్టం, బాధ ; తు. కాడు. అడవి ; కాడ. మొరటు, శక్యంకాని ; కాటు, కాటె. మొరటు, అలవికాని జంతువు ; కాడ్యుని, గాడియుని, గాడ్యుని. కష్టపెట్టు, బాధపెట్టు ; గాడుగాడ. బాధ, హింస ; కాటు. కష్టం, బాధ, అపాయం ; కాటుకె, కాటికె, కాటిగె. కష్టాలు కలిగించేవాడు ; కాటుళె. మొరటువాడు ; త. కాటు. అడవి, శ్మశానం; పయఅ్-,కాట్. పరిపొలం; కాటిర్. అడవి, కాన, శ్మశానం ; కాటున్. అడవిలో తిరిగేవాడు ; కో. కఢ్. చెట్లులేని అడవి ; తొ. కొఢ్. వ్యవసాయంచేసే భూమి ; కొలా. వెగడ్. పొలం ; వేగడ్. మరొకపంట వేయటంకోసం కలుప మొ. వాటిని కాల్చివేసే పొలం.

<మూ.ద్రా. *కాట్-.

కాటాముదము రూ. కాటియాముదము(-ఆముదము). వి. నేపాళచెట్టు, పసుపురంగుతో కూడిన ఆకుపచ్చని పూలుపూసే ఒక చెట్టు. దీని గింజలనుంచి తీసిన నూనె మందుల్లో ఉపయోగిస్తారు (Tatropha curcaus). కాటికాపరి వి. శ్మశానపు కావలివాడు. కాటికాపరితనము వి. శ్మశానపు కావలి ఉద్యోగం. మార్క. 1.234. కాటికి(గాల్లచా(చు అ.క్రి. చావుకు సిద్ధపడు. ద్వి.హరిశ్చ. ఉ. 1057 పం. కాటిపాపడు రూ.చూ. కాటిపాప(డు. వి. 1. నల్లగా మురికి అవటం ; 2. వల్లకాటిలో కావలి ఉండేవాడు ; 3. కుమ్మర్లను యాచిస్తూ వారి గోత్రాదుల్ని చెప్పేవాడు (మట్టి దొంగిలించిన కారణంగా వెలివేయబడ్డ కుమ్మరి అట). కాటిపాప(డు రూ. కాటిపాపడు. వి. 1. గొల్లవాడు. బసవ. 4.138 పం. ; 2. శ్మశానంలో కావలికాసేవాడు. ద్వి. హరిశ్చ. ఉ. 2.184. క. కాటు, కాడ. అడవిమనిషి, వేటగాడు. కాటిపాపలవాండ్రు వి.బ.వ. చేతవిద్యచేసే ఆటవిక జనులు. కాటియాముదము (-ఆముదము) రూ.చూ. కాటాముదము. వి. నేపాళచెట్టు, పసుపుతోకూడిన ఆకుపచ్చని పూలుపూసే ఒకచెట్టు. దీని గింజలనుంచి తీసిన నూనె మందుల్లో ఉపయోగిస్తారు (Tatropha curcaus). కాటిఱే(డు రూ. కాఱ్ఱే(డు. వి. 1. మృగయులు మొదలైనవారు కొలిచే శివరూప దేవత. ఇందు. 2.71 ; 2. శివుడు, ముక్కంటి. కాశ. 3.49 ; 3. శ్మశానాధిపతి. కాటేరుచీర రూ.చూ. కాఱ్ఱేడుచీర. వి. ఒకరకం చీర. కాఱ్ఱేకుచీర రూ. చూ. కాఱ్ఱేడుచీర. కాఱ్ఱేడంచు వి. నీలిరంగు దారాలు పెట్టి నేసిన అంచు. కాఱ్ఱేడు వి. ఒక రకం వేటకుక్క. కాఱ్ఱేడు చీర రూ. కాటేరుచీర, కాఱ్ఱేకుచీర, కాఱ్ఱేనుచీర, కాఱ్ఱేపచీర, కాఱ్ఱేలుచీర. వి. 1. కోడలు కాపురానికి వచ్చినప్పుడు అత్తగారు నేయించి పెట్టే చీర ; 2. కడుపుతో ఉన్న స్త్రీకి అయిదోనెలలో పెట్టే ఒక రకం చీర ; 3. చిగురంచున ఇరవై జమిలిపోగుల తెలుపు వదిలి ఇవతల ఆరు జమిలి పోగుల నీలిఅంచు, రెండు వేళ్ళ వెడల్పున కమ్మి నేసిన చీర ; 4. తెలుపులో ఎరుపు, నలుపు గళ్లపడేట్లు నేసిన చీర ; 5. అయిదు రంగుల్లో పట్టెలు పట్టెలుగా నేసిన చీర. కాఱ్ఱే(డు రూ. చూ. కాటిఱే(డు. వి. 1. వేటగాళ్ళు మొదలైనవాళ్లు కొలిచే శివరూప దేవత. శివరా. 3.83 ; 2. శివుడు, 3. శ్మశానాధిపతి. కాఱ్ఱే(డుపాపలవా(డు వి. హస్తలాఘవం చేసేవాడు. కాఱ్ఱేనిపూజ వి. కాఱ్ఱేడు దేవత పూజ. కాశ. 3.43. కాఱ్ఱేనివనము వి. శ్మశానం. కాఱ్ఱేమచీర రూ.చూ. కాఱ్ఱేడుచీర. వి. ఒకరకం చీర. కాఱ్ఱేపుచీర రూ.చూ. కాఱ్ఱేడుచీర. వి. ఒకరకంచీర. కాఱ్ఱేలుచీర రూ.చూ. కాఱ్ఱేడుచీర. వి. ఒకరకంచీర. కాఱ్ఱేవంచుచీర వి. ఒకరకం అంచుపెట్టి నేసిన చీర. కాడటికె వి. శవాలు కాల్చిన బూడిదను నదిలో కలపడానికి ఎత్తుకొనిపోయే మట్టిపాత్ర. కాడుచేయు స.క్రి. 1. చీకాకుపరచు. భీమ. 4.180 ; 2. నాశంచేయు. కాడుజెముడు వి. తీగజెముడు, చిన్న పూలు పూసే ఒక తీగ (Sarcostemmabre nistignna). కాడువడిపోవు అ.క్రి. కనబడకపోవు. హరి.పూ. 6.89. కాడువడు రూ. కాడ్పడు. అ.క్రి. 1. కనబడకపోవు. భార.శాంతి. 3.158 ; 2. నశించు, చెడు. మార్క. 3.301 ; 3. చెదరి అగు, దుష్టమగు. హరి. ఉ. 9.37 ; 4. ధర్మక్షయమగు, సర్వధర్మాలు నశించు. హరి.ఉ. 9.42 ; 5. క్షోభపడు, వ్యాకులమగు. ఆము. 6.12. త. కాటు-పటు. వృధాఅగు. కాడువఱచు రూ. కాడుపఱచు, కాడ్పఱచు, కాడ్పుఱచు. స.క్రి. 1. క్షోభపెట్టు కు.సం. 5.65 ; 2. అవమానపరచు. పండి.చ. 1.53 పు. 3. వశింపచేయు, చంపు, పాడుచేయు. దశకు. 7.68 ; 4; భగ్నంచేయు. సమీర. 1.196. కాడువఱచు రూ.చూ. కాడుపఱచు. స.క్రి. 1. క్షోభపెట్టు. భాస్క.రా.సుం. 259 ; 2 భగ్నంచేయు. భోజ. 7.170. కాడుపాటు రూ.చూ. కాడ్పాటు.

వి. క్షోభ, కలత. కాదుబీరు విణ. వ్యర్థమైన. కాదొనరించు స.క్రి. కాదుచేయు. కాద్పడు రూ.చూ. కాదుపడు. అ.క్రి. 1. నశించు. ఉ.రా. 2.46; 2. క్షోభపడు, వ్యాకులపడు. ఉ.రా. 8.367; 3. కనబడకపోవు, నష్టమగు. కాద్పఱచు రూ.చూ. కాదుపఱచు. స.క్రి. పాడుచేయు. పాండు. 3.8. కాద్పఱుచు రూ.చూ. కాదుపఱుచు. స.క్రి. నశింపజేయు, అవమానపరచు, భగ్నంచేయు, పాడుచేయు, క్షోభపెట్టు, వ్యాకులపెట్టు. కార్పాటు రూ. కాదుపాటు. వి. క్షోభ, కలత. వేంక. పంచ. 1.482.

కాదు[2] అ.క్రి. కారు, స్రవించు. కు.సం. 11.56.

పో.చూ. త. కాల్. నోటినుంచి దొంగలాగ పాము కోరలనుండి విషంలాగ బయటకు కక్కు (కండ్లనుండి నీరు లాగ) నరంనుండి నెత్తురు కారిపోవునట్లుగా కారు.

కాదు[3] అ.క్రి. వేడెక్కు. కు.సం. 11.56.

కాదురాయి రూ. కాడ్రాయి. వి. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి.

కాదొనరించు చూ. కాదు[1].

కాద్పడు చూ. కాదు[1].

కాద్పఱచు చూ. కాదు[1].

కాద్పఱుచు చూ. కాదు[1].

కార్పాటు చూ. కాదు[1].

కాడ్రాయి రూ.చూ. కాదురాయి. వి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే రాయి, 'గ్రెనైట్,' ఎఱ్ఱ కంచు రాయి.

కాద్లుకడుగు రూ.చూ. కాళ్లు కడుగు. స.క్రి. కాళ్ళను నీళ్ళతో క్షాళనం చేయు, H.A.S. 13-32. క్రీ.శ. 1121.

కాణము[1] వి. కుళుత్థాదికమైన అశ్వాదిగ్రాసం, గుఱ్ఱాలు మొదలైనవాటికి పెట్టే ఉలవలు మొ. భక్ష్యం, దాణా. భార ఉద్యో. 1.93.

సం. *ఖాదన-*. నమలటం, తినటం, ఆహారం, భోజన పదార్థాలు; మహా. *ఖాణ*. ఆహారం, తినటం; హిం. *ఖాన్*. ఆహారం; *ఖానా*. తిను.

క. *ఖాణ*, *ఖాన*. ఆహారం, దాణ; త. *కాణమ్*. ఉలవలు; మ. *కాణమ్*.

కాణము[2] చూ. కాణయాచి. వి. 1. వంశపరంపరాగతమైన హక్కు. ద.హిం.శా.సంపు. 6. శా.సం. 584.

కాణయాచి రూ. కాణాచి. వి. 1. చిరకాల నివాసస్థానం. రామాభ్యు. 6.193; 2. ఆటపట్టు. విణ. వంశపరంపరాగతమైన. కాళ. 4.37.

క. కాణి. ఆస్తి, ఆస్తి మీదహక్కు, బహుమానం. కాణాచి. భూమిపై వంశపరంపరాగతమైన హక్కు, కార్యాలయదరుసుం. త. కాణి-యాట్చి. భూమి కార్యాలయాలు, సంస్థానాలు, రాజ్యాలు, మొ॥ వాటిమీద వంశపరంపరాగతమైన హక్కు, వారసత్వం వల్ల సంక్రమించిన రాజ్యం, సంస్థానం, హక్కుభుక్తంలో ఉన్నది; కాణచి, కాణి. భూసంబంధమైన ఆస్తి, సంస్థానం, స్వాధీనంలో ఉన్నది, హక్కు, వారసత్వపు హక్కు, 1.32 ఎకరాలను కొలిచే భూమికొలత, భూమి; ఆట్చి. యజమాన్యంమీది హక్కు కలిగివుండటం, సంతోషం.

కాణయాచిస్వామ్యము వి. వంశపరంపరాగతమైన హక్కు.

కాణాచి రూ. చూ. కాణయాచి. విణ. 1. చిరకాలానుభూతమైన. విప్ర. 5.17; 2. వంశపరంపరాగతమైన. కళా. 3.191; వి. 1. చిరకాల వాసస్థానం. విజయ. 1.20; 2. వంశాచారం. కాళ. 4.25.

కాణాచికాఁడు వి. చిరకాలానుభవం కలవాడు. వరాహ. 11.14. చిరకాలనివాసి. ప్రబంధ. 216. కాణాచియగు (-అగు) స. క్రి. నివాసం చేసికొను.

కాణి[1] రూ. చూ. కాని. వి. 1. రూపాయిలో అరవైనాలుగో వంతు విలువగల రాగినాణెం, అణాలో నాల్గవ భాగం. ఆం. భా. 2.272; 2. తమిళదేశంలోని భూపరిమాణ విశేషం, 1.3. ఎకరాల వైశాల్యం గల భూమి; 3. ఇరవై గుంటల నేల.

కాణి[2] రూ. చూ. కావడి[1]. వి. ఎద్ల మెడమీద వేసే కఱ్ఱ.

కాణిగరచు స. క్రి. కాణి తాపిడిచేయు, కాడితాకించు.

కాణిగొలుసు వి. కాడికలిపి కట్టే తోలు లేదా తాడు.

కాణిక రూ.చూ. కానిక[1]. వి. కానుక, కట్నం.

కాణివతీగ వి. అల్పంగా ఉండే ఒకరకం తీగ (Vitispedata).

కాంట్రాక్టు వి. ఒప్పందం, గుత్త.

ఇం. *Contract*. ఒప్పందం, గుత్త, ఒడంబడిక.

< ఇం. Contract.

కాండి రూ. చూ. కావడి[1]. వి. కాడి.

-కాండు రూ. చూ. కాఁడు[3]. ప్రత్య. వృత్తికారులకు మతుబర్థంలో చేర్చే ప్రత్యయం.

కాండ్ర[1] వి. ఒకవిధమైన గడ్డి. కాశీ. 6.262.

పో. చూ. త. కౌన్ద్రై. ఒకరకం చెట్టు.

కాండ్రగడ్డి వి. ఒకరకం కలుపుమొక్క. కాండ్రదుబ్బులు వి.బ.వ. ఒకవిధమైన గడ్డిదుబ్బులు, జమ్ముదుబ్బులు.

కాండ్ర[2] వి. అనురుడు.

కాండ్రించు చూ. కాండ్రు.

కాండ్రింత చూ. కాండ్రు.

కాండ్రిల్లు అ. క్రి. నేల పగులుచూపు.

కాండ్రు వి. 1. ఉమ్మువేసేముందు చేసే ధ్వనికి అనుకరణం; 2. పలి గాండ్రింపు. ధ్వన్యనుకరణశబ్దం.

తు. కాంకరిపుని. ఉమ్మువేసేముందు చేసే ధ్వని. పో. చూ. త. కాఱు. కపాన్ని బయటకు తెచ్చుకొను; కాన్ఱవ్. దగ్గి కఫాన్ని ఉమ్మివేయు.

కాండ్రించు అ.క్రి. ఉమ్మివేయటానికి పూర్వం శ్లేష్మాన్ని కంఠంలోకి తెచ్చుకోటానికి 'కాండ్రు' మని ధ్వనిచేయు.

కాండ్రింత వి. కాండ్రించి ఉమ్మటం.

కాండ్రేగు[1] రూ. చూ. కానరేఁగు. వి. పొదగా 6 అడుగుల ఎత్తు పెరిగే ఒకరకం ముళ్ళచెట్టు (Flacountia Sapoda) (Flacourtia ramontchin).

కాండ్రేగుచెట్టు వి. కానరేగుచెట్టు.

కాండ్రేగు[2] వి. కదుపూద.

కాండ్లు చూ. కాడి[1]. వి.బ.వ. ఎద్దుల మెడమీద మోపే అడ్డు కొయ్యలు. భార. విరా. 5.58.

కాఁటు రూ.చూ. కాటు[1]. వి. గంటు, గాయం.

కాఁడ రూ. కాడ. వి. 1. బాణం. ఆము. 4.243; 2. కూరాకు మొ॥ వాటి కాడ, కూరాకులోని తొడిమ. ఆం.భా. 2.248; 3. తామరతూడు; 4. కమ్మ; 5. ఒకసేద్యపు పనిముట్టు.

క. కాడె. తొడిమ, కాడ; త. కామ్పు. పువ్వు, ఆకు మొ. వాటి తొడిమ; కాల్. పువ్వు కాడ; కుఇ. కాండి, కాంగ్డు. కాడ, తొడిమ; పర్జి. కాటుమ్. తొడిమ; పో. చూ. మాల్తో. కడె. కూరాకు మొ. వాటి కాడ.

సం. కాండ-.తొడిమ, కాడ, కొమ్మ, రెమ్మ; ప్రా. కండ-. తొడిమ, కాడ.

కాఁడఁగబాఱు చూ. కాఁడు[1].

కాఁడఁబాఱు చూ. కాఁడు[1].

కాఁడి[1] రూ. చూ. కావడి[1], కాని. వి. 1. యుగం, ఎడ్లు మొ. వాటిమెడపైన ఉండే కఱ్ఱ. భార. విరా. 5.53; 2. యుగం వంటి ఆయుధ విశేషం. మల్లుపు. 3.69.

కాఁడిగట్టు(-కట్టు) రూ.చూ. కాడిగట్టు. వి. రెండు పొలాల మధ్య ఉన్న గనిరు, చిన్నగట్టు. కాఁడిగట్టు వ్యవసాయం వి. నడుమ చిన్నగట్టు మాత్రం ఉండి రెండు పొలాల్లో ఇద్దరూ చేసే వ్యవసాయం. కాఁడిపొత్తు వి. రైతులు తమలో తాము సాయం చేసుకొనే సేద్యం. కాఁడిమాను వి. పశువులను, నాగలి, బండి మొ. వాటితో చేర్చి కట్టే వ్యవసాయ పరికరం. కాఁడిమ్రాఁకు వి. కూబరం, నొగ. సాం. ని. 2.46. కాఁడిముడి వి. ఎద్దుకు అఱుపై ఉండే ముడి.

కాఁడి[2] వి. కాపుడుగంజి, కడుగునీరు. ఆం. భా. 2.250.

క. కాటి, కాజె. మజ్జిగతో కలిపి తాగే రాగి మొ. వాటి గంజి; త. కాటి. బియ్యం కడుగునీళ్ళు: మ. కాటి. ఎసరు, గంజి.

కాఁడు[1] స. క్రి. నాటు, గుచ్చుకొను. కు. సం. 4.73. భార. ద్రోణ. 2.32. అ. క్రి. 1. స్థిరపడు. పాండు. 4.48; 2. గుచ్చుకొను. రసిక. 3.176; 3. కమ్ము, సాంద్రమగు, దట్టమగు.

త. కాల్. పాముకోరలనుండి విషంవచ్చినట్లు వచ్చు, కంకిరెన్ను వేసినట్లు బయటకు వచ్చు.

కాఁడఁగఁబాఱు స. క్రి. గుచ్చు, నాటు. భార. శాంతి. 1.47. కాఁడఁబాఱు స.క్రి. గుచ్చుకొను.

కాఁడు[2] అ. క్రి. (వాడు) కాఁడు (అనుధాతువు యొక్క వ్యతిరేకార్థకమైన మహదర్థక ప్రథమ పురుషైకవచనం).

-కాఁడు[3] రూ. -కాండు. ప్రత్య. 1. మతుబర్థంలో వచ్చే ఒక పుం ప్రత్యయం. భార.ఆది. 6.33; 2. కొన్ని జంతువుల పేర్ల చివరకూడ చేరే ప్రత్యయం. ఉదా. ఇబ్బందికాఁడు.

కాత1 చూ. అగు. రూ. చూ. కావుత. అవ్య. 1. కాక, ఐనను నరే, కావుత. అవుగాక, అంగీకారర్థకం. భార. అను. 3.39. మార్క. 8.9; 3. కాక. అనటానికి మారుగా ప్రయోగింపబడేది. భర్తృ. 1.32; 2. ఆశీరర్థకం. అచ్చ.రా.బాల. 1.6.

కాత[2] వి. కాపు, పలింపు.

కాతపవన వి. ఎక్కువకాలం మన్నే కలపనిచ్చే ఒకచెట్టు, ఈ కలపపడవల తయారీకి ఉపయుక్తం (Ariocarpus-hisuta).

కాతరచేయు రూ. చూ. కాతరుచేయు. స. క్రి. లక్ష్యపెట్టు, ఆదరం చూపు.

కాతరపడు అ. క్రి. వెతనొందు, తత్తరపడు.

కాతరము రూ.చూ. కాతరును. వి. ముతక కాగితం.

కాతరముకాకితము వి. ముతకకాగితం.

కాతరిల్లు అ. క్రి. 1. ఉత్సహించు, సిద్ధపడు. కు. సం. 1.98; 2. భయపడు.

క. కాతరిసు.

కాతరుచేయు రూ. కాతరచేయు, కాతీరుచేయు. స. క్రి. లెక్కచేయు, ఆదరంచూపు.

హిం. ఉ. ఖాతిర్. ఆదరం, నమ్మానం.

< ఉ. ఖాతిర్ + చేయు.

కాతరును రూ. కాతరను. వి. ముతకకాగితం.

పో. కరూష్. ముతకకాగితం; కర్తాజ్. అనుమతి పత్రం, కాకితం; స్పా. కర్తూచో. ఫ్రె. కర్తూష్. అర; కర్తాస్. కాగితం ఒడంబడిక పత్రం.

< పో. కర్తూష్.

కాతా[1] రూ. చూ. ఖాతా[1]. వి. 1. వ్యాపారంలో సంబంధం, లెక్క ఇచ్చి పుచ్చుకోలు లెక్క, తాత్కాలికంగా అరువు మీద వస్తువుల నిచ్చే వివరాలు రాయబడ్డ పుస్తకం.

కాతాపెట్టు స.క్రి. అరువుపెట్టు.

కాతా[2] రూ.చూ. ఖాతా[2]. వి. తెంకాయపీచు.

కాతాళము రూ.చూ. కాంతాళము. వి. 1. కోపం. జైమినిభా. 7.94; 2. సామ్యం, పోలిక. వేంక. పంచ. 3.281; 3. దుడుకుతనం; 4. అనూయ; 5. పిరికితనం; 6. ఈడు ఉద్ది.

కాతాళించు రూ.చూ. కాంతాళించు. అ.క్రి. కోపించు.

కాతాళించు చూ. కాతాళము.

కాతీరుచేయు రూ.చూ. కాతరుచేయు. స.క్రి. ఖాతరుచేయు, లెక్కచేయు.

కాతేరుకంక వి. కాతేరు గ్రామంనుంచి తెచ్చే రాతి ముక్క.

కాతోలిక్కు రూ. కతోలికు. వి. పోపు అనుయాయులైన క్రైస్తవుల శాఖ.

పో. కతోలికు. ఇం. *Catholic*.

< పో. కతోలికు.

కాదమ చూ. కాదు.

కాదా చూ. కాదు.

కాదు క్రి. విబ. తగదు, కూడదు. భార.అరణ్య. 3.170; వి. 1. విరోధం, 2. పక్షం.

త. అకాతు. కాదు, కూడదు, వీలుకాదు.

కాదను స.క్రి. నిరాకరించు, మెచ్చకుండు. భార. ఆది. 1.125. శల్య. 1.87. కాదా అవ్య. నిశ్చయాన్ని తెల్పుతుంది. పాండు. 4.275. త. అకాత్. అవునా, అదికాదా. కాదుపోదను అ.క్రి. అంగీకరించకుండు. కాదె రూ. కాదే. అవ్య. ప్రశ్నార్థకం. భార. ఆది. 2.176. శాంతి. 1.79. కాదే

రూ. చూ. కాదె. అవ్య. 1. నిశ్చయార్థకం విష్ణు. ఫ. 7.184 , 2. ప్రశ్నార్థకం. భార.అరణ్య. 1.330.

కాదె చూ. కాదు.

కాదే చూ. కాదు.

కాన[1] రూ. కోన[1]. వి. అడవి.

సం. కానన-. అడవి. పా. కానన-.

క. కా ; తు. కాన ; త. కానమ్, కానకమ్, కాన్ ; కాల్, కా. అడవి, తోట, ఉద్యానవనం ; కానల్. అడవి, తోట. సముద్రతీరం, కొండవాలులో ఉన్న అడవి ; మ. కానమ్. అడవి ; కానల్. ఎండిపోయిన అడవి.

<సం. కానన-.

కానపుంజు వి. అడవికోడి, పొదకోడి. సాం.ని. 4.83. కానరేగు రూ. కాండ్రేగు[1]. వి. ములువెలమ, కాండ్రేగుచెట్టు (Flacourtia Sepiarica). కానసిరి వి. వనలక్ష్మి. యయా. 3.41.

కాన[2] అవ్య. సంబోధనంలో ప్రయుక్తమై ప్రేమను, క్రోధాన్ని సూచిస్తుంది. శృం.నై. 8.5. వరాహ. 5.52.

కాన[3] రూ. కావున, గాన. అవ్య. ద్రు. కావున. భార. ఆది. 3.12. భార. ఉద్యో. 1.358.

కాన[4] వి. కాలవ, చెరువు మొ. వాటి నీటితో సాగుచేసే నేల.

కానక అవ్య. 1. చూడక, కనపడక. భార. ఆది. 1.96 ; 2. లేకలేక. శృం.నై. 3.95 ; 3. ఆలోచించక. కుక. 4.54.

కానకకను స.క్రి. లేకలేక పడయు.

కానగ[1] రూ.చూ. కానిక[1]. వి. బహుమతి.

కానగ[2] రూ.చూ. కానుగ. వి. కానుగచెట్టు. బదేసి ఆకులు రెమ్మలుగా కలిగి పాటల వర్ణపు పూలు పూసే ఒకచెట్టు. దీని కలప బండి చక్రాల తయారీలో ఉపయుక్తం (Pongamiaglabra).

కానగు[1] చూ. అగు. అ.క్రి. అగు.

కానగు[2] రూ.చూ. కానుగు. వి. గానుగు.

కానఁగఁబడు చూ. కను. రూ.చూ. కానఁబడు. అ.క్రి. కనబడు, చూపట్టు. భార. అరణ్య. 2.238. హరి. ఉ. 6.63.

కానసగు చూ. కను. అ.క్రి. అగపడు, కనబడు, చూపట్టు. భార. అరణ్య. 3.120. హర. 6.5.

కాననిది చూ. కను. వి. గుడ్డిది, అంధురాలు.

కాననివాఁడు చూ. కను. విణ. అంధుడు. భాగ. 7.182.

త. కాణార్.

కానన్వచ్చు రూ. కానవచ్చు. చూ. కను. అ.క్రి. కనబడు, చూపట్టు. శృం.నై. 3.95.

త. కాణ్వా, కాణ్వరు.

కానమి చూ. కను. వి. 1. అజ్ఞానం. రం.రా.యు. 358 ; 2. కను. ధాతువుయొక్క వ్యతిరేక భావార్థకం, చూడకపోవటం, కనబడకుండటం. భార. ఆది. 6.289.

త. కాణామై.

కానఁబట్టు చూ. కను. అ.క్రి. కనబడు, భాస్క. రా. యు. 15.

కానఁబడయు చూ. కను. స.క్రి. కను, చూచు, హర. 4.59.

కానఁబడు రూ. కానఁగఁబడు. చూ. కను. అ.క్రి. కనబడు, చూపట్టు. శృం.నై. 3.95.

కానరానడుగులమేటి వి. అగపడని కాళ్ళుగలది, పాము.

కానరానికాళ్లయది రూ. కానిరాని కాళ్ళయది. చూ. కను. వి. సర్పం, పాము. ఆం.నా.సం. 4.18.

కానరానిచుక్క చూ. కను. వి. అభిజన్న నక్షత్రం, అభిజిత్తు బొమ్మరిక్క.

కానరానివాడు చూ. కను. వి. 1. అంధుడు ; 2. అదృశ్యుడు.

కానవచ్చు రూ.చూ. కానన్వచ్చు. చూ. కను. అ.క్రి. అగపడు, కనబడు, చూపట్టు. విక్ర. 2.108.

కానా వి. 1. చిన్నరంధ్రం ; 2. రాళ్ళ వరసలకు మధ్యఉన్న స్థలం ; 3. బట్టీలలో నిప్పుపెట్టడానికి తెరచి ఉంచిన రంధ్రం ; 4. అలమూర బిగించడానికి గోడలో వదిలిన ఖాళీ ; 5. వంతెనకింద నీరు పోవడానికి ఏర్పరచిన గొట్టం లేక తూము, వంతెన.

కానాగమ్మి వి. మంటవేసే బట్టీపొయ్యి. కానాచెక్క వి. అలమూరును అరలుగా విభజించే చెక్క, కానాలచీర వి. ఒక రకం గడిచీర. కానాలుకట్టు స.క్రి. ఇసకబట్టీలాగ ఆము పొయ్యులు సందులు సందులుగా కట్టు.

కానామలు వి.బ.వ. నేతపనిచేసే దేవాంగుల దగ్గర అడుక్కొనే ఒక తెగవారు, వీరముష్టులు.

కాని[1] రూ. కాణి. వి. 1. రూపాయిలో అరవైనాల్గోవంతు విలువగల రాగినాణెం, అణాలో నాల్గో భాగం. భార. శాంతి. 4.387 ; 2. భూమికొలత.

సం. కాకణ-, కాకణి చిన్ననాణెం, కాకిణి ; ప్రా. కాగిణి ; పా. కాకణ-, కకణికా ; అమా. కాగణి. బంగారం, వెండి తూచే రెండు వడ్లగింజల బరువుగల తూకం.

క. కాణి-.1/64 వంతు ; పో.చూ.త. కాణి. 1/80 వ వంతు ; కాణమ్. పూర్వకాలంలో ఉన్న బరువు, బంగారం, భాగ్యం ; కాణి. భూమికొలత ; మ. కాణి. కాలంలో లేక స్థలంలో ఒకభాగం.

<ప్రా. కాగిణి.

కానికిఁగొను స.క్రి. తక్కువచేయు, లక్ష్యపెట్టు. భార. శాంతి. 4.387.

కాని[2] రూ. కానీ. చూ. అగు. అవ్య. 1. పూర్వోత్తరాలైన వ్యాక్యార్థాలకున్న భేదాన్ని సూచించేటట్లుగా ప్రయుక్తం. భార. ఆది. 3.41 ; 2. తక్క. భార. ఆది. 4.79 ; 3. కొన్నిచోట్ల అర్థవిశేషం లేకుండానే ఊతపదంగా ప్రయుక్తం. భార. విరా. 2.89 ; 4. బెదిరింపును తెలుపుతుంది. అష్టమ క. 1.39 ; 5. వర్వాలేదనే అర్థాన్ని తెలుపుతుంది. విణ. 1. చెడ్డ ; 2. ఓర్వలేని. స.క్రి. అంగీకరించు.

కానికాలము వి. మంచికాలం కానిది, చెడుకాలం. కానికులము వి. చండాలజాతి, తక్కువకులం. వాశి.రా. 2.229. కానికూడు వి. తగనికూడు. నీచాన్నం. కానిచ్చు అ.క్రి. జరగనిచ్చు. ఆము. 6.66 ; నెరవేర్చు.

కాని[3] వి. 1. భూమికొలత, 8 గొర్లు, గొర్రు = 3 ఎక. 12 సెం. ; 2. ఎకరంలో సగం ; 3. రెండెకరాల నేల.

కాని[4] రూ.చూ. కావడి[1]. వి. ఎడ్లమెడమీద వేసే కర్ర. యుగం.

కానిగుంజ వి. రంగులో తడిసిన నూలు లడీలు పిండ

టానికి వీలుగా నేలలో పాతిన పొడుగురాట. కానికాడు వి. కాడికి ఎడ్లను కట్టేకాడు.

కానిక[1] రూ. కాణిక. కానగ[1], కానికి. కానికె, కానిగ[1], కానుక, కాన్క, కాన్కి. క్రానుగ. వి. 1. బహుమతి, కానుక. భార. ఆది. 3.26. యయా. 4.26 ; 2. ఉపాహారం. భార. అను. 4.433 ; 3. చూపు, దృష్టి.

క. కాణికె, కాణ్కె. కానుక, బహుమతి ; కొడ. కణ్కి. దేవుని మొక్కు తీర్చుకోడం ; తు. కాణికె, కాణిగె. పై అధికారికిచ్చే బహుమతి ; త. కాణిక్కై. బహుమతి, దేవాలయానికి, చర్చికి, గురువుకి, లేదా గొప్ప వ్యక్తులకు ఇచ్చే బహుమానం, కాన్క ; మ. కాడ్చ, కాడ్య. కానుక ; కాణిక్క. బహుమతి, కానుక ; తొ. కొణ్ట్య. హిందూ దేవాలయానికిచ్చే కానుక.

కానికపెట్టు వి. గుడికివెళ్ళి దేవుడికి చేసే మొదటిపూజ.
కానికమాడలు వి.బ.వ. కానుకగా ఇచ్చే బంగారు నాణాలు.

కానిక[2] రూ.చూ. కానుగు. వి. ఒకరకం పెద్ద చెట్టు. (Dalbugia arborea Airtie).

కానికట్టె వి. కానిగుంజరు అమర్చిన అడ్డకట్టె.

కానికి రూ.చూ. కానిక[1]. చూ. కను1. వి. కానుపు, దృష్టి, చూపు.

కానికె రూ.చూ. కానిక[1]. వి. కానుక.

కానిగ[1] రూ.చూ. కానిక[1]. వి. బహుమతి.

కానిగ[2] వి. గోడలో పెట్టిన రంధ్రం, చువ్వలు లేనికిటికీ.

కానిగ[3] రూ.చూ. కానుగు. వి. ఐదేసి ఆకులు రెమ్మగా కలిగి పాటల వర్ణపు పూలు పూసే ఒకచెట్టు. దీని కలప బండి చక్రాల తయారీకి ఉపయుక్తం. (pongamia glabra).

కానిగపని వి. సామాన్యపు పని.

కానిగె రూ.చూ. కానుగు. వి. గానుగు, ఒకరకం చెట్టు.

కానితనము చూ. అగు. వి. 1. చెడ్డతనం, కూడని తనం ; 2. పగ, శత్రుత్వం ; 3. దుర్మార్గం, దౌష్ట్యం.

కానితిరుగులు తిరుగు అ.క్రి. చెడుతిరుగుళ్ళు తిరుగు.

కానిత్రోవ చూ. అగు. వి. ఆకాశమార్గం లేక నక్షత్రమార్గం.

కానిపని చూ. అగు. వి. చెడ్డపని, దుండగం, చెరుగు.

కానిపించు చూ. కానుచు. రూ. కానుపించు, కాన్పించు. స.క్రి. 1. చూపు, చూపించు, దర్శింపచేయు. భార. అరణ్య. 7.7 ; 2. (అమాత్యులకు) దర్శనమిచ్చు. అ.క్రి. కన్పడు, ప్రత్యక్ష మగు, కనబడు, కనపడుచు, కవిరాజ. 4.83.

కానిపేరిది చూ. అగు. విశ. ఇష్టంలేని, పనికిరాని. భార. అరణ్య. 5.302.

కానిపోని చూ. అగు. విశ. లేనిపోని, అనత్యమైన. శుక. 4.54.

కానిమాట వి. 1. ఊరక మోపిన నింద ; 2. అనరాని మాట ; 3. అశ్లీలం.

కానిమి వి. కాకపోవడం.

కానిరాని కాళ్లయది రూ.చూ. కానరాని కాళ్లయది. వి. అగపడని కాళ్ళుగలది, పాము.

కానివలను వి. కానికార్యం, తగనిపని. కళా. 8.160.

కానివా(డు చూ. అగు. వి. 1.తటస్థుడు, సంబంధించనివాడు. భార. అరణ్య. 7.416 ; 2. అంటేద ; 3. తగనివాడు, కిట్టనివాడు, అయిష్టుడు. విశ. 1. పనికిమాలిన, అసమర్థుడైన. భార. ద్రోణ. 5.105 ; 2. అనర్హుడు. భార. శాంతి. 4.65 ; 3. అయిష్టమయిన.

త. అకాతవన్. స్నేహితుడుకాని వాడు, అసమర్థుడు.

కానివావి వి. 1. తగనిపని. హరి. 1.235 ; 2. విరోధం.శుక. 3.405.

కానిస్టేబిలు రూ.చూ. కనస్టేబులు. వి. పోలీసు ఉద్యోగి.

కానిస్టేబు రూ.చూ. కనస్టేబులు. వి. పోలీసు ఉద్యోగి.

కానీ రూ.చూ. కాని. అవ్య. 1. కానిమ్ము, అంగీకారం తెలుపుతుంది, కాని, అట్లే, వల్లె. విక్ర. 3.61. ఇదిప్రార్థనాద్యర్థక క్రియఅయినా క్రమంగా అవ్యయంగా మారింది ; 2. వికల్పాన్ని తెలుపుతుంది. కాశీ. 2.9. కళా. 4.112 ; 3. బెదిరించేటప్పుడు ప్రయుక్తం. దశా. 1.243.

కానీమి చూ. అగు. రూ. కానీయమి. వి. 'కానిచ్చు' కు వ్యతిరేక భావార్థకం, కానీయక పోవటం.

కానీయమి రూ.చూ. కానీమి. వి. కానీయక పోవటం.

కానీలా అవ్య. 1. నిర్లక్ష్య సూచకం ; 2. భయపెట్టే మాట.

కాను[1] వి. నీరు కలియనిమజ్జిగ, చిక్కనిమజ్జిగ. కాశ. 4.93. ఆం. భా. 2.259.

త. కణ్ (ట్-ప్-). అధికమైన ఫలితం.

కాను[2] వి. ఉప్పుగడ్డి.

కాను[3] వి. వేళ, సమయం.

కాను[4] అవ్య. హేతువును తెల్పుతుంది, అవుతుండగా.

కాను[5] అవ్య. స్థలనిర్దేశాన్ని సూచిస్తుంది.

కాను[6] వి. 1. ద్వారాలున్న గోడలమధ్య దూరం, అడ్డుగోడల మధ్యజాగా ; 2. ఒక తట్టు మీద చేరిన నీరు బయటికి పోవటానికేర్పరచిన దారి.

పో. కాను. గొట్టం, తూము ; స్పా. కాణ్. పొడవైన గొట్టం, చిమ్మనగొట్టం.

<పో. కాను.

కానుక రూ.చూ. కానిక[1] వి. బహుమతి ; దేవుడు, గురువు, రాజు మొ. వారికి గౌరవార్థంగాఇచ్చే ద్రవ్యం, ఉపాయనం. భాగ. 10. ఉ. 770. ఉత్త.రా. 1.235.

కానుకవట్టు స.క్రి. బహుమతిఇచ్చు. కళా. 5.2. కానుకపెట్టు రూ. కానుకవెట్టు. స.క్రి. బహుమతులిచ్చు. కానుకలందు అ.క్రి. బహుమతులుపొందు. <కానుక+-లు+అందు. కానుకలిచ్చు అ.క్రి. బహుమతులిచ్చు <కానుక+-లు+ఇచ్చు. కానుకలెత్తు అ.క్రి. బహుమతులుపొందు <కానుక+-లు+ఎత్తు. కానుకవెట్టు (-పెట్టు) రూ.చూ. కానుకపెట్టు. స.క్రి. బహుమతులిచ్చు. కానుకసేయు (-చేయు) స.క్రి. కానుకలిచ్చు.

కానుగ రూ.చూ. కానుగు. వి. గానుగుచెట్టు (pongamia glabra).

కానుగు రూ. కాగు[3]. కానగ[2], కానిక[2], కానగు[2], కానిగ[3], కానిగె, కానుగ, కాన్గ, కాన్గు, కాన్గె, గానుగ[1]. గానుగు. వి. గానుగు. వేంక. పంచ. 4.522, కరంజం, కాగుచెట్టు. సముద్రతీరపు అడవుల్లోను, ఏటిగట్లమీద, కొండలమీద పెరిగే చెట్టు. ఆకుసుపచ్చి ఎరుపుగా ఉపయోగిస్తారు. దీని

గింజలనుంచి తీసిన చమురు వైద్యంలో ఉపయోగిస్తుంది. ఆకును పశువులు తింటాయి (Pongamia glabra).

క. కానగు. కలపకు పనికివచ్చే చెట్టు (Dalbergia cancedaria). త. కానాకణమ్. ఒకపెద్దవృక్షం; కొంద. కాణాని.

కామగొయి రూ.చూ. కానూనుగోయి. వి. ముల్కీ ఉద్యోగి, మండలాధికారి.

కామగోయి రూ.చూ. కానూనుగోయి. వి. ముల్కీ ఉద్యోగి, మండలాధికారి. అధికృతుడు, సర్వశల్కి, భూస్వామ్యంతో ఆర్జింపబడ్డ పెద్దమండలం యొక్క అధికారి, ఒకతాలూకా రివాజు ఎరిగి భూములు వివరపు లెక్కపెట్టుకొనే ఉద్యోగస్తుడు.

కామచు రూ.చూ. కాంచు[1]. స.క్రి. చూచు, దర్శించు, కాంచు. విష్ణు.పు. 8.309.

కామదీయులు రూ.చూ. కందీలు. వి. దీపం, ప్రమిద.

కామపించు చూ. కానుపు.

కామపించుకొను చూ. కానుపు.

కానుపు రూ. కాన్పు. చూ. కానుచు. వి. 1. ప్రాప్తి, పొందడం. భార. ఆది. 6.283; 2. దర్శనం, దృష్టి. భార. విరా. 2.84; 3. తలపు, అభిప్రాయం. భార. అను. 4.175; 4. భావించటం, జ్ఞానం. కాశీ. 6.78; 5. ప్రసూతి, ప్రసవించడం. ఆము. 4.78; 6. సంతానం. విప్ర. 1.23.

కానుపించు రూ.చూ. కానిపించు. అ. క్రి. కనిపించు, కాన్పించు. స.క్రి. చూపించు. కామపించుకొను అ.క్రి. కన్పించు.

కామముక్క వి. అంగీగుడ్డ, చొక్కాలకోసం నేసినబట్ట, రకరకాల రంగుల్లోను గళ్ళలోను, చారల్లోను, డిజైన్లలోను నేస్తారు.

కామలు వి.బ.వ. మరానుకట్టుబడిలో అడ్డపట్టెను ఆకులను బిగించిన కట్టెలు.

కానూను వి. శాసనం, చట్టం, నియమం.

హిం. ఉ. పార. కానూన్. చట్టం, నియమం.

<ఉ. కానూన్.

కానూనుగోయి రూ. కానుగొయి, కానుగోయి. వి. గ్రామంలో పై విచారణ చేసేవాడు (Overseer).

కావె చూ. కాని. వి. గుంజ.

కావెం వి. బూడిదగుంట, ఆమపాదు, మసిగాడి, మసిగుంట, మసిపాదు, ఆము దగ్గరగా బూడిదను తీసిపోసిన గుంట.

కావెంపాక్క వి. ఆముదగ్గర బూడిదపోసిన గుంట. కావేలు వి.బ.వ. మసిగుంటలు.

కావేలు చూ. కావెం.

కావోవు చూ. కాన్. అవ్య. 1. కాబోలు. భార. శాంతి. 3.310, కకుత్థ్స. 1.143; 2. కానేమో.

కాన్క రూ. చూ. కానిక[1]. వి. దేవుడు, గురువు, రాజు మొ. వారికి గౌరవంగా ఇచ్చే ద్రవ్యం, ఉపాయనం. ఉ. రా. 1.235.

కావ్కి రూ. చూ. కానిక[1]. వి. 1. చూపు. కు. సం. 6.162; 2. కానుపు; 3. దేవుడికి సమర్పించే ద్రవ్యం, కట్నం.

క. కాణికె, కానుక, చూపు.

కాన్గ రూ. చూ. కానుగు. వి. గానుగు.

కాన్గు రూ. చూ. కానుగు. వి. గానుగు. హంస. 4.11; అచ్చరా. యు. 4.38, ఆం. భా. 2.47.

కాన్గె రూ. చూ. కానుగు. వి. గానుగు.

కాన్చు రూ. చూ. కాంచు[1]. స. క్రి. 1. కన్పట్టు, తెలిసికొను. భార. విరా. 3.99; 2. ఆశ్రయించు, శరణుజొచ్చు. భార. ఉద్యో. 4.289; 3. చూచు.

కాంతాలము రూ. చూ. కాంతాళము. వి. కోపం.

కాంతాలములపడు రూ. కాంతాళపడు. అ. క్రి. ఈర్ష్యపడు. చంద్రాంగ. 4.234.

కాంతాళపడు చూ. కాంతాళము.

కాంతాళము రూ. తాతాళము, కాంతాలము. వి. 1. తాలిమిలేమి, అధైర్యం. ప్రభా. 3.42; 2. కోపం, వ్యాకులం మీద వచ్చేకోపం. ద్వి. పరమ. వి. 8.607 పు. 8 పం.; 3. ఈర్ష్య. విష్ణుపు. 2.

త. కాంతాళమ్. కోపం.

కాంతాళపడు రూ.చూ. కాంతాలములపడు. అ. క్రి. అధైర్యపడు. చంద్రాంగ. 4.275. కాంతాళించు అ.క్రి. కోపపడు, కినియు.

కాంతాళించు చూ. కాంతాళము.

కాందారి రూ. కాఁదారి. వి. నడిరేయి, అర్ధరాత్రి.

కాందారిప్రొద్దు రూ.చూ. కాఁదారిప్రొద్దు. వి. అర్ధరాత్రి. కాందారిమాందారి రూ.చూ. కాఁదారిమాఁదారి. వి. నడిరేయి, అర్ధరాత్రి. కాందారిమాందారిప్రొద్దు రూ. కాఁదారి మాఁదారి ప్రొద్దు. వి. నడిరేయి, నిశీధం. ఆం. భా. 1.94. కాందారిమాందారివేళ వి. నడిరేయి. మల్ల. 3.85.

కాంద్ర వి. జమ్ముగడ్డి, ఏనుగు గడ్డి. ప్రవాహాల పక్కన, మురికి కాల్వల పక్కన గుబురుగా, పొడుగ్గా పెరిగేగడ్డి, ఇళ్ళ కప్పుకిది ఉపయోగం (Typha elephantina).

కాఁదారి రూ. కాందారి. వి. అర్ధరాత్రి

కాఁదారిప్రొద్దు రూ. చూ. కాందారిప్రొద్దు, అర్ధరాత్రి, నడిరేయి. భీమ. 1.111. కాఁదారిమాఁదారి రూ. కాందారి మాందారి. వి. అర్ధరాత్రం. యయా. కాఁదారిమాఁదారి ప్రొద్దు రూ.చూ. కాందారి మాందారి ప్రొద్దు. వి. నడిరేయి, అర్ధరాత్రి. యయా. 2.89.

కాన్పించు చూ. కాన్పు.

కాన్పించుకొను చూ. కాన్పు.

కాన్పు రూ. చూ. కానుపు. చూ. కానుచు. వి. 1. పొందు. ప్రాప్తి. భార. ఆది. 4.283; 2. దర్శనం, దృష్టి. భార. విరా. 2.84; 3. తలపు, అభిప్రాయం. భార. అను. 4.175; 4. భావించడం. కాశీ. 6.78; 5. ప్రసూతి, ప్రసవించడం. ఆము. 4.78; 6. సంతానం. విప్ర. 1.23.

కాన్పించు రూ. చూ. కానిపించు. స. క్రి. చూపు, చూపించు, దర్శింపచేయు. దశకు. 7.154; అ.క్రి. కన్పడు, ప్రత్యక్షమగు. కళా. 2.98; కాన్పించుకొను స.క్రి. చూచు. కాన్పుకుండ వి. ప్రసూతిగదిలో మలమూత్రా

లకు వాడే మట్టికుండ. కాన్పుకెక్కు అ.క్రి. ప్రకాశించు, కనబడు. కాన్పుచేయు స.క్రి. ప్రసవ సమయంలో సాయ పడు. కాన్పునడుపు స.క్రి. కాన్పుచేయు. కాళ. 4.10.

కాన్లమచ్చలు వి.బ.వ. ఆము పడుగులో మొదట పెద్దకుండలు తర్వాత మధ్యరకం కుండలు, వాటిపైన పేర్చిన చిన్న కుండలు.

కాన్వెంటు వి. క్రైస్తవులచే స్థాపింపబడిన పాఠశాల.
ఇం. *Convent*. క్రైస్తవులచే స్థాపింపబడిన పాఠశాల. ఒకచోట కలసి ఉండే (క్రైస్తవ మత) స్త్రీల సమాజం. అట్టివారుండే భవనం.
<ఇం. Convent.

కాన్వొకేషను వి. విశ్వ విద్యాలయ స్నాతకోత్సవం.
ఇం. *Convocation*. విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం. సభ. రాష్ట్రాల పాదిరీల సభ; విశ్వ విద్యాలయాల శాసన సభ.
<ఇం. Convocation.

కావటము రూ.చూ. కాఁపడము. వి. కాపడం పెట్టడం.

కావంతము వి. 1. కుక్కమెడకు కట్టేకఱ్ఱ. ఆం. బా. 2.290; 2. కుక్కను కట్టేరాట.
పో. చూ. హిం. ఖావింద్. ప్రభువు, యజమాని.

కావరి చూ. కాపు[1].

కావరొడ్డ వి. 1. కసువు, చెత్త, తాలు; 2. అరిగ, కొఱ్ఱ, దామ, వరిగె, మొ. పంటలు నూర్చగా మిగిలిన ఆకు, కాడ మొదలైనవి. ఇవి పశువులకు ఆహారం; 3. పశువులకు మేతగావేసే ఎండిన లేక పచ్చిపైన మొక్కలు, ఆకులు, కాడలు.

కావలా వి. కావలి, కాపుదల, కాపుదారి.
<కాపుదల.

కాపాడు చూ. కాపు[1].

కాపాయము రూ. కాపేయము. వి. పొదుపు, మితవ్యయం.

కాపి[1] రూ. కాపీ[1]. వి. రాత నేర్చుకోడానికి పైనపెట్టే వరవడి, నకలు.
ఇం. *Copy* నకలు, నమూనా.
<ఇం. Copy.

కాపి[2] రూ.చూ. కాఫీ. వి. కాఫీగింజలు, కాఫి, పానీయ విశేషం.
కాపికఱ్ఱలు రూ.చూ. కాఫీకలరు. వి. వక్కరంగులో నలుపువన్నె.

కాపించు చూ. కాపు[1].

కాపిడు చూ. కాపు[1].

కాపిచ్చు వి.బ.వ. పాలుపట్టి తినటానికి అనువుగా ఉండే గింజలు.

కాపీ[1] రూ.చూ. కాపి[1]. వి. నకలు, నమూనా, చూచిరాయటం.

కాపీ[2] రూ.చూ. కాఫీ. వి. 1. పానీయవిశేషం; 2. కాఫీ మొక్క, తెల్లని పూలుకల ఒకరకం మొక్క, దీని గింజలతో కాఫిపొడి తయారు చేస్తారు (Coffee ara Bica).

కాపు[1] రూ.చూ. కాఁపు[1]. చూ. కాచు. వి. 1. రక్షణ, రక్షణం. భార. శాంతి. 5.299; 2. పశువు, లోలుడు. కువల. 4.133; 3. రక్షకుడు, కావలివాడు. ఉ.రా. 6.61; 4. వ్యవసాయం చేసేవాడు; 5. రెడ్డి, పంటకాపు, మోటాటివాడు; 6. వ్యవసాయకుడు, సంసారి; 7. బలిజవాడు.
కావరి వి. కాపాడేవాడు, రక్షకుడు. భాగ. 1.482. <కాపు[1] + -అరి. కాపాడు స.క్రి. కాచు, రక్షించు. ఆము. 5.40. త. కాప్పాఱ్ఱు-. రక్షించు. కాపించు రూ.చూ. కాఁపించు. స.క్రి. కావచేయు, రక్షింపచేయు. మను. 3.19. కాపిడు రూ. కాఁపిడు. స.క్రి. కాపుదలపెట్టు, కావలిపెట్టు. పండి. చ. 3.880. బసవ. 3.407. కాపుకాఁడు వి. కావరి, రక్షకుడు. అచ్చరా.యు. 6.79. కాపుకూలి వి. పశువుల కావరి కిచ్చే భృతి. కాపుగడ వి. రక్షణం. రం. రా. అయోధ్య. 138 పు. 9 పం. కాపుచెక్క వి. పన్నెకట్టుబడిలో ఈనె పుల్లల వరసకు చివర ఈనెలు చెదిరిపోకుండా బిగించిన వెదల్చుబద్ద. కాపుచేయు స.క్రి. నిరోధించు కాపుజిట్ట వి. కమ్మి ఇవతల నేసిన రెండు పోగులు. కాపుంచు స.క్రి. కావలాఉంచు. కాపుదనం రూ.చూ. కాపుదనము. వి. రైతుగా ఉండటం. కాపుదనము(-తనము) రూ. కాపుదనం. వి. 1. కాపుల పెత్తనం; 2. గ్రామపెత్తనం; 3. కర్షక జాతి. కాపుదల(-తల) వి. ఏడుగడ. కాపుదారి వి. కావలా, కావలి, రక్షణ. కాపుమాలు వి. కాపులు వడికిన నూలు. కాపున్యాయం వి. రైతున్యాయం, సంసారి ధర్మం. కాపుబద్ద రూ. కాబ్బద్ద. వి. పన్నె కట్టుబడిలో ఈనె పుల్లల ఈనెలు చెదిరిపోకుండా చివర బిగించిన వెదల్చు బద్ద. కాపుబిళ్ళ వి. పన్నెకట్టుబడిలో ఈనెపుల్లల వరసకు చివర బిగించిన వెదల్చుబిళ్ల. కాపువెట్టు(-పెట్టు) రూ. కాపెట్టు. అ.క్రి. కావలి ఉండు. ఉ.రా. 4.130, విక్ర. 1.86. కాపెట్టు రూ.చూ. కాపువెట్టు. స.క్రి. కనుపెట్టుకొను, కాచుకొను. హంస. 2.110. <కాపు[1] + పెట్టు.

కాపు[2] చూ. కాయు[3]. వి. కాయలుకాయడం, కాపుకు రావడం, పైరు పూర్తిగా పండిన దశ.
కాపుగొప్పు వి. పైరుకాపుకు వచ్చేముందు కలుపు మొక్కలు తవ్వటం. కాపుతొడుగు అ.క్రి. పండు, పంటకు వచ్చు. కాపుదిగు అ.క్రి. కాయలుకాయు.

కాపు[3] రూ.చూ. కాఁపు[3]. వి. కుండలు మొ. వాటిని కాల్చడం.
కాపుకుండ వి. సారాగూన, సారాయిబట్టీలో వాడే అడుగు మందంగా ఉండే పెద్ద మట్టిపాత్ర. కాపుడుబాన రూ.చూ. కాపుబాన. వి. సారాగూన. కాపుబాన రూ. కాపుడుబాన, కాబ్బాన. వి. సారాయిబట్టీలో వాడే అడుగు మందంగా ఉండే పెద్ద మట్టిపాత్ర, సారాగూన.

కాపుదనంపార వి. చెలకపార, మట్టిపని చేయడానికి వర్డెవారు, రైతులువాడే పార.

కాపురానికిపంపు చూ. కాఁపురము. స.క్రి. కోడరికానికి పంపు.

కాపురానికివచ్చు చూ. కాఁపురము. అ.క్రి. పెద్దదగు, రజస్వల అగు.

కాపులు వి.బ.వ. 1. చిన్నపిల్లల చేతులకుంచే కడియాలు; 2. ముంజేతికి పెట్టుకొనే ఆభరణాలు, మురుగులు, గాజులు.

కాపెట్టు చూ. కాపు[1].

కాపేయము రూ.చూ. కాపాయము. వి. పొదుపరితనం, కాపాయం.

కాఫ్రి రూ.చూ. కాఫ్రీ. వి. ఒకవిత్తనం.

కాఫీగింజలు వి. మ్లేచ్ఛఫల, అట్రంతి.

కాఫీ రూ. కాపి[2], కాపీ[2], కాఫి. వి. కాఫీ గింజ.

ఇం *Coffee.* కాఫీమొక్క, కాఫీగింజలు, కాఫీపొడరు. పానీయ విశేషం.

<ఇం. Coffee.

కాఫీకలరు రూ. కాపికట్రలు, కాఫీకల్రు. వి. వక్కరంగులో నలుపువన్నె. ఇం. *Coffee Colour.* కాఫీపొడిరంగు. <ఇం. Coffee Colour. కాఫీకల్రు రూ.చూ. కాఫీకలరు. వి. వక్కరంగులో నలుపువన్నె. **కాఫీపిడత** వి. గుండ్రని అంచు చిన్న మూడుఉండే చిన్నపిడత. **కాఫీపొయ్యి** వి. బొగ్గులు వేసి మంటరాజేసి చిన్న పాత్రపెట్టి కాఫీ మొ. కాచుకోడానికి ఉపయోగించే చిన్నపొయ్యి.

కాబూసి వి. పిల్లల్ని భయపెట్టడానికి 'కాబూసి' పేరు ఉచ్చరిస్తారు. పరాసు 'బుస్సీదొర' బూసి, బూచి అయ్యాడు.

కాబేజి వి. కాలేజి, గోబీపువ్వు, పువ్వుగోబి, మధ్యపువ్వు.

ఇం. *Cabbage.* గోబీపువ్వు.

<ఇం. Cabbage.

కాబ్బద్ద రూ.చూ. కాపుబద్ద. వి. పన్నెకట్టుబడిలో ఊనెపుల్లల వరసకు చివర బిగించిన వెడల్పుబద్ద.

కాబ్బాన రూ.చూ. కాపుబాన. వి. సారాగూన.

కామ్ వి. శిస్తుకు సంబంధించిన పదం.

హిం. ఉ. కామ్. పని.

<ఉ. కామ్.

కామ్‌లెక్క వి. చిత్తులెక్క, దినవహి, గ్రామకరణాలు రాసుకొనే స్వంత లెక్కలు.

కామ వి. **1.** పువ్వుకాడ. కు.సం. 5.168 ; **2.** కలువ, తామర మొ. వానికాడ. భార. కర్ణ. 3.37 ; **3.** గదాదండం. భార. కర్ణ. 1.169 ; **4.** ఛత్రదండం. హరి. పూ. 7.178 ; **5.** కూరకాడ, శాకనాళం. ఆం.భా. 2.248 ; **6.** జెండాకర్ర. భార. కర్ణ. 2.118. **7.** మగగురి, కళాశాస్త్రం. 3.62.64 ; **8.** చన్నుమొన. పాండు. 5.278 ; **9.** కట్టె, కాడ ; **10.** గొడ్డలికామ ; **11.** రంగు అద్దిన నూలులడీలు గుంజకు తగిలించి పిండే కర్ర, గుండ్రటిది, దీన్ని లడీల్లో దూర్చి మెలిపెడతారు. దీంతో పోగులు విడిలిస్తారు. కొన్నిచోట్ల రంగునీళ్ళలో ఉడికే లడీలను దీంతో తిరగేస్తారు ; **12.** పట్టుదారం చుట్టే పంటె కట్టుబడిలో మధ్య బిగించిన కర్ర ; **13.** పార మొ. సాధనాలని పట్టుకోడానికి వీలిచ్చే పొడుగాటి కొయ్యపిడి.

క. కావు, కాము, కావ్యు. కాడ, కొమ్మ. కర్రపిడి ; కొడ. కవ్. కర్ర ; తు. కావు. ; త. కాంపు. పువ్వుకాడ, కొమ్మ, పూలకొమ్మ. తిన్నని చేతిపిడి ; మ. కాంపు. కొమ్మ, కాడ, గొడుగుకర్ర ; తొద. కాఫ్. బోలుగాఉన్న కొమ్మ ; గోం. కామె. చెమ్చాకాడ ; కువి. కంబ, కాంబ. చేతిపిడి.

కామక రూ. కామకా. క్రి. విశ. ద్రు. తప్పకుండా.

కామకా రూ.చూ. కామక. క్రి.విశ. ద్రు. అగత్యంగా, గట్టిగా.

కామంకూతు వి. కాముని దహనం అనే ఒక నాటకం. ఈ ప్రదర్శనాల్లో కాముని చిత్రం కాలుస్తారు. ఢిల్లీలో రామలీలవంటిది. కాని అందులో రావణుని బొమ్మలు కాలుస్తారు.

కామంచి రూ. కాంసి, కామంజి, కావంచి. వి. **1.** నిమ్మగడ్డి. తృణవిశేషం (Cymbopogon Caesius). ఆం.భా. 2.76 , **2.** నల్లబుడుసర ; **3.** బోదగడ్డివంటి తృణ విశేషం. (Solanumnigrum).

క. కామంచ, కామంచి, కాచి, కాంచి, కావంచి. నిమ్మగడ్డి. (Andropogon Schochanthus).

కామంచిగడ్డి వి. ఒకరకం నూనె తయారీకి ఉపయోగించే గడ్డి, కసిగడ్డి. క. కచిహులల్లు. (Cymbopogon martini). **కామంచి చెట్టు** వి. నక్కద్రాక్ష.

కామంజి రూ.చూ. కామంచి. వి. **1.** నిమ్మగడ్డి ; **2.** నల్లబుడుసర.

కామణ్ణు వి. కాముడు, మన్మథుడు.

కామదార్లు వి.బ వ. ఒకరకం వడ్లు, ధాన్యవిశేషం. హంస. 4.178.

కామధేనువు అంచు వి. ఒకరకం రంగునూలుతో నేసిన అంచు.

కామందు రూ.చూ. ఖామందు. వి. యజమాని, భూస్వామి.

కామన్వెల్తు వి. బ్రిటిషు పరిపాలనకింద పూర్వం ఉండి ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న కొన్ని రాజ్యాల కూటమి.

ఇం. *Common-Wealth.* ప్రజాప్రభుత్వం.

<ఇం. Common Wealth

కామపార వి. కొండిపార, కొయ్యపార.

కామప్ప వి. వర్షంకోసం కాపులు ఊరేగించి ఊరినడుమలో పెట్టే కామదేవుని ప్రతిమ.

కామభోగము వి. దేవునికి చేసే భోగ విశేషం.

సం. కామభోగ-. ఇచ్ఛాభోగం.

<సం. కామభోగ –. (అర్థవిపరి).

కామమద్దు వి. ఉన్ని వడికేటప్పుడు కదురు ఊచ తొడమీద పెట్టి తిప్పటం.

కామరా రూ.చూ. కామ్రా.వి. **1.** గది, అర , **2.** ఓడలోని గది.

కామర్లు రూ.చూ. కామాల[1]. వి.బ.వ. పచ్చకామెర్లు.

కామలు వి.బ.వ. **1.** అంచులు ; **2.** చనుమొనలు.

కామవరపు జీడి రూ. కామారపు జీడి. వి. తగులుకొంటే వదలనిది.

కామసజ్జ వి. శివయోగి యొక్క పరికరం.

కామా వి. చదవటంలో కొంచెం నిలపవలసిన చోట వేసే గుర్తు (,).

ఇం. *Comma.* విరామ చిహ్నం.

<ఇం. Comma.

కామాకు వి. ఒక రకమైన కంద.

కామాక్షి వి. **1.** మొగులుదాల్చే ఒకనగ ; **2.** ఒకానొక వాద్య విశేషం.

సం. కామాక్షి-. దేవీమూర్తి భేదం, కంచిలోని దేవి.

<సం. కామాక్షి-. (అర్థవిపరి.).

కామాటకము రూ.చూ. కామాటము. వి. **1.** మోటపని, కూలి పని ; **2.** సంసార సామాగ్రి.

కామాటకము చేయు స.క్రి పటాటోపంచేయు.

కామాటము రూ. కామాటకము. వి. **1.** మోటపని, కూలిపని.

రామా. 8.135 ; **2.** సంసారసామగ్రి, ఇంటిపరికరాలు. రామా. 8.185 ; **3.** పెద్దమొత్తున చేసేపని.

సం. కర్మఠ-. కార్యనిపుణుడు ; ప్రా కమ్మఠ-. పనిలో నేర్పు కలవాడు.

క. కామాట. కూలిపని ; కామాటె. రోజుకూలివాడు ; త. కామాట్టి. కూలివాడు, జడుడు ; మ. కామాట్టి. తాపీ పనివాడు, సేనకు ముందుదారి బాగుచేసే సిపాయి.

< ప్రా. కమ్మఠ-.

కామాటి రూ.కామాటీ. వి. **1.** కార్మికుడు, మట్టిపనివాడు, కూలి పని చేసేవాడు, మోటపని చేసేవాడు, కామాటం కలవాడు.

క. కామాటి. రోజుకూలి చేసేవాడు ; త కామాట్టి. కూలివాడు, జడుడు ; మ. కామాట్టి. తాపీపని చేసేవాడు, సేనకు ముందు తోవ బాగుచేసే సిపాయి.

కామాటీ రూ.చూ. కామాటి.వి. కార్మికుడు, మట్టిపనివాడు.

కామాటీలు వి.బ.వ. **1.** నెల్లూరి వాసులైన అగ్ని కుల క్షత్రియులు ; **2.** బొంబాయిలో ఉన్న తెలుగువారు ; **3.** పోకిరులు.

కామాపుచేయు స.క్రి. జరిగిన సంఘటనలను తెలియకుండా చేయు.

కామారపు జీడి రూ.చూ. కామవరపుజీడి. వి. తగులుకొంటే వదలనిది.

కామాల[1]. రూ. కామర్లు, కామెర[1], కామెల. వి. కన్నులు పచ్చ నయ్యేరోగ విశేషం. ఆం.భా. 2.127.

సం. కామలా. ఒకరకమైన కామెర్లు, పైత్యం అడ్డటం. క. కామలె, కర్మవలె, కామణి, కామని, కామాలె, కామిణి. ఒక రకమైన కామెర్లు ; తు. కామలె. కామెర్లు ; పిత్తకామలె. కామెర్ల, పైత్యం అడ్డటం ; త. కామాలై. మ. కామల, కామిల ; బ్రా. కవల్.

< సం కామలా.

కామాల[2] రూ.చూ. కాఁబోలు. అవ్య. కాబోలు.

కామాలి వి. కామెర్ల రోగి.

కామి చూ. అగు.వి. **1.** తగకుండటం. భార. అను. 2.240 ; **2.** కాకపోవటం. శృం. నై. 3.93 ; **3.** అగు. ధాతువు యొక్క వ్యతిరేక భావార్థక రూపం.

కామిమెసెర వి. గిరుగుడు చెట్టు, చిలకదుడ్డి చెట్టు (Ceacaseria tomentosa).

కామిరి రూ.చూ. క్రామా. వి **1.** ఓడలోని గది ; **2.** అర గది.

కామిలేడి పిట్ట వి. ఒకరకమైన పక్షి.

కామీలు అవ్య. సంపూర్తి. కేవలం.

కాము[1] వి. పిడి, తాపి, మొ. వాటిని పట్టుకోడానికి వీలుగా అమర్చిన కొయ్య ముక్క.

కాము[2] వి. నిలువున ఎత్తుగా పెరిగే పెద్దచెట్టు. పాటల వర్ణపు పూలుపూసే ఒకచెట్టు. కానుగు చెట్టు. (pongamia glabra).

కాముక అవ్య. నిక్కచ్చిగా, నిష్కర్షగా, తప్పక.

కాముకునిలజ్జ వి. అసంభవం. రాధికా. 4.79. 'కామాతు రాణాం న భయం, న లజ్జా' అని శాస్త్రం. కాముకులకు సిగ్గు ఉండటం అసంభవం. కాబట్టి 'కాముకుని లజ్జ' అంటే అసంభవం అనే అర్థం వచ్చింది.

కాముగారి రూ.చూ. రాంకారి. వి. పనిమరమ్మత్తు.

కాముని పున్నమ వి. ఫాల్గుణ పౌర్ణమి, హోలీ.

కామెడి వి. సుఖాంత నాటకం.

ఇం. *Comedy*. సుఖాంత నాటకం.

< ఇం. Comedy.

కామెర[1] రూ.చూ. కామాల[1]. వి. కళ్లు పచ్చనయ్యే రోగ విశేషం. సహదేవ శిక్ష. 1.102.

కామెర[2] రూ.చూ. క్రామా. వి. **1.** గది, అర ; **2.** ఓడలో గది.

కామెల రూ.చూ. కామాల[1]. వి. కామల, పసరిక.

కామోటి రూ. కమ్మటి. వి. పల్లెటూరివాడు.

కామోను అవ్య. కాబోలు, గామాల.

కాంపుడు కాగు వి. సారాగూన, సారాయి బట్టీలో వాడే అడుగు మందంలో ఉండే పెద్ద మట్టిపాత్ర.

కాంపౌండు గోడ వి. ప్రహరీగోడ.

ఇం. *Compound*. ఆవరణ.

< ఇం. Compound. + గోడ.

కాంబోది వి. సస్య విశేషం. విష్ణుపు. 3.181.

క. కాంబోజి. గ్గానినిమొక్క ; త. కాంబోజి. సస్య విశేషం.

కాఁపరము చూ. కాఁపు[3].

కాఁపత చూ. కాఁపు[1]. వి. శూద్ర స్త్రీ, కాపుది.

కాఁపది రూ.చూ. కాఁపుది. వి. **1.** శూద్రజాతి స్త్రీ. ఉ. హరి. 4.33 ; **2.** పనిమనిషి.

కాఁపమాటలు చూ. కాఁపు[1].

కాఁపిడు రూ.చూ. కాపిడు. స.క్రి. కాపుంచు, కాపలా ఉంచు.

కాఁపించు రూ. కాపించు. స.క్రి. **1.** కాచేట్లుచేయు. సదనాథ. **1.** 39. పు. 9. పం ; **2.** పొంగేట్లుకాచు.

పర్జి. కావిప్-, కాపిల్. వేడిచేయు.

కాఁపు[1] రూ. కాపు[1]. వి. **1.** కర్షకుడు, సేద్యగాడు. భార. సౌప్తి. 1.31 ; **2.** పంటకులం, ఆంధ్రుల్లో ఒకకులం. ఆము. 4.133 ; **3.** శూద్రుడు. ఆం భా. 2.282 ; **4.** రక్షించటం.

త. కాప్పు. సంరక్షణ, కావల్. కంచె.

< మూ.ద్రా.* కా-రక్షించు.

కాఁపమాటలు వి.బ.వ. మోటుభాష, కఠినపుమాటలు. **కాఁపుకాఁడు** వి. **1.** సేద్యగాడు ; **2.** శూద్రుడు. **కాఁపుదు** వి. రక్షించటం. **కాఁపుతనము** వి. అనాగరికమైన పరిస్థితి, వ్యవసాయదారులస్థితి. **కాఁపుది** రూ. కాఁపది వి. శూద్ర స్త్రీ. ఉ. హరిశ్చ. 4.33 < కాపు[1] + అది. **కాఁపువాఁడు** వి. శూద్రుడు, వ్యవసాయదారుడు. వేమన. 2.325.

కాఁపు[2] వి. **1.** గృహస్థు. భార. ఆది. 4.267 ; **2.** కాపురం, నివాసం. కళా. 3.260.

తు. కాపు. (కారిదకాపు) కోడిగుడ్లు పెట్టడానికి కూర్చునే స్థలం ; త. కాప్పు. రక్షణ. (పిన్.) కా (త్త్-ప్ప్-) భద్ర పరచు, రక్షణ ; మ. కాప్పు. దామ, ఆవరణ, తోలు,

చేపలుదాచేస్థలం, రక్ష (కాయెత్తు).

<మూ.ద్రా. *కా-రక్షించు.

కా(వుండు అ.క్రి. కాపురముండు. హర. 7.177. కా(వులుండు అ.క్రి కాపురముండు, నివసించు. భోజ. 5.147. కా(వులువచ్చు అ.క్రి. కాపురంవచ్చు, నివసించడానికి వచ్చు. భార. విరా. 2.237. కా(వులుపోవు అ.క్రి. కాపురం వెళ్ళు, నివసించడానికి పోవు. ఆము. 1.87. కా(వువచ్చు అ.క్రి. కాపురంవచ్చు, నివసించడానికి వచ్చు. భార. విరా. 2.237. కా(వుపోవు(-పోవు). అ.క్రి. కాపురం వెళ్ళు, నివసించడానికి పోవు. భార. ఉద్యో. 4.130. కా(పైయుండు అ.క్రి. నివసించు, కాపురముండు. మను. 1.38. <కా(వు² + ఐ + ఉండు.

కా(వు³ చూ. కా(చు¹. రూ. కావు. వి. కావడం, వెచ్చ చేయటం.

కా(వడము వి. వెచ్చచేయటం.

కా(పురము చూ. కా(వు². వి. 1. సంసారం. మను. 1.53 ; 2. నివాసం. ద్వి. పరమ. వి. 1 33. ఆము. 6.13.

కా(పురముచేయు రూ.చూ. కా(పురముసేయు. చూ. కా(వు². అ.క్రి. నివాసంచేయు. కాపురముండు చూ. కా(వు². అ.క్రి. నివాసముండు. కా(పురమువారడివుచ్చు స.క్రి. కాపురం చెడగొట్టు. హంస. 1.124. కా(పురములు కూల్చు స.క్రి. కొంపలార్పు. కవిక. 3.201. కా(పురముసేయు (-చేయు). రూ. కా(పురముచేయు. అ.క్రి. నివసించు. కా(పురమెత్తిపోవు అ. క్రి. కాపురం పాడగు. శుక. 2.133. కా(పురించు అ. క్రి. సంసారం చేయు. మల్లభూ. వై. 66.

కా(పురమెత్తిపోవు చూ. కా(పురము.

కా(పురస్థుడు చూ. కా(వు². వి. నివాసంచేసేవాడు.

కా(పురస్థురాలు చూ. కా(పురము. వి. నివాసంచేసేస్త్రీ.

కా(పురించు చూ. కా(పురము.

కా(పైయుండు చూ. కా(వు².

కా(బట్టి అవ్య. కనుక, కావున. కాశీ. 1.76.

<అగు + - అ⁷ (న్) + పట్టి.

కా(బట్టు అ. క్రి. అవసరపడు.

<అగు + - అ⁷ (న్) + పట్టు.

కా(బడు అ. క్రి. అగు. జైమినీభా. 2.61.

<అగు + అ⁷ (న్) + పడు.

కా(బోలు రూ. కా(గ(బోలు, కామాలె². అవ్య. ఊహను తెలుపు తుంది. ఔనేమో. హరి.ఉ. 7.107. విక్ర. 6.68.

<అగు + అ⁷ (న్) + పోలు.

కా(మ్రా రూ. కామరా, కామిరి, కామెర². వి. 1. గది, అర ; 2. ఓడలో మాలీము సరంగులు పడుకునే గది.

హిం. ఉ. కమ్‌రా. గది. పో. కామరా. గది, అర ; స్పా. కామారా. ఓడలోని గది ; ఫ్రె. షాంబ్ర్. గది, భాగం ; దచ్చి. కమెర్ ; ఇటా. కామెర.

<ఉ. కమ్‌రా.

కా(మ్రేడు వి. 1. సహవాసి, కూడ ఉండేవాడు, స్నేహితుడు, 2. కమ్యూనిస్టు.

ఇం. *Comrade*. సహవాసి, కూడావుండేవాడు, స్నేహితుడు.

<ఇం. Comrade (అర్థవిపరి.).

కామ్లాపండు రూ. చూ. కమలాపండు. వి. కిత్తలిపండు.

కాయ వి. 1. చెట్టు, తీగ మొదలైనవి కాచేకాయ, పచ్చికాయ. కు. సం. 4.106 ; 2. కిణం, రాపిడివల్ల శరీరంలో ఏర్పడిన కాయ. భార. విరా. 2.221 ; 3. నేత్రరోగ విశేషం. బసవ. 3.11.16 ; 4. వీణకు అమర్చిన సొరకాయ. మను. 2.27 ; 5. శిశువు, బిడ్డ. వేంక. పంచ. 1.588 ; 6. చెడిపోయిన ధాన్యం ; 7. జూదం మొదలైన ఆటలు ఆడేటప్పుడు ఉప యోగించే సొరె మొ. ; 8. సీసా ; 9. కల్లులొట్టి : 10. పడంబంలో వేలాడే లోహపుముద్ద ; 11. కొయ్య స్తంభపు పీటకు రెండు వైపులా అతికిన గుండ్రటి కొయ్యముక్క ; 12. అర్థభేదంలేకుండా కొన్ని పదాలకు 'కాయ' పరాను బంధంగా చేర్చబడుతుంది. ఉదా. తలకాయ, పిల్లకాయ, చెంపకాయ ; 13. ఒకచిన్న పురుగు ; 14. పొక్కు ; 15. ఓటమి.

క. కాయ్, కాయ, కాయి, కాయు. పచ్చికాయ : తు. కాయి ; త. కాయ్. పచ్చికాయ, జూదంలోని సొరె ; కాయ్‌ప్పు. మచ్చ ; మ. కాయ్. కాయి ; కాయిం. పచ్చి కాయ ; గోం. కైఅ. పండు ; కుఇ. కాఉ. పండు, విత్తనం ; కువి. కైయ. పండు ; పో.చూ. ఒల్లా. కరెక్. పచ్చి మామిడికాయ. మాల్తో. కంజ్‌పై.

మూ.ద్రా. *కాయ్.

కాయకంటి వి. కుబేరుడు. పాపవశానలాయకాచిన కన్నుకలవాడు. కాయకన్ను వి. కాయకాచినకన్ను. కాయ కన్నేటి. వి. కుబేరుడు. వ్యు. కాయకాచిన కన్ను కలవాడు. కాయకసరులు రూ. కాయగసరులు. వి.బ.వ. పచ్చికాయలు, పిందెలు. కాయకాచు రూ.చూ. కాయగాచు అ. క్రి. 1. కడుపు పలించు ; 2. పలించు. కాయకా(డు వి. వేటకాడు. పార్వ. 6.84. కాయకాయు అ.క్రి. 1. కడుపుపలించు ; 2. పలించు. కాయగసరులు(-కసరులు) రూ.చూ. కాయకసరులు. వి.బ.వ. పచ్చికాయలు. కాయగాచు(-కాచు) రూ. కాయకా(చు అ.క్రి. 1. సంతానం కలుగు. వేంక.పంచ. 1.588 ; కకుత్స్థ. 2.64 ; 2. పనిచేయడం మొ. వాటిద్వారా చేతులు మొ. వాటిపై చర్మం గట్టిపడి కాయవలె ఏర్పడు. కాయగూరలు (-కూరలు) వి.బ.వ. కాయలు, కూరలు. కు. సం. 11.43. కాయజవాబు వి. కలసిరాని వార్త. కాయంచు వి. కాయ ఆకారంలో డిజైను నేసిన ఒకరకం అంచు. <కాయ + అంచు. కాయతప్ప వి. కొంచెం పలుకున్న గింజ. కాయతరక వి. కొంచెం పలుకుగల గింజ. కాయతాలు వి. కొంచెం పలుకుగల గింజ. కాయతీయు స. క్రి. కత్తిరించిన గొర్రె బొచ్చులో చిక్కుకొన్న ముళ్ళకాయల్ని తీసివేయు. కాయ దొండ వి. ఒకరకం దొండ (Bryonia grandis, Momordica, monodelpher). కాయధాన్యము వి. కాయనుంచి పుట్టే పెసలు మొదలైన ధాన్యం. ఉత్త.రా. 8.16. శుక. 3.481. కాయపత్తి వి. పత్తిలో ఒకరకం. కాయపురుగు వి. వేరుసెనగ కాయలో దూరి గింజలు తినేపురుగు. కాయ పెండలము వి. ఒక జాతిపెండలం, తీగ పెండలం, రుద్రాక్ష

పెండలం. (Dioscorea crispata). కాయపొట్టు వి. కాయ ధాన్యాల (పెసర, వేరుసెనగ మొ॥ వాటి) పొట్టు. కాయపోయు అ.క్రి. దసళిపురుగు దారంతో తనచుట్టూ గూడు అల్లుకొను. కాయలరాని వి. తప్ప వడ్లపోగు. కాయలు వి.బ.వ. బేసిసంఖ్యలు. కాయసంపెంగిరంగు వి. ఒకరకం ఆకుపచ్చరంగు. కాయలు కాసే సంపెంగ చెట్టు ఆకురంగు. కాయాకసరు వి. పచ్చికాయలు పిందెలు. కాయావండా అవ్య. పని అయిందా లేదా అని అడిగేటప్పుడు ఉపయోగించే పలుకుబడి.

కాయకము వి. 1. జీవనోపాయం, జీవనవ్యాపారం. బసవ. 5.9 ; 2. సేవ, శరీరశ్రమ. పండి.చ. 1.477. పు. 3. వృత్తి, వ్యాపారం. చెన్న బసవ. 3.202.

సం. కాయక-. శరీరసంబంధమైన ; కాయిక. శరీరంచే చేయబడిన.

క. కాయక. శరీరసంబంధమైన, దేహంతో చేయబడిన పని, వ్యాపారం ; త. కాయకమ్. వ్యాపారం, వర్తకం ; మ. కాయికమ్. శారీరకమైన.

<సం. కాయక-. (అర్థవిపరి.).

కాయకాలు వి.బ.వ. 1. బూటకాలు ; 2. కల్పనలు.

పో. చూ. సం. కాయక-. శరీరసంబంధమైన.

కాయన్స్ వి.బ.వ. నాణేలు.

ఇం. *Coins*. నాణేలు.

<ఇం. Coins.

కాయంకూలి చూ. కాయము[2].

కాయపఱచు చూ. కాయము[2].

కాయపుట్టితైలము రూ. చూ. కాజపుత్ తైలము. వి. కాయపు తైలం.

కాయపోస్తు వి. నమూనా, రూపురేఖ.

కాయప్పొడి చూ. కాయము[1].

కాయఫలచెక్క వి. కట్ఫల (Myrica sapida).

కాయబొక్క వి. 1. ధాన్యం నిల్వచేసే మట్టిపాత్ర ; 2 చిన్నబుట్ట.

కాయము[1] వి. దేహారోగ్యానికై బాలింతకిచ్చే శొంఠి, పిప్పలి మొదలైన వాటితో చేసిన ఉండ, గుగ్గరంమందు. శాశ. 3.26.

సం. ఖాద-. తినటం, మింగటం, ఆహారం ; కాయ-. శరీరం ; ప్రా. ఖాఅ. తినబడ్డది, మింగబడ్డది.

త. కాయమ్, కాయ. మదుందు, ఆడవాళ్ళకిచ్చే మందు.

<సం. కాయ-. (అర్థవిపరి.).

కాయప్పొడి వి. బాలింతలకిచ్చే పథ్యంపొడి. కాయముకొట్టు స.క్రి. బాలింతలకు వేడిని కల్పించటానికి శీతవాతాది దోషాలు పోవడానికి పిప్పళ్లు, వాము మొ. సామాన్లు దంచిపొడిచేయు.

కాయము[2] రూ. చూ. ఖాయం. వి. నిశ్చయం ; విశ. శాశ్వతమైన.

కాయంకూలి వి. సంవత్సర మంతా ఒకేరైతుదగ్గర పని చేసేవాడు. కాయపఱచు స.క్రి. నిర్ణయించు, స్థిరపరచు.

కాయలము వి. ఒకరకం చేప.

కాయవానం వి. కుండేటిబల్లకు ఎలకచూరుకూ నాటే వానం.

కాయశుద్ధిచేయు స.క్రి. తన్నివదిలిపెట్టు, శాస్తిచేయు

సం. కాయశుద్ధి-. శరీర శుభ్రత.

<సం. కాయశుద్ధి-. + చేయు.

కాయసిద్ధి వి. నిత్యయౌవనం. శుక. 3.94.

సం. కాయసిద్ధి-. శరీరసిద్ధి.

<సం. కాయసిద్ధి- (అర్థవిపరి.).

కాయాకసరు చూ. కాయ.

కాయావండా చూ. కాయ.

కాయాపుట్టితైలము రూ.చూ. కాజపుత్ తైలము. వి. కాజపుట్టి తైలం.

కాయికపుపని వి. దృఢంకానిపని.

కాయికము వి. రోజువారి వడ్డీ.

సం. కాయిక-. గుంపుకు సంబంధించిన.

<సం. కాయిక- (అర్థవిపరి.).

కాయికములమారి వి. మోసగాడు.

కాయితము రూ.చూ. కాకితము. వి. 1. ఉత్తరం ; 2. పేపరు, కాగితం.

కాయిద రూ.చూ. ఖాయిదా. వి. 1. ఏటేటా భూమి మొదలైన వాటిని వేలంవేసే చట్టం ; 2. కట్టుదిట్టం.

కాయిదమ్ము వి. మాగాణిలో నీళ్లపెట్టి మొదటిసారి దున్నటం.

కాయిదా రూ.చూ. ఖాయిదా. వి. 1. ఏటేటా భూమి మొదలైన వాటిని వేలంవేసే చట్టం ; 2. కట్టుదిట్టం ; 3. ఏటేటా వేలం వేయబడ్డ భూమి.

కాయిల్ వి. 1. చుట్ట ; 2. ముడత.

ఇం. *Coil*. చుట్ట.

<ఇం. Coil.

కాయిలా రూ.చూ. ఖాయిలా. విశ. రోగభూయిష్ఠమైన.

కాయిలాపడు అ.క్రి. అనారోగ్యం పొందు.

కాయు[1] స.క్రి. ప్రసరింపచేయు. భాస్క.రా. బాల. 126; కాశీ. 3.23. అ.క్రి. ఎండ, వెన్నెల మొ॥నవి ప్రసరించు. కాశీ. 1.129.

క. కాయ్, కాయు. వేడెక్కు, కోపపడు ; తు. కాయుని ; త. కాయ్. ప్రకాశించు, కిరణాలు ప్రసరించు ; మ. కాయుక. ప్రకాశించు ; గోం. కాసా రా. వేడెక్కు ; కుఇ. కాగ. కాచుకొను ; కావ్వు. మండింపబడు ; కాస్పు. వేడిచేయు ; కువి. కైయలి. నీళ్ల కాగు ; కైయు. వేడి అయిన ; పర్జి. కాపిప్-, కాపిత్. వేడిచేయు ; కొలా. కాప్ ; కురు. ఖాయ్. ఎండిపోవు, ఆవిరిఅగు, మాల్తో. కాయ్. ఎండిపోవు.

మూ.ద్రా. *కాయ్.

కాయు[2] అ.క్రి. కాయలు, పళ్ళు మొదలైనవి పుట్టు. సిం.ద్వా. 7.12.

క. కాయ్, కాయ, కాయి, కాయు. కాయ ; తు. కాయుని. పండు ; కాయి. కాయ ; త. కాయ్. కాయపుట్టు ; కాయ్ప్పు. చెట్టు మొ॥ వాటినుంచి పుట్టు ; మ. కాయ్పు. పండుపుట్టు ; కాయ్పిక్కుక. పండు తయారయ్యేట్లుచేయు ; కాయుక. పండు; కొడ. కోయ్. పండు; గోం. కైఅ, కాయా. పండు ; కుఇ. కాఞ ; కువి. కైయ. కొలా. కయ్. కెఞక్ ;

నా. కాయ్క్. కురు. ఖంజ్కా, ఖంజ్పా, ఖేనా. పండని, పచ్చని ; మాల్తో. కెన్జె. పండు. కెన్జె. పండు. కెనె. పండని, పచ్చని.

కాయు[3] చూ. కాచు[1]. స.క్రి. రక్షించు, కాపాడు. పరాహ. 1.129.

మూ.ద్రా, *కా-రక్షించు.

కాయువు రూ. కాయ్వు. వి. 1. శృంగారచేష్ట. నిర్వ.రా. 8.72; 2. ఇచ్ఛ, కాంక్ష. ఆం.భా. 1.137 , 3. అనురాగం.

త. కాయక్కమ్. ఎక్కువ ప్రేమవల్ల కల్గిన మూర్ఛ ; తాయ్. ఖాళీ కడుపుతో ఉన్నప్పటివలె బాధపడు.

కాయ్వు రూ.చూ. కాయువు. వి. 1. అనురాగం. కు.సం. 5.45; భార.విరా. 2.310 ; 2. కోరిక, ఇచ్ఛ, మార్క. 5.232 ; 3 శృంగారచేష్ట. భార.ఉద్యో. 2.109.

కార వి. కాసమర్దం, కసింద. ఆం.భా. 2.63.

క. కారె. The Apinuous shurb ; త. కారై. ఒక రకమైన మొక్క ; మ. కార. ఒకరకమైన ముళ్ళచెట్టు.

కారం రూ.చూ. కారము[2]. వి. 1 నూలురంగును పీల్చుకో డానికి తయారుచేసిన మిశ్రం ; 2. చౌడు, సున్నం కలిపిన నీళ్ళు, కారునీళ్ళు ; 3. పురిటి బిడ్డలకు పోసే ఔషధం.

కారకంనూలు వి. చలవచెయ్యని ముడినూలు

కారకసింద రూ.చూ. కారకసివెంద. వి. కసింద.

కారకసివెంద రూ. కారకసింద. వి. కసింద. (Cassia occidentails).

కారగ్గి చూ. కారు[3].

కారంగి వి. వాసాలకు పనికివచ్చే కలపనిచ్చే చెట్టు.

కారచేవ వి. ఒకరకంచేప.

కారంచిప్ప వి. సన్నటి అంచుతో కొంచెం లోతుగా ఉండే మట్టి కంచం.

కారంచుట్లు చూ. కారము[1].

కారంజా రూ. కారంజీ, కారింజా, కార్జీ. వి. కృత్రిమమయిన నీటిబుగ్గ.

కారంజీ రూ.చూ. కారంజా. వి. కృత్రిమమయిన నీటిబుగ్గ.

కారటు[1] రూ. కేరటు. వి. ఒకరకం దుంప.

ఇం. *Carrot*. ఒకరకం దుంప.

<ఇం. Carrot.

కారటుదుంప వి. కారటు.

కారట్టు వి. 1. రత్నం తూనిక ; 2. బంగారు వన్నె.

ఇం. *Carat*. రత్నాల తూనిక.

<ఇం. Carat.

కారడుగు చూ. కారు[1].

కారవక వి. రాజపుత్రుల గురువు.

సం. కారణిక-. గురువు.

<సం. కారణిక-.

కారనుపుతీగె వి. తెలుపులేదా పాటల వర్ణపు పూలు, పెద్ద కాయలు కాసే కత్తి ఆకారంలో ఉండే చిక్కుడుజాతితీగ. (Canavalia ensiformis).

కారంతొట్టి వి. కలంకారీ అద్దకంకోసం పటికగుండ, తుమ్మజిగురు కలిపి తయారు చేసిన రసంపోసే తొట్టి.

కారపాకులు చూ. కారము[1].

కారపుకిళ్ళి చూ. కారము[1].

కారపుచెక్క చూ. కారము[1].

కారపుతెగులు చూ. కారము[1].

కారపునూలు చూ. కారము[2].

కారపుబూంది చూ. కారము[1].

కారపుమన్ను చూ. కారము[1].

కారపుబడుగు చూ. కారము[2].

కారపుబూస చూ. కారము[1].

కారపూస చూ. కారము[1].

కారబ్బూంది చూ. కారము[1].

కారము[1] వి. 1. చౌడు. భార. శాంతి. 3.364 ; 2. కటువు. ఉత్త. శృం నై. 7.180 ; 3. బిడ్డలకు పోసేమందు. ఉ.హ. 5.288 ; 4. గురుగింజకారం. విశే. కటువయిన.

సం. క్షార-. కటువు ; ప్రా. ఖార-. ఉప్పు, ఘాటైనది, కటువు ; అ.మా. ఖార.

క. కార. కారం, ఘాటైనది, కోపం ; తు. కార. కారమైన ; కారుప్పు. త. కారమ్. కారం ; మ. కారమ్. కారమైన, ఉప్పైన ; కోట. కర. వేడిగాఉన్న ; కార్ ప్పు. గాటుదనం.

<ప్రా. ఖార-.

కారంచుట్లు వి.బ.వ. చక్కిలాలు, జంతికలు. వ్యు. కారం కలిపి వరిపిండి మొదలైన వాటితో చేసే గుండ్రటి ఆకారంలో ఉండే భక్ష్య విశేషాలు. కారపాకులు వి.బ.వ. కారం గల తమలపాకులు. కారపుకిళ్ళి రూ. కారాకిళ్ళి. వి. మసాలా వస్తువులు చేర్చిన తాంబూలం. కారపుచెక్క వి. దాల్చినచెక్క, గుడత్వక్కు. కారపుతెగులు వి. మిరప తెగులు. కారపుబూంది రూ. కారబ్బూంది. వి. కారంగా గుండ్రటి ఆకారంగల పిండివంట. కారపుమన్ను వి. చవిటి మన్ను, ఊషరమృత్తిక. కారపుబూస రూ. కారపూస. వి. సెనగపిండితో కారంకలిపి చమురులో వేయించి చేసే భక్ష్య విశేషం. కారపూస రూ.చూ. కారపుబూస. వి. సెనగ పిండితో కారం కలిపి చమురులో వేయించి చేసే భక్ష్య విశేషం. కారబ్బూంది రూ.చూ. కారపుబూంది. వి. కారంగా ఉండే గుండ్రటి ఆకారంలో ఉండే పిండివంట. కారముచల్లు స.క్రి. మోనగించు, కికురించు. కారముమారు అ.క్రి. కోపించు. కారమెత్తు అ.క్రి. 1. మిర్చి కారంతగులు ; 2. తాటిదోనెతో నీళ్లతోడు. <కారము[1] + ఎత్తు.

కారము[2] రూ. కారం. వి. నూలును తడిపే ఒకానొక ద్రవ్య విశేషం.

కారపునూలు వి. అద్దకంపనిలో 'కారం' వేసి పిసికిన నూలు. కారపుబడుగు(-పడుగు) వి. గంజిపట్టిన నూలు పడుగు. హంస. 2.11.

-కారము[3] ప్రత్య. ఒకానొక తద్ధిత ప్రత్యయం.

పో.చూ.సం. కార-. చేసేది, పనిచేసేది, పని.

క. కార, కాఱ, గార. చేసేదాన్ని తెలిపే ప్రత్యయం ; తు. కారె-. ; త. కారమ్. ఒక ప్రత్యయం, అనుకరణ శబ్దాలకు చేర్చే ప్రత్యయం

కారమెత్తు చూ. కారము[1].

కారంపాల వి. రమారమి 7 సెం.మీ. పొడవు, 4 సెం.మీ. వెడల్పుగల అండాకారపు ఆకులు కలిగి ఆకుపచ్చతోకూడిన తెల్లని పూలుపూసే ఒకమొక్క (Ichnocarpers blustescens).

కారయిల్లు వి. కారాగృహం, చెరసాల.
నం. కారా. చెరసాల.
<నం. కారా + ఇల్లు.

కారల్లము చూ. కారు[4].

కారల్లి వి. వడ్రంగానికి ఉపయోగపడే ఎర్రనిమాను కలిగిన ఒక చెట్టు. (Carallia integenima).

కారవెట్టు స.క్రి. చెరపెట్టు, నిర్బంధించు, పట్టుకొను. భాగ. 8.696.
నం. కారా. చెరసాల.
<నం. కారా + పెట్టు.

కారసము రూ. కారిసము. వి. బాధ. కు.సం. 2.78.
నం. కార్శ్య-. తగ్గుదల, కృశత్వం.
<నం. కార్శ్య-

కారవా[1] రూ.చూ. కార్వా[1]. వి. వృక్షవిశేషం.

కారవా[2] రూ.చూ. కార్వా[2]. వి. ఒకవిధమయిన నర్తనం.

కారవిచేప వి. ఒకరకం చేప.

కారాకిళ్ళి రూ.చూ. కారపుకిళ్ళి. వి. మసాల వస్తువులు చేరిన తాంబూలం.

కారాకు చూ. కారు[1].

కారాకుమేపిచంపు చూ. కారాకు.

కారాకులుడుల్లినట్లు చూ. కారు[1].

కారాకూరపడు చూ. కారకూరము.

కారాకూరము వి. నిర్బంధం, క్షోభ. కాళ. 3.82 ; విణ. కలతపొందిన. ఉ.రా. 1.126.
త. కారాకిరకమ్. కారాగృహం.
కారాకూరపడు అ. క్రి. అల్లరిపడు, క్షోభపడు. ఉ. రా. 1.176. కారాకూరముచేయు స. క్రి. తత్తరపెట్టు, బలాత్కరించు.

కారాట చూ. కారాడు. వి. కమ్ముకోవడం, విస్తరించటం.

కారాడించు చూ. కారాడు.

కారాడు స. క్రి. తోలు, నడుపు. దశా. 2.388.
కారాడించు స. క్రి. తిప్పు, తిరిగేటట్లుచేయు.

కారామణి వి. అలంచంద గింజ, బొబ్బరగింజ.
కారామణులు రూ. కారామళ్ళు, కారాముళ్ళు. వి.బ.వ. నల్లబొబ్బర్లు. కారామళ్ళు రూ. చూ. కారామణులు. వి.బ.వ. తెల్లఅలచందలు. కారాముళ్ళు రూ. చూ. కారామణులు. వి.బ.వ. అలచందలు.

కారామణులు చూ. కారామణి.

కారామళ్ళు చూ. కారామణి.

కారాముళ్ళు చూ. కారామణి.

కారాలు వి.బ.వ. మురుకులనే భక్ష్యవిశేషం.

కారాలుతీర్చు చూ. కారము[2]. స.క్రి. రంగు అద్దేముందు నూలు కారంలో వేసి పిసుకు.

కారాలుమిరియాలునూరు స.క్రి. 1. కసురు ; 2. తిట్టు, 3. కోపించు, 4. ద్వేషించు.

కారావు చూ. కారు[3].

-కారి ప్రత్య. ఒకానొక తద్ధిత ప్రత్యయం. ఉదా. మాటకారి.
క. కొరి. కాఱుస్త్రీ రూపం; ఆటుగాఱి. ఆటలాడే స్త్రీ; కారి. చేసేవ్యక్తి ; మ. కారన్. చేసేవ్యక్తి.
నం. కార-. చేసే, పనిచేసే, పనిచేసేవాడు ; కారిన్. కళాకారుడు, కార్యం, పని ; ప్రా. కార-. పని, చేసేవ్యక్తి ; పా. కారిన్. చేసే.

కారికం వి. చలవ చెయ్యని ముడినూలు.

కారికము విణ. 1. అనాహతం ; 2. చలవచేయని ; 3. కొత్త. వి. వస్త్రం.
త. కారిక్కమ్. వస్త్రం ; కారిక్కన్.

కారికానీచీర వి. రెండు కొలుకులు ఒకరంగు, రెండుకొలుకులు మరో రంగుపెట్టి నేసిన గళ్ళచీర.

కారిగొర్రె వి. నలుపు తెలుపు చారలుగల గొర్రె.

కారింగువ చూ. కారు[2].

కారిజము రూ. కార్జము. వి. కాలేయం, కార్జం, కడుపులో కుడి పక్కన ఉండే మాంసఖండ విశేషం. రుక్మా. 3.226 ; మను. 4.60.
సం. కాలేయ -, కాలేయక-. కార్జం, యకృత్తు ; ప్రా. కాలిజ్జ -, అ. మా. కాలిజ్జ - .
క. కాళజ -, కాళిజ -, కాళీజ -, కాళిజె - ; తు. కలిజస్తనం.
<ప్రా. కాలిజ్జ - .

కారించు రూ. కాఱించు. స.క్రి. 1. బాధించు, పీడించు. భార. ఆది. 5.166. భార.ఉద్యో. 1.314; 2. చంపు. రామా. 2.30 ; 3. పరాభవించు. రామా. 5.141.

కారింజా రూ. చూ. కారంజా. వి. కృత్రిమమైన నీటిబుగ్గ.

కారిటిక చూ. కారు[4].

కారినేల వి. తడిసేటప్పుడు ఊబిగాను, ఎండినప్పుడు గట్టిబడి తెల్లగాను ఉండేనేల.

కారియ[1] రూ. చూ. కాఱియ[1]. వి. 1. బాధ ; 2. కష్టం.
కారియపడు రూ. చూ. కాఱియపడు. అ. క్రి. 1. బాధపడు ; 2. కష్టపడు. కారియపెట్టు రూ. చూ. కాఱియపెట్టు. స. క్రి. 1. ఇడుములు పెట్టు ; 2. బాధపెట్టు.

కారియ[2] రూ. చూ. కాఱియ[2]. వి. నలుపు.

కారియము వి. 1. కార్యం, పని ; 2. విధి.
సం. కార్య-. పని ; ప్రా. కారియ-. పని, విధి, శౌ. కారిఅ-.
క. కారియ, కారె. పని ; తు. కార్య ; త. మ. కారియం ; బ్రా. కారెం.
<ప్రా. కారియ-.

కారిసము రూ. చూ. కారసము. వి. 1. బాధ. శ్రీరం. మా. 4.777 ; 2. నీరసం.

కారు[1] రూ. కాఱు[6]. వి. 1. వర్షాకాలం. కు. సం. 6.101. భాస్క.రా. కిష్కిం. 384 ; 2. కాలం, సమయం. భీమ. 3.65; 3. జ్యేష్ఠాదిమాస చతుష్టయం. వసు. 1.110 ; 4. ఎండా

కాలంలో చల్లేవరి ధాన్యం ; 5. ఏడు, సంవత్సరం ; 6. వయసు ; 7. సమూహం ; 8. రెండోసారి పెట్టే పైరు ; 9. ఆరుమాసాలు ; 10. అదును ; విశ. 1. జీర్ణమైన ; 2. పండిన.

క. కార్, కారి, కాఱ. మేఘగమనం. వర్షాకాలం, జూన్ మధ్యనుండి అక్టోబరు మొదటివరకు ఉన్నకాలం ; త. కార్. వర్షాకాలం, పూలు పూచే కాలం ; మ. కార్, కాఱు, మేఘం. కార్ కాలమ్-. వర్షాకాలం.

కారదుగు వి. రెండవపంట. <కారు¹ + అదుగు. కారాకు వి. జీర్ణపర్ణం, పండుటాకు. భార.భీష్మ. 1.204. కారాకు మేపిచంపు స. క్రి. నానాబాధలూ పెట్టి చంపు. ఆము. 3.32. కారాకులుదుల్లినట్లు అవ్య. గబగబా, శీఘ్రంగా. భార. భీష్మ. 1.104. కారుకాలము వి. పంటకాలం. కారు జల్లు స. క్రి. రెండవమారు పైరుజల్లు. కారుజొన్న వి. ఎండాకాలంలో చల్లేజొన్న. కారుపంట వి. వర్షాలమీద ఆధారపడ్డ పంట. కారుపున్నమ వి. 1. జ్యేష్ఠపౌర్ణమి ; 2. వైశాఖ పౌర్ణమినాడు చేసే ఎద్దులపూజ. కారుమబ్బు వి. నల్ల మేఘం, వానమొయిలు, వర్షాకాలమేఘం. కారుమెరుపు వి. వసంతకాలంలో మెరుపు. కారుమెఱుఁగు రూ. కార్మెఱుఁగు. వి. వర్షాకాలంలో మెరుపు. యయా. 4.91. ఉ.రా. 4.189. కారుమొగులు రూ. కార్మొగులు, కాఱుమొగులు. వి. వర్షాకాల మేఘం. ఉ.రా. 2.61. త. కార్ ముకిల్. నీటితో ఉన్న నల్లని మేఘం. కారువడ్లు వి బ.వ. ఎండాకాలంలో చల్లేవరిగింజలు. కారువరి వి. ఎండాకాలంలో చల్లేవరి. కారుమన వి. సంక్రాంతి వెళ్ళిన తర్వాత వచ్చినవాన. కార్మెఱుఁగు రూ. చూ. కారుమెఱుఁగు వి. వర్షాకాలంలో మెరుపు. ఉ.రా. 4.189. కార్మొగులు రూ. చూ. కారు మొగులు. వి. వర్షాకాల మేఘం. వసు. 2.11.

కారు² రూ. కాఱు². వి. 1. ఉప్పదనం, ఉప్పు ; 2. ఒగరు ; 3. సున్నం, పొగాకు మొ. వాటిఘాటు; విశ. 1. ఉప్పని ; 2. ఒగరైన ; 3. సాంద్రమైన, పొగరయిన, ఘాటైన ; 4. ఎక్కువయిన.

క. కార. కారం, తీక్ష్ణత, క్షారం ; కొడ. కర. కారమైన ; తు. కారుప్పు. బలమైన లేక నల్లని ఉప్పు ; త. కార్ (-ప్పు-త్త). కారంగాఉండు, తీక్షంగాఉండు, ఉప్పుగా ఉండు ; కార్ ప్పు. ఉప్పన, కారం. కరి (-ప్పు-త్త-) రుచికి ఉప్పగాఉండు ; కరిప్పు. కారం, తీక్ష్ణత, భయం ; కరిల్. కారం, తీక్ష్ణత, భయం ; కరకర (-ప్పు-త్త-). ఆగ్రహంచెందు, రోషం ; కరకరప్పు. గొంతులో నొప్పి పుట్టు, గొంతువాసిన, గొంతుకమ్మిన ; కరకరణల్. గొంతులో నొప్పి పుట్టు, గొంతువాసిన, గొంతుకమ్మిన ; కారమ్. కారం, ఉప్పులో రకాలు ; కరుకరుక్కు. తొందర పెట్టు, బాధించు, విపరీతమైన కోపం, రోషం ; తొ. కొరమ్. పదునుచేయు. కలి. చక్కిలిగింతపెట్టు.

పో.చూ. సం. క్షార-ఉప్పు.

కారింగువ వి. 1. ఎర్రబిక్కి, చెట్టు, మెరిసే ఆకులు, మందుల్లో ఉపయోగపడే ఒక రకంద్రవం కలిగిన ఒక చెట్టు ; 2. గాటైన వాసనగల ఇంగువ. <కారు² + ఇంగువ (Gardenia lucida). కారుకమ్మగావుండు (-ఉండు) స.క్రి. కరకరమనేటట్లు-కమ్మగాఉండు. కాశి. 3.66. కారుకొమ్ముమెకము వి. దుప్పి. కారుక్రమ్ము² అ.క్రి. దట్టంగా వ్యాపించు. పాండు. 3.158. కారునలుపు వి. ముతక నలుపు వన్నె. కారునీళ్లు చూ. కారం. వి.బ.వ. 1. చౌడు, సున్నం కలిపిన నీళ్లు, రంగు అద్దే ముందు దీంట్లో నూలు ఉడికేసి ఉడకబెడకారు ; 2. ఉప్పునీళ్లు. కారునేల వి. తడిసినప్పుడు ఊబిలాగా ఎండినప్పుడు గట్టిగా ఉండే తెల్లటి ఉప్పునేల. కారుప్పు వి. కఠినమైన ఉప్పు. <కారు² + ఉప్పు. కారుబ్బు వి. జంతువుల కడుపుబ్బు వ్యాధి. కారుమన్ను వి. ఎర్ర మట్టి, చవుడు కలిసిన ఉప్పునేల. కారుసముద్రము వి. ఉప్పు సముద్రం.

కారు³ రూ. కాఱు⁷. వి. కాడు. అడవి. భార. విరా. 1.88 ; విశ. 1. దున్నని (పొలం) భార.సౌప్తి. 1.31 ; 2. సాంద్రమైన దట్టమైన, అధికమైన.

పో.చూ. త. కాన్. అడవి ; కాల్. అడవి ; పో.చూ. మాల్తో. క్వారు. అడవి.

కారగ్గి వి. కార్చిచ్చు, దవానలం, భార. ఆశ్రమ. 2.163. <కారు³ + అగ్గి. కారావు వి. అడవి ఆవు ; త. కార్.-ఆ. నల్లనినాలుక, చను మొనలు కలిగిన ఆవు. <కారు³ + ఆవు. కారుకంద రూ. కాఱుకంద. వి. అడవి కంద, వనకుండలి. కారుకంది వి. 1. వనతువరి, అడవి కంది. ఆం. భా. 2.64. (Rhynchosia viscosa) ; 2. ఎర్రనేలల్లో ఎక్కువగా మొలిచే కలుపు మొక్క. ఆం. భా. 2.64 ; కారుకుక్క వి. 1. తోడేలు ; 2. అడవికుక్క. కారుకొను¹ రూ. కార్కొను¹, కాఱుకొను. అ.క్రి. నందడి చేయు. కారుకొట్టి రూ. కార్కొట్టి. వి. 1. అడవి ఉలవ ; 2. కలిగొట్టు. కారుకొల్లి రూ. కార్కొల్లి వి. అడవి ఉలవ. ఆం. భా. 2.58. (Dolichos uniflorus). త. కార్-క్-కొళ్. అడవి ఉలవ. కారుకోడి రూ. కార్కోడి, కాఱుకోడి. వి. 1. అడవికోడి. పి. శకు. 1.98 ; త. కార్-క్-కోళ్. నల్ల కోడి. కారుకోడె వి. కోడెదూడ, గిత్త. కారుగచ్చ వి. అడవి గచ్చ, బావంచాలు. ఆం. భా. 2.55. కారుగుగ్గిలము వి. వెల్లదబ్బ చెట్టు (Gelomicemlan ceolatum). కారు గుమ్మడి రూ. కారుగుమ్ముడు. వి. ముళ్ళుకలిగిన చెట్టు (Gielina asiatica.) కారుగుమ్ముడు రూ.చూ. కారుగుమ్మడి. వి. ముళ్ళున్న ఒక చెట్టు. కారుగురివెంద వి. స్థాలిపర్ణి. కారు గెనసు వి. అడవిగెనసు. కారుగొఱ్ఱె వి. అడవిగొర్రె. కారు గోఁగు వి. పొట్టిగాఉండే కాండం, సిమెంటురంగుతో కూడిన ఆకుపచ్చరంగు ఆకులుకలిగి చిన్నపూలు, పళ్ళుకాసే ఒక చెట్టు, దీని పుల్లలు పళ్ళుతోము కోడానికి ప్రశస్తం. యయా. 4.18 (Salvadora persica). కారుచమ్మ వి. కారనప తీగె. వి. తెలుపు లేక పాటల వర్ణపు పూలుకత్తి ఆకారంలో ఉండే కాయలు కాసే చిక్కుడు జాతి తీగ (Canavalia cusiformis) కారుచిక్కుడు¹. వి. కారుకంది, కంది జాతికి చెందిన ఒకమొక్క. (Rhynchosiaviscosa). కారుచిచ్చు రూ. కార్చిచ్చు, కాఱుచిచ్చు. వి. 1. దవానలం, అడవిలో చెట్లు ఒకదానికొకటి రాచుకొనటం

వల్ల పుట్టిన నిప్పు. ఉ. హరి. 1.22; **2.** ఒకజాతి పందెంకోడి ; త. కాట్టు (-ట్-టీ). అడవిలో పుట్టే పెద్ద మంట ; మ. కాట్టు (-ట్-టీ). అడవిలో పుట్టే పెద్ద మంట. **కారుచెఱకు** వి. అడవిచెరకు, వెఱ్ఱిచెరకు. **కారుజనుము** వి. గిలక, శణపుష్పి. **కారుటేకు** వి. వన్య వృక్ష విశేషం. **కారుటెలుగు** వి. పెద్దబొబ్బ. **కారుతుంగ** వి. అడవితుంగ. **కారుతుమ్మ** వి. కారనప తీగె. వి. తెలుపు లేక పాటల వర్ణపు పూలు. కత్తి ఆకారంలో ఉండే కాయలు కాసేచిక్కుడు జాతి తీగ (Canavaliaensiformis). **కారుతొగరి** వి. తొగరి తీగ, తుపరిక. **కారుతొలసి** వి. అడవితులసి, విషఘ్ని. నిద్రాలువు. **కారుదున్న** రూ. కాఱుదున్న. వి. అడవిదున్న. వనమహిషం. ఆం. భా. 2.83. త. కార్-అ. దున్న పోతు. **కారునిమ్మ** రూ. కాఱునిమ్మ. వి. ఎఱ్ఱమునుకుడు చెట్టు, ముళ్ళు కలిగిన పసుపురంగు కాండంగల ఒక చెట్టు, అడవినిమ్మ (Atlantiamonophylla). **కారునీలి** వి. రమారమి మూడడుగుల ఎత్తు పెరిగి ఎరుపుతో కూడిన పసుపురంగు పూలుపూసే ఒకచెట్టు (Indigofera argentea). **కారునువ్వు** రూ.చూ. కారునూవు. వి. నల్లనువ్వు, అడవినూవు. **కారునూవు** రూ. కారునువ్వు, కాఱునువ్వు, కాఱునూవు. వి. అడవినూవు, నల్లనువ్వు. **కారునెల్లి** రూ. కాఱునెల్లి. వి. అడవినెల్లి, వనాగ్నిమంథం. **కారుపత్తి** రూ. చూ. కారుప్రత్తి. వి. అడవిపత్తి, వన కార్పాసి. **కారుపంది** రూ. కాఱుపంది. వి. అడవిపంది, వనకరి. **కారుపనసము** రూ.చూ. కార్పనసము. వి. అడవి పనస. **కారుపసుపు** రూ. కాఱుపసుపు. వి. కారల్లం, పసుపు జాతికి చెందిన ఒకమొక్క, కూరపసుపు మొక్క (Zingiber cassumena). **కారుపిప్పలి** రూ. కాఱు పిప్పలి. వి. అడవిపిప్పలి. **కారుపిల్లి** వి. అడవిపిల్లి, బావురు పిల్లి. **కారుపుంజు** రూ. కాఱుపుంజు. వి. అడవిపుంజు, పాత కోడి. **కారుపెండలము** వి. కర్రపెండలం (Dioscorea anguina). **కారుపెసర** రూ. కాఱుపెసర. వి. అడవిపెసర ముద్దపర్ణి. ఆం. భా. 2.235. త. కాట్టు-ప్-పయఱు. **కారుపొగాకు** వి. ఒకరకం పొగాకు (Blumeaaurita). **కారుపోఁక** రూ. కాఱుపోఁక. వి. అడవిపోక, శైల పూగం. **కారుపోతు** రూ. కార్పోతు, కాఱుపోతు. వి. అడవిదున్న, ఎనుపోతు. నవనాథ. 1·47 ప. 6 పం. **కారుప్రత్తి** రూ. కారుపత్తి, కాఱుప్రత్తి. వి. పచ్చని పూలుపూసే ఒకమొక్క (Hibiscus vitifolius). **కారుబచ్చలి** రూ. కాఱుబచ్చలి. వి. అడవిబచ్చలి. వనకలంబి. **కారుబీఱ** రూ. కార్బీఱ, కాఱుబీఱ. వి. అడవిబీర, పెద్దబీర. **కారుబుడమ** రూ. కాఱుబుడమ. వి. అడవిబుడమ, తీవ్ర గంధం. **కారుబెండ** వి. అడవిబెండ (Hibiscus species). **కారుబొప్పాయి** వి. కొండ తామర చెట్టు, సింధూరపు రంగు పూలుపూసే ఒక చెట్టు (Streculia colorata). **కారుబోగివిత్తులు** వి.బ.వ. కారుబోగి చెట్టుయొక్క బీజాలు. **కారుమల్లియ** రూ. కారుమల్లె, కాఱుమల్లె. వి. అడవిమల్లె, వనచంద్రిక. **కారుమల్లె** రూ.చూ. కారుమల్లియ. వి. అడవి మల్లె. **కారుమామిడి** రూ. కాఱుమామిడి. వి. పెద్దమామిడి, ప్రియాలం. **కారుమినుము** రూ. కాఱుమినుము. వి. అడవి మినుము. ఆం. భా. 2.68. **కారుమునగ** రూ. కారుమున్గ, కారుములగ, కాఱుమునగ. వి. అడవిమునగ. ఆం. భా. 2.44 (Molinga concaengis). త. కాట్టుమురుంగై. అడవిమునగ. **కారుమున్గ** రూ.చూ. కారుమునగ. వి. అడవి మునగ. **కారుములగ** రూ.చూ. కారుమునగ. వి. కొండ మునగ, మునగజాతికి చెందిన ఒకరకం చెట్టు (Moreinga Concanensis). **కారుముల్లంగి** రూ. కాఱుముల్లంగి. **కారుమేఁక** రూ. కాఱుమేఁక. వి. అడవిమేక. **కారుమొసలి** రూ. కాఱుమొసలి. వి. ఒకరకం మొసలి, కుంభీరం. **కారులిమ్మ** వి. ఎఱ్ఱమునుకుడు చెట్టు, ముళ్ళుగల పసుపు పచ్చని కఱ్ఱ కలిగిన ఒక చెట్టు (Atlantiamonophylla). **కారుల్లి** వి. ఒకజాతి ఉల్లిగడ్డ. **కారువావిలి** వి. మరుత్పుత్రి, ఒకానొక చెట్టు. **కారునంపెఁగలు** రూ. కాఱునంపెఁగలు. వి.బ.వ. ధాన్యభేదం. ప్రబంధ. 112. **కారుసీకాయ** వి. ముళ్ళుండే ఒకరకం చెట్టు, దీనికాయలు సబ్బులాగ నురుగునిస్తాయి (Acacia pennata). **కారూటి** వి. అడవిలోపెరిగే ఒక పెద్దచెట్టు. **కారూరు** వి. అటవీ గ్రామం. హరి.పూ. 5.142. <కారు[3]+ఊరు. **కారెనుపోతు** రూ. కాఱెనుఁబోతు. వి. వనమహిషం. ఆం. భా. 2.83. <కారు[3]+ఎనుబోతు. **కారెనుము** వి. వనమహిషం, అడవిదున్న. మను. 4.60. <కారు[3]+ఎనుము. త. కాట్ట్-ఎరుమై. అడవిదున్న. **కారేలిక** వి. ఏలాపర్ణి. <కారు[3]+ఏలిక. త. కాట్ట్-ఏయ్. ఏలకులు. **కార్కొను[1]** రూ.చూ. కారుకొను[1]. అ.క్రి. సందడి చేయు. **కార్కొట్టి** రూ.చూ. కారుకొట్టి. వి. **1·** అడవిఉలవ ; **2.** కవిగొట్టు. **కార్కొల్లి** రూ.చూ. కారుకొల్లి. వి. అడవి ఉలవ. **కార్కోడి** రూ.చూ. కారుకోడి. వి. అడవికోడి. శివరా. 4.46. త. కాట్టు-క్-కోళి. అడవికోడి. **కార్చిచ్చు** రూ. కారుచిచ్చు. వి. దవానలం. భార. భీష్మ. 3.278. **కార్పనసము** రూ. కారుపనసము. వి. అడవిపనస. చంద్రాంగ. 2.46. **కార్పోతు** రూ.చూ. కారుపోతు. వి. అడవిదున్న. **కార్బీఱ** రూ.చూ. కాఱుబీఱ. వి. అడవిబీర.

కారు[4] విశ. నల్లని. చెన్నబసవ 4.264. వి. **1.** నలుపు ; **2.** తాంబూలం వేసికొనటంవల్ల పట్టే గార ; **3.** నల్ల రేగడి నేలలో ఇరవై అడుగుల ఎత్తు ఎదిగే ఒక రకం కంచి మొక్క ; **4.** తెలుపులో నలుపు చార, ఎరుపునలుపు కలిపిన రంగు.

క. *కార్, కారు, కారి, కార.* నలుపు ; *కరియ.* నలుపు ; *కర్తలె, కర్తులె, కత్తల, కత్తల్, కత్తలిసు.* చీకటి ; కొడ. *కరి.* నలుపు ; తు. *కాఁఱు. కారి,* నలుపు ; *కరియ.* నలుపు ; *కర్దు.* నలుపు ; *కత్తలె.* చీకటి ; *కత్తలియుని.* నల్లబడు ; త. *కార్.* నలుపు, చీకటి ; *కరు.* గాఢమైన రంగు ; *కాఱు.* నలుపు ; *కఱు.* నలుపెక్కటం ; *కరుక్కల్.* చీకటి ; *కరుక్కు.* వేడి చేయటం వల్ల వచ్చే నలుపు ; *కరుకు.* సూర్యరశ్మి వల్లగాని వేడిచేయటం వల్ల గాని నల్ల పడటం ; *కరుమై.* నలుపు ; *కరి.* నల్ల పడటం ; *కరికుల్.* చీకటి ; *కారి.* నలుపు ; మ. *కార్, కాఱు.* చీకటి, నలుపు, కరకైన ; *కరి. కరు,* నలుపు ; *కరిమ,*

కరుము. నలుపు ; కరిప్పు, కరింపు. గాఢమైన రంగు : కణ్ణల్. చీకటి ; కోట. కార్. నలుపు ; కతల్, కతల్ల. నలుపు ; కర్. నలుపు ; తొ. క, కక్స్, క్క్స్. నలుపు ; కసల్, కతల్ ; గోం. కఱియల్, కారియల్, కార్మ్కల్. నలుపు ; కువి. కరియ, కాదిఅ. నలుపు ; కొలా. కారి. నలుపు ; కారి, కార్. నలుపు.

<మూ. ద్రా. కార్.

కార్లమా వి. కారుపసుపు. వి. పసుపుజాతికి చెందిన ఒక మొక్క (Zingiber cassumernoar). కారిటిక వి. ముదరకాలిన ఇటిక. కారుకొను[2] రూ. కార్కొను[1]. అ. క్రి. నలుపెక్కు. కాశీ. 4.4. కారుక్రమ్ము[1] అ. క్రి. కార్కొను, నల్లనగు. జాహ్నవీ. 1.131. కారుచిక్కుడు[2] వి. ఎర్ర చిక్కుడు తీగ, కోటారిబి (Ceylista Scariosa). కారు పాయాలు వి.బ.వ. కృత్రిమోపాయాలు. కారుబెద్ద వి. ముదర కాలిన ఇటిక. కారుమైల వి. తెలుపులో నలుపుచార. కార్కొను[2] రూ. చూ. కారుకొను[2]. అ. క్రి. నలుపెక్కు.

కారు[5] రూ. కాఱు[4]. వి. పొగరు; విశ. 1. వదరేస్వభావం కల ; 2. పొగరైన ; 3. పరుషమయిన.

కారుకూత వి. 1. వయసుకు వచ్చిన కోడిపుంజు వేసే అర కొరల కూత ; 2. నీచపుమాట, పొగరుకూత ; 3. నోటికి వచ్చినకూత ; 4. దబ్బరలు. కారుకూతలు వి.బ.వ. ఎద కోడి పుంజుకూసే కూతలు, వదరులు, దబ్బరలు. కారు కూతలుకూయు స. క్రి. తిట్టు. కారువట్టు అ. క్రి. మత్తెక్కు, పొగరెక్కు. కారులు వి.బ.వ. పరుషవాక్కులు. కారొడ్డెము. వి. అధిక్షేపం, హేళన.

కారు[6] రూ. కాఱు[5]. వి స్రావణం, పటకారు.

క. కారు. స్రావణం, పటకారు.

కారు[7] చూ. కర్రు. వి. 1. గొర్రుచెక్కలకు బిగించిన ఇనప ముక్క దున్నేటప్పుడు నేలలో బిగించే భాగం ; 2 పండ్ల మాను, కాల్లపొలికి మొదలగు వాటి దిండుకు వేసిన కొయ్య పన్ను ; 3. నాగటిఅకుకు అమర్చే పొడుగాటి ఇనప ముక్క ; 4 చివర వెడల్పుగా ఉన్న గడ్డపార.

కారు[8] వి. యంత్రసహాయంతో నడిచే శకట విశేషం, మోటారు.

ఇం. *Car*.

<ఇం. Car.

కారు[9] వి. పని, వృత్తి, కూలి, వ్యాపారం.

సం. కార్య -. పని.

<సం. కార్య -.

కారుకూనలు వి. గుమస్తా, పన్నులు మొ. సుంకాలు వసూలు చేసేవాడు.

కారుకొను[3] రూ. కార్కొను[3]. అ.క్రి. 1. వ్యాపించు, కమ్ము, అతిశయించు, మించు. శృం. నై. 7.141 ; 2. వేరునాటు కొను ; 3. మాగాణిలో కాని తోటలో కాని నాటిననారు వేరుపట్టి బతుకు ; 4. ఒగరెక్కు.

కారుఖానా రూ. చూ. కార్ఖానా. వి. పనిచేసేస్థలం.

కారుగడ్డ వి. చెరువులోపలి వైపు మిట్టగా ఉన్నభాగం.

కారుచు రూ. చూ. కార్చు[1]. స. క్రి. నాటించు.

కారుణ్యముసేయు (-చేయు) స. క్రి. ఇచ్చు. మార్క. 3.8.

సం. కారుణ్య -. దయ.

<సం. కారుణ్య -. + చేయు.

కారుదారు వి. వ్యవసాయం.

కారుదిండు వి. రాతిగనిలోని ఇరవైనాలుగో పొర.

కారుదిండుదల్మ వి. రాతిగనిలోని నాలుగోపొర.

కారుపెండలము పో. చూ. కర్రపెండలము. వి. ఒకరకం పెండలం దుంప (Dioscorea angenina).

కారుబారి రూ. చూ. కార్బారి. వి. కార్యకర్త, తీర్పరి.

కారుబారు రూ. కార్బారు, కారుబారు. వి. 1. పెత్తనం, అధి కారం చెలాయించడం. రాధికా. 36 ; 2. వ్యవసాయం, పని.

హిం. కార్ బార్. వ్యాపారం ; మరా. కార్ బార్. ప్రయత్నం ; ఉ. కార్ బార్. వ్యవసాయం ; పార కార్ బార్. వర్తకం, పని.

<ఉ. కార్ బార్.

కారుబారులుచేయు అ.క్రి. 1. పెత్తనం చేయు. రాధికా. 1.49 ; 2. ద్రోహం చేయు.

కారుమంచిచీర వి. ఒకరకం కృత్రిమపు పట్టుతోనేసిన చీర.

కారురాయి రూ. కార్రాయి, కాలురాయి[1]. వి. 1. కట్టుడురాయి, శిలావిశేషం, ఉత్తర కోస్తాలో గృహనిర్మాణానికి వాడబడే గోధుమరంగు కలిసిన బూడిదరంగురాయి ; 2. ఇసకరాయి, సాంకేతికంగా గ్రిట్ (Grit) అని పిలవబడుతుంది.

కారువా[1] రూ.చూ. కార్వా[1]. వి. ఒకతరహా ముతక ఎర్ర చెట్టు.

కారువా[2] రూ. చూ. కార్వా[2]. వి. ఒకవిధమైన నర్తనం.

కారువాచేప వి. కరవ, ఒకరకం చేప.

కారువాయి వి. వ్యవహారం జరపటం, తక్కాలానికి బందో బస్తు చేయటం.

కారువాయిధర వి. పంటలు పండినప్పుడుండే ధర, పంటబాగం.

కారుసు పో. చూ. కారు[2]. వి. పూటు.

కారూటి చూ. కారు[3].

కారూరు చూ. కారు[3].

కారె వి. 1. ఒకవిధమైన గడ్డి, క్షారతృణం. ఆం. భా. 2.76 ; 2. ఇసకనేలల్లోనూ, చవిటి నేలల్లోనూ బాగా పెరిగే కలుపు మొక్క.

పో. చూ. క. కారె ; పో. చూ. త. కారై.

సం. క్షార-. ఉప్పు.

కారె గడ్డి వి. ఇసకనేలల్లోనూ, చవిటినేలల్లోనూ బాగ పెరిగే కలుపుమొక్క.

కారెకంది వి. గింజ కొంచెం నల్లగాఉండే ఒకజాతి కంది నల్లకంది.

కారెమపోతు చూ. కారు[3].

కారెమము చూ. కారు[3].

కారెబొతులు వి.బ.వ. ఒకదినుసువడ్లు.

కారెము వి. సీరుతోడటానికి ఉపయోగించే సాధనం, చేద. ద్వి పరమ. వి. 4.265.

త. కారాం(ర్పి). సీరుతోడటానికి ఉపయోగించే సాధనం

కార్-. అయ్‌పి. నీరుతోడటానికి ఉపయోగించే సాధనం.

కారెమెత్తు స.క్రి. నీళ్ళుతాటిదోనెతో తోడు. విప్ర. 3.84.

కారెమెత్తు చూ. కారెము.

కారెలు వి.బ.వ. బలిసిన పశువులకు ముఖ్యంగా ఎద్దులకు (ముందు, వెనక) ఎదబొబ్బలమీద ఏర్పడే నలుపు మచ్చలు.

కారేఁగు వి. అడవిరేగు. ఉద్భటా. 2 138.

<కాన[1]+రేఁగు.

కారేలకి చూ. కారు[3].

కారొడ్డము చూ. కారు[5].

కార్కొను[1] చూ. కారు[3].

కార్కొను[2] చూ. కారు[4].

కార్కొను[3] రూ.చూ. కారుకొను[3]. అ.క్రి. 1. వ్యాపించు, కమ్ము, అతిశయించు, మించు ; 2. వేరునాటుకొను ; 3. మాగాణిలో కాని తోటలోకాని నాటిననారు వేరుబట్టి బతుకు ; 4. ఒగరెక్కు.

కార్కొట్టి చూ. కారు[3].

కార్కొల్లి చూ. కారు[3].

కార్కోడి చూ. కారు[3].

కార్ఖానా రూ. కారుఖానా. వి. కార్మాగారం, పనిచేసేస్థలం.

హిం. ఉ. కార్‌ఖానా. యంత్రాగారం.

<ఉ. కార్‌ఖానా.

కార్చిచ్చు చూ. కారు[3].

కార్చు[1] రూ. కారుచు, కాఱుచు[1]. స.క్రి. కాడించు, నాటించు. ఆము. 6.81.

త. కాల్ (-న్ప - ర్).

కార్చు[2] రూ. కాఱుచు[2]. స.క్రి. కారజేయు. శృం. నై. 6.112.

కార్జము రూ. చూ. కారిజము. వి. కడుపులో కుడిపక్కన ఉండే మాంసఖండ విశేషం.

కార్జీ రూ. చూ. కారింజా. వి. కృత్రిమమైన (నీటి) బుగ్గ.

కార్టు వి. బండి. స.క్రి. బండిమీద వేసికొనుపోవు.

ఇం. *Cart.* బండి.

<ఇం. Cart.

కార్డంచు చూ. కార్డు.

కార్డు వి. 1. పోస్టుకార్డు ; 2. అట్ట ; 3. ఆటకాగితం, చీటి.

ఇం. *Card.* అట్ట.

<ఇం. Card (అర్థవిపరి.).

కార్డంచు వి. పోస్టుకార్డంత పెడల్పున వేసిన మామూలు అంచు. <ఇం. కార్డు+అంచు.

కార్తి రూ. చూ. కార్తె. వి. 1. కృత్తికానక్షత్రం ; 2. సూర్యుడుండే నక్షత్రం.

కార్తికములు వి.బ.వ. ఒకదినుసు వడ్లు.

సం. కార్తిక-. ఒకమానం.

<సం. కార్తిక-. (అర్థవిపరి.).

కార్తికపున్నమి వి. నేతపనివాళ్ళు ఇళ్ళుశుభ్రంచేసుకొని, శివుడికి పూజచేసి పోలెలు, నైవేద్యం పెట్టేరోజు, కార్తీకపౌర్ణమి.

సం. కార్తికపూర్ణిమా. కార్తికమాసంలో వచ్చేపున్నమి.

<సం. కార్తికపూర్ణిమా.

కార్తె రూ. కార్తి. వి. కృత్తికా నక్షత్రం. భార. అను. 2.378 ; 2. సూర్యుడుండే నక్షత్రం.

హిం. కృత్తిక. నక్షత్ర సమూహం, మూడోనక్షత్రం.

త. కార్తికై. తారాగణం ; మ. కార్తియ. మూడవ తారాగణం.

కార్తెమూల వి. కృత్తికా నక్షత్రపు దిక్కు, ఈశాన్యం.

కార్నీసు వి. 1. గోడమీద ముందుకు పొడుచుకు వచ్చేట్లువేసిన కప్పు, కప్పు ఎగరకుండా దానిమీద వేసేకట్ట ; 2. చెక్కడప్పని ; 3. వెడల్పయిన తరిజె.

హిం. ఉ. కార్‌నిస్. గోడమీద ముందుకు పొడుచుకు వచ్చేట్లు వేసినకప్పు.

<ఉ. కార్‌నిస్.

కార్నీసుగూడు వి. నగిషీపని చేసినగూడు. కార్నీసు తలుపు వి. అంచులువాలుగా నరికి మధ్య భాగం చదునుగా వుంచి తయారుచేసిన చెక్కల్ని చట్రంలో బిగించిన తలుపు. కార్నీసుపని వి. చూరుని దించటం.

కార్పనరము చూ. కారు[3].

కార్పారి రూ.చూ. కార్బారి. వి. కార్యకర్త.

కార్పొరేషన్ వి. 1. నగర పరిపాలన సంస్థ. 2. సంస్థ.

ఇం. *Corporation.* సంస్థ, పలువురు సభ్యులతో కూడినసంస్థ చేసిన చట్టం.

<ఇం. Corporation.

కార్పోతు చూ. కారు[3].

కార్బన్ వి. బొగ్గు.

ఇం. *Carbon.* బొగ్గు.

<ఇం. Carbon.

కార్బారి రూ. కారుబారి, కార్పారి. చూ. కార్బారు. వి. తీర్పరి, కార్యభారాన్ని తీర్చేవాడు.

హిం. ఉ. కార్‌బారీ. కార్యకర్త.

<ఉ. కార్‌బారీ.

కార్బారు రూ.చూ. కారుబారు. వి. 1. వ్యవహారం ; 2. తొందర ; 3. ఇబ్బంది.

కార్పేఱు చూ. కారు[3].

కార్తెఱుఁగు చూ. కారు[1].

కార్మొగులు చూ. కారు[1].

కార్యకాఁడు వి. కార్యం నెరవేర్చుకొనేవాడు. ఆము. 4.263.

సం. కార్య-. పని.

క. కారెగార. కార్యకర్త ; త. కారియక్కారన్. పని నెరవేర్చుకొనేవాడు ; మ. కారాళర్ ; కార్యకర్త, ప్రతినిధి ; కాఠి. చేసేవాడు.

<సం. కార్య-+కాఁడు (మిశ్రస.).

కార్యఖడ్గములు వి.బ.వ. సామదండోపాయాలు, కర్తవ్యాంశాలు, యుద్ధప్రసక్తులు. ఆము. 4.259.

సం. కార్యఖడ్గ. పనికత్తులు.

<సం. కార్యఖడ్గ-. (అర్థవిపరి.).

కార్యము వి. 1. గర్భాదానం ; 2. దినకార్యం.

పో.చూ. త. కారియమ్. చనిపోయిన తర్వాత చివరగా

పదహారో రోజున చేసే కార్యం.

సం. కార్య-. పని.

<సం. కార్య- (అర్థవిపరి).

కార్యముతెగు అ.క్రి. పనిముగియు. విజయ. 1.41.
కార్యము పాకముతవ్వ అ.క్రి. పనిచెడిపోవు. భార.భీష్మ. 1.18.

కార్రాయి రూ.చూ. కారురాయి. వి. కట్టుడురాయి.

కార్లగూటవ వి. మూడు పలుగుల గుంటక.

కార్లపాలిక వి. పైరులో కలుపు పోవటానికిలోలే ఇనపమేకుల పరికరం.

కార్లీ వి. సన్నటి ముక్కలు.

కార్వా[1] రూ. కారవా[1], కారువా[1], వి. ఒక తరహా ముతక ఎర్ర చెట్టు ; 2. ఆట ; 3. ముతగ్గా ఉండే ఎర్రని నూలుబట్ట.

కార్వా[2] రూ. కారవా[2], కారువా[2]. వి. ఒకవిధమైన నర్తనం.

కార్వాకు వి. ఒకవిధమైన నర్తనం 'సుంద' అనే దేశంలో చేసే కార్ వార్ అనే ఒకవిధమైన నాట్యం.

కార్వ్యాకు వి. క్షుద్రతృణ విశేషం. హంస. 5.45.

కాఱడవి చూ. కాఱు[2].

కాఱడి చూ. కారు[4]. వి. తిట్టు, ఆరడి, రట్టు.

కాఱించు రూ.చూ. కారించు. స.క్రి. బాధపెట్టు, కారించు.

కాఱియ[1] రూ. కారియ[1]. వి. 1. కష్టం. భార. కర్ణ. 3.10, హరి. ఉ. 1.157. 2. బాధ.

సం. కారికా. హింస, యాతన. ప్రా. కారిఅ.

<ప్రా. కారిఅ.

కాఱియపడు రూ.చూ. కాఱియపడు. అ.క్రి. బాధపడు. కాఱియపెట్టు రూ.చూ. కాఱియపెట్టు. స.క్రి. బాధపెట్టు. శృం.నై. 3.54. కాఱియ(బెట్టు(-పెట్టు) రూ.చూ. కాఱియ పెట్టు. స.క్రి. బాధపెట్టు. మను. 3.9. కాఱియపడు(-పడు) రూ. కారియపడు, కాఱియపడు. అ.క్రి. బాధపడు. భాస్క.రా. సుందర. 222. కాఱియపెట్టు(-పెట్టు) రూ. కారియపెట్టు, కాఱియపెట్టు. కాఱియ(బెట్టు. స.క్రి. 1. బాధపెట్టు భార. విరా. 1.77 ; 2. దండించు, శిక్షించు. భార. అను. 5.169.

కాఱియ[2] చూ. కారు[4] రూ. కారియ[2]. వి. నలుపు. ఆం.భా. 1.108 ; విశ. నల్లని.

క. కారు. నలుపు ; తు. కారి. నలుపు, నల్లఆవుల్ని కూడా కారి అంటారు ; త. కాఱు. నలుపు.

కాఱు[1] అ.క్రి. 1. రాలు. హరి. పూ. 4.144 ; 2. స్రవించు. దశా. 2.299 ; 3. ఒలుకు.

క. కాఱ్, కాఱు. వాంతిచేయు, ప్రసరింపచేయు, కాల్, కాలివె, కాలువె, కాల్వె. ప్రవహించు, పారు, ప్రవాహం ; తు. కారుని. స్రవించు, కారువ, కారంజి. కృత్రిమపు చిమ్మదుగొట్టం. భూమిలోపలి ప్రవాహం ; కాలివె. ప్రవాహం, ప్రవహించు ; త. కాల్. ప్రవాహం, నోటిలో ఊరే లాలాజలం. ప్రవహించు, బయటకివచ్చు, కంటినుండి నీరు రావటం, నీటి పారుదల ప్రవాహం, సెల యేరు ; కాల్ వాయ్. నదిలేక చెరువునుండి వచ్చే ప్రవాహం. నీటిపారుదల ; కొటబ్. ప్రవాహం ; కార్. వాన, నీరు ; మ. కాఱుక. రుచికలగడం. వాంతి ; కాల్చు. కారటం ; తో. కొండ. సలివ. విచిత్రమైన, వికారమైన ; గోం. కాలుమ్. చెమట, చెమర్చు.

<మూ.ద్రా. *కాత్.

కాఱుచు2 రూ.చూ. కార్చు[2]. స.క్రి. కారజేయు.

కాఱు[2] రూ.చూ. కారు[2]. విశ. దట్టమైన, సాంద్రమైన. భార. ఆది. 4.19.

త. కాఱు. చెడిపోయిన, బూజుపట్టిన వాటిరుచి చూడటం, పగను దాచుకొనటం.

కాఱడవి వి. దట్టమైన అడవి. <కాఱు[2] + అడవి. కాఱు కొమ్ములమెకము వి. దుప్పి. కాఱువానవ వి. గాఢమైన వానన.

కాఱు[3] వి. అజ్ఞానం, తెలివిలేమి. భార. అను. 4.202.

త. కార్.

కాఱు[4] రూ.చూ. కారు[5]. వి. 1. పరుషోక్తి, కఠినమైన మాట. (బహువచనంలోనే గ్రంథాల్లో తరుచుగా ప్రయోగాలు) భార. ఉద్యో. 3.107. పరమ. వి. 3.294 ; 2. అసత్యాలైన మాటలు (బహువచనంలోనే ప్రయోగాలు) ; 3. కామవికారం. అచ్చరా. అయో. 30; విశ. 1. నీచమైన, నింద్యమైన, వరాహ. 9.58 ; 2. పరుషమైన. రసిక. 4.170 ; 3. వ్యర్థమైన. కళా. 8.220.

కాఱుదూఱుపడు అ.క్రి. మిక్కిలి నిందపడు. కాఱులఱచు అ.క్రి. దుర్భాషలాడు. రుక్మా. 5.86 ; 2. కారుకూతలు కూయు. మను. 5.14. కాఱులాడు అ.క్రి. వ్యర్థప్రలాపాలు పల్కు. అచ్చరా. అయో. 30. కాఱులుచెప్ప అ.క్రి. కారుకూతలుకూయు. ద్వి. భాగ. 158. కాఱొడ్డెకాఁడు వి. పరుష వచనాలు పలికేవాడు. శేష. 3.269. కాఱొడ్డెము వి.1. పరుషోక్తి. చంపూరా. 5.61 ; 2. వెలుసుమాట, కట్టెవిరుపు మాట.

కాఱు[5] రూ.చూ. కారు[6]. వి. 1. పట్టుకారు. చంద్రాంగ. 4.17 ; 2. సీరుకారు, ఊదుగ్రోవి.

కాఱు[6] రూ.చూ. కారు[1]. వి. వర్షర్తువు.

కాఱుమొగులు రూ.చూ. కారుమొగులు. వి. వర్షాకాలపు మబ్బు.

కాఱు[7] రూ.చూ. కారు[3]. వి. అడవి.

కాఱుకంద రూ.చూ. కారుకంద. వి. కారుకంద. కాఱుకొమ రూ.చూ. కారుకొమ[1]. అ.క్రి. సందడిచేయు. కాఱుకోడి రూ.చూ. కారుకోడి వి. కారుకోడి. కాఱుచిచ్చు రూ.చూ. కారుచిచ్చు. వి. కారుచిచ్చు. కాఱుదున్న రూ.చూ. కారుదున్న. వి. అడవిదున్న. కారునిమ్మ రూ.చూ. కారునిమ్మ. వి. అడవినిమ్మ. కాఱునువ్వు రూ.చూ. కారునూవు. వి. కారునూవు, జర్తిలం. కాఱునూవు రూ.చూ. కారునూవు. వి. అడవినువ్వు. కాఱునెల్లి రూ.చూ. కారునెల్లి. వి. అడవినెల్లి. కాఱుపంది రూ.చూ. కారుపంది. వి. అడవిపంది. కాఱుపసుపు రూ.చూ. కారుపసుపు. వి. అడవిపసుపు. కాఱుపిప్పలి రూ.చూ. కారుపిప్పలి. వి. అడవిపిప్పలి. కాఱుపుంజు రూ.చూ. కారుపుంజు. వి. అడవిపుంజు. కాఱుపెసర రూ.చూ. కారుపెసర. వి. కారుపెసర. కాఱుపోఁక రూ.చూ. కారుపోఁక. వి. అడవిపోక. కాఱుపోతు రూ.చూ. కారుపోతు. వి. అడవిపోతు. కాఱుప్రత్తి రూ.చూ. కారుప్రత్తి. వి. అడవిపత్తి. కాఱుబచ్చలి రూ.చూ. కారుబచ్చలి. వి. అడవిబచ్చలి, వనకలంబి.

కాఱుబీఱ రూ.చూ. కారుబీఱ. వి. అడవిబీర, పెద్దబీర. **కాఱుబుడమ** రూ.చూ. కారుబుడమ. వి. అడవిబుడమి, తీవ్ర గంధం. **కాఱుమల్లె** రూ.చూ. కారుమల్లియ. వి. అడవిమల్లె, వనచంద్రిక. **కాఱుమామిడి** రూ.చూ. కారుమామిడి. వి. పెద్ద మామిడి, ప్రియాలం. **కాఱుమినుము** రూ.చూ. కారుమినుము. వి. అడవిమినుము, ఆర్ద్రమాష. **కాఱుమునగ** రూ.చూ. కారు మునగ. వి. అడవిమునగ, మురంగి. **కాఱుముల్లంగి** రూ.చూ. కారుముల్లంగి. వి. అడవిముల్లంగి. **కాఱుమేఁక** రూ.చూ. కారుమేఁక. వి. అడవిమేక. **కాఱుమొసలి** రూ.చూ. కారు మొసలి. వి. నక్రవిశేషం, కుంభీరం. **కాఱుసంపెఁగలు** రూ.చూ. కారుసంపెఁగలు. వి.బ.వ. ఒక దినుసువడ్లు. **కాఱెనుఁబోతు** రూ.చూ. కారెనుపోతు. వి. కారుపోతు.

కాఱుచు[1] రూ.చూ. కార్చు[1]. స.క్రి. నాటించు.

కాఱెముఁబోతు చూ. కాఱు[7].

కాఱొడ్డెకాఁడు చూ. కాఱు[4].

కాఱొడ్డెము చూ. కాఱు[4].

కాల వి. కప్పేటప్పుడు వెల్లకిలపెట్టిన పెంకు.

కాలకట్ట రూ. కాలికట్ట. వి. ఆముకుచుట్టూ గుండ్రంగా కుండల పైన అమర్చినగడ్డి.

కాలగంజి ఒలుకు అ.క్రి. పెద్ద ఇబ్బందికలుగు.

కాలగఱ్ఱు(-కఱ్ఱు) వి. మడికట్టులో (దున్నేటప్పుడు) ఎద్దుకాలికి గుచ్చే కర్రు.

కాలగింజలు వి.బ.వ. బావంచాలు, దారుబోగివిత్తులు.

కాలగుంజ రూ.చూ. కాలిగుంజ. వి. **1.** నిట్రాతికి చుట్టూగాని పందిరి గుంజలకు పక్కనగాని పాతిన పొట్టి గుంజ; **2.** ఇళ్ళకు ఒకపక్కగా దించిన వసారకు ఆధారంగాఉండే కొయ్యకంబం.

కాలటక చూ. కాలు[2].

కాలటుక చూ. కాలు[2].

కాలటువ వి. గొర్రెలరప్పంములో (దొడ్డి) వేసిన అటుక.

కాలణా వి. పాతపైన, చిన్నడబ్బు, కాని.

కాలదున్ను చూ. కాలు[2].

కాలధర్మముచెందు చూ. కాలము.

కాలని వి. నగరంలో కొత్తగా నిర్మితమైన కొన్ని ఇళ్ళ సమూహం.

ఇం. *Colony*. వలసరాజ్యం, స్వతంత్రంగా నిర్మితమైన నగరం.

<ఇం. Colony.

కాలనీళ్ళు వి. దిష్టితీసిన పసుపునీళ్ళు మొదలైనవి.

కాలఁదన్ను చూ. కాలు[2].

కాలబోదె వి. మూన, అర్చీలు, శ్లాబులు మొదలయినవాటి నిర్మాణానికి పనికివచ్చే తాత్కాలికపు కట్టు.

కాలమగు చూ. కాలము.

కాలమయిపోవు చూ. కాలము.

కాలము వి. సంవత్సరం.

సం. కాల-.సమయం.

<సం. కాల-(అర్థవిపరి.).

కాలధర్మముచెందు అ.క్రి. మరణించు (అర్థవిపరి.). **కాలమగు** అ.క్రి. మరణసమయమగు, <కాలము + అగు (అర్థవిపరి). **కాలమయిపోవు** అ.క్రి. చనిపోవు. **కాలముచేయు** అ.క్రి. చచ్చిపోవు. వరాహ. 10.40. క. కాలమ్ జెయ్. చచ్చు, కాల-కాలం. మరణసమయం; త. కాలమ్-చెయ్, చచ్చిపోవు; మ. కాలమ్-చెయ్క, చచ్చు. **కాలము చేరు** అ.క్రి. అంత్యకాలంసమీపించు, మరణించు. **కాలము చేరువగు** అ.క్రి. కాలందాపురించు, మరణం ఆసన్నమగు. ప్రభా. 1.127.

కాలముఖము వి. కాలానుగుణమైన కార్యం.

సం. కాలముఖ-. సమయముఖం.

<సం. కాలముఖ-(అర్థవిపరి.).

కాలమెసర వి. గిపుగుడు, చిలకదుడ్డిచెట్టు (Caseria Formeuocos).

కాలరాచు చూ. కాలు[2].

కాలరి చూ. కాలు[2].

కాలరివాఁడు చూ. కాలరి.

కాలరు వి. చొక్కామెడపట్టీ.

ఇం. *Collar*. మెడపట్టీ.

<ఇం. Collar.

కాలవ రూ.చూ. కాలువ. వి. కాలువ (నీళ్లప్రవహించేదారి), కప్పుమీద నీళ్ళుపారటానికి పీలుగా వేసినగాడి, పునాదికై తవ్విన పొడుగాటి గుంట.

కాలవగొట్టం వి. గట్టుతూము, నీళ్ళుప్రవహించడానికి పొలంగట్లకు అమర్చే మట్టిగొట్టం. **కాలవమట్టి** వి. నీళ్ళు లేని కాలవల్లోని జిగటమన్ను, కాలవనుండి తీసిన మట్టి.

కాలవేయు చూ. కాలు[1].

కాలసంఖ్య వి. దానమిచ్చినసంవత్సరం.

సం. కాలసంఖ్యా. సమయంయొక్కలంకె.

<సం. కాలసంఖ్యా (అర్థవిపరి.).

కాలసంచ చూ. కాలు[2]. వి. 'సంచ' అనేజబ్బు, గిట్టల్లోపురుగులు పట్టే జబ్బు.

కాలాఁగు చూ. కాలు[2].

కాలాడు చూ. కాలు[2].

కాలాడుసవుడు చూ. కాలు[2].

కాలాదిపఱుచు స.క్రి. దౌడుతీయించు, గుర్రంమీదకూర్చుని దానిని అదిలించడానికి కాళ్ళను డొక్కలకు తాకించి పరుగెత్తమని సంజ్ఞచేయు. ఏనుగువిషయంలో ఇది అసాధ్యమైన భావార్థంలో ఉపయుక్తమైంది. నిరంకు. 3.36.

కాలాంతకుడు వి. అసాధ్యుడు.

సం. కాలాంతక-. యముడిహంతకుడు.

<సం. కాలాంతక- (అర్థవిపరి.).

కాలారి చూ. కాలు[2].

కాలారివాఁడు చూ. కాలు[2].

కాలారు అ.క్రి. పశువులుదొడ్డిలో ఉండి ఉండి బయటకి పోయి తిరిగివచ్చు.

కాలార్చు చూ. కాలు[2].

కాలావసరములు వి.బ.వ. కాలకృత్యాలు. పండి.చ. 2.452.

నం. కాలావసర-. వేళకుఅవసరమైనవి.

<నం. కాలావసర-. (అర్థవిపరి.).

కాలికంచము చూ. కాలు[2].

కాలికట్ట రూ.చూ. కాలకట్ట. వి. ఆముకుచుట్టూ గుండ్రంగా కుండలపైన అమర్చినగడ్డి.

కాలికర చూ కాలు[2].

కాలికడియము చూ. కాలు[2].

కాలికజ్జ చూ. కాలు[2].

కాలికిందదుక్క చూ. కాలు[2].

కాలికిందనిప్పులుతోయు చూ. కాలు[2].

కాలికిందబలాదురు చూ. కాలు[2].

కాలికిందుక్క చూ. కాలు[2].

కాలికిబలవంకట్టుకొనితిరుగు చూ. కాలు[2].

కాలికిబంధాలువేయు చూ. కాలు[2].

కాలికిబుద్ధిచెప్పు చూ. కాలు[2].

కాలికిముల్లుగ్రుచ్చుకొనకుండు చూ. కాలు[2].

కాలికివేస్తేమెడకు మెడకువేస్తేకాలికివేయు చూ. కాలు[2].

కాలికివేస్తేవేలికి వేలికివేస్తేకాలికివేయు చూ. కాలు[2].

కాలికొంకులు చూ. కాలు[2].

కాలికొద్ది చూ. కాలు[2].

కాలికొద్దీవరిగెత్తు చూ. కాలు[2].

కాలికొద్దీవరువెత్తు చూ. కాలు[2].

కాలికొంది చూ. కాలు[2].

కాలికొమ్ము వి. వాద్యవిశేషం. పల్నా. 4.

కాలికొలది చూ. కాలు[2].

కాలిక్రిందికనవుగా(జూచు చూ. కాలు[2].

కాలిగాలి చూ. కాలు[2].

కాలిగుంజ చూ. కాలు[2].

కాలిగూడు చూ. కాలు[2].

కాలిగోటికిదీటువచ్చు చూ. కాలు[2].

కాలిగోరువపోలకుండు చూ. కాలు[2].

కాలింగలు చూ. కలింగలు. వి.బ.వ. అలుగు, కలుజు.

కాలింగుపొయ్యి వి. రెండునక్కలతో చేసినపొయ్యి.

కాలిజోరు చూ. కాలు[2].

కాలిజోళ్ళుతెగేదాక చూ. కాలు[2].

కాలిడవిచ్చు చూ. కాలు[2].

కాలిడినిల్చు చూ. కాలు[2].

కాలిడు చూ. కాలు[2].

కాలితెరువు చూ. కాలు[2].

కాలిత్రోవ చూ. కాలు[2].

కాలిదాటగు చూ. కాలు[2].

కాలిదారి చూ. కాలు[2].

కాలిదెరువు చూ. కాలు[2].

కాలిదోవ చూ. కాలు[2].

కాలిద్రోవ చూ. కాలు[2].

కాలినర చూ. కాలు[2].

కాలినడక చూ. కాలు[2].

కాలినవుండ్లమీదకారంచల్లు చూ. కాలు[1].

కాలినవుండ్లలోఉప్పులుచల్లు చూ. కాలు[1].

కాలిపట్టె చూ. కాలు[2].

కాలిపడుగు చూ. కాలు[2].

కాలిపాటు చూ. కాలు[2].

కాలిపాదువ చూ. కాలు[2].

కాలిపారువ చూ. కాలు[2].

కాలిపిందె చూ కాలు[2].

కాలిపీట చూ. కాలు[2].

కాలిపుట్టువు చూ. కాలు[2].

కాలిఫ్లవర్ వి. కోసుపువ్వు.

ఇం. *Cauliflower*. ఒకరకంకూరపువ్వు.

<ఇం. Cauliflower.

కాలిబంటు చూ. కాలు[2].

కాలిబందము చూ. కాలు[2].

కాలిబాట చూ. కాలు[2].

కాలిబోను చూ. కాలు[2].

కాలిమట్టులు చూ. కాలు[2].

కాలిమడి చూ. కాలు[2].

కాలిమానిసి చూ. కాలు[2].

కాలిమీదకాలుతీయకుండా చూ. కాలు[2].

కాలిమీదకాలువేలిమీదరాయివేసుకొని చూ. కాలు[2].

కాలిముల్లు చూ. కాలు[2].

కాలిమూ(క చూ. కాలు[2].

కాలిమెడ చూ. కాలు[2].

కాలిమొద్దు చూ. కాలు[2].

కాలియ వి. పిశాచం. మార్క. 1.236.

నం. కాలకా, కాలికా. స్త్రీపిశాచంపేరు ; ప్రా. కాలిఆ.

<ప్రా. కాలిఆ.

కాలియాఖు చూ. కాలు[1].

కాలిరస్తా చూ. కాలు[2].

కాలివప్పె వి. నోటికి, కాళ్ళకువుండ్లు ఏర్పడేజబ్బు.

కాలినంకెల చూ. కాలు[2]

కాలీ రూ.చూ. ఖాలీ. వి. 1. అవకాశం ; 2. తీరిక ; 3. రిక్తం. విఱ. శూన్యమైన.

కాలీవన్నె వి. మరమగ్గం. చట్రంలో మామూలుపన్నె అమర్చగా మిగిలినఖాళీని నింపటానికి పెట్టిన చిన్నపన్నె.

కాలీచవడగా చూ. కాలు[2].

కాలీజు రూ.చూ. కాలేజి. వి. పాఠశాల.

కాలు[1] పో.చూ. కాయు, కాఁగు, అ.క్రి. 1. దగ్ధమగు, తప్తమగు. భార.నభా. 1.183, కు.నం. 2.179 ; 2. మండు, ప్రజ్వలించు. కు. నం. 3.33.

తు. కాళుణ. మండు ; త. కాన్టియమ్. వేడి ; కాన్టు. మండు, కారమైన, నొప్పివలె, కాల్చు, వేడిచేయు ; కాయ్. మండు, అధికమైనవేడి ; మ. కాళుక. మండు, వేడిగా ఉండు, జ్వలించు, ఆకలిగాఉండు, మెరుగు, అరుచు ; కాళవ్. పెద్దమంట, ప్రేమజ్వరం ; కుయి. కాంద. వేడిగాఉండు ; కువి. కాల్సి. కోపం ; పర్జి. కాల్. కార.

మగు ; పో.చూ. మాల్తో. కెడు, కాళ్ళు, పాదం. పో.చూ. త. కాయ్.

<మూ ద్రా. *కాల్.

కాలవేయు స.క్రి. కాల్చు, మండించు. **కాలినపుండ్లమీద కారంచల్లు** స.క్రి. ఎక్కువబాధపెట్టు. **కాలినపుండ్లలో ఉప్పులు చల్లు** అ.క్రి. ఎక్కువబాధకలిగించు. తాళ్ళ. 12.33. **కాలియాఱు** అ.క్రి. కాలిపోవు. **కాలుకక్కసముగ** క్రి.విశ. నిక్కచ్చిగా. **కాలుకొను**[1] రూ. కాలుగొను[1], కాల్కొను[1]. అ.క్రి. 1. వ్యాపించు. భార.ద్రోణ. 5.275 ; 2. కాలు. **కాలుకొలువు**[1] రూ.చూ. కాలుకొల్పు. స.క్రి. కాలుకొన చేయు, మండించు. **కాలుకొల్పు** రూ. కాలుకొలువు[1] స.క్రి. మండించు. శుక. స. 3.449. **కాలుగొను**[1] (-కొమ) రూ.చూ. కాలుకొను[1]. అ.క్రి. 1. వ్యాపించు ; 2. కాలు. **కాలుచు** రూ.చూ. కాల్చు. స.క్రి. 1. కాలేట్టుగా చేయు ; 2. వాతపెట్టు. **కాలుపించు** రూ. కాల్పించు. స.క్రి. కాల్చు. **కాలుపు** రూ. కాల్పు. వి. మండటం. **కాలువుబండ** వి. సున్నపురాయి. వ్య. మందుపెట్టి కాల్చితీసేబండ. **కాలుపుమచ్చ** రూ. కాల్పుమచ్చ. వి. కాల్పులో నల్లని కుంద అయితే తెల్లటి చుక్కలు, ఎర్రకుందకయితే నల్లటి చుక్కలు కన్నులమాదిరి ఏర్పడిన మచ్చ. **కాల్కొను**[1] రూ.చూ. కాలుకొను[1]. అ.క్రి. 1. వ్యాపించు ; 2. కాలు. **కాల్చిగంపలకెత్తు** స.క్రి. ఎక్కువగాబాధించు. **కాల్చు** రూ. కాలుచు. స.క్రి. 1. దహించు. భార. ఆది. 6.100. భార. ఆది. 8.259 ; 2. దహించు (నిందాసూచకం). భాస్క.రా.బాల. 577 ; 3. నశింపచేయు. భీమ. 5.188 ; 4. వాతవేయు ; 5. వడలు మొ. వాటిని బాండలిలో చమురుపోసి వండు. **కాల్చుకొనితిను** స.క్రి. 1. వేధించు ; 2. పీడించు. **కాల్పించు** రూ.చూ. కాలుపించు. స.క్రి. కాల్చు. **కాల్పు** రూ.చూ. కాలుపు. వి. 1. మండటం. సానంద. 4.18 ; 2. కుండలు మొ. వాటిని ఆములో కాల్చటం. **కాల్పుపోవు** వి. కట్టి పెట్టే బట్టీ పొయ్యి. **కాల్పుబండ** వి. దర్వాజా చట్రంకింద బేనుమెంటు పైన గడపగా వేసేరాయి. **కాల్పుమచ్చ** రూ.చూ. కాలుపుమచ్చ. వి. కాల్పులో నల్లకుంద అయితే తెల్లటి చుక్కలు ఎర్రకుంద అయితే నల్లటి చుక్కలు కన్నుల మాదిరి ఏర్పడిన మచ్చ. **కాల్పురావ** వి. ఆములో మంటను ఎగదోయడానికి నాలుగైదు అడుగుల పొడవుతో ఉన్న వంగల కర్ర. **కాల్పురాయి** వి. 1. ఎర్రకంచురాయి ; 2. కనికరాయి ; 3. సున్నంకోసం కాల్చిన తర్వాత మిగిలినరాయి ; 4. బాగాకాలిన ఇటిక. **కాల్పువడు** (-వడు) అ.క్రి. 1. దెబ్బతిను, ఓడిపోవు. కు. సం. 4.76 ; 2. కాల్పును పొందు, కాలు. **కాల్పోడ** వి. ఆములో కాల్చిన కొట్టు. **కాల్వడి** వి. తుపాకులు కాల్చడంలోని వేగం. చంద్రాం. 6.73.

కాలు[2] వి. 1. పాదం, అడుగు. భార. సభా.1.145. భార. శాంతి. 3.424 ; 2. నాల్గోవంతు, పాతిక. కాశీ. 5.326 ; 3. మంచం మొ. వానికోడు. జైమినీ. భా. 5.85 ; 4. పద్యచరణం. అప్ప. 4.181, 225 ; 5. పంటకోసిన తరువాత పొలంలో వేళ్ళతో మిగిలిఉన్న మోడు ; 6. ఇటికాము పొయ్యిని ఏర్పాటుచేస్తూ సూత్రం చూసినిలిపే ఇటికలవరస ; 7. నిచ్చెనకు రెండు వైపులావుండే పొడుగాటి కర్ర ; 8. సారెపలకను, చుట్టును కలుపుతూబిగించే కొయ్యముక్క ; 9. రాట్నం అడ్డపట్టె ; 10. ఊతకాలు.

క. కాల్, కాలు. పాదం, మోకాలికింది భాగం ; కొడ. కాలి. కాలు ; కలి. కాలు ; పాదం. పావుభాగం ; తు. కాయ. పాదం ; కాలు. కాలు ; పావుభాగం ; త. కాల్. కాలు, పాదం, పావుభాగం ; మ. కాల్. పాదం, కాలు, పావుభాగం, పంజా, ఆధారం, ఆశ్రయం, నీటి కాలువ ; కో. కాల్. కాలు, పాదం, పావుభాగం ; కల్. కాలు. పాదం ; తొ. క్వోల్. కాలు, పాదం, పావుభాగం ; కోల్. కాలు, పాదం, పావుభాగం, గోం. కాలు. పాదం, (లేక) కాలు ; కుయి. కాడు. కాలు, పాదం ; కొండ కాల్. ; కొలా. కాజు. కాలు. పాదం ; పర్జి. కోల్. కాలు ; గద. కాల్. కాలు ; ఒల్లా. కాల్. కాలు ; మాల్తో. కుర. మంచంకోడు ; బ్రా. (తిక్కల్ ముక్కాలి బల్లయొక్క మూడు కర్రలమీద వేలాడుతున్న డేరా.

<మూ.ద్రా. *కాల్.

కాలటక రూ. కాలటుక వి. కుండలుంచటానికి రెండు మొనలు ఇరుపక్కల గోడలందు పొదిగి ఊతగా కాళ్ళుంచి అడ్డంగా అమర్చిన మాను. **కాలటుక** రూ.చూ. కాలటక వి. కుండలుంచటానికై మొనలు ఇరుపక్కల గోడలందు పొదిగి ఊతగా కాళ్ళుంచి అడ్డంగా అమర్చిన మాను. **కాలదువ్వు** స.క్రి. తోసిపుచ్చు. **కాల(దన్ను** స.క్రి. 1. కాలితోతన్ను ; 2. తోసిపుచ్చు <కాలు[2] + అ[7] + తన్ను. **కాలరాచు** స.క్రి. తోసిపుచ్చు. **కాలరి** రూ. కాలారి. వి. 1. దూత, వార్తాహరుడు. భార. ఉద్యో. 1.37 ; 2. పదాతి, కాలిబంటు. అచ్చ.రా.సుందర. 108 ; 3. పతికుడిచ్చే పన్ను. అనుపు. ఆం.భా. 2.192. త. కాల్-అల్. సిపాయి, పదాతిదళం. **కాలరివా(డు** రూ. కాలారివా(డు. వి. బాటసారి, దారిని నడిచేవాడు. **కాలా(గు** అ.క్రి. కొంత కాలం ఆగు, నిలుచు. పి.శకు. 1.123. **కాలాడు** అ.క్రి. నడుచు, నడయాడు. **కాలాడునపుడు** క్రి.విశ. శరీరంలో బలంఉన్నప్పుడు. కాళ. 3 117. **కాలారి** రూ.చూ. కాలరి. వి. 1. దూత ; 2. పదాతి ; 3. జనంమీద జమచేసేపన్ను. **కాలారివా(డు** రూ.చూ. కాలరివా(డు. వి. బాటసారి. **కాలార్చు** అ.క్రి. కాలాడించు. **కాలికంచము** వి. ఇసకలో కాలితో కంచంలా చేసి ఆడే ఆట. హంస. 3 146. **కాలికడ** రూ.చూ. కాల్కడ. వి. కాళ్ళకడ. పడుకొన్నప్పుడు కాళ్ళుంచుకొనే శయ్యా భాగం. **కాలికడియము** రూ.చూ. కాల్కడియము. వి. అందె. **కాలికట్టు** రూ.చూ. కాల్గట్టు. వి. అడిగట్టు, పాదుక. క. కాల్-కెర్పు. పాదానికి అంటి ఉండే పాదుక. **కాలికిందదుక్క** రూ. కాలికిందుక్క. వి. కుండల్ని నర్సేటప్పుడు మోకాలికింద మోపుగా పెట్టుకొనే కర్రదిమ్మ. **కాలికింద నివ్వలుతోయు** స.క్రి. తొందరపెట్టు. **కాలికిందబలాదురు** వి. ఒకదానికంటె, తీసికట్టు అనే అర్థంలో వాడే పదబంధం. **కాలికిందుక్క** రూ.చూ. కాలికిందదుక్క.

వి. కుండల్ని సర్దేటప్పుడు మోకాలికింద మోపుగా పెట్టుకొనే కర్రదిమ్మ. కాలికిబలపం కట్టుకొని తిరుగు అ.క్రి. 1. అదేపనిగా ఎక్కువగా తిరుగు ; 2. కాళ్ళు అరిగిపోయేట్టుగా తిరుగు. కాలికిబంధాలువేయు స.క్రి. అటకాయించు. కాలికి బుద్ధిచెప్పు అ.క్రి. పారిపోవు. పండి.చ. 1.452. కాలికి ముల్లుగ్రుచ్చుకొనకుండు అ.క్రి. ఏమాత్రం అపాయం కలగ కుండు. ప్రబోధ. 4.56. కాలికివేస్తే మెడకు మెడకువేస్తే కాలికివేయు స.క్రి. ఏదోవిధంగా వాదంలో తికమకలు పెట్టు. కాలికివేస్తే వేలికి వేలికివేస్తే కాలికివేయు చూ. కాలికి వేస్తే మెడకు మెడకు వేస్తే కాలికి వేయు. స.క్రి. ఏదో విధంగా వాదంలో తికమకలు పెట్టు. కాలికొంకులు వి.బ.వ. దేగ మొ. పక్షుల కాళ్ళయందలి కొంకివంటి వంకరగోళ్ళు. కాలికొద్ది రూ. చూ. కాలికొలది. అవ్య. నడవటంలోను, పరిగెత్తటంలోను కాలిలోఉన్న శక్తినంతా ఉపయోగించ గలిగినంత. కాలికొద్దీపరుగెత్తు రూ. కాలికొద్దీ పరువెత్తు. అ.క్రి. ఎంతశక్తి ఉన్నదో అంతశక్తినీ ఉపయోగించి పరుగెత్తు. కాలికొద్దీపరువెత్తు రూ. చూ. కాలికొద్దీపరుగెత్తు. అ. క్రి. వేగంగా పరుగెత్తు. కాలికొంది రూ. చూ. కాలికొలది. అవ్య. నడవటంలోను, పరిగెత్తటంలోను కాలిలో ఉన్నశక్తినంతా ఉపయోగించ గలిగినంత. కాలికొలది. కాలికొలది రూ. కాలికొద్ది, కాలికొంది. అవ్య. 1. కాలిదాకా. ఆము. 4.35 ; 2. నడవటంలోను, పరిగెత్తటంలోను కాలిలో ఉన్న శక్తినంతా ఉపయోగించ గలిగినంత కాలిక్రిందికనవ్వగాఁజూచు స. క్రి. హీనంగా చూచు. శుక. 3.128. కాలిగాలి వి. పశువుల కాళ్ళకు పుళ్ళుపడే జబ్బుగాలి. కాలిగుంజ రూ. కాలగుంజ, కాలుగుంజ, కాళిగుంజ, కేళిగుంజ. వి. 1. నిట్రాటికి చుట్టుగాని, పందిరి గుంజలకు పక్కనగాని పాతిన పొట్టిగుంజ ; 2. ఇళ్ళకు ఒక పక్కగా దించిన వసారాకు ఆధారభూతమైన కొయ్య కంబం. కాలిగూడు వి. 1. కొర్ర, జొన్న, మొ. పైర్లు కోసికట్టిన కట్టలు కొన్ని నిలబెట్టి గుడిసెగా వేసిన కుప్ప ; 2. చిన్నగూడు. కాలిగోటికిదీటువచ్చు అ. క్రి. ఏమాత్రం సరిపోలకపోవు. కాలిగోరున పోలకుండు అ. క్రి. ఏమాత్రం సరిరాకుండు. రామా. 5.179. కాలిజోడు వి.బ.వ. పాదరక్షలు. కాలిజోళ్ళుతెగేదాక అవ్య. ఎక్కువగా అధికంగా. కాలిడనిచ్చు (-ఇచ్చు) స. క్రి. ప్రవేశించనిచ్చు. హంస. 3.114. కాలిడినిల్చు అ. క్రి. ధైర్యంగా నిలబడు. కు. సం. 10.144. కాలిడు అ. క్రి. 1. దొచ్చు, ప్రవేశించు, అడుగుపెట్టు, గృహప్రవేశంచేయు. వేంక. పంచ. 1.86 ; 2. కాపురముండు. క. కాల్ ఇడు. అడుగువేయు, నడుచు ; త. కాల్ ఇటు. అడుగు పెట్టు, ప్రవేశించు < కాలు[2] + ఇడు. కాలితెరువు రూ. కాలిదెరువు, కాలుదెరువు, కాల్దెరువు. వి. కాలితోవ. కాలిత్రోవ రూ. కాలిద్రోవ, కాల్త్రోవ. వి. కాలితోవ. కాలిదాటగు అ.క్రి. కీడుతగులు. కాలిదారి రూ. కాల్దారి. వి. కాలితోవ. కాలిదెరువు (-తెరువు) రూ. చూ. కాలితెరువు వి. కాలితోవ. కాలిదోవ (-తోవ) రూ. చూ. కాలిత్రోవ. వి. కాలిబాట. కాలిద్రోవ (-త్రోవ) రూ.చూ. కాలితోవ. వి. కాలిబాట. కాలినడ రూ. చూ. కాల్నడ.

వి. పాదచారం, కాలినడక. కాలినడక రూ.చూ. కాల్నడక, వి. బండి బడకాలేకుండా నడచిపోవడం. కాలిపట్టె వి. రాట్నం అడ్డపట్టె. కాలిపరుగు వి. ఒకబంతి ఎడ్లచే తొక్కించే పలచటి పరుగు. కాలిపాటు వి. పశువుల కాళ్ళ సౌష్ఠవం, పొంకం. కాలిపాదువ వి. మల్లయుద్ధంలోని మెలకువ. కాలిపారువ వి. మల్లయుద్ధం మెలకువలలో ఒకటి. కాలిపిండె వి. ఎద్దుకాలికి వేసేకడియం. కాలిపీట వి. రాట్నం అడ్డపట్టె, తొక్కుడుపీట. కాలిపుట్టువు వి. పాదజుడు, శూద్రుడు, నాలుగో వర్ణంవాడు, పాదంనుంచి పుట్టినవాడు. కాలిబంటు రూ. కాల్బంటు. వి. పదాతి, కాల్బలం. కాలిబందము రూ. చూ. కాల్బందము. వి. 1. బందం తాడు, కాళ్ళకు కట్టడానికి ఉపయోగించేతాడు , 2. చెట్టెక్కటానికి కాలికి వేసేబందం. కాలిబాట వి. మనుష్యులు నడకను పోవడానికి వీలయినదారి. కాలిబోను వి. ఒక విధమైన బోను. మను. 4.37. కాలిమట్టులు వి.బ.వ. కాలి తొక్కుళ్ళు. పారి. 1.23. కాలిమడి రూ.చూ. కాల్మడి. వి. కాలుమడుచుకొని విడిచేది, మూత్రం, ఉచ్చ. కాలిమానిసి రూ.చూ. కాలుమానిసి. వి. కాల్బలం, పదాతి. పల్నా.వు.22. కాలిమీదకాలుతీయకుండా అవ్య. ఏమాత్రం పనిచేయకుండా, హాయిగా. కాలిమీదకాలువేలిమీదరాయివేసుకొని అవ్య. అట్టహాసంగా, పనీపాటాలేకుండా. కాలిముల్లు వి. కాలిలో గుచ్చుకొన్నముల్లు. ఉ. రా. 1 149. విణ. (కాలిలోని ముల్లువంటివాడు) క్షణక్షణబాధకుడు. కాలిమూఁక వి. పదాతిదళం, కాల్బలం, రంగా. చ. 1.137. కాలిమెడ రూ. చూ. కాలుమెడ. వి. దొంగగొడ్డు పరుగెత్తకుండా కాలికి మెడకు కలిపికట్టే కట్టు. కాలిమొద్దు రూ. కాలుముద్ద, కాలుమొద్దు. వి. పంటెకునూలు చుట్టేటప్పుడు ముక్కుకు ఊనికగా పెట్టేమొద్దు. కాలిరస్తా వి. కాలిబాట. కాలిసంకెల వి. 1. చరణశృంఖలం ; 2. పనులకు అర్థం. (అర్థవిపరి.). కాలీచవరగా క్రి. విణ. కాళ్ళుఅరిగిపోయేట్టుగా. పాండు. 2.204. కాలుకడ వి. కాళ్ళవైపు. భార.ఉద్యో. 1.65. కాలుకంది వి. గోదలకట్టుబడిలో వాడేఇటిక రాతిలోని నాలుగో వంతుముక్క. కాలుకదల్చు అ.క్రి. ముందడుగువేయు. కాలుకంబము వి. ద్వారంయొక్క పక్కచెక్క. బిల్హ. 2.115. కాలుకిందపెట్టనీయకుండా అవ్య. ఏమాత్రం పనిచేయనీయకుండా. కాలుకొనవిచ్చు స. క్రి. కాలునిలవనిచ్చు. భార. ద్రోణ. 5.275. కాలుకొను[2] రూ. కాలుగొను[2], కాల్కొను[2], అ. క్రి. 1. కాలుమోపు, నెలకొను. కు. సం. 12.99 ; 2. కాలితోనడచు, నిర్వ. రా. 6.36. కాలుకొన్నంత అవ్య. కాలితోనడువఁగలిగినంత. నిర్వ. రా. 4.76. కాలుకొలుపు[2] అ. క్రి. కాలుకొను. కాలుగాలి వి. పశువులకు గొరిజలయందు పుండుపడే వ్యాధి. కాలుగాలినపిల్లి (-కాలినపిల్లి) వి. బాధతో ఇటూ అటూ పరిగెత్తేవాడు. కాలుగాలినపిల్లివలె అవ్య. 1. ఒకచోటు నిలవక. ద్వి. హరిశ్చ. 2.1243 ; 2. ఆలస్యానికి ఓర్వలేక. కాలుగిద్ద వి. గిద్దలోనాల్గోవంతు. కాలుగీరు అ.క్రి. సైగచేయు. కాలుగుంజ రూ. చూ. కాలిగుంజ. వి. 1. నిట్రాటికి చుట్టూగాని, పందిరిగుంజలకు పక్కనగాని పాతిన పొట్టిగుంజ ; 2. ఇళ్ళకు ఒకపక్కగా దించిన వసారాకు

ఆధారభూతమైన కొయ్యకంబం ; **3.** మరమగ్గం చక్రం నిలబెట్టటానికి ఆధారంగా నేతబయలులో పాతిన కొయ్యరాట. **కాలుగొను**[2] (-కొను) రూ. చూ. కాలుకొను[2]. అ. క్రి. నడచు, నిలుచు, కాలుకొను. **కాలుచాచు** రూ.చూ. కాలుసాచు. అ.క్రి. ప్రయాణమగు. స. క్రి. **1.** యత్నించు, సిద్ధపడు ; **2.** వ్యతిరేకించు. **కాలుచాపు** స. క్రి. ఆశించు. అ.క్రి. **1.** విశ్రాంతి తీసుకొను : **2.** పనిచేయడం, మానివేయు ; **3.** త్వరగానడచు. **కాలుచ్చు**. వి. ఒక వేట సాధనం, పశు పక్ష్యాదుల కాళ్ళు తగులుకొనేటట్లు బిగిసే ఉరి. యయా. 2.19. < కాలు[2] + ఉచ్చు. **కాలుజాచు** (-చాచు) రూ.చూ. కాలుసాచు. స.క్రి. **1**. యత్నించు. **2.** వ్యతిరేకించు. అ. క్రి. **1.** సిద్ధమగు ; **2**. అసమర్థతను తెలుపు. **కాలుజాపుపీట(-చాపుపీట)** రూ. కాలుజాప్పీట. కాల్జాప్పీట. వి. **1.** దబ్బారాట్నం పీటకు బిగించిన పొడుగుపట్టె ; **2**. రాట్నం అడపట్టె. **కాలుజాప్పీట** రూ.చూ. కాలుజాపుపీట. **కాలుజారు** అ. క్రి. **1.** తప్పుదారి తొక్కు ; **2.** వ్యభిచరించు. **కాలుతక్కువవాడు** వి. వడిగా నడవలేనివాడు. భార. విరా. 5.225. **కాలుతళిగె** వి. కంచెడు పదార్థంలో నాల్గోవంతు, తలిగెలో నాల్గోవంతు. **కాలుతీసిపెట్టకుండా** అవ్య. ఏమాత్రం పనిచేయకుండా. చూ. కాలుక్రిందపెట్టకుండా. **కాలుత్రొక్కికంకణంకట్టు** స. క్రి. విధి విహితంగా పెళ్ళిచేసుకొను. **కాలుత్రొక్కికొనివచ్చు** అ. క్రి. వెన్నంటి వచ్చు. **కాలుత్రొక్కికొను** అ.క్రి. తొందరపడు. **కాలుదన్ను(-తన్ను)** రూ.చూ. కాల్దన్ను. అ.క్రి. కాలు నిలుపు, కదలక నిలుచు. **కాలుదివిటీ** రూ. కాల్దివిటీ. వి. ప్రభువులు మొదలైనవారు పోతున్నప్పుడు పట్టేదివ్వె. **కాలుదివిటీమర్యాద** వి. రాచమర్యాదల్లో ఒకటి, రాజులు మొదలైనవారు పోతుంటే దివిటీలను వంగిపట్టుకొని ముందు నడిచే ఆచారం. **కాలుదివియ** వి. ప్రభువులు మొదలైనవారు పోతున్నప్పుడు పట్టే కాగడా. భార.విరా. 3.4. **కాలుదువ్వు** అ.క్రి. సిద్ధపడు. **కాలుదూయు** అ.క్రి. **1**. పారిపోవు ; **2.** తేచిపోవు. **కాలుదెరువు** రూ.చూ. కాలితెరువు. వి. కాలిబాట. **కాలుద్రవ్వు (-త్రవ్వు)** రూ. కాల్ద్రవ్వు. అ. క్రి. **1**. ఎద్దులాగాకాలితో నేలను తవ్వు ; భార. సభా. 2.183 ; **2.** అకారణంగా కయ్యానికి సిద్ధపడు. **కాలుద్రొక్కు (-త్రొక్కు)** రూ కాల్ద్రొక్కు. స. క్రి. **1.** వెంబడించు. విజయ. 2.159. అ. క్రి. **1.** వివాహమాడు, పెండ్లాడు. ఆం. భా. 2.177 ; **2.** కాలూదు, నిలిచియుండు (అడిదము సూరకవిచాటువు) ; **3.** అభిముఖుడగు, ఎదురుపడు ; **4.** యువతీయువకులు కూడుకొను. **కాలునిలుచు** అ. క్రి. ఒక ఒకచోట స్థిరంగాఉండు. **కాలువేలగీరు** స. క్రి. **1.** కాలితో నేలనుగీరు ; **2.** సిగ్గుపడు. **కాలువేలదింపకుండా** అవ్య. హాయిగా. **కాలువట్టు** రూ. కాలుబట్టు, కాల్పట్టు. స. క్రి. **1.** ఆశ్రయించు ; **2.** నమస్కారంచేయు. **కాలువడు** యా. చూ. కాల్పడు. అ. క్రి. చిక్కుకొను, లోబడు. **కాలువలము** వి. పలంలో నాల్గవభాగం. ఆం. భా. 2.269. **కాలువురుగు తొలుచు** అ. క్రి. ప్రయాణేచ్ఛ విపరీతంగా కలుగు. **కాలుపెట్టినవేళ** వి. **1**. కాపరానికి వచ్చినవేళ ; **2.** వచ్చిన సమయం. **కాలుపెట్టేనందిచ్చు** అ.క్రి. ఏకొంచెమైన అవకాశమిచ్చు. **కాలుపొడుచు** అ.క్రి. కాలును. పాండు. 4.237. **కాలుబట్టితీయు** స.క్రి. కింద పడదోయు. **కాలుబట్టు(-పట్టు)** రూ.చూ. కాలుపట్టు. అ.క్రి. పశువులకు పట్టలుకొట్టు. **కాలుబలము** రూ.చూ. కాల్బలము. వి. కాలితో నడిచేసేన, పదాతిబలం. భార.భీష్మ. 2.165. **కాలుబైటపెట్టకుండా** అవ్య. ఏమాత్రం శ్రమపడకుండా, అనాయసంగా. **కాలుబోసుకొను** (-పోసుకొను) అ.క్రి. కోలుకొను. **కాలుమడి** రూ.చూ. కాల్మడి. వి. **1.** మూత్రం ; **2.** పశువుల మూత్రబంధరోగం. **కాలుమడుఁచు** రూ. కాలుముడుఁచు, కాల్మడుఁచు. అ.క్రి. మూత్రవిసర్జనంచేయు. **కాలుమానిసి** రూ. కాలిమానిసి, వి. పాదచారియైన మనిషి, పదాతి. భార. భీష్మ. 3.97, క. కాల్-అళ్. సిపాయి ; త. కాల్-ఆళ్. సిపాయి, పదాతి దళం ; మ. కాల్-అళ్. సిపాయి, పదాతిదళం. **కాలుముడుఁచు** రూ. చూ. కాలుమడుఁచు. అ. క్రి. **1**. మూత్రవిసర్జనంచేయు ; **2.** అకారణంగాసిద్ధపడు. **కాలుముద్ద** రూ. చూ కాలిమొద్దు. వి. వంటెకునూలు చుట్టేటప్పుడు ముక్కుకు ఊనికగాపెట్టే మొద్దు. **కాలుమెడ** రూ. కాలిమెడ. వి. దొంగగొడ్డు పరుగెత్తకుండా కాలికి మెడకు కలిపి కట్టేకట్టు. **కాలుమొద్దు** రూ. చూ. కాలిమొద్దు. వి. పంటెకు నూలుచుట్టేటప్పుడు ముక్కుగా ఊనికగా పెట్టే మొద్దు. **కాలుమోపుబల్ల** వి. కుండల్ని నర్సేటప్పుడు మోకాలికింద మోపుగా పెట్టుకొనేదుక్క, **కాలుమ్రొక్కు** స. క్రి. నమస్కరించు. **కాలురావడఁదిరుగు (-తిరుగు)** అ. క్రి. కాళ్ళఅరిగిపోయేట్టుగా తిరుగు. ఉ. హరి. 1.131. **కాలురాయి**[2] రూ. కాల్రాయి. వి. నిట్రాటకు చుట్టూ పాతిన రాయి. **కాలురి** వి. ఒకవేటసాధనం, పశుపక్ష్యాదుల కాళ్ళు తగులుకొనేట్లాగ్గే ఉరి. ఉ. హరి. 4.22. < కాలు[2] + ఉరి. **కాలువల** వి. పశుపక్ష్యాదుల కాళ్ళకు తగులుకోటానికై వేటగాళ్ళు పన్నే వల. పి. శకు. 2.14. **కాలువురు** రూ.చూ. కాల్వురు. వి.బ.వ. కాలిబంట్లు. **కాలుసాగు** అ.క్రి. పశువులను కాలుసాగటానికి విడుచు. **కాలుసాచు(-చాచు)** రూ. కాలుచాచు, కాలుజాచు, కాల్సాచు. స.క్రి. ఆశించు. హర. 8.434. అ.క్రి. **1.** ప్రయత్నించు, సిద్ధపడు ; **2.** ప్రయాణమగు ; **3.** బాకీ ఎగ్గొట్టు ; **4.** కాలూను. **కాలుసేతులు కట్టించి తెచ్చు** స. క్రి. నిర్బంధంగా కొనివచ్చు. హంస. 3.141. **కాలూను** అ. క్రి. **1**. స్థిరంగా నిలుచు. శుక. 2.268 ; **2.** చొచ్చు ; **3**. అండదొరుకు < కాలు[2] + ఊను. **కాలూఁదు** అ.క్రి. **1.** కాలుపెట్టు. కాలుమోపు. శృం. నై. 5.127 ; **2.** పోవటానికి సిద్ధంగా ఉండు. హంస. 2.149 ; **3.** అగు, ఎక్కువకాలముండు. విక్ర. 2.226 ; **4**. ప్రవేశించు, చొచ్చు. వా.రా. 1.114. క. కాలూఱు. అడుగుపెట్టు, వచ్చు ; తు. కాయూరుని. అడుగుపెట్టు (ప్రవేశించు, వచ్చు ; త. కాల్-ఊన్ఱు. భూమిపై నిలదొక్కుకొను. < కాలు[2] + ఊఁదు. **కాలెత్తు**. అ. క్రి. **1.** చెడిపోవు ; **2.** పోరుకుసిద్ధమగు ; **3.** రతికి. < కాలు[2] + ఎత్తు. **కాల్కడ** రూ. కాలికడ. కాల్గడ. వి. కాళ్ళకడ, పండుకొనేటప్పుడు కాళ్ళుంచుకొనే శయ్యాభాగం.

భార. ఉద్యో. 1.65. కాల్కడియము రూ. కాలికడియము. వి. పాదవలయం, అందె. హంస. 1.79 ; 2. కాలికడియం. కాల్కొనివిల్చు స. క్రి. గట్టిగా ఎదిరించినిలబడు. కు. సం. 11.35. కాల్కొను² రూ. చూ. కాలుకొను². అ. క్రి. కాలుమోపు, నెలకొను, నిలుచు. హరి. ఉ. 9.98. కాల్గద (-కద) రూ.చూ. కాల్కద. వి. కాళ్ళకడ, పడుకునే టప్పుడు కాళ్ళుంచుకొనే శయ్యాభాగం. హరి. పూ. 1.87. కాల్గజ్జ (-కజ్జ) రూ. కాలికజ్జ. వి. అడిగర్ర, పాదుక. పండి. చ. 1.41. కాల్గజ్జగొను (-కొను) అ. క్రి. పాదధూళి తీసుకొను. పండి. చ. 1.118. కాల్జాప్పీట రూ. చూ. కాలుజాపుపీట. వి. 1. దబ్బారాట్నం. 2. రాట్నం అడుగుపట్టె. కాల్దమ్ము (-తమ్ము) రూ. కాలుదన్ను.అ. క్రి. కాలునిలుపు, కదలకనిలుచు. భార.మౌసల. 197. కాల్దారి రూ. చూ. కాలిదారి. వి. కాలితోవ. కాల్దివిటీ రూ. చూ. కాలుదివిటీ. వి. ప్రభువులు మొదలైనవారు నడిచేటప్పుడు పట్టేకాగడా. కాల్దెరువు (-తెరువు) రూ. చూ. కాలితెరువు. వి. కాలితోవ. జైమినీ భా. 2.5. కాల్దోమికడుగు (-తోమి కడుగు) స. క్రి. కాళ్ళుబాగా రుద్దుకొని కడుగుకొను. పండి. చ. ప్రథ. 2. ష. 298. కాల్ద్రవ్వు (-త్రవ్వు) రూ. చూ. కాలుద్రవ్వు. అ. క్రి. కారణంలేకుండా (కలహానికి) సిద్ధపడు. భార. శాంతి. 2.282. కాల్ద్రొక్కు (త్రొక్కు) రూ. చూ. కాలుద్రొక్కు. స. క్రి. 1. పెండ్లిఆడు. చంపూ. రా. 2.74. అ. క్రి. 1. ఎదురు పడు ; 2. నిలుచుండు. కాల్ద్రోవ (-త్రోవ) రూ. చూ. కాలి త్రోవ. వి. ఒకరు మాత్రం నడచిపోవటానికి వీలైనమార్గం, కాలిబాట. ప్రబోధ. 5.98. కాల్నడ రూ. కాలినడ. వి. కాలినడక, పదసంచారం. భార. భీష్మ. 1.154 ; విజ. కాలితో నడిచిపోవటానికి వీలయిన. జాహ్నవి. 2.123. క. కాల్నడె. కాలినడక ; త. కాల్నడై-. కాల్నడక రూ. కాలినడక. వి. కాలినడక, పదసంచారం. కాల్నడవాఁడు వి. పాదచారి, కాలినడకన పోయేవాడు. కాల్పట్టు రూ. చూ. కాలుపట్టు. స.క్రి. 1. నమస్కరించు ; 2. ఆశ్ర యించు. కాల్పడు రూ. కాలుపడు. అ.క్రి. 1. చిక్కుకొను. వేమన. 3.93 ; 2 కాలుపడు. కాల్పుట్లు వి.బ.వ. పుట్టిలో నాల్గోభాగం. కాల్బంటు రూ. చూ. కాలిబంటు. వి. కాలిబంటు. కాల్బందము రూ. కాలిబందము. వి. 1. బందంతాడు. చెన్నబసవ. 5.252 ; 2. చెట్టెక్క టానికి కాలికివేసేబందం. కాల్బలము రూ. కాలుబలము. వి. కాలితోనడిచే సేన. భార.ఆరణ్య. 2.221. మార్క. 8.104. కాల్మడి రూ. కాలిమడి. వి. 1. మూత్రం, ఉచ్చ. హరి. పూ. 6.5 ; 2. కాలుమడి. కాల్మరుఁచు రూ. చూ. కాలుమరుఁచు. అ. క్రి. మూత్ర విసర్జనంచేయు. కాల్మటురు వి. మరుతురులో నాల్గవ భాగం. కాల్రాయి రూ. చూ. కాలురాయి². వి. నిట్రాటకు చుట్టూపాతిన రాయి. కాల్వరు రూ. కాలువరు. వి.బ.వ. పదాతులు, కాలిబంట్లు. భార. ఆది. 1.80, కు. సం. 11.35. కాల్సాచు(-చాచు) రూ. చూ.కాలుసాచు. అ.క్రి. అకారణంగా సిద్ధపడు. కళా. 1.149; 2. దండెత్తు. శేష. 4.90 ; 3. ప్రయత్నించు. రామలిం.శ. 51. కాళ్లకుపోవు అ. క్రి. మలవిసర్జనకు వెళ్ళు. కాళ్లజెఱ్ఱి వి. కర్ణజలూక, చెవిలో ప్రవేశించేజెఱ్ఱి. ఆం. భా. 2. 88 ; కువి. కాసెక్ర్రి. జెఱ్రి. కాళ్ళనిచ్చెన వి. రెండుపొడుగాటి కర్రలకు (మామూలుగా వెదురు) అడ్డకర్రలను బిగించి చేసిన నిచ్చెన. కాళ్ళనుగ్రుమ్ము (-క్రుమ్ము) స. క్రి. తన్ను. కాళ్ళబాతు వి. కాలుపొడుగు మనిషి. కాళ్ళవేళ్ళ బడు అ. క్రి. మిక్కిలి దీనంగా ప్రార్థించు. కాళ్ళపీట స. క్రి మోకాళ్ళపైన కుండను పెట్టుకొనినరుచు. కాళ్ళాడ కుండు అ. క్రి. ఏమీతోచకపోవు. కాళ్ళు వి.బ.వ. 1. రెండువస్తువులు, జత ; 2. పాదాలు. కాళ్ళుగుంజు అ. క్రి. కాళ్ళునొప్పులు పుట్టు. కాళ్ళుతీయు అ. క్రి. కాళ్ళునొప్పులు పుట్టు.

కాలు³ వి. పొలం.

కాలుగచ్చు రూ. చూ. క్రాలుగచ్చు. వి. బావంజి.

కాలురాయి¹ రూ. చూ. కారురాయి. వి. కట్టుడురాయి.

కాలువ రూ. కాలవ, కాల్వ. వి. 1. పరంపర. భార.భీష్మ. 3.234 ; 2. నీళ్ళుపోవటానికి తవ్వినమార్గం, కుల్య.ఆము. 6.8.

క. కాల్, కాలివె, కాలువె, కాల్వె, కావలె. నీటి ప్రవాహం, కాలువ, ఆశ్వానం ; తు. కాలివె. వ్యవసా యానికి నీటి పారుదల కాలవ, కాలువ ; త. కాల్. కాల్-వాయ్, వాయ్-క్కాల్. నీటిపారుదల కాలవ ; మ. వాయ్ క్కాల్. చిన్న లేక సన్నని కాలవ. పో. చూ. త. కాల్.

పో. చూ. సం. ఖల్ల-.కాల్య, కందకం ; ప్రా. ఖల్ల-ఖాల-.

కాలువకట్లు వి.బ.వ. గ్రామంలో సమిష్టి కాలువ తవ్వటంలో విధింపబడిన జరిమానాలు. కాలువకుపోవు అ. క్రి. బహిర్భూమికి వెళ్ళు. కాలువక్రంత వి. దొరువూ రొంగా. సుద. 4.69. కాలువతట్టు వి. బహిర్భూమికి వెళ్ళటం. కాలువవనిముఖాలు వి.బ.వ. కాలువ మరమ్మ తులు. కాలువవంపు వి. కాల్వపారకపుపొలం, కాలువ కింద నీరు పారే పొలం. కాలువలుగట్టు (-కట్టు) అ. క్రి. ప్రవహించు, ఏకధారగా వెడలు. ఉ. హరి. 1.148.

కాలూను చూ. కాలు².

కాలూఁదు చూ. కాలు².

కాలెండరు రూ. చూ. కేలెండరు. వి. తారీకుల సూచిక.

కాలెత్తు చూ. కాలు³.

కాలేజి రూ. కాలీజు, కాలేజీ. వి. కళాశాల.

ఇం. *College*. కళాశాల.

< ఇం. College.

కాలేజిబార్డరు వి. నాలుగయిదు వరసల్లో ఏటవాలుగా పోగులు పడేట్లునేసిన అంచు.

ఇం. *College border*.

< ఇం. College border. (అర్థవిపరి.).

కాలేజీ రూ.చూ. కాలేజి. వి. కళాశాల.

కాల్కడ చూ. కాలు².

కాల్కడియము చూ. కాలు².

కాల్కొవివిల్చు చూ. కాల్కొను[2].
కాల్కొమ[1] చూ. కాలు[1].
కాల్కొమ[2] చూ. కాలు[2].
కాల్గడ చూ. కాలు[2].
కాల్గట్టి చూ. కాలు[2].
కాల్గట్టిగొను చూ. కాల్గట్టి.
కాల్గాస్ వి. వంటచెరకుగా ఉపయోగపడే వాయు విశేషం.
ఇం. *Calgas*. కాల్టెక్స్ కంపెనీ తయారుచేసే వాయువు.
< ఇం. Calgas.
కాల్చిగంపలకెత్తు చూ. కాల్చు.
కాల్చు చూ. కాలు[1].
కాల్చుకొనితిను చూ. కాల్చు.
కాల్జాప్పట చూ. కాలు[2].
కాల్తట్టు పో.చూ. కాలువతట్టు. వి. బహిర్భూమికి వెళ్ళటం (కాలువవైపువెళ్ళటం మామూలు గనుక "కాలువతట్టు" "కాల్తట్టు" గా మారిఉండవచ్చు).
కాల్దన్ను చూ. కాలు[2].
కాల్దారి చూ. కాలు[2].
కాల్దివిటీ చూ. కాలు[2].
కాల్దెరువు చూ. కాలు[2].
కాల్దోమికదుగు చూ. కాలు[2].
కాల్ద్రివ్వు చూ. కాలు[2].
కాల్ద్రొక్కు చూ. కాలు[2].
కాల్ద్రోవ చూ. కాలు[2].
కాల్నడ చూ. కాలు[2].
కాల్నడక చూ. కాలు[2].
కాల్నడవాఁడు చూ. కాలు[2].
కాల్పట్టు చూ. కాలు[2].
కాల్పడు చూ. కాలు[2].
కాల్పించు చూ. కాలు[1].
కాల్పు చూ. కాలు[1].
కాల్పుట్లు చూ. కాలు[2].
కాల్పుపోవు చూ. కాలు[1].
కాల్పుబండ చూ. కాలు[1].
కాల్పురావ చూ. కాలు[1].
కాల్పురాయి చూ. కాలు[1].
కాల్పువడు చూ. కాలు[1].
కాల్పోడ చూ. కాలు[1].
కాల్బంటు చూ. కాలు[2].
కాల్బందము చూ. కాలు[2].
కాల్బలము చూ. కాలు[2].
కాల్బాలు వి.బ.వ. ఒకదినుసు వడ్లు.
కాల్మడి చూ. కాలు[2].
కాల్మడుఁచు చూ. కాలు[2].
కాల్మఱుతురు చూ. కాలు[2].
కాల్రాయి చూ. కాలు[2].
కాల్వ రూ.చూ. కాలువ. వి. కాలువ. రం.రా. సుందర. 240.
కాల్వడి చూ. కాలు[1].
కాల్వురు చూ. కాలు[2].
కాల్వాచు చూ. కాలు[2].
కాళ రూ. కాళి, కాళియ, కాళె. వి. బూరకొమ్ము, వాద్య విశేషం. పండి. చ. 5.358.
సం. కాహలా. ఒకరకమైన వాద్యం; ప్రా. కాహల-, కాహలఅ, కాహలా; మ. కాహలా. సంగీతవాద్యం.
క. కాళె, కాహలె; త. కాళమ్. బాకా, కొమ్ము; మ. కాళాంజి.
<ప్రా.కాహల-
కాళంగి వి. ఒకకులం పేరు.
కాళంజి రూ. కళాంజి, కాళంజిక, కాళాంజి[1]. వి. తమ్మపడిగం, తమ్మ ఉమిసేపాత్ర. ప్రబా. 2.15.
క. కాళంజి, కాళాంజి. ఉమ్మువేసేపాత్ర, వాసన నీళ్ళు చల్లే వెండి లేక ఇత్తడి పాత్ర; త. కాళాంచి. ఉమ్మువేసేపాత్ర, తవలపాకు పెట్టేపాత్ర (పిరపోత); మ. కాళాంజి, కాళాంచి. ఉమ్మువేసే పెద్దపాత్ర, బాకా రూపంలో వెండి లేక బంగారం జడకుచ్చులు.
కాళంజిక రూ.చూ. కాళంజి. వి. ఉమ్మితొట్టె. ఉ.రా. 8.313.
కాళత్తి వి. ఒక పవిత్ర శైవక్షేత్రనామం, కాళహస్తి. బసవ. 204.
సం. కాళహస్తి-. సుప్రసిద్ధశైవక్షేత్రం.
< సం. కాళహస్తి .
కాళాగజ్జ చూ. కాలు[2]. వి. బాలక్రీడావిశేషం, పిల్లలు కాళ్ళు దాపి ఆడేఆట.
కాళాంజి[1] రూ.చూ. కాళంజి. వి. తమ్మపడిగం, ఉమ్మువేసే పాత్ర. రాజ. చ. 3.202.
కాళాంజి[2] వి. నెమలి ఈకలతో చేసిన (కుంచె) చీపురు.
కాళి రూ.చూ. కాళ. వి. బూరకొమ్ము, వాద్యవిశేషం.
కాళియ రూ.చూ. కాళ. వి. బూరకొమ్ము, వాద్యవిశేషం. అష్టమ.క. 4.198 పు. 22. పం.
కాళీ రూ.చూ. ఖాళీ. విణ. శూన్యమైన. వి. ఖాళీ, శూన్య భాగం.
కాళీబిళ్ళ వి. బండి కుండకు సాయిమేకుకు మధ్యనున్న సందులో ఇరుసుకు వేసినబిళ్ళ.
కాళె రూ.చూ. కాళ. వి. బూరకొమ్ము.
కాళ్లకుపోవు చూ. కాలు[2].
కాళ్లదెబ్బ చూ. కాలు[2].
కాళ్ళవిచ్చెవ చూ. కాలు[2].
కాళ్ళమ్రగుమ్ము చూ. కాలు[2].
కాళ్ళబాతు చూ. కాలు[2].
కాళ్ళవేళ్ళబడు చూ. కాలు[2].
కాళ్ళపాటు చూ. కాలు[2].
కాళ్ళాడకుండు చూ. కాలు[2].
కాళ్లాము (కాళ్ళ+ఆము) వి. సుమారు 80 పొయ్యిబండి అయిదారు అంతస్తులుగా పేర్చబడిన లక్ష ఇటుకలను కాల్చే పెద్దబట్టి.
కాళ్ళు చూ. కాలు[2].

కాళ్ళగుంజ చూ. కాలు[1].
కాళ్ళతీయు చూ. కాలు[2].
కావం విశ. ఖాయమైన, నిర్ధారణమయిన.
కావగు అ.క్రి. ఎఱ్ఱనగు, కావిఅగు.
    < కావి + అగు.
కావచ్చు చూ. అగు. అ.క్రి. 1. పూర్తికావడానికి సిద్ధమగు. భార. ఆది. 5.8 ; 2. కానోవు ; 3. ఊహను తెలువు తుంది.
కావంచి రూ.చూ. కామంచి. వి. నిమ్మగడ్డి, తృణవిశేషం. ఆం.బా. 2.76 (Cympogon eaesius).
కావటి రూ.చూ. కావడి[1]. వి. కావిడి.
కావటిఉట్లు చూ. కావడి[1].
కావటికొమ్ము చూ. కావడి[1].
కావటిచేర్లు చూ. కావడి[1].
కావటిటప్పాలు చూ. కావడి[1].
కావటిబద్ద చూ. కావడి[1].
కావటిమట్టు చూ. కావడి[1].
కావడము చూ. అగు. వి. అవటం.
కావడి[1] రూ. కాడి, కాటి[2], కాంది, కాఁడి[1], కావటి, కావిడ, కావిడి, గావుడి. వి. ౙౌ. అనా. నీళ్ళు మొ. మోయటానికి రెండు కొనలను ఉట్లమర్చిన వెదురు బద్ద. భార. మౌసల. 29.

పో.చూ. సం. కాచ-, కాఙ-. కావడి ; ప్రా. కాయ, కావ. కావడు-కహార్ క్యామె ; మహా. కావడ్. దే. ప్రా. కావ, కావడమ్ ; అ.మా. కావరర.

క. కావడి, కాగడి ; తు. కావడి ; త. కావటి, కా, కావ్రు, కావ్రుతటి, కావ్రు, వోర్. ; మ. కావటి, కావ్ర, కావ్రుక, కావిక్క. ; గోం. కాంఙానా. ; కొండ. కాంజ్, కాస. ; పర్జి. కావ, కాజ, కాచన్, కాఁన్. ; ఒల్లా. కానల్, కాఁజ్, కాన్. ; కుఇ. కాస. ; కువి. కాంజూ, కాచ. ; కొలా. కావఙ్. ; గ. కానల్, కాంజ్, కాఁజ్ ; కాఁన్.

కావటిఉట్లు రూ.చూ. కావడియుట్లు. వి.బ.వ. కావడి రెండు చివరల తాళ్ళతో అల్లిన ఉట్లు. కావటికొమ్ము వి. కావడి బద్దచివర. కావటిచేర్లు రూ.చూ. కావడిచేఋలు. వి.బ.వ. కావడితాళ్ళు. కావటిటప్పాలు వి.బ.వ. కావడిలో తెచ్చిన ఉత్తరాలు. కావటిబద్ద రూ. కావిటిబద్ద. వి. కావడికి కట్టిన బద్ద. కావటిమట్టు రూ.చూ. కావడిమట్టు. వి. కావిడికి కట్టే పొడవైన ఉట్టి. కావడికుండలు వి.బ.వ. కావడి కొయ్యకు రెండువైపుల నీళ్ళు మోయడానికి అమర్చిన రెండు మామూలు కడవలు. కావడిచుక్కలు వి.బ.వ. బృహస్పతి కిందివైపున మూలగా ఉండే రెండుచుక్కలు. కావడిచేఋలు రూ. కావటిచేర్లు. వి.బ.వ. కావడితాళ్ళు. కావడించు స.క్రి. 1. కావడి లాగ కాళ్ళూ చేతులూ కట్టి అటూఇటూ వేలాడదీసి కఱ్ఱ కావడి లాగ చేయు. కు. సం. 2.84 ; 2. కావడిలోపెట్టు. పాండు. 3.89 ; 3. కావడిలో పెట్టి తేవటానికి వీలగు. సుదంతా. 3.195 ; 4. కావడిగా కట్టు. కావడి పాటువడు అ.క్రి. నీళ్ళు మోయు. కావడి పాలు రూ.చూ. కాడిపాలు. వి. ఆసామి కౌలుదారు తన నాగలితో దున్ని పంట చెరి సగం పంచుకొనే పద్ధతి. కావడిపెట్టె వి. బోషాణం వలె చిన్నదిగా ఉండేకొయ్యపెట్టె. కావడిబద్ద రూ. కావటిబద్ద. వి. కావడికోసం ఉపయోగించే కఱ్ఱ. కావడిమట్టు రూ. కావటిమట్టు. వి. కావడిఉట్టి. కావడి మాను వి. నాగలి, మోట, బండి మొ. లాగటానికి ఎద్దుల మెడమీద మోపే అడ్డపట్టె. కావడియుట్లు (-ఉట్లు) రూ. కావటిఉట్లు. వి.బ.వ. కావిడి రెండు చివరల తాళ్ళతో అల్లిన ఉట్లు. కావడివడుగు వి. నీళ్ళకావడితెచ్చే బ్రాహ్మ ణుడు. కావడివాఁడు వి. కావడి మోసేవాడు.
కావడి[2] చూ. కాడి. వి. బండి లాగే ఎద్దుల మెడలపై మోపే కొయ్య.
కావరము రూ. కావలము. వి. 1. గర్వం, మదం. భార. ఉద్యో. 3.28 ; 2. కొవ్వు.

క. కావర, కావ్రర, కావొఱర.కోపం ; పో.చూ. త. కాయ్‌వ్పు. అయిష్టం, అసహ్యం.

కావరమువట్టు అ.క్రి. పొగరెక్కు. హంస. 5.167. కావరి వి. 1. దుర్మదం కలవాడు. ఆం.బా. 3.7 ; 2. ధూర్తుడు. కావరించు అ.క్రి. 1. కావరం కలవాడగు, గర్వించు, పొగరెక్కు. పరమ. వి. 2.39 ; 2. మదించు. కావరితనము వి. గర్వం, అహంకారం. కావరుఁడు రూ.చూ. కావలుఁడు. వి. 1. కావరం కలవాడు. భార.ఆరణ్య. 6.62 ; 2. దుర్మదుడు.
కావరి చూ. కావరము.
కావరించు చూ. కావరము.
కావరితనము చూ. కావరము.
కావరుఁడు చూ. కావరము.
కావలచు చూ. అగు. అ.క్రి. అగు, కావలయు. ఆము. 6.66.
కావలము రూ.చూ. కావరము. వి. 1. మదం. శృం.నై. 8.196 ; 2. దురాచారం. విష్ణు.పు. 2.286 ; 3. పాపం. విష్ణు.పు. 3.135 ; విశ. గర్వంకల.

కావలుఁడు రూ. కావరుఁడు. వి. గర్వంకలవాడు. కు.సం. 5.79.
కావలయు పో.చూ. అగు. అవ్య.ద్రు. ఊహను తెలుపుతుంది, కాబోలు. భార.ఆది. 3.115. అ.క్రి. 1. గర్హణాన్ని తెలువు తుంది. కాశీ. 7.49 ; 2. ఇష్టమగు, కోరు. విప్ర. 5.72 ; 3. సంబంధంకలిగిఉండు, బాంధవ్యంకలుగు. ఉ.రా. 4.216 ; 4. ఆవశ్యకమగు, అవసరమగు. ఇందు. 2.5 ; 5. అగు, శాస్తియగు.

కావలసినంత అవ్య. సమృద్ధిగా. కావలసినవాడు చూ. అయినవాడు. వి. ఆప్తుడు, ఇష్టుడు.
కావలసినంత చూ. కావలయు.
కావలసినవాడు చూ. కావలయు.
కావలి చూ. కాయు[2]. వి. 1. రక్షణ, కాపు. ఉ. హరి. 2.138 ; 2. నిర్బంధం, బంధనం.

కావలికాఁడు వి. 1. రక్షకుడు, కాచేవాడు. కాళ. 1.63 ; 2. కావలిఉండే నౌకరు. క. కావలిగారు. కాపలాకాసే వాడు. కావలికాచు స.క్రి. కావలిఉండు. కావలివని వి. మూలలు

వచ్చేలట్టుగా కొయ్యబిగింపుచేయడం. **కావలిపెట్టు** యా.చూ. కావలిబెట్టు. స.క్రి. 1. బంధించు. యయా. 4.8. ; 2. రక్షకుడిగాఉంచు, కాపుదలఉంచు. **కావలిబొట్టు** వి. బిడ్డలకు రక్షగాఉండే నల్లనితిలకం. **కావలియగు(-అగు)** అ.క్రి. రక్షకు డ(ల)గు భార.భీష్మ. 1.174. **కావలియుండు(-ఉండు)** అ.క్రి. రక్షకుడు(లు)గాఉండు. మై.రా. 2.156. **కావలియొసఁగు (-ఒసఁగు)** స.క్రి. రక్షణనిచ్చు. **కావలివాఁడు** వి. కాచే వాడు, రక్షకుడు. భార. విరా. 4.192. **కావలివెట్టు (-పెట్టు)** రూ. కావలిపెట్టు. స.క్రి. 1. రక్షకుడుగాఉంచు. భార.శల్య. 2.26; 2. బంధించు. **కావళులుపెట్టు** రూ. కావళులువెట్టు. స.క్రి. రక్షకులనుగాఉంచు, **కావళులువెట్టు(-పెట్టు)** రూ.చూ. కావళులుపెట్టు. స.క్రి. రక్షకులుగా ఉంచు. నిరంకు. 4.70.

కావలిచెట్టు వి. కొండల్లో పెరిగేఒకవిధమైనచెట్టు.

కావలుకారు వి. ఒకరాజకీయోద్యోగి.

కావలుఁడు చూ. కావలము.

కావలె అ.క్రి.ద్రు. 1. ఆవశ్యకమగు, కావలయు. భార.ఆది. 4.177 ; 2. గర్భాన్ని తెలుపుతుంది. నరస. 2.47 ; 3. అవసరమగు , 4. కోరు ; 5. కావలసియుండు, జరగ కుండు ; 6. శాస్త్రితగియుండు.

ప్రో.చూ. క. అగలెవెయ్కు, అగబెకు. కావలసిఉండు ; తు. అవోడు ; త. అకుఅ, అగు, పూర్తిఅగు.

కావళులుపెట్టు చూ. కావలి.

కావళులువెట్టు చూ. కావలి.

కావవేయు రూ.చూ. కావువేయు. స.క్రి. మామిడిపళ్లు పండ టానికి గడ్డిలోపెట్టి ముగ్గవేయు, మాగవేయు.

కావా వి. అశ్వాలమండలాకారగతి, అశ్వగతివిశేషం. పె.భద్రా. 1.41.

కావాకదము వి. అశ్వమండలాకారగతి. **కావాతిరుగు** అ.క్రి. గుర్రం మండలాకారంగా తిరుగు. **కావాబల్ల** వి. ఒకతరహా పలక.

కావి విశ. ఎఱ్ఱని, అరుణం. కు.సం. 5.139 ; భార.శల్య. 2.101 ; వి. 1. కాషాయవస్త్రం, ఎఱ్ఱబట్ట. పారి. 1.115 ; 2. ఎరుపు. ఆం.భా. 1.108.

క. కావి, ఎఱ్ఱమట్టి, ఎఱ్ఱరంగుబట్ట ; తు. కావి, కావె. ఎరుపు ; త. కావి, చెప్పువ్, చె. ఎఱ్ఱరంగు ; మ. కావి, చొవ్వ, చె. ; కో. కయ్వ్. కాషాయవస్త్రం.

కావికోక వి. గోధుమరంగుచీర. **కావిగాను (-కాను)** అ.క్రి. ఎఱ్ఱనగు, ఎఱ్ఱపడు. మను. 2.71. **కావిగోఁచిదారి** వి. సన్యాసి. ఆం.భా. 2.176. **కావిచీర** వి. కాషాయ వస్త్రం. **కావికాలుపు** రూ. కావికాల్పు. వి. సన్యాసి, కాషాయధారి. **కావికాల్పు** రూ.చూ. కావికాలుపు. వి. సన్యాసి, కాషాయదారి. **కావిపుట్టగోఁచులసామి** వి. సన్యాసి, యతి. ఆం.వా.సం. 2.2. **కావిరావిరంగు** వి. ఇటికరాతి రంగు. **కావిజా** రూ. కావిజాయి. వి. పద్మరాగం, కెంపు. **కావిజాయి** రూ.చూ. కావిజా. వి. 1. ఎఱ్ఱనిసుద్దరాయి, జేగురురాయి ; 2. కెంపు. **కావులు** వి.బ.వ. యతిశాటీలు. **కావులుగలాఁడు** వి. సన్యాసి. సాం.ని. 2.7. వ్యు. కావిరంగు బట్టలు గలవాడు.

కావించిచెప్పు చూ. కావించు.

కావించు చూ. అగు. స.క్రి. 1. చేయు, చలుపు. భార. ఆది. 1.114 ; 2. కలిగించు, లభింపజేయు. భార.అరణ్య. 1.235 ; 3. సృజించు, నిర్మించు. భార.శాంతి, 6.479 ; 4. ఆరోపించు. భాస్క.రా. కిష్కిం. 4.53 ; 5. సిద్ధం చేయు. కాశీ. 3.212 ; 6. నెరవేర్చు, సఫలంచేయు. పారి. 4.12. 7. రచించు. విష్ణుపు. పీఠి. 25.

కావించిచెప్పు స.క్రి. లేనిపోనివి కల్పించిచెప్పు.

కావిటిబద్ద చూ. కావిడి.

కావిఁడ రూ.చూ. కావడి[1]. వి. కావిడి.

కావిడి రూ.చూ. కావడి[1]. వి. పొడుగాటి కఱ్ఱకు రెండు అంచుల్లోను బరువును వేలాడదీసి మోసేసాధనం.

కావిటిబద్ద రూ.చూ. కావటిబద్ద. చూ. కావిడి. వి. ఇరువైపులా కావిడికుండల్ని కట్టడానికి వాడే వెదురుబద్ద. **కావిడిబుంగ** వి. కావిడి కఱ్ఱకు అమర్చే నీళ్ళకడవ.

కావిరి వి. 1. పొగవంటినల్లని పదార్థం. భార. అరణ్య. 1.182 ; 2. నలుపు. కృష్ణవర్ణం. ఉ.హరి. 5.216 ; విశ. నల్లని. విష్ణు పు. పూ. 3. ఆ.

క. కావళ, కావ్పళ, గావళ ; ప్రో.చూ. త. కార్.

కావిరికప్పు అ.క్రి. నల్లనగు, కావిరిపర్చు. **కావిరిబొట్టు** వి. పీడాపరిహారార్థం శిశువులకు పెట్టేనల్లనిబొట్టు. భాగ. 10. పు. 297. **కావిరివిరియు** అ.క్రి. నల్లదనం వ్యాపించు.

కావిలిగడ్డ వి. చిలగడదుంపజాతికి చెందినగడ్డ.

కావిలించుకొను స.క్రి. కౌగలించుకొను.

కావిశము వి. చేప ? మొసలి ? గంధ. 1 6.

కావిళ్ళు వి.బ.వ. కావలాకాయడం.

కావు[1] వి. 1. రోదన ధ్వనికనుకరణం. హరి.పూ. 5.150 ; 2. కాకరుతం.

క. కావ్ప, కా. ధ్వన్యనుకరణం; త. కువా-క్, కువా. రోదన ధ్వని, ధ్వన్యనుకరణం.

కావునవేడ్చు అ.క్రి. ఎలుగెత్తి ఏడ్చు. <కావు[1]+-నన్+ఏడ్చు.

కావు[2] వి. 1. దొంగలు ఇతరులకు కనపడకుండా ఉండటానికి పెట్టుకునే తిలకం. వేంక. పంచ. 3.199 ; 2. వశీకరణానికి పెట్టుకొనే అంజనం. వసు. 5.118.; 3. దయ్యాలను విడిపించే మాంత్రికులు ధరించే తిలకం. ప్రబంధ. 72.

క. కాపు కాపూ, కావ్పు. రక్షణ ; త. కావ్పు. నుదుటి మీదపెట్టే మంత్ర తైలం, కావ్పు-కా-పొట్టు ; మ. కావ్ఫు. నుదుటిమీదనల్లని మచ్చ.

కావువించు స.క్రి. బొట్టుపెట్టు.

కావు[3] వి. 1. పాతరలోనగువానిపైకప్పు. మను. 4.60 : 2. పాతర ; 3. నేల పాతరకు కట్టేరాతి కట్టడం ; 4. కాయలను ముగ్గపెట్టటం, 5. ఆము కాల్పులో వేడి ; 6. నలుపు.

క. కప్పు, కప్పు, కప్పల్, క్ అప్పు. తవ్వు, గబ్బరిసు, తవ్వు, గోడకిందతవ్వు ; తు. కర్పు. ; త. కాప్పు, కా(త్త్-ల్ప్-),

కావుగప్పు (-కప్పు) స.క్రి. అంతట గప్పికొని పోవు.

కావురుగప్పు. **కావుడించు** స.క్రి. పళ్ళుకావునుంచి తీయు. **కావుపట్టు** స.క్రి. 1. మిక్కిలి బాధించు, యాతన పెట్టు. నవనాథ. 1.48, 25 ; 2. మాగవేయు, చితకతన్ను. **కావుపాఁతర** 1. భూమిలో చుట్టురాళ్ళుకట్టి, గింజలు పోసు కొనటానికి ఉపయోగించేగుంట. 2. భూమిలోదించి ఉంచి, ధాన్యం పోసిపెట్టుకొనటానికి ఉపయోగించే పెద్ద మట్టి బాన ; 3. బలిఇచ్చిన వస్తువులను పాతిపెట్టినది ; 4. పొగాకుకు నారువేయటానికి తవ్వినగొయ్యి ; 5. నేల పాతర. **కావుపెట్టు** స.క్రి. పండించు. **కావువచ్చు** అ.క్రి. మాగి పండ్లకు మంచిరంగువచ్చు, కావువేయటంచే పండు. **కావువేయు** రూ. కావవేయు, కావేయు. అ.క్రి. గాలిచొరకుండ గడ్డి మొదలైనవి కప్పి పచ్చికాయలు పండవేయు. **కావేయు** రూ.చూ. కావువేయు. అ.క్రి. గాలిచొరకుండ గడ్డి మొ. వాటినికప్పి పచ్చికాయలు పండవేయు.

కావుట చూ. అగు. రూ. కావుడు. వి. అవటం. భార. ఆది. 1.138.

త. అకుతల్.

కావుడు రూ.చూ. కావుట. వి. అవటం. కు.సం. 6.116.

త. అకుతల్.

కావుత రూ. కాత[1]. అవ్య. 'అగు' ధాతువుయొక్క ఆశీరాద్యర్థక ప్రత్యయాంత రూపం, ఆశీరర్థకం. భార. ఆది. 8.287.

కావుదిగు అ.క్రి. 1. పశువులు ఒకదానినొకటి పొడవటంవల్ల కడుపువాచు ; 2. కడుపుబ్బు.

కావున రూ.చూ. కాన[3]. అవ్య. ద్రు. 1. హేతువును తెలిపేది. భార. ఆది. 4.142 ; 2. కాబట్టి, అవటంచేత.

కావురు వి. 1. రాత్రుల్లో కింది వెలుతురు శాఖ ఆకాశంలోకి వ్యాపించిన కాంతి ; 2. సంధ్యాసమయంలో సూర్యుని కిరణాలవల్ల మేఘాల్లో ఏర్పడే ఎర్రరంగు.

కావురుగవ్వు (-కవ్వు) స.క్రి. కావుగప్పు. **కావురుగ్రమ్ము** (-క్రమ్ము) అ.క్రి. ఎర్రమబ్బువేసి ఎర్రగా కాంతివచ్చు. **కావురుమబ్బు** వి. దట్టంగా ఆవరించిన నల్లమబ్బు.

కావులు చూ. కావి.

కావులుగలాఁడు చూ. కావి.

కావేయు చూ. కావు[3].

కావేరిగుఱ్ఱములు వి.బ.వ. ఉత్తమజాతికి చెందిన గుర్రాలు. బాగాపరిగెత్తేగుర్రాలు. మొల్ల. సుందర. 172.

కావేశి రూ.చూ. కావేషము. వి. ద్వేషం, కార్పణ్యం.

కావేషము రూ. కావేశి, కావేషి, కావేషీ. వి. విరోధం.

కావేషి రూ.చూ. కావేషము. వి. పగ, వి. విరోధం.

కావేషీ రూ.చూ. కావేషము. పగ, విరోధం.

కావోను అవ్య. 'కావచ్చును' అనేదానికి భ్రష్టరూపం. బహుశా అని అర్థం.

కాశి[1] రూ.చూ. కాసె[2]. వి. గ్రావకారుడు.

కాశి[2] రూ.చూ. కాసె[4]. వి. 1. పశుయోని ; 3. తోక కిందిభాగం.

కాశపల్ల రూ.చూ. కాశిపల్ల. వి. కుండలకు కుతికకింది గీతలు గీయడానికి వాడే బోదపుల్ల.

కాశరాయి రూ.చూ. కాశెరాయి. వి. ఎర్రకంచురాయి.

కాశికూర రూ.చూ. కాసికూర. వి. ఒకరకంకూర.

కాశికోక రూ.చూ. కాసెకోక. వి. సన్ననిబట్ట.

కాశిగడ్డి వి. పునుక గడ్డి.

కాశిపల్ల రూ. కాశపల్ల. వి. కుండలకు కుతికకింద గీతలు గీయడానికి వాడే బోదపుల్ల.

కాశిబేడ రూ.చూ. కాసిబేడ. వి. మెడలో వేసుకొనే ఒకరక మైన పతకం.

కాశిరాయి రూ.చూ. కాశెరాయి. వి. ఎర్రకంచురాయి.

కాశిరాయికట్టుబడి వి. మూగకట్టు, మొనరాయి కట్టుబడి, మోటుదారి, మోడిరాయి కట్టుబడి, సాధారణకట్టు, చెక్కని రాళ్ళతో కట్టే పద్ధతి.

కాశిరేగు వి. ఒకరకమైన రేగుపండు.

కాశివాడు రూ.చూ. కాసెవాఁడు. వి. రాళ్ళుచెక్కడం, రాళ్ళతో ఇళ్ళుకట్టడం చేసేవాడు.

కాశిసంకటము వి. గ్రహణి, సులిగడుపు, శీతబేది.

కాశీకోక రూ.చూ. కాసెకోక. చూ. కాసియ. వి. నడుముకు కట్టుకునే గట్టి సన్నని బట్ట.

కాశీచుక్క వి. ధ్రువనక్షత్రం.

కాశీరోగం వి. మూత్రం ఎర్రగావచ్చే ఒకరకం ఉష్ణరోగం.

కాశె చూ. కామంచి. వి. బోదగడ్డి వంటి తృణవిశేషం.

కాశెపని రూ.చూ. కాసెపని. వి. రాళ్ళుమలిచేపని.

కాశెరాయి రూ. కాశరాయి, కాశిరాయి. వి ఎర్రకంచురాయి.

కాశెవాడు రూ.చూ. కాసెవాఁడు. వి. రాళ్ళు చెక్కడం, రాళ్ళతో ఇల్లు కట్టడం చేసేవాడు.

కాశోడు రూ.చూ. కాశెవాఁడు. వి. రాళ్ళుచెక్కడం రాళ్ళతో ఇళ్ళుకట్టడం చేసేవాడు.

కాష్టము వి. చితి, శవదహనానికి ఏర్పరచిన కట్టెలకుప్ప.

సం. కాష్ఠ. కర్ర-.

<సం. కాష్ఠ-(అర్థవిపరి).

కాష్టు వి. సారవంతం చేయటం.

హిం. కాశ్త్. వ్యవసాయం ; ఉ. కాశ్త్. వ్యవ సాయానికనువుగావుండే ప్రాంతం ; పార. కాష్తన్. భూమిని వ్యవసాయానికి అనువుగాచేయటం ; కాష్త, పరిశ్రమించటం ; అర. కాష్తన్. భూమిని వ్యవసా యానికి అనువుగా చేయటం.

<ఉ. కాశత్.

కాసె రూ.చూ. కాసె[1]. వి. వెనక్కి బిగించి కట్టేకోక, చీర, వస్త్రం. అని. 4.34.

కానరము చూ. కాన. వి. కాసెకోక.

కాసండి రూ.చూ. కాచండి. వి. పానపాత్ర.

కాసనామర వి. 'కాసెగడ్డి' తినటం వల్ల వచ్చే నాముజబ్బు.

కాసంత చూ. కాను.

కానర రూ. కాంచర. కాఁచర, కాఁజర. వి. 1. వృక్షవిశేషం, కాళహర. కాశీ. 3.23 ; 2. అడవుల్లోను, మెరకనేలల్లోను ఎక్కువగా పెరిగే తీగమొక్క (Luffa tuberosa).

సం. కాసారి- ఓషధీ విశేషం.

<సం. కాసారి-.

కానరకూవర వి. 1. చెడటం ; 2. నెరవేరక పోవటం.

కాసరహూసరచేయు స.క్రి. చిందరవందరచేయు. కాసరతీఁగె వి. దట్టంగాఉండే ఒకరకమైన తీగ.

కావరవంట్లు వి.బ.వ. బ్రాహ్మణులు పెళ్ళిలో వాడే నాలుగు అరివేణిపాత్రలు.

కాపరలు వి.బ.వ. ఒకరకం ధాన్యం. ప్రబంధ. 112.

కానరవడ్లు చూ. కానరలు. వి.బ.వ. ధాన్య విశేషం.

కానరికుండలు వి.బ.వ. పెండ్లిలో పెట్టేనగం ఐరేణికడవలు (8 కుండలు).

కాసలవాడు రూ. కానల్నాడు. వి. 1. ఒకానొక దేశం. క్రీడా. 14 ; (ఇక్కడినుండి వచ్చిన బ్రాహ్మణులను కానలనాటి వారంటారు) ; 2. కోనలదేశం ; 3. కోసలదేశం నుండి వచ్చిన బ్రాహ్మణ జాతి.

కావల్నాడు రూ.చూ. కానలనాడు. వి. 1. ఒకానొకదేశం. క్రీడా. 44 ; 2. కోనలదేశం ; 3. కోనలదేశం నుంచి వచ్చిన బ్రాహ్మణ జాతి.

కాపా రూ.చూ. ఖాసా. వి. దాసీసంతతి.

కాసావాఁడు వి. 1. బానిస, దాసీపుత్రుడు ; 2. వంశ పరంపరగా దాస్యం చేసేవాడు.

కాసి[1] వి. 1. పొదవైనగడ్డి ; 2. ఒక ఆకుకూర ; 3. పిల్లిని చిన్నపిల్లలు పిలిచేపద్ధతి.

కాసికూర రూ. కాశికూర. వి. ఒకరకం ఆకుకూర.

కాసి[2] వి. కాశికాపట్టణం.

సం. కాశీ. వారణాసి.

<సం. కాశీ.

కాసి[3] రూ.చూ. కాసె[1]. వి. దట్టి.

కాసికోక రూ. చూ. కాసెకోక. వి. మొలచుట్టు పూర్వ కాలంలో చుట్టుకొంటూఉండే పొడవైనపట్టీ.

కాసించు స. క్రి. కాసెగాకట్టు, కట్టు, బిగించు. సిం. ద్వా. 7.45.

<కాసి[3]+ -. ఇంచు[3].

కాసిని రూ. చూ. కాసిన్ని. విణ. కొన్ని, కాసిన్ని.

కాసింత చూ. కాను.

కాసిన్ని రూ. కసిని[1] కాసిని. విణ. కొన్ని.

కాసిపుల్ల రూ. చూ. కాసెపుల్ల. వి. ఏకుతయారు చెయ్యటానికి ఉపయోగించే పుల్ల.

కాసిపేటంచు వి. ఒకరకం డిజైనులో నేసినఅంచు.

కాసిబేడ రూ. కాశిబేడ. వి. మెడలోవేసుకొనే ఒకరకమైన పతకం.

కాసియ రూ.చూ. కాసె[1] వి. 1. వస్త్రం, చీర, వెనక్కిబిగించి కట్టే కోక ; రామా. 6.83 ; 2. కచ్చ.

కాసియకాఁడు వి. గ్రావకాడు, రాతిపనివాడు.

కాసిళ్ళు వి.బ.వ. నజ్జ, తయిద, జొన్న వీటి పచ్చికంకులు కాల్చి నలిపితే వచ్చే గింజలు.

కాసీకోక రూ. కాసెకోక. వి. బిగింపుకుకాని, అందంకోసం కాని, నడుంకు చుట్టుకునే ఒకరకం బట్ట.

కాసీఁడు రూ. కాసె[2]. వి. కాసెవాడు, రాతిపనివాడు. పరమ. వి. 5.48.

కాసీదట్టి చూ. కాసె[1] వి. బిగింపుకు కాని, అందం కోసంకాని, నడుంకుచుట్టుకొనే ఒకరకం బట్ట.

కాసీవాళ్ళు వి.బ.వ. రాతిపనివారు.

కాసు వి. 1. దుగ్గాణిలో పదోవంతు, దమ్మిడిలో అయిదో వంతు. భాగ. 10. ఉ. 965 ; 2. పదకొండణాల ఎత్తుగల బంగారపు నాణెం. ద్వి. హరిశ్చ. పూ. 1198 ; 3. పైకం, ధనం. నిరంకు. 2.128.

క. కాసు. చిన్నరాగినాణెం, డబ్బు ; తు. కసు, కాసు. దమ్మిడిలో సగమైన పాతరాగినాణెం ; త. కాసు. బంగారం, డబ్బు, ప్రాచీనమైన బంగారునాణెం, చిన్నరాగి నాణెం ; మ. కాశు. బంగారం, చిన్నరాగినాణెం, డబ్బు ; కో. కచ్. రూపాయి ; తొ. కో. స్. రూపాయి.

పో. చూ. సం. కర్ష-. బంగారం లేదా వెండి యొక్క భార విశేషం.

కాసంత క్రి.విణ. కొద్ది, చిన్నభాగం. కాసింత విణ. కొంచెం. కాసుకప్పెర వి. కాసుపీనం, లోభి. బహుళా. 1.111. కాసుకుకాకపోవు అ. క్రి. పనికిరాకపోవు కాసుకుఁ గొను (-కొను) స. క్రి. లక్ష్యపెట్టు. ద్వి. హరిశ్చ. 1104. కాసుచేయు అ. క్రి. పనికివచ్చు. శాళ్వ సం. 5.101. కాసునుగీసు దూసికొను స. క్రి. తృణమో పణమో సంపాదించుకొను. శుక. 2.362. కాసులపేరు వి. స్త్రీలుధరించే ఒకరకమయిన కంఠాభరణం. కాసులి వి. బాగా మొనదేలికంకువ ఆకారంలో ఉండే ఉలి, మంచి ఉలి. కాసుపీనములు వి.బ.వ. ఏ కొంతోడబ్బు. నిప్ర. 4.27.

కాసెల్లడుల్లు అ. క్రి. డబ్బంతా ఖర్చగు.

కాసుగడ్డి వి. 'కాచి', 'కాకమాచి' అనబడే పొదలాగ పెరిగే తృణ విశేషం.

కాసుదారివాఁడు చూ. కాజుదారు. వి. గుర్రపువాడు.

కాసె[1] రూ. కాన, కాసి[3]. కాసియ. వి. కాసెకోక, దట్టి. యయా. 5.74 ; 2. కచ్ఛ భేదం, కుచ్చెల. ఆం. భా. 2.158, 2.284.

సం. కచ్ఛా. వెనక దోపుకొనే ధోవతికొంగు, కచ్ఛ ; ప్రా. కచ్ఛా. కటిమేఖల, కటివస్త్రం, కాసిఅ సూక్ష్మ వస్త్రం.

క. కాసి, కాసె. వెనక్కి దోపుకొనే కొంగు.

<ప్రా. కాసిఅ.

కాసెకట్టు రూ. చూ. కాసెగట్టు. అ. క్రి. గోచినవరించు కొను. కాసెకోక రూ. కాశికోక, కాశీకోక, కాసికోక, కాసీ కోక వి. దట్టి. కాసెగట్టు (-కట్టు) రూ. కాసెకట్టు. స. క్రి. కచ్ఛగట్టు. కాసెనిలుకడ రూ. కాసెనిల్కడ. వి. 1. మల్లబంధ విశేషం. ప్రబంధ. 78 ; 2. ముప్పయిరెండు విన్నాణాల్లో ఒకటి. కాసెనిల్కడ రూ. చూ. కాసెనిలుకడ. వి. మల్ల బంధ విశేషం. ఆం. భా. 2.209. కాసెపోసికట్టు స. క్రి. వితంతువులు చీరను తలకిందులుగా తిప్పి అడ్డవేసి (గోచి) కట్టు. కాసెబిగించు అ. క్రి. నడుంకట్టు, సిద్ధమగు. కాసె బూయు (-పూయు) అ. క్రి. సన్నద్ధుడగు, సన్నద్ధుడవటా నికి గుడ్డ ఒకతీరుగా కట్టు. కాసెవోయు (-పోయు) స. క్రి. గుడ్డను గోచివలె వెనక్కి బిగించికట్టు.

కాసె[2] రూ. కాశ[1], కాసీఁడు. వి. 1. రాతిపనివాడు. ఆం. భా.

2.284 ; **2.** రాయితొలిచేపని.

సం. కష-, కషా. కాష. రాసేది, గీచేది, రాయడం, ఒరగల్లు ; ప్రా. కస-. ఒరయిక, ఒరపిడి పెట్టడం, ప్రహరించడం, ఒరగల్లు. కసణ. ఒరయు, రాచు, తొలచు.

<ప్రా. కస-.

కాసెపని రూ. కాశెపని. వి. రాతిపని. కాసెభట్టు వి. రాతిపనివాడు. కాసెయులి (-ఉలి) వి. టంకం, రాయి తొలచటానికుపయోగించే పనిముట్టు. వేమన 3.238. కాసెవాఁడు రూ. కాశివాఁడు, కాశెవాడు, కాశోడు. వి. రాతిపనివాడు, రాతిని తొలిచేవాడు. ఆం. భా. 2.284.

కాసె[3] చూ. కామంచి. వి. **1.** బోదగడ్డివంటి తృణవిశేషం ; **2.** "కాసెగడ్డి" తినటం వల్ల వచ్చే కడుపుజబ్బు.

కాసె[4] రూ. కాశ[2] వి. **1.** పశుయోని ; **2.** ? తోకకిందిభాగం.

కాసెపుల్ల రూ. కాసిపుల్ల వి. ఏకుతయారుచెయ్యటానికి ఉపయోగించే పుల్ల.

కాసెల్లడుల్లు చూ. కాను.

కాస్టిక్‌సోడా వి. అద్దకం, రంగు తయారుచేయడానికి వేణ్ణీళ్ళలో కలిపే ఒకరకం లవణం.

ఇం. *Caustic soda.* లవణవిశేషం.

<ఇం. Caustic soda.

కాస్త[1] విణ. కొద్ది ఐన.

కాస్తకూస్త విణ. చాలాకొద్దిగా.

కాస్త[2] వి. సేద్యం, వ్యవసాయం.

హిం. ఉ. కాశ్త్. వ్యవసాయం.

<ఉ. కాశ్త్.

కాస్తకారీ వి. రైతుకిస్తుచెల్లించి దున్నుకొనే సొంత భూమి.

కాస్తదార్ వి. వ్యవసాయం చేసేవాడు.

హిం. ఉ. కాశ్త్‌దార్. వ్యవసాయదారుడు.

<ఉ. కాశ్త్‌దార్.

కాన్యవాడు వి. గ్రావకారుడు, రాతిపనివాడు.

కాహిలా రూ. చూ. ఖాయిలా. వి. కాయిలా.

-కి రూ.చూ. ప్రత్య.ద్రు. షష్ఠీవిభక్తి ప్రత్యయం. షష్ఠ్యర్థంలో ఇ,ఈ, ఐలకు తర్వాత ప్రాయికంగా 'కి' మిగిలిన అచ్చుల తర్వాత 'కు' గాను ఉంటుంది. ఉదా. హరికి, స్త్రీకి, పైకి - ప్రాయికంగా అనడంచేత నీకు, ఈకు, మీకు మొ॥వాటిల్లో రాదు. **1.** సప్తమీవిభక్త్యర్థకం. భార. ఆది. 5.244; **2.** పైకి, మీదకి, పైన, మీద. భార.ఆది. 6.271 ; **3.** సంబంధసామాన్యాన్ని తెలుపుతుంది. (ఈ అర్థంలో క్రియతో అన్వయం ఉండదు.) భార.సభా. 2.59 ; **4.** పంచమీవిభక్త్యర్థకం. భార.సభా. 2.279, భార.శాంతి. 5.599 ; **5.** నిర్ధారణార్థకం, లోపల. భార. అను. 4.276 ; **6.** చతుర్థీవిభక్త్యర్థకం. ఆము. 5.143 ; **7.** తృతీయావిభక్త్యర్థకం. కళా. పీఠి. 21 ; **8.** బంధుతాసంబంధాన్ని తెలుపుతుంది. ఉదా. మఱఁదికి ; **9.** స్వస్వామిభావసంబంధాన్ని తెలుపుతుంది. ఉదా. వానికైదు మేడలున్నవి ; **10.** అవయవావయవిభావసంబంధం. ఉదా. పక్షికిరెక్కలు రెండుంటాయి ; **11.** జన్యజనకభావసంబంధం. ఉదా. అతనికి ఇద్దరుకొడుకులున్నారు.

కికకిక రూ.చూ. కికాకిక. వి. నవ్వటంలో అయ్యేధ్వనికి అనుకరణం. చంద్రాంగ. 2.127 ; క్రి.విణ. గట్టిగా, బిగ్గరగా.

పో.చూ. క. కిక్కు. పెద్దధ్వని, కీచుమనేఅరుపు ; త. కెక్క ట్టుమ్-. నవ్వు, హాసం ; కెక్కలి. తీవ్రంగానవ్వు.

కికాకిక రూ. కికకిక. వి. నవ్వడంలో అయ్యేధ్వనికి అనుకరణం. కళా. 1.40, 8.171.

కికింకిరి[1] చూ. కింకిరి[1]. వి. అసహ్యం, మురికి.

కికింకిరి[2] చూ. కింకిరి[2]. వి. కోపవికారం, చీదర.

కికురించు చూ. కికురు.

కికురింత చూ. కికురు.

కికురింతలాట చూ. కికురింత.

కికురింపు చూ. కికురు.

కికురు రూ. కిక్కురు[1]. వి. వంచన, మోసం. ఆం.భా. 2.292. ధ్వన్యనుకరణ శబ్దంకావచ్చు.

కికురించు రూ.చూ. కిక్కురించు. స.క్రి. **1.** మోసపుచ్చు, వంచించు. భాగ. 10. పూ. 4.96, మను. 3.129 ; **2.** ఓడించు, జయించు, సారంగ. 2.113 ; **3.** పోగొట్టు, హరించు. వసు. 5.116. అ.క్రి. తప్పించుకొనితిరుగు, నక్కినక్కితిరుగు. భాగ. 10.పూ. 458. **కికురింత** రూ. రింత. వి. **1.** మోసంచేయటం ; **2.** మోసం ; **3.** దాగటం. **కికురింతలాట** వి. దాగుడుమూతలాట. **కికురింపు** వి. **1.** మోసంచేయటం ; **2.** మోసం. ఆం.భా. 2.292. **కికురుపెట్టు** రూ.చూ. కికురుపెట్టు. స.క్రి. వంచించు, మొరగు, నక్కినక్కిచేయు, క్రోసివేయు. **కికురుపొడుచు** రూ.చూ. కికురుపొడుచు, స.క్రి. వంచించు, మొరుగు, నక్కినక్కిచేయు. భాగ. 8.208, 10 పూ. 756. **కికురులాట** వి. దాగిలిమూతలాట. చెన్నబసవ. 5.378. **కికురుపెట్టు** రూ. కికురుపెట్టు, కిక్కురుపెట్టు. స.క్రి. **1.** తోసివేయు, తోసిపుచ్చు. భాగ. 8.295 ; **2.** వంచించు, కికురించు. రామా. 3.145. **కికురుపొడుచు** రూ. కికురుపొడుచు, కిక్కురుపొడుచు. స.క్రి. మోసగించు, వంచించు. భాగ. 10. పూ. 431.

కిక్కస వి. **1.** క్రోవివంటి తృణవిశేషం. ఆం.భా. 2.75 ; **2.** నలమనే సుగంధద్రవ్యం. ఆం.భా. 2.75.

కిక్కసకసవు వి. గనుపదంటు. కిక్కసగడ్డి వి. ఉదకమండలంలో బాటలవెంబడి పెరిగేఒకరకం గడ్డి (Pennisetum vitiousan).

కిక్కపాలు వి. గర్భిణి చన్నులమీదరేఖలు.

<*కిక్క+చాలు.

కిక్కిరికాడ వి. వ్యాపారంమధ్యలో కలిగించేఅడ్డంకి.

కిక్కిరియు రూ.చూ. క్రిక్కిఱియు. అ.క్రి. గుంపగు, చేరు, కూడు.

కిక్కిఱిబిక్కిఱి చూ. క్రిక్కిఱియు. విణ. సందర్భశుద్ధిలేని (అర్థవిపరి.).

కిక్కిఱిబిక్కిఱిమాటలు వి.బ.వ. సందర్భశుద్ధిలేని మాటలు.

కిక్కిఱియు రూ.చూ. క్రిక్కిఱియు. అ.క్రి. కిటకిటలాడు.

కిక్కిస వి. పావుచెక్కలబిగింపుకు పాతినకొయ్య.

కిక్కిసఅడ్డగ్ర వి. మగ్గంగుంటలో, పావుచెక్కల బిగింపుకు వేసిన అడ్డపుల్ల.

కిక్కిసగడ్డి వి. ఒకవిధమైనగడ్డి. (Phragmiteskarka).

కిక్కి వి. 1. చెవులులేనిరాట్నంబొమ్మకు చేసినగాడి ; 2. దబ్బారాట్నంగంటం అమర్చడానికి రాట్నంబొమ్మకు చేసిన గాడి ; 3. చేరులద్దకు బిగింపుకోసం పెట్టిననరకు, నాట.

కిక్కుముక్కురుమను చూ. కిక్కురు². అ.క్రి. నోరెత్తు, కొంచెంగా మాట్లాడు. మను. 6.122.

కిక్కురించు చూ. కిక్కురు¹.

కిక్కురింత చూ. కిక్కురు¹.

కిక్కురు¹ రూ.చూ. కికురు. వి. మోసం, వంచన.

కిక్కురించు రూ. కికురించు. స.క్రి. వంచించు, మోసపుచ్చు. భాస్క.రా. సుందర. 267. కిక్కురింత రూ.చూ. కికురింత. వి. మోసం, వంచన. కిక్కురుపెట్టు (-పెట్టు) రూ.చూ. కికురుపెట్టు. స.క్రి. వంచించు, మోసపుచ్చు. రసిక. 3.90 ; విష్ణుమా.4.253. కిక్కురుపొడుచు (-పొడుచు) రూ.చూ. కికురుపొడుచు. స.క్రి. వంచించు, మోసపుచ్చు.

కిక్కురు² వి. 1. నిశ్శబ్దం. హర. 6.122 ; 2. అల్పమైన కంఠధ్వనికి అనుకరణం.

పో.చూ. క. కిక్కు. పెద్దధ్వని, అరుపు.

కిక్కురుమనక అవ్య. నిశ్శబ్దంగా, పెదవులుకదల్చకుండా. కిక్కురుమను అ.క్రి. కొద్దిగాపలుకు.

కిక్కెస అవ్య.ద్రు. గట్టిగా, బిగిసేటట్లు, మిక్కిలికదియిక, చచ్చేటట్లు, ప్రాణంపోయేటట్లు. పారి. 3.38. వి. బలాత్కారం.

క. కిక్కఱి. దగ్గరగా ఉండు, దట్టమగు, గుమికూడు ; కిక్కఱిసు. దగ్గరగాఉండు, దట్టమగు, గుమికూడు.

కిగ్గడ వి. 1. తూర్పారపోసేటప్పటి మేలురాని (మంచిగింజలరాని) ; 2. పక్కనపడేపొట్టు, గింజలుకలిసినకుప్ప.

కిగ్గ్ర వి. దోనెముందరవేసిన గుద్దముదుచుకు పోకుండా అడ్డంగా పైపైవు బిర్రుపెట్టేపొడుగుచెక్క.

కిగ్గాడి రూ. కిగ్గాడీ, కిగ్గాటి, కీగాఁడి. విశ. అల్పమైన, నీచమైన, పనికిమాలిన. కళా. 8.133 ; వి. 1. అంబేద, దిట్టతనంలేనివాడు. ప్రభా. 1.78 ; 2. అప్రయోజకుడు, ఎందుకూపనికిరానివాడు. ఆం.భా. 3.27.

క. కిగ్, కిఱి. స్వల్పం, తక్కువతనం. ఉదా. కిగ్గణ్ణు. చిన్నకన్ను ; త. కీఴ్-క్-కాఱై. నీచమైనది, అల్పమైనది.

<*క్రిగ్గాడి.

కిగ్గాడికాఁడు వి. అప్రయోజకుడు. శుక. 3.280.

కిగ్గాడీ రూ.చూ. కిగ్గాడి. విశ. అల్పమైన, నీచమైన, పనికిమాలిన ; వి. 1. కొరగానివాడు. 2. అంబేద.

కిగ్గాటి రూ. చూ. కిగ్గాడి. విశ. అల్పం, నీచం, పనికిమాలిన. వి. 1. కొరగానివాడు ; 2. పోమరి ; 3.అంబేద.

కిగ్గు అ. క్రి. జంకు. స. క్రి. సందేహించు.

కింక¹ రూ. చూ. కినుక¹. వి. 1. కోపం. భార. ద్రోణ. 3.13 ; 2. బాధ, పీడ. విజయ. వి. 2.20 ; 3. పశువుల్ని మేకల్ని చంపే ఒకరకం రోగం, తెగులు. ఆం. భా. 2.124 ; 4. గట్టిపట్టు, విడవకుండా పెద్దడం.

కింకటచేయు స. క్రి. బాధపెట్టు, పీడించు, కారించు.

కింకనీరు వి. శిశువులు పోరుపెట్టినపుడు దృష్టిదోషం పోవటానికి మూడు బొగ్గులు వేసి తీసే పారాణి నీళ్ళు. కింకనీళ్ళుతీయు స. క్రి. పిల్లలు పోరు మానటానికి ఎర్రనీళ్ళు దిగదుడిచి పారబోయు. కింకపట్టు అ. క్రి. 1. పోరుపెట్టు ; 2. కసిపట్టు, పగపట్టు. కింకపెట్టు అ. క్రి. మారాంచేయు, అలుగు.

కింక² వి. కంకిపొట్టు వదలనిగింజలు, అక్కడక్కడ గింజలతో ఉన్న బొంత.

కింకిరి¹ వి. 1. ఏవ, రోత, రోతపని. కావ్యా. చూ. 1.2 ; 2. మలం. నవనాథ. 139.4.

పో. చూ. క. కట్టు, కట్టి. ప్రావం, వృక్షాదుల బంకమొ. ఇనుము, చిట్టెంనూనెమడ్డి,గుంటలో వడేసిన అవపేడ.

కింకిరిచేయు స. క్రి. ఏరుగు, మలంవిడుచు. కింకిరిపడు¹ అ. క్రి. రోతపడు, ఏవగించు. ద్వి. హరిశ్చ. 4.1584. కింకిరిపాటు¹ వి. రోతపడటం. భార. అరణ్య. 5.291. కింకిరిపోవు అ. క్రి. మకిలపోవు, మురికిఅగు.

కింకిరి² చూ. కినుక. వి. 1. కోపం. ఉ. హరి. 4.68 ; 2. అపవాదం.

కింకిరిపడు² అ.క్రి. 1. కోపించు, కోపగిల్లు. భార.అను. 1.68. మార్క. 1.58 ; 2. అసూయపడు. ద్వి. హరిశ్చ. 4.2713. కింకిరిపాటు² వి. కోపపడటం. భార.అరణ్య. 5.291.

కింగళించు అ. క్రి. మల్లురు కుస్తీపట్టుపట్టు.

కింగళింపు వి. మల్లవిద్యా సంబంధమైన పోరుకోపవీతాలలో ఒకటి. హంస. 1.206.

కింగాణము వి. తారుమారు, వేరుపాటు.

కింగాణముసేయు (-చేయు) స. క్రి. గెలిచేయు.

కింగాటి చూ. కిగ్గాడి. వి. కొరగానిపని. ద్వి. భాగ. 4.1104.

కింగిరి చూ. కిఱు². విశ. 1. అల్పమైన ; 2. తేలికైన ; వి. నీచుడు.

కింగ్వే వి. మామూలు గిరలుపడేట్టు నేసినఅంచు.

ఇం. *King's way*. రాచబాట.

<ఇం. King's way (అర్థవిపరి.).

కిచ వి. 1. కోతులు, పక్షులుమొదలైన వానికూతలో అయ్యేధ్వని కనుకరణం ; రం. రా. కిష్కిం. 198. పు. 25. పం ; 2. చక్కిలిగింత ; 3. చక్కిలిగింతవలన కలిగే జలదరింపు.

క. కివ, కిచి, కిచు, కీచు. ధ్వన్యనుకరణ శబ్దం ; తు. కిచికిచి, కివకివవాతు ; కిచుకిచు ; కినుకిటు ఎలుకలు చేసే కిచకిచ ధ్వని ; కీచుని. కీచుమని అరచు ; త. కీచు. పక్షుల కిచకిచ శబ్దం ; కీకీ. కోడిపిల్లలు కిచకిచ మనే చేసేధ్వని ; మ. కిచ్చుకిచ్చు. కిచకిచలాడు.

కిచకిచ వి. పక్షులు మొదలైనవాటికూతలో అయ్యే ధ్వన్యనుకరణం. కిచకిచకూయు అ. క్రి. కిచకిచమని ధ్వనిచేయు. కిచకిచకొట్టు అ. క్రి. కూయు. కిచకొట్టు అ. క్రి. కిచకిచమని ధ్వనిచేయు. రం. రా. కిష్కిం. 198 పు. 25 పం. చక్కిలిగింతకలుగు. క. కిచగుట్టు, కిచిగుట్టు. పక్షులులాగ కిచకిచమని ధ్వనిచేయు, కోతులవలెఅరచు ; తు. కీచుకీటు. ఎలుకల కిచకిచ శబ్దం ; త. కిచ్చుకిచ్ ఎనల్.

బల్లులు చేసే కిచకిచ శబ్దం వంటిది, కిచ్చ్-. ఇయి. పక్షులు, బల్లులు మొ. చేసే కిచకిచ ధ్వని వంటిది, కలిసించు, కోతులవలె అరచు, శిశువులవలె అరచు ; మ. కిచ్చుకిచ్చు, కిలుమక, కెంచుక. కీచుమని అరచు.

కిచాట రూ. కిచాటు. చూ. కీచు. వి. వాగ్వాదం.

కిచాటు రూ. చూ. కిచాట. వి. 1. కయ్యం ; 2. లోటు, లేమి.

కిచిడి[1] రూ. చూ. కిచ్చడి[1]. వి. పులగం.

కిచిడి[2] రూ. చూ. కిచ్చిలి[1]. వి. నారింజభేదం.

కిచిడీ[1] రూ. కిచిలి, కిచ్చడి[2], కిచ్చిలి[2]. వి. దక్షిణాదిలో పేరు పర్ద మంచిరకం వడ్లు.

కిచిడీలు వి.బ.వ. పిచికచెంబఅనే సన్నరకం బియ్యం. **కిచిడీనంబావులు** వి.బ.వ. G.E.B. 24వ నెంబరు దాన్యం. **కిచిడీసాంబ** వి. మంచిసన్నరకం వడ్లపేరు.

కిచిడీ[2] రూ. చూ. కిచ్చిలి[1]. వి. ఒకజాతినారింజ.

కిచిడి[3] రూ. చూ. కిచ్చడి[1]. వి. నానావస్తువులు చేర్చివండిన చిత్రాన్న విశేషం.

కిచిలి రూ. చూ. కిచిడీ[1]. వి. ధాన్యవిశేషం.

కిచుకు చూ. కిచ. వి. ధ్వని విశేషానికి అనుకరణం, పాము మొ. భక్షించేటప్పుడు చేసేధ్వనికి అనుకరణం. వేంక.పంచ. 3.370.

క. కిచ, కిచకు, కిచి, కిచు, కిమ. అనుకరణ శబ్దం.

కిచ్చడి[1] రూ. కిచిడి[1], కిచిడి[3], కిచ్చిడి[2], ఖిచ్చడి. వి. నానా వస్తువులు చేర్చివండే చిత్రాన్న విశేషం. బియ్యం, పప్పు కలిపినేతితో వండిన అన్నం. కాశీ. 7.185.

హిం. ఖిచడీ. పప్పు బియ్యం కలిపి వండే వంటకం ; మరా. ఖిచడీ, ఖిచిడీ. ఒకరకం వంటకం, పప్పు బియ్యం కలిపివండే వంటకం ; ఉ. ఖిచ్‌డీ. పప్పు బియ్యం కలిపి వండే వంటకం ; పార. కిచ్‌రీ. పప్పు, బియ్యం, వెన్న మొ. వాటితో తయారుచేసే భారత దేశపు వంటకం.

క. కిచడి, కిచ్చడి. బియ్యం, పప్పుల మిశ్రమం ; త. కిచ్చటి. బియ్యం, పప్పు కలిపి వండిన వంటకం.

<మరా. ఖిచడీ.

కిచ్చడి[2] రూ. చూ. కిచిడీ[1]. వి. ఒకరకం వడ్లు.

కిచ్చుపెట్టు స.క్రి. గిల్లిపెట్టు.

కిచ్చాటు వి. ఇబ్బంది.

కిచ్చాటుగాఉండు అ. క్రి. కొంచెం ఇబ్బందిగా ఉండు. <కిచ్చాటు+. - అ[7] + ఉండు.

కిచ్చిడి[1] రూ. చూ. కిచ్చిలి[1]. వి. నారింజ భేదం (Citrus-maderaspatia).

కిచ్చిడి[2] రూ. చూ. కిచ్చడి[1]. వి. నానావస్తువులు చేర్చివండే చిత్రాన్న విశేషం.

కిచ్చిరిపండు రూ. చూ. కిచ్చిలిపండు. వి. ఒకదినుసునారింజ.

కిచ్చిలి[1] రూ. కిచిడి[2], కిచిడీ[2], కిచ్చిడి[1], కిత్తలి[2], కిత్తళి. వి. 1. ఒకజాతి నారింజ, కమలాఫలం ? ; 2. పెద్దనిమ్మ.

క. కిచిలి, కిత్తళె, కిత్తిళె. నారింజపండు ; తు. కిత్తిలి, కిత్తిలే, కిత్లె. నారింజపండు ; త. కిచ్చిలి. ఒకరకం నారింజ.

కిచ్చిలిచెట్టు వి. నారింజచెట్టు. **కిచ్చిలిపండు** రూ. కిచ్చిరి పండు, కిత్తలిపండు, కిత్తిలిపండు. వి. నారింజపండు.

కిచ్చిలి[2] రూ. చూ. కిచిడీ[1]. వి. ఒకరకం వడ్లు.

కిచ్చిలిగడ్డ వి. తెల్లని లేదా పసుపుతోకూడిన తెల్లని పూలు పూసే ఒకమొక్క (Heychicem cronaricum).

కించ వి. 1. మనోవ్యథ. సౌనంద. 3.38 ; 2. లోటు.

సం. కించ-. ఏమైన.

<సం. కించ-. (అర్థవిపరి.).

కించపడు స.క్రి. చింతించు. **కించపరచు** స.క్రి. చులకన చేయు.

కించాటు చూ. కించ. వి. వ్యాకులం.

కించాయిలు వి.బ.వ. అప్పగింతలు.

కించు రూ. క్రించు. విశే. అల్పమైన, నీచమైన. జైమినీభా. 4.122 ; వి. అల్పుడు, నీచుడు.

పో.చూ. క. కిన్, కిళ్. తక్కువస్థితి, హీనస్థితి ; కిన్నెల. దిగువ భూమి. కీళ్, కిఱు, కిళ్. తక్కువతనం, నీచత్వం ; కీఱతన, తక్కువతనం ; కొడ. కీ. కింద ; క-ళి. కింద ; కిదె. కిందభూమి ; తు. కీలు. తక్కువ, హీనమైన ; కిడు. తక్కువైన ; కిఱుకె, కిఱుగె. హీనుడు, నీచుడు ; త. కిళ్, కీళ్యు. దిగువభూమి లేక స్థలం ; కిఱతు. కిందఉన్నది ; కీళ్యు. కిందభూమి, కిఱతు. కిందఉన్నది ; మ. కీళ్, కిఱు. కిందిస్థలం ; కిఱుక్కు. తమిళదేశం లోని దిగువభూమి ; కోట. కీ. కింది ; కొడ. కి. కింది ; కికొయ్. కిందిభూమి ; పర్జి. కిడి. తక్కువ, కింద ; కుర. కియ్యా. కింద ; కీతా, కియ్యానా. కింది ; కీతన్‌తా. హీనంగాపుట్టిన ; బ్రా. కి-కీ-కే. కింద ; కేరఘ్. కిందివైపు, కింద.

పో.చూ. సం. కించిత్. కొంచెం.

కించుదనము (-తనము) వి. బడలిక, మాంద్యం.

కిటకిట రూ.చూ. గిటగిట[2]. వి. 1. పళ్ళు కొరకటం మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం. మను. 5.19 ; 2. వీణ మొదలైన వాటి బిరడా తిప్పటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. వైజ. 1.118.

క. కిటి. ధ్వన్యనుకరణ శబ్దం ; కిటికిటి. కలతపెట్టే శబ్దం ; త. కటుకటు, పండ్లవలె వదులగు, ఆభరణంలో నూదిలాగ గలగలలాడు, గలగలధ్వని, ఉరుమువంటి ధ్వని ; కటుకటాయ్. భయంతోవణుకు ; కటుకటు. చలికి పండ్లు కదలటంవల్ల ఏర్పడే చప్పుడు వంటిదికలుగు, వణకు ; మ. కటుకటుక్క. వణకు.

కిటకిటమను అ.క్రి. కిటకిటమని ధ్వనిచేయు. దశా. 6.82. **కిటకిటలాడు** అ.క్రి. కిక్కిరియు, సమ్మర్దంగాఉండు.

కిటవత వి. ఉపకారస్మరణం, కృతజ్ఞత.

కిటి వి. యశస్సు, కీర్తి.

కిటికి రూ.చూ. కిటికీ. వి. గవాక్షం.

కిటికిటి రూ.చూ. కిటికీ. వి. గవాక్షం, దొడ్డి వాకిలి దాటు. మ. 50.

కిటికీ రూ. కిటికి, కిటికిటి, కిట్టికీ, కిడకి, కిడికి ; కిరికీ, కిరిటీ, ఖిడికి. వి.గవాక్షం.

త. కిటికి. గవాక్షం ; మ. కిటిక్క, కుటుక్క ; కొలా.

కిడికీ; బ్రా. కిడ్కీ.

హిం. ఉ. ఖిడ్‌కీ-గవాక్షం.

<ఉ. ఖిడ్కీ.

కిటికీగజాలు వి.బ.వ. కిటికీ కమ్మలు, కిటికీచువ్వలు.

కిటికీచువ్వలు వి.బ.వ. కిటికీకమ్మలు.

కిటికె వి. కృత్తికకార్తె.

సం. కృత్తికా. ఒక నక్షత్రం.

కిటుకగు చూ. కిటుకు.

కిటుకు వి. **1.** అకార్యం, దుష్కృత్యం, చెడ్డపని. విష్ణు పు. 7.94, **2.** మర్మం, రహస్యం, గుట్టు. కళా. 5.38; **3.** చిక్కు. ద్వి. హరిశ్చ. పూ. 1.872; **4.** కపటం, మోసం. ఆం. భా. 1.138.

పో.చూ. త. కెటుతల్. చెరుపు, కీడు; పర్జి. కిక్టకక్ట. వంకరటింకర, కిష్క్ మౌనమగు; కిట్క్రె. చప్పుడు లేకుండా, మౌనంగా.

కిటుకగు అ.క్రి. **1.** పగయగు; **2.** మోసమగు; **3.** మరుగగు.

కిట్టవారమట్ట వి. తృణవిశేషం.

కిట్టమి చూ. కిట్టు².

కిట్టికీ రూ.చూ. కిటికీ. వి. గవాక్షం.

కిట్టికోల చూ. కిట్టు¹. వి. ఇరికించటానికి ఒకతట్టు కొనలుచేర్చి కట్టి చిన్న కోలలతో ఏర్పరచిన సాధనం, వేళ్ళకు కింద మీదపెట్టి ఒత్తే చిటికోల.

క. కిట్టి. రెండు కర్రలమధ్య చేతులు, చెవులు, ముక్కులు, మొ॥నవి నొక్కే ఒకరకం సాధనం; త. కిట్టికోల్. చేతులు, పాదాలు నొక్కే ఒకసాధనం, కోడెలవిత్తులు పరికరం, ఔషధసంబంధమైన నూనె తీసే సాధనం, ఇనుముతో చేసిన పరికరం; కిట్టి. ఇనుముతో చేసిన పరికరం. కిట్టు. దవడ పండ్లవలె గట్టిగా పట్టుకొని ఉండు, బిగించు, బంధించు.

<త. కిట్టికోల్.

కిట్టింపు¹ చూ. కిట్టు².

కిట్టింపు² చూ. కిట్టు².

కిట్టు¹ వి. రెండుకొయ్యలను చేర్చి బిగించినముడి.

క. కిట్టి. రెండుకొయ్యలమధ్య ఉంచి మనిషి చేతులు, చెవులు, ముక్కును ఒత్తి బాధించేశిక్ష.

కిట్టు² స.క్రి. **1.** సమీపించు, కదియు, చేరు. భార. ఆది. 6.263, విరా. 1.83; **2.** కవియు, తాకు. భార. సభా. 1.207; **3.** చంపు. భార. కర్ణ. 3.261; **4.** సరిపెట్టుకొను.

క. కిట్టు, గిట్టు, గిటు-.తాకు, సమీపించు, చేతికందు, చేరు, పొందు; కిడు. తాకటం; గిట్టిసు, గిటిసు. చేరు; తు. గిట్టి. దగ్గర; కిట్టు. చేరువ. కొడ. కిట్ట్ (కిట్టి-). పొందు; త. కిట్టు. సమీపించు, దగ్గరకుచేర్చు. కిట్టై. సమీపించు, యుద్ధంలో కలిసికొను, తనస్థానంలోకి చేరు; కిట్టుక. చేతికివచ్చు; కిట్ట. దగ్గర, సమీపం; కిట్టమ్. సమీపం, దగ్గర; కిట్టి. కిట్టికోలలో ఉపయోగించే బిగింపు సాధనాలు; మ. కిట్టుక. చేతికివచ్చు, పొందు, చేరు; కిటయుక. ఎదురుదెబ్బకొట్టు, పొందు; కిటెక్క. ఎదురు దెబ్బకొట్టు; కిట. సమీపం, దగ్గర, సమం; కిటచ్చల్. కలవటం, తగవులాడటం. తొ. కిట్-(కిట్య్-). గేదె కొమ్ములు మొదలైనవి పట్టుకొను; కిడ్. దగ్గర, సమీపం; మాల్తో. కిటె. దగ్గర; క్రుత్. సమీపించు.

<మూ.ద్రా. *కిట్-.

కిట్టమి రూ. గిట్టమి. వి. **1.** పగ, విరోధం; **2.** కలియమి. **కిట్టింపు¹** వి. దావు. **కిట్టింపు²** రూ. గిట్టింపు. వి. అమ్మకం లోని లాభం, గిట్టింపు. **కిట్టుకొను** స.క్రి. చేరుకొను, సమీపించు. దశకు. 6.110,111. **కిట్టుబడి** వి. అమ్మకంలోనిలాభం. **కిట్టుమాను** వి. రంగులో తడిసిన నూలులడీలు పిండటానికి నేలలో పాతిన పొడుగురాట.

కిట్రెంటుశ్రోత్రియం వి. నాలుగో వంతు మాత్రమే పన్ను కట్టుకోవలిసిన నేల.

ఇం. *Quitrent*. నేలపన్ను; సం. శ్రోత్రియ. వేద బ్రాహ్మణుడు.

<ఇం. Quitrent.

కిడకి రూ.చూ. కిటికీ. వి. గవాక్షం.

కిడికి రూ.చూ. కిటికీ. వి. గవాక్షం.

కిడలు చూ. కీడలు. వి. వ్యాపారపన్ను, క్రీడారం.

కిడ్నీ వి. **1.** మూత్రపిండం; **2.** ఆహారంగావాడే గొర్రె పశువు మొ॥ వాటి మూత్రపిండం.

ఇం. *Kidney*. మూత్రపిండం.

<ఇం. Kidney.

కిణకిణలాడు అ.క్రి. జలదరించు, గణగణమను.

క. కిణిగుట్టు, కిణికిణిఎన్ను. చిన్నగంటలు మొదలైన వాటివలె గణగణమనిమోగు; తు. కిణికిణి. చిన్న గంటలు గణగణమనే ధ్వని. కిణిలు. చిన్నగంటలు కిందపడటం వల్ల కలిగిన శబ్దం; గిణిగిణి, గిణిలు. చిన్నగంటల గణగణమనే ధ్వని; త. కిణ్-ఎనల్, కిణ్, కిణ్-ఎనల్ కణిర్ ఎనల్ కిణిల్-ఎనల్ కిణుక్కు-కిణుక్కు-ఎనల్ గణగణమనే ధ్వనిని సూచించేది; మ. కిణుకిణ. గణగణ శబ్దం; కిణున్నుక, కిణుక్కుక. గణగణమను; తొ. కాణ్-ఇన్. గణగణమను; పర్జి. కిణ. చిన్నగంటల ధ్వని.

పో.చూ. సం. కింకిణీ. చిన్నగంట; ప్రా. కిణికిణంత. కిణ్‌కిణ్‌మని శబ్దం చేయటం.

కిండర్‌గార్టెన్ వి. వస్తుప్రదర్శనతోకూడిన బోధనా పాఠశాల, ప్రదర్శ రూపమైన బోధనాపద్ధతి.

ఇం. *Kindergarten*. వస్తుప్రదర్శనతో కూడిన బోధనాపాఠశాల.

<ఇం. Kindergarten.

కిండలు వి. ఎక సక్కెం, ఎగతాళి.

కిత వి. దేవతార్పణంకోసం కళ్ళంలో ఒక పక్కపోసే మూడు దోసిళ్ళ ధాన్యరాశి, వరికుప్ప.

కితకిత వి. చక్కిలిగింత, ధ్వన్యను.

కితవార రూ.చూ. కిత్తనార. వి. ఒకరకం నార.

కితవారగుడ్డ రూ.చూ. కిత్తనారగుడ్డ. వి. కాన్వాసుగుడ్డ.

కితము రూ.చూ. క్రితము. వి. పూర్వం, ముందు.

కితాబు[1] వి. పుస్తకం.

హిం. కితాబ్. పుస్తకం; ఉ. కితాబ్. నకలు, పుస్తకం; పార. కితాబ్. వర్ణనం, రాయటం, పుస్తకం; అర. కితాబ్. పుస్తకం, సంపుటం.

<ఉ. కితాబ్.

కితాబు[2] రూ.చూ. ఖితాబు. వి. బిరుదు, గౌరవచిహ్నం. ఆనంద. పీఠి. 68.

కిత్త[1] రూ.చూ. కిత్తు. వి. చేతనాచేతనాగ్ని, నిప్పు.

కిత్త[2] వి. నేతపనికి తెచ్చుకొన్న (నూలు) సరుకు.

కిత్త(డు వి. కృష్ణుడు.

సం. కృష్ణ-. కృష్ణుడు.

<సం. కృష్ణ-.

కిత్తనార రూ. కితనార. వి. దాగనార, కలబంద, మంచం నులక నెయ్యటానికి వాడే ఒక రకంనార (Agaveamcricana).

త. కళ్తాళై (కల్ + తాళై). కలబంద; కత్తాళై. కలబంద.

కిత్తనారగుడ్డ రూ. కితనారగుడ్డ. వి. కిత్తనారతో నేసిన గుడ్డ, మోటుగుడ్డ.

కిత్తలి[1] రూ. కిత్తళి. వి. కలబంద జాతికి చెందినమొక్క (Agaveamericana).

కిత్తలి[2] రూ.చూ. కిచ్చిలి[1]. వి. కిచ్చిలి, నారింజపండు.

కిత్తలిపండు రూ.చూ. కిచ్చిలిపండు. వి. నారింజపండు.

కిత్తళి రూ.చూ. కిచ్చిలి[1]. వి. ఒకజాతినారింజ.

కిత్తా వి. 1. పర్యాయం, దఫా; 2. పరిమాణం.

హిం. కిత్తా. ఎంత.

<హిం. కిత్తా.

కిత్తాను చూ. కిత్తనార. వి. కిత్తనారగుడ్డ.

కిత్తి[1] వి. సారెమీద తిరిగే మట్టిముద్దను గిరివేసేచెక్క.

కిత్తి[2] రూ.చూ. కిత్తు. వి. అగ్గి, నిప్పు, చేతనాచేతనాగ్ని. ఆం.భా. 1.48.

కిత్తికంటివేల(తి వి. శివుడు. వ్యు. అగ్నినేత్రుడు.

కిత్తిలిపండు రూ.చూ. కిచ్చిలిపండు. వి. నారింజపండు.

కిత్తు రూ. కిత్త[1], కిత్తి[2]. వి. అగ్గి, నిప్పు. సాం.ని.దేవ. 12.

క. కిర్చు, కిచ్చు-.నిప్పు; కొడ.తిత్తి; తు. కిచ్చికిచ్చు, కిచ్చె. అసూయ, నిప్పు; కిత్తు. మెరుపు, పిడుగు; త. కిచ్చు. నిప్పు; కోట. తిచ్. నిప్పు, తొ. తిత్, కచ్. నిప్పు; గోం. కస్; కొండ. సిను; కుఇ. సిసావడి. చెకుముకి. కువి. హీచు, హిజ్జు. నిప్పు; పర్జి. కిచ్; కొలా. కస్; నా. కిచ్చ్; గ. కస్, కిచ్చు; ఒల్లా. కస్; కురు. చిచ్చ్; మాల్తో. చిచు.

<క. కిచ్చు.

కిథలమ్ వి. చారలతో కూడిన పెద్దసొరచేప.

కిదుకు అ. క్రి. మూలుగు, చిన్నపిల్లలు నిద్రలేచేటప్పుడు ఆలస్యం వల్ల ఒక విధంగా మూలుగు. భాగ. 10. పూ. 225.

పో.చూ. క. కిత్తడ. అసహ్యత, చీదర; గిజగిజ. గందరగోళాన్ని సూచించే ధ్వని; కిసరు, కిసురు. అయిష్టాన్ని సూచించటం; కిసుర్. ఓర్వలేకపోవు; కిసుర్, కిసుఱ్, కెసరు. ఓర్వలేని లేదా అసహ్యమైన పరిస్థితి, అపకారం; తు. కెదురుని. ఉద్రేకాన్ని పొందు; బ్రా. కిజ్స్. మూలుగు, చిరాకుపడు; క్రితింగ్. మూలుగు.

కిదుపు వి. తక్కువరకం, తక్కువది.

కినగినపడు స. క్రి. మిక్కిలికోపగించు, ధ్వన్యనుకరణశబ్దం.

కినాయి వి. జేబు.

కినార రూ. చూ. కినారా. వి. తివాసీఅంచు.

కినారా రూ. కినార. వి. కట్ట, తీరం.

హిం. ఉ. కినారా. తటం, నదిఒడ్డు, అంచు.

<ఉ. కినారా.

కినియు[1] స.క్రి.అ.క్రి. 1. కోపించు. భార. ఆది. 2 168, ఉద్యో. 1.255; 2. ద్వేషించు. సీతారా. 3.142.

క. కినిసు. కోపాన్ని పొందు, ఆగ్రహాన్ని పొందు; త. చిన. కోపాన్నిపొందు; చినప్పు. కోపించు; చినమ్. కోపం; చినవల్. యుద్ధం, చినవల్. చినప్పునర్. శత్రువులు; మ. చినమ్. ఉగ్రకోపం; చినమ్. ఉగ్ర కోపం; చినిప్పు. కోపం; చినిప్పిక్క. కోపం కలగజేయు; చినిప్పు. కోపం.

<క. కినిసు.

కినియు[2] స. క్రి. సమీపించు, చేరు (నలపక్షంలో). హరిశ్చ. న. 2.47.

కినుక[1] చూ. కినియు[1]. రూ. కింక[1], కినుకము, కిన్క. వి. కోపం, అలుక, కనలు. భార. విరా. 5.176.

కినుకకా(డు వి. కోపంకలవాడు, కోపశీలుడు, కోపి.

కినుకము రూ.చూ. కినుక[1]. వి. కోపం.

కినుక[2] వి. అల్లాడటం, ఉనికి. శుక. 3.196.

కినుపడు రూ.చూ. కినువడు. అ.క్రి. కోపపడు.

కినుపు చూ. కినియు[1]. వి. కోపం. కాశీ. 4.148.

కినుపువడు (-పడు) రూ. చూ. కినువడు. అ. క్రి. కోపపడు. **కినువడు** రూ. కినుపడు, కినుపుపడు, కిన్వడు. అ. క్రి. కోపపడు. భార. విరా. 4.218.

<కినుపు + పడు.

కినువడు చూ. కినుపు.

కిన్క రూ. చూ. కినుక[1]. వి. కోపం. భార. ఉద్యో. 3.364.

కింద రూ. చూ. క్రింద. అవ్య. దిగువ.

కిందకట్టు వి. పునాదికట్టుబడి. **కిందగు** అ. క్రి. ఓడు, తగ్గు, కిందగు <కింద + అగు. **కిందర్ధ** వి. దర్వాజా చట్రపుకింద కమ్మి. < కింద + అర్ధ. **కిందపట్టె** వి. ఇరుసుకుపైన పరానికి కింద ఉండి మొత్తం పరాన్ని మోసే పెద్దకొయ్య. **కిందపెచ్చె** వి. మూతి, గూనచివర సన్నటిభాగం. **కిందాపు** వి. మెట్లుకట్టేటప్పుడు కింద ఆధారంగా పెట్టిన పోటీగుంజ.

కిందాపు చూ. కింద.

కిందికచ్చు చూ. కిందు.

కిందికుంచెవేయు చూ. కిందు.

కిందికొలికి చూ. కిందు.

కిందికోర్తల చూ. కిందు.

కిందికోల చూ. కిందు.
కిందికోల్తల చూ. కిందు.
కిందిగుండు చూ. కిందు.
కిందిగుది చూ. కిందు.
కిందిపట్టె చూ. కిందు.
కిందిపలక చూ. కిందు.
కిందిబోదె చూ. కిందు.
కిందిరోలు చూ. కిందు.
కిందు రూ. చూ. క్రిందు. వి. జా. **1.** వశం, అధీనం. రం. రా. ఉ. 133 ; ప. **2** దిగువ.

కిందికచ్చు వి. అనులో మధ్యపీటకు బిగించిన చివరి కొయ్య. **కిందికుంచెవేయు** అ. క్రి. నరిచే సేటప్పుడు, కుంచెతల కిందుగాపట్టుకొని, పడుగుకు కిందిభాగం దువ్వు. **కిందికొలికి** వి. అనుపోసిన పడుగులో చివరఅని పడ్డభాగం. **కిందికోర్తల** రూ. చూ. కిందికోల్తల. వి. అనుపోసిన పడుగులో చివర అనిపడ్డభాగం. **కిందికోల** వి. అనుకొయ్యలలో చివరి కొయ్య. **కిందికోల్తల** రూ. కిందికోర్తల. వి. అనుపోసిన పడుగులో చివరి అనిపడ్డ భాగం. **కిందిగుండు** వి. చేతి మగ్గంపన్నె బిగించిన కిందికొయ్య. **కిందిగుది** వి. మగ్గంలో పూనుగర్రకు కట్టిన దారం. **కిందిపట్టె** వి. మరమగ్గంలో పన్నె బిగించిన కింది కొయ్య. **కిందిపలక** వి. మరమగ్గంలో పన్నెబిగించిన కిందికొయ్య. **కిందిబోదె** వి. దర్వాజా చట్రపుకింది కమ్మీ. **కిందిరోలు** వి. చెరువునీళ్ళు బయటకి పోవటానికి ఉన్న తూముల్లో కిందిది. **కిందుపడు** రూ. చూ. క్రిందుపడు అ. క్రి. కిందపడు. **కిందుపడు (-పడు)** రూ. చూ. క్రిందుపడు. అ. క్రి. కిందపడు. **కిందుసేయు (-చేయు)** రూ. చూ. క్రిందుసేయు. స. క్రి. కిందచేయు.

కిన్నర రూ. చూ. కిన్నెర. వి. వీణావిశేషం.
కిన్నెర రూ. కిన్నర. వి. వీణావిశేషం, కిన్నరుల వీణ వంటి వీణ. శృం. నై. 1.5.

సం. కిన్నరా. వీణావిశేషం ; హిం. కిన్నరీ. సారంగి అనే వీణ.

క. కిన్నరి, కిన్నూరి ; త. కిన్నరమ్ ; మ. కిన్నరమ్. వీణలేదా ఫిడేలు ; పర్జి. కిన్గ్‌ది. వీణ ; మాల్తో. కేన్గ్‌దె.

<సం. కిన్నరా.

కిన్నెరకాయలు వి.బ.వ. వీణకు బిగించే పెద్దసైజున్న ఎండుసొరకాయలు, తుంబీఫలాలు. హంస. 1.210. **కిన్నెరపట్టచెట్టు** వి. వృక్షవిశేషం. **కిన్నెరసొర** వి. కాయ గుండ్రంగా ఉండే రకంసొర.

కిన్నెవరులు వి.బ.వ. ఒకదినుసు వడ్లు.
కిన్వడు రూ. చూ. కినుపడు. అ. క్రి. కోపపడు. హరి. పూ. 9.81.
కిపాయతు రూ. చూ. కిఫాయతు. వి. లాభం.
కిప్పెమామ వి. రంగులో తడిసిన నూలులడీలు పిండటానికి నేలలో పాతిన పొడుగురాట.

కిప్పెమామసువపం వి. కానిగుంజకుతగిలించిన ఇనపకడ్డీ.

కిఫాయతు రూ. కిపాయితు, కిఫాయతీ, కిఫాయితు. వి. లాభం, ఆదాయం.

హిం. కిఫాయత్. తక్కువఖర్చు, కొద్దిలో పనిజరగడం; మరా. కిఫాయత. లాభం ; ఉ. కిఫాయత్. తగినంత, అల్పవ్యయం , పార. కిఫాయత్, కిఫాయ. శక్తి, మిత వ్యయం ; అర. కిఫాయతీ. తగినంత, చాలినంత.

<ఉ. కిఫాయత్.

కిఫాయితీ రూ.చూ. కిఫాయతు. వి. లాభం, కిట్టుబాటు.
కిఫాయితు రూ.చూ. కిఫాయతు. వి. లాభం.
కిబ్లే విణ. మాన్యమగు.

హిం. కిబ్లా. పూజ్యతాసూచకం ; ఉ. కిబ్లహ్. మాన్యుడు పూజ్యుడు ; పార. కిబ్లహ్. పునీతస్థానాలు ; అర. కిబ్లహ్. పూజ్యతాసూచకం, మాన్యుడు, పూజ్యుడు.

<ఉ. కిబ్లహ్.

కిమిడి వి. గాజుతయారు చేయడానికి ఉపయోగించే చెకుముకి రాయి.

కిమిడికల్లు వి. గాజుతయారు చేయటానికి ఉపయోగించే చెకుముకిరాయి.

కిముక వి. బొమ్మకచిమొక్క, చెంగల్వకోష్టు. (Costus specioscus)
కిముకాబు రూ.చూ. కిముఖాబు. వి. బంగారంపువ్వులతోగాని, వెండిపువ్వులతోగాని కుట్టిన విలువైన ఒకరకం పట్టుబట్ట. మల్లుపు. 4.18.
కిముఖాబు రూ. కిముఖాబు, కిముకాబు. వి. బంగారం పువ్వులతో గాని, వెండిపువ్వులతోగాని కుట్టిన విలువైన ఒకరకంపట్టుబట్ట. పార్వ. 5.149.

క. కింకాబ్, కినకాపు. బంగారం లేదా వెండిదారాలతో నేసిన పట్టుబట్ట.

<క. కింకాబ్.

కిముదు విణ. కొంచెం, అల్పం. ఆం.బా. 3.16.

క. కిముత్. అణగగొట్టబడినస్థితి, చిన్నదిగాచేయటం.

<క. కిముత్.

కింబత్తులు వి.బ.వ. ఒకదినుసువడ్లు.
కిమ్మ వి. రహస్యం, గుట్టు, కీలు.
కిమ్మతు రూ. కిమ్మత్తు, ఖిమ్మతు. వి. వెల, ధర.

హిం.ఉ. కీమత్, ధర, వెల ; మరా. కిమ్మత్, యోగ్యత, విలువ ; అర. కీమత్, వెల, మూల్యం.

<ఉ. కీమత్.

కిమ్మత్తు రూ.చూ. కిమ్మతు. వి. వెల, ధర.

కిమ్మత్తురవానా వి. ఆయానరకుల వెలను ధ్రువీకరించే పత్రం.

కిమ్మను అ.క్రి. **1.** ఔపమ్యవాచకం. మను. 3.6 ; **2.** ప్రశ్న వేయు, మాటాడు, నోరెత్తు. సారంగ. 3.108.

క. కిల్. ఏమి ? ఏమిటి ? ఇదికాని అదికాని ; పో.చూ. త. కియా-ల్-ఎనల్, కియా-చ్-చియా-వ్-ఎనల్. గొణుగుడును తెలియజేసే ధ్వనికి అనుకరణం, మూలుగు ; మ. కిమ్. ఏమిటి ?

సం. కిమ్. ఏమి.

<సం. కిమ్ + అను.

కిమ్మ వి. ప్రీతి. హంస. 2.111.

కిష్టన్ రూ.చూ. క్రిష్టన్. వి. ముదురుగులాబిరంగు.

కియావడి రూ.చూ. కియ్యవడి. వి. హల్లుకింది అక్షరం, యావడి, క్యావడి.

కియ్య రూ. కియ్యము. వి. హల్లుకిందరాసేయకారం. ఆం.బా. 2.187.

కియ్యవడి రూ. కియావడి, కియ్యావడి, క్యావడి. వి. ఒక హల్లుకింది యకారం. **కియ్యావడి** రూ.చూ. కియ్యవడి. వి. హల్లుకింది యవర్ణం.

కియ్యము రూ.చూ. కియ్య. వి. హల్లుకింది యకారం.

కియ్యావడి చూ. కియ్య.

కిరకిర వి. కిర్రుమనటం, గరగరమనటం, ఆకలిచే ఒడలు కొంకర పోవటం. ధ్వన్యను.

కిరకిరమను అ. క్రి. కిరకిరమని శబ్దంచేయు, కిర్రుమను. **కిరకిరలాడు** అ. క్రి. కిరకిరమని శబ్దంచేయు, కిర్రుమను.

కిరగాని వి. ఎద్దుకు కాడిమరప (అలవాటుచెయ్య) టానికి అమర్చిన గానుగ మాదిరి కొయ్య యంత్రం.

కిరంజి రూ.చూ. కిరమంజి. వి. చినాలిరంగు.

కిరడు వి. బెస్తలు నవారిమోసేటప్పుడు నడిచేనడకల్లో ఒకటి. ప్రబంధ. 605.

కిరమంజి రూ. కిరంజి, కిరింజి, కిర్మింజి. వి. చాకిలేటురంగు, వంకాయ రంగు.

క. కిరమంజి. చాకలేటురంగు.

< క. కిరమంజి.

కిరమంజివిత్తనాలు వి.బ.వ. పట్టునూలుకు రంగువేయ టానికి వాడే ఒకరకం విత్తనాలు.

కిరసనాయిలు రూ. కిరసనాలు, కెరసనాయిలు. చూ. కిరోసెన్. వి. గబ్బునూనె, భూగర్భంనుంచి తీసిన ఒకరకం నూనె.

ఇం. *Kerosine oil.* ఇంధనంగా ఉపయోగపడే ఒక రకం నూనె.

< ఇం. Kersoine oil.

కిరసనాలు రూ. చూ. కిరసనాయిలు. వి. మట్టితైలం, దీపాల కుపయోగించే నూనె.

కిరసనూనె చూ. కిరోసిన్ వి. కిరసనాయిలు.

ఇం. *Kerosine.* ఇంధనద్రవ విశేషం.

< ఇం. Kerosine + నూనె.

కిరస్తానము రూ. చూ. కిరస్తాను. వి. క్రైస్తవ ప్రజాసమూహం.

కిరస్తాని రూ. చూ. కిరస్తానీ. విశే. క్రైస్తవమత సంబంధమైన.

కిరస్తానీ రూ. కిరస్తాని. విశే. క్రైస్తవ మతసంబంధమైన.

హిం. ఈసాఈ. క్రైస్తవుడు; ఉ. ఈసాఈ. క్రైస్తవుడు.

ఇం. *Christian.* క్రైస్తవమతస్థుడు, క్రీస్తుమతసంబంధమైన.

< ఇం. Christian.

కిరస్తాను రూ. కిరస్తానము, కిరిస్తాను. వి. క్రైస్తవుడు.

ఇం. *Christian.* క్రైస్తవుడు.

< ఇం. Christian.

కిరాకు వి. చీల్పు, పగులు.

ఇం. *Crack.* పగులు.

< ఇం. Crack.

కిరాణా రూ. చూ. కిరానా. వి. ఆహారసామగ్రి, చిల్లర సామాను.

కిరాణాకొట్టు రూ. చూ. కిరానాకొట్టు. వి. చిల్లరసామాన్లు అమ్మేకొట్టు.

కిరానా రూ. కిరాణా, ఖిరాణా, ఖిరానా. వి. చిల్లరదినుసులు, చిల్లరసామాను, ఉప్పు, మిరపకాయ, చింతపండు మొదలైన మసాలాలు.

హిం. కిరాయా; సం. క్రయాణక; మరా. కిరాణా.

< మరా. కిరాణా.

కిరానాకొట్టు రూ. కిరాణాకొట్టు. వి. చిల్లర దినుసులమ్మే దుకాణం.

కిరాయ రూ. చూ. కిరాయి. వి. బాడుగ, కూలి.

కిరాయి రూ. కిరాయ. వి. అద్దె, బాడుగ, కూలి.

హిం. కిరాయా. బాడుగ, అద్దె; ఉ. కిరాయా. బాడుగ, అద్దె; పార. కిరాయహ్. బాడుగకు ఇవ్వడం. అర. కిరాయహ్. బాడుగ, అద్దె.

క. కిరాయ. బాడుగ, అద్దె.

< ఉ. కిరాయా.

కిరి రూ.చూ. కిఱు2. విశే. చిన్న, కొంచెం.

కిరిపిల్లాండ్లు వి.బ.వ. మట్టెలు.

కిరికతి వి. కృత్తికార్తె.

సం. కృత్తికా. ఒకనక్షత్రం, మూడోనక్షత్రం.

< సం. కృత్తికా.

కిరికి వి. తాపీరేకును, పిడినికలిపే వంకర ఇనపచువ్వ.

కిరికిటీ రూ. చూ. కిటికీ. వి. గవాక్షం.

కిరికిడి వి. వడంబంగుండును మోసే దారాన్ని పట్టుకొని ఉండే రేకుబిళ్ళ.

కిరికిరి వి. అడ్డు, గొడవ, అల్లరి. ధ్వన్యను.

కిరికిరిచేయు స. క్రి. గొడవపెంచు, ఇబ్బందిపెట్టు, అడ్డు తగులు. **కిరికిరిపెట్టు** స. క్రి. గొడవపెంచు, ఇబ్బందిపెట్టు, అడ్డుతగులు.

కిరికీ రూ. చూ. కిటికీ. వి. గవాక్షం.

కిరికీలబాయి వి. గిలకబావి.

కిరికీలసాటవ వి. చెక్కలతో నిర్మించిన సాటవ.

కిరిగానిగె వి. ఎద్దుకు కాడిమరప (అలవాటుచెయ్య) టానికి అమర్చిన గానుగ మాదిరికొయ్య యంత్రం.

కిరిగె రూ. కిలిగె. వి. కన్నెపిల్లలు కట్టుకొనే చీర.

క. కిఱిగె. బాలికలు కట్టుకొనే చీర.

< క. కిఱిగె.

కిరింజి రూ. చూ. కిరమంజి. వి. చినాలిరంగు.

కిరిటీ రూ. చూ. కిటికీ. వి. గవాక్షం.

కిరిదీపావళి వి. దీపావళి తర్వాత వచ్చే అమవాస్య.

కిరిమెట్లు చూ. కిఱ్ఱు. వి.బ.వ. నడిచేటప్పుడు కిర్రుమని శబ్దం చేసే తోలుచెప్పులు.

కిరియు అ. క్రి. తేలికగు, బిర్రగు.

క. గిఱుకు. దగ్గరగాఉన్నది, ఒత్తుకొనబడిన (గుంపువలె), త. బిఱ్. గుమిగూడిఉండు, బిగుతుగాఉండు (గాజువలె), బిగించు, మూయు, దగ్గరకి చేర్చిబిగించు; మ. వెరుకుక్క. తగిలించు; పర్జి. కెడ్ప్. మూయు, తాళంవేయు; కొలా. గెత్-(గెత్త్-). గట్టిగామూయు (తలుపు మొ.).

కిరిస్తాను యా. చూ. కిరస్తాను. వి. క్రైస్తవుడు.

కిరీటం వి. టోపి.

సం. కిరీటు-. కిరీటం.

<సం. కిరీట- (అర్థవిపరి.).

కిరీటాలు వి.బ.వ. గింజను బొంతుపూర్తిగా ఆవరించిఉండే రకం జొన్నలు.

సం. కిరీటు-.కిరీటం.

<సం. కిరీట-(అర్థవిపరి.).

కిరీటిపచ్చ వి. మరకతం, గరుడపచ్చ. వరాహ. 4.111. విజయ. 3.26.

సం. కిరీటి-. కిరీటంకలవాడు, అర్జునుడు.

సం. కిరీటి- + పచ్చ.

కిరుకు[1] వి. చెప్పులు మొదలైన వాటి ధ్వనికి అనుకరణం. అష్టమ. క. 1.49.

పో. చూ. క. కిఱు, కిఱుక్క. ధ్వన్యను.

కిరుకు[2] వి. తిప్పటం, తిప్పు.

క. కిఱుకు. గోకు, తుడిచివేయు.

కిరుగు విఱ. అదవ, వ్యర్థమైన.

కిరుదు[1] యా. చూ. కిఱుదు. విఱ. హీనమైన.

కిరుదువేల వి. వ్రరభూమి.

కిరుదు[2] యా. చూ. కిర్దు[2]. వి. వ్యవసాయంచేయటం.

కిరుదుకట్లు వి. బచ్చనపని, నగిషీపని.

కిరుదెవ వి. 1. రొండిలో కలిగే ఒకవాత రోగం. ఆం. భా. 2.126; 2. నడుంవాతం.

కిరునాలుక వి. కొండనాలుక.

క. కిఱు-. చిన్న.

<క. కిఱు + నాలుక.

కిరుపు అ. క్రి. శరీరావయవాలు కదిలించు.

కిరుపుకొను అ. క్రి. జంకు, వెనుదీయు. భార. సౌప్తి. 1.121.

కిరుసు విఱ. రెండువైపుల వాదరగలిగి వాడిఉన్న. కళా 7.12; వి. రెండు పక్కల వాయికలిగిన, వాటమైన ఒక విధమయినకత్తి. కువచ. 4.31.

క. కిర్చు. ఆకృష్టఖడ్గం; త. కిఱిచు. మలయాబాకు; కిరిసు. మలయాబాకు, రెండువైపులపదును ఉన్నకత్తి; కిరిసు-క్-కత్తి. రెండువైపుల పదును ఉన్న కత్తి; మ. కిరిచు, కిరిచి. బాకు; క్రుమి. బాకు; పో చూ. పర్జి. కిరియ. పగలి పోయిన గొడ్డలి; మలయ్ క్రిస్.

కిరుసుకత్తి వి. రెండంచులున్న చిన్నకత్తి.

కిరోసిన్ వి. కిరసనాయిలు, గబ్బునూనె, దీపాలువెలిగించటానికి ఉపయోగించేనూనె.

ఇం. *Kerosine*. కిరసనాయిలు, ఇంధన ద్రవవిశేషం.

<ఇం. Kerosine.

కిర్దాబాదు వి. వాసయోగ్యం.

హిం. ఉ. కర్ద్. ఆశ్రయపాత్రం, ఆబాద్. నగరం.

<ఉ. కర్ద్ ఆబాద్.

కిర్ది యా.చూ. కిఱుదు. విఱ. తక్కువ, చిన్న.

కిర్దిచీర వి. కన్నెపిల్లలు కట్టుకొనే చిన్న చీర, ఓణి.

కిర్దు[1] యా.చూ. కిఱుదు. విఱ. తక్కువరకం.

కిర్దు[2] యా. కిరుదు[2], ఖరుదు, ఖర్దు. వి. వ్యవసాయం చేయటం.

హిం. కర్ద్. అధీనం, వశం; మరా. కిర్ద్, కిర్ద్. రోజువారీ జమాఖర్చుల పుస్తకం; పార. కర్ద్. పని, పరిశ్రమ, ఉద్యోగం; ఉ కర్ద్. అమలుకార్యం; అర. కర్ద్. కార్యం.

<ఉ. కర్ద్.

కిర్మంజి యా.చూ. కిరమంజి. వి. చాకిలేటురంగు, వంకాయ రంగు.

కిర్రగ్గి పో. చూ. కిఱ్ఱు. వి. మంచిఎండ.

కిర్రు యా చూ. కిఱ్ఱు. వి. కిర్రుమనేధ్వని.

కిర్రుకిర్రు యా.చూ. కిఱ్ఱుకిఱ్ఱు. వి. కిర్రుకిర్రుమనేధ్వని. **కిర్రుగ** క్రి.విఱ.ద్రు. చాల బాగా, ధ్వన్యనుకరణ శబ్దం. **కిర్రుకిర్రువ** క్రి.విఱ.ద్రు. కిర్రుకిర్రుమంటూ. **కిర్రుపురుగు** యా.చూ. కిఱ్ఱుపురుగు. వి. కీటక విశేషం. **కిర్రుమాను** వి. ఎండ్లు మొ. వానికి సుంకం పుచ్చుకొనే తావుకు తోవకడ్డంగా వేసిఉండే తలుపు.

కిర్లి వి. మల్ల బంధవిశేషం. ఆం.భా. 2.209.

కిర్లుకొను అ.క్రి. తెవ్వమని కేకవేయు.

కిఱకిఱ చూ. కిఱ్ఱు. వి. రథం బండిపట్టాలు, చెప్పులు మొ. వాటిమోత.

క. కిఱ. ధ్వన్యనుకరణం; కిఱకిఱ. చెప్పులు, బండి చక్రాలు మొ. వాటిచప్పుడు.

<క. కిఱకిఱ.

కిఱపు యా.చూ. కిఱుపు. స.క్రి. కన్ను గీటు, కన్నుసైగచేయు.

కిఱపుంచు యా. కిఱుపుంచు. స.క్రి. తాకట్టుపెట్టు, కుదువపెట్టు.

క. కిరయు. క్రయం, ధర.

కిఱు[1]. యా.చూ. కిఱ్ఱు. వి. 1. తలుపులు వేసేటప్పుడు, తీసేటప్పుడు అయ్యేధ్వనికి అనుకరణం, 2. చెప్పులతో నడిచేటప్పుడయ్యేధ్వనికి అనుకరణం; 3. కావడి మోసేటప్పటి ధ్వనికి అనుకరణం.

కిఱుచెప్పు(-చెప్పు) యా. కిఱుకుచెప్పు, కిఱ్ఱుచెప్పు. వి. కిర్రుచెప్పు. శ్రృం.నై. 8.125. **కిఱుమెట్లు** యా.చూ. కిఱ్ఱుమెట్లు. వి.బ.వ. కిర్రుచెప్పులు.

కిఱు[2] యా. కిరి. విఱ. 1. అల్పమైన. వేంక. పంచ. 1.287; 2. సన్నం.

క. కిఱు. చిన్న.

<క. కిఱు.

కిఱుకూత వి. సన్ననికూత.

కిఱుకు చూ. కిఱ్ఱు. వి. 1. భ్రమణం, పర్యటనం. జైమినీ భా. 6.284; 2. తలుపులు తీసేటప్పుడు కలిగేధ్వనికనుకరణం.

శక. 2.124 ; విణ. తక్కువైన.

కిఱుకు(జెప్పు రూ.చూ. కిఱు(జెప్పు. వి. క్రిరుచెప్పు.

కిఱుకుపాడుచు అ.క్రి. తిరుగు, సంచరించు. భాగ. 10పూ. 756.

కిఱుగు వి. లొంగినది, పాతది, మితిమీరినది.

కిఱుచు స.క్రి. తొలగదోయు, గెంటు.

కిఱుదు రూ.చూ. కిఱుదు. విణ. తక్కువ.

కిఱుదు రూ. కిరుదు[1], కిర్ది, కిర్దు[1], కిఱుదు. చూ. కిఱు[2]. విణ. న్యూనం, తక్కువ. వరాహ. 10.108.

క. *కిఱియ.* చిన్నదైనది.

< క. కిఱిదు.

కిఱుదుకట్లు వి.బ.వ. కుమ్మరి కుండలమీద చేసే ఒకరకం నగిషీపని. హంస. 5.13.

కిఱుపు రూ. కిఅపు. వి. కనుసైగ, కన్నుగీటు.

కిఱుపులు వి.బ.వ. మానవులు పెట్టేకష్టనష్టాలు.

కిఱుపుంచు రూ.చూ. కిఅపుంచు. స.క్రి. తాకట్టుపెట్టు, కుదువ పెట్టు.

కిఱ్ఱు రూ. క్రిరు. కిఱు[1]. వి. 1. తలుపు వేసేటప్పుడు తీసేటప్పుడు వచ్చేధ్వనికి అనుకరణం. కాశీ. 4.101 ; 2. కావడిమోసేటప్పుడు బద్దకు భుజాలరాపిడివల్ల కలిగేధ్వనికి అనుకరణం. హంస. 1.172 ; 3. చెప్పులతో నడిచేటప్పు డయ్యేధ్వని. అనుకరణం. హంస. 3.90.

క. *కిఱ్, కిరు.* ధ్వన్యనుకరణం ; *కిఱ, కిఱుకు, కిఱికి, కిఱు, గిఱుకు. గిఱికి, గిఱుకు, గిఱు.* క్రిరుమనే శబ్దం ; తు. *కిరికిరి, గిరిగిరి.* క్రిరుమను ; *కిర్క్.* క్రిరుమనేధ్వని ; త. *కిఱిచ్చిటు.* కొత్తచెప్పులు, నూనె గానుగ మొదలైనవి చేసే క్రిరుమనే శబ్దాన్ని చేయు, కాపలాదారుని దగ్గర ఉండే గిలకలాగధ్వని చేయు ; మ. *కిఱయుక.* తలుపులాగ క్రిరుమను ; *కిరుకిర.* గలగలధ్వని ; *కిరుకిరుక్క.* గలగలధ్వనిచేయు ; కో. *గిర్క్.* పక్షులను భయపెట్టటానికి గంటను మోగించు ; బ్రా. *కిఱ్కా.* క్రిరుమనే ధ్వని. నడిచేటప్పుడు వచ్చేశబ్దం.

< క. కిఱ్.

కిఱ్ఱుకిఱ్ఱు రూ. క్రిరుక్రిరు. విణ. క్రిరుక్రిరుమను. **కిఱ్ఱుగామను** వి. ఒకరకం బాలక్రీడ. **కిఱ్ఱుగానుగత్రిప్పళ్లు.** వి.బ.వ. బాలక్రీడావిశేషం. హంస. 3.146. **కిఱ్ఱుచెప్పులు** వి.బ.వ. క్రిరుక్రిరుమనేట్లుగా తయారు చేసినచెప్పులు **కిఱ్ఱు(జెప్పు (-చెప్పు)** రూ.చూ. కిఱు(జెప్పు. వి. క్రిరుమనే చెప్పు. **కిఱ్ఱుపురుగు** రూ. క్రిరుపురుగు. వి. చిర్రుచిర్రుమని ధ్వని చేసేరెక్కలున్న కీటకం. **కిఱ్ఱుమెట్లు** రూ. కిరుమెట్లు, కిఱుమెట్లు. వి.బ.వ. క్రిరుచెప్పులు. **కిఱ్ఱు(బాగాలు** వి. క్రిరు పావుకోళ్ళు. వైజ. 2.45. **కిఱ్ఱుపోగు** అ.క్రి. శుభ కార్యం జరుగు. **కిఱ్ఱిక్కించు** స.క్రి. క్రిరుపెట్టు.

కిఱ్ఱిక్కించు చూ. కిఱ్ఱు.

కిల వి. నవ్వటం మొ. వాటియందయ్యే ధ్వని.

కిలకలు వి.బ.వ(?). ధ్వన్యను. పంటిపిల్లలకువచ్చే క్రిమివ్యాధి.

కిలకిల రూ. కిలాకిల. వి. 1. నవ్వటం మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం. యయా. 5. 81 ; 2. సేన కదిలేటప్పుడు పెట్టే కేకల ధ్వన్యనుకరణం ; 3. పక్షులు చేసే ధ్వనికి అనుకరణం.

క. *కిలికిలినగు.* సంతోషంతో నవ్వు ; *కిల.* సంతోషంతో నవ్వే నవ్వుకు అనుకరణం ; *కిల్.* ధ్వన్యనుకరణం ; *కిలకిల్-గుట్టు, కిలికిలిగుట్టు.* మనస్ఫూర్తిగా నవ్వు ; తు. *కిలకిల, కిలికిలి.* మనస్ఫూర్తిగానవ్వు ; త. *కిల్‌కిల్.* కిలకిలారావం ; *కిలుకిలు.* గలగల లేక గణ గణ ధ్వని ; *చిలై.* ధ్వనించు, ప్రతిధ్వనించు ; *కిల్-కిల్-ఎనల్.* ఘల్లుఘల్లు మనే శబ్దాన్ని సూచించేది ; *కిలుక్కు (కిలుక్క్).* మోగించు, గంటకొట్టు ; *కిలుకిల్ ఎనల్.* గణగణమనే ధ్వనిని సూచించే ధ్వన్యనుకరణం ; *కిలుంకు (కిలుంకి-).* మోగించు, గణగణమని ధ్వనిచేయు ; మ. *కిలుకిల, కిలుకిలు.* గణగణమనే ధ్వని, పెద్దనవ్వు, కోతిఅరుపు ; *చిల.* ధ్వని ; *కిలుకిలుక్క.* గలగల మని ధ్వని చేయు, మోగించు ; *కిలుక్క.* గిలక ; *కిలున్నక.* గంటలను మోగించటం ; కోట *గిల్, గిల్‌గిల్.* ఉత్సాహంతోనవ్వు ; కుఇ. *కిలకిల.* ఉబుసుపోనిమాటలు మాట్లాడేటప్పుడు వచ్చే శబ్దం, లేక గందరగోళంగా సంభాషణ జరిపినప్పుడు వచ్చే ధ్వని.

పో. చూ. సం. *కిలకిల-.* సంతోషాన్ని వ్యక్తం చేసే ధ్వనులు.

కిలకిలనవ్వు అ. క్రి. కిలకిలమనిధ్వని వచ్చేట్లు నవ్వు. **కిలకిలమను** అ. క్రి. కిలకిలమని ధ్వనిచేయు. ఆం. భా. 3.97. **కిలకిలలాడు** రూ. కిలకిల్లాడు. అ. క్రి. కిలకిలమని ధ్వనిచేయు. సీలా. 2.81. **కిలకిల్లాడు** రూ. చూ. కిలకిల లాడు. అ.క్రి. కిలకిలమని ధ్వనిచేయు.

కిలకిల్లాడు చూ. కిలకిల.

కిలకొట్టు చూ. కిలకిల. అ. క్రి. 1. కిలకిలమని ధ్వనిచేయు. ద్వి. పరమ. వి. 2.58. చంద్రాంగ. 2.5 ; 2. మోగు, శబ్దించు ; 3. గిలకొట్టు.

కిలము రూ. చూ. కిలుము. వి. లోహాదుల మలం, రాగిచెంబు మొ. వాటికి కలిగేమురికి.

కిలరము రూ. చూ. కీలరము. వి. 1. పశువులమంద. ద. హిం.శా. సంపు. 4. శా. సం. 1012 ; 2. గొడ్లసావిడి.

కిలా రూ.చూ. కిల్లా. వి. కోట.

కిలాకిల రూ. చూ. కిలకిల. వి. నవ్వటంలో అయ్యేధ్వనికి అనుకరణం. దశా. 185.

కిలాడి రూ. కిల్లాడి. వి. 1. నేర్పరి ; 2. తగవులు పెట్టేవాడు ; 3. రంకులాడి ; 4. మోసగాడు.

హిం. ఉ. *ఖిలాడీ.* ఆటగాడు, కుస్తీపట్టేవాడు, గారడీ వాడు.

< ఉ. ఖిలాడీ. (అర్థవిపరి.).

కిలాతము వి. గుర్రం. యయా. 2.39.

ఉ. *ఖలాత్-.* అర్మీనియా దేశపు రాజధాని.

< ఉ. ఖలాత్. (అర్థవిపరి.).

కిలాదారు రూ. కిలేదారు. వి. కోటఅధికారి. ఆనంద. పీఠి. 112.

హిం. ఉ. *కిలేదార్.* కోటకలవాడు.

< ఉ. కిలేదార్.

కిలారము రూ.చూ. కిలరము. వి. పశువుల మంద. ద.హిం.శా సంపు. 4. శా.సం. 1010; ఆం.భా. 2.261.

కిలారి రూ. చూ. కీలారి. వి 1 గొల్లవాడు, ఆవులకాపరి. ఆం. భా. 2261. 2. పసులకాపరి; 3. కాటిపాపడు.

కిలారించు చూ. కిలకిల. అ. క్రి. 1. సింహనాదంచేయు. వేం.మా. 3.42; 2. కిలకిల మని ధ్వనిచేయు, కిలకొట్టు; 3. చప్పట్లుచరచు.

కిలారుచు రూ.చూ. కిలార్చు. చూ. కిలకిల. అ. క్రి. 1. బొబ్బరించు, కిలకిలమని మోగు; 2. అట్టహాసంచేయు.

కిలార్చు రూ. కిలారుచు. అ.క్రి. బొబ్బరించు, సింహనాదం చేయు. ఉ. రా. 7.120.

కిలావరంచు రూ. చూ. కళావరంచు. వి. కళావరుచుక్క ఆకారంలో డిజైన్లు నేసిన అంచు.

కిలావారార్చి వి. కళావరురూపంలో ఉండే ఆర్చి.

కిలావరుమాను వి. కళావరు రూపంలో ఉండే ఆర్చి.

కిలాసము వి. బలుపు, సిబ్బెం.

క. కిలాస. గాయం మానేటప్పుడు పైన ఏర్పడేపొర.

< క. కిలాస.

కిలించు రూ. చూ. కిలించ. స. క్రి. పట్టుకొను. సాంబో. 5. 101.

కిలింట రూ. కిలేంటు. వి. ఓడ తరలిపోవడానికి ఇచ్చే సెలవు చీటి.

కిలుము రూ. కిలము. వి. లోహాదుల మలం, రాగిచెంబు మొ. వాటికి కలిగే మురికి.

క. కిలుబు, కిలబు, కిలుంబు, కిలుపు. చిలుము; త. చిలుమ్బు. చిలుం; కుఇ. కిలు. మురికి; కువి. కిల్వ్యూ. కుప్ప.

< క. కిలుబు.

కిలేంటు రూ.చూ. కిలింట. వి. ఓడ తరలి పోవడానికి ఇచ్చే సెలవుచీటి.

కిలేదారు రూ.చూ. కిలాదారు. వి. దుర్గాధిపతి.

కిలోగ్రాం వి. వెయ్యిగ్రాముల బరువు.

ఇం. *Kilogram*. వెయ్యిగ్రాముల బరువు.

< ఇం. Kilogram.

కిలోమీటరు వి. వేయిమీటర్ల దూరం.

ఇం. *Kilometer*. వేయి మీటర్ల దూరం.

< ఇం. Kilometer.

కిలోవాట్లు వి. వేయి వాట్లు.

ఇం. *Kilowatts*. వెయ్యి వాట్లు.

< ఇం. Kilowatts.

కిల్ల వి. 1. దెబ్బ; 2. అడుపు; 3. లేశం.

కిల్లల అవ్య. ద్రు. కీచుమంటూ, గట్టిగా.

కిల్లలబొబ్బలు వి.బ.వ. పెద్దపెద్దకేకలు, బొబ్బరింతలు.

కిల్లలాడు అ.క్రి. అరచు, కేకలుపెట్టు.

కిల్లలాడు చూ. కిల్లల.

కిల్లా రూ. కిలా, కిల్లె, ఖిల్లా, ఖిల్లే. వి. కోట. రంగా.చ. 2.44.

హిం. ఖిల్లా. కోట; కిలా. దుర్గం; కోట. ఉ. కిలా. దుర్గం, కోట; పార. కిలత్‌కిల. కోట; కోటలు. అర. కిలఅ. కోట.

క. కిల్లె. కోట; మ. కిల్ల; బ్రా. కల్ల.

< ఉ. కిలా.

కిల్లాదారి రూ. కిల్లెదారి, ఖిల్లాదారి. వి. కోట యాజమాన్యం.

ఉ. కిలాదార్. కోటఅధిపతి.

< ఉ. కిలాదార్.

కిల్లాకు వి. 1. ఆజ్ఞాపత్రం. ఉ. హరి. 4.218, కళా. 7.27; 2. ఖండపత్రిక, చీటి.

కిల్లాకుచీటి రూ. కిళాకుచీటి. వి. చీటి.

కిల్లాడి రూ.చూ. కిలాడి. వి. 1. మొనగాడు, కల్లరి; 2. నేర్పరి; 3. మాయ, దగా.

కిల్లాయి వి. దాడి, కొండెం.

కిల్లాయిలమారి వి. తాకట్లమారి. చాడిగొట్టు.

కిల్లారి రూ.చూ. కీలారి. వి. పశువులకాపరి.

కిల్లి రూ. కిళ్ళి². వి. ఒకరకం జెట్టిపట్టు, మల్లబంధ విశేషం, ముప్పైరెండు విన్నాణాల్లో ఒకటి. మల్ల.రూ. 3.69, ఆం. భా. 2.209.

కిల్లీ రూ. కిళ్ళ, కిళ్ళి¹. వి. తాంబూలం.

కిల్లు అ.క్రి. మరణించు. ఆం. భా. 3.87.

క. కిధల్. ధ్వన్యనుకరణ శబ్దం.

< క. కిల్ (అర్థవిపరి.).

కిల్లె రూ.చూ. కిల్లా. వి. దుర్గం, కోట.

కిల్లెదారి రూ.చూ. కిల్లాదారి. వి. దుర్గాధిపతి.

కిల్లెగిత్తిగాడు వి. 1. తోలుబొమ్మలాటలోని హాస్యగాని పాత్ర; 2. తంటాలమనిషి.

కిల్లెముబారకు వి. మహమ్మదీయుల బిరుదు.

హిం. ఉ. పార. కిలాముబారక్.

< ఉ. కిలాముబారక్.

కిల్లేదారు వి. కోటయజమాని.

ఉ. కిలెదార్. కోట అధిపతి.

త. కిల్లేతార్. దుర్గాధికారి.

< ఉ. కిలేదార్.

కిళాకుచీటి రూ.చూ. కిల్లాకుచీటి. వి. చీటి.

కిళ్ళకేతుడు వి. కుచేష్ట చేసేవాడు.

కిళ్ళ రూ.చూ. కిల్లీ. వి. తాంబూలం.

కిళ్ళి¹ రూ.చూ. కిల్లీ. వి. తాంబూలం.

కిళ్ళి² రూ.చూ. కిల్లి. వి. ఒకరకం జెట్టిపట్టు.

కివకివ వి. 1. కోకిల పావురం మొదలయిన పక్షుల ధ్వనికి అనుకరణం. కువల. 1.17. 2. నణుగుడు, మూలుగు, ప్రతిధ్వని మొ. ధ్వన్యనుకరణ శబ్దం. శుక. 1.256.

పో.చూ. త. కువా-క్-కువా. బొబ్బరింతను సూచించే ధ్వనికి అనుకరణం.

కివుకు స.క్రి. (గొంతును) పిసుకు.

క. కివచు, కివుచు, కిమిచు, కిముఱ్చు, కిలిచు, కివుఱ్చు. చేతితోనులుము లేక నలుపు, చేతిలోముద్ద చేయు; కిముర్చు. చేతితోపిసికినది; పో.చూ. త. చిమిట్. వలపన్ను, పట్టుకొను. చిల్-ఎనల్. గట్టిగాఉన్న;

చెవిట్లు. నలుపు, నాశనంచేయు, చంపు.

<క. కివుచు.

కివ్వు చూ. కివుకు. అ.క్రి. మడియు, చచ్చు, తునుగు.

కిశ్శేతుడు వి. కుచేష్టలు చేసేవాడు, దుష్టుడు.

కిష్ట వి. కృష్ణానది.

<సం. కృష్ణా. కృష్ణానది.

కిష్టగుదురుచీర వి. నిలువుకు తెలుపు అడ్డానికి నలుపు రంగులు పెట్టి నేసినచీర.

ఇందలి 'కిష్ట' శబ్దం, కృష్ణశబ్ద భవంకావచ్చు.

కిష్టరాయి వి. సారెమెలను దించడానికి గుబ్బిగుడ్డలో పొదిగిన రంధ్రమున్నరాయి.

ఇందలి 'కిష్ట' శబ్దం కృష్ణశబ్ద భవంకావచ్చు.

కిష్టోడిరొడ్డ వి. ఒరలు మొ. వాటిని అతకటానికి సన్నగా దుబ్బుగా నలపతో తయారుచేసుకొన్న మట్టి తాలిక.

కిస వి. నెమలి కూత. ధ్వన్యను.

కినక వి. మొన, కొన.

కినకకఱ్ఱ వి. మొనఉన్న కఱ్ఱ.

కినకిన విణ. విస్తారమైన, అధికమైన ; క్రి. విణ. ద్రు. విస్తారంగా, అధికంగా, గట్టిగా, బిగ్గరగా.

కినమన వి. వ్యథ, బాధ. విజయ. 3.37.

పో.చూ. క. కసురు్, కసుఱ్, కెసరు. భరించలేని స్థితి.

కిపరగు చూ. కినరు[1].

కినరు[1] వి. 1. దృష్టిదోషం, అంటుసోకటం వలన పసిపిల్లలకు కలిగేదోషం. ప్రభు. 2.42 ; ఆము. 4.175 : 2. కోప వికారం ; 3. చూపోపమి, కనుకుట్టు.

క. కినరు, కిసురు. దృష్టిదోషం.

<క. కినరు.

కినరగు అ.క్రి. బిడ్డలకు జలుబుచేయు. కినరునీరు వి. శరీరంలోని పనికిరాని జలం. కినరువడు(-పడు) అ.క్రి. 1. దిష్టితగులు ; 2. పగగొను.

కినరు[2] వి. పదును, వాడి.

కిసాన్‌చెర్ఖా వి. కొయ్యరాట్నం, ఒకకొయ్యపట్టెకు రెండు చక్రాలు అమర్చి తయారు చేసిన రాట్నం.

హిం. ఉ. కిసాన్. రైతు ; చర్ ఖా. రాట్నం.

<హిం. కిసాన్ చర్ఖా.

కిసాన్‌రాట్నం వి. కిసాన్ చెర్ఖా.

హిం. ఉ. కిసాన్. రైతు.

<హిం. కిసాన్+రాట్నం.

కిసాయి రూ. చూ. కీస[2]. వి. జేబు, కీస.

కిసాలు వి. 1. నవ్వటంలో అయ్యేధ్వనికి అనుకరణం. మృత్యు 1.9 ; 2 సంతోషం.

క. కిసు. ధ్వన్యనుకరణశబ్దం ; త. కిచుకిచు. బుస్సు మనేశబ్దం. పో. చూ. మ. కిచ్చు-క్-కిచ్చు. కిచకిచ ధ్వని.

కిసాలుప అవ్య.ద్రు. సంతోషంగా, ధ్వన్యనుకరణం.

కిసికాళ్ళుగానడచు అ. క్రి. నృత్యంచేస్తూ కాళ్ళు వంగంటించి నడచు.

కిసికింత వి. కానింత, కసింత.

కిసించు అ. క్రి. కృషిచేయు, పొలందున్ను.

సం. కృషి - వ్యవసాయం.

<సం. కృషి- + -ఇంచు[1].

కిసిమిసి రూ. కిసుమీసు, కిస్మిసు. వి. లఘుద్రాక్ష. మృత్యు 2.55. (Vitis vinifera).

హిం. ఉ. కిశ్‌మిశ్, కిశ్‌మిశీ, కిశ్మిస్. ఎండుద్రాక్ష ; మరా. కిస్‌మిస్. గింజలు లేనిద్రాక్ష ; పార. కిష్‌మిష్. ఎండుద్రాక్ష, గింజలేనిద్రాక్ష ; అర. కిస్‌మిస్. ఒకరకం ద్రాక్ష.

త. కిచుమిచు. గింజలులేని చిన్నద్రాక్ష ; కిస్మిస్ పఱమ్. గింజలు లేని చిన్నద్రాక్ష.

<ఉ. కిశ్మిశ్.

కిసిమిసిపండు వి. లఘుద్రాక్షఫలం.

కిసుక వి. కృషి, సేద్యం. ఆం. భా. 2.233.

సం. కృషిక-. వ్యవసాయం.

<సం. కృషిక-.

కిసుమీసు రూ. చూ. కిసిమిసి. వి. లఘుద్రాక్ష.

కిస్తా వి. 1. టోకరా ; 2. ఎదురుదెబ్బ తీయటం.

హిం. ఉ. కిశ్త్, చదరంగంలో రాజును దెబ్బ తీసే ఎత్తు.

<ఉ. కిశ్త్.

కిస్తి రూ. చూ. కిస్తీ[1]. వి. పన్నుచెల్లించే వాయిదా.

కిస్తీ[1] రూ. కిస్తి, కిస్తు. వి. 1. వంతుచొప్పున చెల్లించే ద్రవ్యం. విశ్వే.శ. 41 ; వాయిదా, పన్ను చెల్లించవలసిన కాలం ; 2. లంకణం.

హిం. ఉ. కిస్త్. భాగం, అంశం, న్యాయం.

పార. కిశ్, న్యాయం చేయటం, భాగం, పన్ను, వాయిదా ; అర. కిస్త్. భాగం, వాయిదా ప్రకారం చెల్లించే ద్రవ్యం.

<ఉ. కిస్త్.

కిస్తీ[2] వి. పక్కలు పల్లుగా, మధ్యఎత్తుగా ఉండే కిటికీ తలుపుల రెక్కల చెక్కడపు పనిగల భాగం.

కిస్తీచట్రం వి. కిస్తీలు చెక్కిన చట్రం. కిస్తీతలుపు వి. కార్నిను తలుపు, అంచులువాలుగా నరికి, మధ్యభాగం చదునుగా ఉంచి తయారుచేసిన చెక్కలను చట్రంలో బిగించిన తలుపు. కిస్తీదర్వాజా వి. చట్రం మీద మరో చట్రం బిగించిన దర్వాజా. కిస్తీరెక్క వి. కిస్తీతలుపురెక్క. కిస్తీలసొటప వి. వెదురు బద్దలతో అల్లిన సాటప.

కిస్తీబంది రూ. చూ. కిస్తీబందీ. వి. వాయిదాలఏర్పాటు.

కిస్తీబందీ రూ. కిస్తీబంది. కిస్తీబందు. వి. వాయిదాల ఏర్పాటు.

<హిం. ఉ. కిస్త్‌బందీ. వాయిదాలపై డబ్బుచెల్లించే పద్ధతి.

<ఉ. కిస్త్‌బందీ.

కిస్తీబందు రూ. చూ. కిస్తీబందీ. వి. వాయిదాల ఏర్పాటు.

కిస్తు రూ.చూ. కిస్తీ[1]. వి. పన్ను చెల్లించేవాయిదా.

కిస్మసు వి. క్రీస్తు జన్మదినోత్సవం.

ఇం. *Christmas*. క్రీస్తు జన్మదినోత్సవం.

<ఇం. Christmas.

కిస్మమువండుగ యా. కిస్మీను పండుగ. వి. క్రీస్తు జన్మ దినోత్సవం.
కిస్మీసు దూ. చూ. కిసిమిసి. వి. చిన్నద్రాక్ష.
కిస్మీసుపండుగ రూ.చూ. కిస్మను పండుగ. వి. క్రీస్తు జన్మ దినోత్సవం.
కిమ్స్రమను అ. క్రి. గుర్రుమను, ధ్వన్యనుకరణశబ్దం.
కీ[1] వి. 1. తాళపుచెవి ; 2. గుండుసూది.
ఇం. *Key*. తాళంచెవి, గుండుసూది మొ. వాటితో గుచ్చి జతపరచు.
<ఇం. Key.
కీ[2] వి. పల్లంగా ఉండేద్వీపం, నీటితో ఉండేరాతిగట్టు.
ఇం. *Key*. పల్లంగా ఉండేద్వీపం, నీటితో ఉండే రాతి గట్టు.
<ఇం. Key.
కీకట వి. పడుగుపీకిన తరవాత ధాన్యంమీద ఉంచేపరకలు, చెత్త, పొల్లు మొదలైనవి.
కీకటకుప్ప వి. పొల్లుతోకూడ పోగుచేసిన రాశి.
కీగంటిచూపు రూ. చూ. క్రీఁగంటిచూపు. వి. కిందిచూపు లేదా పక్కచూపు.
కీగర వి. కళ్ళంలో గడ్డిలాగేకర్ర.
<క్రీ- + కర్ర.
కీగాఁడి రూ. చూ. కిగ్గాడి. వి. అప్రయోజకుడు.
కింకాబు రూ. కిన్కాబు. వి. బుటాలు నేసినపట్టు.
క. కింకాబ్. వెండి లేదా బంగారు జరీతోనేసినపట్టు.
కీఁక వి. 1. ఏనుగుకూత ; 2. నెమలికూత.
సం. కేకా. నెమలికూత.
< సం. కేకా.
కీచట చూ. కీఁచు. రూ. కిచాటు. వి. తగాదా, వివాదం.
కీచంటపడు అ. క్రి. చనుబాలులేక బిడ్డచిక్కిపోవు.
కీచంటిబిడ్డ వి. తల్లిచనుబాలులేక చిక్కిపోయిన బిడ్డ.
కీచరబాఁచర రూ. చూ. కీఁచరబాఁచర. విణ. కలగిన, చెల్లాచెదరైన. క్రి. విణ. గందరగోళంగా, చెల్లా చెదురుగా.
కీచుగొంతు చూ. కీఁచు. వి. సన్నని గొంతు.
కీచురాయి రూ. చూ. కీఁచుఱాయి. వి. 1 రాత్రిళ్ళ పొలాల్లో తెంపులేని రొదచేసే చిన్నపురుగు, ఈలపురుగు ; 2. కుమ్మరపురుగు.
కీచుఱాయి రూ. చూ. కీఁచుఱాయి. వి. 1. ఈలపురుగు ; 2. కుమ్మరపురుగు.
కీచులాట చూ. కీఁచులాడు. వి. వివాదం.
కీచువిరిగి వి. ఉపయోగకరమైన కలపకలిగిన ఒకచెట్టు (Cordiaobliqua).
కీఁచట్లాడు చూ. కీఁచు. అ. క్రి. కలహించు.
కీఁచరబాఁచర రూ. కీచరబాఁచర, కీనరబానర, కీసర్‌బానర్. వి. 1. అర్థంకాని బాష ; 2. గాబరా.
కీఁచా రూ. చూ. కీస[2]. వి. జేబు, అంగరకానంచి.
కీఁచాయి రూ. చూ. కీస[2]. వి. జేబు, అంగరకానంచి.
కీఁచు వి. 1. కోతులు మొదలయిన వాని ధ్వనికి అనుకరణం. భోజ. 5.94 ; 2. అవ్యక్తధ్వని.

క. కీచు, కిచ, కిచి, కిచు. ధ్వన్యనుకరణం; కిచ-గుట్టు. కిచి-గుట్టు, కిచకిచఅను. పక్షులవలె కిచకిచమని శబ్దంచేయు, కోతులవలె అరచు ; కిచక్ అన్ను. పక్షుల్లాగ కిచకిచమని శబ్దంచేయు ; కీచుకీచు. పక్షుల కిచకిచలు. ఎలుకలవలె కీచుమని అరచు ; కిచికిచి. కిచకిచ ధ్వని ; కీచుకీచు, కీచుకీటు. ఎలుకలు అరిచే కీచుకీచు మనే అరుపు ; కీచుని. కీచుకీచుమను ; త. కీచ్చ్-ఇటు. కీచుమను ; కీచ్చు. కీచుమనే ధ్వని. పక్షుల కిచకిచలు ; కీచ్చు-క్-కీచ్చు. కీచుకీచు మని ధ్వనిని వ్యక్తంచేసేది ; కీచుకీచు. కీచుకీచుమని ధ్వనిని వ్యక్తంచేసేది ; కీచ్-చాస్. పసిబిడ్డ ; మ. కిచ్చు-క్-కిచ్చు. కిచ్చు-కిచ్చు. కిచకిచధ్వని ; కించుక, కెంచుక. కీచు కీచుమని ధ్వనిచేయు.
కీఁచుతలగడ వి. అదిమినప్పుడు కీచుకీచుమనేట్లు లోపల విల్లు పెట్టి కుట్టిన తలగడ. కీఁచుబిళ్ళ వి. అదిమినప్పుడు కీచు మనేట్లుగా లోపల విల్లుపెట్టి కుట్టిన బటువు తలగడ. కీఁచుబుఱ్ఱ యా. చూ. కీఁచుబుఱ్ఱు. వి. 1. అదిమేటప్పుడు కీచు మనే తలగడ ; 2. బాల్య క్రీడావిశేషం. కీఁచుబుఱ్ఱు యా. కీఁచుబుఱ్ఱ వి. 1. అదిమినప్పుడు కీచుకీచనిధ్వని చేసే తలగడ. రాధికా. 4.96 . 2. బాల్యక్రీడా విశేషం. హంస. 3.146. కీఁచుమను అ. క్రి. కీచుమనిధ్వనించు. కీఁచుఱాయి యా. కీచురాయి, కీచుఱాయి. వి. ఇలకోడి, చిమ్మట, ముదురు కుమ్మర పురుగు. కీఁచులాడు అ. క్రి. వాదులాడు, కలహించు.
కీఁజీఁకటి వి. కింది చీకటి, క్రీనీడ.
కీటకుడు వి. విషమబుద్ధి కలవాడు.
సం. కీటక-.పురుగు.
<సం. కీటక-(అర్థవిపరి.).
కీటడఁగించు చూ. కీటడఁగు.
కీటడఁగు అ. క్రి. చచ్చు, మడియు.
కీటడఁగించు స. క్రి. గర్వమణచు, చంపు.
కీటు[1] రూ. గీటు. వి. 1. గోడపెట్టేటప్పుడు ఒక తడవ వేసే మట్టిముద్దలవరుస. రాజ. వి. 3.40, మట్టిగోడ యొక్క ఖండం ; 2. చీలిక, పగులు.
పో. చూ. క. కీతు. ముక్క, ఖండం (పండ్లు, మాంసం మొ॥ వాటి) ; గీఱు, గీటు. వరుస, గీత ; కీఱు, గీకు, గీచు. తుడిచివేయు ; గీఱు. కలంతో గీత లేక గీతల్ని గీయు ; కీఱుకు్క. తుడిచివేయు ; కొడ. గిచ్-(గిచి-). గీకివేసి గుర్తును చేయు ; తు. కీరు, గీరు. గోకు, గీచు ; గీటు. గీత, గుర్తు ; కీరుని, గీరుని. గీకివేయు, తుడిచి వేయు ; గీచుని. గీతలుగీయు ; గీసుని. తుడిచివేయు, గీకివేయు ; త. కీఱ్ఱు. గుర్తు, గీత, ముక్క, ఖండం ; కీఱు. గీకివేయు, తుడిచివేయు, ముక్కలుచేయు, ముక్క, ఖండం ; కీల్. చించు ; కీఱవ్. గుర్తించటం, గీతలు గీయడం, రాయడం ; కీఱుకు్క (కీఱుక్కి-). గజిబిజిగారాయు ; కిరుక్కల్. రాయటం ; మ. కీఱ్ఱు. ఖండం, ముక్క; కీఱు. చార, నిలువుమచ్చ ; కీఱుక, గోకు, గీచు, గీతలుగీయు ; కీఱుక్క. తుడిచివేయు ; కోట. కిర్. గుర్తు, గీత ; గోం.

కిర్. గాయం ; కిర్ వాంజ్. గీచు, గోకు ; కుఇ. గిర. గుర్తు, గీత ; పర్జి, గిర్. గీత, గుర్తు ; కిర్. గీకు, గీయు ; కోలా. కిర, కిర. గీర, గీత.

కీటుకాల్వ వి. ఏటినుంచి తోటకు నీళ్ళుతెచ్చే కాల్వ. **కీటువేయు** స.క్రి. **1.** కీట్లతో మట్టిగోడపెంచు ; **2.** ఎక్కువ తిండితిను.

కీటు² వి. ఉపేక్ష.

క. కీటు. తిరస్కారం, నిరసన, ఉపేక్ష.

<క. కీటు.

కీడాడు చూ. కీడు¹.

కీడిక రూ.చూ. కీడిన. వి. నగం పాలుపోసిన వడ్లగింజ.

కీడిన రూ. కీడిక. వి. నగం పాలుపోసిన వడ్లగింజ.

కీడిసె రూ.చూ. కీలిసె. వి. తూర్పారపోసేటప్పుడు మేలు. రాని పక్కన పడే పొట్టు, గింజలు కలిసిన భాగం.

కీడు¹ వి. **1.**అపకారం, చెరుగు, ఆపద. భార. ఉద్యో. 3.36 ; **2.** అకార్యం, దుష్కృత్యం. భార. శాంతి. 1.302 ; **3.** పాపం, దురితం. భార. ఆశ్ర. 1.153 ; **4.** అశుభం. భార. స్త్రీ. 2.58 ; **5.** నాశం, చేటు, హాని. భార. ఆరణ్య. 4.231 ; **6.** కనటు, మాలిన్యం, దోషం. మార్క. 3.315 ; **7.** తప్పు, నేరం, అపరాధం, నృసింహ. 4.118 ; విశే. **1.** దుష్టం, చెడ్డది. భార. ఉద్యో. 2.63 ; **2** అశుభకరమైన. భార. ఉద్యో. 3.171 ; **3.** హానికరమైన, అనర్థకరమైన. భార. భీష్మ. 3.433 ; **4.** అధమమయిన, తక్కువయిన. భార. అశ్వ. 4.218 ; **5.** అనర్థమయిన, అనుచితమైన, తగని. ఆము. 3.62.

క. కెడు, కిడు. నాశనమగు ; కెడిసు, కిడిసు. నాశనం చేయు ; కెట్ట. నాశనమైన, చెడిపోయిన ; కెట్టె. చెడు, నాశనం ; కెడక, కిడిక, కెడుక, కిడుక. నాశనం చేయబడిన వాడు ; కెడకి, కెడకె, కెడుకి, కెడుకతన. దుష్ప్రవర్తన ; కెడకు, కెడుకు. అక్రమం, వినాశనం ; కెడుహ, కిడు. నాశనం ; కిడ. అక్రమానికి గురైనవాడు ; కిడి, కిడుక. అక్రమాన్ని చేసేవాడు ; కొడ. కెడ్. నాశనంచేయబడు ; కెడి. నాశనం ; తు. కెడగుని. నాశనమగు ; కెడయ, కెడ, కెడకు. నష్టం ; కెడకె. అణచివేసేవాడు ; కెట్ట. చెడు; కేడు. దుష్కృత్యం, అపాయం, వినాశం, నష్టం ; కేడగె, కెడింగె. దుష్కృత్యాలు చేసేవాడు ; త. కెడు. (కెటుల్-కెట్ట్-) నాశనం చేయు, నాశనమగు ; కెట్ట. చెడు, నాశనంచేయబడిన ; కెట్టవన్. చెడు. దుర్నీతిగలవాడు ; కెటుతి. నాశం, నష్టం ; కెటుంపు. నాశం, చెడు ; కేటు. నాశం, నష్టం ; కిటున్. నాశనమైన, దౌర్భాగ్యుడు ; కేటి, చెటి. చెడువాసన. నాశనమైనది, చెడిపోయినది (ఆహారం, పూలు మొ॥నవి) ; మ. కెటు. నాశం ; కెటుక. నాశనం చేయబడు ; కెటుతి. నాశం, అపాయం ; కెటుంపు. కుళ్ళటం ; కెటుంపిక్క. ఎండదంవల్ల నాశనమగు ; కెటుక్క. నాశనమగు ; కేటు. నాశనం ; కో. కెడ్-(కెట్-). చచ్చు, నాశనమగు ; కెడ్చ్-.నాశనమగు ; కెడ్. నాశం ; తొ. కొడ్. చెడిపోవు ; కొడ్చ్. నాశనం చేయు ; సిడ్య. చెడువాసన.

<మూ.ద్రా.*కెట్-.

కీడాడు స.క్రి. నిందించు, దూరు. భార. కర్ణ. 3.86. **కీడు తీయు** స.క్రి. చెడుముహూర్తంలో సమర్తాడిన పిల్లకన్నెరికం జరుపు. **కీడుపడు** రూ.చూ. కీడ్వడు. అ.క్రి. **1.** వశమగు, లొంగు. భార. భీష్మ. 3.396 ; **2.** కుంగు ; **3.** తక్కువపడు ; **4.** అణగు ; **5.** ఓడు. త. కీఴ్-ప్-పట్టు. చచ్చు. నశించు, కష్టపడు ; మ. కీఴ్‌పటి. విధేయత, నమ్రత. అణకువ. **కీడుపఱచు** రూ. కీడుపఱుచు, కీడ్వరచు, కీడ్వరుచు, కీడ్పఱచు, కీడ్పఱుచు, కీడ్వఱచు. స.క్రి. **1.** అణచు, అణగదొక్కు. భార. ఆది. 8.75 ; **2.** లొంగదీయు ; **3.** చెరచు ; **4.** నాశనంచేయు, పోగొట్టు. త. కీఴ్పటుత్తు. లొంగదీయు. **కీడుపఱుచు** రూ. చూ. కీడుపఱచు. స. క్రి. **1.** అణచు ; **2.** లొంగదీయు ; **3.** చెరచు ; **4.** నశింపచేయు. **కీడుపాటు** రూ. కీడ్పాటు. చూ. కీడుపడు. వి. **1.** కష్టం, శ్రమ. భార. విరా. 1.103 ; **2.** ఓటమి, అపజయం. హరి. ఉ. 10.146 ; **3.** చావుగుర్తు, అశుభం. **కీడుమేళ్ళు** వి.బ.వ. **1.** ప్రశ్నకు రెండువైపులు ; **2.** మంచిచెడ్డలు. **కీడువడు (-వడు)** రూ. చూ. కీడ్వడు. అ. క్రి. తక్కువపడు, లొజ్జగు. కేయూ. 3.28. **కీడువెట్టు (-పెట్టు)** రూ.చూ. కీడ్వెట్టు. స.క్రి. తక్కువచేయు, అధఃకరించు. **కీడ్పడు** రూ. కీడుపడు, కీడువడు, కీడ్వడు. అ. క్రి. **1.** తక్కువపడు, లొజ్జగు. భార. ఆది. 5.164 ; **2.** దాగు, అణగు, అజ్ఞాతంగాఉండు. భార. విరా. 4.76 ; **3.** దైన్యాన్నిపొందు. భార. భీష్మ. 3.396 ; **4.** చిన్నబోవు, అసూయచెందు. భార.శాంతి. 1.17 ; **5.** కుంగు. హరి.పూ. 5.90. **కీడ్పరచు** రూ. చూ. కీడుపఱచు. స. క్రి. అణచు. **కీడ్పరుచు** రూ. చూ. కీడుపఱుచు. స. క్రి. అణచు. **కీడ్పఱచు** రూ. చూ. కీడుపఱచు. స. క్రి. **1.** పోగొట్టు. భార. సభా. 1.270 ; **2.** అణచు, అణగదొక్కు. ప్రబో. 5.142. **కీడ్పఱుచు** రూ. చూ. కీడుపఱుచు. స. క్రి. **1.** తిరస్కరించు. భార. ఉద్యో. 4.391 ; **2.** లొంగదీయు. భార. భీష్మ. 3.58 ; **3.** అణచు, అణగదొక్కు. భార. కర్ణ. 2.123 ; **4.** తీసివేయు. శుక. 3.89. **కీడ్పాటు** రూ. చూ. కీడుపాటు. చూ. కీడుపడు వి. **1.** దైన్యం. భార. విరా. 4.80 ; **2.** తక్కువతనం, హైన్యం. భార. శాంతి. 5.415 ; **3.** పరాభవం, అవమానం. భార. శల్య. 2.21 ; **4.** చేటు, హాని. హరి. ఉ. 9.80 ; **5.** అశుభం. ఆం. భా. 199. **కీడ్వడు (-వడు)** రూ. చూ. కీడ్పడు. అ. క్రి. **1.** వశమగు. లొంగు. హరి. 9 92 ; **2.** చచ్చు, నశించు. రామాభ్యు. 203. **కీడ్వఱచు (-పఱచు)** రూ. చూ. కీడుపఱచు. స. క్రి. **1.** నశింపచేయు. పండి.చ. 4.98 ; **2.** మించు. **కీడ్వెట్టు(-పెట్టు)** రూ. కీడువెట్టు. స.క్రి. తక్కువచేయు, అధఃకరించు. దశకు. 1.75.

కీడు² వి. కత్తిపదును.

కీడెఱ రూ. చూ. కిడఱ. వి. క్రయ విక్రయాలపై విధించే సుంకం లేక పన్ను.

కీడ్పడు చూ. కీడు¹.

కిద్వరచు చూ. కిదు[1].
కిద్వరుచు చూ. కిదు[1].
కిద్వఱచు చూ. కిదు[1]
కిద్వఱుచు చూ. కిదు[1].
కిద్వాటు చూ. కిదు[1].
కిద్వడు చూ. కిదు[1].
కిద్వఱచు చూ. కిదు[1].
కిద్వెట్టు చూ. కిదు[1].
కీంద్ర వి. ఎక్కువగానీరు పీల్చేమెట్టనేల.
కీత విణ. తక్కువ. నికృష్టమైన, స్వల్పమైన, నీచమైన. వి. లోకువ, హుళక్కి.
పో. చూ. క. కట్. తక్కువస్థితి, తక్కువతనం; తు. కీఱు. తక్కువ, హీనం; త. కీఙ్. కింద.
కీతకుంచములు వి.బ.వ. తక్కువకొలతలు. **కీతకుండ** వి. తాటి చెట్టెక్కి తొల్లోఉన్న కల్లును పంచుకోడానికి వాడే మట్టిపాత్ర
కీతు వి. కొబ్బరాకులచాప, అల్లినకొబ్బరిమట్ట.
క. కీతు. పళ్ళు, ఆకులు మొ. వాటిముక్క.
<క. కీతు.
కీదార వి. 1. పల్చగానేసిన బట్టకు నేతగాళ్ళు వరిపిండి పలచగా ఉడికించి పూసేది; 2. లోతాడ.
కీనీర రూ. చూ. క్రీనీర. వి. దీవం కింది నీడ.
కీనీరు రూ. చూ. క్రీనీరు. వి. భూమిమీదనే ఉండేఊటనీరు.
కీనీరునేల రూ. చూ. క్రీనీరునేల. వి. కిందినీరున్ననేల.
కీనీరుబావి వి. మంచిఊటబావి.
కీవెలుదీసిఅలుకు (-తీసిఅలుకు) స. క్రి. చక్కనిగీతలు పడేట్టు వంకరపోకుండా ఇంటినేలనుఅలుకు.
కీన్కాబు రూ. చూ. కింకాబు. వి. బుటాలువేసినపట్టు.
కీబోర్డు వి. పియానో మొ. వాటిలోమీటలుండే పలకం, ముద్రికల పీట.
ఇం. *Keyboard*-. పియానో మొ. వాటిలో మీట లుండేపలకం.
<ఇం. Keyboard.
కీయు స. క్రి. చివ్వు, చీరు, చెక్కు.
కీర రూ. చూ. కీరె. వి. 1. దోసజాతికి చెందిన తీగెమొక్క; 2. కాయగూరలు; 3. ఆకుకూరలు.
కీరకాయ రూ. కీరగాయ. వి. పందిరిదోసకాయ. **కీరగాయ** రూ. చూ. కీరకాయ, పందిరిదోసకాయ.
కీరింగ్స్ వి.బ.వ. తాళం చెవులగుత్తి.
ఇం. *Key-rings*. తాళంచెవులగుత్తి.
<ఇం. Key-rings.
కీరించు స.క్రి. కీలించు, కట్టు. శివరా. 2.53.
కీరితి వి. యశం. హంస. 1.15.
సం. కీర్తి-. యశస్సు, హిం. కీర్తి. యశం;
క. కీరితి, కీర్తి; త. కీర్త్తి, చీర్త్తి; మ. కీర్త్తి.
<సం. కీర్తి-.
కీరె రూ. కీర. వి. 1. దోసజాతికి చెందిన తీగెమొక్క; 2. కాయగూరలు, 3. ఆకుకూరలు.
క. కీరె, కిరె, అనేక విధాలైన ఆకుకూరలు; త. కీరై. ఆకుకూరలు, కూరగాయలు; మ. చీర. ఆకు కూరలు; కోట. కిర్. ఒకరకం ఆకుకూర; తొద. కిర్వ్. ఒకరకం ధాన్యం.
<క. కీరె-.
కీర్తిశేషుడు వి. మరణించినవాడు.
సం. కీర్తిశేష - మిగిలినకీర్తిగలవాడు.
<సం. కీర్తిశేష - (అర్థవిపరి.).
కీల వి. కలేకంప (Blistering papaya of srazil Carissa Carandus)
కీలం వి. గోడకట్టేటప్పుడు రాళ్ళమధ్య వచ్చేసందు.
కీలకప్పు వి. ఒకపక్కన చూరునుంచి వెనుగాడిదాకా కప్పి దాన్ని నాలుగువైపులా కలిపి తయారుచేసినకప్పు.
కీలకము వి. 1. మర్మం, కిటుకు; 2. కీలు, కొరగుంది.
సం. కీలక-. మంత్రంగాల్లో ఒకటి.
సం. కీలక-. (అర్థవిపరి.).
కీలగొంతు వి. సన్నటి రావుడుగొంతు.
కీలనచేయు స. క్రి. ధరించు. కీలించు. హర. 5.55.
కీలరము రూ. కీలరము, కిలారము, కీలరు, కీలారము. వి. పశులమంద. కు. సం. 4.11.
క. కిరార, కిలార (<సం. క్షీరాగార-) పాలు. పెరుగు మొ. అమ్మేఇల్లు.
<క. కీలార.
కీలరముసేయు (-చేయు) స. క్రి. మందకట్టు.
కీలరి చూ. కీలు[1].
కీలరు రూ. చూ. కీలరము. వి. పశువులమంద. బసవ. 7.815.
కీలరువాడు వి. పశులకాపరి.
కీలాడ వి. ఊరుచుట్టూ ఉండే పాటిపొలం.
కీలాడుమట్టి చూ. కీలు[1].
కీలారము రూ. చూ. కీలరము. వి. పశువులమంద. భీమ 5.87. భోజ. 6.313.
కీలారి రూ. కిలారి, కిల్లారి, ఖిలారి, ఖిల్లరి. ఖిలారి. చూ. కిలారము. వి. గొల్లవాడు. చంద్రభా. 2.115.
క. కిలారి (< క్షీరాగారి) ఆవులకాపరి, పశులకాపరి; త. కిలారి. గొల్లవాడు.
మరా. ఖిల్లారీ.
<క. కీలారి.
కిలారితనము వి. పశుపాలకత్వం. భార. విరా. 1.100.
కీలి వి. తాళంచెవి.
క. కీలి. తాళంచెవి.
<క. కీలి.
కీలిగె రూ.చూ. కిరిగె. వి. కన్నెపిల్లలు కట్టుకొనే చిన్న చీర.
కీలించు చూ. కీలు[1]. రూ. కిలించు. స. క్రి. 1. ప్రయోగించు, మీదపడచేయు. నిర్వ. రా. 3.28; 2. కదియబట్టు, దగ్గరగా చేర్చు. భాగ. 10 పూ. 6.37; 3. ఘటిల్లచేయు, కూర్చు, పెట్టు, ధరింపచేయు. ఆము. 5.38, యయా. 4.90, ఆం. భా. 3.138; 4. తగిలించు.
క. కీలిసు. కట్టు, ఏర్పరచు.
<క. కీలిసు.

కిలిపిట్ట వి. ఒకరకం చేప.

కిలిసె రూ. కిడిసె. వి. తూర్పార పోసేటప్పుడు మేలురాసి (మంచి గింజలరాసి) పక్కన పడేపొట్టు, గింజలు కలిసిన భాగం.

కీలు[1] వి. **1.** సంధి, అతుకు, మర్మస్థానం. నిర్వ. రా. 9.17; **2.** ఉపాయం. శేయా. 3.189, భోజ. 6.103; **3.** ముడి. హరి. పూ. 8.31; **4.** కీలకం, గుట్టు, కిటుకు, మర్మం. భాగ. 10 ఉ. 742; **5.** రీతి, విధం. కాశీ. 7.179; **6.** ఘర. విజయ. 1.106; **7.** కపటచేష్ట. హంస. 4.234; **8.** మరానుతిరిగేటప్పుడు బెండకాయ చక్రంతో బాటు తిరిగేవంకర ఇనప ఊచ; **9.** కిటికీ రెక్కలు ఆడటానికి వీలుగా రెక్కలనూ చట్రాన్ని కలుపుతూ బిగించిన ఇనపబద్ది; **10.** దర్వాజపైన వేసిన చెక్కలలోనుంచి పైకివచ్చిన కుసి తలుపు భాగం; **11.** సన్నటి గొళ్ళెం: **12.** సీల.

క. కీల్, కీలు. గుండుసూది, కొయ్యచీల, కీలు, యుక్తి, ఉపాయం, గోప్యం; తు. కిఱ. కొయ్యసీల, రహస్యం, కీలు; త. కీల్. పశువుల శరీరంలోని కీలు. తలుపులు మొదలైనవి తిరగటానికి వేసే కీలు; మ. కిలమ్. సీల, మేకు; కుఇ. కిల. సీల, మేకు, ఊక; పర్జి. కిలసి. కీలు, కిలి, కీలు.

పో.చూ. సం. కీల-.మొనదేలిన కొయ్య ముక్క, సీల, కొయ్యమేకు; కీలక. గుండుసూది, అడ్డకొయ్య, గుదికొయ్య; కీలకా. గుండుసూది, అడ్డకొయ్య.

కీలరి వి. కీలెరిగినవాడు, మర్మజ్ఞుడు, కిటుకు తెలిసిన వాడు. **కీలాదుమట్టి** వి. జిడ్డుగాఉండే మట్టి. **కీలుకత్తి** వి. మరకత్తి, మడతకత్తి. **కీలుకాఁడు** వి. మరతిప్పేవాడు, సూత్రధారి. భార. ద్రోణ. 3.62. **కీలుకొను** రూ. కీల్కొను. అ.క్రి. **1.** తగులు, తగులుకొను, చిక్కుకొను, అంటిఉండు. భార. శాంతి. 4.358; **2.** గుచ్చుకొను, నాటు. శృం. నై. 6.5; **3.** ఒప్పు, ఉండు. శృం. నై. 6.90. **కీలుకొలుపు** రూ. కీలుకొల్పు, కీల్కొల్పు, గీలుకొలుపు, గీల్కొలుపు. స.క్రి. **1.** బంధించు. భార. విరా. 2.45; **2.** నాటుకొనేట్లుచేయు. భార. కర్ణ. 2.242; **3.** ఉంచు, ఉండేట్లుచేయు. వరాహ. 7.95; **4.** తాల్చు, వహించు. సీతా. రా. 1.18. **కీలుకొల్పు** రూ.చూ. కీలుకొలుపు. స.క్రి. **1.** తాల్చు, వహించు. భీమ. 4.8; **2.** లగ్నంచేయు, తగులుకొనేట్లుచేయు, బంధించు. రామా. 4.148; **3.** పెట్టు, ఘటించు, కూర్చు. రామా. 4.149; **4.** నిలుపు. వసు. 3.169; **5.** అమర్చు. **కీలుగంటు** రూ. కీల్గంటు. వి. కేశబంధ విశేషం, దూముడి, జారుముడి. కాశీ. 4.118. **కీలుగుబ్బము** వి. మరగుర్రం. **కీలుఁగొప్పు (-కొప్పు)** రూ. కీల్గొప్పు. వి. కేశబంధవిశేషం, జారుముడి కొప్పు, వదులుగా ముడి వేసినకొప్పు. శృం. నై. 8.112. **కీలుచు** రూ. కీల్చు, స.క్రి. **1.** ధరించు, తాల్చు. వేంక. పంచ. 4.101; **2.** కూర్చు; అ.క్రి. ఉండు. **కీలుచూపు** స.క్రి. మర్మాన్ని ఉద్దేశించు. **కీలుజడ** రూ.చూ. కీల్జడ. వి. స్త్రీలువేసుకొనే ఒకరకం జడ. శుక. 2.232. **కీలుటోడ** వి. యంత్రాలతో నడిచే పడవ, నౌకావిశేషం. మృత్యు. 3.43.37. పు. **కీలుపడు** అ.క్రి. తగులుకొను. భాగ. 5.1.17. **కీలువరుచు** రూ.చూ. కీలుపఱుచు. స.క్రి. **1.** కట్టు; **2.** కలుపు; **3.** ఉంచు. **కీలుపఱచు** రూ. కీలుపరుచు, కీలుపఱుచు, కీల్పఱుచు. స.క్రి. **1.** అనుకూల పరచు; **2.** కలుపు, దగ్గరకు చేర్చు; **3.** ఉంచు. **కీలుపఱుచు** రూ.చూ. కీలుపఱచు. స.క్రి. తగులజేయు. **కీలుబందు** వి. మడతబందు, రెక్కలు తెరుచుకోడానికి మూసుకోడానికి వీలుగా కమ్ములకు పట్టి ఉంచే రెండు రెక్కల పరికరం. **కీలుబొమ్మ** రూ.చూ. కీల్బొమ్మ. వి. **1.** ఎముకతో అమర్చిన బొమ్మ, మరబొమ్మ. ఉ.రా. 1.317; **2.** సూత్రధారి అనబడే స్త్రీ; **3.** అస్వతంత్రుడు. **కీలుబొమ్మరము** రూ.చూ. కీల్బొమ్మరము. వి. మరబొంగరం. **కీలుమండి** రూ. కీలుమండె. వి. **1.** కీలు లేదా అవయవ సంధిలోపుట్టే కురుపు; **2.** క్యాన్సరు వంటి రోగం; **3.** అవయవాలు కలిపే నంచు: **4.** మోకాటిలో పుట్టే వ్రణం; **5.** జారుముడి. **కీలుమండె** రూ.చూ. కీలుమండి. వి. మోకాళ్ళదగ్గర గడ. **కీలుమలఁగు** రూ. కీల్మలఁగు. అ.క్రి. వెనుదిరుగు, మరలు. **కీలుముడి** రూ.చూ. కీల్ముడి. వి. వెంట్రుకలు జారుగా వేసినముడి, కీలుగంటు, పిడిగంటి. **కీలెరిగినవాత** వి. తగిన ప్రతీకారం < కీలు[1] + ఎరిగినవాత. **కీలెఱుఁగు** స.క్రి. గుట్టుతెలిసికొను < కీలు[1] + ఎఱుఁగు. **కీల్కొను** రూ.చూ. కీలుకొను. అ.క్రి. **1.** అంటుకొను. వరాహ. 12.29; **2.** ముడిపడు, ముడుచుకొను. కవిక. 4.176; **3.** కూడుకొను, అతుకుకొను, కలిసికొను. **కీల్కొల్పు** రూ.చూ. కీలుకొలుపు. స.క్రి. **1.** కలిగించు, పొందించు, కలుగచేయు. హరి. పూ. 7.240; **2.** పెట్టు, ఘటించు. శుక. 2.456. **కీల్గంటు** రూ.చూ. కీలుగంటు. వి. కేశబంధ విశేషం, దూముడి, జారుముడి. విజయ. 3.13. **కీల్గొప్పు(-కొప్పు)** రూ చూ. కీలుఁగొప్పు. వి. కేశ బంధవిశేషం. హర. 6.45. **కీల్చు** రూ.చూ. కీలుచు. స.క్రి. ధరించు, తాల్చు. ద్వి. పరమ. 5.429. పు. **కీల్జడ** రూ. కీలుజడ. వి. స్త్రీలువేసుకొనే ఒక విధమైన జడ. ఉ.రా. 1.44. **కీల్జెట్ట(-చెట్ట)** వి. కీళ్ళకు, గిట్టలకు వచ్చే ఒకరకంజబ్బు. **కీల్పఱుచు** రూ.చూ. కీలుపఱుచు. స.క్రి. అనుకూల పరచు. **కీల్బొమ్మ** రూ. కీలుబొమ్మ. వి. మరబొమ్మ. ఉ. హరి. 2.73. **కీల్బొమ్మరము** రూ. కీలుబొమ్మరము. వి. మరబొంగరం. ప్రబంధ.1.09. **కీల్మలఁగు** రూ.చూ. కీలుమలఁగు. అ.క్రి. వెనుదిరుగు, మరలు. **కీల్ముడి** రూ. కీలుముడి. వి. జారుముడి. సాం. ని. 2.14. **కీళ్ళవాతం** వి. మోకాళ్ళ మొ. వాటివాపు.

కీలు[2] వి. కొయ్యకు చెదలు పట్టకుండాను, డాబాకప్పు ఉరవకుండాను పూసేనల్లటి చిక్కనిద్రవ్యం.

కీలుగుడ్డ వి. కీలురంగు వేసిన బట్ట. **కీలుచాప** వి. తారుపోసి నీళ్ళు కారకుండా ఉండేట్లు తయారుచేసిన పట్ట, టార్పాలిను.

కీలెరిగినవాత చూ. కీలు[1].

కీలెఱుఁగు చూ. కీలు[1].

కీల్కొమ చూ. కీలు[1].
కీల్కొల్పు చూ. కీలు[1].
కీల్గంటు చూ. కీలు[1].
కీల్గావ్వ చూ. కీలు[1].
కీల్చు చూ. కీలు[1].
కీల్జడ చూ. కీలు[1].
కీల్జెట్ట చూ. కీలు[1].
కీల్పులుచు చూ. కీలు[1].
కీల్బొమ్మ చూ. కీలు[1].
కీల్బొమ్మరము చూ. కీలు[1].
కీల్మలఁగు చూ. కీలు[1].
కీల్మడి చూ. కీలు[1].
కీళేరు వి. చెరువు కట్టకింద సాగుబడి అయ్యే భూమి.
కీళ్ళవాతం చూ. కీలు[1].
కీన[1] చూ. కీత. విణ. తక్కువ, అల్పం, కొంచెం. శివరా. 2.8, కాశీ. 5.214.

కీనంత వి. రవ్వంత, కానంత, కొనంత. కీనపాలు వి. చిన్నభాగం. కీనమధ్యస్థము వి. పంచాయితీలో మోసం లేదావంచన. కీనవెలితి రూ. కీనపెల్తి. విణ. కొంచెం తక్కువది. శివరా. 2.8 ; వి. కొంచెం తక్కువ వాడు. రామాభ్యు. 8.138. కీనవెల్తి రూ.చూ. కీనవెలితి. విణ. కొంచెం తక్కువది. భీమ. 3.46.

కీస[2] రూ. కిసాయి, కీఁచా, కీఁచాయి, కీసా1. కీసాయి. వి. జేబు.

హిం. ఉ. పార. కీసా. జేబు ; ఖీసా.

< ఉ. కీసా.

కీసతిత్తి వి. జేబు.

కీపర వి. తిత్తి మొదలైనవాటి లోపలిపొర, జేబు. హంస. 4.156 ; విణ. అల్పమైన.

< కీన[1] + అర[1]-.

కీనరబానర రూ.చూ. కీఁచరబాఁచర. వి. అర్థం కానిభాష.
కీనర్ బావర్ రూ.చూ. కీఁచరబాఁచర. వి. అర్థం కానిభాష.
కీసా[1] రూ.చూ. కీన[2]. వి. జేబు, చొక్కాలోని నంచి.
కీసా[2] వి. బరువులో లేదా తూకంలో నాల్గోవంతు.
కీసాయి రూ.చూ. కీస[2]. వి. జేబు, అంగరక నంచి.
కీస్తావిరిగి వి. ఉపయోగకరమైన కలప కలిగిన ఒక చెట్టు. (Cordiaoblique).
కీవ్పాస్ వి. అర్థం కానిభాష.
కీసు వి.బ.వ. తాళం చెవులు, బిగాలు.

ఇం. *Keys*. తాళంచెవులు.

< ఇం. Keys.

-కు రూ.-కి వి. 1. ద్వితీయార్థకంలో వాడే అంత్య ప్రత్యయం. భార. ఆది. 2.128 ; 2. పంచమార్థకంలో వాడే అంత్య ప్రత్యయం. భార. ఆది. 5.289 ; 3. జన్యజనక సంబంధాన్ని తెలుపుతుంది. భార. ఆది. 8.224 ; 4. చతుర్థ్యర్థకంలో వాడే అంత్యప్రత్యయం. భార. సభా. 1.261 ; 5. తృతీయార్థకంలో వాడే అంత్యప్రత్యయం. భార. సభా. 2.3; 6. సప్తమ్యర్థకంలో వాడే అంత్య ప్రత్యయం. భార. అరణ్య. 2.216 ; 7. పైన, మీద, అనే అర్థాల్లో వస్తుంది. భార. భీష్మ. 1.296 ; 8. మారుగా, బదులుగా అనే అర్థాల్లో వస్తుంది. భార. అను. 2.429 ; 9. షష్ఠ్యర్థంలో వచ్చే విభక్తి ప్రత్యయం, సంబంధ సామాన్యాన్ని తెలుపుతుంది. భాగ. 7.80 ; 10. సంబంధ విశేషాన్ని తెలుపుతుంది ; 11. స్వస్వామిభావ సంబంధాన్ని తెలుపుతుంది ; 12. అవయవావయవిభావ సంబంధాన్ని తెలుపుతుంది.

క. కెక్క, గె. చతుర్థీ విభక్తి ప్రత్యయం ; తు. కు, గు ; త. క్కు ; మ. క్కు, -ఇక్కు ; కో. -క్ ; తొ. -క్ ; గోం. -క్ ; కుఇ. -కి ; -గి ; కువి. కి ; పర్జి -గ్ ; -జ్ ; కొలా. ఇజ్, -ఊజ్ ; మాల్తో. -క్, -ఇక్.

< మూ.ద్రా. -*క్క.

కుక్క వి. 1. వేపి, శునకం. భార. ఆది. 5.234 ; 2. నీచుడు ; 3. అల్పమైన బుద్ధికలవాడు. శుక. 2.452. విణ. అల్పమైన, నీచమైన.

సం. కుర్కుర-, ప్రా. కుక్కుర ; పా. కుక్కుర.

క. కొర. మొరుగు ; తు. కొరెపురి. మొరుగు ; త. కుక్కల్. కుక్క. కుక్కన్. అరుచు ; మ. కుక్కరమ్. కుక్క. కుర. అయిష్టమైన శబ్దం ; కురెక్క. మొరుగు ; కో. కెర్వ. మొరుగు.

< ప్రా. కుక్కుర-.

కుక్కగులాబి వి. ఒకరకంమొక్క. కుక్కగొడుగు వి. పుట్టగొడుగు, ఛత్రా. కం. కుక్కగొత్తి వి. అడవిగొర్రె. కుక్కచంకి వి. పాలుతక్కువగా ఉండే పొదుగు. కుక్కచిలుకకూర వి. ఒకవిధమయిన మూలిక. కుక్కచుక్క వి. పునర్వసు నక్షత్రం. కుక్కచ్చు రూ.చూ. కుక్కయచ్చు. వి. కుక్క ఆకృతిగల వాత, కుక్కముద్ర. విజ్ఞా. ప్రా. 64. కుక్కతుమికి వి. తెల్లని పూలుపూసే ఒకచెట్టు (Diospyros avaglifolia) కుక్కతులసి రూ. కుక్కతొలసి, కుక్కతొళసి, వి. మరువం పత్రిర్జకం, మందుల్లో ఉపయోగపడే ఒక మొక్క (Ocinum Carrum). కుక్కతెగులు వి. కుక్కగజ్జిలాగ మొక్కమీద ఏర్పడేబూజు తెగులు, మజ్జిగ తెగులు. కుక్కతొల(ళ)సి రూ. చూ. కుక్కతులసి. వి. మరువం (Ocinum Carrum). కుక్కదోన వి. బుడమదోన. కుక్కనెత్తిమీదిటెంకాయ వి. అస్థిర విషయం. కుక్కవోము వి. పైరు మొక్కల్లో ఒకవిధమైన కలుపు మొక్క. కుక్కపాల యా. కుక్కవాళ. వి. వటపత్రం, లావుగా, పొడవుగా ఉండే వేళ్ళుకలిగి ఆకుపచ్చుతోకూడిన పసుపు లేక ఊదారంగు పూలుపూసే తీగ. ఆం.భా. 2.66. (Tylophora asthmatica). కుక్కపీకులాట వి. 1. ఒకటి చేయబోయి అవస్థలో ఇరుక్కోడం ; 2. సులభమనిపించే కష్టాల పాల్జేయడం. కుక్కపొగాకు వి. 1. కుకున్ద, అడవిపొగాకు ; 2. ఏటామొలిచే చిన్న కలుపుమొక్క (Commiphora berryi). కుక్కపొదుగు వి. పెద్దదిగా ఉండి పాలు తక్కువగా ఉండే పొదుగు. కుక్కబద్ద వి. బొమ్మమేడిచెట్టు, అల్పంగా ఉండే ఒక చిన్నచెట్టు (Ficushispida). కుక్కబుడ్డ వి. పచ్చనిపూలు పూసే ఒక మొక్క లేక తీగ. (Grewiapilosa). కుక్కబూరుగు వి. ఒకజాతిబూరుగు

హంస. 4.11. కుక్కబేడి వి. రబ్బరువంటి మాను కలిగిన ఒక మొక్క (Streblus asper). కుక్కముల్లు వి. దద్రు రోగ విశేషం, పొక్కుల వ్యాధి. కుక్కమూతిపిందె వి. కావుడిగినవుడు కలిగే కుక్కమూతి వంటి మూతిగల పిందె. కుక్కమేడి వి. కాకిమేడి. కుక్కమొగి రూ. కుక్కమొయి, కుక్కమోగి. కుక్కమోవి. వి. లేతఆకుపచ్చరంగు ఆకులు కలిగి పచ్చని పెద్దపూలు పూసే ఒక చిన్నచెట్టు. (Ochana bamblei). కుక్కమొయి రూ.చూ. కుక్కమొగి. వి. లేతాకుపచ్చరంగు ఆకులు కలిగి పచ్చని పెద్దపూలు పూసే ఒక చెట్టు (Ochana Gamblei). కుక్కమోగి రూ.చూ. కుక్కమొగి. వి. లేతాకుపచ్చ రంగు ఆకులు కలిగి పచ్చని పెద్దపూలు పూసే ఒకచెట్టు (Ochana Gamblei). కుక్కమోవి రూ.చూ. కుక్కమొగి. వి. లేతాకుపచ్చరంగు ఆకులు కలిగి పచ్చని పెద్దపూలు పూసే ఒక చిన్నచెట్టు (Ochana Gamblei). కుక్కయచ్చు రూ. కుక్కచ్చు. వి. కుక్క ఆకృతిగలవాత, కుక్కముద్ర. విజ్ఞా. ప్రా. 41. కుక్కలకట్టు వి. కుక్కలు మొరగకుండ చేసే చోరసాధన విశేషం. చెన్నబసవ. 294. కుక్కల్లి వి. మొనతేలిన ఆకులు కలిగి నల్లని పళ్ళు కాసే అడవిచెట్టు. (Mametylon deccanense). కుక్కవాయింట రూ. కుక్కవావింట. వి. శ్వేనబర్బర. ఆం.బా. 2.267. కుక్కవాళ రూ.చూ. కుక్కపాల. వి. లావుగా పొడవుగా ఉండే వేళ్ళు కలిగి ఆకుపచ్చతో కూడిన పసుపులేక ఊదారంగు పూలుపూసే ఒక తీగ (Tylophora astmatica). కుక్కవావింట రూ.చూ. కుక్కవాయింట. వి. శ్వేనబర్బర. కుక్కవెఱ్ఱి వి. వెర్రికుక్క కాటువల్ల కలిగే రోగవిశేషం. కుక్కవెలగ వి. ముళ్ళు కలిగి లేత పసుపురంగు కర్రకలిగిన ఒకచెట్టు (Limonia acidissima).

కుక్క[2] వి. 1. పంగలకట్టెమీద వేసే బిగుదంతె; 2. తొట్టి పీటకు బదులు వేసే కర్ర; 3. ఎదురు దోనెదగ్గర అమర్చిన పళ్ళచక్రం, బిగింపుకు వేసిన ఇనపకొక్కెం.

కుక్కకఱ్ఱ వి. దాలీ కట్టుబడిలో కుక్కబిగించిన కొయ్య. కుక్కకొయ్య వి. గిలకకు రెండు వైపులా ఆధారంగా నిలపబడిన చిన్న కొయ్యముక్క. కుక్కగొయ్య వి. పుల్లిరును (కిందిగిలక) తిరగటానికి ఆధారంగా మోట బావి లోపలికి చొచ్చుకు వచ్చేట్టు వేసినకొయ్య. కుక్కచక్రం వి. కుక్కను గుంజే దాలీచక్రం. కుక్కతాడు వి. 1. దాలీ చక్రాన్ని గుంజే రేకు; 2. కుక్కకు వేలాడదీసిన దారం. కుక్కదొల్ల వి. ఎరుపుతోలేజల్ల. కుక్కమూతిరాయి వి. ఉష్ణదేశాల్లో వానాకాలం తర్వాత భూమి లోపలి పొరల్లోఉన్న సుద్దనీరు. కుక్కమైల వి. గోధుమవన్నెతో నలుపు కలిసిన రంగు. కుక్కసూత్రం వి. దాలీచక్రాన్ని గుంజేరేకు, కుక్కకు వేలాడదీసిన దారం. కుక్కాని వి. గేటుకు మధ్య రెక్కలు ఆనడానికి వీలుగా పాతిన కొయ్య లేదా రాతిదిమ్మ.

కుక్కాని[2] చూ. కుక్క[2].

కుక్కి వి. 1. తాళ్ళు వదులై పల్లంపడిన మంచం. శివరా. 4.46, భోజ. 5.288; 2. ఎరువు మొ.నవి తోలటానికి బండిమీదవేసే వెదురు లేక పేళ్ళతో అల్లిన గూడువంటి సాధనం; విణ. 1. లోతైన. ద్వి.భాగ. 9 స్కం.; 2. పాడుబడ్డ ద్వి. భాగ. 9.

సం. కుక్షి-. మధ్యభాగం, బోలుగా ఉండేది; ప్రా. అమా. శౌ. కుక్షి-.

క. కుకు్క. నొప్పించు, బొరిగతో భూమిని కొద్దిగా తవ్వు; కుఴి. గుఴి. కన్నం, నిమ్నం; త. కుళి. లోతుగా చేయు, (నాలటి) గుంట (తివా) కన్నం, గుంట కుఴి. గొయ్యి, గుంట, కన్నం; మ. కుళి. గుంటగాఉన్న; కుఴిక్క. గుంట, కన్నం, గోరి, తవ్వు.

< ప్రా. కుక్షి-

కుక్కిపడు రూ.చూ. కుక్కివడు. అ.క్రి నేతసడలి పల్లమగు. కుక్కిమంచము వి. తాళ్ళుసడలి పల్ల పడ్డ మంచం. కుక్కివడు (-పడు) రూ. కుక్కిపడు. అ.క్రి. కుక్కిఅగు, నేతసడలి పల్లమగు, దిగబడు. విష్ణుపు. 4.215.

కుక్కిదము చూ. కుక్కు.

కుక్కిరి వి. జల్ల.

కుక్కి రూ.చూ. కొక్కి[2].

కుక్కు రూ.చూ. క్రుక్కు. స.క్రి. 1. కుక్కు, అదుము; 2. పిండు; 3. పేనును చంపేటట్లు గోటితోనొక్కు; 4. దూర్చు, దొప్పించు.

కుక్కిదము రూ. చూ. క్రుక్కిదము. విణ. 1. క్రిక్కిరిసిన, దట్టమైన, సాంద్రమైన. కు.సం. 5. 127; 2. అందమైన. పంచ. 1.244. కుక్కుట వి. మల్లశాస్త్రంలోని పన్నెండుగతుల్లో ఒకటి. కుక్కుటపుదండ వి. మల్లశాస్త్రం లోని పన్నెండు దండల్లో ఒకటి. కుక్కుడు రూ.చూ. క్రుక్కుడు. వి. పీడనం, ఒత్తుడు. కుక్కుపెట్టు స.క్రి. గట్టిగా నొక్కు, ఒత్తు.

కుక్కురుకో రూ. కుక్కురుకోయి, కుక్కురోకో, కుక్కురోకోయి. వి. కోడికూతయొక్కఅనుకరణం. ధ్వన్యను.

కుక్కురుకోయి రూ.చూ. కుక్కురుకో. వి. కోడికూతయొక్క అనుకరణం.

కుక్కురోకో రూ.చూ. కుక్కురుకో. వి. కోడికూతయొక్క అనుకరణం.

కుక్కురోకోయి రూ.చూ. కుక్కురుకో. వి. కోడికూతయొక్క అనుకరణం.

కుంక రూ. కుంకి. వి. 1. విధవ. వేమన. 2.150; 2. బాల విధవ, ముండమోపి; 3. మానకమ్మ; 4. కుక్క; 5. అనద; 6. నిందావాచకంగా ప్రయోగించబడే శబ్దం; 7. అల్పాద్యర్థకం.

పో.చూ.క. కుగ్గు, కుంగు. కుంగిపోవు. నీరసపడు: త. కుంగు. తగ్గు.

కుంకముండ వి. చిన్నతనంలోనే మగడుపోయిన స్త్రీ. వేంక. పంచ. 4.44.

కుంకం రూ. కుంకుము. వి. ముఖానికిబొట్టుపెట్టుకోడానికి ఉపయోగించే పసుపుతో చేసినపొడి, ఘుసృణం.

సం. కుంకుమ-. ఎర్రటిద్రవ్యవిశేషం.

క. కుంకుమ; త. కుంకుమం.

<సం. కుంకుమ-.

కుంకటి రూ.చూ. కూఁకటి. వి. జుట్టు, పిల్లజుట్టు. విశ. ప్రధానమైన.

కుంకటిమూఁగ రూ.చూ. కూఁకటిమూఁగ. వి. 1. కూఁకటిముప్వ; 2. భరద్వాజపక్షి. **కుంకటివేరు** రూ.చూ. కూఁకటివేరు. వి. ప్రధానమైనవేరు, తల్లివేరు. **కుంకట్లు** వి.బ.వ. ముంగురులు <కుంకటి + లు.

కుంకట్లు చూ. కుంకటి.

కుంకంవామ్మారిచీర వి. ఒక్కొక్కకొలికి. ఎరుపు, నలుపు, ఎరుపు చొప్పున వరసగాపెట్టి నేసినచీర.

కుంకి రూ.చూ. కుంక. వి. 1. విధవ; 2. చిన్నతనంలో మగడుపోయిన స్త్రీ; 3. నిందార్థకశబ్దం.

కుంకిడి రూ.చూ. కుంకుడు. వి. ఇంటిఆవరణలో పెంచుకొనే ఉపయోగకరమయిన చెట్టు. కాయలనుండి వచ్చేనురుగు. అభ్యంగనస్నానానికి ప్రశస్తం. (Sapindus detergens or emarginatus).

కుంకీ వి. ఒకరకంపావురం.

కుంకు రూ.చూ. క్రుంకు. అ.క్రి. అస్తమించు.

కుంకుదంగు వి. కుంగిపోవటం.

కుంకుచామంతులు వి.బ.వ. పుష్పవిశేషం.

కుంకుడి రూ.చూ. కుంకుడు. వి. సబ్బుకులదులుగా వాడబడే నురుగునిచ్చే కాయలు కాసే చెట్టు. (Sapindus Emarginatus).

కుంకుడు రూ. కంకుడు[3], కుంకిడి, కుంకుడి, కూకిడి, కూఁకుడు[1], కొంకిడి[1], కొంకుడు, కొంగుడు. వి. సబ్బుకుబదులుగా వాడబడే నురుగునిచ్చే కాయలుకాసే చెట్టు. ఫేనిలం. ఆము. 4.157. (Sapindus Emarginatus).

క. కుగ్గెలె, కూగెలె, కుంకుడుచెట్టు; పర్జి. కుపీ డొంగ్. హుల్లి అనేపేరుగలచెట్టు.

కుంకుడుకాయ వి. తలరుద్దుకోడానికి ఉపయోగపడే ఒకరకంకాయ. **కుంకుడుపండు** వి. ముదిరినకుంకుడుకాయ. ఆము. 4.157. **కుంకుడుఁబురుగు** రూ. కుంకుడుఁబురువు. వి. కుంకుడు కాయలకు పట్టే ఒకానొక ఎర్రనిపురుగు. **కుంకుడుఁబురువు** రూ.చూ. కుంకుడుబురుగు. వి. కుంకుడు కాయలకుపట్టే ఒకానొక ఎర్రనిపురుగు.

కుంకుమకడ్డీచీర వి. ఎరుపురంగు పట్టెలు పట్టెలు పడేట్టునేసిన చీర.

కుంకుమపువ్వు రూ. కుంకుమపూవు. వి. ఒకానొక అంగటి దినుసు, సుగంధద్రవ్యం, కాశ్మీరజన్మం. శృం.నై. 7.11.

కుంకుమపూలు వి.బ.వ. ఎర్రనివడ్లు.

కుంకుమపూవు రూ.చూ. కుంకుమపువ్వు. వి. కాశ్మీరజన్మం. దశా. 1.14, ఆం.భా. 2.161.

కుంకుమరేక వి. ఆభరణవిశేషం.

కుంకుమ రూ.చూ. కుంకం. వి. నుదుట పెట్టుకొనే రాగ ద్రవ్య విశేషం.

కుంకుంపూలు వి.బ.వ. 1. కుంకుమపూలు; 2. ఎర్రని పూలు.

కుంకుంపూలు చూ. కుంకుమ.

కుంగు రూ.చూ. క్రుంగు. అ.క్రి. 1. తగ్గు; 2. వంగు.

కుచోద్యము వి. 1. అనూయ; 2. ఎత్తుగడ.

సం. కు-. చెడ్డ; చోద్య-.తోలతగిన, ఆశ్చర్యకరమైన, ఆక్షేపింపతగిన.

<సం. కు- + చోద్య- (అర్థవిపరి.).

కుచ్చ వి. బాలికలుఆడే చింతగింజల ఆటలోని ఎనిమిది గింజలు.

కుచ్చము వి. నాలుగుపైసలు (వెనుకటినాలుగుపైసలు).

కుచ్చల వి. రవిక. శుక 1.85.

సం. కుచేల-. చిరిగినవస్త్రం. అల్పవస్త్రం.

<సం. కుచేల-.

కుచ్చలమెకము రూ.చూ. కుచ్చులమెకము. వి. చమరీమృగం.

కుచ్చలి రూ. కుచ్చెలి, గుచ్చలి. వి. కోలి,రేగు. హంస. 4.132.

కుచ్చలిగంత రూ. కుచ్చెలిగంత. వి. యోగులు, యోగినులు ధరించే బొంత. పరమ. వి. 1.181.

త. కుచ్చరి. పూర్వకాలంలోఉపయోగించే ఒకరకం దుస్తులు.

కుచ్చలిబొంత రూ. కుచ్చెలిబొంత. వి. యోగులూ, యోగినులు ధరించేబొంత. యయా. 3.56.

కుచ్చి[1] వి. కొచ్చిన్.

కుచ్చిగుర్రము వి. కొచ్చిన్‌నుండి తెచ్చిన గుర్రం.

కుచ్చి[2] వి. చిన్నగుడిసె.

కుచ్చిటప్పాలు రూ.చూ. కూచిటప్పాలు. వి.బ.వ. ఊసిపోని కబుర్లు.

కుచ్చితము విశ. నీచమయిన, నింద్యమైన. భార.విరా. 1.182; వి. 1. కపటం. ఉ.హరి. 5.301; 2. నీచత్వం. కుత్సితత్వం. వేంక.పంచ. 3.137.

సం. కుత్సిత-. నిందితం, నికృష్టం; ప్రా. కుచ్ఛిత. నిందితం, గర్హితం.

క. కుచ్చిత. నీచమయిన; త. కుచ్చితం. హేయ మయిన, నీచమయిన.

<ప్రా. కుచ్ఛిత-.

కుచ్చితుఁడు చూ. కుచ్చితము. వి. 1. కుజనుడు, దుష్టుడు, బసవ. 408; 2. అల్పుడు.

సం. కుత్సిత-.నిందితుడు, నికృష్టుడు; ప్రా. కుచ్ఛిత-.

<ప్రా. కుచ్ఛిత-.

కుచ్చివరచు స.క్రి. పట్టుదారం చిలప కొనలు చేతులతో పట్టుకొని జాడించు.

కుచ్చిమట్ట వి. తాటి, కొబ్బరి మొ॥ చెట్ల మట్టలను ఒక వైపున నలగ్గొట్టి తయారు చేసిన కుంచె.

కుచ్చిరి[1] వి. గడ్డి మోపుకింద బడ్డీ కట్టి నిర్మించిన కట్టడం.

కుచ్చిరి[2] రూ.చూ. కుచ్చె[2]. వి. తాటి, కొబ్బరి మొ॥ చెట్ల మట్టల్ని ఒకవైపు నలగగొట్టి తయారు చేసిన కుంచె.

కుచ్చిలి రూ.చూ. కుచ్చె[1]. వి. 1. పింజె; 2. గాగరా, పావడ.

కుచ్చిలు రూ.చూ. కుచ్చె[1]. వి. 1. పింజె; 2. గాగరా,

పావడ.

కుచ్చిళ్లు రూ. కుచ్చెలు, కుచ్చెళ్లు. వి.బ.వ. బాలక్రీడా విశేషం. గూఢమణి క్రీడ. కళా. 6.202.

కుచ్చు[1] వి. 1. పువ్వులు మొ॥వాటి గుత్తు. ఆం. భా. 2.40; 2. స్త్రీలు జడలో అల్లుకొనే భూషణవిశేషం (వి.బ.వ. లోనే ప్రయోగం). వేంక.మాన. 2.130; 3. పట్టు మొ॥ వాటికుచ్చు; 4. కొనచెవిలోఉంచుకొనే భూషావిశేషం (వి.బ.వ. లోనే ప్రయోగం); 5. మరమగ్గంలోని ఒకసొరుగులోనుంచి మరొక సొరుగులోకి నాడెను నెట్టటానికి చేత్తో తాళ్ళను గుంజేపిడి.

నం. కూర్చ-.గుత్తి; ప్రా. కుచ్చ-తృణవిశేషం, గడ్డి పరకలు, గడ్డం; కర్చయ. గడ్డిచుట్ట; కుచ్చి. వెల్ల వేసే కుంచె; నే. కుచో. కుంచె, అ. కూఁసి; బెం. కుచి, కుఁచి. చిన్నకుంచె; బీ. కూఁచ్. నేతగాని కుంచె; కూఁచా పారిశుద్ధ్యపు పనివారి చీపురు; హిం. కూఁచ్. సాలెవాని కుంచె; పం. కుచ్చ్, కూచ్. చేనేతగాని కుంచె; కుచ్చా, కూచా, కుచ్చి, కుచ్. కుంచె; మరా. కుఁచ్లీ. సాలెవానికుంచె.

క. కుచ్చు, కొచ్చు. గుత్తు, కుచ్చు, మూట; తు. కుచ్చి. కుచ్చు, స్త్రీలజుట్టు; త. కంచ్చు. కుచ్చు, గుత్తు; కుచొమ్. పూగుత్తి, గుత్తి, కుచ్చు (చూడా) దారపు కుచ్చు; మ. కుచ్చు. కుచ్చు.

< ప్రా. కుచ్చ-.

కుచ్చుఅడ వి. వజానేతకోసం మగ్గానికి పైన అమర్చిన దొడ్డిలో నడిమి జల్లినుంచి కిందికి వేలాడే లావుపాటి దారాల మొత్తం. **కుచ్చుఇగ్గు** స.క్రి. నాడె ఆడడానికి మరమగ్గం కుచ్చుగుంజు. **కుచ్చుతాడు** వి. అడ్డతాడు మరమగ్గంలో నాడెను నడపడానికి ఆధారంగా కుచ్చుకట్టిన తాడు. **కుచ్చుతాడువుల్ల** వి. మగ్గంకుచ్చుతాడు కట్టడానికి ఆధారంగా చట్రం నిలువు పట్టెకు బిగించిన కొయ్యవుల్ల. **కుచ్చుతోఁకమెకము** వి. జల్లిమెకం. **కుచ్చుదండె** వి. మరమగ్గం చట్రంలో మేరువు పలకకు కిందగానిలువు పట్టెలు బిగించిన మధ్య కర్ర. **కుచ్చుదారం** వి. మరమగ్గంలో నాడెను నడపడానికి ఆధారంగా కుచ్చు కట్టిన దారం. **కుచ్చుదారంవుల్ల** వి. మగ్గం కుచ్చుతాడు కట్టడానికి ఆధారంగా చట్రం నిలువు పట్టెకు బిగించిన కొయ్యవుల్ల. **కుచ్చుదొడ్డి** వి. అంచుల్లో డిజైను పడే వజానేతకోసం మగ్గానికి పైన కుచ్చుతాళ్లు వేలాడదియ్యటానికి అమర్చిన ఈనెలచట్రం. **కుచ్చుమగ్గం** వి. మరమగ్గం. ఒకరకం మగ్గం నేతనేసేటప్పుడు పడుగులో పేకదారం వెయ్యటానికి కుచ్చుపట్టుకొని గుంజేది. **కుచ్చుమీను** వి. పెద్ద తోకగల చేప. గండోలం. **కుచ్చులబఱ్ఱె** వి. చమరీమృగం. **కుచ్చులమెకము** రూ. కుచ్చలమెకము, కుచ్చెలమెకము. వి. చమరీమృగం. **కుచ్చులాగు** స.క్రి. నాడెలాగు, నాడె ఆడడానికి మరమగ్గం కుచ్చుగుంజు. **కుచ్చుసూత్రం** వి. మరమగ్గంలో నాడెను నడపడానికి ఆధారంగా కుచ్చు కట్టిన దారం.

కుచ్చు[2] రూ.చూ. గుచ్చు. స.క్రి. ప్రవేశపెట్టు, పాతు.

కుచ్చు[3] వి. ఇంటి కప్పుపైనున్న మొనతేలిన భాగం.

కుచ్చె[1] రూ. కుచ్చిలి, కుచ్చిలు, కుచ్చెల[1]. వి. 1. పింజె.ఆం. భా. 3.153; 2. కెంపుపని. ఆం. భా. 2.277; 3. గాగరా, పావడ.

త. కుచ్చు-.మడత (స్త్రీలు బట్టలు కట్టుకునేటప్పుడులా); కుచనమ్. భారత స్త్రీలు ధరించే బట్ట మడత, కంచిస్త్రీలు ధరించే బట్టమడత; కుచ్చు-క్-కెంపు. ఉబ్బెత్తుగా ఉన్న ఉపరి భాగమున్న కెంపు.

కుచ్చెతీయు[1] స.క్రి. సొనపట్టు.

కుచ్చె[2] రూ. కుచ్చిరి[2]. వి. తాటి, కొబ్బరి మొ॥ చెట్ల మట్టలను ఒక వైపున నలగ్గొట్టి తయారు చేసిన కుంచె.

కుచ్చె[3] రూ.చూ. కుచ్చెల[2]. వి. 1. పిడకల లాంటి వాటిని దాచుకొనే పెద్దబుట్ట; 2. పిడకల గుట్ట; 3. రాశి.

కుచ్చెతీయు[2] స.క్రి. పిడకలు మొ॥ వాటిని ఐదేసిచొప్పున పేర్చు. **కుచ్చెపెట్టు** స.క్రి. పిడకలు మొ॥ వాటిని అయిదేసి చొప్పున పేర్చు.

కుచ్చెల[1] రూ.చూ. కుచ్చె[1]. వి. 1. కుచ్చె, పింజె. దశా. 8.123; ఉ.రా. 6.161; 2. గాగర, పావడ. హంస. 1.120.

కుచ్చెల[2] రూ. కుచ్చె[3]. వి. 1. పిడకలు కొప్పు మొ॥ వాటి పోగు, రాశి. శుక. 2.408; 2. ఎనిమిది గొర్రులకొలది భూపరిమాణ విశేషం.

నం. గుచ్ఛ-.పూలగుత్తి, సమూహం; ప్రా. గుచ్ఛ-గుచ్ఛఅ-గుంచ-గులుచ్ఛ, గులుంచ-గిచ్చ; అ.మా. గిచా. నాటిన మొక్కల సమూహం; గుచి. ఇరవై తమలపాకుల కట్ట; పా. గిచ్ఛక; నే. గు(చ్)చ్చ. గుత్తి; హిం. గుచీ. వందతమలపాకుల కట్ట; పం. గుచ్ఛా-.పళ్ళ గుత్తి; గుచ్ఛి. మంగలి పొది.

< ప్రా. గుచ్ఛ-.

కుచ్చెలమెకము రూ. కుచ్చులమెకము. వి. చమరీమృగం, జడలబర్రె.

కుచ్చెలి రూ.చూ. కుచ్చలి. వి. రేగు. ఆం.భా. 2.74.

కుచ్చెలిగంత రూ.చూ. కుచ్చలిగంత. వి. యోగులూ, యోగినులు ధరించే బొంత.

కుచ్చెలిబొంత రూ.చూ. కుచ్చలిబొంత. వి. యోగులూ, యోగినులు ధరించే బొంత.

కుచ్చెలు రూ.చూ. కుచ్చిళ్లు వి.బ.వ. 1. చీరకుచ్చె; 2. బాలక్రీడా విశేషం.

కుచ్చెళ్లు రూ చూ. కుచ్చిళ్లు. వి.బ.వ. 1. చీరకుచ్చె (ఆడుదాని) కోక కుచ్చె; 2. బాలక్రీడా విశేషం.

కుంచ చూ. కుంచీ. వి. బిడ్డలకు వేసే భైరవానం.

కుంచం రూ.చూ. కుంచము. వి. 1. నాలుగు మానికల ప్రమాణం గల కొల పాత్ర; 2. చెరువు తూముల నుంచి నీరు బయటకి వచ్చే రంధ్రాన్ని కావలసినప్పుడు కప్పిపెట్టటానికి ఉపయోగించే బరువయిన కొయ్యమొద్దు; 3. చెరువునుంచి ఇవతలకి నీరువచ్చే తూము; 4. బండి ఇరుసుకు తగిలిఉండి ఆకుల ద్వారా చక్రాన్ని పట్టిఉంచే గుండ్రటి కొయ్యదిమ్మ; 5. ఆకులు వెయ్యటానికి ఇరుసు దూర్చటానికి బండిచక్రం మధ్య ఉన్న గుండ్రటి కొయ్య; 6. గొడ్డలి తూము; 7.

కత్తెర మధ్యలోని ఇనపచుట్ట.

కుంచంసెగ వి. పడిశ నివారణకు పట్టే సెగ. **కుంచం కట్టు** వి. కుండకట్టు, బండి కుండకు కట్టిన ఇనపకట్టు.

కుంచతుండు వి. కరుడుమొద్దు.

కుంచబద్దలు రూ. చూ. కుంచెబద్దలు. వి.బ.వ. 1. కుంచె కట్టుబడిలో పురి బిగింపుకు రెండు పక్కలావేసి కట్టిన వెదురు బద్దలు ; 2. ఉన్నిపడుగు సరిచేసే కుంచెకు రెండుపక్కలా బిగించిన వెదురుబద్దలు.

కుంచము రూ. కుంచం, కుంచాము వి. 1. నాలుగు మానికల ప్రమాణంగల కొలతపాత్ర. భార. అను. 5.211 ; 2. బండి చక్రం కుండ.

నం. కుంచి-. ఎనిమిది దోసిళ్ళ కొలత.

త. కుంచమ్-. కొలత.

<నం. కుంచి-.

కుంచములతోమంచుకొలుచు స.క్రి. అసాధ్య కార్యాల్ని నిర్వర్తించు.

కుంచాము రూ.చూ. కుంచము. వి. 1. నాలుగు మానికలు ప్రమాణం కల కొలత పాత్ర ; 2. బండిచక్రం కుండ.

కుంచి రూ.చూ. కుంచె వి. 1. కుచ్చు ; 2. సురటి.

కుంచికఱ్ఱ రూ.చూ. కుంచెకఱ్ఱ. వి. 1. ఈ డ్తెతాడు బిఱ్ఱు పుట్టే పొడుగుకఱ్ఱ ; 2. పడుగు దువ్వే కుంచెకు పక్క భాగంలో కట్టిన పొడుగుకఱ్ఱ ; **కుంచికోల** రూ.చూ. కుంచెకోల. వి. 1. తలుపు లోపలి గడియ తీయటానికి ఉపయోగించే వంకర ఇనపకోల ; 2. ఒక విధమైన బాణాసంచు ; 3. ఆనుపీటకూ కింద పీటకూ బిగించిన కొయ్యల్లో చివర కొయ్య. **కుంచిగ్గు** రూ.చూ. కుంచె ఇగ్గు. స.క్రి. గంజిలో తడిపిన పడుగును చాపి కుంచెతో దువ్వు. **కుంచితోలు** రూ.చూ. కుంచెతోలు. వి. కుంచి చెంపలకు కట్టేతోలు. **కుంచిదండి** రూ.చూ. కుంచెదండి. వి కుంచె చివ్వ దండె కఱ్ఱ, కుంచెవెన్ను బిగింపుకు లోపల అమర్చికట్టే వెదురు బొంగు. **కుంచిపరుపు** రూ.చూ. కుంచెపరుపు. వి. 1. పురి అడుగు భాగం ; 2. కుంచె చేసేటప్పుడు పడుగుమీద సమంగా ఆనటం. **కుంచిపిడి** రూ.చూ. కుంచెపిడి. వి. పడుగుదువ్వే కుంచె పట్టుకోటానికి పైన బిగించిన కొయ్య. **కుంచిపురి** రూ. కుంచెపురి. వి. కుంచెకట్టుబడిలో ఒకరకం గడ్డి వేళ్ళతో పొడుగ్గా కట్టిన కుచ్చు. **కుంచిపేము** రూ.చూ. కుంచెపేము. వి. కుంచెకట్టుబడిలో వెన్నుకూ కుంచెపురి మీద పక్క భాగాలకూ అల్లిన మొగలినార. **కుంచిబద్దలు** రూ.చూ. కుంచెబద్దలు. వి.బ.వ. 1. కుంచెకట్టుబడిలో పురి బిగింపుకు రెండుపక్కలా వేసి కట్టిన వెదురుబద్దలు ; 2. ఉన్నిపడుగు సరిచేసే కుంచెకు రెండుపక్కలా బిగించిన వెదురు బద్దలు. **కుంచిసెంప(-చెంప)** రూ. కుంచెచెంప. వి. పడుగు దువ్వే కుంచెపక్క భాగం, **కుంచీపు** రూ.చూ. కుంచె వీపు. వి. పిడికి కిందగా ఉండే కుంచె పైభాగం.

కుంచించుకొను స.క్రి. ముడుచుకొను.

నం. కుంచ్. ముడుచుకొను.

<నం. కుంచ్+-ఇంచు³+కొను.

కుంచివి చూ. కుంచె. వి. 1. చిత్రాలు వేసే కుంచె ; 2. ఈగలు తోలే కుంచె.

కుంచియ రూ.చూ. కుంచె. వి. 1. ఈగలు మొ. వాటిని తోలుకునే సాధనం. ద్వి. హరిశ్చ. ఉ. 1389 పం. ; 2. కుచ్చు ; 3. చిత్రం రాసే తూలిక ; 4. కుచ్చుపెట్టిన వస్త్రం ; 5. సాలెవాడు పడుగు సరిచేసే సాధనం ; 6. గుత్తిగా కట్టిన నెమలిపురి కట్ట ; 7. గోడలు వెల్ల వేయటానికి ఉపయోగించే సాధనం.

కుంచీ వి. 1. బాలురు ధరించే కుచ్చున్నటోపి ; 2. ఈగల్ని తోలుకునే చామరం.

నం. కుంచికా. తూలిక, చామరం, కుంచెకోల, కూర్చికా, కుంచు. ప్రా. కుంచియా, కుంచిగా, కొంచిగా ; హిం. కుంచి ; మరా. కుంచీ. పిల్లలు ధరించే కుచ్చుటోపి.

<మరా. కుంచీ.

కుంచీవు చూ. కుంచి.

కుంచు రూ. క్రుంచు స.క్రి. 1. వంచు. కవిక 2.101 ; 2. తగ్గించు. నిరంకు. 4.35 ; 3. అపహసించు. రాజవా. 4.90 ; 4. ముణుచు.

క. కుంచు. కుగ్గు, కుంగు, కుర్గు. వంచు, తగ్గు ; కుసుంగు ; వంగు ; కుని. వంగు, వంచు ; కున్, కూను, వంచిన ; త. కుని. పంచు ; కుృను. తగ్గు ; కులు. చిన్నదగు , మ. కునియక. వంగు, వంచు ; కులు. చిన్నదగు.

కుంచె రూ. కుంచి, కుంచియ. వి. 1. గుత్తిగాకట్టిన నెమలిపురి కట్ట. భార. సభా. 2.31 ; 2. కుచ్చు. మను. 4.28 ; 3. చమరీమృగంతోకతో తయారుచేసి ఈగలను తోలుకునే చామరం. పాండు. 2.3 ; 4. కుచ్చిళ్ళుపెట్టినవస్త్రం. విష్ణు. పు.ఉ.5 ; 5. సాలెవాడుపడుగు సరిచేసే సాధనం. హంస. 2.11 ; 6. చిత్రాలు రాసేతూలిక ; 7. గోడకు వెల్లవేయడానికి ఉపయోగించే సాధనం, మట్ట ; 8. పంచెకొంగు.

క. కుంచ, కుంచిగె. ఒకవిధమైన చామరం ; త. కుంచమ్. చామరం, చమరీమృగంవంటి మృగంయొక్క కుంచెలాంటితోక, ఈగలను తోలుకోడానికి వాడే అందంగా అలంకరింపబడ్డ చామరం.

నం. కుంచికా. తూలిక. చామరం, వెదురుకొమ్మ, కుంచెకోల. కూర్చికా, కూర్చికా, కుంచిఅ ; ప్రా. కుంచియా, కుంచిగా, కొంచిగా. తూలిక ; హి. కుంచీ ; మరా. కుంచీ. పిల్లలు పెట్టుకొనే కుచ్చుటోపి.

<ప్రా. కుంచియా.

కుంచెఅచ్చు వి. మొగలినారతోకుంచె బిగించడానికి చేసిన కొయ్యచట్రం. **కుంచెఇగ్గు** రూ. కుంచిగ్గు. స.క్రి. గంజితో తడిపిన పడుగునుచాపి కుంచెతో దువ్వు. **కుంచెఈడ్చు** స.క్రి. గంజితోతడిపి పడుగును చాపి కుంచెతో దువ్వు. **కుంచెఈపు** రూ.చూ. కుంచెవీపు. వి. పిడికి కిందగాఉండే కుంచెపైభాగం. **కుంచెఎన్ను** రూ.చూ. కుంచెవెన్ను. వి. పిడికి కిందగాఉండే కుంచెపైభాగం. **కుంచెకట్ట** వి. కుంచె లాగ కట్టిన చిన్నగడ్డిమోపు. **కుంచెకట్టు** వి. 1. మరాను ఇరుసుపై వేసినకఱ్ఱచెక్క , 2. కుంచెకట్టుబడిలో పురికి పైభాగంలో వేసినకట్టు. **కుంచెకట్టువాళ్లు** వి.బ.వ.

నూలు సరిచేసి కుంచె తయారుచేసే ఒక తెగవాళ్లు, ఎరికలవాళ్ళు. **కుంచెకట్లఎరికలవాళ్లు** వి.బ.వ. నూలునరిచేసే, కుంచెలు తయారుచేసే ఒకతెగవాళ్ళు, ఎరికలవాళ్ళు. **కుంచెకట్లవాడు** రూ. కుంచెకట్లోడు. వి. పడుగుదువ్వే కుంచెలు తయారుచేసేవాడు, కుంచెరకలవాడు. **కుంచెకట్లోడు** రూ.చూ. కుంచెకట్లవాడు. వి. పడుగుదువ్వేకుంచెలు చేసేవాడు, కుంచెరకలవాడు. **కుంచెకఱ్ఱ** రూ. కుంచికఱ్ఱ. వి. 1. ఊడ్తెతాడుబిఱ్ఱుపెట్టే పొడుగుకఱ్ఱ ; 2. పడుగుదువ్వే కుంచెకు పక్కభాగంలో కట్టిన పొడుగుకఱ్ఱ. **కుంచెకాళంజి** వి. తమ్మపడిగం, తమ్మతొట్టి. **కుంచెకులోళ్లు** వి.బ.వ. నూలు నరిచేసి కుంచెలుచేసే ఒకతెగ ఎరికలవాళ్ళు. **కుంచెకోత** వి. దొంగతనంగా పొలంలోని పైరుకోసుకొనిపోవటం. **కుంచెకోవు** వి. పడుగుదువ్వే కుంచెభాగం. **కుంచెకోల** రూ. కుంచికోల. వి. 1. తలుపులోపల గడియ తీయడానికి ఉపయోగించే వంకర ఇనపకోల. చెన్న బసవ. 3.436. రాజ.వి. 1.24 ; 2. ఒకవిధమయిన బాణాసంచా. ప్రబంధ. 77 ; 3. ఆసు పీటకూ కింది పీటకు బిగించిన కొయ్యల్లో చివరికొయ్య. **కుంచెగుంజు** న.క్రి. గంజితో తడిపిన పడుగుచాపి కుంచెతో దువ్వు. **కుంచెగేడి** వి. పిడికి కిందగాఉండే కుంచెపైభాగం. **కుంచెగొడ్డేలు** వి. వరివేళ్ళునరికే గొడ్డలి. **కుంచెగోడు** వి. పిడికిలి కిందగాఉండే కుంచెపైభాగం. **కుంచెచట్టం** రూ. కుంచెసట్టం. వి. కుంచెపురి అడుగుభాగం. **కుంచెచివ్వ** వి. కుంచెపడుగుదువ్వే పనిముట్టు, వెన్నుబిగింపుకు లోపల అమర్చి కట్టినకఱ్ఱ. **కుంచెచెంప** రూ.చూ. కుంచిసెంప. వి. పడుగుదువ్వే కుంచెపక్కభాగం. **కుంచెచేయు** న.క్రి. కుంచెవేయు. గంజితో తడిపిన పడుగును చాపి కుంచెతోదువ్వు. **కుంచెతట్టు** వి. పడుగుదువ్వే కుంచెపక్కభాగం. **కుంచెతీయు** న.క్రి. గంజితోతడిపిన పడుగును చాపికుంచెతో దువ్వు. **కుంచెతోలు** రూ. కుంచితోలు. వి. కుంచెచెంపలకు కట్టిన టేకిచేప మొ. వాటితోలు. **కుంచెదండి** రూ. కుంచిదండి. వి. కుంచెచివ్వదండె కఱ్ఱకుంచె (పడుగుదువ్వేపనిముట్టు) వెన్నుబిగింపుకు లోపల అమర్చికట్టిన వెదురుబొంగు. **కుంచెదరికట్టు** వి. కుంచె చెంపకువేసినదారపుకట్టు. **కుంచెదువ్వు** న.క్రి. గంజితోతడిపిన పడుగునుచాపి కుంచెతో పోగులు దువ్వు. **కుంచెమ్ను** రూ.చూ. కుంచెవెన్ను. వి. పిడికి కిందగాఉండే కుంచెపైభాగం. **కుంచెపట్టు** న.క్రి. 1. కుంచెవేయు, గంజితో తడిపినపడుగును చాపిన కుంచెతో దువ్వు ; 2. అంబలిపెట్టి ఉన్నిపడుగుమీద కుంచెలాగు ; 3. నేతనేయు. **కుంచెపరుపు** రూ. కుంచిపరుపు. వి. 1. పురి అడుగుభాగం ; 2. కుంచెనేసేటప్పుడు పడుగుమీద సమంగాఆనటం. **కుంచెపిడి** రూ. కుంచిపిడి. వి. పడుగుదువ్వే కుంచెపట్టుకోటానికి పైనబిగించిన కొయ్య. **కుంచెపిడికిలి** వి. పడుగుదువ్వే కుంచెపట్టుకోటానికి బిగించిన కొయ్య. **కుంచెపురి** రూ.చూ. కుంచిపురి. వి. కుంచెకట్టుబడిలో ఒకరకం గడ్డివేళ్లతో పొడుగ్గా కట్టిన కుచ్చు. **కుంచెపుల్లలు** వి.బ.వ. కుంచెకట్టడానికి వాడేఒకరకం గడ్డివేళ్ళు. **కుంచెపెట్టు** రూ. కుంచెవెట్టు. న.క్రి. గంజితో తడిపిన పడుగును చాపి కుంచెతో దువ్వు. **కుంచెపేము** రూ. కుంచిపేము. వి. కుంచె కట్టుబడిలో వెన్నుకూ కుంచిపురిమీదిపక్కభాగాలకూ అల్లిన మొగలినార. **కుంచెబద్దలు** రూ. కుంచబద్దలు, కుంచిబద్దలు. వి.బ.వ. 1. కుంచెకట్టుబడిలో పురిబిగింపుకు రెండు పక్కలా వేసికట్టిన వెదురుబద్దలు ; 2. ఉన్నిపడుగు సరిచేసే కుంచెకు రెండుపక్కలా బిగించిన వెదురుబద్దలు. **కుంచెబాడిస** వి. కుంచెపురి సమంగానరికే ఇనపపనిముట్టు. **కుంచెబుజం** వి. పిడికి కిందగాఉండే కుంచెపైభాగం. **కుంచెమట్ట** వి. తాటి, కొబ్బరి మొదలైన చెట్లమట్టల్ని ఒకవైపు నలగ్గొట్టి తయారుచేసిన కుంచె. **కుంచెముల్లు** వి. కుంచెపురికి వాడే ఒకరకంగడ్డివేరు. **కుంచెమూత** వి. పడుగు దువ్వే కుంచె పక్కభాగం చేత్తోపట్టుకోటానికి వీలుగాకట్టే గోనెపట్టా లేదా టేకిచేపతోలు. **కుంచెమూల** వి. పడుగుదువ్వే కుంచె పైభాగం. **కుంచెమేరువ** వి. పిడికికిందగా ఉండే కుంచెపైభాగం. **కుంచెరికలవాళ్లు** రూ. కుంచెరికలోళ్ళు. వి.బ.వ. నూలునరిచేసే కుంచెలుచేసే ఒకతెగఎరికలవాళ్ళు. **కుంచెరికలోళ్ళు** రూ.చూ. కుంచెరికలవాళ్లు. వి.బ.వ. నూలుసరిచేసి కుంచెలుచేసే ఒకతెగఎరికలవాళ్ళు. **కుంచెలకట్లవాళ్లు** రూ. కుంచెలకట్లోళ్ళు. వి.బ.వ. కుంచెలు తయారుచేసే ఒకతెగ ఎరకలవాళ్ళు. **కుంచెలకట్లోళ్ళు** రూ.చూ. కుంచెలకట్లవాళ్లు. వి.బ.వ. కుంచెలతయారుచేసే ఒకతెగఎరికలవాళ్ళు. **కుంచెలకొరిచెలవాళ్లు** వి.బ.వ. నూలునరిచేసే కుంచెలు తయారుచేసే ఒక తెగఎరికలవాళ్ళు. **కుంచెలాగు** స.క్రి గంజితోతడిపిన పడుగును చాపి కుంచెతో దువ్వు. **కుంచెలుకులోళ్ళు** వి.బ.వ. నూలుసరిచేసే కుంచెలుచేసే ఒకతెగవాళ్ళు. **కుంచెవిడుచు** స.క్రి. గంజితో తడిపిన పడుగుకు చాపి కుంచెతో తడుపు. **కుంచెవిసరు** అ.క్రి. తోకజాడించు, ఉల్లానపడు. **కుంచెవీచు** అ.క్రి. 1. తోకజాడించు, ఉల్లాసపడు. **కుంచెవీపు** రూ. కుంచీపు, కుంచెఈపు. వి. పిడికికిందగాఉండే కుంచెపైభాగం. **కుంచెవెట్టు (-పెట్టు)** రూ.చూ. కుంచెపెట్టు. స.క్రి. గంజితో తడిపిన పడుగును చాపి పడుగుతో దువ్వు. **కుంచెవెన్ను** రూ. కుంచెఎన్ను, కుంచెన్ను. వి. పిడికిలి కిందగా ఉండే కుంచెపైభాగం. **కుంచెసట్టం (-చట్టం)** రూ.చూ. కుంచెచట్టం. వి. కుంచెపురిఅడుగుభాగం. **కుంచెసారించు** అ.క్రి. 1. ఉల్లాసపడు ; 2. తోకజాడించు. **కుంచెసెంప** రూ. కుంచెచెంప. వి. పడుగుదువ్వే కుంచె పక్కభాగం.

కుంజడా రూ. కుంజరి. వి. చిల్లర అంగడివాడు, పచారి దుకాణంవాడు, పళ్ళమ్మేవాడు.

కుంజరి రూ. చూ. కుంజడా. వి. చిల్లరంగడివాడు, పచారి దుకాణంవాడు, పళ్ళమ్మేవాడు.

కుట వి. వర్తకుడు, వ్యాపారి.

కుటాక వి. పక్షివిశేషం. ఆం. భా. 2.98.

త. కుటింకు. పక్షి.

కుటిలపడు అ. క్రి. చెడు.

నం. కుటిల-. వంకరైన, కపటంగల.

<నం. కుటిల- + పడు - (అర్థవిపరి.).

కుటిలపఱచు రూ. చూ. కుటిలపఱుచు. స. క్రి. 1. చెరచు ; 2. నశింపచేయు, పాడుచేయు.

కుటిలపఱుచు రూ. కుటిలపఱచు. స.క్రి. 1. నశింపచేయు.

భాగ. 6.307 ; **2.** చెరచు.

నం. కుటిల -. వక్రమైన.

<నం. కుటిల - + - పఱుచు.

కుటిలము వి. జబ్బు.

నం. కుటిల -. వక్రములు.

<నం. కుటిల - (అర్థవివరి.).

కుటువ వి. కూడిక, చేరిక.

కుట్ట[1] రూ. చూ. గుట్ట[1]. వి. **1.** పర్వతం ; **2.** ఉపలరాశి రాతిగుట్ట ; **3.** రాశి, పోగు.

కుట్ట[2] రూ. చూ. కుట్టియ. గుదస్థానం.

కుట్టడము చూ. కుట్టు.

కుట్టారిక రూ. చూ. కుట్టారుగ. వి. ధాన్య విశేషం, ఆళ్ళు.

కుట్టారిగ రూ. చూ. కుట్టారుగ. వి. ధాన్య విశేషం, ఆళ్ళు.

కుట్టారుగ రూ. కుట్టారిక, కుట్టారిగ. వి. క్షుద్రకోద్రవం, ధాన్య విశేషం, ఆళ్ళు. ఆము. 4.134.

<కుఱు + అరుగ.

కుట్టావలు రూ. కుట్టావాలు. వి.బ.వ. సర్పవిశేషం, చిన్న ఆవాలు.

<కుఱు + ఆవలు.

కుట్టావాలు రూ. చూ. కుట్టావలు. వి.బ.వ. సర్పవిశేషం చిన్న ఆవాలు.

కుట్టిచూచు చూ. కుట్టు.

కుట్టించు చూ. కుట్టు.

కుట్టియ రూ. కుట్ట[2], కుట్టె. వి. గుదస్థానం.

క. కుండె, కుండె. పిరుదు, గుదం, పృష్ఠభాగాలు ; త. కుంటి. పిరుదు, పృష్ఠభాగాలు ; మ. కుంటి. పృష్ఠభాగాలు. గుదం.

కుట్టు స. క్రి. **1.** తేనెటీగలు మొ. నవి. కుట్టు. భార. ఆరణ్య. 1.251 ; **2.** అంకురం మొ. వాటిని పొడుచు. కు. సం. 4.107 ; **3.** గుచ్చు. మను. 4.60 ; **4.** ఆకులు మొ. వాటిని కుట్టు. ఆము. 4.35 ; **5.** చెవులు మొ. వాటిని కుట్టు; అ.క్రి. **1.** బాధకలుగు ; **2.** అసూయాగ్రస్తుడగు. వి. **1.** కడుపునొప్పి, బాధ. భార. ద్రోణ. 4.89 ; **2.** కుట్టటం, కుట్టినదారం. ఉ.రా. 6.131 ; **3.** పొయ్యిలో కిక్కిరిసిన బూడిద మొదలగునవి. **4.** కుట్టగా ఏర్పడిన రంధ్రం ; **5.** పగ, ద్వేషం ; **6.** ఇంటికప్పును ఆకు పరచి కుట్టడం ; **7.** కమ్మినేతలో అందానికి పడుగులో దూర్చిన రంగుదారం.

క. కుట్టు. గుచ్చు, పొచ్చు, మలబద్ధకం వల్ల వచ్చిన కడుపునొప్పి ; కుటుకు. కుట్టు (చీమలా), కుడుకు. ముక్కుతో పొడుచు ; కొండ. తేలుకొండి ; తు. కుట్టుని. తేనెటీగలాగ కుట్టు ; కుళువిని. కుట్టు ; కొడపుని. కరచు, ముక్కుతో పొడుచు ; త. కుత్తు (-న్-వ్-). రంధ్రంచేయు, కుట్టు, పొడుచు ; కుట్టు(-న్-వ్-). రంధ్రం చేయు, పొడుచు, తవ్వు, కుమ్మరించు (ద్రవంలాగ) ; కుట్టుచి. ఇళ్ళకప్పు వేయటానికి ఉపయోగించే పొడుగు సూది ; మ. కుత్తుక. పొడుచు ; కుట్టు-కొట్టుక. వినరు, బాల్చు ; కొటుక్క. తేలుకొండి ; గోం. కోట్. ఆకులను కలిపికుట్టు ; కోల్. కుట్టు ; కుయి. కుట్-అ. ప్రకోపించు పురికొల్పు ; పర్జి. కుట్. కుట్టు ; కొలా. కుట్. కుట్టు ; కుట్-, కుట్-గ, కుట్. కుట్టు ; ఒల్లా. కుట్. కుట్టు ; కురు. కుడ్. పొడుచు ; మాల్తో. కుడె. సూదితో పొడుచు ; కుడ్. పొడుచు ; బ్రా. ఘట్. పొడుచు ; ఖుల్లంగ్. కుట్టు, పొడుచు.

<మూ. ద్రా. *కుట్.

కుట్టడము వి. కుట్టుపని. శుక. 1.200. **కుట్టిచూచు** స.క్రి. చీల్చి చూచు. **కుట్టించు** స. క్రి. కుట్టచేయు, కుట్టేట్లుచేయు. < కుట్టు + -. ఇంచు[3] **కుట్టుకాఁడ** వి. కుట్టుపోగు. **కుట్టుగర్ర** (-కర్ర) వి. కాలుతున్న బట్టీ పొయ్యిలోని ఊకను లాగటానికి వాడేకడ్డీ. **కుట్టుచేఁడు** వి. దుర్మార్గుడు. వరాహ. 4.24. **కుట్టుటాకు** వి. విస్తరి, విడిఆకులు కుట్టగా ఏర్పడిన ఆకు. <కుట్టు+ఆకు. **కుట్టుడాకు.** వి. కుట్టిన విస్తరాకు. <కుట్టుడు + ఆకు. **కుట్టుడు.** వి. కుట్టటం. **కుట్టుతీయు** స. క్రి. అంచులో వేరే రంగు దారం, వేరేనాడెతో మలిపి డిజైన్లు పడేట్టునేయు. **కుట్టుతేలు** వి. **1.** క్షుద్రుడు. ఆం. భా. 3.46 ; **2.** కంటకం, ముల్లు. ఆం. భా. 3.46. **కుట్టుదబ్బ** వి. దోనెముందర నేసినగుడ్డ ముడుచుకుపోకుండా, అడ్డంగా పైపైవు బిర్రుకొట్టే కొయ్య బద్ద. **కుట్టునేత** వి. అంచులో వేరేరంగు పేకదారాలు పెట్టి డిజైన్లు (పువ్వులు, ఆకులు, మొగ్గలు మొ. నవి) పడేట్టునేసిన నేత. **కుట్టుపేటు** వి. కుప్పడం నేత, అంచులో వేరే రంగు పేక దారాలు పెట్టి డిజైన్లు పడేట్టునేసే నేత. **కుట్టుపేడు** వి. మర్మాన్ని వెలిపుచ్చే శత్రువు. **కుట్టుపేళ్ళు** వి.బ.వ. కుట్టేపేళ్ళు, ముళ్ళు. **కుట్టుపొడుచు** స. క్రి. ఆము పొయ్యిని కర్రతో కదిలించు. **కుట్టుపోగులు** వి.బ.వ. చెవులకు పెట్టుకొనే ఉంగరం లాంటి రింగులు. **కుట్టుపోయు** స. క్రి. కుట్టు. **కుట్టుబద్ద** వి. పూరింటి ఆకు కప్పును కుట్టడానికి వాడే రంధ్రం గల వెదురుబద్ద. **కుట్టుముల్లు.** వి. నేతనేసేటప్పుడు గుడ్డను బిర్రుపెట్టటానికి అంచు చివర గుచ్చే సన్నటి లోహపు ముక్క. **కుట్టుసూల** వి. శూలరోగం.

కుట్టుమరు చూ. కుఱు.

కుట్టూవిరి చూ. కుఱు.

కుట్టూడుపు చూ. కుఱు.

కుట్టూర్పు చూ. కుఱు.

కుట్టె రూ.చూ. కుట్టియ. వి. గుదస్థానం.

కుట్ర విశ. **1.** భయంకరమయిన. కాశ. 3.65 ; **2.** అల్పమైన. విజయ. 2.46 ; వి. **1.** మాయపన్నుగడ, ద్రోహబుద్ధితో చేసేపన్నాగం ; **2.** మోసం.

క. కుట్ర. లోపం, తప్పు, బాధ, కష్టం.

కుట్రపువాఁడు వి. కుట్టుపని చేసేవాడు, దర్జీ, సౌచికుడు.

కుడ రూ. కుడు. వి. దీపస్తంభం.

కుడక రూ.చూ. గుడక. వి. **1.** కొబ్బరి కురిడీ ; **2.** గంధం మొ॥ ఉంచుకొనే చిన్నపాత్ర ; **3.** కొబ్బరి మొ॥ వాటి. చిప్ప.

కుడకము వి. శకటభేదం.

కుడకె. రూ.చూ. కుడుక. వి. **1**. గంధంగిన్నె ; **2**. కొబ్బరి గుజ్జు ; **3**. తక్కెడ, సిబ్బి.

కుడతా రూ. కుడితినీ. వి. చొక్క.

హిం.ఉ. కుర్తా.

<హిం. కుర్తా.

కుడపొయ్యి రూ.చూ. కొడిపొయి. వి. పెదపొయ్యి.

కుడలు వి.బ.వ పాత్రలు.

కుడనము రూ.చూ. కుప్పనము. వి. **1**. పాము కూనం. రం రా.యు. 3.84 ; **2**. రవిక. కాశీ. 7.40.

కుడి విణ. వలపల, ఎడమకాని. ఉ. హరి. 1.119 ; వి. **1**. ఆహారపదార్థం, కుడుపు. నార. పంచ. 4.100 ; **2**. కుడి భాగం మను. 4.9.

క. కుడి. తాగు ; త. కుఙ్. ఆహారం ; కుటి (-ట్ట్- ; -ప్ప్-). కప్పులో నుండి తాగునట్లు తాగు- (కుంటుష) ; కుఙ్ఙు-కె-కై. కుడిచేయి (ఆహారం తీను కొనేటప్పుడు ఉపయోగించినట్లు ఉపయోగించు) ; మ. కుటి. తాగటం, భోజనం తరువాత నీరుతాగు ; కొం. యుణ్-. తిను ; యుణికి. కుడిచేయి.

కుడిఅని వి. అచ్చులో కుడివైపు పోగులు. **కుడికొప్పు** వి. ధనికులైన స్త్రీలు కుడిపక్కగా పెట్టుకునే కొప్పు. **కుడికొమ్మ** వి. కుడికాలితో పావ చెక్కతొక్కి కుడిఅనిలోకి కుడిచేత్తో ఎడమవైపుకు విసిరిన నాడె. **కుడికోల** వి. అనుపోసిన పడుగులో చివరి అని పద్ద భాగం. **కుడితల కొమ్ము** వి. బుడతలకొయ్య మగ్గంమీద నేతబట్ట చుట్టే కొయ్యకు ఆధారంగా ఎడంపక్కనే నేలలో పాతిన కొయ్య గూటం. **కుడితలమాను** వి. మగ్గంమీద నేతబట్టకు చుట్టే కొయ్య (దోనె)కు ఆధారంగా ఎడంపక్కన నేలలో పాతిన కొయ్య గూటం. **కుడితివికొయ్య** వి. మగ్గంమీద నేతబిర్రు పెట్టటానికి మోకుకట్టేకొయ్య. **కుడిదూలం** వి. మూల గజ్జల కింద భాగాన్ని కడొత్తులతో కలిపే అడ్డదూలం. **కుడినీరు** వి. తాగవలసిన నీరు, పానీయం. దశా. 7.278. **కుడిపలక** వి. మగ్గం పలకకు జానెడు ఇవతలవరకూ నేసిన నేత. **కుడిప్రక్క** వి. **1**. దక్షిణం, వలవంక ; **2**. కడుపు **కుడిబుజము** వి. ముఖ్యమయిన అండ<కుడి+సం. భుజ- **కుడిముక్క** వి. గుజ్జులమీద బిగించే అడ్డకర్ర. **కుడిముట్టు** వి. భోజనపాత్ర, కంచం. కు. సం. 7.39. **కుడియడుగు వరువడి** వి. పన్నెండు పరవళ్ళల్లో ఒకటి, పధ్నాల్గు విన రుల్లో ఒకటి. ప్రబంధ. 78 ; హంస. 1.206. **కుడియోర భృంగి** రూ. కుడివారభృంగి. వి. పన్నెండు దండల్లో ఒకటి. ప్రబంధ. 78. **కుడివాటు** వి. కుడిచేత్తో కుచ్చుపట్టుకొని నేత నేయడం. **కుడివాదాడి** వి. మగ్గం చట్రం కింద కుడివైపు పల్లపు చోటు. **కుడివాయి** వి. మగ్గానికి బిగించిన అచ్చు కర్రల్లో ముందుది. **కుడివారదండ** వి. పన్నెండు దండల్లో ఒకటి. **కుడివారభృంగి** రూ.చూ. కుడియోరభృంగి, పన్నెండు దండల్లో ఒకటి. **కుడివారము** వి. మేలుదారం, పంటలో భాగం.

కుడిచికూర్చుండు చూ. కుడుచు.

కుడితి వి. **1**. బియ్యం మొ॥ వాటి కడుగునీరు. చంద్రరే. 1.92, ఆం. భా. 2.250 ; **2**. రంగులు కలుపుకునే గోలెం.

కుడితిగూన రూ. కుత్తి గూన. వి. **1**. నూలు కండెలు వేసుకొనే ఒకరకం మట్టిపాత్ర ; **2**. పశువులకు నీళ్ళు, కడుగు మొ॥ వాటిని నిలవ ఉంచే గూన.

కుడితినీ రూ.చూ. కుడతా. వి. చిన్నచొక్కా.

కుడిదల (-తల) వి. జీవనం, భూమి.

కుడివం వి. కట్టుబడిలో పనికిరాని రాతిముక్క.

కుడిపి వి. కురూపి, అంగవికలుడు. భీమ. 5.22.

సం. కురూపిన్-.అందంలేనివాడు ; ప్రా. కురువి, కురూవి-.

క. కురూపు ; త. కుఙ్ఙమ్.

<ప్రా. కురువి-.

కుడిపించు చూ. కుడుచు.

కుడిపినవారు చూ. కుడుచు.

కుడిమిగాఁడు (-కాఁడు) రూ. కుడిమివాఁడు. వి. పాములవాడు ; **2**. విష వైద్యుడు.

త. కుటుమి. పాములవాడు, పాముకాటుకు మం దిచ్చేవాడు.

కుడిమివాఁడు రూ.చూ. కుడిమిగాఁడు. వి. **1**. పాములవాడు ; **2**. విషవైద్యుడు.

కుడు. రూ.చూ. కుడ. వి. దీపస్తంభం.

కుడుక రూ. కుడకె. వి. **1**. పాత్ర. బసవ. 6.120 ; **2**. తక్కెడ తట్ట, తక్కెడ సిబ్బి. శేష. 2.76 ; **3**. మట్టిముద్ద.

క. కొడ. మట్టిపాత్ర, కుండ ; కుడికె. చిన్నమట్టి పాత్ర, లోహం లేదా కర్రతో చేసిన పాత్ర. కొడ. కుడికె. వంటచేసుకొనే పాత్ర ; తు. కుడ్కె, కుడెక్కె, గుడెక్కె. చిన్నమట్టిపాత్ర ; త. కుటుమ్. నీళ్ళకుండ, చక్రంనడిమి భాగం ; కుటుక్కె. కొబ్బరి లేదా ఏదైనగట్టి పెంకుతో చేసిన పాత్ర ; మ. కుటుమ్. నీళ్ళకుండ ; కుటుక్కు. పాత్రగా చేసిన పెంకు ; కో. కొఙమ్. చిన్నమూతి ఉన్న నీళ్ళకుండ ; తొ. కుఙ్క. చిన్నకుండ.

పో.చూ. సం. కూట-. నీళ్ళకుండ.

కుడుకవగోలు వి. కుట్ర. టక్కు.

కుడుకిలు స.క్రి. ముడుచుకొను.

కుడుక్క వి. పన్నెండు ఆనద్ధ వాద్యాల్లో ఒకటి.

కుడుచు రూ. కుడ్చు. స.క్రి. **1**. తిను, భుజించు. భార. ఆది. 6.292 ; **2**. సుఖ దుఃఖాదుల్ని అనుభవించు, పొందు, చెందు. భార. విరా. 3.90 ; భార. అను. 5.116 ; **3**. తాగు, పానంచేయు. ద్వి. సార. చ. 2.97. వు. 16 పం.

క. కుడి. తాగు ; కొడ. కుడి ; తు. కుడ్పుని. ఎక్కువగా తాగు, మింగు ; త. కుటి (-ట్ట్-ప్ప్-). కప్పులో తాగు ; మ. కుటిక్క. తాగు, మింగు ; కోట. కుడి. (కుడ్చ్) తాగు ; తొ. కుడ్త్. తాగు ; కువి. గోహ. పిల్చు.

<మూ.ద్రా. *కుట్.

కుడిచికూర్చుండు అ.క్రి. సోమరిగాఉండు. భీమ. 4.58.

కుడిపించు కుడుచుయొక్క హేత్వర్థకం ; స.క్రి. తినిపించు,

తాగించు. హర. 1.7. కుడిపినవారు వి.బ.వ. అనుభవింప చేసినవారు. కుడుచుకొను స.క్రి. 1. (చన్ను గుడిచినట్లు) చప్పరించు ; 2. (పాలు) తాగు. కుడువనిచ్చు స.క్రి. 1. కుడిపించు ; 2. విందిచ్చు < కుడుచు + -అ[7] + ఇచ్చు. కుడువఁబెట్టు స.క్రి. 1. కుడిపించు ; 2. విందించు. < కుడుచు + -అ[7] + పెట్టు.

కుడుతుడుకొయ్య రూ. కుడుతుడుగొయ్య. వి. మగ్గంమీద నేత బట్ట చుట్టేకొయ్య (దోనెకు) ఆధారంగా, ఎడంపక్కన నేలలో పాతిన కొయ్యగూటం.

కుడుతుడుగొయ్య(-కొయ్య) రూ.చూ. కుడుతుడుకొయ్య. వి. మగ్గంమీద నేతబట్టచుట్టే కొయ్య. దోనెకు ఆధారంగా ఎడం పక్కన నేలలో పాతిన కొయ్యగూటం.

కుడుంతలుపు వి. కుసిమీద తిరిగే తలుపు.

కుడుపరి చూ. కుడుపు.

కుడుపు చూ. కుడుచు. రూ. కుడ్పు. స.క్రి. 1. అనుభవింపచేయు. భార. ద్రోణ. 5.30 ; 2. భోజనం. భార. అను. 2.87 ; 3. భోజన పదార్థం, భుక్తి. విజ్ఞా, ఆదా. 82 ; 4. జీవిక, జీవనోపాయం, జాహ్నవీ. 4.54 ; 5. విందు. హర. 2.74.

కుడుపరి వి. కుడిచేవాడు, తినేవాడు. అచ్చ.రా. అరణ్య. 114. < కుడుపు + -అరి. **కుడుపుడుగుట** వి. పస్తు, ఉపవాసం. శృం. నై. 7.85. < కుడుపు + ఉడుగుట. **కుడుపుదక్కు (-తక్కు)** అ.క్రి. ఒక్కపొద్దుండు, ఆహారం లేకుండు. భార. అను. 2.87. **కుడుపువెట్టు(-పెట్టు)** స.క్రి. 1. భోజనం పెట్టు ; 2. నైవేద్యంపెట్టు.

కుడుమాడువట్టి వి. పంచకప్పుమీద వేసే పట్టి.

కుడుమాయ వి. కుండ.

కుడుము చూ. కుడుచు. వి. భక్ష్యవిశేషం, తీపి పూర్ణంలోన ఉంచి చేసిన భక్ష్యం. మోదకం. భార. ఉద్యో. 1.312.

క. కుడుబు, కుడుంబు. మోదకం.

కుడుముదాలుపు (-తాలుపు) వి. గణపతి. **కుడుమురొట్టె** వి. ఆవిరికుడుం, గుంతపొంగలి. **కుడుములతిండికాఁడు** వి. విఘ్నేశ్వరుడు. ఆం.నా.నం. 1.12.

కుడువనిచ్చు చూ. కుడుచు.

కుడువఁబెట్టు చూ. కుడుచు.

కుడ్చు యా.చూ. కుడుచు. స.క్రి. 1. తాగు, పానంచేయు. కు.నం. 7.131 ; 2. తిను, భుజించు. భార. అరణ్య. 5.306.

కుడ్తి వి. బేల్దారులూ, వడ్రంగులూ వాడే కొయ్యసుత్తి.

కుడ్డాం రూ. గడం, గుడ్డాం. వి. అనుకర్ర, బండి ఎద్దులను విడిచినపుడు దించకుండా నొగ కింద ఎత్తుగా పెట్టినకొయ్య.

కుడ్పు యా.చూ. కుడుపు. స.క్రి. అనుభవింపచేయు ; వి. 1. అనుభవించటం ; 2. భోజనం ; 3. భోజన పదార్థం, భుక్తి ; 4. జీవిక, జీవనోపాయం.

కుడ్మలలం వి. ఒకరకం కలుపుమొక్క.

కుణంబము వి. కొయ్యతోటకూర.

కుంట యా. గుంట, గుంత, గ్రుంత. వి. 1. అల్పతటాకం, నీరు నిలిచేపల్లం, నీటికుంట. పి. శకు. 3.64; 2. చెరువు. వేంక. పంచ. 5.42 ; 3. భూపరిమాణవిశేషం ; 4. అరఎకరం ; 5. పావు ఎకరం ; 6. రేవుదగ్గర నీటికోసం తవ్వినగుంట ; 7. తెలంగాణా, రాయలసీమల్లో చాలచోట్ల $2\frac{1}{2}$ సెంట్లు, కోస్తా జిల్లాల్లో ఎన్నో రకాలుగా ఉంది. $2\frac{1}{3}$ సెంట్లు, $6\frac{1}{4}$ సెంట్లు, ఎకరంలో $\frac{1}{2}$, $\frac{1}{3}$, $\frac{1}{4}$ మొ. ; 8. మాగాణి పంట లకు, తోటలకు నీళ్లు పెట్టడానికి పొలంలో తవ్విన చిన్న జలాశయం, 9. బట్టీల్లో నిప్పుపెట్టటానికి తెరచిఉంచిన రంధ్రం ; 10. బావి కైవారం కొలత, రెండుగజాల నిడివి ; 11. గ్రామ నామాంత్యపదం. ఉదా. నల్లకుంట మొ.

సం. కుణ్డ-. భూమిలో గుండ్రని కన్నం (నీటికోసం లేదా యజ్ఞం చేయటానికి) గొయ్యి, నూయి, జలాశయం ; ప్రా. కుండ-. జలాశయ విశేషం.

క. కుణ్డె. నీటికుంట, మడుగు, చెరువు ; గుణ్డె, గుణ్డి. లోతు, గుణి. కుణి, గుఱి. నీటికుంట ; కొండ, కుండ ; కొడ. కుండి. గొయ్య. తు. కుండ. నీటికుంట, కన్నం, మడుగు ; గుండి. లోతు, లోయ ; త. కుణ్టు. లోతు (మణి) మడుగు, చెరువు (కన్.-అక్) ఎరువు వేసే గొయ్యి, 1089 చ. అడుగుల భూపరిమాణం = $\frac{1}{40}$ ఎకరా ; కుణ్టె. జలాశయం, చిన్నచెరువు ; మ. కుణ్టు. లోతైనది ; కుణ్టమ్. గొయ్యి ; గోం. కుండొ. జలాశయం ; కువి. గుంటొని. గొయ్యి, పర్జి. గుట్టు. జలాశయం.

< ప్రా. కుండ-? ద్రావిడ శబ్దం కావచ్చు.

కుంటదూలం రూ.చూ. కుంటదూలము. వి. కడదూలా నికి గోడకు అడ్డంగా ఉండే చిన్నదూలం. **కుంటదూలము** రూ. కుంటదూలం కుంటిదూలం, కుంటినదూలం, కుంటిల దూలం, కుంటెనదూలం, గుంటదూలం, గుంటదూలము. వి. గోడమీదనుంచి దూలంమీదికి వేసే మరో చిన్నదూలం. **కుంటవేల** వి. ఆరుబారల చదరపునేల. **కుంటబావి** వి. కుంటల లెక్కన కొలిచి కట్టిన బావి. **కుంటముక్కు** వి. మత్స్యభేదం. సిం. ద్వా. 1.221. **కుంటసొర** వి. కాయ, పననకాయ ఆకారంలో ఉండేరకం చేప. **కుంటగల్జెర** యా.చూ. గుంట గలిజేరు. వి. భృంగరాజం, గుంటకలగర.

కుంటగించు రూ.చూ. కుంటుగించు. అ.క్రి. ఆగు, నిలుచు.

కుంటి రూ.చూ. కుంటు. వి. 1. పాదవికలుడు, పాదరహి తుడు. నరన. 5.179. విణ. అవిటి, వికలమైన.

కుంటికుదుపు వి. కుంటివాడు. కాశీ. 5.291. **కుంటికురమ** రూ. కుండికురమ. వి. కాళ్లకువచ్చే కురమ. **కుంటికూపమ్మ** వి. చేతకానివాడు, ఎంబెన్న. **కుంటిగడపరి** వి. అనూరుడు. కాళిందీ. 2.146. **కుంటిగాము** వి. శనిగ్రహం. **కుంటిచింత** వి. దువ్వెనలు చేయటానికుపయోగించే కలప నిచ్చే ఒకచెట్టు (Pleurostyliawightie). **కుంటితనము** వి. పాదరాహిత్యం, కాళ్ళుసరిగాలేకపోవటం. క. కుంటితన, కుంటితనం. **కుంటిది** వి. పంగుస్త్రీ. **కుంటినేరేడు** వి. తెల్లనిపూలు, ఎర్రనిపళ్ళుకాసే తోటల్లో పెంచేఒకచెట్టు (Eugenia bracteata). **కుంటిపుల్ల** చూ. కుంటెన. వి. ఆను పోసేటప్పుడు పోగు సాపుగారావటానికి దుక్కి గొట్టంలో నిలబెట్టిన పుల్ల. **కుంటిపుల్లదుక్కి** వి. కుంటిపుల్ల కిందిమొద్దు. **కుంటివాఁడు** వి. అవిటివాడు, అవయవ వికలుడు. **కుంటినమర్థన** వి. అందిపొందని సమర్థన. **కుంటి**

సాకు వి. కారణంలేకుండా, హేతువిరుద్ధంగా చెప్పిన కారణం.

కుంటికత్తియ రూ. చూ. కుంటెనకత్తియ. వి. కుంటెనకత్తి. తార్పుడు కత్తె.

కుంటికత్తె రూ. చూ. కుంటెన కత్తియ. వి. కుంటెనకత్తె, తార్పుడుగత్తె.

కుంటికొయ్య రూ. చూ. కుంటెనకొయ్య. వి. అనుపొడుగు పీటకు బిగించిన కొయ్య.

కుంటిదూలం రూ.చూ. కుంటదూలము. వి. గోడమీద నుంచి దూలం మీదికి వేసే మరో చిన్నదూలం.

కుంటిన వి. చీర అంచుల్లో నూలుపోగులకు అతికిన జరీపోగులు, చీర కట్టుకున్నపుడు పాదాలు మీదికి వచ్చే అంచుకు జరీ పోగులు.

కుంటినకత్తియ రూ. చూ. కుంటెనకత్తియ. వి. తార్పుకత్తె.

కుంటినకత్తె రూ. చూ. కుంటెనకత్తియ. వి. తార్పుకత్తె.

కుంటినదూలం రూ. చూ. కుంటదూలము. వి. గోడమీద నుంచి దూలం మీదికి వేసేమరో చిన్నదూలం.

కుంటిమూరు చూ. కుని. వి. చేలో ఒకమూల కోనుగాఉన్న భాగం.

కుంటిలదూలం రూ. చూ. కుంటదూలము. వి. గోడమీదనుంచి దూలం మీదికి వేసే మరో చిన్నదూలం.

కుంటు రూ. కుంటి. విణ. పాదవికలమైన, పాదరహితమైన. భార. ఆరణ్య. 1.301. కాశీ. 1.121. వి. కుంటితనం. కకుత్థ్స. 1.60. న. క్రి. **1.** కుంఠితమైపోవు. చంద్రాంగ. **4.**180 ; **2.** పాదవైకల్యంతో పక్రంగానడచు.

క. కుంటు. కుంటు, కుంటితనం ; కూణ్డు, కుణ్డు. కుంటివాడు ; కొడ. కుంట్. కుంటగు, కుంటు ; తు. కుంటి. కుంటితనం ; కుణ్టు. కుంటితనం ; త. కుస్టు (-ఇన్- ; వ్-). గిడసవారిన ; కుట్టియ్. చిన్న ; కుట. వంగిన, వంపుగల ; కుట్టై. చిన్న. కుట. వంగిన, వంపుగల ; కుణ్టై. చిన్న ; కుణక్కు (-ఇన్- ; -వ్-). వంగు ; కుణి. కుంటిది ; కుంటు (-ఇన్- ; వ్-). ఒక కాలితో కుంటు (కంవరా), వంగు ; మ. కుణ్ణ్వాన్ (కుణ్వి-). కుంటి ; కోట. కుట్ట్. (కుట్టి-) కుంటి ; కుణ్ణా. కుంటి ; కుణ్టాన్. రెండుకాళ్ళు పనికిరానిమనిషి, స్త్రీ ; కుణ్టో కుట్. కుంటితనం ; కుణ్ట్. కొద్దిగా కుంటితనం ఉన్న మనిషి ; తొ. కుట్. కుంటితనం ; గోం. కూటా. కుంటి; పర్జి. కూటుల్. కుంటి ; కొలా. కుంట్. కుంటు.

పో. చూ. సం. కుణ్ఠౌ. కుంటు. కుణ్ఠ-. అలసమయిన. ద్రావిడభాషలనుంచి ఈ పదం సంస్కృతంలోకి ప్రతి దేయపదంగా ప్రవేశించి ఉంటుంది.

<మూ. ద. ద్రా. కుణ్-ట్-.

కుంటుకాల్వ వి. పొలంలో తవ్విన కుంటనుంచి తీసిన కాల్వ. **కుంటుగించు** రూ. కుంటగించు. అ. క్రి. కుంటు. **కుంటుపట్టు** అ. క్రి. **1.** జుల్మానావేయు ; **2.** వాసనపట్టు. **కుంటుపడు** రూ. చూ. కుంటువడు. అ. క్రి. **1.** చెడు, భగ్నమగు. జైమినీ భా. 4.101 ; **2.** కుంటగు ; **3.** తగ్గు, క్షీణించు ; **4.** ఆగు ; **5.** పొట్టపడు. **కుంటుపఱుచు** న. క్రి. చెరచు, పాడుచేయు. వరాహ. 1.30. **కుంటు పిచ్చుక** వి. **1.** పాదరహితుడు. పంగువు. పాండు. 5.261 ; **2.** అనూరుడు. **కుంటువడు (-వడు)** రూ. కుంటుపడు. అ. క్రి. **1.** కుంటగు, నడవలేనిదగు. భార. అను. 4.285 ; **2.** తగ్గు, క్షీణించు, కుంఠితమగు. జైమినీ భా. 5.187, రామాభ్యు. 8 ; **3.** తెగు, ఖండితమగు. రాఘవ. 4.169 ; **4.** ఆగు, నిరోధించబడినదగు. చంపూ రా. 3.25. **కుంటువాఱు (-పాఱు)** అ. క్రి. మొక్కపోవు, బలహీనమగు, నీరసపడు. అచ్చ.రా. బాల. 68. **కుంటువినురు** స. క్రి. ఆసుతో కొలతకొయ్యను పోగుచుట్టి వచ్చేట్టు ఆను గొట్టం తిప్పు. **కుంట్లు** వి.బ.వ. **1.** వంకరలు ; **2.** పనికి హాజరుకాని రోజులు.

కుంటుకొయ్య రూ. చూ. కుంటెనకొయ్య. వి. అనుపొడుగు పేటకు బిగించిన కొయ్య.

కుంటెన వి. **1.** తార్చటం, తార్పు, నాయికానాయకుల మధ్య చేసేదూత కృత్యం. కువ. చ. 1.3 ; **2.** నాయికా నాయకులను కూర్చేవాడు, కుంటెన కాడు. రాజ. వి. 2 ; **3.** నాయికానాయకులను కూర్చేది, కుంటెన కత్తె. **4.** దూలం మీద అడ్డంగా పరిచే వాసం.

సం. కుట్టనీ-. కుంటెనకత్తె ; ప్రా. కుట్టణీ ; అప. కుట్టిణీ ;

క. కుట్టుణి, కుట్టెని, కుంటుణి, కూంటుణి. తార్పుడుగత్తె ; కుంటుణిగ. తార్పుడుగాడు ; తు. కుంటుణి గారె. జారుడు ; త. కుంటుప్పణివిడై. సేవ ; మ. కుంటుప్పణి.

<ప్రా. కుట్టణీ.

కుంటెనకత్తియ రూ. కుంటికత్తియ, కుంటికత్తె, కుంటిన కత్తియ, కుంటినకత్తె, కుంటెనకత్తె. వి. తార్పు కత్తె. ఆం. భా. 2.110. **కుంటెనకత్తె** రూ. చూ. కుంటెనకత్తియ. వి. తార్పుకత్తె. **కుంటెనకాడు** వి. తార్పుకాడు. కలు. ४. 83. **కుంటెనకావితనము** వి. తార్చేస్వభావం. విక్ర. 8.54. **కుంటెనకుచ్చులు** వి.బ.వ. ఈడ్పులనే కర్ణభూషా విశేషం. **కుంటెనకొయ్య** రూ. కుంటికొయ్య, కుంటుకొయ్య. వి. కుంటికొయ్య, అనుపొడుగుపీటకు కొయ్య, **కుంటెన తనము** వి. నాయికా నాయకులను తార్చేపని. శృం. నై. 3.66. **కుంటెననడచు** స. క్రి. నాయికానాయకులకు దూత కృత్యంనడుపు. నిరంకు. 3.29. **కుంటెననడపు** న.క్రి. తార్చు. **కుంటెనపని** వి. నాయికానాయకులను తార్చేపని. వైజ. 4.29. **కుంటెనపంపు** న. క్రి. నాయికానాయకులకు దూతకృత్యంనడుపు. కాశ. 3.100. **కుంటెనపీట** వి. అను పీటల్లో మధ్యది. **కుంటెనపుచ్చు** రూ. చూ. కుంటెనపుచ్చు. న. క్రి. **1.** కుంటెనపంపు ; **2.** దూతనుపంపు. **కుంటెనపోవు** రూ.చూ. కుంటెనపోవు. అ. క్రి. నాయికానాయకులకు దూత కృత్యంనడపు, కుంటెనగా ప్రవర్తించు. పండి. చ. 4.282. **కుంటెనముడి** వి. తాటాకుల పుస్తకం దారానికి మధ్యఉండే ముడి. **కుంటెనమోకు** వి. జువ్వాయిమోకు. **కుంటెనయంపు** న.క్రి. కుంటెనగాపంపు. **కుంటెనలువహించు** న. క్రి. తార్చు. శుక. 3.109. **కుంటెనవుచ్చు (-పుచ్చు)** రూ. కుంటెనపుచ్చు.

న.క్రి. కుంతెన పంపు. పండి చ. 4.164. 3. కుంటెనపోవు (-పోవు) రూ. కుంటెనపోవు. అ.క్రి. నాయికానాయకులకు దూతకృత్యంనడపు, కుంటెనగా ప్రవర్తించు. పండి. చ. 4.281. కుంటెనీఁడు వి. కుంటెనకాడు. విక్ర. 7.124.

కుంటెనచెట్టు వి. కొండమయూరచెట్టు, గట్టిగా ఉండే కఱ్ర కలిగి, ముదురు ఎరుపు రంగుపూలు, నల్లనిపళ్ళు కాసే ఒక చెట్టు. (Ardesia humilis).

కుంటెనదూలం రూ.చూ. కుంటదూలము. వి. గోడమీద నుంచి దూలం మీదికి వేసే మరో చిన్నదూలం.

కుంటెనీఁడు చూ. కుంతెన.

కుంటెండ్లు రూ.చూ. కుంటేళ్లు. వి.బ.వ. చెవులకు పెట్టుకునే ఒక విధమైన గుండ్రని ఆభరణాలు.

కుంటెల్లు రూ.చూ. కుంటేళ్లు. వి.బ వ. స్త్రీల చెవినగలు.

కుంటేళ్లు రూ. కుంటెండ్లు, కుంటెల్లు. వి.బ.వ. స్త్రీల చెవినగలు. చంద్రరే. 2.20.

త. కుంఁట్లుమ్. మగాళ్ళు పెట్టుకునే బంగారు చెవి పోగులు ; కుంట్లు-ర్-కుటుక్కన్. పెద్దచెవిరింగు.

కుంట్లు చూ. కుంటు.

కుండ వి. 1. ఇరుసును తగిలించే బండి చక్రం నడిమిగుబ్బ. భార. కర్ణ. 3.350 ; 2. మేడలు మొ. వాటి మీదఎత్తే కలశాకారంలో ఉన్న అలంకార విశేషం. విక్ర. 4.136 ; 3. మృదాది భాండం, మట్టి మొ. వాటితోచేసిన పాత్ర. వేమన. 1.84 ; 4. వర్తులమైన భాండం. ఆం. భా. 2.246 ; 5. వృత్తియందు పాత్ర మాత్ర పరం ; 6. నూలులడీలు నానబెట్టే మట్టి తొట్టి ; 7. డాబీలో అడ్డంగా బిగించిన కొయ్య గుండు ; 8. ఇటుకను కాల్చే కట్టడం ; 9. కిటికీ రెక్కలను మూసి ఉంచేగడియ ; 10. స్ఫోటకపుపొక్కు ; 11. పాదు ; 12. పెట్రొమాక్స్ లైట్‌లోని మాంటిల్ (Mantle) నుకట్టే మట్టి ఉపకరణం.

సం. కుణ్డ. కుండ ; ప్రా. కుండీ. కుండియా ; కుమా-కునో. వంటపాత్ర ; ఒ. కుండ. మట్టిపాత్ర ; కుండా. పెద్దమట్టిపాత్ర ; కుండీ. రాతిపాత్ర ; మరా. కుఁడా. తెరచిఉన్న మూతిగల కూజా ; కుఁడీ. చిన్నకూజా.

క. కుండ ; త. కుండమ్.

<నం. కుణ్డ-.

కుండకట్టు 1. బండి కుండకు చుట్టూకట్టిన ఇనపరేకు ; 2. మోటబొక్కెనపైన ఉన్న ఇనప కట్టు. **కుండకడుపు** వి. బానకడుపు, కుండలా గుండ్రంగా ఉండే కడుపు. మార్క. 1.224. **కుండకాల్పు** రూ. కుండగాల్పు. వి. సరిగా కాలినఇటిక. **కుండకొయ్య** వి. పట్టుమగ్గం దోనెను ఎడమవైపున మోసేకొయ్య గూటం. **కుండకోతి** వి. మర మగ్గం దోనెమోసేకొయ్య గూటం. **కుండగడుగు (-కడుగు)** స.క్రి. పూర్తిగా శోధించు, పూర్తిగా వ్యయంచేయు. **కుండగాల్పు (-కాల్పు)** రూ.చూ. కుండకాల్పు. వి. సరిగా కాలినఇటిక. **కుండగీడు** వి. చుట్టూగుడిసె కొప్పునతగిలించే పగిలిన కుండపైభాగం. **కుండగోఁకరి** వి. వంటవాడు. ద్వి. నల. 2.700. **కుండగోలదాల్పు** వి. సన్యాసి. <కుండ + కోల + తాల్పు. **కుండతలకాయ** వి. మగ్గం మీదనేత బట్టచుట్టేకొయ్య ఆధారంగా ఎడం పక్క నేలలో పాతిన కొయ్య గూటం. **కుండదెబ్బ** వి. కడవలతో కుమ్మరించి నట్టు వానకురిసే నీరు. **కుండపట్టీ** వి. 1. కుండకట్టు, బండి కుండకు చుట్టూ కట్టిన ఇనపరేకు ; 2. మోట బొక్కెనపై ఉన్న ఇనప కట్టు. **కుండపులి** వి. గుంట నక్కల్ని భయ పెట్టడానికి కుండతో చేసిన దిష్టిబొమ్మ. **కుండపెంకు** వి. 1. సరిగా కాలినపెంకు ; 2. పగిలినకుండముక్క. **కుండ పొదుగు** వి. కుండంత పొదుగు. పాండు. 5.244. **కుండపోఁగులు** రూ.చూ. కుండప్రోఁగులు. వి.బ.వ. ఒక విధ మయిన చెవిపోగులు. **కుండపోత** వి. కడవపోత, కుంభవృష్టి, కడవలతో కుమ్మరించి నట్టు వానకురవడం. **కుండ ప్రోఁగులు** రూ. కుండపోఁగులు. వి.బ.వ. ఒకరకమైన చెవి పోగులు. నీలా. 3.49. **కుండబంతి** వి. కందుక క్రీడావిశేషం, రెండు ఎత్తురాళ్ళమీద ఒక కఱ్రనుంచి దాన్ని బంతితో కొడుతూ ఆడేఆట. **కుండబిరుసు** వి. ఒకరకం బాణానంచు. **కుండబుట్ట** వి. సున్నం, గులక మొ. వాటికొలతకు వాడే బుట్ట. **కుండమట్టు** వి. 1. గుడిసె నడికప్పున తగిలించే పగిలినకుండ అంచు ; 2. కుండ మూతి గల అంచు. **కుండ మదుం** వి. గూన తూము, కుమ్మరివాడు చేసిన మట్టి గొట్టాలతో అమర్చిన చెరువు, తూము. **కుండమార్చు** స.క్రి. ఒకటిచ్చి మరొకటి పుచ్చుకొను. **కుండమార్పు** వి. మార్పు. వినిమయం, ఒకటిచ్చి మరొకటి పుచ్చుకోవడం. నరస. 5.19. **కుండమార్పు పెళ్ళి** వి. ఒక ఇంటికొడుకు కూతుళ్ళకు వేరొక ఇంటికూతురు కొడుకులతో పెళ్ళిచేయడం, ఎదురు బదులు పెళ్ళి. **కుండరాశి** వి. కుంభరాసి. **కుండవర** వి. మట్టితోచేసిన బావివర. **కుండవీసమలజోదు** వి. కుంభకర్ణుడు. రావణుని తమ్ముడు. అచ్చ.రా. యుద్ధ. 6.225. **కుండవేఱగు** అ.క్రి. వేరుపడు, వేరే కాపరం పెట్టు. <కుండవేఱు + అగు. **కుండానబ** వి. కుంభతుంబి, గోరక్షతుంబి, ఘటా లాబువు. <కుండ + ఆనబ. **కుండానుగు** వి. వృక్షవిశేషం. వి. కుండవంటి గుండ్రని కాయలు కాచే ఆనుగు చెట్టు, గోరక్షతుంబి. <కుండ + ఆనుగు.

కుండకము వి. 1. లోపం, కొరత ; 2. నష్టం, హాని.

క. కుఱు. చిన్నది ; కొరె. లోపం ; కొఱ. కొరు, కొరవు. లోపం ; తు. కురు. చిన్న, తక్కువ ; కుద్య, కుడ్య. పొట్టి, చిన్న ; త. కుఱు. చిన్న, పొట్టి, లోపం ; కుఱు. చిన్న, పొట్టి ; కుఱు. కొరత, నష్టం, అవమానం ; కో. కుర్గ్-(కుర్గి-). చిన్నదగు, తక్కువగు ; తొ. కుర్క (కుర్క). చిన్నదగు.

కుండంగి రూ.చూ. కొండంగి. వి. కొండముచ్చు, కోతి.

కుండఁగి రూ.చూ. కొండంగి. వి. కొండముచ్చు.

కుండానబ చూ. కుండ.

కుండానుగు చూ. కుండ.

కుండి[1] రూ. కుండీ. వి. తులసి కోటలో మొక్కను పాతటానికి ఉంచినజాగా.

సం. కుండీ. గిండి.

కుండి[2] రూ.చూ. కుండె[1]. వి. నలుచదరం నూయి.

కుండికురమ రూ.చూ. కుంటికురమ. వి. కాళ్ళకువచ్చేకురమ.

కుండియ రూ.చూ. కుండె¹. వి. నలుచదరం నూయి.

కుండి రూ.చూ. కుండి¹. వి. 1. నీళ్ళుపోసే పెద్దతొట్టి ; 2. చిన్న మట్టిపాత్ర ; 3. పూలమొక్కలను పెంచేమట్టిపాత్ర ; 4. మధ్యలో నీళ్ళు పోసి గచ్చును గట్టిపరచడానికి మట్టితో కట్టిన తొట్టె ; 5. సున్నం కప్పు కొప్పున చేసినపాదు ; 6. కప్పులో బిగించిన కొక్కెం.

కుండు వి. 1. మొక్కలు వేయడానికి ఉపయోగించే మట్టి పాత్ర. విప్ర. 2.69 ; 2. పొదుం మొ. నూరడానికి ఉపయోగించే పాత్ర ; 3. నీరు నిలవ చేసిఉంచటానికి కట్టిన చిన్న కుండం.

క. కుండికె. నూనె, నేయి మొ. ఉంచుకొనే చిన్న మట్టిపాత్ర ; త. కుంటు. మధ్యరకం గుండ్రని పాత్ర : మ. కుండమ్. కుండ, గొయ్యి, గుండ్రని పళ్ళెం, చిన్న గుంట ; పర్జి. కుండారి. చిన్నమట్టికుండ.

సం. కుణ్డ-. నీళ్ళతొట్టి.

కుండుగట్టు(-కట్టు) అ.క్రి. గుండ్రంగా గుంటకట్టు.

కుండె¹ రూ. కుండి², కుండియ. వి. నలుచదరం నూయి.

కుండె² వి. తంతువు, నూలుపోగు.

కుండెవల వి. చేపలవల.

కుండ్రాయిపొట్టు వి. మత్స్య విశేషం.

కుతకుత వి. ఉడకడం మొ. వాటిలోఅయ్యే ధ్వనికి అనుకరణం.

క. కుతకుత. అనుకరణశబ్దం ; కుతకుత. నీళ్లుమరిగినప్పుడైన శబ్దం ; కొద. కొడ్కె. నీళ్ల మొ. మసలు ; కొది. పొంగే శబ్దంతో ఉడుకు ; తు. కొదిప్పుని, కొదియుని. ఉడుకు ; త. కుతుకుతు. వణుకుతో వచ్చిన జ్వరాన్ని తెలుపుతుంది ; కుతుంపు. (ఇన్-, ప్-). ఉడుకు, మరుగు ; కొతి కొతి. ఉడుకుతున్న అన్నం మొ. పొంగు ; మ. కుతకుత (అనుకరణ) ఉరుములాంటి శబ్దం, వేగాన్ని తెలియజేసేది ; తొ. కుఙొయ్. మరగటానికి వచ్చే నీరు.

కుతకుతలాడు అ.క్రి. 1. కుతకుతమని ధ్వనించు ; 2. కోపించు ; 3. కళవళపడు.

కుతగుఁడు వి. 1. దుష్టుడు. బసవ. 6.233 ; 2. కృతఘ్నుడు ; 3. చేసిన మేలు మరచినవాడు.

క. కుటుక, కుటుగ, కటుక. కుటిగ, కుట్టిగ. కొట్టె వాడు ;

సం. కృతఘ్న-. చేసిన మేలు మరచినవాడు.

<సం. కృతఘ్న-.

కుతాపి విశ. కుంటి, అనుకరణ శబ్దం.

కుతి వి. 1. శోకం, దుఃఖం. ఆం.బా. 1.135 ; 2. కోరిక ; 3. కక్తి ; 4. కుతిలపాటు.

క. కుది. బాధ, మనసులో బాధపడు, దుఃఖించు ; త. కొతి. బాధ ; మ. కొతిక్క. ఉడుకు.

కుతిగాఉండు అ.క్రి. ప్రియమైన వస్తువుకోసం లేక మనిషి కోసం తహతహపడు. **కుతిదీరు-(తీరు)** అ.క్రి. 1. దాహం తీరు ; 2. తృప్తిఅగు.

కుతిక రూ.చూ. కుత్తుక. వి. కంఠం, గొంతు. విష్ణుపు. 3.112.

కుతికంటు రూ. కుత్తికంటు, కుత్తిగంటు, కుత్తుకంటు. వి. మెడకు ఆనుకొని ఉండే కంఠహారం, అడ్డిగ, నాగవానం నాడు పెళ్ళికూతురు మెడలో పెట్టే నగ, కవిరా. 2.182. ఆం.బా. 2.148. <కుతిక + అంటు. **కుతికవాపు** రూ. కుతికాపు, కుతికోపు. వి. గొంతువాపు. **కుతికాపు** రూ.చూ. కుతికవాపు. వి. గొంతువాపు. **కుతికోపు** రూ.చూ. కుతికవాపు. వి. గొంతువాపు.

కుతికలపాటు వి. విచారం, బాధ.

కుతికాపు చూ. కుతిక.

కుతికినపడు¹ చూ. కుతిక. అ.క్రి. గొంతులో అడ్డుపడు.

కుతికిలఁబడు చూ. కుతికిలు.

కుతికిలు రూ.చూ. కుదికిలు. అ.క్రి. కుంగబడు, కూలబడు.

కుతికిలఁబడు రూ. కుదికిలఁబడు. అ.క్రి. కుంగబడు, కూలబడు. పల్నా. 251, మను. 4.27.

కుతికె రూ.చూ. కుత్తుక. వి. గొంతు.

కుతికెనవేసికొను చూ. కుత్తుక. స.క్రి. ఇష్టం లేకపోయినా సహించు.

కుతికేట వి. కాడిని, పోటుకర్రను కలిపి కట్టేతాడు.

కుతికోపు చూ. కుతిక.

కుతినీ రూ. కుత్తిని, ఖుతినీ. వి. ఒకవిధమైన పట్టుబట్ట. రసిక. 3.141.

హిం. ఉ. ఖుత్నీ. పట్టుబట్ట.

<ఉ. ఖుత్నీ.

కుతిల రూ. కుతిలము, కుదిల. వి. బాధ, దుఃఖం. హరిశ్చ. 4.191.

క. కుది. ఉడుకు, మరుగు, కాగు, మనసు బాగుండక బాధపడు, బాధ ; కుదిగె. ఉడకడం మొ. బాధ, పొంగులుగా లేపటం ; త. కొతి. బాధ దుఃఖం ; మ. కుతిక్క. ఉడుకు.

కుతిలకుడుచు రూ. కుతిలగుడుచు. అ.క్రి. బాధపడు, దుఃఖపడు. పద్మ. 3.21. **కుతిలగుడుచు(-కుడుచు)** రూ.చూ. కుతిలకుడుచు. అ.క్రి. బాధపడు. **కుతిలగొను(-కొను)** అ.క్రి. బాధపడు, దుఃఖపడు. భాగ. 9.523. **కుతిలపడు** రూ.చూ. కుదిలపడు. అ.క్రి. బాధపడు, దుఃఖపడు. భార. అను. 2.340. **కుతిలపఱుచు** రూ. కుదిలపఱచు, కుదిలపఱుచు. స.క్రి. బాధపడేట్టుచేయు, బాధించు. హరి. ఉ. 9.77. **కుతిలపాటు** వి. బాధ. యయా. 1.23. **కుతిలపెట్టు** రూ. కుతిలవెట్టు. స.క్రి. పీడించు, బాధపెట్టు. భార. శాంతి. 2.89. **కుతిలవెట్టు (-పెట్టు)** రూ.చూ. కుతిలపెట్టు. స.క్రి. పీడించు, బాధపెట్టు యయా. 3.93.

కుతిలము రూ.చూ. కుతిల. వి. బాధ, దుఃఖం. ప్రబోధ. 5.5.

కుతుక రూ.చూ. కుత్తుక. వి. కంఠం. రాజ. వి. 3.190.

కుతుబు వి. ప్రకటన, పొగడ్త.

హిం. ఉ. కుతుబ్. పుస్తకాలు.

<ఉ. కుతుబ్.

కుతుంబిరి రూ.చూ. కొత్తిమెర. వి. కొత్తిమెర.

కుతెకపొట్ట వి. చిరిపొట్ట, ఏర్పడుతున్న ఎన్ను.

కుతేర క్రి.విశ. ద్రు. కుత్తుకబంటిగ.

కుత్త¹ వి. డాబికోలలను లేపడానికి దిండువస్త్రాన్ని కొన్నిచోట్ల దిండుగాడిని గుంజే ఇనపరేకు.

హిం. కత్తా. కత్తి.

<హిం. కత్తా.

కుత్త² వి. పృష్ఠ భాగానికి వాడే పదం.

కుత్తతాడు వి. డాబీచక్రాన్ని గుంజెరేకుకు వేలాడ తీసినదారం.

కుత్తలి రూ.చూ. కుత్తెలి. వి. కొయ్యముక్కకు ఇనపచువ్వ అమర్చిన కలుపుతీత పనిముట్టు.

కుత్తిక రూ.చూ. కుత్తుక. వి. కంఠం. చంద్రాంగ. 2.88.

కుత్తికంటు రూ.చూ. కుతికంటు. వి. నాగవల్లినాడు పెళ్ళికూతురి మెడకు కట్టే ఆభరణ విశేషం.

కుత్తికాలు వి. మరమగ్గం చట్రం నిలబెట్టడానికి ఆధారంగా నేల బయలులో పాతిన కొయ్యరాట.

కుత్తిగంటు రూ.చూ. కుతికంటు. వి. కంఠానికి బిగిసికట్టిన పట్టెడ నగ, పట్టెడ.

కుత్తివి రూ.చూ. కుతినీ. వి. ఒకరకం పట్టుబట్ట. సానంద. 1.18.

కుత్తు1 రూ.చూ. కుత్తుక. వి. గొంతు, గొంతుక.

కుత్తు² స.క్రి. ఒకదానిపై ఒకటి క్రమంలో నిలుపు. అ. క్రి. కప్పవేయు.

కుత్తుక రూ. కుతిక, కుతికె, కుతుక, కుత్తిక, కుత్తు1, కుత్తుకము. వి. కంఠం. భార. ఆది. 6.196, భార. భీష్మ. 2.364.

క. కుత్తిగె. గొంతు ; త. కురల్. గొంతు, శ్వాసనాళం, (కుఋన్) కురల్వళై. గొంతుముడి, గొంతు ; కుటల్. నాళం, ఒకరకమైన గొంతు ; గదబ. క్రొడొంగ్. కంఠం ; బ్రా. గుట్. కంఠం.

కుత్తుకంటు రూ.చూ. కుతికంటు. వి. నాగవల్లినాడు పెళ్ళికుమార్తెకు మెడనుకట్టేఆభరణ విశేషం. రాజవి. 1.62. **కుత్తుకఁగందువాఁడు (-కందువాఁడు)** వి. నీలకంఠుడు. శివుడు. **కుత్తుకబంటి** వి. కంఠదఘ్నం, గొంతువరకుమున గటం.

కుత్తుకము రూ.చూ. కుత్తుక. వి. కంఠం. శ్రీరం. మా. 10-20.

కుత్తెకపడు(-వడు) అ.క్రి. పారిపోవు.

కుత్తెము వి. ఇరుకు, బిగుతు, తొక్కిడి.

కుత్తెలి రూ. కుత్తలి. వి. కొయ్యముక్కకు ఇనపచువ్వ అమర్చిన కలుపు తీయడానికి ఉపయోగించే పనిముట్టు.

కుదప రూ. కుదెప, గుతప. వి. 1. రొంపిదుక్కి ; 2. కంటిలో ఒకకొలికిలో ఏర్పడిన దుర్మాంసం ; 3. బడితె, పెనరకంది, అనుము మొ॥ వాటి కుప్పలుకొట్టి గింజలు రాల్చటానికి ఉపయోగించే దుడ్డుకర్ర ; 4. దండెను మోసే పంగల కొయ్య, లేక రాయి.

కుదపగట్టు (-కట్టు) అ.క్రి. కండ్లలో కాయకాచు. **కుదప చేయు** స.క్రి. దమ్ముచేయు, రొంపిదుక్కిచేయు.

కుదరవేయు అ.క్రి. పొలంలో పశువులను మందగాతోలి విశ్రాంతినిచ్చు ; స.క్రి. సమ్మతింపచేయు.

కుదలు రూ.చూ. కుదులు. అ.క్రి. కదలు, చలించు.

కుదవ1 రూ.చూ. కుదుప1. వి. తాకట్టు.

కుదవ² రూ.చూ. కుదుప². వి. పశువుల మేతగడ్డికోసం ప్రత్యేకించిన పొలం.

కుదికిలఁబడు చూ. కుదికిలు.

కుదికిలు రూ. కుతికిలు. అ.క్రి. పిర్రలునేలను ఆనేటట్లు కూలబడు. ఉ.హరి. 3.64.

కుదికిలఁబడు రూ.చూ. కుతికిలఁబడు. అ.క్రి. చదికిలపడు, పిర్రలునేలమీదఆనేట్లు కూర్చొను. పండి.చ. 2.93.

కుదిచ్చు రూ.చూ. కుదియించు. స.క్రి. 1. తగ్గించు, కుదించు ; 2. పరిగాపట్టేట్టు ఇటు, అటూకదిలించు.

కుదించు రూ.చూ. కుదియించు. స.క్రి. 1. అణచు. జైమినీ. భా. 8.73 ; 2. బిగించు, బిగబట్టు. ప్రభా. 2.37 ; 3. తగ్గించు ; 4. ముడుచు ; 5. దుఃఖపెట్టు.

కుదియఁగట్టు చూ. కుదియు.

కుదియఁబట్టు చూ. కుదియు.

కుదియఁబడు చూ. కుదియు.

కుదియఁబెట్టు చూ. కుదియు.

కుదియించు చూ. కుదియు.

కుదియు అ.క్రి. 1. ఆగిపోవు, ఉపశమిల్లు. భార.విరా. 2.47 ; 2. వ్యర్థమగు, పనికిమాలినదగు. భార.అను. 1.258 ; 3. కుంగు, దిగబడు. భార. అశ్వ. 3.72 , 4. తగ్గు. రం.రా. కిష్కిం. 219 పు. 29 పం. ; 5. చెడు, పాడగు. హర. 6.45. ; 6. వెనుదీయు. జంకు. ద్వి.హరిశ్చ. ఉ. 1128 ; 7. నశించు, పోవు. ద్వి. హరిశ్చ. ఉ. 2080 ; 8. సంకుచితమగు. రం.రా.బాల. 33. పు. 28 పం. ; 9. కుందు, దుఃఖించు. కకుత్స్థ. 3 116.

క. కొరె. కోయు ; కుని. వంగు (బరువుతో వంగు) మునుగు, ఇచ్చివేయు, దొర్లు ; కుడి. బిగుతగు ; తు. కుదుపుని. పెరుకు, కోయు ; కుసియుని. కుసుపుని. ముడుచుకొనిపోవు, ముకుళించుకొని పోవు ; కుప్కుని, కుసురుని. ముడుచుకొనిపోవు, బయపడు ; త. కుతై (-ట్ట్-ప్ప్-) వింటినారిని గంటుకు అమర్చు. కుఱై ; (-ఱ్-వ్-) చెదరు, పొడగు (క్) కుఱు. పెరుకు ; కుఱై. కోయు ; మ. కుటుమ్. బిగుతు ; కుటెక్క. గంటు పెట్టు ; పర్జి. కుడ్-, కుట్ల్. కోయు.

కుదియఁగట్టు(-వట్టు) స.క్రి. బిగియబట్టు. భాగ. 10 ఉ. 1226. **కుదియఁగట్టు(-వట్టు)** స.క్రి. బిగియబట్టు. ఆము. 4.35. **కుదియఁబడు** అ.క్రి. దిగబడు, కూలబడు. దగా. 2.139. **కుదియఁబెట్టు** అ.క్రి. కుంగచేయు, కూల్చు. అచ్చ.రా. యు. 4.74. **కుదియించు** రూ. కుదిచ్చు, కుదించు. స.క్రి. 1. అదుము, నొక్కు. భార. విరా. 2.310 ; 2. అడ్డగించు, ఆపు, భార. ఉద్యో. 4.314 ; 3. అణచు. భార. భీష్మ. 3.130 ; 4. తగ్గించు. భార. ద్రోణ. 5-314 ; 5. నియమించు, లొంగచేయు, వశపరచు. భార. అను. 4.208 ; 6. మరలించు, తిప్పు. మార్క. 7.204 ; 7. బిగించు, బిగబట్టు. యయా. 1.10 ; 8. దుఃఖపెట్టు. ద్వి.హరిశ్చ. ఉ. 1029 పం. క. కుదురు. స్థిరపడు, పొందు, నిశ్చలంగాఉండు.

కుదిర వి. గుర్రం. కవిస. 1. ఆ.

క. కుదిరె, కుదురె, కుదరె. గుర్రం , కొడ. కుదిరె; తు. కుదురె, కుదె ; త. కుతిరై. ; మ. కుతిర; కోట. కుదె; కొండ. గుఱ్ఱమ్. ; కువి. గూరుమి. మగ

గుఱ్ఱం ; గులొమి. ఆరగుఱ్ఱం ; పర్జి. గుఱొల్. ; గుఱ్ఱం ; కొలా. గుఱమ్. ; నా. ఘుఱమ్. పో.చూ. సం. కుదర-. గుఱ్ఱం.

< క. కుదిరె.

మూ.ద్రా. *కుతిర్.

కుదిరిక చూ. కుదురు.

కుదిరిచ్చు చూ. కుదురు.

కుదిరించు చూ. కుదురు.

కుదిర్తి రూ. కుద్దురత్. వి. అధికారం.

హిం. ఉ. కుద్రత్. శక్తి, ప్రభుత్వం.

< ఉ. కుద్రత్.

కుదిల రూ.చూ. కుతిల. వి. బాధ.

కుదిలపడు రూ. కుతిలపడు. అ.క్రి. దుఃఖించు, బాధపడు. **కుదిలపఱచు** రూ.చూ. కుతిలపఱుచు. స.క్రి. బాధపెట్టు. పరమ. వి. 5.48. **కుదిలపఱుచు** రూ.చూ. కుతిలపఱుచు. స.క్రి. బాధపెట్టు. రసిక. 6.34.

కుదిలిక చూ. కుదులు.

కుదిలించు చూ. కుదులు.

కుదివడు (-పడు) అ.క్రి. 1. కదలు ; 2. వణకు ; 3. అదరు.

కుదీలు రూ. కుదెలు, కుదేలు. వి. కాకితాలఆట (పేకాట) లో అయిదు పట్లుపడతానని చేసే ప్రతిజ్ఞ.

పో. కొదెల్యు, కొదేలి. పేకాటలోని పరిభాషాపదం. ఓంబ్రి అనే ఆటలో ఆటగానికి ప్రతికూలంగా గెలుపు కలగడం.

< పో. కొడీలి.

కుదుకవగోలు వి. మోసం. ద్వి. హరిశ్చ. ఉ. 1327.

కుదుకవగోలుగైకొను (-కైకొను) అ.క్రి. మోసంచేయు. ద్వి.హరిశ్చ. ఉ. 1286.

కుదుచు స.క్రి. 1. అణచు, పోగొట్టు. భాస్క.రా. ఆరణ్య. 1.76 ; 2. బంధించు. దశకు. 3.112 ; 3. బిగపట్టు, నొక్కు.

క. కుదె. నంటెల ; గుత్త. దగ్గర, బిగుతు ; పో.చూ. త. కుతై. ఉంగరంలా చుట్టుకొని ఉండే దారం మడత, జారుముడి, చేతికడియపు కొక్కెం ; మ. కుతమ్. బిగుతు, సాగేగుణంకలది.

కుదుచుకొను అ.క్రి. విలవిల కొట్టుకొను, తన్నుకొను. పద్మ. 9.193.

కుదుటపడు చూ. కుదురు.

కుదుటఁబడు చూ. కుదురు.

కుదుప[1] వి. వంచన, మోసం. నిర్వ.రా. 7.84.

కుదుప[2] వి. పెరుగుముద్ద. బహులా. 3.57 ; 2. దుర్మాంసపిండం.

కుదుపు స.క్రి. కదలించు. వి. 1. కదలిక, చలనం ; 2. ఆయాసం. విణ. కుంటిఅయిన.

క. గుది. దుముకు ; కుదకు. కందం (గుఱ్ఱపు దాటు) ; త. కుత (-ప్ప, ట్ట-). దుముకు, గెంతు ; కుప్పి. గంతులువేయు ; మ. కుతి. గెంతు, దొడుతీయు ; కుతిక్క. గెంతు.

కుదుమట్టము వి. తగినది, సరిపోయినది.

కుదుము వి. పాప. కందు. కు. సం. 10.165.

త. కుంచు. పక్షిపిల్లలు, కులువి. చిన్నపాప.

కుదురరుగు చూ. కుదురు.

కుదురు వి. ఔ. అనా. 1. పాదు, ఆలవాలం. కు.సం. 7.19 ; 2. ఆస్పదం, స్థానం, ఆశ్రయం. భార. విరా. 2.122 ; 3. నెలవు, ఉనికిపట్టు. బసవ. 1.103. పం ; 4. మొదలు; మూలం. హరి. ఉ. 9.220 ; 5. కుదిరిక, పొందిక, ఉ. రా. 4.190 ; 6. వరస. విజయ. 2.78 ; 7. అగసాలె వాని కుంపటి. నీలా. 3.3 ; 8. నిలకడ, స్థైర్యం, స్వస్థత ; 9. వంశం ; 10. చుట్టకుదురు ; 11. పొయ్యికి పక్కన ఎత్తుతక్కువగా కట్టిన చిన్నమెట్టు ; 12, వడ్లుదంచటానికి రోలుమీదఉంచే వెదురుబుట్ట ; 13. కావడిలో వస్తువల్ని ఉంచే వలయం ; 14. ఉన్నిదారం వడికేటప్పుడు ఆధారంగా పెట్టినమట్టు 15. సర్దుబాటు. విణ. 1. స్థిరమైన, కదలని. కళా. 5.154 ; 2. సరైన ; 3. నిశ్చయమైన. అ.క్రి. 1. కుదురుపడు, నెలకొను. గంధ. 212 ; 2. చక్కపడు, మాను, బాగుపడు. వేమన 1.60 ; 3. సరిపడు. పొసగు ; 4. స్థిరపడు ; 5. లభ్యమగు ; దొరుకు ; 6. బాగుపడు, చక్కబడు.

క. కుదురు. స్థిరపడు, లోతునేల ; కుదరు. నది రెండుపాయలకి సముద్రానికి మధ్య ఉండేభూమి ; తు. కుదురు. చెట్లగుంపు, నది రెండుపాయలకి సముద్రానికి మధ్య ఉండే భూమి ; కుదురుని. జబ్బునుండి బాగుపడు ; కుది. స్థిరమైన, కుదురైన ; త. కుతిర్ (-ంట్- ; -వ్-). స్థిరపడు, కుదురు ; మ. కుతిర్. పరిపొలాల్లో ఉండే చిన్న మట్టి దిబ్బలు. కోట. కుద్-ఐద్- (ఐట్-). స్థిరంగా ఉంచు.

< మూ. ద్రా. *కుత్-.

కుదిరిక వి. 1. అమరిక, పొందిక ; 2. నిలకడ ; 3. నెమ్మది, స్వస్థత. **కుదిరిచ్చు** స. క్రి. 1. కుదుర్చు, ఏర్పాటుచేయు ; 2. పొందుచేయు, సరిచేయు. **కుదిరించు** స. క్రి. నిలుపు, స్థిరపడు, నెలకొను, బాగుపడు. **కుదుటపడు** రూ. చూ. కుదుటఁబడు. అ. క్రి. స్వస్థతనొందు. **కుదుటఁబడు** రూ. కుదుటపడు. అ. క్రి. పూర్వస్థితికి వచ్చు, శాంతించు. <కుదురు + అ(౯) + పడు. **కుదురరుగు** వి. పొయ్యికి పక్కన ఎత్తుతక్కువగాకట్టిన చిన్నఅరుగు. **కుదురుకొను** రూ. కుదుర్కొను. అ. క్రి. 1. నెలకొను, ఉండు. ప్రవర్తిల్లు. భాగ. 8.245 ; 2. స్థిరపడు, పాదుకొను, స్వస్థమగు. విక్ర. 2.70 , 3. నిలుచు, నిలకడకలిగిఉండు. వాల్మీ. 2.121 ; 4. కలుగు. శుక. 3.439 : 5. చక్కబడు. **కుదురుకొలుపు** రూ. కుదురుకొల్పు. స. క్రి. నిలుపు. నెలకొల్పు. జైమినీ భా. 1.61. **కుదురుకొల్పు** రూ. చూ. కుదురుకొలుపు. స. క్రి. నిలుపు, నెలకొల్పు. పి. శకు. 2.113. **కుదురుచు** రూ. కుదుర్చు. స.క్రి. 1. కుదరచేయు ; 2. ఉపశమిల్లచేయు, మాన్పు. **కుదురుచేయు** రూ. చూ. కుదురుసేయు. స. క్రి. 1. చక్కచేయు, బాగుపరచు ; 2,

పాడుచేయు ; 3. ఆలవాలంచేయు ; 4. కలుగు, చక్కబడు. కుదురునిండు అ. క్రి. వ్యాపించ వలసిన చోటంతా వ్యాపించు. కుదురుపట్టు వి. పంటికుదుళ్ళు. కవిక. 5.110. కుదురుపడు రూ. కుదుర్పడు. అ. క్రి. 1. కట్టుపడు. పారి. 5.80 ; 2. స్థిరపడు. దశా. 1.222 ; 3. నెలకొను. ఆం.భా. 3.99. కుదురుపర్చు రూ. చూ. కుదురుపఱుచు. స.క్రి. 1. నెలకొల్పు ; 2. ధరించు ; 3. కల్గించు. కుదురుపఱచు రూ. చూ. కుదురుపఱుచు. స.క్రి. ధరించు, తాల్చు, పెట్టు, అమర్చు. శృం. నై. 8.112. కుదురుపఱుచు రూ. కుదురుపర్చు, కుదురుపఱచు, కుదుర్పఱచు, కుదుర్పఱుచు. స.క్రి. 1. నెలకొల్పు, నిలుపు. పారి. పీఠి. 18 ; 2. పెట్టుకొను. ఉ.రా. 3.347, 3. కలిగించు, ఘటించు. కవిరా. 5.218 ; 4. ధరించు, తాల్చు, అమర్చు. నీలా. 1.13. కుదురుపాటు రూ. కుదుర్పాటు. వి. స్థైర్యం, నిలకడ. చంద్రాంగ. 6.148. కుదురుపెట్టు రూ. కుదురువెట్టు. అ. క్రి. గింజలు చిందకుండా రోటిపై కుందెన పెట్టు. కుదురులెత్తు స. క్రి. మొలకెత్తు, బయలుదేరు. శివలీలా. 1.45. <కుదురులు + ఎత్తు. కుదురువెట్టు (-పెట్టు) రూ. చూ. కుదురుపెట్టు. అ. క్రి. గింజలు చిందకుండా రోటిపై కుందెనపెట్టు. కుదురుసేయు (-చేయు) రూ. కుదురుచేయు. స. క్రి. 1. చక్కచేయు, బాగుపరచు. రామలిం.శ. 73 ; 2. పాడుచేయు ; 3. ఆలవాలంచేయు. కుదుర్కొను రూ. చూ. కుదురుకొను. అ. క్రి. ఉండు. కుదురుకొను. వేంక. పంచ. 1.52. కుదుర్చు రూ. చూ. కుదురుచు. స. క్రి. కుదరచేయు ; 2. ఉపశమిల్లచేయు, మానుపు. కుదుర్పడు రూ. చూ. కుదురుపడు. అ. క్రి. తేరు, స్వస్థమగు. కకుత్స్థ. 4.161. కుదుర్పఱచు రూ.చూ. కుదురుపఱుచు. స.క్రి. 1. పెట్టుకొను. జైమినీభా. 3.38 ; 2. నెలకొల్పు ; 3. కల్గించు. కుదుర్పఱుచు రూ. చూ. కుదురుపఱుచు. స. క్రి. 1. ధరించు, తాల్చు, పెట్టు, అమర్చు ; 2. నెలకొల్పు, నిలుపు ; 3. పెట్టుకొను ; 4. కలిగించు, ఘటించు ; 5. పెట్టుకొను. కుదుర్పాటు రూ.చూ. కుదురుపాటు. వి. స్థైర్యం, నిలకడ.

కుదురుజువ్వి వి. చిన్నచిన్న సామానులు తయారుచేయటానికి ఉపయోగపడే కలపనిచ్చే ఒకచెట్టు (Putrantiva Roxburghii).

కుదుర్కొను చూ. కుదురు.

కుదుర్చు చూ. కుదురు.

కుదుర్పడు చూ. కుదురు.

కుదుర్పఱచు చూ. కుదురు.

కుదుర్పఱుచు చూ. కుదురు.

కుదుర్పాటు చూ. కుదురు.

కుదులు రూ. కుదలు. అ.క్రి. 1. (నిద్రనుండి మేలుకొన్నపుడు) కదలు. ద్వి. నల. 4.22 ; 2. అదురు, చలించు ; 3. పాటుతప్పు.

క. కుదుకు. ఒకరకమైన గుర్రంపరుగు, పరుగెత్తడం ; తు. కుసురుని. వణకు ; త. కుతి (-ట్-; ప్పు-). దుముకు ; కూళై (-ట్ట్-ప్పు-). కదలు (చామరం కదలునట్లు) ; కుతఱు. వదులగు (విరియబోనుకునే జుత్తులాగ). పో.చూ.త. కళై. తెండాలాగ కదలు ; కుతి. గెంతు (నీటిలా కదలు); మ. కుతిక్క. దుముకు ; కుతఱు కదలు.

కుదిలిక వి. కుదలటం, కలవరం, ఆదరటం. కుదిలించు స.క్రి. కదలు, ఎదుర్చు. కాశీ. 6.227. కుదులుకొను అ.క్రి. 1. విలవిల కొట్టుకొను. భాగ. 10. పూ. 4.35 ; 2. కంపించు, వణకు. కుదుల్చు స.క్రి. కుదలజేయు, జాడించు. మల్హ. 3.99.

కుదుల్చు చూ. కుదులు.

కుదువ[1] రూ. కుదవ[1]. వి. 1. తాకట్టు. శుక. 2.360 ; 2. న్యాసం, దాచుకొన్న ధనం, ఆం. భా. 2.267.

త. కుతువై. తాకట్టు ; కొతువై-.

కుదువపట్టు స.క్రి. తాకట్టుపట్టు. కుదువపెట్టు స.క్రి. తాకట్టుంచు. రామలిం.శ. 49. కుదువవిడిపించు స.క్రి. తాకట్టు విడిపించు. కుదువవేయు స.క్రి. చదుమలగొట్టు, మలగొట్టు.

కుదువ[2] రూ. కుదవ[2]. వి. పొలంలో పడ్డ వాననీళ్ళు పొర్లిపోవడానికి పొలంగట్టు చివర పల్లంగా ఉన్నవైపు కట్టిన రాతికట్టడం.

కుదెవ రూ.చూ. కుదప. వి. 1. రొంపదుక్కి ; 2. కంటికొలకులో ఏర్పడిన దుర్మాంసం ; 3. బడితె ; 4. పెసర, కంది, అనుము మొ. వాటి కుప్పలు కొట్టి గింజలు రాల్చడానికి ఉపయోగించే దుడ్డుకర్ర.

కుదెలు రూ.చూ. కుదీలు. వి. చీట్ల పేకాటలో ఐదుపట్లు పట్టానని చేసే ప్రతిజ్ఞ.

కుదేలు రూ.చూ. కుదీలు. వి. కాకితాల ఆట (పేకాట)లో అయిదుపట్లు పడతానని చేసే ప్రతిజ్ఞ.

కుద్దు వి. చిన్నరోకలి, పన్నులేని రోకలి బండ.

కుద్దుముగ్గు రూ.చూ. గుద్దుముగ్గు. వి. మొట్టికాయలు ముగ్గు.

కుద్దురత్ రూ.చూ. కుదిర్తి. వి. అధికారం.

కుద్దెర వి. ఒకరకం చేప.

క. కంద. కొన్దె, మ. పల్లంకొలి ; పర్జి. కుత్త. ఒకరకం చేప.

కునష్టి రూ.చూ. కునిస్టి. వి. 1. కుంటివాడు, పంగువు ; 2 ఎల్లప్పుడూ జబ్బుతో బాధపడేవాడు.

కునష్ఠి రూ.చూ. కునిస్టి. వి. 1. పంగువు ; 2. నిత్యం జబ్బుతో బాధపడేవాడు.

కుని వి. 1. వీధి మలుపు తిరుగుడు, మూల ; 2. చేనిలో నలుచదరపు గట్లకు (గనిమలకు) మీరిఉన్న భాగం ; 3. ఇంటిస్థలంలో చతురస్రంగా ఒకమూల ఎక్కువఉండటం ; 4. దున్నేటప్పుడు చేలో మూలగా వచ్చిన భాగం, చేలో కోనుగా ఉన్న భాగం.

క.కోణ్, కోణ, కోణె, కోన. మూల, కోణం ; తు. కోణ, కోణె. మూల, కోణం ; త. కోణ్. కోణాకారం ; కోణం. వంకరస్వభావం ; కోణయ్. వంపు, కోణం ; కోణల్. వంపు ; కోణై. వంకర ; మ. కోణ్. వంపు, వంకర, కోణం ; కోట. గోణ్. గదిమూల.

పో.చూ. సం. కోణ-మూల, దిక్కులు చూపేయంత్రం మూల.

కునిచాలు వి. వంకరగా వచ్చిన చాలు, మొల్లిచాలు, కునిలో దున్నినచాలు. **కునిచుట్టు** వి. కునిలో దున్నటానికి అరకతిరిగే చుట్టు. **కునిపట్టె** వి. కునిలో దున్నినచాలు, వంకరగా వచ్చినచాలు, మొల్లిచాలు. **కునిమలుపు** వి. కునిచుట్టు, కునిలో దున్నటానికి అరక తిరిగే చుట్టు.

కునికి వి. ఇంటికప్పుకు పనికివచ్చే ఒకరకం గడ్డి.

కునికిపడు చూ. కునుకు.

కునికిపాటు చూ. కునుకు.

కునికిల రూ.చూ. కునికిలి. వి. తల, శిరం.

కునికిలవేయు స.క్రి. కుంగవేయు.

కునికిలి రూ. కునికిల. వి. తల. భార. కర్ణ. 1.175.

కునిష్టి రూ. కునష్టి, కునష్ఠి, కునిష్ఠి, కునుస్టు. వి. కుంటివాడు. ఆం. భా. 2.122.

క. కునిష్ఠ. వంకర, కుటిలస్వభావం ; కునస్టె ; త. కుని. వంకర, (చివక),కొనస్టై. కుటిలస్వభావం ఉన్న వ్యక్తి ; మ. కునిష్టమ్ అయిష్టం.

కునిష్ఠి రూ.చూ. కునిసి. వి. కుంటివాడు.

కునుకు రూ. కున్కు. వి. అల్పనిద్ర. రామలిం.శ. 7 ; అ.క్రి. 1. నిద్రచేతూగు, తూలు ; 2. తగ్గు.

క. కునుంగు. తూగు, వంగు ; కుంగు, కుగ్గు. వంగు, కిందకివంగు , కునుచు, కుగ్గు. వంగు, మునుగు ; కుళుగు. ముడుచుకొను, మునుగు ; కుణిని, కూన్. వంగు ; కునుగు. తనంతట తాను ముడుచుకొను, వంగు ; కుని. వంగు, మునుగు ; త. కుఱు (-ట్ట్-;-ప్ప్-). తగ్గు (స్త్రీ) ; కుఱుకు (ఇన్-;-ఇవ్-). తగ్గు ; కున్గు (-ఇన్-వ్-). వంగు, కృశించు ; కున్కు (-ఇన్-;-వ్-). తగ్గు. కుని. (-ఇట్- ; వ్-). వంగు ; కూను (-ఇన్-;,వ్-). కిందకివంగు ; కూన్. వంగు ; మ. కుఱుక. తగ్గు ; కునియుక. వంగు ; కూనుక. వంగు ; గోం. కూర్కానా. నిద్రలోఊగు, తాగినవాడిలా ఊగు. కథ వింటున్నవారిలా ఊగు , కువి. కూర్నకలి. నిద్రలోఊగు ; పర్జి. కూర్క్. నిద్రలోఊగు, కూరుకుడ్, కూర్కుకుడ్. నిద్దర మత్తు ; ఒల్ల. కుర్కల్. నిద్ర ; మాల్తో కూగె. కునుకు.

మూ.ద.ద్రా. *కూన్-వ్-.

కునికిపడు అ.క్రి. నిద్రచేతూగిపడు. క. కుని. ముందుకు వంగు ; త. కుని. (-ఇంట్- ; వ్-). ముందుకు వంగు. నైఋత ; మ. కునియుక, ముందుకువంగు. **కునికిపాటు** రూ.చూ. కునుకుపాటు. వి. నిద్రతో తూగిపడటం. **కునుకువట్టు** రూ.చూ. కునుకుపట్టు. అ.క్రి. 1. పని మందగించు ; 2. నిద్రవచ్చు. **కునుకుపాటు** రూ. కునికిపాటు. వి. నిద్రవల్ల ఊగడం. **కునుకువట్టు** (-పట్టు) రూ. కునుకుపట్టు. అ.క్రి. నిద్రపోవు. రామలిం.శ. 3.

కునుగు వి. జొన్నకళ్ళంలో ధాన్యంతో కలిసిఉన్న సన్నటి పొట్టునుసి.

కునుము అ.క్రి. నిద్రించు.

కునుసు వి. పట్టికాగ్రం, మంచంపట్టెయొక్కకుసి. మల్ల. 2.101.

కునుస్టు రూ.చూ. కునిష్టి. వి. పంగువు, కుంటివాడు.

కుమ్కు రూ.చూ. కునుకు. వి. అల్పనిద్ర. చెన్నబసవ. 3.428.

కుంత రూ.చూ. గుంత. వి. తక్కువ లోతుగల విశాలమైన గొయ్యి.

కుంతుకొను అ.క్రి. పూడిపోవు, నిండిపోవు.

కుంతురు రూ.చూ. కూఁతురు. వి. కూతురు.

కుంద[1] వి. 1. స్తంభం ; 2. స్తంభాలమీద మోపుగా ఉండే గుంటగల దిమ్మ ; 3. అట్టహాసం, కూటపుష్పం ; 4. గుట్ట, తిప్ప, తిన్నె.

క. కుంద. ఇటుకలతో కట్టిన స్తంభం ; తు. కుంద. రాతితోగాని ఇటుకలతోగాని కట్టినస్తంభం; త. కంతు. స్తంభం; పర్జి. కుడి, కుడ్డి. నదిఒడ్డున కట్టినగోడ ; మాల్తో. కుండ్, దుక్క, అడ్డంవేసిన మొద్దు.

కుంద[2] రూ. కుందా. వి. తుపాకి అడుగు.

కుందం వి. రెండురాళ్ళు నిలువున, రెండు అడ్డాన ఇటుకలను పేర్చడం.

కుందకము వి. 1. అభ్యంతరం ; 2. లోపం ; 3. ఖాళీగా ఉండే భూమి ; 4. సేద్యం చేయకుండా విడిచిపెట్టిన భూమి.

కుందటిల వి. పక్షివిశేషం. హంస. 3.13.

కుందనం వి. గుండ్రటి పెంకులకుప్ప.

కుందనము వి. అపరంజి, పరిశుద్ధమైన బంగారం. శృం.నై. 6.106.

క. కుందన. మంచి బంగారం ; కుందణ. తు. కుందణ బంగారు. మంచి బంగారం ; కుందణ. కత్తిరేని బంగారం ; త. కుంతనమ్. (< తె) బంగారం, మంచి బంగారం, నగలో రాళ్ళు తాపటానికి ఉంచిన కాళీస్థలం.

కుందపోటు వి. వసారా గుంజలు, పందిరి కాలిగుంజలు, ఒకే వరసలో లేకపోవడమనే తప్పు, వరసలో ఉండటమే నివారణ.

కుందరగడ్డి వి. పశువుల మేతకు ఉపయోగపడే ఒకరకం గడ్డి. (Ischaemum Pilosum).

కుందరుబిళ్ల వి.బ.వ. రెల్లుపొలాలు.

కుందా రూ.చూ. కుంద[2]. వి. తుపాకి అడుగు.

కుందావన వి. మనస్సులో తపన.

కుందాము వి. పెంకును కాల్చే బట్టీ.

కుందాయి వి. కుందావలె అర్థబలుపుగల ఆవడి.

కుందార్చు చూ. కుందు.

కుంది రూ. కుందిన, కుందియన[1], కుందెన[1]. వి. 1. కుందెన, ధాన్యందంచు కొనే రోలు. ఆం. భా. 2.239 ; 2. దంచే టప్పుడు ధాన్యం చెదిరిపోకుండా గుంటచుట్టూ అమర్చే రాతి కుదురు , 3. ఒకవిధమైన దీపం పాత్ర ; 4. దబ్బా రాట్నం, చక్రం ఆకులు బిగింపుకు అమర్చిన కొయ్య ; 5. పట్టుదారం చుట్టేటప్పుడు పంటికొస మోపటానికి పెట్టే ముట్టు ; 6. ఇటుకబట్టీలోని నిలువుపొయ్యి పై భాగం ; 7. కుండకింది కుదురు ; 8. చిన్న మట్టిపాత్ర.

క. కుందణిగె, కుందణి, కుందలిగె. దంచినపుడు చెదిరిపోకుండా రోలు చుట్టుఉంచిన కర్ర చక్రం ; చూ.

కుదురు, కుద్రి. రోలు నుండి గింజలు చెదరిపోకుండా అమర్చిన చట్రం; త. కుంతాణి. ధాన్యం చెదరిపోకుండా రోటిచుట్టు అమర్చిన చక్రం ; (ఇంతుపాక) ; మ. కుంతాని. ధాన్యం దంచుకునే రోలు ; కూంతాణి.

కుందిక చూ. కుందు.

కుందికట్టు వి. బాల్యక్రీడా విశేషం. యయా. 3.35.

కుందికాళ్లు వి.బ.వ. బాల్యక్రీడా విశేషం. విష్ణు పు. 7.202.
త. కుంత్-ఉప్ప్. ఒక కాలితో గెంతి ఆడుకునే మగ పిల్లల ఆట; కుంతు. (-ఇన్-; -మ్-) ఒంటికాలితో గెంతు ; కుంతాజ్‌కుచ్చి. ఒక ఆటగాడు తక్కిన ఆటగాళ్ళను పట్టుకోవడానికి నిర్ణీతకాలంలో గెంతి ఆడే ఆట ; మ. కుంతుక. కాలివేళ్ళమీద నడచు.

కుందికుట్టాడు అ.క్రి. ఎన్నిగంతులు వైచినా ఒకచోటనే ఉండు.

కుందికొమ చూ. కుందు.

కుందించు చూ. కుందు.

కుందిన రూ.చూ. కుంది. వి. 1. ధాన్యం దంచుకొనేరోలు ; 2. దంచేటప్పుడు ధాన్యం చెదరిపోకుండా గుంటచుట్టూ అమర్చే రాతికుదురు ; 3. ఒకవిధమైన దీపంపాత్ర.

కుందియన[1] రూ.చూ. కుంది. వి. 1. కూర్చోలేని పసిబిడ్డ కూర్చోటానికి ఏర్పరచిన తొట్టె. విష్ణు పు. 7.125 ; 2. ధాన్యం దంచుకునే రోలు ; 3. దంచేటప్పుడు ధాన్యం చెదరిపోకుండా గుంటచుట్టూ అమర్చే రాతి కుదురు ; 4. ఒకవిధమైన దీపం పాత్ర.

కుందియన[2] వి. వృక్ష విశేషం.

కుందిరికి వి. వృక్ష విశేషం, అందుగుచెట్టు.

కుందిలు చూ. కుందు.

కుందిల్లు చూ. కుందు.

కుందివెలగ వి. బంజరు భూముల్లో పెరిగే ఒక మొక్క (Sidamysonesis).

కుందు అ.క్రి. 1. తపించు, ఉడుకు, భార. ఆది. 4.51 ; 2. కుంగు. భార. అరణ్య. 4.94 ; 3. తగ్గు, క్షీణించు. భార. విరా. 1.294 ; 4. బాధపడు, నొగులు. భార. ఉద్యో. 2.21 ; 5. చింతించు, శోకించు, ఏడ్చు. భార. ద్రోణ. 2.234 ; 6. కాంతిహీనమగు. విక్ర. 2.107 ; 7. కాలు చక్కగా నేలనానించక నడచు ; వి. 1. న్యూనత. తక్కువ, క్షీణత, భార. విరా. 4.234 ; 2. దుఃఖం, చిత్ర భా. 4.117 ; 3. పశురోగం ; 4. మాంసం కైమా చెయ్యటం ; 5. చిదురుచిదురుగా నరకటం ; 6. కుందురుగడ్డి ; విణ. 1. పొట్టి. పద్మ. 9.298 ; 2. శూన్యం. ఆం.బా. 3.24.
క. కుందు. బాధతో కుందు, తగ్గు, క్షీణించు ; తు. కుందుని. తగ్గు, క్షీణించు, ఎండిపోవు ; త. కున్ఱు (-ఇన్- ; వ్-). తగ్గు ; కుంతు (-ఇన్-ఇవో-). కాలివేళ్ళతో నిలబడు ; కుఱు (-ట్-ప్ప్-). క్షీణించు (స్త్రీ) కుఱు-కుఱు నడు (-ట్- ; ప్ప్-), చిన్న అడుగులతో ఊగు (పసిపిల్లలా) కుఱై (ంట్-మ్-) అభిమానంతో వేలాడు, కష్టాలతో బాధ పడు, తగ్గు ; మ. కుఱుక. పొట్టగు, తగ్గు ; తొ. కుర్‌ఙ్. చిన్నదగు.
కుందార్చు స.క్రి. దుఃఖం తీర్చు. కుందిక వి. కలత, క్షోభం. పి. శకు. 1.39. కుందికొను రూ. కుందుకొను. అ.క్రి. చింతిల్లు. శుక. 2.563. కుందించు స.క్రి. 1. తపింపచేయు. భార. విరా. 2.75 ; 2. తక్కువ పరచు, న్యూనపరచు. భార. ఉద్యో. 3.45 ; 3. బాధ పెట్టు. భీమ. 2.50 ; 4. తేలికచేయు. కుందిలు రూ. చూ. కుందిల్లు. అ.క్రి. 1. కుంగిపోవు, డిల్లపడు ; 2. బాధపడు. కుందిల్లు రూ. కుందిలు. అ.క్రి. 1. కుంగిపోవు, డిల్లపడు. కు.సం. 10.42 ; 2. బాధపడు. కుందుకొను రూ.చూ. కుందికొను. అ.క్రి. చింతిల్లు. కుందుపడు రూ.చూ. కుందువడు. అ.క్రి. 1. డిల్లపడు ; 2. బాధపడు. కుందువడు (-పడు) రూ. కుందుపడు. అ.క్రి. 1. డిల్లపడు, కాశీ. 2.79; 2. బాధపడు, పీడనొందు. చంద్రికా. 3.15. కుందెనగిరి రూ.చూ. కుందెనగిటి. వి. బాలక్రీడా విశేషం. కుందెనగిటి రూ. కుందెనగిరి. వి. బాలక్రీడావిశేషం. హంస. 3.146. కుందెనగుడి వి. బాలక్రీడా విశేషం. కాశ. 3.33.

కుందురు వి. తృణ విశేషం. ప్రబంధ. 201. (Boswellia thurifera).
క. కుందురు. తృణవిశేషం.
కుందురునట్టు వి. నల్లమట్టి భూముల్లోని ధాన్యపు పొలాల్లో తేలి పంటను పాడుచేసే ఒకరకమైన గడ్డి.

కుందురువేళ్ళు వి.బ.వ. ఒకరకం పిండివంట.

కుందురెల్లు రూ.చూ. కుందుఱెల్లు. వి. కాశం

కుందుఱెల్లు రూ. కుందురెల్లు వి. కాశం, ఒకరకంరెల్లు.

కుందెటికొమ్ము చూ. కుందెలు.

కుందెన[1] రూ. చూ. కుండి. 1. ధాన్యం దంచేరోలు. ఆం. భా. 2.235 ; 2. వెదురుతో గాని ఇనపరేకుల్తోగాని చేయబడిన కుదురువంటి వస్తువు ; 3. ప్రమిద ; 4. వృక్ష విశేషం.

కుందెన[2] వి. ఒకరకం చెట్టు.

కుందెన[3] వి. కుందర, ఉర్రంకి, ఇంటికప్పుకు పనికివచ్చే ఒక రకం గడ్డి. (Ischaemumpilosum).
కుందెనకొమ్ము వి. కుందేటికొమ్ము.

కుందెనగిరి చూ. కుందు.

కుందెనగిటి చూ. కుందు.

కుందెనగుడి చూ. కుందు.

కుందెలు రూ. కుందేలు. వి. శశం, చెవులపిల్లి, భార. ఆది. 6.186.
క. కుందిలి. కుందేలు ; త. కుంతు (-ఇన్- ; ట్-). వేళ్లమీదనిలబడు ; చూ. మ. కుంతుక. వేళ్లమీదనిలబడు.
కుందెటికొమ్ము రూ. కుందేటికొమ్ము. వి. కుందేటికొమ్ము. మల్లభూ. నీతి. 5. కుందెవల రూ.చూ. కుందేటివల. వి. కుందేటివల. హంస. 4.185.

కుందెవల చూ. కుందెలు.

కుందేటికొమ్ము చూ. కుందేలు.

కుందేటిగడ్డి చూ. కుందేలు. వి. ఒకరకం గడ్డి (Aristida funiculata).

కుందేటికాల్పు చూ. కుందేలు.

కుందేటివల చూ. కుందేలు.

కుందేలు రూ. చూ. కుందెలు. వి. చెవులపిల్లి, కుందేలు. శృం.నై. 8.187.

కుందేటికొమ్ము రూ. చూ. కుందెటికొమ్ము. వి. **1.** శశశృంగం, చెవులపిల్లికొమ్ము. (అసంభవాన్ని తెలుపు తుంది) ; తపతీ 2.60 ; **2.** శశశృంగం. ఆం. భా. 2.66. **కుందేటిడాల్పు** వి. శశధరుడు, చంద్రుడు. అచ్చరా. యు. 1.55, 510. **కుందేటివల** రూ. కుందెవల. వి. కుందేళ్ళను పట్టుకోవటానికి ఉపయోగించేవల. కాళ. 3.46. **కుందేలు చెలియాకు** వి. సుమారు అయిదడుగుల ఎత్తు పెరిగి పచ్చని పూలు పూసే ఒకచెట్టు. (Notonia grandiflora).

కున్న రూ. కున్ని, కున్నె, కూన[1]. వి. బుడతడు, శిశువు. బసవ. 1.358.

క. కున్న. చిన్నపేను ; కున్ని. కూన, కుక్కపిల్ల; కుందు. తగ్గు ; కుఱు[1]. చిన్నది ; పో. చూ. తు. కున్ని. చిన్నది, పసిది, కూన, కుక్కపిల్ల; చూ. త. కుఱు (-ఇన్- ; ఌ్-). తగ్గు ; కునుఁచు. చిన్నపక్షిపిల్ల ; మ. కునుంచు. చిన్న, పసి ; కో. కుంజ్. పసిపిల్లలు, భగ వంతుని బిడ్డల్లాంటి పురుషులు ; కొలా. కూన. కుక్కపిల్ల.

కున్నఁడు వి. బాలుడు, బిడ్డ. పండి. చ. 2.485.

కున్ని రూ. చూ. కున్న. వి. చిన్నది, వయసుకు మించిన మాటలు, పనులు కలది.

కున్నె రూ. చూ. కున్న. వి. **1.** శిశువు. రాజవా. 4.91 ; **2.** ముక్క, తుంట ; **3.** పిడకనుగ్గు.

కువకము వి. శకటభేదం, రాజస్త్రీ లెక్కే తెరలుకల బండి, ఘోషా స్త్రీలకోసం తెరకట్టినబండి. భార. ఆశ్రమ. 2.28.

కుపడం రూ. చూ. కుప్పడం. వి. అంచుకు పేకరంగు కలవ కుండా వేరేరంగు నూలుపెట్టి రెండునాడెలతో పోగులు మలుపుతూ చేత్తోనేసిన బట్ట.

కుపడంనాడె రూ. చూ. కుప్పడంనాడె. వి. అంచునేతలో వేరే రంగు పోగులుపెట్టి కుప్పడం నేతనెయ్యడానికి ప్రత్యే కంగావాడే కొమ్మునాడె. **కుపడంపట్టు** రూ. చూ. కుప్ప డంపట్టు. వి. అంచుల్లో వేరేరంగుదారం వేరేనాడితో మలిపిడిజెల్లు పడేట్టు నేయటం.

కుపవం రూ. చూ. కుప్పడం. వి. అంచుకు పేకరంగు కలవ కుండా వేరే రంగు నూలుపెట్టి రెండునాడెలతో పోగులు మలుపుతూ చేత్తో నేసినబట్ట.

కుపసము రూ. కుప్పసము, కుబుసము, కూసం[1], కూసము[1]. వి. **1.** పాము కూసం. రం. రా.యు.వు. 3849 ; **2.** రవిక. కాశీ. 7.40.

పో. చూ. సం. కూర్పాస-. రొమ్ముకవచం ; కూర్పా సక. రవిక, స్త్రీలు ధరించే రవిక, రొమ్ముకవచం ; ప్రా. కుప్పాస.

క. కుప్పస, కుప్స, కుబస, కుబుస, కుబ్బస, కుబ్స. రవికె, రొమ్ముకవచం ; కొడ. కుప్పియ. కూర్గ్ వారు వేసుకొనే కోటు ; మ. కుప్పస. రవికె ; త. కుప్పా సమ్. కోటు, జాకెట్లు, రొమ్ముకవచం, పాముకూసం ; మ. కుప్పాయమ్. రవిక, గౌను, వస్త్రం ; కో. కుపా చమ్. రవిక, గౌను, వస్త్రం ; తొ. కుపాసమ్. కోటు ; కొలా. కుబసమ్. రవిక ; నా. కుబషమ్. రవిక.

< ప్రా. కుప్పాస-.

కుపినికోర రూ. చూ. కుపినికోరా. వి. గచ్చకాయరంగులో ఉండేముడి పట్టు.

కుపినికోరా రూ. కుపినికోర. వి. గచ్చకాయ వన్నెలోఉండే ముడిపట్టు.

కుప్ప[1] రూ. కుప, కువ్వ[1], కూవ. వి. **1.** రాసి, పోగు. భార. విరా. 2.52 ; **2.** కోసినపైరు నూర్చడానికిముందు అమ ర్చిన పోగు ; **3.** కోసినగడ్డి, నూర్చినధాన్యం మొ. వాటి రాసి ; **4.** కొన్ని ఓదెలు కలిపివేసిన పంటగడ్డి గూడు.

క. కుప్పె, గుప్పె. రాసి, గుమి ; కొడ. కుప్పి. చుక్కలు చుక్కలుగా జారుతున్న పేడ ; కిప్. గింజలురాశి, చెత్త ; తు. కుప్పె, గుప్పె. కుప్ప ; కికుప్పె ; త. కుప్పై. రాసి, తిరికటు. కుప్పై, కువై కువియల్, కుంపల్, కువి, కుమి (-త్తి- ; ప్ప-). కుప్పపెట్టు ; మ. కుప్ప. మురికికుప్ప, చెత్త ; కుమి. రాసి ; కువెక్క. కుప్పపెట్టు ; తొ. కిప్. చెత్త ; గోం. కుప్ప. రాశి ; కుఇ. కువ ; కువి. స్త్రీ ; కూప. మట్టిదిబ్బ ; పర్జి. కుప్ప, మట్టికుప్ప, గడ్డికుప్ప ; కొలా. కుప్కలెన్. కుప్పపెట్టు ; ఒల్లా. కొపె. కొండ, అడవి ; కొప్. నిండినది, నిండటం ; మాల్తో. కొపె.

కుప్పకూలు రూ. చూ. కుప్పగూలు. అ.క్రి. కుప్పగాకూలి పోవు. కవిక. 2.197. **కుప్పకొను** అ.క్రి. ఎక్కువగు, నిండు కొను. **కుప్పకోలు** వి. ఆధిక్యం, పెంపు. **కుప్పకోలుగొను** (-కొను) అ.క్రి. నిండుకొను, మెండగు. ద్వి.హరిశ్చ. 3.61. **కుప్పగించు** అ.క్రి. ఈగాడు. **కుప్పగూలు(-కూలు)** రూ. కుప్ప కూలు. అ.క్రి. కుప్పగాకూలు, పోగుగాపడు. భాస్క.రా.యు. 498. **కుప్పగూలుచు (-కూలుచు)** రూ. చూ. కుప్పగూల్చు. స. క్రి. కుప్పకూల్చు. **కుప్పగూల్చు (-కూల్చు)** అ. క్రి. కుప్పలుగా పడవేయు, రాసులుగాకూల్చు. భాస్క. రా. యు. 1965. **కుప్పఁగూర (-కూర)** క్రి. విశే. **1.** కుప్పలు కుప్పలుగా. భార. భీష్మ. 3.335 ; **2.** చిన్నాభిన్నంగా. భార. ద్రోణ. 3.152 ; **కుప్పఁగూరలు (-కూరలు)** వి.బ.వ. కుప్పలు, పోగులు పోగులు భార. అశ్వ. 1.31. **కుప్ప తించు** స. క్రి. కుప్పలుగా పడవేయు. సమీర. 7.127. **కుప్పతిప్పలు** రూ. కుప్పతెప్పలు. వి.బ.వ. పోగులు పోగులు, సమృద్ధి. **కుప్పతిలఁబడు** అ.క్రి. కుప్పగా పడు, పోగుగాపడు. జైమినీ భా. 5.51. **కుప్పతిలు** రూ. కుప్పతిల్లు. అ.క్రి. కుప్ప గాలు పడు, పోగుగాపడు. వేంక. పంచ. 1.607. **కుప్పతిల్లు** రూ.చూ. కుప్పతిలు. అ.క్రి. కుప్పలుగా పడు, పోగుగాపడు. **కుప్పతెప్పలు** రూ. చూ. కుప్పతిప్పలు. వి.బ.వ. పోగు పోగులు. మృత్యు. 2.15. **కుప్పతొక్కుళ్ళు** వి.బ.వ. చచ్చు గడ్డిలో గింజలు. **కుప్పనఁగూర (-కూర)** వి. కుప్పలు కుప్పలు. భార. కర్ణ. 2.298. **కుప్పవఁగూరలు (-కూరలు)** వి.బ.వ. కుప్పలు కుప్పలు. భోజ. 7.125. **కుప్పవఁగూరు (-కూరు)** అ. క్రి. గుంపుకూడు. పారి. 3.11. **కుప్పనూర్చు** స. క్రి. వడ్లను గడ్డినుంచి వేరుచేయు. **కుప్పనూర్పు** వి. పండినపంటను కోసికుప్పగా వేసినతర్వాత దానిని పశువులు ట్రాక్టర్లు మొ. వాటితోనూర్చటం, మహానూలు. **కుప్పపెట్టు**

స. క్రి. 1. పోగుచేయు; 2. కూడబెట్టు. **కుప్పలుగట్టు** (-కట్టు) అ. క్రి. కుప్పలుగా ఏర్పడు, పోగులుగా ఏర్పడు. కేయూ. 2.116. **కుప్పలుగాగురియు** అ. క్రి. ఎక్కువగా కురియు. తాళ్ళ. సం. 4.179 <కుప్ప[1] + -లు + అగు + అ[7] + కురియు. **కుప్పలుగొట్టు** (-కొట్టు) స. క్రి. కుప్పనూర్చు. **కుప్పలుగొను** (-కొను) అ. క్రి. కుప్పలగు, రాసులగు. రం. రా. ఉ. 78 పు. 10 పం. **కుప్పలుతెప్పలు** వి.బ.వ. కుప్పతెప్పలు. **కుప్పలుఉరుకు** అ. క్రి. కుప్పలు కుప్పలుగా ఉరుకు, మిక్కిలి వ్యాపించు. చిత్రభా. 2.76. <కుప్ప[1] + -లు + ఉఱుకు. **కుప్పలువడు** (-పడు) అ. క్రి. 1. పోగగు. వరాహ. 10.34; 2. స్తంభించు. దశా. 4.45. **కుప్పవడు** (-పడు) అ. క్రి. 1. కుప్పగాకూడు, పోగగు, పుంజీభవించు. చంద్రాంగ. 2.94. 2. స్తంభించు. దశా. 4.45. **కుప్పవేయు** రూ. కుప్పేయు, కుప్వేయు. స. క్రి. కోసినపైరు మేటగావేయు. **కుప్పపుడి** రూ. చూ. కొప్పునుడి. వి. గజపునుడి, గొడుగునుడి, చెండునుడి, ధననుడి, ధాన్యపునుడి, మూపురం మీద ఉండే నుడి. **కుప్పాము** వి. ఊకతో రాళ్ళను కాల్చే గుంద్రటి ఇటికబట్టీ. **కుప్పేయు** రూ.చూ. కుప్పవేయు. స. క్రి. కుప్పపోయు, పోగుపెట్టు, పోగేయు, రాశివేయు, కుప్పపెట్టు, కుప్పకొట్టు.

కుప్ప[2] వి. పాణివిశేషం (ఇది 'పుడిసిలి, కమికిలి' వంటిది) ఆం. భా. 2.141.

చూ. క. కుడితె, కుడతె, కుడుతె. అరచేయి, ముఖ్యంగా ముడిచి ఉన్నఅరచేయి; చూ. త. కుమ్మి. చేతులు తట్టుతూ నాట్యం చేయడం.

కుప్పటి వి. ఒకవిధమైనకూలి. వేంక.పంచ. 5.43.

కుప్పటగురిగింజ వి. బాల్యక్రీడావిశేషం. హంస 3.146.

త. కుప్పలవిళైయట్టు. ఇసకతో ఆడుకునే పిల్లలఆట.

కుప్పటంనేత రూ. చూ. కుప్పడంనేత. వి. అంచగుప్పినేత.

కుప్పటమంచు రూ.చూ. కుప్పడమంచు. వి. బట్టచివరవేరే రంగుదారంపెట్టి రెండునాడెలతో పోగులుమలుపుతూ చేతి మగ్గంమీదనేసినఅంచు.

కుప్పడం రూ. కుపణం, కుపనం. వి. అంచుకు పేకరంగు కలవకుండా వేరేరంగు నూలుపెట్టి రెండునాడెలతో పోగులు మలువుతూ చేత్తో నేసినబట్ట.

కుప్పడంవజ రూ.చూ. కుప్పడంవజా. వి. వజాకుప్పడం. **కుప్పడంవజా** రూ. కుప్పడంవజ. వి. వజాకుప్పడం, చీర అంచులో పువ్వులు పడేట్లు వేరే రంగు పోగులు మలిపి నేసిన డిజైను. **కుప్పడంసీర** రూ.చూ. కుప్పడం చీర. వి. 1. అంచుకుపేకరంగు పోగుకలవకుండా వేరే రంగు నూలుపెట్టి రెండునాడెలతో పోగులు మలువుతూ నేసిన చీర; 2. అంచుకు ఏరంగుఉంటే పేకకు అదేరంగు పెట్టి నేసిన చీర. **కుప్పడంచీర** రూ. కుప్పడంసీర, కుప్పణంచీర. వి. 1. అంచుకుపేకరంగు పోగుకలవకుండా వేరేరంగు నూలుపెట్టి, రెండునాడెలతో పోగులుమలుపుతూ నేసిన చీర.; 2. అంచుకు ఏరంగు ఉంటే పేకకు అదే రంగుపెట్టి నేసిన చీర. **కుప్పడంచెట్లకమ్మి** వి. కమ్మి నేతకు వేరేరంగు పోగులుపెట్టి చెట్ల ఆకారాల్లో డిజైన్లు పడేటట్లు చేత్తో, పోగులుమలుపుతూ నేసిన కమ్మి. **కుప్పడంనేత** రూ. కుప్పటంనేత, కుప్పణంనేత. వి. అంచగుప్పినేత, అంచుల్లో వేరేరంగు పేకదారాలుపెట్టి, డిజైన్లు (పువ్వులు, మొగ్గలు మొ॥వి) పడేట్టు నేసేనేత. **కుప్పడంపట్టు** రూ. కుపణంపట్టు. వి. అంచుల్లో వేరేరంగుదారం వేరేనాడెతో మలిపి డిజైన్లుపడేట్టు నెయ్యడం. **కుప్పడంపని** వి. అంచులో వేరేరంగు పేకదారాలుపెట్టి డిజైన్లు (పువ్వులు, మొగ్గలు, ఆకులు మొ॥నవి) పడేట్టు నేసేనేత.

కుప్పడమంచు రూ. కుప్పటమంచు, కుప్పణమంచు. వి. బట్ట చివర వేరేరంగుదారంపెట్టి రెండునాడెలతో పోగులు మలుపుతూ చేతిమగ్గంమీదనేసినఅంచు.

కుప్పణమంచు రూ.చూ. కుప్పడమంచు. వి. కుప్పడమంచు.

కుప్పణంచీర రూ.చూ. కుప్పడంచీర. వి. 1. అంచుకు పేకరంగు పోగుకలవకుండా వేరేరంగునూలుపెట్టి రెండు నాడెలతో పోగులుమలుపుతూ నేసినచీర; 2. అంచుకు ఏరంగుఉంటే పేకకు అదేరంగు పెట్టినేసినచీర.

కుప్పణంనాడె రూ. కుపణంనాడె. వి. అంచునేతతో వేరేరంగు పోగులుపెట్టి కుప్పడం నేతనెయ్యడానికి ప్రత్యేకంగా వాడే కొమ్మునాడె.

కుప్పణంనేత రూ.చూ. కుప్పడంనేత. వి. అంచగుప్పినేత.

కుప్పము వి. 1. గ్రామం. ఆం.భా. 2.23; 2. పల్లెవాళ్ళ గూడెం.

క. కొప్ప, కొప్పె. చిన్నపల్లె; తు. కొప్ప. మారిము శేరు, పరియాజాతివారుకట్టుకునే గుడిసె; త. కుప్పమ్. పల్లె (లేదా) జాలర్లు మొ॥ చిన్నజాతివారిచిన్నపల్లె.

చూ.ప్రా. ఖుంపా. నృష్టినివారణం.

కుప్పలించు రూ.చూ. కుప్పళించు. స.క్రి. ఉదుకు.

కుప్పళించు రూ. కుప్పలించు. స.క్రి. ఉదుకు.

కుప్పసము రూ.చూ. కుపసము. వి. 1. చొక్కా. శృం.నై. 6.60; 2. పాముకుబుసం. జైమినీ భా. 6.42; 3. రవిక. ఆము. 5.104.

కుప్పసోడి వి. ఒకరకం కలుపుమొక్క (Elusine aegyftiaca).

కుప్పాము చూ. కుప్ప[1].

కుప్పి[1] రూ.చూ. కుప్పె[2]. వి. కాచాదిపాత్ర విశేషం.

కుప్పికట్టు రూ. కుప్పెకట్టు. వి. ఆయుర్వేద వైద్యులు కోవలుగా చేసిపెట్టుకున్న వంశానుగతమైన రహస్యపు మందు.

కుప్పి[2] వి. మరనాడెమొన అరిగిపోకుండా బిగించిన ఇనప లేక ఇత్తడి పొన్ను.

కుప్పి[3] వి. అవాక్పుష్పి, నదాప, ఒక రకమైన పువ్వు. (Ruta angustifolia). హంస. 4.10.

త. కుప్పి. ఒకరకమైనపువ్వు.

కుప్పిగంతు చూ. కుప్పించు. వి. చిన్నదుముకు, చిన్నగంతు. భాగ. 10. పూ. 1387.

కుప్పిగంతుకొను రూ.చూ. కుప్పిగంతుగొను. అ.క్రి. దుముకు, గంతులేయు. **కుప్పిగొంతుగొను** (-కొను) రూ.

కుప్పిగంతుకొను. అ.క్రి. దుముకు, గంతువేయు. భోజ. 7 39. కుప్పిగంతులు వి.బ.వ. బాల్యక్రీడావిశేషం. విష్ణు పు. 7 202. కుప్పిగంతులువేయు అ.క్రి. కుప్పించు, దుముకు.

కుప్పిచెట్టు వి. కుప్పెంట చెట్టు.

త. కుప్పై-మేణి. (Acalypha indica`; మ. కుప్ప-మేణి. (Acalypha indica).

కుప్పించు అ.క్రి. 1. దూకడానికి ముందు కాళ్ళు కదియబట్టి నేలని అదుము. భాస్క.రా. అరణ్య. 2.53; 2. దుముకు, దూకు. రామాభ్యు. 6.93; 3. ఊపిరిపట్టు.

క. కుప్పళిసు, కుప్పరిసు, కుప్పిసు. పాదాలు రెండు ఒక దగ్గర చేర్చి దుమకటం; తు. కుప్పలిపుని, కుప్పొలిపుని, కుప్పలిపుణి. పాదాలురెండు ఒకదగ్గర చేర్చి దుమకటం; త. కుప్పుఱు (-ఇ్, వ్-) దుముకు; కో. కుప్. పాదాలునరిగ్గా పెట్టి దూరంగా దుముకు; కుపర్. దూరంగా దుమకడానికి నిలబడు; తొ. కువ్, లిప్, కుప్. ఒ.రె. దూరపుగంతు.

కుప్పింపు వి. గంతు, దాటు.

కుప్పిదొల్లి వి. పెద్దగంప.

కుప్పింపు చూ. కుప్పించు.

కుప్పియ[1] రూ.చూ. కుప్పె[1]. వి. 1. గొడుగు మీద గుబ్బ, బొగడ; 2. సవరానికి ఉండేగ్రంథి.

కుప్పియ[2] రూ.చూ. కుప్పె[2]. వి. 1. కాచాదిపాత్ర విశేషం; 2. గిండిలోనగు వాటిమీది మూత; 3. ఔషధపు ఉండ; 4. ఇత్తడి మొ. వాటితో చేసి ఎద్దుకొమ్ముల తగిల్చే తొడుగు; 5. కత్తిఒరకు చివర అమర్చే తొడుగు.

కుప్పీలు వి.బ.వ. బాలికా క్రీడావిశేషం.

కుప్పె[1] రూ. కుప్పియ[1]. వి. 1. గొడుగు మీది గుబ్బ, బొగడ. రం. రా. యు. 3.49. పు. 22. పం.; 2. సవరానికి మొదట ఉండేగ్రంథి. హంస. 1.216.

క. గుబ్బి. గుబ్బ; తు. గుబ్బి, గుబ్బొ. గుబ్బమేకు, అలంకారార్థమైన గుబ్బగుండీ; త. కుమిఴ్. గుబ్బ (కట్టుకోళ్ళలా) గుబ్బమేకు, కత్తిమొన మొ. వాని పిడిపైన ఉండేదిబ్బ, గొడ్డలిగుబ్బ; కుమిఆ. గుబ్బ; కుప్పి. బెత్తం మొ. వాని పొన్నులేక కట్టు; మ. కుమిఴ్. గుబ్బ, కత్తి మొ. వాని పిడిపైన గుబ్బమేకు. కుక్కగొడుగు, పుట్ట గొడుగు; కుప్పి. ఎద్దు కొమ్ముపై పెట్టిన ఇత్తడి బొడిపె.

కుప్పెకొమ్ము వి. పశువుల తలమీద జంటగా మొలిచే గట్టి అవయవ విశేషం.

కుప్పె[2] రూ. కుప్పి[1], కుప్పియ[2], కొప్పియ, కొప్పె[2]. వి. 1. గిండిలోనగు వాటిమీది మూత. నృసింహ. 3.132; 2. కాచాదిపాత్ర విశేషం. భీమ. 5.115; 3. కత్తి ఒరకు చివర అమర్చే తొడుగు. ఆం. భా. 2.215; 4. ఇత్తడి మొదలైన వాటితో చేసి ఎద్దు కొమ్ముకు అమర్చేతొడుగు; 5. కత్తి ఒరకు చివర అమర్చే తొడుగు.

సం. కుప్య-కూపకా, కూపికా, కూపీ. పాత్ర విశేషం; ప్రా. కుప్ప-. నాళిక వెండిబంగారాలు కాక తక్కినలోహాలతో చేసిన గృహోపకరణం.

క. కుప్పి. చిన్నపాత్ర; తు.త.మ. కుప్పి.

<ప్రా. కుప్ప-.

కుప్పెకట్టు రూ.చూ. కుప్పికట్టు. వి. ఆయుర్వేద వైద్యులరహస్యపు మందు. **కుప్పెకూపి** వి. మందుకుప్పి. గాజుబుడ్డి, కత్తిపిడి. **కుప్పెకోల** వి. బాణవిశేషం. భార. భీష్మ. 2.393.

కుప్పెంట వి. హరితమంజరి, మూరుకొండ.

క. కుప్పె, కుప్పెగిడ. దిబ్బల్లో మొలిచే మొక్క. హరితమంజరి; త. కుప్పై. మేణి, హరితమంజరి; మ. కుప్పమేణి. హరితమంజరి.

కుప్పెన వి. ఒకజాతి అడవి చెట్టు.

కుప్పేయు చూ. కుప్ప[1].

కుబనంమాను రూ. కుసుంమాను, కూనంమాను. వి. దోర్నపటె ఆధారంగా ఉండే నిలువుగుంజ.

కుబాయతీగ వి. దారిగుమ్మడి తీగ (Pluraria tuberosa).

కుబుసము రూ.చూ. కుపసము. వి. 1. చొక్కా, మార్కం. 3.104; 2. నిలువుటంగీ. మను. 1.59; 3. పాము యొక్క కూసం, చర్మం. ఆం. భా. 1.148; 4. తలుపుకు పైన, కింద ఉంచేకూచం.

కుబుసు వి. దగా, మోసం, కికురింత.

కుబ్బి రూ.చూ. గుబ్బి[2]. వి. సొరెనులువుగా తిరగడానికి వీలుగా రంధ్రం ఉన్నరాయికి మట్టి, వరిపొట్టు కలిపి భూమిలో పాతిపెట్టిన మట్టిదిమ్మె.

కుమదు రూ.చూ. గుముదు. వి. గుముదు, ఒకచెట్టు.

కుమందన్ రూ. కుమందాను. వి. దళవాయి, సైనికోద్యోగి.

పో. కొమందంతి; ఫ్రెం. కొమాందా.

<పో. కొమందంతి.

కుమందరులు చూ. కుమందన్. వి.బ.వ. అధిపతులు, దళవాయులు.

రంగా. చ. 2.74.

కుమందాను రూ.చూ. కుమందన్. వి. సర్వసేనాని.

కుమామం రూ.చూ. కుమ్మరాము. వి. కుండలు కాల్చడానికి నిర్మించిన కట్టడం.

కుమారపున్నమ వి. భాద్రపద పౌర్ణమి.

సం. కుమార-. కొడుకు, కుమారస్వామి.

<సం. కుమార-+పున్నమ.

కుమారిత రూ.చూ. కొమరిత. వి. కుమారి, ఆడకూతురు, ఆడపడచు.

కుమారితె రూ.చూ. కొమరిత. వి. కూతురు.

కుమారిలు రూ. కుమారిల్లు. అ.క్రి. (లోలోపల) తపించు, ఉడుకు. పారి. 1.114; 2. రగులు, రాజుకొను. ప్రబోధ. 2.68.

త. కుమై. ఉడుకు, కుంపు, ఎక్కువగాకాలు; కుమిల్. ఉడుకు; మ. కుమళెక్క. ఉడుకు.

కుమారిల్లు రూ.చూ. కుమారిలు. అ.క్రి. 1. కుములు, రాజు; 2. లోలో తపించు, ఉడుకు.

కుమార్త రూ.చూ. కొమరిత. వి. కూతురు.

కుమార్తె రూ.చూ. కొమరిత. వి. కూతురు.

కుమి[1] రూ.చూ. కుమ్మి[1]. వి. ధాన్యాదులుంచుకునే పొణక.

గాజె, గరిసె. ఆం. భా. 2.240.

కుమి[2] రూ.చూ. కుమ్మి[2]. వి. బాలికలు ఆడుకునే ఒక ఆట.

కుమిలించు చూ. కుములు.

కుము రూ.చూ. కుమ్ము[1]. స.క్రి. దంచు, పొడుచు, వి. 1. దెబ్బ, వేటు, వేత ; 2. వివాదం ; 3. ఇబ్బంది.

కుముటు వి. 1. కాసభేదం. ఆం.భా. 2.126 ; 2. వాంతికి ముందు కంఠబిలంలో కలిగే వికారం. అ.క్రి. వాంతికిముందు కంఠం వికారమెత్తు.

క. కుముటు, కుమటు. వాంతి వచ్చినట్లుండు, రోత యైన, అసహ్యమైన ; త. కుమట్టు వాంతి వచ్చేటట్లుండు.

కుముదాళ్ళు వి.బ.వ. తెలిక జాతి భేదం.

కుమురు వి. కమటం, కుంపటి.

కుములు అ.క్రి. 1. (లోలోపల) తపించు, ఉడుకు. భాగ. 4.226; 2. రాజు, రవులు. చంద్రాంగ. 4.167 ; 3. సడలు, బిగి వీడు. దశా. 2.139.

క. కుంపటె, కుప్పుటె, కుప్పుడిగె, కుమ్మటు, కుమ్మటె. కొలిమి ; కొ. కొమె. రవులు ; తు. గుమెలుని, గుమ్లుని. కణకణ లాడుతున్న నిప్పులు, నివురుగప్పిన నిప్పు ; గుముఃలు, కుమెపుని. చేవలాగ కుళ్ళిపోవు, కొలిమి ; త. కుమై. ఎక్కువ వేడి, వాలిపోవు ; కుమఱు. వేడిచేసినప్పుడు వచ్చే బుడగలు ; కుంపి. వేడిబూడిద ; కుంపు. ఎక్కువగా కాలిపోవు ; కుమ్మట్టి. పొట్టును వేను కొనే పాత్ర ; కుమ్మాయమ్. బాగా ఉడికిన పప్పు ; మ. కుముఱుక. వేడిగాఉండు ; కుంపల్. లోపలి వేడి, కుమ్మల్. ఉక్కపోసినట్లుండు, ఉష్ణంగానుండు.

మూ.ద.ద్రా. *కుమ్-.

కుమిలించు స.క్రి. 1. ఉడికించు[1]. చంద్రాంగ. 4.165 ; 2. బాధపెట్టు. రాధా. 2.68. త. కుముళి. బుడగలు లేచు, కుమై.

కుంప వి. సారాఊటను పోసిపెట్టడానికి వాడే మట్టిపాత్ర.

కుంపటాము చూ. కుంపటి[1].

కుంపటి[1] చూ. కుమ్ము. వి. 1. నిప్పులుంచేపాత్ర. నృసింహ. 3.127 ; 2. పగిలిన కుండ ; 3. నిప్పుపొయ్యి ; 4. పూరి కప్పు లేవకుండా వేసే పగిలిన చట్టి.

క. కుంపటె, కుప్పుడిగె, కుప్పుటె, కుమ్మటె, కుమ్మటు. నిప్పులుంచే మట్టిపాత్ర, ఇటుఅటు సులభంగా తీసుకువెళ్ళే కొలిమి ; తు. గుమెలు, గుమెలుని. నివురు కప్పిన నిప్పులాగుండు ; త. కుమ్మట్టి. మీదనుంచే పదార్థాల్ని వేడిగా ఉండడానికి లోపల ఉంచే మండుతున్న పొయ్యి ; (తివ్) కుంప్-ఇటు-చట్టి. ఎటుబడితే అటు సులభంగా తీసుకువెళ్ళే కొలిమి, కంసాలులు నిప్పు పెట్టుకునే కుంపటి ; కుంపి. వేడిబూడిద ; కుమతమ్. పొయ్యి, ఇనపకుంపటి ; చూ.మ. కుంబల్. లో వేడి.

కుంపటాము వి. చాలా పొయ్యిలున్న గుండ్రటి బట్టి. **కుంపటితొట్టి** వి. బొగ్గులతో వంటచేసుకోడానికి వీలుగా చేసిన కుంపటి. **కుంపటిపావలం** వి. శైవులైన కొన్ని కులాల వారు సాంబ్రాణి పొగ వేయడానికి ఉపయోగించే మట్టి పాత్ర. **కుంపటిపెట్టు** స.క్రి. 1. తగాదాపెట్టు ; 2. ఏదో ఒక అనాహుతం తెచ్చిపెట్టు. **కుంపటిపెనము** వి. పొయ్యికి అమర్చి ఉండే మట్టి పెనము. **కుంపటిపొయ్యి** వి. కుంపటి తొట్టి. వి. బొగ్గుతీసి వంట చేసుకోడానికి సారెమీద చేసిన వంటపొయ్యి. **కుంపటిసుడి** వి. ముచ్చెగుంటలో ఉండే సుడి, అశుభదాయకమైన సుడి. **కుంపటెత్తుకొను** అ.క్రి. కష్టాలు తెచ్చిపెట్టుకొను. <కుంపటి[1] + ఎత్తుకొను. **కుంపట్లు** రూ. కుంపిట్లు. వి.బ.వ. ఆము కాలిన తర్వాత రేవులకు పెట్టే మూతలు.

కుంపటి[2] వి. ఉన్నిదారం (కూర్పొని) వడికేటప్పుడు పెట్టి తిప్పే కుదురు.

కుంపటెత్తుకొను చూ. కుంపటి[1].

కుంపట్లు చూ. కుంపటి[1].

కుంపాసు వి. దిక్సూచి.

పో. కుంపస్సు ; ఇం. *Compass.*

<పో. కుంపస్సు.

కుంపించు స.క్రి. బాధించు, పీడించు.

కుంపిట్లు రూ.చూ. కుంపట్లు. వి.బ.వ. ఆముకాలిన తర్వాత రేవులకు పెట్టే మూతలు.

కుంపిణి రూ.చూ. కుంపిని. వి. పాశ్చాత్య వర్తక సంఘం, ఆంగ్లేయ ప్రభుత్వం వారు.

కుంపిణీ రూ.చూ. కుంపిని. వి. పాశ్చాత్య వర్తక సంఘం.

కుంపిని రూ. కుంపెణి, కుంపిణీ, కుంపినీ, కుంఫిణి, కుంఫిణీ. కుంఫిని, కుంఫినీ, కుంబిణి. వి. పాశ్చాత్య వర్తక సంఘం, ఆంగ్లేయ ప్రభుత్వంవారు.

పో. కుంపన్యి ; స్పా. కొంపనియా ; ఫ్రెం. కోఁపేఁఞా ; మలయ. కుప్పిణ్ణి, కుంబణ్ణి ; ఇం. *Company.*

<పో. కుంపన్యి.

కుంపినివర్తకుఁడు వి. కంపెనీ వర్తకుడు.

కుంపినీ రూ.చూ. కుంపిని. వి. పాశ్చాత్య వర్తక సంఘం.

కుంపీ వి. పిల్లలు డబ్బు దాచి పెట్టటానికి ఉపయోగపడే గుండ్రని చిన్న మట్టి బుడ్డి.

కుంపీలు వి.బ.వ. వెలక్కాయ మాదిరి ఉండే చిన్నబుడ్లలో ఒకరకం.

కుంపె రూ. కంపె. వి. తాంబూల పాత్ర. ఆం.భా. 2.166.

త. కుంపా. వెండి లేదా ఇత్తడితో చేసిన ఒకరకమైన పాత్ర.

<త. కుంపా.

కుంపెవ వి. కర్ణభూషా విశేషం. ఆం.భా. 2.148.

కుంపెరుగు వి. దధిభేదం, కుండపెరుగు. ఆం.భా. 2.259.

<కుండ + పెరుగు.

కుంఫిణి రూ.చూ. కుంపిని. వి. పాశ్చాత్య వర్తక సంఘం, ఆంగ్లేయ ప్రభుత్వం వారు.

కుంఫిణీ రూ.చూ. కుంపిని. వి. పాశ్చాత్య వర్తక సంఘం, ఆంగ్ల ప్రభుత్వంవారు.

కుంఫిని రూ.చూ. కుంపిని. వి. ఆంగ్లేయ ప్రభుత్వంవారు, పాశ్చాత్య వర్తక సంఘం.

కుంఫినీ రూ.చూ. కుంపిని. వి. పాశ్చాత్య వర్తక సంఘంవారు.

కుంబం రూ.చూ. కుంభం. వి. బండి ఇరుసుకు తగిలి ఉండి ఆకులద్వారా చక్రాన్నిపట్టి ఉంచే గుండ్రటి కొయ్యదిమ్మ.

కుంబకట్టు రూ.చూ. కుంబంకట్టు. వి. బండి కుండకు చుట్టూకట్టిన ఇనపరేకు. **కుంబంకట్టు** రూ. కుంబకట్టు, కుంబుంకట్టు, కుంభకట్టు. వి. బండికుండకు చుట్టూకట్టిన ఇనపరేకు.

కుంబకట్టు చూ. కుంబం.

కుంబకోణము వి. మోసం.

సం. కుంభఘోణ-. తంజావూరు జిల్లాలో ఒక ప్రసిద్ధ పట్టణం.

<సం. కుంభఘోణ- (అర్థవిపరి.).

కుంబంకడవ రూ. కుమ్మంకడవ. వి. జాతర్లలో దున్నపోతును నరకడానికి ముందు దాని తలమీద నీళ్ళుపోయడానికి వాడే మట్టిపాత్ర.

కుంబంకుండ రూ.చూ. కుంభంకుండ. వి. జాతర్లలో కుంభం కూడు వండడానికి వాడే మట్టిపాత్ర.

కుంబపుకుండ రూ.చూ. కుంభంకుండ. వి. జాతర్లలో కుంభం కూడు వండడానికి వాడే మట్టిపాత్ర.

కుంబరి రూ.చూ. కుమ్మరి. వి. కుండలు మొదలైన మట్టి పాత్రలను తయారుచేసే కులానికి చెందినవ్యక్తి.

కుంబరిపని రూ.చూ. కుమ్మరిపని. వి. మట్టిపాత్రలు చేసేవారి వృత్తి.

కుంబాద్రి వి. జ్ఞానపిత, శిశువు పెరిగి పెద్దై క్రైస్తవ మత ధర్మానుసారంగా ప్రవర్తించడానికి నామకరణ సందర్భంలో పూటపడేవాడు.

పో. కుంపాద్రి. జ్ఞానపిత, మిత్రుడు, ఇరుగుపొరుగు వాడు ; స్పా. కుంపాద్రె.

<పో. కుంపాద్రి.

కుంబి[1] రూ. కుంబీ. వి. బట్టను చలవచేయడం.

కుంబి[2] వి. గోడలోని దిమ్మవిూది మూడు.

కుంబిగోడ రూ.చూ. కుమ్మిగోడ. వి. బావికి కట్టిన గుండ్రటిగోడ.

కుంబింకుండ రూ.చూ. కుంభంకుండ. వి. జాతర్లలో కుంభం కూడు వండటానికి వాడే మట్టిపాత్ర.

కుంబీ రూ.చూ. కుంబి[1]. వి. బట్టను చలవచేయడం.

కుంబీలు రూ. కుంబులు, కుమ్మీలు, కుమ్ములు. వి.బ.వ. పిట్ట గోడలు.

కుంబుంకట్టు రూ.చూ. కుంబంకట్టు. వి. బండికుండకు చుట్టూ కట్టిన ఇనపరేకు.

కుంబులు రూ.చూ. కుంబీలు. వి.బ.వ. పిట్టగోడలు.

కుంభం రూ. కుంబం. వి. ఆకులు వెయ్యటానికి, ఇరుసు దూర్చ టానికి బండిచక్రం మధ్యనున్న గుండ్రటి కొయ్య.

సం. కుంభ-. కడవ.

<సం. కుంభ-. (అర్థవిపరి.).

కుంభకట్టు రూ.చూ. కుంబకట్టు. వి. కుండకట్టు, బండి కుండకు వేసిన ఇనప కట్టు.

కుంభకట్టు చూ. కుంభం.

కుంభకర్ణుడు వి. ఎక్కువగా నిద్రపోయేవాడు.

సం. కుంభకర్ణ-. రావణుని సోదరుడు.

<సం. కుంభకర్ణ- (అర్థవిపరి.).

కుంభంకుండ రూ. కుంబంకుండ, కుంబపుకుండ, కుంబింకుండ, కుమ్మంకుండ. వి. జాతర్లలో కుంభంకూడు వండడానికి వాడే మట్టిపాత్ర.

కుంభము వి. గ్రామదేవత కొలుపులు మొ. సందర్భాల్లో ఆయా దేవతల కాహారార్థం పోసే అన్నపు రాశి.

కుంభారతి వి. అలఘారతి.

కుంభిణి రూ.చూ. కుంపిని. వి. పాశ్చాత్య వర్తక సంఘంవారు.

కుమ్మ వి. నీరుపోసిన నిప్పు, జ్వాల లేని నిప్పు, ఊక నిప్పు.

కుమ్మకు రూ. కుమ్మక్కు. వి. **1.** సహాయం, తోడు ; **2.** దురాలోచన, గూడుపురాణి, బొమ్మి.

క. కుమకి, కుముకు, కుమ్మకు. సహాయం ; త. కుమ్మక్కు, కుముక్కు ; మ. కుమక్. సహాయం ; బ్రా. కుమక్. సహాయం, తోడు.

కుమ్మక్కు రూ.చూ. కుమ్మక్కు. వి. గూడుపుఠాణి, దొమ్మి.

కుమ్మంకడవ రూ.చూ. కుంబం కడవ. వి. జాతర్లలో దున్న పోతును నరకడానికి ముందు దానిమీద నీళ్ళుపోయడానికి వాడే మట్టిపాత్ర.

కుమ్మంకుండ రూ.చూ. కుంభంకుండ. వి. జాతర్లలో కుంభం కూడు వండడానికి వాడే మట్టిపాత్ర.

కుమ్మర రూ. కుమ్మలి. వి. కుండలు మున్నగునవి చేసి జీవించే జాతి, కులాల జాతి. ఉ.హరి. 3.48. విణ. నల్లని.

సం. కుంభకార-. కుమ్మరి ; ప్రా. కుంభఅర-, కుంభార ; అమా.అప. కుంభిఅర-, కుంభార ; పా. కుంభకార-.

క. కుంబాఱ, కుంబఱ. కుమ్మరి ; తు. కుంబారె ; త. కుంపకారన్. కుమ్మరి ; మ. కుంభకారన్ ; కుఇ. కుంబరెంజు ; కువి. కుంబ, కూంబ, కూంబా కుమ్మరి ; పర్జి. కుమ్మల్. కుమ్మరి.

<ప్రా. కుంభఅర-.

కుమ్మరగువ్వ వి. పక్షివిశేషం, ఖంజరీటం. **కుమ్మరచెట్టు** వి. ఒకానొకచెట్టు. **కుమ్మరత** వి. కుమ్మరది, కులాలస్త్రీ. **కుమ్మరది** వి. కుమ్మరజాతి స్త్రీ, కులాలి. **కుమ్మరపురుగు** రూ. కుమ్మరపురువు, కుమ్మరపుర్వు. వి. కుమ్మరవానివలె ఎల్లప్పుడు మట్టిలోఉండే పురుగు. **కుమ్మరపురువు** రూ.చూ. కుమ్మరపురుగు. వి. కుమ్మరవానివలె ఎల్లప్పుడు మట్టిలోఉండే పురుగు. **కుమ్మరపుర్వు** రూ.చూ. కుమ్మరపురుగు. వి. కుమ్మర వానివలె ఎల్లప్పుడు మట్టిలో ఉండే పురుగు (భట్టుమూర్తి చాటువు). **కుమ్మరపొణకు** వి. మెత్తని కర్ర కలిగిన ఒక పెద్ద చెట్టు, దీని కలపనుంచి తీసిన నార ఏనుగుల మోకులు తయారీలో ఉపయుక్తం (Sterculia Villosa). **కుమ్మర పొనిక** వి. కుమ్మరచెట్టు, నల్లని ముంజగడ్డి, కృష్ణముంజం. ఆం.భా. 2.64. **కుమ్మరపోలిక** రూ.చూ. కుమ్మరపోల్కి. వి. కుమ్మరచెట్టు, నల్లని ముంజగడ్డి. **కుమ్మరపోలికచెట్టు** రూ. కుమ్మరపోలికిచెట్టు. వి. వృక్షవిశేషం. **కుమ్మరపోలికి** రూ.చూ. కుమ్మరపోల్కి. వి. వృక్షవిశేషం. వేగి, తణుకుచెట్టు (Cyrocarpus Jacquine). **కుమ్మరపోలికిచెట్టు** రూ.చూ. కుమ్మర

పోలికచెట్టు. వి. వృక్షవిశేషం. **కుమ్మరపోల్కి** రూ. కుమ్మరపోలిక. కుమ్మరపోలికి. వి. వృక్షవిశేషం. వేగి. హంస. 4.11. **కుమ్మరబద్దు** వి. కొండగురవతీగ (Smilax macrophylla). **కుమ్మరబూచి** వి. కుమ్మరపురుగు. **కుమ్మరమన్ను** రూ. కుమ్మరిమన్ను. వి. బండు, కాలవమట్టి, కుంటుమన్ను. చెరువుమట్టి **కుమ్మరవాఁడు** వి. కుమ్మరి, కులాలుడు. **కుమ్మరసాన** రూ. కుమ్మరిసాన. వి. 1. కులాలచక్రం. దశా. 1.195 ; 2. బాలక్రీడా విశేషం. **కుమ్మరసారె** రూ.చూ. కుమ్మరిసారె. వి. 1. బాలక్రీడా విశేషం. హంస. 3.146 ; 2. కులాలచక్రం ; 3. రోహిణీ నక్షత్రం, కుమ్మరిసారె మాదిరి కోనుగా ఉండే అయిదు (ఆరు ?) చుక్కల మొత్తం. **కుమ్మరసారెచుక్క** వి. కుమ్మరిసారె ఆకారంలో ఉండే నక్షత్రం, విశాఖానక్షత్రం. **కుమ్మరస్వరూపము** వి. కుండలు, మూకుళ్లు మొ. వాటి ఆకారం (వస్తువు). **కుమ్మరాటకం** వి. కుమ్మరివృత్తి. **కుమ్మరామ** రూ.చూ. కుమ్మరాము. వి. కుండలు కాల్చడానికి నిర్మించిన కట్టడం. **కుమ్మరామి** రూ. చూ. కుమ్మరాము. వి. కుండలు కాల్చడానికి నిర్మించిన కట్టడం. **కుమ్మరాము** రూ. కుమామం, కుమ్మరామ, కుమ్మరామి, కుమ్మరిఆమం. వి. కుండలు కాల్చడానికి నిర్మించిన కట్టడం. **కుమ్మరాముగోడ** వి. కుండలు కాల్చడానికి ఆముకు ముందుపైపు మట్టితోగాని, ఇటుకతోగాని, అర్ధచంద్రాకారంగా కట్టిన గోడ. **కుమ్మరావము** వి. కుమ్మరి కాల్చటానికి ఏర్పరచిన కుండలు మొ. వాని దొంతర. ఉ.హరి. 3.48 < కుమ్మర + ఆవము.

కుమ్మరం వి. కుమ్మరపని, కుమ్మరవృత్తి.

కుమ్మరాటకం చూ. కుమ్మర.

కుమ్మరామ చూ. కుమ్మర.

కుమ్మరామి చూ. కుమ్మర.

కుమ్మరాము చూ. కుమ్మర.

కుమ్మరాముగోడ చూ. కుమ్మర.

కుమ్మరావము చూ. కుమ్మర.

కుమ్మరి రూ. కుంబరి. చూ. కుమ్మర. వి. కుంభకారుడు. కుమ్మరవాడు. కాశీ. 2.99.

కుమ్మరిఆమం రూ. చూ. కుమ్మరాము. వి. కుండలు కాల్చడానికి నిర్మించిన కట్టడం. **కుమ్మరిచక్రం** వి. సారె, మట్టితో పాత్రలు చేయడానికి కుమ్మరి ఉపయోగించే చక్రం. **కుమ్మరిపని** రూ. కుంబరిపని. వి. మట్టిపాత్రలు చేసేవారి వృత్తి. **కుమ్మరిపెంకు** వి. మామూలుగా ఇళ్ళు కప్పడానికి వాడే చిన్న పెంకు. **కుమ్మరిపొయ్యి** వి. వంటచేయడానికి సారె మీదుగా కవిడిగా చేత్తో కుమ్మరి తయారు చేసే మట్టిపొయ్యి. **కుమ్మరిబట్టీ** వి. ఆముకుండలు కాల్చడానికి నిర్మించిన కట్టడం. **కుమ్మరిబింది** వి. కప్పుకుండ. **కుమ్మరిమట్టి** వి. కుమ్మరమన్ను. చెరువు, కుంటలు మొ. వాటి నుండి కుమ్మర్లు తెచ్చేబంకమట్టి. **కుమ్మరిమన్ను** రూ. చూ. కుమ్మరమన్ను. వి. వరదల్లో కొట్టుకొని వచ్చిన మెత్తని మట్టి. **కుమ్మరిమాన్నెం** రూ. చూ. కుమ్మరిమాన్యం. వి. తమకు చేసిన సేవకు పారితోషికంగా జమిందార్లు నవాబులు మొ. వారు కుమ్మర్లకు ఇచ్చినభూమి. **కుమ్మరిమాన్యం** రూ. కుమ్మరిమాన్నెం. వి. తమకు చేసిన సేవకు పారితోషికంగా జమిందారులు, నవాబులు మొ. వారు కుమ్మర్లకు ఇచ్చిన భూమి. **కుమ్మరిరాయి** వి. రాయిసర్సేటప్పుడు వాటిలోపల మోపుగా పెట్టుకొనే గుండ్రటి రాయి. **కుమ్మరివర** వి. అడుగు ఎత్తులో మూడు, నాలుగు అడుగుల కైవారంతోచేసిన మట్టివలయం. **కుమ్మరిసాన** రూ. చూ. కుమ్మరసాన. వి. కులాలచక్రం. **కుమ్మరిసారి** రూ. చూ. కుమ్మరిసారె. వి. సారె, మట్టిపాత్రను చేయటానికి కుమ్మరి ఉపయోగించే చక్రం. **కుమ్మరిసారె** రూ. కుమ్మరసారె, కుమ్మరిసారి, వి. 1. కులాలచక్రం. భార. ఉద్యో 4.116 ; 2. బాలక్రీడా విశేషం. **కుమ్మరిసెట్టి** వి. కుండలు మొ. మట్టిపాత్రలను తయారుచేసే కులానికి చెందినవాడు.

కుమ్మరించు రూ. కుమ్మలించు, క్రుమ్మరించు. స. క్రి. 1. మిక్కుటంగా వెలువరుచు. భీమ. 1.117. ఆము 4.83 ; 2. కుండమున్నగు వాటి నుంచి జలాది పదార్థాల్ని అధికంగా వెలువరుచు.

క. కుప్పరిసు, కుక్కరిసు, కుప్పళిసు. పైకెత్తినేల మీదికి విసరటం, త. కుముకుము. వ్యాపింపజేయు. కుప్పఉట్టల్లు. విసరటం, లేక కిందికి తోయటం.

కుమ్మరింత రూ. కుమ్మలింత. వి. దిగబోయటం, మల్లబంధ విశేషం. **కుమ్మరింపు**[1] వి. కుమ్మరించటం. హంస. 1.206.

కుమ్మరింత చూ. కుమ్మరించు.

కుమ్మరింపు[1] చూ. కుమ్మరించు.

కుమ్మరింపు[2] వి. మల్లబంధ విశేషం.

త. కుప్పరట్టల్లు. విసరటం లేక కిందికితోయటం.

కుమ్మరిలు రూ. కుమ్మరిల్లు. అ.క్రి. కుండలోనగు వాటినుంచి జలాదులు ఒక్కసారిగా పడు. హరి. పూ. 5.149.

కుమ్మరిల్లు రూ. చూ. కుమ్మరిలు. అ. క్రి. జలాదు లొక్కసారిగా వెలువడు, నీళ్ళుచిందు, కారు.

కుమ్మరు రూ. చూ. క్రుమ్మరు. అ. క్రి. తిరుగు, చరించు.

కుమ్మలి రూ. చూ. కుమ్మర. వి. కుమ్మరజాతి.

కుమ్మలించు రూ. చూ. కుమ్మరించు. స. క్రి. 1. మిక్కుటంగా వెలువర్చు ; 2. కుండ మొ. వాటినుంచి జలాది పదార్థాల్ని అధికంగా వెలువరుచు.

కుమ్మలింత రూ. చూ. కుమ్మరింత. వి. 1. దిగబోయటం ; 2. మల్లబంధ విశేషం.

కుమ్మి[1] రూ. కుమి[1]. వి. 1. కుసూల విశేషం, ఒకవిధమగు బొఱక. పండి. చ. 1.44 పు ; 2. కప్పుఎగరకుండా దాని మీద వేసేకట్టు.

త. కుమై. బట్టలబుట్ట ; కొమ్మై. బట్టలబుట్ట ; మ. కుమి. కుప్ప, దిబ్బ.

కుమ్మి[2] రూ. కుమి[2]. వి. చప్పట్లు కొడుతూ చేసేనాట్యం.

త. కుమ్మి. చప్పట్లు కొడుతూ పాడుతూ చేసేనాట్యం ; కొమ్మై, కొమ్మి, కొప్పి. చప్పట్లు కొడుతూ ఆడే ఒకఆట ; పో. చూ. కుమి.

కుమ్మిగోడ రూ. కుంబిగోడ. వి. బావికి కట్టిన గుండ్రటిగోడ.

కుమ్మిటి వి. పూలమొక్కలు పెంచడానికి 6 అంగుళాలనుంచి

18 అంగుళాల వరకు ఎత్తుగల మట్టికుండీ.

కుమ్మీలు రూ. చూ. కుంటీలు. వి.బ.వ. పిట్టగోడలు.

కుమ్ము[1] రూ. కుము, క్రుమ్ము, గుమ్ము[5]. వి. **1.** పోటు, దెబ్బ, దెబ్బలాట, జగడం. ఘటికా. 2.116 ; **2.** ఇబ్బంది. స. క్రి. **1.** పొడుచు. ప. చ. 2.59 ; **2.** నలగగొట్టు, దంచు. శేష. 3.37. మట్టిని పాకం చేయడానికి కాలితో బాగా తొక్కడం.

క. కుమ్ము, గుమ్ము. రోకలితో దంచు ; కొడ. కుమ్మ్- (కుమ్మి). చిలకటం, గిలకొట్టటం ; త. కుమ్మ్. రోటిలో నెమ్మదిగాదంచు ; కుమ్మై, కుఱు. రోటిలో నెమ్మదిగా దంచు, దంచటం ; కుఱ్ఱు. దంచు, కొట్టు, పోటు, కుట్టు, పొడుచు, కొట్టు, రోటిలో దంచినట్లు దంచటం, కుట్టు, పిడికిలితో నెత్తిమీదకొట్టు. పో. చూ. కుమి. ఎక్కువగా దంచు ; మ. కుమ్ము ; కో. కుమ్ (కుమి). రోటిలో వేసి మెల్లగాదంచు ; తొ. కుమ్ (కుమి). మెల్లగా దంచటం ; గోం. కురుమానా. రోటిలోదంచటం.

కుమ్ముకొను అ.క్రి. పొడుచుకొను. **కుమ్ముడిగడచు** (-కదచు) స.క్రి. మట్టినికుమ్మి దిమ్మిసతో అణగగొట్టు. **కుమ్ముదుమ్మగు** అ.క్రి. పగగొను, వైరపడు. **కుమ్ముపురుగు** రూ. చూ. కుమ్ముపురుపు. వి. ఒక జాతిపురుగు. **కుమ్ముపురువు** రూ. కుమ్ముపురుగు, కుమ్ముపుర్వు. వి. ఒక జాతిపురుగు. ప్రబంధ. 1.30. **కుమ్ముపుర్వు** రూ.చూ. కుమ్ముపురువు. వి. ఒకరకం పురుగు. **కుమ్ములాట** వి. దెబ్బలాట. **కుమ్ములాడు** అ.క్రి. పోట్లాడు, పోరు. శివరా. 4.27.

కుమ్ము[2] వి. **1.** పొట్టునిప్పు, కుకూలం. చంద్రాంగ. 4.167 ; **2.** పిడకనిప్పు, పిడకలతో వేసుకొనే చలిమంట.

పో.చూ. క. కుంబు. చెడిపోవు, పుచ్చిపోవు ; పో.చూ. తు. కుంబు. చెడిపోవు, పుచ్చిపోవు ; కుంబి. ఎండమావి ; త. కుంపి. వేడిబూడిద ; మ. కుంపి. కుంపిరి, ఎండమావి ; కుంపల్. లోపలి వేడి, కుమ్ము.

కుమ్ముకాఁచు రూ.చూ. కుమ్ముగాఁచు. అ.క్రి. పిడక మంటవద్ద చలి పోగొట్టుకొను. **కుమ్ముగాఁచు** రూ. కుమ్ముకాఁచు. అ.క్రి. చలిమంటచే శరీరాన్ని వెచ్చచేసికొను. శివరా. 4.27. **కుమ్ముసేయు** (-చేయు) స.క్రి. పొడుచేయు.

కుమ్ము[3] విశే. గూఢమైన.

కుమ్ముసుద్ది వి. **1.** సంకేతవృత్తాంతం, గూఢార్థం గల వంగతి ; **2.** పొడుపుకథ. **కుమ్ముసుద్దులు** వి.బ.వ. గుస గుసలు.

కుమ్ములు రూ.చూ. కుంటీలు. వి.బ.వ. పిట్టగోడలు, కుమ్మీలు.

కుమ్మె చూ. కుమ్ము[1]. వి. **1.** పోటు, పొడుపు. వేంక. పంచ. 2.105 ; **2.** గంటు, నొక్కు.

పో.చూ. క. కొమె. కాలటం మొదలెట్టు, అగ్గిలేక కోపం ; త. కుమై. కష్టం.

కుమ్మెనొక్కు అ.క్రి. గాయమగు. **కుమ్మెలువోవు** అ.క్రి. నొక్కులుపడు, గంట్లుపడు. ప్రభా. 5.62.

కుమ్మేయు స.క్రి. తాడు మొ. వాటితోగట్టిగా కట్టు.

< కుమ్ము[1] + వేయు.

కుయ రూ.చూ. కుయ్య[1]. వి. వరానికి అడ్డంగా వేసే ఇనప బద్ద లేదా కొయ్య.

కుయి రూ.చూ. కూయి. వి. మొర. భాగ. 10. పూ. 995. విశే. రక్షకమైన.

కుయిపెట్టు రూ.చూ. కుయివెట్టు. అ.క్రి. మొరపెట్టు. **కుయిపోవు** రూ. కుయివోవు. అ.క్రి. రక్షకంగా పోవు. రుక్మాం. 2.101. **కుయివెట్టు** (-పెట్టు) రూ. కుయిపెట్టు. అ.క్రి. మొరపెట్టు. ఆము. 2.43. **కుయివోవు** (-పోవు) రూ.చూ. కుయిపోవు. స.క్రి. విడిపించబోవు, రక్షించబోవు.

కుయిండ్లు రూ.చూ. కువ్విన్లు. వి.బ.వ. **1.** బల్ల ముంతలపైన మూయడానికి బుడబుడక మోస్తరుగాచేసిన మట్టి మూతలు ; **2.** పాత్రలు పడకుండా మూడువైపుల ఆపుగా పెట్టడానికి వాడే చిన్నమట్టి దిమ్మలు.

కుయిలు వి. కిటికీ లేదా వాకిలి చట్టాలు బిగించడానికి కొయ్య చివర వేసేతాలి.

కుయో రూ.చూ. కుయ్యో. వి. భయదుఃఖాదులతో చేసే ధ్వన్యనుకరణం, ఆర్తధ్వని యొక్క అనుకరణం.

కుయోమొరో రూ.చూ. కుయ్యొమొఱ్ఱో. వి. దుఃఖాదుల్లో చేసే ధ్వనికి అనుకరణం. **కుయోమొఱ్ఱో** రూ.చూ. కుయ్యొ మొఱ్ఱో. వి. భయదుఃఖాదులలో చేసే ఆర్తధ్వనియొక్క అనుకరణం. ద్వి.సా.చ. 3.158.

కుయ్య[1] రూ. కుయ, కుయ్యి[3]. వి. చక్రం కుండ అరగకుండా ఉండడానికి ఇరుసును దూర్చే రంధ్రానికి వెలివైపునా లోవైపునా వేసిన ఇనప కట్టు, వరానికి అడ్డంగా వేసే ఇనప బద్దీ లేదా కొయ్యపట్టి, **2.** గానుగ దూలానికి చివర బిగించే 'S' ఆకారపు ఇనపకొక్కెం.

కుయ్యమొల వి. కొయ్యతో చేసినమేకు.

కుయ్య[2] రూ. కుయ్యి[1], కుయ్యెన. వి. **1.** బల్లముంతలపైన మూయడానికి బుడబుడక మోస్తరుగా చేసిన మట్టిమూత, పాలకుండలమీద పెట్టేమూత ; **2.** పాత్రలు పడకుండా మూడువైపుల ఆపుగా పెట్టడానికి వాడే చిన్నమట్టిదిమ్మ.

కుయ్యచిప్ప వి. పాలకుండల మీద పెట్టేమూత. **కుయ్య మూకుడు** వి. **1.** పాలకుండల మీద పెట్టేమూత ; **2.** గోడల్లో నేలలో డబ్బులు, నగలుపూడ్చి పెట్టి దాచుకోడానికి ఉపయోగించే మట్టిపాత్ర.

కుయ్యంరాయి రూ. కుయ్యాంరాయి. వి. రాతితో కట్టిన ఆర్చి, మధ్యలో బలం కోసం బిగించిన పెద్దరాయి.

కుయ్యంరౌతు వి. కుయ్యంరాయి. రాతితో కట్టిన ఆర్చి మధ్యలో బలంకోసం బిగించిన పెద్దరాయి.

కుయ్యవెత్తు స.క్రి. అచ్చుకట్టేటప్పుడు, కిందిపడిదారాలు పైవడి వారాలతో లంకె పడేటట్టు పైకితీయు.

కుయ్యన్న వి. పనికిమాలిన వాడు, ఎంబెన్న.

కుయ్యాంరాయి రూ.చూ. కుయ్యంరాయి. వి. రాతితో కట్టిన ఆర్చి మధ్యలో బలంకోసం బిగించిన పెద్దరాయి.

కుయ్యాంకట్ట వి. కిటికీ రెక్కల్ని బంధిస్తూ గుండ్రంగా తిరగ డానికి వీలుగా అమర్చబడిన చిన్నగడియ.

కుయ్యాడు చూ. కుయ్యి[2].

కుయ్యాలించు చూ. కుయ్యి[2].

కుయ్యి[1] రూ.చూ. కుయ్య[2]. వి. పాలకుండలమీద పెట్టే మూత.

కుయ్యి[2] రూ.చూ. కూయి. వి. **1.** మొర, ఆర్తధ్వని. భార. విరా. 3.19 ; **2.** దీనాలాపం, అల్పవచనం. వాల్మీ. 2.120. అ.క్రి. ఉచ్చరించు.

కుయ్యాడు అ.క్రి. **1.** మొరపెట్టు. మొల్ల. సుందర. 70 ; **2.** బిచ్చమడుగు ; **3.** కోయు ; **4.** కూయిడు, కూయు. **కుయ్యాలించు** స.క్రి. మొరవిను. భాగ. 8.95. **కుయ్యిడు** అ.క్రి. కోపాదులచేకేకలువేయు, అరచు, మొరపెట్టు. పండి.చ. 1.43. స.క్రి. మొరపెట్టి అడుగు. బ్రహ్మో. 2.64.

కుయ్యి[3] రూ.చూ. కుయ్య[1]. వి. బండిచక్రం తయారీలో వాడే వంపు కొయ్య.

కుయ్యు రూ.చూ. కూయు. అ.క్రి. **1.** (పక్షి) కూయు. రాధికా. 2.131 ; **2.** అర్థించు, బిచ్చమడుగు. సానంద. 2.81 ; **3.** మొరపెట్టు. సానంద. 3.170.

కుయ్యేవ రూ.చూ. కుయ్య[2]. వి. **1.** పాలకుండలమీదపెట్టే మూత ; **2.** కవిలి.

కుయ్యో రూ. కుయో. వి. కుయో, భయదుఃఖాదుల వలని ఆర్త ధ్వనుల అనుకరణం. సానంద. 3.170.

కుయ్యోమొరో రూ.చూ. కుయ్యోమొఱ్ఱో. వి. (భయదుఃఖాదులలోచేసే) ఆర్తధ్వనియొక్క అనుకరణం. **కుయ్యోమొర్రో** రూ.చూ. కుయ్యోమొఱ్ఱో. వి. (భయదుఃఖాదులలో చేసే) ఆర్తధ్వనియొక్క అనుకరణం. **కుయ్యోమొఱో** రూ.చూ. కుయ్యోమొఱ్ఱో. వి. (భయదుఃఖాదులలో చేసే) ఆర్తధ్వనియొక్క అనుకరణం. భాగ. 8.219. **కుయ్యోమొఱ్ఱో** రూ. కుయోమొరో, కుయోమొఱ్ఱో, కుయ్యోమొరో, కుయ్యోమొర్రో, కుయ్యోమొఱో. వి. (భయదుఃఖాదులలోచేసే) ఆర్తధ్వనికి అనుకరణం. త. కుయ్యో-మొఱై. ఆర్తధ్వనియొక్క అనుకరణం, ధ్వన్యనుకరణశబ్దం ; కుయిల్. పిలుచు ; కూ. కూత ; మొఱై. మొర.

కుర రూ.చూ. కుఱ్ఱ. వి. చిన్నఎద్దు. విశే. చిన్న.

కురదుడ్డె రూ.చూ. కుర్రదుడ్డె. వి. కుర్రదూడ.

కురం రూ.చూ. కురుమ[2]. వి. నిడుపైనఉన్ని.

కురకమ్మి రూ.చూ. కురచకమ్మి. వి. బండిలో పరంలోని అడ్డపట్టె.

కురంగవాము వి. కురంజిఓమంవిత్తనాలు.

కురచ[1] రూ.చూ. కుఱుచ. విశే. పొట్టి.

కురచకమ్మి రూ. కురకమ్మి. వి. బండిపరంలోని అడ్డపట్టె. **కురచపట్టె** రూ. కురప్పట్టె వి. బండిపరంలోని అడ్డపట్టె.

కురచ[2] యా.చూ. ఖర్చు. వి. వ్యయం.

కురంజి వి. ఇరువదినాలుగు స్త్రీరాగాల్లో ఒకటి. ప్రబంధ. 95. — త. కుఱింజి. స్త్రీరాగవిశేషం.

కురంజియోమము (-ఓమము) రూ. కురంజివాము. వి. ఖురాసానివాము, ఒకరకంవాము.

త. కురాచాని - యోమమ్. వాము ; కురాచాని ; మ. కురాసాని. వాము.

కురంజివాము రూ.చూ కురంజియోమము. వి. ఖురాసాని వాము.

కురంట చూ. కుఱంగలి అవ్య.ప్రా. చెంగట, దగ్గర.

కురంటి వి. మత్స్యవిశేషం.

కురదల రూ.చూ. కురదా. వి. వెలితి, తక్కువ, లోటు.

కురదా రూ. కురదల. వి. **1.** వెలితి, తక్కువ, లోటు ; **2.** మిగిలిన.

కురప్పట్టె రూ.చూ. కురచపట్టె. వి. బండిపరంలోని అడ్డపట్టె.

కురబ రూ.చూ. కురుమ[2]. వి. అడవిజాతివారు, కురవ.

కురమ[1] రూ.చూ. కురుమ[2]. వి. **1.** నిడుపైనఉన్ని : **2.** ఒకఅడవిజాతివారు.

కురమకుంచె రూ. కుర్మకుంచె. వి. అంబరిపెట్టిన ఉన్ని పడుగును దువ్వేకుంచె, గొంగళ్ళునేసే కురమవాళ్ళది. ఏడె గడ్డివేళ్ళ(పురి) కూర్చినట్టినకుంచె. **కురమగొల్ల** రూ. కురుప గొల్ల. వి. దుప్పట్లు నేసే గొల్లవారు. **కురమగ్గం** రూ. కుర్మ మగ్గం. వి. ఉన్నిగొంగళ్ళునేసే మగ్గం. **కురమలు** వి.బ.వ. ఉన్నితో గొంగళ్ళునేసే ఒకతెగప్రజలు.

కురమ[2] వి. ఒకవిధమైనవ్యాధి.

కురమాడు రూ.చూ. కుఱుమాడు. వి. కొప్పును కోణాకారంగా కిందికి రానురాను విశాలంగా ఉండే పెంకుకప్పు, ఇంటి పొణక పైకప్పు.

కురము రూ.చూ. కురుమ[1]. వి. పశువులకు కలిగే శీతరోగం.

కురవ రూ.చూ. కురువ. **1.** కొండప్రాంతం, మెట్టప్రదేశం ; **2.** గొర్రెలకాపరి.

కురవకొర రూ.చూ. కురవకొర్ర. వి. చాములమాదిరిగా ఉండే ఒకరకం ఆహారధాన్యం. **కురవకొర్ర** రూ. కురవ కొర. వి. చాములమాదిరిగాఉండే ఒకరకం ఆహారధాన్యం. **కురవకోడి** రూ. కురవకోడె. వి. సుమారురెండేళ్ళ ప్రాయం లో ఉన్న ఎద్దు లేదా ఆబోతు. **కురవకోడె** రూ.చూ. కురవ కోడి. వి. సుమారు రెండేళ్ళప్రాయంలోఉన్న ఎద్దు లేదా ఆబోతు. **కురవరాగి** రూ. కురుపరాగి, కురుబరాగి. వి. నల్లగింజరకం రాగి.

కురవకపులు(గు వి. మండపిచ్చుక, ఖంజనం.

కురస రూ.చూ. కుఱుచ. విశే. పొట్టి.

కురసాని రూ.చూ. కురాసాని. విశే. ఖురాసాన్‌దేశసంబంధి. హంస. 5.152.

కురాకు రూ.చూ. కూరాకు. వి. **1.** మాంసం ; **2.** ఆకుకూర.

కురాడము రూ. కురాళము. ఖురాళము. వి. మంచపుపందిరిగుడ్డ, చప్పరం. పాంచాలీ. 5.10.

ఉ. కురాద్. వస్త్రం; పార. కురాద, కురాడ్, కరాద్. వస్త్రం.

<ఉ. కురాద్.

కురాను రూ.చూ. ఖురాను. వి. మహమ్మదీయుల మతగ్రంథం, ఖురాను.

కురాళము రూ.చూ. కురాడము. వి. మంచపుపందిరిగుడ్డ. శుక. 4.22.

కురాసాని రూ. కురసాని, ఖురాసాని. వి. ఒకానొకదేశం. ఆము. 1.42.

పో.చూ. త. కురాచాని. నల్లకురంజిటమం ; పో.చూ. మ. కురాచాని. కురంజిటమం.

కురాసానిఓమము రూ.చూ. కురసానియోమము. వి. కురసానియోమం. **కురాసానిగందవొడి (-పొడి)** వి. కురసాని దేశసంబంధమైన బుక్కా. కకుత్థ్స. 1.139. **కురాసాని యోమము (-ఓమము)** రూ. కురాసానిటమము. వి. కురా సానిదేశంలో పుట్టిన ఓమం. ప్రబంధ. 6.40. ఆం.బా. 2.57.

కురికుడుము వి. కజ్జికాయ, కజాయం.

కురిచీ రూ. కురుజీ[2], కుర్చి, కుర్చీ. వి. కూర్చుండటానికుపయో గించేఉన్నతపీఠవిశేషం. రసిక. 1.61.

హిం.ఉ. కుర్సీ. కూర్చునేపీఠం.

క. కురిచి, కురచి, కురుని, కుర్చి. కూర్చునేపీఠం; తు. కుర్చి, కుర్చి ; త. కురిచ్చి, కురుచ్చి, కూర్చి ; మ. కుఋసి. సింహాసనం, గద్దె ; పర్జి. కుర్చి, కుర్జి ; బ్రా. కుర్చీ ; కువి. కూర్చి.

<ఉ. కుర్సీ.

కురిచీపీఁట వి. కురిచీవలె ఎత్తుకాళ్ళుగల పీట. మృత్యు. 3.75.

కురించి రూ.చూ. కూరిచి. అవ్య. గురించి, ఉద్దేశించి.

కురించు రూ.చూ. కురియించు. స.క్రి. వర్షింపచేయు, కురియ చేయు. భోజ. 5.323.

కురింజ వి. లతావిశేషం.

కురిడి రూ. కురిడీ. వి. లోపల నీరింకినకొబ్బరి.

క. కొబ్బె, గొఋబె. విత్తనంలో పప్పు, గుజ్జు ; తు. కొబ్బె, కొరంటు ; త. కొట్టై ; మ. కొట్ట. కొబ్బరి, ఆముదంపప్పు ; కొలా. గొఱ్ఱ ; కుర. గొటా. విత్తనం లోని పప్పు.

కురిడీ రూ.చూ. కురిడి. వి. లోపల నీరింకిన కొబ్బరి.

కురివి రూ.చూ. కుర్పె. వి. కలుపుతీసే సాధనం.

కురిపించు రూ.చూ. కుర్పించు. చూ. కురియు. స.క్రి. కురిసే టట్లు చేయు.

కురిపె రూ.చూ. కుర్పె. వి. పొడుగాటి తూముగల కొడవలి వంటి సాధనం, తవ్వగోల, దోకుడుపార.

కురిబల్ల రూ.చూ. కురిబిళ్ళ. వి. చిన్న అచ్చుబిళ్ళ.

కురిబిళ్ళ రూ. కురిబల్ల. వి. చిన్న అచ్చుబిళ్ళ.

కురిమిడి వి. మడిచుట్టువేసినకట్ట, గనిమ.

కురిమిడిగట్టు వి. గనిమ.

కురిమిండ వి. ఒకవిధమైన నత్తగుల్ల, శంబూక విశేషం. హంస. 4.186.

కురిమొలువు వి. నేలచీల్చుకొని అప్పుడే పైకివచ్చిన చిన్న మొలక.

కురియించు చూ. కురియు.

కురియు రూ. కుర్యు. అ.క్రి. **1.** వర్షించు. భార. ఆది. 5.3 ; **2.** ప్రసరించు. శివరా. 2.58 ; **3.** (జీర్ణ గృహాదులు) ఉరియు; స.క్రి. **1.** ఇచ్చు. భార.ఆది. 7.95 ; **2.** వర్షింప చేయు, కురియించు. భార. ఆది. 7.106 ; **3.** కలిగించు ; **4.** గుప్పించు,

క. కఱె. వర్షించు, వర్షింపజేయు ; కఱస. వర్షించు, వర్షింపజేయు. పో.చూ. కొలా. కూల్-కూట్. కొళాయి నుండి లేక పగిలిన పంపునుండి నీరుకారు ; కుల్-ఎన్. కారు ; కూల్-ఎన్. స్రవించు.

కురియించు రూ. కురించు. స.క్రి వర్షింపచేయు, కురియ చేయు. భార. అరణ్య. 3 206.

కురివిని వి. నేత పనివాళ్ళలో ఒక తెగ.

కురివింద వి. అలిచిప్ప, నత్తగుల్ల.

కురిసికె రూ. కుర్సక, కుర్సికె. వి. ఒకరకం తిక్క, గుంటక తోలేటప్పుడు పలుగుకు అంటుకొన్న చెత్తను తోసే పరికరం.

కురు రూ చూ. కుఱువు[1]. వి. తొడ, ఉరువు.

కురుక రూ.చూ. కూరుకు. వి. నిద్ర.

కురుకు రూ.చూ. కూరుకు. వి. నిద్ర.

కురుకుట్టుబద్ద వి. పూరింటిఆకు కప్పుకట్టడానికి వాడే పరికరం.

కురుగు రూ.చూ. కుఱువు[1]. వి. తొడ, ఊరువు.

కురుచ రూ.చూ కుఱుచ. వి. పొట్టిగా ఉండే భాగం. విణ. పొట్టి.

కురుచకత్తు వి. క్రయం కావించటానికి ఇచ్చిన ఉత్తర్వు.

కురుచకుండ వి. దిష్టి తగలకుండా ఇంటిమీద, గడ్డివాములపై పెట్టే పొట్టికుండ.

కురుజీ[1] వి. చిన్న కంట్లం.

కురుజీ[2] రూ.చూ. కురిచీ. వి. ఆసనం, గంత.

కురుజు[1] వి. **1.** ఒకజాతి డేగ. పి. శకు 1.110 ; **2.** ఒక విధమైన బాణసంచు. హంస. 3.29 ; **3.** ఈకలు రాల్చిన పక్షి. ఆం.బా. 2.98.

పో.చూ.త. కురుకు. పక్షి, నారాయణ పక్షి, కొంగ.

కురుజు[2] వి. మదువు, జున్ను.

పో.చూ.త. కుఱించి. పర్వతప్రాంతం.

కురుజుతేనె వి. ఒకరకపు స్వచ్ఛమైన తేనె. ప్రబంధ. 112.

కురుఁజు వి. **1.** దూలంమీది గుజ్జు. ఆము. 2.17 ; **2.** స్థిర రథం, రథంవలె ఎత్తుగాకట్టిన ఒకవిధమైన కట్టడం. పను. 5.66. విణ. పొట్టి గుజ్జు. ఆం.బా. 2 123.

పో.చూ.క. కూయు, కూచ, దూలంమీది గుజ్జు ; గుజ్జు కుఱుజు, పో.చూ.తు. గుజ్జి, గుజ్జు. దూలం మీది గుజ్జు ; పో.చూ.త. కూమ్బుమ్. దూలంమీది గుజ్జు.

కురుఁజుతెలనాకు వి. తమలపాకుతీగ, తమలపాకు.

కురుడి వి. సంగీత స్వరస్థాయి భేదం. బసవ. 3.942.

కురుత వి. ఒకవిధమైన చేప.

పో.చూ.త. కుఱుమీల్. ఒకవిధమైన చేప.

కురుదా రూ.చూ. ఖుర్దా. వి. ఒకానొక దేశ భాగం.

కురునవు రూ.చూ. కుఱునూవు. వి. ఉష్ణప్రాంతాల్లో పెరిగే ఒక రకం నూనెగింజలచెట్టు.

కురునవ్వు రూ.చూ. కుఱునూవు. వి. నూనెగింజలచెట్టు.

కురునూగు రూ.చూ. కుఱునూవు. వి. ఉష్ణప్రాంతాల్లో పెరిగే ఒక రకం నూనెగింజల చెట్టు.

కురునూవు రూ. కుఱునూవు. వి. నూనెగింజలచెట్టు.

కురువ రూ.చూ. కురుమ[2]. వి. అడవిజీవులు, మేకలవాడు.

ఆం.భా. 2.284.

కురవగొట్టె రూ.చూ. కురుమగొట్టె. వి. దేహమందు నిడుపు బొచ్చుగల గొట్టె. **కురవగొల్ల** రూ.చూ. కురుమగొల్ల. వి. దుప్పట్లునేసే గొల్లవారు. **కురవరాగి** రూ.చూ. కురవ రాగి. వి. నల్లగింజరకం రాగి.

కురపీ రూ.చూ. కుర్పె. వి. కలుపుతీసే సాధనం.

కురవు రూ.చూ. కుఱుపు. వి. కురుపు, గడ్డ, బొబ్బ.

కురుబ రూ.చూ. కురుమ2. వి. 1. గొర్రెబొచ్చుతో కంబళ్ళు నేసే గొల్లజాతి ; 2. నిడుపైన గొర్రెబొచ్చు.

కురుబరాగి రూ.చూ. కురవరాగి. వి. నల్లగింజ రకం రాగి.

కురుబల్ల వి. పంటఆకుల బిగింపుకు వేసే అడ్డబద్ద.

కురుమ1 రూ. కురము. వి. పశురోగ విశేషం, పశునేత్రరోగ విశేషం. నవనాథ. 41.

క. కుఱి, కొఱి. గొఱ్ఱె, పొట్టేలు; పో.చూ.త. కుఱుంబాటు. పొట్టి బొచ్చుకలిగి మెలితిరిగిన కొమ్ములు గల గొర్రె.

కురుమ2 రూ. కురం, కురబ, కురమ1, కురుప, కురుబ, కురుమా1, కురువ2, కుర్మ, కుర్రం, కుర్వ2. వి. 1. గొర్రె బొచ్చుతో కంబళ్ళునేసే గొల్లజాతి; 2. నిడుపైన గొర్రెబొచ్చు.

క. కుఱుబ, కుఱబ, కుఱుంబ. గొల్లవాడు ; త. కుఱుంబర్. గొర్రెబొచ్చుతో కంబళ్ళు నేసే గొల్లజాతి ; కుఱుంపాటు. పొట్టి బొచ్చు కలిగి మెలితిరిగిన కొమ్ములు గల గొర్రె.

కురుమగొట్టె రూ. కురుపగొట్టె, కురువగొట్టె. వి. నిడుపైన ఉన్నిగలగొట్టె. **కురుమగొల్ల** రూ. కురుపగొల్ల. వి. కంబళులు నేసే గొల్లజాతి. **కురుమవా(డు** రూ. కురుమావా(డు. వి. కంబళ్ళు నేసే గొల్లవాడు.

కురుమట్టము రూ.చూ. కుఱుమట్టము. విణ. పొట్టి, వినమ్ర మయిన, కురుమట్టమయిన.

కురుమడి రూ.చూ. కుఱుమాడు. వి. కొప్పున కోణాకారంగా కిందికి రానురాను విశాలంగా ఉండే పెంకుకప్పు.

కురుమా1 రూ.చూ. కురుమ2. వి. కుర్మా, గొంగళ్ళు నేసేజాతి.

కురుమావా(డు రూ. చూ. కురుమవా(డు. వి. గొంగళ్లు నేసేవాడు.

కురుమా2 రూ. చూ. కూర్మా. వి. పలావు మొ. భోజనాల్లో నంజుడుగా ఉపయోగించే కూర.

కురుమాడిల్లు చూ. కురుమాడు.

కురుమాడు రూ. చూ. కుఱుమాడు. వి. పక్కవాకిలి ముందున్న పంచకొప్పున కోణాకారంగా, కిందికి రానురాను విశాలంగా ఉండే పెంకు కప్పు, ఇంటిపణక పైకప్పు.

కురుమాడిల్లు వి. పక్కపంచలు, పెంకుకప్పుగల ఇల్లు.

కురుమాపు విణ. పాత, కొద్దిగా మాసిన.

కురుమారు రూ. చూ. కుఱుమాడు. వి. ఇంటిపణకపైకప్పు.

కురుమింద వి. నత్తగుల్ల, ఎర్రచిల్లపురుగు.

కురులు వి.బ.వ. అలకలు, శిరోజాలు, తలవెంట్రుకలు. భార. విరా. 2.138. ఆం. భా. 2.145.

క. కురుళ్, కురుళు, కురుళ్ళు. శిరోజాలు ; తు. కుజిలు ; త. కురళ్, కుఱుళ్. స్త్రీయొక్క తలవెంట్రుకలు ; పో. చూ. మురు, మురి ; మ. కురళ్.

సం. కురుల-. జుత్తు ; ప్రా. కురుల-.

కురువ1 రూ. కురవ, కుర్వ1. వి. 1. మెరక, ఉన్నతస్థలం. ఏండి. ఒ. 5.343 ; పు. 2. కొండమీద ఏర్పడిన కాలి త్రోవ.

క. కుఱువ. కొండ, దీవి ; పో. చూ. త. కుఱుటు. అరుగు, తిన్నె.

కురువ2 రూ. చూ. కురుమ2. వి. 1. ఉన్నినేసేజాతి ; 2. గొర్రెల్ని మేకల్ని పెంచుకొనే జాతి. **కురువగొట్టె** రూ. చూ. కురుమగొట్టె. వి. శరీరంపై ఎక్కువ బొచ్చు పెరిగే ఒక తెగగొర్రె.

కురువడములు రూ. కురువడాలు, కురువులు. వి.బ.వ. అక్కుళ్ళు, ధాన్య విశేషం. హంస. 4.128.

పో. చూ. త. కురువి-క్, కార్. ధాన్యవిశేషం ; కురువి-వాతాన్, కుఱువై ; మ. కుఱువ. ధాన్య విశేషం.

కురువడాలు రూ.చూ. కురువడములు. వి.బ.వ. ధాన్యవిశేషం. అక్కుళ్ళు.

కురువాటం వి. కొప్పున కోణాకారంగా కిందికి రానురాను విశాలంగా ఉండే పెంకుకప్పు.

కురువింజిచెట్టు చూ. గురువింద. వి. కురువిందచెట్టు.

కురువుఉన్ని చూ. కురువ2. వి. సారెకుపెట్టే మన్ను తయారీకి వాడే గొర్రెబొచ్చు.

కురువులు రూ. చూ. కురువడములు. వి.బ.వ. ధాన్యవిశేషం, అక్కుళ్ళు.

కురువెంద వి. గరుకుగా ఎర్రగా ఉండేకాండం కలిగి అందమైన పూలుపూసే ఒకతీగ (Hiptage Madablota).

కురువేరు రూ. కుఱువేలు. వి. కేశం. యయా. 5.98.

క. కురుబేర్, కుళావేర్. హ్రీబేరం ; త. కుఱు-బేర్.

కురువేరుదంటనారి వి. మన్మథుని నాలుగవ వింటినారి.

కుర్చ రూ. చూ. కుఱుచ. విణ. పొట్టి, పొడవుగాలేని. ద్వి. భల్లా. 2.37 ; వి. 1. కొద్దికాలం ; 2. పొట్టిఅచ్చు ; 3. లొచ్చు ; 4. అశ్వగతి విశేషం.

కుర్చి రూ.చూ. కురిచీ. వి. 1. అరుగుకు ఒకవైపున ఆనుకోడానికి వసతిగా కట్టిన వంపుగా ఉండే ఒకభాగం ; 2. భూమట్టానికి పైన పునాది గోడమీదనుంచి శాల్తీలకిందిభాగం వరకు కట్టినగోడ ; 3. తులసి కోటదగ్గర కట్టిన తక్కువ ఎత్తుగల చిన్నఅరుగు.

కుర్చిగద్దె వి. రాతిస్తంభాలకింద ఆధారంగాను, అలంకారంగానుపెట్టే మలచిన రాతిపీట. **కుర్చిమట్టం** వి. భూమట్టానికి పైనపునాది గోడమీదనుంచి శాల్తీలకింది భాగంవరకు కట్టబడిన గోడ. **కుర్చిరాయి** రూ. కుర్సిరాయి. వి. రాతికూచాలకూ, స్తంభాలకూ అడుగు భాగంలో మోపుకింద ఉంచబడిన గుంటగల బండరాయి. **కుర్చిరౌతు** రూ. చూ. కుర్చీ రౌతు. వి. రాతికూచాలకు, స్తంభాలకు అడుగుభాగంలో మోపుకింద ఉంచబడిన గుంటగల బండిరాయి కుర్చి.

కుర్చీ రూ. చూ. కురిచీ. వి. 1. కూర్చోటానికి ఉపయోగించే

పీఠ విశేషం. 2 మొగరం మీద దూలం కిందుగా పెట్టిన పీట

కుర్చీపట్టా వి. పడకకుర్చీలకు వాడేదళసరి గుడ్డ. కుర్చీ రౌతు రూ. కుర్చిరౌతు. వి. రాతికూచాలకు, స్తంభాలకు అడుగుభాగంలో మోపుకింద ఉంచబడిన గుంటగలరాయి.

కుర్చు అ. క్రి. కురియు, ధారగాజారు.

కుర్తక వి. చివాసీ, రత్నకంబళి.

హిం. ఉ. అర. పార. కుర్తక్. వస్త్రవిశేషం.

<ఉ. కుర్తక్.

కుర్తా వి. వదులుఅంగీ, కుడతా.

హిం. ఉ. పార. కుర్తా అంగీ ; మరా. కుడతా.

<ఉ. కుర్తా.

కుర్ని వి. కూచాల మీద అర్ధచంద్రాకారపు సొట్టలాగా మలిచిన గుంట.

కుర్నిచెట్టి రూ. చూ. కుర్నిసెట్టి. వి. నేతపనిచేసే దేవాంగుల్లో పెట్టుబడి దారు.

కుర్నిసెట్టి (-చెట్టి) రూ. కుర్నిచెట్టి. వి. నేతపనిచేసే దేవాంగుల్లో పెట్టుబడి దారు.

కుర్పించు రూ. కురిపించు. చూ. కురియు. స. క్రి. కురిపించు, కురియించు. బసవ. 4.123.

కుర్పె రూ. కరిపి, కురిపె, కురుపీ. వి. కలుపుతీసే సాధనం.

కుర్మ రూ. చూ. కురుమ². వి. 1. గొర్రెబొచ్చుతో కంబళ్ళు నేసేగొల్లజాతి ; 2. నిడుపైన గొర్రెబొచ్చు.

కుర్మకుంచె రూ. చూ. కురమకుంచె. వి. అంబలిపెట్టిన ఉన్నిపడుగును దువ్వేకుంచె, గొంగళ్ళు నేసేకురమవాళ్ళు ఉపయోగించే కుంచె. కుర్మమగ్గం రూ. చూ. కురమమగ్గం. వి. ఉన్నిగొంగళ్ళు నేసే మగ్గం.

కుర్మట్టము రూ. చూ. కుఱుమట్టము. విశ. పొట్టి, వినమ్రము యిన. వి. పొట్టిగాఉండి బలిసినవ్యక్తి.

కుర్మా రూ. చూ. కూర్మా. వి. పలావు మొ. భోజనపదార్థాల్లో నంజుడుగా ఉపయోగించేకూర.

కుర్యు రూ. చూ. కురియు. అ. క్రి. 1. వర్షించు. పండి. చ. 1.43 ; 2. (జీర్ణమైన గృహాదులు) ఉరియు.

కుర్ర రూ. చూ. కుఱ్ఱ. వి. 1. చిన్నఎద్దు ; 2. బాలుడు. విశ. చిన్న.

కుర్రదుద్దె రూ. కురదుద్దె, కుర్రదూడ, కుర్రదూడె. వి. లేతదున్న, కుర్రదూడ. కుర్రదూడ రూ. చూ. కుర్రదుద్దె. వి. లేతదున్న. కుర్రదూడె రూ. చూ. కుర్రదుద్దె. వి. లేతదున్న, కుర్రదూడ, కుర్రనజ్జు.

కుర్రం రూ. చూ. కురుమ². వి. 1. గొంగళ్ళు నేసేజాతి ; 2. నిడుపైన గొర్రెబొచ్చు.

కుర్రమిల్లి వి. జలుబు.

కుర్వ¹ రూ. చూ. కురువ¹. వి. కొండ ప్రాంతం, మెట్ట ప్రాంతం.

కుర్వ² రూ. చూ. కురుమ². వి. గొర్రెలకాపరి.

కుర్వకము వి. కురవకం, ఎర్రగోరింట. కు.సం. 5.23.

సం. కురవక-. ఎర్రగోరింట, ఎర్రచేమంతి.

<సం. కురవక-.

కుర్సిక రూ. చూ. కురిసికె. వి. ఒకరకంలిక్కి, గుంటక తోలేటప్పుడు పలుగుకు అంటుకొన్న చెత్తనుతీసేపరికరం.

కుర్సికె రూ. చూ. కురిసికె. వి. ఒకరకంలిక్కి, గుంటక తోలేటప్పుడు పలుగుకు అంటుకొన్న చెత్తను తీసేపరికరం.

కుర్సిరాయి రూ. చూ. కుర్చిరాయి. వి. రాతికూచాలకూ, స్తంభాలకు అడుగు భాగంలో మోపుకింద ఉంచబడిన గుంటగల బండరాయి.

కుర్సీదారు వి. భూమట్టానికి పైనపునాదిగోడ మీదనుంచి గాల్లీలకింది భాగంవరకు కట్టబడిన గోడ.

కుఱకుఱ చూ. కుఱ్ఱ విశ. అత్యల్పమైన, మిక్కిలి తక్కువైన. రామాభ్యు. 6.234.

క. కుఱు. అల్పత్వం : త. కుఱుమై. పొట్టితనం : మ. కుఱు. చిన్న, పొట్టి.

కుఱంగలి రూ. కుఱుంగలి. వి. లౌ. సామీప్యం. భార. ఆది. 7.156. విశ. సమీపం, చేరువైన. భార. ఆది. 8.163.

త. కుఱుక్కు. దగ్గరదూరం, కుఱుమై. సామీప్యం : మ. కుఱుక్కుక. దగ్గరచేయు.

కుఱచ రూ. చూ. కుఱుచ. విశ. చిన్న, పొట్టి.

కుఱినువ్వు రూ. చూ. కుఱునూవు. వి. తిలసస్యభేదం.

కుఱినూవు రూ. చూ. కుఱునూవు. వి. తిలసస్యభేదం.

కుఱు విశ. 1. పొట్టి ఆము. 4.58 ; 2. కొంచెం. ద్వి. సారంగ. చ. 35.

క. కుఱు, కిఱి. పొట్టి ; తు. కుఱు ; త. కుఱు. పొట్టి ; మ. కుఱు ; కో. కుర్గ, కుర్ ; తా. కుఱ్క-. (కుఱ్కి) ; కొండ. గుఱ్ఱి, గుర్రిక ; కుఇ. క్రొపక (<కోఃక్ప-. క్రోక్ప) ; బ్రా. ఘుడ్డూ. గుద్దూ.

కుట్టుసురు వి. కొంచెం మిగిలి ఉన్న ప్రాణం. త. కుఱ్ఱు ఉయిర్. కొనప్రాణం. <కుఱు + ఉసురు. కుట్టూపిరి వి. కొనఊపిరి, కొనప్రాణం. <కుఱు + ఊపిరి. కుట్టూరుపు రూ. కుట్టూర్పు. వి. కొంచెం మిగిలి ఉన్న ప్రాణం, కొన ఊపిరి. <కుఱు + ఊరుపు. కుట్టూర్పు రూ. చూ. కుట్టూరుపు. వి. కొంచెం మిగిలి ఉన్న ప్రాణం, కొనఊపిరి <కుఱు + ఊర్పు. కుఱుగడ వి. ఒకానొక యుద్ధ సాధనం. జైమినీభా. 5.20. కుఱునువ్వు రూ. చూ. కుఱునూవు. వి. తిలసస్య భేదం, చిన్నజాతి నువ్వు. హంస. 4.127. త. చిఱ్ఱి. తిలసస్య భేదం. కుఱునూవు రూ. పరునువు, పరునువ్వు, కురునూగు, కురునూవు, కుఱినువ్వు, కుఱినూవు, కుఱునువ్వు. వి. చిన్నజాతి నువ్వు, ఉష్ణమండలంలో పండే తైలసస్య విశేషం. కుఱుపంది వి. వనవరాహ భేదం, ఒకజాతి అడవి పంది. కుఱుమట్టము రూ. కురుమట్టము, కుర్మట్టము. విశ. పొట్టిగానూ పుష్టిగానూ ఉన్న. భాగ. 8.538. కుఱుమాడు రూ. కురమాడు, కురుమడి, కురుమాడు, దురుమూరు. వి. ఇంటి మూలకప్పు, పక్కవాకిలి ముందున్న పంచ, కొప్పున కోణాకారంగా కిందికి రానురాను విశాలంగా ఉండే పెంకు కప్పు, ఇంటి పొణకపై కప్పు. కుఱుమాపు రూ. చూ. కుఱుమాపుడు. విశ. కొంచెం మాసిన. శుక. 4.36. కుఱుమాపుడు రూ. కఱుమాపు విశ. కొంచెం మాసిన. భార. విరా. 1.291. కుఱుముష్టి వి. చిన్నజాతి ముసిడిచెట్టు. ద్వి. సారంగ. 2.80.

కుఱుమొల్ల వి. ఒకజాతి మొల్ల. ఇందు. 6.120.

కుఱుకు వి. పోగు, రాశి. భార.ద్రోణ. 4.83.

పో.చూ. త. కుఱుక్కు. దగ్గరకు రప్పించు.

కుఱుకులుగట్టు-(కట్టు) అ.క్రి. కుఱుకులుగొను, పోగగు. ద్వి.హరిశ్చ. పూ. 1842 పం. **కుఱుకులుగొను(-కొను)** అ.క్రి. కుఱుకులుగట్టు, పోగగు. భార.స్త్రీ. 2.8.

కుఱుకొను రూ.చూ. కుఱుగొను. అ.క్రి. త్వరపడు. అప్ప. 2.197.

త. కురుక్కమ్. ముడుచుకొనిపోవటం. పో.చూ. చురుక్క. త్వరగా < చుఱుంకు. ముడుచుకొనిపోవు; కుఱు కుఱ్- ఎనల్. త్వరపడటాన్ని తెలియజేసే ధ్వన్యనుకరణం; మ. కుఱుక్కుక. ముడుచుకొనిపోవు; బ్రా. కుర్రింగ్.

కుఱుగొను(-కొను) రూ. కుఱుకొను. అ.క్రి. త్వరపడు.

కుఱుఁగలి రూ.చూ. కుఱంగలి. వి.ఔ. సమీపం, చేరువ. వి. సమీపత, చేరువ.

కుఱుచ రూ. కురచ[1], కురస, కురుచ, కుర్చ, కుఱచ. విణ. చిన్న. భార.ఆరణ్య. 1.800. వి. 1. హ్రస్వొచ్చు. ఆం.భా. భూ. 57; 2. అచిరకాలం. ఆము. 6.31; 3. న్యూనత, కొదవ. సాంబ. 2.40; 4. అశ్వగతిభేదం. చంద్రాంగ. 2.70; 5. ఒకరకమైన యుద్ధనాట్యం.

క. కుఱచి, కుఱుచు, కూచు. చిన్నది; కొడ. కుర్క. చిన్నదిగా చేయు; త. కుఱుక్కమ్; మ. కుఱచ్చల్. అరుదు.

కుఱుచకావించు స.క్రి. తక్కువపరుచు. ఆము. 6.109. **కుఱుచది** వి. పొట్టిది. గుజ్జు, గిటక. **కుఱుచఁదనము(-తనము)** వి. గుజ్జు, గూను, పొరదు, గుజ్జతనం. **కుఱుచపడు** అ.క్రి. తగ్గు. **కుఱుచపఱుచు** స.క్రి. తగ్గించు. భాస్క.రా.సుందర. 48. **కుఱుచల** వి.బ.వ. నాట్యభేదం. **కుఱుచలుద్రొక్కు(-త్రొక్కు)** అ.క్రి. చిందులుతొక్కు, నర్తించు. వసు. 5.75. **కుఱుచసేయు(-చేయు)** స.క్రి. తక్కువపరచు. భార.విరా. 4.29.

కుఱుపు రూ. కురుపు. వి. అల్పవ్రణం, కురుపు. ఆం.భా. 2.129.

క. కురు, కురువు, కుర. కురుపు; కుఱువు; తు. కురి. కురుపు; త. కురు. కురుపు; కురుప్పు. మొటిమ; కురుప్పి(-ళ్-ప్ప్-). మొటిమలాగ చితికిపోవటం; కురు(ళ్-ప్ప్-). కనపడు, చితికిపోవు; మ. కురు. మశూచి, కురుపు; కురుప్పు. మశూచి; కువి. కూరు. కురుపు; కూఱ్జూ. ఒడిసెగడ్డలు; పర్జి. కుర్. చిన్నకురుపు; నా. కురుప్. మొటిమ.

కుఱువ రూ.చూ. కఱువ[2]. వి. మెరక, మెట్టనేల, కొండదారి.

కుఱువు[1] రూ. కురు, కురుగు. వి. ఊరువు, తొడ. భార.ఆది. 4.138.

కొడ. కొర్గ్. తొడ, త. కుఱంకు. తొడ; మ. కుఱకు. మృగాలతొడ; కుఱవు; గోం. కుర్కి, కర్కి, కుర్కీ. తొడ; కొండ. కుఱు; కుఇ. కుజు, కుజ్గు, కుజుగు. తొడ; కువి. కూడూ. తొడ; పర్జి. కుడు. తొడ; కొలా. కుడుగ్, కుడ్గ్, కుడ్గా, కుడుకుల్. తొడ; ఒల్లా. కుయుగ్; కురు. ఖొస్గా; మాల్తో. క్యొస్సె; బ్రా. కుట్ట్. నాకు, గతుకు.

కుఱువు[2] రూ. కుఱువ. వి. గుట్ట, గట్టు. పండిచ. 5.359.

కుఱువేఱు రూ.చూ. కురువేరు. వి. ఒకచెట్టు.

కుఱ్ఱ రూ. కుర, కుర్ర. వి. 1. కొడుకు. రం.రా.అయో. 125; 2. బాలుడు, పిల్లవాడు. భాగ. 7.370; 3. కోడె, ఎనుబోతు. విణ. చిన్న, లేత వయస్సుకల.

క. కుఱు. చిన్న; త. కుఱుమక్క. పిల్లలు; చిఱువన్. కొడుకు, బాలుడు; కుట్టన్. పిల్లవాడు, బాలుడు; మ. కుట్టన్. బాలుడు. పో.చూ. కుఱు. చిన్న; గోం. కుర్ర. కోడె; పర్జి. కుర్ర. దూడ; నా. ఖోడె; మాల్తో. కొరొ. శిశువు, బిడ్డ.

కుఱ్ఱఁడు వి. 1. బాలుడు, పిల్లవాడు. భాగ. 9.215; 2. చిన్నవాడు, లేతవయసువాడు. పరమ. వి. 1.139. **కుఱ్ఱతనము** వి. బాల్యం. **కుఱ్ఱది** వి. బాలిక. **కుఱ్ఱవాఁడు** రూ. కుఱ్ఱాడు. వి. బాలుడు. **కుఱ్ఱాడు** రూ.చూ. కుఱ్ఱవాఁడు. వి. బాలుడు.

కుఱ్ఱాఁడు చూ. కుఱ్ఱ.

కుఱ్ఱి వి. 1. ఆవు, గోవు. భార.ఆది. 5.218; 2. పాడిఆవు, గిడ్డి. భాగ. 10 పూ. 950.

క. కుఱి, కొఱి. గొర్రె, పొట్టేలు; త. కొఱ్ఱి. దూడ, లేగ; పో.చూ. కొఱి. గొర్రె; మ. కొఱ్ఱి. ఆడపిల్లి; పో.చూ. పర్జి. కుర్ర. దూడ.

కుఱ్ఱు[1] వి. కూత, మూలుగు. చంద్రాంగ. 2.81. అ.క్రి. కూయు, అరచు.

క. కురల్. అరచు. పో.చూ. తు. గురనె. కుక్క గుర్రుమనటం; గురుక్కట్టుని, గురుకుట్టుని. అరుచు; గురుగుట్టు, గురుగురు గురుక్క. పులిగర్జించటం; పో.చూ. త. కూఱు. గట్టిగా అరచు, మాట్లాడు; కుఱై. కుక్క మొరిగేటట్లు మొరుగు; కురల్. శబ్దం; కురై. కేకలువేయు, అరచు; కుఱుకుఱుప్పై. గురకపెట్టటం; మ. కుఱుకుక్కుక, కుఱుయ్యుక, కుఱుమ్ముక. పావురాల కూత; కూఱ్క్క. గురకపెట్టు; గోం. కుహుస్పనా. మొరుగు, గుర్రుమనే ధ్వని, కొండ. కుర్వ్. గురకపెట్టు; పర్జి. గుర్ర్, కూర్. మూలుగు; కొలా. గుర్గడిల్. మొరుగు; కురు. గుర్రార్. గర్జించు; బ్రా. ఘుర్రింగ్. గుర్రుమనే ధ్వని.

కుఱ్ఱు[2] వి. మిట్ట.

కుఱ్ఱుపడు(-పడు) అ.క్రి. చిట్టడవి ఏర్పడు.

కులకట్టు వి. కులాచారాలను అతిక్రమించి తప్పుచేసినవారిని పెద్దచేసే కట్టడి.

సం. కుల-. వంశం.

< సం. కుల- + కట్టు (మిశ్రస.)

కులకరణి రూ. కుల్కర్ని. వి. కరణం, గ్రామపు లెక్కలు రాసే ఉద్యోగి.

మరా. కుల్కర్ణీ.

< మరా. కుల్కర్ణీ.

కులకరించు రూ.చూ. కులుకరించు. అ.క్రి. సోనలువారు.

కులకుల వి. క్షుద్రక్రిముల బాహుళ్యాన్ని సూచించటానికి ఉప

యోగించే అనుకరణం. శృం.నై. 1.110.

ప్రో.చూ. క. కుల. గుంపు ; ప్రో.చూ. త. కులై. గుత్తి ; మ. కులెక్క. పళ్ళు మోసేవాడు ; కులచ్చు.

కులకులలాడు అ.క్రి. కులకులమను.

కులంగి వి. కొంగ.

కులపుత వి. మంచికులంలో పుట్టినవాడు, కులీనుడు.

నం. కులపుత్ర-. వంశోద్ధారకుడైన పుత్రుడు.

<నం. కులపుత్ర-.

కులపెద్ద వి. కులాచారాన్ని దాటినవారికి శిక్షనిర్ణయించే కుమ్మరి పినపెద్ద.

నం. కుల-. వంశం.

<నం. కుల-+పెద్ద. మిశ్రన.

కులబట్రాజులు రూ.చూ. కులభట్రాజులు. వి.బ.వ. తొగట వారిదగ్గర అడుక్కుతినేవాళ్ళు.

కులభట్రాజులు రూ. కులబట్రాజులు. వి.బ.వ. తొగటవాళ్ళ దగ్గర అడుక్కునేవాళ్ళు.

నం. కుల-.వంశం ; భట్ట-.పండితుడు ; రాజన్. రాజు.

<నం. కుల-+భట్ట-+రాజన్+-లు. మిశ్రన.

కులంబరము రూ. కులంబ్రము. వి. 1. కలగూరగంప ; 2. నంసార భారం ; 3. వినుగుదల.

కులంబిడ్డ వి. కుమ్మర్లను యాచించి వారి గోత్రాదుల్ని చెప్పే వాడు.

నం. కుల-.వంశం.

<నం. కుల-+బిడ్డ.

కులంబిడ్డోళ్ళు వి. కుమ్మర్లను యాచించి వారి గోత్రా దుల్ని చెప్పేవాడు.

<కులం బిడ్డ+వాళ్ళు.

కులంబిడ్డోళ్ళు చూ. కులం బిడ్డ.

కులంబ్రము రూ.చూ. కులంబరము. వి. 1. కలగూరగంప ; 2. నంసారభారం ; 3. వినుగుదల.

కులరాజు వి. కుమ్మరివాళ్ళ కులపెద్ద.

నం. కులరాజ-. వంశానికి రాజు.

<నం. కులరాజ (అర్థవిపరి.).

కులాకరము వి. అనహ్యం.

నం. కుల-. వంశం ; ఆకర-. స్థానం.

<నం. కులాకర-. (అర్థవిపరి.).

కులాయ రూ.చూ. కుల్లా[1]. వి. చిన్నటోపి, శిరాచ్ఛాదనం.

కులాయి రూ.చూ. కుల్లా[1]. వి. చిన్నటోపి, కుల్లాయి.

కులాయించు అ.క్రి. అభివృద్ధి పొందు.

కులాలు వి.బ.వ. తక్కువ జాతులు.

<నం. కుల-. వంశం, జాతి.

<నం. కుల-. (అర్థవిపరి.).

కులాసా రూ.చూ. ఖులాసా. వి. నంతోషం.

కులికించు చూ.కులుకు.

కులికిద్రం విణ. నికృష్టమైన.

కులిబి వి. మేకలు కాచుకొనే వాడు.

కులియ వి. చిన్నపిల్లలు ఆడుకోడానికి చేసే చిన్నమట్టి బుడ్డి.

కులిరు వి. చల్లదనం, శైత్యం. కు. నం. 5.149.

క. కుళిర్. చల్లదనం ; త. కుళిర్ ; మ. కుళిర్.

<క. కుళిర్.

కులిరుగొను (-కొను) అ.క్రి. శీతలమగు. చల్లబడు.

కులుకరించు చూ. కులుకు.

కులుకు రూ. కుల్కు. న.క్రి. 1. చేయిచేయి కలుపు. ఉ.హరి. 6.106 ; 2. పోయు, వేయు. కాశీ. 3.118 ; 3. కదిలించు. కాశీ. 3.152 ; 4. కలుగచేయు, పుట్టించు. వరాహ. 3.111 ; 5. వెదజల్లు, చిమ్ము, బయలుపరచు. కళా. 6.196 ; 6. రంగరించు. యయా. 4.25 ; 7. పూయు. హరిశ్చ. 1.10 ; 8. శృంగారపుగుదలిక కలది. ఉ.రా. 5.248 ; 9. చుంబించు. చంద్రాంగ. 1.10 ; 10. మనోజ్ఞం, ఒప్పిదం. నీలా. 1.27. అ.క్రి. 1. విలానంగా కదులు. శకుం. 3.21 ; 2. శోభించు, ఒప్పు. ఉ.రా. 4.163 ; 3. మిక్కిలి నంతోషించు. అచ్చరా బాల. 1.23 ; 4 ప్రకటమగు దశా 2.178. వి. 1. వలపు, ప్రేమ. కవిక. 5.31 ; 2. శృంగారపుగుదలిక. మను. 2.51 ; 3. విలానం, అందం, ఒప్పు. ఆం. భా. 1.139. విణ. 1. శృంగారపు గుదలికకల. పరమ. వి. 4.101 ; 2. అంద మైన.దశా. 1.71.

క. కులుకు. కదిలించు, నాటకాల్లోను, పాడేటప్పుడు చేసేనటన ; కుల్కు, కుకు్క. కులకు, కులికు ; కొడ. కులింగ్ (-కులింగి). కదిలించు. కులిక్ ; తు. కుర్కుని. కదిలించు ; త. కులుక్కు. రెండింటిని కదిలించుతూ కలపటం, కదిలించు, పైకి కిందకి కదిలించు ; కుల్యుకు. కదిలించు ; కులై. వదులగు ; మ. కులుక్కుక. కదిలించు ; కులుక్కు. కదిలించు ; కొండ. కుల్గ. కదిలించు, గుప్తదర్శి ; కుల్క్. కదిలించు ; కుఇ. కుల్(ఉ)ఇబ. చెదిరిపోవు ; బ్రా. ఖుల్కుమ్. మృదువైన, కంపం, వణకు ; ఖుల్. భయపడు.

కులికించు రూ.చూ. కుల్కించు. న.క్రి. ఒయ్యారంగా కది లించు. **కులుకరించు** రూ. కులకరించు. అ.క్రి. విజృంభించు. **కులుకుదనము(-తనము)** రూ.చూ. కుల్కుదనము. వి. కాంతి, శోభ. **కులుకు పువ్వులు** వి.బ.వ. అందమైనపూలు. **కులుకులాడి** రూ. కుల్కులాడి. వి. విలానంగలస్త్రీ. ఉ.రా. 5.248. <కులుకు+-లు+ఆడి : **కులుకులాడు** రూ. కుల్కులాడు. వి. విలానకాడు. <కులుకు+-లు+ ఆడు. **కులుకులు** వి.బ.వ. కుమ్మరి కుండలపై చేసేశిల్పం. హంన. 5.13.

కులువ వి. కోపవ్యాధి వాపు. ద్వి. పరమ. వి. 4.298.

త. కుళుప్పై. వాపు.

<త. కుళుప్పై.

కులువు రూ.చూ. కుళువు. వి. ఉంగరం రాయి.

కులువురాయి రూ.చూ. కుళువురాయి. వి. రాజావర్తమనే మణి విశేషం.

కుల్కర్ని రూ.చూ. కులకరణి. వి. కరణం.

కుల్కించు చూ. కుల్కు.

కుల్కు రూ.చూ. కులుకు. విణ. 1. శృంగారపు కదలిక కలిగిన. పరమ. వి. 4.101 : 2. అందమైన. వి. 1.

శృంగారపు కదలిక. ఉ.రా. 6.384; **2.** విలాసం, అందం, ఒప్పు, సారంగ. 2.129. అ.క్రి. **1.** శృంగారంగా కదలు. శుక. 1.440; **2.** ఒప్పు. మృత్యు. 1.13; **3.** మురియు; **4.** ప్రకటమగు. స.క్రి. **1** వెదజల్లు, చిమ్ము. కళా. 6.158; **2.** పోయు; **3.** కదలించు; **4.** రంగరించు; **5.** పూయు; **6.** తాకించు.

కుల్కించు రూ. కులికించు. స.క్రి. ఒయ్యారంగా కదల్చు, కులుకచేయు. మల్ల. భూ. వైరా. 56. **కుల్కుదనము (-తనము)** రూ. కులుకుదనము, వి. కులుకుదనం. చంద్రాంగ. 5.125. **కుల్కులాఁడి** రూ.చూ. కులుకులాఁడి. వి. కులుకులాడి. భోజ ను. **కుల్కులాఁడు** రూ.చూ. కులుకులాఁడు. వి. విలాసకాఁడు.

కుల్లకాల్పు వి. పుండలు మొ. ఎర్రగా కాల్చిన కాల్పు.

కుల్లస్సు రూ.చూ. ఖుల్లస్సు. వి. **1.** దోషం; **2.** రహస్యం.

కుల్లా[1] రూ. కులాయ, కులాయి, కుల్లాయి, కుళాయ, కుళాయి[1], కుల్లా, కుల్లాయ, కుల్లాయి, కోహలి, కోహళి, కోహళీ. వి. చిన్నటోపి, శ్రీనాథుని చాటువు.

సం. ఖోలక-.శిరస్త్రాణం; హిం. కులహ్, కుల్ హ్, కులాహ్. టోపీ; ఉ. పార. కులాహ్.

< ఉ. కులాహ్.

కుల్లా[2] రూ. ఖల్లా, గుల్లా. వి. **1.** రాళ్ళ వరసలకు మధ్యనున్న స్థలం; **2.** రాళ్ళగుట్ట.

కుల్లాయి రూ.చూ. కుల్లా[1]. వి. చిన్నటోపి.

కుల్లి రూ.చూ. కుల్లీ. వి. దాసుడు, సేవకుడు. ద.హిం.గా. సంపు. 5. గా.సం. 131.

కుల్లిమి రూ. కుల్లెము. వి. ఒకజాతిమలుగుపాము, పాపమీను. పరమ. వి. 4.298.

కుల్లీ రూ. కుల్లి, ఖుల్లి. చూ. కూలి. వి. దాసుడు, సేవకుడు. ద.హిం గా. సంపు. 10. గా సం. 751.

హిం. ఉ. కులీ. శ్రామికుడు.

< ఉ. కులీ.

కుల్లు విశ. సమస్తం, అంత.

హిం.ఉ. కుల్. సమస్తం.

< ఉ. కుల్.

కుల్లెము రూ.చూ. కుల్లిమి. వి. ఒకజాతిమలుగుపాము, పాపమీను.

కుల్లేరు వి. సిమెంటుపూసేవానిపనిముట్టు, తాపీ.

కుల్వార్ విశ. రైతువారి, ఆసామివారి.

కుల్వారిపట్ట వి. స్వంతంగా నిర్ణయించుకొనే పట్టా.

కుల్వారిపట్ట చూ. కుల్వార్.

కుళము వి. చెరువు, కోనేరు. చెన్నబసవ. 3.45.

క. కొళ, కొణ, కొళహె, కొలను; తు. కుళ; త. కుళమ్, మ. కుళ ; పో.చూ. సం. కూల-. ఒడ్డు.

< త. కుళమ్.

కుళాయ రూ.చూ. కుల్లా[1]. వి. టోపి. దశా. 7.133.

కుళాయి[1] రూ.చూ. కుల్లా[1]. వి. కుళ్ళాయి, టోపి. సీలా. 1.60.

కుళాయి[2] రూ. కొళాయి. వి. నీటిగొట్టం. సీలా. 1.60.

త. కుఱాయ్. గొట్టం.

కుళపు రూ. కులుపు. వి. ఉంగరంరాయి. చంద్రాంగ. 1.8.

కుళపురాయి రూ. కులుపురాయి. వి. రాజావర్త మనే మణివిశేషం, ఉంగరంరాయి.

కుళ్లగించు రూ. క్రుళ్లగించు. స క్రి. తవ్వు, పెల్లగించు, పురికొల్పు.

కుళ్లగింత వి. కుళ్లగించటం.

కుళ్లగింత చూ. కుళ్లగించు.

కుళ్లా రూ.చూ. కుల్లా[1]. వి. టోపి. రాజవా. 2.39.

కుళ్లాయ రూ.చూ. కుల్లా[1]. వి. చిన్నటోపి. సారంగ. 2.16.

కుళ్లాయి రూ.చూ. కుల్లా[1]. వి. **1.** చిన్నటోపి. చంద్రభా. 2.93; **2.** నవరం. సాంబో. 3.7.

కుళ్లికొను చూ. కుళ్లు.

కుళ్లు రూ.చూ. క్రుళ్లు. అ.క్రి. **1.** చెడు, పాడగు. చంద్రాంగ. 4.258; **2.** (మనసులో) దుఃఖించు. వేమ 2.189. విశ. కుళ్లిన, చెడిపోయిన, రామలిం.శ. 83; వి. **1.** చింత; **2.** కాపట్యం. కాలుష్యం; **3.** కుళ్ళినపదార్థం.

క. కొళె. కుళ్ళు; కొళెకు. కుళ్ళుదనం; కొళ. కుడ్. మెత్తబడు; తు. కురుపుని, కురుయుని, కుళిపుణి. కుళ్ళు, క్షీణించు; త. కుత్తె. ఎక్కువగాఉడుకు, మెనంపలెకడుగు; కుళకుళ. అధికమగు; కుఱకుఱ. నలిగిపోవు; కుఱ. మృదువైన; కూళ్. ద్రవాహారం; మ. కుజయుక. నాసబెట్టు; పో.చూ. గోం కుక్కనా. పనికిరాకుండాపోవు.

కుళ్లికొను రూ.చూ. క్రుళ్లుకొను. అ.క్రి. **1.** బాధపడు; **2.** లోనబాధపడు, **3.** అసూయపడు. **కుళ్లుకుళ్లు** రూ.చూ. కొళ్లుకొళ్లు. వి. దగ్గేటప్పుడుకలిగేధ్వనియొక్క అనుకరణం శివర.5.68; త. కుళ్-ళ్-ఇరుమల్. దగ్గు. **కుళ్లుకొను** రూ.చూ. క్రుళ్లుకొను. అ.క్రి. దుఃఖించు, పరితపించు. శుక. 2.563. **కుళ్లచవుడు** వి. గోధుమవర్ణంగలచవిటినేల. **కుళ్లడువాన** వి. ఎడతెగకుండా తుప్పరగా పడేవాన **కుళ్లదిండు** రాతగనిలోని ఆరోపొర. **కుళ్లపోతు** రూ. క్రుళ్లుపోతు. వి. దుఃఖశీలుడు, మనసులో ఎప్పుడూతపించేవాడు. **కుళ్లపోవు** అ.క్రి. అసూయపడు.

కువ రూ.చూ. కుప్ప[1]. వి. **1.** పప్పు, రాశి. భాగ. ఆది. 6 82; **2.** పాతర; **3** కోసినగడ్డినూర్చినధాన్యం మొ. వాటిరాసి.

కువతొక్కుళ్ళు రూ.చూ. కుప్పతొక్కుళ్ళు. వి.బ వ. చచ్చుగడ్డిలోనిగింజలు. **కువలపడు** రూ.చూ. కువలువడు. అ.క్రి. కుప్పకూలు, తెళ్ళిపడు. **కువలువడు (-వడు)** రూ. కువలుపడు. అ.క్రి. కుప్పకూలు, తెళ్ళిపడు. భార ఆది, 6.83.

కువకువ వి. కోకిలకూతకు ధ్వన్యనుకరణం. మను. 3.82.

క. కువి. అరచు; త. కూ. పావురాలకూత; కువా-క్-కువా-ప్-విన. అప్పుడే పుట్టినబిడ్డ ఏడుపును సూచించే ధ్వన్యనుకరణం; మ. కూ. గట్టిగాఅరచు.

కువాడము రూ. కువారము. కువాళము1, కువ్వాడము, కువ్వాళము. వి. **1.** కపటచేష్ట. ద్వి. హరిశ్చ. ఉ. 1904. పం. **2.** కాపట్యం. రాధా. 1.41; **3.** హాస్యం, పరియాచకం; **4.** వాహనపు వీపుపై కప్పేచిత్రవస్త్రం; **5.** ఓర్వలేని

తనం ; 6. కుచ్చితపువని.

పో.చూ క. కుహక, కుయిక, కువక, కొయక. మోసం చేయటం, మోసగాడు, మోసం.

కువాడి రూ. కువాళి. చూ. కువాడము. వి. మోసగాడు. ద్వి. పరమ. 7.523 పు.

కువారము రూ చూ. కువాడము. వి. కుళ్ళు, కుచ్చితబుద్ధి.

కువాళము[1] రూ చూ. కువాడము. వి. కపటచేష్ట. సారంగ.చ. 3 207. విశ. కపటి, కుత్సితుడు. అచ్చరా.సుందర. 119.

కువాళించు[1] స.క్రి. 1. మోసగించు ; 2. వశీకరించుకొను.

కువాళము[2] వి. వాహనంలోనగువాటిగొసెన. ఆం.భా. 2.159.

పో.చూ. క. కుల్వ, కూవె, కువ్వెయెల. నీటినుంచి తలను శరీరాన్ని కాపాడేకువ్వె, ఎండుటాకులు ; కువర. తెరముసుగు.

కువాళించు[2] స.క్రి. గొసెనగాచేయు, కప్పు. విక్ర. 8.24.

కువాళి రూ.చూ. కువాడి. చూ. కువాడము. వి. మోసగాడు. వైజ. 4.95.

కువాళించు[1] చూ. కువాళము[1].

కువాళించు[2] చూ. కువాళము[2].

కువి వి. మట్టితోచేసినఇడ్లీపాత్రల్లో ఇడ్లీతూకులకు ఆధారంగా ఉండే ఒడుగుభాగం.

కువిచిలు వి. మృత్పాత్రవిశేషం, ఒకరకంమట్టికుండ. హంస. 5.12.

పో.చూ. త. కువిచ్చ్. మృత్పాత్రవిశేషం.

కువిదపోవు స.క్రి. పండినగింజలువెంచు.

కువిలి రూ. కువ్విన. వి. 1. బల్లముంతల పైనమూయడానికి బుడబుడకమోస్తరుచేసిన మట్టిమూత ; 2. పాత్రలుపడకుండా మూడువైపులా ఆపుగాపెట్టడానికి వాడేచిన్నమట్టిదిమ్మ.

కువ్వ[1] రూ.చూ. కుప్ప[1]. వి. 1.రాశి, పోగు. ప్రబంధ. 186; 2. పాత్రల తయారీకి పాకంమట్టిని ఒకచోటచేర్చిన రాశి. 3. పరకల్ని పేర్చివెంటితోబిగించినదిబ్బ; 4. పాతర.

కువ్వ[2] రూ. కొవ్వ. వి. చక్రానికి ఇరుసునుదూర్చే రంధ్రానికి లోపలా బయటా వేసిన ఇనపకట్టు.

కువ్వ[3] రూ. కువ్వెన. వి. నాగవల్లి సామానుల్లో ఒకటి. హొన్నలు, గరాటు.

కువ్వవేల వి. కువకువలాడే నేల.

కువ్వాడము రూ.చూ. కువాడము. వి. 1. కాపట్యం ; 2. కపటచేష్ట.

కువ్వాళము రూ.చూ. కువాడము. వి. 1. కాపట్యం ; 2. కపటచేష్ట.

కువ్విన రూ.చూ. కువిలి. వి. పాలకుండలమీద పెట్టే మూత.

కువ్విన్లు రూ. కుయిండ్లు. వి.బ.వ. 1. బల్లముంతలపైన మూయడానికి బుడబుడక మోస్తరు చేసిన మట్టిమూత ; 2. పాత్రలు పడకుండా మూడువైపులా ఆపుగా పెట్టడానికి వాడే చిన్న మట్టిదిమ్మ.

కువ్వెన రూ.చూ. కువ్వ[3]. వి. నాగవల్లి సామానుల్లో ఒకటి, గరాటు.

కువ్వేయు రూ.చూ. కుప్పేయు. స.క్రి. పాకంచేసిన మట్టిని ఒకచోట రాశిగావేయు.

కుళకుళ వి. ఉల్లాసం యొక్క ధ్వన్యనుకరణం.

కుళమొద్దు రూ. కుశమొద్దు. వి. గానుగకట్టె తిరగడానికి ఆధారంగా నాటబడిన కొయ్యదుంప.

కుళలము విశ. 1. ఇరుకయిన ; 2. చిన్న

సం. కుశల-. సమర్థమైన, తగిన, తెలివైన.

<సం. కుశల- (అర్థవిపరి).

కుశాట వి. దారానికి గవ్వలు కూర్చి కొమ్ములకు దిగవేసే అలంకారం.

కుశాలు వి. సంతోషం, వేళాకోళం, కుశలం, అతిసంతోషం.

హిం. ఖుశ్. సంతోషం ; ఉ. కుశాద్, ఖుశీ. సంతోషం ; హిం.ఉ. ఖుసాల్, ఖుస్యాల్. సుఖస్థితి, ఆనందపడ్డవాడు.

క. కుశాలు. సంతోషం, కుశలం.

<ఉ. ఖుసాల్.

కుశిని రూ.చూ. కుసిని. వి. వంటయిల్లు.

కుశినివాడు రూ.చూ. కుసినివాఁడు. వి. వంటవాడు.

కుశీ రూ.చూ. ఖుశీ. వి. సంతోషం.

కుశమొద్దు రూ.చూ. కుశమొద్దు. వి. గానుగకట్టె తిరగటానికి ఆధారంగా నాటబడిన కొయ్యదుంప.

కుషాల్‌నామా రూ.చూ. ఖుశాలినామా. వి. క్షేమసమాచారాలు తెలియజేసే పత్రిక.

కుషీ రూ.చూ. ఖుషీ. వి. సంతోషం.

కుష్కి విశ. కఠోరమయిన.

హిం. ఖుశ్కీ. శుష్కత, నీరసత్వం, ఖుశ్క్. ఎండిన.

ఉ. ఖుశ్కి. ఎండినది, భూమి, కఠినమైనది, ఖుశ్క్. ఎండిన ; పార. ఖుష్క. కృత్రిమంగాని, పవిత్రమైన, కఠినమైన, ఎండిన ; ఖుషీ్క. ఎండినది, కఠినమైనది, భూమి.

<ఉ. ఖుష్కి.

కుష్టు రూ.చూ. కుస్టు. వి. కుష్ఠరోగం, పెద్దరోగం.

కుసం రూ.చూ. కుసుమ[1]. వి. 1. భూమిలో నాటుకొన్న గింజ పగిలి పైకివచ్చే భాగం, వరిజొన్న మొ.వాటి మొలక ; 2. తూర్పారపట్టేటప్పుడు దువ్వపారుగా పోయే రాగి (ధాన్యం) పొట్టు ; 3. డెల్టాలో పండే ఒకరకం పంట.

కుసంపొట్టు రూ.చూ. కుసుంపొట్టు. వి. కుసుమకాయల పొట్టు, ఆము పడుగులోకి ఉపయోగం.

కుసకుస వి. తోపిడి ధ్వన్యనుకరణ శబ్దం.

కుసమ[1] రూ.చూ. కుసుమ[1]. వి. డెల్టాలో ఎక్కువగా పండే వరిపంట.

కుసమ[2] రూ.చూ. కుసుమ[2]. వి. ఒకరకం నూనెగింజ చెట్టు.

కుసాలవట్టె వి కోడిపిటలబండి (ఒకరకం బండి)కి ఉన్న రెండో దిండు.

కుసి[1] రూ. గుసి. వి. 1. కుంచెంకోడు మొ. వాటి రంధ్రాల్లో దూరటానికి చెక్కిన పట్టె మొ. వాటిచివర, పట్టికాగ్రం, అవయవాల సంధి. చిత్ర. భా. 5.172 ; 2. మొదలు, మూలం. కవిత్స. 7.179 ; 3. చెక్కబిగింపుకు వాడే చిన్నకొయ్య

మేకు ; **4.** గానుగుమధ్య నాటిన మేకు ; **5.** వరి, జొన్న మొ. వాటిమొలక.

పో.చూ.క. కుసి, కుళుక. తలుపుకుండే పిడివంటి అలంకరణ వస్తువు.

కుసితలుపు రూ. గుసితలుపు. వి. కుసిమీద తిరిగే తలుపు. **కుసిమామతలుపు** వి. కుసిమీద తిరిగే తలుపు.

కుసి[2] వి. **1.** దుఃఖం ; **2.** కార్యం.

కుసిగుంపల(బెట్టు(-పెట్టు) స.క్రి. రచ్చలబెట్టు, శ్రమపెట్టు. **కుసిగుంపు** వి. శ్రమం, బాధ.వేంక.పంచ. 1 429. **కుసిగుంపు వడక** వి. అలస గమనం, మందగమనం. అష్ట మ.క. 5.236. పు. 24 పం.

కుసి[3] వి. కొడవలి, గుద్దలి, సెలగపార మొ. వాటి పార (పలుగు) ను కారు (క్ర)తో కలిపే ఇనపకొండి లేక కాడ.

కుసించు అ.క్రి. కృశించు, దుఃఖించు.

నం. కృశ్. క్షీణించు.

<నం.కృశ్ + -ఇంచు[3].

కుసిని రూ. కుశిని. వి. వంటయిల్లు.

పో. కుజిన్యా, కోజియ. వండబడ్డ ; ఫ్రె. క్వీజిన్. వంటయిల్లు ; క్వీజీనే. వంటవాడు ; స్పా. కోసేనా. వంటయిల్లు ; కోసెనిల్లా. చిన్నవంటగది.

త. కుసి. వంటవాడు.

<పో. కుజిన్యా.

కుసినివా(డు రూ. కుశినివాడు. వి. వంటవాడు.

కుసిలించు చూ. కుసులు[1].

కుసిలింత చూ. కుసులు[1].

కుసుం రూ.చూ. కుసుమ[1]. వి. ధాన్యవిశేషం.

కుసుంమాను రూ.చూ. కుబసంమాను. వి. నిలువుగుంజ, దోర్న పట్టెకు ఆధారంగా ఉండే నిలువుగుంజ.

కుసువి వి. వామనుడు, పొట్టివాడు, గిటక, గుజ్జ. ఆం. బా. 2.123.

త. కుచిని. చిన్నవస్తువు.

కుసుమ[1] రూ. కుసం, కునమ[1], కుసుం, కుసుమము, కూనం[3]. వి. **1.** కుసుంభావర్ణం, ఎరుపు మించిన పసుపువన్నె క్రీడా. 86 ; **2.** నుంక. ఆం.బా. 2.237 ; **3.** వుండులోని మొలక, **4.** డెల్టాలో ఎక్కువగా పండే ధాన్యవిశేషం.

నం. కుసుంభ-. కుంకంపువ్వు, కుసుంభక. ఒకరకం కూరగాయ ; ప్రా. కుసుంభ-. కుంకంపువ్వు, కుసుంభియా-. కుంకంపువ్వురంగుగల ; నే. కుసుమె. పసుపు పచ్చ ; అ. కుహుమ్. కుంకంపువ్వు ; ఒ. కుసుమ ; బీ. కుసుమ్. హిం. కుసుంభ్, కుసుంభా, కుసుంబ్, కుసుంబా, కుసుమ్. ముదురు ఎరుపురంగు, కుసుంభి, కుసుంబీ. కుంకం పువ్వుతో రంగువేసిన ; గు. కసుంబ్, కసుంబీ. కుంకంపువ్వుచెట్టు ; మరా. కుసుంబ్. ఎండిన కుంకంపూలు ; కుసుంబి. కుసుంభవృక్షం.

క. కుసుంబె ; త. కుసుంబం.

<ప్రా. కుసుంభియా-.

కుసుమపూరాజవాలు వి.బ.వ. ధాన్యవిశేషం. హంస. 4.128. **కుసుమపూవు** వి. కుసుంభపుష్పం. హర. 5.37.

కుసుమ[2] రూ. కుసమ[2], కుస్మ. వి. ఒకరకం నూనెగింజల చెట్టు. (Carthanus tinctovis).

కుసుమచెట్టు వి. ఒకరకం కలుపుమొక్క.

కుసుమము రూ. చూ. కుసుమ[1]. వి. ఎఱ్ఱరంగు. శృం.నై. 8.57.

కుసుమములు వి.బ.వ. ధాన్యవిశేషం. ఆము. 1.66.

కుసుము[1] వి. ఆర్తవం, ముట్టు.

నం. కుసుమ- పుష్పం ; ప్రా. పా. కుసుమ-; సిం. కిహుమ, కిసిమి, కిసుమ, కిహుమ, కుసుమ ; గు. కసిమ, కుసమ్.

<నం. కుసుమ- (అర్థవిపరి.).

కుసుము[2] స.క్రి. నూలుతడిపి (రంగు అద్దిన తరవాత నీళ్ళలో) జాడించు.

కుసుంపొట్టు రూ. కుసంపొట్టు. వి. కుసుమకాయలపొట్టు, ఆము పశుగులోకి ఉపయోగం.

కుసుంబపువ్వు రూ. చూ. కుసుంబాపువ్వు. వి. కుసుమపువ్వు.

కుసుంబా వి. కుసుంభవర్ణం, ఎరుపు మించిన పసుపువన్నె. వేంక. మా. 1.134.

నం. కుసుంభ-. కుంకం చెట్టు. హిం. కుసుంభ, ముదురు ఎరుపురంగు.

క. కుసుంబెబణ్ణ. ముదురు ఎరుపురంగు ; త. కుచుంబై. ఒకరకమైన పువ్వు, కుచుంబై. గులాబి రంగు ; కుచుంపా. గులాబిరంగు.

<నం. కుసుంభ - (అర్థవిపరి.).

కుసుంబాపువ్వు రూ. కుసుంబపువ్వు. వి. కుసుమపువ్వు.

కుసురుకొను అ.క్రి. ఉపేక్షవహించు. కు. నం. 4.58.

త. కుచూర్ (<ఉ. ఖుసూర్). అజాగ్రత్త, అలక్ష్యం, ఉపేక్ష.

కుసులి వి. కుబ్జుడు, పొట్టివాడు.

కుసులు[1] చూ. కుసి[2]. అ. క్రి. అతృప్తిచేఖేదపడు, మనోవ్యాకులత పొందు.

క. కుది. దుఃఖించు ; తు. కుదియుని. మరలచెప్పు. విచారం.

కుసిలించు అ. క్రి. అనంతృప్తిచే కలిగిన ఖేదం, మనోవ్యాకులత పొందు. **కుసిలింత** వి. అనంతృప్తిచే కలిగిన దుఃఖం, మనోవ్యథ.

కుసులు[2] వి. దండ కడియం. శుక. 2.32.

కుసులు[3] వి. కుశలం, సుఖం.

నం. కుశల-. క్షేమం.

<నం. కుశల-.

కుసెంగా క్రి. విశే. ముద్ర. బాగా.

నం. కుశల-. క్షేమం.

<నం. కుశల- + - ము + అగు + - అ[7].

కుస్కి రూ. చూ. ఖుస్కి. వి. మెట్టనేల.

కుష్టు రూ. కుష్ఠు. వి. కుష్టు, పెద్దరోగం. ఆం. బా. 2.128.

నం. కుష్ఠ - పెద్దజబ్బు ; ప్రా. కుట్ఠ -, కొట్ఠ-, కోఢ. కుష్టువ్యాధి, కొఠియా, చిన్నకుష్టువ్యాధి ; నే. కొఠి, కొర్.

శరీరం మీద నల్ల మచ్చ, పుట్టుమచ్చ ; కుమా. కొడ్. కుష్టువ్యాధి ; అ. కుర్. కుష్టువ్యాధి ; బెం. కౌర్. ఒక రకం కుష్టువ్యాధి ; కుర్, కుడ్. కుష్టువ్యాధి ; ఒ. కొఢ్. కౌర్, కొఢ్. కుష్టువ్యాధి ; హిం. కొర్. గుండ్రని పెద్ద మచ్చలుండే కుష్టువ్యాధి, కొఢ్. కుష్టువ్యాధి, కుహుడ్. కుష్టువ్యాధి ; గు. కొఢ్ ; మరా. కొర్, కొడ్, కొఢ్.

<సం. కుష్ఠ-.

కుస్తరించు స.క్రి. **1.** ఊరడించు, ఓదార్చు. రం. రా. ఉ. 132 వ. 7వం. ; **2.** తాల్చు, ధరించు. కాశీ. 6.126 ; **3.** సేవించు. భీమ. 1.21 ; **4.** శాంతపరచు విక్ర. 6.38 ; **5.** లాలించు, బుజ్జగించు. మను. 4.115 ; **6.** (లాలనకై) చేతితో తట్టు. యయా. 1.77 ; **7.** కప్పు. సారంగ. 1.79 ; **8.** ఒప్పించు. శుక 1.98 ; **9.** ఆజ్ఞాపించు. రంగా. చ. 2.198 ; **10.** ఉల్లాసపెట్టు, సంతోషపెట్టు.

కుస్తరింపు వి. ఉల్లాసం. లక్ష్మీ వి. 4.41.

కుష్టరింపు చూ. కుస్తరించు.

కుస్తీ వి. మల్లయుద్ధం.

హిం. ఉ. కుశ్తీ. మల్లయుద్ధం.

<ఉ. కుశ్తీ.

కుస్తీపట్టు. వి. మల్లురు దండపట్లు పట్టు.

కుస్మ యా.చూ. కుసుమ². వి. ఒక రకం నూనె గింజల చెట్టు.

కుహూకుహూ వి. గాలిచే రెల్లులో కలిగేధ్వని. కళా. 3.83. ధ్వన్యను.

కూ యా. చూ. కూయి. వి. **1.** మొర. భార. విరా. 2.177 ; **2.** పిలిచేటపుడు బదులుచెప్పేటపుడు ఎచ్చరించుకొనే పదం ; **3.** కోయిల, కోడి మొ. కూయటంలో ధ్వనికి అనుకరణం.

కూపెట్టు అ. క్రి. **1.** భయంతో అరుచు. కాశీ. 7.90 ; **2.** మొరపెట్టు. ఆము. 4.204. స. క్రి. **1.** (స్తుత్యాదులు బిగ్గరగా) చేయు. హర. 3.11 ; **2.** (బిగ్గరగా) పిలుచు. హంస. 3.105 **కూయిడు.** అ. క్రి. **1.** భయదుఃఖాదులచే అరుచు. కు. సం. 2.68 ; **2.** మొరపెట్టు.

కూకంగీతలచీర వి. రెండుపోగులు తెలుపు, మూడుపోగులు నలుపూ చొప్పున వరసగా పెట్టినేసిన చీర.

కూకడబెట్టు స. క్రి. కూర్చోబెట్టు.

కూకలు వి.బ.వ. కేకలు.

కూకలువేయు. స. క్రి. చీవాట్లుపెట్టు.

కూకి రూ. చూ. కూకీ. వి. **1.** పావురం. మల్లు. వ. 4.92 ; **2.** పారావతవిశేషం. ఆం. భా. 2.89.

కూకిరవము వి. పావురాలు చేసేశబ్దం. సత్య. సాం. 1.5.

కూకిడి యా. చూ. కొంకుడు. వి. కుంకుడు.

కూకీ రూ. కూకి. వి. **1.** పారావత విశేషం. సారంగ. 1.117 ; **2.** పావురం. ఆం. నా.సం. 4.13.

పో.చూ. క. *గూగి, గూగె, గూబె-.* గుడ్లగూబ ; పో. చూ. త. *కూకై*-గుడ్లగూబ ; మ. *కూక్క*-అరిచేది ; పో. చూ. ప్రా. *గూగూ-.* పావురం.

కూకీపలుకులు రూ.చూ. కూకీపల్కులు. వి.బ.వ. రతికూజితాలు, పావురం పలుకులు. **కూకీపల్కులు** రూ. కూకీపలుకులు. వి.బ.వ. మణితధ్వనులు, రతికూజితాలు. ఆం. భా. 2.180.

కూకు వి. **1.** ఆమిక్ష, పాలవిరుగు ఆం. భా. 2.172 ; **2.** తునియ. ముక్క.

పో. చూ. క. కూచు. చిన్నది.

కూకుడువత్తి వి. **1.** తుత్తుమురు, నలినూకలు. ప్రభు. 3.139 ; **2.** జిల్లేడు కాయగాని పగిలి గాలికి కొట్టుకొని పోయేదూది తేశం. **కూకులువత్తులు** వి.బ.వ. తుత్తునియలు. వేంక. పంచ. 2.105.

కూకుడు చూ. కూఁకు. అ. క్రి. కూర్చొను, కూర్చుండు. వి. అస్తమయం.

కూకుడుగుండు వి. నవలక్షగుండు, దండెదగ్గర పడుగులో దూర్చినచువ్వ.

కూకుడుగువ్వ వి. తలమీదకొండెగల పక్షి, గొల్లభామ, వడ్డపిట్ట.

కూకురుగుండఁగి యా.చూ. కూకురుగుండె, కూఁకురుగుండె. వి. పక్షివిశేషం.

కూకురుగుండె యా. కూకురుగుండఁగి. వి. పక్షివిశేషం. ఆం. భా. 2. 93.

కూకువ వి. ఎనిమిదేండ్లది, కన్య.

కూగ రూ. చూ. కూగు². వి. 1 జొన్న, రాగి మొ. వాటి గింజలనంటుకొని ఉండే సన్నటి పొట్టు ; **2.** కంకిపొట్టు.

కూగు¹ వి. కూతవేటు దూరం, క్రోను. పండి.చ. వ. 384.

క. *కూగళతె-.* కూతవేటు దూరం ; త. కుప్పిడు తూగం. కూతువేటుదూరం.

కూగు² రూ. కూగ. వి. **1.** జొన్న, రాగి మొ. వాటి గింజలనంటుకొని ఉండే సన్నటి పొట్టు ; **2.** కంకిపొట్టు.

కూగులు వి.బ.వ. ద్వారాలు కిటికీలూ లేని గోడలోని గూళ్ళు.

కూఁక చూ. కూఁత. వి. **1.** కూత. భీమ 4.60 ; **2.** ఆర్తధ్వని. దశా. 4.45 ; **3.** అరుపు, బొబ్బరింత, అచ్చ.రా. సుందర. 1.10' ; **4.** మందలింపు ; **5.** తిట్టు.

క. కూకలు. అరుపు, బొబ్బరింత ; త. *కూచ్చల్-.*

కూఁకపెట్టు రూ. కూఁకపెట్టు. వి. కేకకందే దూరం, క్రోశ ప్రమాణం, కూతవేటు దూరం. వరాహ. 10.126. అ.క్రి. **1.** అరచు ; **2.** కూయు. **కూఁకరించు** స.క్రి. కూకలు వేయు, చీవాట్లు పెట్టు. సత్య.సాం. 4.58. **కూఁకలిడు** స. క్రి. **1.** కేకలు వేయు. అల్లరి చేయు. భాగ. 10 పూ. 325 ; **2.** కూయు. నీలా. 3.27 ; **3.** తిట్టు. **కూఁకలు** వి.బ.వ. చీవాట్లు. **కూకలువెట్టు(-పెట్టు)** అ.క్రి. **1.** అరుచు. శేష. 1 ; **2.** కూతవేయు. **కూఁకలువేయు** స.క్రి. **1.** పిలవడానికి కేకలు వేయు. పి.శకు. 3.35 ; **2.** చీవాట్లు పెట్టు ; **3.** అరచు, తిట్టు, దండించు. **కూఁకవెట్టు(-పెట్టు)** రూ.చూ. కూఁకపెట్టు. అ.క్రి. **1.** అరచు, కేకవేయు. రామాభ్యు. 8.109 ; **2.** కూయు. మైరా. 2.3. **కూఁకవేటు** వి. కేకలువిని బెదిరి మీద పడి కరిచే పాము. సిం.ద్వా. 8.98. **కూఁకవేయు** స.క్రి. పిలుచు.

కూఁకట రూ.చూ. కూఁకటి. వి. **1.** చుంచు, జుట్టు, సిగ, సిక, **2.** నెమలి జుట్టు.

కూఁకటి రూ. కుంకటి, కూఁకట. వి. **1.** శిఖ, జుట్టు. భార.

ఆరణ్య. 6.250 , **2.** కాకపక్షం. జుల్వా. కాశీ. 4 69 ; **3.** తలవెంట్రుకలు, శిరోజాలు. హర. 2.107; **4.** కూకటివేరు, తల్లివేరు. విజయ. 2.108; **5.** నెమలిజుట్టు, చూత. ఆం.భా. 2.96. విశే. **1.** ముఖ్యమైన ; **2.** లేత.

క. కూదల, కూదల్. తలవెంట్రుకలు, శరీరంమీది వెంట్రుకలు ; తు. కుజాలు. తలమీదిజుట్టు. పో.చూ. త. కూన్దై. స్త్రీ వెంట్రుకలు, ఈకలు, నెమలితోక, తోక ; కురల్, కూరల్. స్త్రీ జుట్టు.

కూఁకటికువ్వె రూ. కూఁకటిగువ్వ. వి. కూకటిగువ్వ. అంబటిజోలిగాడు. ఆం.భా. 2.98 ; **కూఁకటిగుర్దఁగి** వి. కూకురుగుండంగి పక్షి. **కూఁకటిగువ్వ** రూ.చూ. కూఁకటికువ్వె. వి. **1.** ఎఱ్ఱచింత, పసులపోలిగాడు, మంగలిపిట్ట, చాకలిపిట్ట ; **2.** పావురం. **కూఁకటిదుంపలతోపెరుకు** స.క్రి కూకటివేళ్ళతో పెరుకు, సమూలంగా ఊడదీయు. **కూఁకటి ప్రాయము** వి. పిల్లజుట్టు వయస్సు. లేతవయసు. రామాభ్యు. 3.147. **కూఁకటిముప్వ** వి. ఎఱ్ఱచింత, పసులపోలిగాడు, మంగలిపిట్ట, చాకలిపిట్ట. ఇందు. 2.70 **కూఁకటిమూగ** రూ. కుంకటిమూఁగ. వి. కూఁకటిముప్వ. పక్షివిశేషం. ఆం.భా. 2.91. **కూఁకటిరత్నము** వి. చూడామణి, తలమానికం. కాశ. 4.97. **కూఁకటివేరు** రూ. కుంకటివేరు. వి. **1.** కుంకటి వేరు, తల్లివేరు. పండి.చ. 5.312 ; **2.** ఆధారభూతం. **కూఁకటివేళ్లతోఁబెఱుకు(-పెఱుకు)** స.క్రి. కూఁకటి దుంపలతో నాశనంచేయు, సమూలంగా నిర్మూలించు. జైమినీభా. 1.64. **కూఁకటుల్కొలుచు** స.క్రి. ఈడుజోడు చూచు. మను. 1.53.

కూఁకు రూ.మా. క్రుంకు. అ.క్రి. అస్తమించు. ఉ.హరిశ్చ. 4.13.

పో.చూ. క. కూంకు-. పైకిలేచు, పైకెగురు ; త. కున్తు-. తగ్గిపోవు.

కూఁకుడు[1] వి. కుంకుడు, అస్తమయం.

కూఁకుడు[2] రూ.చూ. కుంకుడు. వి. కుంకుడుచెట్టు హంస. 4.11.

కూఁకురుగుండె రూ.చూ. కూకురుగుండఁగి. వి. ఎఱ్ఱచింత, పసుల పోలిగాడు, కాలకంఠం.

కూఁగుటికాయ వి. కుంకుడుకాయ.

కూచం రూ.చూ. కూచము. వి. **1.** తాపీరేకును, పిడిని కలిపే వంగిన ఇనపచువ్వ ; **2.** మంచంపట్టె ; **3.** స్తంభం ; **4.** గుంజ ; **5.** మేకు.

కూచంటి వి. మిక్కిలి చంటి.

కూచము రూ. కూచం, కూసం[2], కూసము[2], కూసాము. వి. **1.** స్తంభం. రాజవా. 3.81 ; **2.** మంచంపట్టె. ఆం. భా. 2.164 , **3.** అగ్రభాగం (స్తంభం చివర భాగం) మరొక దానిలోనికి దూర్చటానికి చెక్కిన భాగం, కుసి, పిసి ; **4.** పందిరికి వేసిన గుంజ ; **5.** రాతిస్తంభం ; **6.** మేకు.

క. కూచ, కూచు-. గుజ్జు; పో.చూ. త. కూచ ; పర్జి. కూచి, కూచు.

కూచా వి. పీఠ.

హిం. కూచా. పీఠి, సంధు ; ఉ. కూచా. సందు, వీధి , పా. కూచ. సందు, పీఠి.

<ఉ. కూచా.

కూచి[1] రూ. కూచీ. విశే. విరిసిన, వికసించిన. సారంగ. 2.161. వి. 1 దండయాత్ర ; **2.** (యుద్ధసైనికుల్ని హెచ్చరించడానికి) యుద్ధవాద్యాల్ని వాయించడం. చంద్రాంగ. 3 , **3.** వాడిమి, పదును.

క. కూచు-. దండయాత్ర.

హిం. కూచ్-. ప్రస్థానం, ప్రయాణం ; మరా. కూచ్, కుచ్. సైన్యంయొక్క ప్రయాణం ; ఉ. కూచ్. ప్రస్థానం, ప్రయాణం, మరణం, సేనయొక్క ప్రస్థానం ; పార. కోచ్. బండిపోటుదొంగ, హంతకుడు, ఒకచోటనుండి మరియొక చోటికి తిరిగే తెగ, వలసపోవటం, సేనయొక్క ప్రయాణం, పారిపోవటం.

<ఉ. కూచ్.

కూచికావించు అ.క్రి దండెత్తు, పదునుపెట్టు. **కూచిచేయు** రూ.చూ. కూచీసేయు. అ.క్రి. దండువెడలు. **కూచిటప్పాలు** రూ. కుచ్చిటప్పాలు. వి.బ.వ. ఊసుపోని కబుర్లు, వ్యర్థాలాపాలు. **కూచిమారము** వి. పోకిరితనం. ప్రభు. 2.50.8. **కూచిసేయు(-చేయు)** రూ.చూ. కూచీసేయు. అ.క్రి. దండెత్తు, దండువెడలు. చంద్రభా. 5.1255.

కూచి[2] విశే. వాడియైన, నిశితమైన. చంద్రాంగ. 2.139 ; వి. వాడిమి, శౌర్యం. కువ.చ. 5.48.

పో.చూ. క. కూర్పు. వాడిమి మొ. ; త. కూర్పు. వాడిభాగం ; కూర్మి. వాడిమి ; మ. కూర్చ్చమ్. వాడిమి ; పర్జి. కూ. గొడ్డలి చివరి వాడి భాగం.

కూచియగు(-అగు) రూ. కూసియగు. అ.క్రి. **1.** వాడియగు ; **2.** కూలబడు.

కూచి[3] వి. బ్రాహ్మణ గృహనామాంతరపదం. ద.హిం.శా. 10.281. క్రీ.శ. 1234. సం.

కూచిక వి. కొయ్యస్తంభంమీద పీటను తగిలించడానికి నాటిన చెక్కిన కొయ్యముక్క.

సం. కూచికా. తూలిక.

<సం. కూచికా (అర్థవిపరి.).

కూచిమతము రూ. కూసుమతము. వి. సాతాని మతాల్లో ఒకటి. వేణు. 69.

కూచీ రూ.చూ. కూచి[1]. వి. **1.** దండయాత్ర ; **2.** దండయాత్రకు సిద్ధమవడానికి హెచ్చరిక.

కూచీలు వి.బ.వ. పోరుకు సిద్ధంకండి అని హెచ్చరించటాలు. **కూచీసేయు(-చేయు)** రూ. కూచిచేయు, కూచిసేయు. అ.క్రి. దండయాత్ర వెడలు. రంగా.చ. 2.59.

కూచీలుసు అ.క్రి. విచ్చుకు పోవు.

కూజలు రూ. కూజీలు. వి. పాత్రలు పడకుండా మూడువైపులా ఆపుగా పెట్టడానికి వాడే చిన్న మట్టిదిమ్మ.

కూజలమన్ను వి. కూజాల తయారీకి వాడే మన్ను.

కూజలమన్ను చూ. కూజలు.

కూజా వి. పాత్ర విశేషం, సన్నని మూతిగల పాత్ర.

హిం.పార. కూజ ; ఉ. కూజా.

క. కూజ, హూజ, హూజె , త. కూచా, కూజా,

హిం. కూజా, కుజా.

<ఉ. కూజా.

కూజాకాల్వ వి. ఎర్రకాల్వ. **కూజాతొట్టి** వి. మొక్కలు పెట్టటానికి కూజా ఆకారంలో ఉండే మట్టితొట్టి. **కూజాపెట్టె** వి. అందులో కూజా ఆకారంలో పడేట్లు చేసిన డిజైను. **కూజాముక్కు** వి. కూజాలోని నీళ్ళు వంచుకొనే భాగం. **కూజామూత** వి. కూజాలకు పెట్టే మూత. **కూజామూతి** వి. కూజాలోని నీళ్ళు వంచుకోడానికి వంపుగా ఉండే భాగం. **కూజాలము** వి. కూజాలు వాల్చే అము <కూజా + -ఎ + -అ + అము.

కూజిలు రూ.చూ. కూజలు. వి. కుపిలి, పాత్రలు పడకుండా మూడు వైపుల అవుగా పెట్టడానికి వాడే చిన్న మట్టిదిమ్మ.

కూటం వి. హరిజనులుండే గ్రామ భాగం.

కూటకాడు వి. బండి గాడినుంచి పోలుకర్రకిందగా డొలుపు వరకు అమర్చిన కాడు, టవ్వాయికాడు.

కూటపడు చూ. కూటము.

కూటబెట్టు వి. సర్పవిశేషం.

కూటమి వి. 1. స్త్రీ పురుషుల కలయిక, సంభోగం. విక్ర. 3.48 ; 2. స్నేహం, చెలిమి. మను. 3.24 ; 3. కూడిక, చేరిక. ఆము. 4.123 , 4. అంటు.

క. కూటు. కలయిక, సంభోగం ; త. కూట్టం, మ. కూట్టు, కూట్టం.

కూటము రూ. కూటాము. చూ. కూడు². వి. 1. కొలువు కూటం, సభాభవనం. భార. ఉద్యో. 3.152 ; 2 దాపడి. రాజ.వా. 2.96 , 3. కూటమి, స్త్రీ పురుషుల కలయిక. శుక. 3.612 ; 4. కుట్ర. వంచన.

క. కూటు. గుంపు; త. కూటం ; మ. కూట్టం.

కూటపడు అ.క్రి. జతకలియు. కవగూడు. **కూటఁబడయు** (-పడయు) స.క్రి. పొందు, కూడు.

కూటముత్యము రూ. కూటిముత్తెము, కూటిముత్యము. వి. కృత్రిమమౌక్తికం, చేతముత్యం.

కూటఁబడయు చూ కూటము.

కూటాము రూ.చూ. కూటము. వి. 1. కూటం ; 2. దాపడి.

కూటాలు వి.బ వ. కుంటలు. ద.హిం.శా.సం. 5. శా.సం. 14 క్రీ.శ. 1410.

కూటికలబంద వి. కళ్ళనొప్పికి పనికివచ్చే చిన్నకలబంద జాతి ఓషధి.

కూటికల్లు చూ. కూడు¹.

కూటికుండ చూ. కూడు¹.

కూటికుండలచేటు చూ. కూడు¹.

కూటికునుకు చూ. కూడు¹.

కూటికుప్పలు చూ. కూడు¹.

కూటిగంజి చూ. కూడు¹.

కూటిచవితేల్చు చూ. కూడు¹.

కూటిదుత్త చూ. కూడు¹.

కూటినీళ్ళు చూ. కూడు¹.

కూటినేరేడు వి. హ్రస్వజంబువు.

కూటిపేద చూ. కూడు¹.

కూటిపేదతోడు తప్పినట్లు చూ. కూడు¹.

కూటిప్రొద్దు చూ. కూడు¹.

కూటిప్రొద్దుసంకటి చూ. కూడు¹.

కూటిబీద చూ. కూడు¹.

కూటిముచ్చు చూ కూడు¹.

కూటిముత్తెము రూ.చూ. కూటముత్యము. వి. చేతముత్తెం, కృత్రిమముత్యం.

కూటిముత్యము రూ.చూ. కూటముత్యము. వి. కల్లముత్యం, కృత్రిమముత్యం.

కూటిమెద్దు వి. గానిగకట్టె తిరగటానికి ఆధారంగా నాటబడిన లావుపాటి కొయ్యదుంప.

కూటిలోమట్టిపోయు చూ. కూడు¹.

కూటిలోవులు చూ. కూడు¹.

కూడివడియములు చూ. కూడు¹.

కూటివెచ్చము చూ. కూడు¹.

కూటిసారా చూ. కూడు¹.

కూటీ వి. 1. చిలుకకొయ్య, నాగవాసం ; 2. బండిచక్రం ఇరుసు కీలతో వాడేకొయ్య, పూడ ; 3. దాటీదించుకు చేసిన గాడి ; 4. గొడుసు, పిడుసమధ్యలోని మేకు పంటిభాగం.

కూటీకోల వి. గొలుసుబద్ద, దాటీగొలుసురు అడ్డంగా ఓగించి ఉన్న సన్నబద్ద. **కూటీలడ్డ** వి. తొల్ల పింబెర మధ్య అమర్చిన కొయ్యగుండు.

కూటు¹ రూ.చూ. కూటుప. వి. ధాన్యం పోయటానికి వెంటితో ఏర్పరిచిన గాదె, పురి. ఆం.భా. 2.240.

కూటుకట్టు అ.క్రి. (ధాన్యాదుల) పురికట్టు, స.క్రి. గాదె మొ. వాటిలో జాగ్రత్తచేయు. **కూటుపుట్టకొక్కు** వి. ఇనుకలో లేచే చిన్నరకం పుట్టగొడుగు, పుట్టకొక్కు. **కూటుసేద్యం** వి. ఉమ్మడిసేద్యం, చిన్నరైతులు కొంత మంది కూడి చేసేసేద్యం.

కూటు² వి. 1. పెక్కు కూరగాయలు కలిపిచేసే ముద్దపులుసు ; 2. గుంపు ; 3. పచ్చడి.

కూటువ రూ. కూటు¹, కూటువు. వి. 1. పోగు, రాశి. పండి. చ. 2. పు. 126 ; 2. జనసమూహం. భాగ. 1.517 ; 3. సాంగత్యం, కూటమి. మను. 3.28 ; 4. సంభోగం. మల్హ. 1.89 ; 5. గుంపు. అచ్చరా. అరణ్య. 87.

త.మ. కూటుక, గుడె, గూడ. బొక్కెన, తట్ట; కొడ. కూటి. బొక్కెన.

<త. కూటు.

కూటువగొను (-కొను) అ.క్రి. గుమిగూడు. **కూటువమూఁక** వి. 1. ప్రోత్సాహపరచి అక్కడక్కడ వెదకి తెచ్చినపిరికి బలం. పండి. చ. 3.176 ; 2 దండు. **కూటువమూఁకగూర్చు** స.క్రి. పిరుల్ని ఏరికాక దొరికిన వారందర్ని సైన్యంగా పోగు చేయు. భార. ఉద్యో. 2.208. **కూటువలుగూడు (-కూడు)** రూ.చూ. కూటువల్గూడు. అ.క్రి. గుంపులుగూడు. **కూటువలుగొను (-కొను)** అ.క్రి. గుంపులుగూడు. భాగ. 10. పూ. 1.243. **కూటువల్గూడు** రూ. కూటువలుగూడు. అ.క్రి. గుంపులుకూడు ఉసిక. 8.196. **కూటువసరులు** వి.బ.వ. 1. ఒకవిధమైన హారం. పద్మ. 3.21 ; 2. మాయముత్యాలు

మొ. వాటి హారం.

కూటువు రూ.చూ. కూటువ. వి. 1. గుంపు. అచ్చ.రా. ఆరణ్య. 2.6 ; 2. స్త్రీ, పురుషుల సాంగత్యం ; 3. పోగు ; 4. దండు.

కూడ రూ. కూడా. పో.చూ. కూడు. అవ్య.ప్ర. 1. సహార్థకం. భార. ద్రోణ. 5.210 ; 2. సముచ్చయార్థకం. హర. 6.24 ; 3. సైతం.

క. కూడ. కలసి, కూడా ; త. కూడ. కలిసిఉండి.

కూడఁగట్టుకొను చూ. కూడు².

కూడఁదీసికొను చూ. కూడు².

కూడఁదెచ్చుకొను చూ. కూడు².

కూడపోయు చూ. కూడు².

కూడముట్టు చూ. కూడు².

కూడమెట్టు చూ. కూడు².

కూడఁబడు చూ. కూడు².

కూడఁబలుకుకొను చూ. కూడు².

కూడఁబాఱు చూ. కూడు².

కూడఁబెట్టు చూ. కూడు².

కూడలి చూ. కూడు². రూ. గూడలి. వి. 1. నద్యాదులు కలిసేచోటు. బసవ. 7.973. పు. ; 2. ఎల్ల. అవధి ; 3. రెంటినూటి కూడిక ; 4. చౌరస్తా.

క. కూడల్. కూడలి ; త. కూటల్. నదీముఖం.

కూడలిదారి వి. చౌకు, నాలుగు దారులు కలిసేచోటు. **కూడలిపట్టు** వి. 1. రచ్చపట్టు, సమావేశ స్థలం, పలువురు కలుసుకొనే స్థలం , 2. కచేరిసావడి. **కూడలిఱాయి** వి. ఎల్లరాయి, సరిహద్దురాయి. **కూడలివాయి** వి. రెండుపంచలు కలిసి మూలలో ఏర్పరచిన నీటిదారి.

త. కూటల్వాయ్.

కూడా రూ.చూ. కూడ. అవ్య. సహార్థకం, తోడ.

కూడామాడా చూ. కూడు².

కూడిక చూ. కూడు².

కూడికెవాండ్లు చూ. కూడు². వి.బ.వ. పాలికాపులు.

కూడికొను చూ. కూడు².

కూడించు చూ. కూడు².

కూడిపోయు చూ. కూడు².

కూడిమాడిమెలగు చూ. కూడిమాడు.

కూడిమాడు చూ. కూడు².

కూడియాడు చూ. కూడు².

కూడియుండు చూ. కూడు².

కూడివచ్చు చూ. కూడు².

కూడు¹ చూ. కుడుచు. వి. తిండి, అన్నం. భార.ఆది. 7.256.

క. కూళ్. అన్నం ; త. కూఴ్. గంజి, అన్నం ; కూఴై(-న్త్-వ్-). మెత్తనగు, బాగా పండిన ; మ. కూఴ్. అన్నం ; కూఴిమ్. దైవప్రసాదం.

మూ.ద.ద్రా. *కూళ్.

కూటికల్లు వి. వరికల్లు. **కూటికుండ** వి. అన్నంకుండ, అన్నం వండటానికి వాడే మట్టికుండ. **కూటికుండలచేటు** వి. తిండిచేటు. **కూటికుములు** వి. భోజనాయనంతో పట్టే నిద్ర. **కూటికుప్పలు** వి.బ.వ. ధాన్యవిశేషం. ప్రబంధ. 112. **కూటిగంజి** వి. సరి కూటిగంజి, అన్నం వండి వార్చిన గంజి. **కూటిచవిచేల్చు** అ.క్రి. అన్నం రుచి చూపు. పారి. 1.49. **కూటిదుత్త** వి. చేసినట్టి, పొలంలోకి అన్నం మొ. తీసికొనిపోవడానికి వాడే మట్టిపాత్ర. **కూటినీళ్ళు** వి.బ.వ. పుల్లనీళ్ళు, తరవాణి. **కూటిపేద** వి. తిండిలేనివాడు, తిండి లేనిది. **కూటిపేద తోడుతప్పినట్లు** అవ్య. కూటిపేద మరొక పేదవాని తోడును సహించలేడు, యాచకునికి యాచకుడు శత్రువుకదా! అలా జత వదిలినట్లు. సుద. 3.74. **కూటిప్రొద్దు** వి. భోజనవేళ. శుక. 2.333. **కూటిప్రొద్దు సంకటి** వి. వేళకు భోజనం. **కూటిబీద** వి. 1. దరిద్రుడు, అన్నాతురుడు. పాండు. 4.158 ; 2. నిరుపేద. శుక. 3.352. **కూటిముచ్చు** వి. మిక్కిలి తిండిపోతు. **కూటిలోమట్టిపోయు** అ. క్రి. జీవనాధారం పోగొట్టు. **కూటిలోవులు** వి.బ.వ. లోవికుండలు, అన్నం వండడానికి ఉపయోగించే మట్టిపాత్రలు. **కూటివడియములు** వి.బ.వ. అన్నంలో నువ్వులు మొ. సంబారాల్ని చేర్చి చేసిన వడియాలు. **కూటివెచ్చము** వి. తిండిఖర్చు. **కూటిసారా** వి. అన్నంనుంచి తీసిన సారాయి. **కూడుగుడుచు** అ.క్రి. నీచస్థితిని అనుభవించు. భాగ. 1. **కూడుసుద్దకురాని** విశే. ఎందుకు పనికిరాని. **కూడుగూటిప్రాయము** వి. చిన్నతనం. పాండు. 4.180. **కూడుగోకలు(-కోకలు)** వి.బ.వ. అన్నవస్త్రాలు. సానంద. 1.152. **కూడుగ్గఁబట్టు** అ.క్రి. అన్నం తినక ఉపవాసాలుండు. <కూడు¹+ఉగ్గఁబట్టు. **కూడుచీరయిచ్చు(-ఇచ్చు)** స.క్రి. తిండిబట్టా పెట్టి పోషించు. భార. విరా. 1.219. **కూడుజీతము** వి. భోజనం నిమిత్తం భూమి రూపంగా ఇచ్చే దానం. ద.హిం.శా.సం. 1142, క్రీ.శ. 1268 సం. **కూడునీరు** వి. కూటినీళ్లు, గంజి. శుక. 11.103. **కూడువర్తన** వి. నిత్యభోజనాది కృత్యాలకిచ్చే భూదానం.

కూడు² అ.క్రి. 1. శక్యమగు, సాధ్యమగు. భార.ఆది. 1.115 ; 2. కలసిఉండు. భార. ఆది. 4.47 ; 3. కలుగు, సంభవించు. భార. ఆది. 5.204 ; 4. యుక్తమగు, తగు. భార. ఆది. 6.227 ; 5. గుమిగూడు, సంఘీభవించు. భార. ఆరణ్య. 1.251 ; 6. సమకూడు, లభించు. వరాహ. 4.103 ; 7. చాలు, సమర్థమగు. సారంగ. 3.29 ; 8. సంబంధించు ; స.క్రి. అ.క్రి. 1. చేరు, కలియు. భార. సభా. 1.152 ; 2. రమించు, సంభోగించు. భార. ఆరణ్య. 2.331 ; స.క్రి. 1. పొందు, చెందు ; భాగ. 10 పూ. 757 ; 2. కలుపు, సంకలితంచేయు. అప్ప. 4.149.

క. కూడు. యుక్తమగు ; కూర్చు ; కొడ. కూడ్. కలియు ; కూట్ (కూచ్-). కలియు, చేర్చు ; తు. కూడుని, కూటుని, కూణ్ణుని, కూటు. కలియు, కలుపు, సంభోగించు, సభ ; త. కూటు. యుక్తమగు, గుమికూడు ; మ. కూటుక, కూటు, కూట్టుక, కుట్టు ; తా. కూడ్, కూట్ ; కువి. కూది-కి, కూరె, చేర్చు ; కువి. ఖోడ్డ్, ఖోడ్జి. చేర్చు, కూర్చు, కూడదీయు.

పో.చూ.సం. కూటు-. సమూహం.

<మూ ద్రా. *కూణ్-/కూట్-

కూడ(గట్టుకొను(-కట్టుకొను) స.క్రి. కూడదీసుకొను, తనతో వచ్చేటట్లు చేసుకొను. **కూడ(దీసికొను(-తీసికొను)** స.క్రి. 1. కూడదెచ్చుకొను ; 2. చేర్చుకొను ; 3. అనుకూలంగా చేసుకొను. **కూడ(దెచ్చుకొను(-తెచ్చుకొను)** స.క్రి. చేర్చుకొను. అనుకూలపరుచుకొను ; **కూడపోయు.** స. క్రి. కూడబెట్టు, రాసిపోయు, తాళ్ళ, సం. 98. **కూడముట్టు** స. క్రి. తరిమి కలుసుకొను, వెంటాడు. విక్ర. 6.78. **కూడమెట్టు** స.క్రి. అనుకూలంగా రాయించు. **కూడ(బడు(-పడు)** అ.క్రి. 1. కూడు, చేడు. భార. ఉద్యో. 1.79 ; 2. ముడుగు. కాశీ. 137, 3. స్వస్థముగు, కుదురు పడు, దశకు. 3.52. **కూడ(బలుకుకొను(-పలుకుకొను)** స.క్రి. ముందుగా అనుకొని నిర్ణయించుకొను. అ.క్రి. ఒక మాటకు వచ్చు. **కూడ(బాఱు(-పాఱు)** అ.క్రి. 1. కలిసికొను, ఏకమగు. భార. విరా. 3.4; 2. కుదురుపడు. **కూడ(బెట్టు (-పెట్టు)** స.క్రి. 1. సమావేశంచేయు, ఒకచోగూర్చు. ఉ. హరి. 3.5 ; 2. నిలవచేయు. విక్ర. 2.163 ; 3. సంధానం చేయు, కలుపు, తార్చు. కవిక. 4.113 ; 4. పట్టుదారం పోగులు కలిపి సిల్కు పంతెకు చుట్టు. **కూడామాడా** అవ్య. కలిసిమెలసి. **కూడిక** వి. 1. పొందిక. సీలా. 2.24 ; 2. రతి, సంభోగం. ఆం.భా. 2.178 ; 3. సంకలనం. **కూడికొను** స.క్రి. కూడు, కలియు. **కూడించు** స.క్రి. 1. కూడబెట్టు, కూర్చు; 2. ఎచ్చవేయించు. < కూడు² + -ఇంచు³. **కూడిపోయు** స.క్రి. చిన్న కదుర్లకుచుట్టిన ఉన్నిపోగులు కలిపి పెద్ద కదురుకు చుట్టు. **కూడిమాడిమెల(గు** అ.క్రి. కలిసిమెలసి తిరుగు. విప్ర. 4.68. **కూడిమాడు** అ.క్రి. కలసిమెలసి ఉండు, అనగిపెనగి ఉండు. పి. శకు. 2 49. స.క్రి. రమించు, కూడు. హంస. 5.120. **కూడియాడు(-ఆడు)** అ.క్రి. కలసిమెలసి తిరుగు. **కూడియుండు(-ఉండు)** అ.క్రి. కలసి ఉండు. **కూడివచ్చు** అ.క్రి. లాభంకలుగు, కలిసివచ్చు. త. కుటి-వా. **కూడుకవచ్చు** అ.క్రి. కలసివచ్చు. **కూడుకొను** రూ. కూడ్కొను. స.క్రి. 1. కూడు, కలసికొను. భార. భీష్మ. 2.373 ; 2. మిత్రునిగా చేర్చుకొను. ఆము. 4.252 ; 3. రమించు. **కూడుదల** వి. లాభం, లబ్ధి. వేంక. మా. 1.68 ; క. కూడుదలె ; త. కూటుతలె, కూటుతల్. **కూర్కొను** రూ.చూ. కూడుకొను. స.క్రి. 1. రమించు. సిం.ద్వా. 11.151 ; 2. కలిసికొను ; 3. మిత్రుడిగా చేర్చుకొను.

కూడ్కొను చూ. కూడు².

కూణలమ్మ రూ.చూ. కూనలమ్మ. వి. ఒక గ్రామదేవతపేరు. **కూణలమ్మకోక** వి. ఒకరకం చీర.

కూంద్రాయిపొట్టు రూ. కుద్రాయిపొట్టు. వి. మసాలాగావేసే ఉప్పుచేప పొడి.

కూతదూరం రూ.చూ. కూఁతదూరము. వి. 1. పిలిస్తే వినబడేంత దూరం ; 2. కూతవేటుదూరం, కోసు.

కూతవేటుదూరం రూ.చూ. కూఁతవేటుదూరము. వి. కూత వినపడేంత దూరం. కూతదూరం, పిలుపుమేర.

కూతు వి. పీఠిభాగవతం.

కూత్తాడు అ.క్రి. నాట్యంచేయు.

కూన¹ రూ.చూ.కున్న. పో.చూ. గున్న: వి 1. శిశువు. కళా. 3.86 ; ద్వి. హరిశ్చ. ఉ. 1736 పం ; 2. పశుపక్ష్యాదుల శిశువు. ద్వి. హరిశ్చ. 743 పం. ; 3. తీగ. సాంబ. 3.58 ; 4. కన్నె, పడచు. విజ. లేతదైన. వసు. 2.82.

క. కున్ని ; కొడ. కూజ్, కున్ ; తు. కొడ్, కుర్ని; త. కుంచు ; పో.చూ. కున్ను. క్రీడించు ; మ. కున్ను; కొలా. కూన.

సం. కుణక.

కూనగిలిగిచ్చ వి. ఒకరకపుమొక్క. **కూనగుంట** రూ. కూనగుంత. వి. చిన్నపల్లం. **కూనగుంత** రూ.చూ. కూనగుంట. వి. 1. మీట మొదలు అనే పల్లం. హంస. 1.193 ; 2. ఏతంబావిదగ్గర మాను నిలవడానికి పాతిన కంబానికి వెనక వున్న గుంత. **కూనపులివాళ్ళు** వి.బ.వ. పద్మసాలీల దగ్గర కథలుచెప్పి అడుక్కొనేవాళ్ళు. **కూనమ్మ** వి. కూన పెతె నడువలేని ఆడుది, కుంటిది. **కూనరాగము** రూ. కూని రాగము. వి. 1. పిల్లరాగం, లోలోపలనే పాడుకొనే పాట ; 2. సంతోషంతో ఏకాంతంగా వారిలోవారు తీసేరాగం, కూని రాగం. **కూనరొయ్య** వి. చాలచిన్నపాటి సముద్రం రొయ్య, రొయ్యపొట్టు. **కూనరోగము** వి. నేత్రరోగ విశేషం. **కూనలమ్మ** రూ. కూణలమ్మ. వి. కొలిచినవారికి కూనల్ని ఇచ్చే ఒక గొప్ప గ్రామదేవత. **కూనలమ్మచీర** రూ. కూనాలమ్మచీర. వి. 1. ఒకరకం గళ్ళచీర, వరసగా ఎనిమిది పోగులు ఎరుపు, ఒకపోగు పసుపు, ఎనిమిది పోగులు ఎరుపు, నాలుగు పోగులు పసుపూ రంగులు పెట్టి రిబ్బనంచుగాని బలపాలంచుగాని పెట్టి నేసిన చీర. శుక. 2.411 ; 2. నల్పదరం గడి చిటికెన వేలెడు ఎడంగా ఎర్రకొలికీ నీలికొలికీ పడేట్టు నేసిన చీర ; 3. తెలుపులో బొటనవేలెడు వెడల్పునేసి, రెండు కొలకులు నలుపు పెట్టి నేసిన చీర ; 4. ఎరుపు నీలి కలిసిన చిన్న గడిచీర ; 5. గొల్లవాళ్ళు కట్టే ఒకరకం పన్నె చీర. **కూనలమ్మపటము** వి. కూనలమ్మకు ఇష్టమైన గళ్ళచీర. పైజ. 3.100. **కూనలు** వి.బ.వ. పిల్లలకు కళ్ళలో పెరిగే కంతులు. **కూనారి** వి. నంగనాచి, నంగ.

కూన² వి. 1. వెల్తురుగూన, వెల్తురుకోసం గోడలో "౦౦౦" రూపంలో బిగించిన గూన పెంకులు ; 2. పెంకులోని వంపు.

కూనతూము వి. మునలవాయి చెరువునీళ్ళు బయటకి పోవటానికి ఉన్న తూముల్లో పైది. **కూనదిడ్డి** వి. గవాచిగోడలో పెట్టిన రంధ్రం, చువ్వలులేని కిటికీ. **కూనదొప్ప** వి. పెంకులుగా పగలగొట్టని నిండుగూన. **కూనపెంకు** రూ.చూ. గూనపెంకు. వి. ఏనగాడపెంకు, పెంకుటింటి కప్పులో వెన్నుగాడుకు కప్పే పెద్దసైజు పెంకు. **కూనవంపు** రూ. కూనొంపు. వి. పెంకు కప్పేటప్పుడు వెల్లకిల పెట్టిన రెండు పెంకుల మీదుగా బోర్లించిన బంతిపెంకు ఉన్నతీరు. **కూనిల్లు** రూ. గూనిల్లు. వి. కూనపెంకు కప్పిన ఇల్లు. **కూనొంపు** రూ.చూ. కూనవంపు వి. పెంకు కప్పేటప్పుడు వెల్లకిలపెట్టిన రెండు పెంకుల మీదుగా బోర్లించిన బంతి పెంకు ఉన్నతీరు.

కూన[3] వి. కంటిలో పెరిగే దుర్మాంసం.

కూనారి చూ. కూన[1].

కూనాలమ్మచీర రూ.చూ. కూనలమ్మచీర. వి. ఒకరకం గళ్ళ చీర.

కూని రూ.చూ. ఖూనీ. వి. నరహత్య, హత్య.

కూనిరాగము రూ.చూ. కూనరాగము. వి. లోలోన పాడుకొనే పాట లేక రాగం.

కూనిల్లు చూ. కూన[2].

కూనీ రూ.చూ. ఖూనీ. వి. నరహత్య, హత్య.

కూనీకోర్ వి. హంతకుడు.

కూనీసలాపు(లు వి.బ.వ. వంగిచేసే నమస్కారాలు.

హిం ఉ. ఖూనీ. హత్య; సలామ్, నమస్కారం.

కూను[1] విశ. చెవిటి; క్రి. విశ. నిండుగా, పూర్తిగా.

కూను[2] రూ.చూ. కూలు[2]. వి. బాపిరేకును, పిడిని, కలిపే వంగిన ఇనపచువ్వ.

కూనురాతు వి. పొలానికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వంవారు పొలం నాలుగుమూలలా గుర్తుగా పాతిన రాయి.

కూనొంపు చూ. కూన[2].

కూంతు రూ.చూ. కూఁతు. వి. కూతురు. ద. హిం. శా. సం. 4. సం. 1087. క్రీ.శ. 1065 సం.

కూంతుఖ రూ.చూ. కూఁతు. వి. కూతురు, కుమార్తె. ద. హిం. శా.సం.శా. 6. సం. 586. క్రీ.శ. 1074 సం.

కూఁత చూ. కూయు. వి. 1. మొర, ఆర్తధ్వని. కళా. 3.153; 2. ప్రలాపం, ప్రేలుడు. కళా. 5.50; 3. అరుపు, కేక. కువచ. 2.80.

త. కుచ్చల్. ఆర్తధ్వని.

కూఁతకైదువు వి. ఊదినంతమాత్రానే శత్రువుల గుండెలు పగలగొట్టేది, శంఖం, బూరగొమ్ము. **కూఁతకొచ్చినకోడి** వి. వయసువచ్చిన పుంజు < కూఁత + -కు + వచ్చిన + కోడి. **కూఁతదూరము** రూ. కూతదూరం వి. 1. కేకకు అందే టంత దూరం; 2. కోసు. **కూఁతనేల** వి. కూతవేటుమేర, కోసునేల, క్రోశం. ఆం.భా. 2.9. **కూఁతపట్టు** వి. కూత వేటు మేర. **కూఁతపట్టువేల** వి. కూతనేల, కేకకు అందేంత దూరం, క్రోశం.ఆం.భా. 2.9. **కూఁతపెట్టు** స.క్రి. వార్తనంపు. **కూఁతలిడు** అ.క్రి. 1. కూయు. నీలా. 3.10, 2. మొర పెట్టు. త. కూచ్చలిడు. < కూఁత + -లు + ఇడు. **కూతలువెట్టు(-పెట్టు)** అ.క్రి. కేకలువేయు, అరచు. కాశీ. 7.90. **కూఁతవాటు** వి. చక్రాయుధం **కూఁతవేటు** వి. కోసు దూరం. **కూఁతవేటుదూరము** రూ. కూతవేటుదూరం. వి. 1. కోసుదూరం. హరిశ్చ. 3.65; 2 కూతవేస్తే విన పడేంతదూరం. **కూఁతవేటుమేర** వి. కూతవేస్తే వినబడేంత దూరం, కోసుదూరం. కకుత్థ్స. 2.8.

కూఁతు రూ. కూంతు, కూంతుఖ, కూఁతురు, కూఁతుఖ. వి. 1. కూతురు, పుత్రిక. భార. ఆది. 3.51; 2. ఆడశిశువు, బాలిక. భార. ఆది. 4.47.

క. కూసు; త. కుంచు; తొ. కుక్స్.

కూఁతుకొడుకు రూ. కూఁతురుకొడుకు. వి. దౌహిత్రుడు, మనవడు. **కూఁతుంగతులుసను(-చను)** అ.క్రి. కూతుర్ని అత్తగారింటికి పంపు, అదగటానికి వెళ్ళు, పెత్తనంపోవు. కు సం. 8.2. **కూఁతుబిడ్డ** రూ. కూఁతురిబిడ్డ. వి. 1. గంగానది; 2. కూతురి కూతురు, మనవరాలు.

కూఁతురిబిడ్డ చూ. కూఁతురు.

కూఁతురిబుడమ చూ. కూఁతురు.

కూఁతురు రూ.చూ. కూఁతు. వి. 1. పుత్రిక, కొమార్తె. భార. ఆది. 5.108, 2. ఆడది. భార. ఉద్యో. 3.199; 3. ఆడ శిశువు, బాలిక. కళా 4.67.

కూఁతురిబిడ్డ రూ.చూ. కూతుబిడ్డ వి. 1. లక్ష్మికి కూతురు, గంగ; 2. కూతురి కూతురు, మనవరాలు. **కూఁతురిబుడమ** రూ.చూ. కూఁతురుబుడమ. వి. ఏలావాలుకం, నూగుదోస, **కూఁతురుకొడుకు** రూ.చూ. కూఁతుకొడుకు వి. మన వడు. **కూఁతురుబుడమ** రూ. కూఁతురిబుడమ. వి. ఏలా వాలుకం. నూగుదోస. ఆం.భా. 2.61.

కూఁతుఖ రూ.చూ. కూఁతు. వి. కూతురు, కుమార్తె.

కూపి రూ.చూ. కూబు. వి. కంట్రాక్టు తీసుకొన్న అడవి.

కూపీ రూ. కూబీ. వి. 1. రహస్యం, గుట్టు; 2. ఓడ.

సం. కూపీ. కుప్పె.

< సం. కూపి (అర్థవిపరి.).

కూపీతీయు స క్రి. ఆరాతీయు, జాడకనుగొను.

కూపు రూ. చూ. కూబు. వి. కంట్రాక్టరు తీసుకున్న అడవి.

కూబి వి. ఏమితెలియని వ్యక్తి.

హిం. ఖూబ్. మంచి.

< ఉ. ఖూబ్- (అర్థవిపరి.).

కూబీ రూ. చూ. కూపీ. వి. 1. రహస్యం, గుట్టు; 2. జాడ.

కూబు రూ. కూపి, కూపు. వి. కంట్రాక్టు తీసుకొన్న అడవి.

హిం. ఉ. ఖూబ్. మంచిది.

< ఉ. ఖూబ్ (అర్థవిపరి.).

కూమవారి వి. ఆయా కులస్థుల మీదవేసేపన్ను.

కూముడి వి. బొంతకాకి, ద్రోణకాకం.

కూయి రూ. కుయి, కుయ్యి[2], కూ. చూ. కూయు. వి. 1. కూత, అరుపు. కు.సం. 5.68; 2. దుర్వార్త, భయవార్త. ఆర్తి సందేశం. భార. విరా. 4.27; 3. మొర, ఆర్తధ్వని. మార్క. 1.146; విశ. రక్షకమైన. భార. విరా. 5.234.

క. కూ. మొర; త. కూ. కూతలో ధ్వని; కూవల్. బిగ్గరగాఏడ్చు; మ. కూ. పెద్దగామొరపెట్టు, కూయి. వేటకేక; పర్జి. కూయి. పిల్చు; మాల్తో. కూక్రె. బయటికి పిలుచు.

కూయిచెప్పు స. క్రి. ఎవరినైనా సాయానికి ఎలుగెత్తి పిలుచు. కాశ 4.66. **కూయిపోవు** అ. క్రి. వార్తవెంటవెళ్ళు. **కూయివచ్చినవారు** వి.బ.వ. ఆర్తిసందేశాన్ని తెచ్చినవారు. హర. 7.29. **కూయివచ్చు** అ. క్రి. పిలుపువచ్చు. జైమినీ భా. 1.100.

కూయు రూ. కుయ్య. అ. క్రి. 1. అరచు. భార. విరా. 4.86; 2. మొరపెట్టు. హరి. ఉ. 6.9; 3. పేలు. నిరంకు. 4.67.

క. కూగు, కూకు. బిగ్గరగా అరచు; కూ. కేక; కొడ. కు. కూయు; తు. కూగుని, కూగు. కేకవేయు; త.

కూర్చ్, కూయు, సాయానికిపిలుచు ; కూయిలీ, పలుకు చెప్పు ; మ. కూకుక, కూవ్వక. అరచు, కేకవేయు ; తా. కూక్. కూయు, గోం. కుస్సానా, ఖూసానా, కొర్కు సెక్, కూస్, కుయి. కూవ్క. బిగ్గరగాఅరచు ; పర్జి కూయ్, కూ్. కూయు ; కొలా. కూగ్-కూగ్-ఇ్, నాయి. కూగ్ ; ఒల్లా. కూయ్- బాయ్, మాల్తో. క్యూకె, క్యూక్ ; బ్రా. కూక్-, కన్-.

పో. చూ. సం. కూజ్-.

< మూ. ద్రా. *కూయ్-/*కూక్-.

కూర వి. **1**. వండినశాకం, పక్వశాకం, భార. అరణ్య. 1.94 ; **2**. అపక్వ శాకపదార్థం ; **3**. కూరాకు ; **4**. మాంసం.

క. కిరె, కిరె ; త. కరై. కూరలు ; కజి. శాకాలు ; మ చీర ; పో. చూ. గోం. క్యుస ; ఉడికిన పప్పు ; కొం. కుస, కుసె ; కుయి. కూస. ఆకుకూరలు ; కువి. కూచ ; పర్జి. కుచ్చ. కూరలు ; కొలా. కుచ్చె ; నా. కుచ్చె. వండిన కూరలు ; గ. కుసె, కుచ్చె.

కూరకాడ వి. కూర, తోటకూరకాడ మొ. **కూరకాయ కవిత్వము** వి. స్వల్పలాభానికై పొగుడుతూ చెప్పేకవిత్వం. **కూరకుండి** వి. కూరలు చేసుకోడానికి వాడేమట్టిపాత్ర. **కూరగాయకవులు(-కాయకవులు)** వి.బ.వ. కూరగాయికవిత్వం చెప్పే కవులు. **కూరగాయలు(-కాయలు)** వి.బ.వ. కూరలు, కాయలు, తోటకూర, అరటికాయ మొ. ఆకు, కాయగూరలు. కు. సం. 6.35. ద. హిం. శా. సంపు. 5. సం. క్రీ. శ. 1296 సం. **కూరగాయవైద్యము(-కాయవైద్యము)** వి. చిల్లర వైద్యం, నాటువైద్యం. **కూరగాయి** వి. ఒకానొక చిన్న మొక్క (Flacourtia cataphracta). **కూరగుత్తి** వి. దస్తాగిన్ని, దస్తాదాక నాలుగువైపులా నాల్గుమట్టి చిప్పలు గుత్తుగా అతికించి ఉండిపైన పట్టుకోడానికి వాడ ఉన్న పాత్ర. **కూరచిప్ప** వి. సన్నని అంచుతో కొంచెం లోతుగా ఉండే మట్టికంచం. **కూరతోట్ట** వి. కూరగాయలు పండించేతోట. ద. హిం. శా. 10 సం. శా. సం 422 క్రీ. శ. 1269 సం. **కూరదొండ** వి. మామూలు దొండ, కూరవండుకునే దొండకాయ. **కూరవార** వి. కూరగాయలు, శాకపాకాదులు **కూరవెల్లి** వి. తెల్లని చిన్నపూలు పూసేఒకమొక్క. **కూరవల్లేరు** వి. ఎర్రనిపళ్ళు కాసేతీగ. **కూరపసుపు** వి. కారు పసుపు, కారల్లం, పసుపు జాతికిచెందిన ఒకమొక్క (zingiber cassumunar). **కూరపుచ్చ** వి. చిన్నసైజు కాయ, సొరకాయరుచి ఉండేరకం. **కూరమిరప** వి. పెద్ద మిరపకాయరకం. **కూరముక్క** వి. కూరలోని ఒకరుసక. **కూరముక్కు** వి. మత్స్యవిశేషం. హంస. 4.187. పో. చూ. త. కరై-మీన్. **కూరవండికనపేరగోరు** స. క్రి **1**. తగనిపని చేయు. శాశ్వ. 8.175 ; **2**. కూరఉండగా గడ్డి కోనం వెదుకు. **కూరాకగు** అ. క్రి కుమిలిపోవు, కూరవలె ఉడికిపోవు, వేంక. పంచ. 4.260. **కూరాకు** రూ. కురాకు. వి. కూరగా వండుకొనే ఆకు, ఆకుకూర. భార. భీష్మ. 2.8. < కూర + ఆకు. **కూరాకుకోసితిను** స. క్రి. ఆకూ అలమూతిను. భార. భీష్మ. 2.8. **కూరాకుచేయు** స. క్రి. **1**. చంపు. సారంగ. 1.90, **2**. తేలికచేయు. **కూరాకుపురుగు** వి. ఆకుకూరలకు పట్టేపురుగు. **కూరాకైయుడుకు (-ఉడుకు)** స. క్రి. **1**. తపించు. వేంక. పంచ. 4.560. ; **2**. కూరాకువలె ఉడుకు.

కూరగొయ్యలు రూ. చూ. కూరెగొయ్యలు. వి. ఆర్ద్రానక్షత్రం.

కూరట వి. పొరలటం.

పో. చూ. త. కూర్ (-న్తై, -ప్-). వంగు.

కూరాకగు చూ. కూర.

కూరాకు చూ. కూర.

కూరాకుకోసి తిను చూ. కూర.

కూరాకుచేయు చూ. కూర.

కూరాకుపురుగు చూ. కూర.

కూరాకైయుడుకు చూ. కూర.

కూరాటికలి చూ. కూరాడు.

కూరాటికుండ చూ. కూరాడు.

కూరాటిమేడిద చూ. కూరాడు.

కూరాడికుండ చూ. కూరాడు.

కూరాడు వి. ధాన్యామ్లం, కలి, పులియబెట్టిన కడుగునీరు. మొల్ల. సుందర. 74.

పో.చూ.క. కూరాంబు. గంజి.

కూరాటికలి వి. పులియబెట్టిన గంజితేట, బియ్యం కడుగు నీళ్ళు. **కూరాటికుండ** రూ. కూరాడికుండ, కూరాడుకుండ. వి. **1**. గంజినీళ్ళు, బియ్యం కడుగునీళ్ళు పులియబెట్టేకుండ ; **2**. పెళ్ళి మొ. శుభకార్యాల్లో వంటపొయ్యిల దగ్గర పసుపు కుంకుమ రాసి పూజచేసిపెట్టే నీటికడవ. **కూరాటిమేడిద** వి. పులికడుగు. **కూరాడికుండ** రూ.చూ. కూరాటికుండ. వి. **1**. గంజినీళ్ళు, బియ్యం కడుగునీళ్ళు పులియబెట్టే కుండ ; **2**. పెళ్ళి మొ. శుభకార్యాల్లో వంటపొయ్యి దగ్గర పసుపు కుంకుమ రాసి పూజచేసిపెట్టిన నీటికడవ. **కూరాడుకుండ** రూ.చూ. కూరాటికుండ. వి. **1**. కులదేవతా స్థాపనకు బదులుగా ఉంచిన అన్నంకుండ ; **2**. గంజినీళ్ళు, బియ్యం కడుగునీళ్ళు పులియబెట్టే కుండ.

కూరింగ్ వి. పూత్కృతం.

కూరిచి రూ. గురించి, కూర్చి. అవ్య. గురించి, ఉద్దేశించి. 'కూరుచు' ధాతువుకు క్త్వార్థకరూపం, ఇది ద్వితీయా విభక్తిపై చేరుతుంది. దశ. 3.593.

క. కుఱితు. దృష్టితో ; త. కుఱిత్తు. ఉద్దేశంతో ; మ. కుఱిచ్చు. వైపు, నిమిత్తంగా.

< కూరుచు + -ఇ.

కూరిచికోలు చూ. కూరుచు.

కూరించు చూ కూరు[1].

కూరిమి రూ. కూర్మి. వి. **1**. స్త్రీకి పురుషుడిమీదగాని, పురుషుడికి స్త్రీమీదగాని ఉండే అనురాగం, వలపు. భార. ఉద్యో. 1.350 ; **2**. స్నేహం. భార. ద్రోణ. 5.21 ; **3**. వలపు, తమి, తీవ్రానురాగం. సు.శ. 33 ; **4**. అనురాగం. విణ. కూరిమిగల, ప్రియమైన. రాజ. చ. 2.95.

క. కూర్మె. ప్రేమ, అనుబంధం ; కూర్. ప్రేమించు, అనుబంధం కలిగిఉండు ; త. కూర్ ; మ. కూఱుక.

ప్రేమించు ; కూఱు. ప్రేమ.

కూరిమికత్తియ రూ.చూ. కూర్మి కత్తియ. వి. ప్రేమ గల స్త్రీ. **కూరిమికత్తె** రూ.చూ. కూర్మికత్తియ. వి. ప్రేమ గలది, స్నేహంగలది, చెలికత్తె. **కూరిమికాఁడు** రూ. కూర్మికాఁడు. వి. ప్రియుడు, వలపుకాడు, స్నేహితుడు. కృ.శకు. 2.168.

కూరు[1] అ.క్రి. 1. కలుగు. భార. ఆది. 7.178. 2. చొచ్చు, తూరు. భార. ఉద్యో. 3 268 ; 3 పొందు. భార. అశ్వ. 4.233 ; 4. మునుగు, నిమగ్నమగు. భాగ. 6.142 ; 5. కుంగు, అడగు. ప్రబంధ. 734 ; 6. (మందు మొదలగు వాటిని) దట్టించు, దిట్టంగా నొక్కు, కుక్కు, దొప్పించు,

పో.చూ.క. కూర్. వాడిమి ; కులుకు. కుక్కు ; త. కూర్. చొచ్చు, వంగు; మ. కుఱుయ్క. నోటిలో కుక్కుకొను ; కుఱు.కొర్. ప్రవేశించు ; కొర్త్. ప్రవేశపెట్టు ; మాల్తో. కొర్. అధికమగు, నరిపడు ; కొర్ర్త్. అధికంగా వరఫరాచేయు ; కొర్. ప్రవేశించు ; కొర్ర్త్. ప్రవేశపెట్టు.

కూరించు స.క్రి. కుక్కు, అద్దుకొను, కూర్చు. **కూరుకొనిపోవు** అ.క్రి. 1. కలుగు ; 2. కుక్కు ; 3. చొచ్చు ; 4. దిగబడు, కూర్కొను. **కూరుకొను** రూ.చూ. కూర్కొను. స.క్రి. కుక్కు. భాగ. 10 పూ. 496. అ.క్రి. 1. కలుగు. రామాభ్యు. 3.93 ; 2. చొచ్చు ; 3. దిగబడు. **కూరుమట్టు** వి. గుంజలు మొదలైనవి పాతడానికి గడ్డపగులుతో తవ్విన లోతైనగుంట. **కూరుమెన**[1] వి. యుద్ధసన్నద్ధసేన.

కూరు[2] అ.క్రి. నిద్రించు. వసు. 2.22.

తు. కూరుని. మగతగాఉండు, నిద్రతో ఉండు, కూరుక్ ; త. కూర్. వంగు ; గోం. కూర్కొసా. నిద్రలో తల ఆడించు; కూర్క్న్, కూర్కాకా ; పర్జి. కూర్క్. తల ఆడించు ; మాల్తో. కూగె. నిద్రించు.

< మూ.ద్రా. కూర్.

కూరుమెన[2] వి. నిద్రించేసేన. భార. స్త్రీ. 2.20.

కూరు[3] రూ.చూ. కూలు[2]. వి. 1. నేలమీద ఆనుతూ ఒంటిరెక్క తలుపు తిరగడానికి తోడ్పడే తలుపు పట్టెలోని చెక్కబడిన భాగం, కుసి ; 2. తాపీరేకును పిడిని కలిపే వంగిన ఇనపచువ్వ.

కూరుకిడు చూ. కూరుకు.

కూరుకు చూ. కూరు[2]. రూ. కురుక, కురుకు, కూర్కు. అ.క్రి. 1. నిద్రించు. భాగ. 9.405 ; 2. మూతపడు. వి. నిద్ర. శుక. 3.411.

తు. కూరుని, కూలుని. నిద్రించు ; పో.చూ.త. కూర్. వంగు ; మ. కూముక. వంగు ; గోం. కూర్క్. నిద్రలో తలఊచు ; కుయి. కొర. నిద్రపుచ్చు. పర్జి. కూర్క్. తలఊచు ; కురు. మాల్తో. కూగ్. నిద్రించు.

కూరుకిడు రూ.చూ. కూర్కిడు. అ.క్రి. నిద్రించు. **కూరుకుపాటు** రూ.చూ. కూర్కుపాటు. వి. కునికిపాటు, తంద్ర. **కూరుకువాఁడు** రూ చూ. కూర్కు వాఁడు. వి. నిద్రపోతు, నిద్రాళువు.

కూరుగుందంగి వి. ఏట్రింత, పసులపోలిగాడు, కాలకంఠం, దాత్యూహం.

కూరుచు రూ.చూ. కూర్చు. అ.క్రి. 1. ఇష్టపడు, ప్రియపడు. భార. ఉద్యో. 3.217 ; 2. సంఘటన చేయు. స.క్రి. 1. కలిగించు, కావించు. ప్రబోధ. 2.49 ; 2. కలుపు, చేర్చు ; 3. కూడబెట్టు ; 4. రచించు ; 5. తాల్చు ; 6. పూర్తి చేయు.

కూరిచికోలు రూ.చూ. కూర్చికోలు. వి. కలియగట్టుకోవటం. **కూరుచుకొను** రూ.చూ. కూర్చుకొను. స.క్రి. 1. అనుగ్రహపాత్రునిగా చేసికొను. దశా. 2.37 ; 2. సంపాదించు ; 3. పోగుచేసుకొను ; 4. మిత్రుడిగా చేసికొను ; 5. వెంటబెట్టుకొను. **కూరుచుకోలు** రూ చూ. కూర్చికోలు. వి. కలియగట్టుకొనటం.

కూరుచుండఁబడు చూ. కూరుచుండు.

కూరుచుండఁబెట్టు చూ. కూరుచుండు.

కూరుచుండు రూ.చూ, కూర్చుండు. అ.క్రి. ఉపవిష్టుడగు. ఆసీనుడగు. కాశీ. 5.40.

కూరుచుండఁబడు రూ.చూ. కూర్చుండఁబడు. అ.క్రి. కూలబడు, కూర్చుండజేయు. < కూరుచు + ఉండు + -అ[7] + పడు. **కూరుచుండఁబెట్టు** రూ. చూ. కూర్చుండఁబెట్టు. స.క్రి. కూలబడు, కూర్చుండజేయు. < కూరుచు + ఉండు + -అ[7] + పెట్టు.

కూరుపరి చూ. కూరుపు.

కూరుపు రూ. కూర్పు. చూ. కూర్చు. వి 1. కుట్టు, కూరటం, ఘటన. ప్రబంధ. 78 ; 2. కలుపు ; 3. రచన ; 4. అచ్చు.

కూరుపరి రూ. కూర్పరి. వి. రచయిత, కూర్చేవాడు. అచ్చ. రా. బాల.12 ; 2 నారికి బాణం సంధించే చోటు. ఆం.భా. 2.211.

కూరువ రూ. చూ. కూర్వ. వి. ఒడకూర్పుకు వేసే వంకర కొయ్య

కూరువాముక్క చూ. కూరువ. వి. గడియవెయ్యడానికి వసతిగా తలుపు వెనకబిగించిన కర్రముక్క.

కూరె వి. 1. దున్నటానికి, విత్తటానికి పనికివచ్చే పరికరం ; 2. అక్కడి కట్టె ఒకపైరు విత్తినచాళ్ళమధ్య ఆముదాలు, పత్తి మొ. వాటి విత్తనాలు వేసేకొయ్యపరికరం.

కూరెగొయ్యలు రూ. కూరగొయ్యలు. వి బ.వ. ఆరుద్రా నక్షత్రం, గొర్తిచెక్కల్లాగా వరసగా ఉండేమూడు చుక్కలు.

కూరేగంట్లు వి.బ.వ చీరపోతులు, చీరపేలు.

కూర్కిడు చూ. కూర్కు.

కూర్కు రూ. చూ. కూరుకు. అ. క్రి. 1. నిద్రించు, కునుకు. కాశీ. 5.40 ; 2. మూతపడు, నిమీలితమగు. శుక. 1.190.

కూర్కిడు రూ. కూరుకిడు. అ. క్రి. నిద్రించు. బిల్హ. 2.36. **కూర్కుపాటు** రూ. కూరుకుపాటు. వి. కునికిపాటు, తంద్ర. వరాహ. 11.126. **కూర్కువాఁడు** రూ. కూరుకువాఁడు. వి. నిద్రాళువు, నిదురపోతు. ఆం. భా. 3.11.

కూర్కొని కూర్కొని చెప్పుఁబోయు చూ. కూర్కొను.

కూర్కొను రూ. కూరుకొను. స. క్రి. కుక్కు. భార. స్త్రీ.

1.142, అ. క్రి. 1. కలుగు. రామా. 3.93; 2 దిగబడు, ఒంచుకొనిపోవు.

త. కూఱుకొళ్.

కూర్కొని కూర్కొని చెవులఁబోయు న. క్రి. నూరిపోయు. భార. స్త్రీ. 1.142.

కూర్చి రూ. చూ. కూరిచి. అవ్య. గురించి, ఉద్దేశించి. దశా. 3.178.

కూర్చికోలు చూ. కూర్చు.

కూర్చించు చూ. కూర్చు.

కూర్చియిచ్చుమిటారి చూ. కూర్చు.

కూర్చు రూ. కూరుచు. చూ. కూడు[2]. న. క్రి. 1. కూడిక కావించు. భార.ఆది. 7.54. 2. కూడబెట్టు, నిలవచేయు. భార. ఆది. 7.132; 3. కలిగించు. భార. విరా. 1.107; 4. అతుకు, ఏకంచేయు. భార. విరా. 2.52; 5. సంధానంచేయు, సంఘటన చేయు. భార. విరా. 2.80; 6. మిత్రునిగాచేయు, మైత్రికలుపు. భార. ఉద్యో. 3.75; 7. పొందించు, చెందచేయు. భార. అను. 5 66; 8. (వింటిని) సంధించు. శృం. నై. 1.79; 9. చేర్చు, కలుపు. కాశీ. 2.147; 10. (కార్యాన్ని) సంఘటనచేయు, ఒన కూర్చు. కాశీ. 6.56; 11. లగ్నంచేయు. భీమ. 6.26; 12. అంటించు. హర. 2.30; 13. (అలంకారంగా). పెట్టు. హర. 4.87; 14. రచించు. ఆము. 1.13; 15. సమావేశంచేయు, పోగుచేయు. రాఘవ. 4.77; 16. (వస్త్రాదులు) కుట్టు. ద్వి. పరమ. వి. 2.84; 17. చేయు. వసు. 3.184. అ.క్రి. 1. ఇష్టపడు. భార. సభా. 1.40; 2. సంఘటించు. భార. విరా. 1.28.

క. కూర్. ప్రేమించు. త. కూర్ (-న్ద్-; -వ్). కోరు; మ. కూఱుక. ప్రేమించు.

కూర్చికోలు రూ. కూరిచికోలు, కూరుచుకోలు, కూర్చుకోలు. వి. కూర్చుకోటం. భార. శల్య. 2.17. కూర్చించు న.క్రి. ప్రేమించేటట్లుచేయు. కూర్చియిచ్చుమిటారి వి. తార్పుకత్తె. కూర్చుకొను రూ. కూరుచుకొను. స. క్రి. 1. వెంటపెట్టుకొను. హర. 6.32; 2. పోగుచేసుకొను. హర. 6.40; 3. సంపాదించు. జైమినీ భా. 3.74; 4. మిత్రునిగా చేసుకొను. దశా. 2.87; 5. అనుగ్రహపాత్రునిగా చేసుకొను. కూర్చుకోలు రూ. చూ. కూర్చికోలు. వి. కలియగట్టుకొనటం. కూర్చుగుమ్మలు వి.బ.వ. కూర్పేస్త్రీలు, అనగా తనపైకూర్మిగల వారు, మిత్రులు. కు. సం. 6.27. కూర్చుచుట్టము వి. ప్రియబంధువు. పాండు. 3.68.

కూర్చుండఁగఁబెట్టు చూ. కూర్చుండు.

కూర్చుండఁబడు చూ. కూర్చుండు.

కూర్చుండఁబెట్టు చూ. కూర్చుండు.

కూర్చుండు రూ. కూకుండు, కూరుచుండు. అ. క్రి. ఉపవిష్టుడగు, ఆసీనుడగు. భార. విరా. 5.316.

క. కూర్; పో. చూ. త. కుంతు.

కూర్చుండఁగఁబెట్టు న. క్రి. కూర్చుంటచేయు. భీమ. 4.89. కూర్చుండఁబడు రూ. కూరుచుండఁబడు. అ. క్రి. చతికిలబడు, కూలబడు. భార. భీష్మ. 1.188. కూర్చుండఁబెట్టు రూ. కూరుచుండఁబెట్టు. స. క్రి. కూర్చుండఁజేయు. కళా. 7.145.

కూర్పొనికుంపట్లమ్ము చూ. కూర్పొను.

కూర్పొను అ. క్రి. సిద్ధమగు, తయారగు, కూర్చుండు.

కూర్పొనికుంపట్లమ్ము స.క్రి. తానుకదలకనే వారికీ వీరికీ తగాదాలు పెట్టు.

కూర్ణిశాతు రూ. చూ. కూర్నీనిషాతు. వి. వందనం, మొక్కు.

కూర్నీనిషాతు రూ. కూర్ణిశాతు. వి. సలాం, వందనం, రంగా. చ. 2 85.

హిం. కూర్ణిశాత్; మరా. కుర్నిసాతు; ఉ. కోర్నిశాత్; పార. కోర్నిషాత్.

<ఉ. కోర్నిశాత్.

కూర్పన చూ. కూర్పు. వి. పోగవటం, గుమికూడటం.

కూర్పనపడు (-పడు) అ.క్రి. పోగగు, గుమిగూడు. పార్వ. 6.84.

కూర్పరి. చూ. కూర్పు.

కూర్పించు చూ. కూర్పు.

కూర్పు రూ. చూ. కూరుపు. వి. 1. కుట్టు, కూర్పటం: 2. రచన; 3. అచ్చు.

కూర్పరి రూ. చూ. కూరుపరి. వి. 1. వింటినారిలో బాణం కూర్చేచోటు, మౌర్వీమధ్య తంతు బంధం. ఆం. భా. 2.211; 2. కూర్చువాడు, రచయిత. కూర్పించు స.క్రి. నిర్మింపచేయు. భీమ. 5.89.

కూర్మయివాండ్లు వి.బ.వ. ఒకతరహా బిచ్చగాళ్ళు.

కూర్మా రూ. కురుమా[2], కుర్మా. వి. కుర్మా. పలావు మొ. భోజన పదార్థాల్లో నంజుడుగా ఉపయోగించేకూర.

ఉ. కోర్ మా;

త. కఱుమా.

<ఉ. కోర్మా.

కూర్మి రూ. చూ. కూరిమి. వి. 1. వాత్సల్యం. భార. సభా. 2.67. హర. 4.5; విఐ. కూరిమిగల, ప్రియమైన. కాశీ. 1.12.

కూర్మికత్తియ రూ. కూరిమికత్తియ, కూరిమికత్తె, కూర్మికత్తె. వి. స్నేహంగలది, ప్రేమగలది. కువల. 4.165. కూర్మికత్తె రూ.చూ. కూర్మికత్తియ. వి. ప్రియురాలు, చెలికత్తె. కూర్మికాఁడు రూ. చూ. కూరిమికాఁడు. వి. ప్రియుడు. స్నేహితుడు.

కూర్వ రూ. కూరువ. వి. ఒడకూర్పుకు వేసేవంకరకొయ్య.

పో. కుర్వా. ఒడవంపుకొయ్య; ప్రె. కూర్బ్. వంకర, వంకరయిన; స్పా. కూర్వా. వంకర, వంకరగల. కోర్వ. మోకాలివంపు, వంకరైన, ఒడపక్కల బిగించేవంపుబద్ద.

<పో. కుర్వా.

కూర్వు న.క్రి. రెండు లేదా మూడు పట్టుపోగులు కలిపిపడిపెట్టు, కూర్చు.

కూఱు న. క్రి. పొందు, కూడు.

కూలగంత వి. కూనగుంత.

కూలమాకు చూ. కూలు[1].

కూలఁద్రోయు చూ. కూలు[1].

కూలఁబడు చూ. కూలు¹.
కూలమ్ము చూ. కూలు².
కూలవేయు చూ. కూలు¹.
కూలారుచు చూ. కూలు¹.
కూలార్చు చూ. కూలు¹.
కూలి రూ. కూలీ. వి. 1. పన్ను. మార్క. 5.138 ; 2. చేసిన పనికి ప్రతిఫలంగా ఇచ్చేధనం, భృతి, జీతం. శుక. 2.363 ; 3. కూలిపని ; 4. కూలివాడు ; 5. శిస్తు, 6. బాడుగ.

క. కూలి. జీతం, బాడుగ ; కొడ. కులి. రోజుకూలి ; తు. కూలి. బాడుగ ; త. కూలి. జీతం ; మ. కూలి. బాడుగ, జీతం ; కో. కుడ్. రోజుకూలి. తొ. కొక్వీల్య్. లంచం, పెళ్ళికొడుకు పెళ్ళికూతురి తండ్రికి చెల్లించేది. పర్జి. కూలి. జీతం.

పో. చూ. హిం. ఉ. కులీ. నౌకరు.

కూలికాఁడు వి. కూలివాడు, కూలిపనిచేసేవాడు. వేంక. పంచ. 1.681. క. కూలికాఱ, కూలిగార ; కొడ. కూజ్‌గరన్, కుల్యకర్న ; త. కూలిక్కారన్. కూలివాడు ; మ. కూలిక్కారన్. **కూలిచదువుచెప్పువాఁడు** వి. డబ్బు పుచ్చుకొని చదువు చెప్పేవాడు, భృతకోపాధ్యాయుడు. వరాహ. 5.55. **కూలిచేయు** స.క్రి. జీతానికి పని చేయు. **కూలినాలి** వి. కూలిపని. **కూలిపడు¹** స.క్రి. కూలిపని చేయు. **కూలిపడుగు** వి. కూలికి నేసినపడుగు (బట్ట). **కూలిపని** వి. కూలికిచేసేపని, భృతకవృత్తి. హరిశ్చ. 4.107. **కూలిపనివాఁడు** వి. కూలికిపనిచేసేవాడు, భృతకుడు. విజ్ఞా. ప్రా. 36. **కూలిపాటు** వి. కూలిపనిచేయటం. పార్వ. 2.93. **కూలిపెట్టు** అ. క్రి. పనిదొరుకు. **కూలిమనిషి** వి. కూలీ, పనివాడు, జీతానికి పనిచేసేవాడు. **కూలియాలు (-ఆలు)** వి. వెలయాలు, వేశ్య. కు. సం. 8.143. **కూలివాఁడు** వి. కూలిపని చేసేవాడు, జీతగాడు. ఆం. భా. 2.288. త. కూలియాళ్. కూలీ ; మ. కూలియాళ్. కో. కుజాళ్.

కూలించు చూ. కూలు¹.
కూలిపడు² చూ. కూలు¹.
కూలీ రూ. చూ. కూలి. వి. వైతనికుడు, సంబళకాడు, కూలివాడు.
కూలు¹ అ.క్రి. 1. చచ్చు, మరణించు. భార. ఆరణ్య. 1.162. భార. ఉద్యో. 2.271 ; 2. కారు. భార. ఉద్యో. 5.991 ; 3. పడు. ఉ. హరి. 1.167 ; 4. భగ్నమగు, విరుగు. విష్ణు పు. 4.32 ; 5. ధ్వంసమగు, పాడగు. శుక. 2.131.

క. కూలు. కిందపడు, తిరగబడు, నాశనంచేయబడు ; కూరు, కుసి. క్షీణించు ; కూసు. వంగేస్థితి ; తు. కుసుక్కని. మునుగు, పగులు ; త. కులై, పాడుచేయబడు, చెల్లాచెదరగు ; కూర్. వంగు ; మ. కులయక. కదులు, కూలుక. పంగు ; గోం. కుస్. పడు, చెట్లఆకులురాలు ; కుయి. కూర. కిందపడు ; కొలా. కూల్. కూట్. నీళ్ళకుండ మొ. వాటికన్నంనుంచి నీరుకారు ; నా. కూల్. కారు.

< మూ. ద్రా* కూల్.

కూలనూకు స. క్రి. పడదట్టుకొట్టు. **కూలఁద్రోయు** స. క్రి. కిందపడతోయు. **కూలఁబడు** అ. క్రి. 1. చచ్చు. రామాభ్యు. 6.139 ; 2. విరిగిపడు రామా. 8.61, 3. చదికిలబడు. కువ. ఛ. 2.141. **కూలవేయు** స. క్రి. కిందపడేటట్లుదోయు, కూర్చోబెట్టు. **కూలారుచు** రూ. చూ. కూలార్చు. స. క్రి. కూల్చు. చంపు. **కూలార్చు** రూ. కూలారుచు. స. క్రి. కూల్చు. చంపు. పండి. చ. 3.225. పు. క. కుల్లై. **కూలించు** స. క్రి. కుల్చు. రాల్చు. పాండు. 5.17. క. కూలిసు. రాల్చు. **కూలిపడు²** అ. క్రి. 1. కూలిపోవు ; 2. విరిగిపడు. **కూలుచు** రూ. కూల్చు. స.క్రి. 1. పడగొట్టు. భార. ద్రోణ. 1.197 ; 2. చంపు, వధించు, 3. తోయు ; 4. పాడుచేయు. **కూలురూపు** వి. అమాంతంగాపడిన రూపం. **కూల్చు** రూ. చూ. కూలుచు. స.క్రి. 1. చంపు. వధించు. భార. శాంతి. 1.199 ; 2. భగ్నంచేయు, పాడుచేయు. ఉ. హరి. 3.7 ; 3 తోయు, పడతోయు. శుక. 3.58 ; 4. పడగొట్టు.

కూలు² రూ. కూసు². కూరు³. వి. 1. లవిత్రమూలం, పిడిలో అమర్చేకత్తిలోనగు వాటి మొదటిభాగం. ఆం. భా. 2.231 ; 2. కొడవలి, గొడ్డలి, సెలగపార మొ. వాటిపార (పలుగు) ను కదిపే ఇనపకొండి లేదా కాడ.

పో. చూ. క. కుయిలు, కొయిలు, కొల్లు. కోయు, నరుకు.

కూలమ్ము వి. బాణవిశేషం. చంద్ర భా. 2.41.

కూలెగాడు చూ. కూలి. వి. కూలివాడు.
కూల్చు చూ. కూలు¹.
కూళ వి. 1. మూఢుడు, అవివేకి. కాశీ. 2.110 ; 2. కుజనుడు, చెవిటి, కుత్సితుడు, మల్లభూ. నీతి. 43 ; 3. దీనుడు, కృపణుడు, దరిద్రుడు. శుక. 2.363 ; 4. క్రూరుడు. రసిక. 3.89 ; 5. పిసినిగొట్టు ; 6. పేదవాడు.

క. కూళ ; తు. కూళ్, ఖూళ్ ; త. కూళన్, కూళమ్.

కూళఁడు రూ. కూళుఁడు. వి. 1. అవివేకి, మూఢుడు. హరి.పూ. 5.88 ; 2. పిసినిగొట్టు. భల్లా. 5 ; 3. దీనుడు ; 4. క్రూరుడు ; 5. చెవిటి ; 6. పేదవాడు. **కూళతనము** వి. 1. కక్కుర్తి, దైన్యం. శుక. 2.63 ; 2. పేదరికం ; 3. పిసినితనం, కులువతనం. **కూళమారి** వి. 1. దుష్టశీలుడు. ప్రబంధ. 655 ; 2. పేదవాడు ; 3. చెవిటి. **కూళస్వరము** వి. మోటుగొంతు, కరకుగొంతు. **కూళుఁడు** రూ. చూ. కూళఁడు. వి. 1. కుత్సితుడు ; 2. మూఢుడు ; 3. ఎడ్డెవాడు.

కూళం రూ. చూ. కూళము. వి వడ్లు, ఆరికలు మొ. గింజల పొట్టు.
కూళము రూ. కూళం, కూళాం. వి. పనికిమాలినగడ్డి, పొట్టు.
కూళాం రూ. చూ. కూళము. వి. వడ్లు, ఆరికలు మొ. గింజల పొట్టు.
కూళుఁడు చూ. కూళ.
కూళ్ళపిడలు వి బ.వ. పిండివంటలలోని భేదం.
కూళ్ళపెంకు వి. పెంకుటింటి ముందువా దోనెలకువాడే పెంకు.
కూళ్ళు చూ. కూలి. వి.బ.వ. 1. కూలీలు ; 2. కూలిపనులు.

కూవ రూ. చూ. కుప్ప[1]. వి. పోగు, కువ.

కూవారిల్లు అ. క్రి. పూర్తిగా దుర్బలమగు.

కూవిత వి. కూతురు, కుమార్తె. ద. హిం. శా. సంపు. 5. శా. నం. 114. క్రి. శ. 1423 నం.

కూన[1] వి. కుప్ప, కువ్వ, కూవ.

కూన[2] వి. ముక్కుపొడుం చేసుకొనే మట్టిపాత్ర.

కూనం[1] రూ.చూ. కుపనము. వి. చొక్కా.

కూనం[2] రూ. చూ. కూచము. వి. దోర్నపట్టెకాధారంగా ఉండే నిలువుగుంజ.

కూనంతలుపు వి. కుసితలుపు, కుసిమీద తిరిగేతలుపు. కూనంపురుగు వి. వరి 'పొట్ట' తినేపురుగు, దంటుతొలిచే పురుగు. కూనంమాను రూ.చూ. కుటనంమాను. వి. దోర్న పట్టెకు ఆధారంగా ఉండే నిలువుగుంజ.

కూనం[3] రూ. చూ. కునుమ. వి. డెల్టాలో ఎక్కువగా పండే పంట.

కూనంత విశ. కాసంత, కాసింత, కసింత.

కూనము[1] రూ. చూ. కుప్పసము. వి. 1. పాము యొక్క పైతోలు, పాము పొర. రఘు. రా. 9.11 ; 2. చొక్కా. వేమన. 2.21.

కూనము[2] రూ.చూ. కూచము. వి. 1. కొయ్య కంబానికి చివరన తొలిచిన నన్నని తొలుపు : 2. ఇంటికి ఉపయోగించే కొయ్యస్తంభం ; 3. కొయ్య.

కూనలేఱగు అ. క్రి. పాము కూసంతో నమమగు.

కూపాము రూ. చూ. కూచము. వి. స్తంభం.

కూసి రూ. కూను[1]. వి. చిన్నపిల్ల.

క. కూసు. శిశువు ; తౌ. కుక్. బాలిక, కూతురు.

కూసియగు (-అగు) రూ. చూ. కూచియగు అ. క్రి. 1. వాడియగు ; 2. కూలబడు.

కూసు[1] రూ. చూ. కూసి. వి. శిశువు ; విశ. చిన్న, తక్కువైన, నీచమైన.

కూసు[2] వి. కొప్పు, ఇంటికప్పుపై నున్న మొన దేలినభాగం.

కూసుముడి వి. నిట్రాడింటి కొప్పుమీద కట్టినకట్టు. కూసుముడిల్లు వి. ఒంటి నిట్రాడిల్లు.

కూసుమతము రూ. చూ. కూచిమతము. వి. సాతాని మతాల్లో ఒకమతం.

కూసుబెట్టు స. క్రి. కూర్చోబెట్టు.

కూసులు చూ. కూను[2]. వి.బ.వ. బండిపారులపై బిగించే చిన్న నిలువులు గుజ్జులు.

కూసువిద్య వి. అలవాటయిన పని.

కెకమ రూ. కెకవుఁడు. వి. మూర్ఖుడు.

కెకరించు స.క్రి. అభిలషించు, కోరు. నవనాథ. 1.67. పు. 16 పం. అ.క్రి. పెనుగులాడు.

పో.చూ. క. కెక్కరిసు. ఎర్రనగు ; త. కెక్కరి. తియ్యని.

కెకవుఁడు రూ.చూ. కెకమ. వి. మూర్ఖుడు.

కెకుకెక్కుమను స క్రి. గేలిచేయు, ధ్వన్యను.

క. కెక్కు. గోకర్షధ్వని.

కెక్కరలుకొట్టు అ.క్రి. ఆశ్చర్యం ప్రకటించు, ధ్వన్యను. కకుత్థ్స. 52.

కెక్కరించు రూ.చూ. కొక్కరించు. అ.క్రి. కోడివలెగిలుకు మట్టిని ఎగజిమ్ము.

క. కెక్కళిసు. భయంతోఉండు.

కెక్కర్లోడు వి. సంవత్సరానికో మూడేళ్ళకో ఒకసారి వచ్చి కుమ్మర్లను యాచిస్తూ వారి చరిత్రనూ, ఆచార వ్యవహారాలనూ గోత్రాలతో చెప్పేవాడు.

కెజ్- రూ. కెఞ్-, కెన్-, కెమ్-. విశ. ఎర్రని.

క. కె, కెమ్. ఎరుపు ; కెఞ్క, కెఞ్గల్, కెచ్చనె, కెచ్చు, కెనఁచగె, కెన్నఁనె, కెన్ను, కెబ్బు, కెంపుకేసు, కీసు. ఎరుపు. కెక్కరిసు, కెఞలిసు. ఎర్రనగు ; కొడ. చొ- చొప్-చొండ్. ఎర్రనగు ; చొజ్, ఎర్రని ; చొపి. ఎరుపు. ఎర్రదనం ; తు. కెమ్-, కెన్పఁ. కెన్పఁ. ఎరుపు ; త. చె-, చెమ్- చెవ్వచెయ్య. చేతకమ్ చెట్టు. ఎరుపు ; చెక్కమ్, చెక్కర్. చెవ్వల్, చెవర్-' ఎనల్, చె, చెక్కె, చెకు, చెక్కె, చెంతు, చెప్పు, చెయ్, చివ్వ-ఎనల్. చివప్పు ; చివేరి-ఎనల్, ఎర్రదనం, చెప్పె, మ. చె-చెమ్-చేయ్. ఎరుపు ; చెమ్మ, చెవ్వ, చొవ, చొవ్వ. ఎర్రదనం ; చెక్కల్. చేకువ; కో. కెన్, కెవ్. ఎరుపు; కెప్. ఎరుపు, ఎర్రదనం ; తొ. కొ-. ఎరుపు ; పర్జి. కెయ్. ఎరుపు. కురు. ఖేసా. ఎరుపు, రక్తం ; ఖేస్. రక్తం, కోపం ; మాల్తో. క్వెసా. ఎరుపు ; క్వెస్లొ-. ఎర్రని ; క్వేసు-. రక్తం ; బ్రా. ఖిసున్. ఎరుపు, బంగారం.

< క. కెమ్.

కెంగుచ్చు వి. ఎర్రనికుచ్చు. ఆము. 4.92. కెంగేలు రూ. కేఁగేలు. వి. ఎర్రనిచేయి. భార.విరా. 2.310.

కెంగట రూ. గెంగట. వి. తాటిటెంక. ఆం.భా. 2.78.

పో.చూ. త. చెంకాయ్-.పండిన, పక్వమైన.

కెంగుచ్చు చూ. కెజ్-.

కెంగేలు చూ. కెజ్-.

కెచ్చల వి. తెలివితక్కువతనం.

కెచ్చు వి. పొరతో పెల్లగించినపెళ్ళ.

క. కెచ్చు. ముడి.

< క. కెచ్చు.

కెచ్చెలి వి. దుండగీడు, తుంటరి.

క. కెచ్చు. గర్వం ; త. కిచ్చల్,-అత్తమ్. ఉపద్రవం.

కెచ్చెలితనము రూ. కెచ్చెళితనము. వి. అల్లరి, దొమ్మి. త. కిచ్చల్-అత్తమ్, కిచ్చిల్-అత్తమ్-. ఉపద్రవం. కెచ్చెళితనము రూ.చూ. కెచ్చెలితనము. వి. అల్లరి, దొమ్మి.

కెచ్చెళితనము చూ. కెచ్చెలి.

కెఞ్- రూ.చూ. కెజ్-. విశ. ఎర్రని.

కెంజడ వి. ఎర్రనిజడ. మను. 1.59. కెంజాయ వి. ఎర్రనిరంగు. భార. భీష్మ. 2.22. భీమ. 4.123. కెంజిగురు రూ. కెంజివురు. వి. ఎర్రనిచివురు. ఉ.రా. 6.18. కెంజిగురువిల్తుడు వి. మన్మథుడు. కెంజివురు రూ.చూ. కెంజిగురు. వి. ఎర్రనిచిగురు. కకుత్థ్స. 5.55. కెంజేయి వి. హస్తపద్మం. కాశీ. 2.112.

కెంచము విశ. దిట్ట అయిన. ఉ. హరిశ్చ. 4.114.

క. కెంచు. గ్రామీణమయిన.

<క. కెంచు.

కెంజడ చూ. కెఞ్-.

కెంజాయ చూ. కెఞ్-.

కెంజిగురు చూ. కెఞ్-.

కెంజిగురువిల్తుడు చూ. కెఞ్-.

కెంజివురు చూ. కెఞ్-.

కెంజేయి చూ. కెఞ్-.

కెట్టలముపాత్ర వి. ఒకమొక్క.

కెట్టి వి. కమండలం ఆకారంలో ఉండేనీళ్ళకూజా.

ఇం. *Kettle*. పాత్రవిశేషం.

<ఇం. Kettle.

కెట్లికూజా వి. మూతిదగ్గరనంది, పులి మొ॥ జంతువుల ఆకారంలో ఉండే కూజా.

<ఇం. Kettle + కూజా.

కెడ రూ.చూ. కద. వి. 1. పార్శ్వం, పక్క. భార. ద్రోణ. 4.303 ; 2. దిక్కు. ప్రబంధ. 149.

కెడగూడు(-కూడు) అ.క్రి. 1. పక్కఉండు. కు.సం. 5.123 ; 2. గుమిగూడు. కాశీ. 3.138. స.క్రి. 1. రమించు, భోగించు. మల్హ. 2.173 ; 2. అనుసరించు. **కెడ(బాయు** స.క్రి. విడిచిపెట్టు. **కెడయాడు** అ.క్రి. నడయాడు, సంచరించు. షో.చ. 8.39.

కెడమ వి. వైపు.

కెడపు చూ. కెడయు. స.క్రి. 1. చంపు. భాస్క.రా.కిష్కిం. 193. హరిశ్చ. 5.143 ; 2. పాడుచేయు, నాశనంచేయు. కాశీ. 6.176 ; 3. పడవేయు, కూల్చు. జైమినీ భా. 3.109 ; 4. వినరివేయు, తోయు. రామా. 4.50 ; 5. హరించు, పోగొట్టు. శేష. 1.51.

క. కెడపు, కెడలు. పడు, నేలమీదపడగొట్టు ; తు. కెడగమ్. చెడిన ; త. కటుప్పు. 'కిట' యొక్క ప్రేరణ రూపం, పడగొట్టు, పడిన ; కిటు. పడిన, అచలనమైన ; మ. కిటుక. నశింపచేసిన, పాడుచేసిన, చెడగొట్టిన.

<క. కెడపు.

కెడమాలు అ.క్రి. 1. మార్పుచెందు. శ్రీరాధా. 1.165 ; 2. స్పష్టపడు.

కెడయిక చూ. కెడయు.

కెడయు రూ. గెడయు. అ.క్రి. 1. విరిగిపడు, కూలు. భార. భీష్మ. 3.353. హరి.పూ. 5.151 ; 2. చచ్చు, మరణించు. హరి.ఉ. 8.79 ; 3. భిన్నమగు, తెగు. ఉ.హరి. 2.181 ; 4. పాయు, ఎడమగు. ఆం.భా. 3.85 ; స.క్రి. ఉద్దేశించు.

క. కెడు, కిడు. నాశంచేయబడు, చెడిపోవు , కెడిసు. నాశంచేయు , కొడ. కెడ్(కెట్ట్). పాడుచేయు ; కెడి. నాశనం ; తు. కెడగుని, కెడిసు. నాశంచేయు, పాడుచేయబడిన ; కెడుకు, కెడ, కెడకు-. నష్టం ; త. కెటు (-వ్-ట్ట్). నశించు ; కెట్టు-. పాడైన, శిథిలమైన ; కెటుటి. నష్టం, చెరవు ; కెటుప్పు. చెడిన, శిథిలమైన ; కేటు. శిధిలం, చెడు, చావు ; మ. కెడుక. నశింపచేయు; కిటుక్క. పడు, విశ్రాంతి ; కిటుకుకఇడె, కిటుయుక. కొట్టు, తట్టు ; కెటు. నశించు ; కెటుక్క. నష్టపరచు. పాడుచేయు ; కేటు--నాశనం ; తొద. కొట్(కొట్-), పాడుచేసిన, చచ్చిన ; కొడ్ప్-. నశించు ; కొర్క్స్. చచ్చు ; మాల్తో. కిడె. కిందపడిఉన్న.

<క. కెడిసు.

కెడయిక వి. 1. పాటు, పతనం ; 2. చావు, మరణం.

కెదవు చూ. కెడయు. విణ. వొరిగిన, పక్కకుపడిన. భాగ. 8.199. వి. పాటు, పతనం.

క. కెడవ్రు, కెడపు, కెడపు-. పడవేయు, పడేటట్లు చేయు ; తు. కెడగుని. పాడుచేయు ; త. కిటుప్పు. నిద్రించు.

<క. కెడవు.

కెడ్బెరయు అ.క్రి. అడ్డదిడ్డంగా పడివుండు, కలగాపులగమగు భార.శల్య. 1.104.

కెడ్బెరసగు చూ. కెడ్బెరసు.

కెడ్బెరసు విణ. సంకీర్ణమైన, కలసిన. కు.సం. 11.127.

క. బెరసు. కూడిక. కలయిక.

కెడ్బెరసగు అ. క్రి. అటూఇటూ అడ్డదిడ్డంగా పడు. కు. సం. 11.194.

కెణుక వి. పొలంలో పడ్డ వాననీళ్ళు పొర్లిపోవడానికి పొలం గట్టు చివరపల్లంగాఉన్నవైపు కట్టిన రాతికట్టడం.

క. కెణకు. మాటలచే కాని చేతలచేకాని ప్రేరేపించు.

కెంటలము వి. గర్భవతికి ఎనిమిదోనెలలో పెట్టేకొత్త అలంకార విశేషం. సిం. ద్వా. 3.36.

కెదకు స. క్రి. పెల్లగించు, పెకలించు.

క. కెదకు. కదలించు. పురికొలుపు, పెల్లగించు.

<క. కెదకు.

కెన్ రూ. చూ. కెఞ్-. విణ. ఎర్రని.

కెందమ్మి వి. ఎర్రతామర, రక్తోత్పలం. పారి. 3.24. <కెన్ + తమ్మి. **కెందామర** వి. ఎర్రతామర, రక్తోత్పలం. శృం. నై. 8 71. <కెన్- + తామర. **కెందొగ** రూ. కెందొవ. వి. ఎర్రకలువ. ఉ. రా. 6.61. <కెన్-+ తొగ. **కెందొగరు (-తొగరు)** వి. రక్తవర్ణమైన వస్త్రం <కెన్- + తొగరు. **కెందొవ** రూ. చూ. కెందొగ. వి. ఎర్రకలువ. **కెంధూళి** వి. ఎర్రనిధూళి. మను. 1.38. సం. ధూళి-దుమ్ము. <కెన్-+సం. ధూళి. **కెన్నురువు** వి. ఎర్రనినురుగు. ఆము. 4.100. <కెన్+నురువు.

కెందమ్మి చూ. కెన్ -.

కెందామర చూ. కెన్-.

కెందొగ చూ. కెన్-.

కెందొగరు చూ. కెన్-.

కెందొవ చూ. కెన్-.

కెంధూళి చూ. కెన్-.

కెవ్నడి వి. సాంబారు.

కెమ్నురువు చూ. కెన్-.

కెమ్ రూ. చూ. కెఞ్-. విణ. ఎర్రని, పూర్వానుబంధం.

కెంబట్టు వి. ఎర్రపట్టు. <కెమ్+పట్టు. **కెంబసుపు** వి. కుంకుమ. శుక. 2.423. <కెమ్- + పసుపు. **కెంబువ్వ**

వి. ఎఱ్ఱని పువ్వు. అచ్చరా. యు. 323. <కెమ్- + పువ్వు. కెంబెదవి వి. ఎఱ్ఱనిపెదవి. రక్తవర్ణంగల పెదవి. <కెమ్-+పెదవి. కెమ్మోము వి. ఎఱ్ఱనిముఖం. దశా. 3.104.<కెమ్- + మోము. కెమ్మోవి వి. ఎఱ్ఱనిపెదవి. శృం. నై. 2.26. <కెమ్- + మోవి. కెమ్మోవికప్పు వి. పంటినొక్కు. కెమ్మోవిగుఱి వి. పలునొక్కు, దంతక్షతం. సాంబ. 1.1.

కెంపగు చూ. కెంపు.

కెంపారు చూ. కెంపు.

కెంపు వి. **1.** రక్తిమ, ఎరుపు. భార. విరా. 4.106; **2.** పద్మరాగమణి. వసు. 2.45; **3.** దంతక్షతం. దశా. 7.156. విశ. ఎఱ్ఱని.

క. కెమ్-. కెంపు-. ఎరుపు, ఎఱ్ఱరంగు; తు. కెంపు. ఎరుపు, ఎఱ్ఱరంగు; త. కెంపు-. పద్మరాగం, ఎఱ్ఱరాయి; పో. చూ. ఇరుమ్, పొన్. ఇనుము. చెమ్, పొన్. రాగి. పకమ్, పొన్. బంగారం మొదలగునవి; మ. కెంపుకళ్. కెంపులు.

కెంపగు విశ. ఎఱ్ఱని. జైమినీ భా. 2.53. అ. క్రి. ఎరుపెక్కు. **కెంపారు** అ. క్రి. ఎఱ్ఱనగు, ఎరుపెక్కు. కాశీ. 2.628. <కెంపు + -ఆరు. **కెంపుకంటి** వి. ఎఱ్ఱని కన్నులుగలది, కోయిల. **కెంపుకనులపులుఁగు** వి. కోయిల. **కెంపుగడలు (-కడలు)** అ. క్రి. ఎఱ్ఱనగు. **కెంపుగాతు** వి. అంగారకుడు, ఎఱ్ఱని గ్రహం. **కెంపుగాము** వి. ఎఱ్ఱని గ్రహం, కుజుడు, అంగారకుడు. **కెంపుదేఱు (-తేఱు)** అ.క్రి. ఎరుపెక్కు. **కెంపురా**[1] వి.అరుణుడు, సూర్యుడు. **కెంపురా**[2] వి. ఎఱ్ఱనిరాయి. **కెంపువచ్చు** అ.క్రి. మామిడికాయరంగు మారి పండటానికి సిద్ధమగు. **కెంపుసవతు** వి. స్వాతీనక్షత్రం. **వ్య.** కెంపుతో సమానమైనది. **కెంపెక్కు** అ.క్రి. ఎఱ్ఱనగు, పండబారు[1]. భార. విరా. 2.319. <కెంపు+ఎక్కు.

కెంపెక్కు చూ. కెంపు.

కెంబట్టు చూ. కెమ్-.

కెంబసుపు తూ. కెమ్-.

కెంబువ్వు చూ. కెమ్ .

కెంబెదవి చూ. కెమ్-.

కెమ్మోము చూ. కెమ్-.

కెమ్మోవి చూ. కెమ్-.

కెమ్మోవికప్పు చూ. కెమ్-.

కెమ్మోవిగుఱి చూ. కెమ్-.

కెయ్యి రూ. చూ. క్రయ్య. వి. మడి, కేదారం, కాలువ.

క. కెయ్, కయ్, కెయి, కెయ్యి, కై-. మడి, పొలం, భూమి; కొడ. కెట్టి, తడిమట్టి; తు. కెయి. నిలకడగా ఉన్న లేక పెరుగుతున్న పైరుగల పొలం; త. చెయ్. పొలం, తడినేల; మ చెయి. వరిపొలం; పర్జి. కేన్. పంటమార్చి వేసేభూమి; కేన్. ఇడె, శనిక్కమ్-ఇడ్; మాల్తో. ఖ్వేజా. నేలమట్టి; కురు. ఖజ్జి, భూమి, మన్ను, బంక మన్ను, శవం.

<క. కెయ్యి.

కెర వి. కిలకిలధ్వని, ధ్వన్యను.

కెరకొట్టు రూ.చూ. కెరగొట్టు. అ.క్రి. కలకలకూయు.

కెరగొట్టు(-కొట్టు) రూ. కెరకొట్టు. అ.క్రి. కిలకిలమను. ఆం. భా. 2.97.

కెరటము చూ. కరడము. వి. అల.

కెరడము వి. ఒయ్యారం, కులుకు

కెరడు రూ. చూ. కరుడు[1]. వి. అన్నంకెరడు, కరుడు.

కెరలఁజేయు చూ. కెరలు.

కెరలించు చూ. కెరలు.

కెరలిపడు చూ. కెరలు.

కెరలియాడు చూ. కెరలు.

కెరలు రూ. కెర్లు, కెల్లు. అ. క్రి. **1.** అతిశయించు. భార. అశ్వ. 1.116; **2.** కూయు, రుతంచేయు. మను. 3.111; **3.** సంభ్రమించు, తత్తరపడు. పాండు. 1.114; **4.** విజృంభించు, చెలరేగు. రాఘవ. 4.225; **5.** భ్రమించు, తిరుగు, పొరలు. వసు. 3.135; **6.** వ్యాపించు, ప్రసరించు. ధర్మ. 1.77; **7.** ఎగురు; **8.** పొంగు; **9.** కోపించు, చిరాకు పడు.

క. కెరళ్, కెలర్, కిలిర్. అరచు, కూయు, కోపించు, విలపించు, కేక వేయు; తు. కెరెయుని. పసిపిల్లవలె ఏడ్చు; త. కిళర్-.పైకిపొంగు, మిక్కిలి కోపంతో అతిశయించు; పో. చూ. మ. కిళఱుక. కదుపు, కదులు కిళరుక- దుమ్మువలెపైకిలేచు; కుయి. కెల్బ. ఉబ్బేటట్లు చేయు.

<క. కెరళ్.

కెరలఁజేయు స. క్రి. **1.** చిరాకుపెట్టు; **2.** బాధపెట్టు; **3.** పెంపొందించు; **4.** ఉత్సాహపెట్టు. < కెరలు+-అ[7] + చేయు. **కెరలించు** స.క్రి. **1.** కోపింపచేయు. పారి. 1.126; **2.** బాధించు. రామాభ్యు. 5.277; **3.** ప్రకోపింపచేయు, ఉద్రేకింపచేయు. శశా. 4.59. <కెరలు + -ఇంచు[8] **కెరలిపడు** అ.క్రి. **1.** తొందరపడు. సారంగ. 3.32; **2.** బాధపడు. **కెరలియాడు (-ఆడు)** అ. క్రి. **1.** ఉత్సహించు. ఉ. హరి. 5.47; **2.** చెలరేగు. **కెరలుకొను** రూ. కెర్లికొను. కెర్లుకొను. అ. క్రి. **1.** పెంపొందించు, వృద్ధిపొందు. భాగ. 10 పూ. 757; **2.** చెలరేగు. హంస. 2.27; **కెరలుచు** రూ.చూ. కెరల్చు. స.క్రి. **1.** ఎగయజేయు; **2.** ఉత్సాహపెట్టు; **3.** వ్యాపింపచేయు; **4.** కోపింపచేయు. **కెరలుపొడుచు** రూ. చూ. కెరలుపొడుచు. అ. క్రి. వర్ధిల్లు, విజృంభించు. **కెరలుపొడుచు (-పొడుచు)** రూ. కెరలు పొడుచు. అ. క్రి. **1.** పెరుగు, వర్ధిల్లు. భాగ. 5. 1.107; **2.** విజృంభించు, చెలరేగు. భాగ. 8.295. **కెరలెత్తు** అ.క్రి తేరుకొను, ఏపుగాపెరుగు భాగ. 10పూ. 757. సాంబో 2.193. <కెరలు+ఎత్తు. **కెరల్చు** రూ. కెరలుచు. స.క్రి. **1.** ఎగయజేయు. వరాహ. 3.75; **2.** ఉత్సాహపెట్టు. మను. 4.30; **3.** తమకింపచేయు. కళా. 6.124; **4.** వ్యాపింపచేయు. ఉ.హరిశ్చ. 4.115; **5.** కోపింపచేయు. చంపూ రా. 3.14.

కెరలెత్తు చూ. కెరలు.

కెరల్చు చూ. కెరలు.

కెరసనాయిలు రూ. చూ. కిరసనాయిలు. వి. మట్టినూనె.

కెర్జము రూ. చూ. కేరజము. వి. కేరజం అనే పక్షి.

కెర్లి వి. **1.** తాపం, వేడిమి ; **2.** అక్కసం.

క. కెరళ్, కెరళు. పెద్దగాఅరచు ; కెరళు. బాధ మొ. వాటివలెపెరుగు, గాయంవలె వ్యాపించు.

<క. కెరళు.

కెర్లి వి. మల్లయుద్ధ విన్నాణం.

కెర్లికొను చూ. కెర్లు.

కెర్లు రూ. చూ. కెరలు. అ. క్రి. **1.** విజృంభించు, చెలరేగు. కువల. 3.95 ; **2.** కోపించు, చిరాకుపడు. విప్ర. 4.59.

కెర్లికొను రూ. చూ. కెరలుకొను. అ. క్రి. **1.** కేకలు వేయు ; **2.** విసుగుకొను. **కెర్లుకొను** రూ. చూ. కెరలుకొను. అ. క్రి. కలవరించు, కేకలువేయు. హంస. 2.27.

కెఱ రూ. చూ. గెఱ. వి. రేఖ. అప్ప. 2.197.

కెల వి. **1.** నృత్తం. సాంబో. 2.34 ; **2.** నటన.

కెలగించు రూ. చూ. కెల్లగించు. స. క్రి. **1.** పీకు ; **2.** పెల్లగించు.

కెలంకు రూ. కెలఁకు[2]. వి. **1.** దిక్కు, దెస ; **2.** పార్శ్వం, పక్క ; **3.** సమీపం, దాపు.

క. కెల. పక్క.

<క. కెల.

కెలంకులు రూ. కెలఁకులు. వి.బ.వ. **1.** దిక్కులు. భార. అరణ్య. 3.297 ; **2.** పక్క. దశా. 5.29 ; **3.** సమీపం.

కెలఁకరించు అ.క్రి. కోడి మొ. నవి పురుగులు మొ. వానిని తిన టానికి ముక్కుతో మట్టినిచిమ్ము.

పో. చూ. క. కెరలయు. గోళ్ళతోగిచ్చు, గీచు ; త. కిళఱు. గుచ్చు ; మ. కిళఱుక. పైకిలేచు, దుమ్మువలె పైకిలేచు.

కెలఁకు[1] రూ. కెలుకు. స. క్రి. **1.** రేపు. పండి. చ. 4.291 ; **2.** ఊడబెరుకు, పీకు. కాశీ. 7.95 ; **3.** (గడచిన దుఃఖాను భవాల్ని) స్మృతికితెచ్చు.

క. కిళర్. పోరుతెరచు, పగులగొట్టు, కనబడు, లేచు, అతిశయించు, విప్పు, తెరచు ; కెణకు. చేతలతో కాని మాటలతోకాని చికాకుకల్గించు, లేక పుట్టించు ; తు. కళికుని. కదుపు, కదులు, చికాకుకల్గించు, కోపంతెప్పించు ; త. కిళమ్. గుచ్చు, గీచు, కోడివలెగీచు, పందిలా నాశనం చేయు ; తె. కిళి (-కిలి). పెద్దగరిటితో తీయు.

కెలఁకు[2] చూ. కెలను. రూ. చూ. కెలంకు. వి. పక్క. ఆం.భా. 2.138.

కెలఁకులు రూ. చూ. కెలంకులు. వి.బ.వ. **1.** పక్క. భార.విరా. 2.327 ; **2.** దిక్కు.

కెలన చూ. కెలను.

కెలను చూ. కెలఁకు. వి. **1.** పార్శ్వం, పక్క. భార.శాంతి. 2.358 ; **2.** దాపు, సమీపం. హర. 2.73 ; **3.** దిక్కు, దెస; విణ. **1.** సమీపస్థుడు. భార.విరా. 1.137; **2.** పోటీ వాడు. పి. శకు. 4.64.

క. కెల. పక్క, కుడిలేదా ఎడమవైపు, సామీప్యం ; పర్జి. కెల. పక్క, పార్శ్వం.

<క. కెల.

కెలన అవ్య. ద్రు. దగ్గర, చెంత. భార. ఆది. 3.155.

కెలయు అ. క్రి. **1.** విర్రవీగు, గర్వించు, నిక్కు. రం. రా. అరణ్య. 66. 15 ; **2.** కేరు, చెలరేగు. దశా. 8.190 ; **3.** వేడుకపడు, ఉత్సాహపడు. చంద్రాంగ. 5.53 ; **4.** కనరుకొను, కోపపడు. దశా. 4.119 ; **5.** గద్దించు.

క. కెలె. అరచు, కేకలువేయు, సంతోషంతో కాని, కోపంతో కాని అరచు ; తు. కెలెపుని. కోడివలెకూయు, అరచు; త. చిలై. ప్రతిధ్వనించు, కోపించు ; మ. చిలప్పు. చెడినలోహపుపాత్ర యొక్కశబ్దం ; చిలమ్పు. గణగణమని ధ్వనించే ఆభరణం ; పో. చూ. కుయి. కిలచిల. అస్పష్టమైనధ్వని, గునగునలు.

<క. కెలె.

కెలవగ వి. ప్రాంతప్రదేశం.

కెలవాడి వి. కిలాడి, టక్కరి, తాళ్ళ. సం. 12.14.

కెలవు[1] వి. అనురాగం, వలపు. కాశీ. 3.144. నరస. 3.144.

క. కెలె. జెని, జెలె. కూడిక, కలయిక, స్నేహం, స్నేహితుడు, జతగాడు. పో. చూ. త. కెలి. తీవ్రంగా కాంక్షించు, కోరు.

<క. కెలె.

కెలవు[2] వి. **1.** దూరం. జైమినీ భా. 5 53 ; **2.** పక్క. పార్శ్వం. జైమినీ భా. 123 ; మను. 5.26.

పో. చూ. క. కెళగు. కిందనుండు, హీనంగాఉండు, తక్కువస్థితి యందుండు ; పర్జి. కెల. పక్క.

కెలస రూ. చూ. కెలసము. వి. **1.** సేవ, ఉపచారం ; **2.** పని, కృత్యం.

కెలసము రూ. కెలస. వి. **1.** సేవ, ఉపచారం. కు. సం. 2.25. పండి. చ. 362. పు ; **2.** పని, కృత్యం. కు. సం. 4.54 ; **3.** అక్కర, కావలసినపని, అభీష్టకృత్యం. భార. అరణ్య. 5.228 ; **4.** నిమిత్తం, హేతువు. ఆము. 4.96 ; **5.** వేడుక.

క. కెలస. పని, వ్యాపారం, వ్యవహారం, ఉపయోగం, ప్రయోజనం ; తు. కెలస. పని, ఉద్యోగం, అనుభవం ; తె. కెలె. పైపని ; కొంద. కెలెస. పని.

<క. కెలస.

కెలుకు రూ. చూ. కెలఁకు[1]. స. క్రి. కలియబెట్టు, కెలకరించు.

కెల్లగించు రూ. కెలగించు, కెళ్ళగించు. స క్రి. **1.** పెల్లగించు. కు.సం. 8.101 ; **2.** రేచు.

పో. చూ. క. కెల్ల, కెల్లె, దారంముక్క, చిన్న ముక్క ; తు. కెళకుని. కదులు, చికాకు కల్గించు, కోపం కల్గించు ; త. కెళ్ళు. చిరాకుకల్గించు, విసిగించు. హరించు, కోపంకల్గించు. కిలై. గీచు, గిచ్చు, కోడివలె గిలుకు, పందివలె కుళ్ళగించు ; మ. కిళ. కెలకు, గీచు ; తె. కిళి(కిల్ప్-). గరిటతో పైకితీయు (ఆహారం) ; కొంద. కళ (ప్-ట్-). గీచు, గిచ్చు.

కెల్లి[1] పో. చూ. కెర్లి. వి. **1** . మల్లబంధ విశేషం.

కెల్లి[2] ప్రత్య. నుంచి.

కెల్లికొమ్ము చూ. కెల్లి[1]. వి. ఒకటిముందుకు, ఒకటి వెనుకకు

తిరిగిఉండే కొమ్ము.

కెల్లు రూ. చూ. కెరలు. అ. క్రి. అతిశయించు, విజృంభించు.

కెల్లుమల(గు అ. క్రి. పరాఙ్ముఖమగు, పెడమొగంపెట్టు. హర. 3.81; **కెల్లురేగు** అ.క్రి. విజృంభించు. కాళ్హ. 7.236. **కెల్లువాఱు(-పాఱు)** అ.క్రి. 1. సంతోషించు. భార. ద్రోణ. 4.114 ; 2. చొరబడు, చొచ్చు.

కెళకుళి రూ. చూ. కేళాకుళి. వి. క్రీడాసరస్సు. షో. చ. 8.38.

క. క్రీడాకుళి. క్రీడాసరస్సు, కొలను.

కెళకూళి రూ. చూ. కేళాకుళి. వి. క్రీడాసరస్సు.

కెళగు వి. ఆర్తవం, ముట్టు.

కెళవు వి. 1. దూరం. జైమినీ భా. 5.58 ; 2. పక్క. జైమినీ భా. 8.123, మను 5.26.

క. కెళగు. కిందితనం, అడుగు.

<క. కెళగ.

కెళాకుళి రూ. చూ. కేళాకుళి. వి. క్రీడాసరస్సు. రసిక. 3.117.

కెళాకూళి రూ.చూ. కేళాకుళి. వి. క్రీడాసరస్సు. రాజవా. 3.81.

కెళ్ళగించు రూ.చూ. కెల్లగించు. స.క్రి. పెల్లగించు.

కెళ్ళించు స.క్రి. కిందిదానినిపైకి తెచ్చు.

కెఱ్ఱు[1] స.క్రి. తిను.

త. కిఱ్ఱు. కొద్దిగాతీసుకొను.

<త. కిఱ్ఱు.

కెఱ్ఱుకొను స.క్రి. నోటవేసుకొను. కవిక. 2.197.

పో.చూ. కఱ్ఱు. (ఇఞ్-,-వ్-) కొద్దిగా తీసుకొను.

కెఱ్ఱు[2] అవ్య. దఢాలున, చటుక్కున. ధ్వన్యను.

కెఱ్ఱుఱుకు రూ. క్రేఱ్ఱురుకు. అ.క్రి. గంతులిడు. పద్మ. 7.243.

కెఱ్ఱువాఱు రూ. క్రేఱ్ఱువాఱు. అ.క్రి. 1. గంతులిడు ; 2. విజృంభించు ; 3. చెదరిపోవు.

కెవవిబంటు పో.చూ. గవను. వి. గవనిబంటు, కోటగుమ్మం కాచేవాడు. ప్రబంధ. 78.

త. కవుణి-.కోటద్వారం, పట్టణద్వారం.

కెవ్వు వి. అరవటంలో అయ్యేదుఃఖాది ధ్వనిసూచకం. అని. 4.46.

క. కెవ్వనె. కీచుమనేధ్వని, రాయివిసిరేటప్పుడయ్యే ధ్వని. పో.చూ. కేవు. ఎగపూపిరితీయు, ఆయాసపడు.

కెవ్వున క్రి. విశ. ద్రు. దఢాలున, ఒక్కసారిగా, గట్టిగా, ప్రతిధ్వనించేట్లుగా. వసు. 2.11. అని. 4.49.

కే వి. ఉత్సాహాన్ని తెలిపే ధ్వన్యనుకరణం. హరి. పూ. 5.212.

త. కేయ్-ఇఞల్ -. అరుపును తెలియజేసేవిధానం.

కేక వి. 1. అరుపు, పెద్ద కూత. సారంగ. 2.3 ; 2. హరిజనులు చిందులుతొక్కుతూ వేసే కేక.

సం. ప్రా. కేకా. నెమలికూత.

క. కేకే. ప్రథమధ్వని ; కేగు, కేకు. నెమలికూత, తు. కేకి. సంతోషంతో వేసేకేక ; త. కేకై. నెమలికూత.

<సం. కేకా. (అర్థవిపరి.).

కేకవేయు స.క్రి. పిలుచు. అ.క్రి. అరచు. **కేకించు** అ.క్రి. ధ్వనిచేయు, కేకలువేయు. కు.సం. 5.86.

క. కేగు. నెమలిలాగకూయు.

కేకటకెమ్మటలాడు చూ. కేకటకెమ్మటలు.

కేకటకెమ్మటలు రూ.చూ. కేకటగెమ్మటలు. వి.బ.వ. వేళాకోళాలు.

కేకటకెమ్మటలాడు స.క్రి. పరిహాసాలాడు. పండి.చ. 4.111 వ.

కేకటగెమ్మటలు రూ. కేకటకెమ్మటలు. వి.బ.వ. వేళాకోళాలు. పండి. చ. 4.273.

కేకరించు అ.క్రి. 1. కేకలువేయు. నవనాథ. 3 ; 2. సకిలించేరీతిగా ధ్వనిచేయు. శుక. 1.427 ; స.క్రి. 1. మించు, తక్కువచేయు. గంధ. 199 ; 2. గద్దించు, అదలించు.

క. కేకరిసు (క్యేకరిసు). కేకరింత, కేకలువేస్తూ అమ్ము ; త. కేవు (ఇఞ్,-వ్-). బరువుగాఊపిరిపీల్చు, ఎగఊపిరితీయు.

<క. కేకరిసు.

కేకరింత వి. 1. గొంతుసరిచేసికొనేటప్పుడు కలిగేశబ్దం, సకిలించు ; 2. కేకలువేయటం. క. కేకరికె. కేకరింత, అరుచు.

కేకరింత చూ కేకరించు.

కేకన రూ. కేకిన. వి. చప్పట. రాజ.చ. 2.160.

కేకనలాడు రూ.చూ. కేకిసలాడు. అ.క్రి. పరిహాసం చేసేటప్పుడు కేకలువేస్తూ చప్పట్లుకొట్టు. మత్స్య. 3.98. **కేకనలు** రూ.చూ. కేకిసలు. వి.బ.వ. పరిహాసం చేసేటపుడు కేకలువేస్తూ కొట్టేచప్పట్లు. రాజ.చ. 2.160. **కేకనలుగొట్టు(-కొట్టు)** రూ.చూ. కేకిసలుగొట్టు. అ.క్రి. 1. ఎగతాళి చేస్తూ చప్పట్లుకొట్టు ; 2. ఉత్సాహపరచు. **కేకనల్గొట్టు** రూ.చూ. కేకిసలుగొట్టు. అ.క్రి. 1. పరిహాసంచేసేటప్పుడు కేకలువేస్తూ చప్పట్లుకొట్టు ; 2. ఉత్సాహపరుచు.

కేకించు చూ. కేక.

కేకిస రూ.చూ. కేకన. వి. 1. నమస్కారం, మొక్కు. హంస 4.213 ; 2. కేకలువేస్తూకొట్టేచప్పట.

కేకిసగొట్టు(-కొట్టు) అ.క్రి. పరిహాసంచేస్తున్నపుడు కేకలువేస్తూ చప్పట్లుకొట్టు. చంద్రాంగ. 4.17. **కేకిసలాడు** రూ. కేకసలాడు. అ.క్రి. పరిహాసం చేసేటపుడు కేకలు వేస్తూ కొట్టేచప్పట్లు. భార.మౌసల. 41 **కేకిసలు** రూ. కేకసలు. వి.బ.వ. నమస్కారాలు, మొక్కులు, చప్పట్లు. బహులా. 2 41. **కేకిసలుగొట్టు(-కొట్టు)** రూ. కేకసలుగొట్టు, కేకసల్గొట్టు, కేకిసల్గొట్టు. అ.క్రి. పరిహాసం చేసేటపుడు కేకలువేస్తూ చప్పట్లుకొట్టు. పారి. 3.12. **కేకిసల్గొట్టు** రూ.చూ. కేకిసలుగొట్టు. అ.క్రి. పరిహాసంచేసేటపుడు కేకలువేస్తూ చప్పట్లు కొట్టు.

కేకూళి వి. 1. గుంట, చెలమ ; 2. మడుగు.

కేకన్ను రూ.చూ. క్రేగన్ను. వి. కడకన్ను.

కేగరించు అ.క్రి. సమీపించు. పండి.చ. 2.229.

కే(గేలు రూ.చూ. కెంగేలు. వి. ఎర్రనిచేయి. శృం.

సా. 2.7.

కేఁగో వి. నెమలికూతకు అనుకరణం. క్రీడా. 52.

క. కేగు, కేకు. నెమలికూత, మ. కేక. నెమలికూత ;
సం. కేకా. నెమలికూత.

< క. కేగు.

కేజు వి. 1. అదును ; 2. దావా.

కేటకప్పి రూ. కేటికప్పి. వి. ఒకవిధమైనకప్పి.

క. కేటు. కష్టం.

కేటత్రాడు వి. ఔ. యమపాశం. నీలా. 1.22.

సం. ఖేట-,వేట ; ప్రా. ఖేడం. వేట.

క. కేడు -. నాశనం ; పో.చూ. త. కేటు. నాశనం ;
మ. కేటు. నాశనం.

< సం. ఖేట- + త్రాడు.

కేటలాగు రూ. కేట్‌లాగు. వి. అమ్మకానికి సిద్ధపరచిన పుస్తకాలు మొ॥ వానిపట్టిక.

ఇం. *Catalogue.* పట్టీ, జాబితా.

< ఇం. Catalogue.

కేటాయించు రూ.చూ. ఖేటాయించు. స.క్రి. వేరుపరచు, ప్రత్యేకించు. మినహాయించు.

కేటాయింపు చూ. కేటాయించు. వి. వేరుపాటు.

కేటికప్పి రూ.చూ. కేటకప్పి. వి. ఒకవిధమయిన కప్పి.

కేటు వి. 1. అసలు మర్మం ; 2. లోపలివేపుమొదలు ; 3. దొంగ.

కేట్‌లాగు రూ.చూ. కేటలాగు. వి. అమ్మకానికి సిద్ధపరచిన పుస్తకాలు మొ॥ వాటి పట్టిక.

కేడ వి. ధూర్తుడు. ఆం.భా. 3.7. విణ. దుష్టమైన, క్రూరమైన.

క. కేడి. నాశనం చేసేవాడు ; కేడాళి. అల్లరి చేసేవాడు ; త. కేటన్. నాశనంచేసేవాడు ; మ. కేటన్. ధూర్తుడు.

< క. కేడి.

కేడముణచ వి. 1. మోసగాడు ; 2. తుంటరి.

కేడమాడు స.క్రి. గేలిచేయు.

< కేరడము + ఆడు.

కేడము రూ.చూ. కేవడము[1] వి. డాలు.

కేడి[1] రూ. ఖేడి. వి. పాతనేరస్థుడు ; 2. అన్యుడు ; 3. నమ్మరానివాడు.

క. కేడి. నాశనం చేసేవాడు, నాశనమైనవాడు.

ఇం. *K.D. kiln-dried.*

< ఇం. K. D.

కేడి[2] రూ.చూ. క్రేడి.[1] వి. 1. ఎర్రబియ్యం వడ్లు ; 2. ఒక జాతి ధాన్యంతో కలిసిన వేరేజాతి గింజ.

కేడిగింజ వి. ఒకజాతి ధాన్యంతో కలిసిన వేరేజాతి ధాన్యం గింజ.

కేడిపడు అ.క్రి. కేడిగింజపడు.

కేడించు రూ. క్రేడించు, క్రేటించు. అ.క్రి. 1. యుద్ధం నుంచి తొలగు. భార. భీష్మ. 1.58 ; 2. ఎడబాయు. ఆం.భా. 3.85 ; 3. భేదమగు. స.క్రి. 1. అలక్ష్యంచేయు. భాగ. 10. 418 ; 2. తొలగించు. ద్వి. హరిశ్చ. పూ. 695 ; 3. వదులుచేయు.

క. కెడిసు. వ్యాధివలె తొలగించు ; త. కెటు. తొలగించు (చిలప్) ఓడిపారిపోవు ; మ. కెటుక్క. చేయు.

కేడించుకొను అ.క్రి. 1. పారిపోవు. కకుత్థ. 4.98 ; 2. తొలగు.

కేడిపెయ్య వి. పశ్వరాని లేతదూడ.

కేడియము రూ.చూ. కేవడము[1]. వి. డాలు.

కేడిలాడు అ.క్రి. చాడీలు చెప్పు.

కేడు అ.క్రి. చచ్చు ;.వి. చావు.

క. కేడు. నాశనం ; కొడ. కెడె (కెట్టె) నాశనమైన, నశించిన ; తు. కెడగుని. నాశనం ; త. కేటు. చావు ; మ. కేటు. నష్టం, నాశనం ; కో. కెఱ్ (కెట్-). చచ్చు, నశించు ; తొ. కొఱ్-. (కొట్-). చచ్చు, పాడుచేయు ; గోం. కఱితినా. కుళ్ళిన, పాడైన ; కొలా. కిట్-. (ట్)- నశింపచేయు ; కిట్-చి-. నశించిన.

< క. కేడు.

కేడువాఱు(-పాఱు) అ.క్రి. చచ్చు, నశించు. కుపల 2.145.

కేడెము రూ.చూ. కేవడము.[1] వి. ఖేటకం, డాలు, పలక. ఉ.రా. 4.278.

కేతరి రూ. కేతి[1], కేతిరి, క్రేతి. వి. 1. ఒకరకం కృత్రిమపు పట్టు ; 2. నారనూలు.

కేతరికొలకులు వి.బ.వ. జరీతోకాని కృత్రిమమైన పట్టుతో కాని వరుసగా రెండు ఆరు పోగులతో నేసిన డిజైను.

కేతి[1] రూ.చూ. కేతరి. వి. 1. ఒకరకం కృత్రిమపు పట్టు ; 2. నారనూలు.

కేతి[2] వి. ఖ్యాతి, కీర్తి.

సం. ఖ్యాతి-. ప్రసిద్ధి, వాసి ; అమా. ప్రా. ఖాణ. కీర్తి, ప్రసిద్ధి.

తు. కాతి, క్యాతి. కీర్తి.

< సం. ఖ్యాతి-.

కేతిగాడు వి. డాబీకోలల్ని లేపడానికి దిండుచక్రాన్ని కొన్ని చోట్ల దిండుగాడిని గుంజే ఇనపరేకు.

కేతిగాఁడు వి. తోలుబొమ్మలాటలో ప్రధానమైన హాస్యాస్పద పాత్ర.

కేతిరి రూ.చూ. కేతరి. వి. 1. ఒకరకం కృత్రిమపుపట్టు ; 2. నారనూలు.

క్రేతి రూ.చూ. కేతరి. వి. 1. ఒకరకం కృత్రిమపుపట్టు ; 2 నారనూలు.

కేదగిబిళ్ళ వి. మొగలిరేకు ఆకృతిగల శిరోభూషణం.

సం. కేతకీ. మొగలి.

< సం. కేతకీ + బిళ్ళ.

కేదగిబెండు వి. మొగలిచెట్టు ఊడలనుంచి తీసిననార.

సం. కేతకీ. మొగలి.

< సం. కేతకీ + బెండు.

కేదగివన్నె వి. 1. కేసరిమాదిరి ఒకరకం పసుపురంగు ; 2. బీరపువ్వు రంగు.

సం. కేతకీ. మొగలి

<నం. కేతకి+వన్నె.

కేదరి రూ. క్యాదరి. వి. ఏటవాలుగా వేసిన మడప, దాచు మడప.

కేదరిగాడు చూ. కేతిగాడు. వి. తోలుబొమ్మలాటలో హాస్యగాడు.

కేదారపింగి వి. ఒకమందు దినుసు.

కేదారి వి. కేదారిగౌళరాగం.

సం. కేదారగౌళ-. రాగ విశేషం ; హిం. కేదారి. రాగాల్లో ఒకటి ;

క. కేదారగౌళ-. రాగంపేరు ; త. కేతారమ్. సంగీత రీతి.

<నం. కేదారగౌళ-.

కేనము వి. **1.** మాయ, వంచన. కు.సం. 1.48 ; **2.** న్యూనత. కు.సం. 12.144 , **3.** అలయిక, బడలిక ; **4.** కొరత ; విణ. సాటి, సమానం. కు.సం. 4.59.

నం. ఖేదన-. దైన్యం, విన్నదనం, బడలిక, బాధ, పీడ, లేమిడి, రోగం ; ప్రా. ఖేఅణ-.

పో.చూ. క. కేణ. విచారణ, ఆలోచన.

<ప్రా. ఖేఅణ-.

కేపు[1] రూ.చూ. క్రేపు[1]. వి. సంతతి.

కేపు[2] వి. మోసం, దొంగతనం.

కేపుకొట్టు అ.క్రి. పారిపోవు. **కేపుమారి** వి. కత్తెరదొంగ, మోసగాడు.

కేపు[3] రూ. క్రేపు[3]. వి. రాళ్ళను పగలకొట్టే ప్రేలుడు ద్రవ్యం.

కేపు[4] వి. నివాసం.

కేఫివాడు వి. వార్తావహుడు.

హిం. ఉ. కైఫియత్. సమాచారం, వార్త, వర్ణన.

<ఉ. కైఫీయత్+వాడు.

కేబేజి రూ. క్యాబేజి. వి. పాశ్చాత్యదేశాలనుంచి దిగుమతి చేసుకొన్న గింజలతో చల్లటి ప్రాంతాల్లో పెంచే ఒక ఆకుపైరు, ఒకదినుసు.

ఇం. *Cabbage*. ఒక కూరదినుసు.

<ఇం. Cabbage.

కేబీసు వి. ఐమూల, కోసు.

కేయు స.క్రి. చేయు. కేచిన-. క్రీ.శ.709 నాటి ముంజేరు శాసనం, విశాఖ జిల్లా. కేసి - చేసి. క్రీ.శ. 699-700 కొత్తూరు శాసనం (అనంతపురం జిల్లా).

పూర్వాంధ్రంలోని కేయు తర్వాతి కాలంలో చేయుగా తాలవ్యీకరణం చెంది మారింది. కేచిన, కేసి, కేసిరి, మొదలయిన శబ్దరూపాలు కన్నడ భాషాప్రభావం వల్ల కొన్ని తెలుగు శాసనాల్లో నిలిచాయి.

క. కెయ్. చేయు.

<క. కెయ్.

కేరజము యా. కెర్జము, కేరిజ, కేరిజము, కేర్జము. వి. పక్షి విశేషం. చిత్ర భా 3.122, చంద్రాంగ. 2.

పో.చూ. కేరు. కోడివలె అరుచు.

కేరడము వి. **1.** తిరస్కారం. భార. ఉద్యో. 1.353. ఉ.హరి. 5.276 ; **2.** ఉపేక్ష. హరి.పూ. 1.177 ; **3.** తిరస్కారపు మాట. వేంక. పంచ. 1.369 ; **4.** వక్రోక్తి, వంకరమాట, పరిహాసం, గేలి. నరస. 2.29 ; **5.** ఔపమ్య ద్యోతకం. సారంగ. చ. 1.21 ; **6.** విలాసం.

క. కేర. తిరస్కరించు. (ఉదా. కేరమావు - తక్కువ జాతి మామిడి.) పో.చూ.త. కేరు. కోడివలె అరచు.

కేరడముచేయు స.క్రి. తిరస్కరించు. **కేరడములాడు** స.క్రి. వక్రోక్తులాడు, హాస్యమాడు. భార.ఉద్యో. 1.353. **కేరడించు** స.క్రి. పరిహసించు, కేరడంచేయు, వక్రార్థం కలదానినిగా చేయు. వసు. 5.76.

కేరడములుచ వి. మోసగాడు, వంచకుడు.

కేరడించు చూ. కేరడము.

కేరణాలు వి.బ.వ. కేరింతలు, సంతోషంతో చేసే గోల.

కేరమాడు చూ. కేరడములాడు. స.క్రి. ఎత్తిపొడుచు.

కేరాకు వి. పొగాకులో నాసిరకపుటాకు, పనికిరాని ఆకు.

కేరిజ యా.చూ. కేరజము. వి. పక్షివిశేషం. ప్రబంధ. 234.

కేరిజము యా.చూ. కేరజము. వి. పక్షివిశేషం. సిం.ద్వా. 1.238. ప్రభు. 28.80.

కేరిజవ్వ వి. శ్యేన విశేషం.

కేరికొను చూ. కేరు.

కేరించు చూ. కేరు.

కేరింత చూ. కేరు.

కేరింతలాడు చూ. కేరు.

కేరింతలుకొట్టు చూ. కేరు.

కేరియ చూ. కేరు. వి. నవ్వు, హాసం.

కేరియలువాఱు (- పాఱు) అ.క్రి. కేరింతలుకొట్టు. కు.సం. 6.45. **కేరియవాఱు** (- పాఱు) అ.క్రి. కేరింతలుకొట్టు.

కేరు అ.క్రి. **1.** ఉల్లాసంతో ఉండు. మను. 3.23; **2.** ఉల్లాసంతోపలుకు, ఉల్లాసంతో కూయు ; మను. 3.111 ; **3.** చెలరేగు. కళా. 6.195 ; **4.** ఉత్సాహపడు. రుక్మి. 2.16 ; **5.** కుతూహలపడు, తమిగొను. రుక్మి. 5.26 ; **6.** చెప్పు. ఆం.భా. 2.79 ; **7.** గానం చేయు ; **8.** పాపవలె ఏడ్చు ; **9.** నవ్వు ; **10.** ఒప్పు ; స.క్రి. **1.** పరిహసించు. దశా. 9.78 ; **2.** తిరస్కరించు. హంస. 2.18 ; **3.** నిందించు. శుక. 1.314 ; వి. **1.** పిల్లల ఏడుపు ; **2.** గుడ్లు పెట్టడానికి ముందు కోడికూత.

క. కెరళ్. ఏడ్చు, అరుచు ; తు. కెరళె -. శబ్దం, ధ్వని ; త. కేరు. (ఇజ్వ్ -) కోడివలె అరుచు లేక కూయు ; గోం. కేరి. హాస్యం, ఎగతాళి, పరిహాసం ; కుయి. గ్రేస్ప. ఎగతాళిచేయు ; కొలా. కేరి -. అరుపు, ధ్వని ; కమ్ంగ్ -. నవ్వు.

కేరికొను రూ.చూ. కేరుకొను. అ.క్రి. ఉత్సహించు, స.క్రి. ఉత్సాహంతో చెప్పు. **కేరించు** అ.క్రి. విజృంభించు, చెలరేగు. యయా. 5.74. **కేరింత** వి. నవ్వు. ఆం.భా. 1.131. **కేరింతలాడు** స.క్రి. పరిహసించు, ఎగతాళిచేయు. **కేరింతలుకొట్టు** స.క్రి. పరిహసించు, ఎగతాళిచేయు. **కేరుకొను** రూ. కేరికొను. అ.క్రి. ఉత్సహించు. పారి. 5.13 ; స.క్రి. ఉత్సాహంతో చెప్పుకొను. హంస. 2.27. **కేరుచు** అ.క్రి. ఉల్లాసంతో కూయు. **కేరుపు** వి. కేరటం,

విజృంభణం. పాంచాలి. 5.15. **కేరులుగొట్టు** అ.క్రి. ఉత్సాహంతో కేకలువేయు.

కేర్జము రూ.చూ. కేరజము. వి. పక్షి విశేషం. హంస. 5.143.

కేలకపోలములూఁదు చూ. కేలు.

కేలనోరుమూసికొను చూ. కేలు.

కేలు వి.ఔ.అనా. 1. హస్తం, చేయి. భార.ఆది. 5.20 ; 2. తొండం. భార.ఆరణ్య. 6.229.

క. కై -. చేయి ; కెయ్. చెయ్యి ; త. కై. చేయి, కార్యం, పని; కెయ్ -, అఱల్ -. నిస్సహాయత, సాగిలబడియుండు ; మ. కై. చేయి ; మాల్తో. క్వేక్వే -. చేయి.

<క. కెయ్ + - లు.

కేలకపోలములూఁదు అ.క్రి. చెక్కిటచేయిచేర్చు. (చింతా సూచకమైన అంగక్రియ). మను. 2.57. **కేలనోరుమూసికొను** అ.క్రి. ఏదైన అలా చేయ తగదు అని చెప్పేటపుడు ఆడవాళ్ళు నోరుమూసుకొనటం మీద వచ్చిన పలుకుబడి, పలుకకుండు. కళా. 7.146. **కేలుచూపు** స.క్రి. నిర్దేశించు. **కేలుట్టిపడు** అ.క్రి. చేతులదురు. శుక. 2.219. < కేలు + ఉట్టి పడు. **కేలుదండ** వి. హస్తావలంబం, చేయూత, అండ. దశా. 7.28. **కేలుదమ్మి** (- తమ్మి) వి. పద్మం వంటి హస్తం. **కేలుదోయి** రూ. కేల్దోయి. వి. హస్తద్వయం, రెండు చేతులు. **కేలుపట్టు** రూ. కేలువట్టు, కేల్పట్టు, కేల్వట్టు. వి. పాణి గ్రహణం. **కేలుమెకము** రూ. కేల్మెకము. వి. ఏనుగు, హస్తి. రాజవా. 5.85. **కేలుమొగుచు** రూ. కేల్మొగుచు. అ.క్రి. నమస్కరించు. హరిశ్చ. 3.130. క. కై -. ముగి. రెండు అరచేతులను దగ్గరకు చేర్చి అదే విధంగా నుదుటిపైకి చేర్చి నమస్కరించు. **కేలుమొగుట** రూ. కేల్మొగుట. వి. నమస్కారం. **కేలుమొగుపు** రూ. కేల్మొగుపు. వి. చేమోడ్పు, నమస్కారం. **కేలుమొగ్గ** రూ. కేల్మొగ్గ. వి. అంజలిబంధం, చేమోడ్పు. **కేలుమోడుచు** రూ. కేలుమోడ్చు, కేల్మోడుచు, కేల్మోడ్చు. అ.క్రి. నమస్కరించు. **కేలుమోడుపు** రూ. కేలుమోడ్పు, కేల్మోడుపు, కేల్మోడ్పు. వి. నమస్కారం. **కేలుమోడ్చు** రూ.చూ. కేలుమోడుచు. అ.క్రి. నమస్కరించు. **కేలుమోడ్పు** రూ.చూ. కేలుమోడుపు. వి. నమస్కారం. **కేలువట్టు** (- పట్టు) రూ.చూ. కేలుపట్టు. వి. పాణిగ్రహణం. **కేలువిదుచు** అ.క్రి. హస్తసంజ్ఞచేత అనుజ్ఞ ఇచ్చు, ఆనతిచ్చు, అనుమతిచ్చు. కవిక. 2.151. **కేలుసాఁచు** (- చాఁచు) అ.క్రి. యాచనార్థం చేయిచాచు. వసు. 1.65. **కేలొనఁగు** అ.క్రి. కేలుమోడ్పొనగు, నమస్కరించు. హంస. 4.213. < కేలు + ఒనఁగు. **కేల్కేలదట్టించు** అ.క్రి. చప్పట్లుకొట్టు. హంస. 1.32. **కేల్గలుపు** (- కలుపు) అ.క్రి. చేతులుకలుపు. **కేల్గవ** (- కవ) వి. రెండు చేతులు. **కేల్దోయి** రూ.చూ. కేలుదోయి. వి. హస్తద్వయం. **కేల్పట్టు** రూ.చూ. కేలుపట్టు. వి. పాణిగ్రహణం. **కేల్మెకము** రూ.చూ. కేలుమెకము. వి. ఏనుగు. **కేల్మొగిడించు** అ.క్రి. నమస్కరించు. **కేల్మొగుచు** రూ.చూ. కేలుమొగుచు. అ.క్రి. నమస్కరించు. **కేల్మొగుట** రూ.చూ. కేలుమొగుట. వి. నమస్కారం. **కేల్మొగుపు** రూ.చూ. కేలుమొగుపు. వి. అంజలి. **కేల్మొగ్గ** రూ.చూ. కేలుమొగ్గ. వి. అంజలిబంధం. **కేల్మోడుచు** రూ.చూ. కేలుమోడుచు. అ.క్రి. నమస్కరించు. **కేల్మోడుపు** రూ.చూ. కేలుమోడుపు. వి. నమస్కారం. **కేల్మోడ్చు** రూ.చూ. కేలుమోడుచు. అ.క్రి. నమస్కరించు. రసిక. 1.64. **కేల్మోడ్పు** రూ.చూ. కేలుమోడుపు. వి. నమస్కారం. **కేల్వట్టు** రూ.చూ. కేలుపట్టు. వి. పాణిగ్రహణం.

కేలొనఁగు చూ. కేలు.

కేల్కేలదట్టించు చూ. కేలు.

కేల్గలుపు చూ. కేలు.

కేల్గవ చూ. కేలు.

కేల్దోయి చూ. కేలు.

కేల్పట్టు చూ. కేలు.

కేల్మెకము చూ. కేలు.

కేల్మొగిడించు చూ. కేలు.

కేల్మొగుచు చూ. కేలు.

కేల్మొగుట చూ. కేలు.

కేల్మొగుపు చూ. కేలు.

కేల్మొగ్గ చూ. కేలు.

కేల్మోడుచు చూ. కేలు.

కేల్మోడుపు చూ. కేలు.

కేల్మోడ్చు చూ. కేలు.

కేల్మోడ్పు చూ. కేలు.

కేల్వట్టు చూ. కేలు.

కేళకుళి రూ.చూ. కేళాకుళి. వి. క్రీడాసరస్సు. భాను. 3.189.

కేళకూళి రూ.చూ. కేళాకుళి. వి. క్రీడాసరస్సు. భీమ. 3.189.

కేళము చూ. కేడియము. వి. డాలు.

కేళాకుళి రూ. కెళకుళి, కెళకూళి, కెళాకుళి, కెళాకూళి, కేళకుళి, కేళకూళి, కేళాకూళి. వి. క్రీడాసరస్సు. భీమ. 3.212.

క. కెలి, కెళి, కెణి. ఆట, వినోదం ; త. కెళి. స్త్రీల ఆట ; కెళిక్కల్ ఐడె, కెలి. హాస్యం, పరిహాసం, ఎగతాళి ; కళి. సంతోషం, ఉత్సాహంతో పెరుగు ; కళి-య్-ఆట్టు. మద్యపానాసక్తుడు ; మ. కెళి. ఆట ; కళి. ఆట ; కళిక్క. ఆడు.

పో.చూ.సం. కేళికుండమ్.

కేళాకూళి రూ.చూ. కేళాకుళి. వి. క్రీడాసరస్సు. ఉ.రా. 4.166.

కేళి[1] వి. చక్రకేళి అరటి.

హిం. కేలా. అరటిపండు.

కేళి[2] రూ.చూ. క్రీడి[1]. వి. 1. ఒక జాతి ధాన్యంలో కలిసిన మరొక జాతి గింజ ; 2. ఒకరకం వరితెగులు.

కేళిక వి. నృత్యం, నాట్యం. బసవ. 7.154.

సం. కేళికా. ఆట.

త. కెళిక్కై.

<సం. కాళికా (అర్థవిపరి.).

కేళికంప వి. ఒకరకమయిన కంచెమొక్క (Commiphora Berryi).

కేళికసేయు స.క్రి. పొగడు, స్తుతించు. పండి. చ. ప్రథమ.

1.160 బసవ. 7.154.

నం. కేళికా. ఆట.

<నం. కేళికా + చేయు (అర్థవిపరి.).

కేళీలు వి.బ.వ. సస్యంలో అక్కడక్కడ కనబడే సామాన్యపు మొక్కలు.

కేళ్ల రూ.చూ. క్రేళ్లు. వి.బ.వ. 1. పెంపు, అతిశయం ; 2. గంతులు పరుగులు.

కేళ్లదాఁటు రూ.చూ. క్రేళ్లదాఁటు. అ.క్రి. ఎగిరిపడు, గంతులిడు. **కేళ్లుఉరుకు** రూ.చూ. క్రేళ్లుఉరుకు. అ.క్రి. ఎగిరి పడు, గంతులిడు, దూకు. <కేళ్ల + ఉఱుకు. **కేళ్లువాఱు**. (-పాఱు) రూ.చూ. క్రేళ్లువాఱు. అ.క్రి. పరుగెత్తు.

కేవ రూ.చూ. క్రేవ. వి. దగ్గర, సమీపం. ఆం.భా. 3.242.

కేవడము[1] రూ. కేడము, కేడియము, కేడెము. వి. ఒకవిధ మయిన డాలు, ఖేటకభేదం. మను. 4.28, ఆం.భా. 2.216.

నం. ఖేటక-. డాలు. ప్రా. ఖేడగ-ఖేడయ.

త. కేటయం ; మ. కేటకం.

<ప్రా. ఖేడయ.

కేవడము[2] వి. నాశం.

క. కేడు. ధ్వంసం, శైథిల్యం.

కేవడించు అ.క్రి. నశింపచేయు. విష్ణు. నా. 2.17.

కేవడించు చూ. కేవడము[2].

కేవరి చూ. కేవు[2].

కేవలమలు వి.బ.వ. కోటగుమ్మం కాచేవారు. కెవనిబంటులు.

కేవు[1] వి. అరవడంలో అయ్యే ఉల్లాసాదిసూచక ధ్వన్యనుకరణం. కవి.రా. 4.126.

క. కేగు. నెమలివలె కూయు. వి. నెమలికూత ; ద. కేరు. (ఇన్-వ్-) ఎగపూపిరి, కష్టంగా పూపిరితీయు.

కేవు[2] వి. 1.ఓడకూలి ; 2. దారిఖర్చు.

హిం. కేవు ఓడకూలి.

<హిం. కేవు.

కేవరి వి. కేవుపుచ్చుకొనేవాడు. **కేవుకువచ్చు** అ.క్రి. 1. దారికిపచ్చు ; 2. రేవుకువచ్చు.

కేవు[3] వి. తెలివికల్గటం, మెలకువ రావటం.

త. కేవ్వు. నించు, నిండించు ; మ. కేవ్వు, నిండించు ; కెళి-ఇడ్.

కేశవ వి. 1. అల్లరి ; 2. వేళాకోళం.

నం. కేశవ-. కృష్ణుడు.

<నం. కేశవ- (అర్థవిపరి.).

కేసరి[1] వి. ఒకానొక మృగ విశేషం. ఆం.భా. 2.85.

క. కేసరిభక్త. ఒకజాతి ఎఱ్ఱవడ్లు ; పో.చూ. కేచరి. కుంకం పువ్వు, పంచదారలతో మరిగించిన పిండి.

కేసరిఅడ్డుగులు వి.బ.వ. అడ్డుగ పణంలో సగం, నాణ్య విశేషం, కేసరి బిరుదుగల అడ్డుగ. ద.హిం.శా. 4.809. క్రీ.శ. 1258. **కేసరిగద్య** వి. కేసరి గద్యాణం, లేదా మాడ, నాణ్యవిశేషం. ద హిం.శా. 10.302. క్రీ.శ. 1236. **కేసరిపెన్నె** వి. ఎరుపురంగు, ఆరంజి, పసుపులో ఎరుపు వన్నె. **కేసరులు** రూ. కేసర్లు. వి.బ.వ. ఒకజాతి ఎఱ్ఱవడ్లు. **కేసర్లు** రూ.చూ. కేసరులు. వి.బ.వ. ఒకజాతి ఎఱ్ఱవడ్లు.

కేసరి[2] వి. ఒకవిధమైన పైరు. హంస. 4.124.

కేసరులు చూ. కేసరి.

కేసర్దుత్తులు వి.బ.వ. బియ్యం, బేడలుపోసి అరివేన్లదగ్గర పెట్ట డానికి వాడే చిన్నకడవలు.

కేసర్లు చూ. కేసరి.

-కేసి ప్రత్య. వైపు, పక్క. అనుచిత విభాగంవల్ల ఈ ప్రత్యయం ఏర్పడింది.

కేసు[1] వి. దావా.

ఇం. *Case*. న్యాయస్థానంలో నిర్ణయించవలసిన విషయం, వాదం.

<ఇం. Case.

కేసు[2] వి. తేపుమీది చర్మపుతిత్తి.

ఇం. *Case*. పెట్టె, కత్తి, ము॥ వాటిని కప్పే కవరు.

<ఇం. Case.

కై[1] రూ. కయి[1]. వి. 1. చేయి. ఉ రా. 6.56 ; 2. తొండం.

క.తు.త.మ. కై. చేయి.

కైకట్టు రూ. కయికట్టు. వి. సందర్భం ఆం.భా. 1.112. **కైకర్ణిక** వి. పశ్యక్రియ. **కైకలవాఁడు**[1] రూ. కయికలవాఁడు, కయికోలవాఁడు. వి. తంతువాయభేదం, సాలెవాడు. ఆం.భా. 2.283. త. కైక్కోళన్. ఒకకులం, సామాన్యంగా సాలె వారు ; మ. కైకోళన్. సాలెవారు, బట్టలు నేసేవారు. **కైకానుక** రూ. కయికానుక, కైకాన్క. వి. ఉపాయనం, రాజాదులను చూడపోయేటప్పుడు కొనిపోయేద్రవ్యం. రామా. 2.5. త. కై-ర్-కాణి. కానుక (కలిట్). **కైకానుకచేయు** రూ.చూ. కైకాన్కసేయు. స.క్రి. కానుకలిచ్చు. యయా. 1.104. **కైకాన్క** రూ.చూ. కైకానుక. వి. 1. ఉపాయనం. రాజాదులను చూడబోయేటప్పుడు కొనిపోయే ద్రవ్యం. శుక. 2.289 ; 2. లంచం, బహుమానం. హంస. 2.37. **కైకాన్కసేయు(-చేయు)** రూ.చూ. కైకానుకచేయు. స.క్రి. బహుమతిచ్చు. హంస. 2.37. **కైకానము** రూ. కయి కానము. వి. బాధ, రాయిడి. వేంక. పంచ. 4.488. **కైకూడు** రూ. కయికూడు. అ.క్రి. సంభవించు, కలుగు, సమకూడు; త కై-కూటు (ఇన్-వ్-). పర్దిల్లు, బాగుపడు. ముందుకువచ్చు ; మ. కై-కూటుక. నెరవేర్చు, జయప్రద మగు. **కైకూలి** రూ. కైకలి, కైకలు, కైకిలి. వి. 1. ఏనాటి పని నాడు వచ్చే కూలి. బసవ. 4.135 ; 2. రైతుకు అవసరం వచ్చినపుడు పనుల రోజుల్లో గింజలకుగానీ డబ్బుకుగానీ పనిచేసేవాడు. త. కైక్-కూలి. దినభత్యం, రోజుకూలి, పో.చూ. కై-కూలి-కె-గూలి. రోజుకూలి. **కైకూలిపడు(-వడు)** అ.క్రి. రోజుకూలి చేసుకొని బతుకు, కూలినాలి చేసుకొను. బసవ. 4.117. **కైకొను** రూ. కయికొను. స. క్రి. 1. లక్ష్యపెట్టు, సరకు గొను, పాటించు, ఆదరించు. భార. విరా. 5.275. 2. అంగీకరింపబడు, ఒప్పుకొను. భార. ఉద్యో. 1.315 ; 3. పట్టు, అనుసరించు. భార.ఉద్యో. 3.145; 4. భావించు. ఎంచు. భ ర. శాంతి. 1.6 ; 5. భక్షించు, తిను. భాస్క. రా. యుద్ధ. 271 ; 6. అనుభవించు. భాస్క. రా. యుద్ధ. 392 ; 7. పొందు, చెందు. హరి. పూ. 1.87 ; 8 అవలం

ళించు, పూను. ఉ.హరి. 4.96; 9. ఆక్రమించు, వశ పరచుకొను. శృం.నై. 8.65; 10. ధరించు, స్వీకరించు, పుచ్చుకొను, పట్టుకొను, గ్రహించు. శృం.నై. 3.120; 11. పాణిగ్రహణంచేయు, వివాహమాడు, పెల్లాడు. భాగ. 9.620; 12. ధ్యానించు. గంధ. 1; అ.క్రి. 1. కలుగు. భాస్క. రా. బాల. 420; 2. పూను, ఉద్యమించు, ఉ. హరి. 4.96. క. కెయ్-కొళ్, కొయ్-కొళు, కొయ్-గొళ్. తీసుకొను, ప్రారంభించు, గ్రహించు. అవలం బించు, స్వీకరించు; త. కై-క్కొళ్ (-న్-ల్-వ్-) అంగీకరించు, తీసుకొను, పరిశీలించు, భరించు, బాధ్యత స్వీకరించు; మ. కై-కొళ్క. అంగీకరించు, ఒప్పుకొను, పూనుకొను. **కైకొలుపు** రూ. కయికొలుపు, కైకొల్పు. అ.క్రి. 1. నమ్మతింపజేయు. భోజ. 4.74; 2. ధైర్యం చెప్పు. **కైకొల్పు** రూ.చూ. కైకొలుపు. వి. నమ్మతి, ధైర్యంచెప్పటం. **కైకోల** రూ. కయికోల. వి. 1. చేతి కర్ర; 2. బట్టలునేసికొని బతికే ఒకానొక జాతి. త. కైక్కోల్. చేతికర్ర. **కైకోలది** వి. సాలెస్త్రీ. **కైకోలవాఁడు** రూ.చూ. కయికోలవాఁడు. వి. సాలెవాడు. త. కైక్కోళన్. ఒకజాతి, సాధారణంగా సాలెవారు. (ఎక్కువగా తమిళ దేశంలో ఉండేవారు.) **కైకోలు** రూ. కయికోలు. వి. 1. అంగీకారం. భాగ. 8.192; 2. ప్రతిజ్ఞ. సిం.ద్వా. 5.198; 3. గ్రహణం, గ్రహించటం, ఒట్టు. నరస. 1.5. **కైకోలుభూమి** వి. సేద్యంచేస్తూ సరిగా పండక పోవడం వలన వదిలేసిన భూమి. **కైచాఁపులు** వి.బ.వ. నమస్కారం, అంజలి. హంస. 4.213. **కైచూఱ** రూ. కయిచూఱ. వి. కొల్ల, నమృద్ధి. **కైచెఱ** రూ. కయిచెఱ. వి. చేతిలోని బంది. వరాహ. 2.50. **కైచెఱయిచ్చు** (-ఇచ్చు) అ.క్రి. తనంత తాను వశమగు, చేతులార లొంగు. వరాహ. 11.50. **కైజాఱు**[1] అ.క్రి. ఒరుగు, జరుగు. **కైజీతకాఁడు** రూ.చూ. కైజీతగాఁడు. వి. శంబలాయుధ జీవి, జీతానికి కుదిరిన సేవకుడు లేదా సైనికుడు. ఆం. భా. 2.185. **కైజీతగాఁడు** రూ. కయిజీతగాఁడు, కైజీత కాఁడు. విఱ. భృతకుడు, భృతకయోధుడు. భార. అశ్వ. 1.73. వి. జీతానికి కుదిరిన సేవకుడు లేదా సైనికుడు. **కైజీతము** రూ. కయిజీతము. వి. ఎప్పటికప్పుడు ఇచ్చే జీతం. దాజవా. 5.13. రోజుకూలి; విఱ. శపథా యుధ నిషేధి, వెనక్కి తిరగనని ఒట్టుపెట్టుకొని యుద్ధం చేసేవాడు. ప్రబంధ. 797. త. కైక్కూలి. రోజుకూలి. **కైతప్పు** రూ. కయితప్పు. వి. 1. పొరపాటు, ప్రమాదం. జైమినీభా. 5.168; 2. చేతిపొరపాటు. **కైతప్పుగాఁబడు** అ.క్రి. చేయిజారి పడిపోవు, తప్పిపోవు. మను. 4.103. **కైతాళము** వి. 1. కరతాళం; 2. కంచుతాళం. **కైదండ** రూ. కయిదండ. వి. 1. హస్తావలంబం, చేయూత, ఊత. యయా. 4.93; 2. ప్రోద్బలం. దశా. 2.377. **కైదండ గొను** (-కొను) అ.క్రి. చేయూతకొను. **కైదండయొసఁగు** (-ఒసగు) స.క్రి. చేయూతనిచ్చు. హర. 1.15. **కైపట్టు** వి. చేత్తోపట్టుకొనే అనిపోగులు. **కైపడు** చూ. కెవడు. అ.క్రి. కైవ్రాలు. కిందికొరగు. భీమ. 2.110. **కైపాల** వి. 1. కక్షపాల, జోతి; 2. మంగలికత్తి. **కైముడి** రూ. కయిముడి. వి. వాద్యవిశేషం, తాళం. మొల్ల. యు. 3.26. **కైమోడుచు** రూ. కయిమోడుచు, కయిమోడ్చు, కైమోడ్చు. అ.క్రి. నమస్కరించు, మొక్కు. **కైమోడుపు** రూ. కయి మోడుపు, కయిమోడ్పు, కైమోడ్పు. వి. నమస్కారం. హంస. 4.213. **కైమోడ్చు** రూ. చూ. కైమోడుచు. అ.క్రి. నమస్కరించు, మొక్కు. **కైమోడ్పు** రూ.చూ. కైమోడుపు. వి. నమస్కారం. **కైలాగు** రూ. కయిలాగు. వి. 1. ఊత. విజయ. 1.55; 2. చేయూత. త. కైలాకు. చేయూత. **కైలాగువట్టు** (-పట్టు) అ.క్రి. 1. మొక్కు; 2. చేయూదుకొను; 3. వాలిపోవు. **కైలాట** రూ. కయిలాట. వి. మోసం. వేంక. మాన. 5.38. **కైలాటకత్తియ** రూ. కయిలాటకత్తియ, కైలాటకత్తె. వి. మాయలాడి, మాయావిని. **కైలాటకత్తె** రూ.చూ. కైలాట కత్తియ. వి. మాయలాడి, మాయావిని. **కైలాటకము** రూ. కయిలాటకము. వి. 1. మాయోపాయం, మాయ, మోసం. చిత్ర.భా. 4.120, ప్రబంధ. 52; 2. కీడు. **కైలాటకాఁడు** రూ. కయిలాటకాఁడు. వి. జగడాలమారి, వంచకుడు. ఆం. భా. మాన. 11; విఱ. మాయాస్వభావం కలవాడు. **కైలాటము** రూ. కయిలాటము, కయిలాటనము. వి. 1. మోసం. కాశీ. 6.141; 2. ప్రమాదం. విజయ. 2.198; 3. కలహం. చంద్రాంగ. 1.132; 4. నమస్కారం. హంస. 4.213; విఱ. కుత్సితమయిన. **కైలానకి** రూ. కయిలానకి. వి. 1. నాట్యవిశేషం. శ్రీరం. మా. 4.162; 2. మోసం. విజయ. 2.198. **కైవడి**[1] రూ. కయివడి. కయివళి, కైవళి. వి. 1. ప్రకారం, రీతి, పోలిక, సామ్యం, ధార. భీష్మ. 2.93. **కైవడి**[2] వి. చేతివడి, చేతిచురుకు. సారంగ. 1.76. **కైవడు** రూ. కయిపడు, కయివడు, కైపడు. అ.క్రి. కిందికి ఒరుగు. **కైవళి** రూ.చూ. కైవడి[1]. వి. రీతి. **కైవశముగానుంచు** స.క్రి. అధీనంలో ఉంచు. **కైవసమగు** అ.క్రి. లోబడు, వశమగు. **కైవసము** రూ. కయివసము. వి. హస్తగతం, వశం, స్వాధీనం. నరస. 2.40. త. కై-వచమ్. కలిగియుండటం, పదిలపరచటం, చెర; మ. కైవచమ్. కలిగిఉండడం. **కైవారపుచేతులు** చూ. కైవారము. వి.బ.వ. నమస్కారం, అంజలి. **కైవారపుఁజెయ్యి** రూ. కయివారపుఁజెయ్యి. వి. నమస్కార విశేషం. హంస. 4.213. **కైవారము**[1] వి. స్తోత్రం, పొగడ్త ఉ.హరి. 1.49. క. కెయ్-వారిసం. పొగడు, స్తుతించు; త. కైవారమ్. పొగడ్త, స్తుతి. **కైవారముచేయు** రూ. చూ. కైవారముసేయు. స.క్రి. స్తుతించు, పొగడు. **కైవారముసేయు** (-చేయు) రూ. కైవారముచేయు. స.క్రి. స్తుతించు, పొగడు, భార. ఉద్యో. 2.227. **కైవాలు** రూ.చూ. కైవ్రాలు. అ.క్రి. వంగు, ఒరగు. శుక. 3.93. **కైవాలుచు** రూ. కయివాలుచు, కయివాల్చు, కయివ్రాలుచు, కయివ్రాల్చు, కైవాల్చు, కైవ్రాలుచు, కైవ్రాల్చు. స.క్రి. వంచు, వరగజేయు. **కైవాల్చు** రూ. చూ. కైవాలుచు. స.క్రి. కైవ్రాలచేయు. **కైవీఁగు** రూ. కయివీఁగు. అ.క్రి. 1. పనిమాను, చేస్తున్న పనిమాను; 2. పోరువిరమించు;

3. అలయు. కైవ్రాలఁబడు అ.క్రి. వాలిపోయినట్లుగా నిండుగా పండు. కు.సం. 6.119. కైవ్రాలు రూ. కయివ్రాలు. కైవాలు. అ.క్రి. 1. గతించు, కడచు. కాశీ. 1.7; 2. పక్ష్యాదులు కిందికిదిగు, వాలు. విక్ర. 4.39; 3. పడు. ఆము. 4.35; 4. మ్లానమగు, వాడు. సారంగ. 2.255. కైవ్రాలుచు రూ.చూ. కైవాలుచు. స.క్రి. కైవ్రాలచేయు. కైవ్రాల్చు రూ.చూ. కైవాలుచు. స.క్రి. కైవ్రాలచేయు. కైసడలు అ.క్రి. కైవ్రాలు, ఒరగు, వంగు. కాశీ. 7.159. కైసన్న వి. పిలుపు. కైసాటిచుక్క రూ. కయిసాటిచుక్క. వి. చేతి ఆకృతిగల నక్షత్రం, హస్తా నక్షత్రం. కైసేఁత (-చేఁత) రూ. కయిసేఁత. వి. అలంకరించటం. విజయ. 2.13. కైసేఁతకాఁడు వి. అలంకరించబడ్డవాడు. కైసేయు (-చేయు) రూ. కయిసేయు. స.క్రి. 1. గౌరవించు. భార. ఉద్యో. 1.3; 2. పూజించు, అర్చించు. భీమ. 5.203. త. కై-చెయ్. అలంకరించు; 3. అలంకరించు. విక్ర. 4.192. కైసేయువాఁడు వి. అలంకరించేవాడు, అలంకర్త.

-కై² రూ. -కయి³. చతుర్థీ విభక్తి ప్రత్యయం. 1. ప్రయోజనాన్ని తెలుపుతుంది. భార. సభా. 1.174; 2. హేత్వర్థకం. జైమినీభా. 2.73; 3. దెసకు, వైపునకు. కళా. 5.114.

క. కె-అకె, అక్కె, అగె, ఐకె, ఐక్కె, క్కె, గె, వె, ఒక వస్తువువైపుచూపు, అంత్యప్రత్యయం; తు. అక్కగ్. అక్కకు, పరకు, చెట్టుకు; మ. -కు. చతుర్థీ విభక్తి ప్రత్యయం.

కై³ రూ. కయి². వి. కవి.

సం. ప్రా.పా. కవి-. కవిత్వం చెప్పేవాడు; ప్రా. కఇ.

<ప్రా. కఇ.

కైపదము రూ. కయిపదము. వి. సమస్య. కైసరుడు వి. కవీశ్వరుడు.

కై⁴ వి. 1. కుక్క మొరగటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. బ్రహ్మో. 2.130; 2. కోపం చూపటంలోఅయ్యే ధ్వన్యనుకరణం.

కైక రూ. కయిక. వి. దశరథుని భార్యల్లో ఒకతె. అచ్చ.రా. అయో. 94.

సం. కైకేయీ, కైకయీ. దశరథ పత్ని.

<సం. కైకయీ.

కైకలం వి. దినభత్యం, రోజుకూలి.

కైకలవాడు చూ. కైకలు.

కైకలి రూ.చూ. కైకూలి. వి. రైతుకు అవసరం పడ్డప్పుడు పనులరోజుల్లో గింజలకుగానీ డబ్బుకుగానీ పని చేసేవాడు.

కైకలు రూ.చూ. కైకూలి. వి. కూలి.

కైకలవాఁడు² రూ. కైకలోడు. వి. దినభత్యం తీసుకొనేవాడు. కైకలోడు వి. దినభత్యం తీసుకొనేవాడు.

కైకలుపోవు అ.క్రి. సరిగా ఎండకపోవడంవల్ల కుండలు పగ్రెలు పోవు.

కైకలోడు చూ. కైకలు.

కైకాలబత్తులు వి.బ.వ. చేనేత పనిచేసే వాళ్ళలో ఒక తెగ.

కైకాలవాళ్ళు వి.బ.వ. చేనేత పనిచేసే వాళ్ళలో ఒక తెగ.

కైకిలి రూ.చూ. కైకూలి. వి. రైతుకు అవసరం వచ్చినపుడు పనుల రోజుల్లో గింజలకుగానీ డబ్బులకుగానీ పనిచేసేవాడు.

కైకుపోవు అ.క్రి. సరిగా ఎండకపోవడంవల్ల కుండలు పగ్రెలు పోవు.

కైగ క్రి.విశే.ద్రు. 1. బాగా; 2. పొదుపుగా; 3. తగు రీతిగా; 4. రుచిగా.

కైంకర్యము వి. 1. అపహరణం. దుర్వినియోగం. (నెల్లూరి. శా. ఉదయగిరి); 2. మోసం, వంచన.

సం. కైంకర్య-. సేవ.

<సం. కైంకర్య- (అర్థవిపరి.).

కైచిప్ప వి. అల్చిప్ప.

కైజా రూ. కయిజా. వి. వాగును వెనుకకీడ్చి కట్టటం. ఆము. 2.26.

ఉ. ఖైజ్. గుర్రాన్ని దాటించటం; పార. ఖైజ్. నదిని దాటటం, గుర్రం మొ. వాటిని నదిని దాటించటం.

<ఉ. ఖజ్.

కైజాచేయు అ.క్రి. గుర్రపు నోటికి, కళ్ళాన్ని తగిలించు, కళ్ళెం పగ్గాన్ని బిగించు. కువ.చ. 4.99. కైజామోర రూ. కయిజామోర. వి. 1. మాయాశీర్ష కంపనం. ఆం. బా. 2.200; 2. కళ్ళెంతో వెనుకకు బిగించిన మూతి. ఆము. 2.26.

కైజాఱు² వి. చురకత్తి, కత్తెర.

కైజు రూ.చూ. కముజు. వి. కపింజలం. కౌజు. మను. 4.58.

కైంచి రూ. క్రైంచి. వి. ముళ్ళకంపతో కట్టినదడి.

కైంచికమాను రూ. కోంచికమాను. వి. త్రిభుజాకారంలో అర్చి.

కైత రూ. కయిత, కైతము. వి. కవిత్వం. (పెద్దన చాటువు).

సం. కవితా. కవిత్వం.

<సం. కవితా.

కైతగాఁడు (-కాఁడు) రూ. కయితగాఁడు. వి. కవిత్వం చెప్పేవాడు, కవి. వేమ.శ. 22.

కైతకములు వి.బ.వ. సాకులు.

కైతచాలు వి. మడిలో నీళ్ళుపెట్టి దున్నటం.

కైతట్ట వి. 1. గిండి, జారీ; 2. బంగారు గిన్నె.

కైతము రూ.చూ. కైత. వి. కవిత్వం.

తు. కవిత. వరి నాటేటపుడు, చేను ఊడ్చేటపుడు పాడే పాటలు; త. కవిత. పద్యం.

కైతుండు వి. గోడమీది నుంచి చూరు వరకు పరచిన పంచవాసం.

కైది రూ.చూ. ఖైది. వి. చెరలో ఉంచబడ్డవాడు.

కైదీ రూ.చూ. ఖైది. వి. చెరలో ఉంచబడ్డవాడు.

కైదు¹ రూ.చూ. కముజు. వి. కైజు. చంద్రాంగ. 2.2.

కైదు² రూ.చూ. ఖైదు. వి. చెరసాల.

కైదుచేయు స.క్రి. బంధించు, చెరలోపెట్టు.

కైదుకట్టు రూ.చూ. కయిదుకట్టు. వి. సర్దేటప్పుడు పాత్రలు నొక్కుపడకుండా కదలకుండా ఉండడానికి ఒత్తుపెట్టుకొన్న

దిండు.

కైదువ రూ.చూ. కైదువు. వి. 1. ఆయుధం. హరిశ్చ. 4.71. ఆం.భా. 2.211 ; 2. వాడియైన అంచు. రాజవా. 2.21 ; 3. శ్యేనవిశేషం, ఒకజాతి డేగ.

కైదువు రూ. కయిదువ, కయిదువు, కైదువ. వి. 1. ఆయుధం. భార. ద్రోణ. 5.51 ; 2. వాడిగల అంచు.

క. కైదు, కైయదు. ఆయుధం.

కైదువుపెట్టినవాఁడు వి. ఆయుధాల్ని వదలినవాడు. భార. భీష్మ. 3.303.

కైదొండచెట్టు వి. ఒకరకం చెట్టు. (Indian coccinia).

కైనితము వి. కైనితం అనే ఖనిజం, ఒక పొటాసియపు ఎరువు.

కైనీడ రూ.చూ. క్రీనీడ. వి. క్రీనీడ.

కైపిడిగోడ రూ. కైపీడుగోడ. వి. మిద్దెపై అంచుల దగ్గర, బట్టీ మళలపక్కనకట్టే పల్చని మట్టిగోడ.

కైపీడుగోడ రూ.చూ. కైపిడిగోడ. వి. మిద్దెపై అంచుదగ్గర, బట్టీ మళలపక్కన కట్టే పొట్టిగోడ.

కైపు[1] రూ. కయిపు[1]. వి. 1. ఉద్రేకం. కు.సం. 1.42, 2.43 ; 2. ద్వేషం. కు.సం. 11.49 ; 3. కోపం. కు.సం. 12.72 ; 4. కపటం. ఆం.భా. 1.138 ; 5. రోత ; 6. వైమనస్యం.

క. కచపు. ఉప్పు, మిరియం పొడుల్తో కలిసిన కూరలు ; కయ్, కయి, కయ్యి. చేదు, వైముఖ్యం ; కయ్పు, కయ్పె. చేదు, కాఠిన్యం ; కస, కసరు, కసి, కసురు. అపక్వం, తీత, ఒగరు ; కై. చేదు ; తు. కస. ఉప్పు. వగరు ; కైపె. అన్యాయ, ఉత్కంఠ, తీక్ష్ణత ; త. కచ. వైమనస్యం చెందు, రోతపడు ; కచప్పు. కాఠిన్యం, కచర్, కయర్. ఒగరు కలది ; కై. నొచ్చుకొను, కోపించు, ద్వేషించు ; కైప్పు. కాఠిన్యం, రోత, విసుగు, వైముఖ్యం ; మ. కయర్క్క. ఎదిరించు, కలహించు, గద్దించు ; కైక్క. మచ్చరించు ; కైప్పిక్క. నిర్వేదపడు, వైమనస్యం చెందు, కైప్పు. అరుచి, అప్రియం, ఆవేదన, మాత్సర్యం, వైముఖ్యం.

<మూ.ద్రా.* కయ్-/*కచ్ - ఒగరు, లేత, వైముఖ్యం.

కైపుమిగులు అ.క్రి. 1. కోపపడు. కు.సం. 8.178 ; 2. విజృంభించు. కు.సం. 11.115. **కైపెక్కు** అ.క్రి. 1. సోమరిఅగు. మార్క. 3.47 ; 2. పీడు, వదలు. కాశీ. 1.3 ; 3. చెదరు. హర. 6.45.

కైపు[2] రూ. కయిపు[2], కయిప, కైప. వి. 1. సారాయి. ఆం.భా. 2.303 ; 2. మత్తు, మైకం, సాంబ. 2.34.

హిం.ఉ. కైఫ్. ఆనందం, మదం, మత్తు, మత్తుమందు ; పార. కైఫ్. (<అ.కైఫ్). మత్తు, ఆనందం.

<ఉ. కైఫ్.

కైపుదారు వి. మత్తుకలవాడు.

ఉ. కైఫ్‌దార్. మత్తెక్కినవాడు.

<ఉ. కైఫ్‌దార్.

కైపు[3] వి. పోటీ పెట్టడానికి వాడేసన్నటి, పొట్టి, గట్టి వానం.

కైపెక్కు చూ. కైపు[1].

కైఫియతు రూ. కైఫియ్యతు. కైఫీయత్. కైఫీయతి. కైఫీయతు, కైఫీయ్యత్. వి. 1. సంగతి, సమాచారం ; 2. వివరణ, వైనం.

హిం. ఉ. కైఫియత్. సమాచారం, వివరణ, వర్ణన.

క. కైఫియతు. వివరణ, ఫిర్యాదు, తగవు, దావా ; తు. కైపెత్తు. దావా, తగవు, ఫిర్యాదు ; త. కైపీతు, కైపిత్తు. వివరణ, వివరణాత్మకమైన సమాచారం ; మ. కైపియత్తు (కైఫియత్,) వివరణ, ఫిర్యాదు ;

<ఉ. కైఫియత్.

కైఫియ్యతు రూ.చూ. కైఫియతు. వి. 1. నివేదిక ; వృత్తాంతం ; 2. వివరణ.

కైఫీయత్ రూ.చూ. కైఫియతు. వి. 1. నివేదిక, వృత్తాంతం ; 2. వివరణ.

కైఫీయతి రూ.చూ. కైఫియతు. వి. 1. సమాచారం ; 2. వివరణ, వర్ణన.

కైఫీయతు రూ.చూ. కైఫియతు. వి. 1. సమాచారం ; 2. వివరణ, వర్ణన.

కైఫీయ్యత్ రూ.చూ. కైఫియతు. వి. 1. నివేదిక, వృత్తాంతం ; 2. వర్ణన, వివరణ.

కైబజారుకట్టు స.క్రి. అంగడిలో సుంకం కట్టు.

కైమేకు రూ.చూ. కైలమేకు. వి. బండివరాన్ని పోలు కర్రను కలిపికొట్టే మేకు.

కైరఁడు రూ. కయిరఁడు, కయిరి, ఖైరా. వి. అశ్వవిశేషం. వరాహ. 10.93.

క. కయిర. అశ్వవిశేషం.

కైరతు వి. చతురోపాయం.

కైరవడి రూ.చూ. కయిరవడి. వి. తాంబూలంతో కూడ ఉపయోగించుకోటానికి కాచులోనగు వస్తువులు చేర్చి చేసిన వుండ, కాచువడియం, కవిరి ఉండ. ప్రబంధ. 57.

కైరా వి. తెల్లని పావురం.

కైరాతి వి. తుంటరి.

కైరి చూ. కైరఁడు. వి. పిల్లి కళ్ళగుర్రం.

క. కయిర. ఒక విధమయిన ఇల్లు.

హిం. కైరీ. తెల్లని కళ్ళుగల ; కైరా. తెలుపు, ఎరుప రంగు కల్సిన రంగు, తెల్లని జుట్టు గల ఎద్దు.

కైరు వి. చిన్న ఉరువుబొగిడి.

కైరుబేలు వి. చిన్న మొగ్గలు వరసగా పడేట్టుగా నేసిన డిజైను.

కైల[1] రూ. కయల, కవెల. వి. తురకలు కట్టుకోటానికి నేసిన ఒకరకం లుంగీ.

కైల[2] వి. వరి.

కైలచీల వి. బండి దొలుపును పోలు కర్రను కలిపికొట్టే మేకు.

కైలపసులు వి.బ.వ. కపిలగోవులు. ద.హిం శా. 6. సం. క్రీ.శ. 1265 సం.

కైలపసె వి. నల్లదనం ఎక్కువ కలిసిన ఎరుపు.

కైలమేకు రూ. కైమేకు. వి. బండి దొలుపును పోలు కర్రను కలిపి కొట్టే మేకు.

కైలాసాలు వి.బ.వ. ధాన్యాదులయొక్క గాదెలు, వర్షానికి తడిసిపోకుండా ఇంటికి ఏర్పరిచే ఇలారాల యొక్క వాసా పేరు.

కైలి వి. 1. కయ్య, పొలం, నెల్లూరు శా. కందుకూరు శాసనం. క్రీ.శ. 1784 ; 2. పరిమాణం, కొలత.
క. కైలి. శక్తి, సామర్థ్యం.

కైలీన రూ.చూ. ఖాలీసా. వి. ప్రభుత్వభూమి.

కైలు[1] రూ. కయిలు. చూ. కైలి. వి. 1. పండిన ధాన్యంకొలత ; 2. కూలి ; 3. విత్తనం వేయటానికి సిద్ధం చేసిన మాగాణి.
హిం. కైల్.
కైలుకాలము వి. నూర్పులకాలం. కైలుగడ్డి రూ. ఖైలుగడ్డి. వి. గింజలుమిగిలినగడ్డి. కైలుచాలు రూ. కైలుసాలు. వి. మాగాణిలో నాల్గోసారి దున్నటం, కొన్నిచోట్ల మూడవసారి దున్నడం. కైలుచేయు రూ. కయిలుచేయు. అ.క్రి. దాన్యాన్ని పింజకొట్టి తూర్పారపెట్టి సిద్ధపరచు. కైలుదారుడు రూ. కయిలుదారుడు. వి. కైలుచేయించే అధికారి. కైలుపాటు వి. పండినధాన్య పరిమాణం, కైలుసాలు(-చాలు) రూ. చూ. కైలుచాలు. వి. కైలుచాలు.

కైలు[2] వి. పెంకుటింటికి 'A' ఆకారంలో వేసే ఫ్రేమ్.
కైళ్ళు వి.బ.వ. పెంకుటింటికి 'A' ఆకారంలోవేసే ఫ్రేమ్.

కైలు[3] వి. 1. మొనగల ఇనప లేదా కొయ్యముక్క ; 2. కత్తెర మూలల్లోని అతుకు.
కైలుమగ్గం వి. ఒకరకం చేతిమగ్గం.

కైళ్ళు చూ. కైలు[2].

కైవడి[2] రూ. కయివడి[2]. వి. తుంగ.
కైవడిముస్తె రూ. కయివడిముస్తె. వి. తుంగముస్తె.

కైవళి రూ.చూ. కైవడి[1]. వి. 1. ఉపమ, పోలిక ; ఆం.భా. 2.302 ; 2. ప్రకారం, విధం.

కైవళ్ళు వి.బ వ. కవిరిఉండలు.

కైవారంరెట్టలు చూ. కైవారము[2].

కైవారంకట్టు చూ. కైవారము[2].

కైవారమిల్లు చూ. కైవారము[2].

కైవారము[2] రూ. కయివారము[2]. వి. 1. చుట్టూఉండేకొలది, పరిధి, గుండ్రటి వాటిచుట్టుకొలత ; 2. గనిమఅంచు ; 3. వడ్రంగులు వాడే అడుగు పొడుగున్న కొలబద్ద.
కైవారంరెట్టలు వి.బ.వ. సారెచక్రంలో ఆకులు. (ఇవి నాలుగుకాని ఆరుకాని ఉండవచ్చు.) కైవారంకట్టు వి. పంబె తల చిట్టెలకు పైవైపున ఆకులను కలిపి తాడుతోవేసిన కట్టు. కైవారమిల్లు వి. గుండ్రని ఇల్లు. కైవారంపలక వి. వాటల తయారీకి మట్టిముద్దను వేయటానికి సారెమధ్య ఉండే గుండ్రని చెక్కభాగం. కైవారంబావి వి. గుండ్రటి చుట్టు గోడగల బావి. కైవారంమొద్దు వి. గానుగ రాతిని తగిలించే కొయ్యదూలం

కైవారంపలక చూ. కైవారము[2].

కైవారంబావి చూ. కైవారము[2].

కైవారంమొద్దు చూ. కైవారము[2].

కైవారి రూ. కయివారి. వి. స్తోత్రం చేసేవాడు, వంది. ద. హిం.శా. 5.1214. శ. 1231.
త. కై-వారి-కళ్. స్తోత్రం చేసేవాడు, స్తుతించేవాడు.

కైవారించు అ.క్రి. మొక్కు, స.క్రి. పొగడు.

కైవాలు[2] అ.క్రి. పండినచేను పైరుభూమిపై వాలు.

కైవానము వి. ధాన్యాదుల యొక్క గాదెలు వర్షానికి తడిసి పోకుండా ఇల్లులాగ ఏర్పరిచే ఇలారంయొక్క వానం.

కైవు రూ.చూ. కైవు[2]. వి. మత్తు. ఉ. హరి. 2.750.
కైవెక్కు స.క్రి, మత్తిల్లు, ఉ. హరి. 2.150. < కైవు + ఎక్కు.

కైవెక్కు చూ. కైవు.

కైవ్రాల్చు చూ. కైవ్రాలు.

కొకబెక రూ.చూ. కొక్కిరిబిక్కిరి. విశ. 1. వికృతమైన ; 2. తప్పుకల , 3. తారుమారైన.

కొకారము రూ.చూ. క్రొక్కారము. వి. కోడికూత.

కొకారి వి. వెకిలి, వెధవపనులు చేసేవాడు.
కొకారిగాడు వి. వెధవపనులు చేసేవాడు.

కొకితటీవ రూ.చూ. కొక్కుతి తీగ. వి. 1. చంద్రపొద ; 2. లతావిశేషం. (Angyreia Speciosa).

కొకిబిక రూ.చూ. కొక్కిరిబిక్కిరి. విశ. 1. వికారమైన, విరూపమైన ; 2. తప్పిన ; 3. తారుమారైన.

కొకిబికి రూ.చూ. కొక్కిరిబిక్కిరి. విశ. వికృతమైన. మను. 4.78. వి. తప్పు, అపసవ్యం. పార్వ. 5.199.

కొకిలి వి. బిడగమొక్క, ఒకరకం చిన్నచెట్టు (Rapaema Dapanolides).

కొకిసీల వి. దూలం చివర పోటీ పెట్టడానికి వాడే సన్నగా పొట్టిగాఉన్న గట్టివాసం.

కొక్కరాయ[1] వి. ఒకానొక తీగ.

కొక్కరాయ[2] రూ.చూ. కొక్కెర. వి. 1. బలాకం, కొక్కెర, ప్రబంధ. 234 ; 2. ఆడేలు.

కొక్కరించు రూ. కెక్కరించు, కొక్కిరించు. స.క్రి. 1. వెక్కిరించు, పరిహసించు. రం.రా. సుందర. 274 పు. 5 పం. పండి.చ. 5 పు. 371 పం ; 2. బెదిరించు, జడిపించు. దశా. 5 పు. 371 పం ; 3. (పక్షులు) కాళ్ళతో కెల్లగించు. నార. పంచ. 3.281.
క. కొక్కరిసు. ఎగతాళిచేయు, చప్పట్లుచరచు, కులుకు, ముసిముసి నవ్వులు నవ్వు ; త. కొక్కరి (- త్త్ - ప్ప -). విజయోత్సాహంతో చప్పట్లు చరుచు, కోడి పిల్లలను పిలచినట్లుగా అరుచు, కాకిలాగ అరుచు. కొక్కు. కోడిలాగ కేరు, లేడిరాగ అరుచు.

కొక్కరింత చూ. కొక్కరించు. వి. 1. కోతిలాగ వెక్కిరించడం ; 2. కోడిలాగ నేల కెల్లగించడం ; 3. బెదిరించడం, జడిపించడం.

కొక్కళాయి రూ.చూ. కొక్కెర. వి. బలాక. పక్షి విశేషం.

కొక్కాయదగ్గు వి. పిల్లలకు వచ్చే దగ్గు, కోరింత దగ్గు.

కొక్కారము రూ.చూ. క్రొక్కారము. వి. కోడికూత.

కొక్కి[1] రూ.చూ. గొగ్గి. వి. విషమస్థితి. మైరా. 3.36. విశ. ఎచ్చు తగ్గులు గలిగిన. హంస. 1.91.
క. కొక్కి. వక్రత్వం, కుటిలత్వం ; త. కొక్కరై. కుటిలత్వం ; మ. కొక్కర. కుటిలమైన.

కొక్కి[2] రూ. కుక్కి, కొక్కి, కొక్కెం. వి. 1. చొక్కాలు మొ. తగిలించుకొనే వంకరచీల, చిలుకు ; 2. గోడలో బిగించే దర్వాజాకమ్మి ; 3. గిలక రెండువైపుల ఆధారంగా బిగించే

చిన్న కొయ్యముక్క ; 4. (జంత్రం) మరాను మీద వడుగు తోడేటప్పుడు పోగును జరపడానికి ఒక కొయ్యపట్టెకు బిగించిన రేకుముక్క ; 5. దాటీకోలను లేపటానికి దింపు చక్రాన్ని కొన్నిచోట్ల దిండు, గాడిని గుంజే రేకు.

క. కొంక. కొక్కెం, కొక్క, కొక్కె. కుటిలత్వం. కొడ. కొక్కె ; తు. కొక్కె, కొంకు, కొంకె. కుటిలత్వం, వంగిన ; త. కొక్కి ; కొక్కం . మ. కొక్క, కొలికి, కొక్కం; పర్జి. కొకొర్. వంగిన, వక్రమైన ; కొలా. గొగ్, గొక్. వంగు, వంచు.

కొక్కిచెవి వి. గిలకకు ఆధారంగా దోర్నపట్టె మీద బిగించిన చిన్న కొయ్య. కొక్కిమాను వి. మరాను (జంత్రం) కట్టుబడిలో వడుగుదూర్చే బెజ్జాలుగల రేకుముక్కలు, ఉంగరాలు బిగించిన కొయ్య పట్టె.

కొక్కి[3] రూ.చూ. కొక్కెర. వి. పెద్దకొంగ.

కొక్కిడి వి. చెట్లమీద పాకే ఒక తీగ (Maerua Arenaria).

కొక్కిత వి. పెద్దబిక్కి చెట్టు (Gardenia Latifolia).

కొక్కితయరాళ వి. గుడమ తీగ (Vitis adnata).

కొక్కితితీగ రూ. కొకితతీవ. వి. చంద్రపొద, ఒకానొక తీగ (Argyreia Speciosa).

త. చదర్పాలై.

కొక్కిర రూ.చూ. కొక్కెర. వి. కొంగ.

కొక్కిరాయి రూ.చూ. కొక్కెర. వి. 1. కొంగ ; 2. ఆడేలు.

కొక్కిరించు రూ.చూ. కొక్కరించు. స.క్రి. పక్షులు కాళ్ళతో కెల్లగించు.

కొక్కిరించుకొను అ.క్రి. ముడుచుకొని కూర్చుండు.

కొక్కిరిబిక్కిరి రూ. కొకబెక, కొకిబిక, కొకిబికి, కొంకిరిబింకిరి. విశే. వికారమైన ; వి. చీకిలి, మాకిలి, వంకరటింకర.

క. కొక్కె. వంకర, కొక్కి. కుటిలత్వం ; త. కొక్కరై. వక్రత్వం, కుటిలత్వం ; మ. కొక్కర. కుటిలమైన.

కొక్కిస[1] రూ. కొక్కెన[1]. వి. మల్లబంధ విశేషం. ప్రబంధ. 790.

త. కొటుక్కుప్పిటి. మల్లబంధ విశేషం , పో.చూ. కటుక్కు. బాధపెట్టు.

కొక్కిస[2] రూ.చూ. కొక్కెన[2]. వి. వృక్ష విశేషం.

కొక్కీ రూ.చూ. కొక్కి[2]. వి. గడ్డగోరు, కిటికీరెక్కలు గాలికి వాల కుండా పట్టి ఉంచే పరికరం.

కొక్కు[1] వి. పందికొక్కు. రం.రా.సుందర. 264 పు. 27 పం.

క. కొగ్గు, కొఱుగణి. క్షీణించిన ; పో.చూ.త. కొక్కు. అడవికుక్క, కుఱుకు (ఐన్ - ఐ - వి -). కుంచించుకొను, ముడుచుకొను, పర్జి. కొక్క్. ఒంటికాలి మీద దుముకు.

కొక్కుతేజిరవుతు రూ.చూ. కొక్కుతేజిరౌతు. వి. గణపతి, మూషికవాహనుడు. కొక్కుతేజిరౌతు రూ. కొక్కుతేజిరవుతు. వి. గణపతి, మూషికవాహనుడు. కొక్కుపాషాణము వి. విషపదార్థ విశేషం. కొక్కురవుతు రూ.చూ. కొక్కురౌతు. వి. విఘ్నేశ్వరుడు, మూషిక వాహనుడు. కొక్కురౌతు రూ. కొక్కురవుతు. వి. విఘ్నేశ్వరుడు, మూషికవాహనుడు. అచ్చ.రా. బాల. 21.

కొక్కుహుమాజోదు వి. విఘ్నేశ్వరుడు మూషికవాహనుడు

కొక్కు[2] వి. ఒకానొక ఆట.

పో.చూ. త. కొక్కానే. ఏడుగురు ఆడే ఆట.

కొక్కు[3] రూ.చూ. కొక్కెర. వి. కొంగ.

కొక్కు[4] వి. 1. వల్లిరును (కిందిగిలక) తిరగటానికి ఆధారంగా లోపలికి చొచ్చుకువచ్చేట్టు వేసిన కొయ్య ; 2. ఆకుల రాట్నం ఇరుసు బిగించే నిలువు కొయ్య ; 3. పట్టుదారం వడకటానికి పెద్దరాట్నానికి దగ్గరగా గాజుల పట్టెను, కదుర్లపీటను అమర్చే అర్థ పట్టెకు ఆధారంగా నేలలో పాతిన నిలువు పట్టె.

కొక్కుగుంజ వి. దండెను మోపే వంగలకొయ్య లేక రాయి.

కొక్కుతురం వి. ఒక చిన్న మొక్క (Nothopeygia Colebrokiana).

కొక్కుపెట్టు స.క్రి. 1. లేవగొట్టు ; 2. (స్త్రీని) చెరచు.

కొక్కుబట్టు (-వట్టు) రూ. కొక్కువట్టు. స.క్రి. 1. కోడిగుడ్లు పెట్టడానికి ముందు కో అంటూ ఇటూ, అటూ గుడ్డుపెట్టే చోటు కోసం వెదకు ; 2. కోడి పొదుగుతూ మధ్యలో గుడ్లు పెట్టు.

కొక్కురాయి రూ.చూ. కొక్కెర, వి. కొంగ.

కొక్కురొకో రూ.చూ. కొక్కురోకో. వి. కోడికూత యొక్క అనుకరణం. శృం.నై. 8.79.

కొక్కురోకో రూ. కొక్కురొకో, కొక్కొరొకో, కొక్కొరోకో. వి. కోడికూత యొక్క అనుకరణం. హర. 7.137.

క. కుకూర్కూకూ. ; త. కొక్కరకో. కోడికూత అనుకరణం, కోడిలా అరుచు. కొక్కరి. కోడిలాగ అరచు ; కొఱుకొఱు, కొఱుక్కె. కోడిపుంజు అరపు.

కొక్కువట్టు (-వట్టు) రూ.చూ. కొక్కు బట్టు. స.క్రి. 1. కోడిగుడ్లుపెట్టడానికి ముందు కో కో అంటు అటూ ఇటూ గుడ్డుపెట్టే చోటుకోసం వెదుకు ; 2. కోడి పొదుగుతూ మధ్యలో గుడ్లు పెట్టు.

కొక్కె[1] రూ.చూ. కొక్కెర. వి.కొంగ.

కొక్కె[2] రూ.చూ. కొక్కెము. వి. కొంకి.

కొక్కెము రూ. కొక్కె[2]. వి. 1. వంకె, కమండలం కూజాకు వేళ్ళు దూర్చి పట్టుకోడానికి అమర్చిన భాగం ; 2. గొళ్ళెం తగిలించడానికి వీలుగా దర్వాజా కమ్మిలో బిగించిన ఇనపకొండి ; 3. గడ్డగోరును తగిలించే ఇనప వలయం ; 4. గానుగ దూలానికి తగిలించే ఇనపకడియం ; 5. గోడలో బిగించే దర్వాజా కమ్మి ; 6. పడుగేరే కర్రకు తగిలించే ఇనపగొలుసు ; 7. అచ్చుగుదులు తగిలించే వంకర ఇనపఊచ ; 8. చేతి మగ్గం పలక వేలాడదియ్యటానికి, పలక సూత్రం చివర వేసిన వంకర ఊచ ; 9. వడానేతకోసం అమర్చిన దొడ్డిలో నడిమి జల్లినుంచి కిందికి వేలాడే లావుదారానికి చివర కన్నాల బల్లకింద తగిలించిన కొండి.

క. కొక్క, కొక్కె. వక్రత్వం, కుటిలత్వం, వంకర, కొంకి ; తు. కొక్కె, కొంకె, కుంకె. వంకరకత్తి ; త. కొక్కి, కొంకి. వంకరకత్తి ; మ. కొక్క. కొంకి ; తొ.

కుఱకెయ్. వక్రం, కొంకి; కుఇ. కొంగొని, కొంగొలి. వంచతగిన, వంగిన; పర్జి. కొకొర్. వంచతగిన, వంగిన; కొలా. గొర్. (గొర్త్-) వంచు; నా. కొంకి. వంకర తాళిక మొ.; కురు. ఖూంఘా. వంచు.

కొక్కెలతాళ్ళు వి.బ.వ. వజానేతకోసం అమర్చిన దొడ్డిలో తెరిచివ్వ దగ్గరనుంచి కిందికి వేలాడే దారాలు. కొక్కెలదొడ్డి వి. అంచుల్లో డిజైన్లు పడే వజానేత కోసం మగ్గానికి పైన అమర్చిన చట్రం. కొక్కెలబల్ల వి. వజానేత కోనం మగ్గానికి పైన అమర్చిన చట్రం.

కొక్కెర రూ. కొక్కరాయి², కొక్కఱాయి, కొక్కి³, కొక్కిర, కొక్కిరాయి, కొక్కు³ కొక్కురాయి, కొక్కె¹. వి. మహా బకం, పెద్ద కొంగ. భార. శాంతి. 3.478.

క. కొక్కరె, క్కెరె; పర్జి. కొక్కల్; గద. కొక్కాల్; కురు ఖఖుర్.

కొక్కెరతెవులు వి. 1. కోళ్ళకువచ్చే రోగం; 2. వంకి వచ్చే ఎన్ను ఆకులు తెల్లబడిపోయే తెగులు. కొక్కెర తొలివేల్పు వి. బకాసురుడు. వ్య. కొంగల రాక్షసుడు. కొక్కెరపండ్లు వి.బ.వ. వంకరపళ్ళు. వ్యు. కొంగవలె వంకరపళ్ళు.

కొక్కెన¹ రూ.చూ. కొక్కిన¹. వి. మల్లబంధ విశేషం. మల్లుపు. 3.69.

కొక్కెన² రూ. కొక్కిన². వి. తగర చెట్టు (Stereospernum, Suaveolems).

పో.చూ. క. కొగ్గి; పో.చూ. త. కొకుక్క. మామిడి చెట్టు.

కొక్కెం రూ.చూ. కొక్కి². వి. కిటికీరెక్కలు వాలకుండా పట్టి ఉంచే పరికరం.

కొక్కెలతాళ్ళు చూ. కొక్కెము.

కొక్కెలదొడ్డి చూ. కొక్కెము.

కొక్కెలబల్ల చూ. కొక్కెము.

కొక్కొకొక్కొ రూ. కొక్కొక్కొ. వి. కోడికూత యొక్క ధ్వనికి అనుకరణం. వరాహ. 4.164.

కొక్కొరొకో రూ.చూ. కొక్కురొకో. వి. కోడికూత యొక్క ధ్వనికి అనుకరణం. కాశీ. 3.235.

కొక్కొరోకో రూ.చూ. కొక్కురోకో. వి. కోడికూత యొక్క ధ్వనికి అనుకరణం. విక్ర. 6.73.

కొక్కొక్కొ రూ.చూ. కొక్కొక్కొ. వి. కోడికూత. బహులా. 3.94.

కొంక రూ.చూ. కొంకి. వి. బెత్తానికి మొదట గల వంక.

కొంకగొనుసు వి. కొండగోగు.

కొంకనక్క రూ. కొంకినక్క, కొంకునక్క. వి. క్షుద్రజంబుకం, చిన్నజాతి నక్క, పిరికినక్క. భార. అశ్వ. 2.117.

కొంకవర్తిదొండ వి. జిగురుగా ఉండే మొగ్గలు కలిగిన ఒక అడవి మొక్క.

కొంకర విణ. 1. దూషించబడిన, నిందించబడిన. హర. 4.33; 2. వంకర అయిన. వేంక. పంచ. 1.476; వి. 1. వంకర; 2. వంపు; 3. వక్రత.

క. కొంకు, కొంగు. వంగిన, వంకరమైన; తు. కొంకు; త. కుఱతు, కుఱంతి. వంచదగిన; మ. కొక్కర. వెనుకకు వంగిన; కొం. కొగ్గు, కొక్కె, కొక్కి. వంగిన వస్తువు; కుఇ. కొంగొని, కొంగొలి. వంగిన; పర్జి. కొకొర్. వంచబడిన, వంచిన; నా. కొంకి.

కొంకరపోవు రూ. కొంగరపోవు. అ.క్రి. మెలితిరుగు, వంకర తిరుగు, నరములీడ్చు. కొంకరమాటలు వి.బ.వ. నిందావాక్యాలు, అడ్డదిడ్డం మాటలు. హర. 4.34. కొంకరల్పోవు రూ. కొంకరలుపోవు. అ.క్రి. శైత్యాదులచే దేహాదులు ముడుచుకొనిపోవు, వంకరలుపోవు. రామాభ్యు. 7.258. కొంకరలుపోవు (-పోవు) రూ.చూ. కొంకరలుపోవు. అ.క్రి. కొంకుపోవు, వంకరలుపోవు. బసవ. 3.563 పం. కొంకరవంకర వి. మెలికలుతిరగడం. కొంకరవంకరల్పోవు (-పోవు) అ.క్రి. కొంకరలుపోవు, వంకరపోవు. బసవ. 3.563 పం.

కొంకరాపుత్రి వి. ఆకుపచ్చ రంగులో కూడిన తెల్లటి పూలు పూసే ముళ్ళుండే ఒక తీగ (Pisomia acuteata).

కొంకరి వి. అడవుల్లో దొరికే ఒకరకం కూరాకు చెట్టు.

కొంకరికట్టె రూ.చూ. కొంకిడికట్టె. వి ఊడ్తెతాడు తగిలించి బిర్రం పెట్టే పంగలకొయ్య.

కొంకి రూ. కొంక, కొంకె, క్రొంకి. వి. 1. వస్తువును లాగుకోటానికి ఉపయోగించే వెదురు మొ. వాటి చివర కట్టేవుల్ల. దశకు. 11.78; 2. యుద్ధసాధన విశేషం. ఉ.హరి. 3.36; 3. వాలిమడమపై భాగం. ఆము. 6.81; 4. చోర సాధన విశేషం. చెన్న బసవ. 3.294; 5. వంపుచీల; 6. మెడ ఎముక; 7. ఊడ్తెతాడు తగిలించే పంగలకొయ్య; 8. పడుగేరే కర్రకు తగిలించే ఇనపకొక్కెం; 9. కొట్టంలో తాళ్ళ కట్ట తగిలించే వంకర కర్ర; 10. కలువుతీయటానికి ఉపయోగించే సాధనం; 11. రాతిగోడలో సందు తప్పించి అతుకు వేసిన రాయి; 12. నేతమోకు చుట్టే ఒకరకం చేతిగూటానికి బిగించిన ఇనప ఊచ; 13. చేతి మగ్గం మీద డిజైన్లు వేసేటప్పుడు పేటు అడపోగులు ఎత్తి పట్టుకొనే కొయ్య పనిముట్టు; 14. అచ్చుగుదులు తగిలించే వంకర ఇనప ఊచ.

క. కొక్కె, కొంకి. గాలం, కొక్కెం; కొడ. కొక్కె. కొంకి. వంకర; తు. కొక్కె, కొంకె. కొక్కెం; త. కొక్కి. కొక్కెం, వెదురుకు కట్టిన కొక్కెంలాగ ఉన్న కత్తి; మ. కొక్క. కొక్కెం; పర్జి. కొకొర్. వంగిన; కొలా. గొగ్, గొక్. వంగు, వంచు.

కొంకికట్టు వి. ఊడ్తెనిలబెట్టడానికి బిగించేతాడు, ఊడ్తెతాడు. కొంకికట్టె వి. ఉడ్తెతాడు తగిలించి బిర్రుపెట్టేపంగలకొయ్య. కొంకికట్టెతాడు వి. ఊడ్తెతాడు, ఊడ్తెనునిలబెట్టి కిందగూటానికి బిగించే తాడు. కొంకికర్ర వి. 1. కళ్ళంలో గడ్డిలాగటానికి వీలుగా ఒకకొనవంపు తిరిగిఉన్నకర్ర; 2. ఊడ్తెతాడుతగిలించి బిర్రుపెట్టే పంగలకొయ్య. కొంకిగడె వి. వాసం. కొంకిగోరు వి. కొంకివంటి గోరు, వంకరగోరు. ప్రబంధ. 130. కొంకితెవులు వి. వరికాడలో పురుగుచేరి తొలిచే ఒకవిధమైన తెగులు. కొంకిపురుగు వి. మనుషుల శరీరంలో ప్రవేశించి బాధపెట్టేఒకపురుగు. కొంకిబద్ద వి.

గొడ్లకాపరిచేతికఱ్ఱ. కొంకిమాను వి. చెరుకుగానుగనుతిప్పే మాను. కొంకిరాయి వి. బంకిరాయి. పంచలుదించడానికి వీలుగా అడ్డవాసాలు అనువుగా ఇంటిగోడల్లో ముందుకు పొడుచుకువచ్చేటట్లుబిగించిన రాయి. కొంకి(వ్రేళ్ళు వి.బ.వ. కొంకుల్లాగఉన్న వేళ్ళు. ఉ. హరి. 2.122. కొంకిపిగ వి. కొంకివలెవంకరగా ఉన్నసిగ. ఆము. 4.35. కొంకిసుడి వి. బండకోపసుడి, మోకాలివెనకభాగంలో ఉండేసుడి. కొంకులు వి.బ.వ. 1. ముచ్చిలిగుంటకు రెండుపక్కల ఉండే ఎముకలు ; 2. మోకాలిచిప్పకు లోతట్టురెండువక్కలఉండే ఎముకలు.

కొంకికొను చూ. కొంకు.

కొంకిడి[1] యా.చూ. కుంకుడు. వి. తలంటుకోడానికి ఉపయోగ పడే కాయలుకాసేఒకచెట్టు. (Sapandustrifoliatus).

కొంకిడి[2] వి. 1. ఊఁత్తెతాడు తగిలించి బిఱ్ఱుపెట్టేపంగల కొయ్య ; 2. ఉన్నిమగ్గంచివర వేసినవంకరకఱ్ఱ.

కొంకిడికట్టె యా. కొంకరికట్టె. వి. ఊఁత్తెతాడుతగిలించి బిఱ్ఱుపెట్టే పంగలకొయ్య.

కొంకిటికట్టె వి. ఎదగొఱ్ఱువొగలమీద బిగించినఅడ్డకట్టె.

కొంకినక్క యా.చూ. కొంకనక్క. వి. తక్కువజాతినక్క.

కొంకిపిసిని వి. ఒకపొదజాతిమొక్క.

కొంకిరికట్టె వి. కొట్టంలోతాళ్ళుకట్టతగిలించే వంకరకఱ్ఱ.

కొంకిరిబింకిరి యా.చూ. కొక్కిరిబిక్కిరి. విశ. వక్రమైన, వంకరగల.

కొంకిరిమళ వి. కాడిమధ్యపైవైపుకొట్టిన ఇనపమేకు.

కొంకు వి. 1. సంకోచం, భార. అను. 1.74 ; 2. భయం, జడుపు, బెదురు. భార. విరా. 2.106 ; 3. వంకర, కొంకర. పాండు. 5.236 : 4. కుటిలత్వం ; 5. సిగ్గు ; అ.క్రి. 1. సంకోచించు, వెనుదీయు, భార.శల్య. 2.134 ; 2. భయపడు, జడియు, ఉలుకు. విక్ర. 7.127 ; 3. సిగ్గుపడు.

కొంకికొను యా. కొంకుకొను. అ.క్రి. జంకు, వెనుదీయు, సంకోచించు. హంస. 1.89. కొంకుకొను యా.చూ. కొంకికొను. అ.క్రి. వెనుదీయు. కొంకుకొనరు వి. సంకోచం. భార. విరా. 2.128. కొంకునక్క యా.చూ. కొంకనక్క. వి. తక్కువజాతినక్క. కొంకుపడు యా. కొంకువడు. అ.క్రి. 1 భయపడు ; 2. సంకోచించు ; 3. వెనుదీయు. కొంకుపాటు వి. 1. భయం. కవిక. 4.107 ; 2. సంకోచం. హంస. 3.220. కొంకుపెట్టు అ.క్రి. సంకోచించు. కొంకుపోవు యా.చూ. కొంకువోవు. అ.క్రి. కొంకరలుపోవు. కొంకులుపోవు యా.చూ. కొంకులువోవు. అ.క్రి. శీతబాధాదులచే కొంకరలుపోవు, వంకరఅగు. కొంకులువోవు (-పోవు) యా. కొంకులుపోవు. అ.క్రి. శీతబాధాదులచే వంకరగా అగు. పండి.చ. 2.93 పు. కొంకువడు (-వడు) యా.చూ. కొంకుపడు. అ.క్రి. 1. భయపడు ; 2. సంకోచించు ; 3. వెనుదీయు. కొంకువోవు (-పోవు) యా. కొంకుపోవు. అ.క్రి. (శీతబాధాదులచే) వంకరఅగు. భార. శాంతి. 3.313.

కొంకుడు యా.చూ. కుంకుడు. వి. తలంటుకోడానికి ఉపయోగించే కాయలుకాసే ఒకపెద్దచెట్టు (Sapindus trifoliatus).

కొంకుతెవులు చూ. కొంకితెవులు. వి. పత్తిచెట్టుకు ఎఱ్ఱబంక పట్టేతెగులు.

కొంకుపుచ్చ[1] వి. గట్టిపీచుండే ఆకులు కలిగినఒకచిన్న చెట్టు (Wendalandia tincioria).

కొంకుపుచ్చ[2] వి. సువాసననిచ్చే తెల్లనిపూలుపూసే ఒకచిన్న చెట్టు. (Wendlandiaexserta).

కొంకుపుచ్చ[3] వి. గట్టిమాను, నారింజరంగు బెరడు కలిగి సువాసనగల పచ్చనిపూలు పూచే ఒకమొక్క (Wendlandia notoniana).

కొంకుప్పలు యా.చూ. కొమ్ముకుప్పలు. వి.బ.వ. స్త్రీలుజడమీద ధరించే ఆభరణవిశేషం.

కొంకులు చూ. కొంకి.

కొంకె యా.చూ. కొంకి. వి. 1. తాపీరేకునుపిడిని కలిపే ఇనపచువ్వ ; 2. నాగవానం.

కొంకోడువడు అ.క్రి. కొంగోడుపోవు.

కొంగ వి. 1. బకం. హర. 5.15 ; 2. క్రౌంచపక్షి. ఆం.భా. 2.93.

క. కొక్కు. కొంగ ; తు. కొర్గు ; త. కురుకు. కొంగ, కొక్కు ; మ. కొక్కు, కొక్కన్ ; గోం. కొరుకు; కువి. కొంగి ; కొలా. కొంగ.

పో.చూ. సం. కఙ్క-.

కొంగకాళ్ళవా(డు వి. నిడుపుమోకాళ్ళవాడు. కొంగకాళ్ళు వి.బ.వ. పొడుగాటికాళ్ళు. కొంగగుద్దలి వి. ఉప్పరవాడు తవ్వడానికి ఉపయోగించేసాధనం. కొంగగొడ్డలి. వి. తవ్వడానికి ఉపయోగించే సాధనం. కొంగజపం వి. పైకి సాధువుగా కనిపిస్తూ లోపల ద్రోహబుద్ధి కలిగిఉండటం. కొంగవి(బొడిచి వంగని(వాలంగ(దివియు (-తివియు) స.క్రి. గొప్పవాణ్ణితగ్గించి తక్కువవాణ్ణి ఎక్కువచేయు. బసవ. 7.185. కొంగపార వి. కొంగమూతివలె పొడవుగాఉండే పార. కొంగపురితెగులు వి. కొంగరీకతెగులు, ఎన్నూఆకులు ఎండిపోయి తెల్లబడిపోయేతెగులు, వరికివచ్చే ఒకరకం తెగులు. కొంగముక్కు వి. ఒకజాతిచేప. కొంగముక్కుచేప వి. ఒకజాతిచేప, కొవ్వాసి. కొంగమెడ వి. పొడుగాటిమెడ. కొంగలమల్లయ్య వి. వట్టిడాబుమనిషి. కొంగవా(డు వి కొంగకాళ్ళవాడు. కొంగవాలు వి. ఒకవిధమైన కత్తి. భీమ. 1 117. కొంగాలుకత్తి వి. ఒకతెగవంకరకత్తి. <కొంగ + కాలుక + కత్తి. కొంగీక వి. వరికివచ్చే ఒకతెగులు, ఎన్ను కొంగ ఈకలాగతెల్లబడిపోయేతెగులు < కొంగ + ఈక.

కొంగతుకు చూ. కొంగు[1].

కొంగరపోవు యా.చూ. కొంకరపోవు. అ.క్రి. మెలితిరుగు, వంకరతిరుగు.

కొంగాలుకత్తి చూ. కొంగ.

కొంగిరి వి. కొంటెతనం.

కొంగిరిచేష్టలు వి.బ.వ. కొంటెతనంతో చేసేచేష్టలు.

కొంగీక చూ. కొంగ.

కొంగు[1] వి. పైటచెరగు, చేలాంచలం. భార. స్త్రీ. 2.178.

త. కొటుక్కు. చీరకొనలు.

కొంగతుకు వి. చీరకొంగునేతలో రావలసిన రంగు

పోగులు పడుగుపోగులు కలుపుకోటం. కొంగుఊడ్చు స.క్రి. బట్టపట్టి నిలవేయు. కొంగుచిచ్చు వి. చీరచెంగునఉన్న అగ్ని. కొంగుచీర వి. చెంగుకువేరేరంగు పెట్టినచీర. కొంగుజారు అ.క్రి. పైటజారు. తాళ్ల. సం. 6.156. కొంగుతొడుపు వి. చీరకొంగు నేసేటప్పుడు డిజైనుకోసం రంగు పోగులు మెలిపెట్టి పడుగులో అక్కడక్కడ దూర్చడం. కొంగుధనము వి. సులభమైనది, ఎప్పుడుకావాలంటే అప్పుడు అయ్యేపని. పాండు. 2.93. కొంగునకట్టుకొనితిరుగు స.క్రి. తనకువశవర్తిగా తనవెంటనే ఉంచుకొను. కొంగునగ్నిదాచు స.క్రి. దాచకూడని దానిని దాచకూడనిచోట దాచు. భార. స్త్రీ. 2.178. కొంగునమన్నచిచ్చు వి. వినాశకారి. కొంగునముడిచినముడి వి. 1. అందుబాటులో ఉండే అపూర్వవస్తువు. పాండు. 2.48 ; 2. మనోరథపూర్వకం. కొంగునేత వి. చెరగునేత, చీరమొదటగాని, చివరగాని మూరెడు పొడుగు నేసినచీర. కొంగుపట్టు స.క్రి. 1. ఇమ్మనిఅడుగు ; 2. స్త్రీనిబలాత్కరించు ; అ.క్రి. తిట్లకుపడిఉండు. కొంగుపట్టుకొనితిరుగు అ.క్రి. విధేయుడై ఆజ్ఞానువర్తియై ఉండు. కొంగుపట్టుకొనినిలుచు స.క్రి. భిక్షఅడుగు, యాచించు. కొంగుపఱచు రూ.చూ. కొంగుపఱుచు. అ.క్రి. 1. రతికిసిద్ధమగు; 2. సిద్ధమగు. శుక. 2.120. కొంగుపఱుచు రూ. కొంగుపఱచు. అ.క్రి. 1. రతికిసిద్ధమగు. విప్ర. 3.71 ; 2. సిద్ధమగు. రామలిం.శ. 23. కొంగుపసిఁడి వి. కొంగుబంగారు, సులభంగాకోరికతీర్చేది. భాగ. 9.557. కొంగుపూలపీతాంబరం వి. కొంగులోడిజైన్లు నేసినపట్టుబట్ట, గులాబ్ పీతాంబరం. కొంగుపూలు వి.బ.వ. చీరకొంగులో నేసినడిజైను పువ్వులు. కొంగుపైడి వి. కొంగుబంగారు సులభంగా అభీష్టం తీర్చేది. కొంగుబంగరము రూ.చూ. కొంగుబంగారము. వి. కొంగున కట్టిన బంగారంవలె సులభసాధ్యమైనది. హంస. 21.215. కొంగుబంగారము రూ. కొంగుబంగరము, కొంగుబంగారు. వి. కొంగునకట్టిన బంగారంవలె సులభంగా సాధ్యమైనది. పాండు. 1.65. కొంగుబంగారు రూ.చూ. కొంగుబంగారము. వి. కొంగునకట్టిన బంగారంవలె సులభసాధ్యమైనది. కొంగుబత్తెము వి. కొంగునముడుచుకొనే బత్తెం, ధాన్యరూపమైన కాపు కూలి, వినాయకుడి చేట. చంద్రాంగ. 1.25. కొంగుమాయు అ.క్రి. చెరగుమాయు, ముట్టగు. కొంగుముడి వి. 1. భార్యాభర్తలు నదులు మొ॥ వాటిలో స్నానం చేసేటప్పుడు కొంగులు కలిపివేసుకొనే ముడి. హంస. 2.85 ; 2. కొంగుచివర వేసినముడి. విశ. 1. వశమైన, స్వాధీనమైన. వసు. 3.43 ; 2. ప్రీతికరమైన. కొంగుముడివ్వేయు స.క్రి. పెళ్ళాడు, వివాహంచేసుకొను. కొంగుముడివేసికొను అ.క్రి. నిశ్చయించు, స్థిరపరచు. ప్రభా. 5.85. కొంగుముడుచు స.క్రి. 1. పెళ్ళాడు ; 2. నిశ్చయించు. కొంగురొక్కము వి. ధనం, ఈయవలసిన డబ్బు. తాళ్ళ.సం. 8.170. కొంగులాగు స.క్రి. స్త్రీనిబలాత్కరించు. కొంగుసేడు వి. బట్టముందర భాగంలో మూరెడు పొడుగున నేసిననేత. కొంగొడ్డు అ.క్రి. రతికిసిద్ధమగు. పరమ. వి. 3.207. <కొంగు + ఒడ్డు.

కొంగు[2] వి. కొండగోగు (Cochlospermum gossypium).

కొంగుడు రూ.చూ. కుంకుడు. వి. తలంటుపోసుకోడానికి ఉపయోగించే కాయలుకాసే ఒకచెట్టు (Sapindus trifoliatus).

కొంగెన వి. కొంకిరికట్టె, కొట్టంలోతాళ్ళకట్ట తగిలించే వంకర కర్ర.

కొంగొంగు వి. కొంగలుచేసేధ్వనికి అనుకరణం. హర. 5.16.

క. కొక్కరిసు. చప్పట్లుచరచు ; కొక్. ఒకధ్వన్యనుకరణం ; త. కొక్కరి (-త్త్-ప్ప్-). బాతులాగ అరచు ; మ. కొక్కు.

కొంగొంగురవు అ.క్రి. (కొంగలు) చప్పుడుచేయు.

కొంగొడ్డు చూ. కొంగు[1].

కొంగోడు వి. 1. ఒరిగినకోడు ; 2. ఒరగడం, వాలటం.

పో.చూ.త. కోటు (-ఇన్-వ్-). వంగు, వంచబడిన, వంకర, శిఖరం ; మ. కోటుక. వంచబడిన, మెలితిరిగిన.

కొంగోడుపోవు రూ.చూ. కొంగోడువోవు. అ.క్రి. ఒరుగు, ఏటవాలుగాఉండు, కుక్కుఅగు. కొంగోడువడు (-వదు) అ.క్రి. ఒడ్డిగిలు, ఒరుగు. మైరా. 2.37. కొంగోడువోవు (-పోవు) రూ. కొంగోడుపోవు. అ.క్రి. కోడునరిగాలేక పోవడంవల్ల మంచం మొదలైనవిఒరుగు. విష్ణు. 3.215.

కొంగోలు చూ. కొను.

కొచ్చిటప్పాలు వి.బ.వ. పనికిరాని కబుర్లు.

కొచ్చె వి. కోపు, పెచ్చు, రాతిలో మొనదేలినభాగం.

కొచ్చెకొమ్ము వి. నిటారుగాఉన్నకొమ్ము. కొచ్చెమాట వి. తొందరమాట, ఎదుటివారికి బాధకలిగించేమాట.

కొజ్జ రూ.చూ. కొజ్జా. వి. 1. రాణివాసపు కావలివాడు ; 2. నపుంసకుడు. ఆం. పదా. 2.44.

కొజ్జా రూ. కొజ్జ, ఖొజ్జా. వి. 1. నపుంసకుడు, షండుడు. భోజ. 4.319 ; 2. రాణివాసపుకావలివాడు.

హిం. ఉ. ఖోజా. సర్దారుసేవకుడు, అంతఃపురాల్లో ఉండే నపుంసకుడు ; ఖ్వాజా. స్వామి, ప్రభువు ; మరా. ఖోజా, ఖ్వాజా. పకీరు, ఏలిక, ఒకరకం బిరుదు ; పార. ఖ్వాజా. ధర్మదేశికుడు, ఏలిక, షండుడు, రాణివాసపు కావలివాడు.

క. కొజ్జె. నపుంసకుడు.

<ఉ. ఖోజా.

కొంచ[1] రూ. చూ. క్రొంచ. వి. 1. క్రౌంచపక్షి. అచ్చ. రా. ఆరణ్య. 86; 2. ఒకానొకపర్వతం. కొంచగట్టు వి. క్రౌంచాద్రి. అచ్చ. రా. యు. 209.

కొంచగుబ్బలి వి. క్రౌంచపర్వతం. ఆం. సా. సం. 1.13. కొంచదీవి వి. క్రౌంచద్వీపం. కొంచమల వి. క్రౌంచపర్వతం. కొంచమలగొట్టినజాణఁడు వి. కుమారస్వామి. వ్యు. క్రౌంచపర్వతాన్ని భేదించినవాడు. కొంచమొగ్గరము వి. క్రౌంచవ్యూహం. కొంచసొరము వి. మధ్యమస్వరం, సప్తస్వరాల్లో నాల్గోది. వ్యు. క్రౌంచపక్షి స్వరంవంటి స్వరం కలది.

కొంచ[2] రూ. కోఁచ, కోఁచ. వి. 1. పిరికిపంద ; 2. సందేహం ; 3. పిరికితనం.

కొంచదనము రూ. చూ. కొంచెతనము. వి. సన్నదనం, కార్శ్యం.

కొంచదనముసెయు (-చేయు) స. క్రి. తక్కువపరచు.

కొంచపడు రూ. చూ. కొంచెపడు. అ. క్రి. అల్పత్వంచెందు, న్యూనపడు. తాళ్ళ. సం. 11.2. భా. 17.

కొంచపఱుచు రూ. చూ. కొంచెపఱచు. స. క్రి. కించపరుచు.

కొంచపాఱు రూ. చూ. కొంచెపాఱు. అ. క్రి. 1. సంకోచించు, వెనుదీయు ; 2. కొంచెమగు.

కొంచపోవు స. క్రి. తీసికొనిపోవు.

కొంచించు చూ. కొంచు.

కొంచియము రూ.చూ. కొంచెము. విశే. అల్పమైన, తక్కువైన. కాశీ. 3.140. చంపూ. రా. 6.92 ; వి. 1. లోటు ; 2. అచిరకాలం ; 3. సంక్షేపం.

పో. చూ. సం. *కించిత్*. కొంచెం.

కొంచియముచేయు రూ.చూ. కొంచెముచేయు. స.క్రి. 1. వంచించు, మోసపుచ్చు. ఆము. 6.40 ; 2. తక్కువపరుచు, అవమానించు. చంద్రికా. 4.45.

కొంచు రూ. కొంజు. అ. క్రి. 1. సంకోచించు. భార. ఆది. 5.166 ; 2. మందగించు. ఉ.రా. 1.181 ; 3. భయపడు. ఉ. రా. 3.214 ; 4. కొనరు ; వి. 1. మదం, గర్వం. చంద్రాంగ. 4.245 ; 2. కొంకు, సందేహం. అచ్చరా. కిష్కిం. 29 ; 3. తక్కువ, లోపం. నీలా. 1.48 ; 4. మురికి, చెమట. ఆం. భా. 1.140 : 5. మత్తు ; విశే. తక్కువ, అల్పం. అచ్చ. రా. యుద్ధ. 100.

క. కొఱె. తక్కువగు, తగ్గు, క్షీణించు ; త. కొంచు. (-ఇన్-వ్-). బాలుర లాగపేలు, స్త్రీలలాగా ప్రేమగా మాట్లాడు ; మ. కొంచుక. పదరు.

కొంచించు అ. క్రి. 1. సంకోచించు. దశా. 4.171 ; 2. తగ్గు. కాళిందీ. 2.28. **కొంచు(డు** వి. అల్పుడు. సీతా. వి. 1.105.

కొంచెకత్తె చూ. కొంచెము.

కొంచెకాఁడు చూ. కొంచెము.

కొంచెకొంచెము చూ. కొంచెము.

కొంచెగాఁడు చూ. కొంచెము.

కొంచెతనము చూ. కొంచెము.

కొంచెతనముసేయు చూ. కొంచెము.

కొంచెపడు చూ. కొంచెము.

కొంచెపఱుచు చూ. కొంచెము.

కొంచెపాఱు చూ. కొంచెము.

కొంచెపుఁగవులు చూ. కొంచెము.

కొంచెపుఁదనము చూ. కొంచెము

కొంచెపుబుద్ధి చూ. కొంచెము.

కొంచెపువాఁడు చూ. కొంచెము.

కొంచెమగు చూ. కొంచెము.

కొంచెము రూ. కొంచియము. విశే. 1. అల్పమైన, తక్కువైన. భార. శాంతి. 6.38 ; 2. సుకరం, తేలికైన, చులకనైన. శుక. 4.16. వి. 1. న్యూనత, కొరత, లోటు. భాగ. 1.95 ; 2. సంక్షేపం, సంగ్రహరూపం. వరాహ. 9.131 ; 3. అల్పకాలం, అచిరకాలం. సారంగ. 3.251.

క. కొంచ, కొంచె. స్వల్పమైన, తక్కువతనం, తు. కొంౘద. చిన్న, న్యూనత్వం ; త. కొచ్చు. కొంచం. చిన్న ; మ. కొంచం. చిన్న, కొచ్చు. పొట్టి, తక్కువైన.

కొంచెకత్తె వి. 1. జాణ, నేర్పరి. కువ. చ. 4.13 ; 2. అమాయకురాలు ; 3. సామాన్యురాలు. **కొంచెకాఁడు** రూ. చూ. కొంచెగాఁడు. వి. సామాన్యుడు, అల్పుడు. శుక. 3.285. **కొంచెకొంచెము** విశే. ఇంచుకించుక. **కొంచెగాఁడు (కాఁడు)** రూ. కొంచెకాఁడు. వి. అల్పుడు, సామాన్యుడు. ఉ. రా. 8.112. **కొంచెతనము** రూ. కొంచదనము. వి. 1. తక్కువతనం, సూక్ష్మత్వం, అచ్చ.రా. ఆరణ్య. 23 ; 2. అల్పత్వం, నీచత్వం. **కొంచెతనముసేయు (-చేయు)** అ. క్రి. అవమానపరచు. కేయూ. 4.135. **కొంచెపడు** రూ. కొంచపడు. అ. క్రి. 1. తక్కువగు, కొరతపొందు. భోజ. 6.191 ; 2. వ్యర్థమగు, నిష్ఫలమగు. విష్ణుపు. 2.217 ; 3. లాఘవంపొందు, తేలికగు. ఇందు. 6.62 ; 4. తగ్గిపోవు, క్షీణించు. నీతి. 5.9. ; 5. సన్నగిల్లు, కృశించు. చంద్రాంగ. 1.97. **కొంచెపఱచు** రూ. కొంచపఱుచు. స. క్రి. 1. తగ్గించు, తక్కువచేయు. జైమినీ భా. 5.193 ; 2. న్యూనపరచు, లాఘవపరచు. చెరచు, పాడుచేయు. వరాహ. 2.124. **కొంచెపాఱు** రూ. కొంచపాఱు అ. క్రి. 1. కొంచెమగు ; 2. వెనుదీయు. **కొంచెపుఁగవులు (-కవులు)** వి.బ.వ. కుకవులు, అల్పకవులు. పాండు. 1.16. **కొంచెపుఁదనము (-తనము)** వి. న్యూనత. దశకు. 12.124. **కొంచెపుబుద్ధి** వి అల్పబుద్ధి. **కొంచెపువాఁడు** వి. అల్పుడు. భార. ఉద్యో. 1.14. **కొంచెమగు** అ. క్రి. తక్కువగు. జైమినీభా. 5.155. **కొంచెముగొప్ప** విశే. ఎక్కువ తక్కువ. **కొంచెముచేయు** రూ. కొంచియముచేయు. కొంచెముసేయు. స. క్రి. వంచించు, మోసపుచ్చు. ఆము. 6 40. **కొంచెముసేయు (-చేయు)** రూ. చూ. కొంచెముచేయు. స. క్రి. తక్కువచేయు, చెరచు, మోసపుచ్చు.

కొంజా వి. గంటసూరి, రెప్ప, వాలుగాఉన్నచూరు, డాబాకు దించినపంచ.

కొంజు రూ. చూ. కొంచు. అ. క్రి. 1. విసువుచెందు. భాగ. పూ. 10.505 ; 2. సంకోచించు. భాగ. పూ. 10.1317 ; 3. లోభించు. కుచేల. 1.108 ; 4. భయపడు.

కొంజె వి. చేనులో ఒకమూలకోసుగాఉన్న భాగం.

కొంజెర రూ.చూ. కొంజేరు. వి. పిల్లకాలవ, పంటకాలవనుంచి తీసినచిన్నపిల్ల కాలవ.

కొంజేరు రూ. కొంజెర, కోఁజేరు. వి. పిల్లకాలవ, పంటకాలవనుంచి తీసిన చిన్నకాలవ.

కొటాయి వి. పెద్దపెళ్ళిపందిరి.

కొటార రూ. చూ. కట్ర. వి. ప్లేటులాగ ఉండి చెవులుండి అంచులేని చిన్నమట్టిపాత్ర, మహమ్మదీయులు వాడే ఒక పాత్ర.

కొటారము[1] రూ. చూ. కొట్టరువు. వి. కళ్ళెం. ఉప్పు, మొ. రాసులుగా ఉండేచోటు. వను. 2.149.

కొటారము[2] వి. పేర్చిన దొంతులవరస.

కొటారి రూ. చూ. కొట్టరి. వి. ఉగ్రాణపువాడు, కోష్ఠాధికారి. బసవ. 2 వ. 46 పం.

కొటారు[1] రూ. చూ. కొట్టరువు. వి. 1. ఉప్పు మొ. రాసులుగా ఉండేచోటు. మను. 3.80 ; 2. ఆస్పదం, స్థానం. చెన్న బసవ. 2.24 ; 3. కొట్టు. హంస. 2.226, 4. కళ్ళెం, కుప్పలునూర్చే చోటు ; 5. ధాన్యం నిలవచేసే పెద్దబాన.

కొటారు[2] రూ.చూ. కోటేరు. వి. నాగలి.

కొటి రూ. చూ. కోటి. వి. కోటిగాడు, చారుడు.

పో. చూ. క. కొల్. చంపు ; పో. చూ. త. కొల్ ; మ. కొల్లుక.

కొటికాఁడు రూ. కొట్టికాఁడు. కోటికాఁడు. వి. 1. వధ చేసేకింకరుడు. జైమినీ భా. 8.41 ; 2. వేగరి.

కొటిక[1] రూ.చూ. కొట్టిక[1]. వి. గ్రామం, పట్టణం, పల్లె. జైమినీ భా. 1.86.

కొటిక[2] రూ. కొట్టిక[2]. వి. 1. వామనుడు, పొట్టివాడు. ఆం.భా. 2.123 ; 2. లోభి.

క. కుఱు. కురుచదనం ; త. కుట్టై. కురుచదనం, కుట్టు. చిన్న , కుఱుమై. పొట్టితనం ; మ. కుట్టన్. బాలుడు.

కొటికి వి. పసుపుతోకూడిన తెలుపురంగూ, ముక్కుకలిగిన ఒక తీగ (Olasesandens).

కొట్టకొన వి. చిట్టచివర.

కొట్టడి[1] రూ. కొట్టడీ, కొట్టిడి, కొట్టెడి. వి. నరకులుంచే గది, కొట్టు. హంస. 1.119.

ఒ. గు. కోఠి ; హిం. కోఠీ. బంగలా ధాన్యం గిడ్డంగి, వ్యాపారస్థలం ; మరా. కోఠాడీ. పెద్దయిల్లు, ధాన్యం గిడ్డంగి, బంగలా.

క. కొట్టడి, కొఠడి, కోఠడి. గది ; పో.చూ.తు. కొట్య ; త. కొట్టటి. మ. కొట్టారం, కొట్టిల్. పెద్ద, ఇల్లు ;

<మరా. కోఠాడి.

కొట్టడి[2] వి. 1. స్త్రీ సమూహం. బసవ. 1.295. భార. ఉద్యో. 3.183 ; 2. బృందం, సమూహం. బసవ. 1.13 పు. 18 పం.

కొట్టడీ రూ.చూ. కొట్టడి[1]. వి. నరకులుంచే గది, కొట్టు. హంస. 1.81.

కొట్టనము రూ.చూ. కొట్నము. వి. 1. వడ్లదంపుకిచ్చే ధాన్యం ; 2. సేవ.

కొట్టము[1] రూ. కొట్టాము[1], కొట్టాయి, కొష్టం. వి. 1. ఏనుగులు, గుర్రాలు మొదలైన వాటిని ఉంచే శాల. ఎర్ర గుడిపాడు శాసనం, కడపజిల్లా క్రీ.శ. 575 సం, భార. ఉద్యో. 1.93 ; 2. శాల, చావడి. వైజ. 4.66 ; 3. కొట్టు, నరకులుంచేగది. ఆం.భా. 2.15.

సం. గోష్ఠ -. పశుశాల, సభాస్థానం ; ప్రా. గొట్ఠ -; అమా. గుట్ఠ- ; హిం. కోష్ఠ్. గృహాంతర్భాగం, ధనాగారం.

క. కొటిగె, కొట్టక్కె, కొట్లగె, కొట్టిగె. ఇంటికి వెలుపల ఉన్న శాల, పశుశాల ; కొడ. కొట్టి. శాల ; తు. కొట్య. గుడిసె, ఇల్లు ; కొట్య. శాల ; త. కొట్టిల్. శాల గుడిసె ; మ. కొట్టారం. శాల ; కొట్టిల్. పశుశాల, ఇల్లు ; కుఇ. గుడ. ఇల్లు ; బ్రా. కొటున్. ఇల్లు.

<ప్రా. గొట్ఠ-.

కొట్టము[2] రూ. కొట్టాము[3]. వి. నృత్య విశేషం, హల్లీసకం, కోలాటం. ఆం.భా. 1.130.

కొట్టరి రూ. కొటారి, కొఠారి. వి. ధాన్యంకొట్టుపై అధికారి. ద. హిం.శా. సంపు. 4 శా.సం. 1114 క్రీ.శ. 1167 సం.

క. కొఠారి.

<క. కొట్టారి.

కొట్టరు రూ.చూ. కొట్టరువు. వి. కొట్టు.

కొట్టరువు రూ. కొటారము[1], కొటారు[1], కొట్టరు, కొట్టారము, కొట్టారువు, కొఠారు. వి. ధాన్యాదులుంచే కొట్టు, బసవ. 6 వ. 671 పం.

సం. కోష్ఠాగార -. ఉగ్రాణం, నరకులుంచేగది ; ప్రా. కొట్ఠార -, కొట్ఠాగారం. ధాన్యం ఉంచే కొట్టు.

క. కొట్టార ; తు. కొట్టార ; త. కొట్టారం. గాదె.

<ప్రా. కొట్ఠార -.

కొట్టాడు చూ. కొట్టు[1].

కొట్టాము[1] రూ.చూ. కొట్టము[1]. వి. పశుశాల. చంద్రరే. 2.64.

కొట్టాము[2] వి. ఒకానొక దేశం.

కొట్టాము[3] రూ.చూ. కొట్టము[2]. వి. హల్లీసకం, కోలాటం, నృత్యవిశేషం.

కొట్టాయి రూ.చూ. కొట్టము[1]. వి. తృణపర్ణాదిశాల.

కొట్టాయిఉత్సవము వి. విష్ణ్వాలయాల్లో జరిగే ఒక ఉత్సవం.

కొట్టారమంటపము చూ. కొట్టారము.

కొట్టారము రూ.చూ. కొట్టరువు. వి. ధాన్యాదుల్ని దాచుకొనే కొట్టు.

కొట్టారమంటపము వి. దేవుడి ఉగ్రాణం. ద.హిం.శా. సంపు. 4. శా.సం. 1142 క్రీ.శ. 1144.

కొట్టారువు రూ.చూ. కొట్టరువు. వి. ధాన్యాదులుంచే కొట్టు.

కొట్టి[1] రూ.చూ. కోటి, వి. వేగు, చారుడు. ఆము. 3.17.

కొట్టికత్తె వి. పరిచారిక, సేవకురాలు. శేయా. 4.50.

కొట్టికాఁడు రూ.చూ. కొటికాఁడు. వి. వేగులవాడు, చారుడు. మను. 4.37.

కొట్టి[2] చూ. కొట్టడి. వి. కొట్టు.

కొట్టిక[1] రూ. కొటిక[1]. వి. గ్రామం లేక పట్టణం. ద్వి. హరిశ్చ. ఉ. 527 పం.

పో.చూ. క. కుడియ, కుడు. రైతు ; కుడి. ఒకే గుడిసెలో నివసిస్తున్న సేవకకుటుంబం ; పో.చూ.తు. కుడి. దేవళం ; త. కుటి. ఇల్లు, నివాసం ; కుటికై. పర్ణశాల ; మ. కుటి. గుడిసె, కుటుంబం, భార్య కుటిల్. ఇంటికి వెలుపల ఉన్న చిన్న ఇల్లు ; పో.చూ. కుఇ. గుడి. ఇంటిలో మధ్యగది ; పర్జి. గుడి. దేవాలయం, గ్రామపు విశ్రాంతి మందిరం ; కొలా. గుడి. దేవళం ; ఒల్లా. గుడి. దేవళం ; పో.చూ. కుటి, కుడ్య, కూడు. గుడిసె ; మాల్టో. కుర్య. పొలాల్లో ఉన్న ఇల్లు

ద్రా. కుడ్. (పీ.) గుడిసె, చిన్న ఇల్లు, భార్య ; కుటికా-, కుటీరా, కుటుంగక, కుటీచక ; కోట, కుటుంబ. గృహం.

కొట్టిక^{2} రూ.చూ. కొటిక^{2}. వి. లోభి, పిసినారి.

కొట్టికొలారముచేయు చూ. కొట్టు^{1}.

కొట్టికోలాహలముచేయు చూ. కొట్టు^{1}.

కొట్టిగడ్డ వి కాకిదొండ.

కొట్టించు చూ. కొట్టు^{1}.

కొట్టిడి రూ.చూ. కొట్టడి^{1}. వి. కొట్టు.

కొట్టిడిచీర వి. ఒకరకం గళ్ళచీర. **కొట్టిడినేత** వి. ఒక రకం గడినేత. **కొట్టిడియెద్దులు** వి.బ.వ. నరకులబళ్ళకు కట్టే ఎద్దులు.

కొట్టినపిండి చూ. కొట్టు^{1}.

కొట్టిపెట్టు చూ. కొట్టు^{1}.

కొట్టిపోయు చూ. కొట్టు^{1}.

కొట్టిపోళ్ళు వి.బ.వ. అడవిప్రాంతాల్లో కొత్తగా సాగుచేసే భూములు.

కొట్టివేత చూ. కొట్టు^{1}.

కొట్టివేయు చూ. కొట్టు^{1}.

కొట్టు^{1} స.క్రి. **1**. తాడించు, ప్రహరించు, దంచు. కు.నం. 2.98 ; **2**. వెళ్ళగొట్టు, పారదోలు. భాగ. 1.312 ; **3**. కొట్టిచంపు. జైమినీ భా. 7.55 ; **4**. చరచు. ఆము. 3.22 ; **5**. చేయు, కావించు. ఆము. 6.40 ; **6**. దంచు. కళా. 6.36 ; **7**. కొరికివేయు. కఠుత్థ్స. 5.17 ; **8**. ఆడు, తిట్టు. ప్రబు. 3.83. ప. 2 పం ; **9**. భేదించు, పగలగొట్టు. శుక. 3.446 ; **10**. భేదించు ; **11**. ప్రేరణార్థకంలో ధాతువుకు అనుప్రయుక్తమౌతుంది. ఉదా. చెడగొట్టు మొ. ; **12**. అనుకరణాలకు అనుప్రయుక్తమై ఉచ్చరించు, అను. పలుకు అనే అర్థాల్నిస్తుంది. ఉదా. చీకొట్టు మొ. ; అ.క్రి. **1**. తగులు, తాకు. వరాహ. 10.88 ; **2**. ఎక్కువగా కలుగు. దశా. 6.71 ; వి. **1**. దెబ్బ ప్రహారం. వరాహ. 2.135 ; **2**. దండోపాయం. ఆం.భా. 2.190 ; **3**. తాకటం ; **4**. కొయ్యసాధనాలతో కొట్టడం ; **5**. నరికిన మామముక్క.

క. కుట్టు, కొట్టు. విసురు, పొడుచు ; కొడ. కొట్ ; తు. కుట్టుమి. కొట్టు ; త. కొటు (-ట్ట్-). కొట్టు, కాళ్ళతోలాగు ; కుఱ్ఱు, కుట్టు. కొట్టు ; తో. క్వొట్క్. తలుపు మొ. వాటిని తట్టు ; మ. కొట్టుక. మోగించు ; గోం. కొట్టానా, గొట్, కొమ్క్ ; కొండ. కొట్క్. కొట్టు ; కుఇ. కొస్ప (కొస్త్). కొట్టు ; కోయ. పొడిచేయు ; పర్జి. కొట్ : కొలా. కొట్ ; ఒల్లా. కొట్ ; కురు. ఖొట్నా. బద్దలుగొట్టు, తట్టు ; కోతుర్. తట్టు ; మాల్తో. కొత్. కొట్టు, తట్టు ; బ్రా. కుట్టింగ్, గొట్. తట్టు ; కొట్. ముక్కలుగాచేయు.

<మూ.ద్రా.* కొట్ -.

కొట్టాడు రూ.చూ. కొట్లాడు. అ.క్రి. **1**. బాధపడు. భాగ. 6.43; **2**. జగడమాడు. **కొట్టికొలారముచేయు** అ.క్రి. అనవసరమైన ఆర్భాటంచేయు. **కొట్టికోలాహలముచేయు** అ.క్రి. హడావుడిచేయు. **కొట్టించు** స.క్రి. **1**. మోగింపచేయు, కొట్టచేయు. మను. 4.37 ; **2**. పడగొట్టించు, తవ్వించు. శుక. 3.50 ; **కొట్టినపిండి** వి. క్షుణ్ణంగా తెలిసినవిషయం. **కొట్టిపెట్టు** స.క్రి. ఖండించు. **కొట్టిపోయు** స.క్రి. మిక్కిలి ఎక్కువగా మాట్లాడు. **కొట్టివేత** వి. **1**. తీసివేత ; **2**. కొట్టివేయడం. **కొట్టివేయు** **1**. కూల్చు, పడగొట్టు. కువల.చ. 3.3 ; **2**. తగ్గించు ; **3**. తీసివేయు, వ్యవకలనంచేయు ; **4**. అననుకూలంగా పరిష్కరించు ; **5**. దొంగిలించు. **కొట్టుకపోవు** అ.క్రి. ప్రవాహంలో పడిపోవు. **కొట్టుకలాడు** అ.క్రి. బాధలో ఉండు, తన్నుకలాడు. **కొట్టుకవచ్చు** అ.క్రి. ప్రవాహంలో కొట్టుకొనివచ్చు. **కొట్టుకాడు** అ.క్రి. కొట్టాడు, బాధపడు. రాధా. 2.46. **కొట్టుకువచ్చు** స.క్రి. తీసుకువచ్చు, పట్టుకువచ్చు. **కొట్టుకొనిపోవు** అ.క్రి. జలాదిప్రవాహాల్లో పడి ముందుకు పోవు. **కొట్టుకొనివెళ్ళు** అ.క్రి. ప్రవాహాదుల్తో కలసి ముందుకు పోవు. **కొట్టుకొను** అ.క్రి. **1**. సంచలించు, కదులు ; **2**. ఆందోళించు, దోలాయమానమగు, ఊగు ; **3**. శ్రమపడి పనిచేయు ; **4**. బాధపడు ; **5**. తన్నుకొను, ఏడ్చు. **కొట్టుడుకళ్ళం** వి. వరిగడ్డిలో ఉంచే ముందు పట్టలు, బల్లకు వేసికొట్టి గింజలురాల్చడానికి ఏర్పరచినచోటు. **కొట్టుడుగడ్డి** వి. వడ్లు దులిపివేసిన గడ్డి. **కొట్టుడుబల్ల** రూ కొట్టుబల్ల. వి. ధాన్యం రాల్చడానికి వరి కట్టల్ని కొట్టే బల్ల. **కొట్టుడుబిళ్ళ** వి. గోళికాయ. **కొట్టుడురాసి** వి. పిడేటుతో రాల్చిన వడ్లకుప్ప. **కొట్టుపడు** రూ. కొట్టువడు. అ.క్రి. **1**. దెబ్బలు పడు, తాడితమగు. భాగ. 6.123 ; **2**. బాధపడు, పీడితమగు. హంస. 2.151 ; **3**. వ్యయమగు. **కొట్టుపిడి** వి. మట్టిగడ్డల్ని సన్నగా కొట్టడానికి ఉపయోగించే కొయ్యసుత్తి. **కొట్టుబల్ల** రూ.చూ. కొట్టుడుబల్ల. వి. ధాన్యం రాల్చడానికి వరి కట్టల్ని కొట్టే బల్ల. **కొట్టుమిట్టాడు** అ.క్రి. అతిశయించు, స్వేచ్ఛగా సంచరించు. భాగ. 9.101. **కొట్టుమిట్టిపడు** అ.క్రి. మిడిసిపడు, ఎగిరిపడు. ఉ. హరిశ్చ. 4.26. **కొట్టులమారి** రూ. కొట్లమారి. వి. దెబ్బలుతినే స్వభావం కలవాడు. **కొట్టులాట** రూ. కొట్లాట. వి. కలహం, జగడం. **కొట్టులాడు** రూ.చూ. కొట్లాడు. అ.క్రి. దెబ్బలాడు. రాజ. వి. 3.121. **కొట్టువడు** (-వడు) రూ.చూ. కొట్టుపడు. అ.క్రి. **1**. దెబ్బలుపడు, తాడితమగు. మను. 4.86 ; **2**. బాధపడు. **కొట్టేయు** స.క్రి. **1**. ప్రహరించు, కొట్టు. **2**. వంచించు, మోసవుచ్చు. **3**. దొంగిలించు. **కొట్లమారి** రూ.చూ. కొట్టులమారి. వి. దెబ్బలుతినే స్వభావం కలవాడు. చంద్రాంగ. 6.127. **కొట్లాట** రూ.చూ. కొట్టులాట. వి. కలహం, జగడం. కువల. 5.9. **కొట్లాడు** రూ. కొట్టాడు, కొట్టులాడు. అ.క్రి. దెబ్బలాడు. భార. ఉద్యో. 3.242.

కొట్టు^{2} వి. **1**. సామగ్రులుంచేగది. అచ్చరా. బాల 47 ; **2**. ధాన్యం మొ. దాచుకొనేగది ; **3**. చెరసాల.

సం. కోష్ఠ, కోష్ఠికా. కొట్టు, కొట్టము ; ప్రా. కోట్ఠ, అ.మా. కుట్ట. ;

క. కొట్టగె, కొట్టగె, కొటిగె. గాదె, గది మొ. ; తు. కొట్టు, కొట్య. కొట్టు ; త. కొట్టకారం. సామగ్రు

లుంచే గది.

<ప్రా. కోట్ట-.

కొట్టుగది వి. సరకులు పెట్టుకొనేగది. కొట్టుచీకుడు గుడ్డలు వి.బ.వ. అంగట్లో ఉండిపోయి చీకుపట్టిపోయిన గుడ్డలు. కొట్టుచెక్క వి. గాడిదర్వాజాలో అమర్చే తలుపు చెక్క. కొట్టుపెద్ద వి. ఉగ్రాణపువాడు, కొటారి.

కొట్టు[3] వి. ఒకానొక చెట్టు. పి.శకు. 2.14.

కొట్టు[4] రూ. కొట్టె[1]. వి. గూనపొట్టె, ధాన్యం దాచడానికి వాడే పెద్ద మట్టిపాత్ర.

కొట్టె[1] రూ.చూ. కొట్టు[4]. వి. 1. ఒకవిధమైన గాదె. ఆం.భా. 2.240; 2. ధాన్యం దాచే కాగు, బాన, విత్తు.

త. కొట్టు. గాదె, పొణక.

కొట్టె[2] వి. పండులోని గింజ.

కొట్టెక్కలు వి.బ.వ. ఒక దినుసు భక్ష్యం.

కొట్టెడి రూ.చూ. కొట్టడి[1]. వి. గది, కొట్టు.

కొట్టెలమన్ను వి. ఊకమట్టి. వి. ఒకభాగం మట్టిలో రెండు భాగాలు పొట్టుపోసి వారంరోజులు మురగబెట్టి పాకంచేసిన మట్టి, గాబులు, గరిసెలు చేయటానికి ఉపయుక్తం.

కొట్టేయు చూ. కొట్టు.

కొట్ట్రి రూ.చూ. కొట్ర[2]. వి. వామనుడు.

కొట్నంసోల చూ. కొట్నము.

కొట్నము రూ. కొట్టనము. వి. 1. ధాన్యము. బసవ. 4.102; 2. వడ్లు మొ. వాటి దంపు. ద్వి. హరిశ్చ. ఉ. 1.661 పం; 3. ఊడిగం. యయా. 2.63; 4. వివాహ తంత్ర విశేషం; 5. వడ్లు దంచడానికి కూలిగా ఇచ్చే బియ్యం.

క. కొట్టణ; త. కొట్టుణం; మ. కొట్టుణం; పా. కొట్టున.

కొట్నంసోల వి. ధాన్యం కొలత, రెండు సోలలు, పడిబళ్ళారి సేర్లు. కొట్నముల పాటలు వి.బ.వ. పెళ్ళిలో కొట్నాలు దంచేటప్పుడు పాడే పాటలు. కొట్నములు దంచు స.క్రి. పెళ్ళిలో స్త్రీలు పలురకాల వడ్లుకలిపి పాడుతూ దంచు.

కొట్ర[1] వి. 1. పిండి మొ. వాటిని ఉడకబెట్టడానికి పెట్టిన ఎసరు. కాళ 3.36; 2. ఉడికిన సంగటి పాకంలో కలిపే నూక.

కొట్ర[2] రూ. కొట్ట్రి. వి. వామనుడు. ఆం.భా. 2.123.

కొట్రాకు రూ. కొట్రేకు, కొడేకు, కోట్రేకు, కోడేకు. వి. పైరు పొట్టపై నిటారుగా వేసిన ఆకు, కొడిఆకు. పొట్టాకు.

కొట్రేకు రూ.చూ. కొట్రాకు. వి. పైరుపొట్టపై నిటారుగా వేసిన ఆకు, కొడిఆకు, పొట్టాకు.

కొట్లమారి చూ. కొట్టు[1].

కొట్లాట చూ. కొట్టు[1].

కొట్లాడు చూ. కొట్టు[1].

కొట్లెం వి. నారపడుగు నలగకొట్టే కొయ్యగూటం.

కొట్వాలు రూ.చూ. కొత్వాలు. వి. 1. నగర రక్షకుడు; 2. న్యాయాధికారి.

కొఠా వి. సాల, భవంతి.

సం. కోష్ఠ-. గృహమధ్యం, గాదె; ప్రా. కోట్ఠ-.

<ప్రా. కోట్ఠ-.

కొఠాకారిక వి. కోశాగారాధిపతి.

సం. కోష్ఠ-. ఇంటిమధ్యభాగం; ప్రా. కోట్ఠ-.

కొఠారి రూ.చూ. కొట్టరి. వి. కొట్టుపెద్ద, కొట్టువాడు.

కొఠారు రూ.చూ. కొట్టరువు. వి. కొట్టు. ఆం.భా. 2.15.

కొఠిడి రూ.చూ. కొఠీ. వి. గది.

కొఠీ రూ. కొఠిడి, కొఠే. వి. వ్యాపార సంస్థ, ధనాగారం.

సం. కోష్ఠక.- పెద్దఇల్లు; హిం.ఉ. కోఠీ. పలుగదులున్న భవంతి, పెద్ద కొట్టు.

<ఉ. కోఠీ.

కొఠీదారుడు వి. వడ్డీవ్యాపారం చేసేవాడు. హిం. ఉ. కోఠీదార్. పెద్ద కొట్టుగలవాడు. < ఉ. కోఠీదార్.

కొఠీవేయు స.క్రి. ధనాగారం నిర్మించు లేదా తెరచు.

కొఠే రూ.చూ. కొఠీ. వి. 1. షావుకారు ఇల్లు; 2. వర్తక సంఘం.

కొడ[1] వి. మంటయొక్క చివరిభాగం.

కొడ[2] వి. స్పర్శ.

కొడక రూ. కొడుక. వి. చిన్నగిన్నె.

కొడకడు రూ.చూ. కొడుకడు. వి. కుర్రవాడు.

కొడగకత్తి రూ.చూ. కోడకత్తి. వి. ఒకరకం కత్తి.

కొడత వి. చేత్తో దిబ్బెన్లు అద్దేటప్పుడు బట్టకు నునుపురావడానికి కొట్టే కొయ్య.

కొడతం రూ. కొడితె. వి. ఉన్నిదంచే కొయ్యగూటం.

కొడతకొయ్య వి. రోకుడుపార.

కొడతము రూ. కొణత, కొణతము, కొటిత, కొనతం. వి. 1. కుక్క మొ. వాటి మెడకు కట్టి పట్టుకొనే కర్ర. పద్మ. 1.113; 2. మల్లుల పరికరం; 3. ఒంటి పలుగు దొంతెకు నాగల బదులు అమర్చిన రెండడుగుల పొడుగున్న కర్రముక్క.

క. కొడతె. కుక్కకు కట్టే కర్ర.

కొడతంకర్ర వి. గానుగచక్రం వెనగకుండా బిగించేకొయ్య.

కొడతలి రూ.చూ. కొణతలి. వి. 1. గుమ్మటంలాంటి పనిముట్టు; 2. ఒకరకం చిన్నరాటి; 3. ఊత్తై తాడు బిగింపుకు వేసే కొయ్యచెక్క.

కొడవము రూ.చూ.గొడవము. వి. గుర్రాల్ని తోమే సాధనం.

కొడపానం వి. బిందెనీళ్ళు తెచ్చుకొనే లోహపాత్ర.

కొడపాయి రూ.చూ. కొడిపొయ్యి. వి. పెడపొయ్యి.

కొడపొయ్యి రూ.చూ. కొడిపొయ్యి. వి. పెడపొయ్యి.

కొడమ రూ. కొడము[1]. వి. ముఖభాగంలో కట్టు లేదా మధ్యలో వలలాగ అల్లిక కలిగిన ఊతవంటి మత్స్య గ్రహణ సాధన విశేషం. ప్రబంధ. 194.

క. కొడమె, కొడంబె. చేపల్ని పట్టే గంప; పో.చూ. కుటుంపై.

కొడమంగలి వి. మంగలి.

కొడమడువు వి. చెరువుతూము.

కొడము[1] రూ.చూ. కొడమ. వి. ముఖభాగంలో కట్టు లేదా మధ్యలో వలలాగ అల్లిక కలిగిన ఊతవంటి మత్స్యగ్రహణ సాధన విశేషం.

కొడము[2] రూ.చూ. కొడుము. వి. 1. కుంభహారతి; 2. కుండ.

కొడంపొయ్యి రూ.చూ. కొడిపొయ్యి. వి. ఒకపొయ్యికి కట్టెలు పెట్టి మంట వేస్తే పక్కనఉన్న రెండో పొయ్యికికూడ మంట వ్యాపించడానికి వీలుగా చేసిన జాయింటుపొయ్యి, పెదపొయ్యి.

కొడలి రూ.చూ. కొడవలి. వి. కొడవలి.

కొడలిపులుసు వి. పెద్దపెద్ద ఆకులు కలిగి గింజలనుంచి నూనె వచ్చే ఒకచెట్టు (Scheichera tridega).

కొడవలి రూ. కొడలి, కొడేలి, కొడేలు, కొర్వలి. వి. జా. అనా. లవిత్రం, కక్కులు కలిగి వక్రాకారంగా ఉండి గడ్డి మొ. కోయటానికి ఉపయోగపడే ఒక పనిముట్టు. వరాహ. 12.24.

క. కొడగోలు. కొడవలి; త. కొటువాళ్; మ. కొటువాళ్; తు. క్వడ్, కొట్టి, కొత్తి. పెద్ద వంకర కత్తి; గోం. కునంకమ్. కొడవలి; కొండ. కొర్వెలి; కువి. డోవెల్లి. కత్తి; పర్జి. కొడ్క. కుడంకయ్. పెద్ద వంకర కత్తి; కొలా. కొడ్వల్. కొడవలి; నా. కొడ్వల్.

కొడవలిలిక్క వి. గడ్డి దోకడానికి పై అంచున కూడ పదును ఉన్న కొడవలి.

కొడిస రూ. కొడిస[1], కొడిసె[1], కోడిసె. వి. కొండమల్లి, కుటజం. ఆం.భా. 2.50 (Larigatia antidysenterica).

పో.చూ. సం. కుటజ-. కొండమల్లె; ప్రా. కుడయ-. క. కొడసిగె, కొడిసిగు, కొరిసిగు; త. కుటచమ్; మ. కుటకప్పాల.

< ప్రా. కుడయ-.

కొడాపొయ్యి రూ.చూ. కొడిపొయ్యి. వి. పెదపొయ్యి.

కొడాప్పొయ్యి రూ.చూ. కొడిపొయ్యి. వి. పెదపొయ్యి.

కొడారు రూ.చూ. కోడేరు. వి. నాగలి.

కొడి వి. 1. దీపశిఖనుంచి వెలువడే పొగ. పి.శకు. 2.179; 2. దీపశిఖ. పాండు. 2.127; 3. దీపంవత్తి మొ. వాటి దగ్ధాగ్రం, కాలినచివర; 4. లక్షణం, చిహ్నం, స్వభావం; 5. జెండా.

పో.చూ.సం. కోటి-, కూట-. శిఖరం; ప్రా. కొడి; అప. కోటి;

క. కుడి. మొనదేలిన చివరిభాగం, దీపశిఖ, జెండా; కొడ. కొరి. ధ్వజం; తు. కొడి; త.మ. కోటి; మ. కొటి; తొ. క్విట్. చివర, చనుమొన; గోం. కొడి. బాణాదుల అగ్రం; కొలా. కొడి. బిందువు; మాల్తో. కొరు. అగ్రం.

< మూ.ద్రా. *కొట్-.

కొడిగట్టు(-కట్టు) అ.క్రి. 1. దీపంకాంతి హీనమగు; 2. వత్తికాలి చివర బొగ్గుగా ఏర్పడు; 3. ధ్వజారోహణం చేయు. **కొడిపాయి** రూ.చూ. కొడిపొయ్యి. వి. ఒకపొయ్యికి కట్టెలుపెట్టి మంటవేస్తే పక్కనఉన్న రెండో పొయ్యికికూడా మంట వ్యాపించటానికి వీలుగా చేసిన పొయ్యి, పెదపొయ్యి. **కొడిపొయ్యి** రూ. కుడపొయ్యి, కొడపొయి, కొడపొయ్యి. కొడంపొయ్యి, కొడాపొయ్యి, కొడాప్పొయ్యి, కొడిపొయి, కొళపొయ్యి. వి. ఒకపొయ్యికి కట్టెలుపెట్టి మంటలు చేస్తే పక్కనున్న రెండోపొయ్యికికూడా మంట వ్యాపించడానికి వీలుగాచేసిన జాయింటుపొయ్యి, పెదపొయ్యి. **కొడిమేను** వి. దర్వాజావక్కఉన్నగోడ. **కొడివడు(-పడు)** అ.క్రి. 1. చలించు, వణకు. కు.సం. 11.79; 2. కుంగు. కు.సం. 11.80. **కొడివాఱు(-పాఱు)** అ.క్రి. దీపం కొనసాగు. పి.శకు. 2.179. **కొడివేయు** స.క్రి. జెండా ఎగరవేయు. **కొడిసాగు** అ.క్రి. కొనలుసాగు. శాక్ల. సం. 11.78. **కొడిస్తంభము** వి. ధ్వజస్తంభం. **కొడెక్కు** అ.క్రి. దేవాలయంలో ఉత్సవం ప్రారంభమగు. < కొడి + ఎక్కు.

కొడిక వి. తెల్లటికంకి, నల్లటి విత్తనాలుండే జనపమొక్కలాంటి కలుపుమొక్క (Chrozophorottent).

కొడిగ రూ. కొడిగె, కొటిగ, కొటిగె[2]. వి. ముంజూరు, చూరు ముందు భాగం. రం.రా.నుం.

పో.చూ.క. కొడకె, కొడంకె. చెవి; త. కొటుంకై. చూరు; మ. కొటుంకై.

కొడిగె రూ.చూ. కొడిగ. వి. ముంజూరు, చూరుముందుభాగం. ఘటికా. 2.66.

కొడితి వి. 1. పిడిగల చిన్న కర్రదిమ్మ; 2. చుట్టూ గుడిసెల కప్పుకింది చట్రానికి పోతుపెంటి వాసాలను తగిలించే పద్ధతి; 3. దూది ఏకేటప్పుడు కమానునరం కట్టే కొయ్య బడితె.

కొడితీగె వి. ఆకుపచ్చని పూలుపూచే ఒకరకం తీగ (Anamiata coculus).

కొడితె రూ.చూ. కొడతం. వి. ఉన్నిదంచే కొయ్యగూటం.

కొడిద రూ. కొడిది[1], కొడిదిలి, కొడ్డిలి, కొటిద[1], కొటిదిరి, కొటిదిలి. వి. బొటనవేలు కాక తక్కిన నాలుగువేళ్ళు వంపగా ఏర్పడ్డ చేర, అరచేయి, పుడిసిలి. ఆం. భా. 2.140.

క. కుడతె, కుడితె, కుడుతె. అరచేయి; పో.చూ. కు. కొండె. ద్రవాల్ని కొలవడానికి ఉపయోగించే సాధనం; త. కొటుంకై. పుడిసిలి; కుటంకై. అరచేయి; మ. కుండు. బోలుగా ఉన్న భాగం; కొటున్న, కుటున్న. పుడిసెడు.

కొడిదాడు(-తాడు) వి. నాగటిమోకు చివరపురిఊడకుండా వేసే ముడి.

కొడిది[1] రూ.చూ. కొడిద. వి. బొటనవేలు కాక తక్కిన నాలుగు వేళ్ళు వంపగా ఏర్పడిన చేర, అరచేయి, పుడిసిలి.

కొడిది[2] రూ. కొడ్డి. వి. ఒకానొక చెట్టు. జైమినీ భా. 3.74. (Eluytia colliana).

క. కొడసిగు. వృక్షవిశేషం.

కొడిదిపూస రూ. కొడ్డిపూస. వి. మొలకాటినిగుచ్చిధరించే వెండి మొదలైనవాటి బిళ్ళ. వేంక. పంచ. 1.598.

కొడిదిలి రూ.చూ. కొడిద. వి. బొటనవేలు కాక తక్కిన నాలుగు వేళ్ళువంచగా ఏర్పడిన చేర, అరచేయి. బహులా. 4.106.

కొడిపె రూ. కొడెపె. వి. జొన్నకు పట్టే తెగులు.

కొడిపెదంటు వి. ఎన్నువేయని జొన్నదంటు.

కొడిమి రూ. కొడెము. వి. 1. బండినొగల వెనకవైపు; 2. బండి చక్రంలోని నిలువు పట్టె.

కొడిమిదుత్త వి. తమిళులు పెళ్ళిమంటపంలో నూనె పోసి దీపం పెట్టటానికి వాడే మట్టి పాత్ర.

కొడిముదుసు వి. చంద్ర తీగె, ముదురు ఎరుపురంగు పూలు పూసే ఒక తీగ (Mimosa Ruhicaulis).

కొడిమురుసు వి. సుమారు అయిదడుగులఎత్తు పెరిగే తెల్లని పూలుపూసే ఒకచెట్టు (Petalidium Barlericides).

కొడిమె¹ రూ. కొడిపె¹. వి. **1.** అపనింద. కళా. 5.56 ; **2.** అనృతం, అసత్యం. ఆం. భా. 1.118 ; **3.** పాపం, దోషం. అచ్చ. రా. బాల. 1.49 ; **4.** దురవస్థ ; **5.** కష్టం.

క. కుడు. వక్రత్వం ; త. కుటుమై. కఠినోక్తులు, నింద ; మ. కుటుమ, కొటుమ. నిరంకుశత్వం.

కొడిమెలాడు స.క్రి. నిందించు, దూషించు, తిట్టు. **కొడిమెలా(డు** వి. పాపాత్ముడు, నిందలుమోపేవాడు. **కొడిమెలుగట్టు** (-కట్టు) అ.క్రి. నిందలువైచు, పాపం కట్టుకొను.

కొడిమె² రూ. కొడిపె². వి. 1. చేపలబుట్ట, కువేణి. ఆం. భా. 1.159 ; **2.** నావ, పడవ.

క. కొడమె, కొడంబె. చేపలుపట్టే సాధనం ; పో.చూ. కుటుంపై. వల.

< క. కొడమె.

కొడివళ్లు వి.బ.వ. పిండి వంటలు.

కొడివె¹ రూ.చూ. కొడిమె¹. వి. **1.** అనృతం ; **2.** దురవస్థ ; **3.** కష్టం.

కొడివె² రూ.చూ. కొడిమె². వి. చేపలబుట్ట.

కొడిస¹ రూ.చూ. కొడస. వి. కొండమల్లె, తుప్పగాపెరిగే తెల్లటి పూలుపూసే అడవిచెట్టు (Wrightiatinctoria).

కొడిస² రూ.చూ. కొడిసె². వి. మత్స్యవిశేషం.

కొడిసె¹ రూ.చూ. కొడస. వి. కొండమల్లె, తుప్పగాపెరిగే తెల్లటి పూలుపూసే అడవిచెట్టు (Wrightiatinctoria).

కొడిసెకాయ వి. కొడిసెచెట్టు కాయ, ఇంద్రయవం. **కొడిసెపాల** రూ. కొడిసెప్రాలు. వి. కొడిసె కాయ, ఇంద్రయవం. సిం. ద్వా. 2.50 (Holarhena Antidysentenia wrightiatinctoria). మ. కొడగపాల. **కొడిసెప్రాలు** రూ.చూ. కొడిసెపాల. వి. కొడిసెకాయ, ఇంద్రయవం (Wrightiatinctoria).

కొడిసె² రూ. కొడిస². వి. మత్స్యవిశేషం. సిం. ద్వా. 1.240.

కొడిసెపొరక వి. దూలాల మీద వేసేదొంతి, వావిలి పొరక.

కొడుక రూ.చూ. కొడక. వి. చిన్నగిన్నె.

కొడుక(ుడు చూ. కొడుకు. రూ. కొడక(ుడు. వి. **1.** బిడ్డడు. భాగ 10. ఉ. 32 ; **2.** పుత్రుడు.

క. కొడ. చిన్న ; త. కుఱకన్. చిన్న.

కొడుకు రూ. కొడ్కు. వి. **1.** పుత్రుడు. భార. ఆది. 4.10 ; ముంజేరుశాసనం, విశాఖ జిల్లా క్రీ.శ. 709 సం. ; **2.** మగశిశువు, బాలుడు. భార. ఆది. 5.31 ; **3.** పురుషుడు, మగవాడు. వేంక. పంచ. 4.488.

క. కొడ, బాల్యం, జంతుశిశువు ; పో.చూ. కొరె. బలహీనమైన, చిన్న ; త. కుఱకన్. బాలుడు ; కుఱు. చిన్న, బాల్యం ; పో. చూ. కొఱున్ను, కొఱుస్తు. చిన్న, లేత ; కొం. కొఱో. కొడుకు, బాలుడు ; కుయి. కొర్గి. ప్రౌఢంకాని ; పక్వంకాని ; పర్జి. కొడ్. మిక్కిలిచిన్న, కొత్త, లేత ; కొయంగ్ ; నా. కొవ్వె. చిన్నపక్షి, పిల్ల జంతువు ; మాల్తో. గొరొ. చిన్న.

పో.చూ. సం. కోరక-. మొగ్గ ; కోణక. సద్యోజాత జంతుశిశువు.

కొడుకుకూ(తురు వి. మనుమరాలు. **కొడుకుకొడుకు** వి. మనుమడు. **కొడుకు(పుట్టు** వి. **1.** పుత్రుడు. భార. ఉద్యో. 4.591 ; **2** గారాబు బిడ్డ. వేంక. పంచ. 4.401. **కొడుకువారు** వి.బ.వ. మగపెళ్ళివారు.

కొడుగు వి. పూతమట్టి, ఇటికబట్టి, బయటిపూతకువాడేఎర్రమట్టి.

కొడుంక రూ. కోడుంక. వి. అధివానం.

కొడు(గురు చూ. కొడి. రూ. కొడు(దురు, కొణు(గురు, కొణు(దురు. వి. **1.** దీపపు చిట్టెం ; **2.** శైత్యాదులచే శరీరానికి కలిగేవంకర.

కొడు(గురుపోవు రూ.చూ. కొడు(గురువోవు. అ. క్రి. శైత్యాదులచే వంకరపోవు, మెలికలుతిరుగు. **కొడు(గురువోవు**(-పోవు) రూ. కొడు(గురుపోవు. అ.క్రి. శైత్యాదులచే వంకరపోవు, మెలికలుతిరుగు. కేయూ. 3.270.

కొడు(దురు రూ. చూ. కొడు(గురు. వి. దీపపుచిట్టెం.

కొడుపు వి. **1.** అప్పడాలు మొ॥ ఒత్తేగుండ్రని కర్ర. కాశీ. 1.138 ; **2.** బలపం మొ. వాటికడ్డీ. సిం. ద్వా. 8.113 ; **3.** ఢంకా, తేగంట మొ. వాటిని వాయించే కోల. రామాభ్యు. 6.7 ; **4.** తంబుర, వీణ మొ. తంత్రీవాద్యాల్ని వాయించటానికి వేలికి తగిలించుకొనే లోహపుగోరు ; **5.** జంతికలు చేసేగొట్టం ; **6.** వెదురుకణుపుల నడిమిభాగం ; **7.** పత్తికాడ, పత్తినుంచి గింజలు వేరుచేయటానికి వాడే ఇనపకడ్డీ.

క. కొడుపు, కొడుహు, గుణకు, గుణుకు. వాద్యాల్ని వాయించడానికి ఉపయోగించే కర్ర ; పో. చూ. తు. కొడంటి. కర్ర లేక ఇనపసుత్తి ; త. కుణిల్. వాద్యాల్ని వాయించడానికి ఉపయోగించేకర్ర.

కొడుపుకొను స. క్రి. రాల్చుకొను.

కొడుపురుతీగ వి. చంద్రతీగ, తిప్పతీగ (Tinospava cordifolia).

కొడుము రూ. కొడము². వి. **1.** బిందెవంటి కుండ, బాన. క్రీడా. 117 ; **2.** తీర్థపు బిందె ; **3.** నీళ్ళబిందె.

క. కుడు, కొడు, కొడ. నీళ్ళకుండ ; తు. కొడపాన ; త. కుడమ్.

సం. కుట- ; ప్రా. కుడ ; పా. కుట ; హిం. కులియా ; సిం. కుళవ-.

కొడె చూ. గొడుగు. వి. గొడుగు, ఎండుబాటు పుట్టువు.

కొడెక్కు చూ. కొడి.

కొడెపె రూ. చూ. కొడిపె. వి. జొన్నకు పట్టేతెగులు.

కొడెము రూ. చూ. కొడిమి. వి. **1.** బండినొగలవెనుకవైపు ; **2.** బండిచక్రంలోని నిలువుపట్టె.

కొడేకు రూ.చూ. కొట్రాకు. వి. పైరుపొట్టపై నిటారుగా వేసిన ఆకు, కొడాకు, పొట్టాకు.

కొడేలి రూ. చూ. కొడవలి. వి. కొడవలి.
కొడేలు రూ. చూ. కొడవలి. వి. కొడవలి.
కొడ్కు రూ. చూ. కొడుకు. వి. పుత్రుడు. దాక్షారామశాసనం. తూ. గో. జిల్లా. క్రీ. శ. 1081. సం.
కొద్ది రూ. చూ. కొడిది². వి. ఒకానొకచెట్టు (Eluytia-collina).
కొద్దిపూస రూ. చూ. కొడిదిపూస. వి. మొలత్రాటిని గుచ్చి ధరించే వెండి, మొ. వాటిబిళ్ళ. జైమినీ భా. 3.74.
కొద్దిలి రూ. చూ. కొడిద. వి. బొటనవేలు కాక తక్కిన నాలుగు వేళ్ళు వంచగా ఏర్పడిన చేర, అరచేయి, పుడిసిలి.
కొద్వలి రూ. చూ. కొడవలి. వి. కొడవలి.
కొణగికొమ్మలరాగి వి. కోలగాఉండే ఎన్నులుగలరాగి, రాగులలో ఒకరకం పంట.
కొణజము రూ. చూ. కొణజా. వి. వాకిటికావలి ఇల్లు, ద్వారాన్ని మాత్రం రక్షించేపంచ.
కొణజా రూ. కొణజము. వి. వాకిటికావలి ఇల్లు, ద్వారాన్ని మాత్రం రక్షించే పంచ.
కొణత రూ. చూ. కొడతము. వి. 1. మల్లసాధన విశేషం. ఆం. భా. 2.207 ; 2. కుక్కను కట్టేకొయ్య.
పో. చూ. క. కణత, చెక్కతో చేసిన గద.
కొణతకట్టె వి. గుది. దొంగగొడ్డు పరుగెత్తకుండా మెడకు వేలాడగట్టే బరువుకొయ్య.
కొణతము రూ. కొడతము. వి. 1. కుక్క మొ. మెడకు కట్టి పట్టుకొనే కర్ర. వేమ. శ. 36 ; 2. మల్లసాధన విశేషం. శశా. 2.117 ; 3. కుక్కను కట్టేకొయ్య ; 4. చేతులకు వేసేసంకెల ; 5. దొంగగొడ్డు పరుగెత్తకుండా కాలికి మెడకు కలిపికట్టే కట్టు.
కొణతంబిళ్ళ వి. ఊద్దెతాడు బిగింపుకు వేసేచెక్క.
కొణతలి రూ. కొడతలి, కొంతలి. వి. 1. గుమ్మటం లాంటి పనిముట్టు ; 2. ఒకరకం చిన్నరాట ; 3. ఊద్దెతాడు బిగింపుకు వేసేకొయ్యచెక్క.
కొణతలిదిమ్మ వి. రాటతిరగటానికి రాటకూలానికి ఆధారంగా ఉన్న కొయ్యమొద్దు. కొణతలిదుక్క వి. రాటి తిరగటానికి రాటికూలానికి ఆధారంగా ఉన్న కొయ్య.
కొణతాము వి. పెద్దతాళంచెవి.
కొణదరాలు వి.బ.వ. రెండోసారి కాల్చిన సున్నపురాళ్ళు.
కొణామణి రూ. కొనామని, కోణామణి. వి. కృష్ణా, గోదావరి డెల్టాల్లో ఎక్కువగా పండించే పొడుగైన వడ్లు.
కొణిగ రూ. చూ. కొడిగ. వి. ముంజూరు, చూరుముందరి భాగం. మను. 6.3.
కొణిగచూరు వి. ముంజూరు. ఆం. భా. 2.21.
కొణిగె¹ రూ. కొళిగె, కోణిగ, కోళిగె. వి. నమస్కారం. ప్రబంధ. 880.
క. కండు. నమస్కృతి ; త. కొణివల్. వంపు ; కోణు. వంచబడు ; మ. కోటుక, కోణుక. వంగు.
కొణిగె² రూ. చూ. కొడిగ. వి. ముంజూరు. వసు. 4.63.
కొణిఁగె వి. దిబ్బ, కుప్ప. కృష్ణ. 1 20.
క. కుడు. ఎగుడు దిగుడుగా ఉండటం : త. కోణల్. గుట్ట ; కూటం. దిబ్బ, గుట్ట ; మ. కణక్కు. ఏటవాలుగా ఉండటం.
కొణిత రూ. చూ. కొడతము. వి. మల్లపరికర విశేషం, కంబం.
కొణితం వి. పట్టుపడుగు సరిచేయటానికి నిలబెట్టిన ఊద్దెతాడు బిగింపుకోసం వేసిన కొయ్య బిళ్ళ.
కొణిద¹ రూ. చూ. కొడిద. వి. బొటనవేలు కాక తక్కిన నాలుగు వేళ్ళు వంపగా ఏర్పడినచేర, అరచేయి, పుడిసిలి.
కొణిదెఁడు వి. అరగుప్పెడు.
కొణిద² రూ.చూ. కొణిది¹. వి. మనుష్యుల్లో ఒకజాతి (వర్ణం).
కొణిది¹ రూ. కొణిద². వి. జాతి (వర్ణ) భేదం.
కొణిది² వి. ఒకచెట్టు.
కొణిదిరి రూ. చూ. కొడిద. వి. బొటనవేలు కాక తక్కిన నాలుగువేళ్ళు వంపగా ఏర్పడినచేర.
కొణిదిలి రూ. చూ. కొడిద. వి. బొటనవేలు కాక తక్కిన నాలుగు వేళ్ళు వంపగా ఏర్పడిన చేర. ద్వి. హరిశ్చ. పూ. 1427 పం.
కొణిదెఁడు చూ. కొణిద¹.
కొణుగు రూ. చూ. గొణుఁగు. అ. క్రి. ఎవరికీ వినిపించకుండా నోటిలో ఉచ్చరించుకొను.
కొణుఁగురు రూ. చూ. కొడుఁగురు. వి. 1. దీపపుచిట్టెం ; 2. శైత్యాదులచేత కలిగేవంకర.
కొణుజు రూ. కొణుసు, కొనుజు. వి. 1. పిడుజు, పశువుల దేహంనుంచిరక్తం పీల్చేకీటక విశేషం ; 2. మట్టిలోఉండే సన్ననిపురుగు.
పో. చూ. క. కున్ని. ఒకరకంపేను ; తు. కుణజె. కళ్ళకు బాధకలిగించే ఒక కీటకం.
కొణుజెక్కు అ.క్రి. కొణుజులుపట్టు, పశువుల పిడుదులు పట్టు. హరి. పూ. 6.5.
కొణుజెక్కు చూ. కొణుజు.
కొణుఁదురు రూ. చూ. కొడుఁగురు. వి. 1. దీపపుచిట్టెం : 2. శైత్యాదులవల్ల కలిగే వంకర.
కొణుపు వి. గొర్లకు వాతపెట్టే శలాక.
కొణుసు రూ.చూ. కొణుజు. వి. 1. పిడుజు ; 2. మట్టిలో ఉండేసన్నని పురుగు.
కొంట చూ. కొను. వి. కొనటం, కొనుబడి.
కొంటరి వి. తుంటరి, పోకిరి, టులిపి.
సం. కుంఠ-. మూర్ఖమైన, మొద్దుగా ఉన్న ; ప్రా. కుంఠ. మందంగాఉన్న, మూర్ఖమైన ; పా. కుంఠ, కుంటి, వంగిన, మొద్దుగాఉన్న; నే. కూల్హిను. కుంటి ; పం.కుండ్. మొద్దుగాఉన్న ; సిం. కొటు. మొద్దుగాఉన్న.
< సం. కుంఠ- + -అరి.
కొంటి రూ. చూ. కొంటు. వి. 1. ఒండిసిక, గాలికిరేగి ఒకచోట కూడుకొన్న సన్నని ఇసక ; 2. పొల్లును తూర్పార పట్టగా వచ్చిన సన్నపొట్టు.
కొంటికర్ర వి. కొంకికర్ర. కళ్ళంలో వట్టిగడ్డిలాగే కర్ర.
కొంటు రూ. కొంటి. వి. 1. గాలికిరేగి ఒకచోట కూడుకొన్న సన్నని ఇసుక ; 2. పొల్లును తూర్పార పట్టగావచ్చిన సన్న పొట్టు.

కొంటె వి. 1. అకార్యకరణ శీలుడు, దుష్టుడు, ధూర్తుడు. భాగ. 10పూ. 8.22 ; 2. అల్లరితనం, పోకిరితనం.

క. కొంటె, కొంటెయ. చాడీలుచెప్పేవాడు ; తు. కొంటు. దుర్మార్గుడు, మొండి, మూర్ఖత్వం ; పో. చూ. త. కుంటుణి. నింద, కొంటి, చాడీలు చెప్పేస్వభావంకల ; కొంటి. దుర్మార్గుడు, మొండి, మూర్ఖత్వం ; పో. చూ. మ. కొంటె. అవిధేయఅయిన స్త్రీ.

కొంటెకోణం రూ.చూ. కొంటెకోణంగి. వి. కోణంగి, కొంటెవాడు. **కొంటెకోణంగి** రూ. కొంటెకోణం. వి. కొంటెవాడు. **కొంటెచేష్టలు** వి.బ.వ. తుంటరి పనులు, అల్లరిపనులు. **కొంటెతనము** వి. 1. దౌష్ట్యం, దౌర్త్యం, అకార్యం. భోజ. 5.331 ; 2. క్రూరత్వం. కృ. శకు. 2.179 ; 3. అల్లరితనం. **కొంటెపనులు** వి.బ.వ. ఆగడాలు. **కొంటెపాడికట్ట** వి. చెడ్డవాడు, చెనటి. **కొంటెబొమ్మలు** వి.బ.వ. బూతుబొమ్మలు. **కొంటెభాగోతులు** వి.బ.వ. కొంటెకోణంగులు. కుక్కు. 22. **కొంటెవ్రాతలు** వి.బ.వ. బూతురాతలు.

కొంటెకానులు వి.బ.వ. కానులుదండగా చేయడానికి వీలుగా కొండీలు అతికి చేసిన కానులు.

కొండ[1] వి. 1. పర్వతం. భార. ఆది. 3.111 ; 2. ఘనకార్యం, గొప్పపని. హరి. పూ. 7.179 ; విణ. గొప్పదైన. విప్ర. 4.77.

క. కొండ్. పర్వతం ; కొడ. కుండే ; తు. గుడ్డె ; త. కున్ఱమ్, కున్ఱు, మ. కున్నమ్ కున్ను. కొండ ; కొ. కుడ్, కుడ్స్. బండరాయి ; గోం. కుడ్డే. పర్వతం, అడవి ; పర్జి. కొండి. పర్వతం ; నా. కొడ్.

కొండకసము వి. గుడిసెల గోడలు మొ. వాటికి ఉపయోగపడే ఒకరకం చెట్టు. (Saccharum Carundinaceum). **కొండకంది** వి. అడవిప్రాంతాల్లోని ఒకరకం కంది మొక్క (Cajanus indicus). **కొండకరింద** వి. పైరి తంగేడు, పచ్చని పూలుపూసే ఒకపొద (Cassiasophera) **కొండకరేపాకు** వి. నున్నని ఆకులు నల్లనిమాను కలిగిన ఒకచెట్టు (Calcsena will denovii). **కొండకల్జువ్వి** వి. ఊడలు కలిగి తెల్లనికర్ర కలిగిన ఒకచెట్టు (Ficus tomentosa). **కొండకసిన** వి. మానుకు పొదవైన ముళ్ళుండే ఒకరకం మొక్క (Mallotus repandus). **కొండకసింద** రూ. కొండకసివింద. వి. ఒకజాతి కసింద చెట్టు (Toddia aculeata). **కొండకసిమంద** రూ. కొండకసిమి. వి. చిన్న చిన్న పూలుపూసే ఒకచెట్టు లేక పొద. **కొండకసిమి** రూ. చూ. కొండకసిమంద. వి. చిన్న చిన్న పూలుపూసే ఒకచెట్టు లేక పొద (Zanthoxylum Alatum). **కొండకసివింద** రూ. చూ. కొండకసింద. వి. తీటకసింద. (Taddia aculeata). **కొండకాకి** వి. ఒక జాతి కాకి, అద్రికాకం. **కొండకాంచనపుపిట్ట** వి. పక్షి విశేషం. **కొండకాంచనము** వి. కందవెల్తుచెట్టు, బోదెకు ముళ్ళుండే ఒకపొద (Mallotus Repandus). **కొండకాటిగాడు**. వి. వృక్షవిశేషం (Dendrociltarufa). **కొండకాలువ** వి. సెలయేరు, ఝరం. **కొండకావిరాయి** వి. ఇంగిలీకం. **కొండకానులవాఁడు** వి. తిరుపతి వేంకటేశ్వర స్వామి.

కొండకానులు వి.బ.వ. తిరుమల కొండకు కట్టిన మొక్కుబళ్ళముడుపులు **కొండకుంకుమ** వి. ఒకానొక పొద లేక చిన్నమొక్క (Mallotus Rhamnifolius). **కొండకెదిరిచూచు** స. క్రి. నిరంతరం నిరీక్షించు. **కొండకొక్కిత** వి. పెద్దబిక్కిచెట్టు, పెద్ద పెద్ద పూవులు ఆకులు ఉండే ఒక చెట్టు, దీనికర్ర తరిమెకపెట్టడానికి ఉపయుక్తం(Gardenia Latifolia). **కొండకొన** వి. కొండకొమ్ము, శిఖరాగ్రం. **కొండకొమ్ము** వి. కొండకొన, శిఖరాగ్రం. **కొండకొరింత** వి. కొరింద జాతిలో ఒకరకం తీగ, ముళ్ళు, పెద్ద పెద్దఆకులు ఉండేఒక తీగ (Acacia caeria). **కొండకోట** వి. పర్వతం మీద కట్టినదుర్గం. **కొండకోఁతి** వి. 1. బాలక్రీడా విశేషం. హంస. 3.146 ; 2. కొంటెకోణంగి. **కొండకోలు** వి. తగ్గడం కొద్దిగాకావడం. **కొండగంగ** వి. అందమైన పూలుపూసే ఒకతీగ (Hibiscus collinus). **కొండగడ్డ** రూ. కొండగెడ్డ. కొండమీదనుండి పారేకాలువ, కొండవాగు. **కొండగనరు** వి. కొండజువ్విచెట్టు, ఇతరచెట్లమీదపెరిగి ఆచెట్లను చంపివేసే ఒకరకంచెట్టు (Albizzia fuberculata). **కొండగన్నేరు** వి. ఒకపెద్దచెట్టు, దీనిరెమ్మలు బుట్టల అల్లకానికి ఉపయుక్తం (Salixtetrasperma). **కొండగరువుతీగె** వి. కొండగురువ తీగ, లతావిశేషం. **కొండగర్బతీగ** వి. కొండగురువతీగ (Smilax macrophylla). **కొండగలిగిచ్చ** వి. ఒకానొక వృక్షం. **కొండగలుంగ** వి. గొండిచెట్టు లేక పొద (Glycomis pantaphylla). **కొండగాంగము(-కను)** స.క్రి. గొప్పగా భావించు. విప్ర. 4.77. **కొండగాలి** వి. ఉత్తరవాయవ్య దిశలనుండి వీచే గాలి. **కొండగిరి** వి. వీపుమీద ఎక్కడైన రెండువైపులా ఉండే సుడి. **కొండగిలిగిచ్చ** వి. పొదలాగ పెరిగి పచ్చని పూలుపూసే మొక్క (Crotalaria Albida). **కొండగుద్దలి** వి. రాళ్ళు పెకలించే గుద్దలి. **కొండగుమురు** రూ.చూ. కొండగుమ్మురు. వి. ఒకజాతి గుమ్మురు. **కొండగుమ్మురు** రూ. కొండగుమురు. వి. ఒకజాతి గుమ్మురు. హంస. 4.11. **కొండగురవతీగ** వి. ఒకానొకతీగ. (Smilax Zerylanica). **కొండగుఱుతు** వి. స్థూలంగా పెట్టుకొనే గుర్తు. వ్యు. కొండను గుర్తుగా చూపించటం. **కొండగెడ్డ** రూ.చూ. కొండగడ్డ. వి. కొండమీదనుండి పారే కాలువ, కొండవాగు. **కొండగొనుగు** రూ.చూ. కొండగోఁగు. వి. అక్షోటం, మృదుద్రుమం, ఒకానొకచెట్టు, కొండగోగు. **కొండగొబ్బి** వి. ములుగోరింద మొక్క, పచ్చని, తెల్లని పూలుపూసే ఒకమొక్క. (Barleria Prionitis). **కొండగొఱియ** రూ. కొండగొఱె, కొండగొఱ్ఱియ, కొండగొఱ్ఱె. వి. కొండల్లో ఉండే ఒక జాతి గొఱ్ఱె. కాశీ. 2.43. **కొండగొఱె** రూ.చూ. కొండగొఱియ. వి. కొండల్లో ఒకజాతి గొఱ్ఱె, రోహిష్ఠం. **కొండగొఱ్ఱియ** రూ.చూ. కొండగొఱియ. వి. కొండల్లో ఉండే ఒక జాతి గొఱ్ఱె. **కొండగొఱ్ఱె** రూ.చూ. కొండగొఱియ. వి. కొండల్లో ఉండే ఒకజాతి గొఱ్ఱె. పి.శకు. 2.15. క. *కొండగుఱి కొండకుఱి*. అడవి గొఱ్ఱె, కొండగొఱ్ఱె. **కొండగొలుసు** వి. అసంఖ్యాకమైన ఊడలు ఉండే అందమైన చెట్టు, చెట్లవరసలమధ్య పెంచే చెట్టు.

(Ficus Benjamina). కొండగోంగూర వి. కాడకు ముళ్లుండి నారనిచ్చే గోంగూరచెట్టు, ముళ్ళ చెల్లపాకుచెట్టు. (Hitriscus furcatus). కొండగోఁగు రూ. కొండ గొనుగు. వి. కొండపత్తిచెట్టు. వి. బంగారు రంగు పూలు పూసే, దూది నిచ్చే ఒకరకం చెట్టు. యయా. 4.19. (Cochilospermum gossypium). కొండగోమ వి. 1. కందరాళం. అం. భా. 2.43; 2. ఒకచెట్టు, కర్ణికార వృక్షం (Ficus Infectoria). కొండగోరింక వి. పక్షి విశేషం. కొండగోల వి. ఒకానొక మృగం. కొండంగి రూ. కుండంగి, కుండఁగి, కొండఁగి, కొండెంగ, కొండెఁగ. వి. కొండముచ్చు, గోలాంగూలం. ద్వి. హరిశ్చ. ఉ. 1059. పో.చూ.నం. కుండగ-?. కొండఁగి రూ.చూ. కొండంగి. వి. కొండముచ్చు. కొండచరియ వి. కొండపక్క భాగం. కొండచిక్కుడు వి. ఒకరకం చిక్కుడు. కొండచిగర రూ. కొండచిరగ. వి. కొండదిరిసెనచెట్టు. నీలగిరికొండల్లో పెంచే ఒకచెట్టు (Albizzia stipulata). కొండచింత వి. పసుపుపచ్చని పూలు పూసే ఒకచెట్టు, నీడకోసం పెంచే ఒకచెట్టు. (greloia pilosa). కొండచిందుగ వి. బండి చిందుగ చెట్టు, సువాసనగల పూలుపూసే ఒకచెట్టు, కలప గృహోపకరణాలకు ఉపయుక్తం. కొండచిరగ రూ.చూ. కొండచిగర. వి. కొండదిరిసెన చెట్టు, నీలగిరి కొండల్లో పెరిగే ఒకచెట్టు, (Albizzia stipulata). కొండ చిరగు వి. తెల్లనిపూలు, రెమ్మలకు చిన్న ఆకులుఉండే ఒక చెట్టు, కాఫీతోటల్లో నీడనిచ్చేచెట్టు. (Albizzia Marginata). కొండచిలువ వి. ఒక మహాసర్పం, కొండపాము. మను. 4.115. కొండచీమ వి. ఒకజాతి చీమ. కొండ చీఁపురు వి. చిన్నఆకులుగల ఒకమొక్క ఏజన్సీలో దొరికే ఒకజాతి చీపురుగడ్డి (greloiasarvifolia). కొండచుట్టు తిరునాళ్ళు వి. రథసప్తమినాడు దేవుని కొండచుట్టూ చేసే ఊరేగింపు, గిరిప్రదక్షిణం. కొండచూలి వి. హిమవత్పుత్రి, పార్వతి. వేమ. 2.222. కొండచెట్టు వి. నల్లబలును చెట్టు (Canthium didrymam). కొండచేయు స.క్రి. 1. పెద్దచేయు. విక్ర. 2.15; 2. గొప్పచెప్పు. కొండజాజి వి. గోదావరీ పరీవాహక ప్రాంతంలోని కొండల్లో పెరిగే ఒకచిన్న మొక్క. (Dysophyllia Quadrifolia). కొండజావర వి. తుమ్మచిగురువంటి చిగురునిచ్చే ఒకచెట్టు. (Marcaranga Roseburghi). కొండజీలుగు వి. మద్రి చెట్టు, కొండజీవలగ్గుచెట్టు. దడులు కట్టడానికి, గుడిసెలు మొ. వాటి నిర్మాణానికి కఱ్ఱ ఉపయోగపడే చెట్టు. (Caryotaurens). కొండజీవలగ్గ వి. గృహనిర్మాణానికి, వ్యవసాయ పరికరాలకు ఉపయోగపడే కలపనిచ్చే ఒకచెట్టు. (Caryotaurens). కొండజంగురు వి. ఒకానొకచెట్టు, ఆకు మొదలులో పువ్వులుపుట్టే ఒకచిన్నచెట్టు. (Careania esculanta). కొండజువ్వి[1] వి. ఒకజాతి జువ్వి, కలు జువ్వి, కొలది ఊడలుగలిగి ఎప్పుడూ పచ్చగాఉండే ఒక చెట్టు, ద్వి. పరమ. వి. 2.54. పు. 8 పం. (Ficus Retusa). కొండజువ్వి[2] వి. ఇతరచెట్లమీద పెరిగి ఆ చెట్లను చంపే ఒకరకం చెట్టు. (Ficus gibbosa).

కొండజెరి వి. ఒకానొక చిన్న గడ్డిమొక్క (Preudosorghum Fusciculare). కొండజెల్లి వి. ఒకజాతి పెద్ద జెర్రి. కొండజెల్లిగడ్డి వి. తృణవిశేషం. కొండజొన్న వి. ఒక విధమైన జొన్న (Sorghum Vulgare). కొండజ్వరము వి. మన్యజ్వరం, మలేరియాజ్వరం. కొండటంగుడి వి. కలప నిచ్చే ఒకపెద్దచెట్టు, ఇరిడిచెట్టు. (Irgaxylocarpa). కొండంటింత వి. పుష్పసంబంధమైన ఆకులుకలిగిన లేత పసుపురంగు పూలుపూసే ఒక మొక్క (Dasmodium Pulchellum) కొండతంగెడు రూ. కొండతంగేడు[1] వి. పగడితంగేడు (Cussia Mantania). కొండతంగేడు[1] రూ.చూ. కొండతంగెడు. వి. పగడితంగెడు, ఒక జాతి తంగేడు. కొండతంగేడు[2] రూ. కొండతంగెరు. వి. కఱ్ఱ గట్టిగాఉండి గృహాది నిర్మాణాలకు ఉపయోగపడే ఒకరకం చెట్టు. (Xylia dolabriformis). కొండతంగేడు తీగ వి. తెల్లనిపూలు పూసే ఒకరకంతీగ, దీని బెరడు పీచు తయారు చేయడానికి ఉపయుక్తం. కొండతంగేరు రూ.చూ. కొండతంగేడు[2]. వి. కఱ్ఱగట్టిగాఉండి గృహాది నిర్మాణాల కుపయోగపడే ఒకరకంచెట్టు. (Xylia dolabriformis). కొండతంటెము వి. లేతపసుపురంగు పూలుపూసే అద్దంలాంటి ఆకులు కలిగిన ఒక అందమైనమొక్క. (Cassiaglancer). కొండతామర[1] వి. ఒకరకంచెట్టు సిందూరపురంగు పూలుపూసే ఒకరకంచెట్టు. (Sterculia Colorata). కొండతామర[2] వి. కొండగురవతీగ (Smilax macrophylla). కొండ తుమ్మి వి. తెల్లనిపూలుపూసే ఒకమొక్క. (Lucas Mantina). కొండతెక్కలి వి. తెల్లటి పూలుపూసే ఒకతీగ (Symphorema involucratum). కొండతేనె వి. కొండల్లోని పట్టుతేనె. కొండత్రిమ్మరి వి. కోతి వ్య. కొండల్లో తిరిగేది. కొండదంతెన వి. కొండగురవతీగ. (Smilax macrophylla). కొండదాసరి వి. ముష్టి ఎత్తుకొని జీవించే ఒకజాతి, దాసరి. రామలిం.శ. 78. కొండ దాసరితనము వి. కొండగాని చెట్టుగాని ఎక్కి బిచ్చమెత్తు కొనే వృత్తి, బిచ్చమెత్తి బతకడం. రామలిం.శ. 78. కొండ దిగు అ.క్రి. బింకం తగ్గించుకొను. కొండనడుము వి. కొండ చరియ. కొండనాలుక రూ.చూ. కొండనాల్క. వి. పైనుండే నాలుక, ఉపజిహ్వ, ఘంటిక. కొండనాల్క రూ. కొండ నాలుక. వి. పైనుండే నాలుక, ఉపజిహ్వ. భీమ. 3.37. కొండనిమ్మ[1] వి. మునుకుడుచెట్టు, కఱ్ఱ గట్టిగాఉండి అరు దుగా పెరిగే ఒకచెట్టు. (Limonia Alata). కొండనిమ్మ[2] వి. పచ్చని పూలుపూసే ముళ్ళుగల ఒకచెట్టు. (Atlanta monophylla). కొండనీలి వి. కరునీలిమొక్క, ఎరుపుతో కూడిన పసుపురంగు పూలుపూసే మొక్క, నీలిమందు తయారీలో ఉపయుక్తం (Indigofera argantea). కొండనుదగరుడికాను(-తగరుడికాను) అ.క్రి. అల్పుడు అధి కునిపై విజృంభించు. భార. ఉద్యో. 1.237. కొండను ద్రవ్వి యెలకమబట్టు స.క్రి. ఎక్కువ పనిచేసి స్వల్పలాభం పొందు. < కొండ[1] + -ను + త్రవ్వి + ఎలుక + ను + పట్టు. కొండ నువ్వులు వి. బ. వ. ఒకరకం నువ్వులు. కొండనెక్కెర వి. ఊరనెక్కెడ చెట్టు, మొద్దుగా

అండాకారంగా ఉండే ఎఱ్ఱని ఆకులు కలిగిన ఒకచెట్టు (Ximenia Americana) కొండనెమ్మి వి. మిక్కిలి ఎత్తుగా పెరిగే, కాండంబోలుగా ఉండే ఒకచెట్టు, కలప గృహాది నిర్మాణాలకు ఉపయుక్తం (Dichopsis elliptica). కొండనెరబి ముళ్ళుండే ఒకచిన్న మొక్క. (Xylosma longifolia), కొండంతలుచేయు స.క్రి. అధికంగాచేయు, గోరంతలు కొండంతలుచేయు. అల్పవిష యాన్ని అధికంగాచేయు అని నుడికారం. కొండందుగ వి. బూడిదరంగు బెరడు ఎఱ్ఱనిక(ఱ్ర) కలిగఉండే ఒకచెట్టు. (Aglaio Roxburghiana). < కొండ[1] + అందుగ. కొండదాఁకు అ.క్రి. ఔన్నత్యంపొందు, ఎక్కువ సంతోషం పొందు. విజయ. 2.20. < కొండ[1] + -ను + తాఁకు. కొండపగతుఁడు వి. ఇంద్రుడు. రాజ. వి. 1.71. వ్యు. కొండలకు శత్రువు[1]. కొండపగులు వి. లోయ. కొండపచ్చారి వి. ఉసిరి ఆకులను పోలిన ఆకులు కలిగిన ఒకచెట్టు. (Phyllanthus Polyphyllus). కొండపట్టు రూ.చూ. కొండపట్టు. అ.క్రి. 1. దేశాంతరగతుడగు ; 2. కొండల లోకి పారిపోవు. కొండపట్టె వి. కోడిపిటల బండికి ఎద్దుల పట్టెకింద నొగలను కలిపే కఱ్ఱ, మునలంపట్టె. కొండపందు వి. అపురూపం. కొండపత్తి రూ.చూ. కొండప్రత్తి. వి. వృక్ష విశేషం, ఒకజాతి పత్తి. కొండపలుకు రూ.చూ. కొండపల్కు. వి. పర్వత గుహల్లోని ప్రతిధ్వని. కొండపల్కు రూ. కొండపలుకు. వి. పర్వత గుహల్లోని ప్రతిధ్వని. చంద్రాంగ. 1.53. కొండపల్లి వి. నాలుగు అడుగుల ఎత్తు పెరిగి, పసుపుపచ్చని పూలుపూసే ఒకమొక్క (Hibiscus Lampas). కొండపసుపు వి. పచ్చని పూలుపూసే ఒకమొక్క. (gibbosa bullifera). కొండపాట వి. పొత్రిచెట్టు. తెల్లని కఱ్ఱ కలిగిన ఒకచెట్టు. (Kydicalycina). కొండపావట వి. కర్ణికారిజాతికిచెందిన ఒకచెట్టు. (Webera coymbora). కొండపావరి వి. ఒకానొక వృక్ష విశేషం. (Panetta tomentosa) కొండపాము వి. కొండచిలువ, అజగరం. కొండపాల వి. రాళ్ళమీద పొదల మీద పాకే ఒకతీగ. (Sarcostema breuestigma). కొండపిక్క వి. కొండరాతిముక్క. కొండపిచ్చిక రూ.చూ. కొండపిచ్చుక. వి. ఒకజాతి పిచ్చుక. కొండపిచ్చుక రూ. కొండపిచ్చిక. వి. ఒకజాతి పిచ్చుక. హంస. 3.12. కొండపిండి వి. గట్టిగా కొమ్మలు కలిగిన ఒకచెట్టు, దూది నిచ్చే ఒకచెట్టు. ఆం.భా. 2.65. వ్యు. ఈ చెట్టు ఆకులు రాళ్ళను పిండిచేస్తాయట. (Lusticia Tranque bariensis). కొండపిండిగావించు(-కావించు) స.క్రి. అసాధ్య కార్యాలు నిర్వర్తించు. కాశ. 2.24. కొండపిండిగొట్టు(-కొట్టు) అ.క్రి. 1. ఎక్కువ కష్టపడు. 2. అసాధ్యమైన పనిచేయు. కొండపిల్లర వి. కొండజువ్విచెట్టు, ఊడలుండే ఒకరకంచెట్టు. (Ficus Restusa). కొండపులికు వి. తెల్లపులికు చెట్టు, పెద్ద ఆకులుండే ఒకరకంచెట్టు (Givotia Rottlere formis). కొండపుల్లేరు వి. తినడానికి పనికివచ్చే పళ్ళు కాసే ఒకరకం చెట్టు (Antidesma glaesembilla gaertu). కొండపొడవు విశ. అత్యధికం. విజయ. 2.90.

కొండపొలకు వి. తెల్లపులికిచెట్టు, పెద్దపెద్ద ఆకులుండే ఒక రకంచెట్టు, (Givotia rotteriformis). కొండపొలారి వి. తినడానికి పనికివచ్చే ఒకరకం పళ్ళుకాసేచెట్టు (Antidesma ghaesembilla). కొండపోక వి. బళ్ళారి ప్రాంతంలో పెరిగే ఒక చిన్నమొక్క (Cordia perrottetti). కొండపోడు వి. కొండమీద తువ్వలుగా ఉన్న ప్రదేశం. కొండప్రక్క వి. కొండచరియ. కొండప్రత్తి రూ. కొండపత్తి. వి. ఒకజాతిపత్తి, ఎరుపు వన్నెపత్తి. (Kydia calycina). కొండబరిగె వి. సస్యవిశేషం. హంస. 4.127. కొండబాతు వి. గిరిశం, ఆదేలు. కొండబిక్క వి. పెద్దబిక్కచెట్టు, పెద్దపెద్ద ఆకులు పువ్వులుఉండే ఒక రకంచెట్టు. (Gardenia latifolia). కొండబుడమ వి. వృక్షవిశేషం. కొండబూరుగ రూ. కొండబూరుగు[1]. వి. కూటశాల్మలీ వృక్షం, ఒకరకం బూరుగుచెట్టు. ప్రబంధ. 78. (Salmalia malabarica). కొండబూరుగు[1]. రూ.చూ. కొండబూరుగ. వి. కూటశాల్మలీ వృక్షం, ఒకరకం బూరుగు (Salmalia malabarica). కొండబూరుగు[2] వి. కొండ గోగుచెట్టు, బంగారువన్నెగల మృదువైన రక్షకపత్రాలు కలిగిన పూలుపూసే ఒకచెట్టు (Cocholospermum gossypicum). కొండబెండ వి. కొడగంగచెట్టు, అందం కోసం తోటల్లో పెంచే చెట్టు, ఒకజాతి బెండ (Hibiscus Collinus). కొండబొటుక వి. ఒకానొక చిన్నచెట్టు. (Cordia Perroltetti). కొండమంగ[1] వి. మందంగా ఉండే నున్నని ఆకులు కలిగి తెల్లని పూలుపూసే ఒకచెట్టు (Randia Candollena). కొండమంగ[2] వి. పెద్దబిక్క చెట్టు. పెద్దపెద్ద ఆకులు, పూవులుఉండే ఒకచెట్టు. దీనికఱ్ఱ తరిమెన పెట్టడానికి ఉపయుక్తం. (Gardenia latifolia). కొండమంగ[3] వి. ముళ్ళుకలిగి అడవుల్లో పెరిగే. ఒకమొక్క (Randia Corymbosa). కొండమంగలి వి. కొండలమీద క్షౌరంచేసే మంగలి. కొండమంగలిక్షౌరం వి. సగం సగం చేసినపని, ఎగుడుదిగుడుగా చేసినపని. కొండమనిషి వి. అనాగరకుడు. కొండమబ్బు వి. కొండలాగ ఆవరించిన మేఘం. కొండమయూర రూ. కొండమయూరి. వి. కొంటెనమొక్క, రమారమి మూడడుగుల ఎత్తు పెరిగి గులాబిరంగుపూలు, ఊదా రంగు పళ్ళుకాసే ఒక చెట్టు (Andisiahumillis) కొండ మయూరి రూ.చూ. కొండమయూర. వి. కొంటెనచెట్టు. రమారమి మూడడుగుల ఎత్తు పెరిగి గులాబి రంగు పూలు, ఊదారంగు పళ్ళుకాసే ఒకచెట్టు (Andisiahumillis). కొండమఱ్ఱి వి. కొండజువ్విచెట్టు, కొమ్మలనుండి ఊడలుఉండే ఒకరకం చెట్టు (Ficus Tomentosa). కొండమల్లయ్య వి. శ్రీశైలమల్లికార్జునస్వామి, శివుడు. యయా. 1.106. కొండమల్లియ రూ. కొండమల్లె. వి. ఒక జాతిమల్లె, గిరిమల్లిక, వాసనలేని పచ్చనిపూలు పూసే సన్నని తీగ (Polygonumbarbatum). కొండమల్లె రూ.చూ. కొండ మల్లియ. వి. ఒక జాతిమల్లె, గిరిమల్లిక. కొండమామిడి వి. కొంటెనచెట్టు. రమారమి మూడడుగుల ఎత్తుపెరిగి గులాబిరంగు పూలు, ఊదారంగు పళ్ళు కాసే ఒక చెట్టు

(Andisiahumillis). కొండమారేడు వి. ఒక జాతి మారేడు (Bengal quinle, angle marmuos). కొండమిడికర వి. ఒకానొక మొక్క (Dithyrocurpus paniculatus). < కొండ[1] + అమిడి కర. కొండమిరప[1] వి. కారం ఎక్కువగా ఉండే చిన్నరకం కాయకాసే మిరప చెట్టు (Capsium minimum). కొండమిరప[2] వి. కుక్క మిరప, ఒకరకం కలుపుమొక్క (Croton Sparriflouss). కొండమీది కోతిదిగివచ్చు అ.క్రి. ఎలాటిదైనా అందు బాటులోకివచ్చు. కొండముక్కిడి వి. ఒకజాతి ముక్కిడి చెట్టు. హంస. 4.11 (Schredbera Swietenoides). కొండముక్కి వి. గుగ్గిలం చెట్టు, కోయంబత్తూరు అడవుల్లో పెరిగే దడులు కట్టుకోడానికి ఉపయోగించే ఒక చెట్టు (Balsamodendron). కొండముంగ వి. బెండురంగు బెరడు, తెల్లని కఱ్ఱ కలిగిన ఒక చెట్టు (Moringa Concanensis). కొండముచ్చు రూ.చూ. కొండ్రముచ్చు. వి. నల్లని ముఖం గల పెద్దకోతి, గోలాంగూలం, వేమ. 2.64. కొండమునగ వి. బెండువంటిబెరడు, తెల్లని కఱ్ఱ ఉండే ఒక చెట్టు (Maringa Coucanensis). కొండ ముసురు వి. కొండలోముచ్చు వంటిది, నల్లని ముఖం గల కోతి. కొండముంతడి వి. తెలుపు లేక నీలం రంగుపూలు పూసే ఒకచెట్టు (Hamiltonia Suaveolens) కొండ ముసవ వి. 1. మూతిముడుచుకొని ఏమీ తెలియనట్లు నటించేవాడు ; 2. నల్లనిముఖంగల పెద్దకోతి. కొండమైపాశ వి. మోటువడ్లలో ఒకరకం. కొండ్రముచ్చు రూ. కొండ ముచ్చు. వి. నల్లని ముఖంగలకోతి, గోలాంగూలం. ప్రబంధ. 788, వ్య. కొండల్లో ముచ్చువంటిది. కొండ యరఁటి (- అరఁటి) రూ.చూ. కొండరఁటి. వి. ఒకరకం అరటి. కొండయల్లుఁడు (- అల్లుఁడు) వి. హిమవంతుని అల్లుడు, శివుడు. హర. 5.47. కొండయివ్వ (- ఇవ్వ) వి. గిరిమధూకం. కొండయుసిరిక (- ఉసిరిక) వి. ఒకరకం ఉసిరిచెట్టు, పుల్ల ఉసిరిక. కొండయూట (-ఊట) వి. కొండల్లో నుంచి పుట్టే నీరు, సెలఊట. కొండయెక్కు (- ఎక్కు) రూ. కొండెక్కు. అ.క్రి. 1. ఉన్నత స్థితికి వచ్చు. మృత్యు. 2.67 ; 2. గర్వంచేబిర్రబిగియు. సింహ.శ. 17 ; 3. ఆరిపోవు ; 4. సంతోషించు. కొండయెంతవ వి. ఎఱ్ఱ ముంగిన. కొండరఁటి రూ. కొండయరఁటి. వి. అడవిఅరటి చెట్టు. < కొండ[1] + అరఁటి. కొండరా[1] వి. కొండరాయి. కొండరా[2] వి. కొండలరాజు, హిమవంతుడు. కొండరాగి[1] రూ.చూ. కొండరావి. వి. ఒకజాతి రావిచెట్టు, పుల్ల మామిడి వంటి ఒక చెట్టు, ఊరగాయకు పనికివచ్చే కాయలుకాసే ఒక చెట్టు. కొండరాగి[2] వి. ముళ్ళు కలిగి, జిగురు నిచ్చే ఒక రకం చెట్టు (Balsa moderndron Berryi). కొండ రాచూలి వి. పార్వతి. వ్య. కొండలరాజు (హిమవంతుని) కూతురు. కొండరాయఁడు వి. పర్వతరాజు, హిమవంతుడు. వీర.వి. 3.108. కొండరావి రూ. కొండరాగి[1]. వి. ఒక జాతి రావిచెట్టు, పుల్లమామిడిచెట్టు వంటి ఒక చెట్టు, ఊరగాయకు పనికివచ్చే కాయలుకాసే ఒక చెట్టు. హంస. 4.11 (Ficus Arnottiana). కొండరి వి. పర్వత

రాయుడు, కొండవాడు, కిరాతుడు, బోయ. సిం.ద్వా. 11.19 < కొండ[1] + అరి. కొండరేగు[1] వి. కాండ్రేగుచెట్టు. కొండమీద, అడవుల్లోనూ పెరిగే ఒక చెట్టు (Flacontia Ramontchi). కొండరేగు[2] వి. ముళ్ళు కలిగి, జిగురునిచ్చే ఒకరకం చెట్టు (Balsamoadendron Candatum). కొండరేగు[3] వి. చిన్న చిన్న పళ్ళుకాసే, అల్లుకుపోయే కొమ్మలు కలిగిన ఒక చెట్టు (Zizyphus nummularia). కొండరౌతు వి. ఉత్తరాతు గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి. కొండఱెక్కలు గొట్టినదణి వి. ఇంద్రుడు. వ్య. పర్వతాల రెక్కల్ని కొట్టిన శూరుడు. కొండఱేఁడు వి. హిమవంతుడు. భోజ. 5.191. కొండలకేగు అ.క్రి. 1. అనాథమగు. శాళ్ళ. నం. 5.24 ; 2. అడవులకు వెళ్ళు. కొండలజబ్బు వి. జెబ్బవాపు. కొండలమసువులు వి.బ.వ. పైపై మెరుగులు. శాళ్ళ. నం. 5.24. కొండలము వి. ఒకరకం కలుపు మొక్క. < కొండ[1] + అలము. కొండల రాయఁడు వి. 1. ఏడుకొండల కధిపతి, వేంకటేశ్వరుడు. ప్రబంధ. 24; 2. హిమవంతుడు. కొండలాటిపక్షి వి. కొల్లాటి పక్షి. కొండలుకోటలుచేసి చెప్పు స.క్రి. గోరంతలు కొండంతలు చేసిచెప్పు, తక్కువదానిని ఎక్కువ చేసిచెప్పు. వేంక. పంచ. 4.147. కొండలుచేయు స.క్రి. పెద్దచేయు. కొండలువట్టు రూ. కొండలువట్టు. అ.క్రి. దిక్కుకొకరై చెదరిపోవు, దేశాలపాలైపోవు, కొండల్లోకి పారిపోవు. కొండలుపెరుగు అ.క్రి. ఎక్కువగు, కొండలుగా పెరుగు. శాళ్ళ.నం. 8.50. కొండలువట్టు (- పట్టు) రూ.చూ. కొండలుపట్టు. అ.క్రి. దేశాలపాలైపోవు, కొండల్లోకి పారిపోవు. కొండలేర్లవండు అ.క్రి. ఎక్కువగా ఉండు. కొండలొట్ట కమ్మజిట్ట వి. అడవిలో ఉండే ఒక పక్షి. కొండల్లము వి. ఒక జాతి అల్లం, తృణపుష్పిక. < కొండ[1] + అల్లము. కొండవంగ వి. ఒక జాతివంగ, గిరివార్తాకం (Oriolus melanocphalus). కొండవట్టు (- పట్టు) రూ. కొండపట్టు. అ.క్రి. పర్వతాల్లోకి పారిపోవు. కాశీ. 6.21. కొండవరగోఁగు వి. ఒకానొక సస్యం, ధ్వంసి. కొండవలిగాలి వి. పైరగాలి. కొండవాగు వి. కొండమీది నుంచి పారేకాలువ. కొండవాఁడు వి. పర్వతీయుడు, కిరాతుడు, బోయ. కొండవాలాటం వి. కొండవాగు. కొండవావిలి వి. లుకిచెట్టు, బళ్ళు, గృహోపకరణాలుచేయ టానికి ఉపయోగపడే ఒక చెట్టు (Viteseleucoxycon). కొండవిరిగి వి. ఉపయోగకరమైన కఱ్ఱ కలిగిన ఒక చెట్టు (Cordiaobliqua). కొండవిల్లు వి. మేరుపర్వతం. భీమ. 4.138. కొండవీటిచేౘ్రాడు రూ. కొండవీటిచేంతాడు. వి. 1. కొండవీటిలో నూతుల నీరు తోడటానికి ఉపయోగించే చేౘ్రాడు ; 2. అతి దీర్ఘమైన విషయం ; 3. మిక్కిలి పొడవు. కొండవీటి చేంతాడు రూ.చూ. కొండవీటి చేౘ్రాడు వి. 1. కొండవీడులో నూతులనీరు తోడటానికి ఉపయో గించే చేతాడు ; 2. అతిదీర్ఘమైన విషయం ; 3. మిక్కిలి పొడవు. కొండవీటిజంగము వి. కొండమల్లయ్య, శివుడు. ఆం.నా. నం. 1.6. కొండవీడు వి. 1. ఆంధ్రప్రదేశ్‌లో ఒక పట్టణం. ఆము. 1.36 ; 2. కైలాసపట్టణం. అచ్చరా.

బాల. 2 ; 3. కుబేరుని నివాసం. కొండవెదురు వి. సదనపవెదురు, పన్వెదురు, ఒకరకం వెదురు (Dendrocalamus Strictus). కొండవెంపలి[1] వి. బిల్లుమాను వంటిమాను మెరిసే ఆకులు కలిగి, గులాబిరంగు పూలు పూసే ఒక చెట్టు (Mundulea suberosa). కొండవెంపలి[2] వి. ఎఱ్ఱని పూలుపూసే ఒకరకం చెట్టు (Indigofera Pacifolia). కొండవెల్లి వి. అడవి నెల్లిచెట్టు (Molcotus repandus). కొండవేగిన వి. గృహాది నిర్మాణాలు మొ. వాటికి కఱ్ఱగా ఉపయోగపడే ఒకరకం చెట్టు (Ptero Carpus Marsupicum). కొండవేప[1] వి. గరుగచెట్టు, మందంగా ఉండే ఎఱ్ఱని బెరడు కలిగి తినే పళ్ళు కాసే ఒకరకం చెట్టు (Garugapinnata). కొండవేప[2] వి. దేవదారు చెట్టును పోలిన ఒక చెట్టు (Chukrasiatabularis). కొండవేలుమబండు అ.క్రి. సమృద్ధిగా పండు. దుక్కా.చ. 1.14. కొండశిల వి. కొండచిలువ. కొండసర్జ వి. ఒకరకం సజ్జ పంట. కొండసంపెగ వి. ఒక జాతి సంపెంగ. హంస. 4.11 (Michelia Champaca). కొండసిక వి. పర్వత శృంగం, కొండకొన. కొండనూడు వి. దేవేంద్రుడు, గోత్రవైరి. అచ్చ.రా. కిష్కిం. 25. కొండాంత్రికగడ్డి వి. అన్ని రుతువుల్లోనూ పెరిగే ఒకరకం గడ్డి, కోడిజుట్టు, కోడిజుట్టు గడ్డి (Oplimenus Compositus). <కొండ[1]+ఆంత్రిక గడ్డి. కొండాముదము వి. నేపాళచెట్టు. (Balospeiumum Axilluare, Jatrophacurcus). < కొండ + ఆముదము. కొండిప్ప వి. నారింజపండు రంగుగల పొడవైన పళ్ళుకాసే ఒక చెట్టు (Isonand:alancelata). <కొండ[1]+ఇప్ప. కొండిరికి వి. గృహాది నిర్మాణాలకు పనికివచ్చే ఒక చెట్టు (Cardiaobliqua). <కొండ[1]+ ఇరికి. కొండీత వి. ఈతచెట్లలో ఒకరకం. దీని ఆకులు చాపల అల్లకానికి ఉపయుక్తం (Phenix Humilis). < కొండ[1] + ఈత. కొండుచ్చింత వి. ముళ్ళుండే ఒకరకం మొక్క (Solanum terilopatum). కొండుస్తె వి. మెరిసే పచ్చని రంగుగల పళ్ళుకాసే ఒక చెట్టు (Solarum Torvum). <కొండ+ ఉస్తె. కొండెక్కికూర్చుండు అ.క్రి. 1. కలిసిరాకుండు ; 2. గర్వించి కూర్చొను. <కొండ[1]+ఎక్కి కూర్చుండు. కొండెక్కు రూ.చూ. కొండ యెక్కు. అ.క్రి. 1. గర్వంచే బిఱ్ఱబిగియు, మిఱ్ఱెక్కు ; 2. దీపం ఆరిపోవు ; 3. ఉన్నత స్థితికి వచ్చు ; 4. సంతోషించు. <కొండ[1]+ఎక్కు. కొండెఱ్ఱమట్టి వి. ఇసుకకలిసి ఉండే ఎఱ్ఱమన్ను. <కొండ[1]+ఎఱ్ఱమట్టి. కొండ్రాయి వి. ఎఱ్ఱ మొరం, సున్నపురాయి, ఎఱ్ఱకంచుకరాయి, నల్లరాయి, కవికరాయి. <కొండ[1]+రాయి.

కొండ[2] వి. ఆకాశం.

త. కొండల్. మేఘం, వర్షం, గాలి ; కొణ్ణూ. మేఘం, ఆకాశం ; మ. కొండల్. మేఘం, ఆకాశం.

కొండగీఁడు రూ. చూ. కొండెగీఁడు. వి. చాడీలు చెప్పేవాడు.

కొండన్న రూ. చూ. కొండెన్న. వి. తేలు.

కొండపోవు స. క్రి. కొంచపోవు, తీసికొనిపోవు.

కొండము వి. గుండం. ఆ. భా. 2.241.

సం. కుండ - ; ప్రా. కుండ - కొండ.

క. కొండ. గొయ్యి ; త. కొండుం, ఎత్తైనప్రదేశంలో ఉన్న జలాశయం.

<ప్రా. కుండ-

కొండాట[1] రూ. చూ. కొండాటము[1]. వి. 1. స్తుతి, పొగడ్త. కళా. 1.18 ; 2. అన్యచింతలేక ఒకదానిమీద మనసు లగ్నం చేయడం, వ్యాసంగం.

కొండాట[2] రూ.చూ. కొండాటము[2]. వి. 1. కలహం. పోరు ; 2. వ్యాసంగం ; విణ. బాధకమైన.

కొండాటమాడు చూ. కొండాటము[2].

కొండాటము[1] చూ. కొండాడు. రూ. కొండాట[1]. వి. 1. అన్య చింతలేక ఒకదానియందు మనస్సులగ్నం చేయడం. నవ నాథ. 4.136. పు. 14పం ; 2. స్తుతి, పొగడ్త. లక్ష్మీ. వి. 1.76 ; 3. సంతోషం.

క. కొండాట. స్తుతి ; త. కొండాట్టమ్. స్తుతి, పొగడిక ; మ. కొండాట్టమ్.

కొండాటముసేయు (-చేయు) స. క్రి. పొగడు. మల్హ. 3.4.

కొండాటము[2] రూ. కొండాట[2]. వి. కలహం, పోరు. వేంక. పంచ. 4.468. విణ. బాధకం. వేంక. పంచ. 2.90.

కొండాటమాడు అ. క్రి. పోట్లాడు, కొట్లాడు.

కొండాడు[1] స. క్రి. పొగడు, స్తుతించు. రాజ. చ. 3.133.

క. కొండాడు. పొగడు ; స్తుతించు. అత్యధికంగా గౌరవించు ; కొర. కొండడ్. పొగడు ; తు. కొండాడుని. పొగడు, స్తుతి ; త. కొండాటు (కొండు + ఆటు) స్తుతించు, పొగడు ; మ. కొండాటుక.

కొండాడు[2] స. క్రి. దుమ్మురేపు. ఆం. భా. 3.132. అ. క్రి. కొట్లాడు, జగడమాడు.

పో. చూ. త. కొండట్-అటు. దుఃఖంలా పెరిగేట్లు చేయు.

కొండాంత్రికగడ్డి చూ. కొండ[1].

కొండాముదము చూ. కొండ[1].

కొండి[1] రూ. కొండెం. వి. 1. పీతడెక్క. వేంక. పంచ. 1.326 ; 2. తేలుతోక. ఆం. భా. 2.88 ; 3. తేలుతోక చివరఉండేముల్లు ; 4. రెక్కతలుపు అంచుల్లో అమర్చే తేలుతోకవంటిఇనపగొళ్ళెం ; 5. కఱ్ఱను ఆరుకుబిగించే ఇనపకొక్కెం ; 6. పారను కామకఱ్ఱతో కలిపే ఇనప కొండి ; 7. బేపులోనిరేకు, లేక గుడ్డచుట్టను బయటకు నెట్టేగుండీ ; 8. చూరుకుట్టుబద్ద చివరవంకరభాగం.

క. కొండి. తేలుతోక, గోడలోఅమర్చినకొక్కె ; తు. కొండి ; త. కొంటి. తలుపు, నాగలి మొ. వాటికి అమర్చే ఇనపభాగం ; మ.కొట్టుక. తేలుకొండి ; కుయి, పర్జి. కొండుచ్. ఇనపకొక్కెం.

పో. చూ. సం. కుండ-.మొద్దు, దుక్క ; ప్రా. గొండీ ; మరా. గొండా. గుత్తు, గెల మొ.

కొండికఱ్ఱ వి. మోటబావి దగ్గర వంగటించిన కఱ్ఱ. కొండికఱ్రు వి. కఱ్రుకు ఆరుకు బిగించే ఇనపకొక్కెం. కొండి

కల్లు వి. కర్రను ఆరుకు బిగించే ఇనపకొక్కెం. కొండికారు రూ. కొండికాలు. వి. గొర్రుచెక్కపైఉన్న ఇనపకొండి కర్రు బిగించడానికి వేసిన ఇనపకొండి. కొండికారు(డు వి. శంఖం ఊదేవాడు. కొండికాలు రూ. చూ. కొండికారు. వి. గొర్రుచెక్కపై ఉన్న ఇనపకొండి గొర్రును బిగించడానికి వేసిన ఇనపకొండి. కొండికాళ్ళు వి.బ.వ. తప్పెగోలయొక్క కాడకు ఆధారంగా ఉండే భాగాలు. కొండికాను వి. 1. ప్రతిశనివారం భజన బృందం ఊరిలో తిరిగేటప్పుడు కంబంలో వేసేనాణెం ; 2. విపత్కాలాల బారినుండి రక్షణ కోరుతూ ఇష్టదేవాలయాల్లో పెద్దదీపం ప్రమిదలో వేసే నాణెం. కొండికోల వి. దండం, ముల్లుకర్ర. కొండిచిప్ప వి. కొండీలుండి నూనెపోసుకోడానికి ఉపయోగించే చిప్ప. కొండిచీల వి. బండినొగ వెనకభాగంలో మోకును బిగించి కట్టడానికి ఉపయోగించే ఇనపచీల. కొండిజడ వి. చిన్న పిల్లలకు ముందర జడవేసి కొండిలాగ చుట్టినజడ. కొండిటేకు వి. ముడిఎక్కువగా ఉండే నాసిరకం టేకు. కొండితాడు వి. అచ్చుకట్టుదారం, అచ్చుతాడు పడిదారాల బిగింపుకు అచ్చుకర్ర మీద మెలికల్లో దూర్చిన పురిదారం. కొండి దారం వి. అచ్చుకట్టేటప్పుడు పడిదారాలు బిగింపుకు అచ్చు కర్రమీదమెలికల్లో దూర్చిన పురిదారం. కొండిపార వి. కామపార, కర్రలో పారరేకు కుసిదిగవేసిన సెలగపార. కొండిమళ రూ.చూ. కొండిమొల. వి. గొర్రుచెక్కపై ఉన్న ఇనపకొండి కర్రుబిగించడానికి వేసిన ఇనపకొండి. కొండి మిళ్ళి వి. చిన్నమిళ్ళి, పక్కకుగొట్టంగల ముక్కుచెంబు. కొండిమూల వి. కోనుగాఉన్నచేనిమూల, కుని. కొండిమొల రూ. కొండిమళ. వి. 1. గొర్రుచెక్కపై ఉన్న ఇనపకొండి, కర్రు బిగించడానికి వేసిన ఇనపకొండి ; 2. ఇనపకొక్కెం. కొండివల రూ. కొండెవల. వి. చేపల్నిపట్టడానికి ఉపయోగించే ఒకరకంవల. త. కొంట్రైవలై.

కొండి² వి. రెక్కకాని తోకకాని లేనిది, మొండిది.

కొండిక రూ. కొండుక, కొండొక. విణ. చిన్న, కొంచెం, అల్పం. కలిదిండి శాసనం, కృష్ణాజిల్లా క్రీ. శ. 1022-66 నం. మార్క. 5.240 ; వి. 1. బాలిక. యయా. 4.126 , 2. శిష్యుడు. రామలిం.శ. 35 ; 3. బాలుడు.

క. కొడ. బాల్యం, అల్పత్వం, కొణను, కొదమజంతువు ; తు. కొరె. చిన్న, బలంలేని ; త. కున్ను. లోపం ; మ. కొఴున్ను, కొఴున్తు. చిన్న, మృదువైన, లేత ; పర్జి. కొబ్. మిక్కిలిచిన్న ; కొలా. కొవ్వె. జంతువు లేక పక్షి పిల్ల ; నా. కొవ్వె. జంతువు లేక పక్షిపిల్ల.

పో. చూ. సం. కోరక-, కోర. మొగ్గ ; కుణక. అప్పుడే పుట్టిన జంతుశిశువు.

కొండికది వి. బాలిక. కొండికనగవు వి. చిరునవ్వు, మంద హాసం. వరాహ. 10.84. కొండికవా(డు రూ.చూ. కొండుక నా(డు. వి. బాల్యం. కొండికవా(డు రూ.చూ. కొండుక వా(డు. వి. బాలుడు. కు.సం. 10.164.

కొండిప్ప చూ. కొండ¹.

కొండియ రూ. చూ. కొండె. వి. స్త్రీ. పురుషులుతలకుముందు భాగంలో వేసుకొనేసిగ, ముందుసిగ. విప్ర. 1.68.

కొండియము రూ. కొండెము. కొండేము. వి. చాడీ, ఇతరులపై లేనిపోని నేరాలు చెప్పడం. భార. అను. 2.61.

క. కొండె, కొండెగ, కొండెయ. నింద, చాడీ ; త. కొంటి, కొంటియమ్- ; మ. కొంటుణ.

కొండియు(డు చూ. కొండియము. రూ. కొండీ(డు, కొండె(డు. వి. చాడీలమారి, కొండెగాడు. భార. శాంతి. 3.467.

కొండిరికి చూ. కొండ¹.

కొండీ¹ వి. 1. గానుగదూలానికి చివరబిగించే ఇనపకొక్కెం ; 2. పోతువానంలో మొనచెక్కిన భాగం ; 3. గోడకి తగిలించడానికి, అంచుకింద పట్టుకోడానికి వీలుగా పెనానికి ఉండేకొక్కెం.

కొండీలుపెనం రూ. గుండీపెనం, గొండాలపెనం, గొండీలపెనం. వి. రెండంగుళాలలోతు, అరుగుపెడల్పు, రెండంచులుండి పిండివంటలు చేసుకోడానికి ఉపయోగించే మట్టిపాత్ర.

కొండీ² వి. చింతకాయ.

కొండీ(డు రూ. చూ. కొండియు(డు. వి. కొండెగాడు, చాడీల మారి. బసవ. 1.579.

కొండీత చూ. కొండ¹.

కొండు న. క్రి. తెచ్చు, తీసుకొనివచ్చు.

కొండుక రూ.చూ. కొండిక. విణ. 1. చిన్నవాడు. భార. ఆది. 3.70. బాదినేపల్లి శాసనం. కర్నూలుజిల్లా, క్రీ. శ. 8వ శతాబ్దం ; 2. చిన్న. భార. ఆది. 5.259 ; 3. వివేక హీనుడు, భార. శాంతి. 1.71

కొండుకనా(డు రూ. కొండికనా(డు. వి. బాల్యం. భార. ఆది. 4.139. కొండుకవా(డు రూ. కొండికవా(డు. వి. బాలుడు. భార.ఆది. 4.118.

కొండుచ్చింత చూ. కొండ¹.

కొండుస్తె చూ. కొండ¹.

కొండె రూ. కొండియ. వి. 1. స్త్రీ పురుషులు తలయొక్క ముందు భాగంలో వేసుకొనే సిగ, ముందుసిగ. ఆము. 1.75 ; 2. నాగవానం, గొళ్ళెం తగిలించడానికి వీలుగా దర్వాజా కమ్మిలో బిగించిన ఇనపకొక్కెం ; 3. పంగకు సహజంగా ఉన్నపాయ ; 4. కుసినేలమీద ఆనుతూ తలుపు తిరగడానికి తోడ్పడే తలుపుపెట్టిలోని చెక్కబడిన భాగం.

క. కొండె, గొండె. జుత్తు ; తు. గొండె ; త. కొంట్రై ; మ. కొంటు ; కొం. కొండ్.

కొండెకుసిరెక్క అ.క్రి. పొగరెక్క.

కొండెం రూ.చూ. కొండి¹. వి. 1. పీతడెక్క ; 2. తేలుతోక ; 3. తేలుతోక చివరఉండే ముల్లు ; 4. రెక్కతలుపు అంచు ల్లో అమర్చే తోకవంటి ఇనపగొళ్ళెం ; 5. తలుపు రెక్కలను కలిపి ఉంచడానికి వాడే కొయ్యముక్క ; 6. కర్రును ఆకుకు బిగించే ఇనప కొక్కెం ; 7. పారను కర్రకు కలిపే ఇనపకొండి ; 8. టేపులోని రేకు లేక గుడ్డ చుట్టను బయటకు నెట్టే గుండీ ; 9. చూరు కుట్టుబద్ద చివర వంగిన భాగం.

కొండెకత్తియ చూ. కొండెము.

కొండెకత్తె చూ. కొండెము.

కొండెకాఁడు చూ. కొండెము.
కొండెకానితనము చూ. కొండెకాఁడు.
కొండెక్కికూర్చుండు చూ. కొండెక్కు.
కొండెక్కు చూ. కొండ[1].
కొండెగాఁడు చూ. కొండెము.
కొండెగీఁడు చూ. కొండెము.
కొండెంగ రూ.చూ. కొండంగి. వి. కోతి.
కొండెఁగ రూ.చూ. కొండంగి. వి. కోతి, కొండముచ్చు.
కొండెఁడు రూ.చూ. కొండియుఁడు. వి. కొండేలుచెప్పేవాడు, చాడీచెప్పేవాడు. సు.శ. 85, వేమ. 3.149.
కొండెతనము చూ. కొండెము.
కొండెదూలం చూ. కొండెం. వి. గుజ్జులమీది చిన్నదూలం.
కొండెన్న చూ. కొండి. రూ. కొండన్న. వి. తేలు.
కొండెపుఁగొఱవి చూ. కొండెము.
కొండెపుఁదపసి చూ. కొండెము.
కొండెము రూ.చూ. కొండియము. వి. చాడీ, ఇతరులపై లేని పోని చాడీలు చెప్పటం. శ్రీరం. మా. 5.34.
  కొండెకత్తియ రూ. కొండెకత్తె. వి. చాడీలుచెప్పే స్వభావం గల స్త్రీ. కొండెకత్తె రూ.చూ. కొండెకత్తియ. వి. చాడీలు చెప్పే స్వభావంకల స్త్రీ. కొండెకాఁడు రూ.చూ. కొండెగాఁడు. వి. చాడీలమారి, కొండేలు చెప్పేవాడు. రామలిం. శ. 11. కొండెకానితనము వి. పిశునత్వం, కొండీలు చెప్పటం. నిరంకు. 4.23. కొండెగాఁడు రూ. కొండెకాఁడు. వి. చాడీలమారి, కొండేలు చెప్పేవాడు. వేమన. 2.58. కొండెగీఁడు రూ. కొండగీఁడు. వి. చాడీలుచెప్పేవాడు. ఆం. భా. 3.13. కొండెతనము వి. చాడీలుచెప్పే స్వభావం. కొండెపుఁగొఱవి(-కొఱవి) వి. కొండేలమారి. పండి. చ. 2. 116 ప. కొండెపుఁదపసి(-తపసి) కొండేలుచెప్పే ముని, నారదుడు. చిత్ర.భా. 5.10. కొండెములల్లు స.క్రి. చాడీలుచెప్పు. <కొండెము+-లు+అల్లు. కొండెములుచెప్పు స.క్రి. చాడీలుచెప్పు. శుక. 4.111.
కొండెత్రమట్టి చూ. కొండ[1].
కొండెవల రూ.చూ. కొండివల. వి. చేపల్నిపట్టడానికి ఉపయోగించే ఒకరకం వల.
కొండేము రూ.చూ. కొండియము. వి. చాడీ, ఇతరులపై లేని పోని నేరాలు చెప్పడం.
  కొండేలమారి వి. చాడీలమారి. అహల్యా. 3.43.
కొండేలమారి చూ. కొండేము.
కొండేలుపట్టు స.క్రి. మందంగా తయారైన పాత్రను పలచగా చేయు.
కొండొక రూ.చూ. కొండిక. విశ. 1. చిన్నది. భార. ఆది. 3.148; 2. పొట్టి, హ్రస్వం. భార. ఆది. 6.260; 3. కొంచెం. భార. విరా. 1.207; 4. చిన్నవాడు; క్రి.విశ. 1. కొంచెంసేపు, కొంచెందూరం. భార.విరా. 1.13; 2. కొంచెంగా. భార. విరా. 1.196.
  కొండొకనవ్వు వి. చిరునవ్వు, మందహాసం. భార. విరా. 5.114. కొండొకప్రొద్దు వి. కాసేపు, కొంతసేపు. బసవ. 5.127. కొండొకవాఁడు వి. చిన్నవాడు, పొట్టివాడు.

కొండ్ర రూ. కోండ్ర. వి. 1. ఒకసారి చాలుచుట్టిన కొలదిగల పొలం. కాశీ. 4.299.
  కొండ్రకయిదువు రూ.చూ. కొండ్రకైదువు. వి. నాగలి, హలం. కొండ్రకైదువు రూ. కొండ్రకయిదువు. వి. నాగలి. రాజ.వి. 1.71. కొండ్రచేయు స.క్రి. భూమిదున్ను, వ్యవసాయం చేయు. కొండ్రచేసికొను అ.క్రి. వ్యవసాయంచేసికొను. కొండ్రపోతు వి. ఎలుగుబంటి. కొండ్రవేయు స.క్రి. భూమిని దున్నేటప్పుడు చాలువుగా చాళ్ళుపెట్టు.
కొండ్రాయి చూ. కొండ[1].
కొండ్రి వి. కొయ్యకు సహజంగా ఉన్నపాయ.
కొండ్లకర రూ.చూ. కొండ్లకర్ర. వి. 1. పడుగేరేకర్ర; 2. గాజులకట్టె.
కొండ్లకర్ర రూ. కొండ్లకర. వి. 1. పడుగేరేకర్ర, పడుగుచాపినప్పుడు కిందిపోగులు కలిసిపోకుండా వేరుచేసే కొండ్లుగల గుండ్రటి సున్నటికర్ర; 2. గాజులకట్టె, పట్టుదారం పడికేటప్పుడు పెద్దరాట్నం దగ్గర కదుర్లపేట కిందుగా, కొన్ని చోట్ల పక్కనపెట్టే కొయ్యపట్టె.
కొండ్లకోల వి. పడుగు చాపినప్పుడు కిందిపోగులు కలసిపోకుండా వేరుచేసే కొండ్లుగల గుండ్రటి సున్నని కర్ర.
కొండ్లగొలుసు వి. ఊడ్తె అడ్డపట్టికుగాని, సరిగుంజకుగాని బిగించిన ఇనప పనిముట్టు.
కొండ్లపీట వి. గాజులకట్టె, పట్టుదారం పడికేటప్పుడు పెద్ద రాట్నం దగ్గర కదుర్లపీటకు కిందుగా కొన్నిచోట్ల పక్కన కొండ్లుగల కొయ్య.
కొండ్లసుత్తె వి. మేకులు పీకడానికి వాడే సుత్తి, కొండ్లుగల సుత్తి.
కొణ్ణముదంచు చూ. కొట్నము. స.క్రి. ధాన్యందంచు.
కొణ్ణెలు వి.బ.వ. చిన్న పాత్రలు పొయ్యిలోకి జారిపోకుండా ఉండటానికి పొక్కిళ్లదగ్గరే లోపలికి చిలకమూతుల్లా పెట్టిన మట్టి కుండీలు.
కొణ్ణెలమూకుడు వి. రెండంగుళాలలో అడుగు వెడల్పు పోగల రెండంచులుండి పిండివంటలు చేసుకోడానికి ఉపయోగించే మట్టిపాత్ర.
కొతిక వి. ఒకానొక మొక్క (Rymphacacsculanta).
కొతికకొను చూ. కొతుకు.
కొతిబీర వి. ఎమికబీర, కాకిముష్టి, ఒకరకంతీగ (Celtis cinnamonua).
కొతిమిరి రూ.చూ. కొత్తిమిరి. వి. ధనియపుమొక్క, ధాన్యాకం. ఆం.భా. 2.249.
  కొతిమిరిపురుగు వి. దీపంలోపడి చచ్చే ఒకవిధమైన పురుగు. వ్యు. ఇది దీపంలోపడి కాలేటప్పుడు కొత్తిమెర వాసన వస్తుందట.
కొతిమెర రూ.చూ. కొత్తిమిరి. వి. కొత్తిమిరి.
కొతిమెరి రూ.చూ. కొత్తిమిరి. వి. కొత్తిమిరి.
కొతుకు రూ.చూ. కొదుకు. అ.క్రి. 1. జంకు, వెనుదీయు. రసిక. 4.170; 2. వర్ణలోపంగాని పదలోపంగాని కల్గేట్లు మాట్లాడు; వి. 1. వర్ణలోపంగాని పదలోపంగాని కలది. ఆం.భా. 1.118; 2. జంకు, సంకోచం.

కొతికకొను రూ. కొదికకొను. అ.క్రి. జంకు, భయపడు.

కొతుకుపడు అ.క్రి. 1 తగ్గు, తక్కువగు. హంస. 2.80; 2. మాటలో పదంగాని అక్షరంగాని లోపించు.

కొతుమరి రూ.చూ. కొత్తిమిరి. వి. కొత్తిమిరి.

కొతుంబిర రూ.చూ. కొత్తిమిరి. వి. ధనియం మొక్క.

కొత్త రూ.చూ. క్రొత్త. విణ. నూతనమైన, నవ్యమైన వి. నయాపైస.

కొత్తనీరు వి. నది మొ. వాటిలోనికి కొత్తగా వచ్చేనీరు. కొత్తమాస వి. కొత్తఅమావాస్య. వి. ఫాల్గుణ మాసంలో వచ్చే అమవాస్య. < కొత్త + అమాస. కొత్తముట్టు రూ.చూ. క్రొత్తముట్టు. వి. ప్రథమ రజస్వల. కొత్తరికము వి. కొత్తదనం, నవ్యత్వం. కొత్తలపండుగ వి. కొత్త ధాన్యం ఇంటికి తెచ్చుకొన్న తరవాత చేసే పండుగ. కొత్తలెట్టుట వి. కొత్త వడ్లు దంచి ఇంట్లో వాడటానికి ముందుచేసే మంగళారంభం. కొత్తవారు వి.బ.వ. తెలియనివారు, విదేశీయులు.

కొత్తకొలుపు వి. ఎక్కువగా కొమ్మలుండి గుండ్రని ఆకులు కలిగి తినడానికి పనికివచ్చే పళ్ళుకాసే చెట్టు (Grewia Poperlifolia).

కొత్తడము రూ. కొత్తము[1], కొత్తళము, క్రొత్తడము, క్రొత్తలము, క్రొత్తళము. వి. కోటబురుజు. రం.రా.యు. 303 పు. 18. పం.

క. కొత్తుళ, కొత్తళ. కోటబురుజు; తు. కొత్తల, కొత్తళ; త. కొత్తళమ్; మ. కొత్తళమ్, కొంతళమ్.

కొత్తడి వి 1. స్త్రీ సమూహం. భార. ఉద్యో. 3.183; 2. బృందం.

కొత్తమరి రూ. కొత్తిమిరి. వి. దనియం మొక్క.

కొత్తమల్లి చూ. కొత్తిమిరి. వి. దనియం మొక్క.

కొత్తమిరి రూ.చూ. కొత్తిమిరి. వి. దనియం మొక్క.

కొత్తము[1] రూ.చూ. కొత్తడము. వి. కోటబురుజు. మల్హ 3.7.

కొత్తము[2] రూ.చూ. కొత్తెము[1]. వి. తాటిపండులోని విత్తులేని భాగం.

కొత్తముట్టు రూ.చూ. క్రొత్తముట్టు. వి. పెనచిన రాట్నపు నూలిపోగు, నూలిపోగు అకుకు.

కొత్తళము రూ.చూ. కొత్తడము. వి. కోటబురుజు. ద.హిం.శా. సంపు. 7. క్రీ.శ. 1560 సం.

కొత్తవాలు రూ.చూ. కొత్వాలు. వి. న్యాయాధికారి.

కొత్తవాలుచావడి వి. న్యాయశాల, న్యాయాలయం, తీర్పుచెప్పేచోటు.

కొత్తాము రూ.చూ. కొత్తెము[2]. వి. మెడవెనకభాగం.

కొత్తి వి. స్త్రీ. బసవ. 6.210. పం.

కొత్తివి వి. తాటిపండు మొ. వాటిలో తొడిమదగ్గర ఉండే కండగల భాగం.

కొత్తిపోళ్ళు వి.బ.వ. అడవి ప్రాంతంలో కొత్తగా చేసే భూములు.

కొత్తిమిర రూ.చూ. కొత్తిమిరి. వి. ధనియం మొక్క.

కొత్తిమిరి రూ. కొతిమిరి, కొతిమెర, కొతెమెరి, కొతుమరి, కొతుంబిర, కొత్తమరి, కొత్తమిరి, కొత్తిమిర, కొత్తిమెర, కొత్తిమెరి, కొత్తిమేర, కొత్తుమరి, కొత్తుమిరి, కొత్తుంబరి, కొత్మీర. వి. ధనియం మొక్క, ధాన్యాకం. ఆము. 5.248.

సం. కుస్తుంబరీ, కుస్తుంబురు; ప్రా. కుత్తుంబరీ -, కుత్థుంబరీ;

క. కొంతంబరి, కొత్తంబరి, కొత్తుమరి, కొత్తుమిరి, కొత్తుంబరి, కోతంబరి, కొత్తుమిరి; తు. కొత్తంబెరి, కొత్తుంబరి, కొత్తంబ్రి, కొత్తెంబరి; త. కుత్తంపరి, కొత్తమల్లి, కొత్తుమరి, కొత్తుమలి; మ. కొత్తంపాలరి.

< ప్రా. కుత్తుంబరీ.

కొత్తిమెర రూ.చూ. కొత్తిమిరి. వి. ధనియం మొక్క.

కొత్తిమెరి రూ.చూ. కొత్తిమిరి. వి. ధనియం మొక్క.

కొత్తిమేర రూ.చూ. కొత్తిమిరి. వి. ధనియం మొక్క.

కొత్తువడు అ.క్రి. బట్ట మొ. చిల్లులుపడు.

కొత్తుమరి రూ.చూ. కొత్తిమిరి. వి. ధనియం మొక్క.

కొత్తుమరివిత్తులు వి.బ.వ. ధనియాలు.

కొత్తుమిరి రూ.చూ. కొత్తిమిరి. వి. ధనియం మొక్క.

కొత్తుంబరి రూ.చూ. కొత్తిమిరి. వి. ధనియం మొక్క.

కొత్తెమ రూ.కొత్తెమ్మ. వి. యోగిని, యోగాభ్యాసం చేసే ఆడది. శ్రీనాథుని చాటువు.

సం. కోతిక-. భూశయనవ్రతంగలవానప్రస్థాశ్రమవాసి; ప్రా. కొత్తిఅ.

త. కోత్తై -. వైష్ణవ సన్యాసిని.

< ప్రా. కొత్తైఅ.

కొత్తెమసాని రూ. కొత్తెమ్మసాని. వి. యోగిని. విప్ర. 2.14.

కొత్తెము[1] రూ. కొత్తము[2]. వి. తాటిపండులోని కండ.

కురు. గుద్దా. పళ్ళలోని గుంజు;

నే. గుదూ. పం. గుద్ద్.

కొత్తెము[2] రూ. కొత్తాము. వి. మెడలేక తలవెనుకభాగం.

కొత్తెమ్మ రూ.చూ. కొత్తెమ. వి. 1. యోగిని, యోగాభ్యాసం చేసే ఆడది; 2. అమాయకురాలివలె నటించే స్త్రీ.

కొత్తెమ్మసాని రూ.చూ. కొత్తెమసాని. వి. యోగిని, యోగాభ్యాసంచేసే ఆడది.

కొత్మీర రూ.చూ. కొత్తిమిరి. వి. దనియపు మొక్క.

కొత్వాల్ రూ.చూ. కొత్వాలు. వి. పోలీసు అధికారి.

కొత్వాలు రూ. కొట్వాలు. కొత్తవాలు, కొత్వాల్. వి. పోలీసు అధికారి. కృష్ణ.శ. 2.123.

సం. కోష్ఠపాల -; ప్రా. కోట్టువాల.

హిం.మరా.ఉ.పార. కోత్వాల్. కోటలోని ఉద్యోగి;

క. కొత్తవాల; త. కొత్తవాల్, కొత్తువాల్; మ. కొత్తువాల్.

< ఉ. కోత్వాల్.

కొద[1] రూ.చూ. కొదవ. వి. 1. కొరత, లోపం, న్యూనత. హర. 2.51; 2. అక్కర, తమి, ఆశ. భోజ. 7.115; 3. మిగులు, శేషం. ఆము. 6.83; 4. సంకోచం, జంకు. పరమ. వి. 3.71.

కొదగొను (-కొను) స.క్రి. విశ్వాసం పొందు. కొదతీరు రూ. కొదదీరు. అ.క్రి. లోటుతీరు. కొదదీరు (-తీరు)

రూ.చూ. కొదతీరు. అ.క్రి. లోటుతగ్గు. కొదపడు రూ.చూ. కొదపడు. అ.క్రి. తగ్గు, క్షీణించు, ఎత్తువడు. అచ్చరా. యు. 2.55. కొదవడు (-వడు) రూ. కొదపడు. అ.క్రి. 1. మిగులు, శేషించు. నిర్వ.రా. 5.39 ; 2. తగ్గు, క్షీణించు. దశ కు. 34 ; 3. కొరతపడు. పి.శకు 3.106 ; 4. విచ్ఛిన్నమగు, వరాహ. 1.9. కొదపెట్టు (-పెట్టు) స.క్రి. తక్కువచేయు, అవమానించు.

కొద² వి. చెక్కలమీద ఉలితో తీసిన సన్నటికాలవ.

కొదగ వి. పలచెట్టు, చెక్కడపువనికి ఉపయోగపడే ఒకచెట్టు (Holarrhena antidysenterica).

కొదమ¹ వి. 1. పశుపక్ష్యాదుల పిల్ల. భార.విరా. 1.95 ; 2 లేత, పిన్న, చిన్న. భీమ. 2.44 ; 3. బలిష్ఠమైన. దశా. 2.10.

ప్రో. చూ. క. కణసు. అడవి జంతువులకూన ; ప్రో.చూ.త. కొళుమై. అందం ; కుఐ. లేత ; కుఇవి. వసిది ; ప్రో.చూ.మ. కొళున్ను. కొళున్ను. లేత ; పర్జి. కొజ్. మిక్కిలి లేత అయిన ; కొలా. నా. కొవ్వే. జంతువు కూన ; మాల్తో. కురొ. శిశువు ; ప్రో.చూ. సం. కోరక - కోర-. మొగ్గ ; కుణక -. అప్పుడే పుట్టిన జంతు శిశువు.

కొదమటేనుగు వి. ఏనుగుగున్న. <కొదమ¹+ఏనుగు. కొదమతనము వి. చిన్నతనం, లేతవయసు. హరి.పూ. 6.175. కొదమతుమ్మెద వి. పిల్ల తుమ్మెద. శృం.నై. 8.5. కొదమపిడుగు వి. తీక్ష్ణమైన పిడుగు. కొదమపులి వి. చిన్న పులి. కళత్స. 1.127. కొదమపెయ్య వి. చిన్నవయసు ఆవు, లేత ఆవు. కొదమప్రాయము వి. చిన్నతనం. ఘటికా. 2.26. కొదమయెండ (-ఎండ) వి. ఈరెండ, లేత ఎండ. కాశీ. 1.123. కొదమరి వి. పిల్లలుగలది. పండి. చ. 4.260 పు. <కొదమ¹+-అరి.

కొదమ² విశే. మిగిలిన.

కొదమర్లు చూ. కొత్తిమిరి. వి.బ.వ. దనియాలు, కొత్తిమెర విత్తులు.

కొదమపోతు చూ. కొదమ¹. వి. ఒక జాతి దున్నపోతు.

కొదరించు చూ. కొదరు.

కొదరిసె వి. కదిసెచెట్టు, గుండ్రని ఆకులు కలిగిన ఒకచెట్టు (Cleist anthus collinus).

కొదరు అ.క్రి. 1. అతిశయించు. హరి. ఉ. 7.173 ; 2. చెదరు ; 3. రేగు ; 4. రాసే కలం నుంచి సిరాచిందు.

క. కుదిర్, కుదుర్. అతిశయించు, వృద్ధిపొందు ; త. కుతుఋ. విడివడ్డ ; మ. కుతఋక. విదగొట్టు, ముడి విప్పు ; పెం. కుత్. వదులుచేయు.

కొదరించు స. క్రి. కుదించు, తగ్గించు.

కొదలించు చూ. కొదలు.

కొదలు విశే. 1. అవ్యక్తమైన, అస్పష్టమైన. కళా. 6.196 ; 2. మందమైన, అలసమైన. చంద్రభా. 3.107, అ. క్రి. తగ్గు, సంకుచితమగు.

క. కొదలు, మాట్లాడటంలో తొందరపడు, నత్తిగా మాట్లాడు : తు. కొద్దె, గొద్దె. నత్తిగామాట్లాడటం ; త. కుతలై. పిల్లలు అస్పష్టంగా మాట్లాడు ; కఋఋ (ఇన్-వ్-) ; మ. కుళఋక. నత్తిగామాట్లాడు.

కొదలించు స. క్రి. కుదించు, తగ్గించు, సంకుచితంచేయు, కు. సం. 9.346. కొదలువడు రూ.చూ. కొదల్పడు. అ.క్రి. న్యూనతచెందు. కొరతపడు. కొదలుపెట్టు స. క్రి. తక్కువ చేయు. కొదల్పడు రూ. కొదలువడు. అ. క్రి. న్యూనత పొందు, కొరతపడు నిర్వ. రా. 5.105.

కొదల్పడు చూ. కొదలు.

కొదవ రూ. కొద¹, కొదువ¹. చూ. కొఱ. వి. 1. అవమానం. రం. రా. అరణ్య. 166పు. 4పం. ; 2. తక్కువ పాటు, న్యూనత. రామా. 3.65 ; 3. లోపం. కళా. 2.43 ; 4. అపరాధం, నేరం, తప్పు. విప్ర. 4.19 ; 5. లేమి. వేఋ.శ. 33 ; విశే. 1. న్యూనమైన. ఆం.భా. 3.24.

కొదవచేయు స. క్రి. చిన్నబుచ్చు, అవమానించు. విప్ర. 4.73. కొదవపడు అ. క్రి. 1. కొరతపడు, తక్కువగు. పరమ. 5.14 ; 2. భంగమగు, చెడు. వేంక. పంచ. 1.96. కొదవపఱుచు స. క్రి. నాశనంచేయు. కాళిందీ. 1.35. కొదవపెట్టు స. క్రి. అసంపూర్తిగావదలివేయు.

కొదవి వి. బొంతవేగినచెట్టు, కొమ్మలకు మఋ్ఱండి కలపనిచ్చే ఒకరకంచెట్టు (Bredelia restusa).

కొదికల్లు వి. నల్లగారచెట్టు, మిరపకాయలవంటి పళ్ళుకాసే ఒకచెట్టు (Cappardice cadaba).

కొదికొను చూ. కొదుకు.

కొదుక చూ. కొదవ. విశే. న్యూనం ; తక్కువ. ఆం. భా. 3.24.

కొదుకు రూ. కొతుకు. అ. క్రి. 1. జంకు, వెనుదీయు. నరస. 3.58 ; 2. వర్ణలోపంగా మాట్లాడు, మాటనములు. దశా. 5.5.

క. కొదలు, కొద్లు. జంకుగా లేదా నత్తిగామాట్లాడు ; కొఋంబ. జంకు ; త. కొన్ను. నత్తిగామాట్లాడు.

కొదికొను రూ. చూ. కొతికొను. అ. క్రి. భయపడు, జంకు. విప్ర. 3.3.

కొదుగు వి. పరాఙ్ముఖం, పెడమొగం, విసుగు.

కొదుసరపోవు అ. క్రి. ముడిపడు.

కొదువు¹ స. క్రి. 1. ఏదైనానోటిలో వేసికొని మింగకుండా నములు ; 2. ఊరించు.

తు. కొజపున, కొజపుని. మింగకుండానములు ; త. కుతప్పు (-ఇన్-న్). నములు ; ఉతప్పు. నోటిలో అటు ఇటు కదుపు.

కొదువు² వి. ఇనపశలాక.

కొదువ¹ రూ. కొదవ. వి. లోటు. కొరత. పల్నా. 81.

కొదువ² వి. తాకట్టు.

త. కొతువై. తాకట్టు.

కొద్ది¹ రూ.చూ. కొలది. విశే. 1. అల్పం, కొంచెం. రం.రా. బాల. 20పు. 30పం. ; 2. ప్రమాణంకల. ప్రబంధ. 710 ; వి. 1. పరిమితి, పరిమాణం. రం.రా.అయో. 88పు. 19 పం. ; 2. శక్తి. విప్ర. 4.31.

తు. కొంద్రి. చిన్న ; త. కొత్తమ్. హద్దు ; కుఇ. గొందె, గొండెక. కొంచెం, కొన్ని.

కొద్దికా(డు వి. క్షుద్రుడు, అల్పుడు. ఆం. భా. 3.13. కొద్దికొద్ది క్రి. విశ. కొంచెం కొంచెం. ఆం. భా. 3.67. కొద్దిగా క్రి. విశ. కొంచెంగా. కొద్దిది విశ. అల్పమైన. కొద్దిపడు అ. క్రి. కొంచెపడు. ధనుర్విద్యా. 1.50. కొద్ది పఱచు రూ. చూ. కొద్దిపఱుచు. స. క్రి. న్యూనతనందించు. కొద్దిపఱుచు రూ. కొద్దిపఱచు. స. క్రి న్యూనతనందించు, తక్కువచేయు. వేమన. 1131. కొద్దిమంది వి. తక్కువ మంది. కొద్దిమీఱు అ. క్రి. సమృద్ధమగు. కొద్దివా(డు వి. కొంచెగాడు, అల్పుడు.

కొద్ది² ప్రత్య. అనుసారంగా, వరకు.

కొద్దడ్డి వి.బ.వ. నాలుగుపైసలు. వి. డబ్బు.

కొద్దటువేయు స. క్రి. పాత్రమీద నలపతో కొద్ది కొద్దిగానర్పు.

కొన్ రూ. చూ. కొన్ని. విశ. కొన్ని పాండు. 4.147.

కొన వి. 1. చివర, కొస, భార. ఉద్యో 2.112 ; 2. వృక్షాదుల చివరికొమ్మ, అగ్రశాఖ. భార. శాంతి. 3.394 ; 3. గుర్రంజూలు, శేసరం. ఆం. భా. 2.197.

క. కొన. చివర, మూల, కొడ. కొట్టి ; తు. కొనె, కొనై.

కొనకాడ వి. కొనదిమ్మ. కొనకొను రూ.చూ. గొనకొను. అ. క్రి. పూను, ప్రయత్నించు. భార. ఆది. 4.74. కొన కొయ్య వి. అనుపీటకు బిగించిన వల్ల. కొనగోరు వి. గోటి కొన, నఖాగ్రం. భీమ. 1.110. కొనచిటుకులు వి.బ.వ. చేపని పాడిపశువుల్ల కొద్దిగాలభించినపాలు. కొనచీకటి వి. వేకువ సమయంలో ఉండే లేతచీకటి. జాహ్నవీ. 486. కొనచెవి వి. చెవికొనక. కొనంచు వి. పాత్రవెలపలి లేదా లోపలి అంచుకింద భాగం. <కొన+అంచు కొనదిమ్మ వి. కొన కాఱ. కొనపీట వి. అనుపీటల్లో చివరది. కొనబావిలీ వి. చెవిచివరన ధరించే అలంకార విశేషం. కొనముక్కు వి. 1. నాసికాగ్రం. వైజ. 4.67 ; 2. పంటెముక్కు, పంటెకుకింది వైపున ఆకుల చివర్లను కలిపికట్టినకొన. కొనమువి(గించు స.క్రి. 1. పూర్తిగా ముంచు. ఉద్భ. 1.188 ; 2. మిక్కిలి బాధపెట్టు. కొనమును(గు అ. క్రి. 1. పూర్తిగామునుగు ; 2. మిక్కిలిబాధపడు. కొనమొదలుగా క్రి విశ.ద్రు. మొత్తంగా. కొనమొదలుగాపెట్టు స. క్రి. ఒకచివరనుండి రెండోచివర వరకు పెట్టు. కొనరిక్క వి. రేవతి నక్షత్రం. అచ్చ.రా. బాల. 158. కొనరెట్ట వి. హస్తాగ్రం, రం. రా. అయో. 89ప. 5పం. కొనలకెక్కు అ. క్రి. వర్ధిల్లు, కొనలిడు. వర. రా. 1 269. ప. 4పం. కొనలిడు అ.క్రి. వర్ధిల్లు, అతిశయించు. భాగ. 9.577. <కొన+-లు+ఇడు. కొనలు విగుడు. అ. క్రి. కొనలొత్తు, వర్ధిల్లు, అతిశయించు. భార. అరణ్య. 5 28. కొనలువాఱు(-పాఱు) అ.క్రి. వ్యాపించు. ప్రసరించు. ప్రబో. 2.105. కొనలుపాగు అ.క్రి. 1. కొనసాగు, వర్ధిల్లు. కాశీ. 7.234; 2. వ్యాపించు, ప్రసరించు శశి. 1.57. కొనలెత్తు అ. క్రి. పెరుగు, అలము కొను, పెంపొందు, కొల్కొను <కొన+-లు+ఎత్తు. కొనలొత్తు అ. క్రి. వర్ధిల్లు. రం. రా. బాల. 25 ప. 20 పం. <కొన+-లు+ఒత్తు. కొనవాసం వి. చిట్టచివరివాసం. కొన వేయు స. క్రి. లేతపశువులకు తల్లిరొమ్ము పట్టిపాలుకుడి పించు. కొనసాగించు చూ. కొనసాగు. స. క్రి. వృద్ధిచేయు, పెంచు. ప్రబోధ. 4.33 ; అ.క్రి. కొనసాగు 1. వర్ధిల్లు, పెరుగు, అతిశయించు. భాగ. 10పూ. 197 ; 2. పూర్తి అగు, నెరవేరు, సఫలమగు, వరాహ. 11.24 ; 3. ప్రసరించు, వ్యాపించు. కొనాకు వి. చివరిఆకు. <కొన+ ఆకు. కొనాకులుమేయు స.క్రి. పైపైనరుచి చూచు.

కొనకొనంగోడి రూ. కొనకొన(గోడి, కొలకన(గోడి, కొలకల కోడి. వి. జలకుక్కుటం, నీటికోడి, బొల్లికోడి. క్రీడా. 52.

కొనకొన(గోడి రూ. చూ. కొనకొనంగోడి. వి. నీటికోడి. ఆము 4.183.

కొనటి వి. కురూపి, అంగహీనుడు. భార. అను. 5.93.

క. కునిష్ట, కొనష్టె. వక్రత్వం ; త. కునట్టు, కునట్టై. అల్లరి ; మ. కునిష్టమ్. అయిష్టం, పగ, ద్వేషం.

పో. చూ. సం. కునష్ట-.

కొనటివా(డు వి. కురూపి. భార. శాంతి. 3.70.

కొనతం రూ. చూ. కొణతము. వి. దొంగగొడ్డుపరుగెత్తకుండా కాలికిమెడకూ కలిపికట్టే కట్టు.

కొనరు అ. క్రి. ఉబ్బు, నీలుగు.

కొనాకు చూ. కొన.

కొనాకులుమేయు చూ. కొన.

కొనాయిచెట్టు వి. కోలపొన్నచెట్టు (Cassia fistula).

కొనామని రూ. చూ. కొణామణి. వి. కృష్ణా, గోదావరి డెల్టాల్లో ఎక్కువగా పండించేవడ్లు, పొడుగుపాటి గింజల వరిరకం.

కొనామొదటికి చూ. కొన. అవ్య.ద్రు. చివరినుంచి మొదటికి.

కొని రూ. చూ. కొన్ని. విశ. కొన్ని నిర్వ. రా. 7 63.

కొనిగడ్డి వి పశువులమేతకు పనికివచ్చే ఒకరకం కలుపుమొక్క (Panicum Maximum).

కొనిచను చూ. కొను.

కొనితెచ్చిపెట్టుకొన్నతద్దినం చూ కొను.

కొనితెచ్చు చూ. కొను.

కొనితెచ్చుకొను చూ. కొను.

కొనిపించు చూ. కొను.

కొనిపెట్టు చూ. కొను.

కొనిపోవు చూ. కొను.

కొనిమూల వి. చేనులో కొనుగాఉన్నమూల.

కొనియాట చూ. కొను.

కొనియాడు చూ. కొను.

కొనివచ్చు చూ. కొను.

కొను రూ. కో². స. క్రి. 1. అపహరించు, హరించు, భార. ఆది. 3.29 ; 2. ధనాదులు పరిగ్రహించు, స్వీకరించు. భార.ఆది. 7.54. భార.శాంతి. 1.288 ; 3. పట్టుకొను. ఆది. 8.148 ; 4. వశపరచుకొను, ఆక్రమించు, స్వాధీన పరచుకొను. భార. సభా. 1.137 ; 5. తీసికొనిపోవు. భార. అరణ్య. 3.362 ; 6. అతిశయించు, విజృంభించు, వ్యాపించు. కు. సం. 5.651 ; 7. అను. భార. ఉద్యో. 2.38 ; 8. ఆధారంగా చేసుకొను. భార. ఉద్యో. 2.169 ; 9. అనుసరించు. భార.భీష్మ. 1.31; 10. లోనగు, ఇముడ్చు

కొను. భార.భీష్మ. 2.82, **11.** కొట్టు. భార.భీష్మ. 3.319; **12.** తలచు, ఎంచు. భార.ద్రోణ. 4.316 ; **13.** పూను. భార. కర్ణ. 3.60 ; **14.** లక్ష్యపెట్టు, నరకుచేయు. భార. శాంతి. 6.225 ; **15.** వెలకుతీసుకొను. భార. అశ్వ. 4 195; **16.** నెరవేర్చు, సాధించు. రం.రా.యుద్ధ. 289పు. 1పం. ; **17.** లక్ష్యంగాచేయు, సరిగాచేయు. రం. రా. ఉ. 75పు. 17పం ; **18.** చేరనిచ్చు. హరి. పూ. 5.142 ; **19.** తాగు. హర. 2.124 ; **20.** ఖండించు, నరకు. ఆము. 1.9 ; **21.** తాల్చు, ధరించు. పాండు. 1.185 ; **22.** కలియు, కూడు, చేరు. పాండు. 2.80 ; **23.** తెచ్చుకొను. హంస. 1.27 ; అ.క్రి. **1.** అతిశయించు, విజృంభించు. వ్యాపించు. కు. సం. 5.651 ; **2.** పనికివచ్చు, చెల్లు, సాగు. భార. విరా. 4.197 ; **3.** అగు, ఏర్పడు. రం. రా. అయో. 121 పు. 29పం. **4.** ఉండు, నెలకొను. కవిక. పీఠి. 8 ; **5.** ఏర్పడు ; **6.** ఎంచు.

క. కొళ్, కొళు, కొళ్ళు. పొందు, దొంగిలించు, తీసికొనిపోవు, కోళ్. దోచుకొనటం ; కొడ ; కొళ్ళ-(కొవ్వ్-కొండ్-) ; తు. కొణుని ; త. కొళ్ (ళ్ -; ళ్ - వ్-.) తీసికొనిపోవు, పరిశీలించు, కలిగిఉండు, ఆక్రమించు, ఆలోచించు , మ. కొళ్క. పాత్రవలెపట్టుకొను, పొందు, క్రొట్టు, తెలియు. కొళ్. పట్టుకొనడం, కొనడం, తీసుకొనడం ; కొడ. కువిల్, (కువిడ్) మోయు, ధరించు ; కొం. కొళ్-/ కొణ్ - (కొడ్-). పెళ్ళాడు, మొదలుపెట్టు ; కుఇ. కొడ, కొను. తీసుకొను, లాగు ; కువి. కోడ్, కోడ్ట్. తీసుకొనడం ; కొలా. కొర్ - కొత్. తీసుకొనిపోవు, కోస్ - (కొస్త్ -) ; నా. కొయ్ - (కొర్ -). తెచ్చు, కోస్. తీసుకొను ; పో. చూ. మాల్తో. కోవ్. తీసుకొనిపోవు.

< మూ. ద్రా. *కొళ్ -/ కొట్-.

కొంగోలు రూ. చూ. కొనుగోలు¹. వి. కొనటం, క్రయం. **కొనిచను** స. క్రి. కొనిపోవు. పారి. 4.52 త. కొండుపో. తీసికొనిపోవు. **కొనితెచ్చిపెట్టుకొన్న తద్దినం** వి. అనవసరంగా కల్పించుకొన్న చిక్కు. **కొనితెచ్చు** స. క్రి. తీసికొనివచ్చు. కాశీ. 5.28. **కొనితెచ్చుకొను** స. క్రి. ఆపదలు మొ. వాటిని తనపై పడేట్లు చేసుకొను. **కొనిపించు** స.క్రి. కొనజేయు, విలువకు పుచ్చుకొనజేయు. **కొనిపెట్టు** స.క్రి. కొనిఇచ్చు, పిలిచిఇచ్చు. గంధ. 131. **కొనిపోవు** రూ.చూ కొంపోవు. స.క్రి. అపహరించు. తీసుకొనిపోవు. రాజ.చ. 2.31. క. కొండు హొగు ; త. కొలటుపో ; మ. కొంటుపో. **కొనియాట** చూ. కొనియాడు. వి. **1.** ఆచరించడం. భార. ఆరణ్య. 5.44 ; **2.** శ్లాఘనం. భార. ద్రోణ. 1.73 ; **3.** కొలవడం. హరి. ఉ. 7.52 ; **4.** ఆదరించడం. **కొనియాడు(-ఆడు)** స.క్రి. **1.** మెచ్చు, పొగడు, స్తుతించు. భార. ఆది. 7.246 ; **2.** గౌరవించు, ఆదరించు, పాటించు. భార. విరా. 2.52 ; **3.** అవలంబించు, ఆచరించు. భార. విరా. 1.179 ; **4.** కాపాడు, రక్షించు, పోషించు. భార. కర్ణ. 3.48 ; **5.** తలపోయు. భార. అను. 1.9 ; **6.** భజించు, సేవించు, కొలచు. భార. అను. 2.136. **కొనివచ్చు** అ.క్రి. తీసికొనివచ్చు. మను. 4.28 ; క. కొండబరు. తీసుకొనివచ్చు ; త. కొంటువ (-న్త్ -న్) ; మ. కొంటువరిక. **కొనుకొను** రూ. కొనుక్కొను, కొన్కొను. స.క్రి. వెలకుకొను. **కొనుక్కొను** రూ.చూ. కొనుకొను. స. క్రి. వెలకుకొను. **కొనుగోలు¹** రూ. కొంగోలు, కొన్గోలు. వి. కొనడం, క్రయం. **కొనుగోలు²** వి. (నాట్య) శబ్దోచ్చారణం. ప్రబంధ. 94. **కొనుచువచ్చు** రూ. కొన్చువచ్చు. స.క్రి. కొనితెచ్చు. **కొనుట** రూ.చూ. కొంట. వి. గ్రహించటం. **కొనుబడి** వి. కొనుగోలు, క్రయం. **కొనుమొదలు** వి. క్రయధనం, కొనడానికిచ్చిన సొమ్ము. పెట్టుబడిసొత్తు, అసలు. త. కొళ్ముతల్. వెల. **కొన్కొను** రూ.చూ. కొనుకొను. స.క్రి. వెలకుకొను. **కొన్గోలు** రూ.చూ. కొనుగోలు¹. వి. కొనటం. **కొన్చువచ్చు** రూ.చూ. కొనుచువచ్చు. స.క్రి. కొనితెచ్చు, తెచ్చు. **కొంట** రూ. కొనుట వి. కొనటం. భార. కర్ణ. 1.187. **కొన్నకాంత** వి. భార్య. **కొంపోవు** రూ. కొనిపోవు. స.క్రి. అపహరించు, తీసుకొనిపోవు. ప్రభా. 3.143.

కొమక వి. **1.** లోటు, కొరత ; **2.** దాసగు.

కొముజు రూ.చూ. కొణుజు. వి. పిదుజు, పసులదేహంలో చేరి రక్తాన్ని పీల్చే క్రిమి, గోమారి. హరి. పూ. 6.5.

కొనేరు అ.క్రి. వాడిపోవు.

కొన్కొను చూ. కొను.

కొన్గోలు చూ. కొను.

కొన్చువచ్చు చూ. కొను.

కొంట చూ. కొను.

కొంత వి. ఇంచుక, కొద్ది, కొలది. భార. ఆది. 6.188.

క. కొతె. స్వల్పత ; తు. కొంౘు. చిన్న ; త. కుఱై. తక్కువతనం ; కుఱైంత. తక్కువ, స్వల్పం ; మ. కుఱ తేకపోవటం ; కుఇ. గొంబె, గొంబెక. కొన్ని, కొంచెం.

కొంతపడి క్రి. విశే. కొద్దిగా.

కొంతపుమొగ్గరము చూ. కొంతము.

కొంతము వి. ఈటె, బల్లెం. కు.సం. 11.119.

సం. కుంత-. ఈటె ; ప్రా. కొంత. కుంత.

క. కొంత ; తు. కుంతం ; త. మ. కుంతం.

< ప్రా. కొంత-.

కొంతపుమొగ్గరము వి. కుంతాకారంగా ఉండే వ్యూహం. కు.సం. 11.91.

కొంతలము వి. ప్రాకారావయవం.

కొంతలి రూ.చూ. కొణతలి. వి. **1.** గుమ్మటంలాంటి పనిముట్టు ; **2.** ఒకరకం చిన్నరాట ; **3.** ఊడ్లె తాడు బిగింపుకు వేసే కొయ్య.

కొందఱు వి బ.వ. కొంతసంఖ్య గలవారు, కొంతమంది. భార. ఆది. 7.133.

కొందల¹ వి. తెల్లని మంచినీటి చేప.

కొందల² వి. లేతపసుపురంగు పూలుపూసే ఒక పెద్ద చెట్టు (Albizzia Thonpson).

కొందలపడు చూ. కొందలము.

కొందలపఋచు చూ. కొందలము.

కొండలపాటు చూ. కొండలము.
కొండలపెట్టు చూ. కొండలము.
కొండలమందు చూ. కొండలము.
కొండలము వి. **1.** క్షోభం, కలత. భార. విరా. 4.172 ; **2.** బాధ. భార. ద్రోణ. 2.247 ; **3.** సందియం, సంశయం. భాగ. 8. 225 ; **4.** నైచ్యం. విష్ణు పు. 2.126 ; **5.** విచారం. హరిశ్చ. 3.258.
సం. *గుండల-*. మద్దెలమోత ; ప్రా. *గొందల-*, *గుందల-*. హర్షసూచకమైన తుములధ్వని.
క. *గొందల* ; త. *కొంతళమ్*. కలత, సంక్షోభం.
< ప్రా. గొందల-.
కొండలపడు అ.క్రి. **1.** కలతపడు. భార. ద్రోణ. 2.292; **2.** దుఃఖించు, శోకించు. భాస్క.రా. **4**.266. **కొండలపఱచు** చూ. కొండలపడు. స.క్రి. కలతపెట్టు, ఏడిపించు. భార. విరా. 1.97. **కొండలపాటు** వి. కలత, సంక్షోభం. భార. విరా. 2.135. **కొండలపెట్టు** స.క్రి. **1.** కలత నొందించు, కలవరపెట్టు. మార్క. 6.72 ; **2.** బాధపెట్టు. హరి. పూ. 4.22. **కొండలమందు** అ.క్రి. దుఃఖించు. **కొండలించు** అ.క్రి. కలతపడు, ఉ.హరి. 4.25.
కొండలించు చూ. కొండలము.
కొండాక అవ్య. కొంతవరకు. వరాహ. 6.27.
< కొంత + దాఁక.
కొందు స.క్రి. **1.** పొడుచు. ఉ.రా. 7.456 ; **2.** నజ్జుగా నరకు.
క. కొత్తు. ముక్కలుగాచేయు, నరకు ; త. కొంతు (-ఇన్-వ్-). ముక్కలుచేయు, నరకు ; కొత్తు (ఇన్-వ్-). కరచు ; కుత్తు (-ఇన్-వ్-). పొడుచు, గుచ్చు, దూర్చు; మ. కొత్తుక. కొట్టు, పొడుచు, గుచ్చు, దూర్చు ; కుట్టుక. కొట్టు.
కొన్నకొంత చూ. కొను.
కొన్నాళ్లు వి.బ.వ. కొన్నిరోజులు, కొంతకాలం. సీలా. 3.25.
< కొన్ + నాళ్ళు.
కొన్ని రూ. కొన్-, కొని. విఐ. కొలది, కతిపయార్థకం. బసవ. 4 పు. 113 పం. భార. విరా. 2.29.
క. కుందు-. తగ్గు ; త. కున్ఱు. క్షీణత.
కొమ్న వి. పలువు ముడివేయటానికి కాడికి బిగించిన ఇనప కొక్కెం.
కొన్సేలు వి. మంత్రాంగ సభ.
పో. కొన్సెల్యు-. మంత్రాంగం ; స్పా. కొన్సిలియో. పాదిరి గుడికి సంబంధించిన సంఘం ; ఫ్రెం. కోన్సెయ్ ; ఇం. Council.
< పో. కొన్సేల్యు.
కొపారం రూ.చూ. కపారం. వి. పెంకు కప్పకముందున్న కప్పు చట్రం.
కొపిర రూ.చూ. కొప్పెర[3]. వి. **1.** వర్షంలో తడవకుండాను, మనిషి నెత్తిన పొట్టు పడకుండాను తలమీద వేసుకొనే గోనెగూడ ; **2.** గూడలాగ వేసిన మరత కంబళి ; **3.** ఇంటి కప్పుపై ఉన్న మొనదేలిన భాగం ; **4.** కట్టుబడిలో పొడుచుకొనివచ్చిన రాతిముక్క ; **5.** మొగరం రూపంలో ఉన్న గ్రామదేవత కొప్పు-.
కొపిరార్చి వి. తమలపాకార్చి, మధ్యభాగంలో గుమ్మటంలాగ ఉండి పై చివర మొనదేలి ఉండే ఆర్చి.
కొపురు వి. **1.** శిఖరం, కొండకొమ్ము. అచ్చ.రా. కిష్కిం. 102 ; **2.** ఉన్నతి. అచ్చ.రా. అరణ్య. 23.
సం. *గోపుర-*; ప్రా. *గోఉర-*; హిం. *గోపుర్*. నగర ద్వారం, స్వర్గ ద్వారం.
క. కుప్పె. గుట్ట ; త. కువటు. శిఖరం, చెట్టు, కొమ్మ; మ. కువటు. పర్వత శిఖరం; పర్జి. కుప్ప. చిన్న మిట్ట, చిన్నదిబ్బ.
< సం. గోపుర-.
కొపెర రూ.చూ. కొప్పెర[1]. వి. పెద్ద మూతిగల పాత్ర. కువ.చ. 1.41.
కొప్పరము పో.చూ. కొప్పు[1]. రూ. కొప్రము. వి. **1.** మూపు. ఉ. హరి. 6.108 ; **2.** శిఖరం. విఐ. ముమ్మరమైన, అధికమైన. దా.శ. 16.
సం. కూర్పర-. మోకాలి లేక మోచేతిచిప్ప.
తు. కొంప, కొంపె. గుట్ట ; త. కొప్పరమ్. మోకాలు, మోచేయి ; కొంద. కుప. ధాన్యరాశి ; పెం. కుప. గుట్ట ; కుపిలి. మట్టిదిబ్బ ; మంద. కుప. గుట్ట ; గద. కుప్ప. గుట్ట ; ఒల్లా. క్రొపె. గుట్ట ; బ్రా. కోప. భుజం.
కొప్పరించు రూ. కొప్పించు. అ. క్రి. **1.** విజృంభించు, అతిశయించు. ఉ.హరి. 4.256 ; **2.** కోపంచేత రోమాంచం కలదగు. ఉ.రా. 7.418 ; **3.** పళ్ళు ఇకిలించు. స.క్రి. **1.** నిండుగాపోయు. విప్ర. 3.28 ; **2.** వెక్కిరించు ; **3.** మించు ; **4.** పుటంవేయు ; **5.** నింపు ; **6.** చేరు ; **7.** ఉబ్బరించు. క. కుప్పు ; త. కువి. అతిశయించు ; కూవల్. ఆధిక్యం, అతిశయం ; మ. కువి. అతిశయించు ; పర్జి. కొప్పె. నిండుగాఉండు ; ఒల్లా. కోప్. నిండు ; కురు. ఖోపా ; మాల్తో. కొపె. గుట్ట, దొంతి. **కొప్పరింత** వి. **1.** అతిశయం, విజృంభణం, ముమ్మరం ; **2.** వెక్కిరింత.
కొప్పరాయి వి. ఆముపొయ్యికి పైభాగంలో ఉండేరాయి.
కొప్పరించు చూ. కొప్పరము.
కొప్పరింత చూ. కొప్పరము.
కొప్పి వి. గుండ్రంగా చేసిన గడ్డివామి.
కొప్పించు రూ.చూ. కొప్పరించు. అ.క్రి. కొప్పరించు.
కొప్పియ రూ.చూ. కుప్పె[2]. వి. మందుగుళిక, మాత్ర.
కొప్పిరిగి వి. కంబళి లేదా గోనెసంచి ముసుగు.
కొప్పు[1] వి. **1.** పురుషులసిగ, జుట్టుముడి. భార. ఆది. 7.44 ; **2.** వింటికొన, గనయం. భీమ. 5.95 ; **3.** కబరి స్త్రీల జుట్టు. దశా. 6.34 ; **4.** ఇంటికప్పు యొక్క ఊర్ధ్వ భాగం ఉన్నతస్థానం. చంద్రాంగ. 5.91 ; **5.** తల ; **6.** గోనె సంచి రెండుకొనల్ని ఒకచోటచేర్చి వర్షంలో తడవకుండా వేసుకొనే గూడవంటిది ; **7.** పర్వత శిఖరం ; **8.** దంతె తోలేటప్పుడు రెండుదాళ్ళమధ్య కోనుగా తేరిన మట్టిచాలు ; **9.** ఆర్చిలో నాభిరాయి బిగించేప్రదేశం.

క.త.మ. కొప్పు. సిగ, కేశపాశం ; గోం. ఖూపడ్ ; కుర. ఖోపా , కుఇ. కప ; మాల్తో.కొప.

కొవ్వుకఱ్ఱ వి. కొమరుగుజ్జు, వెనుగాడిని మోసే పెద్దగుజ్జు. కొవ్వుకఱ్ఱగుజ్జు వి. కొమరుగుజ్జు, వెనుగాడిని మోసే పెద్దగుజ్జు. కొవ్వుగఱ్ఱపీట (-కఱ్ఱపీట) వి. కొమరపీట, కొమరమీదిపీట. కొవ్వుగువ్వ వి. పక్షివిశేషం, కూకుడుగువ్వ. కొవ్వుగొలుసులు వి.బ.వ. ఆభరణ విశేషం, కొప్పుకురెండువైపుల పెట్టుకొనేగొలుసులు. కొవ్వుతోలు వి. దూదిపికేకొయ్య పనిముట్టు చివరి వంపుకు చుట్టిన తోలు. కొవ్వురాయి వి. గురుగులుకట్టించటానికి వాడేరాయి. కొవ్వులోకొలవి వి. మిక్కిలి తుంటరి. కొవ్వువల వి. తల వెంట్రుకల్ని బంధించే ముత్యాలసరం, జడబిళ్ళ. కళా. 7.66. కొవ్వువాసము వి. కొప్పుకువేసేవాసం వెనుబద్ద. కొవ్వుశీల వి. వాసాలను దూలాలకు బిగించే కొయ్యమేకు. కొవ్వునుడి రూ. కుప్పనుడి. వి. మూపురంమీదఉండే శుభప్రదమైన నుడి. కొప్పెక్కించు స.క్రి. పైకెత్తు, గౌరవించు. చంద్రాంగ. 5.91 <కొప్పు[1] + ఎక్కు +-ఇంచు[3]. కొప్పెత్తు అ.క్రి. పరాజితమై పారిపోడానికి సిద్ధపడు. <కొప్పు[1] +- ఎత్తు.

కొవ్వు[2] వి. నాట్యవిశేషం. కోపు. దశా. 7.1287.

పో.చూ. క. కుప్పె. దుముకు; పో.చూ. కుప్పళి పుణ, కుప్పాళిపుణె ; పో.చూ. త. కొప్పె. బాలక్రీడా విశేషం.

కొవ్వుమూరురాయి వి. కొప్పునూరు ప్రాంతం నుండి వచ్చే చలువరాయి.

కొప్పె రూ.చూ. కుప్పె[2]. వి. మందు ఉండ.

కొప్పెక్కించు చూ. కొప్పు[1].

కొప్పెత్తు చూ. కొప్పు[1].

కొప్పెర[1] రూ. కొపెర. వి. 1. కాగు, వెడల్పుమూతిగల చిన్నపాత్ర. జైమినీ భా. 4.110 ; 2. తలపుఱె. దశా. 8.157 , 3. కమండలం.

సం. కొర్పర-; ప్రా. కొప్పర-, కుప్పర. పాత్ర. క. కొప్పర, కొప్పరిగె. కాగు, నూనెఉంచుకొనే పాత్రవిశేషం ; తు. కొప్పరిగె. కాగు ; త. కొప్పరై, రాగి లేదా ఇత్తడి కాగు ; మ. కొప్పర.

<ప్రా. కొప్పర-.

కొప్పెర[2] రూ.చూ. కొబ్బెర. వి. చిప్పతీసిన టెంకాయ, నారికేళపేశం.

కొప్పెర[3] రూ. కొపిర. వి. 1. వర్షంలో తడవకుండాను, తూర్పార పోసే మనిషినెత్తిన పొట్ట దువ్వపడకుండాను తలమీద వేసుకొనేగూడ ; 2. గూడలాగ వేసిన గోనె గూడ ; 3. ఇంటికప్పుపైన ఉన్న మొనదేలిన భాగం ; 4. కట్టుబడిలో పొడుచుకొని వచ్చిన రాతిముక్క ; 5. మొగరం రూపంలోఉన్న గ్రామదేవత కొప్పు.

కొప్పెర[4] వి. ఆముదగ్గర పనిచేసేటప్పుడు కప్పుకునేఉన్ని కాలువ.

క్రొవము రూ.చూ. కొప్పరము. వి. శిఖరం. నీలా. 1.28.

కొబ్బరి రూ.చూ. కొబ్బెర. వి. 1. చిప్ప తీసిన టెంకాయ ; 2. నారికేళపేశం.

కొబ్బరికల్లు రూ.చూ. కొబ్బెరకల్లు. వి. నారికేళాసవం, కొబ్బరినుంచి తయారుచేసిన కల్లుపాక. కొబ్బరికాయ రూ.చూ. కొబ్బెరకాయ. వి. నారికేళఫలం. కొబ్బరికురిడి వి. ఎండిన కొబ్బరిగుంజు. కొబ్బరిగుంజు రూ.చూ. కొబ్బెరగుంజు. వి. కొబ్బరికాయలోని భక్ష్య పదార్థం. కొబ్బరిచిప్పె వి. బెల్లంపాకం పట్టి కొబ్బరి తురుమువేసి చేసే తినుబండారం. కొబ్బరిచెట్టు రూ.చూ. కొబ్బెరచెట్టు. వి. నారికేళవృక్షం (Cocosruciberra.) కొబ్బరిత్రాడు వి. కొబ్బరి పీచుతో పేనిన తాడు. కొబ్బరిదూది వి. మువ్వలో అకును అంటుకొని ఉండేదూది వంటిపదార్థం. కొబ్బరినార వి. టెంకాయపీచు, డొక్కపీచు. కొబ్బరినారచీర వి. నిలువు పోగులు తెలుపు, పేకపోగులు ఎరుపు రంగులు పెట్టినేసిన చీర. కొబ్బరినూనె రూ.చూ. కొబ్బెరనూనె. వి. కొబ్బరిముక్కల నుండి తీసినచమురు. కొబ్బరిపండు రూ.చూ. కొబ్బెరపండు. వి కొబ్బరికాయ, నారికేళం. కొబ్బరిపాలు వి. కొబ్బరిగుజ్జు నుండి పిండిన తెల్లని ద్రవం. కొబ్బరిపిట్టు వి. బియ్యంపిండి కొబ్బరిగుంజు కలిపి ఆవిరిలో వండే భక్ష్య విశేషం. కొబ్బరిపీచు వి. టెంకాయపైన ఉండే పీచు. కొబ్బరిపువ్వు రూ.చూ. కొబ్బెరపూవు. వి. మొక్కలు మొలచిన కొబ్బెరికాయలో ఉండవలె ఉండే మెత్తని పదార్థం. కొబ్బరిపూవు రూ.చూ. కొబ్బెరపూవు. వి. మొక్కమొలిచిన కొబ్బరికాయలో ఉండవలె ఉండే మెత్తని పదార్థం. కొబ్బరిబరికె వి. రాటిపై బద్దను బిగించి వాటిమధ్య బోర్లించి కట్టిన కొబ్బరి చిప్ప లేదా రేకు లేదా కఱ్ఱ చిప్ప. కొబ్బరిబెల్లము వి. కొబ్బరినుండి తయారుచేసిన బెల్లం. కొబ్బరిబొండము రూ.చూ. కొబ్బెరబొండము. వి. 1. పీచుతీయని (పలవని) కొబ్బరికాయ ; 2. లేతకొబ్బరికాయ. కొబ్బరియుండ (-ఉండ) రూ.చూ. కొబ్బెరయుండ. వి. కొబ్బరి, బెల్లం, బియ్యప్పిండితోకలిపి చేసే భక్ష్య విశేషం. కొబ్బరిలవుజు వి. బెల్లంపాకం పట్టి కొబ్బరి తురుము వేసి చేసే భక్ష్యం. కొబ్బరిసారాయి వి. కొబ్బరినుండి తీసినసారాయి. కొబ్బరి సిరకా వి. కొబ్బరిసారాయి. కొబ్బరీవెలగడిచీర మూడేసి రంగుల పోగులు పడుగు పేకలు పెట్టిన నేసిన గళ్ళచీర. <కొబ్బరి + ఈనెల చీర.

కొబ్బరీవెలగడిచీర చూ. కొబ్బరి.

కొబ్బెర రూ. కొప్పెర[2], కొబ్బరి, కొవ్వెర, గొబ్బరి. వి. 1. కొబ్బరికాయ, కొబ్బెరపండు. రామలిం.శ. 17. నీలా. 1.7 ; 2. కొబ్బరికాయలోని భక్ష్య పదార్థం. ప్రబంధ. 641.

క. కొబరి, కొబ్బరి. నారికేళం ; తు. కొప్పర, కొప్పరి, కొబరి, కొబ్బరి ; త. కొప్పరి, కొప్పరై ; మ. కొప్పర.

కొబ్బెరకల్లు రూ. కొబ్బరికల్లు. వి. నారికేళాసవం. కొబ్బెరకాయ రూ. కొబ్బరికాయ. వి. టెంకాయ. కొబ్బెర కుంచె వి. నేతనేసేటప్పుడు అప్పుడప్పుడు పడుగుకు గంజి పూయడానికి ఉపయోగించే కొబ్బరిపీచుతో చేసినకుంచె. కొబ్బెరగుంజు రూ. కొబ్బరిగుంజు. వి. కొబ్బరికాయలోని

భక్ష్య పదార్థం. (Cocuscvuciberra) కొబ్బెరచెట్టు రూ. కొబ్బరిచెట్టు. వి. టెంకాయచెట్టు, నారికేళవృక్షం. (Cocuscvuciberra.) **కొబ్బెరనూనె** రూ. కొబ్బరినూనె. వి. కొబ్బరినూనె, కొబ్బరిగుంజు నుండి తీసిననూనె. **కొబ్బెరపండు** రూ. కొబ్బరిపండు. వి. కొబ్బరికాయ. **కొబ్బెరపువ్వు** రూ.చూ. కొబ్బెరపూవు. వి. మొక్కమొలుస్తున్న కొబ్బరికాయలో ఉండవలె ఉండే మెత్తని పదార్థం. **కొబ్బెరపూవు** రూ. కొబ్బరిపువ్వు, కొబ్బరిపూవు, కొబ్బెరపువ్వు. వి. మొక్కమొలుస్తున్న కొబ్బరికాయలో ఉండవలె ఉండేమెత్తని పదార్థం. **కొబ్బెరబొండము** రూ. కొబ్బరిబొండము. వి. 1. పీచుతీయని కొబ్బరికాయ ; 2. లేత కొబ్బరికాయ. **కొబ్బెరయుండ** (-ఉండ) రూ. కొబ్బరియుండ. వి. కొబ్బరి, బియ్యపిప్పిండి బెల్లం కలిపిచేసే భక్ష్యవిశేషం.

కొమ[1] రూ.చూ. కొమ్మ[1]. వి. చెట్టు కొమ్మ, శాఖ.

కొమ[2] రూ.చూ. కొమ్మ[2]. వి. 1. స్త్రీ. విజయ. 1.33 ; 2. చెలి, సఖి. రసిక. 4.166 ; 3. భార్య

కొమర రూ. కొమరు[3], కొమిర[2], కొమిరి[1], కొమిరె[2], కొమెర, కొమెరి, కొమెరు, కొమెరె, కొ్రమ, కొ్రమె, కొవిరె. వి. పెద్దదూలాల మీద పిల్లదూలాన్ని నిలిపే కొయ్యముక్క, మేలుదూలం మీదిగుజ్జు.

కొమరకొయ్య రూ. కొమరుకొయ్య, కొమరుగొయ్య, కొమెరకొయ్య, కొమ్మరగుయ్య. వి. కొమరుగా ఉపయోగించే కర్ర. **కొమరగుజ్జు** రూ. కవడుగుజ్జు. వి. కొప్పుకర్ర గుజ్జు, వెనుగాడిని మోసే పెద్ద గుజ్జు. **కొమరదూలం** వి. కుంటదూలం, గోడమీదినుంచి దూలంమీదవేసే చిన్న దూలం. **కొమరపీట** రూ. కొమిరపీట, కొమెరపీట. వి. కొమరమీదిపీట, ఎనుగర్రపీట. **కొమరబడితె** వి. కొమరకొయ్య, కొమరగా వాడిన కొయ్య. **కొమరబల్ల** వి. కొమరమీది పీట. **కొమరిల్లు** వి. కొమరలు నాటిన పూరిల్లు. <కొమర + ఇల్లు.

కొమరస్వామి వి. కుమారస్వామి. యుద్ధమల్లుడి బెజవాడ శాసనం. క్రీ.శ. 898-934.

సం. కుమారస్వామిన్. స్కందుడు.

త. కుమారచామి. స్కందుడు.

<సం. కుమారస్వామిన్.

కొమరారు చూ. కొమరు[1].

కొమరాలు చూ. కొమరు[1].

కొమరిత రూ. కొమరితె, కొమర్త, కొమర్తె, కొమారిత, కొమారితె, కొమార్త, కొమార్తె, కొమెరిత. వి. కూతురు, కుమార్తె. పాంచాలీ. 2.31.

సం. కుమారీ. కూతురు ; పా. కుమారీ. కుమారికా ; ప్రా. కుమరీ, కుమారియా ; నే. కువారీ, కుమా. బాలిక ; ఒ. కుఅఁరీ, కౌఁరీ. కన్య ; హిం. కునాఁరీ ; పం. కఁవారీ, కువా. కుఅ, కమా. కన్య ; సిం. కుఆరీ. కన్య ; గు. కువఁరీ.

క. కుమారి, కువరె ; త. కుమరి.

<ప్రా. కుమరీ.

కొమరితె రూ.చూ. కొమరిత. వి. కూతురు.

కొమరిల్లు చూ. కొమర.

కొమరు[1] విశే. 1. మనోహరమైన, చక్కని. భార.ఆది. 2.26 ; 2. పడుచుదయిన. హర. 1.23; వి. 1. విధం. భార.విరా. 4.270 ; 2. మనోజ్ఞత, సొంపు.

సం. కూఽర-. అందమైన.

త. కొమ్మై. అందం. కుమరి. చిన్నమొక్క. మొ.

కొమరారు క్రి.విశే. బాగుగా, అందంగా. కు.సం. 1.98; అ.క్రి. వికసించు. <కొమరు[1] + ఆరు. **కొమరాలు** వి. 1. సుందరి. కు.సం. 6.15 ; 2. యువతి, జవరాలు. వేంక.పంచ. 4.234. <కొమరు[1] + ఆలు. **కొమరుతనము** రూ.చూ. కొమరు(దనము. వి. యౌవనం. **కొమరువా(డు** వి. యౌవనం. కకుత్స్థ. 4.26. **కొమరు(దనము** రూ. కొమరునతనము. వి. యౌవనం. కళా. 4.49. **కొమరుమిగులు** అ.క్రి. అందంగా ఉండు. **కొమరుంబ్రాయము**(-ప్రాయము) రూ. కొమరుఁబ్రాయము. వి. యౌవనం. కళా. 4.46. **కొమరు(బ్రాయము** రూ.చూ. కొమరుంబ్రాయము. వి. యౌవనం, చక్కదనం. నీలా. 3.10. **కొమరొందు** అ.క్రి. అందగించు. <కొమరు[1] + ఒందు. **కొమరొప్పు** అ.క్రి. 1. అందగించు ; 2. మేలగు. <కొమరు[1] + ఒప్పు.

కొమరు[2] రూ.చూ. కొమరు(డు. వి. కుమారస్వామి. ఆం.నా. సం. 1.7.

క. కువర, కొబర, కొమర, కొమార, కొవర, కోర. బాలుడు, యువకుడు, కుమారస్వామి, కొడుకు ; త. కుమారన్.

బహుశా ద్రావిడ భాషలనుంచి సంస్కృతంలోనికి ప్రతిదేయం కావచ్చు.

కొమరుడాలు వి. కోడి. **కొమరుసామి** వి. కుమారస్వామి. సం. కుమారస్వామిన్. **కొమరుసామితేరు** వి. కుమారస్వామి వాహనం, కోడి. **కొమరుసామిరథము** వి. కుక్కుటం. భీమ. 2.28. **కొమరేఱు** వి. పిఠాపుర సమీప గ్రామమైన కుమారారామంలో ఉన్న దివ్యవాహిని, స్వామిపుష్కరిణి. భీమ. 2.62. పో.చూ. త. కుమరియాఱు. కుమరినది. <కొమరు[2] + ఏఱు.

కొమరు[3] రూ.చూ. కొమర. వి. పెద్దదూలాలమీద పిల్లదూలాన్ని నిలిపే కొయ్యముక్కలు, మేలుదూలంమీది గుజ్జు.

కొమరుకొయ్య రూ.చూ. కొమరకొయ్య. వి. 1. ఇంటి వెనుకబద్ద కింది కురుజు మేలుదూలంమీది గుజ్జు ; 2. కొమరుగా ఉపయోగించే కర్ర. **కొమరుగర్ర**(-కర్ర) రూ. కొమిరెకర్ర. వి. కొమరగా వాడిన కర్ర. **కొమరుగొయ్య** రూ.చూ. కొమరకొయ్య. వి. కొమరుగా ఉపయోగించిన కర్ర.

కొమరు(డు రూ. కొమరు[2], కొమారు(డు. 1. పుత్రుడు, కొడుకు. రం.రా.బాల. 12 పు. 24 పం. ; 2. పురుషుడు, మగవాడు. విక్ర. 3.78 ; 3. కౌమారవయస్కుడు. ఆం.భా. 2.118 ; 4. కుమారస్వామి. ఆం.భా. 1.44.

సం. కుమార- పుత్రుడు, స్కందుడు ; ప్రా. కుమర-. బాలుడు, యువరాజు, అవివాహితుడు ; జై.మహా.

కుమర-; శౌ. కుమార; మా. కుమాల; అమా. కువర. యువరాజు; పా. కుమార.

క. కువర, కొమర, కౌమార, కోర. బాలుడు, పడుచువాడు, కొడుకు. యువరాజు; త. కుమరన్. యువకుడు, కుమారస్వామి.

<ప్రా. కుమర-.

కొమరె రూ.చూ. కొమిరె¹. వి. అప్పుడే యౌవనం పొడమిన స్త్రీ, జవ్వని.

కొమరేఱు చూ. కొమరు².

కొమరొందు చూ. కొమరు¹.

కొమరొప్పు చూ. కొమరు¹.

కొమర్త రూ.చూ. కొమరిత. వి. 1. కూతురు; 2. ఆడపడుచు.

కొమర్తె రూ.చూ. కొమరిత. వి. 1. కూతురు; 2. ఆడపడుచు.

కొమారి రూ.చూ. కొమిరె¹. వి. స్త్రీ, యువతి. చంద్రాంగ. 4.191.

కొమారిత రూ.చూ. కొమరిత. వి. పుత్రిక, కూతురు. పాంచాలీ. 2.10.

కొమారితె రూ.చూ. కొమారిత. వి. కూతురు.

కొమారుఁడు రూ.చూ. కొమరుఁడు. వి. 1. పురుషుడు, మగవాడు. కళా. 3.130; 2. కుమారుడు, పుత్రుడు. సారంగ. 2.85.

కొమార్త రూ.చూ. కొమరిత. వి. 1. కన్య. కువల. 2.28; 2. కూతురు.

కొమార్తె రూ.చూ. కొమరిత. వి. కూతురు.

కొమి రూ.చూ. కొమ్మి¹. వి. మెరుపుగల నల్లని ఆకులుండే ఒక తీగ, కొండపాపటతీగ (Chomelia Asialica).

కొమిర¹ వి. 1. బాలుడు; 2. కుమారుడు; విశే. లేప్రాయానికి సంబంధించిన.

సం. కుమార-. కొడుకు.

<సం. కుమార-.

కొమిర² రూ.చూ. కొమర. వి. పెద్ద దూలాలమీది పిల్ల దూలాన్ని నిలిపే కొయ్యముక్క, మేలుదూలంమీది గుజ్జు.

కొమిరపీట రూ.చూ. కొమరపీట. వి. కొమరమీది పీట, వెనుగర్రపీట.

కొమిరి¹ రూ.చూ. కొమర. వి. పెద్దదూలాలమీద పిల్లదూలాన్ని నిలిపే కొయ్యముక్క. మేలుదూలంమీది గుజ్జు.

కొమిరి² రూ. కొమురు. వి. దున్నకం సరిగా కలియని నేల.

కొమిరె¹ రూ. కొమరె, కొమారి. వి. 1. యువతి. విక్ర. 2.245; 2. కూతురు, పుత్రిక. వసు. 3.105; 3. స్త్రీ. శుక. 1.375; 4. కౌమార వయసులో ఉన్న స్త్రీ. ఆం.బా. 2.106; విశే. యౌవనం కల. ఆము. 4.35.

సం. కుమారీ. బాలిక, కన్య; ప్రా. కుమరీ.

<ప్రా. కుమరీ.

కొమిరె² రూ.చూ. కొమర. వి. 1. పెద్దదూలాలమీద పిల్లదూలాన్ని నిలిపే కొయ్యముక్క; 2. మోటబావిపై దోర్నపట్టెకు ఆధారంగా ఉండే గుంజ; 3. సిడెమానుకు ఆధారంగా నేలలో పాతిన కొయ్య.

కొమిరెకఱ్ఱ రూ.చూ. కొమరుగఱ్ఱ. వి. కొమరుగా వాడిన కఱ్ఱ.

కొమిరెగొయ్యలు వి.బ.వ. గొర్తికొయ్యల్లాగ ఉండే మూడు చుక్కలు, ఆరుద్రానక్షత్రం.

కొమురు రూ.చూ. కొమిరి². వి. 1. దున్నకం సరిగా కలియని నేల; 2. రెండు చాళ్ళమధ్య కోనుగా తేరిన మట్టి చాలు.

కొమెర రూ.చూ. కొమర. వి. పెద్దదూలాలమీద పిల్లదూలాన్ని నిలిపే కొయ్యముక్క, మేలుదూలంమీది గుజ్జు.

కొమెరకొయ్య రూ.చూ. కొమరకొయ్య. వి. కొమరగా ఉపయోగించే కఱ్ఱ.

కొమెరగోడ వి. చుట్టుగోడలమీద ముక్కోణం ఆకారంలో కట్టిన పక్కగోడ.

కొమెరత రూ.చూ. కొమరిత. వి. సుకుమారి, కొమ్మ.

కొమెరపీట రూ.చూ. కొమరపీట. వి. కొమరమీది పీట, వెనుగఱ్ఱపీట

కొమెరి రూ.చూ. కొమర. వి. పెద్ద దూలాలమీద పిల్ల దూలాన్ని నిలిపే కొయ్యముక్క, మేలుదూలంమీది గుజ్జు.

కొమెరు రూ.చూ. కొమర. వి. పెద్ద దూలాలమీద పిల్లదూలాన్ని నిలిపే కొయ్య, మేలుదూలంమీది గుజ్జు.

కొమెరె రూ.చూ. కొమర. వి. పెద్ద దూలంమీద పిల్ల దూలాన్ని నిలిపే కొయ్య.

కొంప వి. 1. ఇల్లు. క్రీడా. 265; 2. అల్పగృహం, రామా. 7.7.

క. కొంపె. గుడిసె, చిన్నగ్రామం; తు. కొప్ప. గుడిసె; పో.చూ. త. కుప్పమ్. జాలరులు మొ. వారు నివసించే పల్లె; కుఇ. కుంబు. ఇల్లు; ప్రాం. ఖంపా. గడ్డితో నేసిన ఇల్లు.

కొంపకునిప్పుపెట్టు స.క్రి. కొంప ముట్టించు, నాశనం చేయు. కొంపకూల్చు స.క్రి. కుటుంబానికి అపాయం కలగజేయు, చెరచు. కొంపగుండమగు అ.క్రి. కొంపగుల్ల అగు, సర్వనాశనమగు. కొంపగుల్లచేయు స.క్రి. కొంపకూల్చు. కొంపగూలు(-కూలు) అ.క్రి. ఇల్లు కూలిపోవు, ఇంటిపని చెడు. కొంపచెఱచు స.క్రి. సర్వనాశనం చేయు. శుక. 3.95. కొంపచెఱుపు వి. కొంప చెరచేవాడు, పలుగాకి, దుష్టుడు. హంస. 5.113. కొంపతీయు రూ. కొంపదీయు. స.క్రి. నాశనంచేయు. కొంపదీయు(-తీయు) రూ.చూ. కొంపతీయు. స.క్రి. నాశనంచేయు. కొంపవట్టేటిలోఁగట్టు(-కట్టు) స.క్రి. కూడనిపనిచేయు. కొంపపోవు అ.క్రి. నాశనమొందు. కొంపమీదపడితిను అ.క్రి. ఒకరి ఇంటచేరి వారి తిండితో బతుకు. కొంపముంచు స.క్రి. 1. సర్వనాశనంచేయు; 2. పాడుచేయు; 3. కుటుంబానికి అపాయం కలుగచేయు. కొంపమునిగిపోవు అ.క్రి. జరుగకూడనిది జరుగు. కొంపమునుగు అ.క్రి. పూర్తిగా నాశనమగు. కొంపమ్ముకొను స.క్రి. ఉన్న ఆస్తిపాస్తులను పాడుచేసుకొను. < కొంప + అమ్ముకొను. కొంపలంటుకొను అ.క్రి. విపరీతమైన ఆపదగాని నష్టంగాని కలుగు. <కొంప + -లు + అంటుకొను. కొంపలార్చు స.క్రి. కొంపతీయు, చెరచు. <కొంప + -లు + ఆర్చు. కొంపలార్పు స.క్రి. కొంపలుతీయు, ఇతరుల్ని నాశనం చేయు. కొంప + -లు + ఆర్చు. కొంపలుకాల్చు స.క్రి.

ఇతరుల్ని నాశనంచేయు. కొంపలుముంచు స.క్రి. ఇతరుల్ని నమ్మించి సర్వనాశనంచేయు. కొంపలుముట్టించేకొరివి వి. తగాదాలు పెట్టేరకం మనిషి. కొంపాగోడు వి. ఆస్తిపాస్తులు.

కొంపాగోడు చూ. కొంప.

కొంటి వి. నారు, వరిమొలకలు.

కొంపోవు చూ. కొను.

కొమ్మ[1] రూ. కొమ[1]. **1.** శాఖ. భార. ఆది. 4.21 ; **2.** కోట గోపురం మొ. వాటి శిఖరం, శృంగం. విక్ర. 7.183 , **3.** చెక్కమీద చెక్కిన తీగ.

క. కొంబు, కొంబె. చెట్టుకొమ్మ ; కొడ. కొంబ్. త. కొంపు. కొమ్మ ; మ. కొంపు. కొమ్మ ; కొం. కొఎ్మ ; కువి. కోమ ; కొలా. కొమ్.

కొమ్మచెట్టు వి. వృక్షవిశేషం (ceropegia tuberosa). కొమ్మటెంకిమెకము వి. కోతి. కొమ్మంట్లు వి.బ.వ. కొమ్మను అతికించి పెంచిన కొత్త మొక్కలు. <కొమ్మ[1] + అంటు + -లు. కొమ్మతెగులు వి. మిరపకొమ్మలు ఎండిపోయే తెగులు. కొమ్మతొక్కు స.క్రి. కొమ్మంట్లు కట్టు. కొమ్మత్రిమ్మరి వి. కోతి, వానరం. అచ్చ.రా.యు. 1.123. వ్యు. కొమ్మలవెంట తిరిగేది. కొమ్మదాఁటుమెకము వి. కోతి. వేంక.ఆం. 4.95. కొమ్మదాసరి వి. ఊరినడిమి చెట్టెక్కి బిచ్చం కోసం కేకలువేసే ఒక జాతి దాసరివాడు. కొమ్మపురుగు వి. కాయధాన్యాల్ని తినే పురుగు. కొమ్మమెకము వి. శాఖామృగం, వానరం, కోతి. అచ్చ.రా.కిష్కిం. 8. వ్యు. కొమ్మలమీద ఉండే మృగం. కొమ్మలుపోవు రూ.చూ. కొమ్మలువోవు. అ.క్రి. అతిశయిల్లు. కొమ్మలువోవు (- పోవు) రూ. కొమ్మలుపోవు. అ.క్రి. అతిశయిల్లు. నిర్వ.రా. 8.78. కొమ్మవిడచు స.క్రి. చెట్లకు కొత్తకొమ్మలు పుట్టు. కొమ్మవేయు అ.క్రి. చెట్లకు కొత్తకొమ్మలు తొడుగు. కొమ్మసాగు అ.క్రి. కొత్తకొమ్మలు తొడుగు. కొమ్మెక్కికూర్చుండు అ.క్రి. ప్రాధేయపడేకొలది బిగువుచూపు.

కొమ్మ[2] రూ. కొమ[2], కోమ2. వి. **1.** ఆడది, స్త్రీ. మను. 6.18 ; **2.** భార్య ; **3.** కన్య.

త. కొంపన్ - అర్. స్త్రీ. మొక్కరెమ్మవలె బలహీనమైనది, కొమ్మై. యువతి, అందం, యువతి వక్షస్థలం; కొలా. కొమ్మల్, కొమ్మళ్. కూతురు.

కొమ్మకారుగుల్ల వి. శంఖరి, ఎదకత్తె, జార్పుడుగత్తె.

కొమ్మ[3] వి. గొరివిచెట్టు, తెల్లనిపూలుపూసే ఒకానొక చెట్టు (Ixora paciflora).

కొమ్మంటరేవులు చూ. కొమ్మ[1]. వి.బ.వ. ఆముగోడల పక్కనుంచి, కొమ్మరేవు వెంబడి అటు ఒకటి ఇటు ఒకటి సందులు వచ్చేలాగ కట్టిన రేవులు.

కొమ్మవగొట్టిపిండిచెట్టు వి. పూతికచెట్టు (Basella Cordifolia).

కొమ్మవగొలిమిడి వి. మూలఫల.

కొమ్మవగోర వి. వృక్షవిశేషం, ఉవల భేదకం, కొండపిండిచెట్టు.

కొమ్మవఁటి చూ. కొమ్ము.

కొమ్మవరఁటి చూ. కొమ్ము.

కొమ్మరగొయ్య (- కొయ్య) రూ.చూ. కొమరకొయ్య. వి. కొమరగా ఉపయోగించే కర్ర.

కొమ్మి[1] రూ. కొమి. వి అడవిలో పెరిగే ఒక ఫలవృక్షం, దీని చువ్వలు హౌణక (గాదె) అల్లడానికి ఉపయుక్తం. కళా. 3.69 (Chomelia asiatica).

త.మ. కొమ్మి.

కొమ్మి[2] వి. మత్స్యవిశేషం.

కొమ్మిసొర వి. ముఖభాగంలో రంపం వంటి కొమ్ము గల చేప.

కొమ్మి[3] వి. ఎర్రగోరింటచెట్టు మెరిసే ఆకులు కలిగి పొదలాగ పెరిగే ఒక చెట్టు (webera corymbosa).

కొమ్ము వి. **1.** పశుశృంగం, విషాణం. భార. ఆది. 7.99; **2.** ఏనుగుదంతం. కు.సం. 4.121. **3.** కొమ్మ, వృక్షశాఖ. నిర్వ.రా. 10.71 ; **4.** బలం, సేన. భాగ. 10 పూ. 187 ; **5.** కొమ్ముబూర, వాద్యవిశేషం. భాగ. 10 పూ. 725; **6.** ఉత్సాహం. భాగ. 10 పూ. 1144 ; **7.** విల్లు, కావడి మొ. వాటికొన. భీమ. 4.134 ; **8.** చెరువుకొన, కలుజు, మరిగొమ్ము. **9.** శివరా. 3.102 ; **10.** పందికోర, వరాహ, దంష్ట్ర.పారి. 1.49; **11.** బాలచంద్రరేఖలోని రెండు కొనల్లో ఒకటి. కాశ. 3.149; **12.** కోట శృంగం, కోట కొమ్మ. మొల్ల. 1.4; **13.** సొర మొ. చేపలకు ముఖభాగంలో ఉండే రంపం వంటి అవయవం. దశా. 1.289 ; **14.** పల్లకి మొ. వాటికి ముందు, వెనకఉండే దండె. రాజ.వి. 2.43 ; **15.** హల్లుకు చేర్చే ఉకారం యొక్క చిహ్నం. అప్ప. 4.49; **16.** పర్వతశిఖరం. అచ్చ. రా. యు. 2.41 ; **17.** చర్మకారుడు కొవ్వునుంచుకొనే పాత్ర; **18.** పనువు మొ. వాటి పొదపైనదంత; **19.** గొడ్లవాడు బందం తగిలించుకోడానికి అమర్చిన వంక కొయ్య; **20.** కోజేరు వేసినపుడు ఏడికోలకొన అరిగిపోకుండా అతుకు వేసిన కొయ్యముక్క లేదా ఇనపముక్క; **21.** బండిచక్రంలో నిలువపట్టె; **22.** కుమ్మరాములో గోడ చివరి అంచు, కోపు; **23.** ఇటిక అచ్చును పట్టుకోడానికి పెట్టే పిడి; **24.** ఊడ్తె తాడు తగిలించి బిర్రుపెట్టే వంగల కొయ్య ; **25.** పడుగుపై పోగులకు కిందిపోగులకు మధ్య నుండి చేత్తో విసిరే, గేదెకొమ్ముతో చేసిననాడి.

క. కొంబు. కొమ్ము, దంతం; కొడ. కొబ్ -. కొమ్ము, కొమ్మ ; తు. కొంబు. కొమ్ము, చెట్టుకొమ్ము ; త. కొంపు. ఏనుగు దంతం, కొమ్మ, కొమ్ము, గొట్టం, పల్లకీ, దండం; మ. కొంపు. దంతం, కొమ్ము, కొమ్ముబూర ; కొ. కుబ్. కొమ్ముబూర ; కొండ. కొఎ. కొమ్మ, కొమ్ము ; కువి. కోయు. కొమ్ము, కొమ్మ, కొమ్ము, శృంగం ; కొలా. కొమ్. వృక్షశాఖ, కొమ్ము ; నా. కొమ్మ్. కొమ్ము.

కొమ్మనఁటి రూ.చూ. కొమ్మనరఁటి. వి. కొమ్మలవలె ఉండే కాయలుగల అరటి, కదళీ విశేషం. రసిక. 1.64. <కొమ్ము + అనఁటి. కొమ్మనరఁటి రూ. కొమ్మనఁటి. వి. కదళీవిశేషం. శృం.నై. 6.139 (Musaparadisiaca). కొమ్ముఆట వి. కండెఆట, నేతనేసేటప్పుడు కండె అమర్చిన నాడి కుడి ఎడమలకు వస్తూ పోతూ ఉండటం. కొమ్ముఇగ్గ

స.క్రి. పడుగుపోగులకు మధ్యగుండా పేకదారపు కండెగల నాడి ఒకవైపునుంచి మరొకవైపుకు పారేట్టు చేయు. **కొమ్ముఇనాం** వి. యుద్ధంలో కొమ్ముబూర ఊదిన వారికిచ్చే బహుమతి. **కొమ్ముకదుపు** వి. నాడెగాడి, నాడెలో పేకదారం కండెకు అమర్చేసందు. **కొమ్ముకంది** వి. కందుల్లో ఒకరకం (Candianss indicus). **కొమ్ముకళింగ** వి. చెరువులో ఎక్కువగా ఉన్ననీరు పొర్లిపోవడానికి కట్టకు పల్లంగా ఉన్న చివరకట్టిన రాతి కట్టడం. **కొమ్ముకసింత** వి. ఒకానొక వృక్షం (Carsia Sophera). **కొమ్ముకాకర** వి. ఒకజాతి కాకర, కారవేల్లవిశేషం (Memoldia charantia). **కొమ్ముకాచు** అ.క్రి సహాయంగా ఉండు. **కొమ్ముకాటు** వి. పంది. **కొమ్ముకాడు** వి. 1. పంది, వరాహం. సిం. ద్వా. 8.19 ; 2. అగసాలె, కంసాలి. వసు. 1.62 ; 3. కొమ్ము బూర ఊదేవాడు, మాతంగసదృశుడైన ఒక జాతివాడు. ఆం.భా. 2.289. **కొమ్ముకుచ్చులు** వి.బ.వ. ఎద్దుమొగాన వేలాడేట్టు కొమ్ములకు కట్టిన కుచ్చులు. **కొమ్ముకుప్పెలు** రూ. కొంకుప్పెలు, వి.బ.వ. స్త్రీలు జడలో ధరించే ఆభరణ విశేషం. **కొమ్ముకొట్టేగుణం** వి. ఇతరులను మోసంచేసే అలవాటు. **కొమ్ముకొయ్య** వి. నర్సేటప్పుడు బిందె కుండలు మొ. వాటికి పూజలుకొట్టటానికి ఎద్దుకొమ్ముతో చేసిన అచ్చు. **కొమ్ముగజ్జెలు** వి.బ.వ. ఎద్దుకొమ్ములకుకట్టి నొసటి మీదకు పడేట్టు కట్టిన చిరుమువ్వల పట్టెడలు. **కొమ్ముగుడిసె** రూ.చూ. కొమ్ముగొడిసె. వి. 1. గొడ్ల కొమ్ములో పుట్టే వ్రణం; 2. కొమ్ములో పురుగుపుట్టి తొలవడం. **కొమ్ముగురిసె** వి. 1. కొమ్ముగొడిసె, కొమ్ములో పుట్టేవ్రణం ; 2. కొమ్ము లో పురుగుపుట్టి తొలవడం. **కొమ్ముగొడిసె** రూ. కొమ్ము గుడిసె. వి. 1. గొడ్ల కొమ్ములో పుట్టే వ్రణం; 2. కొమ్ములు పురుగుపుట్టి తొలవడం. **కొమ్ముగొలుసు** వి. 1. కొమ్ముగొడిసె, కొమ్ములో పుట్టే వ్రణం; 2. కొమ్ములో పురుగుపుట్టి తొలవడం. **కొమ్ముచిక్కుడు** వి. తోటల్లోను పెరళ్ళలోనూ పెంచే చిక్కుడుజాతికి చెందిన పైరు (Dolichostypicus). **కొమ్ముచిమ్ము** స.క్రి. పడుగుపోగుల మధ్యగుండా పేకదారపు కండెగల నాడెను ఒక వైపునుంచి మరొకవైపుకు విసురు. **కొమ్ముచీల** వి. ఏడిచీల కొన అతుకు. **కొమ్ముచేప** వి. ఒకానొక ఆరచేప, శృంగి. **కొమ్ముచొలు** రూ.చూ. కొమ్ముచోలు. వి. ముఖ భాగంలో రంపంవంటి కొమ్ముగల ఒకరకం బొరచేప. **కొమ్ముచోలు** రూ. కొమ్ము చొలు. వి. ముఖభాగంలో రంపంవంటి కొమ్ము ఉన్న చేప. కు.సం. 11.160. **కొమ్ముటుడుము** వి. కొమ్ముగల ఉడుము. మను. 4.53. <కొమ్ము + ఉడుము. **కొమ్మేనుగు** వి. మగఏనుగు, పురుషగజం. హర. 3.25. <కొమ్ము + ఏనుగు. **కొమ్ముతొల్ల** వి. 1. కొమ్ముగొడిసె, కొమ్ములో పురుగులుపడి తొలవడం ; 2. ముక్కు వెంబడి నీళ్ళు కారడం. **కొమ్ముతేజి** వి. ఎద్దు, వృషభం. పాండు. 1.165. **కొమ్ముదారు** (-తారు) వి. తోలు, నూలు, వెంట్రుకలు మొ॥ వాటితో పేని కొమ్ములు రెంటికి అడుగువైపున కట్టే తాడు. **కొమ్ముదుక్కి** వి. చాలువెంటచాలు పట్టి దున్నటం. **కొమ్మునాడె** వి. నేతనేసేటప్పుడు పడుగుపై పోగులకు కింది పోగులకు మధ్య పేకదారం కండె అమర్చివేసే పనిముట్టు, గేదెకొమ్ముతో చేయబడిన, చేత్తో విసిరే నాడి. **కొమ్మువగ్గం** వి. ఎడ్లకొమ్ములకు మేడికి కలిపికట్టి ఎడ్లను మలపటానికి ఉపయోగించే చేంతాడు. **కొమ్మువట్టు** అ.క్రి. బాకాఊదు. **కొమ్మువనస** వి. ఒకరకం పనస. **కొమ్మువరి** వి. 1. కొమ్ములో పురుగులుపడి తొలవడం; 2. ముక్కులో నీళ్ళు కారడం. **కొమ్ముపారు** అ.క్రి. నేతనేసేటప్పుడు పడుగులో నాడె ఒక వైపునుంచి మరొకవైపుకు వెళ్ళు. **కొమ్ముపాలికాడు** వి. కొమ్ముపాలుకు పనిచేసేవాడు. **కొమ్ముపాలు** వి. ఆసామి ఎద్దులలో తనది ఒక ఎద్దు కలసి సాగుచేసే రైతు పంటలో ఎనిమిదోవంతు తీసుకొనే ఏర్పాటు. **కొమ్ముపాలేరు** వి. కొమ్ము పాలుకు పనిచేసే పాలేరు. **కొమ్ముపురుగు** వి. ఎన్నెమ్మ పురుగు, కొబ్బరిచెట్టు పువ్వుతొలిచి గెలలకు హానిచేసే పురుగు. **కొమ్ముపూస** వి. మరనాడిలో కండెపోగు బయటకి రావడానికి బెజ్జం చేసి బిగించిన గాజుపూస. **కొమ్ముపెండె** వి. గరిసెల మీద అల్లినపెండె. **కొమ్ముపెసర** వి. ఒకజాతి పెసర, సస్యవిశేషం. **కొమ్ముపెసలు** వి.బ.వ. ఒకరకం పెసలు. **కొమ్ముపొట్ల** రూ. కొమ్ముపొళ్ళ. వి. ఒకరకం పొట్ల, కన్యాకుబ్జం. **కొమ్ముపొళ్ళ** రూ.చూ. కొమ్ముపొట్ల. వి. ఒకరకం పొట్ల. **కొమ్ముబీర** వి. వానాకాలంలో పెరళ్ళలోనూ, మెట్టపొలాల్లోను పెంచే ఒకరకం బీర (Luffaacutangula). **కొమ్ముబుడ్డి** వి. పొడవుగా ఉండే ఒకరకం చిచ్చు బుడ్డి, మామిడాకుబుడ్డి. **కొమ్ముబూర** వి. కొమ్ములాగ ఉండే బూర, వాద్యవిశేషం. **కొమ్ముబెండ** వి. పెరళ్ళలోనూ, సారవంతమైన తోటల్లోనూ, పెరిగే బెండజాతిలో ఒకరకం (Hitriscus csulentus). **కొమ్ముమాచకమ్మ** రూ. కొమ్ము మాసకమ్మ. వి. రొమ్ములుగల మాచకమ్మ, స్తనాలు ఉండి రజస్వలకాని స్త్రీ. **కొమ్ముమాదు** వి. ఒకానొక వృక్షం. **కొమ్ముమాద** రూ. కొమ్ముమోద. వి. తలలో పుండు పుట్టి అయిదారు నెలల్లో కొమ్ము వాడిపోవడం. **కొమ్ముమాసకమ్మ** రూ.చూ. కొమ్ముమాచకమ్మ. వి. రొమ్ములున్న మాచ కమ్మ, రొమ్ములుండి రజస్వలకాని స్త్రీ. **కొమ్ముముల్లు** వి. నాడెముల్లు, నాడెలో పేకదారంకండెగుచ్చే ఇనపముల్లు. **కొమ్ముమోద** రూ.చూ. కొమ్ముమాద. వి. తలలో పుండు పుట్టి అయిదారు నెలల్లో కొమ్మువాలిపోవడం. **కొమ్మురేవు** వి. ఆము గోడకు కొమ్ములాగపెట్టిన రంధ్రం. **కొమ్ములక్క** వి. సువాసననిచ్చే ఒకరకం నేపాళం జాతిచెట్టు (Croton aromaticus). **కొమ్ములగొర్రె** వి. 1. అరుదుగా కొమ్ములు మొలిచిన గొర్రె ; 2. అపూర్వవిషయం. **కొమ్ములయుడుము** (-ఉడుము) వి. కొమ్ములుగల ఉడుము. మను. 4.53. **కొమ్ములాడు** వి. 1. పంది, అడవిపంది. కకుత్స్థ. 4.77 ; 2. ఏనుగు. **కొమ్ములాడె** వి. కొమ్మునాడె. **కొమ్ములుగలవేలుపు** రూ.చూ. కొమ్ములుగలవేల్పు. వి. విఘ్నేశ్వరుడు. **కొమ్ములుగలవేల్పు** రూ. కొమ్ములుగలవేలుపు. వి. విఘ్నేశ్వరుడు. రాజ. చ. 1.5. **కొమ్ములుచివ్వు** స.క్రి. పౌరుషాలు ఎక్కించు. **కొమ్ములుచూపి గేదెబేరమాడు** అ.క్రి. విషయం అంతా చెప్పకుండా వ్యవహారం సాగించు. **కొమ్ములుచూపు** రూ.చూ. కొమ్ములుసూపు. అ.క్రి. 1. కొమ్ములువేయు ;

2. ఎదిరించు. కొమ్ములుతిరుగు అ.క్రి. గొప్పకీర్తిని సంపాదించు. కొమ్ములుమొలచు అ.క్రి. గొప్పవాడగు, ఆధిక్యం కలుగు. కొమ్ములువచ్చు అ.క్రి. 1. ఆధిక్యం పొందు ; 2. గొప్పవాడగు. కొమ్ములుసూపు (- చూపు) రూ. కొమ్ములు చూపు. అ.క్రి. 1. అలక్ష్యంచేయు. కు.సం. 5.166 ; 2. కొమ్ములు వేయు, పొడవవచ్చు. విక్ర. 1.156. కొమ్మువాటు వి. నేతనేసేటప్పుడు పడుగుపై పోగులకు కింది పోగులకు మధ్య పేకదారం వచ్చేటట్లు నాడె వెయ్యటం. కొమ్మువాటుఇగ్గు స.క్రి. వాటులాగు, నేతపడుగులో పేకదారం పడటానికి మరమగ్గం కుచ్చుగుంజు. కొమ్మువాటేయు స.క్రి. వాటేయు, పడుగుపోగుల మధ్యనుంచి పేకదారపు కండెగలనాడి ఒకవైపునుంచి మరొకవైపుకు పోయేట్టుచేయు. <కొమ్మువాటు+వేయు. కొమ్మువా(డు వి. 1. ఏనుగు ; 2. అడవిపంది ; 3. హరిజనుడు (వ్యు. కొమ్ముబూర ఊదేవాడు). కొమ్మువాలుడు వి. 1. కొమ్ములో పుట్టేవ్రణం ; 2. కొమ్ములో పురుగుపట్టి తొలవడం. కొమ్ముసజ్జ వి. 1. ఒకరకం ఆహారధాన్యం (Permisetum typhoidem). కొమ్ముసుత్తె వి. రాతిపనివాళ్ళువాడే ఒకరకం సుత్తి. కొమ్ము సుద్దులు వి.బ.వ. సంకేతవృత్తాంతాలు. కొమ్ముసెనగ వి. మెట్టలో పండే ఒకరకం పప్పుదినుసు (Cicer arietinum). కొమ్మూరిదాసరి వి. ఒకజాతి వైష్ణవుడు.

కొమ్మూరిదాసరి చూ. కొమ్ము.

కొమ్మెక్కికూర్చుండు చూ. కొమ్మ¹.

కొమ్మేయు చూ. కొమ్ము. స.క్రి. పడుగుపోగుల మధ్యనుండి పేకదారపు కండె ఒకవైపునుండి మరొకవైపుకు పారేట్టు చేయు.

కొ్రమ రూ.చూ. కొమర. వి. పెద్దదూలాలమీద పిల్లదూలాన్ని నిలిపే కొయ్యముక్క, మేలుదూలంమీదిగుజ్జు.

కొ్రమాకొట్టు చూ. కొ్రమ. వి. కొమరగుజ్జులోని ఒక కొయ్య.

కొ్రమె రూ.చూ. కొమర. వి. పెద్దదూలాలమీద పిల్లదూలాన్ని నిలిపేకొయ్యముక్క.

కొయక్ర వి. చామలమాదిరిగా ఉండే ఒకరకం ధాన్యం (Panicum italicuasetanialitalic.)

కొయకాలు రూ.చూ. కొయ్యకాలు. వి. వరి మొ॥ పస్యాల మోడు.

కొయకాలుచోడి వి. నాలుగైదునెలల్లోపండే ఒకరకం ఆహారధాన్యం (Eleusine Cericana Cymosurus Coracanus).

కొయగండ రూ.చూ. కొయ్యకంద. వి. కన్నులు మొ॥ వాటిలో పెరిగే దుర్మాంసం.

కొయగాలు (-కాలు) రూ.చూ. కొయ్యకాలు. వి. 1. కోతకోసినవరి మొ॥ సస్యాలమోడు ; 2. జాతరలోను ఉత్సవాలలోను కాలికికట్టుకొనే కొయ్య.

కొయగూర (-కూర) రూ. కొయిగూర, కొయుగూర, కొయ్యకూర, కొయ్యగూర, కొయ్యిగూర, కొయ్యుగూర. వి. కొయ్యతోటకూర. బహుళా. 5.8, హంస. 4.183. (Anaranthus tritris).

కొయతా వి. ఒకరకం కొడవలి.

కొయపట్టె రూ.చూ. కొయ్యపట్టె. వి. మరమగ్గం నిలువుపట్టెలకు బిగించిన అడ్డపట్టె.

కొయబత్తలు రూ.చూ. కొయంబత్తులు. వి.బ.వ. కోయంబత్తూరు వడ్లు, ఒకరకంవడ్లు.

కొయబత్తులు రూ.చూ. కొయంబత్తులు. వి.బ.వ. కోయంబత్తూరు వడ్లు, ఒకరకంవడ్లు.

కొయంబత్తులు రూ. కొయబత్తలు, కొయబత్తులు, కోయంబొత్తులు. వి.బ.వ. కోయంబత్తూరువడ్లు, ఒకరకంవడ్లు.

కొయంబొత్తులు రూ.చూ. కొయంబత్తులు. వి. కోయంబత్తూరు వడ్లు.

కొయికండ రూ.చూ. కొయ్యకండ. వి. కళ్ళు మొ॥ వాటిలో పెరిగే దుర్మాంసం.

కొయిగూర (-కూర) రూ.చూ. కొయగూర. వి. కొయ్యతోట కూర.

కొయింగ వి. ఒకరకం తెల్లనిచేప.

కొయిదు వి. దున్నగామిగిలినసన్నని భూభాగం.

కొయిదుచాలు వి. చేనులో దున్నగామిగిలిన కోను భాగం. కొయిదుమూర వి. కొయిదుచాలు, చేనులో దున్నగా మిగిలినభాగం.

కొయినా రూ.చూ. క్వైనా. వి. మలేరియాజ్వరానికి ఉపయోగించేమందు.

కొయిలగోపి రూ.చూ. కొయ్యలగోపి. వి. పెడకట్టెమనిషి.

కొయిలమొకిరి వి. పచ్చనిపూలుపూసే ఒకచెట్టు (Wrightia tomentosa).

కొయిలారి వి. కంచినిమొక్క. నల్లని మానుకలిగి అందంగాఉండే పూలుపూసే ఒకమొక్క. (Bauhina Variegata).

కొయుగూర (-కూర) రూ.చూ. కొయగూర. వి. కొయ్యతోట కూర.

కొయుటాకు వి. బిర్రితోటకూర (Anarantus tristis).

కొయ్య వి. 1. మొద్దు, మూర్ఖుడు. భార. ఉద్యో. 2.9 ; 2. కోతకోసినవరి మొ. సస్యాలమోడు. కాశీ. 7.143 ; 3. దంతం, పల్లు. వేంక. పంచ. 3.185 ; 4. కర్ర. దారువు. మను. 4.60 ; 5. స్తంభం, గుంజ ; 6. గూ్రడు, గుంటక మొ. వాటిదిండులో మార్చినకొయ్యముక్క ; 7. బెరడు తీసినచెట్టుబోదె ; 8. దూదిఏకేటప్పుడు కమానునరంకొట్టే కొయ్యబడితె.

కొసరు పో. చూ. కొదుకు. వి. **1**. వాంఛ, కోరిక, ప్రార్థన. కు. సం. 4.9; **2**. విజృంభణం. దశకు. 9.33; **3**. సంకోచం, జంకు. భాగ. 9.194; **4**. లోపం. పి. శకు. 1.7; **5**. సంశయం, సందేహం. ప్రభు. 4.105; **6**. అనులాపం, మాటిమాటికి పలకడం. ఆం. భా. 1.115; 7. సరకులు కొనేవాడికి అమ్మేవాడిచ్చే పెచ్చు; అ. క్రి. **1**. సంకోచించు, జంకు. రం. రా. అయోధ్యా. 110వ. 13పం; **2**. తప్పు, విఫలమగు. భాగ. 10పు. ఉ. 834; **3**. మాటిమాటికి కూయు; **4**. విజృంభించు. కాశీ. 5.168; స. క్రి. **1**. కొనేవాడు తానిచ్చిన వెలకు సరిపడిన సరుకుకంటె ఎక్కువగా అడుగు. విక్ర. 1.183; **2**. అపేక్షించు, కోరు, ప్రార్థించు, వేడు. మను. 5.40; **3**. ఆస్వాదించు, అనుభవించు. వసు. 3.85.

క. కొసరు. అత్యాసపడు, కోరు, అత్రత, కోరు, ఆలోచించు; తు. కొసరు, కోరుని. కోరు, ఆశించు, ఊహించు; కోరికె, కోరిగె. కోరు, ఆశించు; కుసురి, కుస్సి, కొసరు. ఏదైనకొన్న తర్వాత అడిగే అధికభాగం; త. కోరు, కోరి, కోరు. ఆశించు; కోరిక్కై. కోరిక, ఆశ; కుచర్, కొచుఋ, కొచర్. ఏదైనకొన్న తర్వాత అడిగే అధికభాగం; మ. కోఋ, కోఋక. కోఱ. ఆశించు, ఆలోచించు; కొం. కొర్స్క. దేవుడికి చేసే మొక్కు; గద. కోర్. కోరు.

కొసరించు స.క్రి. **1**. కొన్నతర్వాత కొంచెం ఇమ్మని అడుగు; **2**. చివరకు కొనితెచ్చు.

కొసరుచెట్టు వి. ఒకానొక చెట్టు. వృక్షవిశేషం (Mucuna Penifus).

సం. కండూప్పల. వృక్షవిశేషం.

కొసి వి. ఏదైనా స్థలంలోకాని పొలంలోకాని ఒక మూలకు హెచ్చుగా ఉన్న భూభాగం.

కొసికింత అవ్య. కొంచెం, కాసింత, కసింత.

కొసిగ్గుద్దలి వి. ఒకరకం తవ్వుపనిముట్టు.

కొసెంగి[1] వి. వెఱ్ఱికరకచెట్టు, గట్టిగా ఉండే ముళ్ళుండే ఒకరకం చెట్టు (Bridelia Retusa).

కొసెంగి[2] వి. పుస్కచెట్టు, పెద్ద ఆకులు కలిగి చమురునిచ్చే గింజలు కాసే ఒకరకం చెట్టు (Schleichena Trifinga).

కొసెట్టి చూ. కొన.

కొస్పె వి. **1**. దర్భ.ఆం.భా. 2.75 (Poucynosuroides); **2**. పుడక; **3**. పొదవు.

సం. కుశ-; ప్రా. కుస-, ప్రా. కుస-, కుసక-; నే. కుస్; బెం. కుసా; ఒరి. కుశ; హిం. కుసా; సిం. కుస; మరా. కుశ్; కు. కుస; త. కుశై. <ప్రా. కుస-.

కో[1] వి. **1**. యుద్ధాదుల్లో ఉత్సాహసూచకంగా చేసే అరుపుకు అనుకరణం. భార. భీష్మ. 3.409; **2**. ఘోషకుడు అరుస్తూ చేసే ధ్వనికి అనుకరణం. పారి. 2.30; **3**. ఏడ్చేటప్పటి ధ్వనికి అనుకరణం. విష్ణుపు. 7.11; **4**. కోయిలకూతలోని ధ్వనికి అనుకరణం. చి.భా. 3.37; **5**. భయంకరంగా అరవటంలో ధ్వనికి అనుకరణం. శుక. 2.537.

త. కో. అయ్యో, అకటా; కో-కో-. ఏడ్పులో అయ్యే ధ్వనికి అనుకరణం; కో-వ్-ఇణన్. అరచు, పెద్ద శబ్దం చేయు.

కోకటించు అ.క్రి. కో అను. పండి. చ. 5.439.

కో[2] రూ.చూ. కొను. అవ్య. కొన్ని పట్ల 'కొను' ధాతువుకు ఆదేశంగా వచ్చేది. వసు. 2.41; ఉదా. చెప్పుకో.

క. కో-. కొళ్ళుధాతువు యొక్క విధ్యర్థక ఏకవచన రూపం; కొళ్ళు, కొళు, కొళ్. తీసికొను, గ్రహించు; త. కో. విధ్యర్థకమైన సహాయక్రియ.

కోక వి. **1**. వస్త్రం, బట్ట. బసవ. 4.101; **2**. స్త్రీలు ధరించే ఉడుపు, చీర.

పో.చూ. త. కోణ్కలర్-. ప్రాచీనకాలపు వస్త్రం.

కోకంచు వి. తెల్లజమిలి పోగులు పెట్టిలోపల మూడువేళ్ళ వెడల్పున రంగుదారం పెట్టి నేసిన చీర అంచు. <కోక+అంచు. **కోకమ్మచేట** వి. ముట్టుకోకలు ఉతికిన చాకలి వాడికి మాములుగా ఇచ్చే చేటెడు గింజలు. **కోకలబారు** వి. రెండు చీరలు బద్దెతో కలిసి ఉన్నవి. **కోక-వాక** వి. గుడ్డు-గుడును అన్నదానికి సమానార్థక ప్రయోగం.

కోకడము వి. చమరి, సవరపుమృగం.

కోకారము రూ.చూ. క్రొక్కారము. వి. కోడికూత.

కోకొల్లలు వి.బ.వ. మిక్కిలి సమృద్ధి.

కోకో[1] వి. **1**. కోకోపొడిరంగు; **2**. పానీయవిశేషం.

కోకో[2] వి. ఒకరకంఆట.

కోగిరి వి. గుర్రపుజీను.

క. కోగీరు-. జీనుగా ఉపయోగించెడి మెత్తటి దిండు.

కోగిల రూ.చూ. కోయిల[2]. వి. కోయిల.

కోగెల రూ.చూ. కోయిల[2]. వి. కోయిల.

కోఁగు[1] స.క్రి. గొరుగు. ఆం.భా. 2.177.

క. కొయ్, కుయ్, కొయు, కొయ్యు, కోయు. పెరుకు, పీకు; తు. కొయ్, కొయిపుని. కొడవలితో కోయు; మ. కొయ్యక. కొడవలితో కోయు; కొయ్య; గోం. కార్. గొరగు; కొరితానా, కొరియానా.

కోఁగుట రూ. గోఁగుట. వి. గొరుగుట, క్షౌరం.

కోఁగు[2] వి. వరి మొ. వాటి నారు.

కోచ రూ.చూ. కొంచ[2]. వి. **1**. సందేహం; **2**. పిరికితనం.

కోచు వి. జలజంతువిశేషం. హంస. 4.186.

కోచెము వి. మంచిరుచిగల చిన్నచేప.

కోచ్చిర్త చూ. కోతి.

కోజులు వి.బ.వ. నీచులు, మొరకులు.

కోంచిగూడు వి. త్రిభుజాకారంలో ఉండే గూడు.

కోఁచ రూ.చూ. కొంచ². విణ. పిరికి, భీరువైన. అచ్చ.రా. యు. 1.20. వి. పిరికితనం, భయం. రంగ.చ. 1.168.

కోఁచతనము రూ. కోఁచదనము. వి. 1. భీరుత్వం, పిరికితనం. ఉ.రా. 3.49 ; 2. అల్పత్వం, తక్కువతనం. ఆనంద. పీఠి. 40. **కోఁచదనము** (-తనము) రూ.చూ. కోఁచతనము. వి. 1. పిరికితనం; 2. అల్పత్వం. **కోఁచఫాఱు** (-పాఱు) అ.క్రి. భయపడు, భీతిల్లు. ప్రభా. 2.58.

కోఁజేరు రూ.చూ. కొంజేరు. వి. చేలో కోసుగాఉన్న మూల, కుని.

కోట వి. 1. దుర్గం. భార. ఉద్యో. 1.297 ; 2. దుర్గప్రాకారం, రాజధానిచుట్టూఉండే ప్రహరీ. కాశీ. 1.26 ; 3. చుట్టూ ప్రాకారం కలిగిన రాజులు నివసించేపురం. ఆం.భా. 2.12 ; 4. తివాసీ నేతలో ఒకరకండిజైను ; 5. కళ్ళం, చుట్టూనలిగిన గడ్డితో వేసేకట్ట.

క. కొంటె. దుర్గం, కోట ; కోటె. కోట, ప్రాకారం ; తు. కోటె. కోట. కోటె. కోట, దుర్గం ; త. కోట్టై. కోట. కోటు- రక్షకస్థలం, కోట, దుర్గం, పరున ; నదీతీరం, ఎత్తు, కొండ, పర్వతం, శిఖరం ; మ. కోట్టు. కోట ; కోట్ట. కోట, రక్షకస్థలం ; గోట. కొటే. రాజభవనం, కోట ; తొ. క్వట్. బంగాళ.

పో.చూ. సం. కోట-, కోట్ట-, కోట్టార-. కోట, రక్షకస్థలం ; ప్రా. కోట్ట-

<మూ.ద్రా. కోట్-.

కోటకురములు వి.బ.వ. గొంగళ్లనేసే కురమవాళ్లలో ఒకతెగ. **కోటకొమ్మ** వి. దుర్గప్రాకారశిఖరం. ఆము. 2.5. క. కుంచె. గాదిగోడ, పిట్టగోడవరుస. త. కొమ్మై- ప్రాకారం, బురుజు, చాలఎత్తుగాఉన్న మబ్బు. **కోటకొమ్మంచు** వి. కోటగోడమీది చిన్నకట్టడం ఆకారంలో వరసగా డిజైను నేసినఅంచు. **కోటకొమ్మలు** వి.బ.వ. కోటమీదిదళాలు. **కోటకొమ్ములు** వి.బ.వ. కోటమీదిదళాలు. **కోటకొఱదు** వి. అలంగం, వప్రం. **కోటగాలి** వి. పడమటిదిక్కునుంచి వీచేగాలి, వేడిగాలి. **కోటంచు** వి. తొట్లకుపెట్టేఅంచు. <కోట+అంచు. **కోటతెప్ప** వి. పెద్దమబ్బు. **కోటబురుజు** వి. వప్రం. **కోటబొమ్మంచు** వి. కోటఆకారంలో, రంగుతో బొమ్మలు అద్దిన అంచు. < కోటబొమ్మ+అంచు. **కోటబొమ్మంచులు** వి.బ.వ. ఒకదానిమీదఒకటిగాఉన్న మబ్బుల తీరు. **కోటమబ్బు** వి. నల్లంచులున్న తెల్లమబ్బు.

కోటఁడు చూ. కోటము. వి. గుడ్లగూబ. క్రీడా. 51.

క. కోటు. ఒకరకంపిట్ట ; త. కోట్టాన్. గుడ్లగూబ.

కోటము చూ. కోటఁడు. వి. గుడ్లగూబ.

కోటరము చూ. కోడలు. రూ. కోత్రము. వి. కోడలితనం, కోడంట్రికం. భార. ఉద్యో. 3.112.

కోటరి రూ.చూ. కోఁటరి. వి. దినమొలతోఉన్న ఆడది.

కోటరికము రూ.చూ. కోడటికము. వి. కోడలితనం.

కోటరించు స.క్రి. కోరాడు, పందిముట్టెతోనేలపెల్లగించు. లక్ష్మీ. వి. 2.102.

క. కొఱె, గోడకు కన్నంచేయు, తొలచు, రంధ్రంచేయు, తవ్వు, సొరంగంచేయు ; పో.చూ. త. కోటు- కోర, దంతం, కొమ్ము ; కొట్రై- రంధ్రం, గొయ్యి, పల్లం, తొర్ర.

కోటరింపు వి. పెద్దపులికూత.

పో.చూ. త. కోటు- కొమ్ముబూర.

కోటటికము రూ.చూ. కోడటికము. వి. కోడంట్రికం. రామా 1.2.

కోటా¹ వి. కోష్ఠ. ధాన్యపుకొట్టు, కొట్టం.

సం. కోష్ఠ-. ధాన్యంకొట్టు ; ప్రా. కోట్ఠ-

<ప్రా. కోట్ఠ-

కోటా² వి. భాగం, వంతు.

ఇం. *Quota.* మొత్తంలో వ్యక్తికి రావలసిన భాగం.

<ఇం. Quota.

కోటాకు వి. తాటి మొ చెట్లలోపుట్టేముదతపీచని లేతఆకు మొలక, మువ్వ.

కోటాడు స.క్రి. చెల్లించు.

కోటానంగోటులు రూ.చూ. కోటానఁగోటులు. వి.బ.వ. పెక్కుకోట్లు. విక్ర. 5.130.

కోటానఁగోటులు రూ. కోటానంగోటులు, కోటానుగోట్లు. వి.బ.వ. పెక్కుకోట్లు. భాస్క.రా. యుద్ధ. 2.63.

మరా. కోట్యానుకోటి.

క. కోటానుకోటి. లెక్కలేని, కోట్లకొలది ; త. కోటానుకోటి. అసంఖ్యాకమైన.

కోటానుగోట్లు రూ.చూ. కోటానఁగోటులు. వి.బ.వ. అసంఖ్యాకాలు.

కోటాబద్ద వి. పన్నెపుల్లలు చీల్చిసాపుచేసే గీరుకత్తి బిగించడానికి, గుంజకుకట్టిన వెదురుబద్ద.

కోటారు రూ.చూ. కోటేరు. వి. ఉపయోగించినప్పుడు తల కిందులుగాచేసి కాడిపై మోపేనాగలి.

కోటి రూ. కాటికొట్టి¹. వి. వేగు, చారుడు, ఆము. 3.17.

పో.చూ. త. కోటి. చిన్నసూచన. కోల్. చాడీలు చెప్పు.

కోటికాఁడు రూ.చూ. కాటికాఁడు. వి. వేగువాఁడు, చారుడు, కావలివాడు. **కోటియడు** (-ఇడు) స.క్రి. చారులను నియమించు.

కోటికిఁబడగయెత్తు (-ఎత్తు) రూ. కోటికిఁబడగెత్తు. అ.క్రి. కోటీశ్వరుడైనట్లు జెండాఎత్తుకొను, ధనాఢ్యుడగు, ఘనుడగు. కళా. 7.26.

కోటికిఁబడగెత్తు రూ.చూ. కోటికిఁబడగయెత్తు. అ.క్రి. కోటికి మించినద్రవ్యం కలిగివుండు.

కోటికొండలు విణ. అత్యధికమైన. నిర్వ.రా. 10.160.

కోటింగు¹ వి. పూత, పూతపైపూత. పైపొర.

ఇం. *Coating.* పైపూత.

<ఇం. Coating.

కోటింగు² వి. పొడుగులాగులు కోట్లు మొ. వాటికోసంనేసిన బట్ట.

ఇం. *Coating.* కోటులకైనబట్ట.

<ఇం. Coating.

కోటిబుదమ వి. మెట్టపడ్లలో ఒకరకం.

కోటిభండాలు వి.బ.వ. బండిపైతెచ్చే సరకులు.

కోటిరకము రూ.చూ. కోడతికము. వి. కోడలితనం, కోట్రటం.

కోటిలనేత వి. పెద్దగళ్ళుపడేట్టునేసిననేత, పొప్పళినేత.

కోటీలు రూ.చూ. కోటేరు. వి. ఉపయోగించేటపుడు తలకిందులుగా చేసి కాడిపైమోపేనాగలి.

కోటు[1] వి. చొక్కాయి.

ఇం. *Coat*. కోటు.

<ఇం. Coat.

కోటు[2] వి. చీట్లాటలో గెలుపురంగు చెప్పెడిదేఆట.

త. కోట్టు. ఆటలోఅన్నిముక్కలుగెల్చు.

కోటెవడ్లు వి.బ.వ. ఒకరకంముతకవడ్లు.

కోటేరు రూ. కొటారు[2], కొడారు, కోటారు, కోటీలు, కోటేలు, గోటేరు. వి. విపరీత బద్ధలాంగలం, దుక్కికిపోయేటప్పుడు కాని దుక్కిఅయి మరలివచ్చేటప్పుడు కాని పడతమీదగా కాడికి తగిలించిన నాగలి. పరమ. వి. 7.531. ఇందు. 2.164.

పో చూ. త. కోటు- ఎత్తు, ఔన్నత్యం.

కోటేరువేయు అ.క్రి. నాగలినిసంకుచితపరచు.

కోటేలు రూ.చూ. కోటేరు. వి. ఉపయోగించేటప్పుడు తలకిందులుగా చేసి కాడిపై మోపేనాగలి.

కోట్రాకు రూ.చూ. కొట్రాకు. వి. పైరుపొటమీద నిటారుగా మొలచినఆకు.

కోట్టము వి. రాజ్యవిభాగం.

సం. కోట్ట-. దుర్గపురం, దుర్గం ; ప్రా. కోట్ట-, కుట్-; మరా. హిం.గు. కోట్.

<సం. కోట్ట- (అర్థవిపరి.).

కోట్రటము రూ.చూ. కోటరము. వి. కోడలితనం, కోడంట్రికం. విక్ర. 6.73.

కోట్లంక వి. పాపటకు, కుంచెపతెబట్టచుట్టి దానిలోఉన్ని నేలను చదునుచేయటం.

కోఠా వి. సరకులు పెట్టుకొనేగది.

హిం. కోఠా. పెద్దగది.

<హిం. కోఠా.

కోడ[1] వి. 1. ఒకవిధమైన నారు. ఆం.భా. 2.35 ; 2. ఒకవిధమైన పొద. హంస. 4.9.

క. కొడ-. లేత, మృదువైన, చిన్నవయసు ; కూసు. పసిబిడ్డ, శిశువు, కన్య, పడుచు ; పో.చూ.త. కోటి. కొత్తదనం ; కోళ్-. వృద్ధి నొందుతున్న, భోగిఅయిన ; కొళున్దు-. అంటు కట్టటానికి కోసిన చిన్నకొమ్మ.

కోడ[2] వి. వేసవి, వేడిగాడ్పు.

క. కొడె-. వేడిగాడ్పు, వేసవి ; త. కోడై-. వేసవికాలం, పడమటి గాలులు వీచే సమయం, వేసవిలో కలిగే తాపం; కుడుక్కు. పడమర ; మ. కోడ-. పడమటిగాలి, చల్లగాలి.

కోడ[3] వి. ఒకరకం రాయి.

కోడకత్తి రూ. కొడగకత్తి. వి. ఒకకత్తి, పోరుచేయటానికి ఉపయోగించే కత్తి.

క. కొడపు-. క్రూరత్వం ; త. కోటుల్-. వంపు.

కోడకొంగ వి. గూడకొంగ.

కోడంగి రూ. కోణంగి, కోణాంగి. వి. అవయవాల్ని చూపి ప్రజల్ని నవ్విస్తూ బిచ్చమెత్తుకొనే దాసరి. పండి. చ. 2.166 వ.

క. కోడంగి. కోతిచేష్టలు చేసేవాడు, హాస్యగాడు ; తు. కోడంగి- హాస్యగాడు ; త. కోణంకి. విదూషకుడు, హాస్యగాడు ; కోడంకి. సోదె చెప్పేవాడు ; మ. కోమంకి. హాస్యగాడు, సోదె చెప్పేవాడు.

కోడంటికము రూ.చూ. కోడంట్రము. వి. కోడలితనం.

కోడంట్రము చూ. కోడలు. రూ. కోడంటికము, కోడంట్రికము, కోడంబ్రము, కోడంబ్రికము. వి. కోడలితనం. కళా. 7.89.

కోడంట్రికము రూ.చూ. కోడంట్రము. చూ. కోడలు. వి. 1. కోడలితనం. ఉ.రా. 4.208 ; 2. కోడలిని అత్తవారు పెట్టే బాధ.

కోడంబ్రము రూ.చూ. కోడంట్రము. చూ. కోడలు. వి. కోడలితనం.

కోడంబ్రికము రూ.చూ. కోడంట్రము. చూ. కోడలు. వి. కోడలితనం.

కోడబడి రూ. కోడెబడి. వి. పిల్లల ఒక దినుసు పిండివంట. హంస. 1.105.

క. కోడబళె. భక్ష్యవిశేషం ; తు. కోడుబళె ; మ. కోట్టల్. వంకరగా తిప్పు ; కోటల్. వంకర.

కోడరికము రూ.చూ. కోడతికము. వి. కోడలితనం.

కోడతికము చూ. కోడలు. రూ. కోటరికము, కోటతికము, కోటిరకము, కోడరికము, కోడ్రికము. వి. కోడలితనం. ఆం. భా. 2.111.

కోడలితనము చూ. కోడలు.

కోడలు వి. బొ. కొడుకుయొక్క భార్య, స్నుష. భార. ఆది. 6.179.

పో.చూ.క. కొడ. మృదువైన, లేతవయసు. కొడగూసు కూసు. పడుచుపిల్ల. కొణసు. పశువులలో చిన్నది, లేతది, లేతపశువు ; పో.చూ.త. కొటుంతు. లేతది ; కొటుంటి. అన్న లేక తమ్మునిభార్య ; కొటుమై. తాజాదనం, అందం ; పో.చూ.మ. కొటుము, కొటున్తు-. లేతతీగె, లేతకొమ్మ ; గోం. కోరిఅళె. కొడుకు భార్య. కొరిఅథే-. తమ్ముని భార్య. కొధిఅఢె. కోడలు ; పో.చూ. కొండ. కొరొ-. కుమారుడు, బాలుడు ; కువి. కూరియ. కోడలు ; పో.చూ. కొలా. కొరల్-. తమ్మునిభార్య. కొరల్-. కోడలు, పెళ్ళికుమార్తె ; పర్జి. కొడాల్. పెళ్ళికుమార్తె; కొఢ్. చాల చిన్న తక్కువ వయసు ; ఒల్లా. కొడాల్-. కుమారుని భార్య, తమ్మునిభార్య ; మాల్తో. క్రొరొ. చంటిబిడ్డ, పసిబిడ్డ.

పో.చూ. సం. కొరక, కొర. మొగ్గ ; కుణక. అప్పుడే పుట్టిన జంతువు.

<మూ.ద్రా. *కొట్+*అల్.

కోడలితనము వి. కోడలితనం, స్నుషాత్వం. దశా. 3.49.

కోడాడు[1] రూ.చూ. కోరాడు. స.క్రి. కొమ్ములతో పొడుచు. నృసింహ. 4.47 ; అ.క్రి. ప్రాణంతీయు. ఉ. హరిశ్చ. 6.45.

కోడాడు[2] అ.క్రి. **1**. బాధపడు. భాగ. 9.483 ; **2**. పరాభవపడు ; **3**. ఆశ్చర్యపడు ; **4**. అక్కసపడు.

క. కోడు, ముదుచుకొను, భయపడు, ఆశ్చర్యపడు : పో.చూ.త. కోట్టమ్. క్రూరత్వం. కోరై. పిరికితనం, బిడియం, సిగ్గు ; మ. కోఱ-. బిడియం, సిగ్గు.

కోడారచెట్టు వి. ఒకానొక వృక్షం. హంస. 4.9.

కోడి[1] వి. కుక్కుటం. భార. అను. 2.117.

క. కోళి. కోడి, కుక్కుటం ; కొడ. కొయ ; తు. కోరి ; త. కోళి ; మ. కోఴి. కోడిపుంజు ; కోయి. కోడి ; తో. క్వడ్య ; క్వెమ్ ; కువి. కోఇయు ; పో.చూ. పర్జి. కొర్ర్-. కోడి ; ఒల్లా. కొర్-. కోడి.

< మూ.ద్రా. *కోఠ్.

కోడికట్టె చూ. కోడిపీఁట. వి. ఒకరకం రెండునాగల బండికి దొంకిమొద్దు కిందవేసిన పట్టె. **కోడికండ్లుచీర** వి. మూడు కొలుకులు నీలి ఒక కొలికి బీరపువ్వు రంగుల్లో రెండు వరుసలుపెట్టి తరువాత తొగరు, బీరపువ్వు, నీలి, 3 : 1 : 1 పోగులు చొప్పున నిలువు అడ్డంపెట్టి నేసినచీర. **కోడికాడ** వి. ప్రశస్తమైన పశుగ్రాసం, ఒకదినుసు నల్లటితీగ. **కోడికాలు** వి. ప్రశస్తమైన పశుగ్రాసం, ఒకదినుసు నల్లటితీగ. **కోడికునుకు** వి. అరకొర నిదుర. **కోడికూఁత** వి. కోడి అరుపు. **కోడికూఁతచుక్క** వి. పొద్దుపొడిచేముందు ఆకాశంలో కనిపించే నక్షత్రం. **కోడికూఁతవేళ** వి. కోడికూసే సమయం, తెల్లవారఝాము. త. కోఴికూనల్ కోఴికూవు నేరమ్. వేకువ, ప్రాతఃకాలం. **కోడికోడి** వి. నడుస్తున్న తేలు నిలవటానికి ఉచ్చరించే శబ్దం (కోడివచ్చి చంపుతుందని తేలు అభిప్రాయపడి నిలుస్తుందట). **కోడిగుడ్డుగూడు** వి. అండాకారంగా ఉన్న గూడు. **కోడిగుండెరాయి** వి. కోడిగుండెలాగ నలుపు కలిసిన ఎరుపురంగులో ఉన్న రాయి. **కోడిచీల** వి. బండి ఇరుసుకు తగిలించే వల. **కోడిజాబు** వి. కోళ్ళనుదాచే పెద్దబుట్ట. **కోడిజుట్టు** వి. కోడిపుంజు నెత్తిమీద ఉండే ఎర్రనికుచ్చు. త. కోటిచ్చూట్టునే. కోడిపుంజు నెత్తిమీద ఉండే కుచ్చువంటి వెండ్రుకలు ; మ. కోఴిజుట్టు. **కోడిజెల్ల** వి. ఒక దినుసుచేప. **కోడిటెక్కమువాఁడు** వి. కుమారస్వామి. వ్యు. కోడిజెండాకలవాడు. **కోడిటెక్కమువావన్న** వి. గణపతి. వ్యు. కుమారస్వామి అన్న. **కోడిడేగ** వి. ఒక వన్నెగల పందెపుకోడి, పుంజు భేదం. **కోడిదుబ్బు** వి. ఒకవిధమైన వరితెగులు. **కోడినిద్ర** వి. కళ్ళు సగంమూసి నిద్రించడం, మెలకువతోకూడిన నిద్ర. **కోడివట్టి** వి. ఒక ఆట. **కోడివట్టె** వి. ఒకరకం నాగలబండికి దొంకిమొద్దు కింద వేసిన పట్టె. **కోడిపందెము** వి. రెండు కోళ్ళను ఉసిగొల్పి పోరాడేటట్లు చేసి, గెలుపోటములు నిర్ణయించటం. క. కోడెపంద్య. **కోడిపీట** రూ.చూ. కోడిపీఁట. వి. కోడికట్టె, ఒకరకం రెండు నాగలబండికి దొంకిమొద్దు కింద వేసినపట్టె. **కోడిపీఁట** రూ. కోడిపీట. వి. బండిపోలు కర్రచివర కింద ఎత్తుగా ఉంచే మోపుడు కొయ్య, అనుకరం కు.సం. 4.439. **కోడిపుంజు** వి. మగకోడి. **కోడిపెట్ట** వి. ఆడకోడి. త. పెట్టైక్కోఴి. కోడిపెట్ట. **కోడిపేను** వి. చిక్కనదూడలకు పట్టే పేను. **కోడిపొలి** వి. **1**. గ్రామాధారాల్లో దేవతల పేరపెట్టే నైవేద్యం ; **2**. గ్రామదేవతలను, వ్యవసాయ ధనాన్ని ఆరాధించే విధానం. **కోడిపోరు** వి. కుక్కుట కలహం, ద్యూతభేదం. ఆం.బా. 2.306. **కోడిమచ్చు** వి. తుంగలాటి ఒకరకం కలుపుమొక్క. **కోడిమేను** వి. ఒకదినుసు చేప. **కోడిరెప్ప** రూ.చూ. కోడితెప్ప. వి. కనురెప్పలందు కలిగే రోగవిశేషం. **కోడితెప్ప** రూ. కోడిరెప్ప, కోడ్రెప్ప. వి. కనురెప్పలందు కలిగే రోగవిశేషం. బసవ. 3 వు. 788 పం. **కోడివాటము** వి. ఏటవాలుగాఉండే చూరు. క. కుడు. వంచబడిన, వంగిన, కుటిలమైన, కపటంకల ; త. కోటు-. వంపు, వంకర. **కోడివేఁడి** వి. చప్పునవచ్చే కోపం. **కోడ్రెప్ప** రూ.చూ. కోడితెప్ప. వి. కనురెప్పల్లో కలిగే రోగ విశేషం. పండి.చ. 4.273. **కోడ్లయిలు(-ఇలు)** వి. కోళ్ళను దాచే మట్టికట్టడం. **కోళ్ళగంప** వి. కోళ్ళనుదాచే పెద్దబుట్ట. **కోళ్ళగూడు** వి. కోళ్ళను దాచే పెద్దబుట్ట, కోళ్ళను దాచే మట్టికట్టడం. **కోళ్ళతొట్టి** వి. కోళ్ళకు నీళ్ళు పెట్టడానికి గుండ్రంగా అంగుళం ఎత్తుతోఉండే మట్టిపాత్ర. **కోళ్ళదుత్త** వి. కోళ్ళకు నీళ్ళు పెట్టడానికి వాడే గుండ్రని మట్టిపాత్ర. **కోళ్ళబుట్ట** వి. కోళ్ళను దాచే బుట్ట. **కోళ్ళమూకుడు** వి. కోళ్ళకు నీళ్ళుపెట్టడానికి గుండ్రంగా అంగుళం ఎత్తులో ఉండే మట్టిపాత్ర.

కోడి[2] వి. **1**. చెరువులో ఎక్కువైన నీళ్ళు పొర్లిపోవటానికి కట్టకు పల్లంగా ఉన్న చివర ఏర్పరచిన రాతి కట్టడం ; **2**. చెరువు.

త. కోటి. వంపు.

కోడిగ రూ. కోడీ. వి. హారం, సరం. పార్వ. 2.23.

త. కోటికమ్, కోటి-అలంకరించు, తట్ట తబుకు, పూలతట్ట, నగలపెట్టె. కోటి. తలపైధరించేదండ.

కోడిగము రూ. కోడిగెము. వి. **1**. పంచన, దశా. 5.26 ; **2**. కొంటెతనం. శుక. 3.439. **3**. విలాస చేష్ట, శృంగారచేష్ట అని. 1.119 ; **4**. గేలి, పరిహాసం. చెన్న బసవ. 1.2 ; విణ. **1**. వ్యర్థమైన. వేంక. పంచ. 3.187 ; **2**. దుష్టమైన. విప్ర. 3.48.

పో. చూ. క. కోడె-కొరత, లోపం, తక్కువ ; కోడెగళె-కళె- ఉపేక్ష, అలక్ష్యం, స్వల్పం, కొంచెం ; తు. కోడంగై-హాస్యగాడు ; త. కోటు- కష్టం, శ్రమ, హింస, బాధ, ఉపద్రవం. కోటుమె. క్రూరత్వం, కాఠిన్యం ; కోట్టి. పరిహాసం, గేలిచేయు. మ. కొట్టి. గోష్ఠి-కుచేష్టలుచేయు, పరిహాసంచేయు, ముఖవికృతి.

కోడిగించు అ. క్రి. శృంగారచేష్టలుచేయు. పారి. పీఠి. 17. **కోడిగీఁడు** వి. **1**. శృంగార చేష్టాపరుడు. విక్ర. 7.124 ; **2**. కొంటెవాడు. వరాహ. 2.180.

కోడిగించు చూ. కోడిగము.

కోడిగీఁడు చూ. కోడిగము.

కోడిగె వి. ఉయ్యాల గొలుసుల్ని తగిలించే కొక్కెం.

కోడిగెము రూ. చూ. కోడిగము. వి. 1. వంచన; 2. విలాస చేష్ట, శృంగారచేష్ట; 3. గేలి, పరిహాసం; 4. కొంటె తనం.

కోడిచ్చు స. క్రి. ఇటుకల్ని నిలువుగాపేర్చు.

కోడితనము చూ. కోడిగము. వి. గేలి, అపహాస్యం.

కోడితాఱు రూ. చూ. కోడుతాఱు. అ. క్రి. పండినపైరు మిక్కిలిఎండు.

కోడిబడి రూ. చూ. కోడబడి. వి. పిల్లల ఒకదినుసు పిండివంట.

కోడిబురదములు వి.బ.వ. ధాన్యవిశేషం, అక్కుళ్ళు.

పో. చూ. క. కొడగద్దె-వేసవిలో పండేవరిపొలం; పో. చూ. త. కోట్-చ్-చంపా వేసవిలో రేచే 'చంపా' అనేఒకరకం వరి.

కోడియ రూ. కోడె. వి. గిత్త, వత్సం. వేంక. పంచ. 1.586.

పో. చూ. క. కొడ-మృదువైన, లేత. చిన్నవయసు; తు. కొణను. అడవిమృగాలలో చిన్నది; త. కోటి-కొత్తదనం, కోళుఁతు. చిన్నది; చిరుప్రాయంలోనిది; కుయి. కోడి. ఆవు, ఎద్దు; కువి. కోడి, ఆవు; కజ్జకోడి-ఎద్దు; కొలా. కోడె, ఎద్దు.

కోడిసె రూ. చూ. కొడిసె. వి. ఇంద్రవృక్షం, పాలకొడిసె.

కోడీ రూ. చూ. కోడిగ. వి. హారం.

కోడీఁడు చూ. కోడియ. వి. పిన్నవయసువాడు, చిన్నవాడు; 2. కుమారుడు.

కోడు[1] వి. ఔ. మంచం మొ. వాటికాలు. దశా. 1.14; 2. పత్తి రాట్నం నిలువుల మధ్య దూళ్ళకర్ర మాదిరిగాఉండే కట్టె; 3. పత్తిలో గింజలురాలగొట్టే పొడుగుకట్టె. 4. పేటుదారాలకు ఆధారంగా, డాలీచట్రంలో అమర్చిన సన్నబద్ద; 5. దాకెపేటకు ఆధారంగా బిగించిన కొయ్య.

పో. చూ. క. కోడు. జంతువులకొమ్ము, చెట్టుకొమ్మ. పో.చూ. తు. కోడు. కొమ్ము; పో.చూ. త. కోటు. చెట్టు కొమ్మ, వీణ యొక్క ముఖ్యభాగం; తొ. క్వడ్-కొమ్ము, కొమ్మ. గోం. కోర్. పశువుల లేక జంతువుల కొమ్ము, చెట్టు కొమ్మ; కొండ. కొర్. కొమ్ములు; పర్జి. కొడ్ (బ.వ. కోడ్లు)-. కొమ్ము; ఒల్లా. కోర్. కొమ్ములు; మూ. ద్రా. *కాక్/* కాట్.

కోడు[2] వి. ఔ. కాలవ, ఊరిదరి నీటిపల్లం. భీమ. 3.22.

క. కోడి. కాలవ, నీరుపోటానికి ఏర్పరచిన దారి; తు. కోటి-ఒకపిల్లకాలువ; కోటు- క్రమంనుండి తొలగు.

కోడు[3] వి. రేఖ[3] గీత. ఆం. భా. 3.53.

త. కోటు. రేఖ; కొం. కొడ్.

కోడుంక రూ. చూ. కొడుంక. వి. అధివానం.

కోడుతాఱు రూ. కోడితాఱు. అ. క్రి. పండినపైరు మిక్కిలి యెండు. రాధికా. 2.164.

పో.చూ. క. కోడు. చెట్టు కొమ్మ. తాఱు. ఎండు, తగ్గు, క్షీణించు, చిక్కు. పో.చూ. త. కోటు. చెట్టుకొమ్మ; తాఱు. గుంపు, సమూహం, గుత్తు.

కోడుబిళ్ళ చూ. కోడు[1] వి. ఒకరకం బాలక్రీడ.

కోడె రూ. చూ. కోడియ. వి. 1. కాడికిమరపడగిన మగదూడ, గిత్త. వరాహ. 6.86; 2. విటుడు. కవిక. 4.99; 3. సుమారు రెండేళ్ళ వయసుగల ఎద్దు. లేత ఆబోతు. విశ. 1. యుక్తవయసుగల, పడుచు. క్రీడా. 209; 2. మగదయిన. సమీర. 1. 214.

కోడెకాఁడు వి. 1. విటుడు, పల్లవుడు. విప్ర. 2.27; 2. యువకుడు, తరుణుడు, పడుచువాడు. దశా. 6.74; 3. యౌవనానికి పూర్వదశలో ఉన్నవాడు. ఆం.భా. 2.118. **కోడెకొండ** వి. హిమాలయపర్వతం. కకుత్స. 1.194. వ్యు. పృథు చక్రవర్తి భూమిని ధేనువుగాను హిమవత్పర్వతాన్ని దూడగాను చేసిరత్నాల్ని ఓషధాల్ని పిదికినట్లుగా పురాణ గాథ. **కోడెగాడ్పు** వి. పిల్లగాలి, మందమారుతం, చిరుగాలి. ప్రభా. 5.174. **కోడెతత్తడిసామి** వి. శివుడు. వ్యు. వృషాధిపుడు. **కోడెతత్తడిసామిచెలి** వి. కుబేరుడు. వ్యు. శివునిస్నేహితుడు. **కోడెతనము** వి. 1. పడుచుదనం. విక్ర. 8.8; 2. జాణతనం, ప్రౌఢి. ఉ. రా. 6.168; 3. విటత్వం. **కోడెత్రాఁచు** వి. పడుచు తాచుపాము. వేఱు. 50. **కోడెదూడ** వి. చిన్నకోడెదూడ. **కోడెనాగు** వి. పడుచుతాచుపాము. వాల్మీ. 3.143. **కోడెపాము** వి. పడుచుపాము. ద్వి. సార.చ. 2 పు.66 పం. 10. **కోడెప్రాయము** వి. తారుణ్యం, యౌవనం. సమీర. 1.214. **కోడెపెయ్య** వి. చిన్నకోడెదూడ. **కోడెరవుతు** రూ. చూ. కోడెరౌతు వి. శివుడు, వృషభవాహనుడు. **కోడెరౌతు** చూ. కోడెరవుతు. వి. శివుడు, వృషభవాహనుడు. నరస. 5.22. **కోడెవయాళిపజీరుఁడు** వి. వృషభవాహనుడు, శివుడు. శుక. 2.284.

కోడెము రూ. చూ. గూడెము. వి. పక్కటం.

కోడేకు రూ. చూ. క్రొట్టాకు. వి. పైరుపొట్టమీద నిటారుగా మొలచిన ఆకు.

కోడేర వి. ఒకరకం ముళ్ళమొక్క (Brideliaretusa).

కోడేలు వి. పుష్టిగా ఉండే ఎద్దు.

'ఏలు' అంటే జంతువు అని అర్థం. ఉదా. కుందేలు, తాదేలు <కోడె+ఏలు.

త. కొఱు. లావైన.

కోఁడికము రూ.చూ. కోడటికము. వి. కోడలితనం[1].

కోఁడెప్ప చూ. కోడి[1].

కోడ్లయిలు చూ. కోడి[1].

కోణంగి రూ.చూ. కోడంగి. వి. 1. శరీరావయవాల్ని వికారంగా చూపిజనులను నవ్విస్తూ బిచ్చమెత్తుకొనే దాసరి. ప్రబంధ. 78; 2. ఒకరకం కలుపు మొక్క.

కోణంగితనము వి. కోణంగి చేష్ట, వెక్కిరింత; క. కోడంగితన. వెక్కిరింత. **కోణంగిదాసరి** వి. దాసరినను కరించేహాస్యగాడు; త. కోణంకి-త్-తాచరి. దాసరి కులానికి చెందినకోణంకి. **కోణంగివాఁడు** వి. అంగాల్ని వికారంగా చూపి జనులనునవ్విస్తూ బిచ్చమెత్తుకొనే దాసరి.

కోణవాటా వి. బండి ఎద్దులను విడిచినపుడు దించకుండా నొగ (ల) కిందఎత్తుగా పెట్టిన పంగల కొయ్య.

కోణాంగి రూ.చూ. కోడంగి. వి. శరీరావయవాల్ని వికారంగా చూపి జనులనునవ్విస్తూ బిచ్చమెత్తుకొనే దాసరి.

కోణామణి రూ.చూ. కొణామణి. వి. కృష్ణాగోదావరి డెల్టాల్లో ఎక్కువగా పండించే పొడుగైన వడ్లు.

కోణాలగొంది వి. మిక్కిలి ఇరుకైన చీకటిమూల. పాండు. 5.296.

పో.చూ. క. కోణె. చీకటిమూల, వంటగది ; త. కోణ్ మ్. మూల ; మ. కోణ్. మూల, కోణం.

సం. కోణ. మూల.

కోణిగి రూ.చూ. కొణిగె[1]. వి. నమస్కారం.

కోణిగె రూ.చూ. కొణిగె[1]. వి. నమస్కారం.

కోణే వి. మూలఇల్లు, అంతఃపురం. కుపల. 2.43.

క. కోణె-. అంతఃపురం ; తు. కోణె. గది.

సం. కోణ-. మూల ; ప్రా. కోణగ-కోణయ. ఇంటి మూల.

<క. కోణె.

కోంఁడ్ర రూ. కొంఁడ్ర, గొంఁడ్ర. వి. దున్నిన భూమిని చదును చేయడం.

పో.చూ. కోణె.

కోంఁడ్రగడ్డ రూ. కోంఁడ్రిగడ్డ, కోంఁడ్రుగడ్డ, కోఁనగిడ్డ. వి. కొంఁడ్ర వేయవలసిన భాగం. **కోంఁడ్రదుక్కి** వి. కోంఁడ్ర వేసిన దున్నటం. **కోంఁడ్రమలుపు** వి. నాగళ్ళు ఒక కోంఁడ్ర కలిపి అవతలి కోంఁడ్రలోకి తిరగడం.

కోంఁడ్రిగడ్డ రూ.చూ. కోంఁడ్రగడ్డ. వి. కొంఁడ్రవేయవలసిన భాగం.

కోంఁడ్రుగడ్డ రూ.చూ. కోంఁడ్రగడ్డ. వి. కొంఁడ్రవేయవలసిన భాగం.

కోండ్లకమాను వి. పక్కభాగాలు, వంపులు వంపులుగా ఉండే ఆర్చి.

కోఁటరి రూ. కోటరి. వి. దెసమొలగల ఆడది.

కోఁదు స.క్రి. ఓయ్యం మొ॥ వాటినించి సూకలు వేరు చేయటానికి చెరుగు. కకుత్స్థ. 5.123 ; వి. చెత్తాచెదారం తీసివేయటానికై మట్టిని జల్లించటం.

క. కొచ్చు. అనవసరపదార్థాల్ని తొలగించటానికై చెరుగు ; కొడ, త. కొఱికొడ్. చేటతో చెరుగు ; మ. కొటికక. చెరుగు ; తొ. క్వీట్ ; గోం. -కోస్స ; కుఇ. క్వొహ్పు ; కువి. క్టొహ్-కొర్స్స ; కొలా. గొన్జిప్.

కోఁదుకొను స.క్రి. చెరగుకొను. **కోఁదుపొయ్యి** వి. బూడిదనేలపై దాలకుండ అడుగున పెట్టినపొయ్యి.

కోత రూ.చూ. కోఁత. వి. 1. పండినపైరును కొడవళ్ళతో కొయ్యడం, పంట ఒదువు ; 2. తయారైన గుడ్డను తీయడానికి కొయ్యడం ; 3. తగ్గించడం ; 4. అసత్యం, అబద్ధం.

కోతకచ్చి వి. బట్టచివర, పేకదారం వెయ్యకుండా వదిలిన పడుగుపోగులు. **కోతకత్తి** వి. నేతపూర్తి అయిన తర్వాత, దోనెనుంచి బట్ట తీసివెయ్యటానికి బద్దెదగ్గర కోసే కత్తి. **కోతకర** వి. అచ్చుతుక్కోటానికి సుమారు బెత్తెడు వెడల్పు నేసి చివర జానెడు పొడుగు దారాలు వదిలిన గుడ్డ. **కోతకాలం** వి. పంటకోసేకాలం. **కోతకాలు** వి. సారెమీదవాటను కోసిన తర్వాత మిగిలే మొదలు. **కోతగిన్నె** వి. మసాలవస్తువులు పెట్టుకోడానికి అరలు అరలుగాచేసిన మట్టిపాత్ర. **కోతగూడుకమాను** వి. పక్క భాగాలు వంపులువంపులుగా ఉండేఆర్చి. **కోతచెక్క** వి. 1. ఇటికచ్చుకు మిగిలిన మట్టినిచేసేచెక్క ; 2. ఇంటికప్పు వేయడంలో వాడే పలచని చెక్క. **కోతచ్చు** వి. రెండు గడులఇటికఅచ్చు. **కోతడోని** వి. ముప్వడోని, ఒకరకం బోటు. **కోతతాపి** వి. సన్నగా, పొడుగ్గా కోలగాఉండే రేకుగలతాపి. **కోతదబ్బ** వి. అచ్చుపెంకును కోయడానికి కమ్మర్లువాడే విల్లు వంటి సాధనం. **కోతదారం** రూ. కోద్దారం. వి. వాటలుకోయడానికి కడురుకు బదులుగా వాడే నూలుదారం. **కోతనేత** వి. నేతలోపనికిరాని భాగం. **కోతపట్టు** వి. కుండను కోయడానికి ముందు పట్టే పట్టు. **కోతపాలు** వి. పొదుగునుండి పితికిన పాలు. **కోతపెంకు** వి. కూననుంచి పగులుగొట్టి తీసిన భాగం. **కోతపోలి** వి. 1. గ్రామాల్లో దేవతల పేర పెట్టే నైవేద్యం ; 2. గ్రామదేవతలను, వ్యవసాయధనాన్ని ఆరాధించే విధానం. **కోతబద్ద** వి. గూనపెంకు సున్నపరచటానికి వాడే వెదురుబద్ద. **కోతబద్దె** వి. అచ్చుతుక్కోటానికి సుమారు బెత్తెడు వెడల్పు నేసి, చివర జానెడు పొడుగు దారాలువదిలిన గుడ్డ. **కోతముల్లు** వి. వాటల్ని కోయడానికి వాడేసన్నని ఇనపకమ్మి. **కోతరాయి** వి. రాతిపలకల ముఖాలకు మెరుగు పెట్టడానికి వాడే కఠినమైనరాయి. **కోతలరాయుఁడు** వి. అబద్ధాలు చెప్పేవాడు. **కోతలు** రూ.చూ. కోఁతలు. వి.బ.వ. 1. పైరును కొడవళ్ళతో కొయ్యటం, 2. అతిశయోక్తితోకూడిన మాటలు. **కోతలుకోయు** అ.క్రి. 1. అబద్ధాలు చెప్పు, ప్రగల్భాలుపలుకు; 2. పైరును కొడవళ్ళతో కొయ్యటం. **కోద్దారం** రూ.చూ. **కోతదారం**. వి. వాటలు కోయడానికి కడురుకుబదులు వాడే నూలుదారం.

కోతి వి. 1. ఎదురు దోనె దగ్గర అమర్చిన పళ్ళచక్రం, బిగింపుకు వేసిన ఇనప కొక్కెం ; 2. దాటికోలను లేపటానికి దిండు చక్రాన్ని గుంజే ఇనపరేకు.

కోచ్చిర్త రూ.చూ. కోతిచిరత. వి. నేతనేసేటప్పుడు అచ్చుకర్రల్ని సులువుగా లేపటానికి మగ్గం మీద దారంతో అడ్డంగా వేలాడ దీసిన కొయ్యపుల్ల. **కోతికట్టె** వి. నేత నేసేటప్పుడు అచ్చుకర్రను సులువుగా లేపటానికి మగ్గం మీద దారంతో అడ్డంగా వేలాడ దీసిన కొయ్యపుల్ల. **కోతికట్టెతాడు** వి. అచ్చును పైనుంచి వేలాడదీసే పొడుగు తాడు. **కోతికొండె** వి. అచ్చుగడులకు తగిలించే వంకర ఇనపఊచ. **కోతికొయ్య** వి. 1. డాబీదిండు తిప్పటానికి అమర్చిన కొయ్య ; 2. డాబీకట్టుబడిలో కుక్క కర్రను లేపేకొయ్య ; 3. డాబీకుక్కను కోతి కొయ్య కట్టెను కలిపేబద్ద ; 4. డాబీదిండుకు చేసిన బొడిపె ; 5. నేత నేసేటప్పుడు అచ్చుకర్రలు సులువుగా లేవటానికి మగ్గం మీద దారంతో అడ్డంగా వేలాడదీసిన కొయ్యపుల్ల. **కోతికొయ్యకట్టె** వి. కుక్క రెండో కొసబిగించిన పొడుగు బద్ద, లేదా ఇనపరేకు. **కోతిచిరత** రూ. కోచ్చిర్త. వి. నేతనేసేటప్పుడు అచ్చుకర్రల్ని సులువుగా లేపటానికి మగ్గంమీద దారంతో అడ్డంగా వేలాడదీసిన కొయ్యపుల్ల. **కోతితాడు** వి. అచ్చును పైనుంచి వేలాడదీసే పొడుగు తాడు. **కోతివట్టి** వి. గదిగోడలకు సరిగా పైకప్పు మీద

వేసే పట్టి. **కోతిపుల్ల** వి. నేతనేసేటప్పుడు అచ్చుకఱ్ఱలు సులువుగా లేపటానికి మగ్గం మీద దారంతో అడ్డంగా వేలాడదీసిన పుల్ల. **కోతిముక్కురాయి** వి. గోడ కట్టేటప్పుడు మునుముందు పెంచుకోడానికి ఆనవాలుగా ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు పేర్చిన పెచ్చురాయి. **కోతిరాయి** వి. పంచలు దించటానికి వీలుగా, అడ్డవాసాలు వేయ డానికి అనువుగా ఇంటిగోడల్లో ముందుకు పొడుచుకొని వచ్చేటట్లుగా బిగించిన రాయి. **కోతిసూత్రం** వి. అచ్చును పైనుంచి వేలాడదీసే పొడుగుతాడు.

కో్రతీలు వి.బ.వ. మహాలక్ష్మి పూజకు ఉపయోగించే మట్టి పాత్రలు.

కోదండము వి. బాలదండన సాధనవిశేషం, నేరంచేసిన బాలురు పట్టుకొని వేలాడటానికి మీదకట్టినతాడు. హంస. 3.141.

క. కోదండ. నేరం చేసిన బాలుడు పట్టుకొని వేలాడ టానికి పైనకట్టినతాడు ; తు. కోదండ ; త. కోతంటమ్. నేరంచేసిన బాలురు పట్టుకొని వేలాడటానికి పైనకట్టిన తాడు ; మ. కోదండమ్.పాఠశాలల్లో బాలురను దండించ టానికి వేలాడదీసిన తాడు.

పో.చూ. సం. కోదణ్డ-. విల్లు.

కోదండముతీయు అ.క్రి. కోదండమనే శిక్షను విధించు. **కోదండముపెట్టు** స.క్రి. 1. పైకెత్తు ; 2. కొరడాతో కొట్టడానికిగాను కట్టు.

కోదండరామములు వి.బ.వ. ఒకజాతి వడ్లు. హంస. 4.128.

సం. కోదండరామ-. ధనుర్ధారి అయిన శ్రీరామ చంద్రుడు.

<సం. కోదండరామ - (అర్థవిపరి.).

కోదమ వి. తెల్లగోదుమ.

త. కోటుమై. గోదుమ.

కోదాడికాయలు వి.బ.వ. హిజ్జలం, ఎఱ్ఱగన్నేరుకాయలు.

కోదాడు రూ.చూ. కోదాదు. వి. కాశవృక్షం.

కోదు వి. గంజాంలో నివసించే ఒక తెగ ప్రజ.

పో.చూ. త. కో-. కొండ ; పో.చూ. గోం-కోఇతుర్ -. గోండివాడు ; కుయి. కూఇ. గోండితెగ, గోండిభాష ; కూవిన్గు. గోండివాడు, గోండిబాలుడు.

కోదులు వి.బ.వ. గంజాంలో నివసించే ఒక తెగ ప్రజలు. **కోదువాండ్లు** వి.బ.వ. గంజాం ప్రాంతంలో ఉండే ఒక తెగ ప్రజలు.

కోదువాఱు అ.క్రి. వరి ఎక్కువ ఎండి గింజలురాలిపోవు.

కోద్దారం చూ. కోత.

కోన[1] వి. 1. తోట. వసు. 2.20 ; 2. అడవి. అచ్చ.రా. అరణ్య. 49 ; 3. ఆశ్రమం.

పో.చూ. సం. కానన -. అడవి.

కోనటెంకి రూ.చూ. కోసతెంకి. వి. కోతి, వనచరం. **కోనతెంకి** రూ. కోసటెంకి. వి. కోతి, వనచరం. అచ్చ.రా. యు. 244. **కోనత్రిమ్మరి** వి. వనచరం, కోతి. అచ్చ.రా. కిష్కిం. 9. **కోనమనికి** వి. కోతి. అచ్చ.రా. కిష్కిం. 7; **కోనమనికిపట్టు** వి. కోతి, వనచరం. అచ్చ.రా. కిష్కిం. 11. **కోనమలహరి** వి. రాగవిశేషం. ప్రబంధ. 98. **కోనమెకము** వి. కోతి. అచ్చ.రా. యు. 311.

కోన[2] వి. 'కోన' అను దేశవిశేషం. మను. 1.37.

కోనసీమ వి. గోదావరి డెల్టాప్రాంతం. **కోనసీమ బ్రాహ్మణులు** వి.బ.వ. ద్రావిడ బ్రాహ్మణులలో ఒక తెగ వారు, పేరూరిద్రావిడులు.

కోన[3] రూ. కోనం, కోనము. వి. 1. మూల. చేతో కోనుగా ఉన్న మూల. దశకు. 5.71 ; 2. లోయ, కొండ సందు. మను. 4.37 ; 3. కొన, అగ్రం. పాండు. 1.161.

క. కోన. మూల, కోణం. కోణ్, కోణ, కోణె ; తు. కోన. కోణె. మూల ; త. కోణమ్ ; మ. కోణమ్ ; మాల్తో. కోన్ర ; కొండ. గాన్.

సం. కోణ -. మూల.

మూ.ద్రా. *కోన్.

ఇది ద్రావిడపదమని టి. బరో అభిప్రాయం.

కోనంచు వి. పంచెలచాపులకు నేసే ఒకరకం అంచు. **కోనరాతు** వి. పొలానికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వంవారు గుర్తుగాపాతినరాయి. **కోనఱేడు** వి. కోణపుడు, రాక్షసుడు, నైరృతుడు. **కోనవంక** వి. సెలయేరు. వేంక. 273.

కోన[4] వి. గోనమూహం. ఆం.నా.శే. 32.

సం. గో ; ప్రా. గో. ఎద్దు, ఆవు ; అ.మా. గోణ. ఎద్దు, గోణీ. ఆవు ; గోణసాలా. గోవులసాల ; ప్రై. మహా. గోణె -; మా. గోణ ;

క. కోణ. దున్నపోతు ; మూర్ఖుడు ; త. కో, కోన్ -. పశువులు ; పో.చూ. మ. కోనమ్ -. గోమాంసం.

<అ.మా. గోణ -.

కోనం రూ.చూ. కోన[3]. వి. రెండు భుజాలు కలిసిన మూల.

కోనము రూ.చూ. కోన[3]. 1. మూల ; 2. లోయ, కొండ సందు ; 3. అగ్రం.

కోనంపీట వి. ఒకరకం రెండుగొగల బండికి మొద్దుకింద వేసిన పట్టె.

కోనారి వి. గొఱ్ఱెలకాపరి.

-కోని ప్రత్య. పురుషనామాంత శబ్దం. ఉదా.: శ్రీపురుషో త్తమకోని.

కోనికాండ్రు వి.బ.వ. 1. కుండలుతెచ్చేవారు ; 2. వంటవారు.

కోను[1] వి. ఇనపజల్లెడను పడకుండానిలిపిఉంచే పోటికఱ్ఱ.

కోను[2] వి. కుప్పంమీదశంఖంలాగ ఉండే భాగం.

కోనెము వి. ఒకరకం చేప (Somberniger).

త. కోణమ్. వజ్రిరమనే చేప.

కోనెఱు రూ.చూ. కోనేఱు. వి. చుట్టూమెట్లు కట్టిన నలుచద రపు చెరువు, పుష్కరిణి. హంస. 4.210.

కోనేరు వి. శతభిషానక్షత్రం కావచ్చు, దగ్గరదగ్గరగా ఉండే నూరు చుక్కల గుంపు.

కోనేఱు రూ. కోనెఱు. వి.బొ. చుట్టూమెట్లు కట్టిన నలుచదరపు చెరువు, పుష్కరిణి. ఆం. భా. 1.162.

క. కోనేరు-. చుట్టూమెట్లు కట్టిన నలుచదరపు చెరువు ; త. కోనేరి. తిరుపతిలో ఉన్న పుష్కరిణి - స్వామిపుష్క రిణి.

కో(త రూ. కోత. చూ కోయు, వి. 1. ఛేదనం, ఖండనం.

భార. శాంతి. 3.508; 2. హింస, బాధ, ద్వి. సారంగ. చ. 1.28. పు. 22 పం.; 3. పంటకోయటం; 4. తగ్గింపు.

పో.చూ. క. కొత-. తగ్గింపు; త. కొయ్‌తల్-. ఖండనం, కోత; మ. కొయిత్తు. పంటకోయటం, కోత.

కోఁతకువచ్చు అ.క్రి. కోసే పదునుకువచ్చు. **కోఁతపట్టు** స.క్రి. కోతకోయనారంభించు. **కోఁతపడు** రూ. కోఁతపడు. అ.క్రి. 1. ఖండితమగు, నరకబడు. విజ్ఞా. ప్రా. 47; 2. హింసనొందు, బాధితమగు. శృం.నై. 3.120. **కోఁతపదును** వి. చేసుకోసే కాలం. **కోఁతలు** రూ. కోతలు. వి.బ.వ. 1. గోరంతలు కొండంతలుగా చెప్పబడిన మాటలు; 2. పంట కోయటం. **కోఁతలుకోయు** అ.క్రి. డంబాలుచెప్పు. స.క్రి. గోరంతలు కొండంతలుగా చెప్పు. **కోఁతవడు** (-వడు) రూ.చూ. కోఁతపడు. అ.క్రి. 1. నరకబడు. భీమ. 3.37; 2. హింసపొందు, బాధితమగు.

కోఁతి రూ.చూ. క్రోఁతి. వి. మర్కటం, వానరం. దశా. 1.295.

కోఁతికొమ్మకట్టు వి. చెట్లపై బాలురు కోతులవలె ఆడుకొనే ఒకరకం ఆట. **కోఁతికొమ్మచ్చి** రూ.చూ. కోఁతికొమ్మంచి. వి. పిల్లలాడు కొనే ఒక ఆట. **కోఁతికొమ్మంచి.** రూ. కోఁతి కొమ్మచ్చి. వి. పిల్లలు చెట్లపై కోతులవలె ఆడుకొనే ఆట. **కోఁతిగుమ్మకట్టు** వి. చెట్లపై పిల్లలాడే ఆట. **కోఁతిపిట్టమామిడి** వి. ఒకరకం మామిడిపండు, మూతి దగ్గర ఎరుపు మిగిలిన భాగం ఆకుపచ్చకల మామిడి (సువర్ణరేఖ). **కోఁతిపుల్లలు** వి.బ.వ. మగ్గపుపలక దారాల్ని మీదికి తగిలించే పుల్లలు. **కోఁతిమామిడి** వి. కపీతనం, అంబాళం. వ్య. కోతులకు ప్రియమైన మామిడి. **కోఁతివన్నె** వి. కోతిరంగు, బూడిద రంగు.

కోఁదాడు రూ. కోదాడు. వి. తాళవృక్షవిశేషం. హంస. 4.11.

మూ.ద్రా.*కోన్- (బహుశా 'పెద్దది, లేదా రక్షించు') సంబంధి కావచ్చు.

కోఁద్రగడ్డ రూ.చూ. కోంద్రగడ్డ. వి. కోంద్రవేయవలసిన భాగం.

కోన్లు వి.బ.వ. చిన్నపాత్రలు పొయ్యిలోపలికి జారిపోకుండా ఉండటానికి చిలకమూతుల్లా పెట్టిన మట్టికుండీలు.

కోప రూ.చూ. కోపా. వి. ఒకరకం పింగాణీగిన్నె.

కోపకత్తె వి. కోపంగల స్త్రీ. క్రీడా. 1.129.

క. కోపగాతి-. కోపంగల స్త్రీ.

సం. కోప-. కోపం.

<కోప-+-కత్తె.

కోపగాఁడు (-కాఁడు) వి. కోపంకలవాడు. కాశీ. 4.90.

సం. కోప-. కోపం.

క. కోపగాఱ-. కోపంగలవాడు; త. కోప-క్-కారణ్.

<సం. కోప-+-కాఁడు.

కోపగించు అ.క్రి. కోపించు, కోప్పడు, కసరు. తపతీ. 4.21.

సం. కోప-. కోపం.

క. కోపిసు-, కోపించు; త. కోపి. కోపంగల.

<సం. కోప-+-ఇంచు[3].

కోపగిలు రూ. కోపగిల్లు. అ.క్రి. కోపగించు. చంద్రాంగ. 3.87.

సం. కోప-. కోపం.

కోపగిల్లు రూ.చూ. కోపగిలు. అ.క్రి. కోపగించు, అచ్చలించు.

కోపదారి వి. కోపంగలవాడు. చెన్న. బసవ. 4.277.

సం. కోప-. కోపం, ధారిన్. ధరించేవాడు.

పార. దార్. కలవాడు.

<సం. కోప-+పార. దార్ లేదా సం. ధారిన్.

కోపపడు అ.క్రి. కినుకవహించు.

సం. కోప-. కోపం.

<సం. కోప-+పడు.

కోపా రూ. కోప. వి. 1. పాదిరిగుడుల్లో వాడే గిన్నె; 2. మట్టిగపోసుకొనే చిన్నగిన్నె.

పో. కోపు. పంచపాత్ర, గళాసు; ఫ్రెం. కూప్; స్పా. కోపా. సారాగిన్నె, ద్రవాన్నికొలిచే ప్రమాణం; ఇం. Cup.

త. కొప్పై. గిన్నె; మ. కోప, కోప్ప.

<పో. కోపు.

కోపాగిన్నె వి. పట్టుకోడానికి కాడపెట్టి పింగాణీ గిన్నెలాగ చేసిన మట్టిపాత్ర.

కోపార్చి చూ. కోపు[1].

కోపిన్ వి. కప్పుఎగరకుండా దాని మీదవేసేకట్ట.

కోపిని రూ. కోపిరి. వి. గృహనిర్మాణానికి కలపగా ఉపయోగ పడే ఒకరకం చెట్టు.

కోపినికట్టె రూ.చూ. కోపిరికట్టె. వి. లాదుమీదమోది చదునుచెయ్యటానికి వాడే కొయ్యకత్తి.

కోపిరి రూ.చూ. కోపిని. వి. గృహనిర్మాణానికి కలపగా ఉపయోగపడే ఒక చెట్టు.

కోపిరికట్టు స.క్రి. లాదుమీద చెక్కలతోకొట్టు. **కోపిరికట్టె** రూ. కోపిని కట్టె. వి. లాదుమీద మోది చదునుచెయ్యటానికి వాడే కొయ్యకత్తి. **కోపిరిగడ్డి** వి. అరణ్యప్రాంతాల్లో పెరిగేసన్నగడ్డి. **కోపిరిచెక్క** వి. 1. తలుపురెక్కలను బొప్పగావాడేచెక్క; 2. లాదుమీద మోదిచదును చెయ్యటానికి వాడే కొయ్యకత్తి.

కోపు[1] పో.చూ. కోవ. వి. 1. దిక్కు, కడ, పార్శ్వం, పక్క. రం. రా. అయో. 14పు. 18పం.; 2. పక్షం, బలగం.

కోపార్చి వి. మధ్యభాగం గుమ్మటంలా ఉండి పైచివర మొనతేలి ఉండేఅర్చి. <కోపు + ఆర్చి. **కోపుకమాను** వి. మధ్యభాగంలో గుమ్మటం లాగఉండి చివరమొన తేలి ఉండే ఆర్చి. **కోపురాయి** వి. ఒకవైపున కోసుగాఉండేటట్లు మలచబడిన మొనదేలినరాయి. **కోపురేపు** వి. ఆముగోడకు చివరిభాగంలో పెట్టిన రంధ్రం. **కోపులు** వి.బ.వ. చిన్న పాత్రలు పొయ్యిలోపలికి జారిపోకుండా ఉండటానికి పొక్కిళ్ళదగ్గరే లోపలకి చిలకమూతుల్లా పెట్టినమట్టి గుబ్బలు.

కోపు[2] వి. 1. నమస్కారం. భీమ. 3.211; 2. నాట్యం, తీప్పు నాట్యగతి భేదం.యయా. 4.12.

క. కొపు-.నటించేతీరు, నటనాపద్ధతి; త. కూప్పు-.

చేతులుజోడించు, ప్రార్థించు ; కూమ్పు. మూయు, ముకుళించు ; కువి. ప్రార్థించు ; కూప్పుదలి. నమస్కారాలు.

కోపు[3] వి. నిడివి, పొడుగు. దశా. 5.15.
పో. చూ. త. కువవు. విశాలత, విస్తారత.

కోపు[4] వి. బలం, శక్తి. శుక. 1.70.

కోపు[5] వి. ప్రయోజనం, నిమిత్తం. యయా. 2.55.
మ. కోప్పు. ఆస్తి, బలం, స్నేహితులు.

కోపు[6] వి. విధం, రీతి, క్రమం. ఉ. రా. 3.241.
త. కోప్పు-పద్ధతి, ఏర్పాటు క్రమం ; మ. కోప్పు. ఏర్పాటు క్రమం.
కోపుతిరుగు అ. క్రి. చెడుగుడు ఆటలో మైదానంలోని మూలలను జాగ్రత్తగాకాపాడుతూ తిరుగు. **కోపువరువడి** వి. పన్నెండు పరవళ్ళలో ఒకటి, పద్నాలుగు విసురుల్లో ఒకటి. ప్రబంధ. 78.

కోపు[7] వి. చక్కదనం రసిక. 1.39. విశే. మనోహరమైన. శశా. 1.26పు. 1పం.
త. కోప్పు-అందం, కొమ్మై-అందం ; మ. కోప్పు. చక్కటిఏర్పాటు.
కోపువాఱు (-పాఱు) అ. క్రి. అందగించు, రమ్యమగు.

కోపు[8] వి. మద్యం. సాం.ని. 2.47.

కోపు[9] వి. సమయం.

కోపు[10] వి. (వింటియొక్క) కొప్పు, కొన, కోటి. భాగ. 1.463 ; **2.** చేపలను గుచ్చేసూది ; **3.** పలకమీద రాసేకడ్డి, బలపం ; **4.** దూలంచివరిభాగం ; **5.** రాతిలోమొనతేలిన భాగం ; **6.** కుమ్మరాముగోడచివరి అంచు.
క. కో-గుచ్చు. తు. కొప్పు. స్త్రీలుచెవిపైభాగంలో ధరించే ఆభరణం ; కొల్పు. స్త్రీలు చెవిపై భాగంలో ధరించే ఆభరణం, కొప్పె. చేపల్నిగుచ్చే దారం ; త. కోప్పు-గుచ్చు, చేర్చు, సూదితోగుచ్చు.

కోపు[11] వి. దుకాణం.
కోపుదారుడు వి. దుకాణంపెట్టేవాడు, పైనుండి సరకులు తెచ్చి అమ్మేవర్తకుడు.

కోపు[12] వి. ఎరగకుండా వచ్చినమేలు.
పో. చూ. త. కోటు. తప్పు, ఉల్లంఘించు.

కోపు[13] వి. మట్టికుప్ప.

కోపు[14] వి. చట్రంలోని నిలువుపట్టె.

కోపురము వి. 1. శత్రువుల రాకను తెలుసుకోడానికి ఉన్నత స్థలాల్లోఉంచేకావలి. మను. 3.54.
సం. గోపుర-. నగరప్రధాన ద్వారం ; ప్రా. గోఉర.
<సం. గోపుర-.

కోపెన్ వి. ప్రహరీగోడమీదఆకు, మట్టిరాయిమొదలగు వాటితో రక్షణకోసం గోడకంటె వెడల్పుగా పెట్టినకప్పు.

కోప్టి వి. బిస్కట్‌రంగు.

కోబిన్‌చూరు వి. అనుగుడుచూరు, గుండ్రంగాఉన్నచూరు.
ఇం. *Cabin.* చిన్నఇల్లు, ఓడలోని గది.
<ఇం. Cabin + చూరు.

కోబీ రూ. కోసు[3] గోబి. వి. కాబేజి, శాకవిశేషం.
పో. కోవి. కాబేజి.
<పో. గోవి.

కోమ[1] రూ. కోవ[3]. వి. వల్మీకాగ్రం, పుట్టచివర. ద్వి. హరిశ్చ. 1962పం.
త. కొమ్మై-. కూచిగాఉండు. కూంపు. కిరీటాకృతిలో ఉన్న రథ శిఖరం ; కూప్పు. పోగుచేయు, కుప్పచేయు, కువటు. శిఖరాగ్రం, కోన ; కువి. పోగుచేయు ; కుమి. పోగుచేయు, కుప్పె. పోగుచేయు.

కోమ[2] రూ. చూ. కొమ్మ[2]. వి. స్త్రీ. ఆడది. అచ్చరా. ఆరణ్య. 9.6.

కోమటి వి. వైశ్యుడు. భార. ఆది. 8.73.
క. కోమటి-కోమటిగ-వర్తకుడు ; తు. కోమటి, కోమటిగె ; త. కోముట్టి, కోమట్టి. తెలుగు మాట్లాడే వైశ్యజాతి ; మ. కోమట్టి. వర్తకుడు ; పర్జి. కోమటి. తెలుగుమాట్లాడే వైశ్యుడు.
కోమటిచుక్క వి. బుధుడిపేరుతో ఉండే నక్షత్రం. **కోమటిది** వి. వైశ్యస్త్రీ. **కోమటిపురుగు** వి. పరికిపట్టె పచ్చ రంగుపురుగు. **కోమటివాడు** వి. వైశ్యకులానికి చెందినవాడు. **కోమటిసాక్ష్యము** వి. ఉభయవాదులకు పనికిరానిసాక్ష్యం, ఎటూచెందని సాక్ష్యం. త. కోమట్టి-చ్-చాట్చి. ఉభయ పక్షంవారికి అనుకూలంగా సందిగ్ధంగా చెప్పేసాక్ష్యం. **కోమటీఁడు** వి. వైశ్యుడు. హంస. 5.120.

కోమటీఁడు చూ. కోమటి.

కోమలి వి. చక్కదనం గలస్త్రీ. భార. ఆది. 1.115.
పో. చూ. సం. కోమల-మృదువైన.
క. కోమలె, కోమళె- చక్కనిస్త్రీ ; మ. కోమలమ్-. మృదువైన.
కోమలికము వి. సౌందర్యం, చక్కదనం, భాస్క. రా. ఆరణ్య. 1.148.

కోమిటంచు వి. రెండు గీరలుపెట్టినకూటి కుండంచు.

కోయ రూ. కోయి[1]. వి. ఒకజాతి కిరాతుడు, ఆటవికభేదం, ఒక జాతి బోయ. చంద్రాంగ. 2.47.
పో. చూ. త. కో. కొండ.
కోయఁడు వి. బోయ. **కోయత** వి. కోయజాతిస్త్రీ. ప్రబంధ. 174. **కోయదొర** వి. కోయవారినాయకుడు. **కోయవాఁడు** వి. ఆటవికజాతికి చెందినవాడు. **కోయవారు** వి.బ.వ. తెలుగుదేశపు ఉత్తరప్రాంతంలో ఉండే ఆనాది జాతిప్రజలు.

కోయంకూర రూ. కోయికూర. వి. ఒకరకం మొక్క.

కోయంబత్తులు వి.బ.వ. దక్షిణాదిలో పేరుపడ్డ మంచిరకం వడ్లు.

కోయంబత్తూరువడ్లు రూ. కోయంబత్తూరొడ్లు. వి.బ.వ. దక్షిణాదిలో పేరుపడ్డ మంచిరకం వడ్లు, కిచిడీవడ్లు.

కోయంబత్తూరొడ్లు రూ. చూ. కోయంబత్తూరువడ్లు. వి.బ.వ. దక్షిణాదిలో పేరుపడ్డ మంచిరకం వడ్లు, కిచిడీవడ్లు.

కోయి[1] రూ.చూ. కోయ. వి. కోయజాతివాడు.

కోయి[2] రూ.చూ. క్రోవి[1]. వి. కంఠనాళం.

కోయికూర రూ.చూ. కోయంకూర. వి. ఒకరకం మొక్క.

కోయితోటకూర రూ.చూ. కోయుతోటకూర. వి. గోస్తే మళ్ళీ పెరిగే తోటకూర.

కోయిపూస రూ.చూ. కోవిపూస. వి. కొయ్యలనుగొట్టం చివర అమర్చినగాజు పూస.

కోయిల[1] రూ. కోవిల[1], కోవెల[1]. వి. **1.** ఒకానొకదివ్యస్థలం. కాశీ. 5.288 ; **2.** దేవాలయం, గుడి. ప్రబోధ. 3.28.

త. కోయ్-ఇల్, కో-వ్-ఇల్. రాజభవనం, దేవాలయం ; మ. కోయి. హిందూ దేవాలయం.

<త. కో. య్. ఇల్.

కోయిలతొత్తు వి. వేశ్య. **కోయిలతొత్తుమారి** వి. వేశ్యాలంపటుడు. ప్రబంధ. 3.28.

కోయిల[2] రూ. కోగిల, కోగెల, కోవిల2. వి. కోకిల, పికం. కు. సం. 5.103. హరి. 8.38.

సం. కోకిల-; ప్రా. కోఇల. పికం; కో-ఇలా. ఆడుకోయిల; పా. కోకిల.

క. కోగిల్, కోగిలె, కోజిలె ; త. కుక్కిల్, కుయిల్ మ. కుయిల్ ; పర్జి. కొయ్‌లి.

<ప్రా. కోఇల.

కోయిలతెగదబి వి. మన్మథుడు.

కోయిలకూర వి. ఒకజాతి మొక్క (Amaranthustristis).

కోయు స.క్రి. **1.** ఖండించు, ఛేదించు, నరుకు. కు. సం. 6.35 ; **2.** తుంచు. శృం. నై. 3.63 ; **3.** అబద్ధాలు చెప్పు.

క. కోయ్, కొయ్య, కుయ్, కోయి, కోయు. ఖండించు, నరుకు ; తు. కోయ్‌పుని, కొయు, నరుకు ; త. కోయ్. కోయు, తుంచు, తెంపు ; మ. కొయ్యు, కొయ్యుక. కోయు ; గోం. కొఇ. పంటకోత ; కోయిడ్. కొడవలితో కోయు ; కొండ. కోయ్ ; పర్జి. కోయ్ (-కోన్). కొడవలితోకోయు, పంటకోత ; కువి. కోడ్. ఏరు ; ఒల్లా. కొయ్, కోన్. కోడ్. కొడవలితోకోయు ; మాల్తో. కొయ్.

<మూ.ద్రా. *కొయ్.

కోయుట వి. అబద్ధాలు చెప్పడం. **కోయుతోటకూర**. రూ. కోయితోటకూర. వి. కోసిన మళ్ళా పెరిగేతోటకూర. **కోసుకతిను** రూ. కోసుకొనితిను. స.క్రి. మరణబాధపెట్టు. శుక. 2.37. **కోసుకొనితిను** రూ.చూ. కోసుకతిను. స.క్రి. మరణబాధపెట్టు, మిక్కిలిబాధించు.

కోర[1] చూ. కోల. రూ. గోర[4]. వి. **1.** మద్యం మొ. వాటిని తాగడానికి ఉపయోగించే పాత్ర. భార. మౌసల. 30, **2.** కొలగిన్నె, కొలతపాత్ర. బసవ. 3.76; **3.** పళ్ళెం. మను. 5.96 ; **4.** ఎత్తును గాని లోతునుగాని చెప్పే పరిమాణం.

త. కోరమ్. లోహపు పళ్ళెం, కోరకమ్.

కోర[2] విశే. **1.** వంకర ; **2.** పెద్ద ; **3.** పదునైన, వాడి అయిన.

క. కోరె. కాఠిన్యం, కఠినత్వం ; త. కురంకు. వంగు, వాలు ; కుఱంటు. వంపు ; ఒల్లా. కోర్. కొమ్ము.

కోరకావడి వి. కొనలుపైకి వంగి ధనురాకారంగా ఉండే కావడిబద్ద. **కోరకొండె** వి. బిడ్డలులోనగు వారికి ముఖంపక్కన వేసేకొండె, జుట్టుముడి. **కోరకొప్పు** వి. మగవాని తలపై వికారంగా పెట్టుకొన్న కొప్పు. ద్వి. హరిశ్చ. 73. **కోరకొమ్ము** వి. వాడిగలకొమ్ము. వరాహ. 11.76, జంతువుల తలమీద జంటగా మొలిచే అవయవ విశేషం. **కోరగొను (-కొను)** అ.క్రి. కొరవోవు, కొంకరలు పోవు. పద్మ. 3.79. **కోరచూపు** వి. క్రూరదృష్టి. వరాహ. 2.45. **కోరతల** వి. కొమ్ములతో ఉన్న శరీరభాగం. **కోరదున్న** వి. పశువు జాతికి చెందిన మొగ జంతువు, ఎనుబోతు. **కోరదౌడ** వి. లోనికణగిన దౌడ, చప్పిదౌడ. భార. మౌ. 25. **కోరపన** వి. పశువుల తలమీద జంటగా మొలిచేగట్టి అవయవ విశేషం. **కోరపంది** వి. కోరలు గల పంది. **కోరపాగ** రూ.చూ. కోరపాగా. వి. ఒకపక్క కొరిగేటట్లు చుట్టిన తలపాగా. **కోరపాగా** రూ. కోరపాగ. వి. ఒకపక్కకు ఒరిగేటట్లు చుట్టిన తలపాగా. **కోరమబ్బు** వి. నల్లంచున్న తెల్లమబ్బు. **కోరమీస** రూ.చూ. కోరమీసము. వి. పెద్దమీసం, వంగిన పెద్దమీసం. శృం.నై. 7.93. **కోరమీసము** రూ. కోరమీస. వి. పెద్దమీసం. సూక్ష్మాగ్రంగల మీసం. భార. అశ్వ. 3.37. **కోరమొక్క** వి. సూదిమొక్క, నేల చీల్చుకొని పైకివచ్చిన చిన్నమొలక. **కోరవాయి** వి. కోష్ఠంలోనూ శిరస్సులోనూ పుట్టే వాతరోగం. అం.భా. 2.125. **కోరవాఱు(-పాఱు)** అ.క్రి. కోపంచే నేత్రాలు కుటిలమగు. వరాహ. 3.20. **కోరవోవు(-పోవు)** అ.క్రి. కొంకర్లుపోవు. విక్ర. 1.200. **కోరసిగ** వి. ఒరసిగ. ముఖపార్శ్వంలో వేసే జుట్టుముడి. రామా. 2.110.

కోర[3] వి. రోహంతోచేసిన చేద.

కోరకురములు వి. గొంగళ్ళునేసే కురమవాళ్ళలో ఒక వంశం.

కోరగించు అ.క్రి. **1.** ముడుగు, ముకుళితమగు. శృం. నై. 7.150 ; **2.** మిరుమిట్లుగొను. విక్ర. 4.188 ; **3.** మొగ్గ తొడగు, పొడుచు. విక్ర. 4.31 ; **4.** ఎర్రబారు, ఎర్రనగు. వేంక. పంచ. 4.466 ; **5.** ఏడ్చు. కుచే. 1.39.

క. కొరయిసు. మిరుమిట్లుకొను ; త కూరన్ద కూరవ్. చలితో ముడుచుకొను, కోపంతో వణకు. వద్లుముల్లు, తెలివి.

సం. కోరక-. మొగ్గ.

<సం. కోరక- + ఇంచు[3].

కోరంగి వి. ఉసిరికచెట్టు.

పో.చూ.క. కోరంగి-. చిన్నఏలకులు ; త. కోరంకి ; సం. కోరంగీ-.

కోరటు రూ.చూ. కోర్టు. వి. న్యాయసభ.

కోరడ[1] రూ. కోరడి, కోరాడ, వి. **1.** చేనిచుట్టూ గుబురుగా ఉండే మొక్కలతో వేసినకంచె ; **2.** అడ్డగోడ.

కోరడ[2] వి. వాసాలమీద రాళ్ళుపరచి సున్నంలో అతికివేసిన కప్పు.

కోరడి రూ.చూ. కోరడ[1]. వి. **1.** అవరణంగా వేసిన పొట్టి మట్టిగోడ, కరగోడ ; **2.** కంచె.

కోరడిగట్టు వి. తీరం.

కోరదాలు వి.బ.వ. పిల్లల జబ్బులు.

కోరంద వి. పెసరగింజల రంగు.

కోరము రూ.చూ. కోఱము. వి. కొబ్బరి మున్నగువానిని కోరటాని కుపయోగించే పరికరం.

కోరముపువ్వు వి. ఎర్రటిపువ్వు.

కోరరాట్నం రూ.చూ. కోరారాట్నం. వి. పట్టుదారం.

వడికే ఒకరకం రాట్నం.

కోరరైక వి. ఆడపిల్లలకు సొరె పెట్టే రవికగుడ్డ.

కోరా విణ. 1. సంస్కరించని, బాగుచేయని, చెన్న. బసవ. 5.252 ; 2. కారికం, అనాహతం. వి. 1. కలుషితలోహం ; 2. పట్టుపురుగుల నుంచి తీసిన ముడిదారం.

క. కోరా-. కొత్తది, చలువచేయని బట్ట ; తు. కోర-. చలువచేయని నూలుబట్ట ; త. కోరా. చలువచేయనిబట్ట ; హిం. కోవా. చలువచేయనిబట్ట లేక కుండ.

కోరాహూలు వి. చలవచెయ్యని ముడినూలు. **కోరాబంగారము** రూ. కోరాబంగారు. వి. అపరిశుద్ధమైన బంగారం, ఇతర లోహాలతో కలిసి వన్నెతగ్గిన బంగారం. **కోరాబంగారు** రూ.చూ. కోరాబంగారము. వి. అపరిశుద్ధమైన బంగారం, ఇతర లోహాలతో కలసి వన్నెతగ్గిన బంగారం. **కోరాముల్లు** వి. శుభ్రపరచని వస్త్రం. **కోరారాట్నం** రూ. కోరరాట్నం. వి. పట్టుదారం వడికే ఒకరకం రాట్నం. **కోరాపిల్కు** వి. పట్టుపురుగులనుంచి వచ్చే ముడిదారం. **కోరాసున్నం** వి. సున్నపురాతిని కాల్చి డబ్బాలకెత్తిన సున్నం. **కోరాస్తంభం** వి. పొడవైన రాతిస్తంభం.

కోరాటం చూ. కోరా[2]. ఎక్కువ వాలుగాఉన్న ఆకుకప్పు.

కోరటము వి. ఒకజాతి గద్ద.

కోరాద రూ.చూ. కోరడ[1]. వి. 1. చేనిచుట్టూ గుబురుగా ఉండే మొక్కలతో వేసిన కంచె ; 2. అర్ధగోడ.

కోరాడి వి. పశుగ్రాసంగాను, వైద్యంలోను వాడబడే అందమైన ఒకమొక్క. (Ixora Couinea)

కోరాడు రూ. కోడాడు, క్రోడాడు, గోరాడు. స.క్రి. 1. (ఎద్దులు, దున్నలు మొదలైనవి మదోత్సాహంతో కొమ్ములతో) కొట్టు. హరి.ఉ. 6.8 ; 2. (ఏనుగులు క్రీడార్థం దంతాలతోగట్టు మొ. వాటిని) కుమ్ము. జైమినీభా. 7.167 ; 3. (పంది ముట్టితో నేల మొ. వాటిని) కెల్లగించు. విక్ర. 2.135 ; 4. (దుమ్ము మొ. వాటిని) రేగచేయు. భాగ. 9.205 ; 5. పాడుచేయు. భాగ. 10. ఉ. 540 ; 6. (ఎలుగులు మొ. లైనవి గోళ్ళతో) చీల్చు. మను. 4.37.

త. కోఱై. శరీరంపై రక్కు, గీరు.

కోరాముక్కు వి. రాతిముక్క.

కోరి యా.చూ. క్వారీ. వి. గని కట్టుబడికి కావలసిన రాళ్ళను తవ్వితీసే గుంట.

కోరిఅంచు వి. గీతలు గీతలుగా నేసిన అంచు.

కోరిక రూ.చూ. కోర్కి. వి. 1. వాంఛ, ఇచ్ఛ, అభిలాష. భార. శాంతి. 6.284 ; 2. వాంఛితార్థం, వరం. దశా. 1.255.

కోరికలీరికలెత్తు స.క్రి. కోరిక లభివృద్ధి నొందు. విజయ. 2.167. **కోరికలుడుగు** స. క్రి. వాంచలు క్రమంగా నశించు <కోరిక+-లు+ఉడుగు.

కోరికె రూ.చూ. కోర్కి. వి. 1. వాంఛ, ఇచ్ఛ, అభిలాష. భార. ద్రోణ. 2.161 ; 2. వాంఛితార్థం, అభీష్టార్థం ; 3. చిత్తం, మనసు, ఇచ్ఛ.

కోరికెపడు స.క్రి. అపేక్షపడు, తమకించు. మల్ల. 22.

కోరికె రూ.చూ. కోర్కి. వి. ఇచ్ఛ, వాంఛ. తపతీ. 1.7.

కోరికెవుంచు స.క్రి. ఆశించు, ఊహించు, విశ్వసించు. <కోరికె+ఉంచు.

కోరికోలు చూ. కోరు[1].

కోరిచీర వి. అంచులో గీరలు పడేట్టు నేసిన చీర.

కోరింత వి. ఒక ముళ్ళ చెట్టు.

కోరింతదగ్గు రూ.చూ. కోరిందదగ్గు. వి. కుక్కదగ్గు, కకాయిదగ్గు.

కోరింద రూ. కోరెంద. వి. లక్క కలిగిన ఒకానొక తీగ. ఆము. 6.13.

పో.చూ. క. కోరిందె-. ఒకరకం మొక్క.

కోరిందపూసలు రూ. కోరెందపూసలు. వి.బ.వ. ఆటవికులు ధరించే గాజుపూసలు. **కోరిందపొద** వి. లక్కపురుగులు గూడుపెట్టేపొద.

కోరిందదగ్గు రూ. కోరింతదగ్గు. వి. కుక్కదగ్గు, కకాయిదగ్గు.

కోరిల్లు చూ. కోరు[3].

కోరిశదగ్గు వి. కకాయిదగ్గు, కోరింతదగ్గు.

కోరీ రూ. క్వారీ. వి. గని, కట్టుబడికి కావలసిన రాళ్ళను తవ్వితీసే గుంట.

కోరు[1] స.క్రి. 1. వాంఛించు, కామించు, వరించు, భార. విరా. 1.219 ; 2. ప్రతీక్షించు, నిరీక్షించు, ఎదురుచూచు. దశా. 1.175.

క. కోఱు-. (కోరు) - కోరు, వాంచించు, ఆలోచించు ; తు. కోరుని-. కోరు, కాంక్షించు ; త. కోరు. అర్థించు, కోరు, కాంక్షించు ; మ. కోఱుక. కోరుకొను, అభిలషించు.

కోరికోలు వి. పంట మొ. వాటిపాలు. **కోరుకొను** స.క్రి. ప్రార్థించు. **కోరురజములు** రూ.చూ. కోరురాజనాలు. వి.బ.వ. ధాన్యవిశేషం. హంస. 4.128. **కోరురాజనాలు** రూ. కోరురజనులు. వి.బ.వ. ధాన్యవిశేషం. హంస. 4.128. **కోరువాఁడు** వి. వాంఛించేవాడు.

కోరు[2] స.క్రి. చీరు, గీరు. నృసింహ. 4.121. వి. కోరిన కొబ్బరి మొ. పదార్థాలు.

క. కోఱ్. కోయు ; కోఱె. కర్రను రంపంతో కోసినట్లుగాకోయు ; తు. కురెపిని, కురెవుని, కురెపుణా, కోరెపుణా. చీరు, గీరు ; కోరుని-. రంధ్రంచేయు ; త. కోఱై. చీరు, గీరు. కోఱ్-. గింజలయొక్క పొట్టు తీయు ; మ. కోఱు-. చింపు, కోయు, కోఱుక. మాంసాన్ని ముళ్ళతోచీల్చు ; కుయి. గ్రోప-. గీచు, గీరు.

కోరు[3] వి. 1. భాగం, పాలు, వంతు. భార. భీష్మ. 3.309 ; 2. రాజాదుల కిచ్చే ధనేతర వస్తురూపమైన కప్పం రామాభ్యు. 8.38 ; 3. తాకట్టు, అగావు ; 4. తులసికోట గోడలోనిభాగం ; 5. అంచు.

క. కోఱు. భాగం, పాలు, వంతు ; త. కూఱు. భాగం, పాలు, వంతు ; కుఱై. ముక్క, భాగం, పన్ను, పరిహారం ; మ. కోఱు-. చించు, కోయు, కూఱు, కూర్. భాగం, పాలు, వంతు ; కొండ. కుర్-. పాలు, వంతు ; తొ. కుర్-. తండ్రినుంచి వచ్చిన వంతు.

కోరుగట్టు (- కట్టు) అ.క్రి. కురుపుమాని అంచుకట్టు. **కోరుదారు** వి. కోరుకుసేద్యం చేసేవాడు. <కోరు[3]+

పార. దార్. కోరుపాలు వి. ఆసామి. సాగుచేసిన రైతు పంటలో చెరిసగం పంచుకొనే పద్ధతి. కోరువారం వి. పాలికి సేద్యం చేసేవాడు. కోరువెట్టు (-పెట్టు) స.క్రి. బలి (కానుక) ఇచ్చు.

కోరు[4] వి. కామదండం, మగగురి. విజ్ఞా. 1.106.

కోరు[5] విశే. నిలువుగా ఉన్న, నిట్రమైన. వి. 1. వాలుగా ఉన్న అతుకప్పు ; 2. వాలు.

కోరిల్లు వి. పెంకు మొ. వాటితో మూయబడ్డ కప్పుగల ఇల్లు. కోరుకొండ వి. నిలువుగా ఉన్న కొండ. కోరుచేయు స.క్రి. ఆము పడుగును ఎత్తుపల్లాలు లేకుండా చదరంగా చేయడం. కోరుపట్టి వి. బంగాళపెంకుల్ని ఒకదాని కొకటి తగిలించడానికి పీలుగా పక్కలందుంచిన గాడి. కోరుబొంత వి. గొంగడినేతలో పడుగు తడపటానికి అంబలిలో ముంచిన గొంగడి గడ్డి. కోరుమగ్గం రూ. కోరుమొగ్గం. వి. ప్రత్యేకంగా అంచులునేసే ఒకరకం మగ్గం. కోరుమొగ్గం రూ.చూ. కోరుమగ్గం. వి. ప్రత్యేకంగా అంచులు నేసే ఒకరకం మగ్గం.

కోరుటు రూ.చూ. కోర్టు. వి. న్యాయసభ.

కోరుడుపాఱ రూ. కోఱుడుపాఱ. చూ. కోరు[3]. వి. నేలనుచెక్కే పనిముట్టు.

కోరువ రూ. కోర్వ, వి. 1. వరస ; 2. క్రమం.

త. కోర్వై-. వరుస, క్రమం. కోవై, కోట్టు, కోప్పు-. ఏర్పాటుక్రమం.

కోరెగడ్డి వి. ఒకరకం కలుపుమొక్క (Rottedoellice).

కోరెంద రూ.చూ. కోరింద. వి. ముండ్లమొక్క.

కోరెందపూసలు రూ.చూ. కోరిందపూసలు, వి.బ.వ. ఆటవికులు ధరించే గాజుపూసలు.

కోరెవ్వంకర్ర వి. కాకవచ్చినపుడు ఆముకాల్వలో వాడే ఒకరకం కర్ర.

కోర్కి రూ. కోరిక, కోరికి. కోరికె, కోర్కె. వి. 1. వాంఛ, ఇచ్ఛ, అభిలాష. భార.ఆది. 2.232 ; 2. వాంఛితార్థం, అభీష్టార్థం. భార. శాంతి. 6.596 ; 3. చిత్తం, మనసు, ఇచ్ఛ.రం.రా. 3.169 పు. 4 పం.

క. కోఱిక. కోరటం ; కొడ. కోర్క్. ప్రార్థించు ; తు. కోరికె, కోరిగె. ఆశ.

త. కోరిక్కై. వాంచ ; మ. కోఱు. అభిలాష.

కోర్కులవంట వి. వాంఛితాలనిచ్చేది. లని. 1.42.

కోర్కులవంట చూ. కోర్కి.

కోర్కె రూ.చూ. కోర్కి, వి. ఇచ్ఛ. ద్వి.తి.సా. 1.4.

కోర్జ వి.బ.వ. ఇరవైగుడ్డముక్కలు.

పో. కోర్జా. 'ఇరవై'కి వర్తకపరిభాష ; పో. కోర్జా.

< పో. కోర్జా.

కోర్టాయి వి. ఒకజాతి అడవిచెట్టు.

కోర్టు రూ. కోరటు, కోరుటు. వి. న్యాయస్థానం.

త. కోర్ట్టు-కోటు -. నాయస్థానం ; హిం. కోర్ట్ - న్యాయస్థానం.

ఇం. *Court*-. న్యాయస్థానం.

< ఇం. Court.

కోర్ణగండు రూ. కోర్నగండు, కోర్నపగండు. వి. దుమ్ములగొండి, ఇందు. 2.51.

కోర్తండ్లుపిరు రూ. కోర్తల్లుపిరు. స.క్రి. కోరతాళ్ళుపిరు.

కోర్తల్లుపిరు రూ.చూ. కోర్తండ్లుపిరు స.క్రి. కోరతాళ్ళుపిరు.

కోర్న చూ. కోంద్ర. వి. దున్నేటప్పుడు ఎడంవదిలి మొదటి అరకతో వేసిన చుట్టుచాలు.

కోర్నగండు రూ.చూ. కోర్ణగండు. వి. క్రూరమృగవిశేషం, దుమ్ములగొండి.

కోర్నపగండు రూ.చూ. కోర్ణగండు. వి. క్రూరమృగవిశేషం; దుమ్ములగొండి.

కోర్వ రూ.చూ. కోరువ. వి. 1. క్రమం ; 2. వరస.

కోఱ వి. 1. పల్లు, దంష్ట్ర. భార. విరా. 4.213 ; 2. కొమ్ము.

క. కోఱె. పదును, దంతం, పొడవుగా పదునుకల్గిన పళ్ళు ; తు. కోరె ; త. కుఱుంబు (-ఇన్-వ్-) కొమ్ముల్లాగవంచిన, వంచబడిన, కోర్రైప్పల్-. వంకరపంటాలు, కోరమ్. క్రూరత్వం, కోరప్-పల్. కోరపళ్ళు.

పో.చూ. సం. ఖురు-. పల్లు.

కోఱకైదువ వి. పాము, దంష్ట్రాయుధం. ప్రబంధ. 210. కోఱకొమ్ము వి. సూదికొమ్ము, వాడిమొనగలకొమ్ము. విష్ణు.పు. 7.304. కోఱపల్లు వి. జంతువుల కోరల్లాగ వాడిమొనగలిగి పలువరుసలో పక్కఉండేపల్లు. కువ.చ. 2.102. త. కోరై-ప్-పల్-. కుక్క లేక తోడేలు సంబంధమైన పల్లు కోర-ప్-పల్. వంకరపళ్ళు. కోఱలుతీసినపాము వి. నిస్సహాయుడు, అపకారం చేయాలనుకొన్నా చేయలేని వాడు.

కోఱడమాడు చూ. కోఱడము.

కోఱడము వి. 1. ప్రతికూలవచనం. కు.సం. 6.702 ; 2. క్రోధం, కోపం. నిర్వ. రా. 5.77 ; 3. క్రౌర్యం. దశకు. 2.71 ; 4. ఎగతాళి.

త. కోరమ్-, క్రూరత్వం, వేడి.

కోఱడమాడు స.క్రి. పరిహసించు, వేళాకోళంచేయు. కోఱడములాడు అ.క్రి. అపహాస్యములాడు. నిర్వ.రా. 3.99.

కోఱమీనములు చూ. కోరమీనము. వి.బ.వ. పెద్ద మీసాలు.

కోఱము రూ. కోరము, కోఱాము. వి. కొబ్బెర మొ. వాటిని కోరడానికి ఉపయోగించే సాధనం.

త. కోత్తై, శరీరంపై ఱక్కు, గీచు ; కోఱ్. గింజలను కొంచెం కొంచెంగా కొరికితిను, కొల్. నమలు.

కోఱలు రూ.చూ. కొఱ్ఱలు. వి.బ.వ. కొఱ్ఱలు, సస్యవిశేషం.

కోఱాము రూ.చూ. కోఱము. వి. కొబ్బరి ముస్నగువాటిని కోరటాని కుపయోగించే సాధనం.

కోఱుడుపాఱ రూ.చూ. కోరుడుపాఱ. వి. తవ్వుగోల.

కోల రూ. కోలు[4]. చూ. కోర[1]. వి. 1. చేతికర్ర, బెత్తం. భార. ఆది. 4.260 ; 2. కర్రకట్లు కాల్చటానికి ఉపయోగించే శూలం. భార. విరా. 1.211 ; 3. బాణం. భార. భీష్మ. 3.33 ; 4. శిశ్నం, మగగురి. విజ్ఞా. ఆ.చా. 39 ; 5. పుల్ల. పి. శకు. 3.170 ; 6. గొడుగు మొ. వాటి కామ. ఆము. 4.129 ; 7. చెరుకుగడ ; 8. పత్తిరాట్నం మధ్య నిలువుల మధ్య రూళ్ళకర్రమాదిరిగా అమర్చే కట్టె

9. నాగలి కాడిసీ పణితిసీ కలిపే పొడుగుకొయ్య; 10. ఎత్తునుకాని లోతునుకాని తెలిపే పరిమాణం, రెండుగజాల కొలతగలది; విఱ. 1. దీర్ఘ వృత్తాకారమయిన; 2. పొడుగైన.

క. కోల్, కోలు. కఱ్ఱ, దండం, పొడుగును కొలిచే దండం, బాణం, పొరుగు; తు. కోళు. కఱ్ఱ; త. కోల్ కఱ్ఱ, బాణం; కునవు. గుండ్రనితనం; మ. కోల్. కఱ్ఱ, దండం; తొ. క్వీస్; కొంద. కొల్; కువి. కోలు. రోకలి; కుయి. కోడు-. రోకలి; కొలా. కోల-. కఱ్ఱ; మాల్తో. కోల. గింజలను కాల్చటానికి ఉపయోగించే పెంకు.

మూ.ద్రా. *కోల్.

కోలకచ్చి వి. 1. పై కోల్తలలోపడ్డఅని; 2. పడుగులో మొదటి అని. **కోలకట్టు** వి. మొదటి అనికిగాని చివరి అనికి గాని చెదరిపోకుండా కట్టేకట్టు. **కోలకట్టె** వి. 1. కళ్ళంలో గడ్డిలాగే కఱ్ఱ, దీనికి ఒకవైపు వంపు ఉంటుంది; 2. రంగు అద్దిన నూలుగుంజకు తగిలించి పిండేకఱ్ఱ. **కోలకమాను** వి. త్రిభుజాకారంలో ఉండే ఆర్చి. **కోలకమ్మి** వి. మరాను మీదికి పడుగు తీసేటప్పుడు అచ్చటికే కోల్తల పోగులు చుట్టుకొన్న మేకులపట్టె. **కోలకఱ్ఱ** రూ.చూ. కోలకజ్జ. వి. మనిషి తొక్కలేక లాగే ఏటవాలుకొయ్య. **కోలకఱ్ఱఏరు** స.క్రి. పడుగేరు కఱ్ఱమీది పోగులు నెరపి సాపుచెయ్యటం. **కోలకజ్జ** రూ. కోలకఱ్ఱ. వి. ఏతంలోని ఒకభాగం. **కోలకళ్ళి** వి. ఒకరకంచెట్టు నీలిరంగు తయారీలో దీనిఆకులు వాడతారు (Euphorbiatirucalli). **కోలకాఁడు** వి. 1. వేత్రహస్తుడు. నవనాథ. 4.131. పు. 13 పం; 2. కామాతురుడు. పండి.చ. 5.372. క. కోలుకాఱ. బంట్రోతు. **కోలకు(రెచ్చు(-తెచ్చు)** స.క్రి. బాణానికి గురిచేయు. పారి. 1.49. **కోలకొయ్య** వి. మొదటి అనుపీటకు బిగించిన కొయ్య. **కోలక్రోతు(లు** వి. బాలక్రీడావిశేషం, కోతికొమ్మంచి. విష్ణు పు. 7.202. **కోలగగ్గెర** వి. కాళ్ళకు తాడు తగిలించి ఎద్దులను మూటకట్టుగా కట్టిపడేయటం. ఆం.భా. 3.32. **కోలగగ్గెరద్రోయు(-త్రోయు)** స.క్రి. పశువును కట్టిపడేసినట్లుగా పడవేయు. ఆము. 6.27. **కోలగుంజ** వి. ఉన్నిపడుగు తోడే అనుగూటాల్లో పెద్దది. **కోలచారి** వి. నాట్యవిశేషం. శ్రీరం.మా. 4.162. **కోలచీల** వి. ఏడికోలను పణతలో దూర్చి ఊడకుండా చివరకొట్టే కొయ్యపేడ. **కోలచెముడు** రూ.చూ. కోలజెముడు. వి. బొమ్మచెముడు. **కోలచేయు** స.క్రి. పడుగేసేకఱ్ఱమీద పోగులు నెరపి సాపుచేయు. **కోలజున్ను** వి. ఒకరకం తేనె, పుట్టతేనె. **కోలజెముడు** రూ. కోలచెముడు. వి. ఒకవిధమైన చెముడు, బొమ్మజెముడు, బొంతజెముడు. హంస. 4.10. **కోలతడుపు** స.క్రి. పడుగేరు కఱ్ఱమీద పోగులు తడుపు. **కోలతపేల** వి. నిలువు వాటుగా ఉన్న పాత్ర. **కోలతలచేయు** అ.క్రి. పోరుకు పూనుకొను. స.క్రి. ఎచ్చరించు. **కోలతిప్పు** స.క్రి. పడుగేరే కఱ్ఱమీదఉన్న పడుగుపోగులు పక్కకు జరుపు. **కోలదబ్బ** వి. ఒకజాతిదబ్బ. **కోలదిండు** వి. పొడవుదిండు. **కోలదిద్దు** స.క్రి. పడుగేరు కఱ్ఱమీదపోగులు పరచి చిక్కులు తీసి సాపుచేయు. **కోలదివియ** రూ. కోలదివ్వె. వి. కాగడా. దశకు. 5.90. **కోలదివ్వె** రూ.చూ. కోలదివియ. వి. కాగడా. ద్వి. హరిశ్చ. ఉ. 2319. పం. **కోలదువ్వు** స.క్రి. 1. పడుగేరే కఱ్ఱలమీది పోగులు చిక్కులుపోయేట్టు దువ్వు; 2. పడుగేరే కఱ్ఱమీది పోగులుచేత్తో విడదీయు. **కోలదేశము** వి. కళింగమనే దేశం. వ్య. పొడుగైన (విశాలమైన) దేశం. **కోలదోన** వి. నాగభండి. **కోలన** వి. 1. చేతి కఱ్ఱ, బెత్తం; 2. కోలతనం, పొడుగు. **కోలనిమ్మ** వి. నిడుపుగా ఉండే కాయలుగల జాతినిమ్మ. **కోలనులుము** అ. క్రి. నరిచేసి చుట్టిన పడుగు, అంటుకుపోకుండా కోల్తల పోగులు మెలిపెట్టు. **కోలపట్టె** వి. మరాను కట్టుబడిలో, పడుగు పోగులు దూర్చే బెజ్జాలుగల రేకుముక్కలు. **కోలపట్టు** రూ. కోలుపట్టు, కోల్పట్టు. అ.క్రి. 1. కోలకఱ్ఱమీది పోగులు సర్దు; 2. సారెను వేగంగా తిప్పి వదలిన తర్వాత సారె పంకమీది మట్టికి నీళ్ళుచల్లి ఊపిరి బిగబట్టి చేతి బలంకొద్దీ కుండ రూపు రావటానికి మీదికి పొడవుగా లోపల దోలుగా వచ్చేటట్లుచేయు. **కోలపార** వి. తొల్లికరు వేసిన రేకు. **కోలపాల** వి. అర్కపుష్పిక. **కోలపుల్ల** వి. 1. చట్రం అను నిలువుపట్టెకు బిగించిన పుల్ల; 2. అనుపీటకు దిగగొట్టిన నిలువుకొయ్య. **కోలపొట్ల** రూ. కోలపొళ్ళ. వి. తోటల్లోనూ, పెరళ్ళలోనూ కాయలకోసం పెంచే తీగమొక్క. **కోలపొడుచు** స.క్రి. పడుగుపోగులు సవరించు. **కోలపొన్న** వి. పృశ్నిపర్ణి, అంఘ్రిపర్ణిక. ఆం.భా. 2.55. **కోలపొర** వి. పై పోగులు, కింది పోగులు వదులుగాఉన్న పడుగుభాగం. **కోలపొళ్ళ** రూ.చూ. కోలపొట్ల. వి. తోటల్లోనూ, పెరళ్ళలోనూ, కాయలకోసం పెంచే తీగమొక్క. **కోలబద్ద** వి. 1. చట్రం అను నిలువుపట్టెకు బిగించిన బద్ద; 2. మరాను మేకు పట్టెల్లో అనులుపడేబద్ద. **కోలబల్ల** వి. 1. అనుపీటల్లో మొదటది, తలపీట; 2. అనుకొయ్యలకు ఆధారంగాఉండే అడ్డపట్టె. **కోలబిళ్ళ** వి. నిడుపువాటుగానున్న బిళ్ళ. **కోలబుడ్డి** వి. శంఖం ఆకారంలో ఉండే చిప్పబుడ్డి. **కోలమారి** వి. దుష్టుడు, పీడించేవాడు. **కోలమారితనము** వి. దౌష్ట్యం, పీడించటం. **కోలముక్కిచెక్క** వి. కుటజం (Echites antidystentarica). **కోలముఖి** వి. 1. పంది ముఖంగల స్త్రీ; 2. ఒక క్షుద్ర దేవత. **కోలమెఱుఁగు** వి. నిలువు మెరుపు. హరి. పూ. 7.160. **కోలలగుఱ్ఱం** వి. డాబీకోలలను లేపే కఱ్ఱ. **కోలలవారు** వి.బ.వ. వేత్రధారులు. దోపుదారులు. ఉ. హరి. 3.27. **కోలలాక** రూ. కోల్లాక. వి. 1. పడుగులో పడుగేరేచోట దూర్చిన లాక; 2. అచ్చతికిన పడుగులో మొదలు ఎక్కించిన బద్ద. **కోలలాట** రూ.చూ. కోలాటము. వి. స్త్రీలు చేతికోలలతో తాళంవేస్తూ, పాడుతూ, చుట్టూ తిరుగుతూ ఆడే ఒకఆట. **కోలలుఏరు** స.క్రి. పడుగేరు మీది పోగులు నెరిపి సాపుచేయు. **కోలలుతొక్కు** స.క్రి. పడుగులో రెండు చివరలా పడుగేరే కఱ్ఱలుదూర్చు. **కోలలుదువ్వు** స.క్రి. పడుగేరే కఱ్ఱలుమీదిపోగుల్ని దువ్వెనతో దువ్వు. **కోలవస** వి. జటిల అనే ఓషధి (Arlemisia Acoluscalamus). **కోలవిప్పు** రూ. కోలిప్పు. స.క్రి. పడుగేరే కఱ్ఱమీద పోగుల్ని చేత్తో విడదీయు. **కోలసూత్రం** వి. నేతలో డిజైన్లు పడడానికి డాబీ అడనుంచి రెండు పాయలు

విడదీసి అంచు పడుగులోనికి వేలాడదీసిన దారం. **కోల సేయు(-చేయు)** స.క్రి. పడుగేరే క్రమమీద పోగులునెరపి సాపుచేయు. **కోలాకుపొన్న** వి. ఒకానొకవృక్షం. ముయ్యాకు పొన్న. హంస. 4.10 (Hemiomites Cordifolia). **కోలాట** రూ.చూ. కోలాటము. వి. స్త్రీలు చేతికోలలతో తాళంవేస్తూ, పాడుతూ చుట్టూ తిరుగుతూ ఆడేఆట, హల్లీసకం. **కోలాటకమ్మ** చూ. కోలాటపు(గమ్మ. వి. ఒకరకపు కమ్మ భూషణం. **కోలాటంకొయ్య** వి. 1. గజం పొడుగున్న బద్ద, సున్నంపూతను సమమట్టంలో ఉంచేందుకు వాడే సాధనం; 2. కత్తెరకొయ్య. **కోలాటపు(గమ్మ** చూ. కోలాట కమ్మ. వి. ఒకవిధమగునగ, కర్ణాభరణ విశేషం. 7.66. **కోలాటము** రూ. కోలలాట, కోలాట. వి. స్త్రీలు చేతకోలలతో తాళంవేస్తూ పాడుతూ చుట్టూ తిరుగుతూ ఆడే ఒకఆట, హల్లీసకం. చంద్రికా. 2.20. క. ఈ. కోలాటు. పిల్లలు నాట్యంచేస్తూ కర్రల్తో ఆడే ఆట; త. కోల్-అట్టమ్. రంగురంగుల కర్రల్ని ధరించి వాటిని ఒకదానితో ఒకటి తగిలిస్తూ నృత్యంచేస్తూ పిల్లలుఆడే ఒక రకమైనఆట; మ. తౌలటి. కర్రల్తో ఆడేఆట. **కోలాటము వైచు** అ.క్రి. పాటలు పాడుతూ చేతికోలలు తాకిస్తూ అడుగులేస్తూ ఆట ఆడు. చంద్ర. భా. 2.139. **కోలారిక మంపు** స. క్రి. ద్వంద్వ యుద్ధానికి రమ్మని (కటారిని) పంపు. కువల.చ. 5.55. **కోలారికము** రూ. కొలారికము. వి. ద్వంద్వ యుద్ధం. త. కోలారిక్కమ్-. ద్వంద్వయుద్ధం. **కోలాను** వి. కొయ్యలుతక్కువ ఉండే ఆను, మూగాను. **కోలివ్వ** రూ. చూ. కోలవిప్పు. స. క్రి. పడుగేరేక్రమమీద పోగులు చేత్తో విడదీయు. **కోలెదు** విఙ. రెండుగజాల పొడుగైన. **కోలెత్తు** రూ. కొలువెత్తు, కోలొత్తు. స. క్రి. సారెను వేగంగాతిప్పి వదిలిన తర్వాత సారెపలక మీది మట్టికి నీళ్ళుజల్లి ఊపిరి బిగపట్టి చేతులు బలం కొద్దీ కుండ రూపు రావడానికి మీదికిపొడవు లోపలబోలుగా వచ్చేటట్లు లేపు. **కోలెముక** రూ. చూ. కోలెమ్ము. వి. వెన్నెముక, కశేరుక. భార. సౌప్తి. 1.18. **కోలెమ్ము** రూ. కోలెముక, కోలెమ్ముక. వి. కశేరుక, వెన్నెముక. భార. ఆది. 6.215. **కోలెమ్ముక** రూ. చూ. కోలెమ్ము. వి. వెన్నెముక, కశేరుక. మను. 4.58. **కోలేయు** స.క్రి. సారెను వేగంగా తిప్పి వదిలిన తర్వాత సారెపలకమీద మట్టికినీళ్ళుచల్లి ఊపిరి బిగబట్టి చేతులు బలంకొద్దీ కుండరూపు రావడానికి మీదికి పొడవుగా వచ్చేటట్లు లేపు. **కోలొత్తు** రూ. చూ. కోలెత్తు. స. క్రి. సారెను వేగంగాతిప్పి వదిలిన తర్వాత సారె పలక మీద మట్టికి నీళ్ళు జల్లి ఊపిరి బిగపట్టి చేతుల బలం కొద్దీ కుండరూపు రావడానికి మీదికి పొడవులోపల బోలుగా వచ్చేటట్లు లేపు. **కోల్పట్టు** రూ.చూ. కోల పట్టు. స. క్రి. సారెను వేగంగా తిప్పివదిలిన తర్వాత సారె పలక మీది మట్టికి నీళ్ళు చల్లి ఊపిరి బిగబట్టి చేతుల బలంకొద్దీ కుండరూపు రావటానికి మీదికి పొడవుగా లోపలబోలుగా వచ్చేటట్లు చేయు. **కోల్లాక** రూ. చూ. కోలలాక. వి. 1. పడుగులో అమర్చేచోట దూర్చిన లాక; 2. అచ్చుతీకిన పడుగులో ఎక్కించిన బద్ద.

కోలం వి. పేడతో, మట్టితో అలికిన పూత.

కోలంకి వి. పక్షివిశేషం.

కోలతాళ్ళుపేరు చూ. కోల. అ. క్రి. పడుగులో కోల్తలపోగులు విడదీయు.

కోలము వి. నాట్యవిశేషం. ఆము. 4.93.

పో. చూ. క. కోల-. అలంకరణ, ఆభరణం, ఆకృతి, మునుగు; తు. కోల. రాక్షసకృత్యం; త. కోలమ్-. ఆట, ఆచారం, తగిన వస్త్రధారణ, అలంకరించు, తొడుగు.

కోలాకుపొన్న చూ. కోల.

కోలాఖానీ చూ. కోల. వి. తివాసీనేతలో వచ్చే ఒకరకం డిజైను.

కోలాట చూ. కోల.

కోలాటకమ్మ చూ. కోల.

కోలాటంకొయ్య చూ. కోల.

కోలాటపు(గమ్మ చూ. కోల.

కోలాటము చూ. కోల.

కోలాటమువైచు చూ. కోల.

కోలారికమంపు చూ. కోల.

కోలారికము చూ. కోల.

కోలాన చూ. కోలు[3].

కోలానకత్తియ చూ. కోలు[2].

కోలానకత్తె చూ. కోలు[3].

కోలాపసేయు చూ. కోలు[3].

కోలాను చూ. కోల.

కోలివ్వు చూ. కోల.

కోలు[1] రూ. కొను. వి. 1. అనుప్రయుక్తమైన కొనుధాతువుకు భావార్థక రూపం. ఉదా. పుచ్చుకోలు. భార. ఆది. 5.218; 2. కొల్ల. భార. భీష్మ. 3.280.

క. కొళ్-కొళు-. బలాత్కారంగా పట్టుకొను, ధ్వంసం, నాశనం, కృతిమారోపణం; త. కోల్, తీసుకొను, గ్రహించు, బలవంతంగా పట్టుకొను; కొళ్ళై. దోచుకొను, కొల్లగొట్టు; మ. కోళ్. కొను, చేరమాడు, దోచుకొను.

కోలుతనము రూ. కోల్తనము. వి. అంగీకారయోగ్యత. **కోలుపడు** రూ.చూ. కోల్పడు. స.క్రి. కోల్పోవు, పోగొట్టు కొను. భార. ఉద్యో. 2.21; అ.క్రి. 1. అపహృతమగు. విష్ణు పు. 8.283; 2. హింసింపబడు; 3. క్షీణించు, తగ్గు. **కోలు వఱుచు** రూ. కోల్పఱుచు. స. క్రి. 1. చెరచు; 2. కొల్ల పెట్టు. **కోలుపాటు** రూ.చూ. కోల్పాటు. వి. 1. చేటు, కీడు; 2. అపజయం; 3. పోగొట్టుకొనటం; 4. చావు. **కోలుపుచ్చు** రూ. కోల్పుచ్చు. స. క్రి. 1. పోగొట్టు. భార. విరా. 2.268; 2. చంపు. భార. భీష్మ. 1.80. **కోలుపోక** రూ. కోల్పోక. వి. పోగొట్టుకొనటం. భార. శాంతి. 1.6. క. కోలు-హోగు-పోగు-. వేటకు ఆహారమగు. **కోలుపోవు** రూ. కోల్పోవు. అ. క్రి. 1. చెడు. భార. విరా. 2.262; 2. మోసపోవు. ఆం. భా. 3.97. స. క్రి. పోగొట్టు కొను. మార్క. 6.11. **కోల్తనము** రూ. చూ. కోలుతనము. వి. అంగీకారయోగ్యత. **కోల్పడిపోవు** స.క్రి. కోలుపోవు. పారి. 1.127. **కోల్పడు** రూ కోలుపడు. వి. స.క్రి.

కోల్పోవు, పోగొట్టుకొను. భార. సభా. 2.14 ; అ.క్రి. 1. హింసింపబడు. భార. కర్ణ. 3.24 ; 2. క్షీణించు, తగ్గు. హంస. 4.155 ; 3. అపహృతమగు. త. కోల్-పటు. లోబడు, వశమగు. కోల్పఱచు రూ.చూ. కోలుపఱుచు. స.క్రి. 1. చెరచు ; 2. కొల్లపెట్టు. కోల్పాటు రూ. కోలుపాటు. 1. చావు. భార. కర్ణ. 3.275 ; 2. నష్టం. భాస్క. రా. అరణ్య. 1.21 ; 3. భంగం. కోల్పుచ్చు రూ. చూ. కోలుపుచ్చు. స. క్రి. 1. కోల్పోవచేయు, పోగొట్టు ; 2. చంపు. కోల్పోక రూ. చూ. కోలుపోక. వి. పోగొట్టుకొనటం. కోల్పోవు రూ. చూ. కోలుపోవు. స.క్రి. పోగొట్టుకొను. శృం. నై. 7.96 ; అ.క్రి. 1. చెడు ; 2. మోసపోవు.

కోలు[2] విశ. పెద్ద. క్రి. విశ. మిక్కిలి.

క. కొళ్-కోలు-. మిక్కిలి పెద్దది.

కోలాన వి. 1. అత్యాస. పేరాస. బసవ. 7.579 ; 2. మూర్ఖపుఆలోచన. భాగ. 10. 4.1251. **కోలానకత్తియ** రూ. కోలానకత్తె. వి. అత్యాశగల స్త్రీ. పండి. చ. 2.122. త. కొళ్లై-య్-అచై- అత్యాశ. **కోలానకత్తె** రూ.చూ. కోలానకత్తియ. వి. అత్యాసగలస్త్రీ. **కోలానసేయు (-చేయు)** స.క్రి. మిక్కిలి ఆశించు. **కోలుకాలువ** రూ.చూ. కోలుకాల్వ. వి. ఏటికాల్వ, పెద్దకాల్వ. **కోలుకాల్వ** రూ. కోలుకాలువ. వి. ఏటినుంచి తీసిన మొదటికాలవ. **కోలుకొనిపోవు** స.క్రి. కొల్లగొట్టు. **కోలుకొను** రూ.చూ. కోల్కొను. అ.క్రి. 1. తేరుకొను, స్వస్థతపొందు. హరిశ్చ. 4.83 ; 2. ఉత్సహించు ; 3. వర్ధిల్లు, వృద్ధినొందు ; 4. కొనసాగు. **కోలుకొలుపు** స.క్రి. ఉత్సహింపచేయు, ప్రోత్సాహపరచు. కు. సం. 6.17. **కోలుతల** రూ.చూ. కోల్తల[1]. వి. 1. ఎదుట నిలిచి చేసేయుద్ధం. భార. భీష్మ. 2.109 ; 2. యుద్ధ సన్నాహం ; 3. దెబ్బ. త. కొలుదల్. **కోలుతలసేయు (-చేయు)** రూ.చూ. కోల్తలసేయు. అ.క్రి. యుద్ధానికి సన్నాహంచేయు ; స.క్రి. 1. సేనల్ని నడుపు ; 2. యుద్ధానికి ప్రోత్సాహించు. **కోలుపులి** రూ. కోల్పులి, క్రోల్పులి. వి. పెద్దపులి, వ్యాఘ్రం. భార విరా. 1.83. **కోలుమసంగు** రూ. కోలుమసఁగు, కోల్మసంగు, కోల్మసఁగు. అ.క్రి. విజృంభించు, అతిశయించు. భార. విరా. 2.138 ; స.క్రి. చంపు, కసిమసగు. **కోలుమసఁగు** రూ.చూ. కోలుమసంగు. స.క్రి. చంపు, కసిమసగు. కకుత్స. 2.118 ; అ.క్రి. విజృంభించు, అతిశయించు. **కోలుముందు** వి. మిక్కిలి ముందు, మున్ముందు. వరాహ. 11.52. **కోలుమొసడి** రూ.చూ. కోల్మొసడి. వి. పెద్దమొసలి. **కోలుమొసలి** రూ.చూ. కోల్మొసడి. వి. పెద్దమొసలి. **కోలుమోట** రూ. కోల్మోట. వి. ఏటికాలవకు ఉద్దిగట్టి తోలే మోటునీరెత్తుమోట. **కోల్కొను** రూ. కోలుకొను. అ.క్రి. 1. తేరుకొను, స్వస్థత నొందు. కు. సం. 4.13 ; 2. ఉత్సహించు. శృం. నై. 4.31 ; 3. వర్ధిల్లు. ఆము. 5.116 ; 4. కొనసాగు. **కోల్తల**[1] రూ. కోలుతల. వి. ఎదుటనిలిచి చేసేయుద్ధం. భార. ఉద్యో. 2.219 ; 2. యుద్ధసన్నాహం ; 3. దెబ్బ. **కోల్తలసేయు (-చేయు)** రూ. కోలుతలసేయు. అ.క్రి. యుద్ధ సన్నాహం చేయు. భార.విరా. 3.182 ; స.క్రి. 1. యుద్ధంచేయుటానికి ప్రోత్సాహించు. భార. భీష్మ. 2.117 ; 2. సేనల్ని నడుపు. భార. ఉద్యో. 4.224. **కోల్పులి** రూ.చూ. కోలుపులి. వి. పెద్దపులి, వ్యాఘ్రం. భార. భీష్మ. 1.296. **కోల్మసంగు** రూ.చూ. కోలుమసంగు. అ.క్రి. విజృంభించు. అతిశయించు. స.క్రి. చంపు, కసిమసంగు. **కోల్మసఁగు** రూ.చూ. కోలుమసంగు. అ.క్రి. విజృంభించు, అతిశయించు. స.క్రి. చంపు, కసిమసగు. **కోల్మొసడి** రూ. కోలుమొసడి, కోలుమొసలి, కోల్మొసలి. వి. పెద్దమొసలి. భార. ఆది. 8.148. **కోల్మొసలి** రూ.చూ. కోల్మొసడి. వి. పెద్దమొసలి. కళా. 4.142. **కోల్మోట** రూ.చూ. కోలుమోట. వి. ఏటి కాలవకు ఉద్దగట్టి తోలే మోటు, నీరెత్తుమోట.

కోలు[3] రూ.చూ. కోలె[2]. అవ్య. మొదలుకొని, ఉండి. యయా. 1.106.

కోలు[4] రూ.చూ. కోల. వి. 1. కర్ర ; 2. ఎత్తును కానిలోతును కాని చెప్పే పరిమాణ విశేషం.

కోలుకర్ర వి. మట్టిపనివాళ్ళు వాడే గజం పొడుగు కర్ర. **కోలుకాఁడు** వి. 1. కావలివాడు, కాపరి. విక్ర. 8.25 ; 2. నియామాధికారి. వేంక. పంచ. 1.246 ; 3. సుంకరికింద బంటు. హంస. 248 ; క. కొలుకారబంటు ; తు. కొలుకారె ; త. కొరికాంన్. గ్రామ బంట్రోతు ; మ. కోల్-కారన్. **కోలుకోలన్నలు** వి.బ.వ. బాలికా క్రీడావిశేషం. హంస. 5.155. **కోలుగట్టెర** వి. మూటకట్ట. **కోలుతీయు** స.క్రి. సారెపలక మీదిమట్టి ముద్దనుకుండయాపురావటానికి మీదికి పొడవుగా లోపల బోలుగా వచ్చేటట్లు చేయు. **కోలుపట్టు** రూ.చూ. కోలపట్టు. అ.క్రి. సారెనువేగఁగా తిప్పివదిలిన తర్వాత సారెపలక మీది మట్టికి నీళ్ళుజల్లి ఊపిరి బిగపట్టి చేతుల బలంకొద్దీ కుండరూపు రావడానికి మీదికి పొడవుగా లోపల బోలుగా వచ్చేటట్లుచేయు. **కోలుముంత** వి. చిన్నపూల తొట్టిలాగ ఉండే కుదురు. **కోల్తటి** రూ. కోల్తని. వి. పడుగు మొదటగాని, చివరగాని అనిపక్కన కర్ర దూర్చేభాగం. **కోల్తని** రూ.చూ. కోల్తటి వి. పడుగు మొదటగాని, చివరగాని అనిపక్కన కర్రలు దూర్చే భాగం. **కోల్తల**[2] వి. పడుగులో మొదటగాని చివరగాని అనిపక్కన కర్రలు దూర్చే భాగం.

కోలు[5] వి. రంధ్రం, కన్నం.

కోలు[6] వి. పాత్రలు తీర్చడానికి సారె పలకమీద లింగాకారంగా పెట్టిన మట్టిముద్ద.

కోలులేపు స.క్రి. సారెపలకమీది మట్టిముద్దను కుండరూపురావడానికి లోపల బోలుగా వచ్చేటట్లులేపు.

కోలురింపు వి. పులిఅరుపు.

పో.చూ. త. కొళరి. సింహం.

కోలె[1] వి. వెన్నుకోసిన కాడ. భార. ఆది. 8.118 ; 2. కొయ్యకాలు.

క. కోలి- వరి మొ. నవి కోసిన తరువాత మిగిలివుండే దుబ్బు, కోలదుబ్బు.

కోలె[2] రూ. కొలె, కోలు[3]. అవ్య. ద్రు. 1. వరకు, దాక. భార. ఆది. 3.41. 2. మొదలుకొని. ఉండు. భార. ఆది. 8.118.

త. కోలు, కోలుమై. ప్రారంభం, మొదలు.
కోలెదు చూ. కోల.
కోలెత్తు చూ. కోల.
కోలెముక చూ. కోల.
కోలెమ్ము చూ. కోల.
కోలెమ్ముక చూ. కోల.
కోలేయు చూ. కోల.
కోలొత్తు చూ. కోల.
కోల్కొను చూ. కోలు[2].
కోల్తటి చూ. కోలు[4].
కోల్తనము చూ. కోలు[1].
కోల్తని చూ. కోలు[4].
కోల్తల[1] చూ. కోలు[2].
కోల్తల[2] చూ. కోలు[4].
కోల్తలసేయు చూ. కోలు[2].
కోల్పట్టు చూ. కోల.
కోల్పడిపోవు చూ. కోలు[1].
కోల్పడు చూ. కోలు[1].
కోల్పఱచు చూ. కోలు[1].
కోల్పాటు చూ. కోలు[1].
కోల్పుచ్చు చూ. కోలు[1].
కోల్పులి చూ. కోలు[2].
కోల్పోక చూ. కోలు[1].
కోల్పోవు చూ. కోలు[1].
కోల్మసంగు చూ. కోలు[2].
కోల్మనఁగు చూ. కోలు[2].
కోల్మొనడి చూ. కోలు[2].
కోల్మొనలి చూ. కోలు[2].
కోల్మోట చూ. కోలు[2].
కోల్లాక చూ. కోల.
కోళ రూ.చూ. కోళము. వి. బొండ, ద్రుపదం.
కోళము రూ. కోళ. వి. బొండ, ద్రుపదం. ప్రభు. 3.836.
క. కోళ. బొండ, ద్రుపదం; తు. కోళ్. బొండ, ద్రుపదం; పో.చూ. మ. కోళ్. పట్టుకొను, తీసుకొను.
కోళిగి రూ.చూ. కొఱిగె[1]. వి. నతివిశేషం, నమస్కార విశేషం. ప్రబంధ. 880.
త. కోటు (-న్-ఏ-). వొంచు, వొంపు; కోణు. ఒంచు, ఒంపు.
కోళిగె రూ.చూ. కొఱిగె[1]. వి. నమస్కారం.
కోళి వి. 1. విస్మితుడు, వెరగుపడేవాడు. ఆం.భా. 3.9; 2. పిరికివాడు.
త. కోఴై. పిరికివాడు; కోఴ్. జారిపోయెడి; కొఱున్దు. మార్దవం; కూఴ్. అనుమానించు; కూఴై. మూర్ఖత్వం; కుఴ. లేత; కుఴ-కుఴ. పిరికి అయిన; కుఴమ్బు. గందరగోళంపడిన.
కోళితనము వి. భయశీలత్వం, బెదురు, జడుపు. త. కోఴై-త్తనమ్. పిరికితనం, భయం.
కోళ్ళగంప చూ. కోడి[1].
కోళ్ళగూడు చూ. కోడి[1].
కోళ్ళతొట్టి చూ. కోడి[1].
కోళ్ళదుత్త చూ. కోడి[1].
కోళ్ళబుట్ట చూ. కోడి[1].
కోళ్ళమూకుడు చూ. కోడి[1].
కోవ[1] రూ.చూ. క్రోవ[1]. వి. 1. హారం, సరం. రాజ.చ. 1 67; 2. పేట, హారంలో ఒక భాగం; 3. ముత్యం.
క. కో. హారం, సరం; తు. కొవె. హారం, సరం; త. కోవై. మెడకలంకరించుకొను పూసలహారం, క్రమ పరంపర; మ. కోవ. హారం, సరం.
కోవగట్టు[1](-కట్టు) స.క్రి. పూసలుగుచ్చినట్లు రాయు. **కోవతీయు** అ.క్రి. పొక్కు. **కోవలువడవ్రాయు** స.క్రి. పూసగుచ్చినట్లు లిఖించు. పాండు. 5.74.
కోవ[2] రూ. క్రోవ[2]. వి. బిడ్డలకు గొంతుకలో కలిగే రోగ విశేషం. బసవ. 3.365 పం.
పో.చూ. క. కోవె. బిడ్డలకు వచ్చే జబ్బు; తు. కోవె. ఒక విధమయిన దగ్గు.
కోవ[3] రూ.చూ. కోమ[1]. వి. 1. గోపురాకారంగా ఉండే వట్ట చివర కోమ; పుట్టచివర; 2. మడితవ్వి పొడుగ్గా వేసిన కట్ట; 3. కాల్వగట్టు; 4. పొలం కట్ట.
క. కోవె. లోహాల్ని కరిగించే మూస; తు. కోవె; త. కొమ్మై. గోపురాకారం; కూంపు. రథం, గోపురశిఖరం; కూప్పు. కుప్ప, రాశి; కువి (ట్-ప్). కుప్పపోయు; కువటు. శిఖరాగ్రం; కుమి (-న్తి-; ప్-). కుప్పిపోయు; కుప్పై. కుప్ప, రాశి, పోగు.
కోవగట్టు[2] (-కట్టు) అ.క్రి. గనిమలువేయు.
కోవ[4] రూ.చూ. కోవా. వి. పాలమిఠాయి.
కోవ[5] వి. వంశానుక్రమం.
కోవరము[1] రూ.చూ. కోవురము. వి. శత్రువుల రాకను తెలిసికోటానికై ఉన్నత స్థలాల్లో ఉంచే కావలి.
కోవరముండు అ.క్రి. శత్రువులను కొట్టేటందుకు దారి పక్కన దాగివుండు.
కోవరము[2] విశ. అధికమయిన. వేంక. పంచ. 4.497.
కోవా రూ. కోవ[4]. వి. పాలమిఠాయి.
క. కోవె. పాలకోవ; త. పాల్-కోవా.
మరా. గవా.
కోవి[1] రూ.చూ. క్రోవి[1]. 1. గొట్టం, కవాటం; 2. మురళి.
కోవిపూన రూ. కోయిపూన. వి. కొయ్య అనుగొట్టం చివర అమర్చిన గాజు పూన. **కోవులుకొలుచు** వి. ధాన్యం రూపంలో ఇచ్చే రుసుం (కొన్ని ప్రాంతాల్లో వెదురు గొట్టంతో ధాన్యాన్ని రుసుంగా కొలుస్తారు).
కోవి[2] రూ. క్రోవి[3]. వి. జాడు, క్షీణ సస్యం. ఆం. భా. 2.237.
క. కోవి, కొఱవి. గొట్టం, వేణువు, పూర్వకాలపుతుపాకి.
కోవిపుండు వి. పాదంమీదయ్యేడి కాయ.
కోవిల[1] రూ.చూ. కోయిల[1]. వి. గుడి, దేవాలయం.
కోవిల[2] రూ. కోయిల[2]. వి. పికం. తాళ్ళ. 4.104. శివలీలా. 2.5.

కోవు చూ. కో[1]. అవ్య. అరవడంలో అయ్యే ధ్వనికి అను కరణం. పి.శకు. 3.34.

కోవురము రూ. కోవరము[1]. వి. 1. ఉక్కళం, శత్రువుల రాకను తెలుసుకోటానికి ఉన్నత స్థలంలో ఉంచే కావలి. మను. 3.54; 2. చెట్లపైకెక్కి శత్రువులను చూడటం. ఆం.భా. 3.29.

పో.చూ. త. కావల్-కాటు. రక్షక స్థలమైన అడవి; కావల్. రక్షణ.

కోవులుకొలుచు చూ. కోవి[1].

కోవెర పో.చూ. కొబ్బరి. వి. నారికేళపేశం, కొబ్బెర.

కోవెల[1] రూ.చూ. కోయిల[1]. వి. గుడి, దేవాలయం. ఉ.రా. 7.26.

కోవెల[2] రూ.చూ. కోయిల[2]. వి. పికం, కోకిల. యయా. 2.50.

కోవెలసోరము వి. 1. పంచమ స్వరం; 2. కోకిల స్వరం (కోకిల స్వరం పంచమ స్వరమని ప్రసిద్ధి).

కోష్టు[1] రూ.చూ. కోస్టు[1]. వి. ఒకానొక మందు చెట్టు.

కోష్టు[2] రూ. కోస్టు[2]. వి. ఒకరకం వ్యాధి.

సం. కుష్ఠ. కుష్టువ్యాధి; కౌష్ఠ-. కుష్టు సంబంధమైన. <సం. కౌష్ఠ-.

కోస[1] రూ.చూ. కోసు[2]. వి. చేలో కోసుగా ఉన్న మూల.

కోస[2] వి. కొంజీరు.

-కోసము రూ.చూ. కోసరము. అవ్య. 1. కొరకు, నిమిత్తం. ఉ.రా. 8.86; 2. కారణం, చేత. వైజ. 3.96.

-కోసరము రూ. కోసము. అవ్య. కోసం, నిమిత్తం, కొరకు. నర.శ. 7.

క. కొసకర, గొసకర, కోసెకె, కోసర, కోసగె. కారణంగా; ఒసకర, పెసుగర, ఓసుగ. కారణం, నిమిత్తం, కొరకు, కోసం; త. ఓచరమ్. దానికొరకై, నిమిత్తమై.

కోసరలు వి.బ.వ. ఒక రకమయిన బియ్యం.

కోసి రూ.చూ. కోసు[2]. వి. వంగివుండటం, వంగిఉన్నది.

కోసు[1] రూ.చూ. క్రోసు. వి. 1. రెండుమైళ్ళ దూరం, క్రోసు. భీమ. 2.88; 2. రెండువేల ధనువుల దూరం.

కోసెఁడు వి. క్రోశప్రమాణంకల దూరం.

కోసు[2] రూ. కోస[1], కోసి. విశే. దీర్ఘమైన, కొనతేలిన. వి. 1. చేలోకోసుగాఉన్న మూల; 2. రాతిలోఎత్తుగాఉన్న భాగం; 3. గానుగమొద్దు మధ్యనాటినమేకు.

క. కోసు-. దూరాన్నికొలుచు; త. కోమ. దూర ప్రయాణం, దూరంకొలుచు; మ. కోస్-. చాస్సె. 25000 అడుగు, 2 మైళ్ళు; మాల్తో. కోసె. రెండుమైళ్ళదూరం.

కోసుకమాను వి. త్రిభుజాకారంలోఉండే ఆర్చి. **కోసు వల్ల** వి. పునాదిప్లాను నిర్దేశించటానికి పురికొనకట్టి పాతిన వల్ల. **కోసురాయి** వి. 1. ఇది దక్షిణభారత దేశంలో పడే పేలుడురాళ్ళ జాతికిచెందినరాయి; 2. ఒకవైపుకోసుగా ఉండేటట్టు మలచబడినరాయి. **కోసురౌతు** వి. ఒకవైపు కోసుగా ఉండేటట్టు మలచబడిన మొనదేలినరాయి.

కోసు[3] రూ.చూ. కోబి. వి. కూరకుపయోగపడే ఒకవిధమయిన ఆకులాకులుగా ఉండేపువ్వు. కాబేజిపువ్వు.

కోసుకూర వి. కాబేజిపూవుతో చేయబడిన కూర.

త. కొచ్-క్-కీరై-. కాబేజి. **కోసుగడ్డ** వి. శరీరమంతను శుభ్రపరిచేదుంప, కాబేజి.

కోసుకతిను చూ. కోయు.

కోసుకొవితిను చూ. కోయు.

కోసురుముల్లు వి. వాటల్నికోయటానికి వాడే సన్ననిఇనప కమ్మి.

కోసుపువ్వు చూ. కోసు[3]. వి. పాశ్చాత్యదేశాల్లోంచిదిగుమతి చేసుకొన్నగింజలతో చల్లటిప్రాంతాల్లో పెంచేఆకుపైరు (Brassica capilatalim).

కోసెఁడు చూ. కోసు[1].

కోస్టు[1] రూ. కోష్టు[1]. వి. ఒకానొకమందుచెట్టు.

పో.చూ. త. కోస్తయ్. (Saussureallappa, Alatbiancostum, Costus speciosus).

కోస్టు[2] రూ.చూ. కోష్టు[2]. వి. ఒకరకంవ్యాధి.

కోస్తా వి. సముద్రతీరం, సముద్రతీరప్రాంతప్రదేశం.

పో. కొస్తా. సముద్రతీరప్రాంతం; స్పా. కొస్తా. తీరం, ఒడ్డు. <పో. కొస్తా.

కోస్తావర్తకము వి. సముద్రవ్యాపారం.

కోహలి రూ.చూ. కుల్లా[1]. వి. చిన్నటోపి, పరచితపుకుటం, శిరాచ్ఛాదనం. ద.హిం.శా. సంపు. 5. శా.సం. 1229. క్రి.శ. 1495.

కోహళి రూ.చూ. కుల్లా[1]. వి. 1. చిన్నటోపి, శిరాచ్ఛాదనం. హర. 7.109; ఉ.హరి. 3.86; 2. మేలుకట్టు.

కోహళీ రూ.చూ. కుల్లా[1]. వి. బరజి మొ. వాటిమూత.

కోహో చూ. కో[1]. అవ్య. పరిహాసంచేయటంలో అయ్యేధ్వనికి అనుకరణం. ఆము. 4.35.

కౌ[1] వి. కాకికూతకుఅనుకరణం. శృం. నై. 8.19.

క. కవు, గవ్వు. అనుకరణధ్వని; పో.చూ. త. కొవై, ధ్వని; కవ్వై.

కౌ[2] రూ.చూ. కవును[1]. వి. కౌనుశబ్దలుప్త విశేషం, నడుం.

కౌఁగిలి రూ. కవుఁగిలి. వి. 1. ఆలింగనం. భార. ఆది. 2.56; 2. భుజాంతరం. భార. శల్య. 1.18.

క. కవర్. బలాత్కారం; త. కవ్వు. బలాత్కారంగా పట్టుకొను, ఆత్రంగాపట్టుకొను; కౌవు. మనసంతా ఆక్ర మించు, ఆకర్షించుకొను; కవవు. కౌగిలించుకొను. ఆలింగ నం చేసుకొను; కవల్. ఆలింగనం. శారీరకమైనబంధం, కౌగిలింత; కవై. కౌగిలింత; పో.చూ. మ. కవయక. దోచుకొను; పర్జి. కవ్‌ంగిల్- కంగిల్. చొక్కాయయొక్క వేలాడేభాగం.

కౌఁగిలించు రూ.చూ. కవుఁగిలించు. స.క్రి. ఆలింగనం చేయు. శృం.నై. 2.7. **కౌఁగిలింత** రూ.చూ. కవుఁగిలింత. వి. ఆలింగనం. ఆము. 2.62. **కౌఁగిలింపు** రూ. కవుఁగిలింపు. వి. ఆలింగనం, చంద్రాంగ. 9.148. **కౌఁగిలు** రూ.చూ. కవుఁగిలు. స.క్రి. కౌగలించు.

కౌఁగిలు చూ. కౌఁగిలి.

కౌచిప్ప వి. ఆల్చిప్ప, ముత్యపుచిప్పలజంట.

కౌచు రూ.చూ. కవుచు. వి. 1. చేపమీదపొలుసు, శల్కం, జంతువులచర్మం, పొట్టు. ఆము. 4.17 ; 2. దుర్గంధం. నరన. 1.35, 3. మాంసం. మల్ల. వై. 16.

కౌచుముచ్చు వి. రాక్షసుడు, పొలసుదిండి. **కౌచుమేపరి** వి. రాక్షసుడు. ఆం.భా. 3.6. వ్యు. మాంసంతినేవాడు.

కౌఁజు రూ.చూ. కవుఁజు. వి. కపింజలం, రెక్కలందు చిత్ర వర్ణంగల బట్టవన్నెపిట్ట. యయా. 1.113.

కౌట రూ.చూ. కవుటు[1]. వి. కాలుబిగపట్టేపశురోగం.

కౌటిగుల్ల వి. గొడ్లగిట్టలసందునలేచేగుల్ల.

కౌటు రూ.చూ. కవుటు[1]. వి. కాలుబిగపట్టేపశురోగం.

కౌడీలు రూ. కవుడీలు. వి.బ.వ. నమస్కారం. ప్రబంధ. 8.80.

కౌడు రూ.చూ. కవుడు. వి. కపటం. ఆం.భా. 1.188.

కౌడుపెట్టు రూ. కౌడువెట్టు. స.క్రి. మోసగించు. **కౌడువెట్టు** రూ.చూ. కౌడుపెట్టు. స.క్రి. మోసగించు.

కౌడువు రూ. కవుడువు. వి. మాదిరి, కైవడి. ఆం. భా. 2.302.

కౌతి రూ.చూ. కమిద. వి. పాత్రల్నిసర్దేటప్పుడు కుమ్మరి కూర్చునే చాపలేక గోతాంపట్ట.

కౌతె రూ.చూ. కమిద. వి. పాత్రల్నిసర్దేటప్పుడు కుమ్మరి కూర్చునే చాపలేక గోతాంపట్ట.

కౌదిచేయు రూ.చూ. కమితిచేయు. స.క్రి. ఆముపొయ్యిరాజేసి మంటవ్యాపించడానికి విసురు.

కౌదారి వి. కవుజుపిట్ట.

కౌను[1] రూ.చూ. కవును[1]. వి. 1. నడుము, మధ్యం. భార. ఆది. 3.38 ; 2. లస్తకం. ధనుర్మధ్యం, వింటినడుము. ఆము. 1.8.

కౌను[2] రూ.చూ. కవును[2]. వి. ఒకవిధమగు కాలిచెప్పు.

కౌయ చూ. కౌచు. వి. 1. చిన్ననీటిజంతువు ; 2. చేపపొట్టు.

కౌరు రూ.చూ. కవురు[2]. ముదురురంగు.

కౌరులు వి.బ.వ. మొక్కులు, నతులు.

కౌలలచేకట్టు చూ. కౌలా. వి. ముందుకవులుకట్టినదర్వాజా.

కౌలా వి. రెండువైపుల చదునుగాచెక్కబడిన దర్వాజా పక్కనగాని తక్కినమూలలోగాని కట్టుబడికి వాడబడేరాయి.

కౌలిచ్చు చూ. కౌలు.

కౌలు రూ. కవులు[1], కౌవులు. వి. ప్రభుత్వంవారుప్రజలకు భూమినిగూర్చి ఇచ్చే ఒడంబడిక పత్రం. శుక. 1.87. 2. ఒడంబడిక.

హిం. ఉ. కౌల్. ఒడంబడిక, కవులు.

క. కవ్వులు, కౌలు ; త. కౌవ్వుల్.

<ఉ. కౌల్.

కౌలిచ్చు స.క్రి. పొలాన్ని అమరకానికి ఇచ్చు. **కౌలునామా** రూ. కవులునామా. వి. ఒడంబడికపత్రం.

కౌవులు రూ.చూ. కౌలు. వి. కవులు, ఒడంబడిక.

కౌసు[1] రూ.చూ. కవుసు. వి. 1. మాంసం ; 2. చేపమీది పొట్టు.

కౌసుమేపరి వి. రాక్షసుడు.

కౌసు[2] వి. ముందుభాగం.

క్యాదరి రూ.చూ. కేదరి. వి. ఏటవాలుగా వేసినమడవ.

క్యాబేజి రూ.చూ. కేబేజి. వి. కేబేజిపువ్వు.

క్రక్కన రూ.చూ. కక్కనము. విశే. 1. కఠినమైన, గట్టి. శృం.నై. 5.116 ; 2. క్రూరమైన.

క్రక్కనపడు రూ. కక్కనపడు. అ.క్రి. 1. కఠినమగు. వేంక. మా. 3.11 ; 2. క్రూరమగు. **క్రక్కసించు** రూ.చూ. కక్కసించు. అ.క్రి. కార్యం వహించు.

క్రక్కసించు చూ. క్రక్కన.

క్రక్కించు చూ. క్రక్కు.

క్రక్కు రూ. కక్కు[1]. స.క్రి. కడుపులోనిది వెలిపుచ్చు, వెడలించు. భార. అరణ్య. 2.178 ; వి. వ్యాధి విశేషం. ప్రచ్ఛర్దిక. ఆం. భా. 2.127.

క. కక్కు, కఱు, కాఱ్. కక్కు ; కొ. కార్. కక్కు ; తు. కక్కుని, కక్కుణు. కక్కు ; త. కక్కు, కక్కు, కొక్కినదగ్గు ; కాఱు (-ఇన్-వ్-). వేటాడు ; కోత. శ్లేషం. కఫం, చీము, రసి ; మ. కక్కుక, కారుక. కక్కు ; తొ. కక్. కక్కు ; గోం. కక్. కక్కు ; బ్రా. కప్-. బయటకు పంపివేయు.

<మూ.ద్రా. కత్-.

క్రక్కించు స.క్రి. కడుపులోని పదార్థాన్ని వెలిపుచ్చేట్లు చేయు, వెడలించేట్లుచేయు. భార. ఆది. 6.294. **క్రక్కున** రూ. గ్రక్కన, గ్రక్కున. అవ్య.ద్రు. తటాలున. **క్రక్కుపడు** రూ.చూ. క్రక్కువడు. అ.క్రి. స్ఖలితమగు, తొట్రుపడు. **క్రక్కువడు** రూ. క్రక్కుపడు. అ.క్రి. స్ఖలితమగు, తొట్రుపడు. హర. 3.92.

క్రక్కెర రూ.చూ. కక్కెర. వి. కొంగ.

క. కొక్కరె, కొంగ ; త. కురుకు, నారాయణ పక్షి, కొంగ.

క్రంగు రూ. కంగు[2]. వి. గంట మొ. వానిధ్వని, శృం.నై. 3.25.

క. మొగించు. గర్జించు, పిలుచు ; కరసు, కరిసు, కరెసు, కరెయిసు. పిలిపించు, ఇద్దరు కలిసి ధ్వనిచేయు ; కరహ్, కరెయువికె. పిలుపు ; తు. కరెయుని, కరెవుని. కోడి లేక కాకిలాగ కూయు ; త. కరి, కరెకర్రై. ధ్వనిచేయు, పిలుచు, ఆహ్వానించు, ఏడ్చు ; కఱంకు. ధ్వనిచేయు ; మ. కరయుక. అరచు, ఏడ్చు, గుర్రపు సకిలింపు ; తొ. కార్. రంకెవేయు, బిగ్గరగా అరచు ; గోం. కరింగి. పిలుపు ; కొంద. కర్వ్. రంకెవేయు, బిగ్గరగా అరచు ; కుఇ. క్రావ. గంటనాలుక, గెర్న్గ, గ్రెంగ. మూలుగు, మెల్లగా ఏడ్చు ; గ్రొంజ. మూలుగు, మెల్లగాఏడ్చు ; పర్జి. కెరిప్. కోడికూత, గుడ్లుపెట్టిన తర్వాత కోళ్ళ అరపు ; కురుఖ్, ఖర్ఖనా. గంటధ్వని, ఖంగుమనివాగు, ధ్వనిచేయు ; ఖర్ఖఅనా. ధ్వనిచేయు, మోగించు ; మాల్తో. కర్గె. అరచు.

క్రచ్చ చూ. క్రచ్చు. వి. కోరిక, ఇచ్చ, క్రచ్చు.

క్రచ్చరన్ రూ.చూ. క్రచ్చుఱ. అవ్య.ద్రు. 1. పరిపాటిగా ; 2. వెంటనే ; 3. ఏకకంఠంగా ; 4. సమభాగంగా.

క్రచ్చుఱ చూ. క్రచ్చు.

క్రచ్చుటించు చూ. క్రచ్చు.
క్రచ్చుఱు చూ. క్రచ్చు.
క్రచ్చు వి. 1. ధాన్యాదులలోని పనికిమాలిన పదార్థం. భార. అను. 5.104 ; 2. కోపం. వేంక. పంచ. 1.602 ; 3. కోరిక. అచ్చ.రా.బాల. 8 ; 4. పేనినతాడు మొ. వాటిలో ఉపయుక్తం కాని తృణాదుల అంశం. స.క్రి. చుట్టుకొను. రామాభ్యు. 5.199.

క. కలుయు. నిండుగా ఉండు, దట్టం, పొంగిపోవు ; త. కఴివల్. ఇష్టపడనిది ; కఴి (-త్-ప్-). తీసివేయు, విసర్జించు ; కాల్. పండు యొక్క తొక్క, పై తొక్క, చిప్ప ; కఱుయు. నిండిపోవు, పూర్తిగా, సమృద్ధియైన, విస్తారమైన, పొర్లిపోవు ; కుఇ. గర్గ్. బయటకు విస్తరించు, ఎక్కువగు, లావయి బయటకు విస్తరించు.

క్రచ్చఱ రూ. క్రచ్చరన్, క్రంచఱ. అవ్య. ద్రు. 1. సవిలాసంగా. భార. ఆది. 4.27 ; 2. శీఘ్రంగా. భార. ఉద్యో. 1.176 ; 3. అనాలోచితంగా. భార. ఉద్యో. 3.361 ; 4. ఎల్లప్పుడు. భార. ఆరణ్య. 7.366 ; 5. అమోఘంగా. భార. ఆరణ్య. 7.369 ; 6. స్పష్టంగా. భీమ. 3.160. త. కఴి. చాల, ఎక్కువగా, అమితంగా ; కఴివు. భూతకాలం ; కఴియ. మిక్కిలి ఎక్కువగా, అతిశయంగా. <క్రచ్చు + -అఱు + -అ[7]. క్రచ్చుటించు స.క్రి. మించజేయు, అ.క్రి. పెంపొందు. క్రచ్చఱు అ.క్రి. మిగులు, పెంపొందు. క్రచ్చుకొను స.క్రి. 1. కదియు, చేరు. వసు. 2.11 ; 2. చుట్టుకొను, ఆవరించు. వసు. 4.57.
క్రంచఱ చూ. క్రంచు.
క్రంచఱు చూ. క్రంచు.
క్రంచు వి. 1. మరుగు ; 2. దాగుచేయటం.

క్రంచఱ రూ.చూ. క్రచ్చఱ. అవ్య.ద్రు. 1. ఎడతెగకుండ. భార. ఆది. 5.166 ; 2. శీఘ్రంగా. భార. ఆరణ్య. 4.86. క్రంచఱు అ.క్రి. మరుగులేకుండు. <క్రంచు + -అఱు.
క్రంత[1] రూ. కంత[3]. వి. పెళ్ళికొడుకువారు పెళ్ళికూతురికి తీసుకొనిపోయే ప్రధానద్రవ్యం. భార. విరా. 5.389.

క్రంతవడచు అ.క్రి. మగపెళ్ళివారు మేళతాళాలతో ఊరేగి పెళ్ళికూతురుకు చీరలు మొదలైనవి పట్టుకొని వెళ్ళు.
క్రంత[2] రూ. కంత[4]. వి. 1. రథ్య, రాజవీథి, సందుతోవ. ఉ. హరి. 1.131 ; 2. రచ్చ, సభ. ద్వి.హరిశ్చ.ఉ. 643. పం.

త. కఴకమ్. సమావేశం, సభ, కవులసభ ; కఴకు. సమావేశం ; కఴుయు(-ఇన్-ప్-). కోడిరేక దాటిలాగ కూయు ; కువి. గ్గఱయు. రంధ్రం ; కువి. గ్రైయు. రంధ్రం.

పో.చూ. సం. గర్త.
క్రంత[3] రూ. కంత[1], గంత. వి. రంధ్రం, చిల్లి. జైమినీ భా. 2.68.

సం. కంథా. చినిగినగుడ్డలతో కుట్టినబొంత ; ప్రా. కంథా.

<ప్రా. కంథా.

క్రందగు చూ. క్రందు.
క్రందాఱు చూ. క్రందు.
క్రందిలు చూ. క్రందు.
క్రందిల్లు చూ. క్రందు.
క్రందు చూ. క్రంగు. వి. 1. సందడి, సమ్మర్దం. భార.ఆది. 7.207 ; 2. ఉపద్రవం. భార. విరా. 4.62 ; 3. అతిశయం. భార. ద్రోణ. 3.6 ; 4. అతిదారుణమైన ధ్వని. భార. శాంతి. 4.412 ; 5. ఆక్రందనం, మొర. ఆం. భా. 2.223. అ.క్రి. 1. విలపించు. భార. అను. 4.263 ; 2. మోగు.

క. క్రందన. పిలుచు, ఏడ్చు, దుఃఖించు, సవాలు చేయు ; కొడ. కర్వ్. రంకెవేయు, ఝంకారాలు ; తు. కరెయుని, కరెప్పని. కాకిలాగకూయు ; త. కఱుయు. గుమికూడు, కిక్కిరియు, పొర్లిపోవు ; మ. కరయుక. అరచు, ఏడ్చు ; కొ. కర్. రంకెవేయు ; గోం. కరింగి. పిలుచు ; నా. కయాక్తు. పిలుచు ; కుఇ. క్రావ. గంట నాలుక ; కురు. ఖర్ఖ్. గంట యొక్క ధ్వనిచేయు ; మాల్తో. క్వార్గ్. అరచు.

పో.చూ. సం. క్రంద్.

క్రందగు అ.క్రి. గుంపగు. ఆము. 1.57. <క్రందు + అగు. క్రందాఱు అ.క్రి. రాశి అగు, క్రందుకొను <కందు + -అఱు. క్రందిలు రూ.చూ. క్రందిల్లు. అ.క్రి. 1. కేకలువేయు. పద్మ. 10.163 ; 2. మోగు. క్రందిల్లు రూ. క్రందిలు. అ.క్రి. 1. మోగు, పీర.వి. 4.161; 2. కేకలు వేయు. క్రందుకయ్యము వి. సంకులయుద్ధం, దొమ్మిజగడం. నిర్వ.రా. 5.124. క్రందుకొను అ.క్రి. 1. నిండు భాస్క.రా. కిష్కిం. 513 ; 2. అతిశయించు. శృం.నై. 6.29 ; 3. మూగు. వసు. 1.147. క్రందుకొలుపు స.క్రి. పెంపొందించు. క్రందుగన్ క్రి.విశ.ద్రు. 1. ఒక్కుమ్మడిగా. భార. భీష్మ. 1.66 ; 2. అధికంగా. మను. 5.71. క్రందుపడు రూ. క్రందుపడు. అ.క్రి. 1. మూగు, గుంపగు. మార్క. 1.225 ; 2. సంకులంగాపడు. క్రందువఱుచు స.క్రి. కప్పు. కాశీ. 5.112. కందుపాటు వి. సమ్మర్దం. భార. భీష్మ. 2.103. క్రందువడు రూ.చూ. క్రందుపడు. అ.క్రి. గుంపుగాపడు, సంకులంగాపడు. భాస్క.రా. ఆరణ్య. 1.248. క్రందువాయు అ.క్రి. ధ్వనిచేయు. క్రందుసేయు(-చేయు) స.క్రి. భేదంపుట్టించు. భార. ఉద్యో. 4.251. క్రందొనరించు అ.క్రి. విరోధించు. దశకు. 5.45. <క్రందు + ఒనరించు.
క్రందొనరించు చూ. క్రందు.
క్రన్న రూ. క్రన్నన. క్రి. విశ. ద్రు. 1. మరల. భార, ఆది. 3.168 ; 2. పిమ్మట. భార.సభా. 2.209 ; 3. శీఘ్రంగా. భార. సభా. 2.268.

త. కణ్ణ. శీఘ్రంగా, త్వరగా.
క్రన్నన రూ.చూ. క్రన్న. క్రి.విశ.ద్రు. 1. పిమ్మట. మార్క. 1.37; 2. శీఘ్రంగా, చయ్యన. ఆం.భా. 3.71.
క్రంప రూ. కంప. వి. ముళ్ళ కంప. భార. అను. 3.235.

త. కఴు. రెండు వైపులా కూసిగా ఉన్న కర్ర ముక్కలు, త్రిశూలం ; కఴు-క్-కటై. కూసిగా ఉన్న ఇనప మేకు

కలిగి నేలలో పాతిన కొయ్య, పెద్ద మేకు; కఱి-క్-కారై. కంటకావృతమైన పొద; కఱ. కఱ్ర; కత్తె. ముళ్ళవంటి వెదురు, వెదురు సీసా.

క్రమ్మటన్ అవ్య. ద్రు. మరల, క్రన్నెనన్.

క్రమ్మనన్ రూ.చూ. గ్రమ్మనన్. అవ్య. ద్రు. శీఘ్రంగా. హరి. పూ. 5.243.

క్రమ్మరిలు రూ.చూ. క్రమ్మఱిలు. అ.క్రి. మరలు, మరలివచ్చు.

క్రమ్మరిల్లు రూ.చూ. క్రమ్మఱిల్లు. అ.క్రి. మరలు, మరలివచ్చు.

క్రమ్మఱన్ చూ. క్రమ్మఱు.

క్రమ్మఱఁగ చూ. క్రమ్మఱు.

క్రమ్మఱఁబడు చూ. క్రమ్మఱు.

క్రమ్మఱి చూ. క్రమ్మఱు.

క్రమ్మఱించు చూ. క్రమ్మఱు.

క్రమ్మఱిలు చూ. క్రమ్మఱు.

క్రమ్మఱిల్లు చూ. క్రమ్మఱు.

క్రమ్మఱు అ.క్రి. మరలు, మరలివచ్చు, మరలిపోవు. భార. ఆరణ్య. 6.237.

క్రమ్మఱన్ అవ్య. ద్రు. **1.** మరల. హరి. ఉ. 3.125; **2.** వాక్యాలంకారం. పారి. 1.75. క్రమ్మఱఁగ అవ్య. ద్రు. **1.** మరల, పునరర్థకం; **2.** వాక్యాలంకారం. క్రమ్మఱఁబడు అ.క్రి. మరలు, క్రమ్మరు. క్రమ్మఱి అవ్య. మరల, పునరర్థకం. ఆం.భా. 3.69. క్రమ్మఱించు స.క్రి. తిప్పు, మరలించు. భార. ఆది. 1.100. క్రమ్మఱిలు రూ. క్రమ్మరిలు, క్రమ్మరిల్లు, క్రమ్మఱిల్లు. అ.క్రి. **1.** పునర్జీవితుడగు. హర. 3.93; **2.** మరలు, మరలివచ్చు. క్రమ్మఱిల్లు రూ.చూ. క్రమ్మఱిలు. అ.క్రి. మరలు, మరలివచ్చు. పాండు. 4.80. క్రమ్మఱుచు స.క్రి. **1.** ఉపశమిల్లచేయు. భార. ఆరణ్య. 3.170; **2.** మరలించు, తిప్పు. భార. విరా. 2.23. క్రమ్మఱుదెంచు (-తెంచు) అ.క్రి. మరలు, నివర్తిలు.

క్రమ్మించు చూ. క్రమ్ము.

క్రమ్ము రూ. కమ్ము[1]. అ.క్రి. **1.** కలుగు, పుట్టు. కు. సం. 4.87; **2.** వ్యాపించు, ప్రసరించు. భార. భీష్మ. 3.108; **3.** ప్రవహించు, కారు. భార. స్త్రీ. 2.64; **4.** కవియు, పైబడు, పడు. భార. భీష్మ. 2.217; **5.** అతిశయించు, అధికమగు. పారి. 4.71; **6.** ఉటుకు. దశా. 2.263; స.క్రి. **1.** చుట్టు. వసు. 1.144; **2.** కలియు, కూడు. వసు. 2.136; **3.** పొదుగు, పక్షులు రెక్కలతో గుడ్లను కప్పు. వసు. 4.134; **4.** ఆవరించు. ఆం. భా. 3.117.

పో.చూ. క. కప్పు. కప్పు, వ్యాపించు, ప్రసరించు; త. కార్ (-త్తి-ప్పి-). చీకటిచేయు, మేఘం; కార్-ఇరుళ్. దట్టమైన చీకటి; కార్-ఎణల్. నలుపెక్కు; కరుక్కల్. మబ్బుగా ఉండటం; కమ్ము. మబ్బుగా, చీకటిగా; కమఴ్ (న్తి-, వ్-). వ్యాపించు; కప్పు (-ఇన్-, వ్-). మబ్బులాగ వ్యాపించు; కవి (న్తి-; వ్-). వ్యాపించు; కుఇ. గర్జ. బయటకు వ్యాపించు, ఎక్కువగు, లావయి బయటికి వ్యాపించు.

క్రమ్మించు స.క్రి. వ్యాపింపచేయు. దశా. 2.10; త. కార్. చీకటిచేయు, మేఘం, కార్-ఇరుళ్. దట్టమైన చీకటి. క్రమ్ముకొను చూ. కమ్ముకొను. అ.క్రి. మూగు. ప్రభా. 2.41. క్రమ్ముదనము (-తనము) వి. కుచ్ఛితం, కాపట్యం. క్రమ్ముదల (-తల) చూ. కమ్ముదల. వి. **1.** కమ్మటం; **2.** కప్పటం, మరుగుపరచటం. క్రమ్ముదెంచు (-తెంచు) అ.క్రి. **1.** ఉబుకు. భార. విరా. 5.402; **2.** తోసుకొనివచ్చు. భార. శల్య. 2.31; **3.** వెడలు, ఉద్గతమగు. భాస్క.రా. యు. 482; **4.** వ్యాపించు. భాగ. 7.291. క్రమ్మదేరు (-తేరు) అ.క్రి. పైకుబుకు. స.క్రి. చుట్టుకొను, ఆవరించు. క్రమ్ముపన్ క్రి. విశే. ద్రు. వడిగా, త్వరగా. క్రమ్ములించు స.క్రి. వ్యాపింపచేయు, మరలించు. క్రమ్మువడు (-పడు) అ.క్రి. మూతపడు. గంధ. 66. క్రమ్మెక్కు అ.క్రి. పొరు, ప్రవహించు.

క్రమ్మెక్కు చూ. క్రమ్ము.

క్రయపెట్టు స.క్రి. వెలకుపెట్టు, అమ్మచూపు. నిరంకు. 2.26.

నం. క్రయ. వెల, కొనుగోలు.

క. క్రయ. అమ్ము, అమ్మేధర; త. కిరయమ్. అమ్మేధర.

<నం. క్రయ-+ పెట్టు.

క్రయ్య రూ. కయ్య, కెయ్య. వి. కుల్య, కాలువ. భార. సౌప్తి. 2.17.

త. కఴి-. ఉప్పుటేరు, ఉప్పునీరు; కళర్. చవిటినేల, బురదనేల. కఴరి. చవిటినేల; మ. కఴి. ఉప్పునేల, చవిటినేల; కొండ. కయ్ళ్, కళ్బ్. ఉప్పునీది; కయ్ళ్క్ప్, కళ్గ్ప్. ఉప్పు ఎక్కువగు.

క్రయ్యూట రూ. క్రియ్యూట, క్రియూట. వి. కాలువ ఊట, కాలువ నీరు. పండి.చ. 5.313. <క్రయ్య+ఊట.

క్రయ్యఁబడు చూ. క్రయ్యు.

క్రయ్యఁబాఱు చూ. క్రయ్యు.

క్రయ్యు అ.క్రి. **1.** కలియు. భాగ. 9.230; **2.** నన్నగిలు(?)

త. కఴుము. కలియు.

క్రయ్యఁబడు అ.క్రి. **1.** కలియబడు, కలియు, చొరబడు, చొచ్చు. విజ్ఞా. ఆచా. 100; **2.** కలియు, కూడు. భాగ. 9.577; **3.** బలాత్కరించబడు. క్రయ్యఁబాఱు అ.క్రి. కలయబారు. భాగ. 9.230. <క్రయ్యు+-అ[7]+పాఱు.

క్రయ్యూట చూ. క్రయ్య.

క్రల్ల వి. బూడిద, భస్మం.

క్రల్లవడు (-పడు) అ.క్రి. దగ్ధమగు, కాలు. హరి.పూ. 6.36. త. కార్. (-త్తి-, ప్పి) నలుపెక్కు, కరి. (-న్తి-వ్-) ఎండిన, కాలిన, కరుళ్. నలుపెక్కు.

క్రవ్వికొను స.క్రి. తృప్తిగా తిను.

క్రష్షు వి. నలగటం.

ఇం. *Crush*. అణచు. **1.** అణగతొక్కు; **2.** నలగ్గొట్టు, పిప్పిచేయు.

<ఇం. Crush.

క్రాఁక చూ. క్రాఁగు. రూ.చూ. కాఁక. వి. **1.** బాధ, తాపం; **2.** కోపం; **3.** తపస్సు; **4.** జ్వరం; **5.** వేడిమి;

6. ఎంద. విణ. వేడెక్కిన.

త. కార్. నలుపు, తీవ్రమైన ద్వేషం, అసహ్యం.

క్రాఁగిపోవు చూ. క్రాఁగు.

క్రాఁగు రూ.చూ. కాఁగు. అ.క్రి. 1. పోవు, నశించు. భార. ఆరణ్య. 2.230; 2. దగ్ధమగు, కాలు, మండు. భార. శాంతి. 1.93; 3. కినియు. వి. కాగు, పెద్దబాన. రాజ. వి. 3.13.

క్రాఁగిపోవు అ.క్రి. నశించు. మార్క. 3.315. వ్య. నీళ్ళలాగ కాగి ఆవిరయి నశించిపోవు. క్రాఁగుడు వి. తపించటం.

క్రాచు స.క్రి. కాండ్రించి ఉమియు, వెలిగక్కు.

క్రాఁచివుచ్చు చూ. క్రాఁచు.

క్రాఁచు రూ.చూ. కాఁచు. స.క్రి. 1. నశింపచేయు, పోగొట్టు, చంపు. భార.ఆరణ్య. 2.320; 2. కరగించు, తపింప చేయు. భార. ఆశ్రమ. 2.151. నిర్వ.రా. 6.88; 3. పీడించు. శృం.నై. 7.41.

క్రాఁచివుచ్చు స.క్రి. 1. నశింపచేయు. భీమ. 3.115; 2. చంపు, వెరలగొట్టు, చెరచు, కరగించు.

క్రానుగ రూ.చూ. కానిక[1]. వి. కానుక, ఉపాయనం.

క్రాయు పో.చూ. కక్కు. స.క్రి. 1. ఉమియు. ఉ.హరి. 2.124; 2. కక్కు. శృం.నై. 8.173. అ.క్రి. కాండ్రించు. కాశీ. 4.269.

క. కాఱ్, కాఱు. కక్కు, వాంతియగు; కారిసు. కక్కించు; కాఱు, కాఱికె, కాఱుహ. కక్కడం; కొడ. కర్. కక్కు; తు. కారుని. కక్కు, ఉమ్మివేయు; కాలాపుని. కక్కించు; త. కాఱు. (-ఇన్, -ప్-) దేగలను పంపి వేటాడు, శ్లేష్మం, కఫం; కాల్. కక్కు, ఉమియు; క్యాఱల్. వాంతి, దగ్గటం; కాఱు. కఫం తెచ్చుకొను, దేగలను పంపి వేటాడు; మ. కారుక. వాంతిచేయు; కాలుక. ఉమియు; కారకక్కక. ఉమ్మివేయు, వాంతి చేయు; తొ. కొనె. వాంతిచేయు; గోం. కాహ్‌బానా. తీవ్రంగా దగ్గు; కొండ. కర్. వాంతిచేయు.

క్రార వి. జడ్డ అయి ఒక అక్షరంతో కలిసే రేఫం, క్రావడి. అప్ప. 4.49.

క్రారవడి రూ. క్రారావడి. వి. జడ్డ అయి ఒక అక్షరంతో కలిసే రేఫం.

క్రారావడి రూ.చూ. క్రారవడి. వి. అక్షరం కింది రేఫం, క్రావడి, రావత్తు, గిలక.

క్రాలించు చూ. క్రాలు.

క్రాలు అ.క్రి. 1. ప్రవర్తిల్లు, వర్తిల్లు. నిర్వ.రా. 6.6; 2. అతిశయించు, విజృంభించు. భార. ద్రోణ. 4.29; 3. సంచరించు, తిరుగు. భార. ద్రోణ. 5.317; 4. సంచలించు, క్షోభపడు. రం.రా. ఆరణ్య. 187. పు. 13 పం.; 5. ఒప్పు. ఉ. హరి. 3.9; 6. చలించు, కదలు. భాస్క. రా. అయో. 10; 7. చెదరు. భాగ. 6.425; 8. కమ్ము. పారి. 4.67.

క. కడల్. జారిపోవు; త. కడల్. (-వ్-ఇ్-; -వ్-) జారిపోవు, పరిగెత్తు; మ. కడలుక. జారు; గోం. కరెంగ్, కసెంగ్. కదల్చివేయు.

క్రాలించు స.క్రి. కదలించు, క్రాలచేయు. క్రాలుకొను అ.క్రి. ప్రకాశించు. వసు. 4.23. క్రాలుఁగంటి రూ.చూ. క్రాల్గంటి. వి. 1. చంచలాక్షి, తరళాక్షి; 2. స్త్రీ. క్రాలుఁగన్ను రూ. క్రాల్గన్ను. వి. 1. రోగవిశేషయుక్తమైన నేత్రం. పండి.చ. 4. పు. 273 పం.; 2. చంచ లీక్షణం, లోలనేత్రం. క్రాల్గంటి రూ. క్రాలుఁగంటి. వి. 1. చంచలాక్షి, తరళాక్షి. నీలా. 3.36; 2. స్త్రీ. క్రాల్గన్ను రూ.చూ. క్రాలుఁగన్ను. వి. చంచ లేక్షణం, లోలనేత్రం. మను. 1.12.

క్రాలుగచ్చు వి. బావంజి, కలుగచ్చు.

క్రాల్గంటి చూ. క్రాలు.

క్రాల్గన్ను చూ. క్రాలు.

క్రాసుబద్ద వి. మూలబద్ద, మరాను కట్టుబడిలో అడ్డపట్టెలను ఆకులను బిగించిన కట్టె.

ఇం. *Cross*. అడ్డం.

<ఇం. Cross + బద్ద.

క్రి- రూ.చూ. క్రీ-. విణ. కింది. ఉదా. క్రియ్యాట.

క్రిక్క వి. 1. పంది, బట్టువాడు. కావ్యా. చూ. 1.63; 2. యతులు తాల్చే ఒక వస్తువు.

త. కీళ్. తక్కువజాతి, తక్కువజాతి మనిషి; కీళ్మై. అధఃస్థితి.

క్రిక్కలు వి.బ.వ. చదువరులు, బట్టువారు.

క్రిక్కటిలు రూ.చూ. క్రిక్కటిల్లు. అ.క్రి. కంపించు.

క్రిక్కటిల్లు రూ. క్రిక్కటిలు. అ.క్రి. కంపించు. పద్మ. 9.321.

త. కిట్. (-న్-ప్) చెల్లాచెదరు చేయబడు.

క్రిక్కిర్యు చూ. క్రిక్కు.

క్రిక్కిఱి చూ. క్రిక్కు.

క్రిక్కిఱించు చూ. క్రిక్కు.

క్రిక్కిఱియు చూ. క్రిక్కు.

క్రిక్కిఱు చూ. క్రిక్కు.

క్రిక్కు రూ. క్రుక్కి. వి. 1. తివ్వు; 2. బాధ. అ.క్రి. దట్టంగా ఉండు.

పో.చూ.క. కెక్కళిసు-. భయకంపితులగు; కిఱ్. మూయించు, నిబంధించు, మూయు; పో.చూ.త. కడి (-న్-ప్-). సమృద్ధిగాఉండు.

క్రిక్కిర్యు రూ.చూ. క్రిక్కిఱియు. అ.క్రి. 1. గుంపుగా చేరు; 2. నిండు; 3. చేరు, కూడు. క్రిక్కిఱి విణ. మిక్కిలి ఇరుకైన, కొంచెమైన, ఎడంలేకుండా ఉండే. శృం. నై. 7.194. త. కడి (-న్-,-ప్-). మిక్కుటమగు, తీవ్రమగు. క్రిక్కిఱించు స.క్రి. 1. ఎడములేకుండాచేయు. జైమినీ భా. 8.127; 2. ముడుచు. పాండు. 4.237. క. కిక్కిఱిసు. ముడుచుకొను, ఎడములేకుండచేయు; కిక్కఱి. దగ్గరగు, దట్టమగు, లావగు; కిక్కంద, కిమ్కింద. సామీప్యం, ఒత్తిడి, గుంపు; త. కడి (--న్, ప్-). మిక్కుటమగు, తీవ్రమగు. క్రిక్కిఱియు రూ. క్రిక్కిర్యు. అ.క్రి. 1. ఎడమలేక ఉండు, నిండు. కు.సం. 8.85; 2. చేరు, కూడు. అం.భా. 3.119. త. కఱుయు. నిండు, పూర్తిఅగు,

కిక్కిరిసిఉండు, గుమిగూడు. క్రిక్కిఱు స.క్రి. 1. ఎడము లేకుండచేయు, ఇరుకుగాచేయు ; 2. మోసపుచ్చు ; 3. కూడు, చేరు. క్రిక్కిఱిన విశే. నిండిన. కు.సం. 3.26 ; అ.క్రి. 1. నిండు. కు.సం. 10.36 ; 2. క్రిక్కిరియు.

క్రిక్కిఱను చూ. క్రిక్కు.

క్రిగ్గాఁడి రూ.చూ. క్రిగాఁడి. వి. క్షుద్రుడు.

క్రిగ్గాడికాఁడు వి. క్షుద్రుడు.

క్రిగ్గాలి వి. తూర్పుగాలి. బసవ. 4 పు. 125 పం.

త. కీఴ్-కాఱ్ఱు. తూర్పుగాలి ; కీఴ్. తూర్పు ; కిఴక్కు. తూర్పు.

< త. కీఴ్ + గాలి.

క్రింగొడల్లూరుచు అ.క్రి. శరీరాన్ని కుంచించుకొను. పండి.చ. 2.362.

క్రించు చూ.క్రి. రూ.చూ. కించు. విశే. 1. దుష్టమైన. భార. స్త్రీ. 3.76 ; 2. నీచమైన. భాస్క.రా. యు. 484. వి. అల్పుడు, నీచుడు.

త. కీఴ్. తక్కువతనం, అల్పత్వం, నీచకులం, తక్కువ జాతి మనిషి.

క్రించుఁడు వి. నీచుడు, అల్పుడు. ఉ.రా. 8.96. క్రించుఁదనము వి. అల్పత్వం, నైచ్యం. భాగ. 6.106.

క్రితము వి. పూర్వం, మునుపు. బసవ. 7.137.

సం. కృత-. చేయబడిన.

< సం. కృత-.

క్రింద చూ. క్రిందు.

క్రిందట చూ. క్రిందు.

క్రిందటి చూ. క్రిందు.

క్రిందంటు చూ. క్రిందు.

క్రిందల చూ. క్రిందు.

క్రిందు వి.ఔ. 1. పూర్వకాలం. భాగ. 10. ఉ. 481. ; 2. అధోభాగం, దిగువ. ఆము. 5.137 ; 3. అధఃస్థితి, వశం. వసు. 1.65. విశే. 1. అధోభాగమందున్న. హరి.పూ. 1.53 ; 2. తక్కువ. వసు. 1.65 ; 3. కడచిన.

క. కెళ్, కెళ్. అధోభాగం ; త. కీఴ్. కిందది, పూర్వకాలం ; కీఴ్మై. అధఃస్థితి.

క్రింద రూ. కింద. అవ్య. ద్రు. దిగువ, కింద. క్రిందట అవ్య. ద్రు. కిందను, పూర్వం ; క్రిందటి ; విశే. వెనుకటి, పూర్వపుది. క్రిందంటు అ.క్రి. నశించు. ఉ.రా, 7.337 ; 2. అన్నం మొ. అడుగంటు. క్రిందల వి. కిందయిన తల, అధోముఖం. పాండు. 2.29. < క్రిందు + తల. క్రిందుచేయు రూ.చూ. క్రిందుసేయు. స.క్రి. అధోముఖంగా చేయు. పాండు. 1.152. క్రిందువడు రూ. క్రిందుపడు. అ.క్రి. 1. లోబడు, లొంగు. వరాహ. పు. 6.160 ; 2. ఓడు. నిరం. 3.29 ; 3. తగ్గు. కళా. 4.94. క్రిందువఱచు రూ.చూ. క్రిందుపఱచు. స.క్రి. భంగపరచు. అవమానపరచు. భాగ. 10. పూ. 1328. క్రిందువఱచు రూ. క్రిందుపఱచు. స.క్రి. 1. అధఃస్థితంగాచేయు. భాస్క.రా. యు. 1427 ; 2. ఓడించు. వరాహ. 9.43 ; 3. ఓడించు (ఇటజీవమ్యద్యోతకం). విష్ణు పు. 5.65. క్రిందుమీఁదగు అ.క్రి. తలకిందులగు. హంస. 2.141. క్రిందులు వి.బ.వ. పాతాళాలు. క్రిందువడు(-పడు) రూ.చూ. క్రిందుపడు. అ.క్రి తక్కువగు, తగ్గు. వేంక. పంచ. 2.132. క్రిందుసేయు(-చేయు) రూ. క్రిందుచేయు. స.క్రి. అధోముఖంగా చేయు. భార. ఆది. 77.

క్రిమ్జన్ రూ.చూ. క్రిమ్షన్. వి. 1. ఒకరకం ముదురు గులాబి రంగు ; 2. చంద్రకాంత రంగు.

క్రిమ్షన్ రూ. కిమ్షన్, క్రిమ్జన్. వి. 1. ఒకరకం ముదురు గులాబి రంగు ; 2. చంద్రకాంత రంగు.

ఇం. *Crimson* కెంపువన్నె.

< ఇం. Crimson.

క్రియ వి. విధం. భార. భీష్మ. 2.45.

క. క్రియె, క్రియా, క్రియ్యే. సాధ్యం, ఆస్తి, రాబడి, అవశ్యకమైన, ఉచితమైన,

సం. క్రియా. పని.

< సం. క్రియా- (అర్థవిపరి.).

క్రియగొను(-కొను) అ.క్రి. 1. కలుగు, ఒనగూడు. భార. ఆది. 8.46 ; 2. పూను. పండి.చ. 1.69 ; క. క్రియా, క్రియె, క్రియ్యో. ప్రారంభించు, కైకొను.

క్రియ్యు రూ.చూ. క్రుయ్యు. అ.క్రి. 1. కృశించు. భాగ. 10. పూ. 707 ; 2. సన్నగిలు.

క్రియ్యాట రూ.చూ. క్రయ్యాట. వి. కిందిఊట. పాండు. 1.118.

క్రిష్ణ (రంగు) వి. బొగ్గుమాదిరి నల్లరంగు. విశే. నల్లని,

క్రిష్ణకమలం వి. ఒకరకం నేతచీర. క్రిష్ణకాటికలు వి బ.వ. క్రిష్ణనీలాలు, ఆరునెలల్లోపండే ఒకపంట. క్రిష్ణకాంత వి. ఒకరకం కలుపుమొక్క. క్రిష్ణనీల వి. నలుపులో తెలుపు వన్నె కలిసిన రంగు. క్రిష్ణనీలాలు వి.బ.వ. క్రిష్ణకాటికలు, మంచి సన్నటి వడ్లు. క్రిష్ణబులుగు వి. నల్లరంగు మబ్బు. క్రిష్ణరేగడి వి. నల్లరేగడి, ఎక్కువగా నల్లగాఉండే రేగడినేల, సారవంతమైనది. క్రిష్ణలీలలు వి.బ.వ. ఒకరకం నేతచీర.

క్రీ- రూ.క్రి-. విశే. కింది.

క. కీఴ్, కిఱ, కిఱ్. కిందఉండు, అడుగున, దిగువ ; కిఱతన. తక్కువతనం ; కెళ్ళు, కిర్గు. కిందుగాఉండు ; కెళగు. కిందుగాఉండు ; కొడ. కి. కింద ; కిలి, కద. కిందఉంచు, దిగువ ; తు. కీఱు, ఆధారం, కిందిచోటు, కింది ; కీడు. నీచమైన ; త. కీఴ్. కిందిస్థలం, కిందిది, తూర్పు ; కిణర్. నీచమైన, తక్కువ, నీచప్రజలు ; కిఴక్కు. తూర్పు, అడుగుభాగం, తూర్పు ; మ. కీఴ్, కిఴు. కిందివైపుస్థలం, కింద. తొ. కి. కిందిది ; కొండ. కి-. కిందిది, తూర్పు ; పర్జి, కిఱ. కింద ; కురు. కియ్యా. అడుగున, దిగువ ; కిలా, కియ్యంతా. అడుగున, అట్టడుగున ; బ్రా. కి-, కీ-, కే-. కింద, అడుగున ; కెరొమ్. కిందివైపు, అడుగుభాగం.

< మూ.ద్రా. *కీఴ్.

క్రీగాడ్పు వి. కిందిగాలి, అపానవాయువు. పి. శకు. 2.113. క్రీగోరు వి. కిందఉన్నగోరు, కాలిగోరు. కు.సం. 1.109. క్రీఁగడుపు (-కడుపు) వి. పొత్తికడుపు, వస్తి.

ఆం.భా. 2.136. త. కీఴ్-వయిఱు. పొత్తికడుపు. క్రిఁగన్ను (-కన్ను) వి. నేత్రాంచలు కటాక్షం. క్రీనీడ రూ. క్రైనీడ. వి. కిందినీడ. శృం.నై. 8.174. క్రీనీరు నేల వి. జలప్రాయదేశం. అనూపం. ఆం.భా. 2.7. క్రిఁదొడ (-తొడ) వి. కిందితొడ, తొడ అడుగుభాగం. భార. శాంతి. 1.21. క్రిఁబడు (-పడు) అ.క్రి. తక్కువఅగు. మార్క. 1.97. త. కీఴ్-ప్-పడు. తక్కువఅగు. క్రీయూట (-ఊట) రూ. క్రయ్యూట. వి. కిందిఊట. క్రీవాడ వి. పాటిపొలం.

క్రీగాఁడి రూ. క్రిగ్గాఁడి. వి. క్షుద్రుడు.

క్రీడి వి. అర్జునుడు. భార. విరా. 4.15.
సం. కిరీటిన్. అర్జునుడు ; ప్రా. కిరీడి.
త. కిరీటి. అర్జునుడు.
< ప్రా. కిరీడి.
క్రీడిచెలితేరు వి. గరుడుడు.

క్రీస్తు వి. క్రీస్తుప్రభువు. విశే. క్రీస్తుశకసంబంధమైన.
క. క్రిస్త. ఏసుక్రీస్తు ; త. కిఱిస్తు. ఏసుక్రీస్తు.
గు. క్రిస్తాస.
గ్రీకు. *Kristos*. ఏసుక్రీస్తు ; ఇం. *Christ*.
< ఇం. Christ.

క్రుక్కి రూ.చూ. క్రిక్కు. వి. అటమట. క్రిక్కు, కికురు, కిక్కురు.

క్రుక్కించు చూ. క్రుక్కు.

క్రుక్కిదమగు చూ. క్రుక్కిదము.

క్రుక్కిదము చూ. క్రుక్కు.

క్రుక్కు రూ. కుక్కు. స.క్రి. 1. అదచు. మను. 3.97 ; 2. (పేను మొ. వాటిని) బొటనవేలిగోటితోనొక్కు. పాండు. 3.80 ; 3. తూర్చు, చొప్పించు. విష్ణుపు. 7.324 ; 4. అదుము, కూరు. వి. వంచన, మోసం. ఆం.భా. 2.292.
క. కుక్కు. (కుదుకు) ముక్కుతోపొడిచి ఏరుకొను, పొడుచు ; త. కుఱుక్కు (-ఇన్,-ప్-). కోతకోయు, ముడుచుకొనిపోవు ; కుఱు (ళ్-,న్-). దట్టించు, కూరు ; మ. కుఱుమ్ముక. దురాశతోతిను ; కురు. కూరు ; మాల్తో. కూరు.
క్రుక్కించు స.క్రి. అదమించు, కూరించు. పరమ.వి. 5.27. క్రుక్కిదమగు అ.క్రి. నిండు. < క్రుక్కిదము + అగు. క్రుక్కిదము విశే. 1. నిండిన. కు.సం. 1.38 ; 2. పూడిన, కప్పపడిన. పండి.చ. 2 పు. 134 పం. క్రుక్కుడు వి. పీడనం, అదమటం. ఆం.భా. 1.150. క్రుక్కుమిక్కను అ.క్రి. 1. ఊపిరిఆడు ; 2. శబ్దంపుట్టించు.

క్రుంకించు చూ. క్రుంకు.

క్రుంకిడు చూ. క్రుంకు.

క్రుంకు రూ. కుంకు, కూఁకు, గ్రుంకు, గూకు[1]. అ.క్రి. 1. అస్తమించు. భార.విరా. 2.312 ; 2. మునుగు, స్నానంచేయు. భార. శల్య. 2.54 ; 3. గుచ్చుకొను, కేయూ. 3.115 ; 4. చచ్చు, మృతినొందు. ఉ.హరి. 6.180 ; 5. అడుగుకుపోవు. ఆము. 2.66. వి. అస్తమయం. పి. శకు. 4.164.
క. కుగ్గు, కుగ్గు. ముడుచుకొను ; తు. కుగ్గుని. కుంగిపోయిన, కృశించు, నశించు ; త. కుఱుకు (-ఇన్-, ప్-). క్షీణించు ; కుఱు (ళ్-, ప్ప్-) కుఙ్గు, కున్గు (-ఇన్-,ప్-). తక్కువగు, తగ్గిపోవు, నశించు ; మ. కుంకుక. క్షీణించిపోవు ; కుంచుక. ముందుకువంగు ; కుఇ. క్రూవ. అస్తమించు, క్షీణించు ; కువి. క్రూఇయలి. క్షీణించు ; పెఁగ్ర క్రూపూ. అస్తమించు.
క్రుంకించు స.క్రి. కుంకచేయు, అస్తమింపచేయు. భార. విరా. 2.314. < క్రుంకు + -ఇంచు[3]. క్రుంకిడు అ.క్రి. స్నానంచేయు. మను. 1.68. < క్రుంకు + ఇడు. క్రుంకుగట్టు (-కట్టు) రూ. క్రుంకుడుగట్టు. వి. అస్తపర్వతం, పడమటికొండ. యయా. 5.30. క్రుంకుగుబ్బలి వి. అస్తాద్రి, పడమటికొండ. అచ్చ.రా. అయో. 13. క్రుంకుఁగడలి (-కడలి) వి. పశ్చిమసముద్రం. నీలా. 3.3. క్రుంకుఁగొండ వి. పడమటికొండ, అస్తాద్రి. ఆం.భా. 2.28. < క్రుంకు + కొండ క్రుంకుడు వి. అస్తమయం. క్రుంకుడుగట్టు రూ.చూ. క్రుంకుగట్టు. వి. అస్తాద్రి. యయా. 3.34. క్రుంకుతఱి వి. అస్తమయవేళ. క్రుంకుపడమితాల్పు వి. అస్తాద్రి. పడమటికొండ. క్రుంకుమల వి. అస్తాద్రి. పడమటికొండ. ప్రబంధ. 1.61. క్రుంకుమెట్ట వి. అస్తాద్రి. పారి. 2.32. క్రుంకుమెట్టు వి. అస్తాద్రి. యయా. 2.70. క్రుంకులిడు అ.క్రి. స్నానంచేయు. అచ్చ.రా. బాల. 1.46. < క్రుంకు + -లు + ఇడు. క్రుంకులువెట్టు (-పెట్టు) అ.క్రి. 1. కిందికివంగు. భాస్క. రా. అయో. 37 ; 2. మునుగు, స్నానంచేయు. భీమ. 3.117 ; క్రుంకువెట్టు (-పెట్టు) అ.క్రి. మునుగు, నిమగ్నుడగు. భోజరా. 5.222.

క్రుంగఁబడు చూ. క్రుంగు.

క్రుంగఁబాఱు చూ. క్రుంగు.

క్రుంగిపోవు చూ. క్రుంగు.

క్రుంగిలఁబడు చూ. క్రుంగు.

క్రుంగిలు చూ. క్రుంగు.

క్రుంగిల్లు చూ. క్రుంగు.

క్రుంగు రూ. కుంగు. అ.క్రి. 1. వంగు, కిందికొదుగు. పొట్టిదగు. భార. విరా. 2.15 ; 2. తగ్గు, నశించు. దశకు. 5.23 ; 3. అడగు. శృం.నై. 1.35 ; 4. దిగబడు. కాశీ. 3.12 ; 5. మరణించు. ఆం.భా. 2.225.
క. కుగ్గు. వంగి ఉండు ; తు. కుందుని. తగ్గు, తగ్గిపోవు ; కుద్య. పొట్టి ; త. కుఱుక (-ఇన్-ప్-). తగ్గిపోవు, తక్కువగు ; కుఱు. తగ్గించు, నశించు, ఎక్కువస్థాయినుండి దిగజారు ; పో.చూ. కూర్. వంగు ; మ. కుఱుక. పొట్టిఅగు, తక్కువగు ; కుఱు. పొట్టి, చిన్న ; కుఇ. క్రుంబ. నీటిలోమునుగు ; క్రువ. క్షీణించు ; కువి. క్రుఇ. మునుగు.
క్రుంగఁబడు అ.క్రి. దిగబడు, కిందికిపోవు. భాస్క.రా. కిష్కిం. 431. క్రుంగఁబాఱు (-పాఱు) అ.క్రి. 1. మెత్తనగు ; 2. కుంగిపోవు. క్రుంగిపోవు అ.క్రి. 1. నశించు. నార. పంచ. 1.144 ; 2. హీనసత్వుడగు. క్రుంగిలఁబడు అ.క్రి. కిందికి అడగు. రాజగో. 56. < క్రుంగిలు + -

అ[7] + పడు. క్రుంగిలు రూ. క్రుంగిల్లు. అ.క్రి. ముడుచు, సంకుచితావయవమగు. విజయ. 2.30. క్రుంగిల్లు రూ.చూ. క్రుంగిలు. అ.క్రి. ముడుచు, సంకుచితావయవమగు.

క్రుచ్చియెత్తు చూ. క్రుచ్చు.

క్రుచ్చు చూ. కూర్చు. స.క్రి. కూర్చు, చేర్చు, జతచేయు.

త. కూర్. విస్తారం, సమృద్ధి.

క్రుచ్చియెత్తు (- ఎత్తు) కౌగిలించు కవిక. 3.167.

క్రుంచు రూ.చూ. కుంచు. స.క్రి. 1. వంచు ; 2. తగ్గించు ; 3. అపహసించు ; 4. కుంచెతో నున్నంపూయు ; 5. ముడుచు.

క్రుమ్మఁదఁగించు చూ. క్రుమ్ము.

క్రుమ్మరించు స.క్రి. 1. కుండలులోనగువాని నుంచి ఒక్క సారిగా జలాదులను పడవేయు. సిం.ద్వా. 10.44 ; 2. అధికంగా ప్రసరింపచేయు. వసు. 5.109 ; 3. అధికంగా వెలువరచు. ఉ.రా. 3.345.

క్రుమ్మరిలు చూ. క్రుమ్మరించు. రూ. క్రుమ్మరిల్లు. అ.క్రి. 1. కుండలోనగువానినుండి ఒక్కసారిగా జలాదులు పడు. కవి. రా. 2.161 ; 2. పడు.

క్రుమ్మరిల్లు రూ.చూ. క్రుమ్మరిలు. అ.క్రి. 1. కుండలోనగు వానినుండి ఒక్కసారిగా జలాదులుపడు. పద్మ. 10.29 ; 2. పడు.

క్రుమ్మరు రూ. కుమ్మరు. అ.క్రి. 1. తిరుగు, సంచరించు, భార. ఆది. 7.75 ; 2. విహరించు. భార. ఆరణ్య. 3.176 ; 3. ప్రవర్తించు. చెన్న. బసవ. 5.224.

పో.చూ. క. కుఱుబ, కుఱుంబ. ఊరూరా తిరిగే గొర్రెల కాపరి ; తు. కురుబె ; త. కుఱై (-వ్ ; -వ్- ముందుకు వెనుకకు ఊగు.

క్రుమ్మికూరాకుచేయు చూ. క్రుమ్ము.

క్రుమ్ము రూ.చూ. కుమ్ము[1]. స.క్రి. పొడుచు. ఉ.హరి. 1.148 ; వి. పోటు, పొడుపు. ఉ.హరి. 4.132.

క. కుమ్ము. కుమ్మటం, దంచు ; తు. గుమ్ము. పిడికిలితో పొడుచు, గుద్దు ; త. కుఱు(-త్-, వ్-). కూరటం ; కుఱ్ఱు(-ఇన్,-వ్-). రోటిలోదంచు, గుచ్చు ; పో.చూ. కూర్. కొనయొక్క వదును ; కుమ్ము(-ఇన్-, -వ్-). మెత్తగా రోటిలోదంచు ; కురుమ్. రోటిలోదంచు.

క్రుమ్మఁదఁగించు స.క్రి. పొడుచు, పోటు. దశకు. 3.9. క్రుమ్మికూరాకుచేయు స.క్రి. చిందరవందరచేయు. సారంగ. 1.90. క్రుమ్ముడు వి. పోటు, పొడుపు, కుమ్మటం. క్రుమ్ముడు తగరు వి. కొంకుమన్నుతగరు అనే ఆయుధం, కొమ్ముతగరు. క్రుమ్ముడుపడు అ.క్రి. పోటుపడు. క్రుమ్ములాడు అ.క్రి. పోట్లాడు. కాశీ. 2.104. క్రుమ్మెసలాడు స.క్రి. పొడుచు. రంగా. చ. 3.218.

క్రుమ్ముడి రూ.చూ. క్రొమ్ముడి. వి. కురులముడి, కొప్పు. క్రొమ్ముడి.

క్రుమ్మెసలాడు చూ. క్రుమ్ము.

క్రుయి వి. కొప్పునముడిచిన వెంట్రుకలముడి.

క్రుయ్యఁగఁబాఱు చూ. క్రుయ్యు.

క్రుయ్యఁబాఱు చూ. క్రుయ్యు.

క్రుయ్యు రూ. క్రియ్యు. అ.క్రి. 1. కృశించు, తగ్గు, క్షీణించు. కు.సం. 10.91 ; 2. వెనుదీయు, వెనుకపడు. హరి. పూ. 6.22.

పో.చూ. క. కుగ్గు. వంగి ఉండు, గూను ; తు. కుఱు (-త్త్,-ప్ప్-). క్షీణించు, కృశించు ; మ. కురయుక. క్షీణించు, కృశించు ; కుఇ. కొప్క. తగ్గించు ; బ్రా. కుఁ్‌ఱ్. ముడుచుకొను.

పో.చూ. సం. కృశ్-. కృశించు.

క్రుయ్యఁగఁబాఱు (- పాఱు) అ.క్రి. 1. కృశించు ; 2. తగ్గు ; 3. బడలు ; 4. కొంగు. క్రుయ్యఁబాఱు అ.క్రి. 1. కృశించు. హరి. ఉ. 3.47 ; 2. తగ్గు ; 3. బడలు ; 4. కొంకు < క్రుయ్యు + - (అ)[7] + -పాఱు.

క్రుల్లగించు చూ. క్రుళ్లు.

క్రుల్లగింత చూ. క్రుళ్లు.

క్రుల్లగింపు చూ. క్రుళ్లు.

క్రుళ్లికొను చూ. క్రుళ్లు.

క్రుళ్లు రూ. కుళ్లు. అ.క్రి. 1. మనసులో దుఃఖించు. భాగ. 6.509 ; 2. అవియు, పగులు. శుక. 3.633.

క. కొళె. పుచ్చిపోవు, కుళ్ళిపోవు ; కొలకు. హెచ్చరింపబడిన ; కొడ. కొల్యో. కుళ్ళిపోవు ; తు. కురిపుని. కురియుని. నాశనమగు, చచ్చిపోవు ; కురె. అశుద్ధం. పెంట ; త. కుత్తై. తొందర పెట్టు ; మ. కుఱయుక. నాశనంచేయు ; కుయుంప్పు, కుఙంపు, కుఱంపల్. చెడిపోవటం, కుళ్ళిపోవటం ; తా. క్వడ్. పుచ్చిపోవటం ; కురు. ఖొస్. చెడిపోవు, పుచ్చిపోవు ; పో.చూ. మాల్తో. గొజ్‌నార్. అపరిశుద్ధంగా ఉండు.

క్రుల్లగించు రూ.చూ. కుల్లగించు. అ.క్రి. మనస్సులో దుఃఖించు. క్రుల్లగింత వి. మనసులో పొందే దుఃఖం. క్రుల్లగింపు వి. మనసులో దుఃఖించటం. క్రుళ్లికొను రూ.చూ. క్రుళ్లుకొను. అ.క్రి. మనసులో దుఃఖపడు. క్రుళ్లుకొను రూ. కుళ్లుకొను, క్రుళ్లికొను. అ.క్రి. 1. లోన బాధపడు ; 2. పాడగు. క్రుళ్లుపోతు రూ. కుళ్లుపోతు. వి. కుళ్ళగించే స్వభావం గలవాడు.

క్రువ్వు విణ. వాడియైన. స.క్రి. నీటిలో ఉప్పలించు (ఉడుకు).

క్రూరు విణ. వాడియైన.

క్రెల్లు అ.క్రి. చచ్చు, నీల్గు, ఈలుగు.

క్రే- పో.చూ. క్రేవ -. వృత్తియందు క్రేవ శబ్దానికి తుదివర్ణం లోపించగా మిగిలిన రూపం అనివ్యాకర్తలు. విణ. పక్కన, పక్షాన.

త. కీళ్-క్-కణ్. కిందనుండి చూసేచూపు, ఓర చూపు ; పో.చూ. కరై. పక్క, పక్షం.

క్రేగాలి వి. పక్కగాలి. అష్ట. మ. క. 2.67 పం. క. కీళ్- కాఱ్ఱు-. తూర్పుగాలి. క్రేఁగంటిచూపు వి. కడగంటి చూపు. క్రేఁగన్ను రూ. కేగన్ను. వి.బొ. నేత్రాంచలం, కటాక్షం. కడకన్ను. కాశీ. 4.148. త. కీళ్-క్-కణ్. కిందనుండి చూసేచూపు, ఓరచూపు. క్రేఁగయి వి. 1 హస్తాగ్రం. అచ్చ.రా. 5.13 ; 2. ఎడంచేయి. క్రేఁదొట్టు అ.క్రి. గట్టొరయు. ఉ.హరి. 3.64.

క్రేగో వి. హంస కూతయొక్క అనుకరణం.

క్రేంక్ వి. మరాను కట్టుబడిలో కీలును ఒగ్గులపట్టెను ఆడించే రేకు.

ఇం. *Crank* తలచినఇరుసు.

< ఇం. Crank.

క్రేడి1 రూ. కేడి2, కేళి3. వి. నంబావులతో కలసిన కారు మొ. ఎఱ్ఱవడ్లు.

త. కేళ్-తరయి. తక్కువరకం క్రేడిలేక తరగతి.

క్రేడి2 రూ.చూ. క్రేణి, వి. పరిహాసం.

క్రేడించు రూ.చూ. కేడించు. అ.క్రి. తొలగు. భార. ద్రోణ. 1.374. స.క్రి. ఉపేక్షించు, అలక్ష్యంచేయు శృం.నై. 5.30. క్రేడిసేయు(-చేయు) రూ.చూ. క్రేణిసేయు. స.క్రి. పరిహాసంచేయు. జైమినీ. భా. 5.42.

క్రేణి రూ. క్రేడి2, గ్రేణి. వి. 1. ఉన్నతపదం, ఉన్నతాధికారం. కవిక. 2.19 ; 2. పరిహాసం. చమ. 1.68.

పో.చూ. త. కీళ్-. ఇటు, తక్కువపదవికి తగ్గించు, అవమానించు.

క్రేణించు రూ.చూ. కేడించు, స.క్రి. అలక్ష్యంచేయు, తిరస్కరించు. రామాభ్యు. 1.188. క్రేణియొనర్చు (-ఒనర్చు) స.క్రి. పరిహసించు, ఔపమ్యద్యోతకం యయా. 4.156. క్రేణివట్టు (-పట్టు) స.క్రి. పొందు. కాశీ. 3.90. క్రేణిసేయు (-చేయు) రూ. క్రేడిసేయు. స.క్రి. పరిహసించు, తిరస్కరించు. భార. ఆది. 8.71.

క్రేఁట చూ. క్రేఁటు.

క్రేఁటు అ.క్రి. 1. నకిలించు, గొంతు సవరించుకొనటానికి ఒక విధమైన ధ్వనిచేయు. మను. 6.9 ; 2. తొట్రుపడు. భల్లా. 1. వి. నకిలింత, గద్గదకంఠాన్ని బాగుచేసికోటానికై చేసే ధ్వని.

పో.చూ. త. కఱంకు (-ఇన్,-వ్-). ధ్వనిచేయు, గిరగిర తిప్పు.

క్రేఁట వి. దగ్గుత్తిక, తబ్బిబ్బు, తొట్రుపాటు. క్రేఁటుకొను అ.క్రి. కంఠం బాగుచేసుకోవటానికి ఒక విధంగా శబ్దం చేయు. మను. 3.92.

క్రేపు1 రూ. కేపు1. వి. దూడ, వత్సం. భార. శాంతి. 2.389.

త. కరు. దూడ, జంతుశిశువు ; కరుక్కు. కొత్తది, కరుమై. కొత్తది ; కరై-క్కఱు. యుక్తకాలానికి ముందు పుట్టిన దూడ ; కరై-కుట్టి, కరైపు. మానసికమార్దవం ; కఱలై. యుక్తకాలానికి ముందు పుట్టిన దూడ ; కొల్-. కొత్తది ; పో.చూ. పర్జి. కర్. (కొత) యొక్క అంటు.

క్రేపుగుబ్బ (-కుబ్బ) వి. చిన్నదూడ. వరాహ. 10.48.

క్రేపు2 వి. పర్వతశిఖరం. మను. 3.6.

పో.చూ. కరై. చెరువుగట్టు, ఒడ్డు, కట్ట ; కరైపు. ఏటవాలు.

క్రేపు3 రూ.చూ. కేపు3. వి. రాళ్ళను పగలగొట్టడానికి వాడే పేలుడు ద్రవ్యం.

క్రేయో వి. పెదలగొట్టటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. భల్లా. 3 ఆ.

క్రేళ్ల వి.బ.వ. 1. బాహుళ్యం, అతిశయం. భాస్క.రా.యు. 2271 ; 2. గంతులు ; 3. పరువులు.

త. కళల్ (-న్-త్ ; -వ్-) వదులగు, పరుగెత్తు ; కాళ్ (త్త్-, ప్ప్-). పుష్కలంగా ఉండు.

క్రేళ్లగదాఁటు అ.క్రి. దుముకు, ఎగిరిపడు. భాస్క.రా. కిష్కిం. 542. క్రేళ్లచూచు రూ.చూ. క్రేళ్ళనూచు. అ.క్రి. చంచలంగా చూచు. పి.శకు. 2.160. క్రేళ్లచూపులు వి.బ.వ. చంచలదృష్టులు. కళా. 6. 200. క్రేళ్లత్రుళ్లు అ.క్రి. ఉరుకు, దూకు. కువల. 4.81. క్రేళ్లదాఁటు రూ. క్రేళ్లదాఁటు. అ.క్రి. 1. గంతులిడు, దుముకు. భాస్క.రా. యు. 283; 2. ఎగిరిపడు. విష్ణు.పు. 2. ఆ. క్రేళ్లదోలు (-తోలు) స.క్రి. పరుగుతెత్తించు. భార. భీష్మ. 3.368. క్రేళ్లద్రిప్పు (-త్రిప్పు) స.క్రి. గంతులువేయించు. మను. 2.30. క్రేళ్లబ్బు అ.క్రి. అతిశయించు. నరస. 5.102. < క్రేళ్ల + ఉబ్బు. క్రేళ్లమలఁగు స.క్రి. వెనుదీయు, నిరాకరించు. క్రేళ్లమసలు అ.క్రి. వదలిపోవు, తిరుగు. క్రేళ్లఱుకు రూ. క్రేళ్లఱుకు. అ.క్రి. 1. ఎగిరిపడు. భార. విరా. 2.83 ; 2. ఉరుకు, దూకు. భార.శల్య. 2.275. క్రేళ్లలు వి.బ.వ. ఎత్తు, పొదవు, కొపురు. క్రేళ్లవాఱు (-పాఱు) రూ.చూ. క్రేళ్లవారు. అ.క్రి. గంతులువేయు. భార. భీష్మ. 2.70. క్రేళ్లసను (-చను) అ.క్రి. ఎగిరిపడు. భాస్క.రా. యు. 5.18. క్రేళ్లనూచు(-చూచు) రూ. క్రేళ్లచూచు. అ.క్రి. చంచలంగా చూచు. కు. సం. 8.6. క్రేళ్లెగయు అ.క్రి. పైకెగరు. కు. సం. 11.275. < క్రేళ్ల + ఎగయు.

క్రేళ్లెగయు చూ. క్రేళ్ల.

క్రేవ చూ. క్రే-. రూ. కేవ. వి. 1. ప్రదేశం, చోటు కు. సం. 5.41 ; 2. పక్క, పార్శ్వం, భార. భీష్మ. 3.346 ; 3. సమీపప్రదేశం, దగ్గర. ఆం.భా. 3.21.

త. కీళ్-. కిందిప్రదేశం ; కుఱ్-క్-కణ్. కళ్ళను కిందికిదించి చూసేచూపు, ఓరచూపు, పో.చూ. కరై. పక్క.

క్రేవు వి. అరపు, సింహనాదానుకృతి.

క్రైంచి రూ.చూ. కైంచి. వి. ముళ్ళకంపతో కట్టినదడి.

క్రైలు వి. ధాన్యాన్నినూరిచి కొలవడం, ఒబ్బిడి. ఉ.హరి 4.229.

త. కరై. ఒబ్బిడి.

క్రైలుదారి రూ.చూ. క్రైలుదారు. వి. క్రైలుచేయించే అధికారి. క్రైలుదారు రూ. క్రైలుదారి వి. క్రైలుచేయించే అధికారి.

క్రైస్తవుడు వి. కిరస్తాను. క్రైస్తవమతానుయాయి.

ఇం. *Christian.* క్రైస్తవమతానుయాయి.

< ఇం. Christian.

క్రొ- విణ. కొత్తశబ్దబుప్తశేషం అనివార్యకర్తలు, , నూతనమైన.

త. కుఱ. వయసులో ఉన్న, చిన్న, మృదువైన.

క్రొక్కన్ను వి. కొత్తకన్ను (< కొఱ్ + కన్ను.) ఇట్లే సర్వత్రగ్రహించండి. క్రొక్కారు వి. వర్షాకాలం. కవిక. 6.19. క్రొక్కారుమెఱుఁగు వి. వర్షాకాలపు మెరుపు. భార. విరా. 2.83. క్రొగ్గండి వి. కొత్తగండి. క్రొంగంటి, వి. కొత్తగాపడిన గాయం. కు. సం. 11.135. క్రొచ్చెలక రూ.

క్రొచ్చెలిక. వి. కొత్తబీటినేల. క్రొచ్చెలిక రూ.చూ. క్రొచ్చెలక. వి. కొత్తబీటినేల. క్రొంజమురు వి. కొత్తనూనె. క్రొంజాయ వి. కొత్తకాంతి. ఇందు 5.173. క్రొంజిగురు వి. లేతచిగురు, అంకురం. దశా. 2.282. క్రొంజిగురువిలుకాఁడు రూ.చూ. క్రొంజిగురు విల్కాఁడు. వి. మన్మథుడు. క్రొంజిగురువిల్కాఁడు రూ. క్రొంజిగురు విలుకాఁడు. వి. మన్మథుడు. ఆం. భా. 1.45. క్రొంజిలుఁగుఁజల్వ వి. కొత్తదైన సన్నబట్ట. ఉ. రా. 5.246. క్రొంజీకటి వి. లేచీకటి, ముంజీకటి. వసు. 4.10. క్రొంజెమట వి. కొత్తచెమట. క్రొత్తమ్మి వి. కొత్తగా వికసించిన పద్మం. పి. శకు. 3.175. క్రొత్తరఁగ వి. కొత్తఅల. క్రొత్తలిరు వి. లేతచిగురు, క్రొత్తావి వి. నూతన పరిమళం. పి. శకు. 2.61. క్రొందమ్మి వి. వికసించిన పద్మం. క్రొందలిరు వి. లేతచిగురు, కొంజిగురు. క్రొందావి వి. నూతనపరిమళం. హంస. 5.366. క్రొందొడిమ వి. కొత్తతొడిమ. క్రొన్నన వి. కొత్త మొగ్గ. ఆము. 5.114. క్రొన్ననఁబోడి వి. స్త్రీ, నీలా. 1.116. వ్యు. కొత్తపూవువలె సుందరమైన ఆడది. క్రొన్ననలొత్తు అ.క్రి. పల్లవించు. చిగుర్చు. పరమ. వి. 5.114. <క్రొన్ననలు+ఒత్తు. క్రొన్ననవింటివాఁడు వి. పూవిల్తుడు, మన్మథుడు. విక్ర. 1.107. క్రొన్ననవిలుకాఁడు రూ. క్రొన్ననవిల్కాఁడు. వి. మన్మథుడు. క్రొన్ననవిల్కాఁడు రూ.చూ. క్రొన్ననవిలుకాఁడు. వి. మన్మథుడు. క్రొన్ననవిలుతుఁడు రూ. క్రొన్ననవిల్తుఁడు. వి. మన్మథుడు. క్రొన్ననవిల్కానితండ్రి వి. పెదమామ. విష్ణువు. క్రొన్ననవిల్తుఁడు రూ.చూ. క్రొన్ననవిలుతుఁడు. వి. మన్మథుడు. క్రొన్నురఁగు వి. నూతన ఫేనం. పరమ. వి. 1.63. క్రొన్నెత్తురు వి. కొత్త నెత్తురు. కవిక. 2.197. క్రొన్నెల వి. బాలచంద్రుడు. వేంక.ఆం. 75. క్రొన్నెలతాలుపు రూ. క్రొన్నెలతాల్పు. వి. శివుడు. రాజ. చ. 1.5. వ్యు. బాలచంద్రుని జటాజూటంలో ధరించినవాడు. క్రొన్నెలతాల్పు రూ.చూ. క్రొన్నెలతాలుపు. వి. శివుడు. క్రొన్నెలదారి వి. శివుడు. వ్యు. బాలచంద్రుని జటాజూటంలో ధరించినవాడు. క్రొన్నెలదారిసింగిణి వి. మేరుపర్వతం. వ్యు. శివునితాల్చిన విల్లు. క్రొన్నెలలు వి.బ.వ. గోటినొక్కులు, నఖక్షతాలు. క్రొంబట్టు (-పట్టు) వి. కొత్తపట్టు. దశా. 7.27. క్రొంబంట (-పంట) వి. కొత్తపంట, క్రొంబదను (-పదను) వి. కొత్తపదును. క్రొంబని (-పని) వి. వింతశిల్పం, అపూర్వశిల్పం. ఇందు. 6.131. క్రొంబసిఁడి (-పసిఁడి) వి. కొత్తబంగారం. క్రొంబసిమి (-పసిమి) వి. కొత్తపసుపురంగు. క్రొంబిడి (-పిడి) వి. కొత్తపిడి. క్రొంబుట్టము (-పుటము) వి. కొత్తబట్ట. క్రొంబులకలు (-పులకలు) వి.బ.వ. కొత్తపులకలు. క్రొంబువ్వు (-పువ్వు) వి. కొత్తపూవు. క్రొంబూవిలుకాఁడు (-పూవిలుకాఁడు) వి. మన్మథుడు, పుష్పధన్వుడు. కృ. శకు. 1.70. క్రొంబెరుఁగు (-పెరుఁగు) వి. కొత్తగా తోడుకొన్న పెరుగు. పి. శకు. 1.135. క్రొంబొగ (-పొగ) వి. కొత్తగా వ్యాపించిన పొగ. భాస్క.రా. యు. 219. క్రొంబొగడ (-పొగడ) వి. కొత్తపొగడ. క్రొమ్మావి వి. కొత్తమామిడి చెట్టు. ఉ. రా. 3.66. <క్రొత్త + మావి. క్రొమ్మించు వి. 1. నూత్నకాంతి. హర. 5.44, 2. కొత్తమెరుపు. నీలా. 2.27. క్రొమ్మించుదారి వి. తొలకరిమబ్బు. క్రొమ్ముడి రూ. క్రుమ్ముడి. వి. కేశబంధ విశేషం. భార. ఉద్యో. 3.114. క్రొమ్మెఱుఁగు వి. 1. కొత్తమెరుపు, తొలకరి మెరుపు. హర. 2.17; 2. కొత్తకాంతి దశా. 4.29. క్రొమ్మేఘము వి. కొత్తమేఘం. రం. రా. ఉ. 39పు. 17పం. క్రొమ్మొగడ వి. కొత్తమొగ్గ. క్రొమ్మొన వి. కొత్తమొన. క్రొమ్మొలక వి. కొత్తమొలక, లేతచిగురు. క్రొవ్వాఁడి విశ. మిక్కిలివాడియైన, హర. 7.67; వి. మిక్కిలివాడిమి, తీక్ష్ణత. పండి. చ. 1.61పు. క్రొవ్విరి వి. కొత్తపువ్వు. శృం. నై. 8.161. క్రొవ్వేఁడి వి. మిక్కిలివేడిమి.

క్రొక్కారము రూ. కొకారము. కొక్కారము, కోకారము. వి. కోడికూత. చంద్రాంగ. 2.81.

క్రొంకి రూ.చూ. కొంకి. వి. 1. చోరసాధన విశేషం. దశకు. 5.72; 2. యుద్ధసాధన విశేషం. ఉ. హరి. 2.92.

క్రొచ్చు రూ. క్రోచు. స.క్రి. 1. చెక్కు; 2. చెరుపు.

క్రొంచ రూ. కొంచ. వి. కొంగ, కొక్కెర. భార. భీష్మ. 2.30.
సం. క్రౌంచ-. క్రౌంచపక్షి; ప్రా. కొంచ; పా. కొంచ. క. కొంచె, క్రుంచ్, క్రుంచు. కొరకంచె, నారాయణ పక్షి; త. కిరఉంచమ, కిరపుంచమ్. భరతపక్షి.
<సం. క్రౌంచ-.

క్రొగ్గు వి.బ.వ. ఎత్తు, మానికలో విశేషం.

క్రొత్త రూ. కొత్త. వి. అపూర్వత. భార. విరా. 1.77. విశ. అపూర్వమైన, నూతనమైన. శృం. నై. 5.108. క్రి. విశ. కొత్తగా క్రీడా. 134.
క. కుఱి. నూతనమైన, లేత, మృదువైన; కుఱంత్తె. లేతవయస్సు. కుఱుకు; అందం; పో. చూ. పర్జి. కర్. చాలచిన్న.

క్రొత్తచేయు అ.క్రి. వికృతికలిగించు, సరిపడకపోవు. ప్రబోధ. 3.60. క్రొత్తది వి. నవం, నవీనం <క్రొత్త+అది. క్రొత్తపడు రూ. క్రొత్తవడు. అ.క్రి. క్రొత్తగు. క్రొత్తపఱుచు రూ.చూ. క్రొత్తవఱుచు. స.క్రి. కొత్తపడచేయు, నూతనంగాచేయు. కొత్తమగఁడు వి. జారుడు. రంకుమొగుడు. వేంక. పంచ. 3.272. క్రొత్తమూవాస్య వి. ఫాల్గుణబహుళ అమావాస్య <క్రొత్త + అమావాస్య. క్రొత్తముట్టు[1] వి. మొదటి రజస్వల, సమర్త. క్రొత్తముట్టు[2] రూ. కొత్తముట్టు, వి. నూలిపోగు, వడకనారంభించినపుడు ఏకునుండి పరిశేక సాగదీసి కదురుకు అంటించే నూలు. భార. విరా. 1.95, ఆం. భా. 3.47. క్రొత్తలుసేయు (-చేయు) స.క్రి. కొత్తపనులు ఆరంభించు. క్రొత్తవడు (-పడు) రూ.చూ. క్రొత్తపడు. అ. క్రి. కొత్తఅగు. క్రొత్తవఱుచు (-పఱుచు) రూ. క్రొత్తపఱుచు. స. క్రి. నూతనంగాచేయు. భార. భీష్మ. 1.105.

క్రొత్తడము రూ చూ. కొత్తడము. వి. కోటబురుజు. పి. శకు. 4.177.

క్రొత్తడి వి. 1. మగనాలు, పతివత్ని. భార. ఉద్యో. 1.87; 2. సాధ్వి, పతివ్రత. ఆం. భా. 2.116.

క్రొత్తలము రూ.చూ. కొత్తడము. వి. కోటబురుజు.

క్రొత్తళము రూ.చూ. కొత్తడము. వి. కోటబురుజు.

క్రొష్ఠి వి. ఎఱ్ఱగోరంట. ఆం. బా. 2.53.
సం. కురవక-. గోరంట.

క్రొయిపు వి. కైపు, మత్తు, ముమ్మరింపు.
త. కుఱై (-న్ఱ్-) అలసిపోవు.
క్రొయిపెక్కు అ.క్రి. 1. వదులు. వీడు. కాశీ. 5.119; 2. కైపెక్కు.

క్రొయిపెక్కు చూ. క్రొయిపు.

క్రొయ్య వి. కయ్య, పాయ.

క్రొళ్లు రూ. కొళ్లు[1]. వి. దగ్గటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. పార్వ. 4.67.
త. కొఱై. శ్లేష్మం, కఫం; కుళ్-ళ్ ఇరుమల్-. కోరింతదగ్గు, కుక్కదగ్గు.

క్రొవ్వడఁగించు చూ. క్రొవ్వు.

క్రొవ్వడఁచు చూ. క్రొవ్వు.

క్రొవ్వణఁగించు చూ. క్రొవ్వు.

క్రొవ్వణఁచు చూ. క్రొవ్వు.

క్రొవ్వారు చూ. క్రొవ్వు.

క్రొవ్విదము చూ. క్రొవ్వు.

క్రొవ్వు రూ. కొవ్వు. వి.బ.వ. మదోక్తులు, పొగరుబోతు మాటలు. కు.సం, 7.55 ; వి. 1. మదం, గర్వం. భార. శల్య. 1.228 ; 2. శరీరంలోని ధాతువుల్లో ఒకటి. భార. ఉద్యో. 3.333 ; 3. సారం, నిగ్గు. విక్ర. 1.119 ; 4. పుష్టి, బలుపు. శృం.నై. 8.153. అ.క్రి. 1. గర్వించు, మదించు. భార. ఉద్యో. 3.287 ; 2. బలియు, అతిశయించు. కాశీ. 1.49 ; 3. వాడిఅగు, తీక్ష్ణమగు. ఉ.హరి. 3.43.
క. కొర్బు, కొర్పు, కొబ్బు (కుబ్బు). బలసిన, మదం, గర్వం ; తు. కొమ్మె. బలుపు ; త. కొఴు. బలుపెక్కు. కొఴు (త్త్-ప్ప్-) బలిసిన ; కొరొప్పు. కొవ్వు ; మ. కొఴు. బలిసిన, మందమైన ; కుఴంపు. మందమైన ద్రవ పదార్థం ; తొ. కొవింజ్. బలిసిన, బలవంతమైన, కొవ్వు ; కొళ్ప్. బలిసిన ; గోం. కొఝ్వంజ్. బలసిన, బలుపెక్కిన, కొవ్వు ; కుర్వంజ్. బలిసిన ; కుఇ. క్రోగ. బలిసిన, చెమట ; పర్జి. కొఝ్. బలిసిఉండు ; కొఝుకుడ్. బలిసిన, కొవ్వు ; కొలా. కొయ. బలిసిన ; నా. కొయ. బలిసిన ; బ్రా. కుచేన్. బరువు, కష్టం, కష్టమైన.
క్రొవ్వడఁగించు రూ. క్రొవ్వణఁగించు. స.క్రి. మదం తగ్గించు. భార. కర్ణ.3.262. <క్రొవ్వు+అడఁగించు. క్రొవ్వడఁచు రూ. క్రొవ్వణఁచు. స.క్రి. మదం తగ్గించు <క్రొవ్వు+అడఁచు. క్రొవ్వణఁగించు రూ.చూ. క్రొవ్వడఁగించు. స.క్రి. మదం తగ్గించు <క్రొవ్వు+అణఁగించు. క్రొవ్వణఁచు రూ.చూ. క్రొవ్వడఁచు. స.క్రి. మదం తగ్గించు <క్రొవ్వు+అణఁచు. క్రొవ్వారు అ.క్రి. 1. బలియు, అతిశయించు, భీమ. 5.96 ; 2. సారవంతమగు. విక్ర. 5.19. <క్రొవ్వు+-ఆరు. క్రొవ్విదము వి. 1. దుష్కార్యం, దుశ్చేష్ట. భార. ఉద్యో. 2.9 ; 2. బలుపు. పద్మ. 3.8 ; విణ. పరువానికి వచ్చిన, పరిపాక దశకు వచ్చిన. నృసింహ. 3.75 <క్రొవ్వు+-ఇదము. క్రొవ్వుగొను(-కొను) అ.క్రి. మదించు. హరి. పూ. 9.68. క్రొవ్వుదిగు అ.క్రి. పొగరణగు. క్రొవ్వువట్టు అ.క్రి. పొగరెక్కు. క్రొవ్వువత్తి రూ. కొవ్వువత్తి, కొవ్వొత్తి, క్రొవ్వొత్తి, వి. మైనంవత్తి. క్రొవ్వెక్కు అ.క్రి. 1. పొగరెక్కు ; 2. బలియు ; 3. పెంపొందు. <క్రొవ్వు+ఎక్కు. క్రొవ్వెత్తు అ.క్రి. 1. పొగరెక్కు ; 2. బలియు ; 3. పెంపొందు. <క్రొవ్వు+ఎత్తు. క్రొవ్వొత్తి రూ.చూ. క్రొవ్వువత్తి వి. మైనంవత్తి <క్రొవ్వు+వత్తి.

క్రొవ్వెక్కు చూ. క్రొవ్వు.

క్రొవ్వెత్తు చూ. క్రొవ్వు.

క్రొవ్వెద వి. కబరి, కొప్పు. ఆము. 6.129.

క్రొవ్వొత్తి చూ. క్రొవ్వు.

క్రోచు రూ.చూ. క్రొచ్చు. స.క్రి. చెక్కు.

క్రోటమరంగు వి. 1. ముదురు ఆకుపచ్చ ; 2. లేత వయిలెట్ రంగు ; 3. నస్యం రంగు.
ఇం. *Croton*. ఒకరకం మొక్క.
< ఇం. Croton + రంగు.

క్రోటన్‌తొట్టి వి. మొక్కలు పెంచడానికి వాడే చిన్నసైజుతొట్టి.
ఇం. *Croton*. ఒకరకం మొక్క.
< ఇం. Croton. + తొట్టి.

క్రోటన్స్ అంచు వి. గోతేలకు వంకీలు, వంకీలుగా పెట్టిన పెద్దంచు.
ఇం. *Crotons*. ఒకరకం మొక్కలు.
< ఇం. Crotons. + అంచు.

క్రోటన్స్‌గోలెం వి. క్రోటన్ తొట్టి, క్రోటన్ మొ. మొక్కలు పెంచడానికి వాడే చిన్నసైజు తొట్టి.
ఇం. *Crotons*. ఒకరకం మొక్కలు.
< ఇం. Crotons + గోలెం.

క్రోడాడు రూ.చూ. కోరాడు. స.క్రి. 1. ఏనుగు, వృషభం మొదలగునవి కొమ్ములతో పొడుచు. హరి.పూ. 5.142 ; 2. పంది ముట్టెతోనేల పెల్లగించు. హరి. పూ. 6.10 ; 3. (దుమ్ము మొ. వాటిని) ఎత్తి పైకిజల్లు.

క్రోఁతి రూ. కోతి. వి. వానరం, కోతి. రం. రా.యు. 376. వ. 23 పం.
క. తు. కోతి ; త. కురంకు. కోతి, ఒకరకమైన కోతిలాంటి జంతువు, వాలు, ఏటవాలు ; కుఱంకు. గ్రహించు, పట్టు ; కుఱిళ్. ముందుకు వంగటం, గూను ; కుఱుకు. మరగుజ్జు అగు, పొట్టి అగు ; కోతి. కోఁతి.
క్రోఁతివి బ్రహ్మరాక్షసునిజేయుట వి. కొద్దిని గొప్పగా చేయటం. భాస్క. రా. యు. 119.

క్రోమ్ వి. కాఫీపొడి రంగుమాదిరి వన్నె.

క్రోయు స.క్రి. (సర్పం, వహ్ని మొ. జిహ్వలు) చాచు. భార. ఉద్యో. 4.12.
త. కొఴుంతు (-ఇన్, వ్-.) మండు ; కుఱై (-న్ఱ్- ; వ్) విల్లులాగ వంగిఉండు, వంగు.

క్రోల రూ.చూ. క్రోలు[2]. వి. క్రోవి, గొట్టం, పద్మాదినాళం.

క్రోలగచ్చు వి. నాకులీ, సర్పాక్ష చెట్టు.
క్రోలించు చూ. క్రోలు.
క్రోలు[1] స.క్రి. **1.** తాగు, పానంచేయు. కు.సం. 9.157 ; భార. విరా. 2.35; **2.** భక్షించు, తిను. మను. 3.61; **3.** మింగు. దశా. 1.289 ; **4.** పొందు, గ్రహించు.
క్రోలు[2] రూ.క్రోల. వి. **1.** గొట్టం, పద్మాదినాళం. కు.సం. 9.51 ; **2.** జాడు, క్షీణసస్యం. ఆం.భా. 2.237.

త. కుళల్. వేణువు, గొట్టం, పవిత్రమైనది ; పో.చూ. మ. కోరుక. దురాశతో తినటం ; కువి. గొహ్. తాగటం.

క్రోలించు అ.క్రి. తాగించు, క్రోల్చు. హరి. పూ. 5.193. **క్రోలుకసవు** వి. తృణవిశేషం, కిక్కసకసవు. **క్రోలుగచ్చ** వి. ఒకరకం గచ్చ. **క్రోలుచు**[1] రూ.చూ. క్రోల్చు[1]. స.క్రి. తాగించు. **క్రోల్చు**[1] రూ. క్రోలుచు[1]. స.క్రి. కోలచేయు, తాగించు. నృసింహ. పీఠి. 7.

క్రోలుచు[2] రూ.చూ. క్రోల్చు[2]. స.క్రి. **1.** (కోకిలమున్నగునవి) పాడు, గానంచేయు ; **2.** పఠించు, అభ్యసించు ; అ.క్రి. (కోకిలాదులు) కూయు.
క్రోల్చు[1] చూ. క్రోలు[2].
క్రోలెముక వి. వెన్నెముక, కశేరుక.
క్రోల్చు[2] రూ. క్రోలుచు[2]. స.క్రి. **1.** (కోకిల మొ.) పాడు, గానంచేయు క్రీడా. 170 ; **2.** అభ్యసించు. శివరా. 2.82 ; **3.** పఠించు. పాండు. 5.171. అ.క్రి. కూయు. (కోకిలాదులు) కాశీ. 5.167.

క. కొరల్చు. పిలుచు లేదా అరుచు. కొరల్, కొడుక్క, కొడ్ఫ. ధ్వని, గొంతు, మెడ ; తు. కొరెజాని. ధ్వనిచేయు ; కురెలు. మెడ వెనకభాగం ; త. కురల్. శబ్దం ; కురై. అరచు. మ. కురల్. శబ్దం, గొంతు ; గోం. *గుడ్ద్గా*. గొంతు ; కుఇ. *గురుగురు*. గురుగురుమను ; కురు. *గుఱ్ఱూర్*. అరచు, గుర్రుమని ధ్వని.

క్రోల్పులి రూ.చూ. కోలుపులి. వి. పెద్దపులి, బెబ్బులి.
క్రోవ[1] రూ. కోవ[1]. వి. సరం, ముత్తెపుదండ. రామాభ్యు. 7.140.
క్రోవ[2] రూ.చూ. కోవ[2]. వి. రోగ విశేషం, చర్మామయం. ఆం.భా. 2.128.
క్రోవి[1] రూ. కోయి, కోవి[1]. వి. **1.** భూమిలోపల నీళ్ళు రావటానికి ఏర్పరచిన మార్గం. భార. ఆరణ్య. 4.332 ; **2.** మూస, లోహాలుకరిగేపాత్ర. కు.సం. 6.155 ; **3.** గొట్టం శృం.నై. 3.170 ; **4.** కంఠనాళం. రాఘవ. 4.155 ; **5.** తుపాకి. రాజ. వి. 5.15 ; **6.** రంధ్రం. వాల్మీకి. 3.140; **7.** ఆనుపోసే గొట్టం. హంస. 2.2 ; **8.** బరబి.సీలా. 3.70 ; **9.** మురళి.

క. కొవె. వెదురు ; త. కోవై ; మ. కోవ.

క్రోవెముక వి. పృష్ఠాస్థి.

క్రోవి[2] వి. కురవకం, ఎర్రగోరంట. భార. ఆది. 4.20.
క్రోవి[3] రూ.చూ. కోవి2. వి. జాడు, క్షీణసస్యం.
క్రోవి[4] రూ. గ్రోవి. వి. కానుగచెట్టు.
క్రోవెముక చూ. క్రోవి[1].
క్రోసు రూ. కోసు[1]. వి. సుమారు రెండుమైళ్ళ దూరం. కాశీ. 2.51.

సం. క్రోశ-. కూత వినిపించేటంత దూరం ; హిం. కోస. సుమారు రెండుమైళ్ళ దూరం.

క. కోసు. దూరపుకొలత ; త. కురోచమ్. సుమారు $2\frac{1}{4}$ మైళ్ళు.

<సం. క్రోశ-.

క్లచ్చి వి. చేత్తోపట్టుకొనే సాధనం.

ఇం. *Clutch*. స.క్రి. చేత్తోపట్టుకొను ; అ.క్రి. పట్టుకొనబోవు, చేత్తో అదుపులోపెట్టు.

<ఇం. Clutch.

క్లబ్‌హౌస్ వి. సంఘంగా చేరే ఇల్లు.

ఇం. *Clubhouse*. సంఘంయొక్క నివాసం.

క్లబ్బు వి. **1.** దుడ్డుకర్ర ; **2.** సంఘం ; **3.** పేకలో కళావరు.

ఇం. *Club*. దుడ్డుకర్ర, కళావరు, కూర్పు.

<ఇం. Club.

క్లర్కు వి. రాసేవాడు, గుమస్తా.

ఇం. *Clerk*. గుమాస్తా.

<ఇం. Clerk.

క్వయిన రూ.చూ. క్వైనా. వి. ఒకరకం మందు.
క్వయినా రూ.చూ. క్వైనా. వి. మలేరియాకు వాడేమందు.
క్వారీ రూ. కోరి. కోరీ. వి. కట్టుబడికి కావలసిన రాళ్ళను తవ్వి తీసేలోతైన గుంట.

ఇం. *Quarry*. క్వోరీ.

<ఇం. Quarry.

క్వంటెంటుశ్రోత్రియం వి. నాలుగోవంతు మాత్రమే పన్నుకట్టవలసిన నేల.

ఇం. *Quart*. నాలుగోవంతు.

క్వైనా రూ. క్వాయిన, క్వయిన, క్వయినా. వి. మలేరియాకు వాడే ఒకమందు.

ఇం. *Quinine*. మలేరియాకు వాడేమందు.

<ఇం. Quinine.

క్షేత్రము వి. ఉపవానం.

సం. క్షేత-. పుణ్యస్థలం, పొలం.

<సం. క్షేత్ర-. (అర్థవిపరి.).

క్షీరోదకంబువట్టు వి. వస్త్ర విశేషం. బసవ. 3.54.

సం. క్షీరోదక -. పాలునీరు.

<సం. క్షీరోదక- + పట్టు.

ఖ

ఖ వి. హల్లుల్లో రెండోవర్ణం, జిహ్వామూలహనుమూలీయ మహాప్రాణ శ్వాసస్పర్శం. ద్రావిడభాషల్లో ఈవర్ణం నిసర్గంగాలేదు. ప్రతిదేయపదాల (Loan-words). ద్వారానూ, పర్యాయప్రవృత్తి (Free variation) వల్లా ధ్వన్యనుకరణంవల్లా తెలుగులో ఈవర్ణం ఉంది.

ఖంగు వి. 1. గంటమోగటం, తుపాకిపేలటం మొ. వాటిలో అయ్యేధ్వనికి అనుకరణం. క్రీడా. 275; వరాహ. 9.147; 2. లోహాన్ని కొట్టేటప్పుడయ్యే ధ్వని.

క. ఖజ్. ధ్వన్యనుకరణ శబ్దం.

ఖంగుఖంగుమను అ.క్రి. శబ్దించు. **ఖంగుఖింగు** వి. ఆయుధం మొ. కఠిన పదార్థాలు ఒకదానినొకటి తాకినపుడు అయ్యేధ్వనికి అనుకరణం. కళా. 8.109. **ఖంగుమను** అ.క్రి. గంటమోగు, కంచువలెమోగు. **ఖంగురింగు** వి. చిన్నఫిరంగుల ధ్వనికి అనుకరణం. ప్రబంధ. 788.

ఖచిక్కు రూ. ఖిచిక్కు. వి. 1. చిలకలు మొ. వాటికొరుకుడు ధ్వనికి అనుకరణం. కృ. శకు. 2.33; 2. కుమ్మటంలో అయ్యేధ్వనికి అనుకరణం. హంస. 1.94; 3. బాణాదులు నాటటంలో ధ్వనికి అనుకరణం. పార్వ. 2.131.

క. కచక్కనె-. బురదలో రాయిపడితే వచ్చేశబ్దం.

ఖచ్చితం రూ.చూ. కచ్చితము. విణ. నిర్దిష్టమైన, సుస్థిరమైన.

ఖజాంచి రూ. ఖజాంజి, ఖజాంజీ. వి. కోశాధికారి.

హిం. ఉ. ఖజాన్‌చీ. కోశాధికారి.

క. ఖజాన్చి.

<ఉ. ఖజాన్‌చీ.

ఖజాంజి రూ.చూ. ఖజాంచి. వి. కోశాధికారి.

ఖజాంజీ రూ.చూ. ఖజాంచి. వి. కోశాధికారి.

ఖజాంజీదారుడు వి. కోశాధికారి.

హిం. ఉ. ఖజాన్‌చిదార్; పా.-దార్.

<ఉ. ఖజాన్-దార్ (స్వార్థంలో).

ఖజానా రూ. కజానా. వి. 1. ధనాగారం. రంగా. చ. 1.141; 2. బొక్కసం, ధనం.

హిం. ఖజానా-.; మరా. ఖజినా-.; ఖజానా-. ధనాగారం; ఉ. ఖజానా. ధనాగారం; పార. ఖిజానత్, ఖిజానా-. ధనాగారం, ప్రజలనుండి వసూలు చేసేపన్ను; అర. ఖఝునా, ఖిజానా, ఖిఝూనా-. ధనాగారం.

క. ఖజానె.

<ఉ. ఖజానా.

ఖజియా రూ.చూ. ఖజ్జా. వి. జగడం.

ఖజియాపడు అ.క్రి. జగడంపడు.

ఖజ్జదారు వి. రైతు, సేద్యగాడు.

ఖజ్జము రూ.చూ. కజ్జము. వి. ఒకరకం పిండివంట.

ఖజ్జా రూ. ఖజియా, ఖజ్య, ఖజ్యా. వి. జగడం, యుద్ధం, కయ్యం, కజ్జా.

హిం. ఉ. కజియా. జగడం, యుద్ధం.

క. ఖజ్జా.

ఖజ్జికె చూ. కజ్జము. వి. కజ్జికాయ.

ఖజ్య రూ.చూ. ఖజ్జా. వి. జగడం.

ఖజ్యా రూ.చూ. ఖజ్జా. వి. జగడం.

ఖటావణి రూ. కటావణి, కతావణి. వి. ఆవర్జా పుస్తకం. పద్దు, ప్రకటన.

ఖట్ల వి. చచ్చుబాకి.

క కట్లె-. దావా.

<క. కట్టె.

ఖడాయము రూ.చూ. కడ్డాయము. వి. బలత్కారపుక్రయం.

ఖడాయించు స.క్రి. నిలుపు, నిలబెట్టు.

హిం. ఉ. ఖడానా. నిలుపు; మరా. ఖడా. నిలబెట్టు. గు. ఖడా-. నిలువరించు.

<ఉ. ఖడా (నా).

ఖడియా వి. నామసుద్దవంటి మట్టి.

హిం. ఖరియా, ఖడియా. ఒకరకం తెల్లని మట్టి.

<హిం. ఖడియా.

ఖడేరావను స.క్రి. ఆగమని హెచ్చరించు.

హిం. ఉ. ఖడేరహెూ. నిలబడి ఉండు.

<ఉ. ఖడేరహెూ+అను.

ఖడ్గవజ్జేలు రూ.చూ. ఖడ్గపద్యాలు. వి.బ.వ. చౌడేశ్వరి అమ్మవారి ఎదుట చదివే స్తోత్రపద్యాలు.

ఖడ్గపద్యాలు రూ. ఖడ్గపజ్జేలు. వి బ.వ. చౌడేశ్వరి అమ్మవారి ఎదుట చదివేస్తోత్ర పద్యాలు. (కత్తితోదవడలు పొడుచుకొంటారు).

ఖడ్గాఖడ్గివాదించు అ.క్రి. కత్తులతో పోరాడు. ఉ. హరి. 4.132.

ఖడ్డీ రూ.చూ. కడ్డి. వి. పుడక.

ఖణి వి. మోగటంలో ధ్వనికి అనుకరణం. అష్ట. మ. క 5.268. పు. 10పం.

క. ఖణి-. ధ్వన్యనుకరణ శబ్దం.

ఖణిఖణి వి. మిక్కిలిమోగటం.

ఖణిలు రూ.చూ. ఘణిల్లు. వి. 1. ఖడ్గాదులు విరగటం మొ. వాటిలో ధ్వనికి అనుకరణం. హంస. 5.370; 2. ఎద్దురంకెవేయటం మొ. వాటిలో ధ్వనికి అనుకరణం.

క. ఖణిల్. ధ్వన్యనుకరణ శబ్దం.

ఖణిలుఖణిలు వి. ఖణిలు.

ఖణిల్లు రూ.చూ. ఘణిల్లు. వి. 1. ఎద్దురంకెవేయటంలో ధ్వనికి అనుకరణం. కాశీ. 3.23; 2. ఖడ్గాదులు తిరగటం మొ. వాటిలో ధ్వనికి అనుకరణం. దశా. 4.177.

ఖణీలు వి. 1. తుపాకులు పేలడంలోనిధ్వనికి అనుకరణం, ప్రబంధ. 788 ; 2. ధ్వన్యనుకరణశబ్దం.

ఖణీలుఖణీలు వి. ఎద్దు రంకెవేయటం మొ. వాటిలోని ధ్వనికి అనుకరణం. కాశ. 4.153.

ఖణేలు రూ.చూ. ఘణిల్లు. వి. ఖణీలు.

ఖండపురాయి రూ. కండపురాయి, కండెపురాయి, కండవారాయి, కన్నపురాయి. వి. నాలుగైదు నెంబర్లుగల పొలాలకుకలిపి హద్దుగా ప్రభుత్వంవారు పాతినరాయి.

ఖండమండిగలు వి.బ.వ. గోధుమపిండితో చేసే భక్ష్య విశేషం.

ఖండరించు రూ. గండరించు, గండలించు. స.క్రి. 1. పెంపొందు ; 2. పడిఅచ్చు మొ. వాటితో విగ్రహాదుల్ని నిర్మించు.

ఖండనరులు వి.బ.వ. వస్త్రవిశేషం. ధను. 3.38.

నం. *ఖండ-*. ముక్క; *సర-*. దండ.

<నం. ఖండనర (అర్థవివరి.).

ఖండా వి. 1. పెద్దకత్తి, ఖడ్గం. కళా. 8.66 ; 2. జంజాలి కత్తి.

హిం. *ఖండా*. ఖడ్గం, భాగం, ముక్క ; మరా. *ఖండా*. కత్తి.

<మరా. ఖండా.

ఖండిక రూ. ఖంద్రిక. వి. 1. చిన్నపల్లె. భీమ. 5.80 ; 2. ఖండిక (పన్నులేకుండా గుత్తకిచ్చిన భూఖండం).

నం. *ఖండరక్ష-*. ప్రా. *ఖండరక్ఖ-*. పన్నులు వసూలు చేసే ఉద్యోగి ; హిం. *ఖండా*. భాగం, జిల్లా ; గు. *ఖండా*. భాగం, జిల్లా ; మరా. *ఖండరఖా*. చిన్నపల్లె.

<మరా. ఖండరఖా.

ఖండించు స.క్రి. నిశ్చయించు, నిర్ణయించు.

నం. *ఖండ్*. నరుకు, ముక్క(లు) చేయు.

<నం. ఖండ్ + -ఇంచు[3] (అర్థవివరి.).

ఖండించియాడు (-ఆడు) స.క్రి.నిష్కర్షగా చెప్పు.సారంగ. 2.255.

ఖండిణీ వి. ప్రతిసంవత్సరం నిర్ణయించేపన్ను.

ప్రా. *ఖండణా*. విచ్ఛేదం, భాగం ; ఒ. *ఖండా*. భాగం ; హిం. *ఖండనీ*. పన్ను, కష్టం ; గు. *ఖండణీ*. కప్పం ; మరా. *ఖండణీ*. ప్రతిసంవత్సరం నిర్ణయించే పన్ను.

<మరా. ఖండిణీ.

ఖండితంగా క్రి.విశ. ద్రు. తప్పకుండా.

నం. *ఖండిత-*. నరకబడిన.

నం. ఖండిత- + -ము + అగు + -అ[7].

ఖండింపు చూ. ఖండించు. వి. 1. నిర్ణయం ; 2. బేరం.

ఖండింపుచేయు స.క్రి. (బేరం) ఫైసలా చేయు. నం. *ఖండ్*. నరుకు.

ఖండియరాయ విశ. వీరులబిరుద వాచకశబ్దం. వ్య. భూభాగానికి అధిపతి.

ఖండి వి. 1. పుట్టి, పెద్దగంప, పుటిక ; 2. దాదాపు 500 - పౌనుల బరువు.

క. *కండుగ*.

హిం. *ఖండీ*.

ఖండీగుట్ట వి. శాశ్వతబేరీజు.

ఖండుక వి. ఎనభైకుంచాలపరిమితి.

ఖండువా రూ.చూ. కండువా. వి. పైవస్త్రం, ఓణి, ఉత్తరీయం.

ఖంద్రిక రూ.చూ. ఖండిక. వి. 1. చిన్నపల్లె , 2. పన్ను లేకుండగుత్తకిచ్చిన భూఖండం.

ఖతంచేయు స.క్రి. ముగించు, చంపు.

హిం. ఉ. *ఖతమ్-*. పూర్తి, ఆఖరు.

<ఉ. ఖతమ్ + చేయు.

ఖతీబు వి. ధర్మోపదేశంచేసేవాడు, ప్రవక్త.

హిం. మరా.ఉ. పార. అర. *ఖతీబ్-*. ముస్లింలఇంటిపేరు.

<ఉ. ఖతీబ్.

ఖత్తు వి. 1. రీతి ; 2. ఉత్తరం, జాబు, కమ్మ ; 3. జత ; 4. చేవ్రాలు.

హిం. *ఖత్*. ఉత్తరం, పత్రం, లేఖ ; మరా. *ఖత్*. ఒడంబడిక, ఒడంబడికపత్రం ; ఉ. *ఖత్*. లేఖ, పత్రం, ఉత్తరం, రాజాదేశం, గుర్తు , అర. *ఖత్త-*. జవాబు, రాత.

క. *కత్తు*.

<ఉ. ఖత్.

ఖత్తులాణము రూ.చూ. కత్తలాని. వి. ఖత్లాన్‌దేశపు గుర్రం

ఖత్రి వి. పట్టుబట్టలునేసే వాళ్ళలో ఒకతెగ.

ఖద్దరు వి. నూలువడికి నేసినబట్ట, ఖాదీ.

హిం. *ఖద్దర్-*. ఖాదీ.

క. *ఖద్దరు*.

<హిం. ఖద్దర్.

ఖద్ది వి. వేళ్ళతోపెకిలించటం. మను. 4.8.

పో.చూ. క. కద్ది. కోరిక.

ఉ. *కద్ద్*, *కద్ద-*. వైమనస్యం, ప్రయత్నం, పరిశ్రమం ; పార. *కద్ద్-*. వస్త్రాన్ని చింపటం, విభజించటం, పగులు, వేరులతో పెకలించటం.

<ఉ. కద్ద్.

ఖద్దించు చూ. గద్దించు. స.క్రి. 1. పూను ; 2. తక్కువ చేయు ; 3. గద్దించు.

ఖనియ రూ. ఖనె. వి. స్తంభం.

ఖనె రూ.చూ. ఖనియ. వి. స్తంభం.

ఖంతి వి. ఓరిమి.

నం. *శాంతి-* ?

ఖందా వి. పెద్దకుటుంబాలలోను, జమీందారుల నగళ్ళలోను చేసేఉమ్మడిపెద్దవంట, కందా.

ఖందాయిల్లు (-ఇల్లు) వి. వంటిల్లు. **ఖందారాజు** వి. వంటచేసేక్షత్రియుడు.

ఖందోటి వి. రూకలసంచి.

ఖబరు రూ.చూ. కబురు. వి. వార్త, సందేశం.

ఖబరుదారి రూ.చూ. ఖబర్దారు. వి. జాగ్రత్త, భద్రం.

ఖబర్దారు రూ. ఖబరుదారి, ఖబురుదారి. వి. భద్రం, జాగ్రత్త.

హిం. ఉ. *ఖబర్దార్*. జాగ్రత్త.

క. ఖబరుదారు.

<ఉ. ఖబర్‌దార్.

ఖబర్దారుచేయు అ.క్రి. జాగ్రత్తతీసికొను.

ఖబురు రూ.చూ. కబురు. వి. సమాచారం, వార్త.

ఖబురుకాకితము వి. సమాచారపత్రం.

ఖబురుదారి రూ.చూ. ఖబర్దారు. వి. జాగ్రత్త.

ఖబ్జదార్ వి భూస్వామి.

హిం. ఉ. *కబ్జాదార్.* స్వత్వంకలవాడు, స్వాధీనపు అధికారం కల ఆసామి.

<ఉ. కబ్జాదార్.

ఖమామషుదారు చూ. కమావీసు. వి. పన్నులువసూలుచేసే ఉద్యోగి.

<మరా. కమావీస్+పార-. *దార్.*

ఖమామీసు రూ.చూ. కమావీసు. వి. 1. వ్యవహారం ; 2. రెవెన్యూపన్ను వసూలుచేసేపని.

ఖమాయిషు రూ.చూ. కమావీసు. వి. 1. వ్యవహారం ; 2. రెవెన్యూపన్నువసూలు చేసేపని.

ఖమావీసు రూ.చూ. కమావీసు. వి. 1. వ్యవహారం ; 2. రెవెన్యూపన్ను వసూలు చేసేపని.

ఖయిదు రూ.చూ. ఖైదు. వి. కారాగారం.

ఖరఖసభూమి చూ. ఖరఖసా. వి. రెండుసరిహద్దులమధ్య వివాదంగాఉన్న భూమి.

ఖరఖసా వి. వ్యాజ్యం, జగడం.

హిం. ఉ. పార. *ఖర్‌ఖశా.* జగడం.

<ఉ. ఖర్‌ఖశా.

ఖరడా వి. అధికారి, ఖరోడా. రంగా. చ. 2.93. విశ. అమర్యాదకరమయిన, పరుషమయిన.

గుజ. *ఖరడపుమ్-.* అమర్యాద చేయటం ; మరా. *ఖరడ-* అమర్యాద.

<మరా. ఖరడ.

ఖరడాకాకితము వి. ముతకకాగితం.

ఖరా విశ. 1. సరయిన ; 2. స్థిరమయిన ; 3. ఒచ్చితమైన, అనుకొన్నట్లు, సంపూర్ణమైన.

హిం. *ఖరా.* తీక్ష్ణమైన, విశుద్ధమైన.

<హిం. ఖరా.

ఖరాఖండిగా క్రి. విశ.క్రదు. కుండబద్దలు కొట్టినట్లుగా, అతిస్పష్టంగా. **ఖరాగా** క్రి. విశ.క్రదు. సరిగా, స్థిరంగా, నిక్కచ్చిగా.

ఖరాజు వి. ప్రభుత్వపురాబడి.

ఖరానా[1] రూ.చూ. ఘరానా. విశ. నమ్మదగిన.

ఖరానా[2] వి. అడుగున ఇనప ఉంగరం వేసిన ఒక విధమైన శప్పాతుకట్టె.

ఖరాబు విశ. చెడ్డవాడు ; తుంటరి. హంస. 5.113.

హిం.ఉ. *ఖరాబ్-.* వికృతమైన, అపవిత్రమైన, నికృష్టమైన, చెడ్డ, నీచమైన ; మరా. *ఖరాబ్.* చెడ్డ ; పార. *ఖరాబ్.* నాశంచేయబడిన, పాడయిన, సారా మొదలయిన వానిచే మత్తెక్కిన, దురభ్యాసాలకు లొంగిన. అర. *ఖరాబ్.* చెడ్డ.

క. కరాబు. ఖరాబ్.

<ఉ. ఖరాబ్.

ఖరాబుచేయు స.క్రి. పాడుచేయు, చెరచు.

ఖరామతు రూ.చూ. కరామతు. వి. అద్భుతం, చమత్కారం.

ఖరామత్తు రూ.చూ. కరామతు. వి. అద్భుతం, చమత్కారం.

ఖరాయితులు వి. చేరుబందుతో కొట్టేవాడు.

ఖరారా రూ.చూ. ఖరారు. వి. ఒడంబడిక.

ఖరారు రూ. ఖరారా. వి. ఏర్పాటు, ఒడంబడిక, నిర్ణయం.

హిం. ఉ. *కరార్-.* స్థిరత, విశ్రాంతి, ప్రతిజ్ఞ, ఊరడింపు ; మరా. *కరార్.* అభయవచనం, అంగీకారం ; పార. *కరార్.* స్థిరంగా నివసించు, విశ్రాంతి, సహనం, స్థిరత ; అర. *కరార్.* స్థిరత.

క. కరారు.

<ఉ. కరార్.

ఖరారుచేయు స.క్రి. 1. బేరం, పరిష్కరించు ; 2. నిశ్చయించు. **ఖరారునామా** వి. ఏర్పాటు పత్రం, ఒడంబడిక, ఒప్పందం. క. *కరారునామె.* ఏర్పాటు పత్రం. **ఖరారుమదారు** వి. ఒడంబడిక.

ఖరీజులు చూ. ఖరీదు. వి.బ.వ. ఇరుగోరుల పొత్తునఇచ్చే రుసుములు.

ఖరీదు వి. వెల, విలువ, జట్టీ, రో, క్రయం.

హిం.ఉ. *ఖరీద్-.* క్రయం, కొనబడిన వస్తువు ; మరా. *ఖరీదీ, ఖరేదీ.* కొన్న వస్తువు; పార. *ఖరీద్, ఖరీదన్.* కొనబడినది, కన్య, దానిని కొనబడినది, కొను.

క. *ఖరీది.*

<ఉ. ఖరీద్.

ఖరీదుకట్టు అ.క్రి. వెలకట్టు. **ఖరీదుచేయు** స.క్రి. 1. కొను ; 2. వెల ఇచ్చికొను. **ఖరీదుబంది** వి. వెలయొక్క ఏర్పాటు.

ఖరుచు రూ.చూ. ఖర్చు. వి. వ్యయం.

ఖరుచుచేయు స.క్రి. వ్యయించు.

ఖరుదు రూ.చూ. కిర్దు[2]. వి. వ్యవసాయం చేయటం.

ఖరేలు వి. కాలులో ముల్లుగుచ్చుకొనేటప్పుడు అయ్యేధ్వనికి అనుకరణం.

ఖర్చు రూ. కర్చు, కరుచు[2], ఖరుచు. వి. వ్యయం, వెచ్చం. పల్నా. 69.

హిం. ఉ. *ఖర్చ్-.* వినియోగం, ఖర్చు, వ్యయం ; మరా. *ఖర్చ్-.* వ్యయం ; *ఖర్చణే.* ఖర్చుచేయు ; పార-. *ఖర్చ్-.* వ్యయం ; అర. *ఖర్జ్.* వ్యయం ; *ఖర్చ్.* ప్రయాణ వ్యయం ;

క. *ఖర్చు.*

<ఉ. ఖర్చ్.

ఖర్చుచేయు స.క్రి. 1. ఓడించు. సత్య.సా. 1.30 ; 2. వ్యయంచేయు.

ఖర్జకాయలు వి.బ.వ. పణ్యారవిశేషం.

హిం. *ఖజ్, ఖజ్లా.* భక్ష్యవిశేషం.

క. కజ్జయ, కర్జి-కాయ.

ఖర్ద రూ.చూ. కిర్దు[2]. వి. వ్యవసాయం చేయటం.

ఖర్బూజా వి. ఫలవిశేషం.
హిం. ఉ. ఖర్బూజా. ; పార. ఖర్బుజా.
క. ఖర్ పూజ, కర్బూజ.
<ఉ. ఖర్బూజా.

ఖలము వి. కణం.
సం. కణ-. కణం.
<సం. కణ-.

ఖలమ్‌దానీ వి. తివాచీ నేతలో వచ్చే ఒకరకం డిజైను.

ఖలంపెల్ల వి. నేలమీది నుంచి రెండడుగుల ఎత్తున బట్టీలో పేర్చిన ఇటిక.

ఖలలు వి. చెరుపు, హాని, కలత, నాశనం.
హిం. ఖలల్. జరుగుతున్న పనిలో బాధకలగటం, ఆటంకం, విఘ్నం ; మరా. ఖలల్, ఖలేల్-. విరోధం, బాధ ; ఉ. ఖలల్-. విఘ్నం, బాధ ; పార. ఖలల్. తికమకపడటం ; అర. ఖలల్. వరస తప్పటం.
<ఉ. ఖలల్.

ఖలసా రూ.చూ. ఖలిసా. విశే. దివాణంవారు స్వంతంగా పెట్టుకొన్న.

ఖలిసా రూ. ఖలసా. విశే. దివాణం వారు స్వంతంగా పెట్టుకొన్న.
హిం. ఉ. ఖాలిసా. రాజ్యం ఏర్పాట్లకు సంబంధించిన.

ఖలీతి వి. ప్రభుత్వం వారి ఆజ్ఞా పత్రాన్ని ఉంచుకొనే చిన్న సంచి.
హిం. ఖలీతా, ఖరీతా-. చిన్నసంచి, రాజుల ఆజ్ఞా పత్రం ఉంచుకొనే సంచి ; మరా. ఖరీతా, ఖలీతా. రాజాజ్ఞ ఉత్తరాలు ఉంచుకొనే సంచి ; ఉ. ఖలీతా, ఖరీతా. చిన్నసంచి, ప్రభుత్వం వారి ఆజ్ఞాపత్రం ఉంచుకొనే కవరు ; పార. ఖలీత. చిన్నసంచి ; అర. ఖరీత్, ఖలీత్. పట్టుసంచి.
<ఉ. ఖలీతా.

ఖల్వతుఖానా వి. ఏకాంతప్రదేశం.
ఉ. ఖల్వత్ ఖానా-. ఏకాంతప్రదేశం ; పార. ఖల్వత్ ఖాన-. ఏకాంతంగా ఉండటానికేర్పాటు చేయబడిన గదులు.
<ఉ. ఖల్వత్ఖానా.

ఖళిఫెళి రూ. ఖళీఫెళీ. వి. వీరణం వాయించటంలో ధ్వనికి అనుకరణం. హంస. 2.89.

ఖళీఫెళీ రూ.చూ. ఖళిఫెళి. వి. కోడిపుంజులు తన్నుకొనేటప్పుడయ్యే ధ్వనికి అనుకరణం. హంస. 3.216.

ఖసాయి వి. మాంసవిక్రేత, కసాయి.
హిం. కసాఈ-. ఘాతకుడు, దయాహీనుడు, కఠినుడు ; మరా. కసాఈ ; ఉ. కస్సాబ్-. మాంసం అమ్మేవాడు, పశువధ చేసేవాడు ; కసాఈ. మాంసవిక్రేత, దయలేనివాడు ; పార. కస్సాబ్ ; అర. కస్సాబ్. మాంసవిక్రేత.
<ఉ. కసాఈ.

ఖసిచేయు స.క్రి. వట్టలుకొట్టు.
క. కసి-మాడు. కొమ్ములునరుకు.

ఖసీ వి. కృషి, వ్యవసాయం.
సం. కృషి-. వ్యవసాయం.

ఖసు రూ.చూ. ఖాసా. విశే. స్వంతం, వ్యక్తిగతం.

ఖసుబా రూ.చూ. కసుబా. వి. **1**. పెద్దగ్రామం; **2**. తాలూకాలోని ప్రధాననగరం ; **3**. పట్టణం.

ఖసుబె రూ.చూ. కసుబా. వి. **1**. పెద్దగ్రామం ; **2**. తాలూకాలోని ప్రధాననగరం ; **3**. పట్టణం.

ఖసువె రూ.చూ. కసుబా. వి. **1**. పెద్దగ్రామం ; **2**. తాలూకాలోని ప్రధాననగరం ; **3**. పట్టణం.

ఖస్బా రూ.చూ. కసుబా. వి. **1**. పెద్దగ్రామం ; **2**. తాలూకాలోని ప్రధాననగరం ; **3**. పట్టణం.

ఖాంవారిచిర్ఠ చూ. ఖామ్.

ఖాకీ వి. వస్త్రవిశేషం.
హిం. ఉ. పార. ఖాకీ-. ధూళిరంగు, మట్టిరంగు.
క. ఖాకి.
<ఉ. ఖాకీ.
ఖాకీరంగు రూ. కాకిరంగు. వి. ఖాకీగుడ్డ రంగు.

ఖాంఖా రూ. ఖాముఖా, ఖాముఖా. క్రి.విశే.ద్రు. అగత్యంగా.
హిం.ఉ. ఖామ్‌ఖాహ్. బాగాతెలిసిన.
క. ఖామఖా.
ఖాంఖాగా (-కా) క్రి.విశే.ద్రు. అగత్యంగా.

ఖాజఇనాం రూ. ఖాజీఇనాం. వి. మహమ్మదీయ పురోహితులకు ఇచ్చిన బహుమతి.
ఉ. ఖ్వాజా. మహమ్మదీయ సన్యాసి ; ఇనామ్, బహుమతి.
<ఉ. ఖ్వాజా + ఉ. ఇనామ్.

ఖాజా వి. మధుర భక్ష్యవిశేషం.
సం. ఖాద్య-. భక్ష్యవిశేషం ; హిం. ఖాజా
క. కజ్జాయ.
<హిం. ఖాజా.

ఖాజీ వి. ముసల్మానుఫకీరు.
హిం. ఖ్వాజా. యజమానుడు, సర్దారు, ముసల్మాను, ఫకీరు ; ఉ. ఖ్వాజ-. స్వామి, యజమానుడు, సర్దారు, ధర్మోపదేశకుడు ; పార. ఖ్వాజ-. ధనవంతుడైనవర్తకుడు, ధర్మోపదేశకుడు, పండితుడు, ప్రభువు, యజమానుడు, ఆచార్యుడు, నపుంసకుడు ; తుర్కి. ఖ్వాజా-. పతి, స్వామి.
<ఉ. ఖ్వాజా.
ఖాజీఇనాం రూ.చూ. ఖాజఇనాం. వి. మహమ్మదీయ పురోహితులకు ఇచ్చిన బహుమతి.

ఖాటా రూ.చూ. కాటా. వి. ముక్కోణం వేసి తూచే పెద్ద త్రాసు.

ఖాణము వి. అశ్వాదులకుపెట్టే ఉలవలులోనుగాగల భక్ష్యం, దాణా. విజయ. 1.62.
సం. ఖాదన-. ఆహారం, తిండితినటం ; ప్రా. ఖాణ-. భోజనం, భక్షణం.
<ప్రా. ఖాణ-.

ఖాణా వి. అశ్వాదులకుపెట్టే ఉలవలులోనుగాగల భక్ష్యం. దాణా, భోజనం. శశా. 2.114.

హిం. ఉ. ఖానా. భోజనం.

<ఉ. ఖానా.

ఖాదాదిను(-తిను) స.క్రి. అశ్వాదులకు పెట్టే ఉలవలు లోనగు వాటిని తిను.

ఖాతరు రూ.చూ. ఖాతీరు. వి. **1.** లక్ష్యం, గురి, లెక్క, ఎన్నిక; **2.** గౌరవం.

ఖాతరుచేయు స.క్రి. లక్ష్యపెట్టు, లెక్కచేయు.

ఖాతరుజమా రూ.చూ. ఖాతర్‌జమా. వి. **1.** ధైర్యం; **2.** విశ్వాసం.

ఖాతర్‌జమా రూ. ఖాతరుజమా, ఖాతిర్జమా, ఖాతీరుజమా. వి. **1.** ధైర్యం; **2.** విశ్వాసం.

హిం. ఖాతిర్ జమా-. ధైర్యం; ఉ. ఖాతిర్ జమా. ఇచ్ఛానుసారం; అర. ఖాతిర్ జమా-. ఇచ్ఛానుసారం.

<ఉ. ఖాతిర్‌జమా.

ఖాతా[1] రూ. కాతా[1]. వి. కాతా, ఇచ్చిపుచ్చుకోలులెక్క, పద్దు.

హిం.ఉ. ఖాతా-. లెక్కలు రాసుకొనే పుస్తకం.

క. ఖాతె.

<హిం. ఖాతా.

ఖాతా[2] వి. టెంకాయపీచు.

హిం. కాతా. దారం.

<హిం. కాతా.

ఖాతిర్జమా రూ.చూ. ఖాతర్‌జమా. వి. **1.** ధైర్యం; **2.** విశ్వాసం.

ఖాతీరు రూ. ఖాతరు. వి. గురి, లెక్క, ఎన్నిక, లక్ష్యం, ఆదరం. రంగా.చ. 2.89.

మరా. ఖాతిర్-. లక్ష్యం, విశ్వాసం; ఉ. ఖాతిర్. మనసు, సత్కారం, ఆదరం; పార. ఖాతిర్-. ఆలోచన, జ్ఞాపకం, జ్ఞప్తి, హృదయం, మనసు, ప్రేమ, ఆదరం; అర. ఖాతిర్-. సమ్మానం, సత్కారం.

<ఉ. ఖాతిర్.

ఖాతీరుకు(దెచ్చు(-తెచ్చు) స.క్రి. లక్ష్యపెట్టు, లెక్కచేయు.

ఖాతీరుజమా రూ.చూ. ఖాతర్‌జమా. వి. **1.** ధైర్యం; **2.** విశ్వాసం.

ఖాదా వి. ముతకరేకు.

ఖాదిరి వి. **1.** భగవంతుడు; **2.** శక్తిశాలి; **3.** ఒకబిరుదు.

ఉ. కాదర్-. ఈశ్వరుడు, శక్తిగాలి; పార, కాదిర్-. శక్తియుతమైన, ఈశ్వరుడు; అర. కాదిర్. శక్తిశాలి, సమర్థుడు.

<ఉ. కాదిర్.

ఖాదీ పో.చూ. ఖద్దరు. వి. **1.** బట్టలాను; **2.** చేత్తోవడికిన నూలు; **3.** ముతకరేకు.

హిం. ఉ. ఖాదీ. ముతకబట్ట.

క. కాది.

<ఉ. ఖాదీ.

ఖాన రూ.చూ. ఖాను. వి. **1.** మహమ్మదీయ ప్రభువు-ఖాను. నరస. 2.20; **2.** తురుష్క నామధేయాంత వాచకం. యయా. 1.6.

ఖానా వి. **1.** చిన్నగది; **2.** స్థానం; **3.** తూము.

హిం. ఉ. ఖానా-. ఇల్లు; పార. ఖానహ్. ఇల్లు, స్థలం.

క. ఖానె-. స్థలం, ఇల్లు.

<ఉ. ఖానా.

ఖానిగి విశ. **1.** స్వంతఇంటి సంబంధమైన; సొంతంగా కొన్న; **2.** మర్మంగా ఉన్న.

హిం. ఉ. ఖాన్ గీ. ఇంటి సంబంధమైన, తన.

క. ఖానిగి.

<ఉ. ఖాన్‌గీ.

ఖానిగీలెక్క చూ. ఖానిగి. వి. ఇంటికింద రాసిన వైనం లెక్క.

ఖానీ వి. తివాసీ నేతలో వచ్చే ఒకరకం నమూనా.

ఖాను రూ. ఖాన, ఖానుఁడు. వి. **1.** మహమ్మదీయ ప్రభువు. వసు. 1.46; **2** తురుష్క నామాంత వాచకం. యయా. 1.44.

హిం. ఖాన్-. సర్దారు, పఠాన్ల బిరుదు; మరా. ఖాన్. సర్దారు; ఉ. ఖాన్-. కాబూలి, పఠాన్ దేశీయుడు, ఒక బిరుదు, ముఖ్యుడు; పార. ఖాన్. తార్తారుల బిరుదు, రాజకుమారుడు, ప్రభువు, ఒకరకమైన బిరుదు; తుర్కీ. ఖాన్. సర్దారు.

<ఉ. ఖాన్.

ఖానుఁడు రూ.చూ. ఖాను. వి. **1.** మహమ్మదీయ ప్రభువు; **2.** తురుష్క నామాంత వాచకం.

ఖానుసుమారు రూ.చూ. ఖానేషుమారి. వి. జనాభాలెక్క.

ఖానుసుచూపు స.క్రి. బాధపెట్టు.

హిం.ఉ. కానూన్-. చట్టం, శాసనం.

<ఉ. కానూన్+చూపు (అర్థవిపరి.).

ఖానెసుమారులెక్క చూ. ఖానేషుమారు. వి. జనాభాలెక్క.

ఖానేషుమారి రూ. ఖానుసుమారు. వి. జనాభాలెక్క.

హిం. ఖానెహ్‌శుమారీ-. గృహగణనం; మరా. ఖానేషుమారీ-. జనాభాలెక్కలు, గృహగణనం; ఉ. ఖానాశుమారీ-. గృహగణనం; పార. ఖానహ్‌షుమారీ-. ఇంటి పన్ను.

<ఉ. ఖానహ్‌శుమారీ.

ఖాందాన్ వి. సంసారం.

హిం.ఉ. ఖాన్‌దాన్. కులం, మంచి కుటుంబం.

<ఉ. ఖాన్‌దాన్.

ఖాన్నిషాలు వి.బ.వ. భయంగొల్పే పనులు. రంగా.చ. 2.32.

హిం.ఉ. ఖాన్. సర్దారు; నిగాహ్. చూపు.

ఖాన్మహాలు వి. ఖానుని స్వంతసిబ్బంది. రంగా.చ. 2.28.

ఖాబు వి. పెద్ద పాత్ర.

హిం.ఉ. కాబ్-. పెద్ద పాత్రం; పార. కాబ్-. పాత్రం.

<ఉ. కాబ్.

ఖామ్ రూ. ఖాము. విశ. కచ్చా, పచ్చి, వట్టి.

హిం. ఉ. పార. ఖామ్. తక్కువ, కచ్చా.

<ఉ. ఖామ్.

ఖాంవారిచిర్త వి. వగైరాలు లేక చిన్న వస్తువులు.

ఖామందు రూ.చూ. ఖావందు. వి. యజమాని.

ఖామఖా రూ.చూ. ఖాంఖా. క్రి.విశే.ద్రు. అగత్యంగా, గట్టిగా.

ఖామావీసు రూ.చూ. కమావీసు. వి. 1. వ్యవహారం; 2. రెవెన్యూ వస్తు వసూలుచేసే పని.

ఖాము రూ.చూ. ఖామ్. విశే. తీరీ తీరని.

ఖాముఖా రూ.చూ. ఖాంఖా. క్రి.విశే.ద్రు. అగత్యంగా, గట్టిగా.

ఖాయం రూ. కాయము[2], ఖాయము, విశే. స్థిరమైన, శాశ్వతమైన.

హిం. ఉ. కాయమ్. స్థిరమైన, నిశ్చితమైన.

<ఉ. కాయమ్.

ఖాయపరచు చూ. ఖాయము.

ఖాయమగు చూ. ఖాయము.

ఖాయము రూ.చూ. ఖాయం. విశే. స్థిరమైన. శాశ్వతమైన, నిక్కమైన.

ఖాయపరచు స.క్రి. స్థిరంచేయు. **ఖాయమగు** అ.క్రి. ఉద్యోగం స్థిరపడు. **ఖాయముగా(-కా)** క్రి.విశే.ద్రు. తప్పకుండా.

ఖాయిదా రూ. కాయిదా, ఖోయిదా. వి. 1. భద్రం; 2. విధి, నిర్ణయం. ; 3. కమీషను అడితి; 4. క్రమం.

హిం. కాయ్‌దా. నియమం, రీతి, వ్యవస్థ, విధి; మరా. కాయ్‌దా. చట్టం, నియమం; ఉ. ఖామ్‌దా-, కాఇదా. నియమం, క్రమం, సిద్ధాంతం; పార. కాఇద, కాఇదత్‌ పునాది, ముఖ్యమైన పట్టణం, నియమం; పార. కాఇదా. నియమం.

క. కాయదె.

<ఉ. కాయ్‌దా.

ఖాయిదాచేయు స.క్రి. కట్టుదిట్టంచేయు. **ఖాయిదాచేయించు** స.క్రి. కట్టడి చేయించు.

ఖాయిలా వి. తెగులు, రోగం.

క. కాయిలె.

హిం. ఉ. కాయల్. సిగ్గుపడిన.

ఖారిజ్‌ఖాతా వి. సేద్యం చేస్తూనరిగా పంటకపోవడం వల్ల పట్టా వదులుకున్న శివాయి జమాభూమి.

హిం. ఖారిజ్. వేరైన; ఉ. ఖారాదీఖాతా, ఖరీజ్ ఖాతా.

<ఉ. ఖరీజ్‌ఖాతా.

ఖారిస్తాను రూ. ఖార్తిసాను. వి. పగ, ద్వేషం.

హిం. ఉ. పార. ఖార్. ముల్లు, ఈర్ష్య.

ఖారుఖాన రూ.చూ. కార్ఖానా. వి. కర్మగారం, స్థానం.

ఖారుభారు రూ.చూ. కారుబారు. వి. వ్యవహారం.

ఖార్తిసాను రూ.చూ. ఖారిస్తాను. వి. పగ, ద్వేషం.

ఖార్జీనివేల చూ. కారు. వి. చవిటిభూమి.

ఖాలి రూ.చూ. ఖాలీ. వి. శూన్యం.

ఖాలీ రూ. కాలీ, ఖాలి, ఖాళి, ఖాళీ. విశే. ఉత్తది, ఆక్రమించబడిన. రంగా. చ. 2.149.

హిం. ఖాలీ-. మరా. ఖాలీ. శూన్యమైన; ఉ. ఖాలీ-. ఉత్తది, రిక్తం; అ. ఖాలీ-. రిక్తం; పార. ఖాలీ-. లోనశూన్యంగల, నిరుద్యోగమయిన; అర. ఖాలీ-. రిక్తం.

<ఉ. ఖాలీ.

ఖాలీసా రూ. కైలీసా, ఖాలుసా, ఖాల్సా, వి. ప్రభుత్వ సంబంధమైన భూమి.

ఒ. ఖలసా. ప్రభుత్వాధీనంలో ఉన్న భూమి; హిం. ఖల్‌సా. రాజసంబంధమైన భూమి; గు. ఖలసా. ప్రభుత్వాధీనంలో ఉన్నభూమి; మరా. ఖల్‌సా. రాజసంబంధమైన భూమి, లేక సంపద; ఖలిసా. ఉ. ఖలిసా. రాజసంబంధమైనభూమి.

<ఉ. ఖలిసా.

ఖాలుసా రూ.చూ. ఖాలీసా. వి. ప్రభుత్వాధీనం.

ఖాల్సా రూ. చూ. ఖాలీసా. ప్రజల ఉమ్మడిసొత్తు.

ఖాళి రూ.చూ. ఖాలీ. విశే. శూన్యమైన, ఉత్తది.

ఖాళీ రూ.చూ. ఖాలీ. విశే. ఉత్తది, ఆక్రమింపబడినది. రంగా. చ. 2.148.

ఖాళీచేయు స.క్రి. విడిచిపెట్టు, వట్టిదిచేయు.

ఖావందు రూ. ఖామందు, ఖావిందు, ఖోదావందు. వి. 1. యజమానుడు. రంగా. చ. 2.148; 2. ప్రభువు. రంగా. చ. 2.174.

హిం. ఖావింద్; మరా. ఖావంద్, ఖావింద్; ఉ. ఖావంద్, ఖావింద్. సామి, యజమానుడు, ప్రభువు; పార. ఖావంద్.

క. ఖావంద్. ప్రభువు.

<ఉ. ఖావంద్.

ఖావందుదారు వి. 1. యజమానుడు; 2. ప్రభువు; 3. నాయకుడు <ఉ. ఖావంద్ + పార-దార్. **ఖావందుదారు(డు** వి. 1. యజమానుడు; 2. ప్రభువు. 3. నాయకుడు.

ఖావా వి. పన్నెండంగుళాలమధ్య బిగించే ఈనెపుల్లలు చీల్చిసాపు చేసేకత్తి.

ఖావిందు రూ.చూ. ఖావందు. వి. 1. ప్రభువు; 2. నాయకుడు; 3. యజమానుడు.

ఖాసవా(డు చూ. ఖాసా. వి. దాసీపుత్రుడు.

ఖాసా రూ. ఖసు, ఖాసు. విశే. 1. ఆత్మీయమైన; తనకు సంబంధించిన, సొంతమైన, ప్రత్యేకమైన. చంద్రరే. 1.32; 2. దాసుడు, జమీందారుల సేవకుడు.

క. కాసా-. సొంతమైన.

హిం. ఖాస్-. ప్రధానం ఆత్మీయం, స్వయంగా; మరా. కాస్-. ముఖ్యమైన; ఉ. ఖాసె, ఖాస్స్-. ముఖ్యమయిన, ప్రధానమైన, తనయొక్క. ఆత్మీయమైన; అర. ఖాస్-. ప్రముఖమైన, రాజసంబంధమైన; పార. ఖాస్స్, ఖాస్ స్వీయం, ఆత్మీయమైన.

<ఉ. ఖాస్.

ఖాసీకీ వి. సేనాపతి.

హిం. ఖాస్‌గీ. రాజసంబంధమైన; ఉ. ఖాస్‌గీ-. సేనాపతి, రాజుఉంపుడు కత్తె; పార. ఖాసగీ. ప్రత్యేకత, ముఖ్యమైనది, రాజుకుఇష్టుడు; కోశాధికారి.

<ఉ. ఖాస్‌గీ.

ఖాసు రూ.చూ. ఖాసా. విశే. సొంతమైన.

ఖాస్‌దార్ వి. గుర్రపువాడు.

క. కాసదార్. గుర్రపువాడు.

ఖాప్‌దార్‌వాడు వి. గుర్రపువాడు.

ఖాహళ్ళవాఁడు వి. కాహళికుడు.

ఖిచిక్కు రూ.చూ. ఖచిక్కు. వి. కొరకటంవంటివాటిలోని ధ్వన్యనుకరణం.

ఖిచ్చడి రూ.చూ. కిచ్చడి. వి. పులగం.

ఖిడికి రూ.చూ. కిటికీ. వి. గవాక్షి, దిడ్డివాకిలి.

ఖితాబు రూ. కితాబు². వి. బిరుదు.

హిం. కితాబ్. పదవి, బిరుదు; మరా. కితాబ్. బిరుదు; ఉ. ఖితాబ్. బిరుదు, ప్రభుత్వంవారు చేసిన ఘనకార్యానికి మెచ్చిఇచ్చిన ఉపాధి; అర. కితాబ్, ఖితాబ్. బిరుదు.

< ఉ. ఖితాబ్.

ఖిద్మత్‌ఇనాం వి. సుంకరి, తలారి మొ. ఊరినౌకర్లకుఇచ్చిన బహుమతి.

హిం. ఉ. ఖిద్‌మత్. సేవ; ఇనామ్. బహుమతి.

< ఉ. ఖిద్‌మత్ + ఉ. ఇనామ్.

ఖిమ్మతు రూ. చూ. కిమ్మతు. వి. వెల.

ఖిరణజిమన్సు వి. మందు దినుసు.

హిం. ఖిర్‌నీ-. వృక్షవిశేషం; జిన్స్. దినుసు.

ఖిరదాబాదా వి. తెలిసికొనటం. రంగా. చ. 1.141.

< ఉ. ఖిరదాబాద్-. బుద్ధితోనిండిన.

ఖిరదారు చూ. ఖిర్దు. వి. కృషి. వ్యవసాయంలెక్క.

ఖిరానా రూ.చూ. కిరానా. వి. చిల్లరసామాను, ఉప్పు, మిరపకాయ చింతపండు మొదలయిన మసాలాలు, కిరానా.

ఖిర్దు వి. 1. కృషి, వ్యవసాయం; 2. కార్యం.

ఉ. కిర్ద్, కర్ద్-. పని; కార్యం, అమలు; పార. కర్ద్. పని, కార్యం; అర. కర్ద్-.తోనివేయు, శత్రువును. వెంబడించు.

< ఉ. కిర్ద్.

ఖిలాడి వి. మొనగాడు, టక్కరి.

హిం. ఖిలాడీ-. ఆటగాడు, నటుడు, గారడీవాడు.

క. కిలాడి.

< హిం. కిలాడి-. (అర్థవిపరి.).

ఖిలారి రూ.చూ. కిలారి. వి. పసుల కాపరి.

ఖిల్లతు రూ. ఖిల్లీతు వి. 1. కానుక; 2. రాజులు చేసేసన్మానం.

హిం. ఖిల్‌అత్. రాజులుసమ్మాన పూర్వకంగా ఇచ్చే వస్త్రాదులు. మరా. ఖిలత్, ఖిలాత్. ఆడంబరంతో ఇచ్చే బహుమతి, గౌరవించటం; ఉ. ఖిల్‌అత్. రాజులుసమ్మాన పూర్వకంగా ఇచ్చే వస్త్రాదులు; పార. ఖిల్‌అత్. రాజు గౌరవార్థం తనప్రజలకిచ్చే వస్త్రాదులు.

< ఉ. ఖిల్‌అత్.

ఖిల్లరి రూ.చూ. కిలారి. వి. కిలారి, పశులకాపరి.

ఖిల్లా రూ.చూ. కిలా. వి. పర్వతదుర్గం.

ఖిల్లాదారి రూ.చూ. కిల్లాదారి. వి. పర్వతదుర్గం యజమాని. **ఖిల్లాదారుఁడు** వి. పర్వతదుర్గం యజమాని.

ఖిల్లారి రూ.చూ. కిలారి. వి. కిలారి, పసులకాపరి.

ఖిల్లీతు రూ.చూ. ఖిల్లతు. వి. 1. కానుక; 2. రాజులుచేసే సన్మానం.

ఖిల్లె రూ.చూ. కిలా. వి. పర్వతదుర్గం.

ఖుడక వి. అల్పుడు.

సం. క్షుద్రక-. నీచుడు, అల్పుడు.

ఖుతినీ రూ.చూ. కుతినీ. వి. కుత్తినీపట్టు, పట్టుబట్ట, మడిబట్ట.

ఖుద్ రూ.చూ. ఖుద్దు. క్రి. విశే. స్వయంగా.

ఖుదా రూ. ఖొదా. వి. దేవుడు, అల్లా. కృష్ణ. 2.252.

త. ఖుద.

హిం.ఉ.పార. ఖుదా. స్వయంభువు, ఈశ్వరుడు; మరా. ఖుదా. దేవుడు, స్వయంభువు, దేవుడు, ప్రభువు; ఖ్వుద్. తనంతట తాను; అయ్. వచ్చినవాడు.

< ఉ. ఖుదా.

ఖుద్దు రూ. ఖుద్. క్రి విశే. స్వయంగా, సొంతంగా, సమక్షంలో, ఎదురుగా. నె.శా.శా.సం. 44. క్రీ.శ. 1650.

హిం. ఖుద్. స్వయంగా; మరా. ఖుద్, ఖుద్ద; ఉ. ఖుద్; పార. ఖ్వుద్.

< ఉ. ఖుద్.

ఖుద్దున క్రి. విశే. ద్రు. 1. సొంతంగా; 2. ఎదురుగా, సమక్షంలో. హిం. ఖుద్-హీ. క. ఖుద్దాసి.

ఖురదా రూ.చూ. ఖుర్దా. వి. బత్తెం, దుడ్లు, పైసాలు.

ఖురదా రూ.చూ. ఖుర్దా. వి. బత్తెం, దుడ్లు, పైసాలు.

ఖురాకి రూ.చూ. ఖురాకు. వి. 1. కూడు; 2. బత్తెం.

ఖురాకు రూ. ఖురాకి, ఖొరాకి. వి. 1. కూడు; 2. బత్తెం, బత్తెపు కానులు.

హిం. ఉ. ఖురాక్. భోజనం.

క. ఖురాకు. మంచి ఆహారం.

< ఉ. ఖురాక్.

ఖురాను రూ. కురాను. వి. మహమ్మదీయ మత గ్రంథం. భద్ర. శ. 18.

హిం. పార. కురాన్; ఉ. కురాన్, కుర్‌ఆన్, మహమ్మదీయుల ఆదర్శ గ్రంథం; అర. కుల్‌ఆన్.

< ఉ. కురాన్.

ఖురాళము రూ.చూ. కురాడము. వి. మేలుకట్టు. చంద్రభా. 4.50.

ఖురాసాని రూ. చూ. కురాసాని. విశే. ఖురాసాన్ దేశ సంబంధమైన. హంస. 5.152.

ఉ. ఖురాసానీ. ఖురాసాన్ దేశానికి చెందిన; పార. ఖురాసానీ. దేశవిశేషం, జైహూన్ నదికి ఉత్తరాన గల దేశం.

< ఉ. ఖురాసానీ.

ఖురాసానివాము వి. కురంజి వాము.

ఖురుదా రూ.చూ. ఖుర్దా. వి. దుడ్లు, పైసాలు.

ఖురుబుదాలు వి.బ.వ. దగ్గర సంబంధం, పరిచయం కలవారు. ద.హిం.శా. సంపు. 10. శా.సం. 795. క్రీ.శ. 1678.

ఉ. కుర్బత్‌దార్. సామీప్యం కలవాడు, సహవాసి; పార. కుర్బత్, కుర్బుత్ + దార్. సహవాసి, సామీప్యమున్నవాడు.

<ఉ. కుర్బత్‌దార్.

ఖురుముసాఖు వి. భార్య సంపాదనపై బతికే నిర్లజ్జా వ్యక్తి. విశ్వే. క. 39.
ఉ. కుర్ మసాక్. భార్య సంపాదనపై బతికే సిగ్గులేని మానవుడు; పార. కు(రయసాక్. జారిణియైన భార్య కలవాడు.
<ఉ. కుర్‌మసాక్.

ఖుర్దా రూ. కురుదా, ఖురడా, ఖురదా, ఖురుదా. వి. 1. ఒకానొక దేశ భాగం; 2. బత్తెం, పైసాలు.
హిం. ఖుర్‌దా. చిన్న చిన్న వస్తువులు; మరా. ఖుర్‌దా. చిన్న పట్టణం; ఉ. ఖుర్‌దా. ఖండం, ముక్క; పార. ఖుర్‌దా. సొగను, అత్యల్పం, విమర్శ; అర. ఖుర్‌దా. చిన్న, అల్పం.
<ఉ. ఖుర్‌దా.

ఖుర్దుబుర్దు వి. అపహరించడం.
హిం. ఉ. ఖుర్ద్‌బుర్ద్. నష్టభ్రష్టం.
క. ఖుర్దుబుర్దు.
<ఉ. ఖుర్ద్‌బుర్ద్.

ఖులాయించు అ.క్రి. అందంగా అగపడు.
హిం. ఖుల్నా. శోభనిచ్చు.
<హిం. ఖుల్నా + -ఇంచు[3].

ఖులాసా[1] రూ.చూ. ఖుశాలు. వి. 1. సౌఖ్యం, నెమ్మది; 2. ఆరోగ్యం, క్షేమం; 3. ఆనందం.
ఖులాసాగా క్రి. విశే. ప్రయు. సౌఖ్యంగా.

ఖులాసా[2] వి. సంగ్రహం, నిగ్గు, సారాంశం.
హిం. ఉ. ఖులాసా. సారాంశం.
<హిం. ఖులాసా.

ఖుల్లమ రూ. ఖుల్లస్సు, ఖుల్లా. వి. 1. వివరం; 2. నిగ్గు, సారాంశం.
హిం. ఖులాస్. సారాంశం.
<హిం. ఖులాస్.
ఖుల్లమగా క్రి. విశే. ప్రయు. ముఖ్యంగా.

ఖుల్లస్సు రూ.చూ. ఖుల్లసు. వి. వివరం.

ఖుల్లా రూ.చూ. ఖుల్లసు. వి. 1. వివరం; 2. సారాంశం.

ఖుశామది రూ.చూ. ఖుషామత్తు. వి. 1. స్తోత్రం; 2. పొగిడేవాడు.

ఖుశాలినామా రూ. కుషాల్‌నామా, ఖుషాలీనామా. వి. క్షేమసమాచారాలు తెలియజేసే పత్రిక.
హిం. ఉ. ఖుశ్‌ల్‌నామహ్. సంతోషదాయకాలైన క్షేమసమాచారాలుగల పత్రం; మరా. ఖుశాల్‌నామా. పార. ఖుష్‌ల్‌హానామహ్.
<మరా. ఖుశాల్‌నామా.

ఖుశాలు రూ. ఖులాసా[1], ఖుషాలు. వి. సంతోష స్థితి.
హిం. ఖుశ్‌హాల్-. సంపన్నుడు, సుఖి; మరా. ఖుశాల్-. సంతోషంగల; ఉ. ఖుశ్‌హాల్-. సమృద్ధిగల, సంపదగల, మంచిస్థితిగల; పార. ఖుశ్ + హాల్-. సంతోషస్థితి.
<మరా. ఖుశాల్.

ఖుషామత్తు రూ. ఖుశామది. వి. 1. స్తోత్రం; 2. పొగిడేవాడు.
హిం. ఉ. ఖుశామత్. అబద్ధపు ప్రశంస.
క. ఖుశామత్.
<ఉ. ఖుశామత్.

ఖుషాలీనామా రూ.చూ. ఖుశాలినామా. వి. క్షేమసమాచారాలు తెలియజేసే పత్రిక.

ఖుషాలు రూ.చూ. ఖుశాలు. వి. సంతోషం.

ఖుషికి రూ.చూ. ఖుష్కి. వి. దున్నని నేల, బీడు.

ఖుషిగి రూ.చూ. ఖుష్కి. వి. దున్నని నేల, బీడు.

ఖుషి రూ.చూ. ఖుసి. వి. 1. సంతోషం; 2. ఇష్టం.

ఖుషీ రూ.చూ. ఖుసి. వి. 1. సంతోషం; 2. ఇష్టం.

ఖుష్కి రూ. కుస్కీ, ఖుషికి, ఖుషిగి, ఖుష్కీ. వి. మెట్టభూమి.
హిం. ఉ. ఖుశ్కీ. మెట్టభూమి.
క. కుశ్కి.
<ఉ. ఖుశ్కి.
ఖుష్కిపైకితరి వి. మెట్టలో చేయబడ్డ మాగాణి.

ఖుష్కీ రూ.చూ. ఖుష్కి. వి. వర్షాధారంతో పండే నేల.

ఖుష్బరీదు వి చెయి వెలకు అమ్మడం.
క. ఖుషక్కరీది. బజానా లేకుండ కొనడం.

ఖుష్బాషు వి. సంతోషంగా ఉండేవాడు.

ఖుసి రూ. ఖుషి, ఖుషీ. వి. 1. సంతోషం. హర. 1.22; 2. ఇష్టం.
హిం. ఖుశీ; మరా. ఖుశీ, ఖుశ, ఖూశాలీష. ఆనందం, సుఖం; ఉ. ఖుశీ. హర్షం, ఆనందం, ఇచ్ఛ, అంగీకారం; పార. ఖుషీ. సంతోషం, ఆనందం.
క. కుషి.
<ఉ. ఖుశీ.

ఖుసూరి వి. లోపం.
హిం. ఉ. కసూర్. దోషం.
<ఉ. కసూర్.

ఖుహా వి. అరేబియా దేశంవాడు, మహమ్మదీయుడు. రంగా. చ. 2.142.
ఉ. కుహ్రా-. పార. అర. కుహ్రా-. నిజమైన, అరేబియా దేశీయుడు.
<ఉ. కుహ్రా.

ఖూటా రూ.చూ. గూటము. వి. గూటం.

ఖూటీ వి. తివాసీ మగ్గంపై దోనె బెజ్జంలో దూర్చేటందుకు బిగించిన మేకు.

ఖూని రూ.చూ. ఖూనీ. వి. నరహత్య, కూని.
ఖూనిరయ్యతు వి. నేరస్థుడు, అపరాధి.

ఖూనీ రూ. కూని, కూనీ, ఖూని. వి. నరహత్య, కూనీ. విశ్వే. క. 39.
హిం. ఖూన్. రక్తం; ఖూనీ. ఘాతకుడు, చంపేవాడు, అత్యాచారి; మరా. ఖూన్. హత్య; ఉ. ఖూనీ. రక్తంతో సంబంధించిన; ఖూన్. హత్య, రక్తం; ఖూనీ. హంతకుడు; పార. ఖూన్. రక్తం, హత్య, ప్రతీకారం, జీవితం, గర్వం, చదవటం, పాడటం, స్వార్థపరత.

<ఉ. ఖూనీ.

ఖూనీఖోరు వి. పాతకుడు, హంతకుడు.

ఖూబి రూ.చూ. ఖూబు. అవ్య. బాగు, మంచిగా.

ఖూబు రూ. ఖూబి. అవ్య. సెబాసు, భళీ. ప్రబంధ. 484. విశ. బాగైన, క్షేమమయిన.

క. ఖూబు.

మరా. ఖూప్, ఖూబ్. పుష్కలమైన, అతిశయమైన; హిం. ఖూబ్. మంచిది, భళీ, సెబాసు; ఉ. ఖూబ్. సుందరం, ఉత్తమమైన, భళీ, సెబాసు; పార. ఖూబ్. బిళమైన, సంతోషకరమైన, మంచి, ఉత్తమమైన.

<ఉ. ఖూబ్.

ఖూము వి. కులం, తెగ.

ఖూమ్వారి వి. ఆయా కులాల వారి మీద తీసే పన్ను.

ఖూర్నిషాలు వి. వందనం.

ఉ. కోర్నిశ్. వంగి సలాం చేయటం; తుర్కి. కోర్నిశ్. వందనం చేయటం.

<ఉ. కోర్నిశ్.

ఖేట రూ.చూ. ఖేటా. విశ. వేరైన, భిన్నమైన, పరాయి.

ఖేటా రూ. ఖేట. విశ. వేరే.

హిం. ఉ. ఖేటా. విడిచిపెట్టటం.

<ఉ. ఖేటా.

ఖేటాగా క్రి. విశ. ద్రు. వేరేగా. **ఖేటాయించు** రూ. కేటాయించు. స.క్రి. వేరుపరుచు. **ఖేటించు** స.క్రి. 1. విడిచిపెట్టు. రంగా.చ. 2.174; 2. వేరుచేయు, కేటాయించు.

ఖేటించు చూ. ఖేటా.

ఖేడము వి. చిన్న పల్లె.

హిం. ఖేడా. గ్రామం.

<హిం. ఖేడా.

ఖేడి రూ.చూ. కేడి[1]. వి. కేడీ, దొంగ, అపరాధి.

ఖేడిగఉండు అ.క్రి. మిశ్రితంగా ఉండు (వడ్లు మొదలైన వాటిని గురించిన మరాఠిమాట).

ఖేతు వి. వరి పొలం.

హిం. ఉ. ఖేత్. పొలం.

<ఉ. ఖేత్.

ఖేరీజు విశ. పై. జాస్తి, వేరే.

ఖైంబీ వి. తివాసీ నేతకు వాడే ఉన్ని పోగులను కత్తిరించే కత్తెర.

ఖైది రూ. కైది, కైదీ, ఖైదీ. వి. చెరలో ఉంచబడినవాడు, కారాగార నివాసి. రా.చ.

ఉ. కైదీ. కారగారవాసి; అ. కైదీ; పార. కైదీ; మరా. కైదీ; హిం. కైదీ.

క. కైది. కారాగారవాసి.

<ఉ. కైదీ.

ఖైదీ రూ.చూ. ఖైది. వి. చెరలోఉంచబడినవాడు, కారాగార నివాసి.

ఖైదు రూ. కైదు[2], ఖయిదు. వి. చెర, కారాగృహం. రా.చ.

హిం. ఉ. మరా. అర. పార. కైద్ ; ఉ. కైద్. కారాగారావాసం, కారాగారవాసశిక్ష.

క. కైదు.

<ఉ. కైద్.

ఖైదుచేయు స.క్రి. చెరసాలలో ఉంచు.

ఖైరా రూ.చూ. కైరడు. వి. పిల్లికళ్ళగుర్రం.

ఖైరాతి విశ. తిరిపెంగాఇచ్చిన.

హిం. ఉ. ఖైరాత్. బిచ్చంగా ఇచ్చినధర్మం, దానం. ఖైరాతీ. ధర్మార్థం, ఉచితంగాదొరికిన.

<ఉ. ఖైరాతీ.

ఖైరాతీఇనాం వి. దేవాదాయం, ధర్మాదాయం.

హిం.ఉ. ఖైరాతీఇనామ్. ధర్మార్థమైనబహుమతి.

<ఉ. ఖైరాతీఇనామ్.

ఖైరాతు వి. దానధర్మాలు.

హిం. మరా. పార. ఖైరాత్; ఉ. ఖైరాత్. దానధర్మాలు.

<ఉ. ఖైరాత్.

ఖైరీజులు వి. బ.వ. జాస్తి, వేరేగా.

ఖైలుగడ్డి రూ.చూ. కైలుగడ్డి. వి. గింజలు మిగిలినగడ్డి.

ఖొజ్జా రూ.చూ. కొజ్జా. వి. పేడి, నపుంసకుడు.

ఖొదా రూ.చూ. ఖుదా. వి. దేవుడు. విశ్వే.శ. 54.

ఖొరాకి రూ.చూ. ఖురాకు. వి. బత్తెం.

ఖోగిరి రూ.చూ. ఖోగీరు. వి. గుర్రపుజీను.

ఖోగీరు రూ. ఖోగిరి. వి. గుర్రపుజీను.

హిం. ఉ. ఖోగీర్. గుర్రంపైనికుషన్.

క. కోగీరు.

<ఉ. ఖోగీర్.

ఖోజాన్ వి. ఇరవైవస్త్రాలు (వర్తకులపరిభాష).

ఖోజు రూ. ఖోదు. వి. మర్మం, గుట్టు, జాడ.

హిం. ఉ. ఖోజ్. శోధన, వెదకటం.

<ఉ. ఖోజ్. (అర్థవిపరి).

ఖోట రూ.చూ. ఖోటా. విశ. కల్లయిన, అబద్ధమైన.

ఖోటా రూ. ఖోట. విశ. కల్లైన, అబద్ధమైన.

హిం. ఖోటా. చెడ్డ.

క. ఖోటు;

<హిం. ఖోటా.

ఖోదావందు రూ.చూ. ఖావందు. వి. స్వామి.

ఖోదు రూ.చూ. ఖోజు. వి. మర్మం, గుట్టు, జాడ.

ఖోయిదా రూ.చూ. ఖాయిదా. వి. 1. చట్టం; 2. కట్టుదిట్టం.

ఖోసు వి. రాజమార్గం, ఘంటాపథం. విశ్వే. శ. 55.

ఉ. ఖోస్త్ రాజమార్గం; పార. ఖోస్త్. ద్వీపం, ఘంటాపథం.

<ఉ. ఖోస్త్.

ఖ్యాలి రూ. ఖ్యాలు. వి. 1. ఎంచడం, భ్రమ; 2. పాట. హిం. ఖ్యాలీ. కల్పితం; పో.చూ. ఖవ్యాలి. ఒకరకం పాట.

ఖ్యాలు రూ.చూ. ఖ్యాలి. వి. 1. ఎంచడం, భ్రమ; 2. పాట.

గ

గ వి. హల్లుల్లో మూడోవర్ణం. జిహ్వామూలహనుమూలీయ నాద స్పర్శం, అల్పప్రాణం, మూలద్రావిడ భాషలోలేని ఈ వర్ణం తదనంతరకాలంలో తెలుగు, కన్నడం మొదలైన అనేక ద్రావిడభాషల్లోఏర్పడింది.

గక్కడ చూ. అక్కడ. అవ్య. అక్కడ.

గగనకుసుమము వి. 1. అసంభవం. రాధా. 1.7 ; 2. శూన్యం.

నం. *గగనకుసుమ-*. ఆకాశపుష్పం.

<నం. గగనకుసుమ- (అర్థవిపరి.).

గగనప్రసూనవాదము చూ. గగనము. వి. శూన్యవాదం. కాళ. 3.169.

గగనమగు చూ. గగనము.

గగనము వి. 1. దుర్లభం. రం.రా. యు. 280 ; 2. శూన్యం; 3. అబ్బురం.

నం. *గగన-* ఆకాశం.

<నం. గగన- (అర్థవిపరి.).

గగనమగు అ.క్రి. ఎంతోకష్టమగు. గగనముచేసికొను న.క్రి. కష్టంచేసికొను. సారంగ. 2.224.

గగరు రూ.చూ. గగ్గురు[1]. వి. రోమాంచం.

గగురించు చూ. గగురు.

గగురు రూ.చూ. గగ్గురు[1]. వి. భయహర్షాదులచేత శరీరం వెంట్రుకలు నిక్కబొడవటం, రోమాంచం. ఆం. భా. 1.141.

గగురించు అ.క్రి. గగుర్పొడుచు. గగురువడు రూ. గగుర్పడు. అ.క్రి. రోమాంచమగు. గగురుపాటు రూ. గగుర్పాటు. వి. రోమాంచం. ఉ.రా. 1.221. గగురుపాటు రూ.చూ. గగుర్పాటు. అ.క్రి. గగురుపాటుకలదగు. గగురుపొడమించు రూ. గగుర్పొడమించు. న.క్రి. రోమాంచం కలిగించు. గగురుపొడము రూ.చూ. గగుర్పొడము. అ.క్రి. గగురుకలదగు. గగురుపొడుచు రూ. గగుర్పొడుచు, గగ్గురుపొడుచు. అ.క్రి. పులకించు, రోమాంచితమగు. హరి. ఉ. 1.41. గగురుపొడుపు రూ.చూ. గగుర్పొడుపు. వి. భయహర్షాదులచేత శరీరం వెంట్రుకలు నిక్కబొడవటం, రోమాంచం. గగుర్పడు రూ.చూ. గగురువడు. అ.క్రి. రోమాంచమగు. గగుర్పాటు రూ.చూ. గగురుపాటు. వి. రోమాంచం. ఉ.రా. 1.136. గగుర్పాటు రూ. గగురుపాటు. అ.క్రి. గగురుపాటుకలదగు. ఉ.రా. 8.311. గగుర్పొడమించు రూ.చూ. గగురుపొడమించు. న.క్రి. రోమాంచం కల్గించు. గగుర్పొడము రూ. గగురుపొడము. అ.క్రి. గగురుకలదగు. పాండు. 4.48. గగుర్పొడుచు రూ.చూ. గగురుపొడుచు. అ.క్రి. పులకించు, రోమాంచితమగు. పారి. 1.122. గగుర్పొడుపు రూ. గగురుపొడుపు. వి. భయహర్షాదులచేత శరీరం వెంట్రుకలు నిక్కబొడవటం, రోమాంచం. అచ్చ.రా. కిష్కిం. 66.

గగురుపు రూ.చూ. గగుర్పు. వి. రోమాంచం.

గగుర్పడు చూ. గగురు.

గగుర్పాటు చూ. గగురు.

గగుర్పాటు చూ. గగురు.

గగుర్పు చూ. గగురు. రూ. గగురుపు. వి. రోమాంచం. చంద్రాంగ. 6.142.

గగుర్పొడమించు చూ. గగురు.

గగుర్పొడము చూ. గగురు.

గగుర్పొడుచు చూ. గగురు.

గగుర్పొడుపు చూ. గగురు.

గగ్గ[1] వి. చెవిదగ్గర లేచే కురుపు.

గగ్గ[2] వి. పొట్ట.

గగ్గ[3] వి. కోడిముడును, ఒకరకం చిన్నమొక్క (Petalidium-barberioides).

గగ్గటిల్లు రూ. గగ్గతిలు, గగ్గతిల్లు. అ.క్రి. కంపించు. సుద. 5.58.

గగ్గతిలు రూ.చూ. గగ్గటిల్లు. అ.క్రి. వణుకు, కంపించు.

గగ్గతిల్లు రూ.చూ. గగ్గటిల్లు. అ.క్రి. వణుకు, కంపించు.

గగ్గర రూ.చూ. గగ్గెర[1]. వి. పక్షి విశేషం.

గగ్గరు వి. బిక్కచెట్టు, మందుల్లో ఉపయోగపడే జిగురునిచ్చే ఒకచెట్టు (Gardeniagummifera).

గగ్గలం విశే. గట్టి, కఠినం.

గగ్గి వి. గింజలులేని కంకి, గింజలురాని కంకి, చచ్చు కంకి.

గగ్గిగింజ వి. పిప్పిగింజ, గగ్గులనుంచి రాలిన తాలుగింజ. గగ్గితొక్కుళ్ళు వి.బ.వ. గగ్గులనుతొక్కించగా రాలిన గింజలు. గగ్గిదంతె వి. గగ్గులను లాగే కొయ్య పనిముట్టు, కంకిదంతె. గగ్గిపదును వి. కళ్ళంలో ఒకసారి తొక్కించిన కంకులను తిరగ తొక్కించడానికి పరవటం. గగ్గిరాసి వి. పిప్పి రాసి, గగ్గులకుప్ప, గగ్గులలో రాలిన గింజలకుప్ప. గగ్గిరెట్టు వి. ఎద్దుకొమ్ము(ల)కు కుప్పకిందవేసే బోలుఉంగరం. గగ్గిరోమం చూ. గగ్గి. వి. ఒంటిమీద అక్కడక్కడ కుప్పలు కుప్పలుగాఉండే బొచ్చు.

గగ్గిర రూ.చూ. గగ్గెర[1]. వి. పక్షివిశేషం.

గగ్గు[1] పో.చూ. గగ్గురు[1]. వి. గద్గదికం, డగ్గుత్తిక. ఆం. భా. 1.122 ; అ.క్రి. జంకు, నంకోచించు.

పో.చూ.క. *గుక్కు*. మాట్లాడేటప్పుడు గట్టిగా గాలిని పీల్చుకొను, ఒక్కసారిగా శ్వాసను పీల్చుకోవటం.

గగ్గు² రూ.చూ. గొగ్గు. వి. వంకర టింకర.

గగ్గురు¹ రూ. గగరు, గగురు. వి. రోమాంచం. ఆం.భా. 1.141.

నం. గద్గద-; ప్రా. గగ్గర-. గగ్గిర. దగ్గుత్తిక, గద్గిదిక కలవాడు. శై. మహా. గగ్గర; అ.మా. గగ్గియ, గగ్గర; అప. దగ్గిర.

క. గుగ్గరి, గొళ్ళు. కొళ్ళు. శరీరం వెంట్రుకలు నిక్కబొడుచుకొను.

<ప్రా. గగ్గర-.

గగ్గురుపొడుచు రూ.చూ. గగురుపొడుచు. అ. క్రి. గగుర్పొడుచు.

గగ్గురు² వి. సీతాఫలంచెట్టు (Annona Squamosa).

గగ్గులకాటగల్పు చూ. గగ్గులు.

గగ్గులకాడగు చూ. గగ్గులు.

గగ్గులకాడు చూ. గగ్గులు.

గగ్గులకాడుగావించు చూ. గగ్గులు.

గగ్గులకాడుచేయు చూ. గగ్గులు.

గగ్గులకాడులుగావించు చూ. గగ్గులు.

గగ్గులు వి.బ.వ. నూర్చిన కంకులు. ఉ.రా. 3.201.

నం. ఘర్ఘరక-, వేయించిన గింజలు; ప్రా. ఘగ్గర. పొచి, చెత్త మొ. వాటి పోగు.

త. కక్కు. కంకులు ఈనినట్లుగా బయటకువచ్చు;

<ప్రా. ఘగ్గర.

గగ్గులకాటగల్పు స.క్రి. నాశనంచేయు, పాడుచేయు. కాశ. 2.110; గగ్గులకాడగు అ.క్రి. 1. కలతపడు. శాళ్ళ. 2.41; 2. చెల్లాచెదరగు. గగ్గులకాడు విశ. 1. చెల్లాచెదరైన, నిస్సారమైన. హర. 3.10; 2. చెదరగొట్టే. కవిక. 3.229; వి.శొ. ధాన్యంరాల్చిన కంకులరాశి. గగ్గులకాడు గావించు స.క్రి. చంపు. గగ్గులకాడుచేయు స.క్రి. పాడుచేయు. శ్రీరాధా. 5.70; గగ్గులకాడులుగావించు(-కావించు) స.క్రి. వధించు, చంపు ఆం.భా. 3.123. గగ్గులుకావించు స.క్రి. వధించు.

గగ్గిర¹ రూ. గగ్గర. గగ్గిర. వి. పక్షివిశేషం.

గగ్గిర² వి. తులసిమొక్క, సువాసన కలిగి పూజాద్రవ్యంగా ఉపయుక్తమయ్యే ఒకరకం మొక్క. ఉ.రా. 3.201.

నం. గర్గరికా. వృక్షవిశేషం.

క. గగ్గె. సువాసనగల పువ్వులున్న ఒకరకంచెట్టు (Ocimum Sanctum).

<నం. గర్గరికా.

గగ్గిర³ వి. మామూలుగా పంచెం ఎద్దుకు, కాలికి తొడిగే వెండి బోలు కడియం.

గగ్గిరకూర వి. పొడవైన కాడలు గలిగిన ద్రాక్షపళ్ళ వాసనిచ్చే ఆకులు గలిగినచెట్టు (Pogosternon plectranthoides).

గగ్గిరగడ్డ వి. ఒకరకం దుంప.

త. కక్కరి.

గగ్గోడు రూ.చూ. గగ్గోలు. వి. క్షోభం, పెద్దగొడవ.

గగ్గోడుపడు రూ. గగ్గోలుపడు, గగ్గోలువడు. అ.క్రి. కలగి పోవు. హర. 6.47.

గగ్గోలగు చూ. గగ్గోలు.

గగ్గోలు రూ. గగ్గోడు. వి. 1. పరాక్రమం, శక్తి. ప్రబంధ. 224; 2. క్షోభం, కలత, అల్లరి. అచ్చ. రా. 6.227; 3. వంతాపం; విశ. అధికమైన, ప్రియమైన.

నం. ఘర్ఘర-. ధ్వన్యనుకరణ శబ్దం; ప్రా. ఘగ్ఘర-శబ్ద విశేషం.

త. కక్కట్టుమ్-, ఇయు-. పెద్దగానవ్వు.

<ప్రా. ఘగ్ఘర-.

గగ్గోలగు అ.క్రి. గందరగోళమగు, గోలఅగు. రసిక. 1.108. గగ్గోలుగ క్రి.విశ. ద్రు. అకస్మికంగ. శుక. 2.215; విశ. 1. అధికంగా. గంధ. 78; 2. గందరగోళంగా. గగ్గోలు వడు రూ.చూ. గగ్గోడుపడు. అ.క్రి. కలగు. కవిరాజ. 3.14. గగ్గోలువుట్టు అ.క్రి. గోలఅగు. సీలా. 3.55. గగ్గోలుపెట్టు స.క్రి. కలచు. బెదరించు. గగ్గోలువడు(-పడు) రూ.చూ. గగ్గోడుపడు. అ.క్రి. 1. క్షోభపడు, కలతనొందు. విష్ణుపు. 3.12. అతిశయించు. కువ.చ. 4.92.

గంగ¹ విశ. పెద్ద క్రి.విశ. ద్రు. బొత్తిగా.

గంగగిన్నె వి. గంగసేరేరు. గంగచిప్ప వి. పెద్ద ముత్యపుచిప్ప. గంగడోలు వి. 1. ఆవులకు, ఎద్లకు మెడ కింద వేలాడే పెద్దతోలు. హరి. పూ. 5.142; 2. పెద్ద డోలు. ఆం. భా. 3.47. క. గంగదొవల్. గంగసేరేడు వి. ఒకరకం నేరేడుచెట్టు. గంగపెట్టె వి. విరదాళ్ళు ఉంచి కొలువుల్లో పూజించే, పల్లెల్లో అల్లిన పెట్టె. గంగరాయి వి. 1. ఆములో రెండు పొవ్వలకు మధ్యనిలిపిన నిలువు రాయి; 2. బావి అడుగుభాగం కట్టుబడికి వాడేరాయి. గంగరావి¹ వి. వృక్షవిశేషం, బ్రహ్మదారువు. ఆం.భా. 2.42 (Michelia champaca); గంగరావి² వి. గంగరేగు చెట్టు, ముదురు ఎరుపు రంగు కలవనిచ్చే ఒకరకం చెట్టు (Thespesia populnea), గంగరేగు రూ. చూ. గంగరేను¹. వి. 1. వృక్షవిశేషం, పెద్దరేగు. ఆం. భా. 2.45 (Zizyphus Jujuba.); 2. అందం కోసం పెంచే పెద్దచెట్టు (Thespesia populneacan). గంగరేను¹ రూ. గంగరేగు, గంగరేని. వి. వృక్షవిశేషం, పెద్దరేగు. కాశ. 3.69 (Zizyphus jujuba). గంగరేను² వి. గంగరావి చెట్టు, ముదురుఎరుపురంగు కలప నిచ్చే ఒకరకం చెట్టు (Thespesia populnea). గంగరేని రూ.చూ. గంగరేను¹. వి. గంగరేగుచెట్టు. గంగరేవాకు చూ. గంగరేగు. వి. పసుప్పచ్చటి పూలు, గోధుమ పన్నె గరకుబెరడుగల చెట్టు. గంగవాడిజల్లు. వి. గుర్రం ఆభరణ విశేషం, గంగవెర్రి రూ.చూ. గంగవెట్టి. వి. ఒకరకం నరాలజబ్బు. గంగవెట్టి రూ. గంగవెర్రి. వి. గంగమ్మ వెర్రి. గంగవెట్టులు వి.బ.వ. మితంలేనంత తీవ్రత. గంగవెట్టులెత్తు అ.క్రి. అత్యావేశపూరితుడగు. గంగనరంకమ్మి వి. ఒకరకం పెద్దకమ్మి. గంగనరంచీర వి. అంచుల్లో ఎరుపు (తాకీ) మధ్య నీలిపెట్టినేసిన ఒకరకం చీర. గంగపానివడ్లు వి.బ.వ. ఒకరకంవడ్లు. గంగసిందూరము వి. బొట్టుపెట్టుకోడానికి ఉపయోగించే ఒకజాతి సిందూరం.

గంగ[2] వి. నీరు.
నం. గంగా. ఒకనది, ప్రవాహం, నది.
క. గంగె. నీళ్ళు. గంగానది ; త. కంకై.
<నం. గంగా (అర్థవిపరి.).
గంగజాతర వి. వర్షంకోసంచేసే గంగాదేవిపూజ. గంగవమ్మ రూ.చూ. గంగమ్మ. ఒకగ్రామదేవత. నీలా. 1.113. గంగమరు(గులు వి.బ.వ. గంగలోని నురుగుల లాగఉండే భక్ష్య విశేషం. ప్రభు. 4.150. షు. 19పం. గంగపాయల (కూర) రూ. గంగపాయిల (-కూర) వి. తెలంగాణాలో విస్తారంగా ఉపయోగించే ఆకుకూర. (Partulasa oleracea Lim); గంగపాయిలు (-కూర) రూ.చూ. గంగపాయల (కూర). వి. తెలంగాణాలో విస్తారంగా ఉపయోగించే ఆకుకూర. గంగపాలగు అ.క్రి. నశించు. గంగపాలు చేయు స. క్రి. సర్వనాశనంచేయు. గంగపావలి చూ. గంగపాయల (కూర). వి. తెలంగాణాలో విస్తారంగా ఉపయోగించే ఆకుకూర. గంగబాన వి. హరిజనులు వాడే అరివేణి బాన. గంగభరాయించు స.క్రి. కల్లుతాగు. గంగమయిల రూ. గంగమైల. వి. 1. నలుపు ; 2. పసుపుకలిసిన రంగుకలది. గంగమయిలావు రూ. గంగమైలావు. వి. నలుపు, పసుపు వర్ణంగల ఆవు. గంగముట్టు స. క్రి. నీరుముట్టు. గంగమూకటి వి. బండారుమూకుడు, జాతర్లలో బండారు పోసిపెట్టేమట్టి మూకుడు. గంగమైల రూ. చూ. గంగమయిల. వి. ఒకరకం కపిలవర్ణం. గంగమైలావు రూ. చూ. గంగమయిలావు. వి. పసుపు నలుపు కలిగినరంగు కల ఆవు. గంగమ్మ రూ. గంగవమ్మ, గంగానమ్మ, గంగారమ్మ. వి. 1. గంగానది. భీమ. 4.175 ; 2. గ్రామదేవత. <నం. గంగా+అమ్మ గంగలో(గలుపు స.క్రి. వ్యర్థంచేయు, పాడుచేయు. గంగలో(దోలు (-తోలు) స.క్రి. వదిలివేయు.

గంగ[3] వి. ఉత్తరదిక్కు.
గంగమొగరం వి. శాస్త్రపద్ధతిలో చెక్కి గృహనిర్మాణానికి ఓం ప్రథమంలో ఈశాన్యంమూలను పాతేకొయ్య.

గంగాజలాలు వి.బ.వ. అక్కుళ్ళు, ఒకరకంవడ్లు.

గంగాధరంచు వి. నాలుగురంగులు పెట్టినేసిన ఒకరకం అంచు.

గంగానమ్మ రూ.చూ. గంగమ్మ. వి. 1. గ్రామదేవత ; 2. గయ్యాళి, గంపగంగానమ్మ ; 3. నీలితొట్లదగ్గర, గోడల మీద పెట్టిన బొట్టు, అమ్మవారిగుర్తు.
గంగానమ్మచీర వి. ఒకకమ్మితొగరు, మరొకటి నీలి రంగుల్లో పెట్టినేసిన చీర.

గంగాబొండము చూ. గంగ[3]. వి. నీళ్ళు ఎక్కువగా ఉన్న ఒక రకం కొబ్బరిబొండం.

గంగాభాగీరథీసమానాలు చూ. గంగ[2]. వి. వితంతువులను ప్రస్తావించేటప్పుడు, వారికి ఉత్తరాలు రాసేపట్ల పేరుకి ముందు ఉపయోగించే పలుకుబడి. పవిత్రురాలని భావం.
నం. గంగాభాగీరథీసమానా-గంగతోసమానమైనస్త్రీ.
<నం. గంగాభాగీరథీసమానా + ఆలు (అర్థవిపరి.).

గంగారమ్మ రూ.చూ. గంగమ్మ. వి. గంగానమ్మ, గ్రామదేవత.

గంగాళం రూ.చూ. గంగాళము. వి. 1. నీళ్ళు నిల్వచేసుకోడానికి వాడేమట్టిపాత్ర ; 2. పెద్దరాగిపాత్ర.

గంగాళచిప్ప వి. ముత్యపుచిప్ప.

గంగాళము రూ. కంగాళము, గంగాళం. వి. 1. భోజనపాత్రం. వేంక. పంచ. 4.456 ; 2. మూతివెడల్పున్న పెద్దపాత్ర. శుక. 3.103. అం. భా. 2.246.
హిం. గంగాల్. నీళ్ళుపోసుకొనే పెద్దపాత్ర ; మరా. గంగాళ్. వృత్తాకారంగా ఉన్నలోహపాత్రం.
క. గంగాళ్. భోజనపాత్రం, మూతివెడల్పున్న పెద్దపాత్ర.
<మరా. గంగాళ.

గంగావతరణము వి. ఆభరణ విశేషం. ద. హిం. శా. సంపు.10. శా. సం. 431.
<నం. గంగావతరణ- (అర్థవిపరి.).

గంగి వి. 1. సాధువైనఆవు. బసవ. 3.413 ; 2. గంగిరెద్దు ; 3.యజ్ఞానికి తగినది ; 4. గంగమ్మ ; విశ. 1. పూజ్యమైన. భాగ. 9.246 ; 2. సాధువైన. కళా. 7.30.
క. గంగె గంగమ్మ. సాధువైనఆవు, పవిత్రగోవు.
గంగికుత్తి వి. సాధువైనఆవు. భాగ. 9.246. గంగిరెద్దవా(డు వి. గంగిరెద్దులను ఆడించేవాడు. గంగిరెద్దు రూ. గంగెద్దు. వి. గంగెద్దు, దేవవృషభం, దానరులు అలంకరించి ఆడించే ఎద్దు. రామలిం. శ. 10. గంగిరెద్దువేషము వి. ఆడంబరమైన వేషం, గంగిరెద్దుసొమ్ములు వి.బ.వ. ఆడంబర సూచకాలు. కుక్కు. 59. గంగులు వి.బ.వ. ఆవులు. గంగెద్దు రూ.చూ. గంగిరెద్దు. వి. 1. దేవవృషభం, దానరులు అలంకరించి ఆడించే యెద్దు ; 2. అన్నిటికీ తలఊచేవాడు, పల్లెటూరి మనిషి, పట్టివేషాడంబరం కలవాడు. గంగెద్దుచేప వి. మత్స్యవిశేషం. గంగెద్దువాట వి. బాలక్రీడా విశేషం. హంస. 3.146.

గంగిరేగుచెట్టు చూ. గంగరే(గు. వి. పెద్దకాయలుకాసేరేగుచెట్టు

గంగిరేణి వి. రేగిజాతికి చెందినముళ్ళ చెట్టు.

గంగురు వి. పచ్చనిపూలు పూసే వైద్యంలో ఉపయోగపడే ఒకమొక్క. (Caseniatomentosa).
గంగురుచెట్టు వి. వృక్షవిశేషం.

గంగులు చూ. గంగి.

గంగెద్దు చూ. గంగి.

గంగెద్దుచేప చూ. గంగి.

గంగెద్దువాట చూ. గంగి.

గంగ్గా అవ్య. కాబట్టి.

గచ్చ[1] రూ.చూ. గ్రచ్చ. వి. పసుప్పచ్చపూలు, గుండ్రంగాలేత బూడిద రంగులో ఉండేకాయలుగలముళ్ళమొక్క. వేమ. 2.7 (Caesalpina bonducellaflem).
క. గజుగ, గజ్జుగ ; త. కఴల్, కఴిచ్చి, కఴన్-కాయ్-కెచ్చక్కాయ్.

గచ్చకలరు వి. నిమ్మెంటురంగుమాదిరివన్నె, గచ్చకాయ రంగు. గచ్చకాయ వి. యక్షాక్షి, శలాటువు. త. కెచ్చక్కాయ్. గచ్చకాయ. గచ్చకాయరంగు వి. లేతబూడిదవన్నె. గచ్చకాయరంగురాయి వి. ఎర్రమొరంరాయి, సున్నపురాయి. గచ్చకాయలకుండ వి. వాగుడుకాయ, గయ్యాళి. గచ్చకాయలాట వి. బాలక్రీడావిశేషం. గచ్చకాయలు వి.బ.వ. బాలక్రీడా

విశేషం. ప్రబంధ. 613. గచ్ఛతీ(గ వి. లతా విశేషం.
గచ్ఛ² వి. గురుపరివారం, జైనాచార్యుని శిష్యవర్గం.
గచ్ఛంగి వి. పొదవైన ముళ్ళుకలిగిన ఒకచెట్టు, దంతిచెట్టు. (Gymnosporia montana).
గచ్చు¹ వి. 1. కాంతి. హరి. పూ. 6.116 ; 2. కట్టుబడికి పనికి వచ్చే ఇసుక కలిపిన సున్నం. మను. 5.40 ; 3. బంగారం, సున్నం మొ. వానిపూత. ఆము. 4.58 ; 4. నీళ్ళుతోడు కోడానికి కట్టిన తొట్టి.

క. గచ్చు. సిమ్మెంటు, గార.

హిం. గచ్. గార, సున్నం ; మరా. గచ్చి. సున్నపు నేల ; ఉ. గచ్. సున్నంచేసిననేల ; పార. గచ్. చూర్ణ లేపనం, సున్నపునేల.

< ఉ. గచ్.

గచ్చుకటకం వి. సున్నపుకట్టుబడి. గచ్చుకొను¹ అ.క్రి. అంటివుండు. గచ్చుచేయు స.క్రి. సున్నంచేగారచేయు.
గచ్చు² రూ. గ్రచ్చు. వి. 1. కపటం ; ప్రబంధ. 780 ; 2. దంభం, డాబు. వేణు.శ. 17 ; 3. అబద్ధం. విశ. మింగబడిన, కొతుకు. ఆం.భా. 1.118.

సం. గ్రస్త-. మింగబడిన.

< సం. గ్రస్త-.

గచ్చుకొను² స.క్రి. 1. పట్టుకొను ; 2. వాయురోగం, మొ. వానిచే బిగిసికొను. గచ్చుగ క్రి. విశ. ద్రు. కపటంగ. హంస. 2.124. గచ్చుతనము వి. నటన, టక్కరితనం. గచ్చువడు రూ.చూ. గచ్చువడు. అ.క్రి. 1. లోపించు ; 2. తగ్గు. గచ్చుపిచ్చగు అ.క్రి. అస్తవ్యస్తమగు. గచ్చులాడి వి. 1. స్త్రీ. అహల్యా. 1.72 ; 2. మాయలాడి అయిన స్త్రీ. లక్ష్మి. వి. 2.76. గచ్చులిడు స.క్రి. బడాయిచెప్పు. < గచ్చు² + - లు + ఇడు. గచ్చువడు (- వడు) రూ. గచ్చువడు. అ.క్రి. 1. లోపించు. శివలీలా. 2 ; 2. తగ్గు. గచ్చువిచ్చగు అ.క్రి. 1. కార్యం వికలమగు ఆం. శే. 9 ; 2. వికలమగు. కృష్ణ. వి. 3.39. < గచ్చు² విచ్చు + అగు. గచ్చువిచ్చు వి. 1. కలత ; 2. తారుమారు.
గజ విశ. పెద్ద. పండి. చ. 5.358.

సం. గజ-. ఏనుగు.

< సం. గజ-.

గజబిన్ని వి. దంతిమొక్క, ముళ్ళుకలిగిన ఒకమొక్క (Gymmosporia moutana). గజదండ వి. మల్ల విద్యావిశేషం, పన్నెండు దండల్లో ఒకటి. హంస. 1.206. గజదొంగ వి. పెద్దదొంగ, గొప్పదొంగ, జగదొంగ వర్ణవ్య త్యయంవల్ల గజదొంగ అయింది అని కొందరు. గజనిమ్మ వి. 1. పెద్దనిమ్మ, లకుచం. ఆం. భా. 2.42 (Citrus pennisesiculata) ; 2. కడప ప్రాంతంలో చీనీ అనే మేలుజాతి తియ్యనిమ్మ ; 3. పొడవైన నిమ్మ, కోలనిమ్మ ; 4. పెద్ద నిమ్మకాయ, కర్నెకాయ. గజ బొంకు వి. పెద్ద అబద్ధం. గజబొంకు బొంకు స.క్రి. పచ్చి అబద్ధమాడు. గజముచ్చు రూ. గజిముచ్చు వి. కొల్లగాడు, పెద్దదొంగ. గజయీ(త (- ఈత) రూ. గజీత. వి. గొప్ప ఈత. గజీత రూ.చూ. గజయీ(త. వి. గొప్పఈత.
గజం¹ రూ.చూ. గజము¹ వి. 1. మూడు అడుగులు ; 2. గజం పొడవుండే కొలతబద్ద ; 3. లావాటి చువ్వ.

గజంరాయి వి. గోడలు కట్టేటప్పుడు చిన్న ఇటికలను, రాళ్ళను మధ్య ఉంచి సందులు తప్పించి పక్కల మూలల్లో బలం కోసం ఉంచే పొడుగాటి పెద్దరాయి. గజంసద్ద వి. గజం పొడవు కంకి ఉండే సజ్జరకం. గజంకట్టె వి. గజం పొడుగున్న బద్ద. గజంక్రర వి. గజం పొడుగున్న బద్ద. గజంచెక్క వి. గజం పొడుగున్న బద్ద. గజందబ్బ రూ. గజం బద్ద, గజెందబ్బ. వి. గజం పొడుగున్న బద్ద, గజంబద్దయొక్క వర్ణవ్యత్యయ శబ్ద రూపం. గజంపుల్ల వి. గజం పొడుగున్న బద్ద. గజంబద్ద రూ.చూ. గజందబ్బ. వి. కొలతకు, సున్నం పూత సమమట్టంలో ఉంచేందుకు బేల్దారులువాడే సాధనం.
గజం² వి. అడ్డచీల, ఏతపుబొక్కెన చెవికట్లగుండా దూర్చే ఇనపచువ్వ.
గజగజ వి. వణకడంలోని ధ్వన్యను కరణం. నవనాథ. 3.226. పు. 17 పం.

గజగజలాడు అ.క్రి. భయంచే వణకు.
గజను రూ.చూ. గజము². వి. 1. మోనం ; 2. డాబు.
గజపతిలాగీలు వి.బ.వ. ధాన్యవిశేషం. ప్రబంధ. 112.
గజపునుడి వి. మూపురం మీద ఉండే నుడి.
గజము¹ రూ. గజం¹. వి. 1. ఇనపసలాక, తుపాకిలో మందు దట్టించే ఇనపకడ్డీ. 2. మూడు అడుగుల కొలత.

నే. గజ్. పెదల్పు. ఇనపసలాక ; హిం. ఉ. గజ్. మూడడుగుల కొలపరిమాణం.

క. గజ. రెండడుగుల కొలపరిమాణం, కొలబద్ద, మూడడుగుల కొలపరిమాణం, ఇనపసలాక ; త. కచమ్.

< ఉ. గజ్.

గజాలగేటు వి. ఇనపకమ్ములతో తయారైనగేటు.
గజము² రూ. గజను. వి. మోనం.
గజరా వి. చేతికి వేసుకొనే పూలకంకణం.

నే. గజరా. పూలగుత్తి. హిం. గజ్రా. పూలదండ.

< హిం. గజ్రా.

గజరుగజరులుపోవు (- పోవు) అ.క్రి. 1. పులకరించు. ప్రబోధ. 3.46 ; 2. నలిగిపోవు.
గజవాళము వి. ఒక దినుసుబట్ట.
గజస్నానము వి. వ్యర్థం.

సం. గజస్నాన-. ఏనుగుస్నానం.

< సం. గజస్నాన -. (అర్థవిపరి.).
గజాలగేటు చూ. గజము¹.
గజాలు వి.బ.వ. దవడకీళ్ళు.
గజిబిజి రూ. గసిబిసి. వి. 1. తమకం, ఉద్రేకం. భార. విరా. 3.131 ; 2. క్షోభం, కలత, కలవరం. భార. భీష్మ. 2.33 ; 3. మ్లానత, వాడిపోవటం. హరి. ఉ. 5.270 ; 4. సందడి, ప్రాణి సమీపధ్వని. కళా. 8.73 ; 5. పీడ, బాధ.రాజ.చ. 3.83 ; 6. అల్లరి. శశా. 5.127 ; 7. దైన్యం. విశ. 1. కలవరమొందిన. భాగ. 8.534 ; 2. పోయిన. నరస. 2.76 ; 3. నలగిన. కువ. చ. 3.54.

క. గజి, గజిబిజి. అస్తవ్యస్తం, కలత, కలవరం.

గజిబిజిచేయు స.క్రి. గందరగోళంచేయు. కాశీ. 6.179. గజిబిజించు అ.క్రి. కలవరపడు, కలతపడు. ఉ. హరి. 3.78; స.క్రి. గడబిడచేయు. ద్వి. భాగ. 3.51. గజిబిజిపడు అ.క్రి. కలతనొందు. భాగ. 8.534. గజిబిజిపుట్టు అ.క్రి. గందరగోళమగు. పండి. ద. 4.198. గజిబిజియగు (-అగు) అ.క్రి. కలవరమగు.

గజిముచ్చు రూ.చూ. గజముచ్చు. వి. గరిడిముచ్చు, పెద్ద దొంగ.

గజీక చూ. గజ.

గజెం చూ. గజం¹. వి. 1. ఊడ్తను నిలబెట్టే తాడుతో బిగించటానికి నేలలో పాతిన ఇనపగూటం; 2. మగ్గం గుంటలో పావు చెక్కల బిగింపుకు వేసిన అడ్డపుల్ల; 3. ఎదురుదోనె బెజ్జంలో దూర్చే ఇనపగూటం; 4. రంగుల అద్దకంలో నూలు లడీలు తగిలించే ఇనపఊచ.

గజెంకొయ్య వి. అనుపోసిన నూలు (పడుగు) గజం పొడుగు ఎక్కువరావటానికి బిగించిన కొయ్య. గజెంగుర్తు వి. అచ్చుతికిన పడుగుమీద, కొలతలనుబట్టివేసిన గుర్తు. గజెందబ్బ రూ.చూ. గజందబ్బ. వి. అచ్చుతికిన పడుగు మీద గుర్తులుపెట్టటానికి కొలత చూచుకొనే బద్ద.

గజేంద్రంపేటు వి. అంచులో ఏనుగులబొమ్మలు వరసగా నేసిన డిజైను.

గజ్జ వి. తొడసందు, వంక్షణం. భాస్క.రా.సుందర. 308.

క. గెజ్జె. తొడసందు, వంక్షణం.

గజ్జదుముకు వి. మల్ల విద్యావిశేషం. ప్రబంధ. 78.

గజ్జి వి. కచ్చువు, తీటకురుపు. ఆం.భా. 2.129.

పో.చూ. సం. ఖర్జూ; కచ్ఛూ. చర్మరోగ విశేషం. ప్రా. కచ్చు, కచ్చూ; పా. కచ్చు.

క. కజ్జి, గజ్జి; కొడ. కజ్జి; తు. గజ్జి; కుఇ. కసె; పర్జి. క్జ; కుయి. ఖ్సా.

<ప్రా. కచ్చు.

గజ్జిగాడు వి. వదలకుండా వెంటతగిలేవాడు. గజ్జిపట్టు అ.క్రి. గజ్జికురుపులులేచు.

గజ్జికట్టు రూ.చూ. గజ్జెకట్టు. స.క్రి. నాట్యం నేర్చుకోడానికి ప్రారంభించు.

గజ్జియ రూ.చూ. గజ్జె. వి. క్షుద్ర ఘంటావిశేషం, ఒకరకం చిన్న గంట. ద్వి. పరమ. 1. 34 పు.

గజ్జిరాయి పో.చూ. గజ్జి. వి. 1. గరుసురాయి (Calcite Kantar); 2. మేగ్నెటైట్ అని సాంకేతికంగా పిలవబడే నల్లని ఇనపఖనిజంతో కలిపిన 'క్వార్ట్జ్' రాతిభేదం.

గజ్జిరాయిగుండు వి. దండెదగ్గర పడుగులో దూర్చిన చువ్వకిందికి జారకుండా దారంకట్టి, దండె అవతలకు వేలాడదీసిన గుండ్రటిరాయి.

గజ్జు వి. 1. మదం, మత్తు, గర్వం. పాండు. 4.37; 2. ఆధిక్యం; 3. అవసరం; 4. ధ్వన్యనుకరణ శబ్దం.

సం. గర్జా. గర్జన; ప్రా. గజ్జ-.

<ప్రా. గజ్జ-.

గజ్జుగెలయు అ.క్రి. కుదించు, పొగరెక్కు. సాంబో. 1.177. గజ్జుపట్టు అ.క్రి. గర్వించు, మదించు. ప్రభు. 4.13. గజ్జుమను అ.క్రి. భయపడు. గజ్జురేగు అ.క్రి. మదించు. పాండు. 4.37. గజ్జులాడు వి. గర్వి. మదించిన వాడు. హర. 7.61.

గజ్జురము రూ.చూ. కజ్జురము. వి. ఖర్జూరము (Phoenix dactylibera phoenix paludosa).

గజ్జె రూ. గజ్జియ. వి. 1. క్షుద్ర ఘంటావిశేషం, ఒకరకం చిన్నగంట; ఉ.రా. 1.184; 2. మువ్వ ఆకారంలో నేసిన డిజైను; 3. గూన మూతిదగ్గరచేసిన నగిషీపని.

సం. గర్జిత-. ధ్వనించేది; ప్రా. గజ్జియ. ధ్వని చేసేది.

క. గెజ్జె; కొడ. గజ్జె; తు. గజ్జి, గజ్జె; త. కచ్చై, కెచ్చమ్; మ. కెచ్చ; కోట. గెజ్.

<ప్రా. గజ్జయ.

గజ్జెకట్టు రూ. గజ్జికట్టు. స.క్రి. నాట్యం నేర్చుకొను. గజ్జెగొలుసు వి. స్త్రీల కాలిపట్టా, పాజేబులు. గజ్జెగోపురం వి. గజ్జెపలక (ఒకరకం చేతిమగ్గం పలక) కు మధ్యలో ఎత్తుగా ఉన్న భాగం. గజ్జెపలక వి. ఒకరకం చేతిమగ్గం పలక. గజ్జెపూతంచు వి. గజ్జెల పువ్వుల ఆకారాల్లో డిజైను నేసిన అంచు. గజ్జెలకడవ వి. పై అంచుకు పూసలు పెట్టిన మట్టిపాత్ర. గజ్జెలకాడ వి. గిలిగిచ్చచెట్టు (Crotolaria Sericea, Rty, Crotolaria, Verracosa. Sinn); గజ్జెలకుండ వి. పై అంచుకు పూసలుపెట్టిన మట్టిపాత్ర. గజ్జెలగుఱ్ఱము వి. 1. తగతిరిగే భోగంసాని; 2. ఎవరిని లెక్కచేయకుండా మాట్లాడే స్త్రీ; 3. సందడిచేసే వ్యక్తి. గజ్జెలవడ్డాణ వి. స్త్రీలు మెడకు గుత్తంగా ధరించే నగ. గజ్జెలపేటు వి. అంచులోనేసే గజ్జెలవరస డిజైను. గజ్జెలాకు వి. గిలిగిజ్జచెట్టు గజ్జెల్తొట్టి వి. అంచుకు పూసలుపెట్టిన పూల తొట్టి.

గజ్జెకాయ రూ.చూ. కజ్జికాయ. వి. ఒకరకం తీపిపిండి వంట.

గజ్జెలచెక్క వి. గొడుగు చెక్కకూ ఉత్తరానికీ మధ్య వేసే చెక్క.

గంజ¹ వి. కృషికి యోగ్యమైన భూమి.

హిం. ఉ. గంజ్. ధాన్యపుబజారు.

గంజ² రూ.చూ. గంజరి. వి. జనపమొక్క, నారకోసం పెంచబడే మొక్క (Canbissativa).

గంజటిక చూ. గంజి¹.

గంజన వి. బాలక్రీడావిశేషం.

సం. ఖంజన-. కుంటుతూ నడవటం; ఖంజపాద-. ఒక కాలితో కుంటడం. ప్రా. ఖంజ-. కుంటుపడు; ఖంజి. కుంటటం.

<సం. ఖంజన-.

గంజనగాలు (-కాలు) వి. బాలక్రీడావిశేషం. ఆం.భా. 2.307.

గంజమ్మవారు చూ. గంజి¹.

గంజరి రూ. గంజ². వి. జనపమొక్క, నారకోసం పెంచబడే మొక్క (Canabissativa).

గంజలము వి. పంచితం, మూత్రం.

గంజా రూ.చూ. గంజాయి. వి. 1. మత్తు కలిగించే ద్రవ్య

విశేషం. కువ.చ. 1.41 ; **2.** గంజాయిమొక్క ; **3.** గంజాయిమొక్క ఆకు.

గంజాంముసలమ్మ వి. మహామారి.

గంజాయి రూ. గంజా, గంజావి, గెంజాయి. వి. **1.** గంజాయి పత్తిరితో చేసే పదార్థం, భంగు. శివరా. 3.62. ద్వి. హరిశ్చ. 2.188, 1451 ; **2.** గంజాయిచెట్టు ఆకు. ఆం. భా. 2.41 , **3.** కైపు పుట్టించే ఆకులున్న ఒకరకం మొక్క. ఆం.భా. 2.78.

హిం.ఉ. ఘంజా.

క. *గంజి*. గంజాయి ; త. *కంచా* ;

< ఉ. ఘంజా.

గంజాయిచెట్టు వి. కైపుకలిగించే పత్రి కల్గిన ఒకరకం మొక్క.

గంజారుదాక చూ. గంజి[1]. రూ.చూ. గంజేర్దాక. వి. గంజి వార్చుకోడానికి వాడే మట్టిపాత్ర.

గంజార్పటిక చూ. గంజి[1].

గంజావి రూ.చూ. గంజాయి. వి. కైపుకల్గించే మత్తుపదార్థం.

గంజి[1] రూ. గెంజి. వి. **1.** అన్నంవార్చిన రసం. ఆము. 6.85 ; **2.** చింతగింజలు పిండి ఉడకబెట్టి వార్చిన నీళ్ళు.

క. *గంజి*, అన్నరసం ; కొడ. *కంజి* ; తు. *గంజి* ; త. *కంచి* ; మ. *కన్ని*. కోట. *కఙ్ని* ; తొ. *కొజ్*.

పో.చూ. సం. కాంజిక-కాంజి, కాంచిక-. అన్నం వార్చినగంజి.

హిం. *గంజే*.

గంజటిక రూ. గంజిఅటిక. వి. గంజివార్చడానికి చిన్న దబరాలాగ ఉండే మట్టిపాత్ర. < గంజి[1] + అటిక. **గంజమ్మవారు** వి. పెద్దబొబ్బలు లేచేస్ఫోటకం వంటి వ్యాధి. **గంజార్పటిక** వి. గంజివార్చడానికి చిన్న దబరాలాగ ఉండే మట్టిపాత్ర. **గంజిఅటిక** రూ.చూ. గంజటిక. వి. పడుగుకు పెట్టటానికి గంజిపోసుకొనే ఒకరకం మట్టిపాత్ర. **గంజిఅలుకు** వి. సరిచేసేటప్పుడు, పడుగుబాగా బిరుసెక్కటానికి పైన చిలికిన గంజి. **గంజికాలు** వి. వంచినకాలు. **గంజికావడి** వి. కుర్రవాణ్ణి చెరోరెక్క పట్టుకొని ఎత్తటం. **గంజికుండ** వి. **1** పల్లనీళ్ళు పోసిపెట్టడానికి వాడే బుంగమూతి మట్టి కుండ ; **2.** గంజితియ్యటానికి అన్నంవండే కుండ ; **3.** గంజిపోసుకొనే మట్టిపాత్ర. **గంజికూడు** వి. పలచగా ఉడకబెట్టిన పిండి. **గంజికొట్టు** స.క్రి. పట్టాలువేసే నార పడుగుకు చింతగంజి పట్టించు. **గంజిగడ్డ(లు)** వి.(బ.వ). పడుగుకుపెట్టే గంజి తయారుచెయ్యడానికి పనికివచ్చే ఒక రకం దుంప(లు). **గంజిగుడ్డ** వి. **1.** పడుగు తడపడానికి గంజిలో ముంచిన గుడ్డ ; **2.** గంజిపోసితోమే గుడ్డ. **గంజిగుండ్ర** వి. గంజిపోసుకొనే మట్టిపాత్ర. **గంజిగురిగె** వి. గంజిపోసుకొనే మట్టి పిడత. **గంజిగుల్ల** వి. నీటిబుగ్గలాగ లేచే బొబ్బ. **గంజిగూన** వి. గంజిపోసుకొనే తొట్టి. **గంజిగోలెం** వి. గంజిపోసుకొనే మట్టి తొట్టి. **గంజిచట్టి** వి. ఒకరకం మట్టి పాత్ర. **గంజిచిప్ప** వి. గంజిపోసుకొనే చిప్ప. **గంజితట్టు** స.క్రి. అంబలిపిడచతో, ఉన్నిపడుగుకు (చింతగింజల) గంజిపట్టించు. **గంజితరక** రూ. గంజితొరక. వి. గంజిమీది మీగడ వంటి పదార్థం. **గంజితీడు** రూ. గంజితీర్చు. స.క్రి. గంజి పెట్టిన పడుగును పాయలు పాయలుగా తీసి చేత్తో రుద్దు. **గంజితీర్చు** రూ.చూ. గంజితీడు. స.క్రి. గంజిపెట్టిన పడుగును పాయలు పాయలుగా తీసి చేత్తో రుద్దు. **గంజితొట్టి** వి. గంజిపోసుకొనే మట్టిపాత్ర. **గంజితొరక** రూ.చూ. గంజితరక. వి. గంజిమీది మీగడ. **గంజిదుంగ** వి. గంజిపెట్టడానికి, చుట్టిన పడుగు వేసుకొనే కొయ్య. **గంజిపలక** వి. పడుగు పెట్టుకొనే కొయ్య ముక్క. **గంజిపిడచ** వి. **1.** పడుగు తడపడానికి, గంజిలో ముంచిన గుడ్డ ; **2.** నేతనేసేటప్పుడు బట్టముందు భాగం (వాయి) బిరుసెక్కటానికి గంజిపూసే గుడ్డ ; **3.** గంజిపిడచ పెట్టుకొనే చిన్న మట్టి పాత్ర. **గంజిపీచు** వి. నేతనేసేటప్పుడు, బట్టముందు భాగం (వాయి) బిరుసెక్కటానికి గంజిపూసేకుంచె, కొబ్బరిపీచు. **గంజిపూత** వి. పడుగుకు గంజిపట్టించడం. **గంజిపెట్టు** స.క్రి. గంజిపిడచతో, పడుగుకు గంజి పట్టించు. **గంజిపొక్కు** వి. పొక్కినపొక్కు. **గంజిబండ** వి. గంజి అంబలి మొ. వాటితో పడుగు తడపడానికి పరచినరాయి. **గంజిబద్దె** వి. పడుగు తడపటానికి గంజిలోముంచిన గుడ్డ. **గంజిబాన** వి. పడుగు పెట్టే గంజిపోసుకొనే మట్టిపాత్ర. **గంజిబుగ్గి** వి. పొక్కిన పొక్కు. **గంజిబొప్పె** వి. ఒకరకం మట్టిపాత్ర. **గంజిమట్ట** వి. నేతనేసేటప్పుడు బట్టముందు భాగం (వాయి) బిరుసెక్కటానికి వాడే గంజిపూసే తాటిమట్ట (కుంచెమాదిరిది). **గంజిమండిగె** రూ. గంజిమండ్రిగ. వి. వెడల్పు మూతిగల గుండ్రటిమట్టిపాత్ర. **గంజిమండ్రిగ** రూ.చూ. గంజి మండిగె. **గంజిమూకుడు** రూ. గెంజిమూకుడు. వి. గంజివార్చే మూకుడు. **గంజిమొద్దు** వి. గంజిపెట్టటానికి, చుట్టిన పడుగు వేసుకొనే కొయ్య. **గంజిపాదు** స.క్రి. సరిచేసేటప్పుడు గంజిపెట్టిన పడుగుకు చేత్తో దూసి పిడుచు.

గంజి[2] రూ. గంజు[3]. వి. వ్యాపారకేంద్రం.

హిం.ఉ. పార. *గంజ్*. ధాన్యంబజారు.

గంజిపా రూ.చూ. గంజీఫా. వి. ఒకరకం చీట్లాట.

గంజివంకాయ వి. వంకాయల్లో ఒకరకం.

గంజివాటం రూ.చూ. గందెవాటు. వి ద్వారం కొయ్యచట్రం.

గంజీఫా రూ. గంజిపా. గంజూఫ. వి. ఒకరకం చీట్లాట.

గంజీఫాచీట్లు వి.బ.వ. ఆడేచీట్లపేకలు.

గంజు[1] వి. **1.** పెద్దపాత్ర ; **2.** వెడల్పుమూతఉన్న ఇత్తడి గిన్నె ; **3.** నూలుకండెలు వేసుకొనే ఇత్తడిపళ్ళెం.

క. *గంజు*. ఇత్తడిలేక రాగితోచేసిన గుండ్రటి గిన్నెలు. ఒకదాని మీద ఒకటి పేర్చడానికి వీలుగాఉంటాయి.

హిం. *గంజియా*. నిల్వచేయడానికి ఉపయోగించే మట్టి పాత్ర.

గంజు[2] వి. పశువులమూత్రం.

క. *గంజల*, *గంజళ*. గుర్రాలు, ఏనుగులు, గాడిదెలు, గొర్రెలు, మేకలు మొ. వాటిమూత్రం.

గంజు[3] రూ.చూ. గంజి[2]. వి. కూరలు మొ. అమ్మేవీథి, బజారు.

గంజూఫ రూ.చూ. గంజీఫా. వి. పేకాటవంటి ఆట.

గంజెర వి. బంజరు నేలల్లోపెరిగే కలుపుమొక్క (Trianthemamonsgna).

గంజేరి వి. అడవిశాఖ, కలపగడ్డ రమారమి 20 అడుగులు ఎత్తు పెరిగే కాండం కలిగిపొదలా పెరిగేమొక్క. దీని దుంప విషప్రాయమైనది. కంచెకంపగా ఉపయుక్తం (Golria-superba).

గంజేరు రూ.చూ. కలిజేరు. వి. ఒకరకం కలుపుమొక్క.

గంజేర్దాక చూ. గంజి[1]. రూ. గంజారుదాక. వి. గంజివార్చుకోడానికి వాడేమట్టిపాత్ర.

గటక వి. **1.** జొన్నఅన్నం ; **2.** పిండితో చేసినజావ, లేపనార్థం నూరి ఉడికించినపిండి.

గటకచొప్ప వి. కంపలో ఉన్నగడ్డి.

గటంకుండ రూ. గటాకుండ, గటుక్కుండు, గట్కకుండ, ఘటంకుండ. వి. మూతి చిన్నదిగా, కొంచెం పొడవుగా, పొట్ట లావుగా, గుండ్రంగా, బుంగాకారంగా అడుగుసన్నంగా, కడ్డీఅంచుతో ఉండేకుండ.

గటనము వి. కూర్పు, కలయిక.

సం. ఘటన-. ప్రభుత్వం, కలగటం, కూర్పు.

<సం. ఘటన-.

గటబుడ్డి వి. మూతిచిన్నదిగా, కొంచెం పొడవుగా, పొట్టలావుగా, గుండ్రంగా, బుంగాకారంగా అడుగు సన్నంగా కడ్డీఅంచుతో ఉండేకుండ.

గటయించు స.క్రి. కూర్చు, రచించు. వేంక. ఆం. 0.32.

సం. ఘట్. కూర్చు, చేర్చు, అనుసంధించు.

<సం. ఘట్ + -. ఇంచు[3].

గటాకుండ రూ.చూ. గటంకుండ. వి. ఒకరకం కుండ.

గటు అవ్య. అటు, అతట్టు, అవైపు.

గటుక్కుండ రూ.చూ. గటంకుండ. వి. అన్నం వండడానికుపయోగించే మట్టిపాత్ర.

గటువు వి. కటువు.

గటె వి. ఘట్టం, సరుకులు కొనితెచ్చి అమ్మేచోటు, అంగడివీధి. ద. హిం. శా. సంపు. 10, సం. 489.

సం. ఘట్ట -. సుంకంపుచ్చుకొనేచోటు.

<సం. ఘట్ట-.

గట్కకుండ రూ.చూ. గటంకుండ. వి. మొక్కజొన్నల పిండిని పోసివంటచేయడానికి వాడేమట్టిపాత్ర.

గట్కపేర్పు వి. మొక్కజొన్నల పిండిని పోసి వంటచేయడానికి వాడేమట్టిపాత్ర.

గట్ట వి. సిద్దెనోటికి దట్టించేబిరడ.

సం. ఘట్ట-. రాపిడి.

<సం. ఘట్ట-.

గట్టం వి. చేత్తోడికెల్లు అద్దేటప్పుడు బట్టకు నునుపురావటానికి దిమ్మమీద కొట్టేకొయ్య.

గట్టన వి. గట్టించటం.

సం. ఘట్టన- ; ప్రా. *గట్టణ*-. గట్టించడం ; పా. ఘట్టణ ;

క. ఘట్టణె, గట్టి.

<సం. ఘట్టన-.

గట్టనచేయు స.క్రి. **1.** కుండరూపాన్ని తీర్చినతర్వాత గట్టిగా నున్నగా రావడానికి మూడోసారి నునుసలపతో కొట్టు ; **2.** దిమ్మనచేయు.

గట్టము విశ. గట్టి. కవిక. 2.100.

క. *గట్టి*. వి. గట్టితనం, బలం, ఒరుసుదనం.

గట్టాలు వి.బ.వ. బెల్లపుపాకంతో చేసిన తినుబండారం.

గట్టి విశ. **1.** నిశ్చితమైన, నిజమైన, కేయూ. 3.331 ; **2.** కర్కశమయిన, కఠినమైన, మృదువయిన. శృం. నై. 8.139 ; **3.** అధికమైన. విక్ర. 1.197 ; **4.** దిట్టమయిన. భాగ. 10.690 ; **5.** బిగువయిన, సడలని. మను. 3.83 ; **6.** గుల్లకాని, దట్టమైన. తరచైన. శుక. 2.24 ; వి. **1.** కఠిక. భార. విరా. 2.241 ; **2.** శౌర్యం. భార. విరా. 4.184 ; **3.** పిల్లలురానుకొనే చెక్కపలకల మీద బొగ్గు పొడిపసరు కలిపిపూసే పూత. శృం. నై. 8.770 ; **4.** పొల్లుకానిగింజ. దశా. 9.50 ; **5.** ధృతి, ధైర్యం. ఆం. నా. సం. 2.53 ; **6.** గట్టితనం, దృఢత్వం ; **7.** ఉచ్చైర్వాదంగలది.

క. *గట్టి*. గట్టితనం, బిరుసుతనం, దట్టం, గట్టివాడు ; తు. *గట్టి*, *గడుసు*. గట్టి ; త. కెట్టి. గట్టితనం, బలమైనది ; మ. కట్టి. గట్టిముద్దగా ఉన్నది ; కోట. కట్యీ. గట్టిముద్దగాఉన్నది.

గట్టికాల్వు వి. నల్లకాల్వుతో పాత్రలు కొంతతెల్లగా కాలినకాల్పు. **గట్టిగ** రూ.చూ. గట్టిగా. క్రి. విశ. ద్రు. **1.** స్పష్టంగా. కళా. 4.126 ; **2.** కదలకుండా, నిశ్చలంగా. కళా. 5.152 ; **3.** పూర్ణంగా. విష్ణుపు. 1.71 ; **4.** నిశ్చితంగా. హంస. 2.120 ; **5.** కఠినంగా. సీలా. 2.28. **గట్టిగా** రూ. గట్టిగ, ఘట్టిగా. క్రి. విశ. ద్రు. **1.** శ్రద్ధతో, సావధానంగా. పాండు. 5.50 ; **2.** బాగాఆనేటట్లు. దశా. 1.272 ; **3.** రూఢంగా ; **4.** బిగ్గరగా. **గట్టిచెర** వి. గట్టిఖైదు. **గట్టిచేయు** స.క్రి. నిశ్చితంచేయు. **గట్టితెందమువాఁడు** విశ. దీరుడు. **గట్టితనం** వి. సామర్థ్యం. **గట్టిదరి** వి. గట్టిగా ఉండేనేల. **గట్టిది** విశ. **1.** దట్టమైనది ; **2.** బిగువైనది ; **3.** కదలికలేనిది ; **4.** బిరుసైనది. **గట్టినాణెము** వి. వెండి లేక బంగారునాణెం. **గట్టినేత** వి. పడుగులో పేకదారం పోగులు కలసిపోయేటట్లు చిక్కగానేసిన నేత. **గట్టినేల** వి. గట్టిగా ఉండేనేల. **గట్టిపాఱు** అ. క్రి. గట్టిపడు, బెదురుతీరు. హంస. 5.110. **గట్టిపిండి** వి. పైపిండి. **గట్టిపెట్టు** స.క్రి. **1.** రంగు మొ. పూయు. శృం. నై. 8.170. **2.** శరీరానికి నలుగు పెట్టు. **గట్టిబంగారు** వి. బంగారుకట్టిలు. **గట్టిబొట్టు** వి. గట్టిసున్న. అప్ప. 2.27. **గట్టిముడి** వి. సులభంగా విడపకుండా రెండుసార్లు వేసేముడి. **గట్టియిడు** స.క్రి. రంగు మొ. పూయు. పాండు 4.80. **గట్టిరాయి** వి. మంచిరాతు, గట్టిగాఉండేరాయి. **గట్టివ** రూ.చూ. గట్టివా. విశ. దుర్మార్గమైన. పారి. 1.127. వి. **1.** గయ్యాళి ; **2.** దుండగీడు. **గట్టివయమది** రూ.చూ. గట్టివైనుది. విశ. ప్రౌఢ. **గట్టివా** రూ. గట్టివ, గట్టివాయి, గట్టువా, గట్టువాయి. విశ. **1** దిట్ట. వరాహ. 6.89 ; **2.** మాటకారి. ఉ.రా. 2.215 ; **3.** దుష్టుడు. అచ్చ.రా. యు. 161 ; **4.** కఠినమైనవాక్కు గలది, ధూర్తురాలు. వి. ధూర్తస్త్రీ. ఆం.భా. 2.117. **గట్టివాచాప** వి. **1.** గయ్యాళి ; **2.** మిండకత్తె. **గట్టివాఁడు** రూ. ఘట్టివాడు. విశ. దృఢచిత్తుడు.

గట్టివాతపము వి. గయ్యాళితనం, ధౌర్త్యం. చంద్రాంగ. 63. గట్టివాయి రూ.చూ. గట్టివా. వి. ధూర్తస్త్రీ, గయ్యాళి. సారంగ. 3.206. గట్టివెదురు వి. సన్నగా. గట్టిగా, పొడుగ్గా ఉండే రకం వెదురుమొక్క (Bambasstineta dendrocalamustrictus). గట్టివైను వి. 1. పడుచుదనం; 2. ప్రౌఢతనం. గట్టివైనుది రూ. గట్టివయనుది. విణ. ప్రౌఢ. సాంబ. మాన. 13.

గట్టించు పో.చూ. గట్టి. రూ. గెట్టించు. 1. గట్టనచేయు, పూత పూయు. యయా. 5.68; 2. కుండరూపాన్ని తీర్చిన తర్వాత గట్టిగా నున్నగా రావడానికి మూడోసారి నును నలపతో కొట్టు.

క. గట్టిసు. గట్టిపరుచు.

గట్టించుడుచేయు స.క్రి. కుండరూపాన్ని తీర్చినతర్వాత గట్టిగా నున్నగా రావడానికి మూడోసారి నునునలపతో కొట్టు.

గట్టితెర పో.చూ. గట్టి. వి. సారెపలకమీద వేసిన మట్టి ముద్ద.

గట్టినబోది వి. బాలక్రీడా విశేషం. కాశ. 3.33.

గట్టింతనలప వి. ఆరు పదును పాత్రలమీద నునుపూ, గట్టితనం రావడానికి సర్చే నలప.

గట్టిబోది వి. ఒకరకం బాలక్రీడ.

గట్టింపుపదును వి. పాత్రలు చెయ్యడానికి మట్టిని ఎక్కువ మెత్తగా కాకుండా, ఎక్కువ తడిలేకుండా పక్వంగా చేసుకొన్న తీరు.

గట్టింపురాయి వి. కుండలు ఆరిన తర్వాత గట్టించడానికి వాడే రాయి.

గట్టియాత వి. ఈతజాతికి చెందిన ఎడారిచెట్టు (Phoenim paludosa or clatea paludosa).

గట్టిల్లు అ.క్రి. సమకూడు, సంభవించు, ఘటిల్లు. బసవ. 4.643.

క. గడిసు. కలుగు, దగ్గరకుచేరు, సంభవించు.

పో.చూ.హిం. ఘట్‌నా. కలుగు, సంభవించు.

సం. ఘట్-.

గట్టివాలు రూ. గట్టువాలు. వి. సైరంధ్రీ జాతి స్త్రీ. ఇతరుల ఇళ్ళల్లో గంధ పుష్పాదులచే అలంకరించే స్వతంత్ర స్త్రీ, గంధ పుష్పాదులమ్మే స్త్రీ. భార. విరా. 1.288, 299.

క. గట్టి. పరిమళ ద్రవ్యాల ఉండ; -వళ్లి. స్త్రీ ప్రత్యయం; గట్టివళ్లి. సైరంధ్రి.

గట్టివాల్పోటులు వి.బ.వ. పుష్పలావికలు.

గట్టివాల్పోటులు చూ. గట్టివాలు.

గట్టు వి. 1. పర్వతం. రామా. 6.92; 2. తీరం, ఒడ్డు. ఆం. భా. 3.53; 3. రెండు పొలాలమధ్య హద్దుగా వేసిన మట్టి గట్టు; 4. మాగాణిలో మడికి, మడికి మధ్యవేసిన చిన్న మట్టికట్ట; 5. బావిచుట్టూ కట్టిన పొట్టిగోడ; 6. బావిచుట్టూ కట్టిన అరుగు; 7. గట్టిగా ఉండే నేల; 8. చెరువు మొ. వాటికట్ట; 9. గట్టునమ్మేటలోని గుంటలో బిగించే పదునైన ఉక్కుముక్క.

క. గట్టు. పర్వతాల సమూహం, ఎత్తైన ప్రదేశం; గట్టిరకెళగె. పడమటితీరం; తు. కట్టు. ఆనకట్ట; త. కట్టై; మ. కెట్టు; కోట. కట్ (-కచ్). కట్టు, నిర్మించు; తొద, కొట్. కట్టు, నిర్మించు; గోం. కట్టా. చేపలుపట్ట డానికి అడ్డంగా వేసిన కట్ట; పర్జి. కట్ట్. కట్టు, నిర్మించు; కొలా. కట్, కట్టు. ఆనకట్ట; గద. కట్. కట్టు, బంధించు, నిర్మించు.

పో.చూ.సం. ఘట్ట-. నద్యాదుల రేవు; ప్రా. ఘట్ట-. నదీఘట్టం.

గట్టుచాటునిక్షేపము వి. పర్వతం ఉండేనిది (అసాధ్యం, వశంకానిది అని భావం). కవిరా. 3.48. గట్టుచూలి వి. పార్వతి, గుబ్బలిపట్టి. గట్టుచేర్చు స.క్రి. కష్టాలనుంచి బయట పడవేయు, దరిచేర్చు. గట్టుతాలుపు రూ. గట్టుతాల్పు. వి. నగ ధరుడు, విష్ణువు. ఉ.రా. 2.50. గట్టుతాల్పు రూ.చూ. గట్టుతాల్పు. వి. కృష్ణుడు, విష్ణువు. గట్టుతూము వి. నీళ్ళు ప్రవహించడానికి ఒక అడుగు వెడల్పు, మూరెడు పొడవులో పొలంగట్లకు అమర్చే మట్టిగొట్టం. గట్టుత్రిమ్మిరి రూ.చూ. గట్టుఁద్రిమ్మరి. వి. కోతి. గట్టుదాయ వి. గోత్రభిత్తు, దేవేంద్రుడు. అచ్చ.రా. 5.13. గట్టుదారి వి. గట్టుతాల్పు, కృష్ణుడు. గట్టుదొరపట్టి వి. 1. పార్వతి; 2. మైనాకుడు. గట్టుఁద్రిమ్మరి(-త్రిమ్మరి) రూ. గట్టుత్రిమ్మరి. వి. మల త్రిమ్మరి, వానరం, కోతి. అచ్చ.రా. సుందర. 128, 129. గట్టుపట్టి వి. 1. పార్వతి. వరాహ. 9.58; 2. మైనాకుడు. అచలా. 3.41. గట్టుపట్టు అ.క్రి. పాడయిపోవు. గట్టుపడు అ.క్రి. నేతలో పోగులో ముద్దగాపడు, బట్టలో కొంత చిక్కగా నేసినపుడు, మిగిలిన నేతలో తేడావచ్చు. గట్టుబండ వి. హద్దురాయి, పొలానికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వంవారు గుర్తుగా పాతిన రాయి. గట్టుమొగ వి. ఆముపొయ్యి, దగ్గరగాపేర్చిన బాడీలు, గోలెలు మొ. పాత్రలు. గట్టురాకొమరిత రూ. గట్రాకొమరిత. వి. పార్వతి. గట్టురాకొమరు(డు రూ. గట్రాకొమరుఁడు. వి మైనాకుడు. గట్టురాచూలి రూ. గట్రాచూలి. వి. హిమవత్పుత్రి, పార్వతి. రాజ. చ. 2.89. గట్టురాజల్లుడు రూ. గట్రాజల్లుడు. వి. శివుడు. రామాభ్యు. 1.43. గట్టురాజు రూ. గట్రాజు. వి. హిమవంతుడు. గట్టురాపట్టి వి. పార్వతి. గట్టురాయి వి. 1. హద్దురాయి, పొలానికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వంవారు గుర్తుగా పాతినరాయి; 2. కండెరాయి, మేగ్నటైట్ అని సాంకేతికంగా పిలవబడే నల్లని ఇనప ఖనిజంతో కలిసిన 'క్వార్ట్జ్' రాతి భేదం. గట్టురౌతు వి. గట్టురాయి, హద్దురాయి. గట్టులయెకిమీఁడు(-ఎకిమీఁడు) రూ. గట్లయెకిమీఁడు. వి. హిమాలయ పర్వతం. రామరా. 213. గట్టులరాయఁడు రూ. గట్లరాయుఁడు. వి. హిమాలయం. సాంబ. 55. గట్టులతేఁడు రూ. గట్లతేఁడు. వి. హిమవంతుడు. గట్టువకాఁడు వి. కూరుడు. గట్టువకాను వి. కూరుడు. గట్టువతనము వి. గొంటుతనం. గట్టువరం వి. మాగాణి పొలంచుట్టూ ఎత్తుగావేసిన మట్టికట్ట. గట్టువిలుకాఁడు రూ. గట్టువిల్కాఁడు. వి. శివుడు. అచ్చ. రా. సుందర. 152. గట్టువిల్కాఁడు రూ. చూ. గట్టువిలుకాఁడు. వి. శివుడు. గట్టువిలుతుఁడు రూ. గట్టు విల్తుఁడు. వి. శివుడు. ఆం. నా దేవ. 6. వ్యు. మేరు పర్వతాన్ని విల్లుగా చేసుకొన్న

వాడు. గట్టువిల్తు(డు రూ.చూ. గట్టువిలుతుఁడు. వి. శివుడు. గట్టువిల్దారి వి. శివుడు. గట్టువిల్లాలుపు వి. శివుడు. వ్యు. మేరుపర్వతాన్ని విల్లుగా ధరించినవాడు. గట్టుసమ్మెట వి. రాతిని పేల్చటానికి పనికివచ్చే ఉక్కు పళ్ళున్న పెద్ద సుత్తి. గట్టెక్కించు స.క్రి. దరిచేర్చు. <గట్టు+ఎక్కు+-ఇంచు[3]. గట్టెక్కు అ.క్రి. దరిచేరు<గట్టు+ఎక్కు. గట్రాకొమరిత రూ.చూ. గట్టురాకొమరిత. వి. పార్వతి. గట్రాకొమరు(డు రూ.చూ. గట్టురాకొమరుఁడు. వి. మైనాకుడు. గట్రాచూలి రూ.చూ. గట్టురాచూలి. వి. పార్వతి. జైమినీభా. 7.92. గట్రాజల్లుడు రూ.చూ. గట్టురాజల్లుడు. వి. శివుడు. గట్రాజు రూ.చూ. గట్టురాజు. వి. హిమవంతుడు. గట్లగొంగ వి. ఇంద్రుడు. అచ్చ.రా. కిష్కిం. 474. గట్లయెకిమీ(డు(-ఎకిమీ(డు) రూ.చూ. గట్టులయెకిమీఁడు. వి. హిమాలయ పర్వతం. వేంక. ఆం. 77. గట్లయేలికమమ(డు(-ఏలికమమ(డు) వి. కుమారస్వామి. సాంబ. 3.1. గట్లరాయ(డు రూ.చూ. గట్టులరాయుఁడు. వి. హిమాలయం. గట్లతే(డు రూ.చూ. గట్టులతేఁడు. వి. హిమాలయ పర్వతం. గట్లతేనిబిడ్డ వి. హిమవత్పుత్రి, పార్వతి. ఆం. భా. 1.40. గట్లనూడు వి. గోత్రభిత్తు, దేవేంద్రుడు. అచ్చ. రా.యు. 174.

గట్టుగ వి. గర్భస్రావం.

గట్టువా రూ.చూ. గట్టివా. వి. గయ్యాళి.

గట్టువాయి రూ.చూ. గట్టివా. వి. గయ్యాళి.

గట్టువాలు రూ.చూ. గట్టివాలు. వి. సైరంధ్రి.

గట్టెక్కించు చూ. గట్టు.

గట్టెక్కు చూ. గట్టు.

గట్టెంచు చూ. గట్టి. వి. ముద్దగా (అతికి) నేసిన అంచు. <గట్టి+అంచు.

గట్టెదసలవ వి. ఆరుపదును పాత్రల మీద నునుపు, గట్టిదనం రావడానికి నర్సే నలప.

గట్టేయు చూ. గట్టి. స.క్రి. కుండరూపాన్ని తీర్చిన తర్వాత గట్టిగా నున్నగా రావడానికి మూడోసారి నునునలపతో కొట్టు.

గట్నంవేయు రూ.చూ. గట్నేయు. స.క్రి. ఘటనంచేయు.

గట్నసలప రూ.చూ. గెట్నసలప. వి. ఆరుపదును పాత్రల మీద నునుపూ, గట్టితనం రావడానికి నర్సేనలప.

గట్నేయు రూ. గట్నంవేయు. స.క్రి. కుండ రూపాన్ని తీర్చిన తర్వాత గట్టిగా నున్నగా రావడానికి మూడోసారి నునునలపతో కొట్టు.

గట్నేనలప రూ.చూ. గెట్నసలప. వి. ఆరుపదును పాత్రల మీద నునుపుగా, గట్టితనం, రావడానికి నర్సేనలప.

గట్రి అవ్య. మొదలైన.

గట్రమన్ను వి. నిర్మాణానికి పనికిరాని మట్టి.

గట్రాకొమరిత చూ. గట్టు.

గట్రాకొమరు(డు చూ. గట్టు.

గట్రాచూలి చూ. గట్టు.

గట్రాజల్లుడు చూ. గట్టు.

గట్రాజు చూ. గట్టు.

గట్రింత వి. తరిమెనకూ, ఇంధనంగానూ ఉపయోగపడే కలపనిచ్చే ఒక చెట్టు. అడవిగోరింతచెట్టు (Erythroxylon monogynum).

గట్ల అవ్య. అట్ల, అటుల, అలా.

గట్లగొంగ చూ. గట్టు.

గట్లయెకిమీ(డు చూ. గట్టు.

గట్లయేలికమమ(డు చూ. గట్టు.

గట్లరాయ(డు చూ. గట్టు.

గట్లతే(డు చూ. గట్టు.

గట్లతేనిబిడ్డ చూ. గట్టు.

గట్లనూడు చూ. గట్టు.

గడ[1] వి. 1. ఇక్షురంభాది కాండం, చెరకు, వెదురు మొ. వాటి కర్ర. కు. సం. 10.171; 2. ఒడకంబం, తెరచాప కొయ్య. శివ.సా. 2; 3. యుద్ధసాధన విశేషం (ఈటె). విజయ. 3.152; 4. ఏతపుబొక్కెన తగిలించే నిలువుగడ; 5. గొర్రు, గుంటక మొ. వాటి దిండుకు బిగించి కాడిమీద మోసే పొడుగాటి కొయ్య (లు); 6. వెదురు.

క. గడె. వెదురు కర్ర; కొడ. గళె. పొడుగాటి కర్ర; తు. కరి. ద్వారబంధపు స్తంభం; త. కళై. పడవనడిపే వెదురు కర్రలు, చెరకుగడలు, వెదురుకర్రల చివరిభాగం; మ. కఴ. వెదురు కావటిబద్ద; పర్జి. కడ్ప. సన్నటి కర్ర, ఈఁచ; ఒల్లా. కడ్కె. కర్ర.

పో.చూ. సం. కాండ-. కర్ర.

గడకట్టు రూ. గడగట్టు. స.క్రి. ప్రతిష్ఠించు, స్థాపించు. దాశ. 34; అ.క్రి. తెగించికూర్చుండు. గడకట్టె వి. రాగోల కట్టె, ఆముకాల్పుకు ముళ్ళకంపల్ని తీసుకొని రావడానికి వాడే పంగల కర్ర. గడకర్ర వి. నూలుచిలపలు ఆరవేసే వెదురుబొంగు. గడకు(గట్టినపాత వి. చంచలత్వం. తాళ్ళ. సం. 11.3, 125. గడకుప్పె వి. ఎద్దుగాడిలో పైపుకు రాకుండా కాడికన్నంలో దిగవేసిన కర్ర. గడకొయ్య వి. బండిమీద జల్ల కదలకుండా చట్టంలో గుచ్చిన కొయ్య ముక్క. గడగట్టు (-కట్టు) రూ.చూ. గడకట్టు. స.క్రి. జండాకట్టు. గడగాలు వి. బండిమీద జల్ల కదలకుండా చట్టంలో గుచ్చినకొయ్యముక్క. గడసు వి. బండిపరాన్ని దోనె (అర్ధ) కు బిగించిన చీల. గడచీల వి. ఏతపులానలో అమర్చి ఉండే దంతెపు బీటలు తగల్చటానికి గడతలన ఉండే చీల, కుండకట్టేటోట ఏతంగడ చివరన అమర్చే చీల; త. కటిక్కై. చీల; కటిక. బక్కెటు జారకుండా ఉండటానికి అమర్చిన చీల. గడసాదన వి. సాము, వ్యాయామం. <గడ[1]+సం.సాదన. గడసాని[1] రూ. గడెసాని. వి. గడపై జీవించేది (దొమ్మరసాని).

గడ[2] వి. సమూహం. నిర్వ. రా. 8.53.

సం. ఘటా. ఏనుగుల సమూహం, గుంపు; ప్రా. ఘడా. సమూహం; ఘడగ.

క. గడణ. ముద్ద, కుప్ప, సమూహం.

<ప్రా. ఘడా.

-గడ[3] ప్రత్య. చేరు- మొదలైన క్రియలచివర నామవాచకాల పదం కోసం చేర్చే ఒక కృత్ప్రత్యయం,

గడక వి. సంగటిముద్దలు చేయడానికి గుండ్రని మూకటి లాంటి మట్టిపాత్ర.
గడకా విణ. మిగిలిన.
గడగడ క్రి. విణ. వడకటం మొదలైన వాటికి అనుకరణం. ఉ.హరి. 6.96.
క. *గడగడ.* గడగడ ; తు. *కటుకటు.* పేగులలో బాగుండక పోషటం ; *గడగడ.* ఒకరకం ధ్వని ; త. *కటుకటల్-ఎనల్, కటుకట్-ఎనల్.*
గడగడవడు అ.క్రి. వణుకు. గడగడవణచు స.క్రి. వణికించు, భయపెట్టు. రం.రా.ఉ. 7 పం. గడగడలాడు అ.క్రి. వణకు.
గడగరాతు వి. పగిలి పనికిరాని రాయి.
గడగెనలు వి. పడి లేక ఒకటిన్నర పడి బియ్యం ఉడికే మట్టి పాత్ర.
గడంగు వి. సరకులను నిలవచేసే పెద్ద కొట్టు.
గడచిబ్రతుకు చూ. గడచు.
గడచు రూ.చూ. కడచు. స.క్రి. 1. దాటు ; 2. అతిక్రమించు ; 3. మించు. అ.క్రి. తొలగిపోవు.
గడచిబ్రతుకు అ.క్రి. 1. జీవితాంతం వరకు ఎగుడు దిగుడు లేకుండా జీవించు ; 2. ఇతరుల సహాయం లేకుండా బతికి పొగరబడు.
గడజేయు స.క్రి. నేసిన గొంగడి మడతబెట్టు.
గడంచ రూ.చూ. గడమంచ. వి. ధాన్యపు గుమ్మికింది చెక్కబల్ల.
గడంచి రూ.చూ. గడమంచ. వి. ఎత్తైన బల్ల.
గడంచు రూ.చూ. గడమంచ. వి. 1. ఒకరకం పీట ; 2. చిన్న మంచం ; 3. చెక్కలువేసి ఎత్తుగా చేసిన బెంచి వంటి చట్రం.
గడంచె రూ.చూ. గడమంచ. వి. 1. ధాన్యపుబస్తాలు ఇంట్లో వేయటానికి నిలబెట్టిన బల్ల ; 2. తూర్పారబోసే మనిషి నిలబడటానికి అమర్చిన ఎత్తుపీట.
గడన[1] వి. సంపాదన, ఆర్జనం. సుమతి శ. 43.
సం. ఘటనా- ; ప్రా. *ఘడణా.* నిర్మాణం, యత్నం, పరిశ్రమ ; అ.మా. *ఘడణ.* ప్రయత్నం.
క. *గడణె.* ఎంచటం, లెక్కించటం.
<ప్రా. ఘడణ-.
గడనకత్తె వి. భోగపు స్త్రీ, వేశ్య. గడనచేడియ వి. భోగపు స్త్రీ, వేశ్య. సిలా. 2.49. గడనపడఁతి రూ. గడనపడఁతుక. వి. భోగపు స్త్రీ, వేశ్య. గడనపడఁతుక రూ.చూ. గడనపడఁతి. వి. భోగపు స్త్రీ, వేశ్య. గడనసాని రూ. గడసాని[2]. వి. భోగపుస్త్రీ, వేశ్య. <గడన[1] + సాని[1].
గడన[2] వి. 1. స్తోత్రం. భార.విరా. 5.249 ; 2. లెక్క. జైమినీభా. 5.167.
సం. *గణన-.* లెక్కించటం ; ప్రా. *గణణ-గణణా.* లెక్క, సంఖ్యానం.
క. *గడగె.* ఎన్నిక, అర్హమైంది, గణింపదగింది.
<ప్రా. గణణ-.
గడన[3] వి. దొంగమేపు, లంచం. ఆం.భా. 3.35.
గడనము[1] వి. సమూహం. కు. సం. 12.183.
క. *గడణ.* కుప్ప, సమూహం.
<క. గడణ.
గడనము[2] చూ. గడ[1]. వి. గడ.
గడనెల్లి రూ.చూ. గడ్డనెల్లి[2]. వి. సీడకోసం పెంచబడే ఒకరకం చెట్టు.
గడప రూ.చూ. కడప[1]. వి. 1. కడప, దేహళి, ద్వారం యొక్క కింది కమ్మి. ఆం. భా. 2.17 ; 2. బండి ఇరుసు చివర వేసేచీల ; కడచీల, బాయమేకు ; 3. బొప్పి (వాకిలి తగిలి తలగడప కట్టింది) ; 4. సింహద్వారానికి ముందు అరుగుల మధ్యగా ఉన్న నడిచేదారి ; 5. నాగటితో దున్నిన రెండుచాళ్ళ మధ్య కలవని భాగం ; 6. గొర్రు మొ. ఒకసారి చాళ్ళు దున్ని మలుపు తిరిగిన తరవాత మొదటి చాళ్ళకు రెండవసారి వేసే చాళ్ళకు మధ్య మిగిలి పోయిన ఎడం.
గడపత్రొక్కు అ.క్రి. ఇంటికి వచ్చు. గడపదాటు అ.క్రి. ఇల్లుదాటి బయటకు వెళ్ళు. గడపపచ్చ వి. ఒకరకం పసుపు రంగు. గడపపన్ను వి. ఇంటిపన్ను. గడపబోదె వి. మండిగం, కడప. గడపలోకాలుపెట్టు అ.క్రి. ఇంటిలో అడుగుపెట్టు, గృహప్రవేశం చేయు, కాపరానికివచ్చు.
గడపరము వి. పాలేర్లకు పంటకాపులు ఇచ్చేధాన్యాదికం.
గడపు చూ. కడచు. రూ. గడుపు. స.క్రి. జరుపు, వెళ్ళబుచ్చు.
గడపుదల (-తల) రూ. గడుపుదల. వి. 1. పాలేర్లకు పంటకాపులిచ్చే ధాన్యాదికం. 2. కాలంవెళ్ళబుచ్చటం, గడపటం.
గడపులుస వి. ముదురు ఆకుపచ్చరంగుతో కూడిన ఊదా రంగు పూలుపూసే కొమ్మలు లేకుండనిలువుగా పెరిగే ఒక మొక్క (Cviebuhriadineearis).
గడబడ రూ.చూ. గడిబిడి. వి. 1. అల్లరి ; 2. తొందర ; 3. బాధ.
గడబద్ధకం వి. కష్టం.
గడబిడ రూ.చూ. గడిబిడి. వి. కలత, క్షోభం.
గడబిడచేయు స.క్రి. సాధనాలతో నేలను తిరగ వేయు.
గడబిడి రూ.చూ. గడిబిడి. వి. 1. అల్లరి ; 2. తొందర ; 3. బాధ.
గడమంచ రూ. గడంచ, గడంచి, గడంచు, గడంచె, గడమంచె, గడవంచి, గడవంచె, గడిమంచ, గడెమంచము. వి. 1. బరువుమూటలు పెట్టుకోడానికి చేసిన గట్టి పొట్టిబలం పీట, చట్టం ; 2. చిన్న మంచం ; 3. చెక్కలువేసి ఎత్తుగా చేసిన బెంచివంటి చట్రం.
క. *గడగంచి.* నీళ్ళకుండలు మొ. పెట్టుకోడానికి ఏర్పాటుచేసిన బల్ల.
హిం. ఘడౌంచీ.
గడమంచె రూ.చూ. గడమంచ. వి. 1. మూటలు మొ. పెట్టటానికి కోళ్ళు అమర్చిన చట్టం ; 2. పైరుకుకావలి కాచేమనిషి నిలబడడానికి గుంజలుపాతి పైన తడికవేసి కట్టిన కట్టడం.
గడమాను పో. చూ. గడప. వి. దర్వాజా చట్రపుకిందికమ్మి.
గడము వి. 1. కుండ మొ. వాటిమూత, మూకుడు ; 2. గడి.
గడరుఁగోయిల (-కోయిల) వి. గండుకోయిల.
గడవ వి. మంచికలపనిచ్చే ఒకచెట్టు, ఇదిపచ్చనిపూలు

పూస్తుంది (Careey arboca).

గడవంచి రూ.చూ. గడమంచ. వి. 1. చిన్నమంచం ; 2. పెక్కు అరలు అమర్చిన ఎత్తుకోళ్ళబల్ల.

గడవంచె రూ.చూ. గడమంచ. వి. మూటలు మొదలైనవి పెట్టు కోడానికి వీలుగా కోళ్ళుఅమర్చిన చట్టం.

గడవు రూ. గడువు. వి. నిర్ణీతకాలం.

క. *గడవు* ; పో. చూ. *గడ*. హద్దు, నిర్ణీతకాలం, ఒక వాయిదా.

గడసాని[2] రూ.చూ. గడనసాని. వి. భోగవుస్త్రీ.

గడసియ రూ. గడసె. వి. 1. అటక ; 2. మిద్దె ; 3. మదురు.

గడసిల్లు అ.క్రి. 1. కడదగు, చివరిదగు. భీమ. 2.77 ; 2. నమమగు ; 3. కుంగు.

గడసె రూ.చూ. గడసియ. వి. 1. అటక ; 2. మిద్దె ; 3. మదురు.

గడాకుండ రూ.చూ. గడేకుండ. వి. ఒకరకం వాద్యవుకుండ.

గడాదు వి. చుట్టుగుడిసె కొప్పుచుట్టూ కంకబద్దపరిచి పెంటితో వేసినకట్టు.

గడాన క్రి. విఱ. క్రదు. త్వరగా.

క. *గడాన*. వీలైనంత తొందరగా.

గడాము వి. చిన్నగుడిసె.

గడాయించు స.క్రి. తాడు మొ. వాటితోగట్టిగాకట్టు.

హిం. *గడానా*. చొప్పించు.

<హిం. గడా (నా).

గడాయిరౌతు వి. స్తంభాలు మొ. రాతికట్టడాల్లో భాగంగా నిల బెట్టిన డిజైన్లు చెక్కినరాయి.

హిం. *గడా*. ఖచితమైన.

గడార రూ.చూ. గడారి. వి. గడ్డపార, పలుగు.

గడారంకాయలు వి.బ.వ. వుల్లబద్దలు (నిమ్మకాయలు).

గడారంమరవ రూ.చూ. గడియారం మరవ. వి. గడియారం బాన.

గడారి రూ. గడార, గడారు. వి. చిన్నగునపం.

క. *గడారి*. గునపం.

గడారు రూ.చూ. గడారి. వి. 1. గడ్డపార ; 2. బండిచట్రం చక్రాలమీద తిరగటానికి ఆధారంగా ఉండేకమ్మి ; 3. రాట్నం ఆకులు తిరగటానికి నిలువులకు బిగించిన ఇనప చువ్వ ; 4. దబ్బారాట్నం తిరగటానికి నిలువులకు బిగిం చిన చువ్వ ; 5. ఇరుసు.

గడార్తుండు వి. గానుగుమొద్దు మధ్యనాటిన మేకు.

<గడారు+తుండు.

గడార్తుండు చూ. గడారు.

గడాలు వి.బ.వ. అరకలు, నాగళ్ళు.

గడి[1] వి. 1. దరి, సమీపం. కు. సం. 5.14 ; 2. సీమ, పొలిమేర, సరిహద్దు, మితి, మేర. పరమ. 1.24 ; 3. మర్యాద, కట్టుబాటు. హంస. 5.110 ; 4. కుండ మొద లైనవాటిమూత, గడం. ఆం. భా. 1.76 ; 5. గడితాడు ; 6. చదరంగం బల్లమీద గీచినఇల్లు ; 7. బలం ; 8. వ్యాపార విశేషం ; 9. సంవత్సరం ; 10. క్షేత్రగణిత సంబంధమైన భాగం ; 11. గడియ, అర్గళం ; 12. గీత ; 13. పశువుల కాళ్ళకు కట్టేపలుపు ; 14. తలుపులను బిగించే అడ్డకోల, గడియ ; 15. ముడి ; 16. ఒకరకంగు పడుగులో వేరేరంగు పోగులతో నేసిన చతురం ; 17. తోటనిచ్చెన మెట్లకుమధ్యనున్న ముక్కోణంగా ఉండే ఖాళీ.

క. *గడి*. హద్దు, ఎల్ల, పొలిమేర.

గడికట్టు అ.క్రి. ఆరితేరు. గడికరణము వి. బాగారాయ కల్గినవాడు. గడికాళ్ళువేయు స.క్రి. రెండు రెండు పశువు లకు ఒక్కొక్కకాలు చేర్చి లంకెవేయు. గడికుడుకలు వి.బ.వ. వివాహాదుల్లో ఉపయోగించే ఐరేనికుండలు కాక మిగిలినకుండలు. గడికొయ్య రూ. గడిగొయ్య. వి. బండి మీద జల్లకదలకుండా చట్రంలో గుచ్చినకొయ్యముక్క. గడికొల్లలు వి.బ.వ. సరిహద్దులు దగ్గరకాచి దోచుకోవడాలు. గడిగుండు వి. పెద్దరాయి. గడిగొయ్య (-కొయ్య) రూ.చూ. గడికొయ్య. వి. బండిజల్ల పక్కకు తొలగకుండా ఉండటా నికి బండి చట్రపునిలువుపట్టెలకు బిగించిన కర్ర. గడిగొర్రు (-కొఱ్ఱు) రూ. గడిగొఱ్ఱు. వి. బండిజల్లపక్కకు తొలగకుండా ఉండటానికి బండిచట్రపు నిలువు పట్టెలకు బిగించినకర్ర. గడిగొఱ్ఱు రూ.చూ. గడిగొర్రు. వి. బండిజల్ల పక్కకు తొలగ కుండా ఉండటానికి బండిచట్రపు నిలువు పట్టెలకు బిగిం చిన కర్ర. గడిచీర వి. గళ్ళచీర. గడిచీల వి. 1. బండిజల్ల పక్కకు తొలగకుండా ఉండటానికి బండిచట్రపు నిలువు పట్టెలకు బిగించిన కర్ర ; 2. నెమ్మిబండిబొలుపు కిరువైపులా బిగువుకోసం కొట్టినమేకు ; 3. పరానికి దోనె మొద్దును బిగించే చీల. గడి త్రాడు వి. జాప రెండు రెండు పశువులను ఒక్కొక్క కాలుచేర్చి లంకెవేసే పలుపు. గడిదేరు (-తేరు) అ.క్రి. ఆరితేరు, నిపుణత్వాన్ని సంపాదించు. పాండు. 3.14. గడిదేశము వి. సరిహద్దు భూమి. గడిదొంగ వి. గడి దేరిన దొంగ, నిపుణత్వాన్ని పొందిన దొంగ. గడినేత వి. బట్టలో గళ్ళుపడేట్టు పెట్టినేసిన నేత. గడినేలలు వి.బ.వ. సరిహద్దుభూములు. గడిపేటుచీర వి. అంచులోగడి డిజైను పడేట్టునేసినచీర గడిపోతు వి. ఆంబోతు. ద్వి. హరిశ్చ. ఉ. 558. గడిబల్ల వి. 1. రెండు ఎత్తైన పీటలు మీద అడ్డంగా వేసినఅడ్డు పలక గల బల్ల ; 2. మరమగ్గం చట్రంలో, పానుపుపట్టెకు పక్కన బిగించిన సొరుగుచెక్క. గడిమామ వి. తలుపు చెక్కలను మూస్తూగోడల్లోని కంత ల్లోకి దూర్చబడే రోకలి వంటి పెద్దగడియ. గడిమీఱు స.క్రి. గడిసాములు చేయటంలో ఆరితేరు. గడిమెకము వి. వేటా డటానికి చక్కని మృగం. గడిమూల వి. వీథిమొదలు గడియు అ.క్రి. దగ్గరకుచేరు. గడిరాజు వి. ఊరుడు. గడి వాఁడు వి. ఎల్లల వద్దకావలి ఉండేవాడు. గడివిప్పు స. క్రి చీరమడత విప్పు, మడతవేయు. గడివోతు (-పోతు) వి. ఉడుపకుక్క, ఒకరకం వేటకుక్క. గడిసీల (-చీల) వి. గానుగ చక్రం బెనగకుండా బిగించే కొయ్యముక్క.

గడి[2] రూ.చూ. గడీ. వి. దుర్గం, కోట. రంగా. చ. 2.27.

గడిగ రూ. గడిగి. వి. ఒకపాటి మట్టికుండ.

గడిగదుత్త రూ.చూ. గరిగెదుత్త. వి. అరివేణి లేకుండా పెళ్ళి చేసేవాళ్ళువాడేమట్టిపాత్ర.

గడిగి రూ.చూ. గడిగ. వి. పక్కలేనిమట్టిపాత్ర.

గడిచీటియిచ్చు (-ఇచ్చు) చూ. గడి[2]. స.క్రి. విడుదల పత్ర మిచ్చు.
గడించు[1] రూ. గడియించు[1]. స.క్రి. 1. సంపాదించు, ఆర్జించు. వరాహ. 9.126 ; 2. కల్పించు. కళా. 5.38.
క. *గడిసు*. సంపాదించు, పొందు, దగ్గరకు చేరు.
గడించువడతి వి. ఆటవెలది, వేశ్య. సాంబ. 2.13.
గడించు[2] రూ.చూ. గడియించు[2]. స.క్రి. గణనచేయు, పాటించు. కళా. 3.193.
గడిఁడు వి. వీరగీరాల్ని పాడుతూ బిచ్చమెత్తుకొనేవాడు.
గడితకెక్కు చూ. గడితము. అ.క్రి. 1. గణుతికెక్కు ; 2. స్థిరపడు.
గడితపడు చూ. గడితము.
గడితము విశే. 1. ముదురైన, చిక్కని, తరమైన. హరి. ఉ. 7.213 ; 2. అధికమైన, మిక్కుటమైన, పెద్ద, రసిక. 3.151 ; వి. 1. తరచు, బాహుళ్యం. అచ్చ.రా.యు. 325 ; 2. సాంద్రత్వం, చిక్కన. పార్వ. 5.128 ; 3. ముదుగుతనం ; 4. పలుపు.
సం. ఘటిత-. కూర్చబడిన ; ప్రా. *ఘటిత-*, *ఘడిఅ*. సంసక్తం, క్లిష్టం ; పా. *ఘటిత-*. కూడిన.
క. *గడతర*. చిక్కన, సాంద్రత్వం. బలం, స్థూలత్వం.
<ప్రా. ఘటిత-.
గడితపడు అ.క్రి. గట్టిపడు, ఘనీభవించు. యయా. 2.71.
గడితల రూ. గడిదల. వి. ఒకవిధమైన ఆయుధం. కు.సం. 11.40.
గడితెరదాక వి. కొద్దిగా రూర పండుకోడానికి వాడే చిన్న మట్టి పాత్ర.
గడిదల రూ.చూ. గడితల. వి. ఆయుధవిశేషం. ప్రబంధ. 788.
గడిపరక రూ.చూ. గడ్డిపరక. వి. తృణలేశం.
గడిపిడత వి. పీర్లపండగలో పానకం ముంచుకొని తాగడానికి వాడే చిన్నపిడత.
గడిబిడి రూ. గడబడ, గడబిడ, గడబిడి. వి. అల్లరి, తొందర, బాధ.
పో.చూ. కుమా. *గడబడాణొ*. తప్పుడుతోవలో నడిపించు ; నే. *గడ్‌బడ్*. ఆందోళన, గాబరా ; బెం. *గడ్‌బడ్* ; ఒ. *గడబడి* ; హిం. *గడ్‌బడ్*. ధ్వని, అస్తవ్యస్తం, గాబరా, ఆందోళన ; పం. *గడ్డ్-వడ్డ్* ; సిం. *గడ్‌బడి* ; గు. *గడ్‌బడ్* ; మరా. *గడ్‌బడ్*.
క. *గడిబిడి*. ధ్వని, చప్పుడు, అల్లరి, గలబా తు. *గడబడి* ; త. *కటుపటాన్-ఎనల్*. ధ్వనించడం, సందడి అవడం.
<హిం. గడ్‌బడ్.
గడిమంచ రూ.చూ. గడమంచ. వి. గడవంచె.
గడిమి వి. కడప, గుమ్మం.
గడిమిదొండపెండలము వి. అడవిగినుసు తీగ. మొయరు పెండలం తీగ, సువాసనగల ఆకుపచ్చని పూలుపూసే తీగ (Dioscorea alata).
గడియ[1] రూ.చూ. గడె[1]. వి. 1. అర్గళం, తలుపుకు అడ్డంగా వేసిన కఱ్ఱ. శుక. 2.122 ; 2. కత్తెర అడుగున ఉన్న కమ్మి.
గడియకన్నము వి. దొంగచే తలుపు తీయటానికి వీలుగా తలుపుకు చేసిన రంధ్రం. గడియమ్రాను రూ. గడెమాను, గడెమ్రాను. వి. అర్గళం, విష్కంభం, తలుపుకు అడ్డంగా వేసేకఱ్ఱ. గడియలువడు అ.క్రి. గడియలు వేసినట్లగు. పాండు. 3.103.
గడియ[2] రూ. గడె[2]. వి. 1. ముహూర్తం, అల్పకాలం. హరి. ఉ. 6.199 ; 2. ఇరవైనాలుగు నిమిషాలకాలం. ఆం.భా. 1.95.
సం. ఘటికా. ఇరవైనాలుగు నిమిషాలకాలం ; ప్రా. *ఘడిఅ* ; పా. *ఘటికా*. కుండ ; నే. *ఘడీ*. ఇరవైనాలుగు నిమిషాలకాలం ; చిన్నగడియారం, ఒకగంట ; కుమా. *ఘడీ*. అవసానకాలం ; బెం. *ఘడె*, *ఘడీ* ; హిం. *ఘడీ*. ఒకనిమిషం, కాలాన్ని కొలిచేది ; పం. *ఘడీ*. కుండలో నీళ్ళనునింపి దానిద్వారా కాలాన్నికొలిచే పద్ధతి, ఇరవైనాలుగు నిమిషాల కాలంలో ఆ కుండ ఖాళీ అవుతుంది ; సిం. *ఘడీ* ; గు. *ఘడీ*.
క. *గడి*. ఇరవైనాలుగు నిమిషాల కాలం. గంటలు కొట్టడానికి వీలుగా లోహంతో తయారుచేసిన పళ్ళెం.
<ప్రా. ఘడిఅ.
గడియకుడుక రూ. గడె కుడుక. వి. గడియలను తెలిపే పాత్ర విశేషం. కువల. 2.125.
గడియమరవ రూ. చూ. గరిగెమరవ. వి. గరిగెముంత, అరివేణిలేకుండా పెళ్ళిచేసేవారు వాడే మట్టిపాత్ర.
గడియా వి. కట్టుబడిలో పనికిరాని చిన్నరాతిముక్క.
గడియారంకడవ చూ. గడియారము.
గడియారము చూ. గడియ[2]. రూ. గడేరము, గడ్యారము. వి. గడియలను తెలిపే యంత్రవిశేషం. బసవ. 3.1005, 1006, క్రీడా. 155.
సం. *ఘటికార-*.
క. *గడియార*, *గడియాల(ళ)* ; తు. *గడియాళ్* ; త. *గడికారం*.
<సం. ఘటికార-.
గడియారంకడవ రూ.చూ. గడేరంకడవ. వి. హరిజనులు పెళ్ళిళ్ళల్లో వాడే చిన్నపాత్ర. గడియారంబాన వి. హరిజనుల పెళ్ళిళ్ళల్లో కంకణం కట్టిపెట్టే చిన్నకడవ. గడియారంమరవ రూ. గడారంమరవ. వి. గడియారంబాన, హరిజనుల పెళ్ళిళ్ళల్లో కంకణం కట్టిపెట్టే చిన్నకడవ.
గడియారంబాన చూ. గడియారము.
గడియారంమరవ చూ. గడియారము.
గడియించు[1] రూ.చూ. గడించు[1]. స.క్రి. 1. సంపాదించు, ఆర్జించు. ద్వి. సారంగ. 68. పు ; 2. కల్పించు.
గడియించు[2] రూ. గడించు[2]. స.క్రి. గణనచేయు, పాటించు. బసవ. 1.428.
క. *గణియిసు*. లెక్కించు, పాటించు.
గడివడ వి. గట్టిగాఉండే వడియం.
గడిసలబడు అ.క్రి. బారాదులచే కుంగిపోవు పి. శకు. 3.190.

గడిసిలు రూ.చూ. గడిసిల్లు. అ.క్రి. 1. చెదు, పాడగు; 2. కుంగు.

గడిసిల్లు రూ. గడిసిలు. అ.క్రి. 1. చెడు, పాడగు; 2. కుంగు.

గడిసుగంధి వి. సుగంధిపాల, ఒంరకం తీగ (Hemidesmus indicuslatifolius).

గడిసె వి. ధాన్యం నిల్వచేసే గాదె.

గడీ రూ. గడి². వి. దుర్గం, కోట. రంగా.చ. 2.122.

హిం. ఉ. *గఢ్*. కోట, దుర్గం; మరా. *గఢీ, గఢ్, గఢా*.

క. *గడి*;

<ఉ. గడ్.

గడీపిడతలు రూ. గడోపిడతలు. వి.బ.వ. పెండ్లిలో నాగవల్లి సాంగేనికివాడే మట్టిపిడతలు.

గడీలు వి.బ.వ. పీర్లపండగలో పానకం తాగడానికి వాడే చిన్న మట్టికుండలు.

గడు రూ.చూ. గద్దు¹. వి. 1. దారువిశేషం. ఆం.బా. 2; 2. గొప్పతనం; 3. గొప్పవాడు. విశ. గద్దు, కష్టమైన.

గడుఁగాయ (-కాయ) రూ. గడుగ్గాయ. వి. రాలుగాయ, తుంటరి. గడుగ్గాయ రూ.చూ. గడుగాయ. విశ. ఘటికుడు, గడుసుకాయ. గడుమన్నెము రూ.చూ. గద్దుమన్నెము. వి. గద్దుమన్నెం, లోమన్నెం, బహుమానంగా ఇచ్చిన భూమి.

గడుగు వి. చిన్న పాత్ర.

గడుగుడకలు వి.బ.వ. పెళ్ళిలో అరివేణి పక్కన సున్నం పూసి పెట్టే రెండుకుండలు.

గడుచు రూ.చూ. కడచు. స.క్రి. 1. దాటు; 2. అతిక్రమించు; 3. ఉల్లంఘించు.

గడువఁబడు అ.క్రి. మించబడు.

గడువు రూ.చూ. గడపు. స.క్రి. (కాలం) వెళ్ళబుచ్చు.

గడువుకొను స.క్రి. కాలంవెళ్ళబుచ్చుకొను. గడువుదల (-తల) రూ.చూ. గడవుదల. వి. 1. గడపడం, కాలం వెళ్ళబుచ్చడం; 2. పాలేర్లకు పంటకాపులిచ్చే ధాన్యాదికం.

గడువఁబడు చూ. గడుచు.

గడువు రూ.చూ. గడవు. వి. 1. కాలం యొక్క అవధి, మేర. రం.రా. కిష్కిం; 2. మర్యాద.

గడుసరి చూ. గడుసు.

గడుసరితనము చూ. గడుసు.

గడుసు విశ. 1. కుటిలుడు, కూళ. ఆము. 4.209; 2. గాఢం, అధికమైన, హెచ్చైన. పార్వ. 3.74; 3. కఠినమైన, గట్టి. శుక. 2.412; 4. అసాధ్యం; వి. 1. కాఠిన్యం; 2. మొండితనం.

క. *గడుసు*. లోహంలాంటి గట్టితనం, ఇనుము, కట్టె మొదలైన వాటిలాగ పెళుసుదనం; *గట్టి*. శక్తి, గట్టివాడు; తు. *గడుసు*. దృఢం, గట్టి; త. *కెట్టి*. దృఢత్వం, గట్టితనం; మ. *కట్టి*. లోహపు కడ్డీలాగ తయారు చేయబడ్డది.

గడుసరి విశ. 1. దుష్టుడైన, కూళ. పండి. చ. 2.116; 2. మాయలమారి. నార.షంచ. 1.254; 3. కఠినం. ద్వి. హరిశ్చ.ఉ. 619; 4. వంచకం. వైజ. 4.94; 5. కఠినుడు. ఆం.బా. 8.12; 6. అసాధ్యుడు; 7. శూరుడు. గడుసరితనము వి.1. ధైర్యం; 2. పెద్దతనం. గడుసుకుంక వి. గడుసరివాడు. గడుసుఁదనము (-తనము) వి. 1. ధార్ష్ట్యం. ప్రబో. 1.107; 2. మోటుతనం. కృ.శకు. 50; 3. కాఠిన్యం. చంపూ. రా. 4.29. గడుసునేల వి. గట్టినేల. గడుసువడు రూ.చూ. గడుసుపడు. అ.క్రి. 1. మొండితనం చేయు. వేమ. 2.194; 2. ధీరుడగు. గడుసుపిక్కలు వి.బ.వ. బలిసిన పిక్కలు. గడుసుబుద్ధి వి. మంచిమేధగలవాడు. గడుసుమాట వి. కుచ్చితమైనపల్కు. గడుసురాయి వి. అబ్బుగుల్ల. గడుసురాలు వి. గడుసుదనం గల స్త్రీ. వేమన. 1.16. గడుసువడు (-పడు) రూ. గడుసుపడు. అ.క్రి. మొండితనం చేయు. పాండు. 3.14. గడుసువాఁడు వి. తనపనులు నేర్పుగా నిర్వహించుకోగల నేర్పరి. గడుసువాన వి. తీక్ష్ణమైన వానజల్లు.

గడె¹ రూ. గడియ¹. గణె. వి. అరళం, తలుపుకు అడ్డంగావేసే కర్ర. యయా. 5.34.

క. *గడె*. వెదురుగడ;

సం. *ఘటిత*-. అనుసంధించబడినది; ప్రా. *ఘడియ*-; *ఘటికా*.

<ప్రా. ఘడియ-.

గడెకన్నము వి. తలుపుగడియ కన్నం. గడెమాను రూ.చూ. గడియమ్రాను. వి. ప్రధాన ద్వారానికి లోపైపు అడ్డంగానేసే రోకలివంటి కొయ్య గడియ. గడెమ్రాను రూ.చూ. గడియమ్రాను. వి. అర్గళం, విష్కంభం, తలుపుకు అడ్డంగావేసే కర్ర.

గడె² రూ.చూ. గడియ². వి. ఇరవైనాలుగు నిమిషాల కాలం. కువల. 2.47.

గడెకుడుక రూ.చూ. గడియకుడుక. వి. గడియను కొలిచే గిన్నె. గడెగడెకు అవ్య.ద్రు. మాటిమాటికి.

గడెకారి రూ.చూ. గడేకారి. వి. బల్లెంవాడు, పోకిరి.

గడెకాలు అ.క్రి. బాగాకాలు.

గడెంకొట్టు స.క్రి. వ్యవసాయం చేయు.

గడెత్తు చూ. గడియ¹. వి. 1. దాటుకొని పోవటానికి ఎత్తు; 2. యుక్తికిపై యుక్తి; 3. పెద్ద ఆలోచన.

గడెత్తువాఁడు వి. ఎత్తులమారి.

గడెమంచము రూ.చూ. గడమంచ. వి. పరుపులు, మెత్తలు, దుప్పట్లు పెట్టే మంచం.

గడెము వి. ఏడికోలను పఱతలో దూర్చేచోటు, అవసరాల్ని బట్టి పైనిగాని కిందగాని ఎలుపుసలుపులకు కొట్టేపేరు.

గడెముకొట్టు స.క్రి. 1. మెట్టపొలాన్ని నాగళ్ళతోదున్ను; 2. గొర్రుతోదున్ను.

గడెముట్లు వి.బ.వ. వ్యవసాయపరికరాలు, సేద్యపుపనిముట్లు.

గడెలువడు (-పడు) చూ. గడియ¹. అ.క్రి. వినపడకపోవు.

గడెసాని రూ.చూ. గడసాని¹. వి. గడసాని, దొమ్మరసాని.

గడేకారి రూ. గడెకారి. వి. 1. అల్లరిచేసేవాడు; 2. రాళ్ళు చెక్కి మిద్దెలు కట్టేవాడు.

క. *గడెకాఱ*. ఏనుగు వెనుకవైపు జండా పట్టుకొని కూర్చునేవారు, గడతో పడవ మొ. వాటిని నడిపేవాడు.

గడేకారిజట్టు వి. అల్లరిగుంపు.

గడేకుండ రూ. గడాకుండ, గణాకుండ, గణేకుండ, గలాకుండ, గలేకుండ, గాడాకుండ. వి. భజన్లకి, బుర్రకథలకి, ఘట వాయిద్యం వాయించడానికి వాడే కుండ.

గడేయు స.క్రి. తాడు మొదలైన వాటితో గట్టిగాకట్టు.

గడేరంకడవ రూ. గడియారం కడవ. వి. హరిజనుల పెళ్ళిళ్ళ లో కంకణం కట్టిపెట్టే చిన్నకడవ.

గడేరము రూ.చూ. గడియారము. వి. గడియారం.

గడోపిడతలు రూ.చూ. గడిపిడతలు. వి.బ.వ. పెళ్ళిలో నాగ వల్లికి వాడే మట్టి పాత్రలు.

గడ్డ[1] రూ. గడ్డయ, గెడ్డ. వి. 1. కరుడు, గట్టిపడినముద్ద, మట్టిపెళ్ళ. భార. అను. 2.40 ; 2. ఒడ్డు. కాశీ. 3.65 ; 3. దుంప, మూలం. కార్తిక. 1.5 ; పు. 4. వ్రణం ; 5. ద్వీపం ; 6. రాటి తిరగడానికి రాటిదూలానికి ఆధారంగా ఉన్న కొయ్యమొద్దు ; 7. అంచు నేతలో వేసెడు వెడల్పు పట్టె ; 8. గొర్రు మొ. ఒకసారి దాళ్ళు దున్ని మలుపు తిరిగిన తర్వాత మొదటి దాళ్ళకు, రెండోసారి దాళ్ళకు మధ్య మిగిలిపోయిన ఎడం ; 9. ఇనాంగా ఇచ్చిన భూమి ; 10. బడ్డె బండి చక్రం మధ్యవేసే చెక్క ; 11. గింజలురాల్చి పట్టిగడ్డితో వేసిన పెద్ద కుప్ప, దొప్పకుప్ప ; 12. ఒకే కులం వాళ్ళుండే గ్రామ భాగం ; 13. ప్రహరి గోడలో మధ్య మధ్య కట్టే దిమ్మ ; 14. దిన్నె, కుప్ప ; 15. స్తంభాల మీద ఆనే ఆర్చి అడుగు భాగం ; 16. ఇటికముక్క ; 17. కట్టుబడిలో పనికిరాని చిన్న రాతి ముక్క.

క. గడ్డె, గెడ్డె. ముద్ద, గుండ్రంగా ఉండే దుంప, నదిలో మధ్యన ఉన్న చిన్న దీపం, ఒడ్డు, తీరం ; కొడ. కండె. చిన్న చిన్న దుంపల సమూహం ; తు. గడ్డె, గెడ్డె, గెడ్డి. ముద్ద ; త. కట్టి-. ముద్ద, గడ్డ, కురుపు, బొప్పి ; మ. కట్ట. ముద్ద ; కోట. కట్య్. ముద్ద.

గడ్డకమ్మి వి. వేసెడు వెడల్పు కడ్డీల మాదిరిగా నేసిన కమ్మి. గడ్డకిస్తీ వి. చట్రం లోపల సమానమైన మట్టంలో ఉండే కిస్తీ. గడ్డకుదమడికొట్టు స.క్రి. మొట్టమొదటకుదం నలపతో వాటను గట్టిగా కొట్టు. గడ్డకు(బెట్టు (-పెట్టు) స.క్రి. 1. చంపు ; 2. చదుము. గడ్డకొడవలి వి. ఒకరకం కోత కొడవలి. గడ్డగుడ్డ వి.బ.వ. అన్నవస్త్రాలు. గడ్డగొట్టు (-కొట్టు) స.క్రి. 1. నష్టపరుచు ; 2. అన్యాయం చేయు. గడ్డగొఱ్ఱు (-కొఱ్ఱు) వి. పెద్దగొర్రు, నాలుగు మొదలు ఆరు వరకూ చెక్కలు (కర్రుబిగించే కొయ్యలు) ఉన్న పెద్ద గొర్రు. గడ్డచీర వి. సాదారంగు పెట్టి నేసిన చీర. గడ్డతీరుతీయు స.క్రి. మాగాణిలో ఎత్తుగా ఉన్న నేలను తవ్వి నీరు పారటానికి వీలుగా చేయు. గడ్డతీరువ వి. భూమిని కొలవటం, కొలిచిన భూమి. గడ్డతుంగ వి. ఒక రకం తుంగ (Cypursspcris). గడ్డతెగులు వి. అరటి, పసుపు మొ. వాటి తెగులు. గడ్డనఉండు అ.క్రి. మంచి మేలుస్థితిలో ఉండు, అంటకుండా ఉండు. గడ్డనీలి వి. 1. నీలి వన్నెలో నలుపుఛాయ ; 2. నీలివన్నెలో తెలుపు ఛాయ ; 3. ఒకరకం (కడవ) నీలిరంగు. గడ్డనీలిరంగు వి. బజారులో దొరికే నీలిరంగు. గడ్డనెల్లి[1] వి. దూలగొండి మొక్క, లేక తీగ, తాకితే దురద కలిగించే ఆకులు కలిగిన ఒక మొక్క లేక తీగ (Giradenia heterophylla). గడ్డనెల్లి[2] రూ. గడనెల్లి. వి. సీదకోసం పెంచబడే ఒక చెట్టు (Trema orientalis). గడ్డనేల వి. సారవంతమైన నేల. గడ్డపలుగు వి. 1. గునపం, గుంటకపలుగు ; 2. ఊడెను నిలబెట్టి మోకుతో బిగించడానికి నేలలో పాతిన గునపం ; 3. నవారునేసే కోట మగ్గానికి ఒకపక్క నేలలో పాతిన గునపం. గడ్డపాగడ వి. గడ్డపార, మట్టితవ్వేపొడుగాటి ఇనప పనిముట్టు. గడ్డపాఱ వి. 1. గునపం, ఖనిత్రం. కళా. 6.27 ; 2. మట్టిపని చేయడానికి వడ్డెవాళ్ళువాడే పార ; 3. కొయ్యస్తంభం మీద పీట తగిలించడానికి నాటిన ఇనపముక్క ; 4. ఊడె గునపం ; 5. తివాసీ మగ్గంలోని బిగింపుకు, పక్కన పెజ్జంలో దూర్చిన గడ్డపార. గడ్డపాఱఈత వి. ఈత రాకపోవడం చేత నీళ్ళల్లో గడ్డపార లాగ మునిగిపోవడం. గడ్డపాఱడాగు వి. పొడుగాటి డాగు. గడ్డపాఱు అ.క్రి. గడ్డకట్టు. గడ్డపింజెర (ం) వి. ఒకరకం దాబీ (నేతలో డిజైను రావటానికి అమర్చే యంత్రం). గడ్డపీలిక వి. ఓడరంధ్రాల్ని మూయటానికి ఉపయోగించే తారు (anlking tar). గడ్డపెద్ద వి. మంటిపెల్ల. గడ్డపెరుగు వి. గట్టిగా తోడుకున్న పెరుగు. గడ్డపొదుగు వి. పెద్దపొదుగు (పాలు బాగాయిచ్చేది). గడ్డపొయ్యి రూ.చూ. గడ్డప్రొయ్యి. వి. 1. మూడురాళ్ళుగాని మట్టిపెళ్ళలుగాని పెట్టి ఏర్పరచిన పొయ్యి ; 2. వెనకవైపు పొడుగ్గా తీగెలాగ పెట్టి ముందుపక్క రెండుపొయ్యిలు అమర్చిన వంట పొయ్యి. గడ్డప్రొయ్యి రూ. గడ్డపొయ్యి. వి. గడ్డలతో ఏర్పరచిన పొయ్యి. గడ్డబలియు అ.క్రి. బాగా బలపడు. గడ్డలలోకలుపు అ.క్రి. పెలిగడదున్ని (నీరుపెట్టకుండా దున్ని) ఆగడ్డల్లోనే విత్తనాల్ని చల్లు. గడ్డలాకు వి. మొదలు సన్నగా తర్వాత లావుగా ఉండేట్లు చెక్కిన బండి ఆకు. గడ్డవతు వి. కట్టుబడికి కావలసిన రాళ్ళు దొరికే గుట్ట. గడ్డవిఱుచు అ.క్రి. పొలంలో మెరకతీయు, కొబ్బరి మొ. తోటల్లో పెల్లవిరుచు. గడ్డవేళ్ళు వి.బ.వ. ఆకుల్లో తయారయ్యే ఆహారం ఎక్కువగా ఉన్నప్పుడు ఆహారాన్ని భద్రపరచుకొనే వేళ్ళు. గడ్డారు వి. గడ్డపార.

గడ్డ[2] వి. 1. వాగు, చిన్నఏరు ; 2. కొండల్లో పుట్టి వేగంగా ప్రవహించే కాలవ ; 3. చెరువుకు నీళ్ళువచ్చే కాలవ.

గడ్డచిద వి. గొరివిచెట్టు. తెల్లనిపూలుకలిగి, కొమ్మలు కాగడాలకు ఉపయోగపడే చెట్టు (Ixora paruiflora). గడ్డపూతిక వి. బండిమురుడుడు తీగ, ఉత్తరసర్కారులు, దక్కను, అడవుల్లోనూ సిటిపట్టుల్లో పెరిగే ఒకతీగ (Calycopteris stroribunda).

గడ్డం వి. 1. పోలుగర్రకు కాడికట్టేవైపు అడుగున వేసిన కొయ్యముక్క ; 2. పోతు వానంలోని మొనచెక్కిన భాగం ; 3. బండితోలే మనిషి కూర్చోటానికి పోలుగర్ర మీద వేసేబల్ల.

గడ్డకొరింద వి. ముళ్ళుకలిగి పచ్చనిపూలుపూసే ఒక మొక్క (Caesalpinea sepina).

గడ్డగు చూ. గడ్డు[1].
గడ్డంకురమలు వి.బ.వ. గొంగళ్ళునేసే కురమవాళ్ళలో ఒకతెగ.
గడ్డంగోకుకొను చూ. గడ్డము.
గడ్డము రూ. గెడ్డము. వి. 1. గడ్డంమీది పొడుగైన వెంట్రుకల మొత్తం. శృం.నై. 7.93 ; 2. చిబుకం. కళా. 5.61.

క. గడ్డ ; కొడ. గెడ్డ ; తు. గడ్డ ; త. కట్టుకు. గడ్డం ; కెట్టుకు-. గడ్డంమీదిపొడుగైన వెంద్రుకలమొత్తం ; కొం. గడెంకు ; పర్జి. గడ్డమ్ ; కొలా. గడ్డమ్. నా. గడ్డమ్.

గడ్డంగోకుకొను అ.క్రి. సందిగ్ధావస్థలోపడు. గడ్డము మాయు అ.క్రి. గడ్డముపెరుగు. గడ్డాలబాబు వి. మౌని, సన్యాసి.
గడ్డయ రూ.చూ. గడ్డ[1]. వి. లంక, మట్టిబెడ్డ మొదలైనవి.
గడ్డర్ వి. ఇనపదూలం.

ఇం. *Girder*. ఇనపకమ్మి.

<ఇం. Girder.
గడ్డావురాయి వి. పంచలుదించటానికి పీలుగా అడ్డవాసాలు వేయడానికి అనువుగా ఇంటిగోడల్లో ముందుకుపొడుచుకు వచ్చేట్లు బిగించినరాయి.
గడ్డాయము రూ. గడ్డెము. వి. బలాత్కారం.

క. కడ్డాయ. బలవంతం, ప్రజలను వస్తువులకు నిర్ణయించిన ధరను ఇవ్వమని బలవంతం చేయటం.
గడ్డారు చూ. గడ్డ[1].
గడ్డాలబాబు చూ. గడ్డము.
గడ్డి వి. 1. కసవు, తృణం, రొడ్డ, పైరులోమొలచిన గడ్డి గాదం. భార.ఉద్యో. 1.93 ; 2. ఒకరకం కలుపుమొక్క, నక్కకొర్ర ; 3. గింజలు రాల్చగా మిగిలినదంటు మొ. ; 4. ఆరిగ, కొర్ర, వరి, వరిగె మొ. పంటలు నూర్చగా మిగిలిన ఆకు, కాడ మొ; 5. పశువులకు మేతగావేసే మొక్కలు, ఆకులు, కాడలు మొ. (పచ్చివిగాని, ఎండువిగాని).

క. గడ్డె (-హుల్లు) పశువులమేతకు పనికివచ్చే మేలు రకంగడ్డి ; కోలా. గడ్డి ; గోం. గడ్డీ ; నా. ఘడ్డీ.

పో.చూ. సం. కట-ఖట-ఖడ-. గడ్డి.

గడ్డికట్టు స.క్రి. గడ్డితోకట్టు. గడ్డికండువా వి. గడ్డి మోనుకువెళ్ళటానికి పనికివచ్చేట్లు నేసినఒకరకంకండువా. గడ్డికఱచు రూ. గడ్డిగఱచు. అ.క్రి. చిక్కులోఉండు. స.క్రి. 1. లంచంతీసుకొను ; 2. గడ్డితిను. గడ్డికఱ్ఱలు వి.బ.వ. గడ్డిపరకలు. గడ్డికొడవలి వి. గడ్డికోయటానికి కలుపు తీయటానికి పనికివచ్చే కొడవలి. గడ్డిగడ్డిచేయు స.క్రి. పాడుచేయు. గడ్డిగఱచు (-కఱచు) రూ.చూ. గడ్డికఱచు. అ.క్రి. చిక్కులోఉండు. స.క్రి. 1. లంచం తీసుకొను ; 2. ఓడినట్లు సైగచేయు ; 3. కసవు తిను. గడ్డిగాదము రూ. గడ్డీగాదం. వి. గడ్డి మొదలైనవి. గడ్డిచుట్ట వి. నిప్పు చేయటానికి ముందుగా అంటించే గడ్డి చుట్ట. గడ్డితలకాయ వి. తెలివిలేని మూర్ఖుడు. గడ్డితినిపించు స.క్రి. మూర్ఖునిగా చేయు. గడ్డితిను అ.క్రి. 1. మూర్ఖుడగు ; 2. చిక్కులుపడు. స.క్రి. 1. లంచం తిను ; 2. ఓడినట్లు సైగచేయు ; 3. కసవుతిను. గడ్డితుక్కు వి. నలిగిపనికిరానిగడ్డి. గడ్డిదుబ్బు వి. 1. పొట్టకర్ర గంటకర్ర ; 2. దుబ్బుగాపెరిగినగడ్డి. గడ్డినువ్వులు వి.బ.వ. ఒకజాతినువ్వులు. గడ్డినూనె వి. మంటినూనె, కిరసనాయిలు. గడ్డివేత వి. గడ్డితోఇల్లుకప్పటం. గడ్డివంజ వి. వరిగడ్డి కట్ట. గడ్డిపడుగు వి. తొక్కించటానికి కళ్ళెంలో పరచిన గడ్డి. గడ్డిపరక రూ. గడిపరక. వి. 1. తృణ ఖండం, అల్ప తృణం. కు.సం. 10.173 ; 2. గడ్డిపరకవలె అల్పమైన(ది) వాడు. గడ్డిపాము వి. ఒకజాతిపాము. గడ్డిపిట్ట వి. పక్షివిశేషం. రసిక. 1.67. గడ్డిపెట్టు స.క్రి. 1. చీవాట్లుపెట్టు ; 2. గడ్డితినిపించు. గడ్డిపోగులకోక వి. ఒకకొలికిఎరుపు, రెండు కొలుకులుతెలుపు చొప్పున నిలువుపోగులుపెట్టినేసిన చీర. గడ్డిపోగులచీర వి. ఒకకొలికి ఎరుపు, రెండుకొలుకులు తెలుపుచొప్పున నిలువుకుపెట్టిన నేసినచీర. గడ్డిపోచ వి. 1. అల్పతృణం ; 2. గడ్డిపోచవలెఅల్పమైన(ది)వాడు. గడ్డిబెండు వి. గడ్డికట్ట. గడ్డిబొద్దు రూ. గడ్డిబొద్దువ. వి. 1. కొన్నిమోపులపరిమాణంకలిగి బండిమీదతీసుకొనివచ్చే పెద్దగడ్డికట్ట. చంద్రరే. 1.69 ; 2. చుట్టకుదురు. గడ్డిబొద్దువ రూ.చూ. గడ్డిబొద్దు. వి. చుట్టకుదురు. గడ్డిమచ్చ వి. పొగబయటికిరాక నల్లగా గడ్డిపరకల్లాగా కుండలపై ఏర్పడేమచ్చ. గడ్డిమేటి రూ.చూ. గడ్డిమేటు. వి. గడ్డి బొద్దు. గడ్డిమేటు రూ. గడ్డిమేటి. వి. వెంటితో బిగించిన పెద్దగడ్డికుప్ప. గడ్డిమొలత్రాడు వి. ముంజదర్భలమొలతాడు. గడ్డిల్లు వి. పూరిల్లు, గడ్డితోకప్పినఇల్లు. <గడ్డి+ఇల్లు. గడ్డివడ్లు వి.బ.వ. చామలు, సస్యవిశేషం. గడ్డివామి వి. గడ్డిని మొత్తంగాఒకచోటపేర్చిన పెద్దకుప్ప. గడ్డిసుమ్మలు వి.బ.వ. ఆములో కుండలుకట్టడానికి కుండలకింద పడుగులాగ కుదుర్లాగపేర్చినగడ్డిచుట్టలు. గడ్డీగత్రా వి. గడ్డీమొదలైనవి. గడ్డీగాదం రూ.చూ. గడ్డిగాదము. వి. గడ్డి మొదలైనవి.
గడ్డిగము చూ. జడ్డిగము. వి. చాలువెంటనేగింజలు పడటానికి వాడే కొర్రుమీదగొట్టంలాగఉండేసాధనం.
గడ్డిన్క రూ.చూ. గండినక. వి. పెద్దకణాలుగాఉండేఇసక.
గడ్డీగత్రా చూ. గడ్డి.
గడ్డీగాదం చూ. గడ్డి.
గడ్డు[1] రూ. గడు, చూ. గట్టి. విణ. 1. అధికుడు, ఎక్కువవాడు. రామలిం.శ. 26 ; 2. అసాధ్యమయిన ; 3. గట్టి, కష్టమైన ; వి. ఆధిక్యం. అతిశయం.

క. గడ్డె, గంటె. ముద్ద, మొత్తం ; తు. గట్టి, గడుసు. గట్టి, దృఢం ; త. కట్టు. గట్టిపరచు, గడ్డ, కణిశ ; మ. కట్ట. ముద్ద ; కో. కట్య.

గడ్డగు అ.క్రి. దుష్కరమగు. గడ్డుకొను అ.క్రి. అతిశయించు, ముమ్మరించు. భీమ. 5.8. గడ్డుతిరుగు అ.క్రి. పరిష్కారంకాకుండు. గడ్డుదంటు వి. కంకివెయ్యనివట్టిదంటు. గడ్డుమన్నెము రూ. గడుమన్నెము. వి. లోమన్నెం, చొరరానికొండప్రదేశం. గడ్డురుకు రూ.చూ గడ్డుఉరుకు. అ.క్రి. 1. పారిపోవు. తప్పుకొనిపోవు ; 2. పైబడు, కలియబడు, <గడ్డు[1]+ఉరుకు. గడ్డురోగం వి. మొదళ్ళదగ్గరబుడిపెలుఏర్పడి అందులో పురుగులుచేరే పొగాకు

తెగులు. గడ్డురోజులు వి.బ.వ. కష్టకాలం, కఠినమైనదినాలు. గడ్డుఱుకు రూ. గడ్డురుకు. స.క్రి. 1. పారిపోవు, తప్పించుకొనిపోవు. హరి. ఉ. 4.29 ; 2. పైబడు. రాఘవ. 4.152. వి. బలాత్కారం. <గడ్డు¹+ఉఱుకు. గడ్డుపడు (-వడు) అ.క్రి. అడ్డుపడు, గడ్డుతిరుగు. గడ్డుసమస్య వి. కఠినసమస్య.

గడ్డు² వి. గట్టు, ఒడ్డు.

క. గడ్డె. గట్టు, ఒడ్డు, తీరం.

గడ్డుగ వి. ఒకవిధమైనపన్ను లేదా సుంకం.

గడ్డుగమాడలు వి.బ.వ. ఒకవిధమైనపన్ను లేక సుంకం.

గడ్డువమడి వి. వరిపంట సేద్యానికనువైన భూమి.

గడ్డెనబొడ్డి రూ. గడ్డెనబొద్దు. వి. బాలురక్రీడావిశేషం.

గడ్డెవబొద్దు రూ.చూ. గడ్డెనబొడ్డి. వి. బాలక్రీడావిశేషం.

గడ్డెము రూ.చూ. గడ్డాయము. వి. బలాత్కారం.

గడ్తారుపిడత వి. కూరకు, పులుసుకు వాడే మధ్యరకంసైజు మట్టిపాత్ర.

గడ్పపన్ను చూ. గడప. వి. ఇంటిపన్ను.

గడ్యారము రూ.చూ. గడియారము. వి. గడియారం.

గణగణ రూ. ఘణఘణ, ఘణంఘణ. వి. ఘంటాధ్వనికి అనుకరణం. ప్రబంధ. 18.

క. *గణగణ-*. ఘంటానాదానికి అనుకరణ ; త. *కణకణ-*.

గణగణలాడు అ.క్రి. గంటమోగు.

గణాకు వి. చుత్కాకు, ఒకరకం ఆకుకూర.

గణాకుండ రూ.చూ. గడేకుండ. వి. ఒకరకం వాద్యపుకుండ.

గణాచారి వి. 1. దయ్యం లేక క్షుద్ర దేవతలు పూనినవాడు శుక. 3.18 ; 2. దయ్యాన్ని వెళ్ళగొట్టేవాడు ; 3. శ్రేష్ఠుడు ; 4. నాయకుడు.

<సం. గణాచారిన్.

గణాచారిఇనాం వి. గ్రామదేవతోత్సవాల్లో ఒళ్ళుపెరిగే వ్యక్తికిచ్చిన ఇనాం.

గణితంకట్టు స.క్రి. ఇంటి ఆయువును నిర్ణయించు.

సం. *గణిత-*. లెక్క.

గణితి వి. ఎంచదగిన లెక్క.

క. *గణతి*. లెక్కించడం.

హిం. *గణ్నా*. లెక్కించడం.

గణియము రూ. గణెము. వి. వేషధారులు ధరించే లక్క సొమ్ము.

గణిల్లు రూ. ఘణిల్లు. వి. 1. గంటమోగే ధ్వనికి అనుకరణం ; 2. ఎద్దు రంకెకు అనుకరణ ధ్వని.

క. *గణ ; గణల్, గణిల్*. గంటలుమోగే ధ్వనికి అనుకరణ ధ్వని.

గణు విణ. పెద్ద, ముఖ్యమైన.

గణుతి వి. 1. స్తోత్రం. రఘు. 3.90 ; 2. ఎన్నిక. హంస. 2.48 ; 3. లెక్క, లక్ష్యం. శశా. 2.25.

సం. *గణిత-*, గణించబడేది, గణించటం, లెక్కించటం.

<సం. గణిత - (అర్థవిపరి.).

గణుతించు స.క్రి. 1. లక్ష్యపెట్టు. నిర్వ.రా. 3.108 ; 2. ఎంచు, భావించు. భార. శాంతి. 5.247 ; 3. స్తుతించు. భీమ. 1.7 ; 4. లెక్కించు. భాగ. 120. గణుతిసేయు (-చేయు) స.క్రి. లెక్కచేయు, లక్ష్యపెట్టు.

గణుపు రూ.చూ. కణుపు. వి. జంపరు కణుపు, గుండ్రటి భాగాన్ని, పలకల భాగాన్ని వేరుచేసే చోట ఉన్న ఉబ్బెత్తు భాగం.

గణుపుగానితోలుగా(డు వి. తొప్పె.

గణుసు (గడ్డ) రూ.చూ. గెనుసు (గడ్డ). వి. చిలగడదుంప.

గణె రూ.చూ. గడె¹. వి. అర్గళం.

గణెము రూ.చూ. గణియము. వి. వేషధారులు ధరించే లక్కసొమ్ము.

గణేకుండ రూ.చూ. గడేకుండ. వి. ఒకరకం వాద్యపుకుండ.

గణేశభోగాలు వి.బ.వ. ఒకరకం పెద్దగింజవడ్లు.

గణేష్పట్టె వి. వినాయకుడి విగ్రహం చెక్కిన ద్వారబంధపు పై పట్టె.

సం. *గణేశ-*. వినాయకుడు.

గంట¹ వి. 1. వాద్యవిశేషం. కు. సం. 8.22 ; 2. కింకిణి, చిరుగంట. యయా. 4.89 ; 3. (ఒక గడియ = 24 నిమిషాల కాలం.) రెండున్నర గడియల కాలం. ఆం.భా. 3.52 ; 4. ఏమీలేకుండడం, రిక్తత.

సం. *ఘంటా.* ; ప్రా. *ఘంటా* ; అప. *ఘంటు, ఘండా* ; పా. *ఘంటా*. నే. *ఘంటు* ; హిం. *ఘంటా* ;

క. *గంటె*. ఇంగ్లీషు కాలంలోని గంట ; తు. *గంటె* ; త. *కంటై* ; కుఇ. *గొంటు* ; బ్రా. *ఘంటు*. గంట రెండున్నర గడియల కాలం.

<ప్రా. ఘంటా.

గంటకొట్టు స.క్రి. గంటవాయించు. అ.క్రి. చచ్చు, చనిపోవు. గంటచుక్క వి. కుందేటి చుక్క, పొద్దుపొడవటానికి ముందు తూర్పున, పొద్దుగుంకిన వెనుక పడమటనూ కన్పించే చుక్క. గంటపగులు అ.క్రి. చీలు. గంటమొలమాలు వి. కింకిణిమేఖల. గంటల్లు రూ. గంటెర్రు. వి. పశువుల మెడమీది పుండు. <గంట¹+అల్లు. గంటలగడ వి. ఉత్తరాలు మొ. వాటిలో ఉపయుక్తమయ్యే ఒకరకం గంటలకఱ్ఱ. గంటలమొలనూలు వి. కింకిణిమేఖల. గంటవా(డు రూ.చూ. గంటవాండు. వి. గంటవాయించేవాడు. గంటవాండు రూ. గంటవా(డు. వి. గంటవాయించేవాడు. గంటవాయించు స.క్రి. 1. గంటకొట్టు ; 2. ఎగవేయు. గంటవే(ట వి. రాత్రిపూట ఆడే ఒకరకం ఆట (ఇందు దీపాలు, చిరుగంటలు ఉపయోగిస్తారు). కాశి. 3.47. గంటవే(టరి వి. గంటవేట ఆడేవాడు. అష్ట. క. 2 పు.87. గంటవ్రేయు స.క్రి. గంటలుకొట్టు. కాశీ. 5.307. గంటపాల వి. గంటకంబం. గంటసుడి వి. గంగిరెద్దు మీద సుడి. గంటసూరి (చూరు)వి. వాలుగా ఉన్న చూరు.

గంట² వి. గడ్డిదుబ్బు. భార. ఆది. 2.143.

క. *గంటె*. గడ్డి కఱ్ఱలు, చిన్న చిన్న చెట్లు, ఒకరకం గడ్డి ; హో.చూ. హిం. *ఘంటుకరన్*. ఒకరకం గడ్డి.

గంటకట్టు అ.క్రి. దుబ్బుకట్టు. గంటకత్తి వి. సస్య గుచ్ఛం. ఆం.భా. 2.237 ; గంటకొత్తులు వి.బ.వ. ధాన్య

విశేషం. గంటపిట్ట వి. పక్షివిశేషం. గంటమొలకలు వి.బ.వ. మొలకొలకుల్లో ఒకరకం. గంటలగడ్డి వి. మెట్టలో పెరిగే కలుపు మొక్క (Eleusina indica Galstn). గంటలలం వి. గంటరాకు (Eleusina indica Gaertn).

గంటం రూ.చూ. గంటము. వి. 1. రాతిమీద పూజలు చెక్కడానికి వాడే పదునైన ఇనపసాధనం; 2. దబ్బారాట్నం బొమ్మలకుగాని, దొడ్డినిలువులకుగాని బిగించే మందపు కర్ర, పెద్ద కదురు; 3. మగ్గం గుంటలో పావు చెక్కల బిగింపుకు వేసిన అడ్డపుల్ల; 4. పేటువడికి కింద వేలాడ గట్టిన బరువు; 5. జాకార్డుదాబీ అమర్చిన మగ్గంలో, వడికి చివర కట్టిన ఇనపఊచ; 6. పత్తినుంచి గింజలు వేరు చెయ్యడానికి వాడే ఇనప కర్ర; 7. ఏకు తయారు చెయ్యడానికి ఉపయోగించే పుల్ల.

గంటంగుజ్జు వి. దబ్బారాట్నానికి గంటం బిగించే నిలువు చెక్క. గంటందిండు వి. గంటానికి బిగించిన రీలు దారపు గిలక.

గంటకాకు వి. మెట్టలో పెరిగే కలుపు మొక్క (Eleusina indica Gaertn).

గంటనామబద్ద వి. తలుపురెక్కమీద అడ్డంగా బిగించే కొయ్య బద్ద.

గంటము రూ. గంటం, గంట్లం. వి. ఉక్కు మొదలైన వాటితో చేయబడి తాటాకుల మీద రాయడానికి ఉపయోగించే సాధనం. భీమ. 1.80.

హిం. *గంటమ్‌*-. ఉక్కు మొ. వాటితో చేయబడి తాటాకులమీద రాయడానికి ఉపయోగించే సాధనం.

క. *కంఠ*; త. *కంటమ్‌*.

గంటలమ్మ రూ.చూ. గంటాలమ్మ. వి. ఒక గ్రామదేవత.

గంటాలమ్మ రూ. గంటలమ్మ. వి. గ్రామదేవత.

గంటి[1] రూ.చూ. గంటు. వి. 1. గాయం, క్షతం. భార. శల్య. 2.160; 2. దుఃఖం. యయా. 4; 3. రంధ్రం, కన్నం. విజయ. 3.25.

గంటిపడు రూ.చూ. గంటివడు. అ.క్రి. 1. గాయమగు; 2. కన్నమేర్పడు. గంటిపఱచు స.క్రి. రంధ్రం పడేట్లు చేయు. చంద్రాంగ. 4.193. గంటిపెట్టు రూ.చూ. గంటివెట్టు. స.క్రి. గంటిపడచేయు. గంటివడు (-పడు) రూ. గంటిపడు. అ.క్రి. గాయపడు. భాస్క.రా. యు. 480. గంటివెట్టు (-పెట్టు) రూ. గంటిపెట్టు. స.క్రి. బొర్రెపెట్టు. శేయా. 3.143. గంటిసేయు (-చేయు) స.క్రి. గాయపరచు. దశా. 3.17.

గంటి[2] రూ.చూ. గంటె[2]. వి. సజ్జ (Pennisatum typholidicum).

గంటిముగ్గు వి. గంటెన్నుతో వేసిన పిండిముగ్గు.

గంటిగివలం వి. మెట్టలో పెరిగే కలుపుమొక్క (Eleusina indica Gaurtn).

గంటిపోట్లాటలు వి.బ.వ. బాలక్రీడావిశేషం, అందలాలు.

గంటియ రూ.చూ. గంటె[2]. వి. ఒకరకం ఆహారధాన్యం.

గంటియలు రూ.చూ. గంటీలు. వి.బ.వ. చెవిపోగులు.

గంటీలు రూ. కంటీలు, గంటియలు, గంట్లు. వి.బ.వ. కర్ణవేష్టన విశేషం, ఒకరకం చెవిపోగులు. హంస. 4.138.

సం. *ఘంటికా*. చిరుగంట; ప్రా. *ఘంటియా*. ఆభరణవిశేషం, చిరుగంట.

క. *గంటి*. ఒకరకం చిన్న బంగారపు చెవిపోగులు.

<ప్రా. ఘంటియా.

గంటు రూ. గంటి[1]. చూ. గండి. వి. 1. వెంట్రుకలముడి. భార. సభా. 1.200; 2. హృదయగ్రంథి. ప్రబోధ. 5.108; 3. సంచిముడి. ఆము. 4.3; 4. గణుపు, పర్వం, ఆం.భా. 2.74; 5. పగులు, చీల్పు, 6. నొక్కు, రాతిలోని గుంట; 7. వేసిన రంధ్రం. 8. గాయం; 9. వ్యవహారం; 10. పేచీ, వివాదం; 11. దెబ్బతగిలి ఏర్పడ్డ కదుం లేక కాయ (బొప్పి); 12. స్వల్పమైన పన్ను చెల్లిస్తూ వంశపారంపర్యంగా అనుభవించే ఒక విధమైన భూస్వామ్యం; 13. పేచీ; 14. ఆస్తి. స.క్రి. గాయపరచు. నృసింహ. 5.12.

సం. /*గంథి*-. ముడి; ప్రా. *గంఠి*-. ముడి; పా. *గంఠి*.

క. *గంటు*. చెరకు, వెదురు మొదలగు వాటి కర్రల మధ్య ఉండే కణుపుముడి, సంచి, మూట మొదలైన వాటి ముడి.

<పా. గంఠి-.

గంటుగూరు (-కూరు) అ.క్రి. ధనం సమకూరు. గంటునొప్పి వి. రుతుశూల. గంటుపోవు అ.క్రి. 1. నష్టమగు; 2. గాయపడు. గంటుబడు (-పడు) అ.క్రి. 1. పనిసాఫీగా జరగకుండా పాడయిపోవు; 2. ముడిపడు; 3. ప్రతిబంధకం ఏర్పడు; 4. వెంటబడు. గంటుభారంగి వి. ఔషధాల్లో ఉపయోగపడే ఒక మొక్క. ఆం. భా. 2.54. క. *గంటుబారంగి*. ఔషధివిశేషం (Clerodendron serratun). గంటుమడి వి. గడ్డెమడి, వరిమడి. గంటుమినుము వి. మినుములో ఒకరకం. గంటువెట్టు (-పెట్టు) స.క్రి. ముడిపడేట్లు చేయు. భార. ఉద్యో. 3.73. గంటువేయు స.క్రి. తెగిన ఉన్నిపోగులు ముడివేయు. గంటుసేయు (-చేయు) స.క్రి. (దబ్బు) నిలువచేయు. గంట్లాడు స.క్రి. 1. లాగు, ఆకర్షించు; 2. పోట్లాడు.

గంటె[1] రూ.చూ. గరిటె. వి. గరిట. ఆం.భా. 2.243.

గంటెకర్ర వి. గరిటెలాగ లావుగా ఉండే కరిటి. గంటెకలుపు స.క్రి. వంటచేయు. గంటెకాడ[1] వి. గరిటెకాడ. గంటెదీసోడా వి. మగ్గం దగ్గర దీపం పెట్టుకొనే చిప్ప, గరిటెమాదిరిది.

గంటె[2] రూ. గంటి[2], గంటియ. వి. ఒకరకం ఆహారధాన్యం, సజ్జ. భీమ. 3.57 (Pennisetum Typhoides).

గంటెకాడ[2] వి. ఒకానొక చెట్టు. గంటెనేల వి. గంటెలు పండే నేల. గంటెన్ను వి. ముగ్గువేయడానికి వాడే సాధనం. గంటెపిట్ట వి. వరిగంటెపిట్ట. గంటెలు వి.బ.వ. సజ్జలు.

గంటె[3] వి. మెట్టలో పెరిగే ఒక కలుపుమొక్క (Eleusin-indica gaertn).

గంటెదూలం రూ. గండెదూలం. వి. మోటబావిమీద అడ్డంగా వేసిన పట్టె.

గంటెన వి. గిరికర్ణిక, వృక్షవిశేషం.

గంట్రెుు రూ.చూ. గంట్రుు. వి. అ(్రు (మెర) మీది పండు.
గంటెనము వి. అస్థలితో క్తి.
గంట్లం రూ.చూ. గంటము. వి. గంటం, ఉక్కు కలం.
గంట్లెకచోరము వి. పర్గ్రంథిక.
గంట్లకామగు వి. వృక్షవిశేషం, పర్గ్రంథం, గాదప్నుం.
గంట్లము వి. 1. గర్భిణీ స్త్రీలకు పెట్టేసూడిద. యయా. 4.25 ; 2. గర్భిణీ స్త్రీ యొక్క కోరిక.
గంట్లాడు చూ. గంటు.
గంట్లు రూ.చూ. గంటిలు. వి.బ.వ. 1. కర్ణవేష్టనవిశేషం, ఒకరకంచెవిపోగులు ; 2. తునకలు.
గండ[1] వి. 1. మగడు. మను. 1.12 ; 2. శూరుడు. అచ్చ.రా. యు. 6.598 ; 3. మిండడు.

క. గండ. బలవంతుడు, శక్తిమంతుడు, భర్త ; త. కండణ్ ;

నం. గండ-.

గండకట్లెలు వి.బ.వ. వంటకట్లెలు. గండకత్తెర రూ. గం(్రడకత్తెర. వి. 1. మెడకత్తెర, మెడమీదకత్తిరించే ఒక రకం కత్తెర. కళా. 6.43 ; 2. కష్టం, సంకటం. గండకత్తెర వేయు అ.(క్రి. మరణశిక్షవేయు. గండగొడ్డలి రూ. గం(్రడగొడ్డలి. వి. ఔ. పరశువు. పరమ. 2.124. నం. ఖండ కురార-. గం(్రడగొడ్డలి. గండగొడ్డలిశాల్పు వి. పరశు రాముడు. అచ్చ.రా. యు. 22. గండగొండిచేయు స.(క్రి. తగాదాపెట్టు, మొండితగాదాపెట్టు. గండ(డు వి. శూరుడు, మగడు. వీర. వి. 5.79. గండదొంగించు స.(క్రి. మద మణచు. గండభేరుండము వి. రెండుతలలుమూడు కన్నులు ఉన్నపక్షి విశేషం. నం. భేరుండ-. పక్షివిశేషం. <గండ[1]+భేరుండ- గండముంగిళులు వి.బ.వ. వీరులు కావుంద తగినముందరివాకిళ్ళు. గండర విణ. శూరత్వంగల, మొగతనంగల. గండరగండ(డు వి. శూరులందరికీ శూరుడు. సరస. 5.20.
గండ[2] వి. మొక్కుబడి.

గండతల రూ.చూ. గండదల. వి. 1. బలిగాఇచ్చేతల ; 2. మొక్కుబడి. గండదల (-తల) రూ. గండతల. వి. మొక్కు బడికిఇచ్చేతల. భోజ. 5.249. గండదివ్వె వి. మొక్కుబడికై పెట్టేజ్యోతి. గండదీపము రూ. గండాదీపము. వి. మొక్కుబడి దీపం. శుక. 2.495. గండదీపమెత్తు స.(క్రి. మొక్కుబడి చెల్లించడానికి, గోదుమపిండితోగాని అన్నంతోగాని సెమ్మె లాగచేసి, అందులోగుంటచేసి, నెయ్యిపోసి, పత్తివేసి దీపాన్ని వెలిగించు.
గండకబరిజెవురుగు వి. ఎన్నెమ్మపురుగు.
గండంగి వి. పెద్దనల్లకోతి, కొండముచ్చు.
గండడగించు చూ. గండు.
గండడగు చూ. గండు.
గండడచు చూ. గండు.
గండణచు చూ. గండు.
గండదూలం రూ. కండదూలం. వి. పిలదూలం, దూలానికి సమాంతరంగా గుజ్జులమీదవేసే చిన్నదూలం.
గండపర్కమూడలు వి.బ.వ. నాణెవిశేషం.
గండపెండరము రూ.చూ. గండపెండారము. వి. బిరుదుటందె. దశా. 7.250.
గండపెండారము రూ. గండపెండరము, గండపెండియము, గండపెండియరము, గండపెండెము, గండపెండెరము, గండ పెండేరము. వి. శూరులు, కవులు మొ. వారు కాలికి బిరుదుగా ధరించే అందె. కాశీ. 1.45.

క. గండపెండేర-. శూరులు, కవులు మొ. వారుకాలికి బిరుదుగా ధరించే అందె.
గండపెండియము రూ.చూ. గండపెండారము. వి. బిరుదుటందె.
గండపెండియరము రూ.చూ. గండపెండారము. వి. బిరుదు టందె. మను. 1.51.
గండపెండెము రూ.చూ. గండపెండారము. వి. బిరుదుటందె. ఉ.రా. 2.421.
గండపెండెరము రూ.చూ. గండపెండారము. వి. బిరుదుటందె. రసిక. 1.48.
గండపెండేరము రూ.చూ. గండపెండారము. వి. బిరుదుటందె (అల్లసానిపెద్దన చాటువు).
గండపెరోజా వి. శ్రీవాసం.
గండబేటము వి. (్రపేమ.
గండమాడ వి. అర్ధనిష్కం.
గండము వి. కేదారం, వరిభూమి. ద. హిం.గా. సంపు. 4. గా.సం. 1248.
గండరించు రూ.చూ. ఖండరించు. స.(క్రి. 1. పడియచ్చు మొద లైన వాటిలో వి(గ్రహాదుల్ని నిర్మించు. కు.సం. 7.111. భార. విరా. 2.134 ; 2. పుట్టించు. మార్క; 3. అ.(క్రి. 1. ఉదయించు, పుట్టు. భాగ. 6.260 ; 2. అతిశయించు, (్రపకాశించు. భాగ. 9.260.
గండరు(డు వి. గండడు. వీర. వి. 4.79.

క. గండు-. మగజాతి, పురుషుడు, బలవంతుడు, ధైర్యం.
గండరులు వి.బ.వ. తునకలు.

నం. ఖండ-.ముక్క, తునక.
గండరువు రూ. గండారము. వి. పడియచ్చు. ఒత్తిరూపమేర్పరచ టానికి తొలిచిచేసినఅచ్చు. నిర్వ.రా. 6.53. భార. అను. 1.183.

గండరువొనరించు స.(క్రి. దేవతా(్రపతిమచేయు.
గండరువొనరించు చూ. గండరువు.
గండలించు రూ.చూ. ఖండరించు. అ.(క్రి. కలుగు, పుట్టు.
గండలియతీగె వి. మహేశ్వరీలత.
గండవ వి. గండి.
గండవడము రూ.చూ. కండవడము. వి. యవనిక, తెర. షో.చ. 8.61.
గండసర్ద వి. సజ్జలోఒకరకం.
గండాగొండి వి. ఆరితేరినదిట్ట. విణ. ఆరితేరిన.

గండాగొండితనము వి. మొండితనం.
గండాడు చూ. గండు.
గండాదీపము రూ.చూ. గండదీపము. వి. మొక్కుబడిదీపం.
గండానవచ్చు అ.(క్రి. ప్రమాదకరమగు. శాశ్వ. 6.8.

సం. గండ-. ప్రమాదం.

గండాపింది వి. అనవసరప్రయాస.

గండారపుబొమ్మ చూ. గండారము.

గండారము రూ.చూ. గండరువు. వి. 1. పడియచ్చుతోతీసినప్రతికృతి. ఉ.హరి. 1.60 ; 2. పడియచ్చు. ప్రబంధ. 788. **గండారపుబొమ్మ** వి. రాతితోచెక్కినబొమ్మ. ఉ.హరి. 1.60.

గండారు వి. చెరసాల. యయా. 4.8.

గండి రూ. గండె². వి. 1. సందు, అవకాశం. భార. ద్రోణ. 3.88 ; 2. రంధ్రం. భాగ. 10పూ. 1559 ; 3. బిలం. భోజ. 5.75 ; 4. గుంట. మను. 6.27 ; 5. బట్టీలోనిప్పు పెట్టటానికి తెరచిఉంచిన రంధ్రం ; 6. నీళ్ళుపోయేదారి ; 7. దూలానికి దానిమీద దంతెపై మట్టానికి మధ్యఉన్న జాగా ; 8. చెరువుకట్టగాని, పొలంగట్టుగాని నీళ్ళుఉరవడికి తెగినచోటు ; 9. మడిగట్టుతెంపినీళ్ళుపెట్టేదారి, మడవ ; 10. పొలంలో వాననీటిపారుదలవల్ల ఏర్పడ్డ పల్లం లేక గొయ్యి.

క. కండి, గండి-. బెజ్జం ; తు. కండి, గండి. బెజ్జం ; మ. కంటి, ఖాళీ, గోడపగులు ; కోలా. గండ్- ; బ్రా. కండీ. ఖాళీ, గండి.

<మూ.ద్రా.* కణ్-త్-.

గండిక వి. గండి. **గండికాఁడగు** అ.క్రి. నేర్పరిఅగు, దొంగయగు. శాకు. నం. 9.283. **గండికొట్టు** స.క్రి. దొంగిలించు. **గండిచేయు** స.క్రి. కన్నంకలదిగా చేయు. మను. 3.40. **గండిదొంగ** వి. కన్నపుదొంగ సీలా. 3.52. **గండిన** వి. 1. రంధ్రం ; 2. సందు ; 3. పగులు. **గండిపడు** అ.క్రి. 1. నష్టంవచ్చు ; 2. గట్టుతెగు.

గండికట్టు స.క్రి. అత్తెనరుపెట్టు.

గండివనము వి. ఒకరకంమొక్క, గ్రంథిపర్ణం, పచ్చాకు. అం.భా. 2.162.

సం. గ్రంథిపర్ణ-. ఒకరకంమొక్క. హిం. గంఠివన్. ఒకరకంమొక్క, గంధిపర్ణి.

గండినక చూ. గండు.

గండినుక చూ. గండు.

గండీఁగ చూ. గండు.

గండు వి. 1. గర్వం. భార.సౌప్తి. 1.22 ; 2. మగతనం. భార. స్త్రీ. 2.77 ; 3. బలం, శక్తి. భార. అశ్వ. 3.124 ; 4. పశుజాతిలోమగది. మను. 4.36 ; 5. కోపం. శుక. 4.43. విశే. మగది. భార. అను. 1.181.

క. గండు, బలం, ధైర్యం, జంతువుల్లో మగది ; కొడ. కండె. కుక్కలు మొ. వాటిల్లోమగది ; తు. గండు. మగ, బలంగల ; త. కెంటన్. దృఢకాయుడు. మ. కంటన్. ముఖ్యంగా పిల్లలలోమగది ; కోట. గంగ్. మగ.

గండడఁగించు స.క్రి. పొగరణచు. ఉ. హరి. 1.87. **గండడఁగు** రూ. గండణఁగు. అ.క్రి. 1. బలహీనుడగు. భార. ద్రోణ. 4.153 ; 2. చచ్చు ; 3. మదముడుగు. **గండడఁచు** స.క్రి. ఓడించు, లొంగదీయు. జంద. 1.152. **గండణఁగు** రూ.చూ. గండడఁగు. అ.క్రి. 1. మందమీడుగు ; 2. చచ్చు. **గండాడు** స.క్రి. కలియు. సంగమించు. విజ్ఞా. 2.126. **గండినక** రూ. గడ్డిన్క. గండినుక, గండ్రినక. వి. పెద్దకణాలుగా ఉండే ఇసక. <గండు+ఇసక. **గండినుక** రూ.చూ. గండినక. వి. పెద్దకణాలుగఉండే ఇసుక. <గండు+ఇసుక. **గండీఁగ** వి. పెద్దఈగ <గండు+ఈఁగ. **గండుకరణము** వి. పక్షివిశేషం. **గండుగన్నేరు** వి. కొండగన్నేరు, ఒకరకంచెట్టు. (Alstonia nereifolia). **గండుఁగోయిల** (-కోయిల) వి. మగకోయిల. భార. అను. 1.191. **గండుచీమ** రూ. గండుఁజీమ. వి. పెద్దనల్లచీమ. **గండుఁజీమ** (-చీమ) రూ.చూ. గండుచీమ. వి. పెద్దనల్లచీమ. **గండుతెప్ప** వి. పెద్దమబ్బు. **గండుదేరు** (-తేరు) అ.క్రి. 1. బలియు ; 2. గర్వించు. **గండుపిల్లి** వి. మార్జాలవిశేషం. **గండుబెండువడు** (-పడు) అ.క్రి. నీరసించు, బక్కచిక్కు. **గండుమిగులు** అ.క్రి. 1. విజృంభించు. భార.ద్రోణ. 5,95 ; 2. ఒప్పు. దశా. 3.52. **గండుమీను** వి. నదిలోఉండేఒకరకంచేప. **గండుమీఱు** అ.క్రి. శక్తి హెచ్చు. మను. 2.77. **గండుముసురు** వి. జడివాన, ఆసారం. **గండుమూతి** వి. భీకరముఖం. **గండుమెఱయు** అ.క్రి. 1. ఒప్పు. శృం. నై. 1.57 ; 2. విజృంభించు, చెలరేగు. **గండుఱాయి** వి. వజ్రం, మగరాయి. హరిశ్చ.ఉ. 3.131. **గండువావిలి** వి. వృక్షవిశేషం. హంస. 4.11. **గండెక్కు** అ.క్రి. మదించు.భల్లా. 3.16. <గండు+ఎక్కు.

గండుగుదంకొట్టు స.క్రి. మొట్టమొదట కుదంసలవలో వాటను గట్టిగాకొట్టు.

గండుమడి వి. వరిమడి, గడ్డెమడి.

గండె¹ రూ. గెండ, గెండి, గెండియ, గెండె. వి. మత్స్యవిశేషం. ఆము. 5.413, ప్రబంధ. 195.

క. గెండె-మీన్. ఒకరకం చేప ; త. కెండై ; మ. కెంట ; కెండే.

గండె² రూ.చూ. గండి. వి. 1. రంధ్రం ; 2. సందు ; 3. బిలం.

గండె³ రూ.చూ. కండియ. వి. కండె.

గండెం రూ.చూ. కండెం. వి. ఎత్తునుగాని, లోతునుగాని తెలిపే పరిమాణం.

గండెక్కు చూ. గండు.

గండెదూలం రూ.చూ. గంటెదూలం. వి. ఉద్దెలేని మోటబావి మీదగాని ఏతపు బావిమీదగాని అడ్డంగావేసిన పట్టె.

గండోలము వి. మత్స్య విశేషం, కుచ్చలమీను.

పో.చూ.సం. గండోల-. బెల్లం.

గండోలి రూ. గండోలి². వి. హాస్యగాడు, గండోడివాడు.

సం. గండోలి-. కండిరీగ.

<సం. గండోలి-. (అర్థవిపరి.).

గండోలిగాఁడు (-కాఁడు) రూ.చూ. గండోలిగాఁడు. వి. హాస్యగాడు.

గండ్రి¹ విశే. 1. పరుషమైన. మను. 5.17 ; 2. గట్టి, పొల్లు కాని. శివ. ధ. 5.8 ; 3. దుష్టుడైన ; 4. పెద్దదయిన.

గండ్రికత్తెర రూ.చూ. గండకత్తెర. వి. ఆయుధ విశేషం. **గండ్రిగుద్దలి** వి. నేలను తవ్వే పనిముట్టు. **గండ్రిగొడ్డలి** రూ.చూ. గండగొడ్డలి. వి.జా. ఒకవిధమైన గొడ్డలి

గండ్రచీమ వి. పెద్ద నల్లచీమ. గండ్రమూ(క వి. పెద్దనూక, పెద్ద తండుల ఖండం. గండ్రపురి[1] వి. 1. పెద్దపట్టణం. పాండు. 3.56 ; 2. పోటీకర్ర. గండ్రపురి[2] వి. బాగా పెట్టిన పురి. గండ్రిసక రూ.చూ. గండిసక. వి. పెద్దపెద్ద కణాలుగా ఉండే ఇసుక.

గండ్ర[2] వి. ఖండం, ముక్క. పండి. చ. 2. 96.

గండ్రలుసేయు స.క్రి. ముక్కలుచేయు. పండి. చ. 2.321. గండ్రిక రూ. కండిక, కండ్రిక[1]. వి. తునక. యయా. 2.32. గండ్రించు స.క్రి. గండ్రలుచేయు, ఖండించు. చెన్న. బసవ. 5.250.

గండ్రిక చూ. గండ్ర[2].

గండ్రించు చూ. గండ్ర[2].

గండ్రిసక చూ. గండ్ర[1].

గండ్లపెనం చూ. గండి[1]. వి. నన్నని రంధ్రాలున్న పెనం.

గండ్లమూకటి చూ. గండి[1]. రూ. గెండ్లిమూకటి, గెండ్లుమూకటి. వి. నగభాగంవరకు రంధ్రాలుండి రెండంచులుకలిగి, గంజి వార్చుకు వాడే మట్టిమూకుడు.

గతపడు అ.క్రి. 1. చచ్చు. రం.రా.యు. 378 వు. 21 పం. ; 2. కడచు ; 3. గంతుకొను ; 4. ప్రాప్తించు.

నం. గత-. గతించిన ; హిం. గత్. అవ్వటం.

క. గతిసు. చచ్చు.

<నం. గత-+పడు. (అర్థవిపరి.).

గతమగు అ.క్రి. చనిపోవు. పల్నా. వు. 19.

నం. గత-. అయిపోయిన.

<నం. గత-+అగు.

గతముసేయు(-చేయు) స.క్రి. చంపు. పండి.చ. 5.521.

నం. గత-.కడచిన, నశించిన.

<నం. గత-.+చేయు.

గతరు వి. రావిచెట్టువంటి ఒకచెట్టు (Ceriops candoleana).

గతి వి. నాలుగు అనే సంఖ్యకు ఉదాహరణం. ద.హిం.శా. సంపు. 10. శా.సం. 198. క్రీ.శ. 1172.

నం. గతి-. ఉపాయం. (అర్థవిపరి.).

గతిగొను అ.క్రి. ఏకమగు. భాగ. 6.99.

<నం. గతి-+కొను.

గతిచెక్రం వి. పెట్టె రాట్నానికిగాని కిసాన్ రాట్నానికిగాని ఎడంవైపున కిందఉండే చిన్న కొయ్యచక్రం.

నం. గతిచక్ర-. తిరిగేచక్రం.

<నం. గతిచక్ర-. (అర్థవిపరి.).

గతిచెడ్డచెయుగు వి. గతిమాలినవాడు. ద్వి. హరిశ్చ. 2.2084 పం.

గతిపడు అ.క్రి. ప్రాప్తించు, లాభించు. సిం.ద్వా. 12.65.

సం. గతి-. ప్రాప్తి, గమనం.

గతిమాలినచే(తలు చూ. గతిమాలు.

గతిమాలు అ.క్రి. దిక్కుమాలు. శాశ్వ. సం. 5.101.

నం. గతి-. దిక్కు.

గతిమాలినచే(తలు వి.బ.వ. దిక్కుమాలిన చేతలు. సిం. ద్వా. 7.3.

గతిసేయు(-చేయు) స.క్రి. గతిఅగు, కాపాడు. సిం.ద్వా. 5.76.

సం. గతి-. తోవ.

<నం. గతి-+చేయు.

గతుకు[1] రూ.చూ. కతుకు[1]. స.క్రి. కతుకు (కుక్క మొ. కొంచెం కొంచెంగా తిను, నాలుకతో కొంచెం కొంచెంగా తాగు) నాకి తాగు, ఎంగిలితిను. బ్రహ్మో. 2.124.

గతుకు[2] వి. చిన్నగొయ్య.

క. గతుకు. చిన్నగొయ్య.

గతుకులువడు అ.క్రి. ఎగుడుదిగుడగు.

గతుక్కుమను అ.క్రి. 1. బెదురుచే గుండెజారు ; 2. చచ్చు. ధ్వన్యను.

గత్త రూ.చూ. గత్తము. వి. ఎరువు, పిడక.

గత్తబద్ద వి. మగ్గానికి బిగించిన పడుగులో అచ్చుదగ్గర దూర్చిన బట్ట.

గత్తము రూ. గత్త, గెత్తం, గెత్తము. వి. ఎరువు, గొర్రెపెంట.

గత్తర వి. 1. క్రమంలేక కలిసిపోవడం. కాశీ. 2.98 ; 2. ఉపద్రవం ; 3. గాబరా ; 4. వాంతి ; 5. కలరా ; 6. గ్రామదేవతకు చేసే జాతర.

గత్తరకా(డు వి. క్రమంలేనివాడు. గత్తరచేయు స.క్రి. గ్రామదేవతకు జాతరచేయు. గత్తరపడు అ.క్రి. 1. క్రమ భంగమగు ; 2. చెదరిపోవు, చెదరు.

గత్తు[1] వి. మూత్రగంధం, రొచ్చుకంపు.

క. గదడు. పశువుల రొచ్చుకంపు.

గత్తు[2] వి. 1. బెదరింపు ; 2. దిటవు.

గదగలమ్మ వి. గవదలువాచే అంటువ్యాధి.

గదమాయించు స.క్రి. గద్దించు, గదుము.

క. గదమాయిసు. గద్దించు, కఠినమైన మాటలుఅను.

<క. గదమాయిసు.

గదర వి. ఒకవిధమైన ఎండుచేప.

నే. గడెరా. ఒకరకమైనచేప.

గదరు రూ. గదురు. వి. దుర్గంధం. రు.నం. 6.37.

గదవ వి. బుడ్డబురిజచెట్టు (Careya arborea).

క. గదరు. ఆవు మూత్రగంధం, మేకల గొర్రెలవాసన.

గది వి. 1. ఇంటిలోపలి అర, గదిలోపలి అర, ఇంట్లోగోడలు మొ. వాటితో వేరుచేయబడిన భాగం ; 2. అయిదున్నర మూరల పొడుగు నాలుగున్నర మూరల వెడల్పులో కొలత గల ఇంటిలోని భాగం ; 3. రోగంకలవాడు ; 4. ఈమ, గొర్రుచెక్కల మధ్యఉండే ఎడం ; 5. పన్నెండు దండెలకు బిగించిన పుల్లలమధ్య వెలితి ; 6. కొయ్యతోచేసిన పెట్టె ; 7. ఇటిక బట్టీలో ఇటికలను పేర్చేభాగం.

గదిగె వి. ఒసికర్ర.

గదిపోవు అ.క్రి. నేతనేసేటప్పుడు రెండుపోగులు తెగి వెలితి ఏర్పడు.

గదిరి వి. అడవిగోరింతచెట్టు. తరిమెనకూ, ఇంధనంగా ఉప యోగపడే కలపనిచ్చే చెట్టు (Erythroxylon monogynun).

గదుకు రూ.చూ. కతుకు[1]. స.క్రి. కుక్క మొ. కొంచెం కొంచెం తిను. వాసిష్ఠ. 1.7 ; వి. ఎంగిలి తినటం.

గదుకుమూకంచు వి. చివర ఎరుపురంగు జమిలిపోగులుపెట్టి

ముప్పాతిక అంగుళం వెడల్పున సాదాపట్టె పవేట్టునేసిన అంచు.

గదుగుడు వి. జరగటం, జారుడు.

గదుము రూ. గెదుము. స.క్రి. అదలించు, గద్దించు. సారంగ. 1.69. వి. నెట్టు, బొప్పి.

క. గదఱు. గట్టిగాశబ్దంచేయు, ఉరుము, గర్జన, అరుపు, ఏడ్పు, పెద్దగొంతుతో బెదిరించు ; తు. గద్దల. శబ్దం ; త. కతఱు (కతఱై). నొప్పితోగాని బాధతోగాని గట్టిగాఅరుచు, మూలుగు, అరచు ; మ. కతఱుక. అరచు. బాధపడు.

గదుముకొనిపోవు స.క్రి. తరుముకొనిపోవు. గదుముకొను స.క్రి. గద్దించు, ఉరుము, బెదిరించు. యయా. 5.119.

గదురు రూ.చూ. గదరు. వి. దుర్గంధం, దుర్వాసన. పాండు. 2.56. విశ. 1. విస్రం, పచ్చి వాసనకల. ఘటికా. 1.153 ; 2. చెడ్డదైన. భాగ. 7.435. చంద్రాంగ. 5.121 ; స.క్రి. 1. పొందు ; 2. కమ్ముకొను.

గదురుకొను[1] అ.క్రి. చెడుకంపుకొట్టు, కమ్ము. గదురుపిల్ల వి. పదేండ్లలోపు బాలిక. గదురుపిల్లవాఁడు వి. పదేండ్లలోపు బాలుడు. గదురుకొను[2] స.క్రి. తిట్టు, కసురుకొను.

గద్ద రూ.చూ. గ్రద్ద. వి. పక్షివిశేషం, గృధ్రం, గెద్ద.

గద్దకత్తె వి. గడుసు స్త్రీ. గద్దకాఁడు వి. గడసరి, గడుసు వాడు, నేర్పరి. గద్దగొర్వు వి. కిటికీరెక్కను తెరచి ఉంచే ఇనపకొక్కెం. గద్దగోడి రూ. గెద్దగోడి. వి. గద్దగోరులాంటి వాడైన వంకర ముళ్ళున్న కలుపు మొక్క, మల్లెచెట్టులాంటి కలుపుమొక్క (Scutia indica). గద్దగోడు వి. ఊఱై అర్ధపట్టెకుగాని నరిగుంజకుగాని వేసిన ఇనపకొక్కెం. గద్దగోరు రూ. గెద్దగోరు[1] (Scutia indica). వి. 1. చోర సాధన విశేషం, ఇది గద్దగోరులా వంపుగా ఉండి ఎదుటి దానికి తగిలితే పట్టుకుంటుంది. ప్రబంధ. 269. వేంక. పంచ. 3.166 ; 2. వృక్షవిశేషం (Scutia indica); 3. ఒకరకమైన గొళ్ళెం ; 4. గద్దయొక్క గోరు ; 5. తాళం చెవుల గుత్తి ; 6. తోకచివర చిన్న వంకర ; 7. కిటికీ రెక్కలు వాలకుండా పట్టి ఉంచే పరికరం, ఒకవైపుకు వంగి ఉంటుంది ; 8. అచ్చుగుదులు తగిలించే వంకర ఇనపఊచ. గద్దబొల్లి రూ. గెద్దబొల్లి. వి. ఒళ్ళు నలుపు, మొగం తెలుపుగా ఉండే బొల్లి. గద్దముక్కు వి. గద్దముక్కులాంటి ముక్కు. గద్దముక్కుచేప వి. ఒకరకం చేప. గద్దముక్కువాఁడు విశ. గద్దముక్కులాంటి ముక్కున్నవాడు, వాడిముక్కు గలవాడు. గద్దరెక్క వి. గద్దగోరు. కిటికీ రెక్కలు గాలికి వాలకుండా పట్టి ఉంచే పరికరం.

గద్దన వి. అదలింపు, గద్దింపు. ఆం.భా. 3.30.

గద్దపిపీలిక వి. ఎరుపుతో కూడిన తెలుపురంగులో గట్టిగా ఉండే కలపకలిగి సింధూరవర్ణపు పూలుపూసే చెట్టు (Woodferdia flolibenda).

గద్దరి వి. పొగరు. పల్నా. 90.

గద్దఱి విశ. 1. పొగరుగల. యయా. 2.18 ; 2. దుష్టం. ఉ.రా. 1.130 ; 3. నిపుణుడు. చంపూ.రా. 2.51 ; 4. దట్టమైన. సీమ. 160 ; 5. నేర్పుగత్తె ; 6. దిట్ట.

గద్దఱికాఁడు వి. నేర్పరి, నిపుణుడు. అచ్చ.రా. సుందర. 12. గద్దఱించు స.క్రి. భయపెట్టు, కలతపెట్టు ; అ.క్రి. గర్జించు. వరాహ. 3.4. గద్దఱితనము వి. 1. పొగరు. వరాహ. 4.80 ; 2. ధైర్యం. దశా. 4.40 ; 3. గడుసుదనం ; 4. తుంటరితనం.

గద్దవ వి. చెంపకింది భాగం, గవుద.

గద్ది రూ.చూ. గద్దియ[1]. వి. సింహాసనం.

గద్దిగ చూ. గద్దియ[1]. వి. కంబళి, గద్దెమీద వేసే కంబళి, గద్దె కంబళి. కువ.చ. 1.86.

క. గద్దిగె. సింహాసనం, ఆసనం ;

నే. గద్దీ. ఆసనం, సింహాసనం ; హిం. గద్దీ. గుర్రాల మీదగాని ఒంటెలమీదగాని పరచిన ఒక రకమయిన బట్ట, కూర్చునే స్థలం, ఆసనం.

<క. గద్దిగె (అర్థవిపరి.).

గద్దిగిన్నె వి. పచ్చడి పెట్టుకోడానికి వాడే గద్దె ఉండే చిన్న మట్టిపాత్ర.

గద్దించు స.క్రి. అదిలించు, బెదిరించు, గదమాయించు. ప్రభులిం. 3.58.

క. గద్దిసు. ఏడ్పు, గదమాయించు, తిట్టు ; త. కతఱు (కతడి). నొప్పితోగాని బాధతోగాని ఏడ్చు ; మ. కతఱుక. అరచు.

గద్దింపు చూ. గద్దించు. వి. అదిలింపు, గదమాయింపు. కువ.చ. 2.69.

గద్దియ[1] రూ. గద్ది, గద్దె[1]. వి. 1. సింహాసనం. భార.విరా. 1.85. హరి. పూ. 1.103 ; హర. 3.40 ; 2. పువ్వుల్లో ఉండే దుద్దు. వసు. 2.32 ; 3. పీఠం, పీట. ఆం.భా. 2.165 ; 4. బీట.

క. గద్దిగె, గద్దుగె, గర్దుగె. సింహాసం, ఆసనం ; తు. గద్దిగె ; గోం. గద్దీ, గాదీ ; పర్జి. గద్దీ. సింహాసనం ; సం. ఖట్టికా. సింహాసనం, గర్త- (గర్తికా). ఎత్తైన ఆసనం, సింహాసనం, ఋగ్వేదంలోని పీఠం ; మా. గాదీ. ఉన్నతాసనం ; అ.మా. గొదీ. అంబారీ ; నే. గద్దీ, గాదీ. ఆసనం, జీవనంమీద వేసే బట్ట, సింహాసనం ; అం. గాదీ. ఎత్తైన అరుగు, వేదిక ; గాదీ. పీఠం ; హిం. గాదీ. పీఠం, సింహాసనం ; పం. గద్దీ. సింహాసనం ; గు. గాదీ. ఉన్నతాసనం.

గద్దియ[2] రూ.చూ. గద్దె[2]. వి. బంగారునాణెం, వరహా.

గద్దియ[3] రూ.చూ. గద్దె[3]. వి. సోదె.

గద్దువ వి. గడ్డం. చిబుకం. కవిక. 4.94.

క. గద్ద. గడ్డం ; కొడ. గెడ్డ. గడ్డం ; తు. గడ్డ. గడ్డం ; త. కట్టమ్. చిబుకం ; కెట్టం. గడ్డం ; గోం. గడ్డా ; కొం. గడెయ్యు. గడ్డం ; పర్జి. గొడ్డం. గడ్డం ; కొలా. గడ్డమ్. చిబుకం, గడ్డం ; నా. గడ్డమ్. గెడ్డం ;

పో.చూ. సం. గణ్డ-. గండభాగం.

గద్దె[1] రూ.చూ. గద్దియ[1]. వి. 1. సింహాసనం. విక్ర. 2.95. హర. 3.40 ; 2. పీఠం, పీట. ఆం. భా. 2.165 ; 3. పువ్వులలో ఉండే దుద్దు ; 4. సోదె ; 5. గద్యం ; 6. తులసికోట దగ్గర కట్టిన తక్కువ ఎత్తుగల చిన్న అరుగు ; 7. గ్రామంలో పెద్దలు సమావేశమయ్యే స్థానం ; 8.

మరమగ్గం సొరుగుకు చివర నాడె బయటికి పోకుండా ఆపటానికి బిగించిన కొయ్య ; 9. గోడకట్టుబడిలో గట్టిదనం కోసం మధ్యమధ్యలో స్తంభాకారంలో కట్టే నిర్మాణం ; 10. మట్టుకూజా మొ. పాత్రలు దొర్లకుండా ఉండటానికి అడుగున మట్టిపెట్టి చేసిన భాగం.

గద్దెకంచుడు వి. అడుగు భాగంలో గద్దె ఉండే మట్టి పాత్ర, దీంట్లో కల్లుపోసి అమ్మవారి దగ్గర శాంతికోసం పెడ్తారు. గద్దెకంబడి వి. గద్దెమీద వేసే కంబళి. పండి. చ. 5.340. గద్దెకాళులది రూ. గద్దెకాళ్ళది. వి. పందెపు కోడిపుంజు భేదం. గద్దెకాళ్ళది రూ.చూ. గద్దెకాళులది. వి. పందెం కోడిపుంజు, అర చుట్టుది. గద్దెనగరులు వి.బ.వ. లింగధార్లు ధరించే లింగం నిలకడగా ఉంచే పేటికలు. పండి.చ. 345 వు. గద్దెపలక వి. కూర్చునే పీఠం. క్రీడా. 125. గద్దెపొంకము వి. పరువుకు తగిన గౌరవపు మాట. చంద్రాంగ. 3.46. గద్దెపొంకముచెప్పు స.క్రి. పెద్ద ముద్దు లాడు. చంద్రాంగ. 2.49. గద్దెయెక్కికూర్చొను అ.క్రి. గొప్పలకుపోవు. గద్దెరాయి వి. 1. రాతికూచాలకు, స్తంభాలకు అడుగు భాగంలో మోపు కింద ఉంచబడిన గుంటగల బండరాయి; 2. కడప బండ, దర్వాజా చట్రం కింద బేస్‌మెంట్‌పై గడపగా వేసే రాయి. గద్దెరాతు వి. రాతి కూచాలకు, స్తంభాలకు అడుగు భాగంలో మోపుకింద ఉంచబడిన గుంటగల బండరాయి. గద్దెసామాను వి. పెళ్ళి మండపంలో వాడటానికి కుమ్మరి ఇచ్చే దుప్తారి, గురుగులు, మూకుళ్ళు మొ. గద్దెసిప్ప (-చిప్ప) వి. అడుగుభాగంలో అటూఇటూ దొర్లకుండా గద్దెపెట్టిన చిప్ప.

గద్దె[2] రూ. గద్దియ[2]. గద్దెము, గద్య, గద్యము. వి. బంగారు నాణెం, వరాహా. భార. అరణ్య. 2.344.

నం. *గద్యాణ-, గద్యాణక-, గద్యాన-క-*. బంగారు నాణెం, వరహా ;

క. *గద్యాణ*. ఒక రకమైన చిన్న బంగారు నాణెం.

గద్దెగులాబి వి. గులాబి రంగులో ఒకరకం.

గద్దె[3] రూ. గద్దియ[3]. వి. 1. వచనం. వేం. అం. 112 ; 2. సోదె.

నం. *గద్య-*. చెప్పదగ్గది, వచనం ; ప్రా. *గజ్జ*. ఛందోబద్ధం కాని రచన ; అ.మా. *గజ్జం*. వచన రచన.

<నం. గద్య-. (అర్థవిపరి.).

గద్దెము రూ.చూ. గద్దె[2]. వి. బంగారు నాణెం. ద.హిం.శా. సంపు. 6.637. శా.సం.

గద్య రూ.చూ. గద్దె[2]. వి. ఒక బంగారు నాణెం, 3½ లేదా 4 రూ. ఒక్కొసారి వరహా. ద.హిం.శా. సం. 10. శా.సం. 595. క్రీ.శ. 925-50.

గద్యము రూ.చూ. గద్దె[2]. వి. వరహా. ద.హిం.శా. సంపు. 5. శా.సం. 1216.

గద్యావము చూ. గద్దె[2]. వి. గద్యాణము, వరహా, బంగారు నాణెం. ద.హిం.శా. సంపు. 5. (1216).

నం. *గద్యాణ-*. వరహా.

<నం. గద్యాణ-.

గద్వాలంచు వి. 1. అయిదు కొలుకులు రంగు దారంతో కడ్డీ మాదిరిగా నేసి తరవాత మూడు కొలుకుల దారంతో ఒక గీర, ఒక కొలికి దారంతో మరొక గీర దాని పక్కన బుగిడి వరసగా నేసిన అంచు ; 2. లాహిరీ, బుగిడి వరసగా నేసిన బెత్తెడు వెడల్పు అంచు.

గధిక వి. సుగంధ ద్రవ్యాలమ్మేవాడు.

నం. *గాంధిక-*. సుగంధ ద్రవ్యాలమ్మేవాడు.

<నం. గాంధిక-.

గనం[1] రూ.చూ. గనము. వి. పంట కాలవ.

గనం[2] వి. కీచుమని అరవటం.

క. *గొరె* ; త. *కిచన్, కెలి మట్టుక్కచన్, పలిన్ కచన్, పూతన్‌కెలి, చవంతిన్నికెలి, కొవరిచన్, బైకెలి, కవిపాధు* ; మ. *కిర్తియరక్కెరి*.

గనగన వి. 1. కాలటానికి అనుకరణం. నిర్వ.రా. 3.63 ; 2. త్వరగా చొచ్చుకొని పోవటం యొక్క అనుకరణం. పండి.చ. 1.44 పు ; 3. కోపంతో మండిపడటానికి అనుకరణం. ఉ.హరి. 4.186. విణ. గనగన అనే కాంతి గలది. మను. 4.60 ధ్వన్యను.

నే. *గన్‌గన్*. నణగటం, గొణుగు, ఘంకారంచేయటం ; ఒ. *గణ్‌గణ్* ; హిం. *గున్‌గన్*.

గనగనమండు అ.క్రి. గనగనలాడు. ధ్వన్యను. గనగన లాడు అ.క్రి. గనగనమండు. సానందో. 2.6.

గనప- విణ. పెద్ద, ఎత్తైన. భార. శాంతి. 4.40. (దీనికి సమాసంలోనే ప్రయోగం కనబడుతోంది).

క. *గన*. పెద్దది, ఎత్తైనది, గొప్ప శుభమైన.

నం. *ఘన*. పెద్ద, గొప్ప.

గనపకొండ వి. పెద్ద కొండ. హరి.ఉ. 8.212. గనప పుట్ట వి. పెద్ద పుట్ట. భార. అశ్వ. 30.105. గనపమేను వి. దొడ్డమేను. భార. ఆశ్రమ. 2.40.

గనపర రూ.చూ. గనిమెర. వి. గన్నేరు.

గనపరాకులు వి.బ.వ. గన్నేరాకు అమ్ముల అలుగులు. ఆము. 6.78. గనపర + ఆకు + -లు.

గనపరాకులు చూ. గనపర.

గనమ రూ. గనం[1]. వి. పంట కాలవ, ఏటినుంచిగాని పెద్ద కాలవనుంచిగాని తీసిన చిన్న కాలవ.

గనమచట్టి వి. కంచెవేసి మనిషి దూరటానికి ఏర్పరచిన చిన్న దారి.

గనము విణ. అధికమైన, గొప్ప, దొడ్డ. సాంబ. మాన. 49.

నం. *ఘన-*. గొప్ప

క. *గన*. గొప్ప, గొప్పతనం, శుభప్రదం.

<నం. ఘన-.

గనయము[1] వి. పోకముడి, నీవి. భార. స్త్రీ. 2.133.

గనయము[2] రూ.చూ. గొనయము. వి. వింటికొప్పు. ద.హిం.శా. సంపు. 10 శా. సం. 89 ; పారి. 4.22.

నం. *గుణ-*. వింటినారి.

గనరేమ వి. నాగగొలుగ చెట్టు, సువాసనకల పూలు పూసే ఒక చెట్టు (Munaya exotica).

గని[1] వి. 1. ఆకరం, బంగారం మొ॥ పుట్టే స్థలం. భార. శల్య. 2.339. శృం.నై. 4.30 ; 2. రంధ్రం, బిలం. మైరా.

3.121; **3.** వంశం, ఆకరం; **4.** కట్టుబడికి కావలసిన రాళ్ళను తవ్వి తీసే లోతైన గుంట.

సం. ఖని-. గని; ప్రా. ఖణి, ఖణీ, ఖాణీ. ఆకరం. గని; అ.మా. ఖణి, ఖాణీ; పా. ఖణ. తవ్వడం.

క. కణి, గణి, గని. గని; తు. కణి; త.మ. కని; బ్రా. కాణ్. గని.

<ప్రా. ఖణి.

గవిపని వి. గనిలో పని. గనిబొగ్గు వి. గనిలో దొరికే బొగ్గు. గవిమట్టి వి. భూమిలో సుమారు ఒక గజం లోతు తవ్వి తీసిన మట్టి. గవివాఁడు వి. గనిలో పనిచేసేవాడు.

గవి[2] వి. గడ్డ, ముద్ద.

సం. ఘన-. నిబిడం, సాంద్రం; ప్రా. ఘణ-. ముద్ద, పిండం.

<ప్రా. ఘణ-.

గవికట్టు అ.క్రి. ఘనీభవించు, గడ్డకట్టు. వసు. 2.11.

గవి[3] వి. చెరుకు మొ॥ మొక్కలదంటుకు అక్కడక్కడ ఉండే కణుపు, పర్వం.

గవి[4] వి. సున్నం బట్టీలోని పొయ్యి.

గవికె వి. చెరుకు మొ॥ మొక్కల దంటుకు అక్కడక్కడ ఉండే కనుపు, పర్వం.

గవికెకుండలు వి.బ.వ. బాల క్రీడా విశేషం. హంస. 3.146. గవికెపురుగు రూ. గెనికె పురుగు. వి. కణుపుల్లో పుట్టి జొన్న, చెరుకు మొ॥ వాటిని డొల్లచేసే పురుగు.

గనిగుంత వి. మగ్గం దగ్గర గోడలో పెట్టిన కిటికీ, నేత నేసే టప్పుడు మగ్గం మీదికి వెలుతురు రావటానికి పెట్టే కిటికీ.

గవిగొయ్యి వి. కట్టుబడి రాళ్ళను తవ్విన గొయ్యి.

గవిమ రూ. గనిమి, గనిమె, గనుము, గనెం, గెణెము. వి. (పాదు, మడి మొ॥ వాటి) గట్టు, సేతు విశేషం. వసు. 1.138, మాగాణిలో మడిచుట్టూ వేసిన మట్టి కట్ట, రెండు పొలాల మధ్య హద్దుగా వేసిన గట్టు.

గనిమారు చూ. గనిమ. వి. పొరలో చెక్క మడికి వేసిన గనెం.

గనిమి రూ.చూ. గనిమ. వి. గట్టు, పొలం, (చెరువు) కట్ట.

గవిమె రూ.చూ. గనిమ. వి. (పాదు, మడి మొ॥ వాటి) గట్టు.

గవిమెర రూ. గనపర. వి. గన్నేరు. ద్వి.పరమ. 4.268 పు. 11 పం.

గవియ రూ. గనె. వి. ఖండం, ముక్క. భాన్క. రా. యు. 1120.

సం. కణికా. ఖండం.

గవివోటు (-పోటు) వి. గుర్తుకోసం రాతిమీద వేసే గుర్తు. ద్వి. పరమ. 515.

క. కణి. రాయి; త. కణె.

గనివోటుకొట్టు స.క్రి. గనివోటుపడేట్టు కొట్టు. పరమ. 5.40.

గనీబు[1] రూ. గలీబు, గలేబ, గలేబి, గలేబు. వి. **1.** ఖడ్గకోశం. ఒర.ఉ.రా. 7.211; **2.** తలగడ.

హిం.ఉ. గిలాఫ్. తలగడ మొ॥ వాటి తొడుగు.

<ఉ. గిలాఫ్.

గనీబు[2] వి. ధనవంతుడు.

గనీమ్ వి. **1.** శత్రువు; **2.** మరొక దేశం మీదికి దండెత్తి పోయేవాడు.

క. గనీమ. శత్రువు, రాజకీయ శత్రువు.

హిం. ఉ. గనీమ్. దండెత్తేవాడు, దొంగ, శత్రువు.

<ఉ. గనీమ్.

గనుగ వి. ఎల్లగడ్డ, ఒకరకం దుంప (Discorea oppositifolia).

గనుపు రూ.చూ. కణుపు. వి. **1.** కనుపు, వెదురు, చెరుకు మొ. వాట్లో అక్కడక్కడ ఉండేముడి, పర్వం. ఆం. భా. 2.74; **2.** వాపు (దెబ్బవాపు).

క. గణలు. వేలికణుపు, చెరుకు మొ. వాట్లోనికనుపు.

గనుపుచిక్కుడు వి. కనుపుచిక్కుడు.

గనుము రూ.చూ. గనిమ. వి. గట్టు.

గనుసు(-గడ్డ) రూ.చూ. గెనుసు (గడ్డ). వి. ఒకరకం దుంప.

గనె రూ.చూ. గనియ. వి. **1.** ఖండం, ముక్క. నవనాథ. 2.92పు. పం. 13; **2.** సిమెంటుదూలం; **3.** పొడిగాఉండే మట్టి; **4.** మొగం మీద దూలం పొరలకుండా బోదెమీద వేసినచెక్క.

గనెం రూ.చూ. గనిమ. వి. మాగాణిలో మడిచుట్టూ వేసిన మట్టికట్ట, రెండుపొలాల మధ్య హద్దుగావేసిన గట్టు.

గనెంరాయి వి. పొలానికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వం వారు గుర్తుగాపాతినరాయి.

గనెచౌతి రూ. గనెసౌతి. వి. గణపతి చవితి, వినాయకచవితి.

సం. గణపతి-. వినాయకుడు.

<సం. గణపతి-+చౌతి.

గనెనాతుడు వి. మగ్గంపైపలక, భాద్రపద శుద్ధచవితినాడు దీనికిపూజ చేస్తారు.

<సం. గణనాథ-. వినాయకుడు (అర్థవిపరి.).

గనెపురుగు రూ.చూ. గన్నెపురుగు. వి. ఒకరకం పురుగు.

గనెంపార వి. గనిములు చెక్కటానికి ఉపయోగించే పార.

గనెవరం వి. మాగాణి పొలంచుట్టూ ఎత్తుగావేసిన మట్టికట్ట.

గనెసౌతి రూ.చూ. గనెచౌతి. వి. వినాయక చవితి.

గనేటిరాయి రూ.చూ. గనేటురాయి. వి. ఎర్రకంచురాయి.

గనేటురాయి రూ. గనేటిరాయి. వి. ఎర్రకంచురాయి.

ఇం. *Granite.* కట్టడాలకు ఉపయోగించే నల్లరాతిప రాయి.

<ఇం. Granite + రాయి.

గంత రూ.చూ. క్రంతక[3]. వి. **1.** చిరిగినబట్ట. ద్వి.పరమ. 2.84; **2.** ఎద్దు మొ. వాటిమీద వేసేగోనె మెత్త. పరమ. 2.76; **3.** కనబడకుండ ఎద్దులకళ్ళకు కట్టే చర్మాదికం. వైజ. 2.101; **4.** బొంత. ఆం. భా. 2.158.

గంతకట్టు స.క్రి. కళ్ళకుమూతలుకట్టు, మోసంచేయు. గంతకుఁదగినబొంత వి. దేనికితగినది అది (అనిఅనటం). శశా. 2.27. గంతమోయు అ.క్రి. బరువుమోయు. గంతసుడి వి. వీపుకురెండుపక్కల ఉండేసుడి, గంగడోలుకింద ఉండే సుడి. గంతావు వి. గంతనుమోసే ఆవు. <గంత+ఆవు.

గంతాడు అ.క్రి. ఎగురు, గంతుపెట్టు.

గంతావు చూ. గంత.

గంతి రూ.చూ. కంతి. వి. బొప్పి, కంతి, కణితి.

గంతు[1] వి. గుంపు, సమూహం. కు. సం. 8.135.

గంతు[2] రూ. గెంతు. అ.క్రి. దుముకు. వి. ప్లుతగతిభేదం. మను. 4.37.

క. గంతు. గెంతటం. కదలటం, నాట్యంచేయడం ; త. కెంతి (-ప్పు-ట్ట్). గెంతు, దుముకు ; కెంతు (కెంతి).

సం. గంతు-.పథం, దారి, బాటసారి ; గంత్ృ. పోయేవాడు.

గంతుకొట్టు అ.క్రి. 1. దుముకు ; 2. చచ్చు. గంతుకొను రూ.చూ. గంతుగొను. అ.క్రి. 1. దుముకు, దాటు ; 2. చచ్చు. గంతుగొను రూ. గంతుకొను. స.క్రి. దుముకు, దాటు. భాగ. 6.378 ; అ.క్రి. చచ్చు. ఆం. భా. 3.87. గంతుఁబరువు (-వరువు) వి. గంతులువేస్తూ పరిగెత్తేపరుగు. భాగ. 10పూ. 1293. గంతులు వి.బ.వ. తుళ్ళు, మిడిసిపాట్లు. వసు. 4.28. గంతువేయు అ.క్రి. ఎగరవేయు. గంతాడు.

గందకము వి. కల్హారిపువ్వు.

సం. గంధక-. కల్హారిపువ్వు.

<సం. గంధక-.

గందవటిక[1] వి. తలుపుపై అమర్చే అడ్డుకొయ్య.

క. గరిదపుది. వాసనఉన్నపొడి.

గందవటిక[2] వి. చందనలేపనం.

గందవట్టియ[1] రూ. గందపట్టె[1], గండెపట్టె[1]. వి. తలుపుమీద అమర్చిన అడ్డుకొయ్య. చంద్ర భా. 4. 26.

సం. స్కంధపట్టికా ; ప్రా. ఖంధపట్టి అ.

క. గందపట్టిగె. అడ్డుకర్ర, రెండుతలుపులను కలపటానికి ఉపయోగించిన ఊచలు.

<ప్రా. ఖందపట్టి అ.

గందవట్టియ[2] రూ. గందపట్టె[2], గండెపట్టె[2]. వి. గంధంతో పెట్టే రేఖ.

సం. గంధపట్టికా.

గందవట్టె[1] రూ.చూ. గందపట్టియ[1]. వి. తలుపుమీద అమర్చిన అడ్డుకొయ్య. కళా. 7.110.

గందవట్టె[2] రూ.చూ. గందపట్టియ[2]. వి. గంధంతో పెట్టేరేఖ. ఆము. 2.10.

గందవుకుడక చూ. గందము.

గందవుఁగొండ చూ. గందము.

గందవుఁగొండటాకెదారు చూ. గందము.

గందవుఁగొండటాబేదారు చూ. గందము.

గందవుఁగొండటెక్కి చూ. గందము.

గందవుఁగొండటెంకి చూ. గందము.

గందవుచెక్క చూ. గందము.

గందవుపొడి చూ. గందము.

గందవుమచ్చ చూ. గందము.

గందవుమల చూ. గందము.

గందవుమ్రాను చూ. గందము.

గందపొడి చూ. గందము.

గందప్పట్టె చూ. గందము

గందప్పట్టెలతలుపు చూ. గందము.

గందప్పీట చూ. గందము.

గందము వి. 1. చందనం చెట్టు. పండి. చ. 5.351 ; 2. చందనం చెక్క. మొ. నవి అరగతీయగా వచ్చే లేపన ద్రవ్యం. విక్ర. 4.159 ; 3. సువాసన. హర. 3.71.

సం. గంధ-. వాసన; ప్రా. గంధ. వాసన; నే. గంధ. వాసన, మంచివాసన ; హిం. గంధ. సువాసన, సెంటు,

<ప్రా. గంధ-.

గందవుకుడక వి. చందనం ఉంచుకొనేపాత్ర. గందవుఁగొండ (-కొండ) వి. మలయాచలం. రాజవా. 3.80. గందవుఁగొండటాకెదారు రూ.చూ. గంధవుఁగొండటాబేదారు. వి. గాలి. గందవుఁగొండటాబేదారు రూ. గందవుఁగొండటాకెదారు. వి. పవనుడు, వాయుదేవుడు. వేంక. దేవ. 15. గందవుఁగొండటెక్కి వి. మలయమారుతం. గందవుఁగొండటెంకి వి. గాలి. గందవుచెక్క వి. తలుపుచెక్క మీదఅడ్డంగా బిగించేకొయ్య బద్ద. గందవుపొడి రూ.చూ. గందపొడి. వి. బుక్కా, గందపొడి. గందవుమచ్చ వి. పశువులమెడకింది చార. గందవుమల వి. మలయపర్వతం. గందవుమ్రాను వి. ఔ. చందన వృక్షం. విప్ర. 3.5. గందపొడి రూ. గందవుపొడి, గందవడి, గందవొడి, గందొడి. వి. చందనంపొడి. రసిక. 2.14. గందప్పట్టె వి. 1. గందంచెక్క ; 2. తలుపుచెక్కమీద అడ్డంగా బిగించేకొయ్యబద్ద. గందప్పట్టెలతలుపు వి. అడ్డపట్టెలమీద బిగించిన తలుపు. గందప్పీట వి. తలుపు రెక్కమీద అడ్డంగా బిగించే కొయ్యబద్ద. గందమమ్మువది విణ. కామశాస్త్రంలో వర్ణించబడిన ఒకరకమైనదూతి. గందంమచ్చ వి. మెడకిందిచార. గందవడి రూ.చూ. గందపొడి. వి. గందంపొడి, బుక్కా. గందవొడి(-పొడి) రూ.చూ. గందపొడి. వి. చందనంపొడి. ఆం.భా. 2.162. గందవొడిలోబూరుగుపట్టినట్లు అవ్య. మంచిలో చెడు జరిగినట్లు.

గందంమచ్చ చూ. గందము.

గందరగోళమగు చూ. గందరగోళము.

గందరగోళము రూ. గంద్రగోళము. వి. గడబిడ, అల్లరి.

గందరగోళమగు అ.క్రి. చాలాఅల్లరిఅగు. గందరగోళముచేయు స.క్రి. గడబిడచేయు. గందరగోళించు స.క్రి. గడబిడచేయు.

గందరగోళించు చూ. గందరగోళము.

గందవట్లుతలుపులు రూ. గండెవట్లు తలుపులు, గండెవాట్ల తలుపులు. వి.బ.వ. తలుపుమీద అమర్చిన అడ్డకొయ్యతలుపులు.

గందవడి చూ. గందము.

గందవొడి చూ. గందము.

గందవొడిలోబూరుగుపట్టినట్లు చూ. గందము.

గందసరులు రూ.చూ. గంధసరులు. వి.బ.వ. ధాన్య విశేషం, అక్కుళ్ళు.

గంది వి. తలుపురెక్కలమీద అడ్డంగా బిగించిన కొయ్యబద్ద.

గందిక వి. సందడి, కోలాహలం.

గందు వి. పిడసమధ్యలోని మేకులాంటిభాగం.

గందువ వి. 1. గొలుసు ; 2. బంగరుహారం.

గండెపట్టె[1] రూ. గందపట్టియ[1]. వి. తలుపుమీద అమర్చే అడ్డుకొయ్య.

గండెవట్టి[2] రూ.చూ. గండపట్టియ[2]. వి. చందనంపూత.

గండెవట్లుతలుపులు రూ.చూ. గండవట్లుతలుపులు. వి.బ.వ. తలుపులమీద అమర్చే అడ్డకొయ్య తలుపులు.

గండెవాటు రూ. గంజివాటు. వి. ద్వారం కొయ్యచట్రం, తలుపు రెక్కమీద అడ్డంగా బిగించే కొయ్యబద్ద.

గండెవాటురెక్క వి. బక్షిబద్దరెక్క, బిన్నిరెక్క, గండెవాట్ల తలుపురెక్క.

గండెవాట్లతలుపులు రూ.చూ. గండవట్లుతలుపులు. వి.బ.వ. అడ్డు పట్టెలు బిగించిన తలుపులు.

గండొడి రూ.చూ. గండపొడి. వి. గండవొడి, బుక్కా.

గండొడివాఁడు వి. 1. హాస్యగాడు, కేతిగాడు, కేదరిగాడు. హంస. 5.134; 2. తోలుబొమ్మలాటలోని హాస్యగాడు.

గండోలి[1] వి. 1. ఆడహంస; 2. భద్రానది; 3. భద్రముస్తె; 4. విషపుమొక్క.

గండోలి[2] రూ.చూ. గండోలి. వి. హాస్యగాడు.

గండోలిగాఁడు రూ. గండోలిగాఁడు, గండోళిగాఁడు. వి. హాస్యగాడు.

గండోళిగాఁడు రూ.చూ. గండోలిగాఁడు. వి. గండోలిగాడు.

గంద్రగోళము రూ.చూ. గందరగోళము. వి. గడబిడ.

గంధం వి. బిస్కట్టురంగు.

సం. *గంధ-*. గందం.

<సం. గంద-. (అర్థవివరి.).

గంధశేలుమణి వి. కొండలమీద, ఉద్యానవనాల్లోను పెంచబడే ఒక సీమమొక్క, నీలిరంగు పూలుపూస్తుంది (Heliotropium perurianum).

గంధవట్టి రూ. గంధంపట్టి. వి. గొంతుకు రెండువక్కలా ఉండే నల్లచారలు.

గంధమువళుబడిమంకము వి. గంధద్రవ్యాల క్రయవిక్రయాలపై విధింపబడ్డ పన్ను. ద.హిం.శా. నంపు. 10 శా.నం. 550.

గంధంవట్టి రూ.చూ. గంధవట్టి. వి. గొంతుకు రెండుపక్కలా ఉండే నల్లచారలు.

గంధవారణమాడ వి. నాణెవిశేషం. ద.హిం.శా. నంపు. 4. శా.నం. 195. క్రీ.శ. 1117.

గంధనరులు రూ. గందనరులు. వి.బ.వ. ధాన్యవిశేషం. హంస. 4.128.

గంధ్యంవారు వి.బ.వ. నుగంధాది ద్రవ్యాల్ని అమ్మేవర్తకులు. ద.హిం.శా. నంపు. 7. శా.నం. 734. క్రీ.శ. 1228.

గవ్న వి. అక్కర, అవసరం.

గమ్న వి. రాళ్ళను పగలకొట్టే పెద్దనుత్తి.

సం. ఘన-. పెద్దది.

గమ్నమన్ను వి. తెల్లమన్ను, చవిటిమట్టి, బాగాతెల్లగాఉండేమట్టి.

గవ్నె చూ. గనువ. వి. కణువు.

గవ్నెపురుగు రూ. గనెపురుగు. వి. జొన్న, మొక్కజొన్న, చెరకు, మొ. వాటి గణువల్లోచేరి దంటు తొలిచేపురుగు.

గవ్నెర రూ.చూ. గన్నేరు. వి. కరదీపం, గన్నేరు. రాజ.చ. 2.149 (Nerium odorun, pluneria acutifolia).

గవ్నెరాకమ్ము వి. గన్నెరాకులాంటి అలుగులున్న బాణం. భార. భీష్మ. 3.219.<గన్నేరు+ఆకు+అమ్ము. గవ్నెరాకులు వి.బ.వ. గన్నెరాకువంటి అలుగులున్న బాణం, గన్నెరాకులు.<గన్నెరు+ఆకు+-లు.

గవ్నెరాకమ్ము చూ. గన్నెర.

గవ్నెరాకులు చూ. గన్నెర.

గవ్నెరు రూ.చూ. గన్నేరు. వి. గన్నేరు. యయా. 4.20, ఆం.భా. 2.53; వి.బ.వ. ధాన్యవిశేషం. వేంక. మాన. 76.

గవ్నేరు రూ. గన్నెర, గన్నెరు. వి. కరవీరం, గన్నేరు. శృం. నై. 8.103.

సం. *కరవీర-*; *కర్ణికార-*. గన్నేరు; అ.మా. *కణయర- కణయార- కణవీర*; మా. *కలవీల*; పా. *కణవీర-కణవేర-కణ్ణికార*; ప్రా. *కణ్ణిఅర*;

క. *గన్-నేఱలి*. గన్నేరు (Barringtonia acutangula). త. *కణవీరమ్ కవిరమ్, కయిరమ్*. గన్నేరు; మ. *కణవీరమ్*. (Nerium odorum).

<ప్రా. కణ్ణిఅర-.

గవ్నేరుపువ్వుపేటు వి. అంచులో గన్నేరుపువ్వు ఆకారంలో నేసిన డిజైను. గవ్నేరులు వి.బ.వ. ఒకరకం మెట్టవడ్లు.

గవ్నేఱుకాదారిప్రొద్దు వి. (నిశీథం) చీకటి. భీమ. 1.111.

గవ్‌పిచ్చరు వి. నల్లరాతిని పగలకొట్టడానికి పనికివచ్చే పెద్ద నమ్మెట.

ఇం. *Gunpitcher*. తవ్వటానికి ఉపయోగించే సాధన విశేషం.

<ఇం. Gunpitcher.

గవ్లగోడ వి. రంధ్రాలున్న పిట్టగోడ.

గవగవ క్రి.విణ.ద్రు. గబగబ, గవగవ. ధ్వన్యను.

గవద చూ. గవుద. వి. చెంప, గవుద, గౌద.

గవ్‌చివ్ రూ. గవ్‌చిప్పు. వి. నిశ్శబ్దం. ధ్వన్యను. క్రి. విణ. నిశ్శబ్దంగా.

క. *గవ్‌చివ్*. నిశ్శబ్దం, నిలకడ.

గవ్‌చివ్పు రూ.చూ. గవ్‌చివ్. వి. నిశ్శబ్దం, విణ. నిశ్శబ్దంగా.

గవ్పళించు అ.క్రి. ఇనుకు, ఎండు, రాజవా. 3.53, స.క్రి. పిల్చు, గ్రహించు.

గవ్పాలు వి.బ.వ. జంభాలు, గొప్పలు, డప్పాలు, అతిశయపు మాటలు.

కా. *గప్, గప్ప*. హాస్యం; కు. *గఫ్*. అసంగతమైన వార్తలు; నే. *గప్*. మాట, సంభాషణం, కబుర్లు, గొప్పలు; అ. *గప్*. గొప్పలు; బెం. *గప్ప*. కబుర్లు (ముచ్చట్లు); ఒ. *గప*. గొప్పలు; హిం. *గప్*. పనికిమాలిన కబుర్లు; పం. *గప్ప*; గు. *గప్*; మరా. *గప్*.

క. *గప్పు*. మోనం.

<హిం. గప్.

గవ్పాలుకొట్టు అ.క్రి. కోతలుకోయు.

గవ్పు వి. వాననకొట్టటంలోని అనుకరణం. కిరా. 3.20.

క. *గప్పనె*. వాననకొట్టటంలోని అనుకరణం.

గవ్పున క్రి. విణ.ద్రు. శీఘ్రంగా. చంద్రాంగ. 5.27.

గవ్పళించు స.క్రి. పిల్చు, ఆను, తాగు.

గబక్కన రూ.చూ. గబుక్కున. క్రి. విణ.ద్రు. భయంకరంగా,

హఠాత్తుగా. ధ్వన్యను.

గబగబ రూ. గబగబా, గవగవ. క్రి. విజ. ద్రు. శీఘ్రంగా (పరుగెత్తడం మొ. వాటి అనుకరణం).

క. గబగబనె. శీఘ్రంగా, వేగంగా, త్వరగా.

గబగబలాడు అ.క్రి. తొందరపడు.

గబగబా రూ.చూ. గబగబ. క్రి.విజ. త్వరగా.

గబాలు వి. దాటేటప్పుడయ్యే ధ్వనికి అనుకరణం.

గబాలున రూ.చూ. గభాలున. క్రి.విజ.ద్రు. వెంటనే, గమ్మున, గబాల్న ; క. గప్పనె. వెంటనే, గమ్మన; కు. ఖప్పనా, ఖప్పలె. ఒక్కదెబ్బతో, ఉన్నట్లుండి అకస్మాత్తుగా.

గబిల్లను అ.క్రి. గబిలుమను. ధ్వన్యను.

గబీగుబీ వి. గుద్దటంలో అయ్యే ధ్వనికి అనుకరణం.

గబీలు క్రి.విజ. 1. గుద్దటం, నీళ్ళలో దుమకటం, మండటం, కలతనొందటం మొ. వాటి అనుకరణం ; అహల్యా. 3.8. 2. మండటంలోని ధ్వనికి అనుకరణం. ధ్వన్యను.

గబీలున క్రి.విజ.ద్రు. గబాలున. గబీలుమను అ.క్రి. మండినట్లగు, ఒక్కసారిగా బాధ కలుగు. అహల్యా. 3.8.

గబుకు రూ.చూ. గబుక్కు. వి. ఉరకటం, గుద్దటం, మండటం మొ. వాటి అనుకరణం. ధ్వన్యను.

గబుక్కు రూ. గబుకు. వి. ఉరకటం, గుద్దటం, మండటం మొ. వాటి అనుకరణం. ధ్వన్యను.

గబుక్కున రూ. గబక్కున. క్రి.విజ.ద్రు. హఠాత్తుగా, ఉరకడం మొ. వాటి అనుకరణం. క. గప్పనె. హఠాత్తుగా, గబుక్కున; కొండ. కవక్న. హఠాత్తుగా; కురు. ఖప్పనా, ఖప్లే. ఒక్క దెబ్బతో, హఠాత్తుగా.

గబును వి. 1. కపటం, ఆం.భా. 1.138; 2. కిటుకు; 3. గాను; 4. డబ్బు.

గబేలున క్రి.విజ.ద్రు. గబుక్కున, గబాలున, త్వరగా. ధ్వన్యను.

గబేళా రూ.చూ. గమేలా. వి. గమేలా.

గబ్బ వి. 1. కపటం, మోసం; 2. డబ్బు; 3. గాను; 4. కిటుకు.

గబ్బగీము వి. కారుచీకటి, కటికచీకటి.

గబ్బటు రూ.చూ. గబ్బాటు². వి. జల్లి. విజ. వెల తక్కువైన.

గబ్బరించు అ.క్రి. గబగబ ధ్వనిచేయు, పండి.చ. 5.484 వ.

గబ్బాటు¹ వి. 1. కలత; 2. దాబు; 3. కిటుకు.

గబ్బాటు² రూ. గబ్బటు. విజ. వెల తక్కువ అయిన.

గబ్బి¹ విజ. 1. గర్వి, దుష్టం.ఉ.హరి. 5.278; 2. నిక్కినది, నిగిడినది. హర. 3.23; 3. గొప్పవాడు, ఘనుడు. పారి. 1.49; 4. ధీరుడు. విష్ణుపు. 8.18; వి. 1. గాంభీర్యాన్ని బట్టి కుక్కకి పెట్టిన పేరు. మను. 4. 2. కపటం. ఆం.భా. 1.138.

సం. గర్విన్ ; ప్రా. గవ్విన్. అభిమాని, గర్వి.

క. గబ్బు. గర్వం, దుష్టం. తన పదవికి గర్వపడే వ్యక్తి ; గబ్బి ;

< ప్రా. గవ్వి.

గబ్బితనము వి. 1. పెద్దతనం. భీమ. 2.7; 2. చెడ్డతనం.

గబ్బిదేఱు (-తేఱు) అ.క్రి. అతిశయించు. పాండు. 2.91. గబ్బిమీఱు అ.క్రి. గర్వం అతిశయించు. గబ్బివా(ఁడు విజ. గబ్బితనం కలవాడు. అష్టమ.క. 1.34 వ. 10 పం.

గబ్బి² వి. ముళ్ళుకలిగిన ఒక చెట్టు (Haematoxylon Campechianum).

గబ్బిడము రూ.చూ. గబ్బిడా. వి. 1. గబ్బిలం, తలకిందులుగా వేలాడే ఒక పక్షి ; సాంబ. తిర్య. 81. 2. చపల బుద్ధి ఉన్న వ్యక్తి.

గబ్బిడా రూ. గబ్బిడము, గబ్బిడాయి, గబ్బిరాయి¹, గబ్బిలము, గబ్బిలాయి. వి. 1. గబ్బిలం. సాంబ.తిర్య. 81; 2. చపల బుద్ధికల వ్యక్తి.

క. గబ్బిలాయి. గబ్బిలం.

గబ్బిడాయి రూ.చూ. గబ్బిడా. వి. 1. గబ్బిలం. ఆం.భా. 2.94; 2. చపలత్వం ఉన్న మనిషి.

గబ్బిడికట్టు రూ. గబ్బిలికట్టు. వి. పైర్లకోసేటప్పుడు ఒక చేతికి సరిపడేట్టు పట్టుకొన్న గడ్డి.

గబ్బిరాయి¹ రూ.చూ. గబ్బిడా. వి. గబ్బిలం.

గబ్బిరాయి² వి. క్వార్ట్జ్ జాతికి చెందిన మిశ్ర శిల, కనికరాయి.

గబ్బిరి రూ. గబ్బిలి. వి. పిడికిలి, ముష్టి, గుప్పిలి.

గబ్బిలము రూ.చూ. గబ్బిడా. వి. గబ్బిలం, తైలపాయిక, ఇంటి కప్పు మొ. వాటి నుండి తలకిందులుగా వేలాడే ఒక విధమయిన పక్షి.ఆం.భా. 2.94.

గబ్బిలాయి రూ.చూ. గబ్బిడా. వి. గబ్బిలం. ఆం.నా.నం. తిర్య. 81.

గబ్బిలి రూ.చూ. గబ్బిరి. వి.బొ. పిడికిలి.

గబ్బిలికట్టు రూ.చూ. గబ్బిడికట్టు. వి. పైర్లకోసేటప్పుడు ఒక చేతికి సరిపడేట్టు పట్టుకొన్న గడ్డి.

గబ్బిన రూ. గబ్బిసి. వి. ఒక విధమైన మూలిక.

గబ్బిసి రూ.చూ. గబ్బిన. వి. మూలికా విశేషం.

గబ్బు రూ. గెబ్బు². వి. 1. గర్వం. బసవ. 6.559 పం. నృసింహ. 4.114; 2. దుర్గంధం. చంద్రాంగ. 2.88; 3. గంధం. ఆం.భా. 1.106; 4. గజాదుల మదం; 5. ఒకరకం కలుపు మొక్క.

సం. గర్వ- : ప్రా. గవ్వ-. అహంకారం, అభిమానం ; నే. గర్ప. గర్వం.

క. గబ్బు. గర్వం, అహంకారం; గబ్బి. పొగరు, మదం, ఉన్నతం.

< ప్రా. గవ్వ-.

గబ్బుకొను అ.క్రి. వాసనకొట్టు, పరిమళించు. దశా. 2.69. గబ్బుగదుగు (-కడుగు) స.క్రి. అవమానించు. గబ్బుచీఁకటి వి. గాఢాంధకారం. గబ్బుచీకు వి. ఒకానొక కంచెమొక్క (Mezoneurun Cucullatum). గబ్బుచెంకమెకము వి. మదం కారే, చెంపలున్న మృగం, ఏనుగు. ఆం.భా. 1.37. గబ్బుచెట్టు వి. వృక్షవిశేషం (Prennai-ntegrifolia). గబ్బుచెంపమెకము వి. మదంకారే చెంపలున్న మృగం, ఏనుగు. గబ్బుతుంగ వి. తుమ్మజాతికి చెందిన ముళ్ళచెట్టు (Acatialatranum orleucopholea). గబ్బుతుమ్మ¹ వి. ముళ్ళు కలిగి సువాసన నిచ్చే

పూలుపూసే ఒక మొక్క (Acacia Farnesiana). గబుతుమ్మ[2] వి. తెల్లని, పొడవైన ముళ్ళు కలిగిన ఒక చెట్టు (Acacia ebarua). గబ్బుదేఱు (-తేఱు) అ.క్రి. అతిశయించు. పాండు. 2.91. గబ్బుమానె వి. కిరసనాయిలు. గబ్బువెల్లి వి. చెడువాసన కల పూలుపూసే ఒక చెట్టు (Premma integrifolia). గబ్బుపులుగు రూ.చూ. గబ్బులుఁగు. వి. ఒకానొక శకునపక్షి. గబ్బుమీఱు అ.క్రి. గట్టిదగు. పాండు. 1.107. గబ్బురాయి[1] వి. అసహ్యంగా వికృతంగా ఉండే రాయి. గబ్బురాయి[2] వి. విపరీతంగా కాలిన సున్నం రాయి. గబ్బులుఁగు రూ. గబ్బుపులుఁగు. వి. గంపపులుగు, శకునపక్షి. హర. 2.18. గబ్బులేచు అ.క్రి. అల్లరిపాలగు, సంగతి బైటపడు. గబ్బువలచు అ.క్రి. మాంసం వాసనవేయు. గబ్బుసీకాయ వి. మలబారు. తిరువాన్కూరు ప్రాంతాల్లో పెరిగే ఒక తీగ (Mezoneum auculatum). గబ్బెక్కు అ.క్రి. గబ్బుమీఱు, సాంద్రమగు, దట్టమగు. వేంక. పంచ. 3.107. <గబ్బు+ఎక్కు.

గబ్బుజాలి చూ. గబ్బు. వి. వంటచెరకుగాఉపయోగపడే ఒకరకం తుమ్మచెట్టు, తెల్లని పూలుపూస్తుంది (Acacia latronum).

గబ్బెక్కు చూ. గబ్బు.

గబ్బెల్లి వి. దెయ్యంవస్తుంది అని పిల్లల్ని భయపెట్టటానికి ఉపయోగింపబడే శబ్దం.

క. కబ్బల్లి. పిల్లలు ఏడ్చినపుడు భయపెట్టేశబ్దం.

గభాగాల వి. పడకగది.

సం. గర్భాగారా. లోనిగది, పడకగది ; ప్రా. గభ్భ-. లోపల.

గభాలున రూ. గబాలున. క్రి.విజ.ద్రు. ఒక్కసారిగా, ఆందోళనకరంగా.

గభిల్లున రూ. గభీలున. క్రి.విజ.ద్రు. ఒక్కసారిగా, హఠాత్తుగా, దూకినప్పటి ధ్వన్యనుకరణం.

గభీలున రూ.చూ. గభిల్లున. క్రి.విజ.ద్రు. ఒక్కసారిగా, హఠాత్తుగా దూకినప్పటి ధ్వన్యనుకరణం.

గభీలుమను రూ. గభేలుమను. అ.క్రి. విపరీతమైన ఆందోళన కల్గించు. ధ్వన్యను.

గభేలుమను రూ.చూ. గభీలుమను. అ.క్రి. ఎక్కువగా అదురు, గుభేలుమను, ధ్వన్యను.

గమకత్వము చూ. గమకము.

గమకము వి. 1. నైపుణ్యం. భాగ. 6.99 ; 2. పూనిక. యత్నం. యయా. 1.72 ; 3. ఉత్సాహం. ఉ.రా. 2.91 ; 4. పుష్టి. ప్రబంధ. 22 ; 5. బలం. ప్రబంధ. 81 ; 6. అధికం. చంద్రాంగ. 1.7 ; విజ. 1. మనోజ్ఞమైన, సొంపైన. రం.రా. బాల. 73 ; 2. స్థూలమైన. ఆం.భా. 3.20 ; 3. అధికమైన, ఉరువు, గొప్పదైన.

సం. గమక-. వెళ్ళేది, తోపేటట్లు చేసేది, ప్రమాణించే నిరూపించేది, స్వర విన్యాసభేదం.

<సం. గమక-. (అర్థవిపరి.).

గమకత్వము వి. వాక్యంలో లుప్తమైన మాట. సం. గమకత్వ-. వెళ్ళటంయొక్క భావం, తోపేటట్లుచేసేదానిభావం, <సం. గమకత్వ-. (అర్థవిపరి.). గమకముకొను రూ.చూ. గమకముగొను. అ.క్రి. యత్నంచేయు, యత్నించు. భాగ. 7.343. గమకముగొను (-కొను) రూ. గమకముకొను. అ.క్రి. యత్నించు. భాగ. 7.333. గమకించు అ.క్రి. 1. యత్నించు, పూను. రం.రా.సుందర. 252. ప. 7. పం ; 2. మనోజ్ఞమగు, ఒప్పు. వై జ. 4.30. గమకింపు వి. 1. అదలింపు, గమకించటం, బెదరించటం. చంపూ. రా. 3.14 ; 2. పూనిక.

గమకించు చూ. గమకము.

గమకింపు చూ. గమకము.

గమగమ వి. 1. కోపగించటం మొ. వానిలో అయిన అనుకరణం. ఉ.హరి. 4.186 ; 2. సువాసన. కళ్యాణ. 1.144 ; 3. పరిమళించటం మొ. వాటిలో అయిన అనుకరణ ; 4. కోపించటంలో అయ్యే అనుకరణం. దశా. 3.16.

క. గమగమ. సువాసన మొ. వానిని తెలుసుకోటానికి ఉపయోగించే పదం ; తు. గమగమ. సువాసన ; త. కమకమ. సువాసన ; కో. గమల్. మంచివాసన (భోజన పదార్థం మొ. నవి) ; నా. కప్. వాసన ; కుర. గమ్ గమ్ర్నా. (పూవల) సువాసన ;

హిం. గమక్. సువాసన.

గమగమలాడు అ.క్రి. గమగమవాసనకొట్టు < గమగమ+-లు+ఆడు[1]. గమగమవలచు అ.క్రి. గమగమవాసన వేయు. మను. 2.55. గమగమలు వి.బ.వ. 'బాస్మతి' అనే పరిమళ ధాన్యం. గమగమించు అ. క్రి. గమగమ వాసన కొట్టు. శేష. 4.

గమగమించు చూ. గమగమ.

గమతము వి. పశువులమేత.

గమనిక వి. 1. విధం. భాగ. 10.1318 ; 2. సూచన.

సం. గమనికా. అల్పమార్గం ; సూక్ష్మపద్ధతి.

<సం. గమనికా (అర్థవిపరి.).

గమయు అ.క్రి. ఘుమఘుమ వాసనకొట్టు. సాంబో. 5.296.

గమళ్ళ వి. కల్లు గీసుకొనేజాతి.

గమళ్ళది వి. గమళ్ళజాతి స్త్రీ. < గమళ్ళ + అది.

గమళ్ళవాఁడు వి. 1. కల్లుగీతవాడు ; 2. క్షత్రియ స్త్రీకి శూద్రునికి పుట్టినవాడు.

గమాతు రూ.చూ. గామత్తు. వి. ఓడకి అయిన కన్నం, చిల్లిఊట.

గమాయించు అ.క్రి. గమగమించు, పరిమళంకొట్టు, వాసన వేయు. అని. 1.105.

గమారువాఁడు రూ.చూ. గవారువాఁడు. వి. గ్రామీణుడు.

గమి రూ. గుమి[3]. వి. సమూహం, గుంపు. భార. ఉద్యో. 1.29 ; విజ. సాంద్రమైన, తరచైన. భార. కర్ణ. 3.5.

క. గుమి. గుంపు, సమూహం.

గమికత్తె రూ. గమిగత్తె. వి. 1. అంతఃపుర పరిచారికల్లో ముఖ్యురాలు. శృం. 4.164 ; 2. చెలికత్తె. గమికాఁడు వి. 1. ముఖ్యజనుడు. పరమ. 5.11 ; 2. అధిపతి. యయా. 3.94 ; 3. అల్పసేనాధిపతి. ఆం.భా. 2.184 ; 4. సేనాధిపతి. అచ్చ. రా. అరణ్య. 2.14 ; 5. కాశి

గమికాండ్లు వి.బ.వ. అధికారులు. ద.హిం.శా. సంపు. 10 శా. సం. 757. క్రీ.శ. 1650. గమికూడు రూ.చూ. గమిగూడు. అ.క్రి. గుంపుగూడు. గమికొను రూ.చూ. గమిగొను. అ.క్రి. పోగుపడు. గమిగత్తె రూ.చూ. గమికత్తె. వి. అంతఃపుర పరిచారికల్లో ముఖ్యురాలు. గమిగూడు రూ. గమికూడు. అ.క్రి. గుంపుకూడు. కువ.చ. 4.12. గమిగొను రూ. గమికొను. అ.క్రి. పోగుపడు. హరి.ఉ. 1.157. గములుకొను రూ.చూ. గుములుగొను. అ.క్రి. గుంపుకూడు. గములుగట్టు (-కట్టు) అ.క్రి. గుంపుకూడు. పండి.చ. 5.374. పు. గములుగములుగాఁగ క్రి.విశ.ద్రు. గుంపులుగుంపులుగ. భీమ. 2.28. గములుగూడు(-కూడు) అ.క్రి. గుంపులుగాచేరు. పండి.చ. 2.33. గములుగొను(-కొను) రూ. గుములుకొను అ.క్రి. గుంపుకూడు. భాగ. 10.156.

గమికీలుకొట్టు అ.క్రి. పిల్లిగింతలుకొట్టు. బడాయికొట్టు.

గమిడి రూ. గెమిడి. వి. సరిహద్దు, ఊరుచుట్టూఉన్న సరిహద్దు.

గమిడిగేదె వి. జంగిడిగేదె.

గమిడిదున్న వి. తూరుపుకొండల దున్న.

గమియు అ.క్రి. దగ్గరదగ్గరగాపెరుగు. సాంబో. 1.177 ; స.క్రి. 1. అణచు, పోగొట్టు. సాంబో. 3.110 ; 2. అందిచ్చు. సాంబో. 5.74.

సం. గమ్. వెళ్ళు, నడచు.

గముడు వి. గమరుటేకు, సామాగ్రి తయారుచేయటానికి ఉపయోగించే కలపనిచ్చే ఒకచెట్టు (Gmelina arborea).

గములుకొను చూ. గమి.

గములుగట్టు చూ. గమి.

గములుగములుగాఁగ చూ. గమి.

గిములుగూడు చూ. గమి.

గములుగొను చూ. గమి.

గమేలా రూ. గబేళా, గమేళా[1]. వి. ఇనపగంప, ఇనుముతో చేసిన వెడల్పాటి పాత్ర.

పో. గమెలా. కొయ్యతొట్టి ; స్పా. గామెల ; ఫ్రెం. గమెల్. భోజనపాత్ర.

<పో. గమేలా.

గమేళా[1] రూ.చూ. గమేలా. వి. ఇనపగంప.

గమేళా[2] వి. ఓడస్తంభంలో మనిషి నిలిచేట్టుగా కట్టిన అంతస్తు.

పో. కమెరా. ఓడగది, అర ; స్పా. కామరా.

<పో. కమేరా.

గంప వి. వెదురు మొ. వాటితో అల్లినపాత్ర, కండోలం. ఆము. 1.75.

క. గంపె. బుట్ట ; త. కెంపరై. బుట్ట, ధాన్యం పోసుకొనే బుట్ట ; పర్జి. గప్ప. వెదురుబుట్ట.

గంపకొప్పు వి. లావాటి కొప్పు. తాళ్ళ. సం. 35. గంపగంపవమ్మ వి. 1. ఒకానొక దేవత ; 2. ఆ దేవతను తట్టలోపెట్టుకొని తిరిగి బిచ్చమెత్తుకొనే స్త్రీ. గంపగంగానమ్మ వి. 1. గంపలమ్మ అనేదేవత ; 2. ఆ దేవతను తట్టలో పెట్టుకొని బిచ్చమెత్తుకొనే స్త్రీ. గంపచాకిరీ వి. లాభంలేని చాకిరి. గంపచిక్కులు వి.బ.వ. అలవికాని బాధలు. గంపచిప్ప వి. దృఢకర్పరం. గంపచుక్క వి. సూర్యుడు, పొద్దు. గంపజాతర వి. వానరాకపోతే చేసేవనభోజనం, గంపలలో తినుబండారాల్ని పెట్టుకొని ఊరేగుతూ ఊరిబయట తోటలో కలసిమెలసి భుజించే ఉత్సవ విశేషం. గంపతరం వి. గంపలవరస. గంపతిరుగుడు వి. డొంకతిరుగుడు. గంపతెవులు వి. వరితెగులు, ఈ జబ్బువల్ల నిలువునాకాల్చినట్లు ఎండిపోయేతెగులు. గంపపట్టె వి. వరితెగులు, మొక్క తల ఎండిపోయే తెగులు. గంపవమ్ము స.క్రి. బయలుపెట్టు, రట్టుచేయు. తాళ్ళ. సం. 5. 129. గంపంతబలగము వి. ఊరంతబలగం. గంపపులుఁగు వి. అడవికోడి, గబ్బులుగు. ఆం. భా. 2.97. గంపమోపుకోరికలకాలము వి. యవ్వనం. తాళ్ళ. సం. 8.32. గంపరోగం వి. వరితెగులు. దంటు. గంపలనమ్మవచ్చు స.క్రి. వచ్చినవారి కల్లాఅమ్ము, తాళ్ళ. సం. 3.515. గంపలమ్మ వి. 1. గంగానమ్మ ; 2. గయ్యాళి. వ్యు. గంపలోకూర్చుని ఊరేగేదేవతా విశేషం అర్థవిపరిణామం కారణంగా గయ్యాళి అనే అర్థం వచ్చి ఉంటుంది. గంపసిడి వి. గ్రామదేవతకు మొక్కు చెల్లించడానికి మనిషిని గంపలో కూర్చోబెట్టి యాచించే వరం. గంపెడాశ వి. ఎక్కువాశ <గంప+-ఎడు+ఆశ. గంపెడు పిల్లలు వి.బ.వ. ఎక్కువమంది సంతానం. <గంప+-ఎడు+పిల్లలు.

గంపెడాశ చూ. గంప.

గంపెడుపిల్లలు చూ. గంప.

గంబుర రూ.చూ. గంబూర. వి. కర్పూరం. శుక. 1.94.

గంబురము రూ.చూ. గంబూర. వి. కప్పురం. ఆం. భా. 2.162.

గంబురా రూ.చూ. గంబూర. వి. కప్పురం. శశా. 1.1.

గంబూర రూ. గంబుర, గంబురము, గంబురా, గంబూరము, గంబూరు. వి. 1. కప్పురం. ఆము. 2.3 ; 2. కర్పూర వృక్షం (Cinnamomum Camphor).

సం. కర్పూర-. కప్పురం, పచ్చకర్పూరం ; ప్రా. కప్పూర-.

<ప్రా. కప్పూర-.

గంబూరరాజనాలు వి.బ.వ. ధాన్యవిశేషం, అక్కుళ్ళు. హంస. 4.128.

గంబూరము రూ.చూ. గంబూర. వి. కప్పురం. వసు. 6.84. ఆం. భా. 2.162.

గంబూరు రూ.చూ. గంబూర. వి. కర్పూరం.

గమ్మత్తు రూ. గమ్ముత్తు. వి. 1. చమత్కారం. హంస. 2.6. 2. వేడుక.

క. గమ్మత్తు. ఆనందంగా కాలం గడపటం.

గమ్మత్తుచిమ్ము అ.క్రి. వేడుకకల్పించు. హంస. 2.6.

గమ్మత్తుచేయు స.క్రి. వినోదం కల్గించు.

గమ్మము చూ. గమ్ము.

గమ్మము వి. చెమట. చంద్రికా. 4.107.

సం. ఘర్మ-. చెమట ; ప్రా. ఘమ్మ-.

క. గమ్మ. చెమట.

<ప్రా. ఘుమ్మ-.

గమ్ము రూ.చూ. ఘుమ్ము. వి. 1. వానకొట్టటం మొ. వాటిలోని అనుకరణం. భోజ. 5.47 ; 2. గుద్దులాట.

గమ్మను అ. క్రి. పరిమళించు. పెద్దనచాటువు. గమ్మన క్రి. విశే. ద్రు. శీఘ్రంగా, వెంటనే.

గమ్మత్తు రూ.చూ. గమ్మత్తు. వి. వేడుక, తమాషా.

గయగొట్టు (-కొట్టు) అ.క్రి. చచ్చు.

నం. గయా. ఒకపుణ్యక్షేత్రం.

<నం. గయా + కొట్టు.

గయాలి రూ. గయాలు, గయాళు, గయ్యాళు. వి. బీడుపడ్డ భూమి, ప్రభుత్వంవారి అధీనంలో ఉన్న భూమి.

గయాలు రూ.చూ. గయాలి. వి. బీడుపడ్డభూమి, ప్రభుత్వం వారి అధీనంలో ఉన్న భూమి.

గయాళము రూ.చూ. గయ్యాళము. వి. 1. ధిక్కారపుమాట ; 2. నిందావాక్యం.

గయాళి రూ.చూ. గయ్యాళి. వి. 1. వదరుబోతు. కళా. 4.62, ఆం. భా. 2.117 ; 2. ధూర్తస్త్రీ. ఆం. భా. 2.117 ; విశే. క్రూరం. అచ్చ. రా. బాల. 63.

గయాళించు రూ.చూ. గయ్యాళించు. అ.క్రి. 1. ఉద్ధతి చూపు. విప్ర. 3.89 ; 2. అరచు. శుక. 4.42, 43 ; 3. ధిక్కరించిమాటాడు.

గయాళు రూ.చూ. గయాలి. వి. సేద్యం చెయ్యటానికి తగని పొలం, ప్రభుత్వ అధీనంలో ఉన్న భూమి, పోరంబోకు. గయాళుభూమి వి. సేద్యంచేయటానికి తగనిపొలం.

గయావళి వి. గయక్షేత్రం దగ్గరస్నానం చేయించే పండా బ్రాహ్మణుడు.

నం. గయావళి-. గయానమూహం.

<నం. గయావళి. (అర్థవిపరి.).

గయి వి. 1. గుంత, గుంట ; 2. పెద్దకర్ర, వెదురుబొంగు ; 3. లక్ష్యం, మాన్యపరచడం ; 4. గౌరవం.

గయిరమ్మ రూ. గైరమ్మ. వి. గ్రామదేవత, గవరమ్మ, గౌరి, గవురమ్మ.

నం. గౌరీ-. పార్వతి.

<నం. గౌరీ + అమ్మ.

గయిరి రూ. గైరు[1]. విశే. మిన్నఅయిన.

గయిరువిలియా విశే. అక్రమమైన.

హిం. ఉ. గైర్వాజిబ్. అక్రమమైన, అయోగ్యమైన, అనమయమైన.

క. గైరు-విలె-. అక్రమమైన, పోయిన.

<ఉ. గైర్వాజిబ్.

గయిను రూ. గైను. వి. పొలం కంచెకు ఏర్పాటుచేసినదారి.

గయ్యాళము రూ. గయాళము. వి. 1. ధిక్కారపు మాట ; 2. నిందా వాక్యం.

క. గయ్యాళి, గయాలి. గద్దింపు, ధిక్కారం.

గయ్యాళి రూ. గయాళి. విశే. 1. ధూర్తుడు. హర. 5.10 ; 2. ధూర్తురాలు, ధిక్కరించి మాట్లాడేది. శుక. 3.18. వి. ధూర్త స్త్రీ. ఆం.నా.నం. 2.4.

క. గయ్యాళి. మూఢుడైన, దుర్బలమయిన.

గయ్యాళించు రూ. గయాళించు. న.క్రి. ధిక్కరించు. ద్వి.హరిశ్చ. ఉ. 355 పం. ; అ.క్రి. ధిక్కరించి మాట్లాడు. కళా. 3.222.

గయ్యాళు రూ.చూ. గయాలి. వి. సేద్యం చేయటానికి తగని పొలం.

గర[1] వి. జూదమాడటానికి ఉపయోగించే ఒక రకమైన పాచిక. సిం. ద్వా. 10.89.

గర[2] వి. 1. ముద్ద, గడ ; 2. భోజనం.

గరకట్టు రూ. గఱకట్టు. అ.క్రి. గడ్డకట్టు. జైమినీ. భా. 6.196. గరకొను రూ.చూ. గఱకొను. అ.క్రి. గరకట్టు, గడ్డకట్టు. గరవడు రూ. గరవడు, గఱవడు. అ.క్రి. గడ్డకట్టు, ఘనీభవించు. గరపడు (-వడు) రూ.చూ. గరపడు. అ.క్రి. గడ్డకట్టు, ఘనీభవించు.

గర[3] వి. రేఖా విశేషం. ఆం. భా. 2.34.

క. గెరె. గీత, చార.

గర[4] వి. మొక్క తలెత్తిన తర్వాత విస్తరిల్లే పచ్చటి భాగం.

గరకచెక్క వి. మోట బావి దోనెకు రెండు వైపులా నిలబెట్టిన బండ.

గరకసా వి. తగవులాట. ద. హిం. శా. సంపు. 10, శా. సం. 959, క్రీ.శ. 1663.

హిం. ఉ. ఖర్ ఖశా. జగడం.

<ఉ. ఖర్ ఖశా.

గరగ[1] రూ. గరిగ, గరిగె. వి. 1. నీళ్ల తాగటానికి ఉపయోగించే చిన్న పాత్ర. భార. అను. 2.388 ; 2. ఘటం. హర. 2.123 ; 3. గ్రామదేవతా ఘటం. రం.రా.సుందర ; 4. చిన్న కుండ.

నం. కరక-. విద్యార్థులు సాధువులు వాడే జలపాత్ర, కొబ్బరి చిప్పతో చేసిన పాత్ర ; ప్రా. కరగ-కరయ. జల కలశం, జలపాత్ర.

క. కరగ, గడిగె. మట్టిపాత్ర.

<ప్రా. కరగ-.

గరగడ వి. నూనె మొ॥ చిన్న నోరున్న పాత్రల్లో పోయడానికి అడుగున తోకలా గ్రోవి అమర్చి చేసిన విశాలమైన ముఖం ఉన్న పాత్ర, గరాటు, <గరగ + గడ. గరగపని వి. దప్పిక తీర్చటానికి పాత్రతో నీళ్ల పోసే పని. ద. హిం. శా. సంపు. 5, శా. సం. 82. గరగపనిచేయు బ్రాహ్మణుడు వి. దేవమజ్జనార్థం గరగతో నీళ్ల తెచ్చే బ్రాహ్మణుడు. ద. హిం. శా. సంపు 5, శా. సం. 82. గరగముంత వి. 1. నీళ్ల తాగటానికి మొ॥ వాటి కుపయోగించే చిన్న పాత్ర ; 2. ఘటం ; 3. గ్రామదేవతా ఘటం. గరగలవారు వి.బ.వ. అభిషేకానికి గరగలు తెచ్చేవారు. శా.శ. కోశం. పు. 91.

గరగ[2] వి. మందుల్లో ఉపయోగపడే జిగురునిచ్చే ఒక చెట్టు, బిక్కిచెట్టు (Gardenia gummifera).

గరగడం రూ.చూ. గరగడము. వి. ధాన్యరాశి చుట్టూ గీచిన గీతమీద పోసే పేడనీళ్ల.

గరగడము రూ. గరగడం. వి. ధాన్యరాశి చుట్టూ గీచిన గీత

మీద పోసే పేడ నీళ్లు.

గరగడమువేయు స.క్రి. ధాన్యరాశి చుట్టు (దొంగిలించ కుండా) పేడ నీళ్ళతో వంకరగా గీతలు గీయు.

గరగర విశే. **1.** రుచ్యమైన. భార. విరా. 1.76 ; **2.** చక్కనైన. మను. 3.9 ; **3.** మధురమైన. క్రి. విశే. ద్రు. చక్కగా, బాగుగా, పూర్తిగా. ప్రభు. 4.150 పు. 2 పం. ; వి. కాంతి, శోభ. నవనాథ. 1.62 పు. 18 పం.

గరగరని విశే. **1.** చక్కని, అందమైన, అనుకూలమైన. వరాహ. 7.19, కాశీ. 6.80 ; **2.** నునుపైన. భాగ. 10.2.19. గరగరనివాఁడు విశే. చక్కనైనున్నవాడు, మేదురుడు. విజయ. 2.164. గరగరలాడు అ.క్రి. శోభిల్లు, అందగిల్లు.

గరగరి వి. పింజ పింజ.

గరగరిక రూ. గరాగరిక. చూ. గరగర. వి. **1.** విదం. వేంక. పంచ. 2.131 ; **2.** నైర్మల్యం. ఆము. 1.60 ; **3.** చక్కదనం, అందం. యయా. 4.42 ; **4.** అలంకారం. కళా. 4.129 ; **5.** శృంగార రసం. ఆం. భా. 1.131. విశే. **1.** సుందరమైన, అందమైన. శశా. 4.70 ; **2.** పరిశుభ్రమైన.

క. *గరగరికె*. మనోహరత, శుభ్రత, అందం ; తు. *గరకెనె*. శుభ్రం, స్పష్టమైన.

గరగరికతనము వి. పరిశుభ్రత. కవిచా. శ. 61.

గరగరిగా క్రి. విశే. ద్రు. సుందరంగా.

గరగు¹ వి. వృక్ష విశేషం. హంస. 4.135.

క. *గరగ*. ఒక రకం కలుపు మొక్క (Eclipta olbattassk).

గరగు² వి. **1.** రెండు కొండల నడుమ ఏర్పడిన ఇరుకు, కనుమ, లోయ ; **2.** ఎఱ్ఱని మట్టి ; **3.** గరగు నేల.

గరగొర వి. తక్కువ, లోపం.

గరజు రూ. గరుజు. వి. అక్కర, అగత్యం.

నే. *గర్జ*. అక్కర, అగత్యం ; హిం. *గరజ్*. అవసరం, అగత్యం, అత్యవసరం.

క. *గరజు*. అవసరం, అత్యవసరం.

<హిం. గరజ్.

గరడి రూ.చూ. గరిడి. వి. **1.** సమీపం ; **2.** చోటు.

గరంటె రూ.చూ. గరిఁటె. వి. గరిటె, గంటె. ద.హిం.శా. సంపు 4, శా. సం. 935, క్రీ.శ. 1013.

గరండాలు వి.బ.వ. **1.** వంతెన, ఇనప దూలాలు వేసి కట్టిన ఇనప వంతెన ; **2.** ఇనప దూలాలు.

గరండీ వి. ఎత్తుగా ఉండే సిపాయి.

గరప వి. **1.** నన్నని గులకరాయి కలిసిన నేల ; **2.** వర్షాధారంతో పండే నేల.

గరపనాగలి వి. మెట్టనేల దున్నే నాగలి. గరపనేల రూ. గరుప నేల. వి. ఎఱ్ఱని ఇసుకతో కూడిన నేల.

గరయ వి. లోహంతో చేయబడిన బిందె, వంటపాత్ర. ద.హిం. శా. సంపు 6, శా. సం. 745, క్రీ.శ. 1393.

గరలమురువులు వి.బ.వ. కుమ్మరవారు కుండలపై చెక్కే అలంకార విశేషం.

గరవడము రూ. గరవళము. వి. మల్లబంధ విశేషం. భాగ. 10. పూ. 1345.

గరవడు (-వడు) అ.క్రి. గడ్డకట్టు. భోజ. 7.215.

<గర²+పడు.

గరవళము రూ.చూ. గరవడము. వి. మల్లబంధ విశేషం. ప్రబోధ. 81.

గరవులు వి.బ.వ. కానుకలు.

గరసన వి. ఘర్షణ, పోట్లాట.

సం. ఘర్షణ-. ఒరపిడి.

<సం. ఘర్షణ- (అర్థవిపరి.).

గరసించు స.క్రి. ఘర్షించు.

సం. ఘర్ష్. ఒరయు.

<సం. ఘర్ష్+-ఇంచు³.

గరసులు వి.బ.వ. చర్మాలు.

గరాకు రూ.చూ. గరియాకు. వి. వరిపైరుకొన ఆకు.

గరాగరిక రూ.చూ. గరగరిక. విశే. సుందరమైన. అహల్యా. 2.9.

గరాట రూ. గరాటా, గరాటు. వి. నూనె మొ. నవి పోయడానికి ఉపయోగపడే సాధనం.

గరాటా రూ. చూ. గరాట. వి. వడపోసే గాజుపని ముట్టు.

గరాటు రూ.చూ. గరాట. వి. వడపోసేగాజుపనిముట్టు, గళ్యాన, కుప్పెన, వాళిగ.

గరాను వి. **1.** కుజనుడు, దుష్టుడు. శుక. 2.474 ; **2.** దుష్టరాలు. విప్ర. 3.16 ; **3.** క్రవ్యాసి, రక్కసి.

గరానులు వి.బ.వ. రక్కసులు, పొలదిండ్లు.

గరి¹ వి. **1.** అతిశయం ; **2.** వాడి ; **3.** నాలుగుఅణాలు ; **4.** పచ్చనిపైరు (మొక్కతలెత్తిన తరవాతవిస్తరిల్లిన పచ్చటి భాగం) ; **5.** యుద్ధసన్నాహం.

క. *కరడు*. కరకుదనం, కరకైన, రంపంయొక్కపళ్ళున్న భాగం ; తు. *గరు*. కరకు, కాఠిన్యం ; త. *కరడు*. కరకు, మెరకపల్లాలు, అసభ్యమైనస్వభావం ; *కరట్టు*. మెరకపల్లాలుగల, మెరుగులేనట్టి, అనాగరికమైన, వ్యర్థంచేయు, పనికిరాని లేదా దుష్టమైన ; *కఱుకు, కరుక్క, కకుక్క, గఱుకు, గరకు, కరుక్క, గరసు*. పల్లు, గంటు, నొట్ట ; మ. *కఱు*. కరకు ; *కరుప్పు*. కరకు తనం ; కొండ. *కర్ప్*. కఠినత్వం ;

హిం. *గరియా*. అతిశయం.

గరిగొను (-కొను) అ.క్రి. అతిశయించు. రం.రా.యు. 359 పు. 5 పం. గరిచిక్కం వి. తాటిమట్టపేళ్ళతో అల్లిన చిక్కం. గరిచిప్ప వి. ముత్యంచిప్ప. గరిచిలుకు వి. రెక్కలు కట్టినబాణం. గరివడు రూ.చూ. గరిబడు. అ.క్రి. **1.** గరుకు పారు ; **2.** పగబూను ; **3.** పట్టుదలవహించు. స.క్రి. కలియబడు, ఢీకొను. గరిబడు రూ. గరిపడు. అ.క్రి. కలియబడు, ఢీకొను. ప్రబంధ. 53.

గరి² వి. విచిత్రమైననిర్మాణంకలిగిన ఒకచెట్టు, చిన్నచెట్టు, గారచెట్టు (Balanites Roxburghi).

గరిక రూ. గర్క. వి. నేలలోలోతుగావేళ్ళు పాతుకొని పెరిగే

కలుపుమొక్క.

గరికపోచలచీర వి. గడ్డిపోగులకోక, ఒకకొంగు ఎరుపు రెండుకొంగులు తెలుపు చొప్పున నిలువుకుపెట్టి నేసిన చీర.

గరికసన్నం రూ. గరికెసన్నం. వి. దాళవాపంటవడ్లు.

గరికసూదులు వి.బ.వ. ఒకరకంవడ్లు.

గరికె వి. ముళ్లగలకొమ్మలుకలిగి కంచెలకుఉపయోగపడే ఒక చెట్టు (Scutiaindica).

గరికెవడ్లు చూ. గరికసన్నం. వి.బ.వ. దాళవావడ్లు.

గరికెసన్నం రూ.చూ. గరికసన్నం. వి. రెండోపంటవడ్లు.

గరికెసంబావులు చూ. గరికసన్నం. వి.బ.వ. గరికసన్నాలకు మరోపేరు.

గరిగ రూ.చూ. గరగ[1]. వి. 1. చిన్నకుండ. అహల్యా. 2.50 ; 2. కుండ. ఆం.భా. 2.247 ; 3. చందనంబుడ్డి.

గరిగుమ్మడి[1] వి. ఊదారంగుపూలుపూసే ఒకతీగె (Vitis-tomentosa).

గరిగుమ్మడి[2] వి. ఒకేగింజకలిగిన నీలిరంగువళ్లకాసేఒకతీగ. (Vitislinnaei).

గరిగె రూ.చూ. గరగ[1]. వి. చిన్నకుండ.

గరిగెబుడ్డి రూ. గెరికిబుడ్డి, గెరిగిబుడ్డి. వి. చందనంబుడ్డి, పెండ్లితర్వాత దీనిలోపసుపుపోస్తారు. గరిగెమరవ రూ. గడియ మరవ. వి. అరివేణిలేకుండాపెళ్ళిచేసేవారు వాడేమట్టిపాత్ర. గరిగెముంత వి. అరివేణిలేకుండా పెళ్ళిచేసేవారు వాడేమట్టి పాత్ర.

గరిటె రూ.చూ. గరిఁటె. వి. రంగునీళ్ళలోనూలు ఉడకపెట్టి నప్పుడు లడీలు తిరగవేసే ఇనపగరిటె.

గరిడి రూ. గరడి, గరిడీ. వి. 1. అభ్యాసస్థానం. భీమ. 4.105; 2. చోటు, స్థానం. భీమ. 6.4 ; 3. సాము. కళా. 3.130; 4. సమీపం, సన్నిధి. రాఘవ. 2.19.

క. *గరడి, గరుడి.* నివాసస్థలం, సాము, సాముఆటలు మొ. నవి నేర్చుకొనేస్థలం ; త. *గరడి, గరాడి* ; త. *కరటి, కరుటి, కెరుటి.* సాము, సాము, గరడీ మొ. ఆటలు నేర్చుకొనే స్థలం.

పో.చూ. సం. *ఖురలీ.*

గరిడికెక్కు అ.క్రి. నైపుణ్యసంపాదించుకొను. పండి.చ. 3.176 ప. <గరిడె+-కు+ఎక్కు. గరిడిముచ్చు వి. అరి తేరినదొంగ. కళా. 2.45.

గరిడియ రూ. గరిడె. వి. వెదురుబుట్ట. భార. ఆరణ్య. 7.266. సం. *కరండక-.* పెట్టె.

గరిడీ రూ.చూ. గరిడి. వి. సాము మొ. వాటిని చేసేచోటు.

గరిడీసాల వి. తాలింఖానా, సాముచేసేఇల్లు.

గరిడె రూ.చూ. గరిడియ. వి. వెదురుబుట్ట.

గరిడెవడ్లు చూ. గరిగె. వి.బ.వ. ఒకరకంవడ్లు.

గరిఁటె రూ. గంటె[1], గరంటె, గరిటె, గరిఁటె. వి. కర్ర. ఇనుము మొ. వానితో చేసినతెడ్డు, కంబి. ఆం.భా. 2.243. త. *కరంటి.* గరిటె ; మ. *కరట్టి.*

గరిఁటెకామ వి. ఒకపక్షివిశేషం.

గరిత రూ. గర్త[1]. వి. భార్య, గేస్తురాలు. ఉ.హరి. 2.144 ; 2. పతివ్రత. భాగ. 9.60 ; 3. ఆడది. ద్వి.హరిశ్చ. ఉ. 1196 పం.

సం. *గృహస్థా-.* ఇల్లాలు ; ప్రా. *ఘరత* ; అప. *ఘర.* ఇల్లు ; *ఘరణీ.* గృహిణి ; అ.మా. *ఘతక్.* పతివ్రత.

క. *గరతి.* గుణవతి అయినస్త్రీ, భార్య, ఇల్లుచూసుకొనేది ; తు. *గర్తి.* వివాహిత, పతివ్రత.

<ప్రా. ఘరత.

గరితతనము వి. పాతివ్రత్యం. శుక. 2.372.

గరిది రూ. గర్ది. వి. 1. దండయాత్ర ; 2. ప్రభుత్వం.

గరిమ వి. విధం, రీతి. విక్ర. 2.69.

సం. *గరిమన్.* భారం, గొప్పతనం.

<సం. గరిమన్ (అర్థవిపరి.).

గరిమిడి[1] వి. 1. పందికొక్కు. కకుత్స. 4.98 ; 2. ఎల్లెలుక.

గరిమిడికొక్కు వి. పందికొక్కు. ఆం.భా. 2.86.

గరిమిడి[2] వి. గరిక, దూర్వ, తృణవిశేషం. ప్రబంధ. 201.

గరియ వి. ములగచెట్టు.

గరియాకు (-ఆకు) రూ. గరాకు, గఱాకు. వి. పరిపైరుకొన ఆకు.

గరివడియము రూ.చూ. గరివడెము. వి. ఒకవిధమైనవడియం.

గరివడె రూ.చూ. గరివడెము. వి. ఒక విధమయిన వడియం.

గరివడెము రూ. గరివడియము, గరివడె. వి. గరివడియం. ఆం.భా. 2.255.

సం. *ఖరవటక-*; ప్రా. *ఖరవడగ-.*

గరివించు అ.క్రి. గర్వపడు. కవిక. 3.226.

సం. *గర్వ్.* గర్వించు.

<సం. గర్వ+-ఇంచు[3].

గరిశ రూ.చూ. గరిసె. వి. 1. గాదె ; 2. మానవిశేషం.

గరిసియ రూ.చూ. గరిశ. వి. 1. గాదె, పొణక ; 2. నాలుగుపందల కుంచాలపరిమాణం.

గరిసె రూ. గరిశ, గరిసియ, గఱిసె. వి. 1. గాదె, పొణక. హరి. పూ. 6.138 ; 2. 600 కుంచాలు పరిమాణం (ఆడిదము సూరకవి చాటువు) ; 3. నేలలో గచ్చుతో కట్టిన కట్టు ; 4. ఇంట్లోఒకమూల చెక్కకూర్పుతో ఏర్పరచిన గది.

ప్రా. *కరిస-.* ఒకానొకకొలత ; పా. *కరీస-.* భూపరిమాణం, గరిసెడు విత్తులుపట్టేనేల ; *ఖారి-ఖారీ.* గింజల కొలత.

క. *గరసె, గెరసె* ; త. *కరచె, కరిచై.*

గరిసెబావి వి. మెల్లెలతో గరిసెలాగ అల్లి భూమిలోపలికి కుంచి ఎత్తేనూయి, ఒరలు మొ. వాటికి బదులుగా చువ్వలతో గాదెలా అల్లి నేలలోపలికి దింపి ఏర్పరచిన ఒకరకమైన నూయి. గరిసెలిల్లు వి. వడ్లకొట్టు.

గరిసెన వి. భక్ష్యవిశేషం. శ్రీరం. మా. 6.110.

గరిసెనేల వి. నల్ల కంకరనేల.

గరీబు విణ. 1. మహమ్మదీయుల్లో ఒక తెగ. రాజవా. 5.13 ; 2. బీదవాడు, దీనుడు. ద.హిం.శా. సంపు. 10 శా.సం. 753 క్రీ.శ. 1572.

నే. *గరీబ్, గరీబ్.* బీదవాడు ; హిం.ఉ. *గరీబ్.* బీదవాడు.

క. గరీబ.

<ఉ. గరీబ్.

గరు చూ. గగ్గురు. వి. గగ్గుర, రోమాంచం. శివరా. 1.61.

గరుదాల్చు (-తాల్చు) అ.క్రి. గగుర్పొడుచు, కాశీ. 2.149. గరుదాల్పు (-తాల్పు) వి. గగుర్పాటు. ఆం.భా. 1.141. గరుపాటు వి. గగుర్పాటు. శకా. 3.64. గరుపాటు మైన వి. పందిముట్టె. వేంక. పంచ. 1.73. గరుపొడు అ.క్రి. గగుర్పొడుచు. భార. విరా. 4.51. గరుపొడుచు అ.క్రి. 1. గగుర్పొడుచు ; 2. మీదికి తూలిపడు.

గరుకు వి. 1. వరిగడ్డి కాల్చిన బూడిదతో మేలురాని చుట్టూ గీసేగీత ; 2. పైరు పొట్టవేయటానికి ముందరి దశ.

గరుకుచోడి రూ.చూ. గరువచోడి. వి. మెట్టసాగులో పండించే ఒకరకంచోడి.

గరుగ రూ.చూ. గరుగుడు. వి. మంచి కలపనిచ్చే ఒక చెట్టు, దీనిపళ్ళు తింటారు (Garuga pinnata).

గరుగు[1] రూ.చూ. గరువు[1]. వి. నన్నని గులకరాయి కలిసేనేల, తెల్లని పొడిరాయి ఉండే నేల, వర్షాధారంతో పండేనేల.

గరుగు[2] రూ.చూ. గరుగుడు. వి. మంచి కలపనిచ్చే ఒక చెట్టు, దీనిపళ్ళు తింటారు (Garuga pinnata).

గరుగుడు రూ. గరుగ, గరుగు[2], గర్గ, గర్గు. వి. మంచి కలప నిచ్చే ఒక చెట్టు, దీని పళ్ళు తింటారు (Garuga pinnata).

గరుజు రూ.చూ. గరజు. వి. అక్కర, అగత్యం.

గరుజుపట్టు అ.క్రి. అక్కరపడు.

గరుటామంతుఁడు రూ.చూ. గరుటాలమంతుఁడు. వి. గరుత్మంతుడు. ఆం.భా. 1.53.

గరుటాలమంతుఁడు రూ. గరుటామంతుఁడు, గరుడామంతుఁడు, గరుడాలమంతుఁడు. వి. గరుత్మంతుడు. యయా. 2.3.

సం. గరుత్మత్, గరుడ-. గరుడుడు.

క. గరుత్మంత. గరుడుడు.

<సం. గరుడ-. గరుత్మత్.

గరుటి వి. గరుత్మంతుడు. సాంబ. 1.15.

సం. గరుడ-. గరుత్మంతుడు.

<సం. గరుడ-.

గరుడ వి. గరుడపచ్చ.

సం. గరుడ-. గరుత్మంతుడు.

<సం. గరుడ- (అర్థవిపరి.).

గరుడకంబము రూ.చూ. గరుడకంభము. వి. గరుడస్తంభం. ఉ.రా. 2.298.

గరుడకంభము రూ. గరుడకంబము. వి. నేరం చేసిన వారిని బంధించడానికై కొత్వాలు చావడి ఎదుట పాతబడిన స్తంభం. ద.హిం.శా.సంపు. 10. శా.సం. 570 క్రీ.శ. 1399.

<సం. గరుడ- + కంభము. మిశ్రన.

గరుడటెక్కము వి. గరుడధ్వజం. ఉ.రా. 8.294.

<సం. గరుడ- + టెక్కము. మిశ్రన.

గరుడఁడు వి. అరజుట్టు, పందెంకోళ్ళలో ఒక తెగ జాతి.

సం. గరుడ. గరుత్మంతుడు.

<సం. గరుడ- (అర్థవిపరి.).

గరుడపచ్చ వి. 1. మరకతం, పచ్చవన్నెల మాణిక్యం. యయా. 4.86 ; 2. గరుడపచ్చ వన్నెగల వస్త్రవిశేషం. ప్రబంధ. 272.

<సం. గరుడ + పచ్చ. మిశ్రన.

గరుడమల్లె వి. మల్లెజాతికి చెందిన తెల్లటి పూలుపూసే మొక్క (Jasminum engustifolium).

గరుడమానిక వి. కొలమాన విశేషం, మానిక అంటే కుంచంలో నాల్గోభాగం. ద.హిం.శా.సంపు. 5. శా.సం. 218. క్రీ.శ. 1254.

<సం. గరుడ + మానిక. మిశ్రన.

గరుడముక్కు వి. చంచువు.

<సం. గరుడ- + ముక్కు. మిశ్రన.

గరుడసరులు వి.బ.వ. ధాన్యవిశేషం. హంస. 4.128.

<సం. గరుడ- + సరులు. మిశ్రన.

గరుడాడువారు వి. గరుత్మంతుడు. ద.హిం.శా.సంపు. 10. శా. సం. 565 క్రీ.శ. 1391.

<సం. గరుడ + ఆడువారు. మిశ్రన.

గరుడామంతుఁడు రూ.చూ. గరుటాలమంతుఁడు. వి. గరుడుడు.

గరుడారతి వి. ఆరాత్రికాభేదం.

<సం. గరుడ- + ఆరతి. మిశ్రన.

గరుడారోహణకంభము వి. దారువుతోగాని, రాతితోగాని విష్ణ్వాల యానికి ఎదుట కట్టబడి దాని అరుగున గరుడ విగ్రహ మున్న ధ్వజస్తంభం. ద.హిం.శా.సంపు. 6. శా.సం. 919 క్రీ.శ. 1401.

<సం. గరుడారోహణ- + కంభము. మిశ్రన.

గరుడాలమంతుఁడు రూ.చూ. గరుటాలమంతుఁడు. వి. గరుడుడు.

గరుడి వి. గరుత్మంతుడు. కు. సం. 2.29.

సం. గరుడ-. గరుత్మంతుడు ; ప్రా. గరుడ, గరుల ; అ.మా. గరుల. గర్ద.

తు. గరడె, గరుడ, గరుడె. ; మ. కెరుటన్.

<సం. గరుడ-.

గరుడిరవుతు రూ. గరుడిరౌతు. వి. గరుడవాహనుడు, విష్ణువు. గరుడిరౌతు రూ.చూ. గరుడిరవుతు. వి. విష్ణువు.

గరుపనేల రూ.చూ. గరపనేల. వి. గులకరాళ్ళు గల మెరక నేల.

గరుబు రూ.చూ. గరువు[1]. వి. గరపనేల, గరువు, గరుసు.

గరుము రూ.చూ. గరువు[1]. వి. గులకరాళ్ళతో గట్టిపడిననేల.

గరువతనము[1] చూ. గరువము[1]. వి. 1. నియమం ; 2. కట్టడ.

గరువతనము[2] చూ. గరువము[2]. వి. గర్వం.

గరువము[1] వి. 1. గొప్పతనం. భార. ఆరణ్య. 6.405 ; 2. విస్తృతి, వివిధి. విష్ణుపు. 1.129 ; విశే. 1. విస్తృత మైన, సవిస్తరమైన. భార. ఉద్యో. 4.298 ; 2. అధిక మైన, అతిశయమైన, పెద్దదయిన. విక్ర. 6.51.

సం. గౌరవ-. భారం, గురుభావం ; ప్రా. గౌరవ-; క. గరువ. భారం (గరిమా శబ్దభవమని కిట్టెల్).

<ప్రా. గౌరవ-.

గరువము² రూ. గఱువు². వి. గర్వం. భార.భీష్మ. 1.112.

సం. *గర్వ-*. గర్వం; ప్రా. *గవ్వ*; అప. *గబ్బ*, *గావ*; అ.మా. *గవ్వ-*; నే. *గర్బ*. గర్వం;

క. *గరువ*. పొగరు, మదం, మోసం; *గరువికె* *గర్బ*. గర్వం; మ. కెరువె.

<సం. గర్వ-.

గరువాడు రూ.చూ. గర్వాడు. అ.క్రి. మేపుమేయు.

గరువు¹ రూ. గరుగు¹, గరుబు, గరుము, గఱువు³. వి. **1**. నన్నని గులకరాయి కలిసిన నేల. మను. 4.60; **2**. వర్షాధారంతో పండే నేల.

క. *గరసు*. గులకరాయి.

సం *గురు-*. పెద్దదయిన; ప్రా. *గరు-*.

గరువుచోడి రూ. గరుకుచోడి. వి. మెట్టసాగుతో పండించే ఒకరకంచోడి. **గరువుభూమి** వి. మెరకనేల. ద.హిం.శా.సంపు. 5. శా.సం. 82. **గరువుసెలక** వి. గులకరాయి కలిసిన ఎఱ్ఱ నేల, మెట్టపొలం.

గరువు² రూ.చూ. గఱువు¹ వి. చెంప. మను. 5.58.

గరువ రూ.చూ. గరుసు². వి. హద్దు.

గరుసు¹ రూ. గర్స, గర్సు¹, గర్సె, గఱ్సె. వి. **1**. గులకరాయి. కు.సం. 7.90; **2**. తోలు, చర్మం. ఆము. 5.17; **3**. గరువ నేల, కఠినమైనభూమి. ఆం.భా. 2.4; **4**. గట్టితనం.

క. *గరసు*, *గరుసు*. గులకరాయి; తు. *కరికల్లు*. గులకరాయి, కఠినమైనభూమి; త. *కరటు*. కరకుదనం.

గరుసు² రూ. గరుస, గర్సు². వి. **1**. ఒడ్డు. కు.సం. 6.119; **2**. హద్దు, మేర, మర్యాద, అవధి. భార. అరణ్య. 4.228; **3**. రెండు పొలాలకు మధ్య హద్దుగా వేసిన గట్టు; **4**. మాగాణిలో మడికీ, మడికి వేసిన మట్టికట్ట.

క. *కరె*. ఒడ్డు, హద్దు, బట్టంచు; కొడ. *కరె*. ఒడ్డు; తు. *కరె*. సముద్రపుటొడ్డు, నదిఒడ్డు. అంచు, బట్టకున్న రంగంచు; త. *కరై*. ఒడ్డు, పొలానికున్న హద్దు, బట్టంచు; మ. *కర*. ఒడ్డు, నదిఒడ్డు, బట్టకున్న రంగంచు; కో. *కర్*. బట్టచివరనున్న రంగుచారలు; తొ. *కర్*. రంగునేత.

గరుసెక్కు అ.క్రి. మేరమీరు, పొంగు. వరాహ. 10,47. <గరుసు²+ఎక్కు.

గరుసెక్కు చూ. గరుసు².

గరేకుండ వి. బిందె, ఇత్తడి లేదా రాగి కుండ.

గర్క రూ.చూ. గరిక. వి. నేలలో లోతుగా వేళ్ళు పాతుకొని పెరిగే కలుపుమొక్క.

గర్గ రూ.చూ. గరుగుడు. వి. మంచి కలపనిచ్చే ఒకచెట్టు (Garuga pinnata).

గర్గు రూ.చూ. గరుగుడు. వి. మంచి కలపనిచ్చేచెట్టు.

గర్త¹ రూ.చూ, గరిత. వి. భార్య. భార. శాంతి. 3.472.

గర్త² వి. పల్లం, గొయ్యి.

గర్ది రూ.చూ. గరిది. వి. **1**. దండయాత్ర; **2**. ప్రభుత్వం.

గర్భ వి. ఆకుతోటల్లో ఎక్కువగా మొలిచే కలుపుమొక్క.

సం. *గర్భ-* లోపల.

<సం. గర్భ-.

గర్భదులు వి.బ.వ. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ అనే కార్తెలు.

గర్భం వి, ఏర్పడుతున్న ఎన్ను, ఆకులు ఆవరించి ఉబ్బెత్తుగా కనబడే ఎన్ను.

సం. *గర్భ*. లోపల, కడుపు.

<సం. గర్భ- (అర్థవిపరి.).

గర్భసందు వి. మగ్గం దోనెకూ దండెకూ మధ్య నేత భాగం.

సం. *గర్భ-*. లోపల.

<సం. గర్భ-+సందు. మిశ్రన.

గర్భసుడి వి. బొడ్డుసుడికి జానెడు ఎడంగా వెనకవైపున ఉండే సుడి.

సం. *గర్భ-* లోపల, కడుపు.

<సం. గర్భ-+సుడి.

గర్రిజీర వి. చెక్క అరలరలుగాఉండే ఒకరకం చీర.

గర్రిబిక్కి వి. ఎర్రిబిక్కిచెట్టు, ఔషధాల్లో ఉపయోగపడే జిగురు నిచ్చే ఒకచెట్టు (Gandinia lucida).

గర్వాడు రూ. గరువాడు. అ.క్రి. మేయు. ఆం.భా. 3.97.

గర్స రూ.చూ. గరుసు¹. వి. గులక లేక సున్నం రాళ్ళతో కూడిన నేల ద.హిం.శా. సంపు. 5, శా.సం. 1221. క్రీ.శ. 1809.

గర్సు¹ రూ.చూ. గరుసు¹. వి. **1**. గులకరాయి; **2**. తోలు, చర్మం; **2**. గరువనేల, కఠినమైన భూమి.

గర్సు² రూ. చూ. గరుసు². వి. **1**. హద్దు; **2**. రెండు పొలాల మధ్య హద్దుగా వేసిన గట్టు.

గర్సె రూ.చూ. గరుసు¹. వి. గరుసుభూమి.

గఱకట్టు రూ.చూ. గరకట్టు. అ. క్రి. నెత్తురుగడ్డకట్టు.

గఱకొను రూ. గరకొను, అ.క్రి. నెత్తురుగడ్డకట్టు.

గఱగఱ వి. గరుగ్గా ఉన్నవస్తువను స్పృశించటంలో అయ్యే అనుకరణం, భక్ష్యాన్ని నములుతున్నప్పుడయ్యే ధ్వనికి అనుకరణం.

క. *గఱగఱ*. గట్టివస్తువులు తిన్నప్పుడైన చప్పుడుకు అనుకరణం; తు. *కరకర*. తిన్నప్పుడు, రాసినప్పుడు అయినచప్పుడు; త. *కఱకఱప్పు*. గట్టిదనం. చప్పుడు; మ. *కఱుకఱె*. అరచినప్పుడైన చప్పుడుకు అనుకరణం; కురు, *ఖడ్‌ఖర్నా*, మాట్లాడినపుడు చెవికి అసహ్యంగా వినబడే శబ్దం.

గఱగఱలాడు అ.క్రి. గరగరనిమోగు<గఱగఱ+-లు +ఆడు.

గఱగొఱ వి. తక్కువ, లోటు. భార. ద్రోణ. 1.223.

గఱపడు (-పడు) రూ.చూ. గరపడు. అ.క్రి. నెత్తురు గడ్డ కట్టు.

గఱాకు రూ.చూ. గరియాకు. వి. వరిపైరు అధికంగా పెరిగే టప్పుడు చివరకోసే ఆకులు, <గఱి²+ఆకు.

గఱి¹ వి. పక్షి. **1**. బాణం మొ. వాటిరెక్క. వరాహ. 4.83; **2**. ఈక. ఆము. 2.38.

క. *గఱి*. ఈక, రెక్క, తాటిఆకు. కొడ. *గర్-*. ఈక తు. *గరి*. ఈక, రెక్క; మ. ఎకిఱు. రెక్కలు.

పో.చూ. సం. *గరుత్*. రెక్క.

గళిచిలుకు వి. రెక్కలుకట్టిన బాణం. యయా. 1.42.

గళియాఁక(-ఈఁక) వి. పక్షిరెక్క.

గళి² వి. తాటికమ్మ. విఐ. గరుకైన.

గళికమ్మ రూ.చూ. గళిగమ్మ. వి. గరుకుకల తాటాకు బద్ద, గరుకు అంచులున్న తాటాకుబద్ద. గళికమ్మి వి. గరుకు కల తాటాకుబద్ద. గళికొను అ.క్రి. పదునెక్కు. గళిగప్ప (-కప్ప) రూ. గళికమ్మ. వి. రంపంవలె గరుకంచులుఉన్న తాటికమ్మ. గళిచిప్ప వి. ముత్యంచిప్ప, గళిపడు అ.క్రి. 1. కరకుపారు ; 2. పగబూను ; 3. పట్టుదలవహించు. గళిబద్ద వి. గరిగమ్మ.

గళిక రూ. గఱికి, గఱికె. వి. దూర్వ, ఒకరకంగడ్డి. ఆము. 4.35.

క. గఱికె. ఒకరకంగడ్డి ; కఱికె. ఒకరకం గడ్డి. (Agrostistinaris). కొడ. గరికె. గడ్డి. (Agrostistireans) ; తు. కదికె. ఒకరకం గడ్డి ; (Cynodon-dactylon). త. అఱుకు, అఱుక, అఱుకై. పండగ సమయంలో వాడే ఒకరకంగడ్డి. (Cynodon dactylon). మ. కఱుక. శ్రాద్ధకర్మ మొ. నవి చేసినప్పుడు ఉపయోగించే గడ్డి (Agrostislinearis). కో. కర్గ్. గడ్డి ; తొ. కర్ క్స్. చిన్నగడ్డి ; గోం. కార్. గడ్డి.

హిం. గలీ. ఒకరకం గడ్డి.

గళికచెక్క వి. పచ్చికతోఉన్న మట్టిపెల్ల, పచ్చికపెల్ల. గళికచెక్కు వి. పచ్చికతోటి మట్టిపెల్ల, పచ్చికపెల్ల. గళికపూజల మెచ్చుగబ్బవేల్పు వి. వినాయకుడు వ్యు. దూర్వా పూజవల్ల మెచ్చుకొనే దేవుడు. గళికమోడిచెక్క వి. పచ్చికతోడు మట్టిపెల్ల. గళికనవ్వాలు వి.బ.వ. గరిక నూదులు. గళికనూదులు వి.బ.వ. ధాన్యవిశేషం.

గళికి రూ.చూ. గళిక. వి. దూర్వ, గరికగడ్డి.

గళికె రూ.చూ. గళిక. వి. దూర్వ, గరికగడ్డి.

గళిఁటె రూ. చూ. గరిఁటె, వి. గరిటె.

గళిసె రూ.చూ. గరిసె. వి. 1. గాదె ; 2. ఒకకొలత.

గళుకు వి. కొరవలి మొ. వాటికక్కు. విఐ. నునుపుకాని.

గళుగు వి. 1. ఒకానొకచెట్టు ; 2. అడవిలాదట్టమైంది.

క. గరగ. ఒకరకం మొక్క (Echipta albattassk).

హిం. గర్‌గరా. పంటనునాశనంచేసే ఒకరకంగడ్డి. ఎడ్లకి ఒకరకమైన ఆహారం.

గళుచు విఐ. అడవివలె దట్టమైన.

గళువ వి. 1. పెద్ద, వృద్ధు, గొప్పవాడు. భార. సభా. 2.228 ; 2. మర్యాదగలది, గౌరవంకలది. భార. సభా. 3.55 ; 3. గంభీరం, గాంభీర్యం కలది. భార. విరా. 3.55 ; 4. ప్రౌఢం. ప్రభా. 3.52 ; 5. మగటిమి.

క. గరువ. గౌరవింపదగ్గమనిషి.

సం. గురు-. పెద్దఅయిన, ఆచార్యుడు ; ప్రా. గరు.

గళువలు వి.బ.వ. పెద్దవారు. ప్రభా. 3.52.

గళువు¹ రూ. గరువు². వి. చెక్కిలి.

గళువు² రూ.చూ. గరువము². వి. గర్వం.

గళువు³ రూ.చూ. గరువు¹. వి. గట్టినేల. విఐ. పెద్ద, గొప్ప వాడయిన.

గళువునేల వి. ఇనకనేల.

గళుసుదేఱు(-తేఱు) అ.క్రి. కరకుదనం చెందు.

గళుసుమీఱు అ.క్రి. కరకుదనం చెందు.

గల్బ వి. గర్వం, పొగరు.

సం. గర్వ-. గర్వం.

గల్లు వి. తేన్చటంలో అయ్యే అనుకరణ ధ్వని. ధ్వన్యను. కాశీ. 4.237.

క. గళ్లు. త్రేన్చటంలో అయ్యేధ్వనికి అనుకరణం.

గల్లె వి. చేపలుపట్టే త్రిశివంటి సాధన విశేషం.

గల్సె రూ.చూ. గరుసు¹. వి. గరుసు భూమి. ద. హిం. గా. సంపు. 5. శా. సం. 126. క్రి. శ. 1296.

గల వి. 1. అందెలు మొ. కదిలేటప్పుడైనధ్వని. కళా. 6.199 ; 2. చెట్లు, మొ. నవి కదిలేటప్పుడయ్యేధ్వని. రామాభ్యు. 7.127.

క. గల. గొలుసులచప్పుడు, ఘల్లుఘల్లుమనే శబ్దం, గణగణమనే శబ్దం (గజ్జెలచప్పుడు).

గలగల వి. 1. భూషణాల కదలికలో అయ్యేధ్వనికి అనుకరణం. మల్లు. 4.65 ; 2. చెట్లు, మొ. నవి కదలటంలో అయినధ్వనికి అనుకరణం. రామాభ్యు. 7.127 ; 3. నాణాల చప్పుడు ధ్వన్యను. క. గలగల. గొలుసుల చప్పుడు, ఘల్లుమనే చప్పుడు, గంటలశబ్దం ; కొడ. గల్ గల్ ఇల్. కదలికలు ; తు. గలగల. కడియాల చప్పుడు ; గళుగళు. కడుపులో అయిన చప్పుడు ; గళగళ ; శబ్దం ; మాల్తో. కాల్-క్రతె. సీస్సు, లేదా గవ్వలు కదుపు. సం. కల. అస్పష్టత, నెమ్మది, శ్రవణానందకరమైన. గలగల లాడు అ.క్రి. పోట్లాడు <గలగల+-లు+ఆడు.

గలగర రూ.చూ. కలకర¹. వి. గుంటగలగర, గుంటగలిజేరు (Eclipta prostrata).

గలగరించు స.క్రి. బాగాకలుపు, రంగరించు.

గలగుదంటు వి. సముద్ర ప్రాంతంలో పెరిగేఒకరకం మొక్క నుంచి తీసిన పుల్ల.

గలంగ వి. గులుంగ.

క. గలగు. కలాలు చేసురునే ఒకరకమైన రెల్లు. (Rostbodlia exaltata).

గలగండపక్షి వి. మర్కటం, కోతి.

గలజర రూ.చూ. గలిజెరు. వి. పునర్నవ, గలిజేరు.

గలజెరు రూ.చూ. గలిజెరు. వి. పునర్నవ.

గలజేర రూ.చూ. గలిజెరు. వి. పునర్నవ, రోడ్లపక్కను, బంజరునేలల్లోనూ పెరిగే తెల్లటిపూలు నల్లటి విత్తులు కలకలుపు మొక్క.

గలజేరి రూ.చూ. గలిజేరు. వి. రోడ్లపక్కను, బంజరునేలల్లో పెరిగే తెల్లటి పూలున్న నల్లటి విత్తులుగల కలుపుమొక్క.

గలజేరు రూ.చూ. గలిజేరు. వి. పునర్నవ.

గలతరించు అ.క్రి. ఒళ్ళుజల్లుమను.

గలతి రూ.చూ. గలంతియ. వి. గిండి, చెంబు. ద. హిం. గా. సంపు. 4. శా. సం. 1334. క్రి. శ. 1470.

గలదము వి. సామాన్యగంధం.

గలంతి రూ.చూ. గలంతియ. వి. గిండి, చెంబు.

గలంతియ రూ. గలతి, గలంతి, గలంతె. వి. గిండి, చెంబు. పండి. చ. 5.314.

సం. *గలంతికా*. తులసిమొక్క మీదగాని లింగంమీద గాని బొట్టు బొట్టుగా నీరుపడేట్టు కట్టిన అడుగున చిల్లున్న చెంబు ; ప్రా. *గంతఅ, గలంత, గలింత*. స్రవించడం, బొట్టుబొట్టుగా పడటం.

గలంతె రూ.చూ. గలంతియ. వి. గిండి, చెంబు. ఆం. భా. 2.247.

గలపడించు రూ. గలపడింపు. వి. అప్రయోజకుడు.

గలపడింపు రూ.చూ. గలపడించు. వి. అప్రయోజకుడు.

గలపరించు అ.క్రి. గగుర్పొడుచు.

గలబ రూ. గలబా, గల్బా. వి. 1. కలత. భాగ. 7. స్కం ; 2. అల్లరి, జగడం. దుండగం. సిం. ద్వా. 7.64.

క. *కలిబలి, గలబరి, గలిబిలి*. గజిబిజి, సంభ్రమం, తత్తరపాటు ; తు. *గలిబిలి*. గజిబిజి, కలత ; *గలబు*. కలత, గజిబిజి, తత్తరపాటు. త. *కలిపలి, కలిపిలి*. అల్లరి, కలకలు. పోట్లాట.

మరా. *గలబలణే*. అల్లరిఅగు ; *గలభా*. క్షోభం.

<మరా. గలభా.

గలబరించు అ.క్రి. 1. ఠోకువచ్చు. శివరా. 3.92 ; 2. వక్కలముక్కలానమలి నీళ్ళుపోసుకొని మింగు; 3. కలగలపు చేయు, మురికిచేయు ; 4. నోటిలోనీళ్ళుపోసికొని గొంతు వరకు పుక్కిలించు ; 5. కుండలో నీళ్ళుపోసి తిప్పిపార వేయు , 6. నీళ్ళుకలబెట్టు.

గలబా రూ.చూ. గలబ. వి. 1. అల్లరి ; 2. జగడం ; 3. కలత.

గలబాచేయు అ. క్రి. అల్లరిచేయు. గలబాయించు రూ. గలభాయించు, గల్బాయించు. స.క్రి. కలవరంకల్గించు, అల్లరి చేయు.

గలబిలి రూ. గలబెల. వి. గడబిడ.

క. *గలి-బిలి*. కలవరం, గందరగోళం ;

హిం. *గడ్-బడ్*. కలత, తత్తరపాటు.

<క. గలిబిలి.

గలబుకట్టె వి. సముద్రప్రాంతంలో పెరిగే ఒకరకం మొక్క నుంచి తీసినపుల్ల.

గలబెల రూ.చూ. గలబిలి. వి. గడబిడ.

గలభాయించు రూ.చూ. గలబాయించు. స.క్రి. అల్లరిచేయు, కలవరం కలుగచేయు.

గలరి రూ.చూ. గలిజెరు. వి. గలిజేరు, మెట్టనేలల్లో మొలిచే కలుపుమొక్క.

గలవ వి. గులకఇసక కలిసినపదులునేల, మెట్టపొలం.

గలవనేల వి. మెట్టపొలం, గరువు.

గలహ వి. 1. రోత ; 2. తృణీకారం.

సం. *గర్హ*-. నింద, దూరు.

<సం. *గర్హ*. (అర్థవిపరి.).

గలాకుండ రూ.చూ. గడేకుండ. వి. ఒకరకం వాద్యపుకుండ.

గలాటా రూ. గవాటా. వి. 1. అల్లరి ; 2. అంటువ్యాధి విస్తరించటం.

హిం. ఉ. *గల్లా*. రొద ; అర. *గుల్*.

క. *గలబె*. అల్లరి, గడబిడ.

<ఉ. గల్లా.

గలామ వి. కళ్ళెం.

గలాయించు అ.క్రి. 1. దొంగిలించు ; 2. కరిగించు.

హిం. *గలానా*. మెల్లమెల్లగా లోపింపచేయు, కరిగించు.

<హిం. గలా (నా)+-ఇంచు[3].

గలాసు వి. 1. పానపాత్ర ; 2. కోటగోడతో చేరినట్టుగా ఏట వాలుగాఉండేప్రదేశం.

ఇం. *Glass*. గాజు.

క. *గళసు, గళాసు*. గ్లాసు.

<ఇం. Glass (అర్థవిపరి.).

గలిగ రూ.చూ. గలుగ. వి. పెద్దపెద్ద ఆకులు కలిగి తెల్లటి పూలుపూసే ఒకచెట్టు (Millettiaracemosa).

గలిజర రూ.చూ. గలిజేరు. వి. పునర్నవ.

గలిజెరు రూ. గంజేరు, గలజర, గలజెరు, గలజేర, గలజేరి, గలజేరు, గలరి, గలిజర, గలిజేర, గలిజేరు, గల్జెరు, గల్జేరు, వి. పునర్నవ. ఆం.భా. 2.69.

గలిజేర రూ.చూ. గలిజెరు. వి. పునర్నవ.

గలిజేరు రూ.చూ. గలిజెరు. వి. పునర్నవ. హంస. 4.10.

గలినేల వి. జిగురుగాఉండేనేల.

గలిబలి వి. 1. నలుగుడు. భార.విరా. 5.56 ; 2. కలత, క్షోభ. దశకు. 11.89 ; 3. సందడి, రొద. ధ్వన్యను. శ్రీరం.మా. దశా. 6.27.

క. *గలిబిలి*. గజిబిజి, కలత ; తు. *గలిబిలి, గలబు*. కలత, అరాజకం ; త. *కలిపలి, కలిపిలి*. కలత, క్షోభ, పోట్లాట ; మరా. *గల్ బల్-ణె*. కలతపడు ; *గల్బా*. క్షోభ.

గలిబలిసేయు (-చేయు) స.క్రి. 1. అల్లరిచేయు ; 2. కలచు ; 3. నలుగుడుపెట్టు.

గలీబు రూ.చూ. గసీబు[1]. వి. 1. తలగడ మొ. వాటితొడుగు. 7.211. 2. కత్తిఒర. ఆం.భా. 2.215.

గలుగ రూ. గలిగ. వి. పెద్దపెద్దఆకులుకలిగి తెల్లటిపూలుపూసే ఒకచెట్టు (Millenttiaracemosa).

గలుగల్లు రూ.చూ. గల్లుగల్లు. వి. భూషణాదుల కదలికలో అయ్యేచప్పుడు. కృ.శకు. 3.35.

గలుగుకట్టె వి. సముద్రప్రాంతంలోపెరిగే ఒకరకంమొక్కనుంచి తీసినపుల్ల.

గలుగుదంటు వి. సముద్రప్రాంతంలో పెరిగే ఒకరకంమొక్క నుంచి తీసినపుల్ల.

గలుమ రూ. గల్మ. వి. వేరొకమడికి నీళ్ళుపోయే తోవ.

గలువరించు చూ. గలబ. స.క్రి. నీళ్ళుపోసిదేవు.

గలుసు వి. గులకరాతినేల.

గలేకుండ రూ.చూ. గడేకుండ. వి. 1. బిందె ; 2. ఒకరకపు వాద్యపుకుండ.

గలేబ రూ.చూ. గసీబు[1]. వి. 1. తలగడ మొ. వాటితొడుగు ; 2. కత్తిఒర.

గలేబి రూ.చూ. గసీబు[1]. వి. 1. తలగడ మొ. వాటితొడుగు ; 2. కత్తిఒర.

గలేబు రూ.చూ. గలీబు[1]. వి. 1. తలగడ మొ. వాటితొడుగు. కవిచా.సీ.17 ; 2. కత్తిఒర.
గల్జెరు రూ.చూ. గలిజెరు. వి. పునర్నవ.
గల్జేరు రూ.చూ. గలిజెరు. వి. పునర్నవ.
గల్జోడు వి. కొంకతిరుగుడు.
గల్బతు వి. అల్లరి.
గల్బా రూ.చూ. గలబ. వి. అల్లరి, జగడం, దుండగం.
గల్బాయించు రూ.చూ. గలబాయించు. స.క్రి. అల్లరి చేయు, కలవరంకలిగించు.
గల్మ రూ.చూ. గలుమ. వి. వేరొకమడికి నీళ్ళుపోయేతోవ.
గల్ల[1] రూ. గల్లా. వి. 1. పొల్లు ; 2. ధాన్యంలో గింజపట్టని అరక ; 3. గడ్డిగలిగినదుగ్గుకలిసిన పొట్టు ; 4. తూర్పార పోసిన ధాన్యంలో అక్కడక్కడ పడిఉన్న ఆకుపొట్టు ; 5. తూర్పారపట్టినతర్వాత పోసిన మంచిగింజలకుప్ప ; 6. డబ్బులువేసేపెట్టె.
హిం. ఉ. గల్లా. పంట, ధాన్యం అమ్మగావచ్చినడబ్బు.
<ఉ. గల్లా.
గల్ల[2] వి. మాదిగవాడుతోలునానవేసే చట్టి.
గల్ల[3] వి. గొంతు.
సం. గల-. గళం, గొంతు ; ప్రా. గళ-; కా. గొలు-. తోవ ; కు. గలొ. తోవ ; నే. గల్, గలొ. గొంతు, మెడ ; అ. గల్ ; బెం. గలా ; ఒ. గళా ; హిం. గలా. గొంతు, మెడ ; పం. గలా ; ల. గళ్ ; సిం. గరొ ; గు. గళొ. గొంతు ; మరా. గలా ; సింహ. గల ;
క. గల. మెడ, గొంతు.
<సం. గల-.
గల్లత్తు రూ.చూ. గల్లంతు. వి. అల్లరి, గత్తర, గందరగోళం.
గల్లదోనె వి. దోనెములుపు తర్వాత ఉన్నభాగం.
గల్లంతు రూ. గల్లత్తు. వి. అల్లరి.
హిం.ఉ. గల్లా. కోలాహలం, రొద.
<ఉ. గల్లా.
గల్లా రూ.చూ. గల్ల[1]. వి. 1. ధాన్యం ; 2. గల్లాపెట్టె.
గల్లాకొన్త వి. భూకామందుకు ఇంతడబ్బు ఇచ్చేట్టు అని ముందుగా నిర్ణయించుకొని చేసే వ్యవసాయం. హిం. గల్లా. పంట. గల్లాకొలుపు స.క్రి. ధాన్యమమ్ము. గల్లాపెట్టె వి. అంగడిలో చేరండబ్బు పెట్టుకొనే చిన్నఅరలపెట్టె.
గల్లామక్త రూ.చూ. గల్లామక్తా. వి. పంటపండినా పండక పోయినా నిర్ణయించుకున్న పంటలోపాలు తప్పనిసరిగా ఇచ్చేట్టు ఒప్పందం కుదుర్చుకొనిచేసే కౌలు లేక మక్తా.
గల్లామక్తా రూ. గల్లామక్త. వి. పంటపండినా పండకపోయినా నిర్ణయించుకొన్న పంటలోపాలు తప్పనిసరిగా ఇచ్చేట్టు ఒప్పందం కుదుర్చుకొనిచేసే కౌలు లేదా మక్తా.
హిం. ఉ. గల్లా-. పంట ; మక్తా. మగతా.
<ఉ. గల్లామక్తా.
గల్లి వి. సందు.
కా. గొలు, గల్లె. దొంగలఉనికిపట్టు ; నే. గల్లి. చిన్న సందు ; బెం. గలి. సందు ; ఒ. గలి. సందు ; హిం. గలి ; పం. గలి ; సిం. గలి ; గు. గలి ; మ. గల్లి ; ఉ. గలి.
క.గల్లి. సందు.
<ఉ. గలీ.
గల్లివేల వి. జిగురుగాఉండేగట్టినేల.
గల్లు[1] వి. భూషణాదుల కదలికలో అయ్యేచప్పుడు, ధ్వన్యను. కళా. 3.25.
క. గలగల, గళగళ. గొలుసులు గంటల చప్పుడు. ఘల్లుమనేశబ్దం ; కొడ. గలగలన్. కదలికలు ; తు. గలగల. కడియాలచప్పుడు ; త. కలకలెనన్ : గంటలు మొ. వాటిచప్పుడుకు అనుకరణధ్వని ; మ. కళకళ. కలవరపరిచేశబ్దం ; మాల్తో. కల్కల్తెని. నీళ్ళుగాని గవ్వలు కాని కదుపు.
గల్లుగల్లు రూ. గలుగల్లు, గళ్లుగళ్లు. వి. భూషణాదుల కదలికలో అయిన చప్పుడు. హర. 5.51. గల్లుగల్లుమను అ.క్రి. గల్లుగల్లను.
గల్లు[2] వి. 1. మరణదండన ; 2. ఉరితీసేమాను.
క. గల్లు. ఉరితీయటంద్వారా మరణదండనను అమలు పరచు.
గల్లుగుడు వి. పాటలవృక్షం, సువాసనగలపచ్చనిపూలుపూసే ఒకచెట్టు (Steospermum chelonoides).
గల్లురు వి. భూషణాదులకదలికలోఅయ్యే ధ్వని.
గల్లురుమను అ.క్రి. గల్లుగల్లుమను.
గల్వ వి. పంటకాలవఏటినుంచిగాని చిన్నకాలవనుంచిగాని తీసిన చిన్నకాలవ.
గళకత్తెర వి. మల్లబంధవిశేషం, అంజమెడపట్టు. హంస. 1.206.
సం. గళ-. గొంతు ; హిం. గల్కోడా-. మలబంధ విశేషం.
<సం. గళ-+కత్తెర.[1]
గళగళ వి. 1. నీరుపోయటం, పుక్కిలించటం, త్వరగా చెప్పటం మొ. వాటిలో అయ్యేధ్వనికి అనుకరణం. పండి.చ. 1.42 వ ; 2. గొలుసులధ్వనికి అనుకరణం. మను. 4.103.
క. గబగబ. త్వరత్వరగా కదలటంలో అయ్యేధ్వనికి అనుకరణశబ్దం, నడిచేసేశబ్దం.
గళబద్ధం వి. కష్టం.
సం. గళ-. గొంతు ; బద్ధ-. కట్టబడిన.
<సం. గళబద్ధ-.
గళబద్ధకం వి. 1. ఆపత్తు ; 2. గొంతుపట్టుకోవటం ; 3. ప్రాణం మీదకి వచ్చే పని ; 4. గడబిడ.
సం. గళ. గొంతు ; బద్ధక-. కట్టేది.
<సం. గళబద్ధక-.
గళాయి రూ. గళ్ళా, గళ్ళాయి. వి. నూనె మొ. వాటిని సీసాలో పోసే సాధన విశేషం.
హిం. గలా. కంఠం, గొంతు.
గళ్ల[1] రూ.చూ. కళ్ళె. వి. శైత్యంతో గట్టిపడిన ఉమ్ము.
గళ్ల[2] వి. చర్మం నానవేసే పాత్ర.
గళ్లగళ్లెము వి. తోలు నానవేసే పాత్ర.
గళ్లచీర చూ. గడిచీర. వి. గళసీర, అంచుల మధ్యభాగంలో

రంగు పోగులు పెట్టి గదులు గదులుగా నేసిన చీర.

గళ్లము రూ. గళ్లెము. వి. పాల మీగడలాంటి లేత కొబ్బరి గుంజు.

గళ్లగళ్ల రూ.చూ. గల్లుగల్లు వి. గజ్జెల చప్పుడు. ధ్వన్యను.

గళ్లచాళ్లచిక్కు అ.క్రి. పొలిమేరతో నహా లోబడు.

గళ్లపడు (-పడు) అ.క్రి. చెవులు హఠాత్తుగా వినబడకపోవు.

గళ్లె రూ.చూ. కళ్లె. వి. శైత్యంతో చిక్కబడిన ఉమ్మి.

గళ్లెము రూ.చూ. గళ్లము. వి. పాలమీగడలాంటి లేత కొబ్బరి గుంజు.

గళ్ళా రూ.చూ. గళాయి. వి. నూనె మొ. వాటిని సీసాలో పోసే సాధన విశేషం.

గళ్ళాయి రూ.చూ. గళాయి. వి. నూనె మొ. వాటిని సీసాలో పోసే సాధన విశేషం.

గవంక రూ.చూ. గవఁకు. వి. **1.** కోటవాకిలి ; **2.** గోపురం, గవను.

గవగవ రూ.చూ. గబగబ. క్రి.విశ.ద్రు. శీఘ్రంగా (కలియడం, పరిగెత్తడం మొ. వాటిలో అయిన ధ్వనికి అనుకరణం). కృ.శకు. 1.66.

గవఁక రూ.చూ. గవఁకు. వి. పురద్వారం.

గవఁకు రూ. గవక, గవఁక, గవుకు. వి. గవను, గోపురం, కోటవాకిలి. ఆం..భా. 2.21.

గవటం రూ.చూ. గవటము. వి. గ్రామస్థులందరికి ఉమ్మడిగా కొన్న బంజరు.

గవటము రూ. గవటం. వి. గ్రామస్థుల ఉమ్మడి నేల (కొన్ని చోట్ల శిస్తుకూడ ఉమ్మడిగానే ఇస్తారు).
సం. *గ్రామకంఠ-.*

గవతము వి. కసవు. ఆం. భా. 2.76.
సం. *గవార్ధం* ; ప్రా. *గవత్త-.* కసవు, తృణం, పశువులు మేసే గడ్డి.
క. *గవత.* మైదానం, కసవు.
< ప్రా. గవత్త-.

గవద రూ.చూ. గౌద. వి. చెవికింది భాగం, గాలిబిళ్ళ.
గవదలమ్మ చూ. గదగలమ్మ. వి. గవదలు వాచే అంటు వ్యాధి. గవదలు వి.బ.వ. గొంతులోని గ్రంథులు.

గవనికావరి చూ. గవను.

గవను రూ. గవిని. వి. బౌ. పురద్వారం, గోపురం. భాస్క. రా.యు. 84.
త. *కవుని.* పురద్వారం
సం. *గమన.* పోవటం.
గవనికావరి వి. కోటవాకిలి కాపరి. సీలా. 2.47.

గవర వి. లేత ఎరుపు, విశ. ఈషద్రక్తం. ద్వి.పరమ. 8.188 ప. 6 పం.
సం. *గౌర-.* లేతఎరుపురంగు ; ప్రా. *గఉర-.* ఎర్రనిది ; హిం. *గౌర్.* లేత ఎరుపు.
క. *గౌర.* లేత ఎరుపు.
< ప్రా. గఉర.

గవరగ విశ. ఈషద్రక్తంకల. శృం.నై. 7.53. వి. కొలది ఎరుపుగల.
క. *గౌర-.* లేత ఎరుపు.
హిం. *గౌర్.* లేత ఎరుపు.

గవర్నమెంటు వి. ప్రభుత్వం.
ఇం. *Government.* ప్రభుత్వం.
< ఇం. Government.

గవరమ్మ రూ. గవురమ్మ. వి. గ్రామదేవత.
సం. *గౌరీ.* పార్వతి.
క. *గవరమ్మ.* గ్రామదేవత.
< సం. గౌరీ + అమ్మ.

గవర్నరు వి. పరిపాలకుడు, రాష్ట్ర పరిపాలనాధికారి.
ఇం. *Governor.* పరిపాలకుడు.
< ఇం. Governor.

గవలవాఁడు వి. గముళ్లవాడు, ఈడిగ.

గవాక్షి వి. కిటికీ, మగ్గం దగ్గర వెల్తురుకోసం ఇంటి మిద్దెకు చేసిన కంత, మట్టిమిద్దెల్లో గోడలో ఎత్తున పెట్టిన చిన్న రంధ్రం.
సం. *గవాక్ష-.* కిటికీ.
< సం. గవాక్ష-.

గవాటా రూ.చూ. గలాటా. వి. **1.** గలాటా ; **2.** అంటు వ్యాధి ప్రబలటం.

గవారు విశ. మడ్డి, మోటు.
నే. *గమార్, గావార్, గావర్.* పల్లెటూరివాడు ; ఒ. *గమిర.* మోటైన ; హిం. *గఁవార్.* పల్లెటూరివాడు ; పం. *గాహర్* ; గు. *గమీర్* ; మరా. *గాఁహర్* ;
క. *గవార.* పల్లెటూరివాడు.
< హిం. గఁవార్.
గవారువాఁడు రూ. గమారువాఁడు. వి. పల్లెటూరివాడు.

గవాళము వి. నగలపెట్టె, దేవతార్చన పేటిక.

గవాకిలి వి. గవాక్షం.
సం. *గవాక్ష.* కిటికీ ; హిం. *గవాక్ష* చిన్న కిటికీ.
క. *గవాక్ష.* ఎద్దు కన్ను, చిన్న గుండ్రని కిటికీ.

గవి వి. **1.** గుంట, ఖాతం, పల్లం. వేంక. పంచ. 1.294 ; **2.** గుహ. రామాభ్యు. 3.84.
క. *గవి.* గుహ ; తు. *గవి.* కన్నం, గుహ ; త. *కెవి.* లోతైన లోయ, గుహ.

గవిని రూ.చూ. గవను. వి. **1.** పురద్వారం ; **2.** ఊరి వీధి చివర.

గవియ వి. నాగవల్లి పిడత.

గవిరి వి. గౌరిదేవి, పార్వతి.
సం. *గౌరీ.* పార్వతి ; ప్రా. *గఉరీ.*
< ప్రా. గఉరీ.
గవిరిదేవత వి. పార్వతి. ద.హిం.కా. 5.675.

గవిల రూ.చూ. కవిల[1]. వి. పుల్లావు, కపిలగోవు.

గవిలపుతీగ వి. కర్రలాగ గట్టిగా ఉండి లేత నీలరంగు పూలు పూసే ఒక తీగ (Debergia volubilis).

గవిలా రూ.చూ. కవిల[1]. వి. కపిల గోవు.

గవిలె రూ.చూ. కవిల[1]. వి. పుల్లావు, కపిలగోవు.

గవిలెము వి. గందంలో రాని కలిపే విత్తు, సోపు వంటి పరిమళ

పదార్థం.

గవిలెములు వి.బ.వ. ఒక దినుసు పరిమళ బీజాలు.

గవిసె వి. గాదె.

క. కెరసె. గాదె.

గవిసెన రూ.చూ. గవుసెన. వి. 1. గౌసెన, గలీబు, ముసుగు; 2. పండగల్లో ఎద్దు మూపుమీద కప్పే చిత్ర వస్త్రం.

గవుకు రూ.చూ. గవఁకు. వి. కోటవాకిలి, గవను.

గవుకున రూ. గవుక్కున. క్రి.విశే. అవ్య. ధ్రు. గబుక్కున, త్వరగా. శుక. 2.249. ధ్వన్యను.

క. గబక్కనె. దెబ్బతో లాక్కొను.

గవుక్కున రూ.చూ. గవుకున. క్రి.విశే.ధ్రు. గబుక్కున, త్వరగా.

గవుచెన రూ.చూ. గవుసెన. వి. గలీబు.

గవుడ రూ. గౌడ. వి. దవుడ.

గవుడపేరు రూ. గౌడపేరు. వి. కంఠభూషా విశేషం. క్రీడా. 128. గవుడసరము రూ. గౌడసరము, గౌడసరము. వి. భూషా విశేషం. ప్రభు. 4.143. పు. 16 పం.

గవుండ్లది రూ. గౌండ్లది. వి. 1. సారా అమ్మే స్త్రీ; 2. కల్లు గీసేవారి కులంలో పుట్టిన స్త్రీ.

గవుండ్లవాడు రూ.చూ. గౌండ్లవాఁడు. వి. 1. సారా అమ్మే వాడు; 2. కల్లుగీసే కులంవాడు.

గవుఁడు రూ. గౌడు, గౌండా, గౌఁడ, గౌళ[1]. వి. 1. సారాయి అమ్మేవాడు; 2. కాపువారి పట్టపు పేరు.

క. గవుడ. గ్రామపెద్ద, కాపుల్లో మంచి తెగ.

గవుద రూ.చూ. గౌద. వి. చెంప, చెక్కిలి. ప్రబంధ. 398.

గవుదకట్టు రూ.చూ. గౌదకట్టు. వి. చెంపల్ని మూసి కట్టినకట్టు. స.క్రి. చెంపల్ని మూసికట్టు.

గవుర రూ.చూ. గౌర. వి. వర్తకుడు.

గవురమ్మ రూ.చూ. గవరమ్మ. వి. పార్వతి, గౌరమ్మ.

గవురు[1] రూ.చూ. గౌరు[1]. వి. ఏనుగు.

గవురు[2] రూ.చూ. గౌరు[2]. వి. కాహళి, బాకా.

గవురు[3] రూ.చూ. గౌరు[3]. వి. వర్తకుడు, బేహారి.

గవురు[4] రూ.చూ. గౌరు[4]. వి. కపటం.

గవురువాసన వి. పాలుపొంగి పొయ్యిలో పడినప్పుడు కొట్టే వాసన.

గవులి రూ.చూ. గౌళి. వి. బల్లి.

గవులు రూ.చూ. గౌలు[1]. వి. 1. దుర్గంధం, దుర్వాసన. యయా. 3.7; 2. గంధం వాసన. ఆం.భా. 1.106.

గవుళి రూ.చూ. గౌళి. వి. బల్లి.

గవును రూ. గౌను. వి. వరి, జొన్న, క్రొర మొ. పైర్లకు అధిక వర్షాలవల్ల ఏర్పడిన తాలుగింజల కంకులు.

గవునుపోవు రూ. గౌనుపోవు, అ.క్రి. తాలుగింజపడు.

గవుసెన రూ. గవిసెన, గవుచెన, గౌచన, గౌచెన, గౌసెన. వి. 1. పీఠ, విల్లు మొ. వాటిని తొడిగే గలీబు. ఉ.హరి. 3.159; 2. దిండుముసుగు.

క. గవసణి, గవసణికె, గవసణిగె, కప్పు. గలీబు; గవణిసు, కప్పు; తు. గవసణిగె. ఫిడేలుని కలిపేది; త. కవి (-వ్-రిల్-) కప్పు, పరచు, చుట్టు, . కవిప్పొ. కప్పటం, గొడుగు; కవిచనై, కప్పు; కో. కవ్వ్-(కవె-) బట్టకప్పు; తె. కాఫిచ్. బహుసంఖ్యాకం; కుయి. కఫినై. బయటకుపోవు, అంచు; పర్జి. కప్ప్. కప్పు, పరచు; కురు. ఖఫ్నా. నరిగ్గా నరిపోయేట్టు కట్టు, కలుపు. పో.చూ. సం. కవచ-. కవచం.

గవ్యము వి. పశువులుమేసే పొలంపైవేసే పన్ను లేదా పల్లరి. నె.గా. ఆత్మకూరు. శా.సం. 17 క్రీ.శ. 1549.

గవ్యమంటే పెళ్ళిసుంకమనే శాసన పరిష్కర్తలభావం సరికాదు.

సం. గవ్య-. పశువులుమేసే పొలం.

<సం. గవ్య (అర్థవిపరి.).

గవ్వ వి. 1. ఒక చిన్న నాణెం. ద.హిం.గా. సంపు. 5. శా.సం. 1236 క్రీ.శ. 1277; 2. వరాటిక, కపర్దకం. ఆము. 4.85; 3. పత్తి తీసిన పత్తికాయ లేదా గుల్ల.

క. కవడె, కవడెకె, కవడె; తు. కవడి, కవడిగె, కవడె; కొడగు. కవ్డె; త. కవడు.

గవ్వచుక్క వి. పశువులనొసటి మీది మచ్చ. గవ్వచౌకము వి. 1. నాలుగ్గవ్వలు శృం.నై. 8.156; 2. చెలికారం. గవ్వంచు వి. చిగురువదిలి తెల్లకొలికిగాని జరీకొలికిగాని పెట్టి వరసగా నేసిన అంచు. <గవ్వ+అంచు. గవ్వరాయి రూ. గువ్వరాయి. గువ్వలాయి వి. అబ్బుగుల్ల. గవ్వసరులు వి.బ.వ. ధాన్యవిశేషం, అక్కుళ్లు. హంస. 4.128. గవ్వసాంబ్రాణి వి. ఒకరకమైన సాంబ్రాణి.

గవ్వట్లాడు చూ. గవ్వ. అ.క్రి. పనిలేక తిరుగు.

గవ్వము వి. మత్స్య విశేషం.

గశిక రూ.చూ. గసిక. వి. తవ్వటానికి అనువుగా కొనచెక్కిన కొయ్య.

గష్మి వి. అంచులో వేసే ఒకరకం డిజైను.

గస వి. ఉబ్బసం.

సం. కాస-. దగ్గు; ప్రా. కాస-. రోగవిశేషం;

త. కళం.

<ప్రా. కాస-.

గసగస రూ. గసగసా. వి. ఒక దినుసు మసాల విత్తులు. కాశీ. 3.23.

క. గసగసె. గసగసాలు; త. కసకసా;

హిం.ఉ. పార. ఖశ్‌ఖశ్; అర. ఖశ్‌ఖాశ్.

<ఉ. ఖశ్‌ఖశ్.

గసగసలు రూ. గసగసాలు. వి.బ.వ. ఒక దినుసుమసాలా విత్తులు. కాశీ. 7.185.

గసగసా రూ.చూ. గసగస. వి.బ.వ. గసగసాలు. రఘునా. 3.243.

గసగసాగడిచీర వి. రెండుకొలుకులు ఒక రంగు రెండు కొలుకులు మరో రంగు పెట్టి నేసిన గళ్ళచీర. గసగసాల చుక్క రూ. గసగసాల్సుక్క. వి. అంచుల్లోవేసే ఒకరకం అద్దకం డిజైను. గసగసాలు రూ.చూ. గసగసలు. వి.బ.వ. నల్లమందు విత్తులు, యయా. 1.103. గసగసాల్సుక్క రూ.చూ. గసగసాల చుక్క. వి. ఒకరకం అద్దకం డిజైను.

గసాబు వి. తుపాకి వంటి యుద్ధసాధన విశేషం. అప్ప.మ.క. 3.1 పు. 171 పు. 15 పం.

గసాలచీర చూ. గసాలు.
గసాలు చూ. గసగస. వి.బ.వ. గసగసాలు.
  గసాలచీర వి. ఒకరకం నేతచీర.
గసి¹ వి. 1. ఒకవిధమైన మేకు. రం.రా.యు. 395 పు. 12 పం. 2. ఒకానొక వేట సాధనం. పి.శకు. 1.116.
గసిపోసికొను అ.క్రి. ఆయాసపడు.
గసి² వి. కాచిననెయ్యిలోనగు వానిలోదిగే మడ్డి. ఆం.భా. 2.259.
  క. గసి. నూనె, కాచిన వెన్న మొ. వాటిలో దిగిన మడ్డి. తు. కసట్టు. మడ్డి; త. కంచల్. చెత్త; మ. కచ్చి. గడ్డి, చెత్త; కా. కొస్ఫ్. చెత్త; పర్జి. కసటూ. చెత్త; కురు. కస్సా, ఒంటిమీదున్న మట్టిపొర; మాల్తో. కసె, శరీరం మీద మట్టి.
  సం. కచ్చర. చెత్త మొ. నవి; పా. కసటు. చెత్త.
  గసిపిండి వి. అప్పుడప్పుడే విసిరిన మెత్తని తెలకపిండి.
గసిక రూ. గశిక, గసికె, గసిగి. వి. 1. శూలం, శలాక. ద్వి. హరిశ్చ. 16.24; 2. కొయ్యబాణం. కాశ. 3.15; 3. తవ్వటానికి అనువుగా కొనచెక్కిన కొయ్య.
  గసికరాయి వి. మొనతేలినరాయి.
గసికిపోవు రూ. గసిగిపోవు. అ.క్రి. తెలియకుండా క్షీణించు, తగ్గిపోవు.
గసికె రూ.చూ. గసిక. వి. ఊత్తెను నిలబెట్టి తాడుతో బిగించటానికి నేలలో పాతిన గూటం.
  గసికెపుల్ల వి. మగ్గం గుంటలో పావుచెక్కల గూటం ముందుకు జరగకుండా ఆపే కొయ్యపుల్ల.
గసిగి రూ.చూ. గసిక. వి. 1. మగ్గం గుంటలో పావుచెక్కల బిగింపుకు పాతిన కొయ్య; 2. మగ్గం మీద నేతబిర్రు పెట్టడానికి మోకుకట్టే కొయ్య.
గసిగిపోవు రూ.చూ. గసికిపోవు. అ.క్రి. తెలియకుండా క్షీణించు.
గసిబిసి రూ.చూ. గజిబిజి. విశే. 1. తారుమారు. బసవ. 7.915 పం.; 2. చెల్లాచెదురు, మిక్కిలి చెదిరినది. భాగ. 8.343; 3. కలగినది. భోజ. 7.100; 4. పీడనం.
  క. కసిమిసి. చెల్లాచెదరు.
  గసిబిసిచేయు రూ. గసిమసిచేయు. స.క్రి. 1. కలత పెట్టు: 2. తారుమారుచేయు.
గసిమసిచేయు రూ.చూ. గసిబిసిచేయు. స.క్రి. 1. కలతపెట్టు. బసవ; 2. తారుమారుచేయు.
గసుకు స.క్రి. గెంటు. అ.క్రి. కదలి ఆడు.
గస్తాలు వి.బ.వ. మల్ల విద్యావిశేషం. మల్లుపు. 3.69. ఆం.భా. 2.207.
  హిం.ఉ. పార. గశ్త్. తిరుగు.
  <ఉ. గశ్త్.
గస్తీ వి. వేగులు రాత్రియందు కావలి ఉండటం.
  హిం.ఉ. గశ్తీ. తిరిగేవాడు, తిరగటం.
  <ఉ. గశ్తీ.
  గస్తీలు వి.బ.వ. కావలివాడు; హిం. గశ్త్. గస్తీ తిరగటం.

గస్తు¹ వి. రాత్రివేళ దొంగతనం లోనగునవి జరక్కుండా కాచే కావలి. ద్వి. హరిశ్చ. ఉ. 1668 పం.
  హిం. ఉ. గశ్త్. తిరగడం; పార. గశ్త్. పహరా కావలి కాయటం; మరా. గశ్తపహరా. కావలి.
  క. గస్తు. గస్తి తిరగడం.
  <ఉ. గశ్త్.
గస్తు² వి. చెడువాసన. విశే. దుర్వాసన గల.
  గస్తుకంపు వి. దుర్వాసన.
గహనము వి. దుర్లభం.
  సం. గహన-. అడవి, గుహ, దుఃఖం.
  <సం. గహన-. (అర్థవిపరి.).
గహి వి. తృణీకారం, బెదరింపు.
  గహిచేయు స.క్రి. బెదరించు.
గా ప్రత్య. 1. ఇది మహద్వాచకాలకు అనుప్రయుక్తమై మిత్రత్వాన్ని తెలుపుతుంది. అహోబల. పు. 356; 2. ఇది మహద్వాచకాలకు అనుప్రయుక్తమై నీచత్వాన్ని తెలుపుతుంది. అచ్చ.రా.యు. 122.
గాగపొట్టు వి. కళ్ళల్లో చీముకారే పుండు.
గాగర రూ.చూ. గాగరా. వి. స్త్రీలు కట్టుకునే పావడ.
గాగరా రూ. గాగర. వి. స్త్రీలుకట్టుకొనే పావడ.
  హిం. ఘఘ్రా. మరా. ఘాగ్రా. పావడ.
  <మరా. ఘాగ్రా.
గాంగేరు వి. జిబిలిక. ఒకరకం చీర.
  సం. గాంగేరుకీ. చీర.
  <సం. గాంగేరుకీ.
గాజ రూ. గాజి². వి. ధాన్యం మొ. పోసుకోటానికి ఏర్పరిచిన చిన్న బుట్ట, కుసూలం, పౌజక.
గాజంగి¹ వి. 1. గులాబి; 2. జపావృక్ష విశేషం.
గాజంగి² వి. మొగలిజాతికి చెందిన ఒకచెట్టు, దీని ఆకులు చాపలు అల్లడానికి, పీచుతాళ్లు పేనడానికి, వేళ్ళు కుంచెలు, బుట్టలు తయారుచేయడానికి ఉపయోగిస్తారు (Pandanus odoratisnimus).
గాజరగడ్డ వి. సారవంతమైన తేమనేలల్లో సాగుచేసి పెంచే దుంపపైరు.
గాజరుదుంప వి. ఒకరకం దుంప.
గాజాపరుజు రూ. గాజుపరుజు. వి. ఖడ్గాది ముష్టి సంగ్రాహ్యతలం, కత్తి మొ. వాటి పిడి. ఆం.భా. 2.215.
గాజి¹ వి. సిరిగిచెట్టు. సింధూరవర్ణపు పూలుపూసే ఒకచెట్టు (Woodfordia flolibunda).
గాజి² రూ.చూ. గాజ. వి. కుసూలం, పౌజక.
గాజిగ వి. గానుగ.
గాజియ రూ.చూ. గాదియ. వి. కుసూలం, ధాన్యం మొదలైనవి. పోసుకోటానికి ఏర్పరచిన చిన్నబుట్ట.
గాజు వి. 1. ఇసుక కరిగించి చేసిన పదార్థం, కాచం. బసవ. 201 పు. 15 పం; 2. గాజుతో చేసిన హస్తవలయం. ఉ.హరి. 4.157; 3. ఒకరకం మట్టి. భల్లా. 3; 4. పట్టు దారం వడికేటప్పుడు, కదురునుంచి వచ్చిన పోగును దూర్చటానికి కొయ్య పట్టెకు బిగించిన ఇనపచుట్టు;

5. ఉన్నికత్తెర, కొడవలి మొ. వాటికి వేసే ఇనపచుట్టు ; 6. మట్టితోగాని, సిమెంటుతోగాని పలచగా గుండ్రంగా చేసి ఒకదానిమీద ఒకటిపేర్చి బావిచుట్టూ గోడకు బదులుగా నిలిపిన వస్తువు ; 7. ఆర్చి పక్కలనున్న వంపులకు లోపలి భాగం.

సం. కాచ-. గాజు ; ప్రా. కచ్చ). కాయ ; పా. కాచ-. ఇసుకతో తయారైన పదార్థం ; నే. కాచ్ ; హిం. కాచ్, కాఁచ్ ;

క. కాజు, *గాజు*, *గాస* ; తు. *గాజి*, *గాజు*.

<సం. కాచ-.

గావుకేక వి. 1. పెద్దకేక, బలి ఇచ్చేటప్పుడు వేసే కేక; 2. వెర్రెత్తినవానివలె పెద్ద గొంతుతో అరవటం. గావుకొను స.క్రి. బలివుచ్చుకొను. వీథి 41. గావుగుండె వి. ధైర్యంకలవాడు. గావుజేయు (-చేయు) స.క్రి. బలి ఇచ్చు. గావువట్టు రూ.చూ. గావుపట్టు. స.క్రి. 1. చంపు. సారంగ. చ. 1.92; 2. నాశం చేయు. వి. గట్టిపట్టు, కార్యం ముగిసేవరకు ఒక్క పట్టుగాపట్టిన పట్టు. గావుబట్టు రూ.చూ. గావుపట్టు. స.క్రి. పళ్ళతోకొరికి చంపు. గావుపట్టు రూ. గావుపట్టు, గావుబట్టు. స.క్రి. చంపు. వరాహ. 5.115.
గావు[2] రూ.చూ. గాబు[2]. వి. గడ్డి.
గావుతీయు స.క్రి. తలుపుతీయు.
గావుకోడి వి. మూలికా విశేషం.
గావుజబాన్ చూ. గాయిజుబాన్. వి. గొజుబాన్, బెండ, ఎద్దు నాలుక.
గావుటాన్ రూ.చూ. గావుటాను. వి. గ్రామకంఠం.
గావుటాను యా. గావుటాన్. వి. గవటం, గ్రామకంఠం.
ఉ. హిం. గాఁవ్. గ్రామం.
గావుడి రూ.చూ. కావడి[1]. వి. పొడుగాటి కర్రకు రెండు అంచుల్లోను బరువును వేలాడదీసి మోసే సాధనం.
గాసగాడు వి. 1. కోడెల బేరంలో డబ్బు వసూలుచేసికొని రావటానికి నియమింప బడినవాడు; 2. అప్పటికప్పటి సేద్యపుసేవకుడు, జీతగాడు; 3. ఏడాది వరికూలివాడు, సంబళగాడు.
గాసటబీసట వి. 1. గందరగోళం, సలక్షణంగాని చదువు. నృసింహ. పీఠి. 9; 2. సంస్కారం పొందనిది; 3. కలత.
గాసమయిపోవు చూ. గాసము.
గాసము వి. 1. ఆహారం, తిండి. శివర. 3.85; 2. బత్తెం. కవిచౌళ. 90.
సం. గ్రాస-. ఆహారం; ప్రా. గాస-, ఘాస-; కు. గాస్; నే. గాస్, గాఁస్; పం. గరాహ్; సిం. గాహు;
క. గరాస. మింగటం, నోటికడి, తిండి, పోషణం.
<ప్రా. గాస-.
గాసమయిపోవు అ.క్రి. ఆయువుముగిసిపోవు, గింజలు తీరిపోవు.
గాసి విశే. 1. వ్యర్థమైన, పనికిమాలిన. భార. భీష్మ. 2.161; 2. నష్టమైన, నశించిన, చెడిన. భార.శల్య. 2.57; 3. నలిగిన. ఉ.రా. 4.93; వి. 1. వ్యథ. రాజవా. 2.70. 2. శ్రమ.
క. గాసి. శ్రమ, కష్టం; తు. గాసి. కష్టం; త. కాచి.
సం. ఘర్ష-. ఒరయుటది, ఒరయిక, రాపిడి; ప్రా. ఘాస-. పీడించు; ఘాస. ఘర్షణ, ఒరపిడి, పీడ.
<ప్రా. ఘాస-.
గాసిఁగొను (-కొను) అ.క్రి. దుఃఖించు, బాధించు. గాసిచేయు రూ. గాసిసేయు. స.క్రి. 1. నాశంచేయు, పాడు చేయు. నిర్వ.రా. 7.132; 2. బాధపెట్టు. భార.విరా. 3.119. గాసించు స.క్రి. బాధించు, క్లేశపరచు. ఉ.హరి. 5.301. గాసిఁబడు రూ. గాసిపడు. అ.క్రి. 1. బాధపడు, దుఃఖపడు. భార. అశ్వ. 4.228; 2. చెడు.దశకు. 3.117. గాసిఁబఱచు (-పఱచు) రూ. గాసిఁబరుచు. స.క్రి. 1. నాశనంచేయు, చెరచు. ఉ.హరి. 1.53; 2. బాధపెట్టు. ఉ. హరిశ్చ. 4.84. గాసిఁబఱుచు (-పఱుచు) రూ.చూ. గాసిఁబఱచు. స.క్రి. 1. బాధపెట్టు, పీడించు. ఉ.రా. 4.227; 2. నాశనంచేయు, చెరచు. గాసిఁబెట్టు స.క్రి. 1. దుఃఖపెట్టు, శ్రమపెటు, బాధపెట్టు. భార. స్త్రీ. 2.56; 2. ధ్వంసంచేయు, చెడగొట్టు, చెరచు. దశకు. 6.82. గాసియగు (-అగు) అ.క్రి. 1. నాశమగు, చెడు; 2. బడలు; 3. వగచు. గాసిలు యా. గాసిల్లు. అ.క్రి. 1. ఆయాసపడు, కష్టపడు, బాధపడు. భార.విరా. 4.230; 2. కోపమొందు. ఉ. హరి. 4.128; 3. క్షీణమగు, తగ్గు, నశించు. ఉ.రా. 6.236. క. గాసిగొళ్ళు. అలసిపోవు. గాసిల్లు రూ.చూ. గాసిలు. అ.క్రి. 1. బాధపడు; 2. కోపం పొందు; 3. తగ్గు, నశించు. గాసివడు (-పడు) రూ.చూ. గాసిఁబడు. అ.క్రి. 1. బాధపడు, దుఃఖపడు 2. చెడు. గాసిపెట్టు (-పెట్టు) స.క్రి. కష్టపెట్టు. నిరంకు. 2.33.

గానిపేయు (-చేయు) రూ.చూ. గానిచేయు. స.క్రి. 1. బాధ పెట్టు. భార.విరా. 3.119 ; 2. ధ్వంసంచేయు, పాడుచేయు.

గాను వి. కప్పిచక్రం.

గి అవ. నిందలో హ్రస్వాదిఐన ఆమ్రేడిత శబ్దంయొక్క ఆద్యక్షరానికి వచ్చే ఆదేశం. ఉ. హరి. 4 107. బాస్క. రా. యు. 904.

గిక్కుడ వి. ఇక్కడ.

గిగిరెట్లు వి.బ.వ. కొప్పుల కుప్పలపై తగిలించే గజ్జెలు.

గింగిరాలుతిరుగు చూ. గింగిరు. అ.క్రి. కళ్ళు బైర్లు కమ్ము.

గింగిర్లు చూ. గింగురు. వి.బ.వ. గుండ్రంగా తిరగటం, కొట్టినదెబ్బకుతల తిరగటం.

గింగురు వి. 1. వింటినారినుంచి బాణం లాగేటప్పుడయ్యే శబ్దం. ద్వి. హరిశ్చ. పూ. 715 ; 2. పెద్దధ్వని వినేటప్పుడు చెవుల్లో కలిగే ధ్వనికి అనుకరణం.

గింగురులెత్తు అ.క్రి. ధ్వనికి చెవులు గడియలువడు. <గింగురు + - లు + ఎత్తు.

గిచ్చు చూ. గీచు. స. క్రి. 1. గీచు ; 2. (గోళ్ళతో) గిల్లు.

క. గిచ్చు. గిల్లు, గోళ్ళతోరక్కు, గీచు ; గోం. కిస్కానా. గిల్లు ; కొండ. కిస్. గిల్లు ; కుయి ; కిస-. గిచ్చు, గిల్లు ; పర్జి. కిచ్చ్-. తుంచు ; కువి. కిచలి. గిచ్చు, గిల్లు ; ఒల్లా. కిస్క్. గిచ్చు ; మాల్తో. కిసె-. ముళ్ళతో మాంసం చీల్చు ; కొలా. కిస్క్-. గిల్లు ; కురు. కిచ్చ్నా. చిన్నచిన్న ముక్కలుచేయు ; బ్రా. కిష్కింగ్-. తుంచు, విడగొట్టు.

గిచ్చులాట వి. గిచ్చుతూ ఆడేఆట.

గిజగిజ వి. క్షోభం, కలవరం. బసవ. 3.610 పం ; 2. కాళ్ళు చేతులు విదిలించటంలో అయ్యే అనుకరణం.

క. గుంజు-. కోయు, ముడుచుకొను ; గిజ ; గోం. గుంజానా-. లాగటం.

గిజగిజకుడుచు అ.క్రి. గిజగిజలాడు, క్షోభపడు. చమ. 3.73. గిజగిజకొను. యా.చూ. గిజగిజగొను. అ.క్రి. కలత నొందు, తత్తరపడు. గిజగిజగొను (-కొను) రూ. గిజగిజకొను. అ.క్రి. తత్తరపడు. అచ్చ. రా. యు. గిజగిజతమ్మికొను అ.క్రి. విలవిలలాడు. రాధా. 5.88. గిజగిజవడు అ.క్రి. గిజగిజలాడు, క్షోభపడు. అచ్చ. రా. యు. 217. గిజగిజయగు (-అగు) అ.క్రి. కలతపొందు. శ్రీరం. మా. 3.522. గిజగిజలాడు అ.క్రి. క్షోభపడు. మృత్యు. 2.84. గిజగిజలాడుకొను అ.క్రి. గిజగిజలాడు. ద్వి. తి. సారంగ. 2.27పు. 29పం.

గిజరు యా.చూ. గుజురు. వి. 1. బీజం, గింజ. ఆం. భా. 2.39 ; 2. మామిడిపండు మొ. వాటిపేసెం ; 3. కోడిగుడ్డులోని పచ్చని పదార్థం.

గిజాటపడు అ.క్రి. ఒత్తిడిచే విసుగుచెందు.

గిజిగాడు రూ. గిజ్జిగాడు. వి. పక్షివిశేషం. పచ్చపిట్ట. మను. 1.36.

క. గిజుగార-. ఒకరకంపిట్ట; గిజగ, గిజుగ. బంగారం రంగుపిచ్చిక, ఒకరకంపిట్ట.

గిజిగిజియగు (-అగు) అ.క్రి. గిజగిజలాడు, తన్నుకొను. బసవ. 3.68.

గిజిబిజి వి. నమలటంలో అయ్యేధ్వని. కకుత్థ. 5.72.

గిజిలిగాడు వి. ఒకరకం చుంచు, మూషికవిశేషం.

గిజురు యా.చూ. గుజురు. వి. 1. బీజం, గింజ ; 2. మామిడి పండు మొ. వాటిపేశం ; 3. కోడిగుడ్డులోని పచ్చని పదార్థం.

గిజ్జిగాడు యా.చూ. గిజిగాడు. వి. పచ్చపిట్ట, బంగారుపిచ్చుక, పసుపుపిట్ట.

గిజ్జిడి వి. ఒకదినుసు భక్ష్యం.

గిజ్జిపోతు వి. ఒకజాతిదున్న.

గిజ్జు వి. భక్ష్య విశేషం. కాశీ. 7.185.

గింజ వి. బీజం, విత్తు. భార. అను. 3.284.

క. గింజ్. గింజమయం.

గింజగిద్ది వి. ధాన్యం. బసవ. 2.21. గింజపాతికలు రూ. గింజంబాతికెలు. వి.బ.వ. మామూలుకంటె గింజఎక్కువ హెచ్చైన వంగడం. గింజన్నరవడ్లు వి.బ.వ. హెచ్చుగాటి గింజరకం ధాన్యం. గింజపొగరు వి. 1. చిన్నమొలకలకు దానివిత్తనం జీర్ణించిపోయేవరకు చూపేపొది ; 2. యౌవనం. గింజంబాతికెలు యా.చూ. గింజపాతికలు. వి.బ.వ. మామూలుకంటె గింజ ఎక్కువహెచ్చైన వంగడం. గింజలబావ వి. ధాన్యం నిలవచేయడానికి వాడేపెద్దమట్టిపాత్ర. గింజలుతీరిపోవు అ.క్రి. చనిపోవు. గింజలేరు స.క్రి. గింజల్ని ఏరు. గింజలేరుమనికి వి. ఉంఛవృత్తి. గింజలొర వి. ధాన్యం నిల్వకు ఉపయోగపడే పెద్దగాదె.

గ్రంజాగిరువు చూ. గింజ. వి. ధాన్యం.

గింజు స.క్రి. విదిలించు, చిమ్ము. అష్ట. క. 1.28 పు. 20పం.

క. గింజు. కోయు, ముడుచుకొను ; గోం. గుంజానా-. లాగటం.

గింజుకొను స.క్రి. కాళ్ళువిదిలించు, చిమ్ము. హరి. పూ. 5.170 ; అ.క్రి. 1. కాళ్ళు, చేతులు విదిలించుకొను, గిజగిజలాడు. వరాహ. 11.105 ; 2. శ్రమపడు. గింజుపడిన విశ. ఆపదపొందిన.

గింజెలు చూ. గింజ. వి.బ.వ. అనుములు.

గిట వి. కృశించటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. రాజవా. 5.98.

గిటగిట[1] విశ. కృశం, సూక్ష్మం. విజయ. 3.795. గిటగిటన విశ. 1. అల్పమైన, హీనమైన. కాశీ. 1.100 ; 2. మృదువైన, సుకుమారమైన. ద్వి. హరిశ్చ ; ఉ. 918 ; 3. కొంచెమైన, చాలని. ఆము. 1.78. 4. కృశించిన. ఆము. 5.55 ; గిటగిటనగు అ.క్రి. దుర్బలముగానుండు. ద్వి. హరిశ్చ. పు. 917 పం.

గిటక[1] రూ. గిటుకు. విశ. పొట్టివాడు. ఆం. భా. 2.128.

క. గిడ్డ-. పొట్టి ; పో. చూ. కొడ-. కుట్టి. శిశువు. (కూర్గుజాతిలో తప్పు) ; తు. గిడ్డ-. చిన్న, పొట్టి ; గిడ్డె, గిడ్డెలె, గిడ్డె-, గిడ్డెలె-. పొట్టివాడు ; పో.చూ. త. కుట్టమ్-. చిన్నతనం, కోతిపిల్ల ; కుట్టన్. చిన్నపిల్లల నుద్దేశించి పిలిచేముద్దుపిలుపు ; కుట్టి. చిన్నపిల్ల, కుక్కపిల్ల, పందిపిల్ల, పులిపిల్ల, బాలిక ; కుట్టి-. ఏఱు- ; చిన్నఎద్దు ; పో.చూ.మ. కుట్టమ్-. బాలుడు, గొర్రెపిల్ల, అపుదూడ ;

కుట్టి-. జంతువుపిల్ల, శిశువు. కంటిపాప ; కుయి. చిన్న, నన్నని ; తొ. కుట్-. చిన్న, పొట్టి ; కుయి. గూటు-. గిడసబారు, గూటి-. పొట్టి ; కురు. గుద్రూ, గుడ్డూ-. పొట్టిగాఉండే ; బ్రా. ఘుడ్డూ, గుడ్డూ. చిన్నముండ్లపంది.

గిటకకాయ వి. పొట్టివాడు. **గిటకబారు** రూ. గిటుకుబారు. అ.క్రి. గిడసబారు, ముదిరిపోవు.

గిటక² రూ. గిటిక. వి. ఎండినకొబ్బరి చిప్ప.

క. గిటుక. కురిడీ.

<క. గిటక.

గిటగిట² రూ. కిటకిట. వి. పళ్ళుగిరటంలో అయ్యేధ్వని. ద్వి. హరిశ్చ. పూ. 1183 పం. (నడుం) వణకటంలో అయ్యే ధ్వని, ధ్వన్యను.

క. గిట. చికాకును కల్గించేధ్వని.

గిటగిటమను అ.క్రి. (నడుం) కదులు, చలించు. ప్రభా. 2.83.

గిటిక రూ.చూ. గిటక². వి. ఎండిన కొబ్బరి.

గిటికె వి. కుండపిడత, దాక.

గిటు అవ్య. ఇటు.

గిటుకు రూ.చూ. గిటక¹. విశే. పొట్టి.

గిటుకుబారు రూ.చూ. గిటకబారు. అ.క్రి. గిడసబారు, ముదిరిపోవు.

గిట్ట¹ రూ. గిట్టె, గెటికె, గెట్ట, గెట్టె, గొట్టె¹. వి. ఖురం, డెక్క. ఆం. బా. 2.197.

పర్జి. గెటు-. మోకాలు, పిక్కగోళ్ళు ; పో.చూ. కువి. కొడ్డ-. కాలు ; కొలా. గెట్ట. కాలు ; నా. గెట్టు-. పాదం ; కురు. ఖెడ్డె. పాదం, కాలు ; మాల్తో. కెడ. కాళ్ళు.

గిట్ట² వి. మాగాణిలో మొలిచే వరి వంటి కలుపు మొక్క (Polytoea Speeies).

గిట్ట³ వి. బాణం. రాజవా. 5.12.

గిట్ట⁴ చూ. గిటక¹. విశే. పొట్టి.

గిట్టకరచు అ.క్రి. 1. కోపంతో పళ్ళు బిగించు ; 2. చచ్చిపోయేటప్పుడు పళ్ళు దగ్గరపడు.

క. గిట్టు-. ఒకదానికొకటి దగ్గరగా చేర్చు.

గిట్టమి చూ. గిట్టు². వి. పగ, విరోధం.

గిట్టమితనము వి. పగ, విరోధం.

గిట్టాయి వి. పునాదులను దిట్టపరచడం, గ్లాబులు పోత పొయ్యటం, రోడ్లువెయ్యటం మొ. పనులకు పనికొచ్చే రాతిముక్కలు.

గిట్టిగడ్డ వి. చెరువుమడుగు మొ. జలాశయాల్లో పెరిగే ఒక దినుసుగడ్డ.

గిట్టించు¹ చూ. గిట్టు¹.

గిట్టించు² చూ. గిట్టు².

గిట్టిపట్టు స.క్రి. గట్టిగా పట్టుకొను. కు.సం. 1.102.

గిట్టింపు¹ చూ. గిట్టు¹.

గిట్టింపు² చూ. గిట్టు².

గిట్టు¹ అ.క్రి. 1. చచ్చు. భాగ. 9.682 ; 2. నశించు, చెడు. రామలిం.శ. 48.

క. కెడు, కిడు, (కెట్ట్) నశించిపోవు ; కొడ. కెడె, కెట్ట్. నశించు, చెడిపోవు ; తు. కెడగుని. నశించు, చెడిపోవు ; పో.చూ. త. కెటు. నశించు, చెడు ; పో.చూ. మ. కెటు. నశించు ; కొంద. కెర్. (కెట్) చచ్చు. నశించు ; తొ. కొర్-. నశించు, చచ్చు.

గిట్టించు¹ స.క్రి. 1. చంపు. అచ్చ.రా.యు. 161 ; 2. ఛేదించు. అష్టమ.క. 1.35 పు. 22 పం. **గిట్టింపు¹** వి. చావు.

గిట్టు² అ.క్రి. 1. చాలు ; 2. అనుకూలమగు, ఇష్టమగు, సరిపడు ; 3. లాభించు.

క. గిట్టు. అనుకూలమగు, సరిపడు, ఇష్టమగు ; కొడ. కిట్ట్. పొందు, కలియు ; తు. కిట్టు, గిట్టు. సాన్నిహిత్యం ; పో.చూ. త. కిట్టు-. కలియు, అనుకూలమగు, సరిపడు ; పో.చూ. మ. కిటుక్క-. పొందు ; మాల్తో. కిటె. దగ్గర.

గిట్టించు² అ.క్రి. గిట్టుబడియగు. **గిట్టింపు²** వి. గిట్టుబడి.

గిట్టుబడి వి. అమ్మకంలో వచ్చే లాభం.

గిట్టె రూ.చూ. గిట్ట¹. వి. కాలికొనన జంటగా మొలిచే గట్టి గోరువంటి అవయవం.

గిట్ల అవ్య. ఇటుల, ఈలాగున.

గిడజొన్న రూ.చూ. గిడ్డజొన్న. వి. చిరుజొన్న.

గిడపవాడు వి. కుమ్మరి.

గిడస విశే. పొట్టి, కురచ, గిటక.

క. గిడ్డు, గుడ్డు. కురచతనం ; గిడ్డ-. పొట్టి ; కొడ. కుట్టి-. శిశువు (కూర్గ్ జాతిలో తప్ప) జంతువు పిల్ల (కుక్క. పంది, పిల్లి తప్ప) ; తు. గిడ్డ-. చిన్న, పొట్టి ; గిడ్డె. గిడ్డెలె-గిడ్డ్యె, గిడ్వెలె. పొట్టివాడు ; త. కుట్టమ్. చిన్నతనం, కోతిపిల్ల ; కుట్టన్. చిన్నపిల్లలను ఉద్దేశించి పిలిచే ముద్దుపిలుపు ; కుట్టి. కుక్కపిల్ల, పందిపిల్ల, పులిపిల్ల ; కుట్టు-. కురచతనం. కుట్ట్-. ఏరు, చిన్న ఎద్దు ; మ. కుట్టన్-. బాలుడు. గొర్రెపిల్ల, అపుదూడ ; కుట్టి-. చిన్న జంతువు, శిశువు. కంటిపాప ; కుటు-. చిన్న, నన్నని ; తొ. కుట్-. పొట్టి, చిన్న ; కుయి. గూటు. పొట్టిగా ఉండు ; గూటి-. పొట్టిగా ఉండు, చిన్నగా ఉండు ; కురు. గుద్రూ-. పొట్టిగా ఉండు ; బ్రా. ఘుడ్డు, గుడ్డు-. చిన్న, ముండ్లపంది ; మరా. గిడా-. పొట్టిగా, మందంగా ఉండు.

గిడసపండ్లవాడు వి. అల్పదంతుడు. **గిడసబాఱు(-పాఱు)** అ.క్రి. ఏపుగా పెరగకుండ ముదిరిపోవు. **గిడసవల** వి. చేపలు పట్టే వెదురుపేళ్ళ బుట్ట.

గిడి వి. బిగువు, బింకం.

క. గిడి. నోటినిండా వేసుకొని మింగు.

గిడికొను రూ.చూ. గిడిగొను. అ.క్రి. 1. బిగువెక్కు ; 2. చప్పట్లుకొట్టు. **గిడిగొను(-కొను)** రూ. గిడికొను. అ.క్రి. 1. బిగువెక్కు ; 2. చప్పట్లుకొట్టు.

గిడిగి రూ.చూ. గిడియ. వి. 1. మద్దువు. తప్పెట ; 2. చిన్న చట్టి.

గిడిగిడి వి. 1. నమస్కారం. వేంక. ఆం. 2.47 ; 2. చిరత, భజనచేసే సాధనం.

గిడిగిళ్లు వి.బ.వ. 1. నమస్కృతులు. ప్రబంధ. 880 ;

2. చిరతలు, చిటికెలు. తరచుగా. బ.వ. లోనే ప్రయుక్తం.

గ్గిడిగిరి వి. డొంకబూరి చెట్టు (Ehretia leauis).

గిడిగిల్లు చూ. గిడిగిడి.

గిడిబిడి వి. వాద్యవిశేషం. హంస. 3.29.

క. *గిడిమిడి, గిడిబిడి.* వాద్య విశేషం.

గిడియ రూ. గిడిగి. వి. పటహ విశేషం, తప్పెట. ఆం.భా. 1.127.

క. *గిడిమిడి, గిడిబిడి.* ఇసక గడియారం ఆకారంలో ఉండే బుడుబుడుకఢక్క ; తు. *గిడిబిడి-.* చిన్న డోలు ; త. *కిటుపిటి.* గిలకతప్పెట ; మ. *కిటుపిటి.* చిన్న తంబుర.

గిడుగు వి. 1. కామలేని గొడుగు, కామ అక్కర్లేని గొడుగు; 2. ఎండవానల్లో వాడే వెడల్పాటి అంచుగల టోపి.

గిడుగుడు రూ. గిరుగుడు, గిలుగుడు. వి. చిలకదుద్దిపొద (Caseariatomentosa).

గిడ్డ[1] విశే. పొట్టి. సాంబ. 2.5 ; వి. 1. విష్ణ్వవతారభేదం, వామనమూర్తి. అచ్చ.రా.యు. 64 ; 2. చిన్న ఆవు ; 3. చిన్నగిన్నె.

క. *గిడ్డ-.* పొట్టి. వామనుడు ; *గిడ్డు, గుడ్డు-.* పొట్టి. బాలుడు, చిన్న, కురచ; కొడ. *కుట్టి-.* శిశువు (కూర్గు జాతి తప్ప) జంతువుపిల్ల. *గిడ్డా.* పొట్టి, మందం ; తు. *గిడ్డ, గిడ్డె, గిడ్డెలె, గిడ్యె. గిడ్యెలె.* పొట్టి, కురచ ; *గిడ్డి. గుడ్డు.* పొట్టిగా, ముద్దగా ఉండే మల్లి ; త. *కుట్టమ్.* కోతి పిల్ల, చిన్నతనం ; *కుట్టన్.* చిన్న పిల్లలనుద్దేశించి పిలిచే ముద్దుపిలుపు ; *కుట్టి.* పందిపిల్ల, కుక్కపిల్ల, పులిపిల్ల ; *కుట్ట్-చేఱు.* చిన్న ఎద్దు ; మ. *కుట్టమ్-.* బాలుడు, గొర్రెపిల్ల, దూడ ; *కుట్టి.* చిన్న జంతువుపిల్ల, శిశువు, కంటిపాప ; కుడు. చిన్న, సన్నని ; కుయి. *గూటు.* పొట్టి, కురచ ; *గూటి.* పొట్టి, కురచ ; కుర్. *గుడ్రు.* చిన్న, ముండ్లపంది.

గిడ్డజొన్న రూ. గిడజొన్న, గెడ్డజొన్న. వి. చిరుజొన్న, చిన్నగింజలజొన్న. గిడ్డతనము వి. వామనత్వం, కురచ తనం. గిడ్డది విశే. పొట్టిదైన, కురచదైన. గిడ్డబండి వి. చిన్నబండి. గిడ్డరాగి వి. మొక్క పొట్టిగా ఉండే రకం (మూణ్ణెల్లపంట). గిడ్డలదొడ్డి వి. 1. పసులకొట్టం. శుక. 2.4 ; 2. ఆవునెయ్యి పోయదగిన వేణుపాత్రలు. ఆం.భా. 2.111. గిడ్డవాఁడు విశే. పొట్టివాడు. గిడ్డనజ్జ రూ. గిడ్డనద్ద. వి. ఒకరకం నజ్జ. గిడ్డనద్ద రూ.చూ. గిడ్డనజ్జ. వి. ఒకరకం నజ్జ. గిడ్డాముదాలు వి.బ.వ. ఒకరకం నూనె గింజలు. గిడ్డారికె వి. ఒకరకం ఆహారధాన్యం. < గిడ్డ[1] + అరికె.

గిడ్డ[2] వి. అనుగర్ర, నొగకింద ఆవుగా పెట్టిన కర్ర.

గిడ్డంగి వి. సరుకులుంచి అమ్మే ఇల్లు.

క. *గిడ్డంగి-.* సరుకులు నిలవచేసే గది ; తు. *గడంగు.* సరుకులు నిలవచేసే గది ; త. *కిటంకు.* చెరసాల, సరుకుల గది ; *కిట్టంకి.* సరుకులు నిలవచేసే గది ; మ. *కిటంఙ్ఙు.* చెరసాల, సరుకులు నిలవచేసే గది.

గిడ్డాముదాలు చూ. గిడ్డ[1].

గిడ్డారికె చూ. గిడ్డ[1].

గిడ్డి వి. 1. ఆవు. కాశీ. 6.61 ; 2. పొట్టిఆవు. ఆం. భా. 2.263 ; విశే. గిడ్డ, పొట్టిది. ఆం. భా. 3.46.

క. *గిడ్డి.* పొట్టిస్త్రీ ; త. *గిడ్డి* ;

పో. చూ. సం. గృష్టి-. ఒకేదూడగలఆవు.

గిడ్డితనము వి. పొట్టితనం. గిడ్డిదొడ్డి వి. 1. పసులకొట్టం ; 2. ఆవునెయ్యిపోయదగిన వేణుపాత్రలు.

గిడ్డు రూ. గిద్దు. వి. శ్యేనం, ఒకజాతిడేగ. పి. శకు. 1.110.

క. *గిడగ, గిడిగ, గిడుగ.* డేగ, శ్యేనం ; కొడ. *కిడువె.* గద్ద, డేగ ; తు. *గిడి.* శ్యేనం, డేగ, *గండభే* రుండం పక్షి ; గోం. *డీగా.* *గండభేరుండ* పక్షి ; కువి. *డేగ.* డేగ.

గిడ్డుకొరింత రూ. గిడ్డుకొరింద. వి. అడవుల్లోనూ, కనుమల్లోనూ ప్రవాహాల పక్కన పెరిగే ఒకతీగ (Acaciapennata).

గిడ్డుకొరింద రూ.చూ. గిడ్డుకొరింత. వి. అడవుల్లో, కనుమల్లో ప్రవాహాము పక్కన పెరిగేఒకతీగ (Acacia pennata).

గింటం రూ. గింటిం, గింటుం. వి. రెండుపోగులు పురిపెట్టిన దారం, జమిలిదారం.

గింటంఅతుకు వి. సరిచేసిన పడుగులోరెండేసిపోగులు ఒక బద్దె పోగుకు కలిపి అచ్చుతకటం. గింటందుప్పటి వి. నేతలో నిలువుకు, అడ్డానికి రెండేసి పోగులు చొప్పున నేసిన దుప్పటి. గింటంనూలు వి. రెండేసిపోగులు కలిపిపురిపెట్టిననూలు.

గింటన రూ. చూ. గింటెన. వి. దింటెన, గిరిపర్ణి.

గింటిం రూ.చూ. గింటం. వి. రెండుపోగులు పురిపెట్టినదారం.

గింటుం రూ.చూ. గింటం. వి. రెండుపోగులు పురిపెట్టినదారం.

గింటెన రూ. గింటన. వి. దింటెన. గిరిపర్ణి. ఆం.భా. 2.56.

గింటెము రూ. గెంటెము. వి. జమిలిపోగు నేతబట్ట, రెంటెం. కళా. 7.181 ; విశే. 1. దట్టమైన, సాంద్రమైన. వరాహ. 6.40. ; 2. అధికమైన. విజయ. 2.134.

గిండి వి. బృంగారం, సన్ననిమెడకల పాత్ర. ప్రభా. 2.15.

క. *గిండి-. గిన్నల్, గిన్నిల్.* లోహపుపాత్ర, మంచి నీటిలోహపుపాత్ర ; కొడ. *కిండి.* సన్ననిమెడగల లోహపు పాత్ర ; తు. *గిండి, గిండ్య, గిండై.* చిన్నలోహపుపాత్ర ; *గిన్నలు.* కంచుగిన్నె ; త. *కింటి.* సన్ననిమెడగల పాత్ర ; మ. *కింటి.* సన్ననిమెడకల నీటిపాత్ర ; కొండ. *కొండై.* లోహపు పానపాత్ర.

సం. కుణ్డీ.

గిండికుండి వి. కమండలువుజారీ, గిండిచెంబు వి. సన్నని మెడగలచెంబు.

గిత్త వి. 1. వృషభం. పల్నా. పు. 48. అచ్చ.రా. బాల. 18 ; 2. ఎద్దుపట్టనికోడె, అర్షభ్యం. ఆం. భా. 2.267.

గిత్తతత్తడితేఁడు వి. నందివాహనుడు, శివుడు. ఆం. భా. 10.

గిదరాయించు అ.క్రి. చుట్టుకొను, వ్యాపించు.

గిద్ద[1] రూ. గిద్ది, గిద్దె వి. 1. సోలలో నాలుగో వంతు, ధాన్యం కొలత ; 2. పిడత.

క. *గిద్ద, గిర్ద్, గిర.* సోలలోనాల్గోవంతు.

గిద్దజొన్న వి. మొక్కపొట్టిగా ఉండేరకం. గిద్దమారిజొన్న

వి. మొక్కపొట్టిగా ఉండేరకం. గిద్దల్రాయి రూ.చూ. గిద్దెల్రాయి. వి. గిద్దెల్నినర్సేరాయి. గిద్దవాన వి. కుంభపోతవాన.

గిద్ద[2] వి. గడ్డి కోయటానికి పైరు తీయటానికి పనికివచ్చే కొడవలి.

గిద్ద[3] వి. గోడలమధ్య ఉన్న భాగం.

గిద్ది రూ.చూ. గిద్ద[1]. వి. మట్టిగిన్నె.

గిద్దు రూ.చూ. గిద్ధు. వి. శ్యేనవిశేషం. కాశ. 3.46.

గిద్దె రూ.చూ. గిద్ద[1]. వి. 1. పావుసోల ; 2. పిడత, మట్టిగిన్నె.

గిద్దెకొమ్ము వి. పశువులతలమీద లావుగా పొట్టిగా బోడిగా ఉండే కొమ్ము. గిద్దెటిక వి. సుమారు రెండు సోలిగలు బియ్యం ఉడికే మట్టిపాత్ర. గిద్దెడటిక వి. సుమారు రెండు సోలిగలు బియ్యం ఉడికే మట్టిపాత్ర. గిద్దెడుకుండ వి. సుమారు రెండు బిట్లు బియ్యం ఉడికే మట్టిపాత్ర. గిద్దెల్రాయి రూ. గిద్దల్రాయి. వి. గిద్దెల్ని పర్సేరాయి.

గినియ వి. ఒకరకం మొక్క, కటభి.

గినుమాడు చూ. గినుము.

గినుము రూ.చూ. గిలుబు. వి. వంచన.

గినుమాడు స.క్రి. వంచించు. హరి. పూ. 5.196.

గింది వి. 1. మోసం ; 2. ఆటల్లో మోసం చేయడం.

గిందిరి వి. 1. మోసం ; 2. ఆటల్లో మోసంచేయటం.

గిన్ని వి. ఒకమోస్తరు ఎత్తుపెరిగేచెట్టు (Blackpalm eugeniajumbolama).

గిన్నియ రూ. గిన్నె[1]. వి. 1. లోహాదిపాత్రం. ఉ. హరి. 3.86 ; 2. చషకం, పానపాత్ర.

క. గిణ్ణిల్. లోహపాత్ర ; త. కిణ్ణమ్, కిణ్ణి, చిన్న లోహపుపాత్ర ; మ. కిణ్ణమ్ ; తొ. కిస్న్. లోహంతో చేసిన భోజనం పాత్ర.

గిన్నివత్తి వి. విత్తులు జడలు జడలుగా ఉండేపత్తి.

గిన్నె[1] రూ.చూ. గిన్నియ. వి. 1. లోహాది పాత్రం. భీమ. 1.104 ; 2. చషకం. పానపాత్ర. ఆం. భా. 2.244 ; 3. రంగులు కలుపుకొనే చిన్నపాత్ర ; 4. అడుగుభాగంలో మట్టుఉండే చిన్నమట్టిపాత్ర ; 5. బావికిచుట్టూ కట్టినగిన్నె ; అక్కృతిగాఉండే అరుగు.

గిన్నెకాను వి. ఒకరకం నాణెం. గిన్నెకొమ్ము వి. సిరుత్రాగే పాత్రగా ఉపయోగపడే కొమ్ము, వెనక్కువాలి కొనలు కలిసినకొమ్ము. గిన్నెచేంక వి. పొదుగు (వెడల్పుగా గిన్నె మాదిరి ఉండి రొమ్ములులావుగాఉండేది). గిన్నెపొదుగు వి. పొదుగువెడల్పుగా గిన్నెమాదిరిగా ఉండేది. గిన్నెబొట్టు వి. మంగళసూత్రం. గిన్నెమూకుడు వి. కోళ్ళకునీళ్ళు పెట్టడానికి గుండ్రని గిన్నెలాగఉండే మట్టిమూకుడు. గిన్నెసివ్ప (-చివ్ప) వి. అడుగుమట్టుతో తవరగిన్నెలాగ ఉండేమట్టి పాత్ర.

గిన్నె[2] వి. దూలాలు, దర్వాజాలు, తలుపులు మొ. వాటితయారీకి పనికివచ్చే కలపనిచ్చే చెట్టు.

గిన్నెవారు చూ. గిన్నె[1]. వి. తీపుతాడు.

గిబ్బ వి. 1. ఎద్దు, వృషభం. భాగ. 10పూ. 211 ; 2. అచ్చుబెద్దు. హరి.పూ. 3 ; 3. ఎద్దుపట్టని కోడె, ఆర్షభ్యం. ఆం.భా. 2.262 ; విణ. ఉత్తరపదంగా వృషభ శబ్దంవలె శ్రేష్ఠతావాచకం. దశా. 1.164.

గిబ్బడాల్దొర వి. వృషభధ్వజుడు, శివుడు. అచ్చ. రా. యు. 5.92. గిబ్బడాల్దొరగుండు వి. కైలాస పర్వతం. అచ్చ. రా. యు. 592. గిబ్బతత్తడిదొర వి. శివుడు, వృషభ వాహనుడు. గిబ్బతీఁడు వి. ఆబోతు. గిబ్బబాబాజోదు వి. వృషభ వాహనుడు, శివుడు. అచ్చ. రా. అరణ్య. 58. గిబ్బరవుతు రూ.చూ. గిబ్బరౌతు. వి. శివుడు. గిబ్బరౌతు రూ. గిబ్బరవుతు. వి. వృషభ వాహనుడు, శివుడు. పార్వ. 2.175. గిబ్బరౌతునపుఁడు వి. కుబేరుడు. గిబ్బలతేఁడు వి. నంది, శివునివాహనం. పారి. 4.85. గిబ్బవయాళిజోదు వి. శివుడు. గిబ్బసిపాయి వి. శివుడు.

గిబ్బు స.క్రి. చంపు. సారంగ. 1.68.

గిర రూ.చూ. గిర[3]. వి. 1. నేతలో సన్నగా గీతపెట్టినట్లు వేరేరంగు దారంతో నేయటం ; 2. కమ్మి నేతలో జానెడు పొడుగు చెరగు నేసిన తర్వాత పెట్టిన జంట గీరలు.

గిరక[1] రూ.చూ. గిలక[2]. వి. 1. నూలిరాట్నం యొక్క చక్రం. ఆం. భా. 2.294 ; 2. నూలిరాట్నం, ఘటయంత్రం, నీటిని సులభంగా తోడటానికి వాడే చక్రం.

క. గిరికె-. పత్తిగింజలను వేరు చేసే యంత్రం.

గిరకఊచ వి. రాటి తిరగటానికి ఆధారంగా ఉన్న ఇరుసు. గిరకకట్టె వి. మోటబిళ్ళ, ఇరుసు గిలక తిరగటానికి వీలుగా దానిమధ్య ఉంచిన కఱ్ఱ. గిరకకదురు వి. పత్తిరాట్నం నిలువుల మధ్య రూళ్ళమాదిరిగా ఉండే కట్టె. గిరకకొండి వి. అచ్చుగుడులు తగిలించే వంకరఇనప ఊచ. గిరకకోల వి. పత్తిరాట్నం నిలువుల మధ్యరూళ్ళ కఱ్ఱ మాదిరిగా ఉండేకట్టె. గిరకగుంజ వి. అడ్డుకమ్మి తిరగటానికి ఆధారంగా అడ్డకట్టెకు పాతిన నిలువు కొయ్య. గిరకజంగ వి. పత్తి పట్టేటప్పుడు రాట్నం కదలకుండా తొక్కి పట్టడానికి అమర్చిన కట్టె. గిరకతాడు[1] రూ. గిలకతాడు. వి. రాటి ఆకులు కలిపి కట్టినదారం, అడ్డగుమ్మి ఆకులు కలిపి కట్టినదారం, మగ్గం పికాసికి బొమ్మకు కలిపి కట్టినదారం, పుల్లిరుసుకు వేసిన అచ్చుసూత్రం. గిరకదామ వి. రాయితిరగటానికి ఆధారంగా ఉన్న ఇరుసు. గిరకదారం వి. గిలకకు వేసిన అచ్చుసూత్రం. గిరకనిలువు వి. రాటికి ఆధారంగా పాతిన నిలువు కొయ్య. గిరకనిలువుగుంజ వి. అడ్డగుమ్మి తిరగటానికి ఆధారంగా అడ్డకట్టెకు పాతిన నిలువుకొయ్య. గిరకపట్టె వి. మోటబావి నిలువు గుంజలమీద ఉన్న అడ్డపట్టె. గిరకపంటె వి. నూలు చిలపల్ని తోడే ఒక రకం లాటి. గిరకపంటెతాడు వి. గిరక పంటె కింది ఆకులకు, పైఆకులకు కలిపి కట్టినతాడు. గిరకపీట వి. రాటి తిరగటానికి రాతి దూలానికి ఆధారంగా ఉన్న కొయ్యమొద్దు. గిరకపూట వి. దున్నేటప్పుడు కాడికి ఏడికోలకు కలిపి కట్టే కట్టలో ఒకరకం. గిరకబావి రూ.చూ. గిలకబావి. వి. గిలక వేసినబావి. గిరకమొద్దు వి. పంటెకు నూలు చుట్టేటప్పుడు ముక్కుకు ఊనికగా పెట్టే మొద్దు. గిరకరాటం వి. పత్తినుంచి గింజలు వేరు చేసే కొయ్యపనిముట్టు. గిరకలబడితె వి. కోతి పుల్లలు గాని, గిలకలుగాని వేలాడదియ్యటానికి మగ్గానికి పైనదారాలు

కట్టిన కర్ర. గిరకపడు (-పడు) అ.క్రి. వెనుకకు పడు.

గిరక² వి. పచ్చిగా ఉన్న మట్టి పాత్రలకు పూజలు ముద్రించటానికి వాడేఅచ్చు.

గిరకఅచ్చు వి. అడ్డగుమ్మికి రెండువైపులా కట్టిన వెదురుబద్ద. గిరకదాక వి. నోరు వెడల్పుగాఉండి పొట్టమీద గీతలువేసి ఉండే మట్టిపాత్ర.

గిరక³ విణ. పొట్టి.

గిరకతనము వి. పొట్టితనం. గిరకతాడి రూ. గిరకతాడు², గిరకత్రాడి, గిరుకతాళి, గిఱకతాడు. వి. ఈదాడు, హింతాలం, ఖర్జూరం చెట్టు (Phoenix paludosa). గిరకతాడు² రూ.చూ. గిరకతాడి. వి. ఈదాడు, హింతాలం. గిరకత్రాడి రూ.చూ. గిరకతాడి. వి. ఈదాడు, హింతాలం.

గిరకా వి. పునాది పగులు.

గిరగిర వి. తిరగటం మొ. వాటిలో ధ్వనికి అనుకరణం. భాగ. 10 ఉ. 544.

క. *గిరగిర*. తిరిగేటప్పుడయ్యేధ్వని; తు. *గిరియని*. తల తిరుగుడును అనుభవించు; త. *కిఱుకిఱు*. తల తిరుగు; *కిఱుకిఱుప్పు*. తల తిరగటం.

గిరంగు వి. కొండజాతి దున్న.

గిరజాలు చూ. గిరదా. వి.బ.వ. గిరదాలు.

గిరతట్ట వి. వెదురు పేళ్ళతో అల్లిన చిన్నబుట్ట.

గిరదా రూ. గిఱజ. వి. వంకిలజుట్టు.

హిం. ఉ. *గిర్దా*. పరిధి, చుట్టు.

క. *గిర్దా*-. వంకీలు తిరిగి పొడవుగా ఉన్న జుట్టు.

<ఉ. గిర్దా.

గిరదాయించు న.క్రి. గుండ్రంగాచేయు, చుట్టుతిప్పు.

గిరవాటు రూ. గిరివాటు, గెరవాటు. వి. గిరగిరతిప్పి విసిరి వేయటం.

గిరవు రూ. గిరివి, గిరువు, గీవు. వి. 1. కానుక, ఉపాయనం. పి. శకు. 3.225 ; 2. కుదువ, తాకట్టు. విక్ర. 7.62.

క. *గిరవి, గిర్వే*-. కుదువ, తాకట్టు.

గిరవుంచు న.క్రి. కుదువపెట్టు, పూటగాఉంచు. ఆము. 1.54. <గిరవు+ఉంచు. గిరవుపెట్టు (-పెట్టు) న.క్రి. 1. కానుక ఇచ్చు. వరాహ. 2.113 ; 2. కుదువపెట్టు. తాళ్ల. సం. 3.174.

గిరవ విణ. పిరికి పంద.

గిలసటబాఱు (-పాఱు) అ.క్రి. గట్టిపడు, గినరబారు.

గిరాకి రూ.చూ. గిరాకీ. విణ. వెలఎక్కువైన, ప్రియమైన. వి. అలభ్యత, అధికమైన కొనుబడి.

గిరాకీ రూ. గిరాకి. విణ. వెల ఎక్కువైన. వి. అలభ్యత, అధికమైన కొనుబడి.

హిం. ఉ. *గిరాఁ, గిరానీ*-. ప్రియమైన.

క. *గిరాకి*-. అధికమైన ధరగల, ప్రియమైన.

<ఉ. గిరాఁ.

గిరాటువేయు న.క్రి. దువ్వు, విసిరివేయు.

గిరాదులు వి.బ.వ. దేవాలయాలపైన అలంకారానికి పెట్టే కూజా లాంటి మట్టి పాత్రలు. (అదు 'అరదాలు' కలిసే ఒక 'గిరాదు' అవుతుంది).

గిరాయించు రూ.చూ. ఫిరాయించు. న.క్రి. ముట్టడించు.

గిరి¹ వి. బండి కుండలో బిగించిన ఆకులు పట్టిఉండే గుండ్రటి కొయ్య చట్రం ; 2. నీటిని సులభంగా తోడటానికి వాడేచక్రం.

గిరి² వి. సున్నంతో గుండ్రంగా గీసేగీత.

గిరి³ రూ. గెరి³ వి. గెల.

గిరికి వి. 1. బండికి కుండలో బిగించిన ఆకులను పట్టి ఉండే గుండ్రటి కొయ్య చట్రం; 2. గానుగ కున్న రాతిచక్రం.

గిరికీలు కొట్టు అ.క్రి. పల్టీలు కొట్టు.

గిరికొను అ.క్రి. వ్యాప్తమగు. భార. భీష్మ. 2.136.

గిరిగ రూ.చూ. గిరిగె. వి. మడమ కింది భాగం.

గిరిగిట రూ. గిర్గిట. వి. 1. ఒకరకం సంగీత సాధనం. పండి. చ. 3.239 ; 2. ఆడేటప్పుడు వాయించే కంచుతాళం.

క. *గిర్గటు*-. సంగీతసాధనం.

గిరిగె రూ. గిరిగ. వి. మడమ కింది భాగం.

క. *గిరగె*-. కాలి చీలిమండ.

<క. గిరగె.

గిరిగెబుడ్డి చూ. గరిగెబుడ్డి. వి. అరివేణిలేకుండా పెళ్ళి చేసే వాళ్ళు వాడే మట్టిపాత్ర.

గిరిడి రూ. గిరిజి. వి. పన్నె కట్టేటప్పుడు దండెల మధ్య బిగించిన పుల్లలు ఒకేమట్టంలో ఉండేట్టు కొలత చూను కోటానికి దండెల మధ్య ఎక్కించిన కొయ్యముక్క.

గిరిజి రూ.చూ. గిరిడి.వి. దండెలమధ్య బిగించిన పుల్లలు ఒకేమట్టంలో ఉండేట్టు కొలత చూనుకోటానికి దండెల మధ్య ఎక్కించిన కొయ్యముక్క.

గిరితాడు వి. బట్టికి చుట్టూ కట్టేతాడు.

గిరివాటు రూ.చూ. గిరవాటు. వి. గిరగిర తిప్పి విసిరి వేయటం.

గిరివి రూ.చూ. గిరవు. వి. తాకట్టు, కుదువ.

గిరివేము వి. వృక్షవిశేషం. కొండవేప. హంస. 4.11.

సం. *గిరి*-. పర్వతం.

<సం. గిరి - + వేము.

గిరిసింగన్నవత్తి వి. బాలక్రీడా విశేషం.

గిరిసెము వి. దిరిసెన, శిరీషం. ఆం. భా. 2.49.

గిరుకతాళి రూ.చూ. గిరకతాడి. వి. ఖర్జూరపుచెట్టు, ఒకానొక ఫలవృక్షం.

గిరుకు వి. రాట్నం చక్రం.

గిరుగుడు రూ.చూ. గిఱుగుడు. వి. చిలకదుద్దిపొద (Casearia tomentosa).

గిరుక్కున క్రి. విణ. ద్రు. గబుక్కున తిరుగు.

క. *గిఱ్ఱనె*. గబుక్కునతిరుగు.

గిరువు రూ.చూ. గిరవు. వి. కుదువ, తాకట్టు.

గిరెగ వి. గిన్నెలాఉండే చిన్నమట్టిపాత్ర.

గిరేయు న.క్రి. పంటితిప్పు.

గిర్గిట రూ.చూ. గిరిగిట. వి. 1. ఒకరకం సంగీతసాధనం. బసవ. 2.78 ; 2. ఆడేటప్పుడు వాయించే కంచుతాళం.

గిర్ద వి. పక్షివిశేషం.

గిర్దావరి వి. 1. ఆజ్ఞాపత్రం, ప్రకటన పత్రిక ; 2. హుకుం. ఆజ్ఞ.

హిం. ఉ. *గిర్దావరీ*. తిరిగితిరిగి పనిని పరిశీలించేవాడు <ఉ. గిర్దావరీ.

గిర్దావరు వి. రాజకీయోద్యోగి.

హిం. ఉ. *గిర్దావర్*. వస్తువుల్ని పరిశీలించే అధికారి. <ఉ. గిర్దావర్.

గిర్నిమాలు వి. మిల్లులోయంత్రాలు మీద తయారైననూలు.

గిర్వు రూ.చూ. గిఱవు. అ.క్రి. 1. కనుగీటు. భీమ. 5.112 ; 2. కదిలించు, చలింపచేయు ; 3. దువ్వు, సవరించు ; వి. గొప్పతనం. సాంబ. 2.133.

గిర్ర[1] రూ.చూ. గిఱ్ఱ. వి. గీత.

గిర్రపెట్టు స.క్రి. పాత్రల మొకం దగ్గర అంచుకింద ఒక వేలెడు దూరంలో చెక్కదువ్వెన పల్లుతోగాని, గోటితోగాని ఇనపబద్దతో కాని గీతలువేయు. గిర్రసట్టి వి. అంచుమీద గీతలుండే చిన్నమట్టిపాత్ర.

గిర్ర[2] రూ. గిల్ల[2]. వి. చెలకపంటె ఆకులమధ్య ఉండే కొయ్య చక్రం, మగ్గం గిరకలో బిగించిన కొయ్యచక్రం.

గిర్లకొట్టు స.క్రి. మట్టిపాత్రలపై పువ్వుల డిజైనువేయు.

గిఱక విణ గిటక, పొట్టి. ఆం. భా. 2.123.

గిఱకతాడు రూ.చూ. గిరకతాడి. వి. ఔ. హింతాలం, ఈదాడు. గిరకవడు అ.క్రి. పొట్టిదగు. కాళిందీ. 3.12.

గిఱజ రూ.చూ. గిరదా. వి. వంకిలజుట్టు.

గిఱవు అ.క్రి. సంజ్ఞచేయు, గిలువు.

గిఱి వి. వలయాకారవురేఖ. భాగ. 10.పూ. 131.

గిఱికొను రూ. గిఱిగొను, గ్రిక్కొను. స.క్రి. 1. చుట్టుకొను, పరివేష్టించు. భార. ఉద్యో. 4.320 ; 2. ఆవరించు. భార. భీష్మ ; 2.236 ; అ.క్రి. 1. వ్యాపించు, పర్వు. భార. ద్రోణ. 1.278 ; 2. అధికంగాకలుగు. శృం. నై. 6.6 ; 3. స్థిరపడు. విప్ర. 2.34 ; 4. ప్రవహించు. గిఱికొలుపు స.క్రి. గిరికొనచేయు, కమ్ముకొనేట్లుచేయు. భార. ద్రోణ. 3.271. గిఱిగొను (-కొను) రూ.చూ. గిఱికొను. అ.క్రి. 1. ప్రవహించు. హరిశ్చ. 3.91 ; 2. వ్యాపించు ; 3. స్థిరపడు ; 4. అధికంగా కలుగు. స.క్రి. 1. చుట్టుకొను ; 2. ఆవరించు. గిఱిపిల్లాడి వి. స్త్రీలుమూడవ వేలుకు ధరించే పిల్లాడి (మట్టి).

గిఱిక వి. చిక్కు, మెలి, పెన.

గిఱిక్రితివ్వు స.క్రి. గుండ్రంగాతివ్వు.

గిఱుకను చూ. గిఱుకు[1].

గిఱుకు[1] వి. చప్పుడు. శక. 2.124.

క. *గిఱుకు-*. క్రిరుమనేశబ్దం.

గిఱుకను అ.క్రి. గిరుక్కని ధ్వనిచేయు.

గిఱుకు[2] స.క్రి. వంకరటింకరగా రాయు, తప్పునుదిద్దు. వి. తుడుపు.

క. *గీచు*. వంకరటింకరగారాయు, వికారమైనరాత ; తు. *గీచుని*. పెన్నుతోగిలుకు ; త. *కిరుక్కు-*. అర్థంకాని విధంగారాయు, వంకరటింకరగా రాయు; మ. *కిఱుక*. గిఱుకు, గీతలుగీయు ; *కిఱుక్క-*. చెరుపు, తుడుపు, కొట్టివేయు ; గోం. *కిర్*. గాయం ; కుఇ. *గిర*. గీత, గుర్తు ; పర్జి. *గిర్* గీత, గుర్తు ; కొలా. *కిర*. చార.

గిఱుక్కు వి. గబుక్కునతిరగటం మొ. వాటికి అనుకరణం. చంద్రాంగ. 2.107.

క. *గిఱ్రనె*. గబుక్కునతిరుగు.

గిఱువు రూ. గిర్వు. స.క్రి. 1. కదిలించు, చలింపచేయు. నిర్వ. రా. 7.84 ; 2. కనుగీటు. భార. విరా. 5.141 ; 3. దువ్వు, సవరించు. నృసింహ. 1.54. వి. గొప్పతనం.

త. *కిఱుంకు*. కదుపు, కదుల్చు, చలింపచేయు.

గిఱ్ఱ రూ. గిర్ర[1], గెరి, గెర్రి, గెర్రె[1]. క్రి. విణ. ద్రు. గుండ్రంగా. సావి. చ. 1.105 ; వి. 1. గీత, 2. బండి చక్రపుబాట ; 3. గిలకబిళ్ళ.

క. *గీఱు*. గీత, గెరి.

గిఱ్ఱు వి. గుండ్రంగా తిరగటంలో అయ్యేధ్వనికి అనుకరణం. ప్రబంధ. 109 ; 2. గిరుక్కు. చంద్రాంగ. 2.92.

క. *గిఱ*, *గిఱ*, *గిఱు*, *గిఱుక*, *గిఱికె*. చుట్టూతిరుగు, గబుక్కునతిరుగు. *గిఱ-గుట్టు-*. గుండ్రంగాతిరుగు ; తు. *గిఱయుని*. తలతిప్పుతోబాధపడు; త. *కిఱుకిఱు*. తలతిప్పు, మైకం కమ్ము, కలతచెందు, కంగారుపడు, *కిఱుకిఱుప్పు-*. తలతిప్పు, మైకం ; *కిఱు-కిఱ్-ఎనల్*. మైకపుసూచకం ; *కిఱుక్కు*. మైకం కమ్మినట్లుగాతోచు, తలతిప్పు, మైకం ; మ. *కిఱు కిఱుక్క*. కలతచెందు, చికాకుపడు.

గిఱ్ఱున క్రి. విణ. ద్రు. గుండ్రంగా. గిఱ్ఱుపురుగు వి. చెట్లలో ఉండి గిర్రుమని కూసే ఒకపురుగు.

గిల వి. 1. గిలక మొ. వానిధ్వనికి అనుకరణం. చెన్న బసవ. 5.194 ; 2. మట్టెలు మొ. వానిధ్వనికి అనుకరణం. హంస. 3.54.

క. *గిల*. గలగలమనేశబ్దం.

గిలకొట్టు స.క్రి. 1. వేళ్ళతో చిలుకు. పాండు. 1.117 ; 2. కలుపు, రంగరించు. సారంగ. 1.44 ; 3. వేళ్ళతో పుణుకు. చంద్రాంగ. 2.5. గిలగిలలుగ వార్చు స.క్రి. గలగలమని ధ్వని వచ్చేట్లుగా ఆరబెట్టు.

గిలక[1] రూ. గిల్క. వి. 1. గిలగిలమనే రేకుబిళ్ళ. కాశీ. 3.12 ; 2. గిలగిలమని శబ్దంచేసే బాలక్రీడా సాధనం. రాజ. చ. 2.152.

క. *గిలికె*. బాలక్రీడాసాధనం ; త. *కిలుక్కు*, *కిలుకిలి*, *కిలుకిలుప్పు*, *కిలుకిలుప్పై* ; మ. *కిలుక్కు*.

గిలకచ్చకాయ వి. తిప్పితే గిలగిలమనే పిల్లలఆటవస్తువు. గిలకతాడి వి. బాలక్రీడా విశేషం. హంస. 3.146. గిలకరించు స.క్రి. మథించు, గిలకొట్టు. హరి. పూ. 5.203. గిలకలపండుగ వి. దసరాపండగ. వ్య. బడిపిల్లలు నవరాత్రుల్లో గిలకలు పట్టుకొని తిరిగేపండగ. గిలకసరము వి. స్త్రీలుపెట్టుకొనే ఆభరణం. ద్వి. తి. సారంగ. 13పు. 14 పం. సం. సర-. హారం. <గిలక + సం. సర-.

గిలక[2] రూ. గిరక[1]. వి. 1. రేవ యొక్కవేరేపేరు. అప్ప. 2.41 ; 2. నూతినుంచినీరు తోడటానికి ఉపయోగపడే చక్రం ; 3. కాలిచీలమండ వెనుకభాగం ; 4. ఆంత్ర రోగవిశేషం, Hernia అనేవ్యాధి ; 5. గంటానికి బిగించిన

రీలు దారవుబండి ; 6. ఈత్తైతాడు బిగింపుకు వేసేకొయ్య పలక ; 7. నేతలోడిజైన్లు రావటానికి మరమగ్గంపై అమర్చే యంత్రం.

గిలకకత్తి వి. డాబీ కోలలను లేపటానికి, దిండుచక్రాన్ని కొన్నిచోట్ల దిండుగాడిని గుంజే ఇనపరేకు. గిలకక్ర్ర వి. చిరత. గిలకచెట్టు వి. ఘంటారవం, వృక్షవిశేషం. అం. భా. 2.57 (Crotalariajuncea). గిలకతాడు రూ.చూ. గిరకతాడు1. వి. గిలకకువేసిన అచ్చు నూత్రం. గిలకదిండు వి. డాబీలో అడ్డంగా బిగించిన కొయ్యగుండు. గిలకనుయ్యి వి. గిలకవేసినబావి. గిలకపట్టె వి. మగ్గం గిలకలు వేలాడటానికి పైన అమర్చిన కర్ర. గిలకబండి వి. చిన్నచక్రాల బండి. గిలకబావి రూ. గిరకబావి. వి. గిలకవేసిన బావి. గిలకమగ్గం వి. ఒకరకం మగ్గం. గిలకమంచము వి. గిలకలున్న మంచం. గిలకమోకు వి. ఈత్తె బిగించేతాడు. గిలకరాయి వి. బావిగిలకలు పెట్టడానికి అనువుగా అడ్డంగా వేసిన పొడుగాటిరాయి. గిలకవారు వి. మరమగ్గం బొమ్మకూ పికాసికి కట్టినతోలు పట్టీ. గిలకసూత్రం వి. డిజైన్లు పడడానికి డాబీ అడనుంచి రెండుపాయలుగా విడదీసి అంచుపడుగులోకి వేలాడదీసిన దారం. గిలక్కాయ వి. మరమగ్గంలో ఒక సొరుగులోనుంచి మరొకసొరుగులోకి నాడెను నెట్టడానికి చేత్తోతాళ్ళను గుంజేపిడి.

గిలకట వి. ఓషధీ విశేషం.

గిలక్కాయ చూ. గిలక2.

గిలగిచ్చ రూ.చూ. గిలిగిచ్చ1. వి. 1. గిలకచెట్టు ; 2. ఘంటారవం.

గిలగిచ్చచెట్టు రూ.చూ. గిలిగిచ్చచెట్టు. వి. గిలక చెట్టు.

గిలగింతచెట్టు రూ.చూ. గిలిగింత చెట్టు. వి. గిలక చెట్టు.

గిలగిల వి. బాధను తెలిపే ధ్వన్యనుకరణ శబ్దం.

గిలగిలతన్నుకొను అ.క్రి. బాధతో గిలగిల అనే శబ్దమయ్యేట్లు తన్నుకొను. గిలగిలలాడు అ.క్రి. బాధతో తన్నుకొను, క్షోభపడు, ఆకలితో బాధపడు.

గిలగిలచెట్టు వి. గిలక చెట్టు.

గిలగిలము వి. మకరం, మొసలి.

నం. గిలగిల-. మింగటం.

<నం. గిలగిల-. (అర్థవిపరి.).

గిలవకాయ వి. దేహంలోని ధమని విశేషం. పార్వ. 6.84.

గిలావి రూ.చూ. గిలాబా. వి. నునుపు చేయుట, ప్లాస్టరింగ్.

గిలావుమన్ను చూ. గిలావి. వి. పూతకు పనికి వచ్చే మట్టి, మెరుగు మట్టి.

గిలాబ రూ.చూ. గిలాబా. వి. గచ్చు చేయటం.

గిలాబా రూ. గిలావి, గిలాబ, గిలాబు, గిలావ, గిలావా. వి. గోడ మొ. వాటికి చేసే గచ్చు, ప్లాస్టరింగ్.

హిం. ఉ. గిలావా. ప్లాస్టరింగ్ ; పార. గిల్ + ఆబ్.

క. గిలాయ. నున్నం, ఇనుక, నీరు మిశ్రమం.

< ఉ. గిలావా.

గిలాబత్తి వి. కలాబత్తు, జరీ దారం.

క. కలాబత్తు. బంగారంతో కప్పబడిన సిల్కు దారం.

గిలాబు రూ.చూ. గిలాబా. వి. గోడ గచ్చు చేయటం.

గిలాబుచెక్క వి. పొడుగ్గా, నన్నంగా ఉండే కొయ్య తాపి. గిలాబుచేయు స.క్రి. నున్నగా గచ్చుచేయు. గిలాబుదబ్బ వి. పొడుగ్గా, నన్నంగా ఉండే కొయ్య తాపి.

గిలావ రూ.చూ. గిలాబా. వి. నన్న గచ్చు.

గిలావా రూ.చూ. గిలాబా. వి. సున్నం పూత, ప్లాస్టరింగ్.

గిలావుమట్టి చూ. గిలావా. వి. పూతకు పనికి వచ్చే మట్టి.

గిలి1 వి. 1. భయం ; 2. జంకు ; 3. దిగులు.

క. గిలి. భయం ; కొడ. గిలై. విపరీతమైన భయం ; తు. గిల్కి, గిలుక్కి. భయం, వణుకు ; త. కిలి. భయం, బెదురు ; మ. కిల్లు. అనుమానం, విపరీతమైన భయం.

గిలి2 వి. భోజనం, సాపాటు.

గిలికించు చూ. గిలుకు1.

గిలిగిచ్చ1 రూ. గిలగిచ్చ, గిలుగిచ్చ. వి. పచ్చని పూలు పూసే ఒక మొక్క (Crotalaria grahamiana).

గిలిగిచ్చచెట్టు రూ. గిలగిచ్చచెట్టు. వి. గిలకచెట్టు. అం. భా. 2.57.

గిలిగిచ్చ2 వి. జనప మొక్క, నారకోసం పెంచబడే మొక్క (Crotalaria juncea).

గిలిగించు స.క్రి. గిలిగింత కలదానినిగా చేయు, గిలిగింతపెట్టు. హరి. పూ. 8.134.

గిలిగితట్ట వి. గిలిగిచ్చ చెట్టు.

గిలిగింత చూ. గిలిగించు. రూ. గిల్గింత. వి. 1. చక్కిలి గింత. శృం. నై. 8.86 ; 2. రోమాంచం. సాంబో. 4.36.

గిలిగింతపెట్టు స.క్రి. చక్కిలిగింతపెట్టు. గిలిగింతలార్చు అ.క్రి. గిలిగింతపోవు. సాంబో. 1.190. గిలిగింతలువోవు (-పోవు) అ.క్రి. గిలిగింతలు కలది అగు, చలించు. ప్రబోధ. 3.51. గిలిగింతవాఱు (-పాఱు) అ.క్రి. గిలిగింత పెట్టినట్లగు. హర. 2.95. గిలిగింతవోవు (-పోవు) అ.క్రి. గిలిగింతలు కలది అగు, చలించు. వరాహ. 11.81.

గిలిగింతచెట్టు రూ. గిలగింత చెట్టు. వి. గిలక చెట్టు. అం.భా. 2.57.

గిలిగిలి1 వి. గిలిగింత. శృం. నై. 6.112.

గిలిగిలించు స.క్రి. గిలిగించు, గిలిగింతపెట్టు. గిలిగిలింత వి. గిలిగింత. హరి.పూ. 5.190. గిలిగిలింతలువుచ్చు (-పుచ్చు) స.క్రి. గిలిగింతలు కలవానిగా చేయు. గిలిగిలిపెట్టు స.క్రి. గిలిగింతపెట్టు.

గిలిగ్రివాత చూ. గిలుకు. వి. గొలుసుకట్టు రాత.

గిలుక వి. రేవం యొక్క మరో పేరు.

గిలుకరించు చూ. గిలుకు2.

గిలుకు1 స.క్రి. కొక్కిరి బిక్కిరిగా లిఖించు.

గిలికించు స.క్రి. కలిపిరాయు.

గిలుకు2 రూ. గిలుక్కు, గిల్కు. వి. 1. మట్టెలు మొ. వాటి ధ్వనికి అనుకరణం. హర. 5.55 ; 2. ధ్వని. భీమ. 4.138 ; అ.క్రి. మూగు ధ్వన్యను.

క. గిలకు. గలగల మనే గజ్జల ధ్వని.

గిలుకరించు స.క్రి. మోగించు. చంద్రాంగ. 3.92.

గిలుకుపలుకు వి. రతికూజితం.

గిలుక్కు రూ.చూ. గిలుకు2. వి. మట్టెలు మొ. వాటి ధ్వనికి

అనుకరణం. పార్వ. 3.49.

గిలుగాడు రూ. గిల్గాడు. స.క్రి. దొంగిలించు.

గిలుగిచ్చ రూ.చూ. గిలిగిచ్చ[1]. వి. గిలకచెట్టు.

గిలుగుకొను అ.క్రి. **1.** మేదుకొను ; **2.** రాసుకొను ; **3.** పూయు ; స.క్రి. ప్రేరేపించు.

గిలుగుడు రూ.చూ. గిడుగుడు. వి. చిలక దుద్ది పొద (Casearia tomentosa).

గిలుపాడు స.క్రి. **1.** వంచించు. పండి.చ. పు. 226 ; **2.** కొద్ది కొద్దిగా అపహరించు. పాండు. 3.16.

గిలుపు రూ. గిల్పు. స.క్రి. **1.** ఆడించు. పండి.చ. 5.371 ; **2.** కన్నుగీటు. రామాభ్యు. 4.156.

త. *కిఱు*. సంజ్ఞచేయు, సూచించు ; *కిఱ* (-ప్పు-త్తు-). కుచేష్టలుచేయు ; గోం. *గిర్ గిర్*. సరసంగా కనుగీటు.

గిలుబాడు చూ. గిలుబు.

గిలుబు రూ. గినుము, గిలువు, గిల్బు, గిల్వు. స.క్రి. అపహరించు. సిం.ద్వా. 10.88. వి. **1.** దొంగతనం. ఆం.భా. 2.292 ; **2.** వంచన, మోసం.

గిలుబాడు రూ. గిల్బాడు. స.క్రి. **1.** వంచించు. పండి. చ. 1. పు. 77 ; **2.** ఏరు, ఎన్ను. రామాభ్యు. 7.288 ; **3.** అపహరించు. పాండు. 3.16. గిలుబుకొను రూ. గిల్బుకొను. స.క్రి. దొంగిలించు. మను. 3.84. గిలుబుకోలు రూ. గిల్బుకోలు. వి. **1.** చౌర్యం ; **2.** మోసం. గిలుబు చేయు రూ. గిలుబుసేయు, గిల్బుసేయు. స.క్రి. అపహరించు. భార.ఆది. 7.132. గిలుబుసేయు (-చేయు) రూ.చూ. గిలుబుచేయు. స.క్రి. అపహరించు.

గిలుమాడు చూ. గిలుబు. స.క్రి. దొంగిలించు.

గిలువు రూ.చూ. గిలుబు. వి. **1.** దొంగతనం, చౌర్యం ; **2.** మోసం.

గిల్క రూ.చూ. గిలక[1]. వి. గిలగిల మని మోగే బాల క్రీడా సాధనం. చెన్న బసవ. 5.194.

గిల్కు రూ.చూ. గిలుకు[2]. వి. మట్టెలు మొ. వాటి ధ్వనికి అనుకరణం.

గిల్గాడు రూ.చూ. గిలుగాడు. స.క్రి. దొంగిలించు.

గిల్గింత రూ.చూ. గిలిగింత. వి. చక్కలిగింత. విజయ. 5.139.

గిల్పు రూ.చూ. గిలుపు. స.క్రి. **1.** ఆడించు ; **2.** కన్నుగీటు.

గిల్బాడు చూ. గిల్బు.

గిల్బు రూ.చూ. గిలుబు. వి. **1.** దొంగతనం ; **2.** మోసం.

గిల్బాడు రూ.చూ. గిలుబాడు. స.క్రి. అపహరించు. దశకు. 6.26. గిల్బుకొను రూ.చూ. గిలుబుకొను. స.క్రి. దొంగిలించు. గిల్బుకోలు రూ.చూ. గిలుబుకోలు. వి. **1.** చౌర్యం ; **2.** మోసం. గిల్బుసేయు (-చేయు) రూ.చూ. గిలుబుచేయు. స.క్రి. అపహరించు.

గిల్ల[1] విశే. మెల్ల, కంటికదకు ఒరగిన.

గిల్లకన్ను వి. ఔ. మెల్లకన్ను. కాశీ. 2.80. గిల్లచూపు వి. మెల్లచూపు. నవనాథ. 3.107. పు. 19 పం.

గిల్ల[2] రూ.చూ. గిర్ర[2]. వి. **1.** బండి నడవడానికి ఆకులతో ఉన్న చక్రం ; **2.** దబ్బా రాట్నం ఇరుసుకు బిగించిన రేకు చక్రం ; **3.** చేతి కుదురుకు దారం చుట్టుకొనే వైపు ఉండే గుండ్రటి బిళ్ళ.

గిల్ల[3] వి. **1.** ఇటికముక్క ; **2.** పిల్లల ఆటలోని పెంకుముక్క.

గిల్లవేయు అ.క్రి. ఆటలో ఆంక్ష విధించు.

గిల్లా వి. చాడీ.

క. *గిల్లా*. నింద, ఫిర్యాదు.

<క. గిల్లా.

గిల్లామాటలు వి.బ.వ. చాడీమాటలు.

గిల్లాకు వి. దబ్బా రాట్నం చక్రానికి అమర్చిన సాపు చెక్క.

గిల్లాలాట చూ. గిల్ల[3]. వి. బాలికా క్రీడా విశేషం.

గిల్లి వి. నారతీయడానికి పనికివచ్చే ఒక రకం మొక్క.

గిల్లికజ్జాపెట్టు చూ. గిల్లు.

గిల్లిటిక చూ. గిల్ల[3]. వి. చిన్న సైజు ఇటిక.

గిల్లు స.క్రి. **1.** తుంచు. భీమ. 1.110 ; **2.** గిచ్చు. శుక. 2.257. వి. నఖక్షతం.

క. *గిండు*. గిచ్చు, గోళ్ళతో గీరు ; తు. *కిమ్కుని*. గిచ్చు ; *కిన్కుని*. గిచ్చు ; త. *కిళ్ళు*. బొటన వేలితో గిల్లు, గిచ్చు ; మ. *కిళ్ళుక*. గిల్లు, గిచ్చు ; తొ. *కిళ్య*. వేళ్ళ గోళ్ళతో గిచ్చు.

గిల్లికజ్జాపెట్టు అ.క్రి. కయ్యానికి కాలు దువ్వు. గిల్లుకొను అ.క్రి. తన్ను తాను గిచ్చుకొను. గిల్లుడు వి. గోటినొక్కు, నఖక్షతం.

గిల్లుగిల్లుమను అ.క్రి. గల్లు గల్లుమని మోగు.

గిల్లుపత్త్రి వి. కరపత్త్రం.

గిల్లుమను అ.క్రి. చెవులు గింగుర్లుపోవు.

గిల్వు రూ.చూ. గిలుబు. వి. **1.** వంచన, మోసం ; **2.** దొంగతనం.

గివుక్కట్టు వి. కిటికీ రెక్కలను బంధిస్తూ గుండ్రంగా తిరగడానికి వీలుగా అమర్చబడే చిన్న గడియ.

గివుఱు రూ. గివ్వు. స.క్రి. గీఱు. ఆము. 4.181.

గివ్వు రూ.చూ. గివుఱు. స.క్రి. గివురు, గీరు.

గిసరి వి. సింహం, కేసరి.

గిసుకు రూ. గిసుక్కు. వి. తుమ్మటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. పండి.చ. 2 పు. 168.

గిసుక్కు రూ.చూ. గిసుకు. వి. తుమ్మటంలోని ధ్వనికి అనుకరణం.

గిహిత వి. ఇంటియజమాని.

సం. *గృహస్థ-*. ఇంటి యజమాని ; ప్రా. *గిహ-*.ఇల్లు.

గీ[1] అవ. నింద యందు దీర్ఘాదిమైన ఆమ్రేడిత శబ్దంయొక్క ఆద్యక్షరానికి వచ్చే ఆదేశం. బాలవ్యా.రా.యు. 904 ; ఉ.హరి. 4.132.

గీ[2] వి. ఘంటాధ్వనికి అనుకరణం. భాగ. 9.177.

గీగాడు వి. పెదసీదపిట్ట.

గీగీ వి. కీచుమని, ఝంగుమనే ధ్వన్యనుకరణ శబ్దం.

క. *కీకీ*, కొన్నిపక్షుల అరుపు, కీచుమని అరచు (పంది వలె) ; త. *కీక్కయ్-ఎనల్*. కిచకిచలు.

గీఁక వి. ఘీంకారం, బృంహితం. భాగ. 6.407.

క. *గింకార-*. ఏనుగు ఘీంకారం ;

సం. *ఘింకార-*.బృంహితం.

గీకు స.క్రి. గోటితోగీచు. ద్వి. హరిశ్చ. పూ. 741 పం.; **2.** కత్తి మొ. వాటితో గీరు.

క. గీకు-, గీచు ; కొడ. గిచ్. గుర్తుపడేటట్టు గిల్లు ; తు. కిరుని-గిరుని. గిచ్చు ; త. కీరు. గిల్లు, గీతలుగీయు ; మ. కీఱుక. గిచ్చు, గీతలు గీయు ; కుఇ. గిర్-. గీత, గుర్తు, గిల్లు ; పర్జి. గిర్-. గీత, గుర్తు.

గీచు చూ. గిచ్చు. స.క్రి. **1.** గీయు. ఉ.రా. 1.180 ; **2.** గోకు.

క. గీచు-.గీచు, గీయు, గిచ్చు, చెట్లనుండి పాలు తీయటానికి గాట్లుపెట్టు ; కొడ. గిచ్. గుర్తుపడేట్టు గిల్లు ; తు. కిరుని, గిరుని. గిల్లు ; త. కీరు. గీతలుగీయు, గిలుకు. మ. కీఱుక. గీతలుగీయు, గీచు ; కుఇ. గిర. గీత. గుర్తు ; పర్జి. గిర్.

గీజాడు చూ. గీజు.

గీజు రూ. గిదు. వి. పీకులాట.

సం. గృధ్య-, గృధ్యా. అత్యాశగా కోరటం ; ప్రా. గిజ్ఝ-. తగులుకొను, ఆసక్తమగు ; జై.మహా-. అ.మా. గిజ్ఝ-. కోరు, ఇచ్ఛగించు.

<ప్రా. గిజ్ఝ-

గీజాడు అ.క్రి. పీకులాడు. **గీజుపోరు** రూ.చూ. గిదుపోరు; అ.క్రి. **1.** విరామం లేకుండ జగడమాడు. శుక. 2.456 ; **2.** మిక్కిలి మారాంచేయు. శుక. 3.244.

గీటడఁగించు చూ. గీటు².

గీటడఁగు చూ. గీటు².

గీటడఁచు చూ. గీటు².

గీటణఁగించు చూ. గీటు².

గీటణఁగు చూ. గీటు².

గీటణఁచు చూ. గీటు².

గీటు¹ వి మట్టిగోడ నిర్మాణంలోని దశలను గుర్తించే గీత ; **2.** మూతి గూనమీద పగలగొట్టవలసిన చోటును గుర్తించే గీత ; **3.** కిటికీచెండుమీది గీత ; **4.** ముగ్గుతో గీసిన గీత ; **5.** గీత ; **6.** నుదుటిగీత.

క. గీటు. గీత.

గీటుకొట్టు అ.క్రి. **1.** గీతపెట్టు ; **2.** ఒల్లకుండు. **గీటుపెట్టు** స. క్రి. మేలు కీళ్ళ పరీక్షకై బంగారాన్ని ఒరగంటిపై నొక్కి రాయు. **గీట్లబ్రద్ద** వి. కాగితంమీద గీట్లుపడేట్టు గీసేందుకు ఉపయోగించే కోల. **గీట్లు** వి.బ.వ. చదువు సంధ్యలు.

గీటు² వి. **1.** గర్వం, పొగరు ; **2.** అనాదరం, ఉపేక్ష.

క. కీటు. అనాదరం.

గీటడఁగించు రూ.చూ. గీటణఁగించు. స.క్రి. **1.** చంపు, నశింపచేయు. భాగ. 10 పూ. 1166 ; **2.** ఓడించు, జయించు ; **3.** పొగరణచు. **గీటడఁగు** రూ. గీటణఁగు. అ.క్రి. **1.** చచ్చు, నశించు. భార. మౌసల. 108 ; **2.** పొగరణచు ; **3.** ఓడు. **గీటడఁచు** రూ. గీటణఁచు. స. క్రి. **1.** చంపు. భార. విరా. 5.331 ; **2.** ఓడించు ; **3.** పొగరణచు. **గీటణఁగించు** రూ. గీటడఁగించు. స.క్రి. **1.** చంపు, నశింపచేయు. భార. విరా. 2.135 ; **2.** ఓడించు, జయించు ; **3.** పొగరణచు. **గీటణఁగు** రూ.చూ. గీటడఁగు. అ.క్రి. **1.** చచ్చు, నశించు ; **2.** పొగరణచు ; **3.** ఓడు. **గీటణఁచు** రూ.చూ. గీటడఁచు, స.క్రి. **1.** చంపు ; **2.** ఓడించు ; **3.** పొగరణచు. **గీటునే(బుచ్చు(-పుచ్చు)** స.క్రి. **1.** అనాదరించు, ఉపేక్షించు. భార. విరా. 2.42 ; **2.** పోగొట్టు. భార.శల్య. 2.310. **గీట్పాటు** వి. **1.** దురదృష్టం ; **2.** ఆపద.

గీటుకంప రూ.చూ. గీ్రటుకంప. వి. కళ్ళెంలో ఊడ్చడానికి కందిమండలతో కట్టిన చీపురు.

గీట్పాటు చూ. గీటు².

గీ్రటుకంప రూ. గీటు కంప. వి. కళ్ళెం ఊడ్చడానికి కంది మండలతో కట్టిన చీపురు.

గీట్లబ్రద్ద చూ. గీటు¹.

గీట్లు చూ. గీటు¹.

గీంగ్రురు వి. ప్రతిధ్వని.

గీంగ్రురుమను అ.క్రి. గింగురుమను. వేంక. పంచ. 4.433.

గీఁటించు చూ. గీఁటు.

గీఁటు స.క్రి. **1.** కన్నుగిలుపు. ఉ.హరి. 5.59 ; **2.** మీటు. శృం.నై. 1.17 ; **3.** కొట్టు. భాగ. 9.408 ; **4.** పళ్ళు కొరుకు. సిం.ద్వా. 8.26 ; **5.** చిమ్ము. వాశి.రా. 4.40 ; **6.** చీల్చు. దాశ. 33.

గీఁటించు స.క్రి. (పళ్ళు) కొరుకు. రా.గో.శ. 13.

గీత రూ.చూ. గీఁత. వి. **1.** రేఖ ; **2.** గీయటం ; **3.** అదృష్టం.

గీతగుండంచు వి. జమిలిపోగులతో నేసిన ఒకరకం అంచు. **గీతపని** వి. చెక్కమీదచేసే నగిషీపని. **గీతబద్ద** వి. గట్టితెరపిడతలకు అడుగుగీసే వెదురుబద్ద. **గీతబయటపడు** అ.క్రి. అదృష్టంకలుగు. **గీతబుడ్డి** వి. గీతలుపెట్టిన మట్టి బుడగ. **గీతముగ్గు** వి. వేళ్ళనందుల నుంచి ముగ్గుపిండి వదులుతూ గీసిన సమాంతర రేఖలు. **గీతలదువ్వెన** వి. కుండల నానేటప్పుడు గీతలుగీయటానికి వాడే దువ్వెన. **గీతవేయు** స.క్రి. పాత్రల మొకం దగ్గర అంచుకింద ఒక వేలెడు దూరంలో గోటితో గాని ఇనపబద్దతోగాని గీతలు గీయు.

గీతగోవిందముపాడు అ.క్రి. ఏడ్చు.

సం. గీతగోవింద-. జయదేవుని గ్రంథం, సంగీత ప్రధానమైన గ్రంథం.

<సం. గీతగోవింద-+పాడు (అర్థవిపరి.).

గీది రూ.చూ. గిదియ. వి. గీతపద్యం. ద. హిం.గా. సంపు. 10. గా.సం. 84. క్రి.శ. 1125.

గిదియ రూ. గిది. వి. వృత్తభేదం. ఎత్తుగీతి. కవిజనా. జాత్యధి. 20.

సం. గీతికా. పాట ; ప్రా. గీఇఆ, గీఇ, గిదిఆ. ఛందోవిశేషం, ఆర్యావృత్తభేదం ; పా. గీత, గీతక, గీతిక-. చిన్నపాట.

<ప్రా. గిదిఆ.

గిదు రూ.చూ. గీజు. వి. పీకులాట.

గిదుపోరు రూ. గీజుపోరు. అ.క్రి. పీకులాడు. విక్ర. 3.15.

గిద్దాళ చూ. గీత. వి. నోరు వెడల్పుగాఉండి పొట్టమీద గీత లేసి ఉండే మట్టిపాత్ర.

గీ(త రూ. గీత. వి. 1. రేఖ, గీటు ; 2. గీయటం ; 3. అనాదరం.

గీ(తకట్టియ రూ. గీ(తకట్టె. వి. వడ్లవాడు నాములు తీర్చటానికి ఉపయోగించే పనిముట్టు, కత్తికాను. గీ(తకట్టె రూ.చూ. గీతకట్టియ. వి. వడ్లవాడు నాములు తీర్చటానికి ఉపయోగించే పనిముట్టు, కత్తికాను. గీ(తకత్తి వి. ఈం(ఢవాని కత్తి, గీతగీసే కత్తి. గీ(తగీసేకాలము వి. తాటిచెట్టు నుండి కల్లుతీయటానికి అనువైన కాలం.

గీపెట్టించు చూ. గీపెట్టు.

గీపెట్టు అ.(క్రి. 1. మొరపెట్టు. భాగ. 10 పూ. 468 ; 2. మోగు, ధ్వనిచేయు. పాండు. 3.182 ; 3. ఘీంకారం చేయు. అచ్చ.రా.యు. 322.

గీపెట్టించు స.(క్రి. మొరపెట్టించు. హ.న. 2.19.

గీపుడుచెక్క వి. ఇటుకబెడ్డను కోయటానికి వాడే కొయ్యకత్తి.

గీమాలు స.(క్రి. బతిమాలు, దేవురించు.

గీము వి. 1. ఇల్లు. చంద్రభా. 2.6 ; 2. నివాసం. ఉ.రా. 5.302.

సం. *గృహ*, *గేహ*. ఇల్లు ; (ప్రా. *గిహ*, *గేహ* ; జై. మహా. *గేహ*. ఇల్లు ; అ.మా. *గిహం*, *గేహం*, *గేహ*. ఇంటియజమాని ; పా. *గహ*, *గిహ*, *గిహిన్*. యజమాని.

క. *గెఱు*. ఇల్లు, నివాసం ; మ. *కిరియం*. ఇల్లు.

<(ప్రా. గిహ-.

గీమువేల్పు వి. గృహదేవత, ఇలవేల్పు. అచ్చ.రా.బాల. 102.

గీయు స.(క్రి. 1. చివ్వు, చెక్కు. హర. 2.107 ; 2. గోకు. ఆము. 4.180 ; 3. గంట. మొ. నవి కొడువు మొ. వాటితో రాచు. మను. 4.115 ; 4. అరగదీయు. పాండు. 3.16 ; 5. బలపం మొ. వాటిపై గీచు ; 6. తాడిచెట్టు మొ. వాటిని గీయు.

క. *గీచు*, గీతగీచు ; కొడ. *గిచ్*. గీతలద్వారా గుర్తించు ; తు. *కిరుని*, *గీరుని*-. గీచు ; త. *కిరు* ; మ. *కిఱుక* ; కుఇ. *గిర*. గీత, గుర్తు ; పర్జి. *గిర్*.

గీర[1] వి. 1. గర్వం ; 2. నీరసం.

సం. *గర్వ*-. గర్వం.

గీర[2] రూ. గీరె[2]. వి. 1. బండి నడవడానికి ఆకులతో ఉన్న చక్రం ; 2. దబ్బారాట్నం ఇరుసుకు బిగించిన రేకుచక్రం.

గీర[3] రూ. గిర, గీరు, జీర. వి. 1. నేతలో సన్నగా గీతపెట్టినట్టు వేరే రంగుదారంతో నేయటం ; 2. కమ్మి నేతలో జానెడు పొడుగు చెరగునేసిన తర్వాత పెట్టిన జంటగీరలు.

గీరకట్టు వి. పంకాబట్టీలోని ఇనపపట్టాముక్క.

గీరచెక్క వి. రెండడుగుల పొడుగున్న చెక్కముక్క.

గీరంచుధోవతి రూ.చూ. గోరంచు ధోవతి. వి. గోరంచు పెట్టి నేసిన పంచె.

గీరంచుపంచె వి. గీరంచు పెట్టి నేసిన పంచె.

గీరజగింజలు రూ. చూ. గీరనగింజలు. వి.బ.వ. బాల(క్రీడా బాల్య విశేషం.

గీరవగింజలు రూ. గీరజగింజలు, గీరనంగింజలు. వి.బ.వ. బాల్య(క్రీడా విశేషం. కాశీ. 3.33.

గీరనంగింజలు రూ.చూ. గీరనగింజలు. వి.బ.వ. బాల(క్రీడా విశేషం. కళా. 6.202.

గీరపుల్ల రూ.చూ. గీరుపుల్ల. వి. నేతనేసేటప్పుడు చెదిరిన పోగుల్ని సాపుచేసే పుల్ల.

గీరలంచు రూ. గీర్లంచు. వి. వరుసగా గీతపడేట్టు నేసిన అంచు.

గీరలువిడుచు రూ. గీర్లిడుసు. స.(క్రి. గీరలు పడేట్టు నేయు.

గీరా చూ. గిరదా. వి. గిరజా.

గీరు రూ.చూ. గీర[3]. వి. 1. నేతలో సన్నగా గీత పెట్టినట్టు వేరే రంగుదారంతో నేయటం ; 2. కమ్మినేతలో జానెడు పొడుగు చెరగునేసిన తర్వాత పెట్టిన జంటగీరలు.

గీరుకత్తి వి. కలపపుల్లలు చీల్చి సాపుచేసే కత్తి.

గీరుపుల్ల రూ. గీరపుల్ల. వి. నేతనేసేటప్పుడు చెదిరినపోగుల్ని సాపుచేసే పుల్ల.

గీరె[1] వి. మోటబావిగిలక.

గీరె[2] రూ.చూ. గీర[2]. వి. బండి నడవటానికి ఆకులతో ఉన్న చక్రం.

గీర్నామము రూ.చూ. గీఱునామము. వి. గోటితో గీరి తీర్చే బొట్టు. ఇందు. 1.20.

గీర్బొట్టు రూ. గీఱుబొట్టు. వి. గీరునామం. శృం.నై. 7.63, హర. 5.140.

గీర్లంచు రూ.చూ. గీరలంచు. వి. వరసగా గీతలు పడేట్లు నేసిన అంచు.

గీర్లిడుసు రూ.చూ. గీరలు విడుచు. స.(క్రి. గీరలు పడేట్టు నేయు.

గీఱ వి. గీత, రేఖ. వరాహ. 3.92.

క. *గెఱు*-. గీత, గుర్తు, రేఖ.

గీఱు అ.(క్రి. నాటు, గుచ్చుకొను. భార.భీష్మ. 2.398. స.(క్రి. 1. ఛేదించు. ఉ.హరి. 1.148 ; 2. భేదించు. నృసింహ. 1.95 ; 3. (పళ్ళతో) చీకు. ఆము. 6.17 ; 4. దువ్వు. హంస. 1.17 ; 5. గోకు.

కొడ. *కిర్*. చించు, చీల్చు ; తు. *కిరుని* ; త. *కిరు*. చించు, ఛేదించు, కోయు ; మ. *కిఱు*. పీలిక, తునక ; తొ. *కిర్*-. చింపు.

గీఱుకొను స.(క్రి. 1. గీరు ; 2. గోకు. గీఱుగాజు వి. ఒక విధమైన గాజు. గీఱుడు వి. 1. గోకుడు ; 2. ఛేదనం. గీఱునామము రూ. గీర్నామము. వి. గోటితో గీరి తీర్చే బొట్టు. విజయ. 3.13. గీఱుబొట్టు రూ.చూ. గీర్బొట్టు. వి. గీరునామం.

గీతెత్తు చూ. గీర[1]. అ.(క్రి. దిమ్మతిరుగు.

గీలు అ.(క్రి. (స్రవించు, కారు. ఆము. 4.

గీలుకొను రూ. గీల్కొను. అ.(క్రి. అభిముఖమగు.

గీల్కొను రూ.చూ. గీలుకొను. అ.(క్రి. అభిముఖమగు.

గీలుకొలుపు రూ.చూ. కీలుకొలుపు. స.(క్రి. 1. పుష్పాదుల్ని ధరించు ; 2. పొందించు.

గీల్కొను చూ. గీలు.

గీల్కొలుపు రూ.చూ. కీలుకొలుపు. స.(క్రి. 1. పువ్వులు మొ. వాటిని పెట్టుకొను ; 2. పొందించు.

గీవు రూ.చూ. గిరవు. వి. 1. కుదువ, తాకట్టు ; 2. కానుక, ఉపాయనం.

గీస వి. వాటా, సగం వంతు.
గీసర వి. ఒకవిధమైన లేడి.
గుంయ్యిమను అ.క్రి. 1. సొమ్మసిల్లు ; 2. అధికారం తగ్గు.
గుక్క రూ.చూ. గ్రుక్క. వి. 1. నోరు పట్టినంత ద్రవం ; 2. శ్వాసకు శ్వాసకు మధ్య ఉన్న కాలం.
గుక్కత్రిప్పుకొను అ.క్రి. ఆశ్వాసం పొందు. గుక్క విలువు అ.క్రి. 1. గుక్కపట్టు, శ్వాసబిగించి ఏడ్చు ; 2. ఊపిరి తిరగకుండా బిగపట్టు. గుక్కపట్టు రూ. గుక్క బట్టు. అ.క్రి. 1. గుక్కనిలువు, శ్వాసబిగించి ఏడ్చు ; 2. ఊపిరి తిరగకుండా బిగపట్టు. గుక్కబట్టు (-పట్టు) రూ.చూ. గుక్కపట్టు. అ.క్రి. పిల్లలు ఎక్కువగా ఏడ్చు, లేదా ఏడ్చినపుడు ఊపిరాడకుండు. గుక్కమిక్కను అ.క్రి. ఉక్కిరి బిక్కిరి అగు. గుక్కిరిమిక్కిరిలాడు అ.క్రి. ఉక్కిరి బిక్కిరి అగు. గుక్కిలి రూ.చూ. గ్రుక్కిలి. వి. 1. గొంతు ముడి ; 2. గుక్క, గుటక. గుక్కిళ్ళుమింగు రూ.చూ. గ్రుక్కిళ్ళు మింగు. అ.క్రి. సంకోచించు. గుక్కెడు విశ. గుక్కకొలది. < గుక్క + -ఎడు.
గుక్కిరిమిక్కిరిలాడు చూ. గుక్క.
గుక్కిలి చూ. గుక్క.
గుక్కిళ్ళుమింగు చూ. గుక్క.
గుక్కుమిక్కనక అవ్య. పలుకక, నోరెత్తకుండ. శుక. 3.275.
గుక్కుమిక్కుమనకుండా అవ్య. కాదనకుండా.
గుక్కెడు చూ. గుక్క.
గుగ్గళకడవ వి. పెళ్ళిళ్ళలో హోమం చేసేటప్పుడు వాడే మట్టి పాత్ర.
గుగ్గిలపడగ చూ. గుగ్గిలము.
గుగ్గిలపడిగి చూ. గుగ్గిలము.
గుగ్గిలపుచెట్టు చూ. గుగ్గిలము.
గుగ్గిలపుఁజెట్టు చూ. గుగ్గిలము.
గుగ్గిలపుపడిగ చూ. గుగ్గిలము.
గుగ్గిలపొడి చూ. గుగ్గిలము.
గుగ్గిలప్పడిగ చూ. గుగ్గిలము.
గుగ్గిలము వి. 1. గుగ్గులు వృక్షపుబంక. అచ్చ.రా.యు. 438 , 2. గుగ్గులువు, గుగ్గిలం చెట్టు. హంస. 4.11 (Aegiceras Corniculatum).
సం. *గుగ్గుల-; గుగ్గులు-.*
క. *గుగ్గులు, గుగ్గిళ్,* గుగ్గిలం చెట్టు ; త.మ. *కుంగిలియం ;*
< సం. గుగ్గుల-.
గుగ్గిలపడగ రూ.చూ. గుగ్గిలంపడిగె. వి. గణాచార్లకు గుగ్గిలంతో ధూపం వేయడానికి వాడే మట్టిపాత్ర. గుగ్గిల పడిగి రూ.చూ. గుగ్గిలంపడిగె. వి. గణాచార్లకు ధూపం వేయడానికి వాడే మట్టిపాత్ర. గుగ్గిలపుచెట్టు రూ.చూ. గుగ్గిలపుఁజెట్టు. వి. వంటచెరకుగా ఉపయోగపడే ఒకఅంద మైనచెట్టు (Aegiceras Corniculatum). గుగ్గిలపుఁజెట్టు (-చెట్టు) రూ. గుగ్గిలపుచెట్టు. వి. గుగ్గులువు, గుగ్గిలం చెట్టు. గుగ్గిలపుపడిగ రూ.చూ. గుగ్గిలం పడిగె. వి. గణాచార్లకు ధూపం వేయడానికి వాడే మట్టి పాత్ర. గుగ్గిలపొడి వి. గుగ్గిలపుపొడి. గుగ్గిలప్పడిగ రూ.చూ. గుగ్గిలంపడిగె. వి. గణాచార్లకు ధూపం వేయడానికి వాడేమట్టిపాత్ర. గుగ్గిలంపడిగె రూ. గుగ్గిలపడగ, గుగ్గిలపడిగి, గుగ్గిలపుపడిగ, గుగ్గిలప్పడిగ, గుగ్గిళపడిగ. వి. గణాచార్లకు గుగ్గిలంతో ధూపం వేయడానికి వాడే మట్టిపాత్ర.
గుగ్గిలంపడిగె చూ. గుగ్గిలము.
గుగ్గిళ్ళగంప చూ. గుగ్గిళ్ళు.
గుగ్గిళ్ళు రూ. గుగ్గెళ్ళు. వి.బ.వ. అభ్యూషం, ఉడికిన గుగ్గిళ్లు. బహుళా. 5.163.
క. *గుగ్గరి, గుగ్గురి, గుగ్గి.* ఉడికిన అనుములు ; తు. *గుగ్గురి.*
గుగ్గిళ్ళగంప వి. పంటసమయంలో చెల్లించే పన్ను.
గుగ్గిళపడిగ రూ.చూ. గుగ్గిలంపడిగె. వి. గణాచార్లకు గుగ్గిలంతో ధూమం వేయడానికి వాడే మట్టిపాత్ర.
గుగ్గెళ్ళు రూ.చూ. గుగ్గిళ్లు. వి.బ.వ. గుగ్గుళ్ళు, పశువులకువేసే దాణా, ఉడకబెట్టిన దినుసు.
గుంగుకూర వి. నారకోసం పెంచబడే ఒకరకం మొక్క (Hibiscus Cannabinus).
గుంగురు వి. ఎద్దుమెడ మువ్వ, పెద్దసైజుగజ్జె.
గుచ్చం వి. నాలుగు పోగుల ఉన్నిదారం.
సం. *గుచ్ఛ-.* పూలగుత్తి, పొద, సమూహం.
< సం. గుచ్ఛ - (అర్థవివరి.).
గుచ్చలి రూ.చూ. కుచ్చలి. వి. పాలివికూర.
గుచ్చిక్కుడు రూ.చూ. గుత్తిచిక్కుడు. వి. గోరుచిక్కుడు.
గుచ్చు రూ.చూ. గ్రుచ్చు[1]. స.క్రి. కూర్చు, నాటించు.
గుచ్చుకొను స.క్రి. నాటుకొను. గుచ్చుగర్ర (-కర్ర) వి. బద్దె గుచ్చుకర్ర, అచ్చుతికిన తరవాత బద్దెలో పోగులు చెదరకుండా దూర్చిన సన్నబెత్తం.
గుజగుజ వి. 1. గుసగుస. బసవ. 5.51 పం ; 2. గజిబిజి ; 3. తొక్కులాట, గులగుల ; 4. అదుముడు. విశ. బాధించ బడ్డ.
క. *గుజు-.* గుసగుసలకు అనుకరణ శబ్దం ; *గుజుగుజు-.* గుసగుస.
గుజగుజగుంపు వి. 1. గుసగుస. కువ.చ. 4.142; 2. అడావుడి. లక్ష్మీ. వి. 1.114. గుజగుజగుంపుపెట్టు అ.క్రి. అల్లరిపెట్టు. ద్వి. భాగ. 2.38 ప. గుజగుజపడు అ.క్రి. రహస్య మంతనాలాడు. గుజగుజపోవు రూ.చూ. గుజగుజ వోవు. అ.క్రి. రహస్య మంతనాలాడు. గుజగుజయగు (-అగు) అ.క్రి. బాధపడు, గిజగిజలాడు, తహతహలాడు, విలవిల్లాడు, గజిబిజిఅగు. హర. 3.10. గుజగుజరేకులు రూ. గుజగుజతేకులు. వి.బ.వ. బాలికా క్రీడా విశేషం. హంస. 5.155. గుజగుజతేకులు రూ.చూ. గుజగుజ రేకులు. వి.బ.వ. బాలికా క్రీడా విశేషం. దశ. 8.81. గుజగుజలాడు అ.క్రి. 1. గుసగుసలాడు. భార. విరా. 2.146 ; 2. గజిబిజిపడు, తొక్కులాడు. ద్వి. హరిశ్చ. పూ. 223 పం. గుజగుజలు వి.బ.వ. 1. గుస గుసలు ; 2. ఇక్కట్లు. గుజగుజలువోవు (-పోవు) అ.క్రి. గుసగుసలుపోవు, గుసగుసలాడు. భార. విరా. 2.201.

గుజగుజపోవు (-పోవు) రూ. గుజగుజపోవు. అ.క్రి. గునగునలాడు, గునగునలుపోవు. భాగ. 10 ఉ. 376.

గుజగుంపు వి. 1. గునగున. కువ.చ. 4.142. 2. అడావుడి. లక్ష్మీ. వి. 1.114.

గుజగుంపుపెట్టు స.క్రి. అల్లరిపెట్టు. ద్వి. భాగ. 2.38 వ.

గుజరాతి రూ. గుజరీ, గుజ్జరాతి, గుజ్జరి, గుజ్జరీ. వి. 1. ఘూర్జరదేశం. రం. రా. బాల. 73 వ. 17 పం; 2. నాట్యభేదం. ఉ.రా. 4.175; 3. ఘూర్జరదేశభాష. యయా. 1.47.

క. గుజరాథ-. గుజరాత్‌లోని జిల్లా; గుజ్జరి.

సం. ఘూర్జర-. గుజరాత్ రాష్ట్రం.

గుజరావాయిచ్చు అ.క్రి. భరణమిచ్చు.

హిం. ఉ. గుజ్‌రానా, గుజ్‌రాన్. నిర్వాకం; గుజారా. జీవన నిర్వాకం.

<ఉ. గుజ్‌రానా + ఇచ్చు.

గుజరావి రూ.చూ. గుజరాను. వి. వృత్తి, జీవనం.

గుజరాను రూ. గుజరాని. వి. అర్పణం, ఇవ్వటం, సమర్పణ.

హిం. గుజరాన్. గతి, చేరు, ప్రవేశం, నిర్వాహం; ఉ. గుజ్‌రాన్. నిర్వాహం, ప్రవేశం, చేరు; పార. గుజరాన్. ప్రవేశించు, జీవిక, ఉద్యోగం; గుజ్‌రాన్ చన్. బహూకరించు.

<ఉ. గుజ్‌రాన్.

గుజరానుపఱచు రూ. గుజరానువఱచు. స.క్రి. 1. కాన్కఇచ్చు, సమర్పించు, గుజరాయించు. రంగా. చ. 2.85; 2. వెళ్ళ బుచ్చు, దాటించు, ఈగిచేయు. గుజరానువఱచు (-వఱచు) రూ.చూ. గుజరానుపఱచు. స.క్రి. 1. కానుక ఇచ్చు; 2. దాటించు.

గుజరాయించు స.క్రి. 1. గుజరానువరచు, ఈగిచేయు, సమర్పించు, ఇచ్చు. రంగా. చ. 2.146; 2. శిస్తుకట్టు; 3. వెళ్ళబుచ్చు.

హిం. గుజ్‌రానా, గుజరానా-. కడపటం, చేరటం, ఎదుటఉంచు; ఉ. గుజ్‌రానా-. ఎదుటఉంచు.

క. గుజరాయిసు-. ఇచ్చు.

<ఉ. గుజ్‌రా (నా) + -ఇంచు[3].

గుజరి వి. 1. ఒకరకం జాజిపూవు; 2. చీకటివేళ, రాత్రులు తెరిచేఅంగడి, దొంగబజారు.

క. గుజ్జగె. ఒకరకం జాజిపూవు.

గుజరీ రూ.చూ. గుజరాతి. వి. 1. గుజరాతి. శుక. 1.133; 2. సంతచోటు; 3. చీకటివేళ, రాత్రులుతెరిచేఅంగడి, దొంగబజారు; 4. నాట్యభేదం.

గుజస్తా రూ. గుదసా. వి. గతసంవత్సరం. విశ. గడిచిపోయిన, వెనుకటిసాలుకు సంబంధించిన.

హిం. గుజిస్తా-. గడచిన.

ఉ. గుజ్‌శ్తహ్-. గడచిన, వ్యతీతం; పా.గుజాష్తహ్-. పూర్తయిన, గతించిన, భూతకాలం.

<ఉ. గుజశ్తహ్.

గుజాడి రూ. గుజారి, గుజాటి. వి. 1. ధనవంతుడు; 2. అచ్చుకుప్ప.

గుజారతు[1] వి. సంతచోటు.

క. గుజరి-. సాయంత్రం, సంత.

గుజారతు[2] వి. వశం, లోకువ.

గుజారా ప్రత్య. ద్వారా, చేత.

హిం. ఉ. గుజారా. నిర్వాకం, జీవనభృతికైనవృత్తి.

<ఉ. గుజారా.

గుజారి రూ.చూ. గుజాడి. వి. 1. ధనవంతుడు; 2. అచ్చుకుప్ప.

గుజాటి రూ.చూ. గుజాడి. వి. 1. ధనవంతుడు; 2. అచ్చుకుప్ప.

గుజి రూ.చూ. గుది[1]. వి. 1. నూరుతెక్క; 2. దారంనూలు.

గుజికొయ్య వి. గుజిమానులోని రంధ్రాల్లోదూరి దారికడ్డంగా ఉండేకర్ర.

గుజిదూలం వి. కొమరమీద బిగించే పిల్లదూలం.

గుజినీవేళ వి. నలుగురూఒకచోట చేరే సమయం.

గుజిమాను వి. దడివాకిలి ఇరువైపులాపాతిన మాను.

గుజిరీ రూ. గుజిలి. వి. 1. సంతచోటు; 2. చీకటిబజారు, దొంగబజారు.

గుజిరీఅంగడి వి. బజారుస్థలం, సాయంత్రం తెరిచే అంగడి, దొంగబజారు.

గుజిలి రూ.చూ. గుజిరీ. వి. 1. సంతచోటు; 2. చీకటిబజారు, దొంగబజారు.

గుజిలీబజారు చూ. గుజిలి. వి. నిత్యావసరాలకు కావలసిన సామాను అమ్మే అంగడివీథి.

గుజివర్లు వి.బ.వ. తెలంగాణాలో వండే ఒకరకం వర్లు.

గుజురు రూ. గిజరు, గిజురు. వి. 1. పేశం, బేశం; 2. విత్తనం, గింజ, గుంజు, గుజ్జు, గిజురు.

క. కుసురి, కుసురు. గుజ్జు; తు. కుసి.

గుజ్జంగి రూ.చూ. గొజ్జంగ. వి. సుగంధతైలం కోసంపెంచే ఒకరకం గడ్డిమొక్క.

గుజ్జన చూ. గుజ్జు[2]. విశ. పసిపిల్లలకు సంబంధించిన.

గుజ్జనగుళ్లు రూ.చూ. గుజ్జెనగూళ్లు. వి.బ.వ. గుజ్జెనగూళ్ళు. గుజ్జనగూడు పిరతలు చూ. గుజ్జు[2]. వి.బ.వ. ఆడపిల్లలు ఆడుకొనే చిన్నసైజు మట్టిగురిగలు. గుజ్జనగూళ్లు రూ.చూ. గుజ్జెనగూళ్లు. వి.బ.వ. 1. బాలికలు బొమ్మలుపెట్టి ఆడుతూ వండే వంటకం. యయా. 3.157; 2. బాల్యక్రీడా విశేషం.

గుజ్జరాతి రూ.చూ. గుజరాతి. వి. 1. ఘూర్జరదేశం, గుజ్జరి; 2. ఘూర్జర దేశభాష; 3. నాట్యభేదం.

గుజ్జరి రూ.చూ. గుజరాతి. వి. 1. రంగుల్లో ఒకటి. కవిక. 3.195; 2. రాగభేదం. ప్రబంధ 95; 3. ఘూర్జరదేశం. ఉ. రా. 6.160. వి.బ.వ. ధాన్యవిశేషం. ప్రబంధ. 112.

గుజ్జరిదుముకు వి. మల్లయుద్ధవిశేషం. గుజ్జరివాడు వి. ఘూర్జరదేశస్థుడు. ఆం. భా. 2.103.

గుజ్జరీ రూ.చూ. గుజరాతి. వి. 1. ఘూర్జరదేశం; 2. రంగుల్లో ఒకటి; 3. రాగభేదం.

గుజ్జలిపార వి. పికాసిపార, మన్నుతవ్వడానికి, చెట్లునరకడానికి

ఉపయోగించే పనిముట్టు.

గుజ్జు[1] వి. 1. కోడెదూడ. భార. శాంతి. 4.40 ; 2. పొట్టి కొయ్య. ఆం. భా. 2.233 ; 3. పొట్టిఎద్దు. విశ. పొట్టి. భార. అను. 5.104.

సం. కుబ్జ- ; ప్రా. కుజ్జ-.

క. గుజ్జు. పొట్టిదనం ; కొడ. కుర్స్ ; త. కుఱళన్. పొట్టివాడు, మరుగుజ్జు ; మ. కుఱుక, కుఱళన్.

<ప్రా. కుజ్జ-.

గుజ్జుకొమ్మ వి. పొట్టికొమ్మ. గుజ్జుకొమ్ములు వి.బ.వ. వెనక్కువాలి కొనలుకలిసిన కొమ్ములు. గుజ్జుది విశ. పొట్టిది. గిడసది. గుజ్జు(దనము (-తనము) వి. కుబ్జత్వం. గుజ్జుపొట్ల వి. పొట్టికాయలు కాచేపొట్ల. గుజ్జుప్రాలు వి. ఒకజాతిబియ్యం. గుజ్జుమామ వి. పొట్టిచెట్టు. గుజ్జుమామిడి వి. పొట్టిరకం మామిడి, రాజాత్రం. పి. శకు. 4.4. గుజ్జుముగరం వి. పొట్టిగాఉన్న కొయ్యస్తంభం. గుజ్జుమెఱకరి వి. పొట్టి, వడుగు, వామనుడు. గుజ్జుమొలకలు వి.బ.వ. ఒకజాతిమోటు వడ్లు. గుజ్జురోక వి. పొట్టిగాఉండే రాకబద్ధ. గుజ్జువాఁడు వి. పొట్టిదేవుడు, వామనుడు, గణపతి. గుజ్జువేలుపు రూ. చూ. గుజ్జువేల్పు వి. విఘ్నేశ్వరుడు. రామలిం. శ. 1. గుజ్జువేల్పు రూ. గుజ్జువేలుపు. వి. విఘ్నేశ్వరుడు. భీమ. 3.184. గుజ్జువేల్పుతండ్రి వి. శివుడు. గుజ్జుపైదోడు వి. కుమారస్వామి. వ్యు. గణపతితోబుట్టువు.

గుజ్జు[2] రూ. గూజు. వి. 1. కొవ్వు, వస. కాశీ. 3.32 ; 2. అనుకయినరసద్రవ్యం. శ్రీరం.మా. 6.103 ; విశ. చిక్కని. శృం.నై. 6.120 ; 3. మెత్తగా ఉండే పదార్థం.

గుజ్జువారికెడము వి. ఒకరకం కొబ్బరిచెట్టు. గుజ్జునోగిరము వి. వులుసుకలిపిన అన్నం. బసవ. 3.426 వం. <గుజ్జు+ఓగిరము.

గుజ్జు[3] రూ.చూ. గురుజు. వి. 1. కామిరె, నిలువుగుంజ, దోర్న ప్పట్టె కాధారంగా ఉండే నిలువుగుంజ ; 2. కామిరెసిడె (ఏతవమాను)కు ఆధారంగా నేలలో పాతిన నిలువు కొయ్య ; 3. గొర్రు, గుంటక మొ. వాటి దిండులో దూర్చిన కొయ్యముక్క ; 4. కొడతం, ఒంటి వలుగు గుంటకకు నాగల బదులు అమర్చిన రెండడుగుల పొడు గున్న కర్రముక్క ; 5. ఒసి, బండిజల్ల వక్కకు తొలగ కుండా ఉండడానికి బండి చట్రవు నిలువు పట్టెలకు బిగిం చిన కర్ర ; 6. పొగగూడు నిర్మాణంలోని నిలువు ఇటిక.

గుజ్జుగంబం(-కంబం) వి. సిడె (ఏతవమాను)కు ఆధారంగా నేలలోపాతిన నిలువుకొయ్య. గుజ్జుదూలం వి. పిల్ల దూలం, దూలానికి సమాంతరంగా, గుజ్జులమీదవేసే చిన్న దూలం. గుజ్జువరం వి. గూటాలు నాట్లు, మొదలైన వాటితో కూడిన చట్రం. గుజ్జుపీట రూ.చూ. గురుజుపీట. వి. గుజ్జు బరువు, గుజ్జులమీద బిగించిన పీట. గుజ్జుబరువు వి. గుజ్జుల మీద బిగించిన పీట. గుజ్జుబొంద వి. ఒసికర్ర వెయ్య టానికి పారుపట్టెకు తొలిచిన బెజ్జం. గుజ్జులకడ్డీ రూ.చూ. గురుజులకడ్డీ. వి. దొడ్డికడ్డీ. గుజ్జులమీద బిగించే అడ్డకర్ర. గుజ్జులచట్రం వి. గుజ్జులతో కూడిన ఇంటిచట్రం. గుజ్జుల పట్టి వి. డొంకిపట్టి, కోడిపిటల బండికి గలరెండవ దిండు.

గుజ్జులపీఁట వి. గుజ్జులపట్టి, గుజ్జులమోదం, పరంమీద ఉండే వంపు కొయ్యమొద్దు. గుజ్జులమోదం వి. గుజ్జులపీట, పరంమీద ఉండే వంపుకొయ్య మొద్దు. గుజ్జువెన్నెకోమలి వి. దక్కను, కర్ణాటకల్లో పెరిగే ఒక మొక్క, పొదవైన కొమ్మలు కలిగి తెల్లనిపూలుపూస్తుంది (Boerhallia Verticillata).

గుజ్జెకుక్క రూ.చూ. గుర్జికుక్క. వి. కుచ్చికుక్క.

గుజ్జెడ వి. దోనెగాడిలో, బద్దెచువ్వ బిగించటానికి, వల్లకు కట్టిన తాడు.

గుజ్జెన విశ.పసితనవు, బిడ్డలకు సంబంధించిన. వి. ఆకులబుట్ట.

గుజ్జెనగూడు(-కూడు) వి. 1. బాలికలు బొమ్మలుపెట్టి ఆడు కొనేటప్పుడు వండే వంటకం. ఆం.భా. 2,257; 2. బాలిక లాడుకొనే ఒకఆట. గుజ్జెనగూళ్లు రూ. గుజ్జనగుళ్లు, గుజ్జన గూళ్లు. వి.బ.వ. 1. బాలిక లాడుకొనేటప్పుడు గురుగులతో వండిన వంటకం. భాగ. 10 పూ. 1688 ; 2. బాలికల క్రీడా విశేషం. కళా. 6.20 ; 3. నెలల పిల్లలకు అను కూలంగా గుజ్జువలె వండిన వంటకం.

గుజ్జెరికుక్క రూ.చూ. గుర్జికుక్క. వి. కుచ్చికుక్క.

గుంచిప్ప రూ. గుంజిప్ప. వి. గుండ్రంగాఉండే మట్టిచిప్ప.

గుంజ[1] వి. 1. స్తంభం, కట్టుగొర్రు, గూటం. ప్రబంధ. 622 ; 2. రాట్నంయొక్క అవయవం. శుక. 2.416 ; 3. కామిరి.

క. కూచు, కూచ. దూలానికి ఆధారంగా గోడలో పాతిన గుంజ ; గుజ్జు ; తు. గుజ్జి, గుజ్జు. సీటిలో పాతిన గుంజ, లేదా కొయ్య ; త. కూచ్చం. కట్టడంలో ఉపయోగించే చిన్న సైజు గుంజ.

గుంజకేయు స.క్రి. తడిసిన నూలులడీలు, కాని గుంజ అడ్డకట్టెకు తగిలించి పిండు. గుంజగొలుసు వి. పడుగు చాపే టప్పుడు, గురిగుంజకువేసి పడుగేరే కర్రకు తగిలించే ఇనప పనిముట్టు. గుంజలపీట వి. 1. రాట్నం నిలువులు బిగించిన అడుగుపీట ; 2. దబ్బారాట్నం తొక్కుడు పీటకు ఎదమవైపు బిగించిన చిన్న వట్టె ; 3. దబ్బారాట్నం నిలు వులు బిగించిన కింది పీట.

గుంజ[2] వి. పాటల వర్ణపు పూలుపూసే ఒకతీగ. గురివింద తీగ, దీని గింజల్ని స్వర్ణకారులు తూకపు కట్టెలుగా వాడతారు (Abrus precatorius).

గుంజనుసుకు రూ.చూ, గుంజనునుఁగు. స.క్రి. ఎగతాళిచేయు, వి. ఎలుగుగొడ్డాట.

గుంజనుఁగు రూ.చూ. గుంజునునుఁగు. స.క్రి. పరిహాసం చేయు. వి. ఎలుగుగొడ్డాట.

గుంజమ్మ వి. ఒకతిట్టు.

గుంజర వి. తుంగజాతి కలుపుమొక్క.

గుంజలిపెట్టు స.క్రి. దాచు, మరుగుపెట్టు.

గుంజా వి. ఒకవిధమైన రంగు.

సం. గుంజా. గురివెంద.

<సం. గుంజా (అర్థవిపరి.).

గుంజాచీరెలు వి.బ.వ. వస్త్ర విశేషం.

గుంజాటవ వి. 1. వ్యసనం ; 2. ఈగులాట ; 3. ఆరాటం ; 4. ఆవేదన.

నం. గుంజా-. అవ్యక్త మధురధ్వని, తప్పెట. అటన-. తిరగటం.

గుంజాటము చూ. గుంజాటన. వి. లంపటం, తగులం.

గుంజాయించు స.క్రి. 1. వెనుకకు ముందుకులాగు ; 2. సందేహించు.

హిం.ఉ. గుంజాయిస్. అవకాశం.

గుంజాయిషీ రూ. గుంజాయిషు. వి. 1. అవకాశం ; 2. లాభం ; 3. లోపం.

హిం. గుంజాఇశ్-. పీలువట్టటానికి తావు ; మరా. గుంజాయిష్-ఉత్పన్నం, వైభవం ; ఉ. గుంజాఇశ్-. విస్తారం, సామర్థ్యం ; పార. గుంజాయిష్-. సామర్థ్యం, లాభం, అవకాశంగల చోటు ; అర. కుంజాయిష్-. సామర్థ్యం, అవకాశం ;

< ఉ. గుంజాఇశ్.

గుంజాయిషు రూ.చూ. గుంజాయిషీ. వి. అవకాశం, తెరపి.

గుంజి వి. గృహోపకరణాలకు ఉపయోగపడే కలపనిచ్చే అందమైన చెట్టు, చిల్లచెట్టు (Glycormis pentaphylla).

గుంజికొను చూ. గుంజు[1].

గుంజిగాఁడు వి. పనికిమాలినవాడు.

గుంజిప్ప రూ.చూ. గుంచిప్ప. వి. గుండ్రంగాఉండే మట్టిచిప్ప.

గుంజిలి[1] వి. గోపనం, దాపురం ; 2. గుంపులు.

గుంజిలిపెట్టు[1] స.క్రి. 1. గోపనంచేయు, దాచు. వేంక. పంచ. 4.469 ; 2. గుంజిళ్ళుతీయు ; 3. చెప్పిన పనులన్నీ చేయు.

గుంజిలి[2] వి. చేతులుకట్టుకొని రెండు కాళ్ళు చేర్చిపెట్టి కూర్చుండి లేవటం. సాంబ. దేవ. 2.

గుంజిలిపెట్టు[2] అ.క్రి. గుంజిళ్లు తీసేవాడివలె పైకిపోతూ కిందికి వస్తూఉండు. వాల్మీ. 3.81. **గుంజిళ్లు** రూ. గుంజీలు. వి.బ.వ. గిడిగిళ్ళు. **గుంజిళ్లతీయు** అ.క్రి. గుంజీలుతీయు. **గుంజిళ్లపెట్టించుకొనువేల్పు** వి. గణపతి. **గుంజిళ్లపెట్టు** అ.క్రి. గుంజిళ్లతీయు. **గుంజీలు** రూ.చూ. గుంజిళ్లు. వి.బ.వ. గుంజిళ్ళు.

గుంజిళ్లు చూ. గుంజిలి[2].

గుంజీలు చూ. గుంజిలి[2].

గుంజు[1] స.క్రి. 1. బట్టఉతికినట్లు కొట్టు. కాశీ. 3.157 ; 2. ఉతుకు. భోజ. 4.145 ; 3. (వల మొ. వాటిని) జాడించు. కాళ. 4.96 ; 4. లాగు. హరిశ్చ. 4.162.

క. గుంజు. లాగు ; గోం. గుంజానా.

గుంజికొను స.క్రి. లాగికొను, అంకించు. **గుంజుకపోవు** అ.క్రి. బక్కటిల్లు. స.క్రి. పట్టుకొనిపోవు. **గుంజుకొను** స.క్రి. 1. లాగుకొను ; 2. రోషపడు. **గుంజుడుగొయ్య(-కొయ్య)** వి. కట్టుడు కొయ్య, మిడిగూటానికి వేసిన నేతమోకు, పదుక్కు అడ్డురాకుండా తగిలించటానికి పాతిన గూటం. **గుంజుడుబావి** వి. చేదుడుబావి. చుట్టుగోడఉన్న బావి. **గుంజుమనుకు** రూ.చూ. గుంజునుసుఁగు. స.క్రి. గేలిచేయు. వి. ఎలుగుగొడ్డాట. **గుంజుమసుఁగు** రూ. గుంజనుసుకు, గుంజమనుఁగు, గుంజునుసుకు. స.క్రి. పరిహసించు. వి. ఎలుగుగొడ్డాట **గుంజుపిట్ట** వి. 1. పిల్లలదాజు ; 2. ఒక జాతి పక్షి. **గుంజుపిడి** వి. లాగడానికి వీలయ్యేపిడి. **గుంజులాడు** అ.క్రి. పెనగులాడు, లాగులాడు, అల్లిబిల్లికొను.

గుంజు[2] చూ. గుజ్జు[2]. వి. 1. ఈతచెట్టు, తాడిచెట్టు మొ. వాటి మొవ్వ. కాళ. 3.151 ; 2. తాళపేశం, బుర్రగుంజు. ఆం.భా. 2.77 ; 3. పళ్ళు మొ. వాటిలో ఉండే గుజ్జు ; 4. మెదడు.

గుటక రూ.చూ. గుటుకు. వి. 1. ఒకసారి నోటపోసుకొని మింగే నీళ్ళులోనగువాటి కొలది ; 2. ఒక్కసారిగా మింగటం.

గుటకలుమ్రింగు అ.క్రి. గుటకలువేయు, ఉవ్విళ్ళూరు. **గుటకలువేయు** అ.క్రి. ఉవ్విళ్ళూరు, తమకించు, ఎంతో ఆశించు.

గుటకాయస్వాహాచేయు స.క్రి. అపహరించు, మింగివేయు.

'గుటక' శబ్దాన్ని సంస్కృత పదంగా భావించి 'నమః స్వస్తిస్వాహాస్వధాలం వషడ్యోగాచ్చ' (2-3-16) అనే సూత్రప్రకారం 'గుటకాయస్వాహా' అని కల్పించారు.

గుటగుట[1] రూ. ఘుటఘుట. వి. 1. వ్యాఘ్రం, భల్లూకం. వరాహం మొ. చేసే ధ్వని విశేషానికి అనుకరణం. వరాహ. 7.80 ; 2. అన్నం ఉడకటం, నీళ్ళు తాగటం మొ. వాటి ధ్వనికి అనుకరణం.

క. కుడుకు, గుటుకు, గుటుకు, గుటక ; కొడ. గుడర్స్. గుటక ; తు. గుటుక, గుటుకు ; త. కుడుకుడు. గుటగుట ; తొ. కొడ్క్-. ధ్వన్యను.

గుటగుటమను అ.క్రి. సంకోచం కలుగు. **గుటగుటలు** వి.బ.వ. 1. వ్యాఘ్రాదుల ధ్వనికి అనుకరణం. వరాహ. 3.26 ; 2. పెద్దరికపు మాటలు. మను. 5.16 ; 3. గుడగుడలు.

గుటగుట[2] వి. అవమానం.

గుటాయించు స.క్రి. కొయ్య సాధనాలతో మెల్లగా కొట్టు, బాదు.

గుటిక వి. నీటమునిగి లేవటం, బుటక.

గుటికె వి. పికాసి, మరమగ్గంనాడెను, ఒక సొరుగులో నుంచి మరొక సొరుగులోకి నెట్టటానికి సొరుగులోకి వచ్చిన నాడెను నిలవటానికి అమర్చిన కొయ్యగిలక.

నం. గుటికా-. గుండ్రటివదార్థం.

< నం. గుటికా. (అర్థవిపరి.).

గుటికెతాడు వి. పికాసితాడు, మగ్గంపికాసికి బొమ్మకూ కట్టిన దారం.

గుటుకు రూ. గుటక, గుటుక్కు, గుడుక్కు. వి. మింగేటప్పుడు అయ్యేధ్వనికి అనుకరణం. హర. 6.69.

క. కుటుకు, గుటుక, గుటుకు. గుటక ; కొడ. గుడక్స్ ; తు. గుటుక, గుటుకు ; తొ. కుడ్క్.

గుటుకుగుటుకు రూ.చూ. గుటుగుటుకు. వి. తాగటంలోనూ, మింగటంలోనూ అయ్యేధ్వనికి అనుకరణం.

గుటుకుమనుచుమ్రింగు స.క్రి. ఒక గుక్కతో మింగు.

గుటుక్కున చూ. గుటుక్కు.

గుటుక్కు రూ.చూ. గుటుకు. వి. మింగటం, తాగటంలో అయ్యేధ్వనికి అనుకరణం. నరస. 5.130.

గుటుక్కుమ అ.క్రి. చచ్చు, కీటడగు ; స.క్రి. నమలకుండ మింగు. గుటుక్కున అవ్య.ద్రు. ఒక్కగుక్కలో. గుటుక్కు మను అ.క్రి. చచ్చు.

గుటుగుటుకు చూ. గుటుకు. రూ. గుటుకుగుటుకు. వి. తాగటం లోనూ, మింగటంలోనూ అయ్యేధ్వనికి అనుకరణం. భాగ. 10 పూ. 225.

గుట్కటిక వి. జొన్న సంగటిచేయడానికి వాడే మట్టిపాత్ర.

గుట్ట[1] రూ. కుట్ట[1]. వి. 1. ఉవలరాశి, రాతిగుట్ట. రామాభ్యు. 7.122; 2. పర్వతం. చంద్రాంగ. 2.45; 3. రాశి, పోగు. దశా. 6.137 ; 4. మోటబావి, కుంట మొ. వాటినుంచి నీళ్ళుతోడి పోసేవైపు ఎత్తుగా కట్టినకట్ట.

క. గుడ్డ, గుడ్డు. పర్వతం; కొడ. గుడ్డె. రాశి ; తు. గుడ్డె. కొండ ; కొంఠ. గుడ్డె. రాశి, కుప్ప ; గుట్టు, గుత్తి, మిట్ట.

సం. గోత్ర-. పర్వతం ; ప్రా. కోడ.

గుట్టకూలు అ.క్రి. 1. ఒక్కమ్మడికూలు, చచ్చు, గుట్టగాపడు, పూర్తిగా పడిపోవు ; 2. పాడుచేయు. గుట్ట కూల్చు స.క్రి. చంపు, నశింపచేయు, పాడుచేయు. గుట్ట జాలు వి. కొండవాగు, సెలయేరు. గుట్టపొదలు వి.బ.వ. మెట్టమీది పొదలు. గుట్టరాతు వి. ఉత్తరాతు, గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి. గుట్టవరద వి. కొండవాగు, సెలయేరు. గుట్టవఱ్ఱు వి. కొండవాగు, సెలయేరు. గుట్టవాగు వి. కొండవాగు, సెలయేరు.

గుట్ట[2] విశ. భీరువు, ఆకుకువాడు. ఆం.భా. 3.53.

గుట్టిచ్చు చూ. గుట్టు.

గుట్టీక చూ. గుట్టు.

గుట్టు వి. 1. మోసం, వంచన. యయా. 3.123 ; 2. ధైర్యం. రాజ.చ. 3.73 ; 3. రహస్యం. దశా. 7.60 ; 4. ఆయం, జీవస్థానం.

క. గుట్టు. రహస్యం, లోపలి ఆలోచన, సొంత విషయాలు ; కొడ. గుట్టి. రహస్యం ; తు. గుట్టు. రహస్యం ; త. కుట్టు. రహస్యం ; తె. కుట్. రహస్యం.

గుట్టిచ్చు స.క్రి. మర్మం తెలుపు. గుట్టీక అవ్య. మనసు లోని బాధ ఇతరులకు తెలియనీక. పాండు. 3.24. గుట్టుకీడు వి. గూఢ శత్రువు. ఆము. 4.250. గుట్టుకోల్పడు అ.క్రి. బయట పడిపోవు, కొంచెపడు, పారి. 1.127. గుట్టుగైకొను(-కైకొను) స.క్రి. రహస్యం ఎరుగు. గుట్టుచప్పుడు కాకుండా క్రి విశ. రహస్యంగా, ఎవరికీ తెలియకుండా. గుట్టుచెడు అ.క్రి. ధైర్యంచెడు. రాజవా. 5.32. గుట్టువఁబోవిచ్చు స.క్రి. ఊరకే అల్లరి లేకుండా వదిలిపెట్టు. నిరంకు. 3.15. గుట్టుపట్టు వి. హృదయం, గుండె. ఉ. హరి. 4 44. గుట్టుబిట్టాడు అ.క్రి. క్రక్కదలు, మిక్కిలి కదలు. గుట్టుమట్టు వి. లోతుపాతు, రహస్యం, ఆంతర్యం. గుట్టుఁబేరు(-పేరు) వి. రాజమంత్రం బయటపడటం. ఆము. గుట్టుపీడు అ.క్రి. బయల్పడు. రాజ.గో. 2.68. గుట్టుపాకిరి వి. ప్రతివాది యొక్క సాక్ష్యమంతా పొందివుండి రహస్యంగా విన్న సాక్షి.

గుగ్రాయి వి. 1. కండెరాయి, ఇది 'మేగ్నటైట్' అని సాంకేతికంగా పిలవబడే నల్లని ఇనప ఖనిజంతో కలిసిన క్వార్ట్జ్ రాయిభేదం ; 2. ఉత్తరాతు, గోడల కట్టుబడికి పనికి వచ్చే రాయి.

గుడ వి. ఉన్నిదారం ఉండ, రంగు అద్దిన ఉన్నిదారం కట్ట.

గుడక రూ. కుడక. వి. 1. టెంకాయచిప్ప, కొబ్బరిచిప్ప, కొబ్బరిపెంకు ; 2. అల్చిప్ప, ఉగ్గుచిప్ప.

క. కుడికె. కర్ర లేదా మట్టి లేదా లోహం పాత్ర ; తు. కుడిక్క, కుడుక, కుడ్కె. మట్టిపాత్ర ; త. కుటుక్కై. కొబ్బరిచిప్ప ; కుటువై. చిన్న మూలికలపాత్ర ; మ. కుటుక్క, కుటుక, కుటువ. చిన్న పాత్ర ;

పో.చూ. సం. గుడక-. ఉండ, కబళం.

గుడగుడ వి. 1. ఉడకటంలోనూ, తాగటంలోనూ అయ్యే ధ్వనికి అనుకరణం. పిం.ద్వా. 8.188 ; 2. కడుపులో అయ్యేధ్వని.

గుడగుడలాడు అ.క్రి. 1. గునగునలాడు, గుణగుణలాడు; 2. అజీర్తితో కడుపులో గూంద్రించు. < గుడగుడ + -లు + ఆడు.

గుడపాలతీగ వి. కొండలమీద పెరిగే ఒక తీగ (Aganosama Caryplylcata).

గుడబండి వి. పిల్లలు ఆడుకొనే బండి.

గుడమతీగె వి. ఒక నన్ననితీగె. (Vitisadenta).

గుడవ వి. కడవ.

గుడా[1] వి. కొబ్బరిచిప్ప మట్టిగొట్టం పెట్టి చేసిన హుక్కా.

గుడా[2] చూ. గుడిగుడీ. వి. హుక్కాగొట్టం, హుక్కాపొడి వేసే జాడి.

గుడాకి రూ.చూ. గుడాకు. వి. 1.కొబ్బరిచిప్ప ; 2. మట్టిగొట్టం పెట్టి చేసిన హుక్కా.

గుడాకిచిలిమి వి. కొబ్బరిచిప్ప మట్టిగొట్టంపెట్టి చేసిన హుక్కా.

గుడాకు రూ. గుడాకి, వి. బెల్లంతో మర్దించిన పొగాకు, తంబాకు. పార్వ. 2.98.

క. గుడాకు. పొగాకు ; త. కుడుకుడా.

గుడాకుపొంగ వి. కొబ్బరిచిప్ప, మట్టిగొట్టంపెట్టి చేసిన హుక్కా.

గుడాటికాపు వి. కాపుల్లో (రెడ్లలో) ఒకతెగ.

గుడాణము రూ. గుడాణి. వి. చిన్నమూతి బాన, కూజా.

క. గుడాణ. మజ్జిగను చిలికే మట్టికుండ, నీళ్ళ మట్టి కడవ, ధాన్యం పాత్ర.

< క. గుడాణ.

గుడాణి రూ.చూ. గుడాణము. వి. సుమారు బస్తా ధాన్యం పట్టే మట్టిపాత్ర.

గుడాంబ వి. బెల్లం పొగాకు మొదలైనవి దంచి ముద్దగాచేసి హుక్కా తాగటానికి ఉపయోగించేది.

గుడారము రూ.చూ. గూడారము. వి. 1. పటకుటీరం, బట్టతో ఏర్పరచిన డేరా, ఇల్లు. చంద్రాంగ. 1.76 ; 2. గుడారం వలె ఉండే చెవిభాగం. ఆం.భా. 3.54.

గుడారమెత్తు అ.క్రి. వెనుతిరుగు, తోకముడుచు, వెళ్ళి పోవు < గుడారము + ఎత్తు.

గుడారమెత్తు చూ. గుడారము.

గుడారి వి. నీరు ప్రవహించే దోనె, మోట బొక్కెన, కుమ్మరించిన పీళ్ళుపోయేదారి లేదా కాలవ.

గుడారు రూ.చూ. గూడారము. వి. **1**. వస్త్రగృహం, డేరా. శుక. **1**.100 ; **2**. చెవిభాగం.

గుడారులు రూ. గుడార్లు వి.బ.వ. ఎర్రపట్టు గుడారాలు. గుడార్లు రూ.చూ. గుడారులు. వి.బ.వ. ఎర్రపట్టు గుడారాలు.

గుడార్లు చూ. గుడారు.

గుడాలవంగి చూ. గుడాలు.

గుడాలు వి.బ.వ. **1**. గుగ్గిళ్ళు, చుండలు ; **2**. ఉండ్రాళ్ళు.

గుడాలవంగి వి. దోరగా పండిన గింజ.

గుడి వి. **1**. ఒకవిధమయిన గుడారం. కు.సం. 10.104 ; **2**. గుండ్రంగా ఉండే గీత. శృం.నై. 2.38 ; **3**. 'ఇ'కార చిహ్నం. అప్ప. 3.34 ; **4**. దేవాలయం. ఆం.నా.సం. 1.26 ; **5**. పరివేషం. ఆం.భా. 1.82 ; **6**. వర్తుల దేవాలయం. ఆం.భా. 2.16 ; **7**. పారశాల ; **8**. ఆడుగురి ; **9**. కొలికి, అనుపోసి ఒకటిపైకి ఒకటి కిందకి వచ్చిన రెండుపోగుల దారం ; **10**. కుప్ప, గుట్ట ; **11**. తిప్ప, తిన్నె.

క. *గుడి*. వృత్తం, గిరి ; కొడ. *కుడ్ జొల్*-పాక, స్నానాలగది. తు. *గుడి*. చిన్నగుడి ; త. *కుటి*. ఇల్లు, కుటుంబం, పట్టణం ; మ. *కుటి*. ఇల్లు, గుడిసె, కుటుంబం, భార్య, జాతి ; కుఇ. *గుడి*. ఇంటిమధ్య గది, ఉండేగది ; పర్జి. *గుడి*. దేవాలయం ; గ్రామ విశ్రాంతి మందిరం ; కొలా. *గుడి*. దేవాలయం ; గ. *గుడి*. దేవాలయం ; కురు. *కుడ్యా*. చిన్నపాక, ఒక పెద్ద ఇంటితో సంబంధించిన చిన్నఇల్లు ; మాల్తో. *కుడ్య*. పొలంలో ఉండే గుడిసె ; బ్రా. *గుడి*, *గుడ్డి*. గుడిసె ;

పో.చూ.సం. *కుటీ*-. గుడిసె.

<మూ.ద్రా. కుట్.

గుడికట్టు వి. **1**. గ్రామం నాలుగు దిక్కుల ఎల్లలఏర్పాటు. హంస. 4.29 ; **2**. సూర్యచంద్రుల చుట్టును ఏర్పడిన గాలిగుడి ; **3**. దేవాలయాల్లో ధన నిక్షేపాలున్నచోట్లు తెలిపే పుస్తకం ; **4**. దేవాలయానికి సంబంధించిన నియమాలు ; **5**. గుడిసేవకులు ; **6**. ఉమ్మడి ; **7**. గ్రామం యొక్క ఆయకట్టు లేక గ్రామంలో దేవాలయం నిమిత్త మీాయబడిన భూమి ; అ.క్రి. పరివేషమేర్పడు. **గుడికిముద్రవేసికొను** అ.క్రి. బ్రహ్మచారిణిగా ఉండు. ప్రబంధ. 654. **గుడికొంగ** వి. పక్షివిశేషం. **గుడికొను** రూ.చూ. గుడిగొను. అ.క్రి. **1**. వ్యాపించు, కమ్ము. పాంచాలీ. 2.68 ; **2**. ఉబుకు, పైకివచ్చు. సారంగ. 3.164 ; **3**. అతిశయించు. ఉ.రా. 8.72 ; **4**. గుండ్రంగా తిరుగు. ఉ. హరిశ్చ. 2.126 ; **5**. ఎక్కువగు, అలుముకొను. త. *గుడికొళ్*. **గుడికొయ్య** వి. గుడిసేవకుడు, గుడికొలువుగాడు. **గుడిగుడిగంటలు** వి.బ.వ. బాలక్రీడావిశేషం. **గుడిగొను (-కొను)** రూ. గుడికొను. అ.క్రి. వ్యాపించు. శాళ్వ.సం. 7.273 ; **గుడిచాటుకాఁడు** వి.పనిచేయనివాడు, గుడినీడ చల్లగా ఉంటుందని అక్కడే పడిఉండేవాడు. ద్వి. హరిశ్చ. ద్వితీ. 1706 పం. **గుడిచుట్టు** అ.క్రి. **1**. మండలాకారంగా తిరుగు. భాగ. 6.236 ; **2**. గుఱ్ఱం మండలకారంగా తిరుగు. వి. **1**. పరివేషం ; **2**. అశ్వమండలాకారగతి ; **3**. సూర్యచంద్రుల చుట్టూ ఏర్పడే మండలం. **గుడిచేటి** రూ. గుడిసేటి. వి. **1**. దేవదాసి ; **2**. లంజ. వ్యు. గుడిపరిచారిక. **గుడిజెల్ల** వి. మత్స్యవిశేషం. **గుడితిరుగుకొను** రూ.చూ. గుడిదిరుగుకొను. అ.క్రి. గుండ్రంగాతిరుగు. **గుడిత్రిప్పు** అ.క్రి. **1**. గుఱ్ఱాన్ని గుండ్రంగా తిప్పు ; **2**. గుండ్రంగా తిప్పు. **గుడిదిరుగు(-తిరుగు)** అ.క్రి. గుండ్రంగా తిరుగు. **గుడిదిరుగుకొను** రూ. గుడితిరుగుకొను. అ.క్రి. గుండ్రంగా తిరుగు. జైమినీభా. 5.35. **గుడిదొమ్మ** వి. ఒకరకం జబ్బు, గుండెల్లో గుడ్లుగుడ్లుగా పుండు పెరుగటం, మాదకావచ్చు. **గుడినుండి గుడిత్రాళ్లగోయు(-కోయు)** స.క్రి. ఒకరి ఆశ్రయంలో ఉంటూ వారికే అపకారం తలపెట్టు. **గుడినుండి గుడిరాళ్లతీయు** అ.క్రి. కృతఘ్నుడగు. పాండు. 3.68. **గుడివళ్లి కూటము** వి. **1**. పాఠశాల; **2**. గుడి. **గుడిపాడుచిక్కు** అ.క్రి. సర్వశూన్యమగు, పాడయిపోవు. కాశీ. 5.267. **గుడిపాత్ర** వి. గుడిసాని. **గుడిపాము** వి. ఇల్లువదలని వ్యక్తి. **గుడిభోగము** వి. దేవుని కైంకర్య వ్యయాలకు ఇచ్చిన దేవభోగం. **గుడిమణియము** వి. **1**. గుడిపెత్తనం, స్థానపత్యం ; **2**. గుడి అధికారి, స్థానపతి. **గుడిమండపము** వి. దేవాలయ మండపం. **గుడిమాని** వి. దేవాలయ సేవకుడు. **గుడిమాన్యం** వి. దేవదాయం. **గుడిముద్రవేసికొను** అ.క్రి. బ్రహ్మచారిణిగాఉండు. శుక. 2.506. **గుడివడు(-పడు)** అ.క్రి. గుండ్రనగు, ప్రదక్షిణించు. అష్టమ.క. 2.88. పు. 12 పం. **గుడివడుఁగు** వి. గుడి పూజారి, అర్చకుడు, తంబళి. **గుడివ్రిత్తి** వి. దేవుని కైంకర్య వ్యయాలకై ఇచ్చిన దేవ భోగం. **గుడిసాని** వి. దేవదాసి, దేవాలయంలో ఆటపాటలు జరిపే భోగం స్త్రీ. ద.హిం.శా. సంపు. 6. శా.సం. 200. **గుడిసేటి** రూ.చూ. గుడిచేటి. వి. **1**. దేవదాసి ; **2**. లంజ. **గుడిసేటిలంజ** వి. కులట. **గుడ్లు** వి.బ.వ. దేవాలయాలు ; విప్పర్ల శాసనం. క్రీ.శ. 633.63.

<గుడి + -లు.

గుడిగ వి. చిన్న మట్టిపాత్ర.

గుడిగి వి. మోకాలివరకు తొడిగికొనే వస్త్ర కవచం, లాగు, నిక్కరు.

క. *గుడిగి*-. షరాయి ; *గుడిచల్లా*.

గుడిగుడి[1] విశే. **1**. అల్పమైన. ద్వి. హరిశ్చ. ఉ. 177 పం ; **2**. పొంగివచ్చేది.

గుడిగుడికన్నీరు వి. బొటబొటరాలే కన్నీరు.

గుడిగుడి[2] చూ. గుడుగుడుపొంగ. వి. పొగాకుగొట్టం.

గుడిగుడికుంచములు వి.బ.వ. ఒక బాలక్రీడ, అందలాలు. ధ్వన్యను.

గుడిగుడిగుంజము రూ.చూ. గుడుగుడుగుంచము. వి. బాలక్రీడా విశేషం, గుడుగుడు కుంచాలు.

గుడిగుడి వి. హుక్కాగొట్టం, హుక్కాపొడివేసే జాడీ. సింహ. శ. 20. రంగా.చ. 2.85.

హిం. *గుడ్‌గుడ్*-హుక్కా గొట్టంనుండి వచ్చే పొగ ;

గుడ్ గుడీ-. హుక్కా గొట్టం. ఉ. *గుడ్ గుఢీ-.* హుక్కా గొట్టం. మరా. *గుడ్ గుడీ-.* పొడుగైన గొట్టం కలిగి పొగ పీల్చటానికి ఉపయోగింపబడే పనిముట్టు.

<ఉ. గుడ్‌గుడీ.

గుడిగుండమవక అవ్య. ఇదీఅదీ అనకుండా ఎల్లచోటులా. వేంక. పంచ. 1.25.

గుడిగె వి. కర్ర, బంధం, గుదికొయ్య.

గుడిచెంచలము వి. ఒక ఆకుకూర.

గుడిదీ రూ.చూ. గుడిదె. వి. చిన్నకొయ్యముక్క.

గుడిదె రూ. గుడిదీ. వి. తలుపు తిరగటానికి వేసే కీలు, మేకు, గూటం.

క. *గుడిద.* మేకు.

గుడిదొమ్మలు వి.బ.వ. చిన్న మంచినీటి చేపలు.

గుడిశెవగుళ్లు వి.బ.వ. రథయాత్ర ఉత్సవంలో దేవుని ఊరేగించి తీసికొనివెళ్ళి పదిరోజులపాటు ఉంచే మందిరం.

గుడివ వి. మంచె, చాల ఎత్తున వేసిన పందిరి.

గుడిసి రూ.చూ. గుడిసె[2]. వి. 1. కుటీరం, స్తంభాలు, గోడలు, వెనుపట్టి లేకుండ తృణాదులతో ఏర్పరచిన ఇల్లు; 2. ప్రయాణం బండి (గూడుబండి) మీదవేసే కప్పు.

గుడిసియ రూ.చూ. గుడిసె[2]. వి. కుటీరం.

గుడిసె[1] రూ.చూ. గొడిసె. వి. ఒకవిత్తు చింతపండు. ఆం.భా. 2.47.

గుడిసె[2] రూ. గుడిసి, గుడిసియ, గుడుసు[2]. వి. 1. కుటీరం, స్తంభాలు గోడలు వెనుపట్టి లేకుండా తృణాదులతో ఏర్పరచిన ఇల్లు. భార. అను. 1.276; 2. ప్రయాణం బండి (గూడు బండి) మీద వేసే కప్పు.

క. *గుడసలు.* పూరిగుడిసె; కొడ. *కుడి.* సేవకుల కుటుంబం నివసించే గుడిసె; తు. *గుడిసలు, గుడిసిలు.* గుడిసె, పాక; త. *కుటిచై, కుటిఖై, కుటుంకర్.* చిన్న గుడిసె, కుటీరం; మ. *కుటిజిల్.* గుడిసె, పూరిగుడిసె; *కుటిల్*; కొంద. *కుడ్ళ్.* చిన్న దూడల పాక; కుఇ. *కూడి.* చెట్టు కొమ్మలు మొ. వాటితో వేసిన గుడిసె; పర్జి. *గుడి.* గ్రామ విశ్రాంతి గృహం; కుఱు. *కుడ్య.* చిన్న పాక లేదా ఉపగృహం; మాల్తో. *కుడ్య.* పొలంలో ఉండే పాక.

గుడిసెబండి వి. గూడుబండి, పైన గూడు ఉన్న ప్రయాణం బండి. **గుడిసెలోకూచున్నది** విశ. రజస్వలయైనది. **గుడిసెవాటు** వి. కులట. **గుడిసెవాటుది** వి. కులట. భాగ. 2.117. **గుడిసెవేటు** వి. కులట, నీచపులంజ, గుడిసేటి. వేము. శ. 7. **గుడిసెవేటుకత్తె** వి. కులట. **గుడిసెవేటుది** వి. కులట. ఆం.భా. 2.117. **గుడిసెవైచు** అ.క్రి. వ్యభిచరించు.

గుడిసె[3] వి. పక్షి విశేషం. హంస. 3.12.

గుడిసెతెవులు వి. వేరుసెనగకు పట్టే చీడ.

గుడిసెపురుగు వి. వేరుసెనగకు పట్టే ఒక రకం పేను.

గుడు వ.క్రి. చప్పరించు.

గుడుక్కు రూ.చూ. గుటుకు. వి. గుటుకు, మింగటంలో అనుకరణం.

గుడుగుడుక్కునమ్రింగు న.క్రి. గుడుగుడుక్కు అనే శబ్దం వచ్చేట్టు మింగు. ద్వి.నల. 5.101. పం.

గుడుగు వి. ఉరుము.

క. *గుడుగు.* ఉరుము.

గుడుగుడు[1] వి. 1. నడవటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. పార్వ. 4.123; 2. పరిగెత్తటంలో అయ్యే ధ్వనికి అనుకరణం; 3. కబడి ఆటలోని కూత.

క. *గుడుగుడు.* పరుగెత్తటంలో అయ్యే అనుకరణం; త. *కుటుకుటుప్పై.*

గుడుగుడుప్రాణంగా క్రి.విశ. వచ్చే పోయే ప్రాణంగా. **గుడుగుడుమనినడచు** అ.క్రి. గునగున నడచు. పార్వ. 4.123.

గుడుగుడు[2] వి. 1. గంజాయి తాగుడు యొక్క అనుకరణం; 2. చిన్న హుక్కా.

క. *గుడుగుడి.* హుక్కా గొట్టం.

గుడుగుడుక్కునమ్రింగు చూ. గుడుక్కు.

గుడుగుడుగుంచము రూ. గుడిగుడి గుంజము. వి. బాల్య క్రీడా విశేషం. విష్ణు పు. 7.202. ధ్వన్యను.

గుడుగుడుగుంచాలు వి.బ.వ. కుందెనగుడి. బాల్య క్రీడా విశేషం. హంస. 3.146.

గుడుగుడుగుంచాలు చూ. గుడుగుడు గుంచము.

గుడుగుడుగుంచెము చూ. గుడుగుడు గుంచము. వి. అంతర రహస్యం.

గుడుగుడుగుండం చూ. గుడుగుడు పంచెం. వి. 1. పిల్లలాడుకొనే ఆట; 2. స్థలాంతరాన్నెరగ కుండటం.

గుడుగుడుపంచెం వి. పిల్లలు కూర్చొని ఒకరి పిడికిలిపై ఒకరి పిడికిలి పెట్టి 'గుడుగుడు పంచెం గుండే రాగం' అని పాడి 'చేతు లెక్కడకి పోయేయ్' అని అడిగి సమాధానం పొందుతూ ఆడే ఆట.

గుడుగుడుబుర్ర చూ. గుడుగుడు సొంగ. వి. పొగాకు పీల్చే మట్టి గొట్టం.

గుడుగుడుపిలిం చూ. గుడుగుడు సొంగ. వి. పొగాకు పీల్చే మట్టి గొట్టం.

గుడుగుడుసొంగ వి. టెంకాయ చిప్పకు బెజ్జం పెట్టి దాన్లో నీళ్ళు పోసి దాని కొక 12 అంగుళాల పొడవుండే బోలు కర్ర ఎత్తు పెడ్తారు. ఆ కర్రకి మట్టితో చేసిన నిలువు సొంగను బిగించి పొగాకు పెట్టి అగ్గి ముట్టిస్తారు. ఆ టెంకాయ చిప్పకే ఇంకో రంధ్రం చేసి అందులో నుంచి సొంగను పీలుస్తారు. పీలుస్తుండగా 'గుడగుడ' అంటుంది. రబ్బరు పంపు పెట్టి నీళ్లలో కారు (గాటు) పోయేటట్లు చేసి పీలిస్తే పొగ చల్లగా వస్తుంది. పొగాకు గొట్టం. ధ్వన్యను.

గుడుగువాట(-ఆట) వి. చెడుగుడు, కబాడి, బలిగుడు.

క. *గుడుగు.* క్రీడా విశేషం.

గుడుగువత్తి వి. తెల్ల పత్తిలో ఒక రకము.

గుడుగుమల్లప్ప వి. ఉరుముల అధిదేవత.

గుడుగురావిలము వి. పక్షి విశేషం, అంబటి జోరిగాడు. చంద్రాంగ. 2.81.

గుడువ వి. ముద్గరం, గుదియ, గునపం. ఆం.భా. 2.216.

గుదువ వి. నీళ్ళకు వాడే పెద్ద మట్టి పాత్ర.

గుదువరి చూ. గదసరి. వి. కపటి, మోసగాడు, వంచకుడు.

గుదును[1] విశ. 1. గుండ్రని, వర్తులం. భాస్క.రా. అరణ్య. 1.209; 2. గుడి, ఇకార చిహ్నం. అప్ప. 3 80; 3. పరివేషం. ఆం.భా. 1.82.

క. గుడను. గుండ్రం, వర్తులం, ఇకార చిహ్నం; త. కుండు; కొం. గుదు. గుద్దు; కొలా. గుడ్. వృషణం.

గుదునుకయిదువ రూ.చూ. గుదును కైదువ. వి. 1. విష్ణు చక్రం; 2. సుడికత్తి. గుదునుకయిదువు రూ.చూ. గుదును కైదువ. వి. విష్ణు చక్రం. గుదును కైదువ రూ. గుదునుకయిదువ, గుదునుకయిదువు, గుదును కైదువు. వి. 1. చక్రం; 2. సుడికత్తి. గుదును కైదువజోదు వి. చక్రపాణి, విష్ణువు. అచ్చ.రా. బాల. 70. గుదును కైదువు రూ.చూ. గుదును కైదువ. వి. విష్ణు చక్రం. గుదునుకొండ వి. చుట్టుకొండ, చక్రవాళ పర్వతం. చంద్రాంగ. 2.66. గుదునుపడు రూ.చూ. గుదునుపడు. అ.క్రి. 1. గుండ్ర మగు; 2. తిరుగు, తగ్గు. గుదునుపఱచు రూ. గుదును పఱుచు. స.క్రి. కొంచె పరచు, కొంచెంసేయు, హీనం చేయు. ధను. వి. 1.35. గుదునుపఱుచు రూ.చూ. గుదును పఱచు. స.క్రి. తిప్పు, తగ్గించు. గుదునులువడు స.క్రి. చుట్టుకొను. గుదునువడు (-వడు) రూ. గుదునుపడు. అ.క్రి. 1. గుండ్రమగు. భార. కర్ణ. 3.41; 2. తగ్గు, తరుగు. హరి.పూ. 6.129; 3. తిరుగు. గుదునువాలు వి. చక్రం, గుదును కైదువు. అచ్చ.రా.యు. 64. గుదునువాల్దాలుపు వి. వెన్నుడు, చక్రి. గుదునువాల్నెఱజోదు వి. చక్రి, విష్ణువు.

గుదును[2] రూ.చూ. గుడిసె[2]. వి. కుటీరం, పాక. ఆం.భా. 2.14.

గుదెము రూ.చూ. గూడెము. వి. చిన్న పల్లె, పేట, బోయ పల్లె.

గుడ్డ[1] వి. 1. వస్త్ర ఖండం. ఆం.భా. 2.157; 2. వస్త్రం.

క. గుడ్డ. వస్త్ర ఖండం; కుట్టై. జేబురుమాలు, తుండు, వస్త్ర ఖండం.

గుడ్డకట్టె వి. కుంచె, సన్నని కర్రకు ఒక చివర నారనో గుడ్డనో కట్టి తయారుచేసిన సాధనం. గుడ్డగొడుగు వి. గుడ్డ కప్పుకల గొడుగు. గుడ్డదోవె వి. మగ్గంమీద, నేసిన బట్టచుట్టే కొయ్య దూలం. గుడ్డపాత వి. సారెమీద పాత్రల స్వరూపం తయారవుతున్నపుడు నునుపు పట్టటానికి అంచుఏర్పరచడానికి వాడేతడిగుడ్డ. గుడ్డపిడచ వి. పదును తరపటానికి గంజిలో ముంచినగుడ్డ. గుడ్డపీలిక వి. కుండల్ని నర్సేటప్పుడు నలపను తడుపుకోడానికి వాడే తడిబట్ట. గుడ్డబొంరెము వి. చిక్కం కట్టిన మోటుబొక్కెన. గుడ్డవృత్తి వి. దేవభోగంగా కాని బ్రాహ్మణభోగంగా కాని ఇచ్చిన భూదానం. గుడ్డవృత్తులు వి.బ.వ. ఇనాంభూములు. పాండు. 3.16. గుడ్డేయు స.క్రి. కుడిచేత్తో అడ్డంవేలు వేసిముఖమేర్పర చడానికి కుండనాల్గుపక్కలా సావుగా రావడానికి బట్టతో పట్టు. గుడ్డొత్తు స.క్రి. కుడిచేత్తో అడ్డంవేలువేసి ముఖమేర్ప ర్చడానికి కుండనాల్గుపక్కలా సావుగా రావడానికి బట్టతో పట్టు.

గుడ్డ[2] వి. బిడ్డ పంది. చ. 2.156 పు.

గుడ్డ[3] వి. 1. స్థానం. బసవ. 2.133పం; 2. క్షేత్రఖండం. పాండు. 3.16.

గుడ్డకాగు వి ఊరిబయటగుడిదగ్గర పొంగలిచేయడానికి వాడే మట్టిపాత్ర.

గుడ్డము రూ. గుడ్డాము. వి. 1. చేను. పాండు. 3.75; 2. పర్వతం; 3. చేనివంపు.

క. గుడ్డ. పర్వతం, కొండ.

గుడ్డాము రూ.చూ. గుడ్డము. వి. 1. పొలం; 2. పర్వతం.

గుడ్డి[1] వి. అట్టచెమ్మఆటలో వెలికిల పడ్డ ఒంటికాయ.

గుడ్డి[2] రూ.చూ. గ్రుడ్డి. వి. 1. చీకు; 2. అంధభావం; విశ. అల్ప, నీచం.

గుడ్డికన్‌పాదుపా వి. కుబేరుడు. గుడ్డికాల్పు వి. ఆములో కుండలు బాగాకాలని తీరు. గుడ్డికుంకాళమ్మ తిరునాళ్ల వి.బ.వ. మబ్బు చినుకులతో మూగాము వేసి ఉండటం. గుడ్డికొక్కిరాయి రూ.చూ. గ్రుడ్డికొక్కెర. వి. గుడ్డికొక్కెర. కోయష్టికం. గుడ్డికొక్కెర రూ.చూ. గ్రుడ్డికొక్కెర, వి. గుడ్డికొక్కిరాయి, గుడ్డికొంగ. గుడ్డికొక్కిరాయి రూ.చూ. గ్రుడ్డికొక్కెర. వి. గుడ్డికొక్కెర. గుడ్డికొంగ. గుడ్డికొంగ వి. చీకుకొక్కెర. గుడ్డిగవ్వ రూ.చూ. గ్రుడ్డిగవ్వ. వి. విలువ లేని వస్తువు. గుడ్డిగుఱ్ఱపుతాపు వి. తాకితేతాకుతుంది, తప్పితే తప్పుతుంది అనిచెప్పేటప్పుడు వ్యవహరించే నుడికారం. గుడ్డింగిలాయి రూ.చూ. గ్రుడ్డింగిలాయి. వి. మత్స్యవిశేషం. (Scarusviridis). గుడ్డిచుక్క వి. శుక్రుడనే నక్షత్రం, శుక్రుడు గుడ్డివాడని ప్రసిద్ధి. గుడ్డిచెంగలి వి. చెంగలి గడ్డితో ఒకరకం కలుపుమొక్క. గుడ్డిచెంగాయి వి. చెంగాయిలో ఒకరకం. గుడ్డితనము రూ.చూ. గ్రుడ్డితనము. వి. అంధత్వం. గుడ్డిద ర్బారు వి. విచక్షణ లేని పెత్తనం. గుడ్డిదివ్వె వి. తక్కువ కాంతినిచ్చేదీపం. గుడ్డిదీపము వి. తక్కువకాంతితోడి దీపం. గుడ్డినమ్మకం వి. అంధవిశ్వాసం. గుడ్డిపాఠము రూ.చూ. గ్రుడ్డిపాఠము. వి. అర్థంలేనిచదువు. గుడ్డిపురుగు వి. 1. జొన్నతెగులు; 2. కంకిదోమ. కంకినల్లి. గుడ్డిపూలాకు వి. ఒకరకం కలుపుమొక్క. గుడ్డిబేరము రూ. చూ. గ్రుడ్డిబేరము. వి. అర్థంలేనితెలివి తక్కువబేరం. గుడ్డిమబ్బు వి. వర్షించని మబ్బు. గుడ్డిరాయి వి. ఎర్రరాయి. ఇది 'క్వార్ట్జ్' జాతికి చెందిన మిశ్రశిల. గుడ్డిలోమెల్ల వి. కొంతలోకొంతమేలు, పూర్తిగుడ్డి కావటం కంటె మెల్లకన్నుకలిగి ఉండటం మంచిది అనే దాన్ని బట్టిఏర్పడ్డ నుడికారం. గుడ్డివడు (-వడు) రూ. చూ. గ్రుడ్డివడు. అ.క్రి. అంధకార బంధురమగు, గుడ్డివెన్నెల రూ.చూ. గ్రుడ్డివెన్నెల. వి. కనిపించీ కనిపించని వెన్నెల. గుడ్డివేటుగా (-కాన్) క్రి. విశ. ద్రు. అనుకొనకుండ. గుడ్డీగ వి. ఒకరకం చెరుఈగ. <గుడ్డి[2]+ఈగ. గుడ్డిబొడ్డి వి. గేయాజోరూ. తుక్కాదూగర, పక్కిరిబిక్కిరి. పనికిరానిచెత్త చెదారం. గుడ్డెద్దుచేలోఁబడినట్లు అవ్య. ఇష్టంవచ్చినట్లు.

గుడ్డి[3] వి. మిట్టపొలం.

గుడ్డీగ చూ. గుడ్డి[2].

గుడ్డిబొడ్డి చూ. గుడ్డి².

గుడ్డు¹ రూ.చూ. గ్రుడ్డు. వి. 1. అండం; 2. కంటిపాప; 3. సున్న; 4. చొప్పదంటు కనువు, 5. సున్నపుండ, కోడిగుడ్డు. గుడ్డుపెట్టు (-పెట్టు) అ.క్రి. 1. అకస్మాత్తుగా చనిపోవు; 2. పరీక్ష మొదలగు వాటిలోతప్పు; 3. పనిచెడిపోవు; 4. ఆరిపోవు; 5. సున్నా పెట్టు. గుడ్లకాటుక వి. ఒకజాతివరి తెగులు. గుడ్లుగుబ్బలి వి. 1. మూకం; 2. పశువులకు గుడ్లవలె ఏర్పడు పుండు. గుడ్లగురివి వి. శకునపక్షి. గుడ్లగూబ రూ.చూ. గ్రుడ్లగూబ. వి. 1. మూకం; 2. పశువులకు గుడ్లవలె ఏర్పడేపుండు. గుడ్లతెవులు వి. గుడ్లుగుడ్లుగా ఏర్పడేపుండు, పుట్టరణం, మాదభేదం. గుడ్లదొమ్మ వి. ఒక రకం రోగం, గుండెల్లో గుడ్లు గుడ్లుగా పుండు పెరుగుతుందట, మాద కావచ్చు. గుడ్లమాద వి. ఒకరకం రోగం. గర్భకోశంలో ఏర్పడే పుండు. గుడ్లలం వి. ఒకరకం కలుపుమొక్క. గుడ్లల్లోకూన వి. ఎత్తిపొడుపుగా మరీచిన్నవాడులే అనేటప్పుడు అనేమాట. గుడ్లుఅప్పగించి అవ్య. ఏమీచేయలేక. గుడ్లుతేలవేయు స.క్రి. ఏమీచేయలేక తనపని ముగిసినట్లు తెలియజేయు, ప్రాణంపోయేటప్పుడూ, మూర్ఛపోయేటప్పుడూ గుడ్లు తేలవేసేదానిపై వచ్చినపలుకుబడి. గుడ్లువెళ్ళుకవచ్చు అ.క్రి. 1. చనిపోవు; 2. కనుగ్రుడ్లు బయటికివచ్చు.

గుడ్డు² వి. అబ్బుగుల్ల, ఉష్ణదేశాల్లో వానాకాలం తర్వాత భూమి పొరల్లో ఉన్న సుద్దనీరు ఉపరితలానికి వచ్చి, ఆతర్వాత బెట్టగాఉండే దీర్ఘకాలంలో ఎండి, భూమిపై పొరకు దిగువనే పొర గట్టిపడుతుంది.

గుడ్డుకుడుచు చూ. గుడ్డు¹. అ.క్రి. గర్వమణగు.

గుడ్డె వి. నేలమీద ఎత్తైనస్థలం, మిట్టపొలం.

క. గుడ్డె.

గుడ్డెంగలము చూ. గుడ్డు¹. వి. ఎక్కువ ముళ్లుకల ఒక రకంచేప.

గుడ్డెద్దుచేలో(బడిపట్లు చూ. గుడ్డి².

గుడ్డేయు చూ. గుడ్డ¹.

గుడ్డొత్తు చూ. గుడ్డ¹.

గుడ్రాయి వి. గడరాతు, పనికిమాలినరాయి.

గుడ్లకాటుక చూ. గుడ్డు¹.

గుడ్లగుబ్బలి చూ. గుడ్డు¹.

గుడ్లగురివి చూ. గుడ్డు¹.

గుడ్లగూబ చూ. గుడ్డు¹.

గుడ్లతెవులు చూ. గుడ్డు¹.

గుడ్లదొమ్మ చూ. గుడ్డు¹.

గుడ్లమాద చూ. గుడ్డు¹.

గుడ్లలం చూ. గుడ్డు¹.

గుడ్లల్లోకూన చూ. గుడ్డు¹.

గుడ్లు చూ. గుడి.

గుడ్లుఅప్పగించి చూ. గుడ్డ¹.

గుడ్లుతేలవేయు చూ. గుడ్డు¹.

గుడ్లువెళ్ళుకవచ్చు చూ. గుడ్డు¹.

గుణక వి. పశువుల మెడలుపక్కకు తిప్పకుండా ఉంచేకొయ్యముక్క.

గుణకె వి. గణకుడు.

సం. గణక-. లెక్కలు వేసేవాడు.

గుణవర్ధము వి. గోడల కట్టటానికి భూమిలో తీసినగాడులలో గట్టిగా కంకరతో కట్టించినది, అస్తిభారం, పునాది.

గుణసుందరికుండ వి. చంకబిందిలాగా ఉండి మూతి బూసిగా పక్కపొడుగ్గా ఉండే మట్టిపాత్ర.

గుణహా వి. జరిమానా, జుల్మానా.

గుణాది వి. గుణవర్ధనం, అస్తిభారం, పునాది.

సం. గుణాది-. గుణం మొ. నవి.

<సం. గుణాది-. (అర్థవిపరి.).

గుణావర్తము వి. పునాది, అస్తిభారం, గుణవర్ధం.

సం. గుణావర్త-. పునాది.

<సం. గుణావర్త-. (అర్థవిపరి.).

గుణింతము వి. 1. హల్లులతో అచ్చులను, హల్లులను చేర్చటం. హంన. 3.41; 2. అంకెలను హెచ్చవేయటం.

సం. గుణిత-. హెచ్చవేయబడిన.

క. గుణిత-. హెచ్చవేత, గుణకారం.

<సం. గుణిత-.

గుణివింపు చూ. గుణుపు.

గుణు వి. గుండ్రటిరాయి.

గుణుపు వి. గుణుగు, బులిపింపు.

గుణిపింపు వి. లోపలి ఉద్దేశాన్ని బయట పెట్టకుండా ప్రతిదానికి అడ్డుచెప్తూ చేసే సణుగుడు.

గుణుపురంసన్నం వి. ఒరిస్సా ప్రాంతంలో పండే సన్నరకం ధాన్యం.

గునేగారి రూ.. గునాగారి. వి. అపరాధం.

ఉ. గునాహ్‌గారీ. అపరాధం.

<ఉ. గునాహ్‌గారీ.

గుంట రూ.చూ. కుంట. వి. 1. చిన్నగొయ్యి. మను. 4.60; 2. చిన్న చెరువు. ఆము. 4.236; 3. కొలత. $\frac{1}{40}$ ఎకరం. ఆం. భా. 2.233; 4. పిరికివాడు, భీరువు; 5. ఆడుగురి, యోని; 6. నడుంమీది గుంట; 7. బాలుడు; 8. బాలిక.

గుంటకలకర రూ.చూ. గుంటకలగర. వి. భృంగరాజం. గుంటకలగర రూ. గంటకలకర, గుంటకలవర, గుంటగలగర. వి. భృంగరాజం. ఆం. భా. 2.69. గుంటకలవర రూ.చూ. గుంటకలగర. వి. భృంగరాజం. గుంటకాలు వి.బ.వ. గుంటలు, గోతులు. గుంటకుగంతువేయు అ.క్రి. చచ్చు. గుంటకొయ్య వి. పావు చెక్కల గూటం, మగ్గం గుంటలో పావు చెక్కల బిగింపుకు పాతిన కొయ్య. గుంటకోవి రూ.చూ. గుంటక్రోవి. వి. ఫిరంగి విశేషం. గుంటక్రోవ రూ.చూ. గుంటక్రోవి. వి. ఒకరకమయిన ఫిరంగి. గుంటక్రోవి రూ. గుంటకోవి, గుంటక్రోవ. వి. ఒకరకం ఫిరంగి. ఆం. భా. 2.218. గుంటగలగర రూ.చూ. గుంటకలగర. వి. గుంట కలగర, భృంగరాజం. గుంటగలిజేరు రూ. కుంటగల్జెరు, గుంటగల్జేరు. గుంటగింజేరు. వి. గుంటకలగర, భృంగరాజం. హంన. 4.10. గుంటగల్జేరు రూ.చూ. గుంటగలిజేరు. వి. గుంటకలగర, భృంగరాజం. హంన.

4.10. గుంటగింజేర రూ.చూ. గుంటగలిజేరు. వి. గుంట కల గర. గుంటగూటం చూ. గుంతలగూటం. వి. పావుచెక్కల గూటం, మగ్గం గుంటలో పావుచెక్కల బిగింపుకు పాతిన కొయ్య. గుంటగూర్చు(-కూర్చు) స.క్రి. నాశనంచేయు. గుంటగూలు అ.క్రి. కూలిపోవు, కూలబడు. గుంటచాళ్లు వి. బ.వ. బాలక్రీడా విశేషం. విష్ణుపు. 7.202. గుంటచిక్కులు వి.బ.వ. అనంతంగా మధ్యలోవచ్చే చిక్కులు. గుంటచీపురు వి. చీపురులో ఒకరకం కలుపు మొక్క. గుంటచ్చు వి. అడ్డంగా నిలువుగా తోలిన చాలు. గుంటడు వి. బాలుడు (విశాఖపట్నం ప్రాంతంలో). గుంటదూలం రూ.చూ. కుంటదూలము. వి. గోడమీదనుంచి దూలంమీదికి వేసే మరో చిన్న దూలం. గుంటదూలము రూ.చూ. కుంట దూలము. వి. గోడమీదనుంచి దూలం మీదికి వేసే మరో చిన్న దూలం. గుంటనక్క వి. 1. కుతంత్రాలు పన్నేవాడు, కుయుక్తిశాలి, కపటి ; 2. చిన్నజాతి నక్క. గుంటప్రొయ్యి వి. గుంటతవ్వి ఏర్పరచిన పొయ్యి. గుంటబెట్టు స.క్రి. రూపుమాపు, చెరచు. గుంటమగ్గం రూ. గుంతమగ్గం. వి. గోతిమగ్గం, నేతబయలులో గుంటదగ్గర అమర్చిన మగ్గం. గుంటమాన్యం వి. చిన్న మాన్యం. గుంటమారి వి. దుర్మార్గుడు. హంస. 5.110. గుంటబెట్టి గంటవాయించు స.క్రి. 1. మోసగించు ; 2. పాడుచేయు. గుంటయోనమలు(-ఓనములు) వి.బ.వ. తొలి అక్షరాలు, తొలిమెట్టు. గుంటలువడు అ.క్రి. పల్లమగు, లోతగు. దశా. 2.53.

గుంట[2] వి. రాతిగుట్ట.

గుంటక రూ. గుంటవ, గుంటిక[2], గుంటికె, గుంటుకు, గుండుక, గూటవ. వి. దున్ని, విత్తులు చల్లిన వెనుక నేల చదును చేసే సాధనం, పాపటం. ఆం.భా. 2.233.

క. కుంటె. మరమగ్గంలోని నేతకడ్డీ ; తు. కుంటె.

గుంటకగుజ్జులు వి.బ.వ. గుంటకకు ఉన్న గుజ్జులనే భాగాలు. గుంటకచాలు వి. గుంటకతో తోలిన చాలు. గుంటకదిండు వి. గుంటకకు ఉన్న కొయ్య. గుంటకపట్టె వి. గుంటుకచాలు. గుంటకపలుగు గుంటకకు ఉన్న ఇనప భాగం. గుంటకపాయు స.క్రి. గుంటకతో చదును చేయు, గుంటకతోపొలందున్ను. గుంటకపొయ్యు స.క్రి. చదునుచేయు. గుంటకయడ్డ వి. గుంటకలోని కొయ్య దుక్క.

గుంటవ రూ.చూ. గుంటక. వి. మెట్టచేను చదును చేసే పని ముట్టు.

గుంటాము చూ. గుంట[1]. వి. జాతిబట్టి, జాతిబట్టినున్నం కాల్చే గుండ్రటిబట్టి.

గుంటాముచాపు వి. కమ్మిలో నాలుగేసి గీరలు పడేట్టు నేసిన రెండు పంచెలు.

గుంటి రూ. గుంటు[1]. చూ. కుంట. వి. 1. చేనిభాగం, పైరుతో కూడిన చిన్న భూఖండం ; 2. దున్నటం మొ. వానికేర్పర చుకొన్న భూభాగం ; 3. నెలవు, స్థానం.

క. గుంటె-. 121 చదరపు గజాలు లేదా ఎకరంలో 40 వ వంతు.

గుంటికొంగ్ర వి. పొలం పొడుగైనప్పుడు మధ్యనుంచే మలిపివేసే కొంగ్ర. గుంటిచాలు వి. గంటుపెట్టి దున్నే చాలు. గుంటిమలుపు వి. చేను నిడివిలో సగం దూరం మాత్రం చాలు దున్ని వెనక్కు తిరగటం.

గుంటిక[1] వి. భూమికొలత, 2 ఎకరాలు.

గుంటిక[2] రూ.చూ. గుంటక. వి. మెట్టచేనును చదును చేసే పనిముట్టు.

గుంటికర్ర చూ. గుంట[1]. వి. పానుపు పట్టె, మరమగ్గంలోపన్నె బిగించిన కింది కొయ్య.

గుంటికాలవ చూ. గుంట[1]. వి. చిన్నపంటకాలవ.

గుంటికె రూ.చూ. గుంటక. వి. దున్ని, విత్తులు చల్లిన వెనుక నేల చదును చేసే సాధనం, పాపటం.

గుంటిక్రోవి చూ. గుండు.

గుంటు[1] రూ.చూ. గుంటి. వి. 1. చేని భాగం ; 2. దున్నటం మొ. వాటికేర్పరచుకొనిన భూమి ; 3. చతురస్రంగా లేని పొలంలో కొంతవరకు కొంగ్ర వెయ్యటం.

గుంటు[2] వి. ఒకరకం ఆయుధం.

గుంటుకాడు వి. గుంటు అనే ఆయుధం కలవాడు. కు. సం. 11.40.

గుంటుకు రూ. గుంటక. వి. నేలను చదును చేసే కృషి సాధనం, గుంటక.

గుంటుకుగొట్టు(-కొట్టు) అ.క్రి. (వ్యంగ్యంగా) నశించు ; స.క్రి. నశింపచేయు.

గుంటూరుకమ్మి వి. ఒకరకం దోవతుల కమ్మి.

గుంటూరురాయి వి. గుంటూరు ప్రాంతంనుంచి వచ్చే చలవ రాయి.

గుంటూరునష్టం వి. మార్టేరు 19వ నెంబరు కుసుమ ధాన్యం కావచ్చు.

గుంటెదొమ్మ వి. కృశత్వం, రొప్పు, ఎగపోత ఎక్కువగా ఉన్న దొమ్మ.

గుంటేకు వి. సామానుల తయారీకి పనికి వచ్చే కలపనిచ్చే ఒక చెట్టు. (Gumelina arborea).

గుండ[1] వి. గుడ్డ, బట్ట. యయా. 2.50.

గుండంచు[1] వి. చివర కొంత పడుగువదలి, పైన వేలెడు వెడల్పున రంగులో నేసిన అంచు, ఎనిమిది కొలకుల దారంతో నేసిన ఒకరకం అంచు. < గుండ[1] + అంచు.

గుండంచుచీర వి. మామూలుగా నేసిన (ఒకరకం) చీర.

గుండ[2] వి. పొడి.

పర్జి. గుండ-. దుమ్ము ; కువి. గుండా. పిండి.

పో.చూ. సం. గుండక-. దుమ్ము, పొడి.

గుండకూడు అ.క్రి. గుంపుకట్టు. గుండాడు స.క్రి. గుండగాచేయు, పొడిచేయు, నులిచివేయు. వరాహ. 10.15. < గుండ[2] + ఆడు.

-గుండ[3] రూ. గుండా[1]. ప్రత్య.ద్రు. పంచమీ విభక్తి ప్రత్యయం. వరాహ. 12.25.

గుండకొయ్య రూ.చూ. గుండగొయ్య. వి. దుష్టుడు, తుంటరి.

గుండక్రియ వి. ఒకానొక రాగం.

గుండగొయ్య (-కొయ్య) రూ.చూ. గుండఁగొయ్య. వి. 1. దుష్టుడు, తుంటరి, మూర్ఖుడు ; 2. బొక్కెనపైన తాడు కట్టే ఇనప కడియం, బండి తొట్టికఱ్ఱ.

గుండగొయ్యతనము వి. తుంటరితనం.

గుండంగి రూ. గుండఁగి. వి. 1. నలిలకుక్కుటం, నీటికోడి. వాల్మీ. 2.92 ; 2. తోకలేని కోతి వంటి జంతువు.

గుండఁగి రూ.చూ. గుండంగి. వి. 1. నలిలకుక్కుటం, నీటికోడి. ఆం. బా. 2.92 ; 2. తెల్లని మొహంగల నల్లనికోతి ; 3. తోకలేని కోతివంటి జంతువు.

గుండఁగిపిట్ట వి. ఒకజాతిపక్షి.

గుండఁగొయ్య (-కొయ్య) రూ. గుండకొయ్య, గుండగొయ్య. వి. 1. దుష్టుడు, తుంటరి ; 2. బొక్కెనపై తాడుకట్టే ఇనప కడియం ; 3. బండి తొట్టికఱ్ఱ.

గుండంచు[2] చూ. గుండు.

గుండటికె చూ. గుండు.

గుండఁడు వి. బంటు, దాసుడు. హంస. 5.113.

క. *గుండ*-. సేవకుడు ; మ. కుంటు-. బానిస, నీచస్త్రీ.

గుండతనము రూ.చూ. గుండాతనము. వి. 1. రౌడీతనం ; 2. తెగువ.

గుండతుంగ రూ.చూ. గుండ్రతుంగ, వి. గుండ్రతుంగ, దీర్ఘరాజం.

గుండపోరాకు వి. ఒకరకంకలుపుమొక్క.

గుండప్ప చూ. గుండు.

గుండబిగులు వి. పంటెంగచెట్టు, ఉత్తరసర్కారులు, దక్కను. కడప కర్నూలుల్లోని కొండలమీద పెరిగేఒకరకంచెట్టు. (Brideliamoutena).

గుండము రూ. గుండాము, గొండము. వి. 1. నిప్పులగుంట· రం.రా.యు. 290వ. 20 వం ; 2. నద్యాదులలోతుభాగం. విక్ర. 5.170 ; 3. తనంతటఏర్పడిన జలాశయం ; 4. పెద్దనున్న.

సం. *కుండ*-. నిప్పులగండం, గొయ్యి, నుయ్యి.

క. *గుండి*-. రంధ్రం, గుంట, పల్లం ; తు. *కుండ*. గొయ్యి ; త. కుంటుం.

<సం. కుండ-. ద్రావిడశబ్దంకావచ్చు.

గుండావడిపోవు అ.క్రి. కష్టాల్లోపడు.

గుండవ వి. 1. దాసి ; 2. బానిస.

గుండవిసె వి. అవిసెలో ఒక రకం.

గుండా[1] రూ.చూ. గుండ[3]. ప్రత్య. పంచమీవిభక్తిప్రత్యయం.

గుండా[2] విఙ. 1. ధీరుడు ; 2. పోకిరి, గడుసరి.

హిం. *గుండా*-.చెడుమార్గం అనుసరించేవారు, బద్మాష్; మరా. *గుండా*-. కుమార్గగామి, దూర్తుడు.

సం. *గుండక*-.

<హిం. గుండా.

గుండాతనము రూ. గుండతనము. వి. పొగరుబోతుతనం.

గుండాం[1] చూ. గుండము. వి. గాతం, పునాదికై తవ్విన పొడుగాటిగుంట.

గుండాం[2] బియ్యంగాలించడానికి వాడేమట్టిపాత్ర.

గుండాడు చూ. గుండ[2].

గుండానగ చూ. గుండు.

గుండానవ వి. ఆనపలో ఒకరకం.

గుండావడిపోవు చూ. గుండము.

గుండాపిండియగు చూ. గుండ[2]. అ.క్రి. ధ్వంసమగు, పిండిపిండిఅగు.

గుండాము రూ.చూ. గుండము. వి. 1. యాగం, క్రతువుల్లో నిర్మించబడిన అగ్నిహోత్రగుండం ; 2. గుండ్రంగా గోడ లేకుండానే కుండలు మొ. అమర్చిఎర్రగా వచ్చేటట్లుకాల్చే ఆముకుప్పాం.

గుండాయ్‌నట్టి రూ.చూ. గుండునట్టి. వి. కిందిభాగంచదరంగా ఉండే మట్టిపాత్ర.

గుండారము రూ.చూ. గూడారము. వి. డేరా.

గుండారు వి. 1. లుంగీ ; 2. చీర, కోక.

గుండాల వి. జలోద్భవ, వృక్షవిశేషం.

గుండాలచిప్ప చూ. గుండు.

గుండాలు వి.బ.వ. కుచ్చెళ్ళు.

గుండావర్తం వి. గోడకాలు, కరగోడ.

గుండానట్టి రూ.చూ. గుండునట్టి. వి. గుండ్రటిమట్టిపాత్ర.

గుండి[1] రూ. గుండీ[2]. వి. 1. మోటబావిబొక్కెనపైన మోకు తగిలించే ఇనపరింగు ; 2. గుండకొయ్య.

గుండి[2] రూ.చూ. గుండిగ. వి. 1. పెద్దబిందె ; 2. ఒకరకం వంటపాత్ర.

గుండిక రూ.చూ. గుండిగ. వి. పెద్దబిందె.

గుండిక్కుండ్లు చూ. గుండుకుండ. వి.బ.వ. గుండ్రంగాఉండే మట్టిపాత్ర.

గుండిగ రూ. గుండి[2], గుండిక, గుండీ[3]. వి. వెడల్పునోరు గల లోహపాత్ర.

సం. కుండికా. జలపాత్ర; ప్రా. *కుండిగా*, *కుండియా*, కుండీ. ఒకపాత్ర.

క. *గుండిగె*. పెద్దమట్టి లేదా లోహపాత్ర ; త. కుంటికై.

<ప్రా. కుండిగా.

గుండిగంచు రూ.చూ. గుండుగంచు. వి. గుండంచు, పాత్రల మూతికికింద మాడుపెట్టి పైనకడియంచుట్టినట్లు చేసినఅంచు.

గుండిగె వి. 1. గొంతు ; 2. కంఠధ్వని.

పో.చూ. క. *గుండిగె*. గుండెకాయ.

గుండియ రూ.చూ. గుండె. వి. 1. గుండె. హరి.ఉ. 7, వేంక. పంచ. 4.86 ; 2. చొరవ.

గుండియగూడువట్టు (-పట్టు) స.క్రి. హృదయంచిక్కబట్టుకొను. బహుళా. 4.60. గుండియయదురు (-అదురు) అ.క్రి. భయపడు. శుక. 1.458. గుండియలు క్రుళ్లఁదన్ను స.క్రి. బాగుగాతన్ను. శుక. 3.627.

గుండినక చూ. గుండు.

గుండీ[1] వి. బొత్తాం.

క. *గుండి*-. బొత్తాం ; త. *గొండి*.

గుండీ[2] రూ.చూ. గుండి[1]. వి. అచ్చుగుదులు తగిలించే వంకర ఇనపఊచ.

గుండీ[3] రూ. గుండిగ. వి. 1. గుండ్రటివంటపాత్ర ; 2. బరణి, డబ్బా ; 3. ఒకరకంపువ్వు.

గుండీపెనం రూ.చూ. కొండీలుపెనం. వి. పిండివంటలు చేసుకొనేమట్టిపాత్ర.

గుండీసుబల్ల వి. గుండ్రటిరాతిముక్క.

గుండీసురాయి వి. 1. ఎర్రరాయి. ఇది 'క్వార్ట్జ్' జాతికి చెందిన మిశ్రశిల ; 2. కనికరాయి.

గుండు వి. బొ. 1. లంగరు. దశకు. 10.63 ; 2. పిరంగి, తుపాకిలోనగువాటిగుండు. ఉ. హరి. 3.36 ; 3. పెద్ద రాయి. ఉ.హరి. 4.26 ; 4. పర్వతం. నరస. 2.129 ; 5. నగలలో అమర్చేరాయి. శుక. 2.332 ; 6. గుండ్రపు రాయి. ఆం. భా. 2.29 ; 7. ఉండ, గోళకం. ఆం.భా. 2.275 ; 8. తూనికరాయి ; 9. కపిలెగుండు ; 10. గుర్రం ; 11. సున్న ; 12. చుట్టుగుడుసునడికొప్పున కట్టే రవ్వలచుట్ట ; 13. పెండి ; 14. చెక్కడంలోని గుండ్రనిభాగం ; 15. ఎన్నును గుదిగా ఆవరించిఉన్న ఆకు ; 16. గింజలు రాల్చటానికి పడుగుమీద తోలించే రాతిగుండు లేక 'రోలరు' ; 17. పలకమరమగ్గంలో పన్నె బిగించిన పైచెక్క లేదా కింది చెక్క ; 18. నూలులెక్క, లడీలో 70వ వంతునూలు ; 19. చేతిమగ్గం పన్నెబిగించిన కిందికొయ్య ; 20. దూది ఏకేటప్పుడు కమానునరంకొట్టే కొయ్యబడితె, గూటం ; 21. డాబీలో అడ్డంగా బిగించిన కొయ్యగుండు, నవలక్షగుండు ; 22. అంచుతో అడ్డంగా పట్టెమాదిరిగా నేసిననేత ; 23. పొదుగువైపు అంచులో నేసిన పట్టె, గద్ద ; 24. జుట్టులేని తల. విశ. గుండ్రని, వర్తులమైన.

క. *గుండు*. గుండు, గుండ్రాలు, తుపాకిగుండు ; కొడ *గుండ్ గల్*. గుండ్రని పెద్దరాయి ; తు. *గుండు* గుండ్రంగాఉండేది, బంతి, తుపాకిగుండు ; కొలా. *గుండ్*. రాయి ; నా. *ఘండ్*. రాయి.

పో.చూ. సం. *గండ*-. గుండ్రాయి.

గుండిక్రోవి వి. 1. ఒకరకంతుపాకి ; 2. బాణాసంచా. గుండంచు² చూ. గుండ్రంచు. వి. పాత్రలమూతికి కింద మాడులాగపెట్టిపైన కడియం చుట్టినట్టు చేసినఅంచు. గుండటికె వి. గుండ్రంగా ఉండే చిన్నమట్టిపాత్ర. గుండప్ప వి. రాయి, నర్సేటప్పుడు వాటలోపల మోపుగా పెట్టుకొనే గుండ్రటిరాయి. గుండానగ వి. ఒకరకం ఆనప. గుండానప వి. ఆనపలో ఒకరకం. గుండాలచిప్ప వి. లోపలచిన్న రాళ్ళుఅతికించి చేసినమట్టిచిప్ప. గుండినక వి. పెద్దకణాలుగా ఉండే ఇసక <గుండు+ఇసక, గుండుక రూ.చూ. గుంటక. వి. మెట్టచేనును చదును చేసేపనిముట్టు. గుండుకటారి వి. ఒకగీరలాహిరిపడేట్టు నేసినఅంచుడిజైను. గుండుకడవ వి. గుండ్రంగాఉండే సాదా మట్టిపాత్ర. గుండుకంటం వి. పాత్రల మూతికికింద మాడులాగపెట్టి పైన కడియంచుట్టినట్లుచేసిన అంచు. గుండుకమ్మి వి. బిళ్ళ కమ్మి, కొంగులో ఒకేరంగుది, బెత్తెడువెడల్పు పట్టెమాదిరిగా నేసినకమ్మి. గుండుకాగు వి. గుండుబాన, రెండుమూరలఎత్తులో ఉండి ధాన్యం నిలవచేసుకోడానికి వాడే మట్టిపాత్ర. గుండు కాలు వి. బొ. సీరుకాలు, మోటబొక్కెన వలిగానికి వేసిన అర్ధ చువ్వ. గుండుకుండ రూ. గుండుక్కుండ, గుండ్రకుండ, దుండుకుండ. వి. గుండ్రంగా ఉండే మట్టిపాత్ర. గుండుకుప్ప వి. గుండ్రంగా వేసిన గడ్డికుప్ప. గుండుకూజా వి. గుండ్రంగా ఉండే కూజా. గుండుకొట్టం వి. చుట్టు గుడిసె, గుండ్రటి గుడిసె. గుండుకొట్టించుకొను అ.క్రి. బుర్రగీయించుకొను. గుండుకొట్టు స.క్రి. భంగుతాగు. గుండుకొను స.క్రి. చుట్టుకొను. ఆవరించు. వాశిష్ఠ. 4.103. అ.క్రి. గుంపుకట్టు. గుండుకొమ్ము రూ. గుండుగొమ్ము. వి. లోపలివైపుకు గుండ్రంగా తిరిగి కొనలు కలిసిన కొమ్ము. గుండుకొయ్య వి. గుది, దొంగగొడ్లకు మెడకు వేలాడగట్టే బరువు కొయ్య. గుండుకోవి వి. 1. ఒకరకం ఫిరంగి ; 2. పెట్లదిమ్మ. గుండుక్కుండ రూ.చూ. గుండు కుండ. వి. గుండ్రంగా ఉండే మట్టిపాత్ర. గుండుగంచు రూ. గుండిగంచు. వి. గుండంచు, పాత్రల మూతికి కింద మాడుపెట్టి పైన కడియం చుట్టినట్లు చేసిన అంచు. గుండుగర్ర (-కర్ర) వి. దోనె (కొయ్య), అచ్చుపోసిన పచ్చిపెంకును వంచేసాధనం. గుండుగల్లకోక వి. ఒకరకం నేతచీర. గుండుగల్లు (-కల్లు) వి. గుండ్రాయి, నన్నెకంటి పాత్రం. గుండుగాజె వి. ధాన్యం దాచడానికి వాడే పెద్ద మట్టిపాత్ర, నాలుగు వలయాలను చేర్చి అమర్చి చేసిన గట్టి మట్టిపాత్ర. గుండుగాడి రూ. గుండుగాడెం, గుండుగాల. వి. గుండుగాల, గుండుదోనె, చేతిమగ్గం గుండుకు పన్నె కింద వైపు బిగించటానికి చేసిన నందు. గుండుగాడెం రూ.చూ. గుండుగాడి. వి. గుండుగాల, గుండుదోనె, చేతి మగ్గం గుండుకు, పన్నె కిందవైపు బిగించటానికి చేసిన నందు. గుండుగాల రూ.చూ. గుండుగాడి. వి. గుండుగాడి, చేతి మగ్గం గుండుకు, పన్నె కిందివైపు బిగించటానికి చేసిన నందు. గుండుగిద్ద వి. పై భాగం గుండుగా ఉండే మట్టిగిన్నె. గుండుగిలు అ.క్రి. చుట్టచుట్టుకొనిపడు, చాప చుట్టుగాపడు. నిర్వ. రా. 5.58. గుండుగుడిసె వి. చుట్టుగుడిసె, గుండ్రటిగుడిసె. గుండుగుత్త వి. సమస్త స్వాతంత్ర్యాలతో ఇచ్చే గుత్త. గుండుగుఱ్ఱము వి. రాతి గుర్రం. గుండుగూడు[1] (-కూడు) అ.క్రి. నిలుచు, ఒక్కసారిగా పూను, గుంపుకట్టు. గుండుగూడు[2] వి. గుండ్రంగా ఉండే గూడు. గుండుగూడుకొను (-కూడుకొను) అ.క్రి. గుండుకొను, కలియు, ముట్టడించు. గుండు గూలఁగఁగొట్టు (-కూలఁగఁగొట్టు) స.క్రి. పొడిపొడిచేయు. రుక్మాం.చ. 3.10. గుండుగొమ్ము (-కొమ్ము) రూ.చూ. గుండుకొమ్ము. వి. లోపలివైపుకు గుండ్రంగా తిరిగి కొనలు కలిసిన కొమ్ము. గుండుచువ్వ వి. మగ్గం దండెదగ్గర, నేత పడుగులో దూర్చిన చువ్వ. గుండుజల్ల రూ. గుండుజెల్ల. వి. 1. పెద్దగంప ; 2. బండిజల్ల, ఒకరకం ఎరుపుజల్ల. గుండుజాడి వి. మట్టితో చేసిన చిన్న జాడి. గుండుజెల్ల రూ.చూ. గుండుజల్ల. వి. 1. పెద్ద గంప ; 2. బండిజల్ల. గుండుజొన్న వి. గింజ, కంకికూడ ముద్దగా గుండ్రంగా ఉండే పచ్చజొన్నలో కొన్నిరకాలుకు చెందినది. గుండు తపాళ రూ. గుండ్రతపాళ. వి. తపేలాకుండ, కొంచెం ఎత్తుగా గుండ్రంగా అంచు వెనక్కివంచి మూతి వెడల్పుగా చేసినట్టి మట్టిపాత్ర. గుండుతాడు వి. నవలక్షగుండు

వేలాడదీసిన దారం. గుండుదాక రూ.చూ. గుండ్రదాక. వి. అంచు గుండ్రంగా లోతుగా ఉండే మట్టిపాత్ర. గుండుదోమగ వి. మగ్గం మీద, నేతగుడ్డ చుట్టే ఒకరకం దోనె. గుండుదోనె వి. 1. నక్కనిదోనె, సావుగొట్టం, గుండ్రంగా తయారు చేసిన మట్టితూము ; 2. చేతి మగ్గం గుండుకు పన్నె కిందివైపు బిగించడానికి చేసిన నందు; 3. మగ్గం చివర పడుగునూలు చుట్టే కొయ్యదూలం. గుండునూలు వి. జమిలినూలు, రెండు పోగులు కలిపి పురిపెట్టిన మిల్లునూలు. గుండుపవ వి. గుండుకొమ్ము, లోపలి వైపుకు గుండ్రంగా తిరిగి కొనలు కలిసిన కొమ్ము. గుండువరకపేటు వి. అంచులో నేసే ఒకరకం డిజైను. గుండువరుపుకుంచి రూ.చూ. గుండుపరుపుకుంచె. వి. పురి అడుగుభాగం గుండ్రంగా ఉన్న కుంచె. గుండువరుపుకుంచె రూ. గుండుపరుపుకుంచి. వి. పురి అడుగుభాగం గుండ్రంగా ఉన్న కుంచె. గుండువలకె వి. 1. చేతి మగ్గం పన్నె బిగించిన కింది కొయ్య ; 2. మరమగ్గంలో, పన్నె బిగించిన కింది కొయ్య. గుండుపునఁగు రూ.చూ. గుండుఁబుల్గు. వి. చక్రవాకం. గుండుపురుగు వి. ఆకులకు, కొమ్మలకు పట్టే నల్లటిపేను. గుండుపులుఁగు రూ.చూ. గుండుఁబుల్గు. వి. చక్రవాకం. గుండుపెంకు వి. కొప్పుపెంకు, ఇంటి కప్పుకు వాడే గుండ్రని పెంకు. గుండుపెండి వి. చుట్టుపెండి, మొలతాడుపెండి, గుండ్రంగా అల్లినపెండె. గుండుపొదుగు వి. కుండపొదుగు. గుండుపొయ్యి వి. ఒకటే చుట్టు కైవారంగా గుండ్రంగా ఉండే మట్టిపొయ్యి. గుండుబద్ద వి. 1. దూది ఏకేటప్పుడు, కమాను నరం కొట్టే కొయ్య బడిశె ; 2. రీపరు (పట్టె), ఇంటికప్పు వేయడంలో వాడే పలచని చెక్క. గుండుబల్ల వి. మరమగ్గంలో పన్నె బిగించిన కొయ్య. గుండుబాన వి. 1. గుండుకాగు ; 2. ధాన్యంనిల్వకు రెండు మూరల ఎత్తున్న మట్టిపాత్ర. గుండుబాయి రూ.చూ. గుండుబావి. వి. గోలుబావి, గుండ్రటి చుట్టుగోడల బావి. గుండుబావి రూ. గుండుబాయి. వి. గోలుబావి. గుండుబిళ్ళ వి. రకరకాల రంగుల పట్టె వరసగా వచ్చేటట్లు నేసిన జంపఖానా. గుండుబుడ్డి వి. సాటుబుడ్డి, గుండ్రంగా మూతి బోసిగా ఉండే పాత్ర. గుండుబెండాడు అ.క్రి. చలించు, స.క్రి. కదలించు. గుండుబెండు వి. ఇలారం ఇటు అటు బెసగకుండ చుట్టూ కట్టిన కట్టు. గుండుబొక్కెన వి. గుండ్రటి బొక్కెన. గుండుమక్కా వి. రాయలసీమ ప్రాంతంలోని ఒకరకం దోన జాతి మొక్క. గుండుమలువుగాఁడు వి. పక్షి విశేషం. గుండుమల్లె వి. వృత్తమల్లిక, బొండు మల్లె, మల్లెజాతికి చెందిన ఒక మొక్క, తెల్లగా, ముద్దగా ఉండే పూలుపూస్తుంది (Jasminum Sambac). గుండుమిటుకుళ్ళు వి.బ.వ. తెలంగాణాలో పెసల మాదిరిగా ఉండే ఒకరకం ధాన్యం. గుండుమూకుడు వి. గుండంచు ఉండే మూకుడు. గుండుమేకు వి. గుబ్బ గంధప్పెట్టెల మీద బలానికి అలంకారానికి నాటిన గుండ్రటి మేకు. గుండుఁబులుఁగు రూ.చూ. గుండుఁబుల్గు. వి. చక్రవాకం. గుండుఁబులుఁగులవేఁటకాఁడు వి. చంద్రుడు. బహుళ. 3.59 గుండుఁబుల్గు రూ. గుండుపునుఁగు, గుండుపులుఁగు, గుండుఁబులుఁగు. వి. చక్రవాకం. రాజవా. 3.29. గుండురాయి వి. జా. 1. పాలరాయి, ఇది 'ఫెల్‌స్పార్' అని సాంకేతికంగా పిలవబడేరాయి ; 2. గుండు, గుండ్రంగా ఉండే రాయి. గుండురాశి వి. మేలు రాశి, తూర్పార పట్టి గుండ్రంగా పోసిన మేలుగింజల కుప్ప. గుండురుమాలు వి. తలకు గుండ్రంగా చుట్టుకోటానికి నేసిన తెల్లపాగ. గుండురౌతు రూ.చూ. గుండ్రౌతు. వి. గుండు, గుండ్రంగా ఉండే రాయి. గుండులంగరు వి. గుండకాలు. గుండుల్‌నీరుగ క్రి. విణ.ద్రు. రాళ్ళు కరిగేటట్లు. ఆము. 6.7. <గుండు+-లు+నీరు+-అగు+-అ^{7}. గుండుల్లగడ్డ రూ.చూ. గుండుల్లిగడ్డ. వి. తెలంగాణాలో ఒకరకం ఉల్లిభేదం. గుండుల్లిగడ్డ రూ. గుండుల్లగడ్డ. వి తెలంగాణాలో ఒకరకం ఉల్లిభేదం. గుండువేయు అ.క్రి. 1. తుపాకి పేల్చు ; 2. అడ్డుపెట్టు ; 3. చచ్చు. గుండువేస్తే అందకుండాపెళ్ళు అ.క్రి. కనిపించకుండాపోవు. గుండువొర (-ఒర) వి. రాయిబిళ్ళ, చేదబావికి పైనపెట్టే గుండ్రని మట్టి ఒర. గుండుసట్టి (-చట్టి) రూ. గుండాయ్‌సట్టి, గుండాసట్టి. వి. గుండ్రంగాఉండే చిన్న మట్టిపాత్ర. గుండుసపోటా వి. రాయలసీమలోని ఒకరకం సపోటా. గుండుసాల వి. మద్రాను చుట్టుఉన్న మండలం, సుప్రీంకోర్టు అధికారం కిందఉన్న మద్రాను విస్తీర్ణం. గుండుసుత్తి వి. రాతిపని వాళ్ళువాడే ఒకరకం సుత్తె. గుండుసున్న వి. గుండ్రని సున్న. విణ. పూర్తిగా చెడిన. గుండుసున్నఅగు అ.క్రి. పని చెడిపోవు. గుండుసూది వి. తలగల సూది, పైన గుండు కల చిన్నసూది. గుండుసూల చూ. గుండాము. వి. గుండ్రంగా గోడ లేకుండానే కుండలు మొ. నవి అమర్చి ఎర్రగా వచ్చేటట్లుకాల్చే ఆము. గుండుసెనగ వి. కోస్తా జిల్లాలలోని ఒకరకం సెనగ. గుండుసొర వి. సొరతీగె మొక్కలలో ఒకరకం. గుండూరు వి. 1. వలయాకారం ; 2. వర్తులం. గుండెనల వి. గుండ్రంగా ఉండే చిన్న మట్టి పాత్ర. <గుండు+ఎనల. గుండ్రా రూ. గుండ్రాయి. వి. జా. 1. సన్నెకల్లు. మను. 5.17 ; 2. పెద్దరాయి. గుండ్రాయి రూ.చూ. గుండ్రా. వి.జా. 1. పెద్దరాయి, అచ్చ.రా. బాల. 148 ; 2. సన్నెకల్లు, పొత్రం. గుండ్రాళ్ళు వి.బ.వ. 1. జొన్నలు నానవేసి దంచిన తర్వాత నిలబడే గట్టి గింజలు ; 2. బెల్లం మొదలైనవి పొడిగా దంచటానికి ఉపయోగించే రాళ్ళు, నకిలరాళ్ళు. గుండ్రౌతు రూ. గుండురౌతు, గుండ్రౌతు. వి. గుండు. గుండ్రంగా ఉండే రాయి. గుండ్లచీర వి. ఒకరకం నేతచీర. గుండ్లచెల్లా రూ. గుండ్లసెల్లా. వి. ఎదురకోళ్ళ సెల్లా, ఒకరకం కండువా. గుండ్లజాతిగొంగడి వి. చారల చారల డిజైన్లు నేసిన ఒకరకం గొంగడి. గుండ్లంచు వి. పట్టెలు పట్టెలుగా నేసిన అంచు. గుండ్లటిక్కులజాడి వి. చారలు చారలుగా నేసిన ఒకరకం గొంగడి డిజైను. గుండ్లదండ వి. గళ్ళసరం, ఆభరణ విశేషం. గుండ్లపేరు వి. గుళ్ళదండ, ఆభరణ విశేషం. గుండ్లసెల్లా రూ.చూ. గుండ్లచెల్లా. వి. ఒకరకం కండువా, ఎదురకోళ్ళసెల్లా. గుండ్లు వి.బ.వ. 1. ఎత్తుగుండ్లు, సారె తయారీలోపల పెట్టెపెదురు చువ్వలు ; 2. రాళ్ళు.

గుండ్లుగూల్చినభంగిన్(-కూల్చినభంగిన్) అవ్య.ద్రు. పైనుంచి రాళ్ళు దొర్లించినట్లు. కు.సం. 6.105. గుండ్లుతేలిబెండ్లు మునిఁగినట్లు అవ్య. అస్తవ్యస్తమయినట్లు. గుండ్లుబెండ్లాడు స.క్రి. చలింపచేయు, కదలించు. రం.రా. ఉ. 10 ప. 14. వం.

గుండుక రూ.చూ. గుంటక. వి. పావటం.

గుండుకదిర వి. దక్కను కర్ణాటకల్లో పెరిగే ఒక మొక్క (Gruriapopulifolia).

గుండుమాద వి. వంటచెరకుగా ఉపయోగించే ఒక మొక్క. (Auicennia officinatis).

గుండూరు చూ. గుండు.

గుండె రూ. గుండియ. వి. **1.** ధైర్యం. భార. అరణ్య. 6.197; **2.** మనసు. హరి.పూ. 5; **3.** గుండెకాయ, హృదయం. ఉ.రా. 1.149.

క. *గుండిగె*. గుండెకాయ; తు. *గుండిగె*, *గుండె కాయ్*. గుండెకాయ, ధైర్యం, వక్షస్సు; త. కుంటి. గుండె; మ. కుంటిక్కాయ్. గింజలేని జీడిమామిడి పండు; పర్జి. *గుండెర్-కాయ*. గుండె.

గుండెఅగిపోవు అ.క్రి. **1.** దిగ్భ్రాంతి కలుగు; **2.** మరణించు. గుండెకాయ వి. కాయవలె ఉండే హృదయావయవం, కండనకాయ. భార.ద్రోణ. 3.95. గుండెకుళ్ళు వి. అంబేర, అప్రయోజకుడు. గుండెగతుక్కుమను అ.క్రి. భీతి కలుగు. గుండెగాలము వి. హృదయ శల్యం. గుండెగాలి వి. ప్రాణవాయువు. గుండెగుబ్బుమను అ.క్రి. గుండె జల్లుమను. కళా. 4.21. గుండెగూడఁబెట్టు (-కూడఁబెట్టు) అ.క్రి. మనసు దృఢపరచుకొను. విష్ణుపు. 1.157. గుండెగూడుదిగు అ.క్రి. గుండెమీది బరువు తొలగిపోవు, దిగులుతీరు. కాశీ. 2.61. గుండెగూడువట్టు రూ. గుండె గూడుపట్టు. అ.క్రి. ఎంత బాధలున్నా గుండె బిగబట్టుకొను. బహులా. 4.60. గుండెగూడువట్టు రూ.చూ. గుండె గూడుపట్టు. అ.క్రి. ఎంత బాధలున్నా గుండె బిగబట్టుకొను. గుండెగొంతుకలోకొట్లాడు అ.క్రి. మాట పెగలనీయనంత భావోద్రేకం కలుగు. గుండెచిక్కబట్టుకొను అ.క్రి. గుండె దిటవు కల్పించుకొను. గుండెచెక్కలగు అ.క్రి. హృదయ విదారకమగు. గుండెచెదరు అ.క్రి. **1.** బెదరు; **2.** జాలికలుగు. గుండెచెఱువగు అ.క్రి. భయ కంపితమగు. గుండెచెఱువుచేసికొను అ.క్రి. భయపడు. గుండెచేర్లు వి.బ.వ. పశువుయొక్క ఎదురు రొమ్ముపైన ఉబికే ఉబ్బు జబ్బు. గుండెజల్లుమను అ.క్రి. భయపడు. మను. 5.19. గుండెఝల్లను అ.క్రి. **1.** బెంగగొను, దిగులుపడు. పండి.చ.పూ. 2.467 ప.; **2.** బెదరు. గుండెతల వి. వక్షం, రొమ్ము. దశకు. 6.148. గుండెతల్లడము వి. భయంకరం, గుండె బెదురు. గుండెదిగులు రూ.చూ.గుండె దివులు. వి. **1.** శత్రువు; **2.** మనోవ్యాధి. గుండెదివులు రూ. గుండెదిగులు. వి. మనోవ్యాధి. శుక. 3.20. గుండెధైర్యము వి. ధైర్యం. గుండెనీరగు అ.క్రి. **1.** మిక్కిలి బెదరు; **2.** జాలిపడు; **3.** భయభ్రాంతి కలుగు. గుండెపగులఁబొడుచు (-పొడుచు) స.క్రి. గట్టిగా చావుపోటు పొడుచు. గుండెపగులు అ.క్రి. **1.** మిక్కిలి (బెదరు) బెంగగొను; **2.** భయం కలుగు. గుండె పటుక్కువన్ అవ్య.ద్రు. గుండెలో బాధ కలుగగా. శుక. 3.215. <గుండె పటుక్కు+అను+అ[7]. గుండెపట్టు అ.క్రి. గుండెలో నొప్పి వచ్చు. గుండెపట్టుకొను అ.క్రి. **1.** ధైర్యం తెచ్చుకొను. ప్రబోధ. 3.40; **2.** గుండె నొప్పి కలుగు. గుండెపైచేయిడినిద్రపోవు అ.క్రి. ఆదమరచి నిద్రపోవు. గుండెబలం వి. ధైర్యం, స్థైర్యం. గుండెబెదరు వి. భీతి, వెరపు. గుండెభగ్గుమను అ.క్రి. దిగులు కలుగు. సారంగ. 2.270. గుండెముక్కర వి. పశువుల గుండె జబ్బు, నెరిడె. గుండెముక్కు వి. గుండె ముక్కర, పశువుల గుండె జబ్బు. గుండెముసర వి. ముసరలో దొమ్మవావు. గుండెరాయిచేసికొను అ.క్రి. ఏదోవిధంగా అతికష్టంపై గుండె దిటవు కల్పించుకొను. గుండెరోమాలుమొలిచినవాడు వి. ధైర్యశాలి, ధీరుడు. గుండెలపైకుంపటి వి. అతి సన్నిహితమై ఎల్లవేళలా వేసే దిగులు, భారం. గుండెలపై బండగాతయారగు అ.క్రి. భారంగా, బాధాకరంగా పరిణమించు. గుండెలమీదబరువుదించు స.క్రి. దిగులును తగ్గించు. గుండెలలోనిద్రపోవు అ.క్రి. భయంకరంగా ఉండు. గుండెలు వి.బ.వ. హృదయం. గుండెలుకొట్టుకొను అ.క్రి. భయంకలుగు. గుండెలుత్రుళ్లు అ.క్రి. దిగులుపడు. బోజ. 6. గుండెలుజారిపోవు అ.క్రి. ధైర్యం నడలు, దిగులు కలుగు. గుండెలుతీసినబంటు వి. **1.** మహాధీరుడు; **2.** బంటువలె దయాదాక్షిణ్యం లేనివాడు; **3.** కఠిన హృదయుడు. గుండెలుసీరగు అ.క్రి. ధైర్యం చెడు. జైమినీ.భా. 8.156. గుండెలువగిలిపోవు అ.క్రి. ఎక్కువ భయాందోళనలు పడు. గుండెలుబాదుకొను అ.క్రి. దుఃఖావేశాన్ని తెలుపుతూ గుండెల్ని చేతుల్తో కొట్టుకొను. గుండెలేనివాడు వి. భీరువు. గుండెలోగాలము వి. హృదయ శల్యం, భయ కారణం. గుండెలోరాయిపడు అ.క్రి. నిరాశ కలుగు. గుండెల్లోరైళ్ళు పరిగెత్తు అ.క్రి. వ్యాకులపడు, కలతచెందు. గుండెవగరు వి. పశువులకు వచ్చే శ్వాసరోగ విశేషం. గుండెవట్టు (-పట్టు) అ.క్రి. దిటముకొను, బలపడు. గుండెవావు వి. రొమ్మువావు, పశువుల వ్యాధి విశేషం. గుండెసెల వి. గుండె పట్టుకు పోవటం, గుండెబిగియటం.

గుండెసల చూ. గుండు.

గుండ్ర[1] విణ. వర్తులమైన.

గుండ్రకుండ రూ.చూ. గుండుకుండ. వి. గుండ్రంగా ఉండే మట్టి పాత్ర. గుండ్రకొమ్ము వి. గుండుకొమ్ము. గుండ్రకొయ్య వి. నంగటికోల, పత్తిరాట్నం నిలువుల మధ్య రూళ్ళకర్ర మాదిరిగా ఉండే కట్టె. గుండ్రగుబ్బ వి. బొడ్డుగొయ్య. మగ్గంమీద నేతబట్ట చుట్టే కొయ్యకు ఆధారంగా ఎడమ ప్రక్కన నేలలో పాతిన గూటం. గుండ్రజాడి వి. గుండుజాడీ. గుండ్రంచు చూ. గుండంచు. వి. పాత్రల మూతికి కింద మాడులాగా పెట్టి పైన కడియం చుట్టినట్లు చేసిన అంచు. గుండ్రటటిక రూ.చూ. గుండ్రటిక. వి. గుండ్రంగా ఉండే చిన్న మట్టి పాత్ర. గుండ్రటిక రూ. గుండ్రటటిక. వి. గుండ్రంగా ఉండే మట్టి పాత్ర. గుండ్రతనము వి. వర్తులత. గుండ్రతుంగ రూ. గుండతుంగ.

వి. ఒకదినుసుముస్త. గుండ్రతెపాళ రూ.చూ. గుండుత పాళ. వి తపేలాకుండ, కొంచెంఎత్తుగా గుండ్రంగా అంచు వెనక్కి వంచి మూతిపెడల్పుగా చేసిన మట్టిపాత్ర. గుండ్ర దాక. రూ. గుండుదాక. వి. అంచుగుండ్రంగా లోతుగా ఉండే మట్టిపాత్ర. గుండ్రన వి. వర్తులత. విణ. వర్తులమైన. గుండ్రనతనము వి. వర్తులత. గుండ్రని విణ. వర్తులమైన. గుండ్రనితనము వి. వర్తులత. గుండ్రనిది వి. గోళాకార వస్తువు. గుండ్రనైన విణ. వర్తులమైన. గుండ్రవంచు వి. గుండ్రంచు. గుండ్రవంచుకుండ వి. గుండ్రంచుకుండ, అన్నం వండడానికి వాడేచిన్నమట్టిపాత్ర. గుండ్రపాయ వి. ఒక్కటే పెద్దగడ్డగా ఉండేరకం. గుండ్రపిడత వి. కర్రంచుండే మట్టి పాత్ర. గుండ్రపొయ్యి రూ. గుండ్రపొయ్యి, గుండ్రం పొయ్యి. వి. చుట్టుపొయ్యి, ఒకటేచుట్టుకై వారంగా గుండ్రంగా ఉండేమట్టిపొయ్యి. గుండ్రప్పొయ్యి రూ.చూ. గుండ్రపొయ్యి. వి. చుట్టుపొయ్యి. ఒకటేచుట్టు కైవారంగా గుండ్రంగా ఉండేమట్టిపొయ్యి. గుండ్రబావ వి. 1. గుండు కాగు ; 2. ధాన్యం నిల్వకు రెండుమూరల ఎత్తున్న మట్టి పాత్ర. గుండ్రరాసి వి. మేలురాసి, తూర్పారపట్టి గుండ్రంగా పోసిన మేలుగింజల కుప్ప. గుండ్రలు వి.బ.వ. 1. రసాన్ని తీయటానికై చెరుకు మొ. వాటిని నొక్కేరాట్నం కోలలు. కు. నం. 11.171 ; 2. పిండికొట్టి చెరిగితే వెనక్కినిలచిన ఉండలు ; 3. విత్తనాలకై ప్రత్యేకించి పెట్టిన వేరుసెనగ గింజలు ; 4. గుండ్రంగాఉన్న సాదామట్టిపాత్రలు ; 5. తిరగటాలు, భ్రమణాలు. గుండ్రసట్టి (-చట్టి) వి. గుండ్రంగా ఉండేచిన్నమట్టిపాత్ర,గుండుసట్టి. గుండ్రసాంబవులు వి.బ.వ. సాంబవుల్లో ఒకరకం. గుండ్రించు అ.క్రి. 1. తిరగబడు. కు. నం. 12.64 ; 2. త్రేచు. ద్వి. పరమ. 4.300 పు ; 3. కడుపులో తిప్పు గుండ్రింపు వి. గుండ్రించటం, త్రేన్చ టం. గుండ్రు వి. గుండు. గుండ్రూసుతంతె వి. రౌండ్‌మెట్టు, గుండ్రంగా ఉండేమెట్టు.

గుండ్ర[2] వి. వృక్షవిశేషం. హంస. 4.9.

గుండ్ర[3] రూ. గూండ్ర. వి. గుర్లగూబ కూత, ఘూకధ్వని.

గుండ్రలుకొను అ.క్రి. గుండ్ర గుండ్రమని ధ్వనిచేయు. గుండ్రలుకొలుపు అ.క్రి. గుర్లగూబకూయు. భాగ. 1.342.

గుండ్రం వి. 1. ఇలారం, గుండు ; 2. వర్తులం, వలయా కారం.

గుండ్రంపొయ్యి రూ.చూ. గుండ్రపొయ్యి. వి. చుట్టు పొయ్యి. ఒకటేచుట్టు కైవారంగా, గుండ్రంగా ఉండేమట్టి పొయ్యి, గుండ్రంబట్టి. వి. రౌండ్‌బట్టి, గుండ్రంగాఉండే నున్నపుబట్టి.

గుండ్రపుమెట్టు చూ. గుండ్రము

గుండ్రము విణ. వర్తులమైన.

నం. కుండల-. వలయం, గుండ్రన.

గుండ్రపుమెట్టు వి. రౌండ్‌మెట్టు, గుండ్రంగా ఉండేమెట్టు. గుండ్రముకుంచము వి. గుండ్రని ఆకారంగల కుంచం.

గుండ్రా చూ. గుండు.

గుండ్రాయి చూ. గుండు.

గుండ్రాళ్ళు చూ. గుండు.

గుండ్రిగొర్రె వి. చెవులు అంటుకుపోయిన గొర్రె. కనీకనబడని చెవులుగలది.

గుండ్రించు చూ. గుండ్ర[1].

గుండ్రింపు చూ. గుండ్ర[1].

గుండ్రు చూ. గుండ్ర[1].

గుండ్రూసుతంతె చూ. గుండ్ర[1].

గుండ్రొతు చూ. గుండు.

గుండ్లకమ్మ వి. నదీవిశేషం, ఒకఏరు. కాశ. 3.188.

గుండ్లచీర చూ. గుండు.

గుండ్లచెల్లా చూ. గుండు.

గుండ్లజాతిగొంగడి చూ. గుండు.

గుండ్లంచు చూ. గుండు.

గుండ్లటిక్కులజాడి చూ. గుండు.

గుండ్లదండ చూ. గుండు.

గుండ్లపేరు చూ. గుండు.

గుండ్లసెల్లా చూ. గుండు.

గుండ్లు చూ. గుండు.

గుండ్లుగూర్చినభంగిన్ చూ. గుండు.

గుండ్లుతేలిబెండ్లు మునిఁగినట్లు చూ. గుండు.

గుండ్లుబెండ్లాడు చూ. గుండు.

గుతప రూ.చూ. కుదప. వి. కుదెప.

గుతాయించు స.క్రి. నిర్బంధించు, గూటించు.

హిం. గుధానా. ఒకదానిలో ఒకటి దొప్పించు.

<హిం. గుధా (నా). +-ఇంచు[3].

గుతి రూ.చూ. గుది[1]. వి. చేరుకట్టెలను రెంటినీ బిగుపెట్టటా నికి కట్టిన చిన్నతాడు.

గుతిమొల వి. బిరుకట్టెమొల, బిరుకట్టె (తిరుగుడు) చెక్కకుతాడు కట్టిన చివరిభాగం.

గుతువకట్టె వి. దుడ్డుకర్ర, బడితె.

గుతువ రూ.చూ. గుదిపె. వి. గూటం, కొట్టేకొయ్యబడితె.

గుత్త రూ. గుత్తు[2]. వి. 1. భూమ్యాదుల్ని తగినఫలమివ్వటానికి ఒప్పుకొని అనుభవంలో ఉంచుకోవటం. పి. శకు. 4.175 ; 2. సమస్తం ఒకసారికి వెలకు కొనటం ; విణ. గుత్తకు తీసుకోబడిన. బహుళా. 5.81.

క. గుత్తిగె-. గుత్తె-. భూమిమీద కౌలు రూపంలో వచ్చే ఆదాయం ; త. కుత్తకై.

గుత్తకాఁడు రూ. గుత్తగాఁడు. వి. గుత్తకుపుచ్చుకున్న వాడు, పాలెగాడు. గుత్తగ రూ. గుత్తవ. వి. మక్తా, ఇజారా. గుత్తగట్టు (-కట్టు) స.క్రి. గుత్తకిచ్చు. నీలా 1.118. గుత్తగా ఉంచుకొను స.క్రి. స్వంతంగాపెట్టుకొను. గుత్తగాఁడు రూ. చూ. గుత్తకాఁడు. వి. గుత్తకుపుచ్చుకొన్నవాడు. గుత్తగొను (-కొను) స.క్రి. గుత్తగాపుచ్చుకొను. కళా. 3.73. గుత్తచేలు వి.బ.వ. సంవత్సరానికి ఇంతడబ్బు అన్న ఒప్పందంపై సాగుకు తీసుకొన్నభూములు. పాండు. 3.16. గుత్తజట్టి వి. టోకునబేరం చేయటం. గుత్తదారు వి. కౌలుదారు. పార. - దార్. కలవాడనే అర్థంలో పారసీప్రత్యయం. గుత్తరైతు వి. కౌలుదారు. గుత్తలంజియ రూ. గుత్తలంజె. వి. సమూహంతో పోయేకులట, దండులంజె. గుత్తలంజె రూ.

చూ. గుత్తలంజియ. వి. దండులంజె. గుత్తలంజెకాఁడు వి. కోడెగాడు, బొజుగు, విటుడు. గుత్తవ రూ.చూ. గుత్తగ. వి. మక్తా, ఇజారా. గుత్తవట్టు (-వట్టి) స.క్రి. గుత్తగొను, ఆము. 6.69. గుత్తవారం వి. కౌలుదారు.

గుత్తకర్ర చూ. గుత్త. వి. మగ్గానికి పడుగులో, అచ్చుదగ్గర దూర్చినకఱ్ఱ.

గుత్తపుదాపి చూ. గుత్తము².

గుత్తపుసాల చూ. గుత్తము¹.

గుత్తము¹ విం. 1. హెచ్చుతక్కువలు లేకసరిగాఉండెడి, కచ్చితమైన. మను. 4.27 ; 2. కఠినమైన, గట్టి. వసు. 2.2 ; 3. బిగువు. నరస. 3. వి.

క. గుత్త-. ఇరుకు, బిగువు, సామీప్యం ; త. కుత్తై-. కడియంయొక్క కొక్కెం ; మ. కుతం-. బిగువుతనం.

గుత్తపుసాల రూ. గుత్తాపుసాల. వి. పనులకొట్టం, ఇలారం.

గుత్తము² వి. గుప్తం, రహస్యం, గూఢం. భార. అరణ్య. 1.140.

క. గుత్త-. రహస్యం ;

సం. గుప్త-. రహస్యం.

<సం. గుప్త-.

గుత్తపుదాపి వి. ఉంపుడు కత్తె. కృ. శకు. 1.80.

గుత్తాడు చూ. గుది¹.

గుత్తాపుసాల రూ.చూ. గుత్తపుసాల. వి. నాలుగుపక్కలా పెనకదించినపాక.

గుత్తి రూ. గుత్తు¹. వి. 1. పూవులు, పళ్ళు, పూసలు మొ. వాటి గుచ్ఛం. కు.సం. 2.46 ; 2. చీలమండ, కాలి మొదలు. నిర్వ.రా. 4.61 ; 3. (కవ్వం యొక్క) బిళ్ళ, ముద్ద కవ్వం. భాగ. 8.208 ; 4. వన్యవృక్ష విశేషం హంస. 4.1 (Polycthia cersoides) ; 5. మణికట్టు కింది హస్త భాగం ; 6. కూరను కలపటానికి ఉపయోగించే పనిముట్టు ; 7. కష్టం.

క. గుత్తి. పళ్ళు, పువ్వులు మొ. వాటి గుచ్ఛం ; కొత్తు. గుచ్ఛం, గుత్తి. త. కొత్తు. గుచ్ఛం, గుత్తి ; కుచ్చు. గుత్తి, కుచ్చు, జడకుచ్చులు ; మ. కొత్తు. ఆకులు లేదా పూల గుచ్ఛం, గుత్తి.

సం. గుచ్ఛ-. పూల గుత్తి ; ప్రా. గుత్తి-. లత, శిరసున ధరించే పూలమాల.

గుత్తికట్ట వి. అరక కట్టే మోకు మొదలైన వి. గుత్తికట్టు వి. ముక్కుకట్ట పంటెకు కిందివైపున ఆకుల చివర్లను కామకు కలిపివేసిన కట్టు. గుత్తికంది వి. కందులలో ఒకరకం భేదం. గుత్తికవ్వము వి. వెదురు కొయ్య చివరను చీల్చి దారంతో కట్టి ఏర్పరచిన కవ్వం, గుత్తివలె ఉండే కవ్వం. గుత్తికాయలు వి.బ.వ. వేరుసెనగలు, బుడ్డలు. గుత్తికుసుమ వి. ఎన్ను ముద్దగా ఉండేరకం. గుత్తిక్రామగ వి. దంతధావనం, గుత్తినెమలడుగు, వృక్ష విశేషం. గుత్తిగన్నేరు¹ వి. బర్మానుండి దిగుమతి చేయబడిన ఒకమొక్క, దీన్ని తోటల్లో పెంచుతారు (Kopsia fruticosa). గుత్తిగన్నేరు² వి. దేవాలయాల్లో పెంచబడే ఒక చెట్టు, నడుమ పచ్చగాఉండే తెల్లనిపూలు పూస్తుంది (Plumeria acutifolia). గుత్తిగుత్తులు వి.బ.వ. అక్కుళ్ళు, గుత్తిమల్లెలు. గుత్తిచిక్కుడు రూ. గుచ్చిక్కుడు. వి. గోరుచిక్కుడు. గుత్తిజల్ల వి. గుదిజల్ల. గుత్తిజిల్ల వి. మోట బొక్కెన తూములో దూర్చి మోకు జారకుండా వేసిన కొయ్య ముక్క. గుత్తినెమిలడుగుక్రామగ వి. స్నిగ్ధ పత్రం, ఫేనిలం. గుత్తినెమలడుగుప్రామ వి. స్నిగ్ధ పత్రం, ఫేనిలం. గుత్తిపండ్లు వి.బ.వ. గుత్తులుగుత్తులుగా పండే పళ్ళు. గుత్తిపూసలు వి.బ.వ ఒకజాతి వడ్లు. గుత్తిబలుగుత్తులు రూ. గుత్తిబల్లుత్తులు. వి.బ.వ. ధాన్య విశేషం. ప్రబంధ. 112. గుత్తిబల్లుత్తులు రూ.చూ. గుత్తిబలుగుత్తులు. వి.బ.వ. ధాన్య విశేషం. హంస. 4.128. గుత్తిబీర రూ.చూ. గుత్తిబీఱ. వి. బీరతీగవలెనే ఉండే ఒకరకం బీర, సప్తపుత్రి. గుత్తిబీఱ రూ. గుత్తిబీర. వి. సప్తపుత్రి, లఘుకోశాతకి. గుత్తిబుడ్డ వి. గుత్తి వేరుసెనగ. గుత్తిమల్లెలు వి.బ.వ. ధాన్య విశేషం. భాను. 1.9. గుత్తిమొలకొలకులు వి.బ.వ. కోస్తాజిల్లాలలో పండే ఒకరకం వడ్లు. గుత్తివంకాయ వి. రెండు మూడేసి కలిసి గుత్తిగా కాసేరకం. గుత్తివడు (-వడు) అ.క్రి. 1. ముడుగు, ముడుచుకొను. కాశీ. 1 ; 2. కష్టపడు. గుత్తిసెనగ వి. వేరుసెనగ. గుత్తులు వి.బ.వ. ఒకరకం వడ్లు. గుత్తులుగున్నాయి వి. స్త్రీల ఆభరణ విశేషం. గుత్తులుగొను (-కొను) అ.క్రి. గుత్తులు బయలుదేరు. కు.సం. 4.87.

గుత్తిక రూ. గుత్తుక. వి. పాదం.

గుత్తికగువ్వ వి. కపోతాంఘ్రి, గువ్వ గుత్తిక.

గుత్తు¹ రూ.చూ, గుత్తి. వి. 1. గుత్తి, కొత్తు, గొత్తు, గుది ; 2. గెల ; 3. తాళం చెవుల గుత్తి.

గుత్తుగుత్తులు రూ.చూ. గుత్తులుగుత్తులు. వి.బ.వ. ఒక దినుసు వడ్లు. గుత్తులుగుత్తులు రూ. గుత్తుగుత్తులు. వి.బ.వ. ఒక దినుసు వడ్లు.

గుత్తు² రూ.చూ. గుత్త. వి. శిస్తు.

గుత్తుక రూ.చూ. గుత్తిక. వి. పాదం.

గుత్తుగుత్తు వి. మహాభయం కలిగినపుడు ప్రాణాలు కొట్టుకోటానికి అనుకరణం. హరి.పూ. 9.132.

గుత్తులకోల రూ.చూ. గుదులకోల. వి. పొట్టికోల, నేతపడుగు చివర పాయల కాళ్ళు కట్టిన కఱ్ఱ.

గుత్తులు చూ. గుత్తి.

గుత్తులుగున్నాయి చూ. గుత్తి.

గుత్తులుగొను చూ. గుత్తి.

గుత్ప రూ.చూ. కుదప. వి. కుదెప.

గుదగుద వి. పరితపించటంలోని అనుకరణం. క్రి.విణ.ద్రు. రహస్యంగా.

గుదగుదపడు అ.క్రి. పరితాపపడు. బసవ. 7.565. పం. గుదగుదమను అ.క్రి. పరితపించు, దిగులుకలుగు, కలతచెందు. బసవ. 6.264.పం. గుదగుదలాడు అ.క్రి. డగ్గుత్తికతో ఏడ్చు. గుదగుదలు వి.బ.వ. సందేహాలు. బసవ. 3.426 పం.

గుదలం వి. కొబ్బరి బొండాల పొపిర్లకు వేసిన ముడి.

గుదస్తా రూ.చూ. గుజస్తా. వి. గతసంవత్సరం. విశే. వెనుకటి సాలుకు సంబంధించిన.

గుదాం రూ.చూ. గోదాము. వి. ధాన్యాదుల్ని నిలవ ఉంచే పెద్దకొట్టు.

గుదాంగోలె వి. చర్మాలు ఉడక బెట్టే మట్టిపాత్ర.

గుది[1] రూ. గుజి, గుతి, గుదె[2]. వి. 1. ఆకులులోనగువాటి సరం. కు.సం. 2.211; 2. పూలు మొ. వాటి గుత్తి, దండ. ఉ.రా. 6.10; 3. పదాల కూర్పు; 4. కొబ్బరి చెట్టు మొ. వాటిని ఎక్కేటపుడు కాళ్ళకు తగిలించు కొనే బందం; 5. పశువులు బెదిరి పరిగెత్తి పోకుండ అడ్డుపడ టానికి మెడలో జారవిడిచి కట్టిన లావుపాటి పొడవైన కొయ్య తుంట, గుదిపెండెం; 6. నూలులెక్క, రెండుల డీలు; 7. ఊడ్తెగుది, పడుగు చాపేటప్పుడు, ఊడ్తె అడ్డ పట్టినూ పడుగేరే కర్రనూ కలిపేతాడు; 8. అచ్చుగుది, అచ్చుకర్రకు పైన కట్టిన దారం; 9. జంత్రపుగుది, అచ్చు కొట్టే జంత్రం కొయ్యకు కట్టిన దారం; 10. పాయ, పడుగుపోగుల్లో కొంత భాగం; 11. పంటిగుది, దోనె గాడిలో, బద్దె చువ్వ బిగించటానికి, పుల్లకు కట్టిన తాడు; 12. బిగుతాడు, చేదు కర్రలకు మధ్యన రెంటినీ బిగించే పైతాడు; 13. పావతాడు, పూను గర్రనూ పావుచెక్కనూ కలిపేతాడు; 14. మలగుది, పెనకోలకు తగిలించే మలగర్ర దారం; 15. పొట్టితాడు, నేతపడుగులో చివరి పాయకు కట్టిన దారం; 16. దనలి దారం వడికే పూన్పు కొమ్ముకు కట్టిన తాడు; 17. సర్వటి గుంజల అడ్డకట్టెకు జమళ్ళ బొంగుకు తగిలించినదారం; 18. రంగు అద్దటానికి రెండులడీలు కలిపి కట్టిన నూలు.

క. గుది. గుచ్ఛం; త. కొత్తు. గుచ్ఛం, గుత్తి, సమావేశం, కుటుంబం, కొంతు. పూలగుత్తి; మ. కొత్తు. ఆకుల, పువ్వుల గుత్తి.

గుత్తాడు రూ.చూ. గుదిత్రాడు. వి.ఔ. 1. ఊడ్తెగుది; 2. తిరుగుడుగుది; 3. పొట్టితాడు, నేతపడుగులో చివరి పాయకు కట్టినతాడు; 4. అచ్చుగుది; 5. చేదు బిగితాడు. గుదికట్టు అ.క్రి. కాళ్ళుస్తంభించు, భారంమోపు, సమూహ మగు. గుదికట్టె వి. గుదిమాను. గుదికమ్మి వి. కొండి, అచ్చుగుదులు తగిలించే వంకర ఇనపఊచ. గుదికర్ర రూ.చూ. గుదిగట్టి. వి. 1. నాటుకర్ర, బండిమీదజల్ల కదలకుండా చట్రంలో గుచ్చిన కొయ్యముక్క; 2. గెలవానం, ఒకదాని కొకటి తగిలించిన వాసాల జంట. గుదికుచ్చు స.క్రి. పేర్చు, కూర్చు. గుదికూర్చు స.క్రి. సవరించు. గుదికూర్పు వి. మాటలు మొ. వాటి కూర్పు, రచన. గుదికొయ్య వి. 1. పశువులుబెదిరి పరిగెత్తుకు పోకుండా అడ్డుపడటానికి మెడలో కట్టిన కర్ర, గుది పెండెం; 2. గెలవానం. గుదిగర్ర రూ. గుదిగట్టి. వి. అల్లుపట్టేటపుడు పడుగుకు చివరగుదులు కట్టిన కర్ర. గుదిగట్టి రూ. గుదికర్ర, గుదిగర్ర. వి. పరిగెత్తిపోకుండా పశువుల మెడలోకట్టే కర్ర, గుదిబండ. గుదిగాడి రూ. గుదుగాడి. వి. కొలి, నేతగుడ్డ చుట్టే దోనెకు ఒకవైపున ఉండే గుదులు తగిలించుకొనే గాడి. గుదిగుంజలు వి.బ.వ. పసులదొడ్డి మొ. వాటి ద్వారం దగ్గర నిలువుగా పాతిన స్తంభాలు. గుదిగుంపులుచేయు స.క్రి. 1. గుదిగుచ్చు. నిరంకు. 2.32; 2. కలతపెట్టు. గుదిగొను(-కొను) అ.క్రి. 1. దట్టమగు, స్థూలమగు. ఉ.హరి. 2.122. 2. తడబడు. ఉ.హరి. 3.136; 3. అతిశయించు. విష్ణు పూ. 3; 4. మూట కట్టుగా కూలబడు. హరిశ్చ. 4.214. గుదిగ్రుచ్చు స.క్రి. 1. సవరించు. ప్రభు. 7.74; 2. పోగుచేయు, గుదిగూర్చు. గుదిచీల వి. చక్రపుటిరుసు చివర వేసే మేకు, సాయి మేకు. గుదిచెక్క వి. 1. ముసుగు చెక్కకుసి తగిలించటానికి రంధ్రం ఉంచి ద్వారబంధంపై కమ్మిమీద పరచిన చెక్క; 2. గెలవానం, ఒకదాని కొకటి తగిలించిన వాసాల జంట. గుదిజిల్ల వి. చిల్ల, బొక్కెన తూములో దూర్చి మోటమోకు తగిలించే కొయ్యముక్క. గుదితాడు రూ. చూ. గుదిత్రాడు. వి.ఔ. 1. ఊడ్తెగుది, పడుగు చాపేటప్పుడు ఊడ్తెపట్టెను పడుగేరే కర్రనూ కలిపి కట్టిన తాడు; 2. పంటిగుది; 3. దోనెగాడిలో బద్దెచువ్వ బిగించటానికి పుల్లకు కట్టిన తాడు. గుదిత్రాడు రూ. గుది తాడు, గుత్తాడు. వి. ఔ. దూడకాలికట్టుతాడు. గుది త్రోయు స.క్రి. కాళ్ళుకట్టితోయు. ద్వి. హరిశ్చ.పూ. 1716 పం. గుదిదారం రూ. గుద్దారం. వి. 1. ఊడ్తెగుది; 2. పంటిగుది. గుదిపాయ రూ. గుదిపాయి. వి. అచ్చు పాయ, అచ్చువళ్ళలో అచ్చుకర్రకు గుదికట్టిన చోట పాయగా చీలిన భాగం. గుదిపాయతాడు వి. అచ్చువళ్ళలో చివరి గుది పాయదగ్గర అచ్చుకర్రకు కట్టినదారం. గుదిపాయి రూ.చూ. గుదిపాయ. వి. అచ్చుపాయ. అచ్చు వళ్ళలో గుదులు కట్టిన చోట పాయగా చీలిన భాగం. గుదిపుల్ల వి. దోనెగాడిలో బద్దెచువ్వ బిగించటానికి అమర్చిన కొయ్యచువ్వ లేక ఇనపచువ్వ. గుదిబండ వి. గుదికర్ర గుదిమోకు వి. జువ్వాయిమోకు, బండి కాడినుండి పోలు కర్ర కిందుగా ఔలుపు వరకు అమర్చిన తాడు. గుదివడు (-వడు) అ.క్రి. 1. కట్టువడు, మాన్పడు. భార విరా. 3.27; 2. వణుకు. గుదివానం వి. గెలవానం. ఒకదాని కొకటి తగిలించిన వాసాలజంట. గుదివెట్టు (-పెట్టు) స.క్రి. కట్టు, బంధించు. దశకు. 3.108. గుదులకోల రూ. గుత్తులకోల. వి. పొట్టికోల, నేతపడుగు చివర పాయల తాళ్ళు కట్టిన కర్ర. గుదులగూటం వి. పావుచెక్కల గూటం, మగ్గం గుంటలో చెక్కల బిగింపుకు పాతిన కొయ్య. గుదులబద్ద వి. మలబద్ద, నేతపడుగు చివర పొట్టెలుచుట్టే వెదురుబద్ద. గుదులలాక రూ. గుదుల్లాక, గుదుళ్ళలాక. వి. మలబద్ద. నేతపడుగు చివర పొట్టెలు చుట్టే వెదురుబద్ద. గుదులుగుదులు వి.బ.వ. గుంపులు గుంపులు. గుదులువడు అ.క్రి రహస్యా లోచనకు వేరువేరుగా గుంపులు కట్టి మాట్లాడుకొను. గుదులుపెట్టు అ.క్రి. కదలకుండా కూర్చుండటంవల్ల కాళ్ళు స్తంభించు, తిమ్మిరెక్కు. గుదుల్లాక రూ.చూ. గుదులలాక. వి. మలబద్ద, నేతపడుగు చివర పొట్టెలు చుట్టే వెదురుబద్ద. గుదుళ్ళకర్ర వి. అచ్చుకట్టే జంత్రం, కొయ్యలకు అడ్డంగా బిగించి అచ్చుగుదులు తగిలించిన కర్ర. గుదుళ్ళబద్ద వి. మలబద్ద, నేతపడుగు చివర పొట్టెలుచుట్టే వెదురుబద్ద

గుదుళ్ళలాక రూ.చూ. గుదులలాక. వి. మలబద్ధ. నేత పడుగు చివర పొట్టెలుచుట్టే వెదురుబద్ద. గుదేకు రూ. గూదేకు. వి. ఎన్నును గుదిగా ఆవరించిఉన్న ఆకు. గుదేకునద్ద వి. మూడు నెలల్లో పండే ఒక పంట.

గుది² వి. 1. కంతి. మల్ల. వై. 16 ; 2. చీలమండ. ఆం.వా. 2.135.

గుదికాలు రూ. గుదిగాలు. వి. చీలమండ దిగువఉండే భాగం, మడమ. తు. కుతి, కుతిన్-కాల్, కుతి-క్కాల్, కుటి-కాల్ ; మ. కుతి, కుతి-కాల్. గుదిగాలు రూ.చూ. గుదికాలు. వి. చీలమండ దిగువఉండే భాగం, మడమ. గుదిగాళ్ళు వి.బ.వ. సరిగా నడకరాక పోవటం. గుదిత్రాడు వి. దూడకాలికి కట్టేతాడు, బందం. గుదిత్రోయు స.క్రి. కాళ్ళుకట్టి తోయు. ద్వి. హరిశ్చ. పూ. 1716 పం. గుదిపెట్టు వి. కొమ్మువాపు, ఒకరకం సెలరోగం. గుదివాపు వి. పశువుల రొమ్మువాపు జబ్బు, గుండె ముక్కర. గుదులుకట్టు అ.క్రి. కాళ్ళునెప్పులు పుట్టు, గుదులు కొను అ.క్రి. కూలు, ఎక్కువగు, సంకటపడు.

గుదిచివట్టు స.క్రి. కుదియ బట్టు.

గుదిచి వి. 1. చేతికట్టె ; 2. గుదియ ; 3. బడితె.

క. గుదిగె. దుడ్డుకఱ్ఱ, బడితె.

గుదిపె రూ. గుదువ, గుదిబి, గుదిబె, గుదుప. వి. గూటం కొట్టేకొయ్యబడితె.

గుదిబి రూ.చూ. గుదిపె. వి. గూటం, కొట్టేకొయ్యబడితె.

గుదిబె రూ.చూ. గుదిపె. వి. గూటం, కొట్టేకొయ్యబడితె.

గుదిమె వి. పూతకురాని మామిడి, నారింజ మొదలైనవి.

గుదియ రూ. గుదె¹. వి. 1. ముద్గరం, గద. మార్క. 1.135 ; 2. నాలుగు మూరలు నిడివిగల దండం. హరి. ఉ. 6 ; 3. దండం, కఱ్ఱ. పార్వ. 4.67 ; 4. యమదండం. అచ్చ.రా.బాల. 68 ; 5. గుది కఱ్ఱ.

క. కుత్తు, గుదిగె. గద ; తు. గుద్దుని, గుద్దు ; త. కుత్తు, కుత్తల్ ; మ. కుత్తుక ; కో. కుత్ ; తొ. కుడ్ ; మాల్తో. గుత్యో.

సం. గదా. గద.

గుదియకఱ్ఱలు వి.బ.వ. గుదిగుంజలకి అడ్డంగా పెట్టే కఱ్ఱలు. గుదియతాలుపు రూ. గుదియతాల్పు, గుదెతాల్పు. వి. యముడు, దండధరుడు. అచ్చ.రా. సుందర. 23. గుదియతాల్పు రూ.చూ. గుదియతాలుపు. వి. యముడు. గుదియతాల్పుతూపు వి. యామ్యాస్త్రం. అచ్చ.రా.యు. 265. గుదియమోవరి వి. యముడు. గుదియలు వి.బ.వ. ఒక జాతి వడ్లు.

గుదియించు స.క్రి. నిలువు, నెలకొల్పు.

గుదిలకొను అ.క్రి. వగచు, బాధపడు.

గుదిలపుచెట్టు వి. కంకచెట్టు, హరీతకి (Punicagrantum sterculia colorata).

గుదిలి వి. గొడ్డలి, కొయ్యలు, కఱ్ఱలు, చాప్ప మొదలైనవి నరకడానికి పనికి వచ్చే పరికరం.

గుదిలికట్టె వి. గొడ్డలికి వేసే కట్టె.

గుదుం వి. పిలకలు వేసి మొక్క గుబురుగా పెరిగి రావటం.

గుదుకొళ్ళకట్టె వి. పూనుగఱ్ఱ, పాపుచెక్క తొక్కినపుడు అచ్చు కఱ్రను కిందికి లాగే కఱ్ర.

గుదుగాడి రూ.చూ. గుదిగాడి. వి. తొలి, నేతగుడ్డ చుట్టే దోనెకు ఒక వైపున చేసిన చిల్లి.

గుదుప రూ.చూ. గుదిపె. వి. గూటం, కొట్టే కొయ్యబడితె.

గుదుపులు చూ. కుదుపు. వి.బ.వ. దెబ్బలు, పోట్లు.

గుదుము చూ. కుదప. వి. మట్టిగోడ కట్టుబడిలో వచ్చే ఉబ్బు, కుదప.

గుదుముకట్టు అ.క్రి. పైరు గుబురుగా పెరుగు.

గుదులకోల చూ. గుది¹.

గుదులగూటం చూ. గుది¹.

గుదులబద్ద చూ. గుది¹.

గుదులలాక చూ. గుది¹.

గుదులుకట్టు చూ. గుది².

గుదులుకొను చూ. గుది².

గుదులుగుదులు చూ. గుది¹.

గుదులుపడు చూ. గుది¹.

గుదులుపెట్టు చూ. గుది¹.

గుదుల్లాక చూ. గుది¹.

గుదుళ్ళకఱ్ఱ చూ. గుది¹.

గుదుళ్ళబద్ద చూ. గుది¹.

గుదుళ్ళలాక చూ. గుది¹.

గుదె¹ రూ.చూ. గుదియ. వి. 1. గద, ముద్గరం. ప్రబోధ. 5.99 ; 2. దండం, కఱ్ర, దుడ్డు. కాశీ. 2.99.

గుదెకట్టె వి. పూరికప్పు ఎగరకుండా పైన లంకె వేసి పడవేసిన దుక్క. గుదెతాల్పు రూ.చూ. గుదియ తాలుపు. వి. యముడు, గుదియ తాల్పు. గుదెతాల్పువీడు వి. నరక లోకం. గుదెలవాడు వి. రక్షకుడు, వేత్రధారి.

గుదె² రూ.చూ. గుది¹. వి. 1. నూలు లెక్క ; 2. ఊడ్దై గుది ; 3. అచ్చు గుది ; 4. దారం.

గుదేకు చూ. గుది¹.

గుదేకునద్ద చూ. గుది¹.

గుద్ద వి. 1. అపానం, పాయువు. వేమ. 58 ; 2. యోని, అడుగురి ; 3. అడుగు, నేలపై ఆనే పాత్రల కింది భాగం.

ప్రా. గుద-. ముడ్డి ; ప్రా. గుద-. గుదా ; పా. గుద-.

క. గుద. అపానం, మలద్వారం.

<ప్రా. గుద-.

గుద్దకప్పు స.క్రి. వాటలకు మొదట టక్కలు కొట్టి తర్వాత అడుగు భాగం మూయు. గుద్దకోయు స.క్రి. సారె మీద తయారయిన పాత్రను బయటకు తీయడానికి అడుగున ముల్లుతోగాని దారంతోగాని కోయు. గుద్దమూడ్చు స.క్రి. గుద్ద కప్పు, వాటకు మొదట పక్కలు కొట్టి తర్వాత అడుగు భాగం మూయు. గుద్దనోరుతెలియకుండు అ.క్రి. ఏమీ తెలియకపోవు. గుద్దబిళ్ల వి. మొలబిళ్ళ, ఆడ పిల్లల మొలకు కట్టే బిళ్ళ.

గుద్దలి రూ. గుద్దెల, గుద్దెలి, గుద్దేలి, గుద్దేలు. వి. ఔ. చెట్లవేళ్ళు మొదలైనవి పెల్లగించే సాధనం, కుద్దాలం, గునపం. హరి. ఉ. 2.16.

క. గుద్దలి, గుద్లి. గొద్దలి; కొడ. గుద్దలి; తు. గుద్దలి, గుద్దొలి; త. కుంతాళం, కుంతాళి; మ. కుంతాలి; పర్జి. ఒల్గా, కొటల్; కో. కుదయ్; మాల్తో. క్వొదలి.

పో.చూ. సం. కుద్దాల-. గొద్దలి; ప్రా. పా. కుద్దాల; మరా. కుదళ్, కుదాల్, కుద్‌ళా. ద్రావిడ పదమని కిట్టెల్ గుండెర్టుల భావన.

గుద్దలిగొమ (-కొమ) అ.క్రి. హానిచేయ తలచు. భార. శల్య. 2.328; స.క్రి. గుద్దటితో తవ్వు. విక్ర. 2.129. గుద్దలించు స.క్రి. 1. తవ్వు. గుద్దటితో తవ్వు. దశకు. 3.53; 2. వెదకు. కాశీ. 2.41. గుద్దలిపూజ వి. శంకు స్థాపన వేళ చేసే పూజ. గుద్దలిపెట్టు వి. వినాశ కారణం.

గుద్దారం రూ.చూ. గుదిదారం. వి. 1. ఊడ్తె గుది; పడుగు చాపేటప్పుడు, ఊడ్తె అడ్డ పట్టెనూ పడుగేరే కర్రనూ కలిపే తాడు; 2. పంటి గుది, దోనె గాడిలో, బద్దె చువ్వ బిగించటానికి పల్లకు కట్టిన తాడు.

గుద్దిపిచ్చు స.క్రి. పదునుచేయు.

గుద్దిబాయి వి. గుర్రబ్బండ్ల బాయి, గుర్రవు మెడలాగ కొక్కెలుగా ఉన్న రాళ్ళను అమర్చి వాటిమీద చుట్టు కట్ట వేసి కట్టిన బావి.

గుద్దియింగల్లు వి. భారత దేశంలోని ఒక రకమైన చిన్న చేప.

గుద్ధీ చూ. గుద్దలి. వి. చెట్లవేళ్ళు మొదలైనవి పెల్లగించే సాధనం, కుద్దాలం, గువపం.

గుద్దు[1] రూ.చూ. గ్రుద్దు. స.క్రి. పిడికిలితో పొడుచు. వి. గుద్దు.

గుద్దుముగ్గు రూ. కుద్దుముగ్గు. వి. మొట్టికాయల ముగ్గు, పిడికిల్లో ముగ్గు పోసుకొని పక్కలకు కొడుతూ వేసే ముగ్గు. గుద్దులాట వి. ముష్టా ముష్టి <గుద్దు+-లు+ఆట. గుద్దులాడు అ.క్రి. ఒండొరులతో యుద్ధంచేయు. <గుద్దు+-లు+ఆడు.

గుద్దు[2] వి. పార, చీలికలాగ ఉండే రంధ్రం.

గుద్దు[3] వి. దిమ్మ, రాతితో కట్టిన స్తంభం.

గుద్దువాలు వి. గుద్దలించే ఆయుధం, గుద్దలి.

గుద్దెల రూ.చూ. గుద్దలి. వి. తవ్వడానికి ఉపయోగించే సాధనం.

గుద్దెలి రూ.చూ. గుద్దలి. వి. తవ్వకోడానికి వాడే పరికరం.

గుద్దేలి రూ.చూ. గుద్దలి. వి. తవ్వకోడానికి వాడే పరికరం.

గుద్దేలు రూ.చూ. గుద్దలి. వి. తవ్వడానికి ఉపయోగించే సాధనం.

గువక[1] రూ. గునుక. వి. చిన్న పరుగు, మెల్లని పరుగు.

గువక[2] రూ.చూ. గులక[3]. వి. గువ్వ, పత్తి తియ్యగా మిగిలిన వట్టి కాయ లేదా గుల్ల.

గువకలు రూ.చూ. గునుకులు. వి.బ.వ. తృణ ధాన్య విశేషం.

గువకాలకట్టె వి. పూనుగర్ర, పావుచెక్క తొక్కినపుడు, అచ్చు కర్రంత పొడుగునా అడ్డంగా ఉంటుంది.

గువగువ క్రి. విశే. ద్రు. వేగంగా (నడవటంలో అయ్యే ధ్వనికి అనుకరణం). విక్ర. 2.129.

గువగువవరచు అ.క్రి. గునుకు పరువులతో నడచు.

గువంగి రూ.చూ. గున్నంగి[1]. వి. కొండ చింత చెట్టు (Phyllanthus chiolizandra).

గువపవకోడి రూ.చూ. గున్నవకోడి. వి. అడవి కోడి.

గువవము వి. గడ్డపార, ఖనిత్రం. హరి. ఉ. 2.16.

క. కొణపి. బడితె, ధాన్యాన్ని కూర్చే సాధనం.

పో.చూ, సం. కుణప-. గడ్డపార; ఖనిత్ర-. గునపం.

గువబాన వి. వెడల్పు మూతిగల బాన.

గువహ వి. నేరం, పాపం.

హిం. ఉ. గునాహ్. పాపం.

<ఉ. గునాహ్.

గువాగారి రూ.చూ. గుణేగారి. వి. అపరాధం.

గువాదరం వి. పునాది, నిర్మాణం నమూనా ప్రకారం గోడల బలంకోసం భూమిలో మొట్ట మొదట తవ్వే గుంట.

గువాది వి. పునాది, నిర్మాణం నమూనా ప్రకారం గోడల బలంకోసం భూమిలో మొట్ట మొదట తవ్వే గుంట.

గువాదిగుంత వి. పునాదిగాడి, పునాదిగొయ్య. గునాది గోడ వి. పునాదిగోడ, పునాదిలో కట్టిన గోడ. గునాది బొండు వి. పునాది గోడమీద పరిచే పెద్ద రాయి.

గువామొలమాలు వి. బిడ్డలు కట్టుకొనే కటిసూత్ర విశేషం. భాను. వి. 1.69.

గువావర్తవం చూ. గునాది. వి. పునాదులు తవ్వే ముందు నరిచూచుకొనే కొలత.

గువితి వి. దూలానికి తగిలించే ఇనప కొక్కెం.

గువియు అ.క్రి. 1. నర్తించు, ఆడు. పండి. చ. 1.55; 2. చలించు. భాగ. 10. ఉ.488; 3. కులుకు. పాండు. 1.165; 4. చెదరు; 5. గొణుగు, లోలోన వల్లించు కొను; 6. బాధపడు.

క. కుణి. నర్తించు, ఆడు; గుణ, గుణు, గొణ. నణుక్కోవడంలోని అనుకరణం; తు. గుణుగుణు, గుణుగుత్తు, గునుగును. నణుక్కోవటం; త. కుని. నర్తించు, ఆడు. కుణుకుణు. నణుగుడు; మ. కునిక్క. నర్తించు, దుముకు.

గునిపాడు రూ.చూ. గునిసియాడు. అ.క్రి. 1. నర్తించు, ఆడు. బ్రహ్మో. 4.113వ; 2. చలించు. గువిసినడచు అ.క్రి. కులుకుతూ నడుచు. శుక. 3.314. గునిసియాడు (-ఆడు) యా. గునిసాడు. అ.క్రి. 1. నర్తించు, ఆడు. కు. సం. 12.103; 2. చలించు. బహుళా. 3.6.

గువిసాడు చూ. గునియు.

గునిసినడచు చూ. గునియు.

గునిసియాడు చూ. గునియు.

గువిసె రూ. గొనిసె. వి. పొట్టివాడు, వామనుడు. ఆం. భా. 2.123.

గుమక రూ.చూ. గునక[1]. వి. చిన్నపరుగు, మెల్లనిపరుగు.

గుమకలు రూ.చూ. గునుకులు. వి.బ.వ. ఒక దినుసుపైరు.

గుమకు[1] రూ. గున్కు. అ.క్రి. 1. పరిగెత్తు. భాగ. 6.325; 2. మందంగా పరుగెత్తు. మను. 4.47; వి. చిన్న పరుగు, మెల్లనిపరుగు. ఆం. భా. 2.224.

గునుకుడు రూ. గునుగుడు. వి. చిన్నపరుగు, మెల్లని

పరుగు. ఆం. భా. 2.224. గునుకునడ వి. మెల్లనినడక, మంద గమనం. రాజవా. 2.44 గునుకునడుపు రూ. గునుగునడుపు. వి. మెల్లనినడక, మందగమనం. చంద్ర. భా. 2.3. గునుకు పరుగిడు అ.క్రి. గునుకులాడు. గునుకుపరుగు రూ.చూ. గునుకు పరువు. వి. అల్పధావనం, మెల్లని పరుగు. గునుకుపరువు రూ. గునుకుపరుగు, గునుకుపర్వు, గునుగుపరుగు. వి. చిన్నపరుగు, మెల్లనిపరుగు. వరాహ. 11.76. గునుకుపర్వు రూ.చూ. గునుకుపరువు. వి. అల్పధావనం, మెల్లనిపరుగు. దశా. 7.23. గునుకురాటం వి. నూలుతీసేరాట్నం. గునుకు లాడు అ.క్రి. గునుకుపరుగిడు. (గునుకు[1] +-లు+ఆడు). గునుకెత్తు అ.క్రి. పరిగెత్తు. వేంక. పంచ. 4.571. <గునుకు[1]+ ఎత్తు.

గునుకు[2] రూ. గునుగు. వి. 1. తృణ విశేషం. ఆము. 6.13; 2. కరువుకాలంలో తినే తృణ ధాన్య విశేషం.

పో. చూ. క. గుంద. ఒకరకం గడ్డి.

గునుకుగడ్డి వి. కరువుకాలంలో తినే తృణధాన్య విశేషం. గునుకు(బ్రాలు వి.బ.వ. గునుకు బియ్యం. కాశ. 3.67. గునుకులు రూ. గనకలు, గునుకలు. వి.బ.వ. తృణధాన్య విశేషం, అమడలు. కాశ. 3.151, ఆం. భా. 2.236.

గునుకు[3] స.క్రి. 1. దీపం వత్తిని రెండువేళ్ళతో ఒత్తిఆర్పివేయు; 2. ఊచు; 3. మలుపు; 4. మూయు.

గునుకెత్తు చూ. గునుకు[1].

గునుకోలుకర్ర వి. పూనుగర్ర, పావుచెక్క తొక్కినపుడు, అచ్చు కర్రను కిందికి లాగేకర్ర.

గునుగు రూ.చూ. గునుకు[2]. వి. ఒకజాతిగడ్డి, తృణం.

గునుగుడు రూ.చూ. గునుకుడు. వి. మెల్లనివరుగు.

గునుగుపరుగు రూ.చూ. గునుకుపరువు. వి. మెల్లనిపరుగు.

గునుగునడుపు రూ.చూ. గునుకునడుపు. వి. మెల్లనినడక, మందగమనం.

గునుచు అ.క్రి. చిన్నగా ఏడ్చు.

గునుపము వి. గద, ఇనపదుడ్డు. ఆం. భా. 2.216.

గునుపు రూ. గొనపు, గొనుపు. 1. విలాసం. ఆం. భా. 1.139; 2. సొగను; 3. వృక్షవిశేషం.

గునుపుకోడి రూ.చూ. గున్నసకోడి. వి. అడవికోడి.

గుమ్కు రూ.చూ. గునుకు[1]. అ.క్రి. 1. మందంగా పరిగెత్తు. ఆము. 4.169; 2. పరిగెత్తు.

గుంత రూ.చూ. గ్రుంత. విశే. లోతైన, పల్లమైన. మార్క. 5.141. వి. 1. చిన్నగొయ్యి, గుంట. వేంక. పంచ. 1.308; 2. పిరిది మీదగుంట, కూపకం.

గుంతకండ్లు వి.బ.వ. లోతుకళ్ళు. గుంతపురువు వి. క్రిమి విశేషం. ప్రబంధ. 130. గుంతపొంగలి వి. ఆవిరి కుడుం. గుంతబింది వి. వంటెంగచెట్టు (Bredehia mantana). గుంతమగ్గం రూ.చూ. గుంటమగ్గం. వి. గోతిమగ్గం, నేత బయలులో గుంటదగ్గిర అమర్చిన మగ్గం. గుంతల కొయ్య వి. పావుచెక్కల గూటం, మగ్గం గుంటలోపావు చెక్కల బిగింపుకు పాతినకొయ్య. గుంతలగూటం వి. గుంట గూటం. పావుచెక్కల గూటం మగ్గం గుంటలో పావు చెక్కల బిగింపుకు పాతిన కొయ్య. గుంతనల్ప వి. కుదం కొట్టిన తర్వాత పల్చగ మున్నగ సర్పడానికి వాడేనలప.

గుందరి వి. వైద్యుడు, వెజ్జు.

గుంది వి. పాదు, గుంజలు మొదలైనవి పాతటానికి గడ్డపలు గుతో తవ్విన లోతైనగుంట.

గున్న వి. 1. పంది, ఏనుగు, హంస మొ. వాటిపిల్ల. సిం. ద్వా. 8.29; 2. క్షుపం, కురచకొమ్మలు, ఊడలు గల చెట్టు, గుబురుగా పెరిగిన (మామిడి మొ. వాటి) మొక్క. ఆం.భా. 2.36. విశే. వామనం, పొట్టి. ఆం. భా. 2.123.

క. గున్న. చిన్న, పొట్టిఏనుగు, కున్ని. పిల్లజంతువు; త. కుఞ్ఞు. పక్షులు, జంతువులపిల్లలు; మ. కున్ను, కున్ని. చిన్న, పసి; కో. కుంజ్. దేవుడిచ్చినబిడ్డలు. కునే. చిన్న; కొలా. కున. కుక్కపిల్ల.

నం. కుణక-. పిల్ల.

గున్నపురుగు వి. అవిసెచెట్లకు పట్టేనల్లని లావాటి పురుగు. గున్నపెంకు వి. పూలతొట్టి. గున్నసుర రూ.చూ. గున్నసొర. వి. నల్లరెక్కలుగల సొరచేప. క. నెయికళ్ళి ధాంతి; త. కొప్పువిసుర, కత్తసుర, కలకుమత్తెసుర; మ. యూకన్(సావు. గున్నసొర రూ. గున్నసుర. వి. నల్లరెక్కలసొరచేప. గున్నేనుగు వి. 1. పొట్టిగా లావుగా ఉన్నవ్యక్తి; 2. పొట్టిఏనుగు. <గున్న+ఏనుగు.

గున్నంగి[1] రూ. గునంగి. వి. 1. కొండచింతచెట్టు, వృక్ష విశేషం. హంస. 4.11; 2. మూలికావిశేషం (Phyllanthus chorizandra).

గున్నంగి[2] వి. పక్షివిశేషం. ప్రబంధ. 234.

గున్నవకోడి రూ.చూ. గున్నసకోడి. వి. గునప (అడవి) కోడి.

గున్నావట్టు రూ. గున్నాబట్టు. వి. వెండి, బంగారువలె మెరిసే కాగితం.

క. గున్నాం, గున్నాంపట్టె. ఆభరణాలుగా ఉప యోగించే కాకిబంగారంతో ఉన్న పేపరుమలాం; త. కుఋనా. ఆభరణాలుగా ఉపయోగించే కాకిబంగారంతో ఉన్న పేపరు మలాం.

గున్నాబట్టు రూ.చూ. గున్నావట్టు. వి. నగిడ. ఎద్దుకొమ్ములకు అలంకారానికి తొడిగే కాకి బంగారంరేకు.

గున్నేనుగు చూ. గున్న.

గున్నేలమూకుడు వి. కొండిలమూకుడు.

గువ్వవకోడి రూ. గునపనకోడి, గునుపుకోడి, గున్నసకోడి. వి. అడవికోడి, ప్రబంధ. 2.34.

గుబ్రౌతు రూ.చూ. గుండ్రౌతు. వి. గుండు, గుండ్రంగాఉండే రాయి.

గుపారము రూ. గుబారము. వి. మల్లయుద్ధవిన్నాణం.

గుపారు రూ. గుబారు. వి. 1. అంతటావ్యాపించటం; 2. అపవాదు.

గుప్తా ప్రత్య. వైశ్యులపేర్లచివర చేర్చబడే నామానుబంధం.

నం. గుప్త- వైశ్యుల ఉపనామం.

<నం. గుప్త-.

గువ్వటించు చూ. గుప్పు[1].

గువ్వన చూ. గుప్పు[2].

గువ్వనకూర చూ. గుప్పు[1].

గుప్పలించు చూ. గుప్పు[1].

గుప్పళించు చూ. గుప్పు[1].

గుప్పించు చూ. గుప్పు[1].

గుప్పిడి చూ. గుప్పు[1].

గుప్పిలి చూ. గుప్పు[1].

గుప్పిలించు చూ. గుప్పు[1].

గుప్పు[1] స.క్రి. 1. బాణాదులను అధికంగా ప్రయోగించు. నిర్వ.రా. 3.16 ; 2. పొదుచు. భోజ. 6.21 ; 3. (అధికంగా) పెట్టు, ఉంచు. భోజ. 7.226 ; 4. గట్టిగాదంచు. వాల్మీ. 2.105 ; 5. చల్లు, చిమ్ము. చంద్రాంగ. 4.163 ; 6. వర్షించు. ద్వి.సార. చ. 3.120.

క. గుప్పు, కుప్పు, గుప్పె, కుప్పె. పోగు, రాసి. తు. గుప్పె ; పో.చూ. గోం. గుప్. మూసివేయు; కొఆొప్. పిడికెడు, పో.చూ. తు. గుప్పని, గూచుని, ఒలకపోయు ; బ్రా. ఖుంబ. కౌగలించుకొను.

గుప్పటించు రూ.చూ. గుప్పళించు. స.క్రి. ఉప్పళించు. అ.క్రి. పుక్కిళించు. గుప్పవకూర వి. చిందరవందర. గుప్పలించు రూ.చూ. గుప్పళించు. స.క్రి. 1. చల్లు ; 2. ఉప్పళించు ; అ.క్రి. పుక్కిలించు. గుప్పళించు రూ. గుప్పటించు, గుప్పలించు, గుప్పిలించు. స.క్రి. 1. కలిగించు. పుట్టించు. పాండు. 3.190 ; 2. చల్లు. పాండు. 4.16 ; 3. అడుగులుగంతులువేయు. పాంచాలీ. 2.16 ; 4. ఉప్పళించు, అ.క్రి. 1. అతిశయించు. రాజవా. 2.58 ; 2. పుక్కిళించు. భాను. 2.73. గుప్పించు స.క్రి. 1. గుప్పు (బాణాదులను అధికంగా) ప్రయోగించు. భార. భీష్మ. 3.319 ; 2. (అధికంగా) ఇచ్చు. హర. పీఠి. 7 ; 3. వర్షించు.విష్ణు.పు. 7.244. గుప్పిడి రూ.చూ. గుప్పిలి. వి. పిడికిలి. గుప్పిలి రూ. గుప్పిడి. వి. ఔ. పిడికిలి. క్రీడా. 166. గుప్పిలించు రూ.చూ. గుప్పళించు. స.క్రి. 1. చల్లు ; 2. ఉప్పళించు. అ.క్రి. పుక్కిలించు. గుప్పుడు వి. గుప్పటం, పోటు. ప్రబంధ. 78. గుప్పుతెప్పున క్రి.విశ.ద్రు. అతిశీఘ్రంగా. శుక. 1.450. గుప్పున[1] క్రి.విశ.ద్రు. 1. శీఘ్రంగా, వేగంగా. బసవ. 7.676 ; 2. అకస్మాత్తుగా. రామాభ్యు. 6.176. గుప్పెఁడు విశ. పిడికెడు < గుప్పు[1] + -ఎఁడు.

గుప్పు[2] వి. 1. దిగడం, దూకడం, లేవడం, వెళ్ళడం, పడడం, మొ. వాటిలోఅయ్యే ధ్వనికి అనుకరణ. జైమినీ భా. 8.158 ; 2. వాసనకొట్టడం, మోయటం మొ. వాటిలో అయ్యే అనుకరణం. ఉ.రా. 6.24 ; 3. గుద్దడం, పొడవడం, తోయడం మొ. వాటిలో అయ్యేధ్వనికి అనుకరణం. వాల్మీ. 2.96.

గుప్పన[2] వి. తియ్యన, మధురిమ. గుప్పున[2] క్రి.విశ.ద్రు. గుప్పునేటట్లుగా. గుప్పుప్పున క్రి.విశ. ద్వి. మిక్కిలి తొందరగా. గుప్పుమను అ.క్రి. వార్త (వాసన) వెంటనే వ్యాపించు.

గుప్పెఁడు చూ. గుప్పు[1].

గుబ వి. గుడ్లగూబ.

పో.చూ. సం. ఘూక-. గుడ్లగూబ.

గుబక వి. తలుపుగందపట్టెమీది గుబ్బ.

క. గుబ్బి. గుబ్బ ; తు. గుబ్బి, గుబ్బె. గుండి, లోహపుగుబ్బ ; త. కుమిళ. గుబ్బ; కుమిఴ్. గుబ్బ ; మ. కుమిళ. గుబ్బ.

పో.చూ. సం. కుంభక-. చిన్నకుండ ; కుంభస్థలం పైభాగం.

గుబగుబ వి. 1. సముద్రతరంగాలు మొ. వాటిధ్వనికి అనుకరణం. హరిశ్చ. 2.126 ; 2. నీరు మొ. వచ్చేటప్పటి ధ్వనికిఅనుకరణం. సుదంతా. 2.159 ; 3. కోకిలపలకటంలోనిధ్వనికి అనుకరణం. శశా. 2.86 ; 4. గందరగోళం.

క. గుబుగుబు. అనుకరణధ్వని.

గుబగుబలాడించు స.క్రి. తొందరచేయు. గుబగుబలు వి.బ.వ. తొందరపనులు.

గుబదాడ రూ.చూ. గూబతడ. వి. ఒకరకం చిన్నచెట్టు.

గుబదార రూ.చూ. గూబతడ. వి. ఒకరకం చిన్నచెట్టు.

గుబరేయు స.క్రి. బోర్లేయు, కుండలు అడుగుభాగం పైకి వచ్చేటట్లు ఒకదానిపై ఒకటిపేర్చు.

గుబలకమ్మ వి. 1. చన్నులురాని స్త్రీ ; 2. ఏపనీ చేయకుండా కూర్చునే స్త్రీ.

గుబలి రూ.చూ. గుబిలి[1]. వి. శకునపక్షి.

గుబాటున క్రి.విశ.ద్రు. హఠాత్తుగా, చటుక్కున. ధ్వన్యను.

గుబాదెబ క్రి.విశ.ద్రు. చప్పుడయ్యేటట్లుగా. వి. హొయలు, విలాసం.

గుబార వి. లేనిమాటలు కల్పించటం.

గుబారము రూ.చూ. గుపారము. వి. మల్లబంధ విశేషం.

గుబారు వి. 1. పుకారు ; 2. గందరగోళం.

క. గుబారు. సమూహం, ధ్వని,

గుబారుచేయు అ.క్రి. 1. కుట్రపన్ను. రాధా. 3.78 ; 2. పుకారు పుట్టించు, లేనిపోని మాటలు కల్పించు.

గుబాలను చూ. గుబాలు.

గుబాలు రూ.చూ. గుభాలు. వి. పగలటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. శేష. 1.

గుబాలను అ.క్రి. గుభిల్లను, గుండె గుబేలను. గుబాలున రూ. గుబాళున, గుభాలున. క్రి. విశ.ద్రు. గుబాటున, చటుక్కున, గుబాలుమను అ.క్రి. గుభిల్లను, గుబాలను.

గుబాళించు అ.క్రి. 1. పరిమళించు, సువాసనకొట్టు. విజయ. 2.157 ; 2. ఉక్కబెట్టు.

గుబాళింపు వి. 1. ఉక్క ; 2. సువాసన.

గుబాళున రూ.చూ. గుబాలున. క్రి.విశ.ద్రు. హఠాత్తుగా, వెంటనే.

గుబావరి రూ. గుబావరీ. వి. స్త్రీ చెవి గూబలకు ధరించే నగ.

గుబావరీ రూ.చూ. గుబావరి. వి. స్త్రీలు చెవి గూబలకు ధరించే ఆభరణం.

గుబి రూ.చూ. గుబ్బి[2]. వి. గుబ్బిగుడ్డ, సారె సులువుగా తిరగడానికి వీలుగా రంధ్రమున్న రాయికి మట్టి, వరిపొట్టు కలిపి భూమిలో పాతిపెట్టిన మట్టిదిమ్మ.

గుబిదుంక వి. గుబ్బికన్ను, సారె మొలడించడానికి గుబ్బరాయి మధ్యలోని రంధ్రం. గుబిరాయి రూ.చూ. గుబ్బిరాయి. వి. కనికరాయి, సారెమొలను డించడానికి గుబ్బి

గడ్డిలో పొదిగిన రంధ్రమున్న రాయి. గుబిరాయిబొక్క వి. గుబ్బికన్ను, సారె మొలను దించడానికి గుబ్బిరాయి మధ్య లోని రంధ్రం. గుబిలిగడ్డ రూ.చూ. గుబ్బిగడ్డ. సారె నులువుగా తిరగడానికి వీలుగా రంధ్రమున్న రాయికి మట్టి, వరిపొట్టు కలిపి భూమిలో పాతిపెట్టిన దిమ్మ.

గుబితలుపు రూ,చూ. గుబ్బితలుపు. వి. కుసితలుపు, కుసి మీద తిరిగే తలుపు.

గుబిరిక వి. ఒకరకం వల.

గుబిలి[1] రూ. గుబలి, గుమిలి. వి. పక్షివిశేషం, ఒకానొక శకున పక్షి, కనకాక్షి. ఆం.భా. 2.91.

క. గుబిరి. పక్షివిశేషం.

గుబిలిగాఁడు వి. ఒకానొక పక్షి. హంస. 3.12.

గుబిలి[2] రూ. గులిబి, గులిమి, గులివి, గుల్మి. వి. గుమిలి, చెవిలో ఏర్పడే నల్లని పదార్థం. ఆం.భా. 2.134.

క. కుఱుగణి, కూకణి, కూగణి, కూగణె, కొగ్గు. కుగ్గె. గుమిలి; తు. కిరమ్బిలు, కిగమ్బిల్లు. గుమిలి; త. కుఱుంపి. గులిమి; పర్జి. గిరుబ్. గులిమి; గోం. కొరంగెడ్. గులిమి; కువి. కిర్పెజ్జి. గులిమి.

గుబిల్లను అ.క్రి. గుబేలుమను, గుండెబెదరు.

గుబీలు రూ.చూ. గుభిల్లు. వి. పడటంలోని ధ్వనికి అనుకరణం.

గుబుకు[1] రూ. గుముకు, గూకు[2]. అ.క్రి. గుద్దు, పిడికిటితో పొడుచు.

క. కుమ్ము. పిడికిలితోకొట్టు, కుమ్మసు, కుమ్మిసు. దంపించు; కొడ. కుమ్మ్, గుమ్ము. గుద్దు; త. కుమ్ము. పిసికికలుపు. నొక్కు; కుముక్కు. పిడికిలితోకొట్టు; కుమి. ఎక్కువ దంచటం; కుమై. పిడికిలితో గుద్దటం లేక కొట్టటం; మ. కుమ్ము. రోటిలోవేసి కొట్టు; తొ. కుమ్. మెల్లగా దంచు; కిమ్బ్. కొట్టు, దంచు; కొం. కుమ్. పొట్టు తీయటాని. మెల్లగా దంచడం.

గుబుకు[2] వి. నడవటంలోని ధ్వనికి అనుకరణం.

గుబుక్కున క్రి. విశే. ద్రు. గుబాలున.

గుబుగడ్డ రూ.చూ. గుబ్బిగడ్డ. వి. సారె నులువుగా తిరగడానికి వీలుగా రంధ్రమున్న రాయికి మట్టి వరిపొట్టు కలిపి భూమిలో పాతిపెట్టిన మట్టిదిమ్మ.

గుబురాయి రూ.చూ. గుబ్బిరాయి. వి. కనికరాయి, సారె మొలను దించడానికి గుబ్బిగడ్డలో పొదిగిన రంధ్రమున్న రాయి.

గుబురు రూ.చూ. గుమురు. వి. 1. సమూహం, గుంపు; 2. నాటుకొన్న చెట్టు ఆకులు దట్టంగావేసి ఏపుకువచ్చేదశ.

గుబురుకొను రూ.చూ, గుమురుకొను, అ.క్రి. సాంద్రమగు. జాహ్న. 3.32. గుబురులుకొను అ.క్రి. గుంపులుకట్టు. నిర్వ.రా. 5.141.

గుబులు వి. 1. గుప్పుమనికొట్టే వాసన. చమ. 1.12; 2. భయం; 3. ఉన్మాదం; 4. ఉడుకు, తాపం.

గుబులుకొను రూ. గుబుల్కొను. అ.క్రి. వాసన గుప్పున కొట్టు, పరిమళించు. విక్ర. 8.7. గుబులుగా (కావ్) క్రి.విశే. ద్రు. గట్టిగా, బిగ్గరగా. గుబులుగుబులుగా క్రి.విశే.ద్రు. ప్రతిధ్వనించేటట్లు. గుబుల్కొను రూ.చూ. గుబులుకొను అ.క్రి. గుప్పున వాసనకొట్టు.

గుబుల్కొను చూ. గుబులు.

గుబుసు వి. కపటం, మోసం.

గుభేలను చూ. గుబేలు.

గుబేలు రూ.చూ. గుభాలు. వి. పడటంలో అయ్యే ధ్వనికి అనుకరణం.

గుబేలను అ.క్రి. అకస్మాత్తుగా గుండెలో బెదురు కలుగు. గుబేలున రూ.చూ. గుభేలున. క్రి.విశే.ద్రు. 1. గభాలున, హఠాత్తుగా; 2. హఠాత్తుగా బెదురుకలుగగా. గుబేలుమను అ.క్రి. అకస్మాత్తుగా, గుండెలో బెదురు కలుగు.

గుబ్బ రూ. గుబ్బె. వి. 1. తలుపు గందపెట్టెలు మొ. వాటి మీది బొగడ. బసవ. 3.520; 2. గొడుగుమీది గుబ్బ. హరి. పూ. 7.178; 3. బాణం అలుగుకింది గుబ్బ. మను. 4.115; 4. కుచం, చన్ను, ఆము. 5.104; 5. పర్వతం. రామాభ్యు. 1. 26; 6. కంతి. ఆం.భా. 2.74; 7. గుండుమేకు, గుబ్బచీల; 8. బరువుగా ఎత్తుగాఉన్న రాతిగుండు; 9. పిట్టగోడమీద అక్కడక్కడ అలంకారానికి కట్టిన చిన్న దిమ్మ; 10. సుత్తితల; 11. పిడచ కింది గుండ్రటి లోహపు ముద్ద; 12 దోనుగ బొడ్డు; 13. మరనాడెమొన అరిగి పోకుండా బిగించిన ఇనప పొన్ను; 14. గుబ్బుకొయ్య, ఎదురుదోనెను మోపే కొయ్యగూటం; 15. బొడ్డుకొయ్య, మగ్గంమీద నేతబట్ట చుట్టె కొయ్యకు ఆధారంగా ఎడమపక్క నేలలో పాతిన కొయ్యగూటం; 16. నాటుకొన్న చెట్టు ఆకులు దట్టంగా వేసి ఏపుకు వచ్చే దశ; 17. కాలిజోడుమీద ముడి; 18. బొడ్డు. విశే. గుండ్రనైన. శృం.నై. 6.22.

క. గుబ్బి. గుబ్బ. బుడిపె; కుప్పు. శరీరంపై అస్వాభావికమైన గుండ్రటికాయ, కణితి; తు. గుబ్బి, గుబ్బె. గుండి, బుడిపె; త. కుమిఴ్. గుండి, గుబ్బమేకు, కుమిఴ. గుబ్బ, గుబక; కుప్పి. బెత్తం మొ. వాని లోహపు పొన్ను; మ. కుమిఴ్.-గుబ్బ, గుబక.

గుబ్బకాయ వి. వీణకు అమర్చే సొరకాయ. వాల్మీ. 3.132. గుబ్బకారు వి. చివర లావుగా ఉండి పట్టునిచ్చే పట్టుకారు. గుబ్బకూరుడుతలుపు వి. కుసితలుపు, కుసిమీద తిరిగే తలుపు. గుబ్బకొయ్య రూ. గుబ్బెకొయ్య. వి. బొడ్డు కొయ్య, మగ్గం మీద నేతబట్ట చుట్టే కొయ్యకు ఆధారంగా, ఎడమపక్కనేలలో పాతిన కొయ్య గూటం. గుబ్బగురుడు వి. బొడ్డుకొయ్య, మగ్గం మీద నేతబట్ట చుట్టే కొయ్యకు ఆధారంగా ఎడమపక్కన నేలలోపాతిన కొయ్య గూటం. గుబ్బగూరుడు వి. నేలమీద ఆనుతూ ఒంటిరెక్కతలుపు తిరగడానికి తోడ్పడే తలుపు పట్టెలోని చెక్కబడిన భాగం. గుబ్బగొడుగు వి. గుడ్డగొడుగు. గుబ్బచీల వి. గుబ్బ, గంధపు పట్టెలమీద బలానికి అలంకారానికి నాటిన గుండ్రటి మేకు. గుబ్బపీట వి. కొండచరియ. గుబ్బపొన్ను వి. బొడ్డుకొయ్యకు అమర్చే, దోనె చివరి భాగం (గుబ్బ) అరిగిపోకుండా వేసిన ఇనపకట్టు. గుబ్బమాను వి. బొడ్డు కొయ్య, మగ్గంమీద, నేతబట్ట చుట్టే కొయ్యకు ఆధారంగా,

ఎడమవక్కన నేలలోపాతిన కొయ్య గూటం. గుబ్బమేకు రూ. గుబ్బామేకు. వి. 1. తలగల ఒకరకమైన మేకు; 2. గంధపెట్టెలమీద బలానికి అందానికి నాటిన గుండ్రటి మేకు. గుబ్బమొల రూ. గుబ్బిమళ. వి. గంధపెట్టెల మీద బలానికి, అందానికి నాటిన గుండ్రటి మేకు. గుబ్బ్రమాను వి. కుండలుచేసే సాధనం. గుబ్బతేఁడు వి. హిమవంతుడు. గుబ్బలకొమరాలు వి. గుబ్బెత, యువతి. శృం.నై. 6.66. గుబ్బలతలుపు వి. ఇత్తడిపొన్నులు గందెవాట్ల మీద బిగించిన తలుపు. గుబ్బలాఁడి వి. పెద్ద గుబ్బలు కలది, యువతి. నరన. 5.177. గుబ్బలు వి.బ.వ. చూచుకాలు, చనుమొనలు. గుబ్బవిలుకాఁడు వి. మేరుధన్వుడు, శివుడు. గుబ్బసరము వి. ఒకవిధమైన హారం. ఉ.హరి. 2.172. గుబ్బెత వి. పెద్ద గుబ్బలు కలది, యువతి. ప్రభా. 5.99.

గుబ్బటిలు[1] రూ.చూ. గుబ్బటిల్లు[1]. అ.క్రి. వానన మొ. వ్యాపించు.

గుబ్బటిలు[2] రూ. గుబ్బటిల్లు[2]. అ.క్రి. ఘూర్ణిల్లు, తిరుగుడుపడు. ఉ.హరి. 4.216.

గుబ్బటిల్లు[1] రూ. గుబ్బటిలు[1]. అ.క్రి. వానన మున్నగునవి వ్యాపించు.

గుబ్బటిల్లు[2] రూ.చూ. గుబ్బటిలు[2]. అ.క్రి. ఘూర్ణిల్లు, తిరుగుడు పడు

గుబ్బతి వి. గుబ్బ, పర్వతం, ఆం.భా. 2.127.

నం. కుబ్జ-. కడవ, ఒకరాశి.

గుబ్బతిలు రూ. గుబ్బతిలు. అ.క్రి. 1. ప్రజ్వలించు, మండు. భార.శాంతి. 3.268 ; 2. ఉప్పొంగు, పొంగు, నిట్టగమ్ము. జైమినీభా. 92 ; 3. అతిశయించు. హంస 1.186 ; 4. ఉడుకు, పరితపించు.

గుబ్బతిల్లు రూ.చూ. గుబ్బతిలు. అ.క్రి. 1. అతిశయించు. వసు. 1.137 ; 2. ఉడుకు, పరితపించు, ద్వి.పరమ. 5.420 వ ; 3. మండు ; 4. ఉప్పొంగు, పొంగు.

గుబ్బదార[1] వి. ఉత్తర సర్కారులు, కర్ణాటకల్లోని కొండ ప్రాంతాల్లో పెరిగే పెద్ద ఆకులు కల మొక్క (Grewia-abutilifolia).

గుబ్బదార[2] వి. తెల్లని పూలుపూసే ఒకతీగ (Symphorema involucratum).

గుబ్బవ క్రి. విశే. ద్రు. శీఘ్రంగా. వేగంగా. విక్ర. 2.105.

గుబ్బలి చూ. గుబ్బ. వి. పర్వతం, కొండ. ఆం.భా. 2.127.

గుబ్బలికాఁడు రూ. గుబ్బిలికాఁడు. వి. చిరుగూబ, కనకాక్షి, ఒకరకం శకునపక్షి. గుబ్బలిదొర వి. గుబ్బలి రాజు, హిమవంతుడు. గుబ్బలిపట్టి వి. పార్వతి హిమవంతుని కుమార్తె. దశా. 2.69. గుబ్బలిపట్టిపట్టము వి. సింహం. వ్య. పార్వతియొక్క వాహనం. గుబ్బలియొకిమీఁడు (-ఎకిమీఁడు) వి. గుబ్బలిదొర, హిమవంతుడు. గుబ్బలిరాకన్నియ వి. పార్వతి, పర్వతరాజ పుత్రి. అచ్చ. రా.బాల. 170. గుబ్బలితేఁడు వి. హిమవంతుడు. వ్య. పర్వతరాజు. గుబ్బలితేనిగారాబుకూఁతురు వి. పార్వతి. వ్య. హిమవంతుని ప్రియపుత్రిక. గుబ్బలివిలుకాఁడు రూ. గుబ్బలివిల్కాఁడు. వి. శివుడు. అచ్చ.రా.యు. 501. వ్య. మేరుధన్వుడు, మేరుపర్వతం విల్లుగా కలవాడు. గుబ్బలివిలుతుఁడు రూ. గుబ్బలివిల్తుఁడు. వి. శివుడు. వ్య. మేరు పర్వతాన్ని విల్లుగా ధరించినవాడు. గుబ్బలివిల్కాఁడు రూ.చూ. గుబ్బలివిలుకాఁడు. వి. శివుడు. గుబ్బలివిల్తుఁడు రూ.చూ. గుబ్బవిలుతుఁడు. వి. శివుడు. గుబ్బలివిల్దారి వి. శివుడు. వ్య. మేరుపర్వతాన్ని విల్లుగా ధరించినవాడు.

గుబ్బామేకు రూ.చూ. గుబ్బమేకు. వి. గంధపుపట్టెల మీద బలానికి అందానికి నాటిన గుండ్రటి మేకు.

గుబ్బాయిగడ్డి వి. ఒకరకం గడ్డి (Eragostis poaeoides).

గుబ్బావిలాలు వి.బ.వ. కమ్మికి తగిలించి పైకిలాగి బిగించే నగలు.

గుబ్బి[1] వి. ఒక దినుసు చెట్టు.

గుబ్బి[2] రూ. కుబ్బి, గుబి, గుబ్బు[1]. వి. 1. సారె సులువుగా తిరగడానికి పీలుగా రంధ్రమున్న రాయికి మట్టి, వరిపొట్టు కలిపి భూమిలో పాతిపెట్టిన మట్టిదిమ్మ.

గుబ్బికన్ను వి. ఉగులు, కన్ను, గుబిదుంక, గుబ్బిశాల, సారెమొలదించటానికి గుబ్బిరాయి మధ్యలోని రంధ్రం. గుబ్బిగడ్డ రూ. గుబిలిగడ్డ, గుబుగడ్డ, గుబ్బిగడ్డె, గుబ్బిగెడ్డ, గుబ్బుగెడ్డ, గూబిగడ్డ. వి. సారెసులువుగా తిరగడానికి పీలుగా రంధ్ర మున్నరాయికి మట్టి. వరిపొట్టు కలిపి భూమిలో పాతిపెట్టినమట్టిదిమ్మ. గుబ్బిగడ్డె రూ.చూ. గుబ్బిగడ్డ. వి. సారె సులువుగా తిరగడానికి భూమిలో పాతిన మట్టిదిమ్మ. గుబ్బిగుంట వి. సారె మొలదించటానికి గుబ్బిరాయి మధ్యలోని రంధ్రం. గుబ్బిగెడ్డ రూ.చూ. గుబ్బిగడ్డ. వి. సారె సులువుగా తిరగడానికి భూమిలో పాతిన మట్టిదిమ్మ. గుబ్బిగెడ్డకన్ను చూ. గుబ్బికన్ను. వి. సారె మొలదించడానికి గుబ్బిరాయి మధ్యలోని రంధ్రం. గుబ్బిచక్రం రూ. గుబ్బిసెక్రం. వి. ఒకరకం మరానులో బెండకాయ చక్రం పక్కన బిగించిన ఇనప చక్రం. గుబ్బితొల రూ. గుబ్బిశాలి. వి. సారె మొలదించడానికి గుబ్బిరాయి మధ్యలోని రంధ్రం. గుబ్బితొలి రూ.చూ. గుబ్బితొల. వి. సారె మొలదంచడానికి గుబ్బిరాయి మధ్యలోని రంధ్రం. గుబ్బిబెజ్జం వి. సారె మొలదించడానికి గుబ్బిరాయి మధ్యలోని రంధ్రం. గుబ్బిరాయి రూ. గుబిరాయి, గుబురాయి, గువ్విరాయి, గూబిరాయి. వి. కనికరాయి, సారె మొలదించ డానికి గుబిగడ్డలో పొదిగిన రంధ్రం. గుబ్బిరాయిసుంత వి. సారె మొలదించడానికి గుబ్బిరాయి మధ్యనున్న రంధ్రం. గుబ్బిరొతు వి. గుబ్బిరాయి, సారె మొలదించడానికి గుబ్బిగడ్డలో పొదిగిన రంధ్రమున్న రాయి. గుబ్బిసెక్రం రూ చూ. గుబ్బిచక్రం. వి. ఒకరకం మరానులో బెండకాయ చక్రం పక్కన బిగించిన ఇనప చక్రం.

గుబ్బిక రూ. గుబ్బికె. వి. పక్షుల్ని పట్టడానికి వేసే ఒక విధమైన ఉచ్చు. హంస. 2.88.

గుబ్బికలుగడ్డి వి. నూలిగడ్డి, పశుగ్రాసంగా ఉపయోగపడే ఒక రకం శ్రేష్ఠమైన గడ్డి (Eragrostris Bifaria).

గుబ్బికె రూ.చూ. గుబ్బిక. వి. పిట్టల్ని పట్టడానికి వేసే ఒక రకమైన ఉచ్చు.

గుబ్బితలుపు రూ. గుబితలుపు. వి. కుసితలుపు, కుసిమీద

తిరిగే తలుపు.

గుబ్బిమళ రూ.చూ. గుబ్బమొల. వి. గంధపెప్పెట్టెలమీద బలానికి అందానికి నాటిన గుండ్రటి మేకు.

గుబ్బిరి వి. వృక్ష విశేషం. హంస. 4.10.

గుబ్బిలి వి. పక్షి విశేషం.

క. గుబ్బిల్. ఒకరకం పక్షి.

గుబ్బిలికాఁడు రూ.చూ. గుబ్బలికాఁడు. వి. చిరుగూబ, పైడికంటి.

గుబ్బినలాడు అ.క్రి. గునగునలాడు.

గుబ్బు[1] రూ.చూ. గుబ్బి[2]. వి. సారె నులువుగా తిరగడానికి వీలుగా రంధ్రమున్న రాయికి మట్టి, వరిపొట్టు కలిపి భూమిలో పాతిపెట్టిన మట్టిదిమ్మ.

గుబ్బుగెర్డ రూ.చూ. గుబ్బిగడ్డ. వి. సారె నులువుగా తిరగడానికి వీలుగా రంధ్రమున్న రాయికి మట్టి, వరిపొట్టు కలిపి భూమిలో పాతిపెట్టిన మట్టిదిమ్మ. గుబ్బుదిండు వి. గుప్పిటి, సారెమొలను దించడానికి మట్టిగుబ్బికి బదులుగా చేసిన చిన్న ముక్కాలి పీటవంటి దిమ్మ.

గుబ్బు[2] వి. జొన్న, సజ్జ, వడ్లు మొ. వాటి కంకిపొట్టు.

గుబ్బు[3] వి. 1. పగిలేటప్పటి ధ్వనికి అనుకరణం. భాగ. 8.208 ; 2. గుండె అదరటంలో అయ్యే ధ్వనికి అనుకరణం.

గుబ్బుగుబ్బురను అ.క్రి. గుండెగుబ్బని అదరు. వీర. వి. 3.210. గుబ్బున క్రి. విణ. ద్రు. గుబాలున, గుబుక్కున. గుబ్బుమను అ.క్రి. గుండె గుబ్బని అదురు. కళా. 4. గుబ్బురను అ.క్రి. గుండెగుబ్బని అదరు. రాజవా. 2.68.

గుబ్బు[4] రూ. గుమ్ము[2]. వి. చెరకు పొదలాగ పెరిగేస్థితి.

గుబ్బు[5] రూ.చూ. గుమ్ము[1]. వి. గాదె.

గుబ్బె రూ.చూ. గుబ్బ. వి. నాడెగుబ్బ, మరనాడె మొన అరిగిపోకుండా బిగించిన ఇనప పొన్ను.

గుబ్బెకొయ్య రూ.చూ. గుబ్బకొయ్య. వి. బొడ్డుకొయ్య, మగ్గం మీద నేత బట్ట చుట్టే కొయ్యకు ఆధారంగా, ఎడమ పక్కనేలలో పాతిన కొయ్య గూటం.

గుబ్బెత చూ. గుబ్బ.

గుబ్బోగరి వి. చిత్తరువు చెక్కటం.

గుభగుభ వి. గందరగోళం. ధ్వన్యను.

గుభాలు రూ. గుబాలు, గుబేలు, గుభేలు. వి. 1. పడటం, పగలటం మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం. వరాహ. 8.16 ; 2. వాసన వ్యాపించటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. కువ.చ. 8.32.

గుభాలున రూ.చూ. గుబాలున. క్రి. విణ. ద్రు. గబుక్కున.

గుభిల్లు రూ. గుబీలు, గుభీలు. వి. వాలటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. వసు. 2.146.

గుభిల్లున రూ. గుభీలున. క్రి. విణ. ద్రు. గుబుక్కున, గుబాలున గుద్దేటప్పటి శబ్దానుకరణం.

గుభీలు రూ.చూ. గుభిల్లు. వి. 1. శిలాదులు కూలటంలోని ధ్వనికి అనుకరణం. రామాభ్యు. 6.99 ; 2. ఉరకటం మొ. వాటిలోనిధ్వనికి అనుకరణం. రామాభ్యు. 8.229.

గుభీలున రూ.చూ. గుభిల్లున. క్రి. విణ. ద్రు. గుబాలున, గుబుక్కున.

గుభులు రూ. గుభుల్లు. వి. 1. భేరి, తుపాకిలోనగువాటి ధ్వనికి అనుకరణం. నరస. 2.78 ; 2. దుమకటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. భాను. 2.80 ; 3. నీరు మొ. వాటిలో రాయి మొ. నవి పడటంలోని ధ్వనికి అనుకరణం ; 4. గుండెలు అదరటంలోని ధ్వనికి అనుకరణం.

గుభుల్లు రూ.చూ. గుభులు. వి. 1. గుండెలు అదరటంలోని ధ్వనికి అనుకరణం. సారంగ. 3.28 ; 2. దుమకటంలోని ధ్వనికి అనుకరణం. భాను. 2.80 ; 3. నీరు మొ. వాటిలో రాయి పడేటప్పటి ధ్వనికి అనుకరణం. శుక. 2.135 ; 4. భేరి తుపాకి మొ. వాటి ధ్వనికి అనుకరణం.

గుభేలు రూ.చూ. గుభాలు. వి. 1. ఉరకటం మొ. వాటి ధ్వనికి అనుకరణం ; 2. శిలాదులు కూలటంలోని ధ్వనికి అనుకరణం.

గుభేలున రూ. గుబేలున. క్రి. విణ. ద్రు. గుబ్బున, గబాలున, గబుక్కున. సిం.ద్వా. 6.135. గుభేలురను అ.క్రి. గుభేలు అనేధ్వనికలుగు. రామాభ్యు. 6.99.

గుమగుమ రూ.చూ. ఘుమంఘుమ. వి. 1. అగ్ని మండటంలోని దానికి అనుకరణం. నిరంకు. 2.99 ; 2. సువాసన కొట్టటంలోని దానికి అనుకరణం. విప్ర. 1.74 ; 3. గుమగుమ వాసన.

గుమగుమలాడు అ.క్రి. గంధం వెదజల్లు. గుమగుమాయించు అ.క్రి. సువాసన వ్యాపించు.

గుమగుమాయించు చూ. గుమగుమ.

గుమంజి వి. సుగంధ ద్రవ్య విశేషం. కవిక. 3.195.

గుమడి రూ.చూ. గుముదు. వి. కంచెకట్టు కోడానికీ, వంటచెరకుగానూ ఉపయోగపడే ఒకచెట్టు (Gmelina asiatica).

గుమరి వి. మద్దెలవంటి వాద్య విశేషం.

గుమరటేకు రూ.చూ. గుముదుటేకు. వి. వ్రాతబల్లలు మొ. గృహోపకరణాల తయారీకి ఉపయోగపడే బూడిదరంగు కల్గి, పసుపు పూలు పూసే ఒకరకం చెట్టు. (Gmelina arborea).

గుమానా చూ. గుమాను

గుమాని చూ. గుమాను.

గుమాను వి. అనుమానం.

హిం.ఉ. గుమాన్. అనుమానం, గర్వం.

క. గుమాన. అనుమానం, జాగ్రత్త.

<ఉ. గుమాన్.

గుమానా విణ. అనుమానం గల. గుమాని విణ. సందేహించబడ్డ.

గుమాయించు[1] అ.క్రి. 1. పరిమళించు ; 2. ఉక్కపోయు.

పో.చూ. హిం. ఘుమానా. తిప్పటం.

గుమాయించు[2] స.క్రి. కొయ్య సాధనాలతో మెల్లిగా కొట్టు, బాదు.

గుమాయింపు చూ. గుమాయించు[1]. వి. 1. ఉక్క ; 2. పరిమళం.

గుమాస్తా రూ. గుమాస్తె. వి. కింది ఉద్యోగస్థుడు.

హిం. ఉ. పార. గుమాష్తా. కిందపని చేసే ఉద్యోగి.

< ఉ. గుమాస్తా.

గుమాస్తె రూ.చూ. గుమాస్తా. వి. కింది ఉద్యోగస్థుడు.

గుమి[1] వి. మడుగు. భాగ. 10. పూ. 635.

గుమి[2] రూ.చూ. గమి. వి. 1. సమూహం, గుంపు. రం.రా.; యు. 317; 2. పొద. భాస్క. రా. అరణ్య. 1.125; 3. రాశి, పోగు. వసు. 4.128; 4. గుది. దశా. 1.289.

క. గుమి, గుమ్మి, గుమ్ము, గుమ్మె, గుంపు. సమూహం, పొద; గుబరు, గుబురు. మంద, గుంపు. తు. గుముగుము. సమూహం యొక్క శబ్దం; గుంపు. సమూహం; త. కుమి, కువి, కువవు, కువాల్, కువై, కువియల్, కువివు, కుంపు, కుంపల్. కుంపమ్, కుంపి, కూప్పు. గుంపు, సమూహం; మ. కుమి. గుంపు. సమూహం; కుమియుక. గుంపుగా చేరటం; కుమికక్క, కుమెక్క. గుంపగు; కువిక. సమూహంగా చేరు; కుంపికక్క. గుంపు; కొండ. గుబ్. ఒకవర్గం ప్రజలు; గుబ్ల్. గుంపు; తొ. కుబిల్. మంద; కుపి. గుంపు.

గుమికట్టు అ.క్రి. గుంపుగూడు, సంఘమగు. దశకు. 5.123. గుమికాఁడు వి. వాయసం, కాకి. సాంబ. 4.82. గుమిగూడు(-కూడు) రూ. గమికూడు. అ.క్రి. గుమికట్టు. చంద్రాంగ. 2.62. గుమిగొను(-కొను) అ.క్రి. గుమికూడు. శుక. 2.40. గుములుకొను రూ.చూ. గములుకొను. అ.క్రి. గుంపులుకూడు. గుములుగట్టు(-కట్టు) అ.క్రి. గుంపుకూడు. భార.భీష్మ. 2.166. గుములుగూడు(-కూడు) అ.క్రి. గుంపులుకూడు. దశా. 2.484.

గుమిక వి. నాయకుడు.

గుమిచి వి. పొగావాడు నిల్పునే గూడు.

గుమిడికము వి. విల్లు. శుక. 2.119.

గుమితి రూ.చూ. గుమ్మితి[1]. వి. ఆయుధ విశేషం.

గుమితికాగు వి. ఓడకాగు, ధాన్యం నిల్వకు వాడే పెద్దసైజు మట్టి పాత్ర.

గుమితె రూ.చూ. గుమ్మితి[1]. వి. గూటం, కొట్టే కొయ్యబడిశె.

గుమిరిక వి. ఒకవిధమైన నవల.

గుమిలి రూ.చూ. గుబిలి[1]. వి. పక్షి విశేషం. శకునపక్షి.

గుమిలించు స.క్రి. తపింపచేయు.

గుముకు రూ.చూ. గుబుకు[1]. స.క్రి. పిడికిలి, మోచేయి మొ. వానితో పొడుచు. చంద్రాంగ. 2.63.

గుముడు రూ. గుమడి. వి. ఒకవిధమైన టేకు. ద్వి. పరమ. 2.54 (Gmelinaasiatica).

క. కుముళె, కుంబు, కూళె. వృక్షవిశేషం; కొడ. కుమ్మి, కుంబిళి. వృక్షవిశేషం; త. కుమిళ్. ఒకవిధమైన టేకు; కూంపల్. వృక్షవిశేషం; మ. కుమిళ్, కుంపిళ్. వృక్షవిశేషం; గోం. గుమ్మర్‌మఱా. వృక్ష విశేషం; పర్జి. గ్గుమి. వృక్ష విశేషం; కొలా. క్గుమె. వృక్ష విశేషం.

గుముడుటేకు రూ. గుమరటేకు. వి. వ్రాతబల్లలు మొ. గృహోపకరణాల తయారీకి ఉపయోగపడే ఒకరకం చెట్టు (Gmelina arborea).

గుమురు రూ. గుబురు. వి. 1. సమూహం, గుంపు. రం.రా. కిష్కిం. 231 పు. 9 పం.; 2. కొమ్మలు, ఆకులు, చిగుళ్ళు మొ. వాని సమూహం, విటపం. కళా. 4.224. విశే. సాంద్రమైన, దట్టమైన. పారి. 4.16.

క. గుబరు, గుబురు. దట్టం, సాంద్రం; గుమి, గుమ్మి, గుమ్మె, గుంపు. సమూహం; తు. గుముగుము. శబ్దసమూహం; గుంపు. సమూహం; త. కుమి. గుంపు; కువి, కువవు, కువాల్, కువై. సమూహం. కట్ట, కుప్ప; కుంపల్. కుంపమ్. కుంపి. కుప్ప; కూప్పు, కూవై; మ. కుమి. పోగు, కుప్ప; కుమియుక. పోగగు, కుమిక్క, కుమెక్క, కూంపల్, కూంపిక్క. కుప్ప; కొండ. గుబ్. ప్రజాసమూహం; గుబ్ల్: తొ. కుబిల్. మంద; కుపి. గుంపు. మంద; కొలా. గుమ్, గుమెర్; పర్జి. కుమ్; నా. ఘుమ్ ఎర్.

గుమురుకొను రూ. గుబురుకొను, గుముర్కొను. అ.క్రి. గుమురుకట్టు. పాండు. 2.91. గుమురుగట్టు (-కట్టు) అ.క్రి. గుంపుకట్టు, గుంపగు. భార. విరా. 5.223. గుమురులుగట్టు (-కట్టు) రూ. గుముర్లుగట్టు. అ.క్రి. గుంపులుకట్టు. కు.సం. 4.107. గుముర్కొను రూ.చూ. గుమురుకొను. అ.క్రి. గుమురుకట్టు. పాండు. 3.69. గుముర్లుగట్టు రూ.చూ. గుమురులుగట్టు. అ.క్రి. గుంపులుకట్టు. వీర.వి. 4.162.

గుముర్కొను చూ. గుమురు.

గుముర్లుగట్టు చూ. గుమురు.

గుములుకొను చూ. గుమి[2].

గుములుగట్టు చూ. గుమి[2].

గుములుగూడు (-కూడు) చూ. గుమి[2].

గుంపని రూ. గుంపిని, గుంపిర, గుంపెన[1], గుంపెని. వి. జిగురునిచ్చే ఒక చెట్టు (odina wodier)

గుంపించు చూ. గుంపు.

గుంపిని రూ. చూ. గుంపని. వి. జిగురునిచ్చే ఒక చెట్టు (odina wodier).

గుంపిర రూ. చూ. గుంపని. వి. జిగురునిచ్చే ఒక చెట్టు (odina wodier).

గుంపు వి. 1. సమూహం. పోగు. భార.ఉద్యో. 2.88; 2. నూలు వడికేటప్పుడు మధ్యలోవచ్చే ఉండ. శుక. 2.418; 3. ప్రాణి సమూహం; 4. ముడి; 5. మంద, గుబురు; 6. విత్తనాలు పడటానికి గొర్రుచెక్కలకు వేసిన బెజ్జం; 7. పత్తిలో ఉండకట్టిన నలుసులు; 8. పన్నెకట్టుబడిలో దండెల మధ్య బిగించటానికి వాడే కొండచీపురుపుల్లల కట్టలు.

క. గుంపు. సమూహం, మంది; త. కుంపు.

సం. గుంఫ-. కూర్పు; ప్రా. గుంబ-.

గుంపించు స.క్రి. 1. అతిక్రమించు. భాగ. 7.270; 2. కుప్పచేయు. గుంపుగూడు (-కూడు) అ.క్రి. మల్లడిగొను, గుంపుగాచేరు. ఆం.భా. 3.103. గుంపుగొను (-కొను) అ.క్రి. గుంపుగూడు. శుక. 3.79. గుంపుచేయు స.క్రి. ఒకచోటికిచేర్చు. గుంపుచేరు అ.క్రి. గుంపుగూడు, గుమిగూడు. గుంపుతీయు స.క్రి. పడుగులో కలిసిపోయిన పోగులు విడదీయు. గుంపు

దీర్చు(-తీర్చు) స.క్రి. 1. గుంపుగాచేయు. కాళిందీ. 2.63 ; 2. సవరించు, చెదిరిన కురులు సవరించి గుంపుగా చేయు. గుంపుదేర్చు(-తేర్చు) స.క్రి. చెదిరిన కురులు సవరించి గుంపుగా చేయు. గుంపులుగట్టు(-కట్టు) అ.క్రి. గుంపులగు. హర. 2.27. గుంపులుసుంపులుగొను (-కొను) అ.క్రి. గుంపులు గుంపులుగా చేరు. రం.రా.అయో. 121 పు. 29 పం. గుంపులుగూడు (-కూడు) అ.క్రి. గుంపులుగా చేరు. వరాహ. 10.35. గుంపులుగొను (-కొను) అ.క్రి. గుంపులుగా చేరు. బాల.విరా. 5.177.

గుంపెకేయు అ.క్రి. పుక్కనిచ్చు, పుక్కేయు, కుంగనిచ్చు.

గుంపెన[1] రూ.చూ. గుంపని. వి. సముద్రతీర ప్రాంతాల్లోని కొండల్లో బాగా పెరిగే ఒకానొక పెద్దచెట్టు. యయా. 4.15 (odina wodier).

గుంపెన[2] వి. 1. గంతు. శుక 3.21 ; 2. పోటు, దెబ్బ. శశా. 5.14 ; 3. విజృంభణం.

గుంపెని రూ. చూ. గుంపని. వి. జిగురునిచ్చే ఒక చెట్టు (odina wodier).

గుంబద్ రూ. గుమ్మజు. వి. భవనంపై ఉన్న గోళాకారపు మంటపం.

ఉ.హిం. *గుంబద్*. మశీదు మొ. వానిలో గోళాకారంగా ఉన్న కప్పు. పా. *గుంబద్*. అర్థచంద్రాకారంగా ఉండే ప్రవేశ ద్వారం.

<ఉ. గుంబద్.

గుంబము రూ. గుమ్మం, గుమ్మము. వి. వాకిలి.

గుమ్మ[1] వి. పాలు పిండినపుడు వచ్చే ధార. హరిశ్చ. 4.199.

గుమ్మకాంభోజి వి. ముప్పైరెండు నపుంసక రాగాల్లో ఒకటి. ప్రబంధ. 96.

గుమ్మ[2] వి. ఆడుది, స్త్రీ. కు.సం. 6.27.

త. కుమ్మిలి.

గుమ్మ[3] వి. గాదె, కుసూలం, బుట్ట. ఆం.భా. 3.64.

క. *గుమ్మి*. గాదె.

గుమ్మకొమ్ము వి. లోపలివైపు గుండ్రంగా తిరిగి కొనలు కలిసిన కొమ్ము. గుమ్మపడు అ.క్రి. (గాదెలో ధాన్యం పడి నట్లు) కుప్పగా కూలు.

గుమ్మం రూ.చూ. గుంబము. వి. 1. ప్రవేశమార్గం ; 2. సింహ ద్వారానికి ముందు అరుగుల మధ్యగాఉన్న నడిచే దారి.

గుమ్మంరాయి వి. సెంబరురాయి, సర్వేరాయి, హద్దురాయి.

గుమ్మంతడికె వి. జజ్జరతలుపు, వెదురుబద్దల్తో అల్లినతలుపు.

గుమ్మజు రూ.చూ. గుంబద్. వి. గుమ్మటం.

గుమ్మటం చూ. గుమ్మటము. వి. కిందిభాగం వెడల్పుగా పైభాగం పొడవుగా మధ్య పొట్ట లావుగా కూజామాదిరిఉండే మట్టి పాత్ర.

గుమ్మటము వి. 1. రాయి. తాటాకు, కాగితం మొ. వాటితో నిర్మించిన దీపంగూడు. సానంద. 3.46 ; 2. పొగ గుమ్మటం ; 3. ఉత్సవాదుల్లో విగ్రహాదులనుంచి ఊరే గించే విమానాదికం ; 4. నూలుతోడుకొనే సాధన విశేషం ; 5. ఉమటాం, గోపురంవంటి నిర్మాణం ; 6. మంద, చెట్టు ఆకులు గుబురుగా కనపడే స్థితి.

క. గుమ్మటు. గుమ్మటం ; త. కుమ్మట్టం.

గుమ్మటిల్లు అ.క్రి. 1. గుబ్బటిల్లు, తిరగబడు ; 2. తపించు ; 3. అతిశయించు.

గుమ్ముడ[1] రూ.చూ. గుమ్మడి. వి. గుమ్మడికాయ, కూష్మాండం.

గుమ్మడ[2] వి. వాననీరు కిందికి కారేటట్లు మిద్దెపైన ఏర్పడిన రంధ్రం.

గుమ్మడపడు అ.క్రి. మిద్దెలో కన్నమేర్పడు.

గుమ్మడన్నకనుమ చూ. గుమ్మడి. రూ. గుమ్మడన్నకన్న. వి. తెల్లపోగులు కలిపినేసిన రవికెలగుడ్డ.

గుమ్మడన్నకన్న రూ.చూ. గుమ్మడన్నకనుమ. వి. తెల్లపోగులు కలిపినేసిన రవికెలగుడ్డ.

గుమ్మడి రూ. గుమ్మడ[1], గుమ్మళి, గుమ్మిడి[1], గుమ్ముడు[1]. వి. 1. కూష్మాండం. హర. 2.99 ; 2. గుమ్మడి తీగ (Cucrubita Maxima).

సం. *కూష్మాండ-*. గుమ్మడి ; ప్రా. *కుష్మండ-*; పా. *కుమ్భండ-*.

క. *కుంబళ*. గుమ్మడికాయ ; కొడ. *కుంబళ*. గుమ్మడి కాయ ; తు. *కుంబుళ*. గుమ్మడికాయ ; *కుంబళ*. గుమ్మడికాయ ; త. *కుంబళమ్*. గుమ్మడికాయ ; మ. *కుంపళమ్*. గుమ్మడికాయ ; కో. *కుబళమ్*. గుమ్మడి కాయ ; తొ. *కుబిలికొయ్*. గుమ్మడికాయ ; కొండ. *గుమంది*. గుమ్మడికాయ ; కొలా. *క్ర్వె*. గుమ్మడికాయ; మాల్తో. *కుమ్మె*. గుమ్మడికాయ.

<ప్రా. కుష్మండ-

గుమ్మడికాయ వి. 1. గుమ్మడికాయ ఆకారంతో చేసిన మట్టిబూజా ; 2. గుమ్మడిపాదునుంచి పుట్టే కాయ, దీన్ని కూరగా ఉపయోగిస్తారు. గుమ్మడిగింజ నామము వి. తిలక విశేషం. కువ.చ. 4.188. గుమ్మడిజాడి వి. గుమ్మడికాయ ఆకారంలో చేసిన గుండ్రని జాడి. గుమ్మడితీగ వి. విశాఖ, గోదావరి జిల్లాలోనూ, పడమటి కనుముల్లోనూ పశ్చిమ తీరంలోనూ పెరిగే ఒకతీగ (euitispedata). గుమ్మడి దల(-తల) వి. మంద, నాటుకొన్నచెట్టు ఆకులు దట్టంగా వేసి గుబురుగాఉండే స్థితి. గుమ్మడిపురుగు వి. గుమ్మడి కాయలోని పురుగు. గుమ్మడిపువ్వన్నె రూ.చూ. గుమ్మడి పూవువన్నె. వి. 1. గోల్డ్ ఆరంజ్ రంగు, నిమ్మపండు రంగు ; 2. తెలుపులో పసుప్పచ్చరంగు ; 3. లేతపువ్వరం గులో ముదురురంగు ; 4. పసుపుఎరుపు కలిసినరంగు ; 5. ఒకరకం పసుపురంగు. గుమ్మడిపూలు వి.బ.వ. బొడ్డుమూకుడు, పాలకుండలమీద పెట్టేమూత. గుమ్మడి పూవన్నె రూ.చూ. గుమ్మడిపూవువన్నె. వి. 1. గోల్డ్ ఆరంజ్ రంగు. నిమ్మపండురంగు ; 2. తెలుపులో పసుప్పచ్చరంగు ; 3. లేతపువ్వురంగులో ముదురురంగు. 4. పసుపు ఎరుపు కలిసిన రంగు ; 5. ఒకరకం పసుపురంగు గుమ్మడిపూవువన్నె రూ. గుమ్మడిపువ్వన్నె, గుమ్మడిపూవన్నె. వి. 1. నిమ్మపండురంగు, ఆరంజి, పటిక, తాజాపు, నేసి నెప్తాలు రంగు, గోల్డు ఆరంజి ; 2. తెలుపులో పసుప్పచ్చ రంగు ; 3. లేతపువ్వులో ముదురు రంగు ; 4. పసుపు ఎరుపుకలిసిన రంగు ; 5. ఒకరకం పసుపురంగు. గుమ్మడి

మూట వి. గుమ్మడిపండుమాదిరి ఉండేమూట. క్రీడా. 46. గుమ్మడిరేఁగు వి. కాయఫలం, కట్పలం. గుమ్మడివిత్తునామము వి. గుమ్మడి గింజ నామం. ప్రభా. 4.137. గుమ్మడిసొర వి. గుండ్రంగా ఉండేఒకరకంకాయ.

గుమ్మడిచెట్టు చూ. గుముడు. వి. కంచె కట్టుకోడానికి, వంట చెరకు గానూ ఉపయోగపడే ఒకచెట్టు (Gumelina ariatica).

గుమ్మఁడు వి. అలంకరించు కొనేవాడు ఆం. భా. 3.10.

గుమ్మతలు రూ.చూ. గుమ్మతీలు. వి.బ.వ. కత్తెరబావిలీ, అంటు జోడు.

గుమ్మతీలు రూ. గుమ్మతలు. వి.బ.వ. కర్ణభూషా విశేషం, చెవితమ్మె నుంచే వస్తువులు.

గుమ్మను స.క్రి. అలుముకొను, కమ్ము.

గుమ్మపాలు వి. అప్పుడేపితికిన పాలు.

గుమ్మము రూ.చూ. గుంబము. వి. వాకిలి, ద్వారం.

గుమ్మరింపు వి. మల్లయుద్ధ విన్నాణం.

గుమ్మళి రూ.చూ. గుమ్మడి. వి. కూష్మాండం.

గుమ్మనరులు వి.బ.వ. ధాన్యవిశేషం. ప్రబంధ. 112.

గుమ్మాగది రూ. గుమ్మిాగది. వి. గాదె, నరుకులుంచుకొనేగది.

గుమ్మాలి రూ.చూ. గుమ్మాళి. వి. పాదుక, పాదరక్ష.

గుమ్మాళి రూ. గుమ్మాలి. వి. పాదుక, పాదరక్ష.

గుమ్మి[1] రూ. గుమ్మె[1]. వి. గుంట, మాగాణిపంటలకు, తోటలకు నీళ్ళు పెట్టటానికి పొలంలో తవ్విన చిన్నజలాశయం, గుంట, గొయ్యి.

గుమ్మి[2] వి. 1. బురద; 2. వ్రర.

తు. గుమ్మ. కంపు, దుర్గంధం; త. కుంపి. బురద, కంపు, దుర్గంధం.

గుమ్మి[3] రూ. గుమ్మె[3] వి. 1. రాటి, గుమ్మటం లాంటిపనిముట్టు; 2. డొలక, పట్టు దారం చుట్టేకొయ్య పనిముట్టు.

గుమ్మిఆకు వి. 1. రాటి పైనా కిందా కట్టిన వెదురుబద్ద; 2. పట్టుదారం చుట్టేడొలక కట్టుబడిలో ఇరుసుచుట్టూ బిగించిన గాటికొయ్యం పట్టె. గుమ్మిఇరుసు రూ. గుమ్మిరుసు. వి. అర్ధగుమ్మి తిరగడానికి ఆధారంగా ఉండేకఱ్ఱ. గుమ్మికఱ రూ.చూ. గుమ్మికఱ్ఱ. వి. బెజ్జంకట్టె. గుమ్మికఱ్ఱ రూ. గుమ్మికఱ. వి. బెజ్జంకట్టె, రాటినూలం దూర్చినకట్టె. గుమ్మికామ వి. శూలం, రాటితిరగటానికి ఆధారంగా ఉన్నఇరుసు. గుమ్మికొయ్య వి. 1. రాటిశూలం, రాటి తిరగటానికి ఆధారంగా ఉన్న ఇరుసు; 2. రాటికిఆధారంగా పాతిన నిలువకొయ్య. గుమ్మిచిప్ప రూ. గుమ్మిసిప్ప. వి. రాటిపైబద్దల్ని బిగించి వాటిమధ్య దోర్లించి కట్టినచిప్ప. గుమ్మితాడు వి. రాటిఆకుల పైపీ కిందిపీ కలిపికట్టిన దారం. గుమ్మిదారం రూ. గుమ్మె దారం. వి. ఆకులతాడు, గుమ్మితాడు, రాటిఆకులపైపీ కిందిపీ కలిపికట్టిన దారం. గుమ్మిదిండు వి. రాటికి ఆకులు బిగించిన వెదురుగొట్టం. గుమ్మినిలువు వి. గురకగుంజ, అర్ధగుమ్మి తిరగటానికి ఆధారంగా అర్ధకట్టెకు పాతిననిలువు కొయ్య. గుమ్మిపీట వి. రాటితిరగటానికి, రాటిశూలానికి ఆధారంగా ఉన్నకొయ్యమొద్దు. గుమ్మిపుల్ల వి. శూలం, రాటి తిరగటానికి ఆధారంగా ఉన్న ఇరుసు. గుమ్మిబండ వి. రాటి తిరగడానికి. రాటిశూలానికి ఆధారంగాఉన్న రాయి. గుమ్మిబద్ద వి. రాటికిపైనా కిందా కట్టిన వెదురుబద్ద. గుమ్మి మొద్దు రూ. గుమ్మెమొద్దు, గుమ్మొద్దు. వి. రాటితిరగటానికి రాటిశూలానికి ఆధారంగా ఉన్న కొయ్యమొద్దు. గుమ్మి రుసు రూ.చూ. గుమ్మిఇరుసు. వి. అర్ధగుమ్మి తిరగటానికి ఆధారంగా ఉండే కఱ్ఱ. గుమ్మిసలాకి వి. రాటితిరగటానికి ఆధారంగా ఉన్న ఇరుసు. గుమ్మిసిప్ప(-చిప్ప) రూ.చూ. గుమ్మిచిప్ప. వి. రాటిపై బద్దల్ని బిగించి వాటిమధ్య దోర్లించి కట్టిన చిప్ప. గుమ్మిసీకు వి. రాటితిరగడానికి ఆధారంగా ఉన్న ఇరుసు. గుమ్మొద్దు రూ.చూ. గుమ్మి మొద్దు. వి. రాటితిరగటానికి రాటిశూలానికి ఉన్న కొయ్య మొద్దు <గుమ్మి[3]+మొద్దు.

గుమ్మి[4] రూ.చూ. గుమ్ము[1]. వి. గాదె, ధాన్యం నిల్వచేయడానికి ఎత్తుగాచేసిన మట్టిగాదె.

క. గుమ్మి. ధాన్యం నిలవ చేసుకొనే పెద్దబుట్ట.

గుమ్మిట రూ గుమ్మిత, గుమ్మితి[2]. వి. 1. గాదె, రాతితో కాక ఇంటిబయట ధాన్యం నిలవచేసుకోడానికి వాడేనిర్మాణం; 2. కింది వెడల్పుగా పైన పొడవుగా మధ్య భాగంలో పొట్టలావుగా కూజామాదిరి ఉండేమట్టిపాత్ర. గుమ్మిటకుండ రూ.చూ. గుమ్మెటకుండ. వి. కిందిమూత వెడల్పుగా పై మూత పొడవుగా మధ్యభాగంలో పొట్టలావుగా కూజా మాదిరిగా ఉండేఒకరకం వాయిద్యం. గుమ్మిబోరెం వి. ధాన్యం పోసుకోటానికి నేసిన నారసంచి.

గుమ్మించు స.క్రి. కుమ్ము, రాతితోతొక్కు.

గుమ్మిటబుఱ్ఱ చూ. గుమ్మెట. వి. జంగాలు మొ. వారు వాయించే ఒకరకం వాయిద్యం.

గుమ్మిడి[1] రూ.చూ. గుమ్మడి. వి. కూష్మాండం.

గుమ్మిడికమ్మి వి. గుమ్మడిపండు నమూనా నేసినకమ్మి.

గుమ్మిడి[2] రూ.చూ. గుముడు. వి. కంచెకట్టుకోడానికి వంటచెరకు గానూ ఉపయోగపడే ఒకచెట్టు (Gmelina asiatica).

గుమ్మిత రూ.చూ. గుమ్మిట. వి. కిందిమూత వెడల్పుగా, పై మూత పొడవుగా మధ్యభాగంలో పొట్టలావుగా కూజా మాదిరి ఉండేమట్టిపాత్ర.

గుమ్మితి[1] రూ. గుమితి, గుమితె, గుమ్మితీ. వి. ఆయుధవిశేషం. శశా. 2.70.

గుమ్మితి[2] రూ.చూ. గుమ్మిట. వి. కిందమూత వెడల్పుగా పై మూత పొడవుగా మధ్యభాగంలో పొట్టలావుగా కూజా మాదిరి ఉండేమట్టిపాత్ర.

గుమ్మితీ రూ.చూ. గుమ్మితి[1]. వి. ఆయుధవిశేషం. అహల్యా. 3.41.

గుమ్మిాగది రూ.చూ. గుమ్మాగడి. వి. గాదె.

గుమ్ము[1] రూ. గుబ్బు[5]. గుమ్మి[4], గుమ్మె[4], వి. గాదె, ధాన్యం నిలవ చేసుకోటానికి వెదురు బద్దలతోగాని, ఈత పేళ్ళతో గాని అల్లిన పెద్ద గంప.

గుమ్ము[2] రూ.చూ. గుబ్బు[4]. వి. చెరకు పొదలాగ పెరిగే స్థితి, ఖాళీ లేకుండా గాలి ఆడకుండా ఉండే స్థితి.

గుమ్ము[3] వి. పాదు, గుంజలు మొ. పాతడానికి గర్త పలుగుతో తవ్విన లోతైన గుంట.

గుమ్ము[4] రూ. ముమ్ము. వి. **1.** పరిమళించటం, తిప్పటం మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం. హర. 6.74 ; **2.** పిడికిటి పోటు.

గుమ్ము[5] రూ.చూ. కుమ్ము[1]. స.క్రి. పొడుచు.

గుమ్ముడు[1] రూ.చూ. గుముడు. వి. **1.** జేకు, కుముదిక. ఆం.భా. 2.46 ; **2.** కాశ్మర్యం, ఒక రకమైన జేకు (Ipomaea digigata, Ipomaea paniculata).

గుమ్ముడుచెట్టు వి. జేకుచెట్టు. గుమ్ముడుమాను వి. పర్వత ప్రాంతాల్లో పెరిగే కలప నిచ్చే పెద్ద చెట్టు, జేకు చెట్టు (Gmelina arborea).

గుమ్ముడు[2] రూ.చూ. గుమ్మడి. వి. గుమ్మడి, కూష్మాండం.

గుమ్మ్రాన వి. కింది భాగం వెడల్పుగా పై మూత పొడవుగా మధ్య భాగంలో పొట్ట లావుగా కూజా మాదిరి ఉండే మట్టి పాత్ర.

గుమ్మె[1] రూ.చూ. గుమ్మి[1]. వి. గుంట, గొయ్యి.

గుమ్మె[2] వి. **1.** నొక్కు. సారంగధ. 2.247 ; **2.** గుడారం, గుడారు.

గుమ్మె[3] రూ.చూ. గుమ్మి[3]. వి. **1.** రాటి, గుమ్మటం లాంటి పని ముట్టు ; **2.** డొలక, పట్టుదారం చుట్టే కొయ్య.

గుమ్మెదారం రూ.చూ. గుమ్మిదారం. వి. ఆకుల తాడు. గుమ్మెమొద్దు రూ.చూ. గుమ్మిమొద్దు. వి. రాట తిరగటానికి రాటి శూలానికి ఆధారంగా ఉన్న కొయ్య మొద్దు.

గుమ్మె[4] రూ.చూ. గుమ్ము[1]. వి. గాదె.

గుమ్మె[5] వి. పిలక, అరటిచెట్టు చుట్టూ మొలిచే పిలక లేక చిన్న అరటి మొక్క.

గుమ్మెట చూ. గుమ్మటం. రూ. గుమ్మెత, గుమ్మెతము. వి. **1.** కుంభ వాద్యం, డుడుం. అము. 4.35 ; **2.** గుమ్మిట బుర్ర, కింది మూత వెడల్పుగా, పై మూత పొడవుగా, మధ్య భాగంలో పొట్ట లావుగా కూజా మాదిరి ఉండే మట్టిపాత్ర, ధాన్యం నిలవ చేసికొనే పెద్ద బాన.

త. కుమ్మట్టమ్. కుంభ వాద్యం.

గుమ్మెటకాడు రూ.చూ. గుమ్మెతకాడు. వి. డుడుం వాయించేవాడు. గుమ్మెటకుండ రూ. గుమ్మిటకుండ, గుమ్మెత కుండ. వి. కింది మూత వెడల్పుగా పై మూత పొడవుగా మధ్య భాగంలో పొట్ట లావుగా కూజా మాదిరి ఉండే ఒక రకం వాద్యం.

గుమ్మెత రూ.చూ. గుమ్మెట. వి. **1.** వాద్య విశేషం. హంస. 3.188 ; **2.** కింది మూత వెడల్పుగా, పై మూత పొడవుగా మధ్య భాగంలో పొట్ట లావుగా కూజా మాదిరిగా ఉండే మట్టి పాత్ర.

గుమ్మెతకాడు రూ. గుమ్మెటకాడు. వి. డుడుం వాయించేవాడు. హంస. 5.186. గుమ్మెతకుండ రూ.చూ. గుమ్మెటకుండ. వి. కింది మూత వెడల్పుగా పై మూత పొడవుగా మధ్య భాగంలో పొట్ట లావుగా కూజా మాదిరి ఉండే ఒకరకం వాయిద్యం. గుమ్మెతగుడారము వి. గుమ్మెత వంటి ఆకారంగల గుడారం. కువ.చ. 2.86.

గుమ్మెతము రూ.చూ. గుమ్మెట. వి. డుడుం, తమ్మటం, డప్పు.

గుమ్మెర వి. గుముడుచెట్టు, వ్రాత బల్లలు మొ. గృహోపకరణాల తయారీకి ఉపయోగపడే కలప నిచ్చే చెట్టు, బూడిద రంగులో కలిసిన పసుపు రంగు పూలు పూస్తుంది (Gmelina asiatica)

గుమ్మొద్దు చూ. గుమ్మి[3].

గుయిగుంజ వి. మిడిగూటం, నేతబయలులో చివర పాతిన కొయ్య.

గుయ్‌గద్ద రూ.చూ. గుయ్యిగద్ద. వి. సారె నులువుగా తిరగటానికి వీలుగా రంధ్రమున్న రాయికి మట్టి, పరి పొట్టు కలిపి భూమిలో పాతిపెట్టిన దిమ్మ.

గుయ్‌గద్దబొర్ర వి. సారె మొలదించడానికి గుబ్బి రాయి మధ్యలో రంధ్రం.

గుయ్యారము వి. గుహ్యాగారం, చెరసాల, చీకటికొట్టు. ఆం.భా. 2.226.

సం. *గుహ్యాగార-.* రహస్య ప్రదేశం.

<సం. గుహ్యాగార-.

గుయ్యి[1] వి. గడిమాను, తలుపు చెక్కలను మూస్తూ గోడల్లోని కంతల్లోకి దూర్చబడే రోకలివంటి పెద్ద గడియ.

గుయ్యి[2] వి. సారె మొలను దించడానికి ఏర్పరచిన గుబ్బిరాయి మధ్యలోని రంధ్రం.

గుయ్యిగద్ద రూ. గుయ్‌గద్ద, గూగద్ద. వి. సారె నులువుగా తిరగడానికి వీలుగా రంధ్రం ఉన్న రాయికి మట్టి పరి పొట్టు కలిపి భూమిలో పాతిపెట్టిన దిమ్మ.

గురం రూ.చూ. గుర్రం. వి. గుర్రపుపీట, పోలు గర్రకు కాడి కట్టే వైపు అడుగున వేసిన కొయ్య ముక్క.

గురక[1] రూ.చూ. గుఱక. వి. నిద్రలోని ధ్వని.

గురకకొట్టు అ.క్రి. గురకపెట్టు. గురకపెట్టు రూ.చూ. గుఱకపెట్టు. అ.క్రి. గురకనిడు.

గురక[2] రూ.చూ. గుఱుకు. వి. మామూలుగా నల్ల గొర్లకు వచ్చే జబ్బు.

గురగుర[1] వి. **1.** పంది కూతకు అనుకరణం. హరి. పూ. 4.16 ; **2.** ఇర్రి చేసే ధ్వనికి అనుకరణం. చంద్రభా. 2.21.

పో.చూ. క. *గుర.* గడగడ ధ్వనికి అనుకరణం.

గురగురలాడు అ.క్రి. గొంతులో గురకపెట్టు.

గురగుర[2] రూ.చూ. గుఱగుఱ. వి. ఒక విధమైన దురద.

గురజకాయ వి. ఫల విశేషం.

గురజఖూర వి. ఒక రకపు మొక్క యొక్క ఆకులతో చేయబడే కూర విశేషం.

గురవంటిగె వి. ఒక రకం పెద్ద తీగ (Aganosma caryphyllata).

గురబిడి వి. అడవిగోవు, గవయం.

గురపోతు రూ.చూ. గురుపోతు. వి. పురుష గవయం.

గురవలయ్య వి. కుమ్మర్ల కుల గురువు.

సం. *గురు.* ఆచార్యుడు, గురువు.

<సం. గురు- + -వ + -లు + అయ్య.

గురస్తు రూ. గ్రస్తు. వి. గృహస్థు, ఇంటికాపు. శుక. 2.478.

సం. *గృహస్థ-.* గేస్తు.

<నం. గృహస్థ-.

గురాలు వి.బ.వ. గొబ్బిబొమ్మలు, గురిగెలు.

గురి[1] వి. అర్బుద ఫలి, ములక. ఆం.భా. 2.64.
క. గురి. ములక.

గురి[2] రూ.చూ. గుఱి. వి. 1. లక్ష్యం; 2. గుర్తు; 3. దృష్టాంతం; 4. మితి; 5. నిశ్చయం.
గురికట్టు వి. హద్దు. గురికాఁడు వి. కృతహస్తుడు. గురికిబెత్తెడు విఁఱ. దాదాపు, ఇంచుమించు. గురికొండి వి. ఆయం, జీవస్థానం. గురిగజ్జె వి. ఎద్దు మెడకు కట్టే చిరుమువ్వ. గురించు న.క్రి. గురిఉంచు, ఉద్దేశించు.

గురిక రూ.చూ. గురిగి[2]. వి. 1. లక్కపిడత, గొబ్బెమ్మ; 2. గయ్యాళి.

గురికొచ్చ వి. తెలివి, జ్ఞానం.

గురిగ రూ.చూ. గురిగి[2]. వి. 1. గిన్నెలాగ ఉండే చిన్న మట్టి పాత్ర; 2. గయ్యాళి.

గురిగడ్డ రూ. గుర్గడ్డ. వి. సారె సులువుగా తిరగడానికి వీలుగా రంధ్రమున్న రాయికి మట్టి, వరిపొట్టు కలిపి భూమిలో పాతిపెట్టిన దిమ్మ.

గురిగమ్మ వి. బుద్ధిమంతురాలు.

గురిగి[1] వి. పాదు, మధ్యలో నీళ్ళుపోసి గచ్చును గట్టిపరచడానికి వీలుగా మట్టితో కట్టిన కట్ట.

గురిగి[2] రూ. గురిక, గురిగ, గురిగె, గురియ, గురుగు[4], గొరిగి. వి. 1. అత్యల్ప భాండం, ఆడపిల్లలు ఆడుకొనే చిన్న పిడత. ఆం.భా. 2.247; 2. గయ్యాళి.
గురిగిదుత్త రూ. గురిగెదుత్త. వి. గురిగెముంత, అరివేణి లేకుండా పెండ్లి చేసేవారు వాడే మట్టి పాత్ర.

గురిగింజ రూ. గురిగుజ, గురిజ[1], గురివింద, గురివెంద, గురుగింజ, గురువింద, గురువెంద, గుర్వెంద, గులివింత, గులివింద. వి. 1. గురివిపూన; 2. బాల క్రీడా విశేషం.
క. గురుగంజి, గురుగుంజ, గురుగుంజె; తు. గుర్గుంజ, గుర్గొంజ; త. కురువిందమ్.
సం. గుంజా. గుంజాలత (Afrus precatarius),

గురిగిరాయి వి. గురిగెల్ని నర్సడానికి వాడే పొడుగాటి రాయి.

గురిగిలు వి.బ.వ. చాల చిన్న మట్టి పాత్రలు.

గురిగుజ రూ.చూ. గురిగింజ. వి. బంజరు భూముల్లో పెరిగే ఒక తీగ ఒక వైపు నల్లగా ఉండే ఎర్రని చిన్న గింజలు కాస్తుంది. ఈ గింజల్ని స్వర్ణకారులు తూకానికి ఉపయోగిస్తారు (Abrus precatorius).

గురిగుల్రాయి రూ.చూ. గురుగులరాయి. వి. గురుగెల్ని నర్సడానికి వాడే పొడుగుపాటి రాయి.

గురిగె రూ.చూ. గురిగి[2]. వి. 1. పిడత, గిన్నెలాగ ఉండే చిన్న మట్టి పాత్ర; 2. గొబ్బెమ్మ.
గురిగెదుత్త రూ.చూ. గురిగిదుత్త. వి. గురిగెముంత.

గురిజ[1] రూ.చూ. గురిగింజ. వి. 1. గురివెంద. హర. 7.41; 2. గురిగింజపూన. సిం.ద్వా. 11.6 (A Precatorius).

గురిజ[2] వి. ముల్లంగి.
సం. గృంజన-. ముల్లంగి.
<నం. గృంజన-.

గురిజె రూ.చూ. గురుజు[1]. వి. గింజ నుంచు కంకిమీద ఏర్పడే నూగు.

గురిమాని వి. కైజీతగాడు, బత్తెగాడు.

గురిమిడి వి. ఒక జాతి దుంప.
గురిమిడిగడ్డ వి. చల్ల గడ్డ వంటి ఒకానొక మూలిక.

గురియ రూ.చూ. గురిగి[2]. వి. ఆడపిల్లలు ఆడుకొనే చిన్న పిడత. ఆం.భా. 2.297.

గురివింద రూ.చూ. గురిగింజ. వి. 1. గురిజ (పూన) తీగ; 2. పిల్లలు ఆడుకొనే ఒక ఆట.

గురివిపాల వి. గురివిచెట్టు, తెల్లని పూలు పూసే ఒక చెట్టు, దీని కొమ్మలు కాగడాలకు ఉపయోగిస్తారు (Ixora paruiflora).

గురివెంద రూ.చూ. గురిగింజ. వి. 1. గుంజాలత, గురిజ. హర. 7.140; 2. పిల్లలు ఆడుకొనే ఒక రకం ఆట.
గురివెందగింజ వి. గురివెంద.

గురు వి. గవయ మృగం. నవనాథ. 1.47 పు. 6 పం.
గురుపోతు రూ. గురపోతు, గుఱుపోతు. వి. పురుష గవయం. మను. 4.35.

గురుం రూ.చూ. గురుగు[2]. వి. జనప మొక్కలాటి కలుపు మొక్క (Chrozophora rolteleri khotzsch).

గురుక రూ.చూ. గుఱుకు. వి. 1. గొరకకట్టె; 2. పశువ్యాధి భేదం.

గురుకు[1] వి. పోగు, కుప్ప.

గురుకు[2] వి. 1. పిండి ముద్దపై దీపారాధనకు చేసే గుంట; 2. పల్లం.

గురుకు[3] రూ.చూ. గుఱుకు. వి. 1. శ్లేష్మావరోధం చేత కలిగే కంఠధ్వని, గురక; 2. పశురోగ విశేషం.

గురుకుడు వి.బ.వ. శివార్చకుడు, తంబళి.

గురుకొను రూ.చూ. గుఱుకొను. న.క్రి. 1. యత్నించు, ఉద్యోగించు; 2. కమ్ముకొను.

గురుగాకు చూ. గురుగు[3].

గురుగింజ రూ.చూ. గురిగింజ. వి. గురువెంద గింజ.

గురుగు[1] వి. భక్ష్య విశేషం. ప్రబంధ. 112.

గురుగు[2] రూ. గురుం, గురువు[1]. వి. 1. నదుల ఒడ్డున వరి పొలాల్లోను మొలిచే ఒక రకం కలుపు మొక్క (Caloria argenta, Heliotropum indicum); 2. జనుము లాటి కలుపు మొక్క (Chrozophara rottleri-klotzsch).

గురుగు[3] వి. ఒక విధమైన కూరాకు, భూదుంది. ఆము. 4.184.
క. గురుగులు. సూర్యకాంతం పువ్వు (Heliotropium indicum).
గురుగాకు వి. ఒక ఆకు కూర. గురుగుకూర వి. ఒక రకం శాకం. గురుగువల్లిక వి. ఉత్తుండి.

గురుగు[4] రూ.చూ. గురిగి[2]. వి. అత్యల్పభాండం, ఆడపడుచులు ఆడుకొనే చిన్న పిడత.
గురుగుముంత వి. పెళ్ళి నమయంలో ఉపయోగించే చిత్ర వర్ణం కల్గిన మట్టి పాత్ర.

గురుగు[5] వి. పెద్ద రాతిబండ నుంచి కావలసిన పరిమాణంలో

పలకలను చీల్చడానికి మందుగుండు పెట్టి విభజించిన పెద్ద సైజు చెక్కని రాయి.

గురుగుడు వి. చిలకదుద్ది పొద (Casearia tomentosa).

గురుగుదాలతీగె వి. సుగంధ పాలతీగ (Cryptolepia buchanani).

గురుగురువెంట్రుకలు వి.బ.వ. ఉంగరాల జుట్టు.

గురుగులరాయి రూ. గురిగుల్రాయి, గురుగుల్రాయి. వి. గురిగెల్ని నర్సడానికి వాడే పొడుగుపాటి రాయి.

గురుగుల్రాయి రూ.చూ. గురుగులరాయి. వి. గురిగెల్ని నర్సడానికి వాడే పొడుగుపాటి రాయి.

గురుచ రూ.చూ. గురుజ[2]. వి. ఉత్తుండి.

గురుజ[1] రూ. గురిజె, గొరిసె. వి. గింజ, సుంకు, కంకిమీద ఏర్పడుతున్న నూగు.

గురుజ[2] రూ. గురుచ. వి. ఒక జాతి కూరాకు చెట్టు ఉత్తుండి. భార. అను. 3.189.

గురుజ[3] వి. వచ్చు, ముక్క భాగం.

గురుజ[4] వి. మందుల్లో ఉపయోగపడే ఒక మొక్క (Clerodendran infortunatum).

గురుజా వి. వజ్రం, రవ్వ, మగరాయి. ఆం.భా. 2.278.

గురుజు రూ. గుజ్జు[3], గుర్జు. వి. 1. తిరగలికి కొట్టే గుజ్జువంటి కొయ్య; 2. స్తంభం; 3. కొమర్లలో ఒకటి, నరం.

గురుజుపీట రూ. గుజ్జుపీట. వి. గుజ్జులమీద బిగించిన పీట. గురుజులకర్ర రూ. గుజ్జలకర్ర. వి. గుజ్జలమీద బిగించే అడ్డ కర్ర. గురుజువర్రం వి. పెంకుటింటికి దూలం, దాని మీద గుజ్జులు వాటిమీద వాసాలు పరచి చట్రం కట్టే పని.

గురుజులు వి.బ.వ. ఒక రకం బాజా నంచు.

గురుటితీగ వి. పాలు కలిగిన ఒక నన్నని తీగ (Daemia extensa).

గురుతు రూ.చూ. గుఱుతు. వి. చిహ్నం.

గురుదా[1] వి. జెట్టి, యోధుడు.

హిం.ఉ. గుర్‌దా. సాహసం.

<ఉ. గుర్‌దా (అర్థవిపరి.).

గురుదా[2] వి. కత్తి, ఖడ్గభేదం.

హిం.ఉ. గుర్దా. తుపాకి.

<ఉ. గుర్దా.

గురునాథపొంగలి వి. కొత్త పెళ్ళికొడుకు పెళ్ళికూతురు ఇంటిలో ప్రవేశించేటప్పుడు చేసే పూజాక్రమం.

గురుపుచెట్టు వి. తెల్లని పూలుపూసే ఒక తీగ, దీని కొమ్మలు కాగడాలకు ఉపయోగిస్తారు (Ixoraparuviflora).

గురుపెట్టు రూ.చూ. గుఱుపెట్టు. అ.క్రి. గురకపెట్టు.

గురుమాలచెక్క వి. చెక్కతాపి, కొయ్యతో చేసిన తాపి.

గురుమాపి వి. ఎరుపు ఊదా కలిసిన రంగు, మెజెంటా.

గురుమూర్తం వి. ముఖ్యమైన ముహూర్తం.

నం. గురు-. గొప్ప, ఘనమైన; ముహూర్త-. శుభ కాలం.

<నం. గురుముహూర్త-.

గురుమెకము వి. చమరీమృగంవంటి జంతువు. వ్యు. పెద్ద జంతువు.

<నం. గురు-+మెకము (వైరిసమానం).

గురులువాఱు(-పాఱు) అ.క్రి. గిరగిర తిరుగు, పెంపుమీరు.

గురువింద రూ.చూ. గురిగింజ. వి. గురివిపూస. నం. 4.97.

గురువు[1] రూ.చూ. గురుగు[2]. వి. జనపమొక్కలాటి మొక్క (Chrozophora roteriklotzschor).

గురువు[2] వి. 1. పరుగు, ధావనం, 2. వేగపు పరుగు. విశే. బరువైన.

నం. గురు-. అధికమైన, భారమైన.

క. గురు. బరువైన;

<నం. గురు- (అర్థవిపరి.).

గురువుదేఱు(-తేఱు) అ.క్రి. పరుగిడు, రక్తం మొదలైనవి జర్రున పైకి ఉబుకు. భాస్క.రా.యు. 2145. గురువులు దాటు న.క్రి. మించు. అతిక్రమించు. గురువులువాఱు అ.క్రి. 1. హర్షంతో ఉప్పొంగు. ఉబుకు. కు.నం. 10.81; 2. విజృంభించు, అతిశయించు. భార. ద్రోణ. 1.135; 3. పరిగెత్తు. మార్క. 5.7. గురువువాఱు అ.క్రి. 1. పరిగెత్తు. ద్వి. హరిశ్చ. 1643 పం; 2. అతిశయించు, విజృంభించు; 3. ఉబుకు, హర్షంతో ఉప్పొంగు.

గురువెంద రూ.చూ. గురిగింజ. వి. గురివెంద.

గురుసింగుగడ్డి వి. పశువులు తినే ఒకరకం గడ్డి (Hackelochola granularis).

గురుసు వి. 1. మర్మం, ఆయువుపట్టు. భార. ద్రోణ. 5.185; 2. పాదు. మూలం. భాస్కరా.యు. 674; 3. మేర; 4. పశురోగ విశేషం; 5. తోకచివర పొడుగు వెండ్రుకలుండేది.

గురుసులు వి.బ.వ. కేశమూలాలు. గురుసుపడు (-పడు) అ.క్రి. కలగబారు.

గుర్గడ్డ రూ.చూ. గురిగడ్డ. వి. సారె సులువుగా తిరగడానికి వీలుగా రంధ్రమున్న రాయికి మట్టి పరిపొట్టు కలిపి భూమి లో పాతిపెట్టిన దిమ్మ.

గుర్గురించు అ.క్రి. గుర్గురుమని ధ్వనిచేయు.

గుర్గురించుమెకము వి. అడవిపంది. గుర్గురింత వి. అడవి పంది. సాంబ. 4.75.

గుర్గురింత చూ. గుర్గురించు.

గుర్జికుక్క రూ. గుజ్జెకుక్క, గుజ్జెరికుక్క. వి. కుచ్చికుక్క.

గుర్జు రూ.చూ. గురుజు. వి. 1. దర్వాజా చట్రాలు బిగించే కొయ్యమేకు; 2. బండిమీద జల్ల కదలకుండా చట్రంలో గుచ్చిన కొయ్యముక్క; 3. నిలువు నవారు మగ్గం కట్టు బడిలో అడ్డపీటకు బిగించిన నిలువుకొయ్య; 4. తిరగ లికి కొట్టే కొయ్యముక్క; 5. కొమర్లలో ఒకటి, గురం.

గుర్తగు చూ. గుర్తు.

గుర్తించు చూ. గుర్తు.

గుర్తు రూ.చూ. గుఱుతు. వి. 1. పరిమితి; 2. ఆస్పదం, స్థానం; 3. ఆనవాలు, చిహ్నం; 4. ప్రసిద్ధి, కీర్తి; 5. సాక్షి; 6. విధం; 7. లక్ష్యం; 8. పచ్చు; 9. చుక్క.

గుర్తగు అ.క్రి. చిహ్నమగు, గురుతువచ్చు. గుర్తించు రూ.చూ. గుఱుతించు. న.క్రి. గురుతుపట్టు. గుర్తుదారం వి. అంట్లతాడు, అచ్చుతికిన పడుగుమీద గుర్తులు పెట్టటానికి

కొలిచే దారం. గుర్తుపెట్టు[1] రూ.చూ. గుఱుతుపెట్టు. స.క్రి. చిహ్నితంచేయు. గుర్తుపెట్టు[2] వి. లచ్చన, అచ్చుతికిన పడుగుమీద కొలతనుబట్టి వేసినగుర్తు. గుర్తులలాకి వి. లచ్చనలాకి, అచ్చుతికిన పడుగుమీద గుర్తులు పెట్టటానికి కొలత చూసుకొనే బద్ద. గుర్తువేయు స.క్రి. అచ్చుతికిన పడుగుమీద, కొలతనుబట్టి గుర్తువేయు. గుర్తెరుగు రూ.చూ. గుఱుతెఱుఁగు. స.క్రి. ఆనవాలుపట్టు.

గుర్తెరుగు చూ. గుర్తు.

గుర్ద వి. లక్కాకు, చక్రంకుండ అరగకుండా ఉండటానికి ఇరుసును దూర్చే రంధ్రానికి వెలిపైపునా, లోపైపునా వేసిన ఇనపకట్టు.

గుర్పెట్టు రూ.చూ. గుఱుపెట్టు. అ.క్రి. గురకపెట్టు. భాగ. 10. పూ. 218. వి. గురక.

గుర్ర వి. ఒకటో తారీఖు.

గుర్రం చూ. గుఱ్ఱము. రూ. గురం. వి. 1. దండె చెవి, దండెను మోసే పంగలకొయ్యపై భాగం ; 2. మరమగ్గం బొమ్మకు నిలుపుపట్టె ఏటవాలుగా బిగించిన కర్ర ; 3. మరమగ్గం పొడుగు చివర, నాడె బయటకి పోకుండా ఆపటానికి బిగించిన కొయ్యచెక్క ; 4. ఉడతబొమ్మ ; 5. దారికోలను తీసే కర్ర ; 6. నారపట్టా నేసేటప్పుడు, అచ్చును నడిపించటానికి వాడే కొయ్య పనిముట్టు ; 7. దర్వాజామీద చెక్కదనానికి బిగించిన బొమ్మ ; 8. గుర్రంబొమ్మ ; 9. రెండు పొట్టి నిచ్చెనల్ని పైన కలుపుతూ అడ్డపలకవేసి బిగించిన ఎత్తైనబల్ల ; 10. గుర్రప్పీట, పోలుగర్రకు కాడికట్టేవైపు అడుగున వేసిన కొయ్యముక్క ; 11. ఆవ. కలువలు గాలికి పడకుండా దర్వాజాలపై వేసిన కొయ్యముక్క ; 12. నన్ షేడ్ దించడానికి దన్నుగా గోడలో పెట్టే రాయి ; 13. అశ్వం.

గుర్రంపీట వి. బండిపోలు కర్రకు కాడికట్టేవైపు అడుగున వేసిన కొయ్యముక్క. గుర్రంబద్ద వి. రీపరు (పట్టె), ఇంటికప్పువేయడంలో వాడే పలచని చెక్క. గుర్రంబీగు వి. దర్వాజామీది జంటవానం. గుర్రంబొమ్మ వి. మరమగ్గం పొడుగుకు మొదట బిగించిన చెక్క. గుర్రంమాన్యం వి. గుర్రాన్నిబాగా ఆడించినందుకు గుర్రంవాడికిచ్చే మాన్యం.

గుర్రపుకొంకి చూ. గుర్రము.
గుర్రపుకొయ్య చూ. గుర్రము.
గుర్రపుగిటిక చూ. గుర్రము.
గుర్రపుగిట్ట చూ. గుర్రము.
గుర్రపుగిట్టె చూ. గుర్రము.
గుర్రపుగెట్టె చూ. గుర్రము.
గుర్రపుగొట్టె చూ. గుర్రము.
గుర్రపుచెక్క చూ. గుర్రము.
గుర్రపుతాడు చూ. గుర్రము.
గుర్రపువాచు చూ. గుర్రము.
గుర్రపువాసు చూ. గుర్రము.
గుర్రపుపీట చూ. గుర్రము.
గుర్రపుమూతిపురుగు చూ. గుర్రము.
గుర్రపురాయి చూ. గుర్రము.
గుర్రపులద్ది చూ. గుర్రము.
గుర్రపులద్దె చూ. గుర్రము.
గుర్రపునవారి చూ. గుర్రము.
గుర్రప్పీట చూ. గుర్రము.
గుర్రప్రాయి చూ. గుర్రము.
గుర్రబ్బండి చూ. గుర్రము.
గుర్రబ్బండ్లబాయి చూ. గుర్రము.

గుర్రము రూ.చూ. గుఱ్ఱము. వి. హయం, అశ్వం.

గుర్రపుకొంకి వి. కాలిమడమవెనకవైపువాచికాలు బిగదీసుకుపోవటం. గుర్రపుకొయ్య వి. పసిరిగుర్రం, పంచదించడానికి వీలుగా గోడలోనాటిన చివరచెక్కిన కొయ్య. గుర్రపుగిటిక రూ.చూ. గుర్రపుగిట్ట. వి. డెక్క. గుర్రపుగిట్ట రూ. గుర్రపుగిటిక, గుర్రపుగిట్టె, గుర్రపుగెట్టె, గుర్రపుగొట్టె. వి. డెక్క. కాలికొనన జంటగామొలిచేగట్టి గోరువంటి అవయవం. గుర్రపుగిట్టె రూ.చూ. గుర్రపుగిట్ట. వి. డెక్క. గుర్రపుగెట్టె రూ.చూ. గుర్రపుగిట్ట. వి. డెక్క. గుర్రపుగొట్టె రూ.చూ గుర్రపుగిట్ట. వి. డెక్క. కాలికొనన జంటగామొలిచే గట్టి గోరువంటి అవయవం. గుర్రపుచెక్క వి. మగ్గంపొడుగు చివర, నాడె బయటకుపోకుండా ఆపడానికి బిగించినకొయ్య చెక్క. గుర్రపుతాడు వి. కొండితాడు, అచ్చుకట్టేటప్పుడు పడిదారాల బిగింపుకు అచ్చుకర్రమీద మెలికల్లో దూర్చిన పురిదారం. గుర్రపువాచు రూ. గుర్రపునాసు. వి. కాడలు లేకుండా పొడుగాటి ఆకులుండి నిలకడ నీటిలోపెరిగే నీటి కలువ మొక్క (Blyxauctandral Vallisneria Octandra). గుర్రపువాసు రూ.చూ. గుర్రపునాచు. వి. కాడలులేకుండా పొడుగాటి ఆకులుండి నిలకడనీటిలో పెరిగే నీటికలువమొక్క. గుర్రపుపీట రూ. గుర్రప్పీట. వి. గుర్రాల బొమ్మలున్న చెక్క. గుర్రపుమూతిపురుగు వి. నజ్జతెగులు, మిన్నుమీదినుంచుతినిపొయ్యే కుమ్మరిపురుగు. గుర్రపురాయి రూ. గుర్రప్రాయి. వి. 1. బంకిరాయి, పంచలుదించడానికి వీలుగా అడ్డవాసాలు వేయడానికి అనువుగా ఇంటిగోడల్లో ముందుపొడుచుకొని వచ్చేటట్లుగా బిగించిన రాయి ; 2. కపిలబావి గుంజకింద నిలబడ్డరాయి. గుర్రపులద్ది రూ.చూ. గుర్రపులద్దె. వి. గుర్రప్పెంట. గుర్రపులద్దె రూ. గుర్రపులద్ది. వి. గుర్రప్పెంట, గుర్రపు పేడ. గుర్రపునవారి వి. ఒకరకంఅద్దకం డిజైను. గుర్రప్పీట రూ.చూ. గుర్రపుపీట. వి. కోడిపీట, ఒకరకంరెండునాగల బండికి, కాంకిమొద్దుకింద వేసినపట్టె. గుర్రప్రాయి రూ.చూ. గుర్రపురాయి. వి. 1. బంకిరాయి ; 2. కపిలబావిగుంజకింద నిలబడ్డరాయి. గుర్రబ్బండి వి. పెదకోలచక్రం, పెదకోలను మోసేకొయ్యచక్రం. గుర్రబ్బండ్లబాయి వి. గుడ్డిబాయి, గుర్రపుమెడలాగా కొక్కేలుగా ఉన్నరాళ్ళను అమర్చి వాటిమీద చుట్టూకట్టవేసి కట్టినబావి.

గుర్లవారు వి. కుమ్మరగురువు, గురువులవారు గుర్లవారుగామారి ఉండవచ్చు.

గుర్వదఁగించు చూ. గుర్వు.
గుర్వదఁగు చూ. గుర్వు.
గుర్వణఁగించు చూ. గుర్వు.

గుర్వణఁగు చూ. గుర్వు.

గుర్వు విణ. **1**. అధికమైన. నిర్వ.రా. 3.25 ; **2**. పూర్ణమైన. నిండైన. బసవ. 4.2 పం ; వి. ఆధిక్యం. అతిశయం.

గుర్వడఁగించు రూ.చూ. గుర్వణఁగించు. స.క్రి. చెరచు, చంపు. గుర్వడఁగు రూ. గుర్వణఁగు. అ.క్రి. పెంపడగు, చెడు. గుర్వణఁగించు రూ. గుర్వడఁగించు. స.క్రి. చెరచు, చంపు. బసవ. 4.431 పం. గుర్వణఁగు యా.చూ. గుర్వడఁగు. అ.క్రి. నశించు.

గుర్వెట్టు రూ.చూ. గుఱువెట్టు. అ.క్రి. గురకపెట్టు, గుర్రుపెట్టు.

గుర్వెంద రూ.చూ. గురిగింజ. వి. గుంజాలత, గురిజ.

గుఱక రూ. గురక[1], గుఱుక. వి. **1**. నిద్రలోచేసేధ్వని, గుర్రు, శుక. 2.107 ; **2**. వ్యాఘ్రాదులు కోపభయాదులు చేసేధ్వని. శుక. 2.252.

క. *గుఱు, గుఱుగుఱు*. గురకఅనుకరణధ్వని ; *గుఱుగుట్టు, గుఱకె, గుఱుకు, గుఱగుఱ*. పందికొక్కు కోపంతోచేసేధ్వని ; *గుఱ్ఱు*. అనుకరణధ్వని. *గుఱ్ఱుగుట్టు*. గుర్రు, *గుఱ్ఱుగుఱ్ఱు* ; తు. *గురనె*. కుక్కమొరిగేధ్వని ; *గురగుట్టుని, గుర్కుట్టని*. గుర్రుగుర్రుమనటం ; *గురుకుగుట్టుని, గురుగుట్టు, గురుగురు*. గుర్రుగుర్రుమనటం. *గుర్కాయిసుని, గుర్కాయిసుని*. గుర్రుగుర్రుమనటం. *గుర్కు, గుర్కుగుర్కు*. త. కుఱుకుఱుప్పు, కుఱుకుఱుప్పై. గురక ; కుఱట్టై, కుఱుక్కై. గురకపెట్టటం ; మ. కుఱుకుఱుక్క. కష్టంగాశ్వాసించు ; కుఱుకుక్క, కుఱుణ్ణుక. కూయు ; గోం. కుహస్పానా. మొరుగు ; పర్జి. *గుర్ర్*. కూయు. కూర్. కూయు ; కొలా. *గుర్గడిల్*. గుర్రుగుర్రుమను ; కురు. *గుర్రానా*. అరచు, బొబ్బరించు ; బ్రా. *ఘుర్రింగ్*. గుర్రుమనటం.

గుఱకగొను (-కొను) అ.క్రి. **1**. నిద్రించు ; **2**. గుర్రుపెట్టు. గుఱకపెట్టు రూ. గురకపెట్టు. అ.క్రి. గురకలిడు. ఉ.హరిశ్చ. 4.15. గుఱకపోతు వి. నిద్రపోతు. గుఱకయిడు (-ఇడు) అ.క్రి. నిద్రలో గుర్రుమనిధ్వనిచేయు. గుఱకలిడు అ.క్రి. గురకపెట్టు. మను. 2.7. <గుఱక+-లు+ఇడు. గుఱకలుపెట్టు అ.క్రి. గురకపెట్టు. ఉ.రా. 2.295.

గుఱగుఱ రూ. గురగుర[2], గులగుల[3] విణ. దురదకల. వరాహ, 10.53 ; వి. ఒకవిధమయిన దురద.

త. కుఱుకుఱుత్తల్.

గుఱగుఱలాడు అ.క్రి. దురదపెట్టు<గుఱగుఱ+-లు+ఆడు.

గుఱపోతు రూ.చూ. గురుపోతు. వి. పురుషగవయం.

గుఱము రూ.చూ. గుఱ్ఱము. వి. గుర్రం, అశ్వం. పాండు. 2.38, యయా. 4.155.

గుఱాలగోచ వి. అశ్వపాలకుడు. ఆం.భా. 2.204.

గుఱాము వి. తూనికలో ఒకపరిమాణం.

గుఱాలగోచ చూ. గుఱము.

గుఱి రూ. గురి[2]. వి. **1**. నిర్ణయం, ఏర్పాటు. నెల్లూరిశాసనం. 48. క్రి.శ. 1145. సం ; **2**. దృష్టాంతం, నిదర్శనం. భార. ఉద్యో. 3.305 ; **3**. లక్ష్యం, భార. ద్రోణ. 3.262 ; **4**. సాక్షి. భాస్క.రా. యు. 2.366 ; **5**. పరిమితి, హద్దు. మర్యాద. ద్వి.హరిశ్చ. ఉ. 1479 పం ; **6**. గుర్తు, చిహ్నం. ఆము. 5.31 ; **7**. గిరి, వలయాకార రేఖ. ఘటికా. 2.41. **8**. విశ్వాసం, నమ్మిక. సీలా. 1.3 ; **9**. మచ్చ, కళంకం; ఆం.భా. 1.80 ; **10**. యుక్తి. ఉపాయం. చెన్నబసవ. 2.230.

క. *గుఱి, గురు* ; కుఱి. లక్ష్యపెట్టు ; తు. గురి. లక్ష్యం, గుర్తు ; *గురితూపుని*. లక్ష్యపెట్టు ; త. కుఱి, ఉద్దేశించు ; కుఱిప్పు. ఉద్దేశం ; మ. కుఱిక్క. గుర్తించు ; కుఱి. గుర్తు.

గుఱికట్టు వి. **1**. కట్టుపాటు, ఏర్పాటు. దశా. 7.138. **2**. అంచు ; **3**. మితి. గుఱికాఁడు వి. రేడు, పతి. హర. 6.79 ; విణ. లక్ష్యంతప్పకుండాకొట్టేవాడు, కృతహస్తుడు ; గుఱికుదురు అ.క్రి. నమ్మకంఏర్పడు. గుఱికొండి వి. **1**. గుర్తుకోనం కొండివలె కట్టినతాడు. అష్టమ.క. 1.35. పు. 17పం. **2**. సాటి, పోలిక. కాళిందీ. 6.53 ; **3**. ఆయం, జీవస్థానం. గుఱికొను స.క్రి. లక్ష్యంగా చేయు. రసిక. 4.95. గుఱిచెదరు అ.క్రి. నమ్మకం తగ్గు. గుఱిచేయు రూ.చూ. గుఱిసేయు. స.క్రి. **1**. లక్ష్యంచేయు. కవిరా. 4.95 ; **2**. దృష్టాంతంగా చేయు ; **3**, లక్ష్యపెట్టు. గుఱించు రూ. గుఱియించు. స.క్రి. **1**. లక్ష్యంగా ఉంచుకొను. శృం. నై. 8.202 ; **2**. మితిఇడు. శుక. చ. 3.15 ; అ.క్రి. తలపెట్టు. రాజవా. 3.174. గుఱివడు అ.క్రి. పేరుపడు, ప్రసిద్ధికెక్కు. రఘునా. 18పు. 13పం. గుఱివఱుచు స.క్రి. **1**. నిర్ణయించుకొను. రామాభ్యు. 7.288 ; **2**. ఏర్పరుచుకొను గుఱియగు (-అగు) అ.క్రి. సమర్థుడగు. కుచే. 1.51. గుఱియించు రూ. చూ. గుఱించు. స. క్రి. **1**. లక్ష్యంగా ఉంచుకొను ; **2**. మితిఇడు ; **3**. సంకల్పించు, తలపెట్టు. గుఱివేయు స.క్రి. **1**. వశపరచుకొను. మల్హ. 2.22 ; **2**. గురిచూచి కొట్టు ; **3**. వాతపెట్టు. గుఱివ్రాయు స.క్రి. గిరిగీయు. గుఱిసేయు (-చేయు) రూ. గుఱిచేయు. స.క్రి. **1**. లక్ష్యం చేయు. శృం. నై. 5.146 ; **2**. దృష్టాంతంగా చేయు. భాగ. 7.379 ; **3**. లక్ష్యపెట్టు. కళా. 3.213.

-గుఱిచి రూ.చూ. -గుఱించి. ప్రత్య. కూర్చి. హరి. పూ. 2.97.

-గుఱించి రూ. -గుఱిచి. చూ.- కూర్చి. ప్రత్య. కూర్చి. భార. శల్య. 2.73.

గుఱు రూ.చూ. గుఱ్ఱు. వి. నిద్రపోయేటప్పుడు చేసేధ్వని.

గుఱుపెట్టు రూ.చూ. గుఱువెట్టు. అ.క్రి. గురకపెట్టు. హరిశ్చ. 5.55. వి. గురక. ఆం. భా. 1.142. గుఱుపాడుచు అ.క్రి. గురకపెట్టు. భాస్క. రా. యు. 2.76. గుఱువెట్టు (-పెట్టు) రూ. గురుపెట్టు, గుర్పెట్టు, గుర్వెట్టు, గుఱుపెట్టు, గుఱ్ఱుపెట్టు, గుఱ్ఱువెట్టు, గుఱ్ఱెట్టు. అ.క్రి. గురకపెట్టు. భాగ. 8.713. వి. గురక.

గుఱుక రూ.చూ. గుఱక. వి. నిద్రపోయేటప్పుడు కొందరు చేసే ధ్వని విశేషం.

గుఱుకు రూ. గురక[2], గురుక, గురుకు[3]. వి. పశురోగ విశేషం. ఆం. భా. 2.125.

గుఱుకొను రూ. గురుకొను. అ.క్రి. **1**. యత్నించు, పూను.

భార. ఆది. 5.178 ; **2.** అతిశయించు. భార. ఆది. 8.270.

గుఱుగుఱ్ఱు వి. పాము ఒరలటంలో అయ్యేధ్వనికి అనుకరణం. శృం. నై. 8.125. ధ్వన్యను.

క. గుఱ్ఱు. అనుకరణధ్వని ; త. కుఱుకుఱుత్తల్.

గుఱుతగు చూ. గుఱుతు.

గుఱుతించు చూ. గుఱుతు.

గుఱుతిడు చూ. గుఱుతు.

గుఱుతు యా. గురుతు, గుర్తు. వి. **1.** పరిమితి. నృసింహ. 5.142 ; **2.** స్థానం. మార్క. 4.84 ; **3.** ఆనవాలు, చిహ్నం. భీమ. 3.9 ; **4.** ప్రసిద్ధి, కీర్తి. పాండు. 1.80 ; **5.** విధం. ప్రబంధ. 7.880 ; **6.** లక్ష్యం. వైజ. 2.86 ; **7.** సాక్షి. సారంగ. చ. 2.61 ; **8.** మచ్చ. ఆం. భా. 1.80, విశే. **1.** నిజమైన ; **2.** తెల్లమైన ; **3.** ఘనమైన.

క. గుఱుతు. చిహ్నం.

గుఱుతగు అ.క్రి. ఘనమగు. రం. రా. అయో. 135 పు. 26పం. **గుఱుతించు** రూ. గుర్తించు. స.క్రి. **1.** ఆలోచించు. హర. 1.20 ; **2.** ఆనవాలుపట్టు. **గుఱుతిడు** స.క్రి. అపేక్షించు, కోరు. బసవ. 5.199 పం. **గుఱుతుగ** రూ. గుఱుతుగా. క్రి. విశే.ద్రు. **1.** స్పష్టంగా. ద్వి. పరమ. 3.237 పు ; **2.** నిజంగా. సారంగ. చ. 2.14 ; **3.** శ్రద్ధతో, బాగుగా. కుచే. 1.122. **గుఱుతుగా** రూ.చూ. గుఱుతుగ. క్రి. విశే.ద్రు. **1.** శ్రద్ధతో, బాగుగా ; **2.** నిజంగా ; **3.** స్పష్టంగా. **గుఱుతుపట్టు** స.క్రి. గుర్తించు. **గుఱుతువడు** అ.క్రి. తెలియు, విదితమగు. వేమన. 1.153. **గుఱుతుపెట్టు** రూ.చూ. గుఱుతువెట్టు స.క్రి. చిహ్నితం చేయు. **గుఱుతుపొడుచు** స.క్రి. చిహ్నితంచేయు. **గుఱుతుమాట** వి. ప్రసిద్ధిగలమాట, లోకోక్తి. కుచేల. 1.46. **గుఱుతుమీఱు** అ.క్రి. తెలియకపోవు. **గుఱుతువెట్టు (-పెట్టు)** రూ. గుర్తుపెట్టు[1]. గుఱుతుపెట్టు. స.క్రి. చిహ్నితం చేయు. **గుఱుతెఱుఁగు** రూ. గుర్తెరుగు. స.క్రి. ఆనవాలుపెట్టు, తెలిసికొను. కళా. 3.267. < గుఱుతు + ఎఱుఁగు.

గుఱుతెఱుఁగు చూ. గుఱుతు.

గుఱుమ రూ.చూ. గుఱుము. వి. గింజ, విత్తు.

గుఱుము రూ. గుఱుమ. వి. **1.** బీజం. భార. శాంతి. 5.241 ; **2.** గింజ. భార. అను. 5.28.

గుఱ్ఱపుగచ్చ[1] చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుగచ్చ[2] చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుగడ్డి చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుఁగట్టాకు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుఁగొంకి చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుచబుకు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుచెక్కతుంగ చూ. గుఱ్ఱము.

గుర్రపుజల్లి చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుఁజదువు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుఁజుక్క (-చుక్క) చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుఁజొంగ చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుడెక్క చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుతీగ చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుఁదోఁకలు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుబాదము చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుమారిజిట్ట చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుమూతిచేప చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుమూతిపురుగు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుమూతివాఁడు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుమోమువేల్పు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుఁబిల్ల చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుఁబీఁట చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుఁబెరజు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపువాఁడు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపువానము చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపుసారము చూ. గుఱ్ఱము.

గుఱ్ఱపెక్కుడు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱము రూ. గుర్రము, గుఱము. వి. **1.** అశ్వం. భార. విరా. 1.95 ; **2.** కోడిపీట, కొయ్యపీట.

క. కుదురె, కుదురె, కుదరె. గుర్రం ; కొడ. కుదిరె. గుర్రం ; తు. కుదురె. గుర్రం ; త. కుతిరై. గుర్రం ; మ. కుతిర. గుర్రం, గుర్రపు దండు ; కొండ. కుదిర్. గుర్రం ; దువి. గూరుమి. గుర్రం ; గుర్రామి. గుర్రం ; పర్జి. గుర్రాల్. గుర్రం ; నా. ఘుర్రెమ్. గుర్రం.

గుఱ్ఱపుగచ్చ[1] వి. ఒక రకం తీగ, ఒకే గింజ కలిగిన కాయ కాస్తుంది (Mucuna monosperma). **గుఱ్ఱపుగచ్చ[2]** వి. పచ్చని పూలు, ఎర్రని పళ్ళు కాసే ఒక తీగ (Pterolobium indicum). **గుఱ్ఱపుగడ్డి** వి. మందుల్లో ఉపయోగపడే ఒక మొక్క, గురుజ మొక్క (Clerodendron infortunatum). **గుఱ్ఱపుఁగట్టాకు** వి. వాకుడు. **గుఱ్ఱపుఁగొంకి (-కొంకి)** వి. పశువులకు కాలు టిగడీసుకుపోయే జబ్బు. **గుఱ్ఱపుచబుకు** వి. కొరడా < గుఱ్ఱము + ఉ. చాబుక్. **గుఱ్ఱపుచెక్కతుంగ** వి. వృక్ష విశేషం. **గుఱ్ఱపుజల్లి** వి. పెల్లగుముడు చెట్టు, పలచని ఆకులు కలిగి, పుల్లని పళ్ళు కాసే ఒక చెట్టు (Antidesma diandrum). **గుఱ్ఱపుఁజదువు (-చదువు)** వి. నెమరుకు రాని చదువు. **గుఱ్ఱపుఁజుక్క (-చుక్క)** వి. అశ్వనీ నక్షత్రం. **గుఱ్ఱపుఁజొంగ (-చొంగ)** వి. హాలాహలం. **గుఱ్ఱపుడెక్క** వి. పుటం. **గుఱ్ఱపుతీగ** వి. గంజాం, పడమటి కనుమల్లో పెరిగే ఒక తీగ (Elematis Smilacifolia). **గుఱ్ఱపుఁదోఁకలు (-తోఁకలు)** వి.బ.వ. ధాన్య విశేషం. ప్రబంధ. 112. **గుఱ్ఱపుబాదము** వి. పెద్ద బాదం చెట్టు, పూలు దుర్వాసన కలిగి ఉండే ఒక బాదం చెట్టు (Sterculia foetida). **గుఱ్ఱపుమారిజిట్ట** వి. వృక్ష విశేషం (Anthus rubulus). **గుఱ్ఱపుమూతిచేప** వి ఒక రకం చేప. **గుఱ్ఱపుమూతిపురుగు** వి. కుమ్మర పురుగు. **గుఱ్ఱపుమూతివాఁడు** వి. కింపురుషుడు. **గుఱ్ఱపుమోమువేల్పు** వి. కింపురుషుడు. **గుఱ్ఱపుఁబిల్ల** వి. అశ్వపోతం. **గుఱ్ఱపుఁబీఁట** వి. ద్వారబంధం మీద ఉంచే గుర్రపు మూతి కొయ్య. **గుఱ్ఱపుఁబెరజు** వి. ఒక జాతి సర్పం. సిం.ద్వా. 8.98.

గుఱ్ఱపువాఁడు వి. అశ్వపాలకుడు. గుఱ్ఱపువాసము వి. ఇంటి కప్పులోని ఆధారం. గుఱ్ఱపుసారము వి. సప్త స్వరాల్లో ఒకటి, ధైవతం. గుఱ్ఱపెక్కుడు వి. బాల క్రీడా విశేషం. గుఱ్ఱమెక్కు అ.క్రి. 1. గుర్రంమీద ఎక్కు ; 2. గర్వించు ; 3. తాగి నిషాలో ఉండు. గుఱ్ఱమెక్కుడు వి. బాల క్రీడా విశేషం. హంస. 3.146.

గుఱ్ఱమెక్కు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱమెక్కుడు చూ. గుఱ్ఱము.

గుఱ్ఱు రూ. గుఱు. వి. 1. కోపించటంలో అనుకరణం. వాసిష్ఠ. 1.7 ; 2. నిద్రా ధ్వని, గురక ; 3. పగ, కంటు. ధ్వన్యను.

క. గుఱ్ఱు. గురక, నిద్రా ధ్వని.

గుఱ్ఱుకలుగు అ.క్రి. గుర్రుపెట్టు. గుఱ్ఱుగామాట్లాడు స.క్రి. ఈర్ష్యగా మాట్లాడు. గుఱ్ఱుగుఱ్ఱు వి. 1. దగ్గేటప్పుడయ్యే ధ్వనికి అనుకరణం. విప్ర. 4.19 ; 2. మూలగటంలోని ధ్వనికి అనుకరణం. ప్రబంధ. 788. గుఱ్ఱుపెట్టు రూ.చూ. గుఱుపెట్టు. అ.క్రి. గుర్రుపెట్టు. గుఱ్ఱుమను అ.క్రి. మూలుగు. గుఱ్ఱువెట్టు(-పెట్టు) రూ.చూ. గుఱుపెట్టు. అ.క్రి. గుర్రు పెట్టు ; వి. గురక. గుఱ్ఱెట్టు రూ.చూ. గుఱుపెట్టు. అ.క్రి. మూలుగు వంటి ధ్వనిచేయు. <గుఱ్ఱు+పెట్టు. గుఱ్ఱెత్తు చూ. గుఱుపెట్టు. అ.క్రి. 1. గుర్రుపెట్టు ; 2. చిరచిర లాడు, కోపం కలుగు.

గుఱ్ఱెట్టు చూ. గుఱ్ఱు.

గుఱ్ఱెత్తు చూ. గుఱ్ఱు.

గుల వి. దురద, గులగుల, తీట.

గులక[1] వి. మొరం, ఒక విధమయిన రాయి.

గులకనేల రూ. గులుకునేల. వి. మొరుం, సన్నరాయి ఎక్కువగా కల్సిన నేల. గులకరాయి రూ. గులకఱాయి, గులుకురాయి, గుల్కరాయి, గొలుకురాయి, గొల్కురాయి. వి. 1. అచ్చుగుల్ల ; 2. కంకరరాయి. గులకరాయిమొరస వి. గులకరాయి ఎక్కువగా ఉన్న మొరసనేల. గులకరేవడి వి. గులకరాళ్లు కలసిన రేగడి. గులకఱాయి రూ.చూ. గులక రాయి. వి. మొరం, చిన్న రాళ్లు.

గులక[2] రూ. గొలుకు. వి. గుల్లదంటు, పశువులు తినగా మిగిలిన చొప్ప.

గులక[3] రూ. గునక[2]. వి. గవ్వ. బుడ్డి, పత్తి తియ్యగా మిగిలిన వట్టి కాయ లేదా గుల్ల.

గులకందు రూ.చూ. గుల్కందు. వి. గులాబీ పూల లేహ్యం.

గులకరము వి. మొలక, మొక్క, మోక.

గులకరములుగొను (-కొను) అ.క్రి. మొలకెత్తు. భాగ. 8.396 ; గులకరించు[3] అ.క్రి. 1. నిర్ణయించు, వెలువడు. క్రీడా. 95 ; 2. వ్యాపించు. చంద్రాంగ. 3.92 ; 3. అంకురించు. సురా. 96 ; స.క్రి. వెలార్చు, బయల్పరుచు. వసు. 4.23.

గులకరించు[1] అ.క్రి. ధ్వనిచేయు, శబ్దించు. వరాహ. 3.126.

గులకరించు[2] స.క్రి. కుళ్ళగించు, సాధనాలతో నేల తిరగవేయు.

గులకరించు[3] చూ. గులకరము.

గులకరింత వి. క్షుద్ర జల జంతు విశేషం. హంస. 4.186.

గులగుల[1] వి. 1. పక్షుల కూతకు అనుకరణం. శృం. నై. 1.108. ధ్వన్యను ; 2. ఎలుగుబంటి పుట్ట కోరాడటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. మను. 4.37.

గులగుల[2] వి. చూర్ణం. అచ్చ.రా. సుందర. 22 ; వి.బ.వ. ముక్కలు ముక్కలు.

గులగులయగు (-అగు) అ.క్రి. 1. శిథిలమగు, నలిగినదగు. పాండు. 4.297 ; 2. లోతుగా అగు ; 3. బూటకమగు.

గులగుల[3] రూ.చూ. గుఁఅగుఁఅ. విఱ. దురదకల. వి. దురద.

గులగులలాడు అ.క్రి. పురుగులు గుప్పులుగా ఏర్పడి పాకు. గులగులలు వి.బ.వ. ముక్క ముక్కలు. భాస్క.రా.యు. 1966.

గులప చూ. గులాము. వి. అశ్వపాలకుడు. ఆం. భా. 2.204.

గులాంకాయలు చూ. గులాము. వి.బ.వ. నాగదెముడు పళ్ళు.

గులాపువాఁడు చూ. గులాము.

గులాబి[1] వి. 1. ఎరుపు నీలం కలసిన రంగు ; 2. రోజా పుష్పం (Rosa centifolia).

హిం. ఉ. గులాబ్. గులాబి పువ్వు.

క. గులాబ ; మ. గులాబ.

<ఉ. గులాబ్.

గులాబిజామ రూ. గులాబిజామి, గులాబ్జామ. వి. ఒక రకం ఫల వృక్షం (Eugenia javania). గులాబిజామి రూ.చూ. గులాబిజామ. వి. జంబూ ఫలం. గులాబిటమోట రూ. గులాబి టోమాట, గులాబి తమాట, గులాబి తమోట. వి. రామములగ. గులాబిటోమాట రూ.చూ. గులాబి టమోట. వి. రామములగ. గులాబితమాట రూ. చూ. గులాబి టమోట. వి. రామములగ. గులాబితమోట రూ.చూ. గులాబి టమోట. వి. రామములగ. గులాబినేరేడు వి. ఒక రకం నేరేడు. గులాబిరంగు వి. ఒక రకం లేత ఎరుపు రంగు, గులాబి రేకుల రంగు. గులాబిరంగుకాల్పు వి. కుండల ఎర్ర కాల్పులో గులాబి రంగు వచ్చిన కాల్పు. గులాబ్జామ రూ.చూ. గులాబిజామ. వి. ఒక రకం ఫల వృక్షం (Eugenia javanica).

గులాబి[2] వి. తలుపు మొదలైన వాటిని లాగి తెరవడానికి ఉపయోగపడే పరికరం.

గులాబ్జామ చూ. గులాబి[1].

గులాము రూ. గుల్లాము, గోలాపు, గోలాము. విఱ. హీనుడు. వేంక. పంచ. 1.763 ; వి. 1. బిచ్చం. వైజ. 2.128 ; 2. బానిస, దాసుడు. అడిదము సూరకవిచాటువు ; 3. దాసి.

హిం.ఉ. గులామ్.

క. గులాము. బానిస ; తు. గులామె ;

<ఉ. గులామ్.

గులాపువాఁడు వి. బిచ్చగాడు. గులాముసేయు (-చేయు) స.క్రి. సేవించు. గులామెత్తు స.క్రి. బిచ్చమెత్తు, యాచించు. వైజ. 2.122. <గులాము+ఎత్తు.

గులామెత్తు చూ. గులాము.

గులాల్ రూ.చూ. గులాలు. వి. బచ్చలిపండురంగు, బుక్కా రంగు.

గులాల్‌పీతాంబరం వి. కొంగులో పువ్వుల డిజైనులో నేసిన పట్టుబట్ట.

గులాలు రూ. గులాల్. వి. ఎఱ్ఱని కుంకుమవంటి ద్రవ్యం.

హిం.ఉ. *గులాల్*. బుక్కా ; పార. *గుల్లాలా*.

క. *గులాలు*. హోలినందర్భంలో చల్లుకొనే ఎఱ్ఱరంగు పొడి.

< ఉ. గులాల్.

గులాలుపొడి వి. ఎఱ్ఱపొడి, బుక్కా.

గులి[1] రూ.చూ. గుల్లి[3]. వి. తెల్లగాఉండేకఱ్ఱ కలిగినఒకచెట్టు (Capparis grandis).

గులి[2] రూ.చూ. గుల్లె. వి. నూలులెక్క, ఎనభై పోగులునూలు.

గులిగి వి. ముతకనూలు, పోగుమందంగాఉండేనూలు.

గులిబి రూ.చూ. గుబిలి[2]. వి. గులిమి. ఆం.భా. 2.134.

గులిబుద వి. ఊదారంగు పూలుపూసే ఒకచిన్నచెట్టు (Sterculiapopulifolia).

గులిమి రూ.చూ. గుబిలి[2]. వి. కర్ణమలం, పింజూషం. ఆం.భా. 2.134.

గులిమికదురు వి. గులిమితీసుకొనే వెండి మొ. వాని పుల్ల. **గులిమితెడు** రూ.చూ. గులిమితెడ్డు. వి. గులిమితీసి కొనే పనిముట్టు. **గులిమితెడ్డు** రూ. గులిమితెడు. వి. గులిమి కదురు.

గులిమిడి వి. ఒకరకంపూలచెట్టు.

క. *గుల్మని*.

గులిమెంది వి. 1. పుష్పవిశేషం ; 2. మత్స్యవిశేషం.

గులివి రూ.చూ. గుబిలి[2]. వి. కర్ణమలం.

గులివింత రూ.చూ. గురిగింజ. వి. బంజరుభూముల్లో పెరిగే ఒకతీగ.

గులివింద రూ.చూ. గురిగింజ. వి. బంజరుభూములో పెరిగే ఒకతీగ.

గులు వి.బ.వ. పెద్దలు, గురువులు.

నం. *గురు-*. పెద్దదైన, ఉపాధ్యాయుడు.

<నం. గురు- + -లు.

గులుకునేల రూ.చూ. గులకనేల. వి. నన్నరాయిఎక్కువగా కలిసిననేల.

గులుకురాయి రూ.చూ. గులకరాయి. వి. 1. అబ్బుగుల్ల ; 2. కంకరరాయి.

గులుకోలకట్టె వి. పూనుగఱ్ఱ, పావుచెక్క తొక్కినపుడు అచ్చు కఱ్ఱను కిందికిలాగేకఱ్ఱ.

గులుగు[1] రూ. గుల్గు. అ.క్రి. 1. లోలోనగొణుగు ; 2. విలాసంగా వర్తించు ; వి. కులుకుదనం.

గులుగులుసేయు (-చేయు) స.క్రి. గిలిగింతపెట్టు.

గులుగు[2] రూ.చూ. గొలుగు[1]. వి. తుప్పగా పెరిగే ఒకరకం కలుపుమొక్క (Careya arborea).

గులుగు[3] వి. జనపనారమొక్క, నారకోసంసాగు చేయబడేఒక పంట (Hibiscus Cannatbinus).

గులెదావుది వి. సీతమాధవి అనేపూవు.

గుల్కందు రూ. గులకందు. వి. గులాబీపూలలేహ్యం.

గుల్కరాయి రూ.చూ. గులకరాయి. వి. 1. అబ్బుగుల్ల ; 2. కంకరరాయి.

గుల్గు రూ.చూ. గులుగు[1]. అ.క్రి. గొణుగు, నణగు.

గుల్బందు వి. చిన్నఉన్నిగుడ్డ, రుమాలు.

గుల్మి రూ.చూ. గుబిలి[2]. వి. 1. గుబ్బిలికాడు ; 2. గులిమి.

గుల్ల రూ. గుల్లు. వి. 1. చింతపండు మొ. వాటిమీద కోశం వలెఉండే పదార్థవిశేషం. భాస్క.రా. యు. 680 ; 2. జలజంతువిశేషం, క్షుద్రశంఖం. ఆము. 2.53 ; 3. పొక్కు, బొబ్బ ; 4. కప్పచిప్ప, శంబూక ; 5. లోతైనగంప, తట్ట ; 6. పొల్లు ; 7. ఆముకాల్పులోవాడేచిన్న కఱ్ఱ ముక్కలు ; 8. ఇనపగంప, ఇనుముతో చేసిన వెడల్పాటి పాత్ర ; 9. పొలాలకు నీళ్లతోడటానికి ఉపయోగించే సాధన విశేషం ; 10. తివాసీ నేసేటప్పుడు వడిదారాల్లో దూర్చిన కఱ్ర, అచ్చుకఱ్ర. విశే. 1. అల్పమైన. శేష. 1.139 ; 2. డొలుగావున్న, గట్టిదికాని.

నం. *క్షుల్ల-*, *క్షుల్లక-*. నీచమైన, తక్కువైన. ప్రా. *ఖుల్ల-*, *ఖుల్లగ-*. చిన్న.

<ప్రా. ఖుల్ల-.

గుల్లకడియము వి. పరికుప్పమట్టుచుట్టూనూర్చేటప్పుడు వేసేపరి. **గుల్లకాఁడు** విశే. 1. అంతస్సారంలేనివాడు, క్షేత్రయపదాలు ; 2. దరిద్రుడు. **గుల్లకావి** వి. కొంచెం నీలపుడాలుగలఎరుపు. బహుళా. 4.181. **గుల్లకాసు** వి. వెల తక్కువనాణెం, డొలునాణెం. వేమ. 1.150. **గుల్లగుట్టు** (-కుట్టు) అ.క్రి. నశించు, తరుగు. నిరంకు. 2.115. **గుల్లగురుగులు** వి.బ.వ. లక్కపిడతలు, చిన్నపిల్లలు ఆడుకోటానికి చిన్న సైజులో చేసిన రకరకాల మట్టిపాత్రలు. **గుల్లచేయు** అ.క్రి. పూర్తిగావెచ్చించు. **గుల్లతావి** వి. డొల్లగాఉండేరేకుతాపి. **గుల్లతెర** వి. డొలుతెర, సారెపలకమీది మట్టినిగొట్టంలాగ కొంతఎత్తుగా పైకితీర్చేఆకారం. **గుల్లతెవులు** వి. మిరప తెగులు, ఆకులుముడుచుకుపోయేఒకతెగులు. **గుల్లదంటు** వి. గులక, పశువులుతినగా మిగిలినచొప్ప. **గుల్లనేఁత** వి. పలచగానేసిననేత. **గుల్లపట్టు** స.క్రి. పొంగబట్టు, సారెమీద వాటతయారవుతున్నపుడు వాటలో పలఒకచేయి వెలుపలఒక చేయి పెట్టిమధ్యలావుగా వచ్చేటట్టుచేయు. **గుల్లపడు** అ.క్రి. అవమానపడు. **గుల్లపఱచు** రూ.చూ. గుల్లపఱుచు. స.క్రి. అవమానపరచు. **గుల్లపఱుచు** రూ. గుల్లపఱచు. స.క్రి. అవమానపరచు. ద్వి.హరిశ్చ. ఉ. 168 పం. **గుల్లపుటికి** వి. చిన్నగంప. **గుల్లపొట్టు** వి. కంకిపొట్టునుసి. **గుల్లపొదుగు** వి. పెద్దపొదుగు, పాలుబాగాఇచ్చేది. **గుల్లముక్క** వి. డొలుగా మోగేరాతిముక్క. **గుల్లరాయి** వి. 1. అబ్బుగుల్ల ; 2. గోడలుకట్టుబడిలోవాడేరాతిముక్క. **గుల్లరేగడి** రూ. గుల్ల రేవడి. వి. బొగ్గురేగడి, గుల్లగాఉండేరేవడి. **గుల్లరేవడి** రూ.చూ. గుల్లరేగడి. వి. బొగ్గురేగడి, గుల్లగాఉండేరేవడి. **గుల్లసున్నము** వి. సున్నపుగుల్లలతో తయారుచేసిన సున్నం. **గుల్లెట్టు** స.క్రి. కుళ్ళగించు, సాధనాలతో నేలనుతిరగ వేయు. <గుల్ల + పెట్టు. **గుల్లెడు** విశే. గంపెడు. <గుల్ల + -ఎఁడు.

గుల్లగిచ్చు రూ.చూ. గుల్లగించు. స.క్రి. గులకరించు, నేలను తిరగవేయు.

గుల్లగించు చూ. గుల్ల. రూ. గుల్లగిచ్చు, గుళ్లగిచ్చు. స.క్రి. గులకరించు, విరుచు, ఒరబెట్టే సాధనాలతో నేలను తిరగవేయు.

గుల్లదము వి. వర్ణవిశేషం.

గుల్లడి చూ. గుల్ల. వి. బిగువుతక్కువగా ఉన్న రేవడినేల.

గుల్లమంజరి వి. గంటల్లాగఉండేతెల్లటిపూలుపూసే ఒకతీగ, దీన్నితోటల్లో అందంకోసంపెంచుతారు (Beaumontia-grandiflora).

గుల్లా వి. రాళ్ళవరసలకు మధ్యనున్న స్థలం, సందు.

గుల్లాము రూ.చూ. గులాము. వి. 1. గులాము, దాసుడు. వేమన. 1.63 ; 2. అశ్వపాలకుడు. ఆం.భా. 2.204.

గుల్లి[1] విశే. 1. చిన్న ; 2. తోకలేని.

గుల్లి[2] రూ.చూ. గుల్లె. వి. నూలుతెక్క, ఎనబై పోగుల నూలు.

గుల్లి[3] రూ. గులి[1], గుల్లెము. వి. తెల్లగా ఉండే కర్ర కలిగిన ఒక చెట్టు (Capparis grandis).

గుల్లెము రూ.చూ. గుల్లి[3]. వి. తెల్లగా ఉండే కర్ర కలిగిన చెట్టు (Capparis grandis).

గుల్లించు స.క్రి. 1. కుదించు ; 2. నాటు.

గుల్లు రూ.చూ. గుల్ల. వి. వ్యాధి విశేషం.

గుల్లె రూ. గులి[2], గుల్లి[2]. వి. నూలుతెక్క, లడీలో డెబ్బయ్యో వంతు నూలు, ఎనబై పోగుల నూలు, అరవై దసలికాయల లెక్క.

గుల్లెట్టు చూ. గుల్ల.

గుల్లెడు చూ. గుల్ల.

గుల్షబ్ వి. ఒకరకం పొద.

హిం.ఉ. పార. గుల్‌శబ్బో. రజనీగంధం.

<ఉ. గుల్‌శబ్బో.

గుళాపులు వి.బ.వ. అలంకారార్థం పెట్టే గాజుగోళీలు.

ఇం. *Globe*. గోళం ; పో. గ్లోబు : స్పా. గ్లోబో.

<పో. గ్లోబు.

గుళిగ వి. ఘుటిక, ఉండ, గుళిక. చికి. 2.

సం. గుళికా. ఉండ, మాత్ర.

<సం. గుళికా.

గుళ్లకాడి వి. పచ్చని పూలుపూసే ఒక తీగ (Ipomaea chryseides).

గుళ్లగిచ్చు రూ.చూ. గుల్లగించు. స.క్రి. నేలను తిరగవేయు.

గుళ్లు వి.బ.వ. కందెనగుడి అనే బాలక్రీడా విశేషం. విష్ణు. 7.203.

గుళ్ళ వి. మూడు, మట్టిపాత్రలను నర్చేటప్పుడు అడుగు పై భాగంలో చుట్టూ కడియంలాగ నిలిపిన అంచు.

గుళ్ళనిలిగం వి. రాతిస్తంభాల చుట్టు అంచుల వంపుగా నరికిన మలుపు.

గుళ్ళబేరింగు వి. మరాను. ఇరుసు సులువుగా తిరగటానికి, ఉక్కు గుండ్లు అమర్చిన పనిముట్టు.

ఇం. *Bearing*. సులభంగా తిరగడానికి ఉపయోగపడే యంత్ర భాగం.

గుళ్ళమనేరిపేటు వి. అంచులో నేసే ఒకరకం గళ్ళ డిజైను.

గుళ్ళారిగాఁడు వి. పొడుగాటివాడు.

గుళ్ళితాడు వి. పొట్టితాడు. నేతపడుగులో చివరి పాయకు కట్టిన దారం.

గువగుత్తి రూ.చూ. గువ్వగుత్తి. వి. కపోతాంఘ్రి అనే మొక్క.

గువముసురు రూ.చూ. గువ్వముసురు. వి. తెరిపిలేని జడివాన.

గువగో వి.బ.వ. పోకచెక్కలు.

గువ్వ రూ.చూ. గ్రువ్వ. వి. 1. కపోతభేదం, అడవి పావురం. హంస. 3.13 ; 2. పక్షి, పిట్ట. ఆం.భా. 2.96.

గువ్వకర్లంచు వి. గువ్వకన్ను ఆకారంలో డిజైను పడేట్టు నేసిన అంచు. గువ్వకన్నంచు రూ. గూకన్నంచు. వి. గువ్వకన్నుపేటు, గువ్వకన్ను ఆకారంలో డిజైను, పడేట్టు నేసిన అంచు. గువ్వకన్నుపేటి రూ.చూ. గువ్వకన్నుపేటు. వి. అంచులో గువ్వకన్ను ఆకారంలో నేసిన డిజైను. గువ్వకన్నుపేటు రూ. గువ్వకన్నుపేటి, గూకన్నుపేటు. వి. అంచుల్లో గువ్వకన్ను ఆకారంలో నేసిన డిజైను. గువ్వకరి వి. విజృంభణం. భోజ. 3.26. గువ్వకరిగొను (-కొను) అ.క్రి. విజృంభించు, రేగు. జైమినీ. భా. 4.72, వరాహ. 10.41. గువ్వకుత్తుక రూ. గువ్వగుత్తుక[2]. వి. ఆకలిచేత కలిగే హీనస్వరం. పాండు. 3.20. గువ్వకుత్తుకపడు రూ. గువ్వగుత్తుకపడు. అ.క్రి. ఆకలిచేత హీనస్వరం పడిన వాడగు, కృశించు. ద్వి. హరిశ్చ. ఉ. 1280 పం. గువ్వకూర్చుండుట వి. నీరు లేకుండా టెంకాయ చెడిపోవటం. గువ్వకూయు అ.క్రి. 1. గుమిగూడు ; 2. మంతనాలాడు. గువ్వకొరింద వి. పచ్చని పూలూ, ఎర్రని పళ్ళూకాసే ఒక తీగ (Pterolobium indicum). గువ్వకోలు వి. గుమిగూడటం. గువ్వకోలుకొను రూ.చూ. గువ్వకోల్కొను. అ.క్రి. చుట్టుకొను, గుంపుకూడు. శుక. 1.372. గువ్వకోల్కొను రూ. గువ్వకోలుకొను. అ.క్రి. గుమిగూడు. మను. 3.109. గువ్వగుత్తి రూ. గువగుత్తి, గూగుత్తి, గూగుర్తి, గోగుత్తి, గోవుగుత్తి. వి. మెట్టలోను, ఎర్ర నేలల్లోను ఎక్కువగా పెరిగే కలుపు మొక్క, కపోతాంఘ్రి. ఆం.భా. 2.65 (Arum colocoste). గువ్వగుత్తిక రూ. గువ్వగుత్తుక[1]. వి. కపోతాంఘ్రి. ఆం.భా. 2.65. గువ్వగుత్తి గడ్డి వి. కపోతాంఘ్రి. గువ్వగుత్తిజొన్న వి. కంకి ముద్దగా ఉండే రకం. గువ్వగుత్తుక[1] రూ.చూ. గువ్వగుత్తిక. వి. కపోతాంఘ్రి. గువ్వగుత్తుక[2] (-కుత్తుక) రూ.చూ. గువ్వ కుత్తుక. వి. హీనస్వరం. గువ్వగుత్తుకపడు రూ.చూ. గువ్వ కుత్తుకపడు. అ.క్రి. 1. నీరసిల్లు ; 2. నోరెండుకొనిపోవు. గువ్వగుత్తులు వి.బ.వ. స్త్రీల నగలు. గువ్వదెక్క రూ. గువ్వదెక్కె. వి. ఆకుగిట్ట, పల్చగా, వెడల్పుగా ఉన్న గిట్ట. గువ్వదెక్కె రూ.చూ. గువ్వదెక్క. వి. ఆకుగిట్ట, పల్చగా, వెడల్పుగా ఉన్న గిట్ట. గువ్వదడ వి. పెద్ద పెద్ద ఆకులు కలిగిన ఒక చెట్టు (Grewia abutifolia). గువ్వపుల్లుడు వి. గువ్వ రంగులో ఉన్న బీడునేల. గువ్వముసురు రూ. గువముసురు. వి. నిరంతరం తుప్పరగా పడే వాన.

గువ్వము వి. 1. ముక్కలపులుసు ; 2. ఆవకాయలోని పిండి, గుజ్జు.

గువ్వరాయి రూ.చూ. గవ్వరాయి. వి. గులకరాయి.

గువ్వటాయి రూ.చూ. గవ్వరాయి. వి. గులకరాయి.

గువ్విగడ్డ చూ. గుబ్బిగడ్డ. వి. సారెనులువుగా తిరగడానికి వీలుగా రంధ్రమున్న రాయికి మట్టి, వరిపొట్టు కలిపి భూమిలో పాతిపెట్టిన దిమ్మ.

గువ్వించు స.క్రి. కుళ్ళగించు, సాధనాలతో నేలను తిరగ వేయు.

గువ్విరాయి రూ.చూ. గుబ్బిరాయి. వి. సారెమొలను దించ డానికి గుబ్బిగడ్డలో పొదిగిన రంధ్రమున్న రాయి.

గుశలవాకిలి వి. కుసి తలుపు బిగించిన వాకిలి.

గుష్టి వి. 1. ఎరుక, 2. గురుతు.

గుస వి. లోతుతక్కువ గల చేట.

గుసగుస వి. 1. సల్లాపం, గుసగుసధ్వనితో కూడిన రహస్యపు మాట. శగా. 2.77 ; 2. రహస్యపు మాటల చప్పుడు.

క. కుమ, కుస, కుసు, గుజ, గుజు, గుస, గుసు, కిసు, గిసు. గుసగుసలాడటంలోని అనుకరణం ; తు. గుజి, గుజు, గుజ్జి, గుజ్జు, గుసు, కుసుకుసు. గుసగుస మాటలాడటం ; త. కుచుకుచు. గుసగుస మాట లాడటం ; కుచుకుచుప్పు. గుసగుస మాటలాడటం ; కుచుకుచ్-ఎన్ఱల్. అనుకరణ ధ్వని, కచు-కుచ్-ఎన-ల్-కుచు-ముఙ్-ఎన్ఱల్. చెవిలో గుసగుసలాడు ; మ. కుశుకుశుక్క, కుచుకుచుక్క. గుసగుసలాడటం ; కుశలిక్క. గుసగుసలాడటం ; కొండ. గుచ్ గుచ్ ఇన్. గుసగుసలాడటం ; కురు. కుస్మసఆనా. గుసగుస లాడటం.

గుసగుసలంబోవు అ.క్రి. గుసగుసలాడు. ఉ.రా. 6.343.

గుసగుసలాడు అ.క్రి. రహస్యంగా మాటలాడు. రాజవా. 3.114. <గుసగుస + - లు + ఆడు. గుసగుసలువోవు (-పోవు) అ.క్రి. గుసగుసలాడు. కువ.చ. 2.29.

గుసాయి వి. వంట చేసే ఓడ్రుడు.

గుసి రూ.చూ. కుసి[1]. వి. బండి గూటం.

గుసిచెక్క వి. మునుగుచెక్క.

గుసితలుపు రూ.చూ. కుసితలుపు. వి. కుసిమాను తలుపు, కుసి మీదతిరిగే తలుపు.

గుసిపట్టె వి. మునుగుచెక్క, కుసితగిలించటానికి రంధ్రంఉంచి దర్వాజాపై కమ్మిమీద పరచినచెక్క.

గుసిబద్ద వి. మునుగుచెక్క, కుసితగిలించటానికి రంధ్రంఉంచి దర్వాజాపై కమ్మిమీద పరచిన చెక్క.

గుసిలింత వి. నవ్వు, హాసం.

గుసులాడు అ.క్రి. సంధిబంధాలు తెగు.

గుహారు రూ.చూ. గుహారు. వి. అపవాదం, వాదు.

గూకన్నంచు రూ.చూ. గువ్వకన్నంచు. వి. గువ్వకన్ను పేటు.

గూకన్నుపేటు రూ.చూ. గువ్వకన్నుపేటు.

గూకాలు వి. జడ్డిగం కాళ్ళు తగిలించటానికి గొర్రుదిండుకు రెండు చివర్ల దిగ్గొట్టిన ఇనపకొండి.

గూకు[1] రూ.చూ. క్రుంకు. అ.క్రి. 1. కుంకు ; 2. చచ్చు, అస్తమించు.

గూకు[2] రూ.చూ. గుబుకు[1]. స.క్రి. గుద్దు, కొట్టు. వి. దెబ్బ.

గూగడ్డ రూ.చూ. గుయ్యిగడ్డ. వి. సారెనులువుగా తిరగటానికి వీలుగారంధ్రం ఉన్నరాయికి మట్టి, వరిపొట్టు కలిపి భూమిలో పాతిపెట్టినదిమ్మ.

గూగిరాయి వి. సారెమొలను దించడానికి గుబ్బిగడ్డలో పొదిగిన రంధ్రం ఉన్నరాయి.

గూగు వి. 1. రోమాంకురం ; 2. మిక్కిలి సన్ననిముళ్ళు, నూగు.

గూగుత్తి రూ.చూ. గువ్వగుత్తి. వి. స్త్రీలభూషణ విశేషం.

గూగుర్తి రూ.చూ. గువ్వగుత్తి. వి. కపోతాంఘ్రి అనే కలుపు మొక్క.

గూగుళ్ళు వి.బ.వ. చెరువులోపలి వైపు కొంతమెరకన ఉన్న రాళ్ళు.

గూగె వి. పైర్లతెగులు, పైరంతా తెల్లబడిపోయే తెగులు.

గూజు రూ.చూ. గుజ్జు[2]. వి. గుజ్జు.

గూట వి. కుండలు కాల్చే ఆముపద్ధతి.

గూటం రూ.చూ. గూటము[1]. వి. 1. సారెను పంచడానికి ఆధారంగా అడుగుభాగం లావుగాను పైభాగం సన్నగా కొయ్యమేకులాగా చేసినట్టి కర్రదిమ్మ ; 2. గానిగకట్టె తిరగ టానికి ఆధారంగా నాటబడిన లావాటికొయ్యదుంప ; 3. నేలలోపాతిన పెద్దకొయ్యమేకు ; 4. గొడ్లను కట్టే గుంజ ; 5. బేల్దారులు, వడ్రంగులు వాడే కొయ్యసుత్తి ; 6. అచ్చు పోసిన పచ్చిపెంకును వంచేసాధనం ; 7. గుంజపైభాగాన అడ్డంగా నాటబడిన పీటలాగా వాడబడే కొయ్యముక్క ; 8. గోడలో బిగించిన కొయ్యముక్క ; 9. అటకలను అమర్చేం దుకు గోడలో నాటిన కొయ్యముక్క ; 10. బండిమీది బల్లకదలకుండా చట్టంలో గుచ్చిన కొయ్యముక్క ; 11. ఆడబండు తిరగటానికి వీలుగా కమ్ములకు బిగించిన ఇనప దిమ్మ ; 12. దూదిఏకేటప్పుడు కమాను నరంకొట్టేకొయ్య బడితె ; 13. రాటి తిరగడానికి ఆధారంగా, దూపిరికి దిగ గొట్టిన కొయ్య గూటం ; 14. ఊడ్తెను నిలబెట్టి తాడుతో బిగించడానికి నేలలోపాతిన గూటం ; 15. ఊడ్తెగూటాన్ని నేలలోకి దిగగొట్టే ఇనపమొద్దు ; 16. మగ్గంగూటంలో పాపు చెక్కల బిగింపులకు పాతినకొయ్య ; 17. దండెను మోపే పంగలకొయ్య ; 18. మగ్గం మీదనేత బిర్రుపెట్టటానికి మేకుకొట్టే కొయ్య ; 19. మగ్గంకుచ్చు తాడు కట్టటానికి ఆధారంగా చట్రంనిలువుపట్టెకు బిగించిన కొయ్యపుల్ల, 20. ఉన్నిపడేటప్పుడు నరం కొట్టేపనిముట్టు ; 21. ఉన్నిపడుగు తోడడానికి నేలమీద పాతినపుల్ల ; 22. ఉన్నిమగ్గం దోనెను మోపే ఎడమవైపు కొయ్యగూటం ; 23. ముంతలు మొ. చిన్నపాత్రలను గట్టించడానికి వాడే చిన్నకొయ్యసుత్తి ; 24. దొంగగొడ్లకు మెడకు వేలాడేగట్టే బరువుకొయ్య.

గూటంరాయి వి. 1. రాతితో కట్టినఆర్చి మధ్యభాగంలో బలంకోసం బిగించిన పెద్దరాయి ; 2. రాతిగోడల పగుళ్ళను సరిచేస్తూ బిగించేరాయి. గూటంతాడు వి. పావుచెక్కకు గూటానికి బిగించే వెనకతాడు. గూటంపార వి. తొడిమ పార.

గూటంసుడి రూ.చూ. గూటిసుడి. వి. తోకకిందిసుడి.

గూటదిబ్బి వి. బెడ్డకొట్టుకొనే జాగా.

గూటదీపంపెట్టేదిక్కు చూ. గూడు.

గూటము[1] రూ. ఖూటా, గూటం, గూటాం,గూటాము, గూంటము.

వి. **1.** దేరామేకు. వాల్మీ. 3.96 ; **2.** గుంజ, కంబం ; **3.** వడ్రంగి, మాదిగవాడు, దూదేకులవాడు, మొ. వారు ఉపయోగించే పనిముట్టు ; **4.** మేకు ; **5.** నిలువెత్తుకొయ్య ; **6.** గట్టివస్తువులను మెదిపే (నలగగొట్టె) గట్టికర్రదుంగ.

క. కూటు, గుంట. గూట, గుంటు. మేకు ; కొడ. గూటు ; తు. గూటు, గూటి. మేకు ; కుఇ. కూటె.

పో.చూ. సం. కూటు-. నాగటికర్రు, ఇనపగుదియ ; పా. కూటుం ; హిం. కూఁడ్.

గూటాలతొట్టి వి. మగ్గంగుంటలో పావుచెక్కల గూటాల బిగించిన చట్రం.

గూటము[2] వి. **1.** మేలును కీడుగా చెప్పటం (అనభీష్టం) ; **2.** ఇబ్బంది, వ్యతిరేకత.

సం. కూటు-. అసత్యం, కపటం, మాయ.

<సం. కూటు-.

గూటవ రూ.చూ. గుంటక. వి. మెట్టచేనును చదునుచేసే పనిముట్టు.

గూటవగుంటక వి. పైరులోగడ్డి, కలుపుతీసేగుంటక.

గూటవేయు చూ. గూటవ. స.క్రి. కుదుటపరుచు. తాళ్ళ. సం' 11.40.

గూటాం రూ.చూ. గూటము[1]. వి. **1.** గుంజ ; **2.** దేరామేకు ; **3.** వడ్లవాళ్ళు మొ. వారుఉపయోగించే పనిముట్టు ; **4.** చిలకకొయ్య.

గూటాంరాయి వి. కోపురాయి, ఒకవైపుకోనుగా ఉండేటట్లు మలచిన మొనదేలినరాయి.

గూటాము రూ.చూ. గూటము[1]. వి. **1.** దేరామేకు ; **2.** కొయ్యమేకు ; **3.** గుంజ ; **4.** వడ్లవాడు మొ. వారిపనిముట్టు ; **5.** చిలకకొయ్య.

గూటాయించు చూ. గూటము[1]. రూ. గూటించు. స.క్రి. **1.** బాగాచీవాట్లుపెట్టు. **2.** నిర్బంధించి అడుగు , **3.** దట్టించు.

గూటాలతొట్టి చూ. గూటము[1].

గూటి[1] రూ.చూ. గూఁటి. వి. పంది.

గూటి[2] వి. చప్పరింత.

గూటి[3] వి. గొరిలిచెట్టు, ముళ్ళుకల్గిన ఒకచెట్టు (Plecospernum Spinoxum).

గూటిగడ్డ వి. దెబ్బమీదగడ్డ.

గూటిగువ్వ చూ. గూడు.

గూటిచెక్క చూ. గూడు. వి. మరమగ్గం సొరుగుచివర, నాడె బయటికి పోకుండా ఆపటానికి బిగించిన కొయ్యచెక్క.

గూటించు రూ.చూ. గూటాయించు. స.క్రి. **1.** బాగాచీవాట్లు పెట్టు ; **2.** నిర్బంధించిఅడుగు ; **3.** దట్టించు.

గూటిదొమ్మ వి. **1** కృశత్వం ; **2.** రొప్పుఎగపోత ఎక్కువగా ఉన్నదొమ్మ ; **3.** క్షయ.

గూటిపఅచు స.క్రి. కప్పిపుచ్చు. చంద్రభా. 1.134.

గూటిబండ వి. మోటబావిలోపలి వైపున్న నూదిమాకులమీద అడ్డంగావేసిన బండ లేదా నాపరాయి.

గూటిబండి వి. మనుష్యులు కూర్చోడానికి పైన గూడులాగ కప్పుకట్టిన సవారిబండి.

గూటిబిళ్ళ వి. దవడలకింద వాపు, గవదబిళ్ళ.

గూటిమడవ వి. చేలోవేసిన మడవ (అడ్డకట్ట) కింద ఏర్పడ్డ బొక్క.

గూటింపు చూ. గూటించు. వి. **1.** దట్టించటం ; **2.** చీవాట్లు పెట్టటం.

గూటిల్ల వి. దూది ఏకేటప్పుడు కమానునరం కొట్టే కొయ్య బడితె.

గూటిసుడి రూ. గూటంసుడి. వి. తోకకింద సుడి.

గూటీలుద్రోయు(-త్రోయు) స.క్రి. కఠినవాక్కులు వినిపించు.

గూటు[1] స.క్రి. **1.** దూరు ; **2.** తిను ; **3.** గూటించు.

గూటు[2] వి. సంఘం, కమిటీ.

సం. కూటు-. సమూహం.

గూటులు వి.బ.వ. నల్లామునుంచి పొగపోవడానికి, కాక కాల్చు చూచుకోడానికి నల్లాముచుట్టూ మంట వెనక్కి రావడానికి వీలుగా దాతలమధ్యగా భూమికి జానెడెత్తులో ఉంచిన మట్టి కుదుళ్ళు.

గూటొంపు వి. బండిచక్రం తయారీలో వాడే వంగిన కొయ్య.

గూడ[1] వి. **1.** వానకు తడవకుండా తలమీద వేసుకొనే గుడ్డ. ఆము. 4.183 ; **2.** పుష్పాలు మొ. నవి ఉంచే బుట్ట, సజ్జ. ఆము. 5.38 ; **3.** భక్ష్యాలు మొదలైనవి పెట్టుకొనే పాత్ర. హంస. 1.105 ; **4.** జలసముత్క్షేప పాత్రం, ఓడలో వొచ్చిన నీళ్ళను తీసివేసే పాత్ర. ఆం.భా. 1.157 ; **5.** పల్లంనుంచి మెరకకు నీళ్ళుతోడే వెదురుగూడ ; **6.** చేపల్నిపట్టే సాధనం ; **7.** తిరుపబుట్ట, వైష్ణవులు తిరుమణి పెట్టి మొ. ఉంచి చంకన తగిలించుకొనే తాటాకులబుట్ట ; **8.** బండిజల్ల ముందరి భాగం ; **9.** బోయగూడ మొదలైనవి ; **10.** తుంటి ; **11.** భుజంకీలు ; **12.** నిలువున పెట్టిన చొప్పకుప్ప ; **13.** మేకలు మందగా మేతకు వెళ్ళినపుడు అడవిలో వాని పిల్లల్ని ఉంచే పెద్ద వెదురు అల్లకం ; **14** ఇంటిపైని గుమ్మటంలాగ నిర్మించిన కట్టడం ; **15.** పచ్చి ఇటుకల్ని బట్టీకి నిలువుగా పేర్చిన పేర్పు ; **16.** రెండువైపులా తాళ్ళుకట్టిన వెదురుబుట్ట ; **17.** కంకులలో బండిజల్ల తెరచిఉన్నవైపు అడ్డంపెట్టిన తడికెలేక చొప్పకట్టలు ; **18.** పొట్టుకంకులు మొ. నవి మోసుకుపోవటానికి ఉపయోగించే గంప ; **19.** తలపై పెట్టుకునే తుంగచాప.

క. గూడ, గూడె. బుట్ట, నీళ్ళు తోడడానికి ఉపయోగించే సాధనం ; కూళె, కూళి. చేపలుపట్టటానికి ఉపయోగించే బుట్ట. కొడ. కూడె. బుట్ట ; తు. గూడె. బుట్ట ; త. కూడై. వెదురు కర్రలతోగాని తాటాకులతోగాని తయారుచేసిన బుట్ట ; కూడు. చేపలు పట్టటానికి ఉపయోగించే బుట్ట ; మ. కూడు ; గోం. గూతా. బుట్ట.

గూడకట్టు రూ. గూడగట్టు[1]. వి. కచ్చలేకుండకట్టిన బట్టలకట్టు, గోచిలేకుండ కట్టిన పంచికట్టు. **గూడకట్టుపంచె** వి. మగవాళ్ళు నడుంకు చుట్టుకొనేబట్ట. **గూడకొంగ** వి. పెద్దకొంగ. **గూడకొమ్ము** వి. గూడకు పైపైపు తాడుకట్టే చోటు. **గూడగట్టు**[1] (-కట్టు) రూ.చూ. గూడకట్టు. వి. తమిళులు మొలపంచెను అడ్డంగా (దట్టీగా) కట్టేకట్టు, బ్రాహ్మణికట్టు. **గూడగట్టు**[2] (-కట్టు) అ.క్రి. దెబ్బతగిలి నెత్తురు కదుంకట్టు.

గూడగుంట వి. గూడతో పొలాలకు నీళ్ళుతోడేగుంట. గూడచాప వి. గూడ. గూడచెవి వి. గూడకొమ్ము. గూడచేట వి. వెదురుతో అల్లిన బుట్ట. గూడచేరు వి. గూడతాడు. గూడతట్ట వి. గూడచేట. గూడతడప వి. గూడతాడు. గూడతల వి. లోపలికి తిరిగి కొనలు కలిసిన కొమ్ములున్న తల. గూడతాడు వి. గూడవేసే మనిషి పట్టుకోటానికి గూడచేటకు కట్టినతాడు. గూడతోట వి. గూడలాగ ఒత్తుగా రెక్కలున్న ఒకజాతికొంగ. గూడదారం వి. గూడతాడు. గూడదాసరి వి. మాలదాసరి, ఒక తెగవాడు. గూడపగ్గం వి. గూడతాడు. గూడపట్టె వి. దూలం అంచుమీద వేసే కమ్మీ. గూడపఱ్ఱె వి. గూడగుంట. గూడపాల వి. మామెన, కారిబ, వృక్షవిశేషం. గూడబాతు వి. 1. పెద్దకొంగ; 2. గూడలాగ పెద్ద రెక్కలున్న ఒక జాతి బాతు. హంస. 3.13; గూడబాన వి. గూనబాన. ఒకరకంబాన. గూడబావి వి. గూడగుంట. గూడబుట్ట వి. గూడచేట. గూడబొంద వి. గూడగుంట. గూడరేవు వి. గూడగుంట. గూడవేత వి. గూడతో నీళ్ళు తోడటం. గూడవేయు న.క్రి. చేనికి గూడలతో నీరుపెట్టు.

గూడ[2] వి. తూర్పు కనుమల్లోను, గంజాంనుంచి గోదావరి వరకు రమారమి 2000 అడుగుల ఎత్తున ఉండే కొండల మీద అడవుల్లోను, పొదగా పెరిగే పొడుగాటి మొక్క (Fleminga stricta).

గూడపుతీగ వి. ఒకానొక తీగ (Eleamatis smilacifolia).

గూడలచీడ చూ. గూఁడు. వి. ఆకులమీద గూళ్ళు కట్టుకొని ఉండే పురుగులవల్ల కలిగే చీడ.

గూడలి రూ.చూ. కూడలి. వి. నదులకూడలి.

గూడల్వ వి. మూడు చీలికలుగా ఉన్న కాలవ.

గూడాబొదరు వి. పెండ్లిబొట్టు (కల్యాణ తిలకం) మాదిరిగా, మూడేసి చుక్కలు రెండు వరుసల్లో పెట్టి, వాటిమధ్య నిలువు గీర వడేట్టు నేసిన అంచు.

గూడారము రూ. గుడారము, గుడారు, గుండారము, గూడారు. వి. 1. బట్టతో ఏర్పరచిన ఇల్లు, డేరా. కు.సం. 11.30; 2. గుడారంవలె ఉండే చెవి భాగం.

పో.చూ.సం. కూటాగార-. మేడమీది గది, మిద్దెమీద కట్టింది; గూఢాగార-. దుర్గంలో బలిష్ఠమైన బురుజు; దుర్గంలోని నేలమాళిగ; మరా. *గుఢార్*. పటకుటీరం.

క. *గుడార, గుడారె, గుండార*. గుడారం; తు. *గుడార*; త. *కుటారమ్, కూటారమ్*;

<సం. కూటాగార-. లేదా గూఢాగార-.

గూడారు రూ.చూ. గూడారము. వి. గోనెపరదా, గుడారం. ఆం.భా. 2.159.

గూడి రూ.చూ. గోడు[2]. వి. ఇటుకను తారసను వెదల్పుమీద నిలబెట్టిన పేర్పు.

గూడిగోన వి. వంటబాన, పెళ్ళిళ్ళు మొ. సందర్భాల్లో వంటకు వాడే పెద్ద మట్టిపాత్ర.

గూడు రూ.చూ. గూఁడు. వి.బొ. 1. వస్తువులు పెట్టుకోటానికి వీలుగా గోడలో కొంతమేర కట్టుబడిలో వదిలేసిన అర; 2. ఇటుకను మాత్రమే కాల్చే కట్టడం; 3. సందులు నందులుగా పేర్చిన ఇటుక పేర్పు; 4. పిట్టగోడలోని డిజైను కంత; 5. రెండు ఎముకలు కలిసే కీలు; 6. పక్షుల గుదస్థానం; 7. రాటిపై బద్దలను బిగించి వాటిమధ్య బోర్లించి కట్టిన చిప్ప; 8. అనుపోసిన నూలు లేదా ఉన్నిలో ఒకటి పైకి ఒకటి కిందికి వచ్చిన రెండు పోగుల దారం; 9. పన్నెదండెలకు బిగించిన పుల్లలమధ్య వెలితి; 10. మగ్గం దగ్గర, సామాను పెట్టుకోడానికి గోడలో వదిలిన జాగా; 11. పట్టుపురుగు, దారంతో తనచుట్టూ అల్లుకొన్నది; 12. మోటలాగే ఎద్దులు దారిపైకి ఎక్కి వచ్చి నిలిచే చోటు; 13. ప్రయాణపు బండిమీదవేసే కప్పు; 14. అడుగునర్ధాపాకారంగాను, పైన కోసుగాను ఉండేట్టు పేర్చిన పెద్ద గడ్డికుప్ప; 15. కులాయం.

గూటదీపంపెట్టేదిక్కు వి. వారసుడు. గూటిగువ్వ రూ. చూ. గూఁటిగువ్వ. వి రెక్కలురాల్చిన పక్షి. గూడుకట్టు న.క్రి. గూడుగాకట్టు. గూడుకళ్ళం రూ.చూ. గూడుకళ్లము. వి. గాడికళ్ళం. గూడుకళ్లము రూ. గూడుకళ్ళం. వి. 1. కుప్పదగ్గరే కంకులు కోయడానికి బాగు చేసిన కళ్ళం; 2. చుట్టూరా ఎంట్లు (గడ్డితాళ్ళు) పెట్టి లోపల చాపలువేసి ధాన్యం, పొట్టు మొ. నవి నిలవచేసుకొనె చోటు. గూడుకామపు రూ.చూ. గూఁడుకానుపు. వి. పిట్ట. వ్యు. గూడునుంచి పుట్టింది. గూడుకొమ్ము వి. గుండ్రంగా లోపలికి వంపుతిరిగిన కొమ్ము. గూడుదిగు అ.క్రి. గుండెబరువు తగ్గు. గూడుపుట్టుపు రూ.చూ. గూఁడుపుట్టుపు. వి. పక్షి. గూడుపురుగు వి. ఆముదపు తెగులు, ఆకుల మీద సాలీడులాగ గూడుకట్టుకొనే నన్నటి తెల్లపురుగు. గూడుపేటు వి. అంచులోనేసే ఒకరకం డిజైను. గూడుబండ వి. గూడుమీది గోడ కుంగకుండాపైన పరచిన బండ. గూడుబండి రూ.చూ. గూఁడుబండి. వి. తాత్కాలికంగా గూడులాగ చాపతో కప్పినబండి గూటిబండి. గూడుబెట్టు (-పెట్టు) న.క్రి. ఇటుకల్ని నిలువున పేర్చు.

గూడుపరిగె వి. భక్ష్య విశేషం. హంస. 1 105.

గూడుపుటాని రూ. గూడుపురాణి. వి. 1. మౌనం చెయ్యటం; 2. కుట్రపన్నటం.

గూడుపురాణి రూ.చూ. గూడుపుటాని. వి. 1. కుతంత్రం; 2. మౌనం.

గూడుపురాణిచేయు న.క్రి. కుట్రపన్ను.

గూడెం రూ.చూ. గూడెము. వి. 1. ఒకే కులంవాళ్ళుండే గ్రామభాగం; 2. గొల్లసాలచుట్టూ ఉన్న చోటు.

గూడెము రూ. కోడెము, గుడెము, గూడెం, గోడము, గోడెము. వి. 1. బోయపల్లె, పక్కణం, కొండదొన నాశ్రయించి ఉండే బోయపల్లె. అచ్చ.రా. బాల. 13; 2. చిన్నపల్లె; 3. పేట.

గూద్క వి. ఎరువు తోలటానికి ఒడ్డె బండి మీద వేసే జల్ల.

గూంటము రూ.చూ. గూటము[1]. వి. 1. గూటం; 2. సుత్తి, కొయ్యతోగాని ఇనుముతోగాని చేసిన సుత్తి.

గూండ్ర రూ.చూ. గుండ్ర[3]. వి. గుడ్లగూబకూత.

గూండ్రించు అ.క్రి. 1. (గుడ్లగూబ) కూయు; 2. కడుపులో వికారం కలుగు; 3. అరుచు. గూండ్రిలు రూ.చూ.

గూండ్రిల్లు. అ.క్రి. 1. గుడ్లగూబ కూయు; 2. అరుచు; 3. కడుపులో వికారం కలుగు. గూండ్రిల్లు రూ. గూండ్రిలు. అ.క్రి. 1. గుడ్లగూబ కూయు; 2. అరుచు; 3. కడుపులో వికారం కలుగు.

గూండ్రించు చూ. గూండ్ర.

గూండ్రిలు చూ. గూండ్ర.

గూండ్రిల్లు చూ. గూండ్ర.

గూఁటి రూ. గూటి[1]. వి. పంది.

నం. ఘృష్టి-. పంది.

గూఁటిగువ్వ చూ. గూఁడు.

గూఁటివడు చూ. గూఁడు.

గూఁటివఱచు చూ. గూఁడు.

గూఁడు రూ. గూడు. వి.జా. 1. పక్షి గృహం, కులాయం. మను. 1.36; 2. పంజరం. పారి. 5.27; 3. గోడలో దీపం మొ. ఉంచటానికి ఏర్పరచిన గుంట. శుక. 3.131; 4. కుండలం మొ. వాటిలో రత్నాలు పొదగడానికి ఏర్పరచిన గుంట; 5. సులోచనాలు పెట్టుకొనే గొట్టం; 6. ఆకు గుడిసె, 7. చాప మొ. వానితో కట్టిన బండి కప్పు; 8. ఎముకలగూడు; 9. కీటకాలపై కప్పు; 10. పూలుపెట్టుకొనే సజ్జ; 11. పిల్లలు పడుకొనేటప్పుడు దోమలు మొ. నవి కుట్టకుండా పైన ఉంచే బోనులాంటి పరికరం.

క. గూఁడు. పంజరం, బోను, ఎముకలలోని బోలుగా ఉండే భాగం; కొర. గూడు. పక్షి గృహం; తు. గూడు. గూడు, పంజరం, బోను, గోడలో ఏర్పరచిన గూడు; త. కూటు. గూడు, పక్షి గృహం, గాదె, తట్ట మొ.; మ. కూటు. గింజలు నిల్వచేసుకొన్నే గాదె, తట్ట, పంజరం; కోట. గుఢ్. గూడు; తొ. కుఢ్. గూడు; కువి. కూఢ. వెదురు కర్రలతో చేసిన బోను; పర్జి. గూడ. గూడు, వెదురుకర్రలతో చేసిన బోను; గద. గూడె. గూడు.

గూఁటిగువ్వ రూ. గూటిగువ్వ. వి. ఈకలురాల్చిన పక్షి. ఆం.భా. 2.98. **గూఁటివడు** అ.క్రి. దాగు, మరుగగు. **గూఁటివఱచు** స.క్రి. దాచు, మరుగుపరచు. చంద్రభా. 1.134. **గూఁడుకానుపు** రూ. గూడుకానుపు, గూఁడుకాన్పు. వి. పక్షి. అచ్చ.రా.సుందర. 57. **గూఁడుకాన్పు** రూ.చూ. గూఁడుకానుపు. వి. పక్షి, సిండోద్భవం. అచ్చ.రా. యు. 6.161. **గూఁడుపుట్టువు** రూ. గూడుపుట్టువు. వి. పక్షి. అచ్చ.రా. ఆరణ్య. 75. **గూఁడుబండి** రూ. గూడుబండి. వి. గూడులాగ చాప కట్టిన బండి. **గూళ్ళతడికె** వి. పట్టు పురుగులను పెంచడానికి వాడే బుట్ట. **గూళ్ళతెగులు** వి. వరితెగులు, ఆకులపై గూళ్ళుపెట్టి పైరుతినేసేటటు వంటి పురుగులుపట్టే తెగులు. **గూళ్ళముగ్గు** వి. ఆరుమూలాల నక్షత్రం రూపంలో వేసిన ముగ్గు. **గూళ్ళాపిడలు** వి.బ.వ. ఒకరకం తినుబండారం. హంస. 1.105. **గూళ్ళు** వి.బ.వ. జొన్న, సజ్జదంటు పేర్చిన కుప్పలు. **గూళ్ళుపడు(-వడు)** అ.క్రి. 1. చిక్కిపోవు; 2. కళ్ళుగుంటలుపడు; 3. జబ్బులు నొప్పిపెట్టు.

గూద[1] వి. కిందికిదిగినగుదం, ఒకానొక రోగం.

నం. గుద-. ముడ్డి, పాయువు.

క. గూదె, గూద; తు. గూదె;

<నం. గుద-.

గూద[2] వి. మెత్తగా ఉండే రాతిపొర.

గూదేకు రూ.చూ. గుదేకు. వి. గరేకు, ఎన్నును గుదిగా ఆవరించుకొన్న ఆకు.

గూన వి. 1. లోతుకుండ, పెద్దకుండ. ఆము. 1.83; 2. మేడ మీద నుంచి నీళ్ళుపడే సాధనం; 3. గంజిపోసుకొనే తొట్టి; 4. పట్టుదారం తోడే కొయ్య పనిముట్టుకు ఏటవాలుగా ఉండేటట్టు అడుగునపెట్టే కొయ్యదిమ్మ; 5. రంగు నీళ్ళు పోసే తొట్టి; 6. పెంకు; 7. మోటగట్టినీళ్ళు తోడే పరికరం; 8. ఏతంనీళ్ళు తోడే పాత్ర; 9. పశువులు కుడితి తాగే మట్టితొట్టి; 10. సారెమీద తయారయ్యే గుండ్రటి పెంకు; 11. ధాన్యం దాచే పెద్దకుండ; 12. నీళ్ళుపోయే దారి; 13. మట్టితోగాని, సిమెంటుతోగాని పలచగా గుండ్రంగా చేసి ఒక దానిమీద ఒకటి పేర్చి బావిచుట్టూ గోడకు బదులుగా నిలిపిన వస్తువు; 14. పెద్ద బొక్కెన.

క. కూని. మట్టిలో తయారు చేసిన బేసిను; త. కునై. నీళ్ళు కాచుకొనే పెద్ద మట్టికుండ, బొక్కెన.

గూనఅటికె వి. నీళ్ళు తెచ్చేదానికి వాడే పెద్ద అటికె. **గూనకక్కెరచెక్క** వి. గూనపెంకు నున్నబరచడానికి వాడే పల్చని వెదురు కొయ్య. **గూనకడవ** వి. పెద్ద మట్టిపాత్ర. **గూనగాజు** వి. అడుగు ఎత్తులో మూడు నాలుగు అడుగుల కైవారంతో చేసిన మట్టి వలయం. **గూనచెక్క** వి. గూన పెంకు నున్నబరచడానికి వాడే పల్చని వెదురు కొయ్య. **గూనంచు** వి. బెత్తెడు వెడల్పుగా నిలబడి ఉండే అంచు. <గూన+అంచు. **గూనతూము** వి. మట్టిగొట్టాలతో వేసిన చెరువు తూము. **గూనతొట్టి** వి. 1. నీళ్ళుపోసి పెట్టడానికి వాడే చిన్నసైజు మట్టితొట్టి; 2. గంజిపోసుకొనే తొట్టి. **గూనంతరం** వి. గూనతోకప్పిన పై అంతస్తు. **గూనపలక** వి. 1. అచ్చుపోసిన పచ్చిపెంకును వంచే సాధనం; 2. చదునుగా ఉండేపెంకు. **గూనపులి** వి. గూనకడుపు గలది. **గూనపెంకు** రూ. కూనపెంకు. వి. పెంకుటింటి కప్పులో వెన్నుగాడుకు కప్పే పెద్దసైజు పెంకు. **గూనపెండలము** వి. కవిలగడ్డ, ఒకరకం పెండలం (Dioscoreaglabora). **గూనపొట్టె** రూ. గూనప్పొట్టె. వి. ధాన్యందాచే పెద్ద మట్టి పాత్ర. **గూనప్పొట్టె** రూ.చూ. గూనపొట్టె. వి. ధాన్యం నిలవచేసుకొనే పెద్ద బాన. **గూనబద్ద** వి. 1. గూనపెంకు నున్నపరచడానికివాడే పల్చని వెదురు పొయ్య; 2. గూన పెంకును నున్నపరచటానికి కుమ్మర్లు వాడే పల్చని కొయ్య ముక్క. **గూనబాన** వి. గూడబాన, మూతి వెడల్పు అడుగు గుండ్రంగా ఉండే మట్టిపాత్ర. **గూనమన్ను** రూ. గూలం మన్ను. వి. పెంకులు మొదలైనవి చేయడానికి ఉపయోగించే ఎర్రమన్ను. **గూనముంత** వి. మూరెడు పొడవుతో ముంతలాగా చేసిన మట్టిదిమ్మ. **గూనరాయి** వి. గూన పక్కల్లో సర్దేదానికి ఉపయోగించే పెద్దరాయి. **గూనరేకు** వి. గుండ్రటిరేకు. **గూనలబావి** వి. వరలు వేసిన బావి. **గూనవ్రలాయి** వి. గూనపక్కల్లో సర్దేదానికి ఉపయోగించే

పెద్దరాయి. గూనిల్లు రూ.చూ. కూనిల్లు. వి. కూనపెంకు కప్పిన ఇల్లు.
గూనిది చూ. గూను.
గూనిల్లు చూ. గూన.
గూనివాఁడు చూ. గూను.
గూను వి.౫. 1. వీపుమీద వంపుగా ఉన్న భాగం, నడుం మీది వంపు. ఉ.హరి. 2.122 ; 2. కురుచదనం.
క. కూను, వంగు. ఉబ్బు, గూను ; కూన. గూన. గూనిమనిషి ; తు. గూను. ఉబ్బు ; త. కూన్. వంపు, వెనకవైపు వీపుమీద ఉన్న గూని, నత్త ; మ. కూని, కూనిచ్చి. అర్ధవలయాకారం.
గూనిది వి. గూనుకలది. గూనివాఁడు వి. గూనుగలవాడు. భార.అను. 5.104. గూనుగిలు రూ. గూనుగిల్లు. అ.క్రి. వంగు. శివరా. 2.21. గూనుగిల్లఁబడు అ.క్రి. వంగు, గూనుగలదగు. కాశీ. 6.175. గూనుగిల్లు రూ.చూ. గూనుగిలు. అ.క్రి. 1. వంగు. నవనాథ. 5 వ. 2392 పం. ; 2. గూనుకలుగు. గూనువోవు(-పోవు) అ.క్రి. గూనుకలదగు. వరాహ. 10.15.
గూపవాలగుళ్లు వి.బ.వ. చిన్న పిల్లలు ఆడుకొనే ఒకరకం ఆట. విష్ణువు. 7.211.
సం. గూహన-. దాగటం.
గూపము రూ.చూ. గూబము. వి. గుంజు, గుజ్జు.
గూపెట్టు స.క్రి. పోగుచేయు.
గూబ¹ వి. 1. గోడలో బిగించే దర్వాజా కమ్మి ; 2. ఏతవు బొక్కెన పైవైపున అడ్డచీల దూర్చడానికున్న రింగు.
గూబదూరుడు వి. చెక్కలోని నన్నటి చిల్లి, చిల్లులు పడిన భాగం. గూబవలుగు వి. దంతెగుజ్జులను దాటి పక్కలకు వచ్చిన ఇనప పలుగు. గూబపొక్క వి. గోడలో పెట్టిన రంధ్రం, చువ్వలులేని కిటికీ.
గూబ² వి. కర్ణమూలం. రామాభ్యు. 8.148.
గూబబావిలీలు రూ. గూబ్బాలీలు. వి.బ.వ. స్త్రీల కర్ణ భూషణం, గూబ్బలీలు. గూబలదరఁగొట్టు స.క్రి. బెదిరించు, దండించు. < గూబ + -లు + అదరు + -అ⁷ + కొట్టు. గూబలవల్బివసూలుచేయు స.క్రి. బలాత్కారంగా వసూలుచేయు, చెవినులిపివసూలుచేయు. గూబలోఁబురుగు (-పురుగు) వి. నిరంతరం పోరేది.
గూబ³ రూ. గూబి. వి. 1. గుడ్లగూబ. ఉ.హరి. 2.24 ; 2. ఒకరకం తిట్టు.
క. గూగె, గూగి, గూబె. గుడ్లగూబ ; గూగె, గుమ్మె ; త. కూకై ; మ. కూమన్ ; కోట. గుమ్మ్ ; కోలా. గుప.
పో.చూ. సం. ఘూక- ; ప్రా. ఘూఅ.
గూబకండ్లు వి.బ.వ. భయంకరమైన, వికారమైన కళ్ళు. గూబజంకెన వి. గూబబెదిరింపు వంటి బెదిరింపు, వ్యర్థమైన బెదిరింపు. ద్వి. హరిశ్చ. ఉ. 768 పం. గూబజంకెలు వి.బ.వ. వట్టి బెదిరింపులు. నిరంకు. 3.
గూబతేరి రూ. గుబదార, గుబదార, గూబదర్ద. వి. వంట చెరకుకు, బెరడు పీచు తీయడానికి ఉపయోగపడే ఒక చెట్టు. ఆం.భా. 2.56 (Helicteres isora).
గూబతేరి వి. తరచెట్టు, అందంగా ఉండే ఒక చెట్టు (Pterospermum heyuednum).
గూబదర్ద రూ.చూ. గూబతేరి. వి. వంటచెరకుకు, బెరడు పీచు తీయడానికి ఉపయోగపడే ఒకచెట్టు (Helicteres isora).
గూబదొక్కు అ.క్రి. గువ్వకూర్చుండు. < గూబ³ + త్రొక్కు.
గూబము రూ. గూపము, గూవము. వి. గుంజు, గూవం.
గూబరి వి. మాదిగవాడు. ఆం.భా. 2.289.
గూబాకు వి. ఒకరకం పొగాకు.
గూబి రూ.చూ. గూబ³. వి. గుడ్లగూబ.
గూబిగడ్డ రూ.చూ. గుబ్బిగడ్డ. వి. గబ్బిగడ్డ, సారెసులువుగా తిరగడానికి భూమిలో పాతిన మట్టిదిమ్మ.
గూబిరాయి రూ చూ. గుబ్బిరాయి. వి. సారెమొలను దించడానికి గుబ్బిగడ్డలో పొదిగిన రంధ్రమున్నరాయి, కనికరాయి.
గూబు వి. అశ్వ విశేషం. ఆం.భా. 2.196.
గూబ్బాలీలు రూ.చూ. గూబబావిలీలు. వి.బ.వ. గూబబావిలీలు.
గూము¹ వి. ఆభరణం.
గూము² వి. అయిదారు చెరకుగడల పొది.
గూరాయి వి. సారెమొలను దించడానికి గుబ్బిగడ్డిలో పొదిగిన రంధ్రమున్న రాయి.
గూరు వి. చాల కాలంగా ఉండే దగ్గు.
గూలంమన్ను రూ.చూ. గూనమన్ను. వి. పెంకులు మొదలైనవి చేయటానికి ఉపయోగించే ఎర్రమన్ను.
గూలుదిబ్బి వి. నిలువున ఉన్న ఇటుకరాళ్ళ గుట్ట.
గూళి¹ వి. 1. ఆంబోతు ; 2. బలిసిన కుర్రాడు.
గూళికర్ర వి. ఆపతెద్దు. గూళియెద్దు (-ఎద్దు) వి. దేవర పేర వదిలిన ఆబోతు.
గూళి² వి. చేపలుపట్టే సాధనం.
గూళి³ రూ. గూళీ. వి. పెద్ద గడ్డ.
సం. గృధ-. గడ్డ.
త. కూళి. ఒకరకం గడ్డ.
గూళీ రూ.చూ. గూళి³. వి. పెద్ద గడ్డ.
గూళ్ళతడికె చూ. గూఁడు.
గూళ్ళతెగులు చూ. గూఁడు.
గూళ్ళముగ్గు చూ. గూఁడు.
గూళ్ళాపిడలు చూ. గూఁడు.
గూళ్ళు చూ. గూఁడు.
గూళ్ళువడు (-పడు) చూ. గూఁడు.
గూవవాలు వి.బ.వ. బాలక్రీడా విశేషం. విష్ణువు. 7.202.
గూవము రూ.చూ. గూబము. వి. గుజ్జు, గూవం.
గూవు వి. చెక్కలో పుచ్చిన చచ్చుభాగం.
గూశ¹ వి. దెబ్బ.
గూశ² వి. 1. ఆబోతు ; 2. బలిసినవాడు.
గృహస్థు రూ.చూ. గృహస్థుఁడు. వి. ఇంటి యజమాని.
గృహస్థుఁడు రూ. గృహస్థు. వి. యజమాని, ఇంటి సొంతదారు.
సం. గృహస్థ-. గృహస్థాశ్రమంలోనివాడు.

<సం. గృహస్థ- (అర్థవిపరి.).

గెగ్గలు రూ. గెగ్గిలి. వి. గేలి, పరిహాసం.

త. కెక్కటుమ్. పెద్దగా నవ్వేవాడు ; కెక్కలి. పెద్దగా నవ్వు. పెద్దగా నవ్వేవారు ; తెల. వెక్. చిరునవ్వు.

గెగ్గిలి రూ.చూ. గెగ్గలు. వి. గేలి, పరిహాసం.

గెగ్గెలు వి.బ.వ. గడ్డలు.

గెంగమ్మ చూ. గంగమ్మ. వి. **1.** దూము, కలరా ; **2.** గంగమ్మ.

గెంగెట రూ.చూ. కెంగట. వి. కాటి బెంక.

గెచ్చ రూ.చూ. గ్రచ్చ. వి. గచ్చ, యక్షాక్షి.

గెచ్చచెట్టు వి. వృక్ష విశేషం (Caesalpinia bonducella).

గెచ్చియ రూ.చూ. గెచ్చె. వి. ఒక జాతి చేప.

గెచ్చు వి. పొడవుగా పెరిగినవాడు.

గెచ్చె రూ. గెచ్చియ, గెజ్జె. వి. మత్స్య విశేషం. హంస. **4.187.**

గెజ్జిలు వి.బ.వ. మట్టి పాత్రలకు పెట్టిన గజ్జెల ఆకారం డిజైన్లు.

గెజ్జె రూ.చూ. గెచ్చె. వి. ఒక రకం చేప.

గెంజాయి రూ.చూ. గంజాయి. వి. ఒకరకం మత్తు పదార్థం.

గెంజి రూ.చూ. గంజి¹. వి. కలి, వార్పు.

గెంజిమూకుడు రూ.చూ. గంజిమూకుడు. వి. నగ భాగం వరకు రంధ్రాలుండి గంజి వార్పుకు వాడే రెండంచుల్తో ఉండే మట్టి మూకుడు.

గెంజిరిగడ్డ వి. కేరెట్, ఒక రకం దుంప.

గెటికె రూ.చూ. గిట్ట¹. వి. గుర్రం డెక్క.

గెట్ట రూ.చూ. గిట్ట¹. వి. గుర్రపు డెక్క.

గెట్టికల్ల వి. ఆము కాల్పులో వాడే ఎండిన బొంద (చెట్టు).

గెట్టిచ్చునలవ రూ.చూ. గెట్టించునలప. వి. ఆరే పదును పాత్రల మీద నునుపు గట్టిదనం రావడానికి నర్సే నలప.

గెట్టించు రూ.చూ. గట్టించు. స.క్రి. **1.** గట్టనచేయు ; **2.** కుండ రూపాల్ని తీర్చిన తర్వాత గట్టిగా, నున్నగా రావటానికి మూడోసారి నునుపు నలపతో కొట్టు.

గెట్టించుడునలవ రూ.చూ. గెట్టించునలప. వి. ఆరు పదును పాత్రల మీద నునుపు, గట్టిదనం రావడానికి నర్సే నలప. గెట్టించునలవ రూ. గెట్టిచ్చునలప, గెట్టించుడు నలప. వి. ఆరే పదును పాత్రల మీద నునుపు, గట్టిదనం రావడానికి నర్సే నలప.

గెట్టింపుచేయు స.క్రి. కుండ రూపాన్ని తీర్చిన తర్వాత గట్టిగా, నున్నగా రావటానికి మూడోసారి నునుపు నలపతో కొట్టు.

గెట్టింపునలవ చూ. గెట్టించునలప. వి. ఆరే పదును పాత్రల మీద నునుపు గట్టిదనం రావడానికి నర్సే నలప.

గెట్టె రూ.చూ. గిట్ట¹. వి. గుర్రపు డెక్క.

గెట్నునలవ రూ. గట్నునలప, గట్నేనలప. వి. ఆరే పదును పాత్రల మీద నునుపు, గట్టిదనం రావడానికి నర్సే నలప.

గెట్నాలుచేయు స.క్రి. గట్టనచేయు.

గెట్లించు స.క్రి. గెంటించు.

గెట్నేవలవ వి. ఆరే పదును పాత్రల మీద నునుపు, గట్టిదనం రావడానికి నర్సే నలప.

గెడ¹ వి. **1.** కడ, సమీపం, పార్శ్వం. కు. సం. 3.14 ; **2.** జత. భార. ఉద్యో. 4.125 ; **3.** పోలిక, పగిది. కావ్యా. చూ. 5.16 ; **4.** చెలిమి, స్నేహం.

గెడకత్తియ¹ రూ. గెడకత్తె¹. వి. చెలికత్తె, స్నేహితురాలు. కు.సం. 9.108. గెడకత్తె¹ రూ.చూ. గెడకత్తియ¹. వి. చెలికత్తె. గెడగూడిపాఱు అ.క్రి. పరిగెత్తు. భోజ. 7.42. గెడగూడు (-కూడు) అ. క్రి. **1.** రతిలో కలియు, జతగూడు. భార. విరా. 3.12 ; **2.** వెంటబడు, వెన్నంటు. గెడసేయు (-చేయు) స.క్రి. కలుపు, కూర్పు. ఉ.హరి. 5.13.

గెడ² వి. **1.** వేల సాధన విశేషం. భల్లా. 3 ; **2.** నిడుపాటి కోల ; **3.** కంబం ; **4.** వెదురు ; **5.** ఓడ కంబం.

గెడకత్తియ² రూ. గెడకత్తె². వి. దొమ్మరిసాని, గెడ మీద ఆడే స్త్రీ. గెడకత్తె² రూ.చూ. గెడకత్తియ². వి. దొమ్మరిసాని. గెడసాని వి. గెడకత్తె, దొమ్మరిసాని.

గెడంచి రూ. గెడంచు. వి. సిపాయి పీట.

గెడంచు రూ.చూ. గెడంచి. వి. గడమంచి, గడవంచి, గాడె కింద ఉండే పెద్ద పీట.

గెడవేయు స.క్రి. కూర్పు, కలుపు.

గెడపు స.క్రి. కింద పడవేయు. వి. కింద పడవేయటం.

గెడపులాట వి. పోట్లాట. <గెడపు+-లు+ఆట. గెడపులాడు అ.క్రి. పోట్లాడు. <గెడపు+-లు+ఆడు.

గెడయు రూ.చూ. కెడయు. అ.క్రి. చచ్చు.

గెడి వి. కండ.

గెడిగ రూ. గెడిగె. వి. **1.** కుండ ; **2.** చిన్న మూతి ఉన్న పంటి కంటె చిన్న కుండ.

గెడిగె రూ.చూ. గెడిగ. వి. **1.** కుండ ; **2.** చిన్న మూతి ఉన్న పంటి కంటె చిన్న కుండ.

గెడితేరుదాక వి. కొద్దిగా కూర వండుకోడానికి వాడే చిన్న మట్టి పాత్ర.

గెదుము స.క్రి. గెంటివేయు, పారదోలు.

గెడెం రూ.చూ. గెశెము. వి. సేద్యపు సామగ్రి.

గెడెము రూ.చూ. గెశెము. వి. సేద్యపు సామగ్రి.

గెడ్డ రూ.చూ. గడ్డ¹. వి. మట్టిగడ్డ.

గెడ్డమట్టి వి. కుండల తయారీకి చెరువులో తవ్వి తెచ్చిన ఎండిన మట్టి పెళ్ళలు.

గెడ్డజొన్న రూ.చూ. గిడ్డజొన్న. వి. చిరుజొన్న.

గెడ్డము రూ.చూ. గడ్డము. వి. గడ్డం, చిబుకం.

గెడ్డముంత వి. నీళ్ళు ముంచి పోసుకోడానికి వాడే చిన్న ముంత.

గెడ్డంపుల్ల వి. అచ్చు కట్టేటప్పుడు, పన్నె గూళ్ళలోకి పోగులు దూర్చే పుల్ల.

గెణా వి. రెక్కలు తెరచుకోడానికీ మూసుకోడానికీ వీలుగా కమ్మలకు పట్టి ఉంచే పరికరం.

గెణుసు(గడ్డ) రూ.చూ. గెనుసు(గడ్డ) వి. కందగడ్డ, రామ కంద, రత్నపురిగడ్డ, చిలగడదుంప, తెల్లదుంప.

గెణెము రూ.చూ. గనిమ. వి. పొలంగట్టు.

గెంటరి చూ. గెంటు.

గెంటనమాడు చూ. గెంటనము.

గెంటసము వి. **1.** పరుష వచనం, నిష్ఠురోక్తి, కట్టెవిరుపుమాట. భోజ. 6.330 ; **2.** స్ఖలితోక్తి. ఆం.భా. 1.117 ; విశే. తీక్ష్ణమైన, వాడి అయిన. వైజ. 1.118.

గెంటసమాడు స.క్రి. హాస్యమాడు, న్యూనత పరుస్తూ మాట్లాడు. పాండు. 3.193.

గెంటించు చూ. గెంటు.

గెంటివేయు చూ. గెంటు.

గెంటు స.క్రి. **1.** (అస్త్రం) ప్రయోగించు. జైమినీభా. 5.11 ; **2.** (అప్పు మొ.) తీర్చు. ద్వి.హరిశ్చ. ఉ. 1477 ; **3.** జయించు. ఉ.రా. 1.30 ; **4.** తోయు, నెట్టు ; వి. చలనం, కదలిక. కళా. 3.4 ; అ.క్రి. **1.** చలించు, కదులు, తొలగు. జైమినీభా. 8.96 ; **2.** తప్పిపోవు, తప్పు. వరాహ. 12.14 ; **3.** చెడు, భగ్నమగు. కళా. 3.257 ; **4.** కదచు. విష్ణుపు. 6.147 ; **5.** వెనుదీయు, సంకోచించు. ద్వి. హరిశ్చ. పూ 300 పం.

క. గెంటు. దూరం, దూరంగా తొలగించింది.

గెంటరి వి. వీరుడు. ఓ.శకుం. 3.225. <గెంటు+-అరి. **గెంటించు** స.క్రి. **1.** చలింపజేయు, కదల్చు (మెడ పట్టి) తోయించు. కాశీ. 4.221 ; **2.** కొట్టు, పడగొట్టు. భాగ. 1.359 ; **3.** తొలగించు. భాగ. 8.223 ; **4.** పాడుచేయు, నాశంచేయు. భాగ. 10. ఉ. 887 ; **5.** ఓడించు. సిం.ద్వా. 5.133 ; **6.** సాధనాలచే పడగొట్టు ; **7.** నాటిపెట్టిన గూటం మొ. వాటికి పెరకటానికి అటూ ఇటూ నెరిమి చెందడిచేయు. **గెంటివేయు** స.క్రి. తోయు. **గెంటుగుంటునులేక** రూ. గెంటుగొంటునులేక. అవ్య. నవురుగా, నవురుగా. **గెంటుగొంటు** అ.క్రి. చెక్కు చెదరు. **గెంటుగొంటునులేక** రూ.చూ. గెంటుగుంటునులేక. అవ్య. నవురుగా, నవురుగా. **గెంటుట** వి. తోపుడు. **గెంటువడు** రూ.చూ. గెంటుపడు. అ.క్రి. **1.** పోవు ; **2.** తప్పిపోవు. **గెంటువడు** రూ. గెంటుపడు. అ.క్రి. **1.** తప్పిపోవు. జైమినీభా. 3.100 ; **2.** పోవు.

గెంటె వి. చలికి రెండు చంకల కిందుగా మాడివేసి కట్టే ఉత్తరీయపు కట్టు, ఏటకట్టు.

గెంటెన వి. తెల్లదంతిన, పెద్దదంతిన, వృక్ష విశేషం.

గెంటెపుబోరము చూ. గెంటెము.

గెంటెము రూ. గింటెము విశే. **1.** అధికమైన. మను. 5.14 ; **2.** రెట్టింపైన ; **3.** దట్టమైన. వి. జంట నేత వస్త్రం. మను. 6.102.

క. గింటు. జమిలిపోగు నేతబట్ట, గింటం ; *త. కింటన్.* ఒక విధమైన గుడ్డ, గింటం ; *మ. కింటమ్.* జమిలిపోగు నేతబట్ట.

గెంటెపుబోరము వి. జమిలి నేత వస్త్రంతో చేసిన దూది మొ. వాటిని మూట కట్టడానికి ఉపయోగించే సంచి. హంస. 5.97.

గెంట్లము వి. గుడ్డు, అండం.

గెండ రూ.చూ. గండె¹. వి. **1.** గండకం ; **2.** గండు చేప ; **3.** పౌరుషం.

గెండి¹ రూ.చూ. గండె¹. వి. వెడల్పుగా ఉండే మంచి నీటి చేప.

గెండి² వి. గోడ కట్టేటప్పుడు రాళ్ళ మధ్య వచ్చే సందు.

గెండియ రూ.చూ. గండె¹. వి. ఒక రకం చేప.

గెండిరాయి రూ.చూ. గేదిరాయి. వి. **1.** నిలువుగా ఉంచిన పొడుగాటి రాయి ; **2.** గొడ్ల కొట్టాల్లో నిలువుగా పాతిన పొడుగాటి రాయి.

గెండె రూ.చూ. గండె¹. వి. మత్స్య విశేషం. సిం.ద్వా. 1.240.

గెండ్లిమూకటి రూ.చూ. గండ్లమూకటి. వి. జల్లిమూకుడు.

గెండ్లుమూకటి రూ.చూ. గండ్లమూకటి. వి. జల్లిమూకుడు.

గెత్తం రూ.చూ. గత్తము. వి. **1.** ఎరువు ; **2.** అయిదారడుగుల లోతున్న గుంటలో కుళ్ళబెట్టిన పశువుల పేడ.

గెత్తంపోగు వి. ఎరువుపోగు.

గెత్తము రూ.చూ. గత్తము. వి. ఎరువు, పెంట.

గెత్తిర వి. చవిటినేల, పంటకు పనికిరాని భూమి.

గెదుము రూ.చూ. గదుము. స.క్రి. అదుము, గద్దించు. సీతావి. 1.103.

గెద్ద రూ.చూ. గ్రద్ద. వి. గృధ్రం.

గెద్దగోడి రూ.చూ. గద్దగోడి. వి. ఒక రకం కలువ మొక్క. గెద్దగోరు¹ రూ.చూ. గద్దగోరు. వి. చిన్న గొళ్ళెం. గెద్దబొల్లి రూ.చూ. గద్దబొల్లి. వి. ఒక రకం బొల్లి.

గెద్దగోరు² వి. నల్ల ఉప్పి, వృక్ష విశేషం.

గెన వి. గెత.

గెనయు అ.క్రి. **1.** వర్ధిల్లు, పెంపొందు. విష్ణుపు. 2.98 ; **2.** తృప్తిపడు.

గెనసు (గడ్డ) రూ.చూ. గెనుసు (గడ్డ). వి. చిలకడదుంప, తియ్యదుంప.

గెనికెపురుగు రూ.చూ. గనికెపురుగు. వి. జొన్న, చెరుకు మొ. వాటిని డొల్లచేసే పురుగు.

గెనిశెగడ్డ వి. తెల్లదుంప.

గెనిసె(గడ్డ) రూ.చూ. గెనుసు(గడ్డ). వి. చిలకడ దుంప, తియ్య కంద.

గెనుసు(గడ్డ) రూ. గణుసు(గడ్డ), గనుసు(గడ్డ), గెణుసు(గడ్డ), గెనసు(గడ్డ), గెనిసె(గడ్డ). వి. చిలకడదుంప. బహులా. 4.15 (Dioscorea aculeata).

క. గెణసు, గెణిసు, గెణసు ; తు. కెకెంగు ; త. కిఙంకు ; మ. కిఙన్ను.

<క. గెణసు.

గెనుసుదుంప వి. చిలగడ దుంప.

గెనెమన్ను వి. నేలను తవ్వి తెచ్చిన మన్ను.

గెంతు రూ.చూ. గంతు². అ.క్రి. దుముకు.

గెందిరి వి. అనూయాపరుడు, ఉడుకుబోతు.

గెపితి రూ.చూ. గెప్తి. వి. **1.** గుర్తు ; **2.** బుద్ధి.

గెప్తి రూ. గెపితి. వి. **1.** గుర్తు ; **2.** బుద్ధి.

సం. జ్ఞప్తి-. జ్ఞాపకం.

<సం జ్ఞప్తి-.

గెబ్బు¹ స.క్రి. **1.** చంపు. ఉ.రా. 7.391 ; **2.** గెంటు. విజయ 1.84 ; **3.** అపహరించు. విజయ. 1.150 ; **4.** గ్రహించు.

గెబ్బు[2] రూ.చూ. గబ్బు. వి. **1.** గర్వం. ఆం.భా. 1.133 ; **2.** మత్తు.
గెమిడి రూ.చూ. గమిడి. వి. సరిహద్దు, ఊరు చుట్టూ ఉన్న సరిహద్దు.
గెర వి. గొల, గెల.
గెరగట్టుకొను (-కట్టుకొను) అ.క్రి. కుదురు కట్టుకొను. రాధికా. 7.53.
గెరచెక్క వి. ఒడ్డె బండి చక్రానికి ఇరువైపుల అమర్చిన కొయ్య పలక.
గెరబువ్వకుండ వి. అన్నం వండుకొనే మట్టి పాత్ర.
గెరవయ్య రూ.చూ. గొరవయ్య. వి. **1.** శైవ భక్తుడు ; **2.** యాచకుడు.
గెరవాటు రూ.చూ. గిరవాటు. వి. విసిరివాటు.
గెరసట్టి వి. అంచు మీద గీతలుండే చిన్న మట్టి పాత్ర.
గెరాంచి వి. **1.** పొలం చేసే రైతు భూకామందుకు డబ్బుగాని, పంటగాని ఇంత ఇచ్చేట్టు అని ముందుగా చేసుకొనే ఒప్పందం, కౌలు ; **2.** కౌలు చేసే భూమి.
గెరి[1] రూ.చూ. గిఱ్ఱు. వి. **1.** గీత ; **2.** పాత్రలపై అలంకారంగా గీసే గీత.
గెరి[2] వి. నీటిని సులభంగా తోడడానికి వాడే చక్రం.
గెరి[3] రూ.చూ. గిరి[3]. వి. గెల.
గెరికిబుడ్డి రూ.చూ. గరిగెబుడ్డి. వి. అరివేణి లేకుండా పెళ్ళి చేసే వాళ్ళు వాడే మట్టి పాత్ర.
గెరికెదాత వి. ఆము చుట్టూ లెవెల్‌గా పేర్చిన కుండల వరస.
గెరిక్కుండ వి. అరివేణి లేకుండా పెండ్లి చేసే వాళ్ళు వాడే మట్టి పాత్ర.
గెరిగిబుడ్డి రూ.చూ. గరిగెబుడ్డి. వి. అరివేణి లేకుండా పెళ్ళి చేసే వాళ్ళు వాడే మట్టి పాత్ర.
గెరువు వి. వర్షాభావం.
గెర్రంచు వి. గీరలు పడేట్టు నేసిన ఒక రకం అంచు.
గెర్రి రూ.చూ. గిఱ్ఱు. వి. **1.** గీత ; **2.** పాత్రలపై అలంకారంగా వేసే గీత.
గెర్రె[1] రూ.చూ. గిఱ్ఱు. వి. **1.** అంచు దిగువగా కంఠం కింద ఉబ్బుపైన గోటితోగాని, రేకుతోగాని అలంకారంగా వేసే గీత ; **2.** గీటు, గీఱ.
గెర్రె[2] వి. మొరపగడ్డు నేల.
గెఱ రూ. కెఱ. వి. **1.** రేఖ. భాగ. 1.516 ; **2.** ఆకారం, రూపం. పల్నా. 3.18 ; **3.** గిరి. హంస. 3.216 ; **4.** సున్న ; **5.** రూపు.

క. గెఱ. రేఖ ; తు. గెరె.

గెఱకట్టు అ.క్రి. ఆకృతి కలుగు, రూపేర్పడు. నరస. 5.113. **గెఱగొను** (-కొను) అ.క్రి. రూపమందు. ఉ.హరి. 1.151. **గెఱవ్రాయు** స.క్రి. హద్దు నేర్పరచు, గిరిగీయు.

గెఱాయించు స.క్రి. చుట్టుగొను.

హిం. గిరా(నా). పడకొట్టు.

గెల రూ. గొల. వి. **1.** పళ్ళగెల. ఆము. 1.69 ; **2.** పూవల యొక్క గొల. చంద్రాంగ. 2.68 ; **3.** అరటి, తాటి, అలచంద, పెసర మొ. వాటి కాయల గుది.

త. కులై. గెల.

గెలచిక్కుడు వి. గోరుచిక్కుడు. **గెలవాసం** వి. ఒక దాని కొకటి తగిలించిన వాసాల జంట.

గెలిడిపెండెం వి. దర్వాజాలాగా నిలిపిన గెలిడి రాతికి అడ్డుగా పెట్టిన కర్ర.
గెలిడిరాయి వి. కంచె తలుపులను నిలపడానికి వీలుగా గుంట గాని, చిల్లిగాని ఏర్పాటు చేయబడిన రాయి.
గెలిపించు చూ. గెలుచు.
గెలివి రూ. గెలివిడి, గెల్వి, గెల్విడి. వి. **1.** సంతోషం, ఉల్లాసం. చంద్రాంగ. 4.154 ; **2.** సౌందర్యం ; **3.** పూనిక ; **4.** ఓర్పు.

గెలివికాఁడు రూ. గెల్వికాఁడు. వి. **1.** సౌందర్య వంతుడు ; **2.** సంతోషంతో గోల చేసే వాడు. **గెలివివాఁడు** వి. సంతోషంతో గోల చేసే వాడు. ఆం.భా. 3.12.

గెలివిడి రూ.చూ. గెలివి. వి. **1.** సంతోషం ; **2.** పూనిక ; **3.** ఓర్పు.
గెలీఫు చూ. గసీబు[1]. వి. ఒర.

గెలీఫుకత్తులు వి.బ.వ. ఒరలో ఉన్న కత్తులు.

గెలుచు రూ. గెల్చు. స.క్రి. **1.** జయించు, నిగ్రహించు. భార. ఉద్యో. 4.146 ; **2.** కడచు, ఫుచ్చు. భోజ. 7.207 ; **3.** పోగొట్టు. జాహ్న. 3.77 ; అ.క్రి. **1.** పోవు, వెళ్ళు. రామాభ్యు. 6.198 ; **2.** జయంపొందు.

క. గెలిసు, గెల్లిసు, గెలుగె, గెలులికె, గెల్లులికె, గెలవటం ; కొడ. గెల్ల్-. (గెల్లుప్-) గెలుచు ; తు. గెలిపుని, గెల్పుని, గెన్దుని. గెలుచు ; త. కెలిప్పు గెలవటం, జయం ; కోట. గెల్. గెలుచు ; గెల్ప్-(గెల్ప్) గెలిచిఏదైనప్రతిఫలంపొందు ; తొ. కెల్ప్ ; కువి. గెల్లినై ; కొలా. గెల్ల్ ; నా. ఘెల్.

<మూ.ద్రా. *కెల్.

గెలిపించు రూ.చూ. గెల్పించు. స.క్రి. జయింపజేయు. శుక. 3.42. <గెలుచు+-ఇంచు[3].

గెలుపము రూ.చూ. గెలుపు. వి. జయం.
గెలువరి చూ. గెలుపు.
గెలుపు చూ. గెలుచు. రూ. గెలుపము, గెల్పు. వి. జయం. భార.ఉద్యో. 3.340.

గెలువరి రూ.చూ. గెల్పరి. వి. గెల్పుకాడు. విజేత. **గెలుపుకాఁడు** రూ. గెల్పుకాఁడు. వి. జేత, జయించేవాడు. అచ్చ.రా. యు. 152. **గెలుపుకొను** రూ. గెల్పుకొను. స.క్రి. గెలుచు, జయించు. విక్ర. 6.26. **గెలుపుఁగంబము** (-కంబము) రూ. గెల్పుఁగంబము. వి. జయస్తంభం. వరాహ. 1.20. **గెలుపుపేరుగలాఁడు** రూ. గెల్పుపేరుగలాఁడు. వి. అర్జునుడు. పాంబ, దేవ. 16. **గెలుపుపేరువజీరు** రూ. గెల్పుపేరువజీరు. వి. అర్జునుడు. విజయుడు. ప్రబంధ. 160. **గెలుపుబాసమొదయఁడు** (-ఒడయఁడు) రూ. గెల్పుబాసమొదయఁడు. వి. విజయుడు, అర్జునుడు. వేంక. ఆం. దేవ. 21. **గెలుపులచ్చి** రూ. గెల్పులచ్చి. వి. జయలక్ష్మి. ప్రబంధ. 142. **గెలుపుసిరి** రూ. గెల్పుసిరి. వి. జయలక్ష్మి. యయా. 1.66. **గెలుపోటములు** వి.బ.వ. జయాపజయాలు.

పి.శకు. 1.164. < గెలుపు + ఓటమి + - లు.
గెలుపోటములు చూ. గెలుపు.
గెలువడి చూ. గెలుచు. వి. జయం, గెలుపు. ఆం.భా. 2.223.
గెలువము చూ. గెలుచు. వి. గెలుపు. కకుత్థ్స. 1.187.
గెలెము రూ.చూ. గెళెము. వి. వ్యవసాయంలో ఉపయోగించే పనిముట్టు.
గెల్చు రూ.చూ. గెలుచు. స.క్రి. జయించు, నిగ్రహించు. శృం.నై. 1.2 ; అ.క్రి. జయాన్ని పొందు, సర్వోత్కర్షంతో వర్తిల్లు. కకుత్థ్స. 4.35.
గెల్పరి చూ. గెల్పు.
గెల్పించు చూ. గెల్పు.
గెల్పు రూ.చూ. గెలుపు. వి. జయం. ఆం.భా. 2.223.
గెల్పరి రూ. గెలుపరి. వి. గెల్చేవాడు, జేత. చెన్న బసవ. 2.158. గెల్పించు రూ. గెలిపించు. స. క్రి. జయింపజేయు. ప్రబో. 3.57. గెల్పుకాఁడు రూ.చూ. గెలుపుకాఁడు. వి. జయించేవాడు. గెల్పుకొను రూ.చూ. గెలుపుకొను. స.క్రి. జయించు. అచ్చ. రా. సుందర. 157. గెల్పుఁగంబము (-కంబము) రూ.చూ. గెలుపుఁగంబము. వి. జయస్తంభం. గెల్పుపేరుగలాఁడు రూ.చూ. గెలుపుపేరుగలాఁడు. వి. అర్జునుడు. గెల్పుపేరువజీరు రూ.చూ. గెలుపుపేరువజీరు. వి. అర్జునుడు. గెల్పుబానయొడయుఁడు (-ఒడయుఁడు) రూ.చూ. గెలుపుబానయొడయుఁడు. వి. అర్జునుడు. గెల్పులచ్చి రూ.చూ. గెలుపులచ్చి. వి. జయలక్ష్మి. గెల్పుసిరి రూ.చూ. గెలుపుసిరి. వి. జయలక్ష్మి.
గెల్ల వి. పార్శ్వం, పక్క.
గెల్లాడు అ.క్రి. చలించు, కదులు. భాగ. 8.396.
గెల్లి వి. ఉప్పుకుప్ప.
గెల్లిబతుంగ వి. ఒకరకం తుంగ (Cyperus tenuiflorus).
గెల్లు రూ.చూ. గొల్లు. వి. 1. కలకలధ్వని, గొల్లు. ఆం.భా. 1.21 ; 2. చలనం, కదలిక.
గెల్లువడు రూ.చూ. గెల్లుపడు. అ.క్రి. రంకెవేయు. గెల్లువడు (-పడు) రూ. గెల్లుపడు. అ.క్రి. రంకెవేయు, విజృంభించు. పద్మ. 7.238.
గెల్వి రూ.చూ. గెలివి. వి. సంతోషం.
గెల్వికాఁడు రూ.చూ. గెలివికాఁడు. వి. 1. సౌందర్యవంతుడు ; 2. సంతోషంతో గేలిచేసేవాడు.
గెల్విడి రూ.చూ. గెలివి. వి. సంతోషం.
గెళెం రూ.చూ. గెళెము. వి. సాగుపనిముట్టు, పొలంలోదున్నే ఏదైనా ఒక పరికరం.
గెళెము రూ. గెడెం, గెడెము, గెలెము, గెళెం. వి. 1. వ్యవసాయపరిభాషలో కాడి ; 2. ఒకకాడెద్దులతో సేద్యంచేయగల్గిన విస్తీర్ణమున్న సేద్యపునేల ; 3. కాడెద్దులు.
క. గెళె, కెళె. స్నేహం, స్నేహితం, స్నేహితురాలు లేక స్నేహితుడు ; త. కేళ్. స్నేహం.
< క. గెళె.
గెళ్ళు వి. (బ. వ. ?) రాతిముక్క.
గేగు వి. గుజమెత్తు పెరిగినచెట్టు (తాటి, కొబ్బరి, అరటి మొ.)
గేగులు[1] రూ. చూ. గేంగులు. వి. బ. వ. తెగులు.
గేగులు[2] వి. బ. వ. తిగలు.
గేంగులు రూ. గేగులు[1] వి.బ.వ. తెగులు.
గేజి వి. ఆంగ్లంలోని 'A' అనే అక్షరం ఆకారంలో ఉండే కొయ్య పరికరం.
ఇం. *Gauge*. పరిమాణం, కొలత.
< ఇం. Gauge.
గేటు వి. 1. వీథి వాకిలి ; 2. ద్వారం.
ఇం. *Gate*. గేటు.
< ఇం. gate.
గేటుకుండీ వి. బంగళాల్లో గేటుగోడ మీద పెట్టే పూల కుండీ.
గేడి[1] రూ. గేదు[1], గోడి[1]. వి. మట్టిపాత్రకు సర్వేటప్పుడు అడుగు పైభాగంలో చుట్టూవెన్ను లాగనిలిపిన అంచు.
గేడిచేయు స. క్రి. ఇటుకలను నిలువుసపేర్చు. గేడిబండ వి. 1. ద్వార బంధంనిలువు కమ్మికి, గోడకూ మధ్యలో బిగించినరాయి ; 2. దర్వాజాచట్రం కిందదేసుమెంటుపైన గడపగా వేసేరాయి. గేడిరాయి రూ. గెండిరాయి. వి. 1. నిలువుగా ఉంచిన పొడుగాటిరాయి ; 2. గొడ్ల కొట్టాల్లో నిలువున పాతిన పొడుగాటిరాయి. గేడివల వి. రాత్రిపూట చేపలవేటలో ఉపయోగించేవల.
గేడి[2] రూ. చూ. గోడు[2]. వి. 1. గొడిక, ఇటుకల్ని నిలువున పేర్చిన పేర్పు ; 2. నిలువుపక్క ; 3. ఉబ్బెత్తు.
గేడికట్టు వి. బండి ఆకుల మీద చెక్కడం.
గేడికాళ్లవాఁడు రూ. చూ. గేడెకాళ్లవాఁడు. విజ. కొంగకాళ్ళవాడు.
గేడిగి వి. చిన్నచట్టి.
గేడించు స. క్రి. 1. గెంటు ; 2. నిరసించు ; 3. తరుము.
గేడియము రూ. గేడెము. వి. సీళ్ళుతోడే తాటిదోనె.
గేడు[1] రూ. చూ. గేడి[1]. వి. రాతికూచంలో ఉబ్బెత్తుగా తీసింది.
గేడు[2] స.క్రి. నీళ్ళు చల్లి నున్న బరుచు, గట్టిగా అలుకు.
గేడుకొయ్య వి. మరమగ్గంనొరుగుకు మొదట బిగించినచెక్క.
గేడుబిగువు వి. బద్దను పైన ఎడంగా పెండెబిగించి ఊతమెల్లెల్లో చిక్కగా అల్లిగట్టిగా కట్టేబిగింపు.
గేడెకాళ్లవాఁడు రూ. గేడికాళ్లవాఁడు. వి. కొంగకాళ్ళవాడు, సన్నంగాను, పొడుగ్గాను ఉండేకాళ్ళవాడు.
గేడెము రూ.చూ. గేడియము. వి. సీళ్ళుతోడేతాటిదోనె.
గేతు వి. మిరత.
గేదగితేనెనాకించు చూ. గేదఁగి. స.క్రి. నోరుతీపుచేయు, కాస్త తడిచేయు.
గేదంగి రూ.చూ. గేదఁగి. కేతకి, మొగిలి.
గేదఁగి రూ. గేదంగి. వి. 1. మొగిలిపూవు. వరాహ. 8.16 ; 2. మొగిలి. పారి. 2.38 ; 3. పచ్చపువ్వుల మొగలి. ద్వి.సా.చ. 2 ప. 79. పం. 19. (Pantanusodorati ssiunus).
సం. కేతక-, కేతకి ; ప్రా. కేఅగి.
క. కేదగె, కేదిగె, గేదగి ; తు. కెదై, కెదయి. కెదాయి ; త. కైతల్, కైతై ; మ. కైత.
< సం. కేతకి.

గేది యా.చూ. గేదె. వి. ఎనుం, బఱ్రె.
గేదియ యా.చూ. గేదె. వి. ఎనుం, బఱ్రె.
గేదిలి వి. వృక్ష విశేషం.
గేదిలికంప వి. ఆముకాల్పులో గేదిలిచెట్టుకంప.
గేదె రూ. గేది, గేదియ. వి. 1. బఱ్రె. మహిషి. ఆం. నా. సం. తిర్య. 10 ; 2. పొట్టిబఱ్రె. ఆం. భా. 2.264.
గేదెకాళ్ళు వి.బ.వ. కదురుకాళ్ళు, కొంగకాళ్ళు. గేదెచెలప వి. మూడేళ్ళగేదెదూడ. గేదెదూడ వి. ఏడాదిలోపు ఎనుం దూడ. గేదెదూలగొండి వి. ఒకరకం తీగ (Mucumatno purpurea). గేదెపడ్డ వి. సుమారుగా నాలుగేళ్ళ వయసు గల గేదెదూడ. గేదెపెయ్య. వి. సుమారుగా రెండేళ్ళ గేదె దూడ. గేదెపెయ్యరు వి. ఒకానొకతీగ, చిన్నచిన్న గుత్తులుగా ఉండేపూలు, కాయలుకాస్తుంది. దీనికొమ్మల్ని తోలు కఱ్రలుగా ఉపయోగిస్తారు (Combreteem Ovalifolium). గేదెమండ వి. వృక్ష (లతా) విశేషం (Caropegiaeluoltri). గేదెర వి. ఒకరకం చెట్టు (Ceriops Condolleana). గేదెసుగంధపాల వి. పలచని ఆకులుకలిగి పచ్చని పూలుపూసే ఒక తీగ (Cryptolepisclegans). గేదెసుగంధి వి. సుగంధపాల, ఒకరకం తీగ (Hemidesmus indicus).
గేనము వి. ప్రజ్ఞ.
సం. జ్ఞాన-. తెలివి.
<సం. జ్ఞాన-.
గేవాంకఱ్ర వి. వేలాడదీసిన పడుగుచుట్టూ దగ్గరకిగాని, దూరానికిగాని, జరుపుకోడానికి వీలుగా మగ్గానికి పైన కట్టినకఱ్ర.
గేవాంతాడు వి. పడుగుచుట్టుకు రెండువైపులాకట్టి మగ్గానికి పైన కొన్నిచోట్ల, రాయబారపుకఱ్రకు వేలాడతీసినతాడు.
గేవిలికట్టుడు వి. దూలాల పైభాగాన కట్టినగోడ.
గేబు వి. తీగ.
గేబుల్ (గోడ) వి. చుట్టుగోడల మీద ముక్కోణం ఆకారంలో కప్పువరకు కట్టిన పక్కగోడ.
ఇం. *Gable.* వాలిన ఇంటికప్పులమధ్య ముక్కోణాకృతిలో ఉన్నబయటిగోడ.
<ఇం. Gable.
గేర వి. 1. బండికుండలో బిగించిన ఆకుల్ని పట్టిఉండే గుండ్రటి కొయ్యచట్రం ; 2. నాగలితో దున్నిన రెండు చాళ్ళమధ్య కలవనిభాగం.
గేరకాళ్లు యా.చూ. గారకాళ్లు వి.బ.వ. పొట్టేలు, మేక మొ. వాటి ముంగాళ్ళు.
గేరా చూ. గిరదా. వి. గిరజాలు.
గేరావేయు స.క్రి. గిరివేయు, చుట్టూముట్టడించు.
హిం. ఘేరా. పరిధి, ముట్టడింపబడినచోటు.
<హిం. ఘేరా+వేయు.
గేరి[1] వి. మూర్ఛ.
గేరి[2] వి. 1. వీథి, సందు. శుక. 3.15 ; 2. విశాలమైనచోటు.
క. కేరి. వీథి ; కొడ. కేరి. గ్రామం ; తు. కేరి. వీథి ; త. చేరి. పట్టణం, గ్రామం, వీథి, సందు మొ. ; మ. చేరి. గ్రామమార్గం ; కోట. కెర్వ్, కెర్. వీథి ; తొ. బదగ. గ్రామంలోనివీథి.
గేరూబీరూ వి. పనికిరాని చెత్తాచెదారం.
గేలి వి. అపహాస్యం, పరిహాసం. భార. కల్యా. 2.100.
సం. కేలి-. వినోదం, పరిహాసం.
క. గేలి. పరిహాసం ; తు. గేలి. నింద, పరిహాసం, వేళాకోళం ; త. కేలి, కేళి. తమాషా, పరిహాసం : మ కేళి. ఆట.
దేశ్యమని కిట్టెల్ అభిప్రాయం.
<సం. కేలి-.
గేలికొట్టు స.క్రి. పరిహసించు, అపహసించు. పాంచాలి. 2.52. గేలిగొను(-కొను) స.క్రి. గేలికొట్టు. భార. కల్యా. 2.215. గేలిచేయు యా.చూ. గేలిసేయు. స.క్రి.హాస్యంచేయు. ప్రభా. 5.69. గేలించు స.క్రి. అపహసించు, పరిహసించు. ద్వి. పరమ. 1. 15ప. 6పం. గేలిడు స.క్రి. ఎగతాళిచేయు. గేలిపెట్టు స.క్రి. పరిహసించు, వేళాకోళంచేయు. కవిక. 4.191. గేలియొనర్చు (-ఒనర్చు) స.క్రి. గేలిచేయు. భోజ. 4.14. గేలిసేయు (-చేయు) రూ. గేలిచేయు. స.క్రి గేలికొను. బసవ. 2.418పం.
గేవాసి వి. మగ్గం దగ్గరగోడలో పెట్టినకిటికీ.
గేసునూనె వి. కిరసనాయిలు, భూగర్భం నుంచితీసిన ఒకరకం నూనె.
ఇం. *Gas.* గాలి, బొగ్గునుంచి నిప్పున్నపై వేడిచేయటానికి పనికివచ్చేగాలి.
<ఇం. Gas+నూనె.
గేస్తు రూ. గేస్తుఁడు. వి. 1. గృహస్థుడు. దశా. 2.62 ; 2. యజ్వ, సోమయాజి ; 3. భర్త.
సం. గృహస్థ-గేహస్థ- ; అ. మా. గిహత్థ ; ప్రా. ఘరత్థ-గిహత్థ ; శౌ. ప్రా. ఘరస్త ; మరా. గిరస్తు. ఇంటివాడు.
క. గిరస్త, గిస్త, గెరత్తె, గెరస్తి.
<సం. గేహస్థ-. (అర్థవిపరి.).
గేస్తురాలు వి. 1. కులస్త్రీ. సా. చ. 3.46 ; 2. భార్య. అచ్చ.రా.అయో. 82. <గేస్తు+ఆలు.
గేస్తుఁడు యా.చూ. గేస్తు. వి. 1. యజ్వ, సోమయాజి. అచ్చ. రా. బాల. 215 ; 2. భర్త. నీలా. 2.119 ; 3. గృహస్థుడు.
గేస్‌లైట్‌బుడ్డి వి. పొట్టిగా కురచగా గుండ్రంగా చుంచుబుడ్డి లాగాఉండే చిమ్నీబుడ్డి.
ఇం. *Gaslight.* వాయుకాంతి.
<ఇం. Gaslight+బుడ్డి.
గేస్‌లైటు వి. ఒకరకం లేతఎఱ్రకాంతి.
ఇం. *Gaslight.* వాయుకాంతి.
<ఇం. Gaslight.
గేస్‌లైటుచీర వి. ఒకరకం లేత ఎఱ్రరంగు చీర.
గై రూ. చూ. గైరు*. ప్రత్య. వ్యతిరేకార్థాన్ని తెలిపే ప్రత్యయం.
గైహాజరు యా.చూ. గైర్‌హాజరు. వి. అప్రత్యక్షం.
గైకట్టి వి. ఏతపు బొక్కెన తగిలించే నిలువుగడ.
గైగడ్డ వి. పెండలం, నీటివసరున్న చోటగాని, మంచివానలు

పడేచోట గానిపెరిగే ఒక పైరు.
గైత వి. కిరాతభేదం, బోయవాడు. ప్రబంధ. 193.
గైబత్తు వి. హజారులో కాక బయట.
గైబు విశ. కానరపోయిన.
గైరంగము వి. 1. ఉమ్మకావు, చెట్ల రెండోకాపు, కారుపంట ; 2. అకాలం.
గైరంగామీ వి. అనావృష్టి.
గైరమ్మ రూ.చూ. గయిరమ్మ. వి. గవరమ్మ. గ్రామదేవత, గౌరి.
గైరాదా చూ. గైరు².
గైరాన్ వి. పోరంబోకు, గవర్నమెంటు ఆధీనంలోఉన్న భూమి.
గైరు¹ రూ.చూ. గయిరి. విశ. మిన్న అయిన.
గైరు² రూ.గై. ప్రత్య. 1. ఇతరమైన ; 2. వ్యతిరేకార్థాన్ని తెలిపే ప్రత్యయం.
ఉ. గైర్. వ్యతిరేకార్థాన్ని తెలిపే ప్రత్యయం.
<ఉ. గైర్.
గైరాదా రూ. గైరుఆదా. విశ. 1. ఖాళీగాఉండే ; 2. బాకీగా ఉండే. హిం.ఉ. అదా. బాకీ లేకుండటం <ఉ. గైర్ అదా. గైరుఆదా రూ.చూ. గైరాదా. వి. ఎక్కువ వసూలు. గైరుమంజూరు వి. అంగీకరించబడినది. హిం. ఉ. మంజూర్. అంగీకారం. <ఉ. గైర్మంజూర్. గైరువాజిబి విశ. సమర్థించరాని, న్యాయంకాని. హిం.ఉ. గైర్ వాజిబ్. అయోగ్యమైన, అనుచితమైన. < ఉ. గైర్ వాజిబ్. గైర్హాజరు రూ. గైహాజరు. వి. అప్రత్యక్షం. హిం. ఉ. గైర్ హాజిర్. అనుపస్థితి <ఉ. గైర్హాజిర్.
గైసు రూ.చూ. గయిసు. వి పొలం కంచెకు ఏర్పాటుచేసిన దారి.
–గొ రూ.చూ. –గో. ప్రత్య. నిర్దేశార్థంలో వచ్చే అంత్య ప్రత్యయం.
గొ చూ. గొట్టు. వి. గ్రొయొక్క సంక్షిప్తరూపం.
గొంళ్ళి రూ.చూ. గొండ్లి. వి. 1. కుండలాకారవృత్తం ; 2. శైలూషి, నర్తకి ; 3. నృత్యం ; 4. ఆట.
గొక్క వి. రాతిలోని మొనదేలిన భాగం.
గొగ్గకూర వి. సువాసననిచ్చే ఒకరకంచెట్టు (Pogostemon plectranthordes).
గొగ్గి రూ. కొక్క¹. విశ. ఎచ్చుతగ్గులుకల. శృం.నై. 7.93 ; వి. 1. శిరస్త్రాణం, బొమిడికం. ఆం.భా. 2.204 ; 2. కొన గల ముత్తెం, ఎచ్చుతగ్గులున్న ముత్యం. ఆం.భా. 2.276.
గొగ్గిట వి. మూర్ఖత్వం ఆం.భా. 2.124 ; గొగ్గిపండ్లవా(డు విశ. హెచ్చుతగ్గు పళ్ళున్నవాడు. ఆం.భా. 2.121.
గొగ్గు రూ. గగ్గు². వి. 1. రాతిలో ఎత్తుగాఉన్న భాగం ; 2. వంకర టింకర కొక్క.
గొగ్గువదుమ వి. నరిచేసేటప్పుడు పదుగులో అక్కడక్కడ ఆరని తడి. గొగ్గులువచ్చు అ.క్రి. పోగులు వత్తుగా వచ్చు.
గొంకిమ్రాను వి. ఒకదినుసు చెట్టు.
గొంకుమన్నుతగరు వి. ఒకానొక శస్త్రం.
గొంగ వి. 1. సంహారకుడు. నిర్వ. రా. 1.39 ; 2. శత్రువు. భాస్క.రా.సుందర. 170 ; 3. చావు.
గొంగడి రూ. గొంగలి, గొంగళి, గొంగోడి. వి. 1. గొంగళి, కంబళి. భాగ. 10 పూ. 437 ; 2. పక్షి విశేషం. హంస. 3.12.
క. గొంగడ-. కంబళి ;
మరా. ఘొంగడే.
గొంగడికా(డు రూ.చూ. గొంగడిగా(డు. వి. సీతాకోక చిలుక. గొంగడికోరు వి. గొంగడి నేసేటప్పుడు ముందు భాగం తడిపే పిడచ, ఉన్నిబట్ట. గొంగడిగా(డు(-కాడు) రూ. గొంగడికా(డు. వి. సీతాకోకచిలుక. చంద్రాంగ. 2.84. గొంగడిపురుగు రూ. గొంగళిపురుగు. వి. కంబళిపురుగు. గొంగడిబొంత వి. గొంగడినేతలో పదుగు తడపటానికి అతిబలితో ముంచిన గొంగడిగుడ్డ.
గొంగరకోరి వి. నర్సేటప్పుడు కుండకు ఆధారంగా పెట్టుకొనే చినిగిన కంబడి.
గొంగలి రూ.చూ. గొంగడి. వి. రంగుతొట్టిలో, పింజెరమీద ఒత్తుగా కప్పిన ఉన్నిగుడ్డ, దీనిమీద రంగుపోసి కొయ్య. అచ్చుతో రంగు అద్దుతారు.
గొంగళి రూ.చూ. గొంగడి. వి. గొంగలి, కంబళి. పరమ. వి. 4.6.
గొంగళిచిక్కుడు వి. శూకరపాదిక, ఒకరకం చిక్కుడు. గొంగళిపురుగు రూ.చూ. గొంగడిపురుగు. వి. కంబళిపురుగు. గొంగళ్ళునేయువాడు వి. కంబళ్ళను నేసేవాడు, అజాజీవుడు.
గొంగళ్ళునేయువా(డు చూ. గొంగళి.
గొంగి వి. ఆకెరువుగా ఉపయోగపడే ఒకరకం మొక్క.
గొంగోడి రూ.చూ. గొంగడి. వి. కంబళి.
గొచ్చి వి. పచ్చని పూలుపూసే ఒకచెట్టు (Caesalpinia Bonduchella).
గొచ్చు వి. నారకట్ట.
గొచ్చెట్టు స.క్రి. ఏ వరసకు ఆ వరస డోరియాపెట్టి పెంకు పేర్చు.
గొచ్చెము వి. గుత్తి, సమూహం. ఆం.భా. 1.458.
సం. గుచ్ఛ-; ప్రా. గొచ్ఛ, గుచ్ఛ-.
<ప్రా. గొచ్ఛ-.
గొజ రూ.చూ. గొజ్జు. వి. ఇగిరిన పులుసుకూర.
గొజంగి రూ.చూ. గొజ్జఁగ. వి. పన్నీరు పూలచెట్టు. ఆం.భా. 2.52.
గొజ్జంగి రూ.చూ. గొజ్జఁగ. వి. 1. పన్నీరు పూలచెట్టు. బహుళా. 2.21 ; 2. గేదగి (Pandarrusodoratisimus).
గొజ్జంగినీరు రూ.చూ. గొజ్జెఁగనీరు. వి. పన్నీరు. గొజ్జంగిపువ్వు రూ.చూ. గొజ్జఁగిపూవు. వి. పన్నీరుపువ్వు.
గొజ్జఁగ రూ. గుజ్జంగి, గొజంగి, గొజ్జంగి, గొజ్జఁగి, గొజ్జెంగ, గొజ్జెఁగ, గొంజగి. వి. 1. సేమంతికా విశేషం, పెద్దచేమంతి. మను. 3.84 ; 2. పచ్చపువ్వుల మొగలి.
సం. కుబ్జ-, కుబ్జక- ; ప్రా. కుజ్జ, కుజ్జగ-, కుజ్జయ, కొజ్జ, కొజ్జగ, కొజ్జయ. శతపత్రిక, దీనిపూవు ; అమా. కజ్జ, కుజ్జ-.

క. గుజ్జిగె, గుజ్జిగె, గుజ్జుగె, గొజ్జిగె, గొజ్జుగె. <ప్రా. కొజ్జగ-.

గొజ్జఁగనీరు రూ.చూ. గొజ్జెఁగనీరు. వి. పన్నీరు. పారి. 2.10. గొజ్జఁగమంచు రూ.చూ. గొజ్జఁగిమంచు. వి. పన్నీరు.

గొజ్జఁగి రూ.చూ. గొజ్జఁగ. వి. 1. పెద్దచేమంతి. భీమ. 1.118; 2. పచ్చపువ్వుల మొగలి.

గొజ్జఁగినీరు రూ.చూ. గొజ్జెఁగనీరు. వి. పన్నీరు. గొజ్జఁగిపూవు రూ. గొజ్జంగిపువ్వు. వి. పన్నీరుపువ్వు. గొజ్జఁగిమంచు రూ. గొజ్జఁగమంచు. వి. గొజ్జంగినీరు. వసు. 3.168. గొజ్జఁగిఁబ్రాలు(-ప్రాలు) రూ.చూ. గొజ్జుఁబ్రాలు. వి. ధాన్యవిశేషం. వ్య. గొజ్జగి వాననవచ్చే ధాన్యం.

గొజ్జింక వి. బొద్దింక.

గొజ్జు రూ. గొజు, గ్రొజ్జు. వి. వంకాయ, మామిడి మొ. వాటితో చేసిన పులుసు.

క. గొజ్జు.

గొజ్జుమామిడి వి. ఒకరకం మామిడిచెట్టు (Maginefera indica).

గొజ్జుఁబ్రాలు రూ. గొజ్జఁగిఁబ్రాలు. వి. ధాన్యవిశేషం. హంస. 4.128.

గొజ్జెంగ రూ.చూ. గొజ్జఁగ. వి. కుబ్జక పన్నీరు పూలచెట్టు. వరమ. వి. 3.189.

గొజ్జెఁగ రూ.చూ. గొజ్జఁగ. వి. 1. రేకులచేమంతి; 2. పచ్చపువ్వుల మొగలి.

గొజ్జెఁగనీరు రూ. గొజ్జంగినీరు, గొజ్జఁగనీరు, గొజ్జఁగినీరు. వి. పన్నీరు. భీమ. 5.121.

గొంచి వి. పొలం.

గొంచికాఁడు రూ. గొంచిగాఁడు. వి. ఉమ్మడి సేద్యం పెద్ద. గొంచిగాఁడు(-కాడు) రూ.చూ. గొంచికాఁడు. వి. భూస్వామి, భూమిని కౌలుకు తీసుకొన్నవాడు. గొంచిసేద్యం వి. సమిష్టి సేద్యం.

గొంజ వి. వంజ, గొడ్డుటావు. ఆం.భా. 2.263.

గొంజగొడుగు వి. ఆతపత్రం. తాళ్ళ.సం. 11.3. భా. 53.

గొంజఁగి రూ.చూ. గొజ్జఁగ. వి. పచ్చపూమొగలి.

గొంజి వి. ఒకానొక ఫలవృక్షం. కాశీ. 3.69. మామిడి తోటల్లోనూ, కంచెల పక్కనూ పెరిగే ఒకమొక్క లేక చిన్న చెట్టు (Glycosmis cochinchinesis).

గొటగొట రూ.చూ. ఘొటఘొట. వి. పులి గాండ్రించటం మొ. వాటిలో అయ్యే అనుకరణం. ద్వి. హరిశ్చ. ఉ. 1948 పం. ధ్వన్యను.

గొటి వి. అడవుల్లో పెరిగే ముళ్ళు కలిగిన ఒకమొక్క (Zizyphusrugosa).

గొటిక[1] రూ. గొటికె, గొట్కె, గొట్టి, గొట్టె[2], గొతకి. వి. పసుపుపచ్చని పూలుపూసే ముళ్ళచెట్టు, కంచెలకు, వంటచెరకు వాడతారు, దీనిపళ్ళు తోళ్ళను నలుపు చేయడానికి వాడతారు (Zizyphus horrida).

గొటిక[2] వి. కుక్క గొడుగు.

గొటికె రూ.చూ. గొటిక[1]. వి. పొదగా పెరిగే ముళ్ళచెట్టు.

గొట్కె రూ.చూ. గొటిక[1]. వి. పొదగా పెరిగే ముళ్ళచెట్టు.

గొట్టం రూ.చూ. గొట్టము. వి. 1. కప్పుమీది నీరు కిందికి కారడానికి వీలుగా అమర్చిన పొడుగాటి క్రోవి; 2. అము నుంచి పొగపోవడానికి ఉంచిన గొట్టం; 3. ఇటుక కాల్చే కుంపటాము మధ్యనున్న ఖాళీజాగా; 4. బావిగోడ; 5. వంటెకు బదులు నూలుచుట్టుకొనే రేకుడబ్బా.

గొట్టంకూజా వి. పక్కభాగంలో కొళాయి అమర్చిన కూజా.

గొట్టపురోగము చూ. గొట్టము.

గొట్టపుమవ్వతాళము చూ. గొట్టము.

గొట్టము రూ. గొట్టం, గొట్టాం. వి. 1. వెదురు మొ. వాటి క్రోవి; 2. తారాజువ్వ; 3. కొళాయి.

క. కొట్ట, గొట్ట. పశువులకు ఆహారంగాని, మందుగాని ఇచ్చే వెదురు గొట్టం; త. కొట్టమ్. పశువులకు మందిచ్చే లోతైన వెదురుముక్క.

గొట్టపురోగము వి. ఒకజాతి వరితెగులు. గొట్టపుమవ్వతాళము వి. గొట్టంవంటి ఒకరకం తాళం. గొట్టముక్రోవి వి. 1. తారాజువ్వ; 2. కొళాయి. గొట్టముమూన వి. 1. తారాజువ్వ; 2. కొళాయి. గొట్టాలపురుగు వి. వరి, జొన్న మొ. వాటి దంటుతొలిచే పురుగు. గొట్టాలమ్మ వి. కలరాదేవత. గొట్టాలు వి. నల్లాం నుంచి పొగ పోవడానికికాక చూసుకోడానికి దాతల మధ్యగా భూమికి జానెడెత్తులో ఉంచిన మట్టి దార్లు.

గొట్టరాయి వి. పునాదులు దిట్టపరచడానికి, గ్లాబులు పోత పొయ్యడానికి, రోడ్లు వేయడానికి పనికివచ్చే రాయి.

గొట్టాం రూ.చూ. గొట్టము. వి. గొట్టం.

గొట్టాంపొయ్యి వి. పొగపోయే ఏర్పాటున్న బట్టిపొయ్యి. గవర్నమెంటు పొయ్యి.

గొట్టాలపురుగు చూ. గొట్టము.

గొట్టాలమ్మ చూ. గొట్టము.

గొట్టాలు చూ. గొట్టము.

గొట్టి రూ.చూ. గొటిక[1]. వి. ఒకదినుసుగడ్డ, కశేరుకం, గచ్చతీగలాంటి ముళ్ళ జాతి వృక్ష విశేషం, నమ్మిడుంప (Zizyphusxylopyus).

గొట్టికంటి వి. ఒకరకం తినేదుంప. గొట్టికంప వి. ముళ్ళతో కూడిన ఒకరకం చెట్టు. గొట్టికాఁడు వి. వే. వాడు, చారుడు. గొట్టికాయ వి. గోలీ. గొట్టిగడ్డ వి. ఒకరకం గడ్డ. గొట్టిచెట్టు వి. ముళ్ళతో కూడిన ఒకరకం చెట్టు.

గొట్టిక వి. కరువు.

గొట్టు[1] విశే. 1. భీకరుడు. భాగ. 6.321; 2. విరోధి. రాజవా. 3.8; 3. దుష్టుడు, దుర్మార్గుడు. ఉ.రా. 2.309; 4. కఠినం, కర్ణ కఠోరం. ఉ.రా. 6.343. వి. 1. దౌష్ట్యం. విష్ణు పు. 4; 2. అల్లరి. శుక. 3.586; 3. మూర్ఖత.

క. గొట్టు. గట్టిగా ఉండే పరిస్థితి లేదా చాల అరుదైన.

గొట్టుకాలము వి. కరువు కాలం. గొట్టుగ (-కన్) క్రి. విశే.క్రియా. కఠోరంగా, పూర్ణంగా. వసు. 3.149. గొట్టుచేయు

రూ.చూ. గొట్టుసేయు. స.క్రి. బాధించు. గొట్టుతనము వి. దౌష్ట్యం. ఉ.రా. 2.309. గొట్టుమాట వి. కఠినమైన మాట, పరుషవాక్కు. గొట్టుసేయు (-చేయు) రూ. గొట్టు చేయు. స.క్రి. 1. బాధించు, సారంగ. 3.39 ; 2. ప్రకటించు, వెల్లడిచేయు. శుక. 3.586 ; 3. నిందించు, తిట్టిపోయు. శుక. 3.21.

గొహరుచేయు రూ. గొహరుసేయు. స.క్రి. 1. వెచ్చచేయు, ఉడికించు, తపింపజేయు. పాండు. 2.180 ; 2. బాధపెట్టు. గొహరుసేయు (-చేయు) రూ.చూ. గొహరుచేయు. స.క్రి. 1. బాధించు. కువ. చ. 5.19 ; 2. వెచ్చచేయు. ఉడికించు, తపింపచేయు.

-గో రూ.-గా. ప్రత్య. నిర్దేశార్థంలో వచ్చే అంత్య ప్రత్యయం. ఉదా. అదిగో, ఇదిగో.

గోకడ రూ.చూ. గోగడ. వి. ఎర్రనేలల్లో ఎక్కువగా మొలిచే కలుపుమొక్క.

గోకవగద్యాలు వి.బ.వ. ఒకజినుసు నాణేలు.

గోకరకాణి వి. $\frac{1}{4096}$ యొక్క భాగం.

సం. గోకర్ణ-. ఆవుచెవి.

<సం. గోకర్ణ-. + -కాణి.

గోకరకాయ రూ.చూ. గోకిరికాయ. వి. గోరుచిక్కుడు.

గోకరాయి వి. పక్షివిశేషం.

గోకర్ణము రూ. గోకానం. వి. 1. ఉగ్గుగిన్నె ; 2. దాడు మొ.

నవి వడ్డించటానికి లోతు, పొడవుముక్కు, పట్టుకొనటానికి ఉగ్గంవంటిపై కాడకలిగిన పాత్ర.

గోకర్ణపింగరూకలు వి.బ.వ. గోకనగద్యాలు, ఒకరకం నాణేలు.

గోకళు వి.బ.వ. **1**. కొంగలు ; **2**. పెంపుడుబాతులు.

గోకానం రూ చూ. గోకర్ణము. వి. సోమనత్తెర, చాడు, పరమాన్నం వడ్డించడానికి ముక్కుపెట్టిచేసినపాత్ర.

గోకికొను చూ. గోఁకు. స. క్రి. గీరుకొను, గీకుకొను.

గోకిరయెలిసె వి. బూడిదరంగు పురిడిపిట్ట.

గోకిరికాయ రూ. గోకరకాయ, గోకెరకాయ. వి. గోరుచిక్కుడు.

గోకురు వి. **1**. కొన్ని జంతువులుచుట్టూ ఉండేరక్షక కవచం ; **2**. గవ్వ.

గోకురుసున్నం వి. గవ్వసున్నం, గవ్వల్ని కాల్చితయారుచేసిన సున్నం.

గోకులుపెట్టు స.క్రి. సరిగోక (గంజిపిడచ) తో పడుగుతట్టు.

గోకెరకాయ రూ.చూ. గోకిరికాయ. వి. గోకరకాయ, గోరుచిక్కుడు.

గోగట రూ.చూ. గోగడ. వి. ఎర్రనేలల్లో ఎక్కువగా మొలిచే కలుపుమొక్క.

గోగడ రూ. గోకడ, గోగట, గోగడి[2]. వి. ఎర్రనేలల్లో ఎక్కువగా మొలిచే కలుపుమొక్క.

గోగడి[1] రూ. గోఁగడి. వి. అంబటిజోరిగాడు అనేపక్షి.

గోగడి[2] రూ.చూ. గోగడ. వి. ఎర్రనేలల్లో ఎక్కువగా మొలిచే కలుపుమొక్క.

గోగడిసెత్త (-చెత్త) వి. ఆముపైన కప్పడానికి వాడేగోగడ మొక్కలచెత్త.

గోగాకుతెవులు వి. పత్తికి పట్టే పేను తెగులు.

గోగు రూ.చూ. గొరుగు[2]. వి. పొట్టికాండం కలిగి చిన్నచిన్న కాయలు, పూలు పూసే, కర్ర తెల్లగా ఉండే చెట్టు. దీని పుల్లలు పళ్ళుతోముకోడానికి వాడతారు (Salvadora pensica).

గోగునార రూ చూ. గోఁగునార. వి. గోగు మొక్కల ముదురు కాడలను ఊరబెట్టి ఒలిచిన చర్మం లోపలి దారాలు.

గోగుత్తి రూ.చూ. గువ్వగుత్తి. వి. ఒకజాతి కలుపుమొక్క.

గోగుముక్క వి. కంకర, పునాదులను దిట్ట పరచడం, శ్లాబులు పోత పొయ్యటం, రోడ్లు వేయటం మొ. పనులకు పనికి వచ్చేరాతి ముక్క.

గోంకారం వి. కుక్క ఏడుపు.

గోంగూర చూ. గోను[1].

గోఁకు స.క్రి. **1**. దురద పోయేటట్లు నెమ్మదిగా గీకు. భార. అను. 4.102 ; **2**. గీకు, దురద పోయేటట్లు నెమ్మదిగా గీకు. భార. అరణ్య. 5.19.

క. కోఱె. తీక్ష్ణమైన, పదునైన ; గోఱు. గీకు, గీరు ; కొడ. కొరె. ఏనుగు లేక అడవి పంది కోర ; తు. కోరుని. గోరుని. తవ్వు ; త. కోఱై. సీరు ; మ. కోఱుక, ముళ్ళతోమాంసాన్ని గీరు ; కోఱు. కోయు, చించు ; కుయి. గోప. గోళ్ళతో బరుకు, గీరు ; కొలా. కొక్. దురద పోవటానికి గోకు ; కోక్. గోకు ; నా. కొక్క. దురదకి గీరు.

గోఁకుడు వి. **1**. పాలు కాచినపుడు అడుగున అంటుకొన్నది, మడ్డి ; **2**. దురద, గజ్జి. గోఁకుడుపార వి. దోకుడు పార, తవుగోల. గోఁకురు వి. కొబ్బరి కోరం.

గోఁగడి రూ.చూ. గోగడి[1]. వి. అంబటి జోరిగాడు అనేపక్షి.

గోఁగాకు చూ. గోఁగు.

గోఁగు వి. **1**. కొండగోగు, కర్ణికారం. వసు. 3.146 ; **2**. ఊరగోగు. హంస. 4.11.

క. గోగి. గోంగూర.

గోఁగాకు వి. గోను, గోంగూర, పీలువు. గోఁగునార రూ. గోగునార. వి. గోగు చెట్ల యొక్కనార. గోఁగువిత్తులు వి.బ.వ. కర్ణికార బీజాలు.

గోఁగుట రూ.చూ. కోఁగుట. వి. ముండనం, గొరగడం. అం. భా. 2.117.

గోఁగులమ్మ వి. **1**. ఒకానొక గ్రామదేవత. భీమ. 1.98 ; **2**. చేనేత పనిచేసే కైకాలబత్తుల కులదేవత.

గోఁగూర చూ. గోను[1].

గోచారము వి. పచ్చిక పొలం, బీడు. పశువులు గడ్డిమేసే పొలం.

సం. గోచర-. పశువులు మేసేపొలం.

<సం. గోచర–.

గోచిపెట్టకముందునుంచే చూ. గోఁచి. అవ్య. చాల చిన్నతనం నుంచే.

గోచిపెట్టినవాటినుంచి చూ. గోఁచి. అవ్య. చాల చిన్నతనం నుంచి.

గోచీరిక వి. వెనక తొడమీద చిన్న పాము పడగలాంటి సుడి.

గోజంగి రూ. గోజఁగి. వి. కుబ్జిక, పన్నీరు పూలచెట్టు.

గోజఁగి రూ.చూ. గోజంగి. వి. కుబ్జిక, పన్నీరు పూలచెట్టు.

గోజుఅర్జ చూ. గోజు[1]. వి. రంగులో కలిపిన జిగురు పోసుకునే ఒకరకం మట్టి పాత్ర, బెంకె.

గోఁచి వి. కౌపీనం, కచ్చడం, గోణం, గోణాం. ఉ. హరి. 1.102.

సం. కచ్ఛ-. కచ్చ, వెనక దోపుకొనే దోవతి కొంగు.

గోఁచికట్టు వి. **1**. కౌపీనధారి, గోచిమాత్రం ధరించినవాడు, బ్రహ్మచారి. పాండు. 5.238 ; **2**. పేదవాడు. గోఁచికాఁడగు అ.క్రి. దరిద్రుడగు. ప్రబంధ. 754. గోఁచికాఁడు వి. **1**. దరిద్రుడు, గోచిమాత్రం మిగిలినవాడు. ద్వి. హరిశ్చ. ఉ. 1051 ; పం. ; **2**. బ్రహ్మచారి. గోఁచిగట్టినవాటఁగోలె అవ్య.ద్రు. చిన్నప్పట్నించి. ద్వి.హరి. ద్వితీ పం. 886-87. గోఁచిగడ్డము వి. పశువులకు ముడ్డివద్ద ఆకువలెఉండే చెడ్డ సుడి, చెరుప. గోఁచిగానిచేయు స.క్రి. గోచిమిగిలేటట్టు చేయు. ద్వి. నల. 2.693 పం. గోఁచిచేతికిచ్చు స.క్రి. నిరుపేదగాచేయు, సన్యాసిగాచేయు. గోఁచిదరిద్రము వి. **1**. దిగంబరత్వం ; **2**. అతిపేదరికం. గోఁచిపాఁత వి. గోచిగుడ్డ, గోణం. శివద. 5.68. గోఁచిపాఁతరగాఁడు వి. గోచిపెట్టుకు తిరిగేవాడు, ఏమీలేనివాడు. గోఁచిపాఁతరాయఁడు వి. దరిద్రుడు. కుచే. 3.47. గోఁచిబాపఁడు వి. బ్రహ్మచారి, ఒంటిజందెపువాడు. ద్వి. హరిశ్చ. ఉ.

1405 పం. గో(చివా(డు విఐ. 1. బ్రహ్మచారి. హ.న. పీఠి. 11 ; 2. పేదవాడు.

గో(జాట చూ. గో(జు[1].

గో(జాడు చూ. గో(జు[1].

గో(జారు చూ. గో(జు[1].

గో(జు[1] వి. 1. బాధ, పీడ. పార్వ. 4.131 ; 2. పీడించి అడగడం ; 3. వెత ; 4. వేడిమి ; స.క్రి. పీడించి అడుగు.

క. గోజు. చిక్కులోపెట్టు, చిక్కులోఉండు ; గుంజు. చిక్కులోపెట్టు, చిక్కులోఉండు.

గో(జాట వి. 1. పీడించి, అడగటం, దేవురింపు ; 2. పీడ. గో(జాడు రూ. గోదాడు. వి. 1. బాధపడు ; 2. దేబిరించు ; 3. పీడించి అడుగు. గో(జారు స.క్రి. పీడించు, గోజులాడు, పలుమార్లు దేబిరించి అడుగు, గోగురిల్లు, గోజాడు. గో(జులాడు స.క్రి. పీడించి అడుగు.

గో(జు[2] రూ. గోదు, గోందు, గో(దు. వి. బంక, తుమ్మ జిగురు.

గోటకము వి. పశుపులశాల, కొట్టం.

నం. ఘోటుక–. గుర్రం.

<నం. ఘోటక-. (అర్థవిపరి.).

గోటదార్లడుకాయ చూ. గోరు. వి. బాలక్రీడావిశేషం. హంస. 3.146.

గోటమీటు చూ. గోరు.

గోటరించు అ.క్రి. గోండ్రించు.

గోటరింపు వి. పులిగోండ్రింపు.

గోటరింపు చూ. గోటరించు.

గోటావన వి. 1. (పక్షి) ఈక, రెక్క. నీలా. 3.26 ; 2. ఘోషించడం, ఘోష ; 3. ఉంకింపు, యత్నం ; 4. విజృంభణం, చెలరేగటం ; 5. గందరగోళం.

గోటి వి. కర్రల్తోఆడే ఒక రకంఆట.

గోటికాయ వి. బాలక్రీడావిశేషం, గోలీఆట.

గోటిచిక్కుడు చూ. గోరు.

గోటిచిడి చూ. గోరు.

గోటిచెనకు చూ. గోరు.

గోటివాటు చూ. గోరు.

గోటినెలవంకలు చూ. గోరు.

గోటినొక్కులు చూ. గోరు.

గోటిమొద్దు చూ. గోరు.

గోటిమొన చూ. గోరు.

గోటిరాయి కట్టుబడి వి. అలమారల వెనక అరరాయి మందంతో పల్చని గోడకట్టే పద్ధతి.

గోటు[1] వి. 1. మాంసంతో కూడిన వనభోజనం, విందు ; 2. పానగోష్ఠి.

గోటు[2] వి. గర్వం, బడాయి.

గోటు[3] వి. 1. పట్టి వేళ్ళ చాపకు కుట్టే అంచు ; 2. ఇటుకకు అతుక్కున్న మట్టి పెళుసు.

గోటువరన రూ. గోటార్స. వి. చదరపు రాళ్ళను నిలుపున అతికే తీరు.

గోటు[4] రూ.చూ. గోదు[2]. వి. గొడిక, దారెం.

గోటువాయిద్యము వి. వీణలో భేదం, రుద్రవీణ.

గోటేరు రూ.చూ. కోటేరు. వి. నాగేటి చాలు.

గోటార్స రూ.చూ. గోటువరన. వి. చదరపు రాళ్ళను నిలుపున అతికే తీరు.

గోట్లు[1] వి. హాకీ వంటి ఆట.

గోట్లు[2] చూ. గోరు. వి.బ.వ. అలంకారానికి ఓడ అంచుకు గోటితో పెట్టిన గుర్తులు.

గోడ[1] వి. నేలపై రాయి, ఇటుక, మట్టి మొ. వాటితో ఎత్తుగా ఇంటి అవరణ, గది మొ. వాటికి కట్టిన నిర్మాణ విశేషం, భిత్తి. అచ్చ.రా. 5.95.

నం. కుడ్య-. గోడ ; ప్రా. కుడ్డ. ; పా. కుడ్డ ; మరా. కూడ్ ;

క. గోడె– ; కొ. గొఢ్. గోడ ; గోడె– ; తు. గోడె, కుఇ. కుడు ; పర్జి. కుడి, కుడ్డి ; కొలా. గొడా.

<ప్రా. కుడ్డ–.

గోడకమ్మి వి. గోడలోకి దూర్చిన కత్తెర కమ్మి. గోడకాలడుగు వి. పునాదిగా తవ్విన గుంట అడుగు భాగం. గోడకాలు వి. 1. కరగోడ, వెలుగు నాటటానికి పొడి మట్టితో ఏర్పరచిన గోడ. రాజవా. 3.81 ; 2. గోడలు కట్టటానికి భూమిలో తీసే పొడవు గుంటలు. గోడకి కొట్టానికి తగులకుండు అ.క్రి. విషయం అంటీఅంటకుండా మాట్లాడు. ఆకుకు అందకుండ పోకకు పొందకుండ మాట్లాడు, గోడకు చెవులుండు అ.క్రి. రహస్యం వెల్లడి అగు. గోడకుర్చీ వేయించు స.క్రి. బడిలో పిల్లల్ని గోడకానుకొని కుర్చీలో కూర్చున్నట్టుగా అడుగున ఏ ఆధారం లేకుండా కూర్చోబెట్టి ఉపాధ్యాయుడు శిక్షించు. గోడగోలెం వి. గోడతొట్టి, గుమ్మం పక్కలో గోడకి తగిలించి అలంకారానికి మొక్కలు పెంచే మట్టితొట్టి. గోడచేర్పు వి. 1. ఎప్పుడూ గోడకు చేరబడి ఉండేవాడు, జడుడు, సోమరి, మొద్దు. ద్వి.హరిశ్చ.ఉ. 1199 పం. ; 2. ఆసరా, రక్షణ. గోడచేర్పుప్రతిమ వి. పనికిరానివాడు. తాళ్ళ.సం. 3.640. గోడతొట్టి వి. గోడగోలెం, గుమ్మం పక్కల్లో గోడకి తగిలించి అలంకారానికి మొక్కలు పెట్టే మట్టితొట్టి. గోడదావు వి. పక్కదావు, మొదటిదావు, ఆముగోడ. వెంబడిఆనిచ్చే ఓటికుండల వరస. గోడదుమికేవయసు వి. యౌవనం. గోడదూ(కు అ.క్రి. వ్యభిచరించు. గోడదాల్చెడిబా(గ వి. ఎలుక. అచ్చ.రా.బాల. 7. గోడదొమ్మ వి. జంతువులలో గుండెపక్కఉండే అవయవం, దూదిగుండె. గోడదొల్కులప్రోడ వి. ఎలుక. గోడవరాతి వి. గుడారపుగోడ. గోడనిక్కిచూచు స.క్రి. కుతూహలంతో దారినిపోయేవారిని దొంగచూపులు చూచు. జైమినీ భా. 3.29. గోడపాల వి. దేవగంధం, వృక్షవిశేషం. గోడపురుగు రూ. గోడపురువు. వి. 1. నల్లి ; 2. ఈగ. వ్య. గోడను చేరి ఉండే పురుగు. గోడపురువు రూ.చూ. గోడపురుగు. వి. నల్లి. సాంబ. 4.13. గోడపెట్టు వి. ఇటూఅటుపోటు, చెంపపెట్టు. గోడపైనున్నము వి. అశాశ్వతం. తాళ్ళ.సం. 3.546. గోడపోత వి. గోడకు గుంజలు బిగించి అనుపోసే పద్ధతి. గోడబారు వి. 1. అంచుబాటులోని వస్తువు ; 2. గోడకు

చేరగిలబడటానికి పొడవుగా, గుండ్రంగా కుట్టి ఉంచిన దిండు, ఒరుగుదిండు, బాలీసు. రామలిం.శ. 12. **గోడమీఁది పిల్లి** వి. 1. ఎటు గాలివీచితే అటుతిరిగే రకం; 2. నమ్మ తగనివాడు. **గోడమీఁదిసున్నము** వి. ఉపయోగించుకొన వీలులేనిది. శాళ్ళ.నం. 7.34. **గోడమూటు** వి. ఎఱ్రకాల్వకు గోడపెట్టి కట్టిన ఆము. **గోడమెట్టు** వి. గోడపై అంచు. **గోడ రాయి** వి. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి. **గోడరేవు** రూ. గోడిరేవు, గోడ్రేవు, గోఁరేవు. వి. కొమ్మురేవు, మంట వ్యాపించడానికి గోడకు ఉంచిన కన్నం. **గోడలుదుముకు** రూ. గోడలుదూఁకు. అ.క్రి. వ్యభిచరించు, కట్టుతప్పి ప్రవర్తించు. **గోడలుదూఁకు** రూ.చూ. గోడలు దుముకు. అ.క్రి. వ్యభిచరించు, కట్టుతప్పి ప్రవర్తించు. **గోడలుపైడిసేయు (-చేయు)** స.క్రి. ఎంతైనా సంపాదించగలుగు. శుక. 3.76. **గోడాము** వి. గుండ్రంగా ఉండే ఆము. <గోడ¹+ఆము.

గోడ² రూ.చూ. గోడా. వి. గుర్రం. ఇందు. 2.56.

గోడగము వి. 1. దుండగం; 2. బాధాకరం; 3. దుఃఖకరం.

గోడగించు అ.క్రి. 1. పోటీపడు. కాశీ. 4.294; 2. పాటుపడు, శబ్దించు, మాటలాడు. కవిక. 3.87; స.క్రి. 1. తిరస్కరించు; 2. మించు; 3. ఈసడించు.

గోడనియేడ్చు చూ. గోడు.

గోడనుబోవు చూ. గోడు¹.

గోడపిందె వి. పెసర, వేరుసెనగ మొ. వాటి లేతకాయ.

గోడము రూ.చూ. గూడెము. వి. బోయపల్లె, గోడెము, గూడెం.

గోడంబి రూ.చూ. గోడంబీ. వి. ముంతమామిడిపప్పు, జీడిపప్పు.

గోడంబీ రూ. గోడంబి. వి. వేయించని (పచ్చి) ముంతమామిడి పప్పు, పచ్చి జీడిపప్పు.

గోడలు వి.బ.వ. గోపులు.

గోడవారము వి. 1. యుద్ధం; 2. గొడవ, గంద్రగోళం.

గోడా రూ. గోడ², ఘోడా. వి. గుర్రం. ఉ.రా. 7.399.

గోడాడు చూ. గోడు¹.

గోడాము చూ. గోడ¹.

గోడాలు వి.బ.వ. నూలు నిచ్చెన మెట్లు.

గోడి¹ రూ.చూ. గేడి¹. విశ. 1. మొనపైకున్న, కొనమీది కున్న. వంపుగల. కాశీ. 3.138; 2. ఒకపక్క కిందికొరిగి రెండోపక్క పైకి లేచిన; 3. లోపమున్నా లేనట్లు కనబడే స్వభావంకల; వి. 1. మార్గం; 2. విధం; 3. ఆచారం; 4. వంపు.

గోడిగుంజ వి. గుట్టడుగింజ, మరమగ్గంచట్ర నిలబెట్ట టానికి నేత బయలులో పాతిన కొయ్యరాట. **గోడిచెక్క** రూ. చూ. గోరచెక్క. వి. గోరపలక. **గోడిపట్టిలు** రూ. చూ. గోడిపట్టెలు. వి. బ. వ. బాల క్రీడా విశేషం. **గోడిపట్టెలు** రూ. గోడిపట్టిలు. వి బ.వ బాలక్రీడా విశేషం, కోడిపిల్లలు అనే ఆట. విష్ణుపు. 7.202. **గోడిపడు** రూ.చూ. గోడివడు. అ.క్రి. ఏటవాలగు, అణగు, వంపగు, కొన పైకుండు. **గోడిపెట్టు** రూ. గోడివెట్టు. స.క్రి. 1. వంచు; 2. మొట్టికాయలు, నెత్తిమీద కొట్టే దెబ్బ. **గోడిరెప్ప** వి. కంటిలోని వావు. **గోడివడు** రూ. గోడిపడు. అ.క్రి. 1. ఒడ్డగెడవగు, ఏటవాలుగా, ఒంపగు. కు నం. 12.27; 2. అణగు. **గోడివెట్టు** రూ.చూ. గోడిపెట్టు. స.క్రి. వంచు, వంగించు, ఏటవాలుగా పెట్టు.

గోడి² రూ.చూ. గోడు². వి. గొటిక, ఇటుకల్ని నిలువుగ పేర్చిన పేర్పు.

గోడిగుంత వి. కానెం, ఆముదగ్గర ఆముమనిని పోసిన గుంట.

గోడిగ రూ. గోడిగె. వి. ఆడగుర్రం. భార.విరా. 1.95.

నం. ఘోటికా. ఆడగుర్రం; ప్రా. ఘోడగ, ఘోడయ-, ఘోడీ. గుర్రం; అ.మా. ఘోడ, ఘోడగ, ఘోడయ; పా. ఘోటక; నం. ఘోటికా; అప. ఘోడా.

క. గొట్టిగె, ఘోఱిగె; తు. గోడ-. గుర్రం; గోం. కోడా; కుఇ. గోడ; కువి. గోడ; ఒల్లా. గోడ.

<ప్రా. ఘోడగ-.

గోడిగె రూ.చూ. గోడిగ. వి. ఆడగుర్రం.

గోడిపట్టె రూ. గోడిపట్ట, గోడుపట్టె, గోలిపట్టె. వి. గోడుపట్టె.

గోడిరాయి రూ.చూ. గోడురాయి. వి. నిలువుగా ఉంచిన పొడుగాటి రాయి.

గోడిరేవు రూ.చూ. గోడరేవు. వి. కొమ్మురేవు, మంట వ్యాపించడానికి గోడకు ఉంచిన కన్నం.

గోడివట్టె రూ.చూ. గోడిపట్టె. వి. గోడుపట్టె.

గోడిబల్ల వి. అక్కింపుబల్ల, జాడిలకు అతుకుభాగంలో కట్టడానికి వాడే నలప.

గోడు¹ రూ. గోలు¹. వి. 1. దుఃఖం, పీడ, పరుపు, వగ, బాధ. భార. ఆశ్రమ. 2.92; 2. ఏడ్వటంలో అయ్యో ధ్వనికి అనుకరణం. పరమ. 4.113; 3. ఏడుపు, రోదనం. ఉ.రా. 4.94; 4. లోపం ఉన్నా లేనట్లు కనపరిచే నైపుణ్యం; 5. ఓటమి, అపజయం; 6. ఉసురు, బాధించిన పాపం.

క. గోళ్, గోఱ. కేకయొక్క శబ్దం, దుఃఖించటం, ఏడ్వటం, అరవటం; గోడు, గోళు, గోళొ. దుఃఖంలోను, ఏడుపులోను వచ్చేశబ్దం; కొడ. గొళి. బాధతోకొట్టుకొను, విపరీతమైన బాధ; తు. గోళు, గోలు. వేదన, దుఃఖం.

గోడనియేడ్చు అ. క్రి. బిగ్గరగా ఏడ్చు. కుచే. 3.114. < గోడు¹ + అను +- ఇ + ఏడ్చు. **గోడనుబోవు** అ.క్రి. మొరపెట్టు కోడానికిపోవు. ఉ.హరి. 1.42. **గోడాడు** అ. క్రి. దుఃఖించు, విలపించు, బాధపడు. భాగ. 9-483. <గోడు¹ + అడు. **గోడుకుడుచు** అ. క్రి. గోడుపెట్టుకొను; అవస్థలుపడు. ద్వి.హరిశ్చ. పూ. 1774.75. **గోడుకుడుపు** స.క్రి. కష్టపెట్టు. కాశీ. 7.95. **గోడుగూఁత** వి. మూలుగు, ఏడ్వటం. **గోడుగోడునేడ్చు** అ.క్రి. ఎక్కువగా ఏడ్చు. శుక. 2.42. **గోడుపెట్టుకొను** స.క్రి. వేధించు, బాధించు. **గోడు పోసికొను** అ.క్రి. ఉసురందు, క్షోభపెట్టిన పాపం కట్టుకొను. కవిక. 4.110. స.క్రి. బాధించు, భేదించు. **గోడుసేయు (-చేయు)** స.క్రి. 1. బాధపెట్టు. క్రీడ. 9; 2. ఓడగొట్టు.

గోడు² రూ. గూడి, గేడి2, గోటు⁴, గోడి², గోడె, గోళీ¹. వి. గొడిక, దొరెం, ఇటుకను లారనను పెడల్పు మీద నిలబెట్టిన పేర్పు.

గోడురాయి రూ. గొట్రాయి, గోడిరాయి. వి. నిలువుగా

ఉంచిన పొడుగాటిరాయి, గొడ్ల కొట్టాల్లోనిలువున పాతిన పొడుగాటిరాయి. **గోడెట్టు** స.క్రి. ఇటుకల్ని నిలువునపేర్చు. <గోడు²+పెట్టు.

గోడు³ వి. కమ్ము, ఆమ్ములో ఉన్నపచ్చి ఇటికను నేలమీదినన్న సన్నరాళ్ళు, మట్టిఅతికి నందున ఏర్పడినబుడిపె.

గోడు⁴ స.క్రి. (కారనరాతి) కప్పువేయు.

గోడు⁵ వి. **1.** కొయ్య మొ. వాటి ఎత్తువైపు; **2.** మాగాణిలో తోలేగోరచెక్క; **3.** పిడికి కిందగా ఉండేకుంచెపైభాగం.

గోడుపట్టి వి. బండి పరంలో అడ్డపట్టి. **గోడుపట్టె** రూ. చూ. గోడిపట్టె. వి. **1.** మెరకపల్లాల్ని సమంచేసే పని ముట్టు; **2.** గాలునుపట్టె వంటిపట్టె; **3.** బండిపరంలోని అడ్డపట్టె. **గోడుబిళ్ళ** రూ. గోజబిళ్ళ, గోనెబిళ్ళ. వి. గోజ బిళ్ళ, గోనుబిళ్ళ, బాలక్రీడా విశేషం.

గోడుచిక్కుడు రూ.చూ. గోరుచిక్కుడు. వి. ఒకరకం చిక్కుడు.

గోడె రూ.చూ. గోడు². వి. గొడిక, దోరెం.

గోడెట్టు చూ. గోడు².

గోడెము రూ.చూ. గూడెము. వి. బోయపల్లె. శబరాలయం, కొండదాననాశ్రయించి ఉండే బోయపల్లె. ఆం. భా. 2.28.

గోద్రెప్పకమ్ము వి. రెప్పలువాచినకన్ను. పండి. చ. 3.108పు.

గోద్రేవు రూ.చూ. గోదరేవు. వి. కొమ్మరేవు, మంటవ్యాపించ దానికి గోడకు ఉంచిన కన్నం.

గోణము రూ.చూ. గోవణము. వి. గోచి, రెండువైపులా తాళ్ళుగల గోచి. వరాహ. 3.109.

గోణముదారి వి. సన్యాసి, కౌపీనధారి.

గోణాం వి. గాడి, కొట్టంలోపశువులకు మేతవెయ్యటానికి ఏర్ప రచిన అర.

గోణాము రూ.చూ. గోవణము. వి. గోచి, రెండువైపులను తాళ్ళ గలగోచి. కాశీ. 1.30.

గోణెబిళ్ళ రూ.చూ. గోడుబిళ్ళ. వి. కర్రల్తో ఆడే ఒకరకం. పిల్లలఆట, గోడుబిళ్ళ, గోనుబిళ్ళ.

గోణెము రూ.చూ. గోవణము. వి. గోచి.

గోణెలమూకుడు చూ. గోణము. వి. కొండిలమూకుడు.

గోంట్లు రూ.చూ. గోఁటులు. వి.బ.వ. గాజులు.

గోండాల వి. గుండాల, సీటిపుట్టువు.

గోండు వి. గోండ్వానాప్రాంతంలో నివసించే ఒకజాతి. మహ రాష్ట్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో సుమారు 15 లక్షల మందిఉన్నారు. వీరు మాట్లాడే గోండీద్రావిడ భాష.

గోంద్ర వి. గర్జనం, అరుపు.

గోంద్రకప్ప వి. గోదురుకప్ప, పెద్దకప్ప. **గోంద్రపెట్టు** అ.క్రి. ఉరుము, అరచు, గురకపెట్టు, గోటరించు. **గోంద్రలుపెట్టు** అ.క్రి. గర్జించు, ఉరుము. **గోంద్రించు** అ. క్రి. **1.** ఎలుగు మొ. కూయు, అరచు. నవనాథ. 3; **2.** అడవి మృగంలా గర్జించు; **3.** వాంతిచేసుకొనేటపుడు చేసే శబ్దం; **4.** పులికూయు. **గోంద్రింపు** వి. పులి మొ. వాటి కూత.

గోంద్రించు చూ. గోంద్ర.

గోంద్రింపు చూ. గోంద్ర.

గోంద్రిలు చూ. గోంద్రు.

గోంద్రిల్లు చూ. గోంద్రు.

గోంద్రు వి. **1.** (ఎనుబోతు మొ.) అరవటంలో అయ్యేధ్వనికి అనుకరణం. వరాహ. 11.76; **2.** అంగలార్చటంలోని ధ్వని కనుకరణం. ఆము. 3.19; **3.** గుర్రుమని అరవటం, రంకెవేయటం, బొబ్బపెట్టటం, ఆవు మొ. వాటిఅరుపు.

గోంద్రిలు రూ. గోంద్రిల్లు. అ.క్రి. పులి మొ. నవి ధ్వని చేయు. ద్వి. నల. 3.118పు. **గోంద్రిల్లు** రూ.చూ. గోంద్రిలు. అ.క్రి. పులి మొ. ధ్వనిచేయు. **గోంద్రుకప్ప** చూ. గోంద్ర కప్ప. వి గోంద్రుకప్ప. **గోంద్రుపెట్టు** అ.క్రి. గర్జించు, రంకెవేయు.

గోఁటు వి. **1.** పంతభూషా విశేషం. ఆం. భా. 2.149; **2.** కోకఅంచునచేర్చి కుట్టినసన్నని సరిగపట్టె; **3.** ఒయ్యారం; **4.** రేఖ; **5.** అంచులో రెండురకాల డిజైన్లు నేసినభాగా లకు మధ్య మామూలుగా నేసినభాగం.

క. గోటు, వస్త్రం అంచు; తు. గోటు. బుటాలు వేయటం, సరిగ, జలతారు; కొండ. కొ. ఏల్ ఆల్ ళ్. పైన కప్పుకొనే వస్త్రం అంచు పైభాగం.

గోఁటుకత్తె వి. సీటుకత్తె, ఒయ్యారంకలది, విలాసిని. **గోఁటుకాఁడు** వి. ఒయ్యారం కలవాడు, సీటుకాడు, సొంయలుకాడు.

గోఁటుపోఁక రూ. గొంటుపోఁక. వి. గొట్టువక్క.

క. గోటు-. గట్టి; కొ. గొట్-అడకె-. గొట్టుపోవక్క.

గోఁటులు రూ. గోంట్లు. వి.బ.వ. **1.** మూడేసివలయాలు కలిగిన వెండి కడియాలు; **2.** గాజులు.

గోఁటువక్క రూ. గొంటువక్క. వి. తక్కువరకంవక్క.

గోతపెట్టు చూ. గోయి. స.క్రి. **1.** గోతిలోపూడ్చు; **2.** చంపు.

గోతము రూ. గోతాము. వి. **1.** మల్లసాధన విశేషం, మల్లులు సాధనకోసం రాళ్ళునించి ఉంచుకొనే గోనె. మను. 4.8; **2.** ఒకవిధమయిన చిన్నగోనె. హంస. 4.84.

గోతాము రూ.చూ. గోతము. వి. **1.** మల్లసాధన విశేషం. మల్లులుసాధన కోసం రాళ్ళునించి ఉంచుకొనే గోనె; **2.** ఒకవిధమయిన చిన్నగోనె.

గోతాంపట్ట రూ.చూ. గోతాంపట్టా. వి. ఒకరకం నారతో నేసినపట్టాగుడ్డ.

గోతాంపట్టా రూ. గోతాంపట్ట. వి. ఒకరకం నారతో నేసినపట్టా గుడ్డ.

గోతి¹ వి. గొయ్యి.

గోతిమగ్గం చూ. గొయ్యిమగ్గం. వి. గుంటమగ్గం, నేతబయ లులోగుంట దగ్గర అమర్చిన మగ్గం. **గోతులుతీయు** అ.క్రి. ద్రోహం తలపెట్టు, శాస్తిచేయటానికి సిద్ధంగా ఉండు.

గోతి² వి. **1.** స్త్రీ. భార. అను. 3.234; **2.** భార్య, పత్ని. హరి. పూ. 1.61.

గోతింగార్చి వి. త్రిభుజాకారంలో ఉండే అర్చి.

గోత్రి వి. మూతిపగిలిన కడవ.

గోతులుతీయు చూ. గోతి¹.

గోద వి. **1.** ఎద్దు, ఆబోతు. బసవ. 3.653 పం.; **2.** గొడ్డు. జంతువు.

గోదరి[1] వి. 1. గొడగరి, గొడారి, చర్మకారుడు. ఆం. భా. 2.283 ; 2. చిత్తరువులు రాసేవాడు. < గోద+-అరి. గోదవి వి. గొడ్లను కట్టే చోటు.

గోదరి[2] రూ.చూ. గోదారి[2]. గోదావరినది.

గోదరిల్లు అ.క్రి. బాధపడు.

గోదా[1] వి. కుస్తీచేసే చోటు, తాలింఖానా.

గోదా[2] రూ.చూ. గోదాము. వి. ధాన్యాదుల్ని నిలవచేసే పెద్ద కొట్టు.

గోదాం రూ.చూ. గోదాము. వి. ధాన్యాదుల్ని నిలవచేసే పెద్ద కొట్టు.

గోదాడు రూ.చూ. గోజాడు. స.క్రి. అడిగి వినిపించు.

గోదాను రూ.చూ. గోదాము. వి. ధాన్యపు కొటా, 'గోడౌన్.'

గోదాము రూ. గుదాం, గొదాము, గోదా[2], గోదాం, గోదాను. వి. ధాన్యాదుల్ని నిలవ ఉంచే పెద్ద కొట్టు.
మలయా. గోదోంగ్. పెద్ద కొటారు.

<మలయా. గోదోంగ్.

గోదారి[1] వి. వెన్నకాచిన మడ్డి.

గోదారి[2] రూ. గోదరి[2]. వి. గోదావరి నది.

నం. గోదావరీ. నదీ విశేషం.

<నం. గోదావరీ.

గోదావరిజనకలు వి.బ.వ. గోదావరి జిల్లాలో పండే సన్నరకం ధాన్యం.

నం. గోదావరీ. ఆంధ్రలో ప్రవహించే ప్రధానమైన ఒక నది.

<నం. గోదావరీ+జనకలు.

గోదావరులు వి.బ.వ. ధాన్య విశేషం, గోదారి జనకలు.

గోదియ రూ. గోదె. వి. ధాన్యం గాదె.

గోదు రూ.చూ. గోజు[2]. వి. బంక, జిగురు.

గోదుమ రూ. గోన్మ. వి. ధాన్య విశేషం, గోధుమలు. ఆం.భా. 2.234 (Triticum diocum).

నం. గోధుమ-, గోధూమ-. ధాన్య విశేషం ; ప్రా. గోహుమ- ; అమా. గోధుమ, గోహువు- ; పా. గోధూమ ;

క. గోది, గోదివె, గోదుమె, గోమవె ; తు. గోది ; త. కోతుమై, కోతుంపై ; మ. కోతంపు ; కుఇ. గోహమె : కువి. గొహ్యెంగ : పర్జి. గొంగ్ : నా. గోద్మ : బ్రా. ఖాలుం.

<నం. గోధుమ-.

గోదుమజాల వి. గోధుమవన్నె చార. గోదుమపుల్ల వి. గోధుమవన్నె. గోదుమపూసలు వి.బ.వ. స్త్రీ కంఠభూషా విశేషం, స్త్రీ మెడనగ. గోదుమపొర వి. గోధుమవన్నె మచ్చ. గోదుమరొతు వి. ఎర్రరాయి, నున్నపు మన్నురాయి. గోదుంపయ్యె రూ. గోధుంపయ్యె. వి. గోధుమ వంటి ఎరువు.

గోదుమలు చూ. గోదుమ. వి.బ.వ. నవధాన్యాల్లో ఒకటి.

గోదుంపయ్యె చూ. గోదుమ.

గోదురు విణ. పెద్ద, గొప్ప, విస్తారమైన, అధికమైన.

గోదురుగవ్వ వి. పెద్ద ఆల్చిప్ప.

గోదె రూ.చూ. గోదియ. వి. ధాన్యం నిలవచేసుకొనే చిన్న కాగు.

గోధుంకలరు వి. గోధుమ రంగు, ఒకరకం బూడిద రంగు, చామనఛాయ.

నం. గోధుమ-. ధాన్య విశేషం.

గోధుమచోడి వి. చోడిలో ఒకరకం, నాలుగైదు నెలల్లో పండే ఒకరకం ఆహారధాన్యం.

నం. గోధుమ-. ధాన్యవిశేషం.

గోధుమజొన్న వి. పొట్టు గోధుమ వర్ణంగా ఉండే ఒకరకం జొన్న.

నం. గోధుమ-. ధాన్యవిశేషం.

గోధుంపయ్యె రూ.చూ. గోదుంపయ్యె. వి. గోధుమ వంటి ఎరువు.

గోధ్మ రూ.చూ. గోదుమ. వి. ఒకరకం ఆహారధాన్యం.

గోనవట్ట రూ.చూ. గోనిపట్ట. వి. గోనెపట్ట.

గోని రూ.చూ. గోనె. వి. ధాన్యం మొ. వాటిని నింపే సంచి.

గోనిగుడ్డ వి. గోనెపట్ట, కుమ్మరి కూర్చోడానికి లేక తడిమట్టి ఆరకుండా వాడటానికి వాడే గోతాం పట్ట. గోనిపట్ట రూ. గోనపట్ట, గోనెపట్ట. వి. గోనెవట్ట. గోనిపీసు రొజు వి. సారెపెట్టు మన్నులో కలపడానికి వాడే గోనిసంచి తుక్కు. గోనిముక్క వి. నందతయారీలో అంచు కట్టడానికి వాడే చినిగిన గోతాం ముక్క. గోనిసుట్ట(-చుట్ట) వి. కమిది కట్ట, సర్వేటప్పుడు పాత్రల కింద ఒత్తుగా పెట్టుకొనే మడత పెట్టిన గోతాం.

గోనియ రూ.చూ. గోనె. వి. గోనె, జనపనార పట్టలసంచి.

గోను[1] వి. గోగు. వేంక. పంచ. 4.522.

గోంగూర రూ. గోగూర. వి. గోగు ఆకులు. గోగూర రూ.చూ. గోంగూర. వి. గోగు ఆకులు.

గోను[2] రూ.చూ. గోనె. వి. ధాన్యాదుల్ని ఉంచే జనపనార సంచి.

గోనుతట్టు వి. పట్టా, రంగుతొట్టెలో పింజెర మీద కప్పిన గోనెగుడ్డ.

గోనుగోజు వి. బంక, జిగురు, బందన.

గోనె రూ. గోని, గోనియ, గోను[2]. వి. 1. ధాన్యం మున్నగునవి నింపే జనపనారసంచి. కళా. 7.25 ; 2. కాళిలస్త్రా ; 3. 80 మూంతలు (= 120 బళ్ళారిశేర్లు, 5 తూములు = 150 బళ్ళారిశేర్లు).

నం. గోణికా. ఒక తరహా పట్టుగుడ్డ ; గోణ. ఎద్దు ; గోణి. నంచి ; ప్రా. గోణియ, గోణి ; మరా. గోణ ;

క. గోణి ; తు. గోణి ; త. కోణి, కోణికై, కోణియల్ ; మ. కోణి ; కువి. గొని. మూట ; బ్రా. గూనీ.

<ప్రా. గోణియ.

గోనెటెద్దు వి. ధాన్యాదులుగల గోనెల్ని మోసే ఎద్దు. <గోనె+ఎద్దు. గోనెపట్ట రూ.చూ. గోనిపట్ట. వి. 1. గోనెసంచి ; 2. సంచిపట్ట ; 3. పాత్రల్ని వర్సేటప్పుడు కూర్చోడానికి లేక పాకంమన్ను ఆరిపోకుండా కప్పడానికి వాడే గోతాం. గోనెపటము వి. పటకాలు గల గుడ్డ, పురితో నేసి పట్టాలు కుట్టి పరుచుకొనేది. గోనెపరదా వి. అడ్డం కట్టినగోనె. గోనెపొత వి. గోనెపట్ట తడిమట్టి ఆరిపోకుండా

కప్పడానికి వాడే గోతాం పట్ట. గోనెబ్రెలవాళ్ళు రూ. గోనెబ్రెలోల్లు. వి.బ.వ. నరితాళ్ళు, నేతమోకులు తయారు చేసే ఒక తెగవారు. గోనెబ్రెలోల్లు రూ.చూ. గోనెబ్రెలవాళ్ళు. వి.బ.వ. నరితాళ్ళు, నేతమోకులు తయారు చేసే ఒక తెగవారు. గోనెఁబట్టినబంక వి. జిగురులా వదలనిది. తాళ్ళ, నం. 11.3 భా. 125. గోనెనంచి వి. 1. గోనె, సుమారు నూరుశేర్ల దాకా ధాన్యం మొ. నవి పట్టే నార నంచి; 2. బండికి సరిపడేంత పెద్ద గోతాం; 3. గాడిద మీద రెండువైపుల బరువు పచ్చేటట్లు వేసిన నంచి.

గోనెకొర్ర వి. కొర్రల్లో ఒక భేదం, చామలమాదిరిగా ఉండే ఒకరకం ఆహారధాన్యం.

గోనెబిళ్ళ రూ.చూ. గోడుబిళ్ళ. వి. గోజబిళ్ళ, గోడుబిళ్ళ, ఒక ఆట.

గోందు రూ.చూ. గోఁజు². వి. బంక.

గోందుపుల్ల వి. అంచుల్లో జరీపెట్టి నేసేటప్పుడు, పోగులు అతుక్కోటానికి జిగురు రాసేపుల్ల. గోంద్లు వి.బ.వ. జిగురు, కొన్ని చెట్లనుంచి దొరికే చిక్కనిద్రవం.

గోంద్లు చూ. గోందు.

గోఁతి రూ.చూ. గొంతి. వి. కుంతీదేవి.

గోఁదు రూ.చూ. గోఁజు². వి. బంక, బంధన.

గోఁదురు వి. పెద్దజాతి కప్ప.

గోఁదురుకప్ప వి. పెద్దజాతి కప్ప, మండూక భేదం. హంస. 4.186. గోఁదురుగవ్వ వి. ఒకజాతి పెద్దగవ్వ.

గోపరం రూ.చూ. గోపురం. వి. ఊపురం, చేతిమగ్గం పలకకు మధ్యలో ఎత్తుగా ఉన్న భాగం.

గోపాడి వి. వెలిచె, ఒకజాతి పూరేడు పిట్ట.

గోపాదం రూ. గోవుపాదం. వి. నాలుగు అంగుళాలు.

సం. గోపాద-. ఎద్దుపాదం, ఇవి 4 ఉంటాయి.

<సం. గోపాద- (అర్థవిపరి.).

గోపాలమెత్తు అ.క్రి. బిచ్చమెత్తు. వ్యు. గోపాల అనే పదం పాడుతూ దానరులు బిచ్చమెత్తు కుంటారు కాబట్టి ఈ అర్థంవచ్చి ఉంటుంది.

సం. గోపాల-. కృష్ణుడు.

<సం. గోపాల- + ఎత్తు.

గోపాల్‌ఖానీ వి. తివాసీ నేతలో వచ్చే ఒకరకం డిజైను.

గోపిచందనం వి. ఒకజాతి సుద్దమన్ను.

సం. గోపీచందన-. ఒకజాతి సుద్దమన్ను.

<సం. గోపీచందన-.

గోపిపువ్వు రూ.చూ. గోబిపువ్వు. వి. కాలిఫ్లవర్.

గోపీచంద్ రూ.చూ. గోపీచందనం. వి. పసుప్పచ్చ, వర్ణపట్టికలో అయిదోరంగు.

గోపీచందనం రూ. గోపీచంద్. వి. పసుప్పచ్చ, వర్ణపట్టికలో అయిదోరంగు.

సం. గోపీచందన-. ఒకజాతి సుద్దమన్ను.

<సం. గోపీచందన-(అర్థవిపరి.).

గోపీరంగు చూ. గోపీచందనం. వి. పసుప్పచ్చ, వర్ణపట్టికలో అయిదోరంగు.

గోపు వి. 1. అకతాయి, దుండగీడు. హంస. 5.113. 2. గొల్లవాడు; 3. మూఢుడు.

సం. గోప-. గోవులను రక్షించేవాడు.

<సం. గోప-(అర్థవిపరి.).

గోపురపార్చి వి. తమలపాకార్చి. మధ్యభాగం గుమ్మటంలాగా ఉండి, పైచివర మొనతేలి ఉండే ఆర్చి.

సం. గోపుర-. గవను, దేవాలయ ద్వారం.

<సం. గోపుర- + ఆర్చి.

గోపురం రూ. గోపరం, గోప్రం. వి. ఊపురం, చేతిమగ్గం పలకకు మధ్యలో ఎత్తుగా ఉన్న భాగం.

సం. గోపుర-. గవను, దేవాలయ ద్వారం.

<సం. గోపుర-(అర్థవిపరి.).

గోపురంగూడు వి. కమానుగూడు (త్రిభుజాకారంలో ఉండే గూడు).

గోపురము వి. ఎద్దు పీపు మీద ఉండే మూపురం.

సం. గోపుర-. గవను, దేవాలయ ద్వారం.

<సం. గోపుర - (అర్థవిపరి.).

గోప్రం రూ.చూ. గోపురం. వి. ఊపురం, చేతిమగ్గం పలకకు మధ్యలో ఎత్తుగా ఉన్నభాగం.

గోప్రవేశము వి. సాయంవేళ, గోధూళివేళ.

సం. గోప్రవేశ-. ఎద్దుల, ఆవుల ప్రవేశం.

<సం. గోప్రవేశ - (అర్థవిపరి.).

గోబ రూ. గోవ⁰. వి. పరంజా, మంచె.

గోబి రూ.చూ. కోబీ. వి. క్యాబేజి.

గోబిగడ్డ వి. గోబీ. గోబిపువ్వు రూ. గోపిపువ్వు. వి. కాలిఫ్లవరు.

గోబీ రూ.చూ. కోబీ. వి. క్యాబేజికూర.

గోభారపచ్చ రూ.చూ. గోహారుపచ్చ. వి. గోహారుపచ్చ.

గోమ వి. చీమల పుట్టలకు చుట్టూ ఉన్న చోటు.

గోమతి వి. ఇటికె పొడిరంగు, లేతనస్యం రంగు.

గోమి రూ. గోమీ, గోము². వి. అంచుడిజైనుల్లో ఏటవాలు వరసల్లో నేత కనబడేట్లు (మూతనేత) నేసిన భాగం.

గోమిఅంచు రూ. గోమీఅంచు. వి. బెనారసు అంచు, ఏటవాలు వరసల్లో డిజైను కనబడేట్లు నేసినఅంచు. గోమిపేటు రూ. గోంపేటు. వి. అంచుడిజైనులో ఏటవాలు వరసల్లో నేత కనబడేట్లు నేసిన భాగం. గోమిపేటంచు రూ. గోంపేటంచు. వి. బెనారసు అంచు, ఏటవాలు వరసల్లోడిజైను కనబడేట్లు నేసిన అంచు.

గోమించు చూ. గోము¹.

గోమిడి వి. వెలిచె, ఒకజాతి పూరేడు పిట్ట.

గోమీ రూ.చూ. గోమి. వి. అంచుడిజైనులో ఏటవాలు వరసల్లో నేత కనబడేట్లు (మూలనేత) నేసిన భాగం.

గోమీఅంచు రూ.చూ. గోమిఅంచు. వి. బెనారసు అంచు, ఏటవాలు వరసల్లో డిజైను కనబడేట్లు నేసినఅంచు.

గోము¹ వి. 1. గారాబం, అతిలాలనం, శ్రమఎరగని తనం. హరి.పూ. 5.250; 2. గౌరవం. హరి.పూ. 7.33; 3. గర్వం, మదం, పొగరు. ఉ. హరి. 5.139; 4. విధం, రీతి. ఇందు. 2.44; 5. వికాసం. కృ.శకు. 2.195; 6. సౌకుమార్యం. హంస. 1.91; 7. గుట్టు. విజ. 1.

బలిష్ఠమైన, బిగువైన. రాధా. 3.41; **2.** మృదువైన, సుకుమారమైన. ఆం. భా. 3.24; **3.** అందమైన, సుందరమైన. కలు.శ. 26.

త. ఉక, ఉకప్పు. సంతోషించు; ఉకవై. సంతోషం; ఉవ, ఉవకై. సంతోషపడు; ఉవప్పు, ఉవపు. సంతోషం; మ. ఉవక్క. ప్రేమించు; ఉవప్పు. సంతోషం; ఉవవి. ఇష్టపడు; ఉపవి, ఓవి, ఒవి, ఉపవిక్క; కో. ఒగ్. కోరు, ఇష్టపడు.

గోమించు స.క్రి. ప్రేమించు, గారాం చేయు, గోము చేయు. శుక. 1.388. **గోముచేయు** రూ. గోముసేయు. స.క్రి. గారాబంచేయు. **గోముసేయు (-చేయు)** రూ.చూ. గోము చేయు. స.క్రి. గారాబం చేయు.

గోము[2] రూ.చూ. గోమి. వి. **1.** అంచుల్లో డిజైన్లు నెయ్యటానికి వాడేపనిముట్టు, అంచుపోగులను లేపే చిన్నఅచ్చు; **2.** అంచుల్లో పువ్వుపడేట్టు నేసిన ఒకరకం డిజైను.

గోముకోల వి. ఒకరకం డిజైను నేతకు, అంచుల్లో పడులు కట్టిన కర్ర. **గోముగిరక** వి. ఒకరకం డిజైనునేతకు, పైనుంచిఅచ్చు దారాలు వేలాడదియ్యటానికి అమర్చిన గిలక. **గోమునేత** వి. అంచుల్లో పువ్వులు, మొగ్గలు మొ. డిజైన్ల నేతఅంచులకు ఒక రంగు, నడిమి భాగానికి మరొక రంగు పెట్టి నేసిన నేత. **గోముపడి** వి. అంచునేతలో గోము డిజైను పడడానికి అమర్చిన పేటుపడి. **గోముసూత్రం** వి. ఒకరకం డిజైను నేతకు గోముకోలను లేపే దారం.

గోముక్కురాయి వి. అబ్బురుగుల్ల, కండెరాయి.

గోమేదికము వి. పసుపు రంగుగల రత్న విశేషం. యయా. 4.116.

నం. గోమేదక-. రత్న విశేషం.

<నం. గోమేదక-.

గోంపేటంచు చూ. గోంపేటు.

గోంపేటు రూ.చూ. గోమిపేటు. వి. అంచు డిజైనులో ఏటవాలు వరసల్లో నేత కనబడేట్టు నేసిన భాగం.

గోంపేటంచు రూ.చూ. గోమిపేటంచు. వి. జెనారను అంచు, ఏటవాలు వరసల్లో డిజైను కనబడేట్టు నేసిన అంచు.

గోయి రూ.చూ. గొయి. వి.ఔ. పల్లం, గుంట, గొయ్యి. సీలా. 2.76.

గోయిందగొట్టు(-కొట్టు) అ.క్రి. **1.** చనిపోవు; **2.** వ్యర్థమై పోవు; **3.** దొంగిలించబడు.

నం. గోవింద-. కృష్ణుడు; ప్రా. గోవింద-.

<ప్రా. గోవింద - + కొట్టు.

గోర[1] రూ.చూ. గోరువంక[1]. వి. గోరువంక. రసిక. 1.67.

గోరపిట్ట వి. గోరువంక.

గోర[2] వి. **1.** నేలను చదునుచేసే పనిముట్టు; **2.** ధాన్యం కుప్పచేసే పనిముట్టు.

గోరపలక వి. మాగాణిలో దున్నిన తరవాత చదును చేసే సాధనం.

గోర[3] వి. అరటిపువ్వులోపల ఉండే ఒక వస్తువు.

గోర[4] రూ.చూ. కోర[1]. వి. చెంబు. ముంత, కోర.

గోరగించు చూ. గోరము. అ.క్రి. **1.** భయంకరమగు; **2.** ఎర్రనగు, మొగ్గతొడుగు.

గోరగింత వి. **1.** భయంకరత్వం; **2.** ఘోరకృత్యం. ఆం.భా. 1.132.

గోరగింత చూ. గోరగించు.

గోరంక[1] రూ.చూ. గోరువంక[1]. వి. గోరువంక. ఆం.భా. 2.89. సాంబ. 4.78.

గోరంక[2] రూ. గోరంకి[2]. వి. వడ్లు కుప్పచేసే పనిముట్టు.

గోరంకి[1] రూ.చూ. గోరువంక[1]. వి. గోరువంక.

గోరంకి[2] రూ.చూ. గోరంక[2]. వి. వడ్లు కుప్పచేసే పనిముట్టు.

గోరంకుపు వి. **1.** దిగంబరుడు, బట్ట కట్టనివాడు; **2.** జామీనుదారు.

గోరక రూ.చూ. గోరువంక[1]. వి. గోరువంక.

గోరచనము రూ.చూ. గోరజము. వి. ఆవు కడుపులోని చేదు కట్టు, పిత్త కోశం.

గోరచెక్క రూ. గోడిచెక్క. వి. గోరపలక, మాగాణిలో దున్నిన తరవాత చదును చేసే సాధనం.

గోరజము రూ. గోరచనము, గోరోజనము, గోఅచనము, గోఅజము. వి. **1.** పశువు కడుపులోని చేదుకట్టు. మను. 4.13; **2.** గోరోచనం, కస్తూరి.

నం. గోరోచనా-. పశువుల పిత్తకోశం నుంచి తీయబడ్డ పసుపుపచ్చటి పదార్థం.

<నం. గోరోచనా.

గోరంచు వి. బట్ట అంచు బద్ధె.

గోరంచుకమ్మి వి. నాలుగు కొలకుల (రంగు) దారంతో పంచెలకు నేసే కమ్మి. **గోరంచుచాపు** వి. ఒకరకం సన్నటి అంచు పెట్టి నేసిన రెండు పంచెలు. **గోరంచుధోవతి** రూ. గిరంచుధోవతి. వి. గోరంచు పెట్టినేసిన పంచె. **గోరంచు లుంగీ** వి. గోరంచు పెట్టినేసిన లుంగీ.

గోరడము రూ.చూ. గోఅడము. వి. ఎగతాళి, అపహాస్యం.

గోరడి చూ. గోరు. వి. గోటినొక్కు, పాంచాలీ. 5.32.

గోరంట రూ.చూ. గోరంట. వి. గోరింటాకు చెట్టు (Lausonia alba).

గోరంటచెట్టు రూ. గోరింటు చెట్టు. వి. గోరింటాకు చెట్టు (Lenna plant). **గోరంటపోతు** వి. అందమైనపోతు.

గోరంట రూ. గోరంట, గోరింట, గోరింత. వి. ఒక జాతి చెట్టు. పారి. 4.16 (Lausonia alba).

త. కుఱన్ని, కుఱిన్ని, కురంటుమ్, గోరింట.

నం. కురణ్టక-.

గోరతనము చూ. గోరము.

గోరదబోగి వి. ఒకతెగ బైరాగి.

గోరనగింజలు వి.బ.వ. ఒక బాలికా క్రీడ.

గోరంత చూ. గోరు.

గోరవ వి. పెద్ద ధ్వని, ఆఘోషణం. ఆం.భా. 1.115.

గోరవడు చూ. గోరము.

గోరవన చూ. గోరము. వి. **1.** భయం; **2.** ఆపద; **3.** దేహం యొక్క అస్వాస్థ్యం; **4.** అపవాదు.

గోరబిళ్ళ చూ. గోర[2]. వి. ఆముకాలేటప్పుడు ఆముపైన రంధ్రాలు పడకుండా మసిని దట్టించడానికి, కాల్చు

తర్వాత పై కుండల్ని తీయడానికి వాడే వెదురు కఱ్ఱ.

గోరము వి. 1. ఘోరకృత్యం, దారుణకార్యం. భాస్క.రా. యు. 2.611 ; 2. బాధ. శక. 2.112 ; 3. ఆపద. అచ్చ.రా. అరణ్య. 47 ; 4. అనారోగ్యం ; 5. రోత ; 6. పోరు ; 7. అపవాదు. విణ. 1. భయంకరమైన. నృసింహ. 4.39 ; 2. రోతకల.

సం. ఘోర-. భయంకరం.

<సం. ఘోర-.

గోరతనము వి. చెడునడవడి, దుండగం. కాశీ. 4 91. గోరపడు అ.క్రి. 1. విసుక్కొను. పరమ. 1.84 ; 2. రోతపడు.

గోరవంక రూ.చూ. గోరువంక[1]. వి. గోరువంక. వేంక. ఆం.తిర్య. 98.

గోరాడు రూ.చూ. కోరాడు. స.క్రి. కొమ్ముతో నేలను ఎగజిమ్ము.

గోరాము స.క్రి. వ్యాధితోననబెట్టు.

గోరి రూ.చూ. గోలీ[2]. వి. తురకలసమాధి.

గోరింక రూ.చూ. గోరువంక[1]. వి. గోరువంక. ఆం.భా. 2.89.

గోరింకపిట్ట వి. గోరువంక. గోరింకబట్ట వి. ఒంటిమీద నలుపు తెలుపు కలిసిన ఒకరకపు రంగుచార. గోరింకముక్కులు వి.బ.వ. ఒక దినుసు వడ్లు.

గోరించు అ.క్రి. వ్యాధి వల్లననవెళ్ళబోయు, ఎగయు. శశా. 3.111.

గోరింపు వి. 1. ఎగవు. శశా. 4.68 ; 2. బంతులాట ; 3. గర్వం. గోరింపుబంతులు వి.బ.వ. బాల్యక్రీడా విశేషం. ఉ. హరిశ్చ. 3.15. గోరింపులాడు స.క్రి. సంహరించు, చంపు. నిరంకు. 3.9.

గోరిడు చూ. గోరు.

గోరింట రూ.చూ. గోరంట. వి. చిన్న చిన్న ఆకులు కలిగి తెల్లని పూలుపూసే చెట్టు. దీని ఆకును నూరి చేతులను కాళ్ళను అలంకరించుకోడానికి ఉపయోగిస్తారు.

గోరింటచెట్టు రూ.చూ. గోరంటచెట్టు. వి. గోరింటాకు చెట్టు.

గోరింత రూ.చూ. గోరంట. వి. చిన్న చిన్నఆకులుకలిగి తెల్లని చిన్నపూలుపూసే చెట్టు. దీనిఆకును నూరి చేతులకు కాళ్ళకు అలంకరించుకోడానికి ఉపయోగిస్తారు (Leusonia alba).

గోరింతదగ్గు వి. ఒకరకమయిన దగ్గు.

గోరిమీటీ చూ. గోరు.

గోరింపు చూ. గోరించు.

గోరింపుబంతులు చూ. గోరించు.

గోరింపులాడు చూ. గోరించు.

గోరీ రూ.చూ. గోలీ[2]. వి. తురకలసమాధి.

గోరీకాయ వి. గోరుచిక్కుడు.

గోరు వి. ఔ. 1. నఖం. హర. 5.44 ; 2. తంతిమీటడానికి బంగారుతో జేసి వేలికివేసుకొనే ప్రతినఖం. మను. 5.64 ; 3. చోరసాధన విశేషం, గడ్డగోరు. ఆము. 5.30 ; 4. కదిలీకేసరాగ్రం. ఆము. 5.30 ; 5. తమలపాకుల్ని కత్తిరించే ఇనపసాధన విశేషం ; విణ. అల్పం, చిన్నది.

క. ఉగుర్. గోరు ; ఉగి. గిల్లటం ; ఉగురిసు. గోరు ; కొద. ఒయి. గోరు ; తు. ఉగురు. గోరు ; త. ఉకి. చేతిగోరు ; మ. ఉకిర్ ; కో. ఉర్, ఉర్ గన్. చేతిగోరుకొన ; తొ. ఉ.ర్ ; ఉ.ర్.క్వాన్. చేతిగోరుకొన.

గోటమీటు స.క్రి. తేలికగాసాధించు. గోటిచిక్కుడు చూ. గోరుచిక్కుడు. వి. గోరుచిక్కుడు. గోటిచిడి వి. 1. గోరుచుట్టు ; 2. పాత్రలకు పక్కల్లో వేసేడిజైను. గోటిచెనకు వి. గోటినాటు, నఖక్షతం. ఉ. రా. 4.221. గోటివాటు వి. నఖక్షతం. కవిరా. 5.230. గోటివెలవంకలు వి.బ.వ. నఖక్షతాలు. గోటినొక్కులు వి.బ.వ. నఖక్షతాలు. గోటిమొద్దు వి. రంగు అద్దినూలు లడీలు పిండటానికి తగిలించేకొయ్య. గోటిమొన వి. నఖాగ్రం. గోరంత వి. నలుసంత, కొంత, ఆవంత. వరాహ. 9.60. గోరిడు అ.క్రి. నఖక్షతంచేయు. శృం.నై. 8.84 ; గోరిమీటీ రూ.చూ. గోరుమీటీ. వి. భక్ష్య విశేషం. గోరుకల్లు రూ.చూ. గోరుగల్లు. వి. ఔ. ముల్లు తీసేఇనప పనిముట్టు. గోరుకాలు వి. ఔ. ముల్లుతీసే ఇనప దబ్బనం. గోరుగండ్లు వి.బ.వ. గోళ్ళుతీసే ఆయుధాలు. పండి. చ. 2.82 పం. గోరుగల్లు రూ. గోరుకల్లు. వి. ఔ. మంగలిగోళ్ళు తీసేపనిముట్టు. కళా. 3.108. గోరుగాలము రూ. గోర్గాలము. వి. 1. ముల్లుతీసే లావు ఇనపసూది వంటి పనిముట్టు ; 2. ఉక్కుతో గోటివలెచేసిన చేపల్ని పట్టే పనిముట్టు. గోరుగీతేయు అ.క్రి. అంచుదగ్గర కుండకు గోరుతో గీతలుపెట్టు. గోరుగొండి రూ. గోర్గొండి. వి. గోరుగల్లు. పండి. చ. 4.250పు. గోరుగోలు వి. మంగలి గోళ్ళుతీయటానికి ఉపయోగించే ఇనపసలాక. గోరుచిక్కుడు రూ. గోదుచిక్కుడు. వి. చిక్కుడులో ఒకరకం (Cyamopsis Tetragonoba). క.గోరి-, కాయి. గోరుచీరడము రూ. గోరుచీరణము. వి. గోరువలెకొనలో వంపుగల ఉలి. గోరుచీరణము రూ.చూ. గోరుచీరడము. వి. గోటివలె వంపుగల ఉలి, గోరులి. గోరుచుట్టు రూ.చూ. గోర్చుట్టు. వి. గోటిచుట్టూ లేచేకురుపు. హరిశ్చ. 5.89. గోరుబుగిడి వి. అంచునేతలో, చిన్నగోరంత మేరకాలుకులు పడేట్టు నేసినడిజైను. గోరుమీటీ. రూ. గోరిమీటీ. వి. భక్ష్యవిశేషం. ఈ తినుబండారాన్ని గోటితోచేస్తారు. గోరుమీటు వి. గడ్డగోరును తగిలించేకొండి. గోరుమీటులు వి.బ.వ. భక్ష్యవిశేషం. గోరుముక్కు రూ. గోర్ముక్కు. వి. గోటికొన. పాండు. 3.80. గోరుముద్ద వి. గోటిమీదికి తీసికొని పిల్లలకుపెట్టే అన్నంముద్ద. గోరురాజనాలు వి.బ.వ. ఒకజాతి వడ్లు. ప్రబంధ. 112. గోరులి వి. గోరుగొండి. <గోరు+ఉలి. గోరుఱుంచు అ.క్రి. నఖక్షతం చేయు. దశా. 8.41. గోరువంక[2] వి. నఖక్షతం. ఆం. భా. 3.60. గోరువెచ్చ రూ.చూ. గోర్వెచ్చ. వి. అల్పమైన వెచ్చదనం. విణ. కొంచెం వెచ్చని. గోరువెచ్చన రూ.చూ. గోర్వెచ్చన. వి. నులి వెచ్చన. గోరుమట్టు వి. పాత్రలకు పక్కల్లో గోటితో వేసే డిజైను. గోరెత్తు స.క్రి. ఇటుక తారనరాళ్ళను వాటి మందం మీద పరుకోపెట్టు. గోరొత్తు అ.క్రి. గోటనొక్కు, నఖక్షతం చేయు. రామాభ్యు. 2.100. వి. నఖక్షతం. కళా. 7.161.

గోర్గాలము రూ.చూ. గోరుగాలము. వి. 1. చేపల్నిపట్టేపని ముట్టు ; 2. ముల్లుతీసే పనిముట్టు ; **గోర్గొండి** రూ.చూ. గోరుగొండి. వి. మంగలి గోళ్లను తీయటానికి ఉపయోగించే ఇనపనలాక. **గోర్చుట్టు** రూ. గోరుచుట్టు. వి. గోటిచుట్టూ లేచేకురుపు. శేష. 3.263. **గోర్ముక్కు** రూ.చూ. గోరుముక్కు. వి. గోటికొన. **గోర్వెచ్చ** రూ. గోరువెచ్చ. విణ. కొంచెం వెచ్చని. పాండు. 3.74 ; వి. అల్పమైన వెచ్చదనం. **గోర్వెచ్చన** రూ. గోరువెచ్చన. వి. నులివెచ్చన. **గోళ్లకొరుకు** అ.క్రి. పనిలేకుండా ఉండు. **గోళ్లనాకు** అ.క్రి. సంతోషించు. వరాహ. 11.95. **గోళ్లమీటు** అ.క్రి. ఏపనీలేకుండా సోమరిగా ఉండు. శుక. 2.333.

గోరుకట్టు వి. తడికలువేసి కప్పినకప్పు.

గోరుకొయ్యలు రూ. గొరుకొయ్యలు, గొఱుకొయ్యలు వి.బ.వ. ఆరుద్రానక్షత్రం. గొర్తిచెక్కల్లాగవరసగా ఉండే మూడు చుక్కలు.

గోరుచు రూ.చూ. గోర్చు. స.క్రి. బంతిని ఎగరగొట్టు.

గోరుచెక్క రూ. గోర్చెక్క. వి. గోరుపలక, గోడుపట్టె.

గోరుపడము రూ.చూ. గొఱుపడము. వి. 1. నల్లకంబళి, గొంగడి. ఆం. భా. 2.158, చెన్నబసవ. 3 ; 2. ఏనుగు మీదపరచే ఎర్రకంబళి.

గోరుపదను రూ. గోర్పదను. వి. గొర్తిపదను, గొర్రుతో విత్తటానికి వీలుగా నేలతడియటం.

గోరుపలక రూ. గోర్పలక. వి. గోడుపట్టె.

గోరుపిల్లాడు చూ. గోరుపిళ్ల.

గోరుపిళ్ల రూ.చూ. గోర్పిళ్ల. వి.బ.వ. బంతులాట, గోరింపులు.
గోరుపిల్లాడు రూ.చూ. గోర్పిల్లాడు. స.క్రి. గోరుపులాడు.

గోరుపు చూ. గోరుచు. రూ. గోర్పు. వి. బంతిని ఎగరగొట్టటం.
గోరుపులాడు రూ. గోర్పులాడు. స.క్రి. పుట్టచెండ్లాడు, బంతికొట్టు. చంద్రాంగ. 2.122.

గోరుపోవు రూ. గోర్పోవు. అ.క్రి. పళ్ళుపులియు.

గోరుమట్టు వి. పూరిల్లుపైభాగం చివరన కట్టినరెట్టగోడ.

గోరువంక[1] రూ. గొరవక, గొరవంక, గొరువంక, గోర[1], గోరంక[1], గోరంకి[1], గోరఁక, గోరవంక, గోరింక, గోరెంక, గోర్వంక. వి. గోర, శారిక. ఉ.రా. 6.158.
క. *గొరవక, గొరవంకె*. మైనా, గోరువంక ; త. కురకయ. మైనా.

గోరె వి. పొడుగాటి వామకు చివర దీర్ఘ చతురస్రాకారపు ఇనపరేకు బిగించి తయారుచేసిన ఒకరకం పార.

గోరెంక రూ.చూ. గోరువంక[1]. వి. గోరువంక.

గోరెత్తు చూ. గోరు.

గోరొత్తు చూ. గోరు.

గోరోజనము రూ.చూ. గోరజము. వి. 1. గోరోచనం, పశువుల పిత్తరసం నుండి తీయబడిన పదార్థం. ఆం భా. 2.163 ; 2. గర్వం.

గోర్గాలము చూ. గోరు.

గోర్గొండి చూ. గోరు.

గోర్చు రూ. గోరుచు. స.క్రి. 1. బంతినికొట్టు. చంద్రికా. 1.102 ; 2. ఖండించి ఎగురగొట్టు. చంద్రాంగ. పీఠి. 21.

గోర్చుట్టు చూ. గోరు.

గోర్చెక్క రూ.చూ. గోరుచెక్క. వి. పెంకుటింటి చూరుకింద వేసిన వెడల్పాటి చెక్క.

గోర్జా వి. రాళ్ళ వరసలకు మధ్యనున్న స్థలం.

గోర్జి వి. 1. సందు ; 2 మార్గం ; 3. రోడ్డుపక్కనున్న గుంట.

గోర్పడము రూ.చూ. గొఱుపడము. వి. 1. ఒకవిధమైన కంబళి. పండి.చ 5.34 పు ; 2. ఏనుగుమీద పరచే ఎర్రని కంబళి.

గోర్పదను రూ.చూ. గోరుపదను. వి. గొర్రుతో విత్తటానికి అనువుగా నేల తడియటం.

గోర్పలక రూ.చూ. గోరుపలక. వి. గోడుపట్టె.

గోర్పిటలాడు రూ.చూ. గోర్పిల్లాడు. స.క్రి. గోరుపులాడు. బంతినికొట్టు.

గోర్పిల్లాడు చూ. గోర్పిళ్ల.

గోర్పిల్లార్చు చూ. గోర్పిళ్ల.

గోర్పిళ్ల రూ. గోరుపిళ్ల. వి.బ.వ. గోరింపులు, బంతులాట.
గోర్పిల్లాడు రూ. గోరుపిల్లాడు. గోర్పిటలాడు. అ.క్రి. బంతివలె ఎగురు. స.క్రి. అమ్మనగాయలాడు, ఎగరేయు. **గోర్పిల్లార్చు** స.క్రి. చెండువలె ఎగరేయు. రామాభ్యు. 6.206.

గోర్పు రూ.చూ. గోరుపు. వి. బంతినెగరగొట్టడం.
గోర్పులాడు రూ.చూ. గోరుపులాడు. స.క్రి. బంతినికొట్టు.

గోర్పోవు రూ.చూ. గోరుపోవు. అ.క్రి. పళ్ళుపులియు.

గోర్ముక్కు చూ. గోరు.

గోర్రేవు రూ.చూ. గోడరేవు. వి. కొమ్మురేవు, మంట వ్యాపించ డానికి గోడకు ఉంచిన రంధ్రం.

గోర్లాకు వి. మెట్టలో మొలిచి తీగగా పాకే కలుపు మొక్క (Cyapotis axillaris).

గోర్వంక[1] రూ.చూ. గోరువంక[1]. వి. గోర, శారిక. ఆం.భా. 2.89.

గోర్వెచ్చ చూ. గోరు.

గోర్వెచ్చన చూ. గోరు.

గోఱచనము రూ.చూ. గోరజము. వి. గోపిత్తం.

గోఱజము రూ.చూ. గోరజము. వి. కస్తూరి, ఇఱిగోరజం. మను. 4.14.

గోఱడము రూ. గోరడము. వి. పరియాచకం, గేలి.

గోల[1] వి. 1. ముగ్ధుడు, తెలివిమాలినవాడు. మను. 3,64 ; 2. ముగ్ధ. ఆం. నా. సం. మాన. 4 ; 3. ఆడది, స్త్రీ. అచ్చ. రా. అయోధ్య. 77.
గోలక్రోతులు వి. బాలక్రీడా విశేషం. వేంక. పంచ. 7.211. **గోలతనము** వి. ముగ్ధత్వం. రసిక.5. 172.

గోల[2] వి. కలకలం, అతిదారుణ ధ్వని, అల్లరి.
గోలపెట్టు అ.క్రి. 1. ఏడ్చు, రోదించు ; 2. మొరపెట్టు ; 3. అల్లరిచేయు.

గోల[3] వి. ఎత్తునుగాని, లోతునుగాని చెప్పే పరిమాణం.

గోల[4] వి. కుమ్మరింట్లో మట్టి కలిపే స్థలం.

గోల[5] వి. రెమ్మ.

గోలం రూ.చూ. గోలెము. వి. 1. ధాన్యం నిల్వచేసే పెద్ద మట్టిపాత్ర; 2. వెడల్పైన బాన.

గోలకొండతెగులు వి. అరటి, తమలపాకు తోటలకు పట్టే తెగులు.

గోలకొండమిరప వి. ఒకరకం మిరపచెట్టు (Capsicum-futescens).

గోలగొండి వి. వృక్షవిశేషం (Tradescantia axillaris).

గోలాకు వి. కలత, కలవరం, తబ్బిబ్బు.

గోలావు రూ.చూ. గులాము. వి. దాసుడు.

గోలాము రూ.చూ. గులాము. వి. దాసుడు.

గోలి[1] వి. కొండముచ్చు.

 గోలికాఁడు వి. కొండముచ్చు.

గోలి[2] వి. ఏటవాలైన పంచపాళి.

 గోలిగోడ వి. ఇంటిపక్కగోడ. గోలిచెక్క వి. మిద్దెటిల్లు గెలవాసాల మధ్య వేసే మూలచెక్క. గోలిమట్టు. వి. గోలి చెక్కల జత.

గోలి[3] రూ.చూ. గోళీ[1]. వి. బాలురు ఆడుకొనే చిన్న రాతి ఉండ.

 గోలిగుండు వి. బాలురు ఆడుకొనే చిన్న రాతి ఉండ.

గోలించు స.క్రి. చమురుపోసి వేచు, వేలుచు.

గోలిదిబ్బ చూ. గోలీ[2]. వి. వల్లకాడు, శ్మశానం.

గోలిపట్టె రూ.చూ. గోడిపట్టె. వి. గోడుపట్టె.

గోలియము రూ.చూ. గోలెము. వి. గోలెం, కాగు.

గోలిల్లు చూ. గోల[2]. వి. ఒకవైపున దడిగోడ ఉన్న ఇల్లు.

గోలీ[1] రూ. గోలి[3], గోళీ[2]. వి. బాలురు ఆడుకొనే రాతితో లేక గాజుతో చేసిన ఉండ.

 సం. గోలక-. ఉండ; గోల-, గోలా, గోళ-. గోళీ, గుండ్రనిపదార్థం.

 గోలీకాయ వి. పిల్లలు ఆడుకొనే చిన్న రాతిఉండ.

గోలీ[2] రూ. గోరి, గోరీ. వి. తురకల సమాధి. వసు. 1.46.

 హిం.ఉ.పార. గోర్. సమాధి భవనం.

 < ఉ. గోర్.

గోలీ[3] రూ.చూ. గోలు[2]. వి. వర్తులం, వలయాకారం.

గోలు[1] రూ.చూ. గోడు[1]. వి. ఏడవటంలో అయ్యేధ్వనికి అనుకరణం. శృం. నై. 1.108.

 గోలుగోలు రూ. గోల్గోలు. వి. గొల్లుమనేధ్వని, పెద్దఏడ్పు.

గోల్గోలు రూ.చూ. గోలుగోలు. వి. గొల్లుమనేధ్వని, పెద్ద ఏడ్పు.

గోలు[2] రూ. గోలీ[3]. వి. 1. చెక్కడపుపనిలో ఉబ్బెత్తుగా ఉండే భాగం; 2. గుండ్రం, వలయాకారం; 3. స్తంభానికిపైన, దూలానికి కింద నగిషీగా చేసిన కట్టుబడి పనిలో కొనగుండ్రంగా ఉండేటట్లు కట్టిన ఉబ్బెత్తు భాగం; 4. పేపబొద్దుకు పక్కన ఏర్పరిచే నన్నని పేపబొద్దు.

 గోలుకమాను వి. గుండ్రంగా ఉండేఆర్చి. గోలుకాలవ వి. సున్నబ్బట్టీలో పొయ్యి దగ్గర వేసినగాడి. గోలుకొమ్ము వి. గుండ్రంగా లోపలికి వంపు తిరిగిన కొమ్ము. గోలుగోడ వి. ఇంటిపక్క గోడ. గోలుతాపి వి. సన్నగా, పొడుగ్గా, కోలగా ఉండే రేకుగల చిన్నతాపి. గోలుదివ్వ (-తివ్వ) స.క్రి. మోసంచేయు. గోలుపొయ్యి వి. గుండ్రటి పొయ్యి. గోలుబావి వి. గుండ్రటి చుట్టు గోడగల బావి. గోలురాయి వి. గుండ్రంగా ఉండే రాయి. గోలుపీడి (-పీఠి) వి. గుండ్రంగాఉండే మెట్టు.

గోలుకొలుపు చూ. గోలు[1]. రూ. గోల్కొలుపు. స.క్రి. మతిపోగొట్టు, వెర్రెక్కించు.

గోలుమాలు వి. గందరగోళం.

 హిం. ఉ. గోల్ మాల్. గడబిడ, అవ్యవస్థ.

 < హిం. గోల్‌మాల్.

గోలురించు అ.క్రి. (పులి) గాండ్రించు.

 గోలురింపు వి. పులికూత, వ్యాఘ్రగర్జనధ్వని. ఆం.బా. 2 82.

గోలురింపు చూ. గోలురించు.

-గోలె రూ. -గాలె, -గాల్లె. ప్రత్య.ద్రు. ఆరంభ కాలనిశ్చయాద్యర్థాల్లో వచ్చేప్రత్యయం.

గోలెం[1] రూ.చూ. గోలెము. వి. 1. మట్టితో చేసిన లోతైన పాత్ర; 2. ధాన్యం నిలవ చేసే పెద్దమట్టి పాత్ర; 3. గుడిసెకప్పు మీద బోర్లించే మట్టి కుండ; 4. మూతి వెడల్పుగా ఉండే మట్టిపాత్ర.

 గోలెంపటవ వి. పెద్ద మట్టిపాత్ర. గోలెంపొట్టె వి. గోలెం కంటె చిన్నదైన మట్టిపాత్ర.

గోలెం[2] వి. బావులకు పెట్టే ఒర.

 గోలెంబావి వి. లోపల చుట్టూ ఒరలు అమర్చిన నుయ్యి.

గోలెము రూ. గోలం, గోలియము, గోలెం[1]. వి. బాన, కాగు. భల్లా. 1.

 సం. గోల-. వలయం.

 < సం. గోల- (అర్థవిపరి.).

 గోలేలజోడింపు వి. ఆము పడుగులో కింద మూడు, మీద మూడు గోలీలను బోర్లించడం. గోలేలంచు వి. గోలేలకు పెట్టిన పెద్ద అంచు. గోలేలరాయి వి. 4 అంగుళాల వెడల్పు 2 అంగుళాల మందం ఉండే రాయి.

గోలేలజోడింపు చూ. గోలెము.

గోలేలంచు చూ. గోలెము.

గోలేలరాయి చూ. గోలెము.

గోలోప్ వి. పుల్ల పావెల (Portulaca species).

గోల్కర్ణ చూ. గోలు[2]. వి. గరిటలాగా కొప్పుగా ఉండే కరిటి.

గోల్కొండచేకిడీ వి. అయిదు కొలుకులు వక్కరంగు.

గోల్కొలుపు రూ.చూ. గోలుకొలుపు. స.క్రి. మతిపోగొట్టు, వెర్రెక్కించు.

గోల్‌గలతా చూ. గోలు[2]. వి. స్తంభానికి పైన దూలానికి కింద నగిషీగా చేసిన కట్టుబడి పనిలో కొన గుండ్రంగా ఉండేటట్లు కట్టిన ఉబ్బెత్తు భాగం.

గోల్‌గుండు చూ. గోలు[2]. వి. తాపీపనివాళ్ళు గోడల మట్టం సరిచూడటానికి వాడే పరికరం.

గోల్గోలు చూ. గోలు[1].

గోల్డెన్‌బ్రౌమ వి. ఒకరకం గోధుమరంగు.

 ఇం. *Golden brown*. ఒకరకంగు.

<ఇం. Golden brown.

గోల్పునాయివేత వి. నాలుగు పావు చెక్కలు అమర్చిన మగ్గం మీదకుట్టు, కోత లేక బట్ట నెయ్యడం.

గోళి వి. ఒకానొక ఆకు కూర. హంస. 4.133.
నం. ఘోలీ. ఒకజాతి కూరాకు.
గోళికూర వి. ఒకానొక ఆకు కూర (Spinarch). హంస. 4.166.

గోళించు స.క్రి. (నూనెలో) వేయించు.

గోళీ[1] రూ.చూ. గోడు[2]. వి. ఇటుకను తారనను పెడల్పు మీద నిలబెట్టిన పేర్పు.

గోళీ[2] రూ.చూ. గోలీ1. వి. పిల్లలు ఆడుకొనే చిన్నరాతిఉండ.

గోళ్లకుతికంటు వి. స్త్రీ కంఠ భూషా విశేషం, అడ్డిగ.

గోళ్లగొండి వి. తృణవిశేషం.

గోళ్లగొండులు వి.బ.వ. ధాన్యవిశేషం. కాళ. 3.151.

గోళ్లలం వి. మెట్టలో మొలిచి తీగగా పాకే కలుపు మొక్క (Cyanotis axillaris).

గోళ్లకొరుకు చూ. గోరు.

గోళ్లవాకు చూ. గోరు.

గోళ్లమీటు చూ. గోరు.

గోవ[1] వి. 1. పురుష గవయం, గురుపోతు. ఆం.భా. 2.85; 2. శరభం.
గోవకోడె వి. అడవి పసరం, పొగరు బోతైనగిత్త.

గోవ[2] విశే. 1. మనోజ్ఞమైన. దశకు. 6.33; 2. అసాధువైన, పొగరుబోతైన, చెడ్డ. విష్ణువు. 7.147; వి. 1. యౌవనం; 2. అండం.
గోవతనము వి. పొగరుబోతుతనం. దశకు. 4.24. **గోవమీటు** అ.క్రి. అర్థం లేక తిరుగు. **గోవావు** వి. సాధువు కాని ఆవు <గోవ[2] + ఆవు. **గోవావుకోడెలు** వి.బ.వ. పొట్లాడే కోడె దూడలు.

గోవ[3] వి. పశ్చిమ సముద్ర తీరమందలి ఒక పట్టణం.
గోవజవాది రూ. గోవజవ్వాజి, గోవజవ్వాది. వి. గోవపట్టణపు జవ్వాది. విజయ. 3.191. **గోవజవ్వాజి** రూ.చూ. గోవజవాది. వి. గోవపట్టణపు జవ్వాది. **గోవజవ్వాది** రూ.చూ. గోవజవాది. వి. గోవపట్టణపు జవ్వాది. ధనా. 3.39. **గోవతేజీ** వి. గోవపట్టణపు గుర్రం. శుక. 1.108.

గోవ[4] వి. పేనని నార.
గోవకట్టు వి. నారతో కట్టిన కట్టు. **గోవతాడు** రూ.చూ. గోవత్రాడు. వి. పిల్లల మొలకుపెట్టే ఆభరణం. **గోవత్రాడు** రూ. గోవతాడు. వి. పురుషులు మొలను ధరించుటకై వెండి తీగతోగాని బంగారు తీగతోగాని అల్లబడిన మొల తాడు. **గోవమొలత్రాడు** వి. పురుషులు మొలను ధరించ టానికి వెండి తీగెతోగాని బంగారు తీగెతోగాని అల్లబడిన మొలతాడు.

గోవ[5] చూ. గొయ్య. వి. ఒక ఫలవృక్షం, జామిచెట్టు (Psidiumgua)auoa).
గోవపండు రూ. గోవాపండు. వి. గొయ్యాపండు.

గోవ[6] రూ.చూ. గోబ. వి. ఎత్తుగా ఉండే గోడలను కట్టడానికి వాటి పక్కనే కట్టిన తాత్కాలిక నిర్మాణం, పరంజా.

గోవ[7] వి. 1. పొదవు; 2. దినదినాభి వృద్ధి; 3. సారవ; 4. అంచులో చిట్టచివరి భాగం.

గోవణము రూ. గోణము, గోణాము, గోణెము. వి. గోచి. రెండువైపుల తాళ్ళు గల కౌపీనం. కాశీ. 2.55.
పో.చూ. నం. కౌపీన-. గోచి; గోపన-. దాచటం, కప్పిపుచ్చటం; ప్రా. గోవణ-. రక్షణం.
క. తు. కోవణ. గోచి; త. కోవణం; మ. కోవణం, కోణకం, కోణం; తా. క్వేన్.
<ప్రా. గోవణ-.

గోవసీద వి. పక్షి విశేషం.

గోవాపండు రూ.చూ. గోవపండు. వి. గొయ్యాపండు.

గోవాళులు రూ.చూ. గోవాళ్లు. వి.బ.వ. 1. యౌవనవంతులు. కాళ. 3.11; 2. విటులు.

గోవాళ్లు చూ. గోవ[2], రూ. గోవాళులు. వి.బ.వ. 1. యౌవన వంతులు. మను. 4.83; 2. విటులు, ముండలమారి. ప్రబంధ. 7.8.
<గోవ[2] + వారలు.

గోవావు చూ. గోవ[2].

గోవావుకోడెలు చూ. గోవ[2].

గోవిచెట్టు వి. కానుగ చెట్టు, రేలచెట్టు. మను. 2.5.

గోవిందకొట్టు అ.క్రి. 1. చనిపోవు; 2. నష్టపడు.

గోవిందగంతులు వి.బ.వ. గోవింద గోవింద అని వేసే గంతులు. నవనాథ. 3. 150 వ.

గోవిందములు వి.బ.వ. 1. నతివిశేషం; 2. అల్లనేరేడు పళ్ళు.
నం. గోవింద-. విష్ణువు, కృష్ణుడు.
<నం. గోవింద - (అర్థవివరి.).
గోవిందములుకొట్టు అ.క్రి. ఉత్సాహంతో గోవిందస్మరణ చేయు.

గోవిల వి. వృక్ష విశేషం (Aristolochia indica).

గోవు వి. ఆవు.
నం. గో-. ఎద్దు, ఆవు.
<నం. గో- (అర్థవివరి-.).
గోవుపాదం రూ.చూ. గోపాదం. వి. నాలుగు అంగుళాలు. **గోవురాయి** వి. పశువులు ఒంటిని రాసుకోటానికి నాటిన నిలువు బండ.

గోవుకట్టె వి. పరంజాను నిలిపే పొడుగాటి కర్ర.

గోవుగపెరుగు చూ. గోవ[7]. అ.క్రి. బాగా గారాబంగా పెరుగు.

గోవుగుత్తి రూ.చూ. గువ్వగుత్తి. వి. మెట్టలో, ఎర్రనేలల్లోను ఎక్కువగా పెరిగే కలుపు మొక్క, పగడపు తీగె, కపో తాంఘ్రి (Arum colocosta).

గోషా రూ.చూ. ఘోషా. వి. అంతఃపురం, రాణివాసం, ముసుగు.

గోషుపేషు వి. పాగామీద సొగసుగా కట్టుకోబడిన వస్త్రం. హంస. 4.86.
హిం. గోశ్. చెవి; మరా. గోష్‌పేచ్, గోస్పేచ్. చెవుల మీద అలంకారం కొరకు చుట్టుకొనేది.

గోష్టకము వి. పశువుల శాల. ద. హిం.శా. నంపు. 5. శా.సం.

124. క్రీ.శ. 1306.

సం. గోష్ఠక-. పశువులుండే చోటు.

<సం. గోష్ఠక-.

గోష్వారా రూ.చూ. గోష్వారా. వి. సారం, పీఠిక.

గోష్వారా రూ. గోష్వారా. వి. సారం, పీఠిక.

హిం.ఉ. గోశ్‌వారా. ఆయవ్యయాలు సంక్షిప్తంగా రాయబడే లేఖ.

<ఉ. గోశ్‌వారా (అర్థవిపరి.).

గోస రూ.చూ. గోసు. వి. 1. తిట్టు, నింద ; 2. ఘోష ; 3. మొర ; 4. గొప్పదనం.

గోసవుచ్చు స.క్రి 1. చాటించు ; 2. మెచ్చు. గోసవెట్టు (-పెట్టు) స.క్రి. బాధపెట్టు, గోసపుచ్చు.

గోసంగినైవేద్యము చూ. గోసంగి. వి. ప్రాతఃకాలనైవేద్యం.

గోసంగి రూ. గోసఁగి. వి. 1. మాదిగవాడు, గూబరి. ద్వి. హరిశ్చ. ఉ. 1571. ఆము. 6.64 ; 2. ఆకతాయి, గురు భార్యను అపహరించినవాడు; 3. సన్యాసి ; 4. పనికి మాలిన వాడు.

గోసఁగి రూ.చూ. గోసంగి. వి. 1. చర్మకారజాతికి చెందిన వాడు ; 2. సన్యాసి.

గోసడచు చూ. గోసు.

గోసడుచు చూ. గోసు.

గోసన వి. 1. చాటించటం. భార.విరా. 2.102 ; 2. గోల. పి. శకు. 3.82.

సం. ఘోషణా. ప్రకటించటం, ధ్వని ; ప్రా. ఘోసణా.

క. గోసనె.

<ప్రా. ఘోసణా.

గోసనవుచ్చు స.క్రి. 1. స్తుతించు, పొగడు, మెచ్చు. ఏశకు. 1.7 ; 2. చాటించు, ప్రకటించు. దశకు. 10.126.

గోసరిలు రూ.చూ. గోసరిల్లు. అ.క్రి. దుఃఖించు, స.క్రి. ఘోషించు.

గోసరిల్లు రూ. గోసరిలు. అ.క్రి. దుఃఖించు ; స.క్రి. ఘోషించు.

గోసా రూ.చూ. ఘోషా. వి. రాణివాసం, అంతిపురం, ముసుగు.

గోసాయి వి. 1. చైతన్యమతం అవలంబించిన సన్యాసి. విష్ణుపు. 1.16 , 2. సన్యాసి.

సం. గోస్వామిన్-. జితేంద్రియుడు ; హిం. ఉ. గోసాఈ. సాధువు ; మరా. గోసావి. జితేంద్రియుడు, విరక్తుడు, బైరాగి.

<ఉ. గోసాఈ.

గోసాయిచిటకా రూ.చూ. గోసాయిచిట్కా. వి. వ్యాధిని త్వరలో నయంచేసే ప్రక్రియ. గోసాయిచిట్కా రూ. గోసాయిచిటకా. వి. పెద్ద వ్యాధికి త్వరలో నయం చేసే ప్రక్రియ.

గోసినగ రూ.చూ. గోసినాగ. వి. కోడిపిటల బండికి కొంకి పట్టినుంచి కాడివరకు ఉన్న నొగ.

గోసినొగ రూ. గోసినగ. వి. కోడిపిటల బండికి కొంకిపట్టినుంచి కాడివరకు ఉన్న నొగ.

గోసిరము వి. గొప్పచేసి చెప్పటం.

గోసు రూ. గోస. వి. 1. దూరు, నింద. హరి. పూ. 5.324 ; 2. చాటింపు, గోసన. ఆం. భా. 1.114 ; 3. గర్వం ; 4. రోషం.

సం. ఘోష-. ధ్వని.

<సం. ఘోష-. (అర్థవిపరి.).

గోసడచు రూ.చూ. గోసడుచు. స.క్రి. నిందించు, తిట్టు. <గోసు+అడచు. గోసడుచు రూ. గోసడచు. స.క్రి. నిందించు. నిర్వ.రా. 2.93 <గోసు+అడుచు. గోసెక్కఁగఁజేయు స.క్రి. తప్పుగాఎంచు. భార.విరా. 2.98. గోసెక్కించు స.క్రి. స్తుతించు, పొగడు, మెచ్చు. హరి. ఉ. 10.243. <గోసు+ఎక్కు+-ఇంచు[3]. గోసెక్కు అ.క్రి. మెప్పు పొందు, దూరబడు. <గోసు+ఎక్కు.

గోసున చూ. గోసన. వి. ఘోషణ.

గోసుముట్టి చూ. కోసు. వి. పాశ్చాత్య దేశాలనుంచి దిగుమతి చేసుకొన్న గింజలతో చల్లటి ప్రాంతాల్లో పెంచేఆకు. క్యాబేజీ (Brassia capitata lim).

గోసెక్కఁగఁజేయు చూ. గోసు.

గోసెక్కించు చూ. గోసు.

గోసెక్కు చూ. గోసు.

గోసెనుడి వి. ఒకరకం నుడి.

గోహత్యగాఁడు (-కాఁడు) వి. గోవధచేసినవాడు. వరాహ. 10.65.

సం. గోహత్యా. గోవధ.

<సం. గోహత్యా+-కాఁడు (మిశ్రస.).

గోహరి వి. పరాక్రమం. జైమినీ భా. 6.154.

